బడి పండగ నేడే!

బడి ప్రాంగణాన్ని ముగ్గులతో అలంకరిస్తున్న ఈదులపాలెం బాలలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మెగా తల్లిదండ్రుల సమావేశం (పీటీఎం) జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ముందు రోజు నుంచే పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రుల ముందు చక్కని ప్రదర్శన చేసేందుకు విద్యార్థులంతా ఎఫ్‌ఎల్‌ఎన్ పరికరాలు, సామగ్రితో తర్ఫీదు పొందారు. బడి లోగిళ్లను ముగ్గులతో అలంకరించారు. జిల్లావ్యాప్తంగా మూడు వేల వరకు బడుల్లో లక్షన్నర మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామంలోని విద్యావంతులు, పూర్వ విద్యార్థులంతా హాజరుకానున్నారు.

ఉదయం 9.30 గంటల నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు వేడుకలు పూర్తికానున్నాయి. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు భోజనం చేయనున్నారు.

ఈ వేడుకల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఒకటి నుంచి 30 మంది విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 900, 31 నుంచి 100 మంది విద్యార్థులున్న పాఠశాలలకు రూ.2250, 100 మంది నుంచి 250 మంది వరకూ విద్యార్థులున్న బడికి రూ. 4500, 251 నుంచి 1000 వరకూ ఉన్న విద్యార్థులున్న పాఠశాలలకు రూ.9000 వేలు ఆయా మండల విద్యాశాఖాధికారుల ద్వారా ప్రధానోపాధ్యాయుల ఖాతాల్లో జమ కానున్నాయి.

ధాన్యం నలుపు... బియ్యం ఎరుపు

ధాన్యం నలుపు రంగులో..

రెడ్‌రైస్ పంటలో రైతు సత్యనారాయణ

కూనవరం, న్యూస్‌టుడే: మన్యంలోనూ యువ రైతులు ఆధునిక సాగును వెతుకుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించే పంటలను సాధిస్తున్నారు. అందులో భాగంగానే కూనవరం మండలం చూచిరేవుల గూడేనికి చెందిన గోళ్ల సత్యనారాయణ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్న రెడ్ రైస్ సాగును ఆరంభించారు. స్నేహితుల ద్వారా ఈ బియ్యం ప్రత్యేకతలను తెలుసుకున్న ఆయన సాంకేతికత సాయంతో విజయవాడ నుంచి రెడ్ రైస్ విత్తనాలు తీసుకువచ్చారు. తను ఏటా సాగు చేసే వరి పంటతో పాటు ఈ పంటను ఎకరం విస్తీర్ణంలో సాగు చేశారు. సహజ సిద్ధమైన వరి పంటకు ఏ పద్ధతులు వినియోగిస్తారో అలాగే ఈ పంటను సాగు చేశారు. తోటి రైతులు మొదట్లో పెదవి విరిచినా పట్టించుకోకుండా పట్టుదలతో సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో పంట ఆశించిన దానికన్నా మిన్నగా పండింది. ఎకరాకు సుమారు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి ఉండవచ్చని ఆయన అంచనా వేస్తున్నారు. విత్తు నుంచి దిగుబడి వరకు సాధారణ వరి పంటల వలె యాజమాన్య పద్ధతులు వినియోగించిన ఆయనకు మంచి ఫలితాలు కనిపించాయి. పంట దిగుబడులను చూసిన మిగిలిన రైతులు వచ్చే ఏడాది ఈ పంట వేయడానికి ఆసక్తి చూపిస్తున్నారని ఆయన చెప్పారు.

నలుపు రంగులోకి మారుతున్న ధాన్యం

పంట చేతికందే సమయంలో సాధారణ వరి పంట వడ్లు మాదిరి ఇవి పసుపు వర్ణంలో ఉండవు. తుది దశలో ధాన్యం నలుపు రంగులో ఉంటాయి. ఈ ధాన్యాన్ని మిల్లు పట్టిస్తే బియ్యం ఎరుపు రంగులో వస్తాయి. ఈ బియ్యం వాడకం వల్ల వినియోగం వల్ల క్యాన్సర్, బీపీ రాకుండా ఉంటాయని చెబుతున్నారు. మార్కెట్‌లో ఈ బియ్యం ధర కేజీ రూ. 250 వరకు ఉండడంతో మంచి లాభాలే వస్తాయని, సమీప పట్టణాల్లోని షాపింగ్ మాల్స్‌కు విక్రయిస్తామని రైతు సత్యనారాయణ తెలిపారు. మొత్తం 130 రోజుల పంట కాలంలో వాతావరణమే ప్రధాన పాత్ర పోషిస్తుందంటున్నారు. వచ్చే ఏడాది సాగు పెంచుతామన్నారు. కొత్త రకం వరి పంటను సాగు చేసిన ఆయన మిగిలిన అన్నదాతలకు మార్గదర్శిగా మారారు.

బ్యాంకు దూరం.. ఖాతా భారం!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

బ్యాంకింగ్ సేవలు నేడు నిత్యావసరంగా మారాయి. ప్రజలు డిజిటల్ చెల్లింపుల విధానానికి అలవాటు పడ్డాక మారుమూల పల్లె ప్రజలకూ బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా మారింది.

అన్నదాత సుఖీభవ, డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, తల్లికి వందనం, విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లింపులు, కాఫీ, ఉద్యాన, ఇతర వాణిజ్య పంటలకు ప్రోత్సాహకాలు, రాయితీలు, గృహ లబ్ధిదారులకు చెల్లింపులు, ఉపాధిహామీ చెల్లింపులు, బిల్లుల జమ వంటివి అన్నీ బ్యాంకు వ్యవహారాలతోనే ముడి పడి ఉన్నాయి. దీనికి తోడు ఉద్యోగుల జీతభత్యాలు, వ్యాపార, వర్తక వ్యవహారాలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా భౌగోళికంగా భిన్న పరిస్థితులున్న జిల్లాలో ఈనాటికీ ప్రజల అవసరాలకు తగిన స్థాయిలో బ్యాంకులు లేవు. వాటి సేవలు పూర్తిస్థాయిలో ఖాతాదారులకు చేరడం లేదు.

పాడేరు బ్యాంకుకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు

జిల్లాలోని 22 మండలాలకు సంబంధించి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి బ్యాంకులు గతంలో ఏర్పాటు చేయలేదు. కొన్ని మండలాల్లో గతంలో శాఖలు ప్రారంభించినా రక్షణ ఉండదని వేరేచోట ప్రాంతానికి తరలించారు. ఖాతాదారులు అంతకంతకు పెరుగుతున్నా బ్యాంకుల విస్తరణ నోచుకోవడం లేదు. దీంతో మారుమూల గ్రామాల్లో ప్రజలు ప్రతి అవసరానికి పదుల కిలోమీటర్లు ప్రయాణించి రావాల్సి వస్తోంది. బ్యాంకుల్లో ఉద్యోగుల కొరత, ఇతర సాంకేతిక కారణాలు చూపి వచ్చిన ఖాతాదారులు గంటల తరబడి పడిగాపులు పడేలా చేస్తున్నారు.

» నాలుగు దశాబ్దాల కిందట హుకుంపేట మండలం బాకూరు గ్రామంలో ఎస్‌బీఐ స్థాపించారు. అప్పట్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా గుర్తింపు ఉండటంతో ఆ బ్యాంకును పాడేరు తరలించేశారు. అప్పట్లో ఆయా ప్రాంతాల్లో ఖాతాలు తెరుచుకున్న వారంతా ఇప్పటికీ 40 కిలోమీటర్ల దూరం పాడేరు రావాల్సి వస్తుంది.

» ఇదేవిధంగా పెదబయలు మండలం రూడకోటలో ఎస్‌బీఐ ఉండేది. దీనిని మండల కేంద్రానికి మార్చేశారు.

» అనంతగిరి, ముంచంగిపుట్టు, రూడకోట ప్రాంతాల వారికి పాడేరు ఎస్‌బీఐలో ఖాతాలు ఉన్నాయి. వీరంతా చిన్న అవసరానికీ రోజంతా వెచ్చించాల్సి ఉంటుంది.

ఒకరోజు పడుతోంది: మాది జి.మాడుగుల మండలం కర్జాయి. పాడేరు ఎస్‌బీఐలో ఖాతా ఉంది. మా గ్రామం నుంచి ఎలాంటి రవాణా లేదు. దీంతో పాడేరు బ్యాంకులో పని ఉన్నప్పుడల్లా ఆటో అద్దెకు తీసుకుని వస్తున్నాం. బ్యాంకు నిత్యం బిజీగా ఉండడంతో ఇక్కడ వ్యవహారాలు సకాలంలో పూర్తికాక రోజంతా వెచ్చించాల్సి వస్తోంది.

– సీతారాం, కర్జాయి గ్రామం, జి.మాడుగుల మండలం

బతుకుపై ఆశ బిడ్డలపై ధ్యాస!

చింతపల్లి మండలం చెరువులవెనం ప్రాంతంలో మంచు అందాలను ఆస్వాదించేందుకు దూరప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. వీరిని ఆకట్టుకునేందుకు మన్యంలో లభించే అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తుంటారు. గిరిజన మహిళలు తమ పిల్లలతో కలిసి రహదారి పక్కన ఉత్పత్తులను విక్రయిస్తుంటారు. చెరువులవెనంలో ఓ గిరిజన మహిళ ఒడిలో ఒక బిడ్డ, పక్కన మరోబిడ్డను పెట్టుకుని గిరిజన ఉత్పత్తులతో వేచి చూస్తున్న బతుకు చిత్రమిది.

– చింతపల్లి, న్యూస్‌టుడే

పిన్‌కోడ్‌తో వాతావరణ సమాచారం!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పిన్‌కోడ్ ఆధారంగా గ్రామస్థాయిలో వాతావరణ సమాచారం తెలుసుకునేందుకు వాతావరణ శాఖ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందుకుగాను www.msm.gram.idm.gov.in పిన్‌కోడ్, పంచాయతీ పేరు ఎంపిక చేస్తే చాలు. ఏ సమయానికి.. ఏ స్థాయిలో వర్షం కురిసే అవకాశం ఉంది, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, గాలి వేగం, తేమ తదితర వివరాలు తెలుసుకోవచ్చు.

▶▶ **హెచ్చరిక రంగులు:** ఐఎండీకి చెందిన వెబ్‌సైట్ ద్వారా వాతావరణ హెచ్చరికలతోపాటు నౌకాస్ట్ విభాగంలో జిల్లాల వారీ సమాచారాన్ని తెలుసుకోవచ్చు. పిడుగులు, వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉంటే హెచ్చరికలు కనిపిస్తాయి. రేఖాపటంపై నిర్ణీత ప్రాంతంలో పచ్చ రంగు ఉంటే సాధారణ వాతావరణం ఉన్నట్లు, పసుపురంగు అయితే అప్రమత్తంగా ఉండాలని, ఆరెంజ్ అయితే భారీ వర్షాలు, ఎరుపు రంగు ఉంటే అతిభారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉందని అర్థం.

పిడుగుల వివరాలూ..!

www.desweather.ap.gov.in వెబ్‌సైట్‌పై క్లిక్ చేస్తే రాబోయే 24 గంటల్లో కురిసిన వర్షపాతం, నమోదైన ఉష్ణోగ్రతలు కూడా తెలుస్తాయి. దామిని యాప్‌తో 20 నుంచి 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగులు పడే ప్రాంతాల సమాచారాన్ని తెలుసుకోవచ్చు.

గజానికో గొయ్యి.. అడుగుకో మడుగు

నాలుగు రాష్ట్రాలను కలిపే అంతర్రాష్ట్ర రహదారి పరిస్థితి దయనీయంగా తయారైంది. ఈ రహదారి నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయని, పనులు ప్రారంభించామని అధికారులు ప్రకటిస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం అమలవడం లేదు. గూడెంకొత్తవీధి మండలం ఆర్‌వీ నగర్ నుంచి వై.రామవరం మండలం పాలగెడ్డ వరకూ రహదారికి మరమ్మతులు చేయడానికి నిధులు విడుదలయ్యాయి. పనులు చేపట్టడంలో మాత్రం అధికారులు, గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసంపూర్తి పనులతో చినుకు పడితే చాలు వర్షపునీరు రహదారిపై నిలిచిపోతోంది. వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – సీలేరు, న్యూస్‌టుడే

పన్నులేనా.. ఇంటి నుంచే చెల్లిద్దాం!

పాడేరు, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో వివిధ రకాల పన్నులను ఇంటి నుంచే చెల్లించవచ్చు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పోర్టల్, యాప్ ప్రారంభించింది. నగదు రహిత చెల్లింపుల నిమిత్తం దీన్ని అమల్లోకి తీసుకొచ్చింది. చెల్లించాల్సిన వారికీ వీటి ద్వారానే సమాచారం పంపుతారు. తద్వారా అదే పోర్టల్ నుంచి చెల్లించవచ్చు. పంచాయతీ సిబ్బంది వస్తే యాప్‌లో వివరాలు చూసి.. క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. ఇల్లు, కుళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజు, సెల్ టవర్లు, వేలం రుసుం ఇలా ఏదైనా ఇంటి నుంచి కట్టవచ్చు.

పన్ను చెల్లించే స్కానర్ ఇదే

అల్లూరి జిల్లాలో..

పంచాయతీలు: 430

➤ రావాల్సిన ఇంటి పన్ను: రూ.13.53 కోట్లు

➤ ఇప్పటివరకు చెల్లించింది: రూ.2.64 కోట్లు

➤ ఇంకా వసూలు కావాల్సింది: రూ.10.89 కోట్లు

➤ మార్చి 31లోపు పనులు వసూలు చేయాల్సి ఉండగా.. డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి కుమార్ తెలిపారు.

ఇలా చేద్దాం..

swarnapanchayat.apcfss.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి పేమెంట్ ఆప్షన్ క్లిక్ చేస్తే ఏడు రకాల పన్నుల వివరాలు వస్తాయి. వాటిలో చెల్లించాల్సిన దాని వద్ద క్లిక్ చేయాలి. అనంతరం సంవత్సరం, జిల్లా, మండలం, పంచాయతీ, గ్రామం వివరాలు నమోదు చేయాలి. అప్పుడు అసెస్‌మెంట్ నంబరు, యజమాని పేరు చూపిస్తుంది. వీటిలో ఒక దానిపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసి పన్ను వివరాలతో పేమెంట్ క్లిక్ ద్వారా నగదు చెల్లించవచ్చు.

చలి ఉత్సవం వాయిదా

పాడేరు, న్యూస్‌టుడే: అరకు చలి ఉత్సవాల తేదీల్లో మార్పులు చేసినట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి డిసెంబర్ చివరి వారంలో నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించనప్పటికీ.. ఆ సమయంలో ముఖ్యమంత్రి అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జనవరి మాసంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

గురితప్పని ఏకలవ్యుడు!

ఆర్చరీ పోటీల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ

విల్లుతో లలిత్ సాయి తేజ

అరకులోయ, న్యూస్‌టుడే: చిటారు కొమ్మన మిఠాయి పొట్లాన్ని సైతం గురి చూసి కొట్టే నైపుణ్యంతో గిరిజన విద్యార్థి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు. అరకులోయ గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాలలో చదువుతున్న హుకుంపేట మండలం శోభకోట గ్రామానికి చెందిన వంతల లలిత్ సాయి తేజ విలువిద్య పోటీల్లో విశేషంగా రాణిస్తున్నాడు. క్రీడా పాఠశాలలో కోచ్ సూరిబాబు పర్యవేక్షణలో వివిధ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. ఏడో తరగతి చదువుతున్న బాలుడు.. పేద గిరిజన కుటుంబంలో పుట్టినా.. క్రీడా పాఠశాలకు జాతీయ స్థాయిలో పేరు, ప్రఖ్యాతులు తీసుకొచ్చాడు. ఇప్పటికే పదుల సంఖ్యలో పతకాలు సాధించాడు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ప్రోత్సాహం అందిస్తే అంతర్జాతీయ పోటీల్లోనూ సత్తా చాటుతానంటున్నాడు.

సాధించిన విజయాలివీ..

» ఈఏడాది నవంబర్ 28 నుంచి 30 వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఈటానగర్‌లో నిర్వహించిన 42వ జాతీయ సబ్ జూనియర్ ఆర్చరీ పోటీల్లో రాష్ట్రం తరపున టీం ఈవెంట్‌లో పాల్గొని రజత పతకం సాధించాడు.

» ఇప్పటివరకు సాయి తేజ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 3 బంగారు, 3 రజత పతకాలను సాధించి.. విలువిద్యలో అరకులోయ పేరును రాష్ట్రస్థాయిలో మార్మోగించాడు.

» గతేడాది గుజరాత్‌లో నిర్వహించిన 66వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు అర్హత సాధించాడు.

కొత్తులబయలు.. తెల్లవారగానే కష్టం మొదలు!

మన్యంలో వర్షాలు తగ్గాయి. చలి తీవ్రత పెరుగుతోంది. గ్రామాల్లో బావులు, బోర్లు మూలకు చేరుతున్నాయి. నీటి పథకాల నిర్మాణ పనులు నిలిచిపోయి గ్రామాల్లో కష్టాలు మొదలయ్యాయి. ముంచంగిపుట్టు మండలం కిలగాడ పంచాయతీలోని కొత్తులబయలు గ్రామంలో తాగునీటికి 300 మంది గిరిజనులు అల్లాడుతున్నారు. బోరు నుంచి బురద నీరు వస్తుండటంతో మహిళలు రెండు మైళ్ల దూరంలోని పొలాల చెంతన ఊటనీరు తీసుకొస్తున్నారు. మరికొందరు గ్రామానికి దిగువన ఉన్న మత్స్యగెడ్డ నీటిని వినియోగిస్తున్నామని వాపోతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్‌ను వివరణ కోరగా.. జల్‌జీవన్ మిషన్ కింద గ్రామంలో నీటి పథకం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయని, మార్చి నాటికి పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

ఉత్తమ ఫలితాలకు గట్టి సంకల్పం

జూనియర్ కళాశాలల్లో 50 రోజుల ప్రణాళిక

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

ఉన్నత చదువులు అభ్యసించాలంటే ఇంటర్‌లో సాధించే మార్కులు ఎంతో కీలకం. ఇంజినీరింగ్, మెడిసిన్, వృత్తివిద్య కోర్సులు, డిగ్రీ వంటి అకడమిక్ కోర్సులు చదవాలంటే ఇంటర్ ఉత్తీర్ణత తప్పనిసరి. ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అధికారులు దృష్టి సారించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపేలా చర్యలు చేపట్టారు. 'సంకల్ప్' పేరుతో విద్యాశాఖ ఫిబ్రవరి 20 వరకు 50 రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది.

★ జిల్లావ్యాప్తంగా 74 కళాశాలల్లో 14,996 మంది విద్యార్థులు ఉన్నారు. వీటిలో 20 ప్రభుత్వ కళాశాలలు ఉండగా.. వాటిలో 3,844 మంది ప్రథమ, 3,242 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఉచితంగా పుస్తకాల పంపిణీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులోకి వచ్చింది. వేసవికి ముందే తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే నెల రోజుల పాటు ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పరీక్షల టైం టేబుల్‌ను అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో 'సంకల్ప్-2026' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి అధ్యాపకులు శ్రీకారం చుట్టారు.

మూడు గ్రూపులుగా విభజన

విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేలా సంకల్ప్ కార్యక్రమంలో రోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు ఉంటాయి. గతంలో నిర్వహించిన పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి గ్రేడులుగా విభజించి కేర్ టేకర్లను నియమించారు. ఎ-గ్రేడు విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. బి-గ్రేడు విద్యార్థులు గతంలో కంటే మంచి మార్కులు సాధించేలా, సి-గ్రేడు విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా తర్ఫీదు ఇస్తున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఏ సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వస్తున్నాయో గుర్తించి ఆయా సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేయనున్నారు.

జిల్లాలో కేటగిరీల వారీగా ఇలా..

కేటగిరీ	కళాశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	20	7,203
హైస్కూల్ ప్లస్	05	292
కేజీబీవీ	19	1,354
ప్రైవేట్	14	1,911
గిరిజన గురుకులం	16	4,236
మొత్తం	74	14,996

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం. బోర్డు ఆదేశాల మేరకు సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని వివరిస్తాం. అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇస్తాం. సంకల్ప్ అమలుకు అన్ని చర్యలు తీసుకున్నాం. బోర్డు సూచనలను పూర్తి స్థాయిలో అమలు చేసి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా చూస్తాం.

- భీమశంకరరావు, ఇంటర్ బోర్డు జిల్లా అధికారి

జిల్లా ఉప వైద్యాధికారిపై విచారణ

చింతూరు, న్యూస్‌టుడే: వైద్యుల ఫిర్యాదు మేరకు జిల్లా ఉప వైద్యాధికారి పుల్లయ్యపై గురువారం విచారణ జరిగింది. జాతీయ అంధత్వ, దృష్టిలోప నియంత్రణ కార్యక్రమ సంయుక్త సంచాలకులు డైరెక్టర్ సునీల్‌కుమార్‌నాయక్ విచారణ నిమిత్తం చింతూరు వచ్చారు. విలీన మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కొందరు వైద్యులు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ సంయుక్త సంచాలకులకు ఇటీవల లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లా ఉప వైద్యాధికారి కార్యాలయంలో చేపట్టిన విచారణకు ఫిర్యాదు చేసిన వైద్యులు, ఎటపాక మండలానికి చెందిన రాజకీయ నాయకుడు మంగేశ్వరరావు హాజరయ్యారు. శుక్రవారమూ విచారణ కొనసాగనుంది.

రాత్రికి రాత్రే బోర్డు మార్చేశారు

చింతూరులో జిల్లా ఉప వైద్యాధికారి కార్యాలయ బోర్డును రాత్రికి రాత్రే మార్చేశారు. బుధవారం సాయంత్రం వరకు ఈ కార్యాలయం తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్నట్లు బోర్డుపై ఉంది. వైద్యారోగ్య శాఖ ఉప సంచాలకులు వస్తుండటంతో గురువారం ఉదయంలోగా తూర్పుగోదావరి జిల్లా పేరు తొలగించి అల్లూరి సీతారామరాజు జిల్లాగా పేర్కొంటూ పాత బోర్డుపై ఫ్లెక్సీని అంటించారు. జిల్లా ఉప వైద్యాధికారి పుల్లయ్యపై విలీన మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల్లో కొందరు రాష్ట్ర అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై విచారణ చేపట్టేందుకు వైద్యారోగ్య శాఖ ఉప సంచాలకులు గురువారం చింతూరు వచ్చారు. జిల్లా విభజనలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న నాలుగు విలీన మండలాలను 2022లో ఏప్రిల్ 4న అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలిపారు. అప్పట్నుంచి బోర్డుపై తూర్పు గోదావరి జిల్లా పేరు తొలగించకుండా అలాగే వదిలేశారు. ఉప సంచాలకుడి రాక నేపథ్యంలో జిల్లా పేరు మార్చి బోర్డు ఏర్పాటు చేయడం గమనార్హం. – న్యూస్‌టుడే, చింతూరు

నిలకడగా గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరిలో నీటి మట్టం నిలకడగా కొనసాగుతోంది. దిగువ కాఫర్ డ్యాం వద్ద పోలవరం ప్రాజెక్టులో పనులు జరుగుతున్న నేపథ్యంలో నాలుగు రోజులుగా గోదావరి ప్రవాహం పెరుగుతూ వచ్చింది. గురువారం ఉదయం నుంచి వరద నిలకడగా ఉండటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. దండంగి, చినరమణయ్యపేట, కె.వీరవరం, పూడిపల్లి,ట నాగలపల్లి పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న పొలాలు ముంపులోనే ఉన్నాయి. గండిపోశమ్మ ఆలయం ముంపులోనే ఉండటంతో ఆలయ పరిసరాల్లోకి భక్తులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పాపికొండల విహారయాత్రకు బోటులో 77 మంది సందర్శకులు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు పేర్కొన్నారు.

పాలకడలిపై మెరిసిన సిందూరం

మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీ పరిధిలోని గుడిస కొండ ఇటీవల విశేషంగా ప్రాచుర్యం పొందింది. ఈ కొండపై తెల్లవారు జామున నెలకొనే సుందర దృశ్యం మరచిపోలేనిది. వివిధ వర్ణాల కలయికతో ఆకాశం రంగులు దిద్దుకున్నట్లుగా ఉండే సోయగం పర్యటకులను కట్టిపడేస్తుంది. ఇక మంచు తెరలను చీల్చుకుంటూ పైకి వచ్చే సూర్యోదయాన్ని వీక్షించడానికి సందర్శకులు వేచి చూస్తుంటారు.

– మారేడుమిల్లి, న్యూస్‌టుడే

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

జాతీయస్థాయి విలువిద్య పోటీల్లో ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్ తదితరులు

పాడేరు, న్యూస్‌టుడే: ఎన్.టి.పి.సి సబ్ జూనియర్ జాతీయ విలువిద్య పోటీల్లో రజత పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం కలెక్టర్ దినేష్‌కుమార్‌కు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాడేరు మోదమాంబ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సీహెచ్ మోహిత్ సాయి, అరకు క్రీడా పాఠశాలలో చదువుతున్న లలిత్‌సాయితేజ ఈ పోటీల్లో సత్తా చాటారు. వీరితోపాటు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహన్‌రావు, కోచ్‌లు అడపా సుధాకర్‌నాయుడు, లకే సూరిబాబు, మోదమాంబ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ నాగమణిని కలెక్టర్ అభినందించారు.

ప్రాణాలు నిలిపేది రక్తదానం

అరకులోయ/పట్టణం, న్యూస్‌టుడే: రక్తదానంతో ప్రాణాలు నిలపొచ్చని అరకులోయ ఎంపీడీవో లవరాజు అన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాల మేరకు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో గురువారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో రక్తహీనతతో అనేక మంది బాధపడుతున్నారన్నారు. వారికి కావాల్సిన రక్తాన్ని అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ శిబిరంలో 25 మంది రక్తదానం చేశారు. తహసీల్దార్ కుమారస్వామి, సీఐ హిమగిరి, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

సీలేరు ప్రాజెక్టు ఎస్ఈగా హనుమాన్

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టులో సుదీర్ఘ కాలం ఈఈగా పనిచేస్తున్న సీహెచ్. హనుమాన్ సీలేరు ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజినీర్ (ఎస్ఈ) బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను అంగుళూరు పవర్ ప్రాజెక్టు కార్యాలయంలో ఇంజినీర్లు గురువారం సన్మానించారు. ఈఈ రాజ్‌కుమార్, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ (వ్యాప్కోస్) మూర్తి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న హనుమాన్‌ను సన్మానిస్తున్న ఇంజినీర్లు

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు

Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT TV Partner: ETV ఆంధ్రప్రదేశ్ Organised by: ఈనాడు

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్ల లోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీస్, రత్నమాల రెసిడెన్సీ, డోర్ నెం. 45-40-42, 3వ అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం-530016.
వివరాలకు: 9618775577
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబరులో సంప్రదించొచ్చు.

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్‌నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

కలిసి కదిలారు.. కష్టం తీర్చుకున్నారు!

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి మండలంలోని కివర్ల పంచాయతీ జంపపుట్టు గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేదు. గిరిజనులు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి విసిగిపోయారు. ఈ పరిస్థితుల్లో గ్రామంలోని యువత, మహిళలు, ఏకమై గురువారం శ్రమదానంతో రోడ్డును నిర్మించుకున్నారు. అత్యవసర వేళల్లో డోలీమోతలే దిక్కు అవుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు సోములు, నారాయణ, సత్యారావు, సింహాచలం, రవికుమార్ తదితరులు కోరారు.

రోడ్డు చదును చేస్తున్న స్థానికులు

డీడీఓ కార్యాలయాలతో పరిపాలనా సౌలభ్యం

పాడేరులో రిబ్బను కత్తిరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఈశ్వరి

పాడేరు, న్యూస్‌టుడే: పరిపాలనా సౌలభ్యం కోసం పాడేరులో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీఓ) కార్యాలయం ప్రారంభించినట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. గురువారం నూతనంగా నిర్మించిన ఈ కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, డీఎల్‌పీఓ కుమార్ తదితరులు రిబ్బను కత్తిరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి డీడీఓ, డీఎల్‌పీఓ, డ్వామా ఏపీడీ ఇతర అధికారులు సేవలందిస్తారని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలను సమీకృతం చేస్తూ నిరంతరం పర్యవేక్షించవచ్చని పేర్కొన్నారు. ఎంపీపీ రత్నకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు కిముడు గాయిత్రి దేవి, సర్పంచి ఉషారాణి, డివిజనల్ పంచాయతీ అధికారి కె.పి. చంద్రశేఖర్ రావు, డ్వామా పీడీ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటయ్యాయని రంపచోడవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు చెప్పారు. స్థానిక ఆశ్రమ బాలికల పాఠశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఓ కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధి, తాగునీరు, రోడ్లు తదితర సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఐటీడీఏ ఏపీఓ రమణ, సబ్ కలెక్టరేట్ ఏఓ సావిత్రి, ఎంపీడీఓలు ప్రసాద్, లక్ష్మణ్, కుమార్, సాల్మన్‌రాజ్, కిషోర్, డిప్యూటీ ఎంపీడీఓ రాజు, పంచాయతీ కార్యదర్శులు కామరాజు, నారాయణ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరు కేంద్రంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఎంపీపీ అమల, సర్పంచి కన్నారావు, జడ్పీటీసీ సభ్యుడు మురళి, డీఎల్‌డీఓ విజయ్‌కుమార్, తెదేపా, జనసేన, భాజపా మండల అధ్యక్షులు జమాల్‌ఖాన్, రాజు, లక్ష్మణ్, నాయకులు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో పవన్‌కల్యాణ్ ప్రసంగం తిలకిస్తున్న డీడీఓ కోటేశ్వరరావు, ఎంపీడీఓలు

● ఘనంగా దత్తాత్రేయ జయంతి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి సాయిబాబా ఆలయం వద్ద దత్తాత్రేయ జయంతిని భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. పూజారి నిత్యానందం ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు మాదాబత్తుల బాబూరావు, సూర్యకుమారి దంపతుల సహాయంతో మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పసుపులేటి వినాయకరావు, రమణమూర్తి, తాడి రమణ, రాజు, శ్యామల, హర్ష, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి బాబా ఆలయంలో పూజలు

పార్వతీదేవికి ప్రత్యేక పూజలు

సీలేరు, న్యూస్‌టుడే: మార్గశిర పౌర్ణమి సందర్భంగా సీలేరు ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు రామశర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

అలంకరణలో అమ్మవారు

మంత్రి లోకేశ్‌కి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు, నేతలు

మంత్రి లోకేశ్‌కు సాదర స్వాగతం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు విజయవాడ నుంచి స్థానిక విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రికి పలువురు వినతులు అందించారు. ఇరుముడితో విమానాశ్రయంలోకి అనుమతించడంతో అయ్యప్పస్వాములు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలతో ఫొటోలు దిగారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లాకి రోడ్డుమార్గంలో బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, కొండ్రు మురళీ, బండారు సత్యనారాయణమూర్తి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఏఓబీలో ముమ్మర గాలింపు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో సాయుధ పోలీసు బలగాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. ఈ నెల 8 వరకు మావోయిస్టులు పీయల్‌జీఏ వారోత్సవాలు నిర్వహిస్తుండటంతో సరిహద్దు ప్రాంతంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముంచంగిపుట్టు పోలీసు స్టేషన్ పరిధిలో సీఆర్పీఎఫ్ పోలీసులు పహారా కాశారు. నేతాజీ ఆంగ్లమాధ్యమ పాఠశాల సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకుల నుంచి వివరాలు సేకరించారు. దోడిపుట్టు, డుడుమ, జోలాపుట్టు, జామిగుడ వెళ్లే బస్సు సర్వీసులను ముంచంగిపుట్టు వరకు పరిమితం చేశారు. వారోత్సవాలు ముగిసే వరకు ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సీఐ శ్రీనివాస్ సూచించారు.

బాపనపుట్టు సమీపంలో సీఆర్పీఎఫ్ జవాన్ల గస్తీ

ఆంధ్రా ఉద్యోగులకు బెదిరింపులు తగవు

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న నాయకులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సంయుక్త నిర్వహణలోని మాచ్‌ఖండ్ విద్యుత్కేంద్రం ఉన్న ఒనకడిల్లీలో పని చేస్తున్న ఆంధ్రా ఉద్యోగులు, సిబ్బందిపై స్థానికులు దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని రాష్ట్ర దండకారణ్య విమోచన సమితి నాయకులు వనుగుశేషాద్రి ఆరోపించారు. గురువారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. జెన్‌కో ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. డీఎల్‌ఓ కార్యదర్శి బాలకృష్ణ, మదన్, బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో మరో పర్యాటక అద్భుతం

వర్చువల్ రియాల్టీ ఎరీనా' ఏర్పాటుకు ప్రణాళిక



వర్చువల్ ఎరీనా నమూనా

ఈనాడు, విశాఖపట్నం: వర్చువల్ గేమ్స్ కోసం విశాఖలో ప్రత్యేకంగా ఒక పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్య (పీపీపీ) విధానంలో రుషికొండలోని 2.82 ఎకరాల్లో రూ.90 కోట్ల అంచనాతో నిర్మించాలనేది ప్రణాళిక. వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనా, 3 స్టార్ హోటల్ నిర్మించేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. అందులో వర్చువల్ ఎక్స్‌పీరియన్స్, 360 డిగ్రీల ఇమ్మర్సివ్ థియేటర్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూం, లేజర్ షోలు, వర్చువల్ టైం ట్రావెల్, వీఆర్ గేమింగ్ జోన్, డ్రైవ్ ఇన్ ఫుడ్ జోన్ వంటివి ఉంటాయి. కేఫ్‌లు, ఫుడ్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ప్రణాళికపై కసరత్తు చేస్తున్నట్లు వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇలా అలరిస్తారు..

డుంబ్రిగుడలో 14.3 డిగ్రీల నమోదు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చలి తీవ్రత కొనసాగుతోంది. దిత్వా తుపాను ప్రభావం తగ్గడంతో మన్యంలో మంచు, చలి తీవ్రత పెరిగింది. గురువారం డుంబ్రిగుడలో 14.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 14.9, ముంచంగిపుట్టులో 15.1, జి.మాడుగులలో 15.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

విచారణ 6న

పెదబయలు, న్యూస్‌టుడే: జామిగుడ పంచాయతీలో అక్రమాలపై ఈనెల 6 శనివారం పెదబయలులో విచారణ చేపడుతున్నట్లు డీఎల్‌పీవో కుమార్ తెలిపారు. గతంలో అనివార్య కారణాలతో విచారణ ఆగిపోయిందని పేర్కొన్నారు.

మంచు ముసుగులో మన్యం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి ప్రాంతంలో ఉదయం 11 గంటల వరకు మంచు వీడడం లేదు. సాయంత్రం నాలుగు గంటలకే మంచు కమ్ముకుంటోంది.

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలును గురువారం ఉదయం పొగమంచు చుట్టేసింది. ఎదురెదురుగా ఉన్న వ్యక్తులు సైతం కానరాని స్థితిలో మంచు అలముకోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. వృద్ధులు, చిన్నారులు చలికి అల్లాడిపోయారు. వాహనదారులు లైట్లు వేసుకొని రాకపోకలు సాగించాల్సి వచ్చింది.

గూడెంకొత్తవీధిలో కురుస్తున్న పొగమంచు

సైబర్ నేరాలపై అప్రమత్తం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: అంతర్జాలం వినియోగించే ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని గూడెంకొత్తవీధి సీఐ సుధాకర్ సూచించారు. వారపుసంతలో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు ఖాతాల నుంచి నగదు మాయం చేసేందుకు సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో మానసికంగా వేధించి నగదు అపహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ సుధాకర్

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

JOBS

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్‌కి కుక్స్ (వంటవారు) సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యాని/ పలావ్ చేసేవారు, వెయిటర్స్, హెల్పర్స్ కావలెను. ఫోన్: 9440346269

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

పాఠశాలలో విద్యార్థిని మృతి

రంపచోడవరం, న్యూస్‌టుడే: తామరపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాల (జీపీఎస్) నాలుగో తరగతి విద్యార్థిని కుంజం జానుశ్రీ (9) ఫిట్స్‌తో గురువారం మృతి చెందింది. పాఠశాలలో ఆడుకునే సమయంలో ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఉపాధ్యాయులు వెంటనే తల్లిదండ్రులు సోమన్నదొర, బాపనమ్మకు సమాచారం ఇచ్చి రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యురాలు ఇందుశ్రీ అప్పటికే విద్యార్థిని మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కుమార్తె మృతితో తల్లి బాపనమ్మ ఆసుపత్రిలోనే బోరున విలపించారు. మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, సహాయ గిరిజన సంక్షేమాధికారి శంభు పరామర్శించారు.

జానుశ్రీ మృతదేహం

ఆసుపత్రి వద్ద రోదిస్తున్న తల్లి బాపనమ్మ

జిల్లా పరిషత్తు ఆస్తుల పరిరక్షణకు చర్యలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలో జిల్లా పరిషత్తు ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి తెలిపారు. నర్సీపట్నంలో గురువారం మాట్లాడుతూ.. భూములకు హద్దులు నిర్ణయించి రక్షణ కంచె వేయిస్తామన్నారు.

ఘాట్‌రోడ్డులో ఆటో బోల్తా.. మహిళ దుర్మరణం

చింతపల్లి, న్యూస్‌టుడే: లంబసింగి ఘాట్‌రోడ్డులో గురువారం సాయంత్రం ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఒక గిరిజన మహిళ ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. సీఐ వినోద్‌బాబు కథనం ప్రకారం.. తాజంగి పంచాయతీ జున్నుల గ్రామానికి చెందిన కిలో జగన్నాథం, కిలో సీతమ్మ(65) దంపతులు వారి కుమార్తె సుమిత్ర, అల్లుడు నవీన్‌కుమార్, మనుమడితో కలసి గురువారం మధ్యాహ్నం ఆటోలో విశాఖపట్నం కేజీహెచ్‌కు వెళుతున్నారు. జగన్నాథంకు గతంలో వెన్నెముక శస్త్రచికిత్స జరిగింది. చికిత్స నిమిత్తం అతనిని కుటుంబసభ్యులు ఆటోలో తీసుకువెళుతుండగా లంబసింగి ఘాట్‌రోడ్డులో ఆటో ప్రమాదవశాత్తూ అదుపు తప్పి 20 అడుగుల లోయలో పడిపోయింది. స్థానికులు లోయలో పడిన వారందరినీ రహదారిపైకి చేర్చి వారికి సపర్యలు చేశారు. గాయపడిన వారిని నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సీతమ్మ(65) మరణించినట్లు సీఐ తెలిపారు. మిగిలిన వారందరికీ స్వల్ప గాయాలయ్యాయన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నామని సీఐ, ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

లోయలో పడిన ఆటో

విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడిపై విచారణ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హోంవర్క్ చూపించలేదని విద్యార్థిని తీవ్రంగా దండించిన అతిథి అధ్యాపకుడిపై అరకులోయ కళాశాల ప్రిన్సిపల్ కుమార్ గురువారం విచారణ చేపట్టారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ విద్యార్థి బండి జయంత్‌ను అధ్యాపకుడు కర్రతో తీవ్రంగా కొట్టడంతో విద్యార్థికి పలుచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ సీరియస్‌గా తీసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి నివేదిక పంపించాలని అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్ కుమార్ చింతపల్లి జూనియర్ కళాశాలను సందర్శించి అతిథి అధ్యాపకుడు, గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులను వేర్వేరుగా విచారించారు. అనంతరం చికిత్స పొందుతున్న విద్యార్థి, వైద్యులతో మాట్లాడారు. విచారణ నివేదికను కమిషనర్‌కు పంపిస్తామని పేర్కొన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ

పెండింగ్ కేసులపై ఆరా

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడ పోలీసుస్టేషన్‌ను పాడేరు డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసుల వివరాలపై ఆరా తీశారు. స్టేషన్‌కు వచ్చేవారితో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని చెప్పారు. సీఐ హిమగిరి, ఎస్సై పాపినాయుడు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	118
లైవ్	147	138
డ్రెస్డ్	213	246
స్కిన్‌లెస్	243	256

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ?: ముంచంగిపుట్టు నుంచి పెదబయలు మార్గంలో చోటా ముఖిపుట్టు సమీపంలో వంతెన వద్ద రోడ్డు మధ్యలో గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. వనబసింగి సమీపంలోనూ రెండు గుంతలు ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. - సంతోష్ కుమార్, స్థానికుడు ✓: మరమ్మతులు చేయిస్తాం. - శ్రీదేవి, ఏఈ, ర.భ.శాఖ, ముంచంగిపుట్టు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ?: నరసాపురం - పోక్సుపేట రహదారికి ఇరువైపులా చెట్ల కొమ్మలతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. - కారం బాపిరాజుదొర, కన్నారం ✓: తుప్పలతోపాటు చెట్ల కొమ్మలను తొలగించేందుకు చర్యలు చేపడతాం. - ప్రదీప్, ఏఈ, ఆర్అండ్‌బీ, రంపచోడవరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: గుజ్జుమామిడివలసలో రైతుసేవా కేంద్రం భవన నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయింది. - చెదల రామిరెడ్డి, మాజీసర్పంచి, జీఎంవలస ✓: భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. - చైతన్య, డీఈఈ, గి.సం.శాఖ

అట్టహాసంగా మొదలు.. అసంపూర్తిగా మిగులు!

పెదబయలు, న్యూస్‌టుడే

ఎన్నో ఏళ్ల కళ.. ఎట్టకేలకు ఫలించినా ఉపయోగం లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యమో, అధికారుల అలసత్వమో తెలియదు కానీ ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రం జరగలేదు. ఆంధ్రా- ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని పెదబయలు మండలం మారుమూల జామిగుడ పంచాయతీ గుంజివాడ మత్స్యగెడ్డపై వంతెన నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ. రెండు కోట్లు మంజూరయ్యాయి. శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి ఏడాదిన్నరయినా నేటికీ పునాదుల స్థాయిలోనే దర్శనమిస్తుండడంతో అక్కడి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మారుమూల ఇంజరి, గిన్నెలకోట, జామిగుడ పంచాయతీల్లోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు గుంజివాడ వద్ద ప్రవహిస్తున్న మత్స్యగెడ్డపై వంతెన నిర్మించాలని ఏళ్ల తరబడిగా అక్కడి ప్రజలు విన్నవించుకున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ మాధవి, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవతో ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. ఆడంబరంగా పనులు ప్రారంభించారు. భూవివాదం కారణంగా కొద్దిరోజులు పనులు ఆగిపోయాయి. తరువాత ప్రారంభించినా పనులు నత్తనడకన సాగుతుండడంతో నేటికీ పునాదుల స్థాయిలోనే దర్శనమిస్తోంది. ఏటా ఏడాది అధిక వర్షాలకు ప్రజలు గెడ్డ దాటేందుకు నానా అవస్థలు పడ్డారు. అత్యవసర పరిస్థితుల్లో ఆనప డిప్పలు కట్టుకొని గెడ్డ దాటారు. ఈ సమయంలో ప్రమాదం సంభవిస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. ఈ పనులు తక్షణమే పూర్తిచేయాలని వార్డుసభ్యులు కామేశ్వరరావు, సిద్ధేశ్వరరావు, అచ్యుతరామయ్య, లక్ష్మయ్య, గోవర్ధన్‌తోపాటు తెలుగు యువత నేత కామేశ్వరరావు కోరారు.

తుప్పల్లో శిలాఫలకం



పునాదుల స్థాయిలో దర్శనమిస్తున్న గుంజివాడ వంతెన

వారం రోజుల్లో ప్రారంభిస్తాం: వారం రోజుల్లో వంతెన పనులు ప్రారంభిస్తాం. భూ, ఇతర చిన్నచిన్న సమస్యల కారణంగా పనులు ఆగిపోయాయి. అనుమతులు రావాల్సి ఉన్నా నిర్మాణం పునఃప్రారంభించాలని సంబంధిత గుత్తేదారును ఆదేశించాం. వాస్తవంగా వంతెన నిర్మాణానికి రూ. రెండు కోట్లు సరిపోవు. సుమారు రూ.3.50 కోట్లు అవసరమని భావిస్తున్నాం. ఈమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నాం. నిధులున్నంత వరకు పనులు చేయిస్తాం.
- రాము, జూనియర్ ఇంజినీర్, గిరిజన సంక్షేమశాఖ, పెదబయలు

● చింతపల్లి జీసీసీ డీఎం బదిలీ

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి గిరిజన సహకార సంస్థ డివిజన్ మేనేజరు **బుక్కా వెంకటేష్‌**కు బదిలీ అయ్యింది. ఈయన్ను పరిపాలనా పరమైన కారణాలతో శ్రీశైలం డివిజన్‌కు బదిలీ చేస్తూ గిరిజన సహకార సంస్థ ఎండీ కల్పనాకుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఈయన స్థానంలో శ్రీశైలం డివిజన్ మేనేజరుగా పనిచేస్తున్న డి.సింహాచలాన్ని నియమించారు. ఈయన త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

● వేతనాలు అందక వేదన

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు ఏపీ జెన్‌కో డీఏవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బందికి మూడు నెలల నుంచి జీతాలు అందక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని వారితోపాటు సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే సుభాన్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సక్రమంగా జీతాలు చెల్లించేవారని, గత మూడు నెలలుగా బడ్జెట్ విడుదల చేయకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఎల్ఎంసీ ఛైర్మన్, ఇన్‌ఛార్జి ఎస్ఈ చిన కామేశ్వరరావు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

● 7న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎటపాక, న్యూస్‌టుడే: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 2009-10 విద్యా సంవత్సరం నుంచి ఇప్పటివరకు 10, 12 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులతో ఈ నెల 7న సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.టి.ప్రసాద్ గురువారం తెలిపారు.

● తెదేపా మండల సమావేశం 8న

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఈనెల 8న పార్టీ మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పి.నాగమణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. ప్రతి పంచాయతీకి చెందిన నాయకులు, ముఖ్య కార్యకర్తలు తప్పక హాజరుకావాలని కోరారు.

● పోక్సో కేసుపై విచారణ

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో నమోదైన పోక్సో కేసుపై చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా విచారణ నిర్వహించారు. మైనర్ బాలికను గర్భిణిని చేసిన బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేశారు. గురువారం మధ్యాహ్నం సీలేరు ఏఎస్పీ.. మధ్యవర్తుల సమక్షంలో విచారణ జరిపించారు. నిందితుడి ఇంటి వద్ద వివరాలు సేకరించారు. ఎస్సై యాసీన్ పాల్గొన్నారు.

● వసతులు కల్పించరూ..

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గుమ్మకోట పంచాయతీ పరిధిలోని మజ్జివలసలో సుమారు 25 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ గ్రామస్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు, నాయకులు విఫలమవుతున్నారు. తాగునీరు, రహదారి, అంగన్‌వాడీ సేవలకు దూరంగా ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని రాంబాబు తదితరులు కోరుతున్నారు.

● నేడు గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్ష

చె.రామవరం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకాధికారి శుక్రవారం సమీక్ష నిర్వహించనున్నారని ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. గ్రామీణ నీటి పారుదల, గృహనిర్మాణ ఏఈలు, వెలుగు ఏపీఎం, ఉపాధి హామీ ఏపీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఇంజినీరింగు సహాయకులు హాజరుకావాలని సూచించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

● సీనియర్ కార్యకర్త మృతికి సంతాపం

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెంకు చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త దూబి దేవయ్య తీవ్ర అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. తెదేపా మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్, నాయకులు జహంగీర్, ఎంపీటీసీ సభ్యుడు వేగి నాగేశ్వరరావు తదితరులు మృతదేహంపై పార్టీ జెండా కప్పి సంతాపం తెలిపారు.

శిథిల క్వార్టర్లలో అనధికార ఆవాసం

గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో ఆయా శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. మారేడుమిల్లిలో మండల పరిషత్తు సిబ్బంది కోసం గతంలో నిర్మించిన క్వార్టర్లు శిథిలమయ్యాయి. వీటిని స్థానికంగా కొందరు ఆక్రమించుకుని ఆవాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆయా శాఖల అధికారులు స్పందించి శిథిల క్వార్టర్లను తొలగించి స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరముంది. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

యథేచ్ఛగా కోళ్ల వ్యర్థాల రవాణా

మన్యంలోని చికెన్ దుకాణాల్లో కోళ్ల వ్యర్థాలు మైదాన ప్రాంతానికి తరలిపోతున్నాయి. వాహనాల్లో రాజమహేంద్రవరానికి వీటిని తరలిస్తున్నారు. టన్నుల కొద్దీ వ్యర్థాలను అక్కడకు తీసుకెళ్లి.. చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. - న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

అరకులోయలో అగ్నిమాపక కేంద్రం!

అరకులోయలో అగ్నిమాపక కేంద్రం భవన నిర్మాణం చురుగ్గా సాగుతోంది. స్థానిక పట్టుపరిశ్రమ కార్యాలయం సమీపంలో ఈ పనులు చేపడుతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి అరకులోయలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం సుమారు రూ. కోటి నిధులు కేటాయించింది. గతంలో అరకులోయ ప్రాంతంలో ఏదైనా ప్రమాదం జరిగితే పాడేరు, శృంగవరపుకోట నుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చేవి. ఆ సమయానికే జరగాల్సిన నష్టం జరిగిపోయేది. అరకులోయలో అగ్నిమాపక కేంద్రం ఏర్పడనుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.- అరకులోయ, న్యూస్‌టుడే

స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

పునరావాస కాలనీ స్థల పరిశీలన

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపునకు గురవుతున్న దామనపల్లి గ్రామస్థులకు వెలగపల్లి సమీపంలో పునరావాసం కల్పించేందుకు సేకరించిన స్థలాన్ని రెవెన్యూ, అటవీ అధికారులు గురువారం పరిశీలించారు. కాలనీ ఏర్పాటుకు కేటాయించిన 8 ఎకరాల స్థలంలో ఉన్న టేకు, తాడి తదితర మారుజాతి చెట్ల వివరాలను అటవీ అధికారులు తహసీల్దార్ సత్యనారాయణకు వివరించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపి అనుమతులు వచ్చాక చెట్ల నరికివేత పనులు చేపడతామన్నారు.

పాఠశాలల ముస్తాబు

ముంచంగిపుట్టు, పెదబయలు, మారేడుమిల్లి, గంగవరం, న్యూస్‌టుడే: ఈనెల అయిదో తేదీన తల్లిదండ్రుల సమావేశాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు పాఠశాలలను ముస్తాబు చేశారు. ముంచంగిపుట్టు మండలంలోని 204 పాఠశాలల్లో ఈ వేడుక నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి, త్రినాథ్ తెలిపారు. జోలాపుట్టు గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆంగ్లమాధ్యమ బాలికల పాఠశాల ఆవరణలో తోరణాలు కట్టి తల్లిదండ్రులు, అతిథులను ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేశారు. పెదబయలు మండలంలోనూ బడుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. మారేడుమిల్లి మండలంలో పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. మెగా పీటీఎంను విజయవంతం చేయాలని గంగవరం ఎంఈవో మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు.

జోలాపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్న విద్యార్థినులు

విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వానపత్రికలు అందిస్తున్న మారేడుమిల్లి కేజీబీవీ ప్రత్యేకాధికారిణి లక్ష్మి

శ్రమదానంతో పరిసరాలు శుభ్రం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో గిరిజనులు చేయిచేయి కలిపి పరిసరాలు శుభ్రం చేశారు. గత నెలలో గ్రామంలో ఇద్దరు శిశువులు మృతి చెందడంతో కలెక్టర్ సహా వివిధశాఖల అధికారులు ఈ గ్రామాన్ని సందర్శించారు. వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను గ్రహించిన గ్రామ యువకులు పరిసరాల శుభ్రతకు ముందుకు వచ్చారు. గురువారం యువకులు, మహిళలు, పెద్దలు ఏకమై పరిసరాలను శుభ్రం చేశారు. మంచినీటి ట్యాంకును శుభ్రం చేసి చెత్త తొలగించారు. వృథా నీరు పోయేందుకు మార్గం చేశారు. తుప్పలు తొలగించారు. రామన్న, కార్తిక్, రామచందర్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో చెత్త తొలగిస్తున్న గ్రామస్థులు

కులపాడు, బలమానుశంక గ్రామస్థులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావు

బాధితులకు నష్టపరిహారం అందజేస్తాం

జి.మాడుగుల, పాడేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 516-ఇ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం తప్పక అందజేస్తామని పాడేరు ఆర్డీవో లోకేశ్వరరావు తెలిపారు. జి.మాడుగుల మండలం కులుపాడు, వరిగెలపాలెం, బలమానుశంక గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. నిర్వాసితులు ఆందోళన చెందొద్దన్నారు. నిర్మాణ పనులకు ఆటంకం కలిగించవద్దని కోరారు. జాతీయ రహదారి అధికారులు, పోలీసులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కలప లారీ బోల్తా

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు నుంచి మైదాన ప్రాంతానికి కలప లోడుతో వెళ్తున్న లారీ గురువారం తెల్లవారుజామున ఘాట్ రోడ్డులోని యేసుక్రీస్తు బొమ్మ సమీపంలోని ప్రధాన రహదారిపై అదుపు తప్పి బోల్తాపడింది. మంచు కమ్ముకోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో రోడ్డు కనిపించని కారణంగా ఈ ప్రమాదం జరిగింది. రోడ్డుకు అడ్డంగా లారీ పడిపోవడంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. పాడేరు పోలీసులు, ఆర్అండ్‌బీ అధికారులు అక్కడకు చేరుకుని. . రోడ్డుకు అడ్డంగా బోల్తాపడిన లారీని రోడ్డు పక్కకు తొలగించారు.

ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరి ఒడ్డున గండిపోశమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై స్థానిక తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారంతా గురువారం అంగులూరు జలవిద్యుత్కేంద్ర సందర్శనకు వచ్చిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి శాలువా కప్పి సత్కరించారు. చంటిబాబు, లక్ష్మీకుమార్, బాబూరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రామానాయుడిని సత్కరించిన నాయకులు

ఎట్టకేలకు రక్షణ గోడ నిర్మాణం

స్పందనకు వందనం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి చింతూరు వెళ్లే రహదారిలో కాఫీతోటల వద్ద ఎట్టకేలకు రక్షణ గోడ నిర్మిస్తున్నారు. ఇక్కడ రహదారి కోతకు గురి కావడంతో ప్రమాదకరంగా మారింది. ఈ ప్రదేశంలో మలుపులు ఉండడంతో వాహనదారులకు ముప్పు పొంచి ఉంది. దీనిపై పలు సందర్భాల్లో 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు దీనిపై స్పందించిన రహదారులు, భవనాలశాఖ అధికారులు రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం గోడ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

డిప్యూటీ కలెక్టర్ల నియామకం

ఈనాడు డిజిటల్, పాడేరు: పోలవరం ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అల్లూరి జిల్లాలో భూసేకరణ కోసం పలువురు డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీఆర్‌పురం మండలానికి టి.తేజేశ్వరరావు, ఎటపాక యూనిట్-2కి కె.గోపాలకృష్ణ, చింతూరు యూనిట్-3కి కోరాడ శ్రీనివాసరావు, కూనవరం మండలానికి ఇతియాజ్ పాషా షేక్‌లను నియమించింది.

చిరుధాన్యాలతో పిండి వంటల తయారీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఐసీఆర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) హైదరాబాద్ ఆధ్వర్యంలో గిరిజన ఉత్పత్తిదారుల సంఘాలకు చిరుధాన్యాలతో పిండి వంటకాల తయారీపై గురువారం శిక్షణ ఇచ్చారు. గిరిసిరి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఎఫ్‌యూ, లంబసింగి ట్రైబల్ ప్రొడక్స్ట్ ఎఫ్‌యూ నుంచి 36 మంది గిరిజన మహిళలు, రైతులు శిక్షణలో పాల్గొన్నారు. డాక్టర్ శ్రీనివాసబాబు, డాక్టర్ రఫీ, డాక్టర్ సంగప్ప, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో చిరుధాన్యాల లడ్డూలు, పచ్చళ్ల తయారీ విధానాన్ని వివరించారు. గిరి మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ఈ శిక్షణ ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ మూడురోజులపాటు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మహిళలు, రైతులు పాల్గొన్నారు.

శిక్షణ పొందుతున్న గిరి మహిళలు

డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన

శిక్షకులకు జ్ఞాపిక అందజేస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయభారతి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని ప్రిన్సిపల్ విజయభారతి అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులో భాగంగా డిజిటల్ మార్కెటింగ్‌పై గత ఐదురోజులుగా విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ కృష్ణకాంత్ శిక్షణ ఇచ్చారు. గురువారంతో ఈ శిక్షణ ముగిసింది. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రస్తుతం డిజిటల్ మార్కెట్ యుగం ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెజియా, రవీంద్రనాయక్, నిర్మల, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో ప్రగతికి అవరోధం

చింతూరు, న్యూస్‌టుడే: మావోయిస్టులు చేపడుతున్న బందలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని మావోయిజం మాకొద్దు - అభివృద్ధే ముద్దు అంటూ గురువారం చింతూరులో యువత భారీ ర్యాలీ చేపట్టింది. మావోయిస్టులు ఈ నెల 8 వరకు చేపట్టిన వారోత్సవాలతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఆదివాసీలను హత్యలు చేస్తున్నారని, రహదారిపై వెళుతున్న వాహనాలను, రహదారి పనులు నిర్వహిస్తున్న వాహనాలను దహనం చేస్తున్నారని యువత ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. చింతూరు సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.

చింతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న యువత

స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై అప్రమత్తం

గంగవరం, న్యూస్‌టుడే: చిత్తడి పొలాలు, అటవీ ప్రాంతాల్లో పని చేసే వారంతా స్క్రబ్‌టైఫస్ బారి నపడకుండా అప్రమత్తంగా ఉండాలని గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి భావన గురువారం సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కేసులు అధికమవుతున్న నేపథ్యంలో పీహెచ్‌సీకి వచ్చే రోగులతోపాటు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పొలాల్లో పనులు చేసే వారికి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

మోతుగూడెం, న్యూస్‌టుడే: తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి వైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి గురువారం స్క్రబ్ టైఫస్ వ్యాధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, పొదలు, గడ్డి ఉన్న ప్రదేశాల్లో మిట్స్ కాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుందన్నారు. మిట్స్ కాటు వేసిన ప్రదేశంలో నల్లటి గడ్డ ఏర్పడుతుందని, బాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి రక్తనాళాల పొరలను దెబ్బతీస్తుందన్నారు. అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స ప్రారంభించాలన్నారు. సిబ్బందికి వ్యాధి లక్షణాలను వివరించారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఇతర పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

తులసిపాకలో సిబ్బందికి శిక్షణ ఇస్తున్న వైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి

కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

మోతుగూడెం, న్యూస్‌టుడే: గూడూరు పంచాయతీ దేవరపల్లిలో కల్వర్టు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. సర్పంచి బుజ్జి, ఎంపీటీసీ సభ్యురాలు గౌరమ్మ మాట్లాడుతూ కొన్నేళ్లుగా రాకపోకల ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కల్వర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పెసా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అమృతరావు పాల్గొన్నారు.

కల్వర్టు శంకుస్థాపనలో ప్రజాప్రతినిధులు, అధికారులు

తాడ్వాయిలోనే పునరావాసం

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం మండల నిర్వాసితులకు తాడ్వాయిలోనే పునరావాసం ఖరారు చేసినట్లు తహసీల్దారు ధర్మేంద్ర వెల్లడించారు. రెవెన్యూ కార్యాలయంలో గురువారం టేకులబోరు నిర్వాసితులతో గ్రామసభ నిర్వహించారు. నిర్వాసితుల అపోహలు, అనుమానాలను నివృత్తి చేశారు. వేర్వేరు చోట్ల స్థలాలను చూసి సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. చూపిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో నిర్మాణ ఖర్చులు చెల్లిస్తామన్నారు. రెవెన్యూ, సచివాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దారు ధర్మేంద్ర

లక్కవరం గ్రామసభలో అధికారులు, ప్రజలు

'చదలవాడ'ను రెండుగా విభజించాలి

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలంలోని చదలవాడ పంచాయతీని రెండుగా విభజించాలని తులసిపాక, లక్కవరం, వాలుమూరుగొంది, సిరసనపల్లి, గొడ్లగూడెం గ్రామస్థులు గురువారం కోరారు. ఈ మేరకు లక్కవరం గ్రామసభలో గురువారం తీర్మానం చేశారు. చదలవాడ పంచాయతీలో గ్రామాలు ఎక్కువగా ఉండటంతో అభివృద్ధి జరగడం లేదన్నారు. పంచాయతీని రెండుగా విభజిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తీర్మానంలో పేర్కొన్నారు.

త్వరలో అందుబాటులోకి జడ్పీ అతిథిగృహం

చింతపల్లి, న్యూస్‌టుడే: డిసెంబరు నెలాఖరు నాటికి చింతపల్లిలోని జిల్లా పరిషత్ అతిథిగృహాన్ని వినియోగంలోకి తీసుకొస్తామని పంచాయతీరాజ్ పాడేరు డీఈఈ జ్యోతిబాబు తెలిపారు. గురువారం ఆయన చింతపల్లిలో జడ్పీ అతిథిగృహం మరమ్మతులను పరిశీలించారు. ఈ పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.20 లక్షలు విడుదలయ్యాయని పేర్కొన్నారు. వీటితో ఐదు ప్రత్యేక గదులు (సూట్‌లు) నిర్మాణంతోపాటు ప్రహరీ, ఇతరత్రా మౌలిక సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని డిసెంబరు నెలాఖరు నాటికల్లా నిర్మాణాలు పూర్తిచేయాలని ఆదేశించారు. చింతపల్లి పీఆర్ జేఈ బాలకిషోర్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న పీఆర్ డీఈఈ జ్యోతిబాబు, ఏఈఈ బాలకిషోర్

యూటీఎఫ్ నూతన కార్యవర్గాల ఏర్పాటు

ముంచంగిపుట్టులో ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య(యూటీఎఫ్) మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక శారదా నికేతన్ పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల మహాసభలో జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. రాజు, గోపీ, త్రినాథ్, సుబ్బారావు, రఘుమణి, పుండరీ, కృష్ణ, పద్మసేన్‌లు కార్యవర్గ నాయకులుగా ఎంపికయ్యారు. జిల్లా నాయకుల ఆధ్వర్యంలో వీరంతా ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షులు మహేశ్వరరావు మాట్లాడుతూ.. సీనియర్ ఉపాధ్యాయులకు.. ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి దేముడు, కన్నయ్య, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) ఎటపాక మండల నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా పి.విజయ్, కె.శ్రీనివాస్, సభ్యులుగా 12 మంది ఎన్నికయ్యారు. వారితో జిల్లా నాయకులు పండా కృష్ణయ్య ప్రమాణం చేయించారు. హరినాథ్, ప్రభాకర్, జరీనా బేగం, ప్రియాంక, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, కన్నారావు తదిరతులు పాల్గొన్నారు.

ఎటపాకలో..

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
శుక్రవారం డిసెంబరు 5, 2025

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు



ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు **'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'** నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో డిసెంబరు 11వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : డిసెంబరు 7**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

సీఆర్డీఏ గ్రీవెన్స్ డే నిర్వహణలో మార్పు

తుళ్లూరు, న్యూస్‌టుడే : ఏపీ సీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఇకపై ప్రతి శనివారం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నట్లు గురువారం సీఆర్డీఏ కార్యాలయ అధికారులు తెలిపారు. రాజధాని గ్రామాల్లోని రైతులు, రైతు కూలీలు, మహిళలు, స్థానికుల సమస్యలను వేగంగా పరిష్కరించటానికి ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తామని వెల్లడించారు.

అగ్రి బీఎస్సీ (ఆనర్స్) కోర్సులో ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్ 6న

జిల్లాపరిషత్తు: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రి బీఎస్సీ (ఆనర్స్) కోర్సులో 2025-26 విద్యా ఏడాదిలో ప్రవేశాలకు అగ్రిసెట్-2025లో ర్యాంకులు సాధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 6న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ గురువారం తెలిపారు. లాంఫాం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు angrau.ac.inని చూడాలని సూచించారు.

రండి.. పిల్లల ప్రగతి చూడండి

పాఠశాలల్లో మెగా పేరెంట్స్.. టీచర్స్ సమావేశం నేడే

న్యూస్‌టుడే – గుంటూరు విద్య, కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడంతోపాటు విద్యార్థుల్లో ప్రమాణాలను పెంపొందించేందుకు 'బడి పిలుపు - వికసిత్ ఆంధ్రకు మలుపు' పేరిట మూడోవిడత మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందుకోసం విద్యాశాఖ షెడ్యూల్‌కు అనుగుణంగా ఏర్పాట్లు చేసింది. అంగలకుదురు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యాశాఖాధికారులు హాజరవుతారు.

జిల్లాలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించనున్న పాఠశాలలు : 1,074

కేటాయించిన నిధులు: రూ.25.20 లక్షలు

సమయం: ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు

హాజరయ్యేవారు: విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు.

ఏం చేస్తారంటే...

●● సమావేశాల్లో విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరిస్తారు. ●● హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించి.. ఆయా సబ్జెక్టుల్లో చదువుతున్న తీరు తెలియజేస్తారు. ●● కెరీర్ గైడెన్స్, మానసిక ఆరోగ్యం కౌన్సెలింగ్, నైపుణ్య విద్య ప్రాధాన్యం చెబుతారు. ●● మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెబుతూ షార్ట్ వీడియో ప్రదర్శిస్తారు. ●● పిల్లలపై వేధింపులు, బాలికా విద్యపై అవగాహన కల్పిస్తారు. ●● క్రీడా సామగ్రి, గ్రంథాలయంలో పుస్తకాలు, జాదుయీపిటారా కిట్లు గురించి తెలియజేస్తారు. ●● అటల్ టింకరింగ్ ల్యాబ్, సెమ్ ల్యాబ్‌లను తల్లిదండ్రులకు చూపిస్తారు. ●● విద్యార్థులు తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, సైన్స్ ప్రదర్శన నమూనాలు ప్రదర్శిస్తారు. ●● మధ్యాహ్నం 12.30 గంటలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజనాలుంటాయి.

"మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు రావాలి. అసెస్‌మెంట్ పుస్తకాలలో నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక పరీక్షల పుస్తకాలను తల్లిదండ్రులకు పరిశీలనకు ఇస్తారు. విద్యార్థుల మార్కులను తల్లిదండ్రులు వారి మొబైల్‌లో లీప్ యాప్‌లో ఎలా చూడాలో తెలియజేస్తారు. పదో తరగతికి సంబంధించి వంద రోజుల ప్రత్యేక తరగతుల వివరాలను వివరిస్తారు. **- కలెక్టర్ తమీమ్ అన్సారియా**

జీవన రాగం.. గిరిజన గానం

దేశభక్తిని ప్రతిబింబించే నాటికలో సన్నివేశం

భిన్నత్వంలో ఏకత్వం చాటిన బాలలు

సందడిగా ఉద్భవ్-2025 వేడుక

ఈనాడు – అమరావతి
న్యూస్‌టుడే – తాడేపల్లి

పాట పరవశించింది... పల్లె బతుకును స్పృశిస్తూ.. బాలల ప్రతిభా పాటవ ప్రదర్శన సాగింది. దేశంలో ఎన్నో గిరిజన సమూహాలు.. భిన్న సంస్కృతులు.. విభిన్న ఆచార వ్యవహారాలు.. ఇవన్నీ ఒకచోట కళ్లకు కట్టినట్టు చూపించారు ఏకలవ్య విద్యార్థులు. దైవభక్తిని.. దేశ స్వాతంత్య్ర సంగ్రామ స్ఫూర్తిని రగిల్చే గీతాలాపనలు వెరసి అడుగడుగునా భిన్నత్వంలో ఏకత్వం చాటారు. మనసును కదిలించే నాటికలు, మమతానుబంధాలను పంచే ప్రదర్శనలు.. భాషలు వేరైనా భావం ఒక్కటే అన్నట్లుగా వడ్డేశ్వరం సమీపంలోని కేఎల్ యూనివర్సిటీ వేదికగా ఉద్భవ్-2025 ఉత్సవాలు రెండోరోజూ ఘనంగా కొనసాగాయి.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

హార్మోనియం, తబలా, డోలక్ వంటి వాయిద్యాలు.. స్తోత్రాలు, భజనలు, స్తుతులకు అనుగుణంగా ప్రత్యేక వస్త్రధారణలతో.పిల్లలు సందడి చేశారు. ఏపీకి చెందిన ఈఎంఆర్ఎస్ విద్యార్థులు మాతా సరస్వతి సౌరభ్, తెలంగాణ విద్యార్థులు శ్రీకృష్ణ సుధామయి స్తుతిగీతం, ఉత్తరాఖండ్ చిన్నారులు గణపతి స్తోత్రం, ఝార్ఖండ్ బృందం మహిషాసుర మర్దిని స్తోత్రం, కర్ణాటక విద్యార్థుల రామభజన, బిహార్ చిన్నారుల చార్ భక్తిగీతం, సిక్కిం బృందం ప్రార్థనలు ఆకట్టుకున్నాయి.

శాస్త్రీయ సంగీత, ఆశుకవిత్వం విభాగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు పసిడి దక్కింది. దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆశుకవిత్వం ఇంగ్లీషు సీనియర్ విభాగంలో మూడోస్థానంలో నిలిచింది.

ప్రధాన వేదిక కృష్ణజింక వద్ద జరుగుతున్న డ్రామా పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించారు. జాస్మిన్ హాల్ వద్ద శాస్త్రీయ సంగీత, నృత్య పోటీల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

త్రిపుర గోరియాపూజలో...

పశు సంపద, శ్రేయస్సు కాంక్షిస్తూ త్రిపుర ప్రజలు బాబా గోరియాకు పూజ ఏప్రిల్‌లో ఏడు రోజులపాటు నిర్వహిస్తారు. గోరియాకు ప్రతీకగా పొడవాటి వెదురు కర్రను అలంకరించి పూజిస్తారు. పత్తి దారం, బియ్యం, కోడిపిల్లలు, మట్టి కుండలు, గుడ్లు సమర్పిస్తారు. సంప్రదాయ నృత్యాలు, పాటలు ప్రధాన ఆకర్షణ.

మధ్యప్రదేశ్... కృష్ణ భక్తి గీతం

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగర ప్రాంతంలోని సాందీపని ఆశ్రమంలో శ్రీకృష్ణుడు, బలరాముడు విద్యాభ్యాసం చేశారని పురాణ కథనం. ఉత్తరాది సంప్రదాయంలో హిందీ, బ్రిజ్ భాషా భజనలు ఇక్కడ ప్రసిద్ధి.

మిజోరాంలో పంట వేసే సమయంలో...

మిజోరాంలో పంటలు వేసేటప్పుడు.. కొత్త సమయంలో 'చీరావ్' లేదా వెదురు నృత్యం చేస్తుంటారు. తమ కష్టాన్ని, ప్రకృతి పట్ల కృతజ్ఞత తెలియజేసేందుకు.. సామాజిక ఐక్యతను చాటేందుకు జానపదాలు ఆలపిస్తారు. వీటిని 'హ్లా' అని పిలుస్తారు.

త్రిపుర మోల్సాం జానపదం

త్రిపురలో వ్యవసాయ పనులు చేసేటప్పుడు మోల్సాం అనే తెగ ప్రజలు సంప్రదాయ వాయిద్యాలతో జానపదాలు ఆలపిస్తుంటారు. వీరు జూమ్ లేదా పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు. ప్రత్యేక దుస్తులు, ఆభరణాలను ధరిస్తుంటారు.

ఝార్ఖండ్ ఆదివాసీల పెళ్లి పాట...

ఝార్ఖండ్‌లో ఆదివాసీ తెగలు కురుఖ్, సద్రి, హో, సంతాలీ భాషల్లో పెళ్లి పాటలు పాడుతుంటాయి. సామాజిక కట్టుబాట్లు, కుటుంబ విలువలు తెలిపేవిగా ఉంటాయి.

ఒడిశా గానం

ఒడిశాలో స్థానిక భాషలైన సద్రి, కురుఖ్, హో సంతాలీ భాషల్లో సంప్రదాయ పాటలు పాడుతుంటారు.

జీఎంసీలోకి మరో 11 గ్రామాలు

గుంటూరు గ్రామీణం నుంచి విలీనానికి ప్రతిపాదన

ఈనాడు – అమరావతి

గుంటూరు నగరపాలక సంస్థలోకి మరో 11 గ్రామాలు విలీనం కానున్నాయి. ఇందుకోసం ఎంపీడీవో గ్రామసభలు నిర్వహించి.. వాటి తీర్మానాలను జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు. వీటి వివరాలతో నవంబరు 25న జీఎంసీకి సమాచారం పంపించారు. తాజాగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఆమోద ముద్ర పడిన అనంతరం దస్త్రం జీఎంసీకి చేరనుంది. ఇక్కడ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందాక కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తారు. ఈ ప్రక్రియకు రెండు వారాలు మాత్రమే గడువు ఉండడంతో అధికారులు ఆఘమేఘాల మీద కసరత్తు చేస్తున్నారు.

★ జీఎంసీలో 15 ఏళ్ల క్రితం పది గ్రామ పంచాయతీలు విలీనమయ్యాయి. గుంటూరు గ్రామీణం పరిధిలో కొన్ని గ్రామాలను జీఎంసీలోకి విలీనం చేయాలన్న ప్రతిపాదన చాలాకాలంగా ఉంది. వీటి పంచాయతీ కేంద్రాలు జీఎంసీలో ఉండగా.. అనుబంధ గ్రామాలు మాత్రం పంచాయతీశాఖల పరిధిలో ఉన్నాయి. దీంతో అభివృద్ధి సమస్యగా మారింది.

★ వచ్చే ఏడాది నుంచి జనగణన ప్రారంభించేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. సరిహద్దుల మార్పులు.. ప్రాంతాల విభజన తదితర పాలనాపరమైన హద్దులు ఖరారు చేయడానికి డిసెంబరు 31 వరకే గడువు ఉంది. దీంతో జీఎంసీ కమిషనర్ సెప్టెంబరు 15న జిల్లా పంచాయతీ అధికారులకు లేఖ రాశారు. జీఎంసీలోకి ఏమైనా గ్రామాలను విలీనం చేయాలని భావిస్తే ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా కోరారు. ఉన్నతాధికారుల సూచనలు, క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధుల ఆలోచన మేరకు కసరత్తు చేస్తున్నారు.

ప్రతిపాదిత గ్రామాలు
చల్లవారిపాలెం, చినపలకలూరు, దాసుపాలెం, గోర్లవారిపాలెం, జొన్నలగడ్డ, లాలుపురం, మల్లవరం, ఓబులునాయుడుపాలెం, తోకావారిపాలెం, తురకపాలెం, వెంగళాయపాలెం.



MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our NARASARAOPET BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager **Mr.M.ADISESHA RAO,** for futher details.
Mobile No. 8008229506, Landline: 08647-222674, 227161.

వైద్యం సరిగా అందక రోగి మృతి

- మృతదేహం తీసుకెళ్లేందుకు బంధువులు ససేమిరా
- మారువేషంలో మార్చురీ వద్ద సూపరింటెండెంట్ విచారణ

మార్చురీ వద్ద మారువేషంలో డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లో వైద్యం సరిగా అందక ఓ రోగి మృతి చెందడంతో వివాదం నెలకొంది. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు బంధువులు ససేమిరా అనడం.. విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు పోయాయని ఆరోపించడంతో మారువేషంలో మార్చురీ వద్ద విచారణ చేపట్టిన సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ నలుగురికి షోకాజ్ నోటీసులిచ్చారు.

నల్లచెరువు ఆరోలైనుకు చెందిన దరం రాంబాబు జ్వరం, ఆయాసం, గ్యాస్ట్రైటిస్ తదితర సమస్యలతో మంగళవారం జీజీహెచ్‌లో చేరగా బుధవారం రాత్రి చనిపోయారు. వైద్యులు, సిబ్బంది సరిగా స్పందించలేదని, వేరే ఆసుపత్రికి తీసుకెళ్తామని చెప్పినా.. పట్టించుకోలేదని కుటుంబసభ్యులు ఆరోపించారు. అత్యవసర వైద్యం అందించాల్సిన రోగిని స్ట్రెచర్‌పై ఉంచి చికిత్స చేశారని, కనీసం ఆక్సిజన్ కూడా పెట్టలేదని సూపరింటెండెంట్ డాక్టర్ రమణ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఆరా తీయగా.. పూర్తి స్థాయిలో వైద్యం అందించామని వైద్యులు, సిబ్బంది చెప్పారు. వాస్తవాలు తెలుసుకునేందుకు ఆయన గురువారం ఉదయం ఎవరూ గుర్తుపట్టకుండా తయారై.. మార్చురీ వద్దకెళ్లారు. వివిధ మార్గాల్లో సమాచారం సేకరించారు. అనంతరం తన ఛాంబర్‌కు చేరుకుని.. చికిత్స సమయంలో ఉన్న వైద్యుడు, ముగ్గురు సిబ్బందికి షోకాజ్ నోటీసులిచ్చారు.

జీజీహెచ్‌లో 8 స్క్రబ్ టైఫస్ కేసులు

ఈనాడు, అమరావతి: స్క్రబ్ టైఫస్ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లోని ప్రత్యేకవార్డులో 8 మందికి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఇద్దరు ఐసీయూలో ఉన్నారు. గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యాధి విజృంభిస్తుండడం, కొన్ని జిల్లాల్లో మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్యశాఖవర్గాలు అప్రమత్తమయ్యాయి. క్షేత్రస్థాయిలో అధ్యయనం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 34 మంది ఈ వ్యాధి బారిన పడినట్టు గుర్తించగా కొందరు కోలుకున్నారు. అనుమానిత లక్షణాలున్న వారికి ఇక్కడే నిర్ధారణ పరీక్షలు చేస్తామని జీఎంసీవర్గాలు తెలిపాయి.

ఈ-బస్సుకు ఆర్టీసీ ఎస్

రీజియన్ పరిధిలో 150 కావాలని ప్రతిపాదన

ఈనాడు – అమరావతి

పర్యావరణహితంగా.. కాలుష్యరహితంగా ఉండే విద్యుత్తు బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. గుంటూరు, మంగళగిరి నుంచి రాజధాని అమరావతి, విజయవాడ మధ్య వినియోగించేందుకు 150 ఈ-బస్సులు అవసరమని ప్రతిపాదించారు.

ఎందుకంటే...

✷ కూటమి ప్రభుత్వం రాగానే రాజధాని అమరావతి నిర్మాణ పనులు తిరిగి పట్టాలెక్కాయి. ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగుల రాకపోకలకు ఆర్టీసీ ప్రస్తుతం కొన్ని సర్వీసులు నడుపుతోంది.

✷ భవిష్యత్తులో రద్దీ మరింతగా పెరుగుతుందన్న అంచనాతో మంగళగిరి డిపోనకు 50, గుంటూరు-2 డిపోనకు వంద విద్యుత్తు బస్సులు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ✷ మంగళగిరి డిపో నుంచి సచివాలయం, హైకోర్టు, సీఆర్డీఏ కార్యాలయం, విజయవాడ మధ్య నడపాలని నిర్ణయించారు.

✷ గుంటూరు-2 డిపో నుంచి రాజధాని, విజయవాడతోపాటు పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని ప్రధాన పట్టణాల వరకు వినియోగించాలని కూడా ప్రతిపాదించారు. ✷ గుంటూరు-విజయవాడ నాన్‌స్టాప్ బస్సుల స్థానంలో వీటిని ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు.

ప్రయాణికుల అభిప్రాయాలు, ఆయా మార్గాల్లో భవిష్యత్తు అవసరాలపై అధ్యయనం చేసిన అధికారులు.. ఛార్జింగ్ పాయింట్లు ఎక్కడ పెట్టాలి? ఏమేం వసతి సౌకర్యాలు కల్పించాలో ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. మంగళగిరి డిపో గ్యారేజీలో ఉన్న ఖాళీ స్థలం.. ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ప్రస్తావించారు.

ఉమ్మడి జిల్లాలో కాలం చెల్లిన బస్సులు అనేకం గతంలో ఉండేవి. క్రమేణా వాటిని మూలకు పెడుతున్నారు. ఆర్టీసీ నిబంధనల ప్రకారం.. 15 సంవత్సరాలు పూర్తయిన, 17 లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటిని రవాణాకు వినియోగించకూడదు. వాటికి ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం సమకూర్చే విద్యుత్తు బస్సులపై దృష్టి పెట్టామని ఆర్టీసీ అధికారులు 'ఈనాడు'కు తెలిపారు.

ప్రారంభోత్సవం మరియు ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ఆహ్వానం!

KIMS FERTILITY™ IVF CENTRE

అత్యాధునిక ఫెర్టిలిటీ & ఐవీఎఫ్ సెంటర్‌ను ఆవిష్కరించడానికి మేము సంతోషిస్తున్నాము.
దంపతుల కోసం ఉన్నత ప్రమాణాల ప్రజ్ఞాన వైద్య సేవలు మరియు హృదయపూర్వక సహాయాన్ని అందిస్తున్నాము.

శుక్రవారం 05 డిసెంబర్ 2025
ప్రారంభోత్సవ సమయం: ఉ. 10:11 ని॥లకు

ముఖ్య అతిథులు | **గౌరవ అతిథులు**

శ్రీ హరీష్ కుమార్ గుప్తా, IPS – డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్ర ప్రదేశ్
శ్రీ పి. వెంకట రమణ – డైరెక్టర్, డిజాస్టర్ రెస్పాన్స్ & ఫైర్ సర్వీసెస్, ఆంధ్ర ప్రదేశ్
శ్రీమతి ఎ. థమీమ్ అంసారియా, IAS – జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా
శ్రీ వకుల్ జిందాల్, IPS – సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, గుంటూరు జిల్లా
శ్రీమతి డా. కె. విజయలక్ష్మీ – జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి, గుంటూరు జిల్లా

కిమ్స్ ఫెర్టిలిటీని ఎందుకు ఎంచుకోవాలి?
- ఐ.వి.ఎఫ్, ఐ. సి.ఎస్.ఐ. మరియు ఐ.యు.ఐ. చికిత్సలలో సంతానోత్పత్తి విజయాల శాతం అధికంగా ఉండడం వలన,
- అత్యాధునిక ప్రయోగశాల మౌలిక సదుపాయాలు ఉండడం వలన,
- స్త్రీ, పురుష సంతానోత్పత్తి సమగ్ర నిర్ధారణ వలన
- బహుళ విభాగాల సమన్వయంతో నిర్వహణ ఉండడం వలన,
- అన్ని భాషల రోగులకు అర్థమయ్యే రీతిలో స్పష్టమైన వివరాలు అందించడం వలన,
- సంప్రదింపుల నుండి గర్భధారణ వరకు మరియు ఆపైన మీకు తోడుగా అండగా ఉండడం వలన.

మా వైద్య సదుపాయాలు
మేము ప్రతి జంటకు అనుకూలంగా రూపొందించిన పూర్తి స్థాయి ఫెర్టిలిటీ & రీప్రొడక్టివ్ సేవలను అందిస్తాము:
- ఓవులేషన్ ఇండక్షన్ విత్ టైమ్డ్ ఇంటరాక్షన్ (OITI)
- ఇంట్రాయూటరైన్ ఇన్సెమినేషన్ (IUI)
- ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ (IVF)
- ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ (ICSI)
- పిజిటి-ఎ, పిజిటి-ఎమ్, పీజీటీ-ఎస్ఆర్
- హిస్ట్రోస్కోపీ
- లాపరోస్కోపీ
- సెమెన్ ఎనాలిసిస్

చిరునామా: యదవల్లివారి వీధి, కొత్తపేట, గుంటూరు
అపాయింట్‌మెంట్ : +91 7009 87 7009 టోల్ ఫ్రీ: 1800 202 7009 www.kimsfertility.com

ఈ వేడుకలో భాగమవ్వండి. తల్లిదండ్రుల కావాలనే ఆశలకు కొత్త ఆరంభం ఇవ్వండి!

(c) eenadu

సురక్షిత విధానాలతో అమరావతి ప్రాజెక్టు నిర్వహణే ధ్యేయం

సమావేశంలో ప్రపంచ, ఆసియా అభివృద్ధి బ్యాంకు సభ్యులు, సీఆర్డీఏ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే : ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు జాయింట్ టెక్నికల్ మిషన్ కార్యక్రమం గురువారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ప్రారంభమైంది. డిసెంబర్ 4 నుంచి 11 వరకు వారం పాటు ఇది నిర్వహిస్తారు. అమరావతి ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఏఐయూడీపీ) కార్యక్రమంలో భాగంగా ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో భద్రతా ప్రమాణాల అమలు, స్టేక్‌హోల్డర్స్ భాగస్వామ్యం, పీపీపీ ప్రణాళిక, ఏఐయూడీపీ కార్యక్రమంలో గుత్తేదారు సంస్థల బాధ్యతలు తదితర అంశాలపై టెక్నికల్ మిషన్ చర్చలు జరపనుంది.

★ తొలిరోజు ప్రారంభ కార్యక్రమంలో సభ్యుల పరిచయం, ఎజెండా, మిషన్ లక్ష్యాలను వివరించారు. అనంతరం ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్ బృందాల సీనియర్ నిపుణుల నేతృత్వంలో సాంకేతిక అంశాలపై పలు సెషన్లు చేపట్టారు. ★ లింగ వివక్ష నేరాలు, లైంగిక వేధింపులు, మహిళలపై లైంగిక నేరాలు, అసభ్య ప్రవర్తన తదితర అంశాలపై నిర్వహించిన ప్రారంభ సదస్సులో కార్యాచరణ విధానాలపై సమీక్ష, మిషన్ లక్ష్యాలపై విధి, విధానాల రూపకల్పనపై సమావేశంలో చర్చించారు.

★ నిర్మాణ సమయంలో బాధితులకు సహాయ సేవలు, పని ప్రదేశంలో ప్రమాదాల తగ్గింపు, నివారణ, బాధితుల కేంద్రీకృత ప్రతిస్పందన విధానాలపై వివరణాత్మక చర్చలు చేశారు. సెషన్స్‌లో ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్, పీజీఎంసీ, పీఎంసీ అధికారులు, గుత్తేదారు ప్రతినిధులు, నిపుణులు, కార్యాచరణ బృందాలు పాల్గొన్నాయి. మొదటి రోజు సెషన్స్‌లో జీబీవీ సంబంధిత ముఖ్యాంశాలు, దేశ లీగర్ ఫ్రేమ్ వర్క్, సర్వైవర్ సపోర్ట్, రిస్క్ మిటిగేషన్, సర్వైవర్ కేంద్రీకృత ప్రతిస్పందన విధానం వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రపంచ, ఏడీబీ బ్యాంకుల సీనియర్ స్పెషలిస్టులు, ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు, ప్రపంచ బ్యాంకు సీనియర్ జండర్, సామాజిక అభివృద్ధి స్పెషలిస్ట్ జయశర్మ, జీబీవీ కన్సల్టెంట్ శ్రితి మున్షి, ఒన్ స్టాప్ సెంటర్ లీగల్ సెల్ కౌన్సిలర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	42,461
అమ్మకాలు:	45,479
నిల్వలు:	9,854

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	11,500-15,500
341	10,500-16,800
సూపర్ 10	11,500-16,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,500
బాడిగ	10,500-17,100
దేవనూరు డీలక్స్	11,000-16,500
ఆర్మూర్	10,500-13,300

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,700
నంబర్ 5	11,000-15,300
341	12,000-17,000
4884	12,000-14,200

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	11,000-17,200
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,800

\- న్యూస్‌టుడే, మిర్చియార్డు

నాలుగు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాల బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు నాలుగు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. కాకుమాను మండలంలో 3.4, తెనాలి 1.8, తాడేపల్లి 1.6, మంగళగిరి 1.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తులు చేసుకోవాలి.

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో జూనియర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు ఉంటాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్‌ను) నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అబ్డామినల్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్ క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా: ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీసు, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు-522 005
వివరాలకు: 7799102585, 8328360034
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Digital Partner TV Partner Organised by

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

కార్డియాలజీ ఓపీలో కరెంటు కష్టాలు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లోని కార్డియాలజీ ఓపీ విభాగాన్ని కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. శనివారమైతే ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటోంది. ఇక్కడ రెండు జనరేటర్లు, బ్యాకప్ వ్యవస్థ ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో ఉపయోగపడడం లేదు. ఒకటి ఐదేళ్ల క్రితం.. మరొకటి పదేళ్ల క్రితం ఏర్పాటు చేయడంతో ప్రస్తుత విద్యుత్తు అవసరాలకు తగ్గట్టుగా సామర్థ్యాన్ని తట్టుకోలేకపోతున్నాయి. ప్రతిసారీ సరఫరాలో అంతరాయం కలుగుతుండడంతో వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెల్‌ఫోన్ వెలుగులో వివరాలు నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి. సమస్య పరిష్కరించాలంటే విద్యుత్తు తీగలను మార్చి అదనంగా 300 కేవీ సామర్థ్యం కలిగిన జనరేటర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని జీజీహెచ్ వర్గాలు తెలిపాయి.

డీడీవో కార్యాలయంలో సేవలు ప్రారంభం

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: గుంటూరు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఆయన చిత్తూరు నుంచి రాష్ట్రంలోని 77 డీడీవోల కార్యాలయాలను గురువారం ప్రారంభించగా.. గుంటూరు జిల్లాపరిషత్తు ప్రాంగణంలోని డీడీవో కార్యాలయ శిలాఫలకాన్ని జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆవిష్కరించారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా డీడీవో ఛాంబర్‌ని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగార్జునసాగర్ ఇతర విభాగాలను ప్రారంభించారు. వర్చువల్ విధానంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడగా.. ఛైర్‌పర్సన్ క్రిస్టినా, కలెక్టర్ తమీమ్ అన్సారియా, అధికారులు వీక్షించారు. గుంటూరు డీడీవో వై.పిచ్చిరెడ్డి, సిబ్బంది విధులు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి.నాగసాయికుమార్, గ్రామీణ గుంటూరు ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా, పక్కన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒకేచోట సేవలు శుభ పరిణామం: కలెక్టర్ తమీమ్ అన్సారియా మీడియాతో మాట్లాడుతూ ఉపాధి పథకం ఏపీడీ, డీఎల్‌పీవో కార్యాలయాల అధికారులు, సిబ్బంది కూడా డీడీవో కార్యాలయంలోనే ఉండి సేవలు అందిస్తారని, ఇదొక శుభ పరిణామమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ జడ్పీ ప్రాంగణంలో డీడీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో ప్రజలకు సత్వర సేవలు అందుతాయన్నారు. పంచాయతీరాజ్ శాఖ విభాగాలు ఒకేచోట ఉండడంతో పరిపాలన అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకోవచ్చన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9154085588, 9154935588.

REAL ESTATE

FLAT FOR SALE

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్2 లోటస్ అపార్ట్‌మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్ 3000 Sft ఫ్లాట్ అమ్మకం. ఫుల్ ఫినిష్డ్. 94402 60714.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Civil Engineer. Exp. in 3 Yrs. Work at Chirala. Qly: Diploma/ B.Tech/ M.Tech. Cont: Assetpri Constructions. Ph:7416488208.

Wanted Sales Executives For Guntur, Ongole for Mahesh Extruions (P) Ltd Bellari Send Your Resumes maheshpvcpipes@gmail.com.

Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist. English fluency is must. Montessori EM School, GNT. 8121400100.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్ లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 97039 71968.

గుంటూరు ఆర్.టి.సి కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 80740 28964.

హోటల్ కుంభకర్ణ, కొరిటిపాడు, గుంటూరు రూమ్ సర్వీస్ బాయ్స్ (ఉ॥8-సా॥6) హౌస్ కీపింగ్ స్టాఫ్ (M) (ఉ॥8-సా॥5) సెక్యూరిటీ గార్డ్స్ (సా॥6-ఉ-॥6) కావలెను. 80564 30833.

R.K. **ఇంజనీరింగ్** కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నంది గామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతన కొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్, రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు, మంగళగిరి నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూవీలర్ తప్పనిసరి. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

మహానాడు మీడియా, గుంటూరులో పనిచేయుటకు "వీడియో ఎడిటర్" కావలెను. Ph: 73372 22004.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K. ✆ 8977639662, 8977639663.

చీరాల పట్టణంలో నూతనంగా ప్రారంభంకానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. ఆసక్తిగల వారు ✆ 98668 99390.

గుంటూరు, బ్రాడీపేటలోని ప్రముఖ జ్యూయలరీ షోరూం వారికి 25-30 సం॥ల వయస్సు, జ్యూయలరీ సేల్స్‌లో 2సం॥ అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్/ గర్ల్స్ కావలెను. ✆ 98485 58182.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

లక్ష్య సాధనలో జిల్లాను ప్రథమంగా నిలపాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: విద్య, వైద్యం, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో గుంటూరు జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో గురువారం అధికారులతో సమావేశమై విద్య, వైద్యం, నగరపాలక సంస్థ, స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్, అమృత్, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, కుసుమ్‌లపై చర్చించి సూచనలు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో దినకర్ మాట్లాడుతూ 'జిల్లాలో 19 నుంచి 45 మధ్య వయసుల వారికి అనీమియా పరీక్షలు 9,982 మందికి చేయగా.. 3,353 కేసులు గుర్తించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా 2024-25లో 11,495 మంది లబ్ధిదారులకు రూ.4.46 కోట్ల లబ్ధి చేకూరింది. జిల్లాలో 18 ఏళ్లు పైబడిన వారిలో ఓరల్ క్యాన్సర్ 205, రొమ్ము క్యాన్సర్ 508 మంది, సర్వైకల్ క్యాన్సర్ 307 మందికి ఉన్నట్లు స్క్రీనింగ్ పరీక్షల్లో తేలింది. 85,348 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా.. 1,054 మందికి, 33,304 మంది గర్భిణుల్లో 25 మందికి, 59,228 యూనిట్ల రక్తం సేకరించగా.. అందులో 15 యూనిట్లలో హెచ్ఐవీ హెచ్ఐవీ పాజిటివ్ వచ్చింది. 360 బడుల్లో 3,147 మందికి కళ్లజోళ్లు అవసరమని తేలింది. శిశుమరణాల రేటు రాష్ట్ర సగటు 18 కాగా.. జిల్లాలో ఏడుగానూ, గర్భిణుల మరణాల్లో రాష్ట్ర సగటు 39 కాగా.. జిల్లాలో 63గా నమోదైంది. చిన్నారులు, గర్భిణుల్లో రక్తహీనత సమస్యలు లేకుండా పోషకాహారం అందించడానికి అనుబంధ విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయి'.. అని వివరించారు.

మాట్లాడుతున్న లంకా దినకర్, పక్కన కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

2.83 లక్షల మందికి వైద్య సేవలు

ఆయుష్మాన్ భారత్- ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జిల్లాలో రూ.620 కోట్లతో 2.83 లక్షల మందికి వైద్య సేవలు అందాయని లంకా దినకర్ తెలిపారు. మొత్తం 2.26 లక్షల మందితో 9,440 గ్రూపుల ద్వారా చదువు అవశ్యకత, మంచి చెడు ప్రవర్తనపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పూర్తి వివరాలు సమకూర్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా సురక్షిత తాగునీరు, స్వచ్ఛత కోసం మరుగుదొడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. సూర్యఘర్ పథకం అమలులో వేగం పెంచాలన్నారు. సమావేశంలో కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖజావలి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి, ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగారావు, అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతులు

బహుమతులు సాధించిన విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పోలీస్ సిబ్బంది, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన 18 మందికి ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో వై.గాయత్రి (జడ్పీహెచ్ఎస్ కొర్నెపాడు), టి.ప్రణతి, శాంతిప్రియ (అశోక హైస్కూలు, పెదనందిపాడు), వక్తృత్వంలో ఎ.హర్షిత (అశోక్ హైస్కూలు, పెదనందిపాడు), డి.కుమారి, ఎన్.దీన (ఆర్‌సీజేసీ, ఫిరంగిపురం)లకు బహుమతులు అందజేశారు.

పోలీస్ సిబ్బంది విభాగంలో... వ్యాసరచన పోటీలో సీహెచ్ గురవయ్య, టి.అరుణకుమారి, ఎన్.కాంతకుమారి; వక్తృత్వ పోటీలో టి.అరుణకుమారి, ఎన్.కాంతకుమారి, సీహెచ్ గురవయ్య బహుమతులు పొందారు.

పోలీస్ సిబ్బంది పిల్లలు... వ్యాసరచనలో వై.గౌతమ్‌కుమార్, ఎస్‌కె షబ్నం, టి.శ్వేత, డిబేట్‌లో ఎస్.షబ్నం, వై.గౌతమ్‌కుమార్, ఎం.షాలిని. ★ ప్రథమ బహుమతి పొందిన వారికి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలు అందజేశారు. ★ కార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతరావు, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఏపీఐఐసీ కార్యాలయం వద్ద మహిళ నిరసన

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే : ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ఓ మహిళ గురువారం నిరసన వ్యక్తం చేసింది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న బడుగు వికాస పథకం ఆర్టీసీ హయ్యర్ బస్సు కొనగా.. ఎస్సీలకు 45 శాతం రాయితీ కింద రూ.42.61 లక్షలు రావాల్సి ఉందని.. నేటి వరకు ప్రభుత్వం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. రాయితీ నగదు ఇప్పించాలని కోరుతూ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లిపాలేనికి చెందిన సత్యనారాయణమ్మ కుటుంబ సభ్యులతో కలసి బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది. ఆమెకు ఏపీ కాంట్రాక్టు ట్రాన్స్‌ఫోర్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మరి కొంతమంది సంఘీభావం తెలిపారు.

చిన్నారి చికిత్సకు రూ.9.50 లక్షల సాయం

బాలుడి తల్లికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, పక్కన నాయకులు

తాడికొండ, న్యూస్‌టుడే : పార్టీ కార్యకర్తలకే కాదు.. వారి కుటుంబాలకు తెదేపా అండగా ఉంటుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిరూపించారు. తాడికొండ మండలం పొన్నెకల్లు తెదేపా కార్యకర్త మల్లికార్జునరెడ్డి మనుమడు మోక్షయాన్ కార్తికేయ అర్జున్‌రెడ్డి 31 వారాలకే జన్మించాడు. ముందుగా పుట్టడంతో అర్జున్‌రెడ్డికి హైపర్మొబిలిటీ సిండ్రోమ్ వచ్చిందని వైద్యులు తెలిపారు. దీని వల్ల ఎముకలు, కండరాలు స్థిరత్వాన్ని కోల్పోతాయని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు ప్రకాష్‌రెడ్డి, వసంత లక్ష్మి తమ బిడ్డకు స్థాయికి మించి మెరుగైన వైద్యం అందించారు. ప్రకాష్‌రెడ్డి టీవీఎస్ షోరూమ్‌లో అకౌంటెంట్. చికిత్సకు ఆర్థిక స్థోమత సరిపోక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ చొరవతో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి పరిస్థితి వివరించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.9.50 లక్షలు అందించారు. తాడికొండ మండలం తెదేపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ చిన్నారి తల్లి వసంతలక్ష్మికి చెక్కు అందించారు.

రఘువానంద స్వామికి ఘన స్వాగతం

స్వామీజీని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : ఉత్తరాఖండ్ గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు పాదయాత్ర చేస్తూ గురువారం పెదనందిపాడుకు చేరుకున్న రఘువానంద స్వామీజీకి సోమేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృంద సభ్యులు స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన్ను సత్కరించారు. స్వామీజీ మాట్లాడుతూ 6 నెలల నుంచి పాదయాత్ర చేస్తున్నానని, రోజుకు 40 కిలోమీటర్లు నడుస్తూ.. రాత్రిళ్లు ఆలయాల్లో బస చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు సురేష్, అర్చకుడు చంద్రశేఖర్, భక్త బృంద సభ్యులు పాల్గొన్నారు.

కోర్టులో లొంగిపోయిన కురగల్లు సొసైటీ సీఈఓ

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సీఈఓ రమేష్‌బాబు గురువారం మంగళగిరి కోర్టులో లొంగిపోయారని పోలీసులు తెలిపారు. సొసైటీలో రైతుల డిపాజిట్లకు నకిలీ బాండ్లు ఇచ్చి సొత్తు స్వాహా చేసిన కేసులో నిందితుడిగా ఉన్న ఆయనపై మంగళగిరి గ్రామీణ పోలీసులు వారం క్రితం కేసు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ నేతృత్వంలో మంగళగిరి గ్రామీణ సీఐ బ్రహ్మం విచారణ చేస్తున్నారు. నిందితుడికి కోర్టు రిమాండ్ విధించింది.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, 152, 163 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

యాంఫీ థియేటర్ ప్రారంభం రేపు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లోని సర్కిల్ ఆఫ్ ట్రస్ట్ ప్రాంగణంలో శనివారం యాంఫీ థియేటర్ ప్రారంభించనున్నారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఎన్ఆర్ఐ, దాత రాజా కరణం ఆర్థిక సహకారంతో ఆయన సతీమణి డాక్టర్ వై.నిర్మల పేరిట రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. మరో రూ.20 లక్షలతో సమీపంలోనే శుశ్రుతుడి విగ్రహాన్ని నెలకొల్పనున్నారు. గత మూడు నెలలుగా రాజస్థాన్‌లో మకరానా మార్బుల్‌తో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. మరికొన్ని విగ్రహాలు కూడా నెలకొల్పనున్నట్లు జీజీహెచ్ వర్గాలు తెలిపాయి.

ఆరుగురి సిబ్బందికి తాఖీదులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నల్లపాడు బ్రాంచిలో ఎస్‌హెచ్‌జీ మహిళల పేరుతో బోగస్ రుణాలు పంపిణీ చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఆర్‌డీఏ- వెలుగు సిబ్బంది ఆరుగురికి తాఖీదులు జారీ అయ్యాయి. జిల్లా సహకార శాఖ అధికారులు విచారణలో వీరు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించి కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాకు నివేదిక సమర్పించారు. కలెక్టర్, సెర్ప్ అధికారుల ఆదేశాలతో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మి.. గతంలో గ్రామీణ గుంటూరు మండలంలో పని చేసిన ఏపీఎం, ఇద్దరు సీసీలు, వెంగళాయపాలెం, దాసుపాలెం, తోకవారిపాలెం గ్రామాలకు చెందిన వీవోఏలకు సైతం గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారి నుంచి లిఖితపూర్వకంగా వివరణ తీసుకున్న తర్వాత క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు.

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వైభవంగా అఖండ జ్యోతుల ప్రదర్శన

జ్యోతులతో మాలధారుల ప్రదర్శన

పెదకొండూరు (దుగ్గిరాల), న్యూస్‌టుడే : పెదకొండూరు కనక పుట్లమ్మ మాలధారులు గురువారం రాత్రి గ్రామంలో అఖండ జ్యోతుల ప్రదర్శన నిర్వహించారు. రేణుకమ్మ ఆలయం నుంచి మొదలుపెట్టి గ్రామంలో తిరుగుతూ చివర్లో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు, సభ్యులు పర్యవేక్షించారు.

వైభవంగా దత్త జయంతి

పెదనందిపాడు : సామూహిక వ్రతం చేస్తున్న మహిళలు

వట్టిచెరుకూరు, పెదనందిపాడు, తాడేపల్లి : వట్టిచెరుకూరు మండలంలోని వింజనంపాడు, లేమల్లెపాడు, పెదనందిపాడులోని శిర్డీసాయిమందిర్‌లో, మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలోని పెదవడ్లపూడి సత్య శిర్డీ సాయిబాబా మందిరంలో దత్త జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామికి క్షీరాభిషేకం చేశారు. దత్తాత్రేయ వ్రతం నిర్వహించారు.

బాలలు... భళా అనిపించారు

ఏకలవ్యునిగా విల్లు పట్టిన బాలుడు

జానపద గీతాలు ఆలపిస్తున్న బాలికలు

నాటికలో సన్నివేశం

సంప్రదాయ దుస్తుల్లో బాలికలు

తాడేపల్లి, న్యూస్‌టుడే : తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉద్భవ్ -2025 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ వేషధారణల్లో సందడి చేశారు. విభిన్న సంస్కృతుల వేషధారణలు చేశారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు.

కార్మికుల హక్కులను కాలరాయడం తగదు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : కార్మికులకు ఉపయోగం కలిగే 28 లేబర్ చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను ప్రవేశ పెట్టడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామారావు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో గురువారం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంటనే 4 లేబర్‌కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఉన్న లేబర్ చట్టాలను తిరిగి ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను కాపాడాలని కోరారు.

పట్టుదల.. పతకాలు తెస్తోంది

జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా

తుళ్లూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణిస్తూ అబ్బుర పరుస్తున్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు రాదంటూ క్రీడల్లో సత్తా చాటుతున్నారు. తుళ్లూరు మండలంలోని మందడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఔరా అనిపిస్తున్నారు.

సైక్లింగ్ పోటీలో విద్యార్థులు

పంచ్ కొడితే పతకమే

వెంకటపాలెం గ్రామానికి చెందిన శ్రీలత కుమార్తె **బి.భవ్య** 10వ తరగతి చదువుతోంది. పీఈటీలు సాంబశివరావు, హెప్సిబా విద్యార్థినికి బాక్సింగ్‌లో శిక్షణ ఇప్పించారు. 2025 అక్టోబరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో రాణించి 3వ స్థానంలో నిలిచిన భవ్య కాంస్య పతకం సాధించింది. నిఖిత్ జరీన్ స్ఫూర్తిగా బాక్సింగ్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

వాలీబాల్‌లో దిట్ట సాహిల్

మందడం గ్రామానికి చెందిన మీరా కుమారుడు **సాహిల్** 10వ తరగతి చదువుతున్నాడు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో రెండు పతకాలు సాధించాడు. 2024లో మంగళగిరి మండలం నూతక్కిలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. 2025 ఆగస్టులో తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని 3వ ర్యాంకు సాధించాడు.

బాక్సింగ్‌లో మెరుపులు

తాళ్లాయపాలెం గ్రామానికి చెందిన జార్జి, అన్నపూర్ణ దంపతుల కుమార్తె **లలిత శ్రీ** 9వ తరగతి చదువుతోంది. పాఠశాల పీఈటీ ఆమెకు బాక్సింగ్‌లో శిక్షణ ఇప్పించారు. 2025లో చిలకలూరిపేట ఏఎంజీ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో బాక్సింగ్‌లో ప్రథమ స్థానం సాధించింది. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకంతో సత్తా చాటింది. జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సైక్లింగ్‌లో తరణి హవా

వెలగపూడి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు విజయలక్ష్మి, గోపాలకృష్ణ కుమార్తె **తరణి** పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఫిజికల్ డైరెక్టర్ సాంబశివరావు ప్రోత్సాహంతో సైక్లింగ్‌లో రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. 2025 జూన్‌లో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రథమ స్థానం, జులైలో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 2వ స్థానంలో నిలిచింది. కృష్ణా జిల్లా నున్నలో రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో 2వ ర్యాంకు సాధించింది.

మాజీ సీఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు

తాడేపల్లి, న్యూస్‌టుడే : మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ అన్నారు. మంగళగిరి ప్రధాన వీధిలో రోశయ్య నాలుగో వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ అధ్యక్షురాలు గాదంశెట్టి సుజాత, మహాసభ అదనపు కార్యదర్శి మాజేటి సూర్యవేణు గోపాలకృష్ణ శ్రేష్ఠి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. లక్ష్మీ నృసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు మేకల మోహన్‌రావు, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు రామకృష్ణ, భాగ్యలక్ష్మి, మురళీకృష్ణ, లక్ష్మణరావు, తాండవకృష్ణ, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మట్టి లారీల రాకపోకలతో ఇబ్బందులు

తాడేపల్లి, న్యూస్‌టుడే : ఉండవల్లి కొండ నుంచి మట్టి తరలించే లారీల వల్ల తమకు ఇబ్బందిగా ఉందని నులకపేట వాసులు తెదేపా నాయకులకు వివరించారు. గురువారం తెదేపా పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు తదితరులు ఆ ప్రాంతంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చారు. కొండ నుంచి మట్టి తరలించే లారీలు నులకపేట మీదుగా వెళ్లడంతో దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పారు. స్పందించిన ఆయన సంబంధిత వ్యక్తులతో మాట్లాడి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. వారంలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు.

★ అమరారెడ్డినగర్‌లో తెదేపా నాయకులు గురువారం సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన యన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రాహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామ కాపురస్తురాలైన గరికపాటి విజయ శేఖర్ గారి భార్య అయిన విజయలక్ష్మీ గారి వలన సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు అయిన విజయలక్ష్మీ గారి తండ్రి గారైన 1) నూతక్కి వెంకటేశ్వర్లు గారి కుమారుడు పిచ్చయ్య గారు ది.21-12-1974 వ తేదీన శ్రీ బేతపూడి కోటయ్య గారి కుమారుడు ఎల్లమందయ్య గారి వద్ద నుండి క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో ద. నె. 1956/1974 రుగా రిజిస్టర్ కాబడిన, 2)నూతక్కి పిచ్చయ్య గారు ది. 02-07-1971 వ తేదీన శ్రీ అద్దంకి హనుమయ్యా గారి కుమారుడు వెంకటాద్రి వగైరాలు వద్ద నుండి క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో ద. నె. 1214/1971 రు గా రిజిస్టర్ కాబడిన మరియు 3) నూతక్కి పిచ్చయ్య గారు ది. 25-07-1974 వ తేదీన శ్రీ తెలుగుబ్బల బంగారయ్యా గారి కుమారుడు వీరయ్యా వగైరాలు వద్ద నుండి క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో ద. నె. 1350/1974 రు గా రిజిస్టర్ కాబడిన వారికి సంక్రమించియున్నది వారి అనంతరం వారి ఏకైక కుమార్తె అయిన మా క్లయింటునకు సంక్రమించియున్నది అతాడి నుండి వారి సంపూర్ణ అనుభవ హక్కు భుక్తములో కలదు. ది. 15-11-2025 వ తేదీన మా క్లయింట్ ఇ.సి తీయించుటకు శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసుకు వెళ్ళగా ఒరిజినల్ విక్రయ దస్తావేజులు 1) 1956/1974 మరియు లింకు డాక్యుమెంట్ నెం. 710/1971, 2) 1214/1971, 3) 1350 /1974 లు పోయినవి. ఎంత వెతికినా కనిపించలేదు పై తెలుపబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులు మరియు లింకు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింట్‌కు గాని వారి అడ్వకేట్స్ అయిన మాకు గాని అందజేయవలెను. అలా గాక మా క్లయింట్‌కు మాత్రమే సర్వ హక్కులు మరియు భవిష్యత్తులో ఒరిజినల్ దస్తావేజులకు బదులుగా నకలు దస్తావేజులు వాడుకొను హక్కు నా క్లయింట్‌కు మాత్రమే కలదు. పై విక్రయ దస్తావేజులు ఎవరైనా దుర్వినియోగ పరచినను, ఇతర ఏ విధమైన లావాదేవీలు మరియు వ్యవహారములు జరిపిన యెడల మా క్లయింటును బైండ్ చేయజాలవని మరియు మా క్లయింట్ చట్టరీత్యా తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుములముగా తెలియజేయడమైనది.

మంగళగిరి,
05-12-2025

BALLA VIJAYABABU (M.Com, LLB)
S.SUNNY KUMAR (B.A,LLB)
C/o: #1-581, Kothapet, Mangalgiri Town, Guntur District. Pin: 522503. Cell: 9849500305, 9490997994

ఊపిరి.. ఉక్కిరిబిక్కిరి

దుమ్ము లేపుతున్న టిప్పరు

తాడికొండ మండలం కంతేరు రహదారి మొత్తం గుంతలలో అధ్వానంగా మారింది. భారీ టిప్పర్లు తిరుగుతూ రహదారిని నాశనం చేస్తున్నాయి. గుంతల్లో వాహనాలు అదుపు తప్పి ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. టిప్పర్లు అతి వేగంగా వెళ్తూ దుమ్ము లేపడంతో రోడ్డుపై గుంతలు కనిపించక వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. దుమ్ము కళ్లలో, ముక్కులోకి చేరి అస్వస్థతకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రహదారులు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, తాడికొండ**

అధ్వాన దారిలో అవస్థల ప్రయాణం

కాకుమాను, వట్టిచెరుకూరు మండలాల్లోని లింగంగుంట్ల పాలెం, వల్లూరు, వట్టిచెరుకూరు, సౌపాడు, కారంపూడిపాడు గ్రామాలను కలిపే రహదారి అధ్వానంగా మారింది. వర్షం వస్తే ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు వెళ్లడం కష్టంగా ఉంటుంది. రెండు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డును తారురోడ్డుగా మారిస్తే కాకుమాను, వట్టిచెరుకూరు మండలాల్లోని అనేక గ్రామాల వారికి ప్రయోజనం. అధికారులు తారురోడ్డుగా విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

- వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే

చెరువు ఇలా.. నీరు తాగేదెలా?

చెరువులో పెరిగిన జమ్ము

మండలంలోని కొర్రపాడు తాగునీటి చెరువులో జమ్ము, తూటికాడ పెరిగి అపరిశుభ్రంగా మారింది. దీంతో నీరు రంగు మారి దుర్వాసన వస్తోంది. తాగడానికి అనువుగా ఉండటం లేదు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద క్యాను నీళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు చెరువు అభివృద్ధి చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- మేడికొండూరు, న్యూస్‌టుడే**

కష్టపడి పనిచేసిన వారికి తెదేపాలో గుర్తింపు

సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

తాడికొండ, తాడేపల్లి, న్యూస్‌టుడే : తెదేపా అభివృద్ధికి కష్టపడి పనిచేసిన వారికి అధిష్టానం తగిన గుర్తింపు అందిస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ యడ్లపల్లి సాంబశివరావు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని గురువారం తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తాడికొండ మండలం మోతడక నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. మహిళా కార్యకర్తలు సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాడేపల్లి నులకపేటలోని ఎస్.ఎస్.వి కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ పాల్గొని సాంబశివరావుకు శుభాంకాంక్షలు తెలిపారు. సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందిస్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు, ఉపకరణాలు పంపిణీ

తాడేపల్లి, న్యూస్‌టుడే : జనసేన నియోజకవర్గ నాయకుడు జొన్నా రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపకరణాలు, పాఠశాలకు ఇనుప సెల్ఫులు బహూకరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు భోజనాలు వడ్డించారు. ముఖ్య అతిథిగా చీరాల జనసేన నియోజకవర్గ బాధ్యుడు అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ప్రజాసేవ చేయడంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను స్ఫూర్తిగా తీసుకుని పేద విద్యార్థులకు చేదోడుగా నిలిచిన రాజేష్‌ను అభినందించారు. జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, ఉండవల్లి గ్రామ తెదేపా నాయకులు తోటా సాంబశివరావు, జనసేన మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ, నాయకులు బసివిరెడ్డి, వంగా నరేంద్ర, జనసేన ఐటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్‌బాబు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతుకు ధాన్యం కొనుగోలు పత్రాన్ని అందజేస్తున్న కిరణ్‌చంద్

తాడేపల్లి, న్యూస్‌టుడే : మంగళగిరి, తాడేపల్లి నగర పరిధిలోని పెదవడ్లపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ గురువారం ప్రారంభించారు. తొలివిడత కొన్న ధాన్యాన్ని ఆత్మకూరు పరిధిలోని శంకర్ రైస్‌మిల్లుకు తరలించినట్లు మండల వ్యవసాయాధికారి శైలజారాణి తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకోవాలని ఛైర్మన్ కిరణ్‌చంద్ కోరారు. నాయకుడు మాదల రమేష్‌బాబు పాల్గొన్నారు.

అవీ ఇవీ

నల్లబర్లీ పొగాకు సాగుకు విరామం

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే : నల్లబర్లీ పొగాకు సాగుకు విరామం ప్రకటించినట్లు ఏడీఏ మోహన్‌రావు అన్నారు. మండలంలోని వంగిపురంలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. పొగాకు సాగు చేయకుండా మండలంలో టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏఓ సుగుణ బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

పెదపాలెంలో పెంకుటిల్లు దగ్ధం

పెదపాలెం (దుగ్గిరాల), న్యూస్‌టుడే : పెదపాలెంలో గురువారం పెంకుటిల్లు దగ్ధమైంది. మేదరమెట్ల రామకృష్ణకు చెందిన ఇంట్లో క్యాటరింగ్ పని చేసేవాళ్లు అద్దెకు ఉంటున్నారు. కొన్ని వస్తువులు కాలిపోయాయని పేర్కొన్నారు.

పాఠశాలకు నగదు వితరణ

దుగ్గిరాల : స్థానిక నిమ్మగడ్డ ఫౌండేషన్ జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలకు దోస్త్ అధ్యక్షుడు మిక్కిలినేని గాంధీ రూ.10 వేలు వితరణగా అందించారు. చెక్కును దోస్త్ సభ్యుడు మృత్యుంజయరావు ప్రధానోపాధ్యాయిని జయరత్నరాణికి గురువారం అందజేశారు.

బదిలీ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని వినతి

తాడేపల్లి, మంగళగిరి, : ఎంబుక్, బదిలీ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు కోరారు. గురువారం మంగళగిరి నగరపాలక కార్యాలయం వద్ద కార్మికులతో కలసి చేపట్టిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కమిషనర్ అలీంబాషాను కలసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

మేడికొండూరు : రాష్ట్ర ప్రభుత్వం 5న మెగా పేరెంట్స్ మీట్ చేపట్టనుంది. సర్కారు బడుల్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు పూనుకుంది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం మేడికొండూరు మండలం వస్తారని అధికారులకు సమాచారం అందింది. గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులతో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి.. ఏర్పాట్లపై పరిశీలన చేశారు. కాసేపటికి డిప్యూటీ సీఎం సిరిపురం రావడం లేదని, పల్నాడు జిల్లా చిలకలూరిపేట వెళ్తున్నారని నిర్ధారణ కాగా అధికారులు వెళ్లిపోయారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

భూమిపూజ చేస్తున్న తెదేపా నేతలు

ప్రత్తిపాడు (కాకుమాను) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరాం ప్రసాద్ అన్నారు. మండలంలోని తిక్కిరెడ్డిపాలెం, నిమ్మగడ్డవారిపాలెంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచి జగన్మోహనరావు, ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పెంటారెడ్డి, నాయకులు సుబ్బారావు, భాగ్యారావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహ నిర్మూలన ప్రతిజ్ఞ

ఫిరంగిపురం : శిశు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు పింఛన్లు, స్థలాలు ఇవ్వరా?

దుగ్గిరాల : పెనుమూలికి చెందిన ఎస్సీ మాదిగ, ముస్లిం సామాజిక వర్గ పేదల్లో అర్హులకు పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ న్యాయ విభాగం న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ కోరారు. గురువారం ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంలో, పెనుమూలి గ్రామసభలో ఎంపీడీవో శ్రీనివాసరావుకు అర్జీ ఇచ్చారు. ఒంటరి మహిళలు 15 ఏళ్లుగా తిరుగుతున్నా పింఛను రాలేదని చెప్పారు. బన్నారపు నరేష్, అత్తోట నీలాంబరం, రత్నబాబు, రాజారావు, మరియమ్మ పాల్గొన్నారు.

పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

దుగ్గిరాల : విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థి దశలో సృజనాత్మకతను వెలికి తీస్తాయని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం శోభాదేవి అన్నారు. గురువారం పాఠశాలలో శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. బాలికల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జూద స్థావరంపై పోలీసుల దాడి

గుంటూరు రూరల్ : పలకలూరు రోడ్డు రత్నగిరి కాలనీలోని ఓ ఇంటిలో జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, నల్లపాడు స్టేషన్ సిబ్బంది బుధవారం రాత్రి దాడులు చేశారు. 9 మందిని అరెస్టు చేసి, 9 సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం, రూ.54,140 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుభానీ తెలిపారు.

భక్తుడి సంకల్ప దీక్ష విరమణ

మంగళగిరి : ప్రధాని నరేంద్ర మోదీని స్ఫూర్తిగా తీసుకుని మంగళగిరి మండలం ఆత్మకూరుకు చెందిన జొన్నాదుల బాలాజీ 41 రోజుల పాటు చేపట్టిన కఠోర సంకల్ప దీక్షను గురువారం అయోధ్యలోని బాలరాముని మందిరంలో విరమించారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా దీక్షను తీసుకున్నట్లు రామభక్తుడు బాలాజీ తెలిపారు..

సమస్యలు పరిష్కరించాలని నిరసన

తాడేపల్లి : తాడేపల్లి పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రకాష్‌నగర్ కూడలిలో గురువారం నిరసన తెలిపారు. తమకు యాజమాన్యం నుంచి రావాల్సిన పరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ చేపట్టిన రిలే దీక్షలు 366 రోజులకు చేరాయి.

26, 27 తేదీల్లో కొలరిడో -2కే 25

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కళాశాల కార్యదర్శి గోపాలకృష్ణ తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో కొలరిడో-2కే 25 (నేషనల్ లెవల్ టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ ఫెస్ట్) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ పోస్టర్‌ను, వెబ్‌సైట్‌ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకు రావటమే ఈ మహోత్సవ ప్రధాన లక్ష్యమని చెప్పారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శించేందుకు దేశ నలుమూలల నుంచి పాల్గొనటం ఆనందకరమని తెలిపారు. విజేతలకు రూ.5 లక్షల వరకు నగదు బహుమతులు, జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. కృష్ణప్రసాద్, రవీంద్ర, శ్రీనివాసరావు, రంగరాయ చౌదరి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే : పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన చర్చా పోటీల్లో విజేతలకు గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ ధ్రువపత్రాలు, నగదు అందజేశారు. దినాపుర్ ఆర్‌సీజేసీ కళాశాల ఇంటర్ విద్యార్థినులు డి.కుమారి ద్వితీయ, ఎన్.దిన స్వర్ణలత తృతీయ స్థానాల్లో నిలిచారు.

పెదనందిపాడు : జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన పెదనందిపాడులోని అశోక పాఠశాల విద్యార్థిని హర్షిత ఎస్పీ నుంచి రూ.5 వేలు, ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఇదే పాఠశాలకు చెందిన ప్రణతి వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానం, శాంతిప్రియ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

విభిన్న ప్రతిభావంతులపై చిన్నచూపు వద్దు

దుగ్గిరాల, పెదనందిపాడు : విభిన్న ప్రతిభావంతులపై చిన్నచూపు వద్దని ఎంఈవోలు కాజ శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం దుగ్గిరాల ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణ కేంద్రంలో, పెదనందిపాడు భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. పిల్లలకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు ఎ.శారాగ్రేస్, జె.సరస్వతీదేవి, హెచ్ఎం జయశ్రీ, పెదనందిపాడులో ఎంఈవో జాకబ్, ఐఈఆర్టీ ఉపాధ్యాయుడు పూర్ణచంద్రరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ కొమ్మారెడ్డి హేమ రామ్‌రెడ్డి గారు
శ్రీ సిద్ధి గణపతి డెవలపర్స్

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి,
మంచి మనిషి, నిగర్వి, నిరాడంబరులు
శ్రీ కొమ్మారెడ్డి హేమ రామ్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.

రత్నరియల్ ఎస్టేట్
Cell No : 97013 33112
గల్లా శ్రీనివాసరావు, గల్లా రవికాంత్
పసుపులేటి గోపి, శిఖా సన్నీకుమార్
మంగళగిరి

(c) eenadu

తెనాలి

•తెనాలి •పొన్నూరు

ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించొద్దు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రద్దీ రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ బళ్లు పెట్టేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది పెట్టవద్దని, నిబంధనలు పాటించాలని డీఎస్పీ జనార్దనరావు, సీఐ మల్లికార్జునరావు స్పష్టం చేశారు. తెనాలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో తోపుడు బళ్ల వ్యాపారులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వివరాలు నమోదు చేసుకున్నారు.

'మాకు న్యాయం జరిగింది'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: 2022 జడ్పీటీసీ ఎన్నికల సమయంలో తాను ఎస్సీ కాదని ఒక మహిళ మోపిన అభియోగం విషయంలో న్యాయస్థానంలో తనకు న్యాయం జరిగిందని, సంతోషంగా ఉందని గుంటూరు జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా గురువారం తెలిపారు.

ప్రతి రైతు ధాన్యం కొనుగోలు చేస్తాం

పొన్నూరు: ధాన్యం విక్రయించేందుకు రైతుకు అనుమతిపత్రం అందజేస్తున్న పౌరసరఫరాల సంస్థ మేనేజర్ తులసి

చేబ్రోలు, పొన్నూరు, న్యూస్‌టుడే: రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తులసి తెలిపారు. గురువారం చేబ్రోలు, పొన్నూరు మండలాల్లో ఆరబోసిన ధాన్యంరాశులను పరిశీలించారు. 17 కంటే ఎక్కువ తేమ శాతం ఉన్నా బస్తాకు కేజీ చొప్పున తరుగుతో కొనుగోలు చేయాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో పండించే బీపీటీ రకం నాణ్యంగా ఉండడంతో ఈ బియ్యాన్నే పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. దీంతో జిల్లాలో సేకరించిన ధాన్యాన్ని లారీలు, గూడ్స్ వ్యాగన్ల ద్వారా కాకినాడ, పిఠాపురం జిల్లాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.11.5 కోట్ల విలువ చేసే 4500 టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా రైతుల ఖాతాలకు రూ.7.24 కోట్లు జమయ్యాయని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో మూడు టార్పాలిన్ పట్టాలు, ధాన్యం నింపుకునేందుకు గోతాలు అందుబాటులో ఉన్నాయని, మరో 50 పట్టాలను సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.

మురుగు పారదు.. దారి మారదు

బహుళ అంతస్తుల భవనాల వద్ద కొరవడిన మౌలిక వసతులు

పొన్నూరు, న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో బహుళ అంతస్తుల భవనాల వద్ద మౌలిక వసతులు కల్పిస్తామని మాటలతోనే మభ్య పెట్టారు. పొన్నూరు పురపాలక సంఘానికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయడం లేదు. సాధారణ నిధులపై ఆధారపడి అధికారులు పాలన చేస్తున్నారు. పట్టణ పరిధిలోని భావనగర్‌కాలనీ, విద్యానగర్, సాంబశివనగర్, టీచర్స్‌కాలనీ, బాలాజీనగర్, అబ్దుల్ కలాం మార్గ్ రోడ్డు, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బహుళఅంతస్తుల భవనాలను నిర్మించారు. భవన యజమానులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

బాలాజీనగర్‌లో అధ్వాన రహదారి

భావనగర్‌కాలనీలో మురుగుకాలువ ఇలా..

పట్టణం	పొన్నూరు
వార్డులు	31
జనాభా	61,500
బహుళ అంతస్తుల భవనాల సంఖ్య	95

భవనాల వద్ద సిమెంటు మురుగు కాలువలు నిర్మించలేదు. దీంతో మురుగు నీరు ముందుకు కదలడం లేదు. దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కచ్చా కాలువలు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని భవన యజమానులు కోరుతున్నారు.

కచ్చా డ్రెయిన్లకూ నోచక..

కొన్ని ప్రాంతాల్లో సిమెంటు రహదారులు నిర్మించలేదు. స్థానికులు మట్టి మార్గాల్లోనే రాకపోకలు చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రహదారులపై నీళ్లు నిలబడుతున్నాయి. ఆ దారుల్లో రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. బహుళ అంతస్తుల

ప్రతిపాదనలు పంపాం.. దీనిపై పొన్నూరు పురపాలకసంఘం డీఈ పి.వెంకయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సిమెంటు మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. నిధులు రాగానే పనులు చేస్తామని చెప్పారు.

వీరాంజనేయస్వామి సేవలో బాపట్ల జిల్లా కలెక్టర్



పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరులో వేంచేసి ఉన్న వీరాంజనేయస్వామిని గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో గద్దె అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

పొన్నూరు, న్యూస్‌టుడే: లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు సహాయ ఇంజినీరు ఆర్.వి.శంకర్‌రావు గురువారం తెలిపారు. ఇందిరాకాలనీ, అంబేడ్కర్ కాలనీ, పాత పొన్నూరు, ముబారక్‌నగర్‌లో కరెంటు ఉండదని వెల్లడించారు.

ప్రజల అంచనాలకు తగ్గట్లు పనిచేయాలి

మహిళా పోలీస్‌తో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్, వేదికపై అధికారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయం అంటే కేవలం సిమెంటు, ఇటుకల నిర్మాణం కాదని, ప్రజలకు సేవలు అందించే వేదికగా వ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరూ గుర్తించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. తెనాలి నాజరుపేటలో గురువారం తెనాలి డీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకునే విధానాలకు దూరంగా, వారి అంచనాలకు అనుగుణంగా సేవలు అందించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థల నిర్వీర్యంతో ఎంతటి నష్టం వాటిల్లిందో మనమంతా చూశామని, వ్యవస్థలను బలోపేతం చేసి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడానికి కూటమి ప్రభుత్వం వేస్తున్న అడుగులకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలని కోరారు. డీడీవో కార్యాలయ ఏర్పాటుకు సంబంధించి చర్చ వచ్చినప్పుడు తెనాలిలోనే ఏర్పాటు చేయాలని, మరోమాటకు తావు లేదని స్పష్టం చేశానని, డివిజన్ కేంద్రంగా తెనాలికి ఉన్న ప్రాధాన్యతను కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయాల్లోని మహిళా సిబ్బందితో మాట్లాడారు. వారి పనితీరు గురించి ఆరా తీశారు. ఇంటింటి పర్యటనల ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవాలని, ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు మేమున్నామన్న భరోసా కల్పించాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉండే సచివాలయాల సిబ్బంది అక్కడి ప్రజలకు మంచి చేయడం ద్వారా వారి మనస్సుల్లో నిలిచిపోతారన్నారు. జిల్లా, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం

తెనాలి: బోసురోడ్డులోని రోశయ్య విగ్రహం వద్ద నివాళి

పొన్నూరు: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఛైర్‌పర్సన్ వెంకట్రావు తదితరులు

తెనాలి: గుప్తా కళాశాలలో..

న్యూస్‌టుడే బృందం: మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. రోశయ్య వర్ధంతిని గురువారం తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, సంస్థల ప్రతినిధులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైభవంగా పూజలు

తెనాలి: పసుపు కొమ్ముల అలంకరణలో అమ్మవారు



పొన్నూరు: సింహ వాహనంపై ఊరేగుతున్న కనకదుర్గాభవాని

పూజలు చేస్తున్న దంపతులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మార్గశిర పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక దుర్గాపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో హరిప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దత్తాత్రేయ జయంతి సందర్భంగా మారీసుపేటలోని స్వామి ఆలయంలో దంపతులు పాల్గొని ప్రత్యేక హోమ పూజలు నిర్వహించారు. విశ్రాంత ఏఎస్పీ విరలేశ్వర్ జయంతి విశిష్టతను వివరించారు. పలువురు పోలీసు అధికారులు వేదాశీర్వచనం తీసుకున్నారు.

కనుల పండువగా దీపోత్సవం

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు జీబీసీ రహదారిలోని కనకదుర్గ భవానీ దేవాలయం 27వ వార్షికోత్సవం గురువారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు.

హాజరైన మహిళలు

తోటమ్మ తల్లి దేవాలయం నుంచి భవానీ దీక్షాపరులు జీబీసీ రోడ్డు వరకు జ్ఞాన జ్యోతి దీపోత్సవాన్ని నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో 27 కేజీల కర్పూర జ్యోతి వెలగించారు. భక్తులు జ్యోతి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు రామినేని శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మలుపులో గుంత...రాకపోకలకు చింత

తెనాలి నాలుగు వరుసల రోడ్డు నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రద్దీ మార్గంలో గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కాలువ కట్ట వెంట రోడ్డు మీద గుంతల నుంచి తప్పించుకోవడానికి వాహనాన్ని ఆకస్మికంగా పక్కకు తిప్పడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొట్టడం, పొరపాటున గుంతలో టైరు పడితే అదుపు తప్పడం రోజూ కలవరపెడుతున్న దృశ్యాలు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల నిత్య సమస్యను సత్వరం పరిష్కరించాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ముందుకు కదలని మురుగు

తెనాలి యడ్లలింగయ్య కాలనీలో ఇటీవల రోడ్లు నిర్మించారు. కాని కాలువలు కట్టలేదు. ఈ నేపథ్యంలో నిర్మాణం సరిగ్గా లేని కచ్చాకాలువల్లో మురుగు పోయే మార్గం లేక తెట్టు కట్టి దోమలు, దుర్వాసనతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు నెల రోజుల నుంచి సమస్య కొనసాగుతుందని, అధికారులు మురుగు పోయే మార్గం చూడాలని స్థానికులు కోరుతున్నారు. మూడో లైనులో సమస్య తీరును చిత్రంలో చూడవచ్చు.

-న్యూస్‌టుడే, తెనాలి టౌన్

సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

అర్జీలు పరిశీలిస్తున్న నోడల్ అధికారి శ్రీనివాస్, పక్కన డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్

పెదకాకాని: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో నమోదైన ఫిర్యాదులు త్వరగతిన పరిష్కరించాలని పీజీఆర్ఎస్ నియోజకవర్గ నోడల్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. పెదకాకాని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఫిర్యాదుల పెండింగ్ గురించి తహసీల్దార్ కృష్ణకాంత్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న 24 ఫిర్యాదుల్లో 10 తాజాగా పరిష్కారమయ్యాయని, 14 పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. అధికారులు చొరవ తీసుకొని అన్ని అర్జీలు పరిష్కరించాలని ఆయన సూచించారు.

మాట్లాడుతున్న దర్శకుడు యుగంధర్, పక్కన హీరో ఆది తదితరులు

వీవీఐటీయూలో 'శంబాల' చిత్రబృందం సందడి

పెదకాకాని, న్యూస్‌టుడే : నంబూరులోని వీవీఐటీయూలో గురువారం 'శంబాల' చిత్రబృందం సందడి చేసింది. యుగంధర్ ముని దర్శకత్వంలో ఆది సాయికుమార్, అర్చన అయ్యర్, స్వాశిక ప్రధాన పాత్రలో ఈ చిత్రం రూపొందింది. ఈనెల 25న చిత్రం విడుదల కానున్న తరుణంలో వీవీఐటీయూని వారు సందర్శించారు. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ ఈ చిత్రం ఆద్యంతం వినూత్నంగా ఉండడంతోపాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు. ఇలాంటి మంచి కథ కోసం ఎన్నో ఏళ్లు ఎదురు చూశానని, కచ్చితంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిత్రబృందం సభ్యులు విద్యార్థులతో సెల్ఫీ దిగారు.

తాగునీటి వృథా అరికట్టారు

తెనాలి వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల మార్గంలో భూగర్భంలోని పైపులు పగిలి నీరు రోడ్డుపై పారడంతోపాటు జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్న సమస్యపై నవంబరు 20న ఈనాడులో 'తాగు నీరు వృథా' పేరిట కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ అధికారులు భూగర్భంలోని పైపులను మార్చి సమస్య పరిష్కరించారు.

ఈనాడు కథనాలకు స్పందన

గుంత పూడ్చారు

తెనాలి బుర్రిపాలెం రోడ్డులో రద్దీ మార్గంలో రైతుబజార్ ఎదుట ఉన్న పెద్ద గుంతతో రోజూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని, వానలు పడిన సమయంలో గుంతలో నీరు నిండి కనిపించక ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతుందన్న సమస్యపై నవంబరు 1న ఈనాడులో 'గుంతలు ఎప్పుడు తీరేనో చింతలు' పేరిట కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు రోడ్డు మరమ్మతులు పూర్తి చేశారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరుజిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ కాపురస్తులు గౌరవరపు నాగిరెడ్డి (లేటు) S/o వెంకటరెడ్డి గారి పేరుతో పెదకాకాని గ్రామ డి.నెం.801/1రు విక్రయ దస్తావేజు నెం.6910/1993రు జిరాక్స్ నిమిత్తం వెనిగండ్ల నుండి పెదకాకాని జిరాక్స్ షాపునకు ది.20-11-2025 వెళ్ళగా పోయినది. దొరికినవారు క్రింద తెల్పిన ఫోన్ నెంబర్లకు తెలియజేయగలరు.

✆ 76708 96014, 98484 18666

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఆరోగ్యాధికారి ఏసుబాబు, ఉపాధ్యాయులు

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు శారీరక, మానసిక వికాసం, ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని, నచ్చిన ఆటలో రాణించే ప్రయత్నం చేయాలని మున్సిపల్ ఆరోగ్యాధికారి ఏసుబాబు సూచించారు. తెనాలి గంగానమ్మపేటలోని నారాయణ ఉన్నత పాఠశాలలో గురువారం డెల్టా జోన్ స్పోర్ట్స్ మీట్‌ను క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఏజీఎం శివనాగరాజు, ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఆటల్లో సత్తా చాటారు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తమ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు గెలుచుకున్నారని తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయిని అనురాధ గురువారం తెలిపారు. పవర్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్ తదితర క్రీడల్లో 2025-26 విద్యా సంవత్సరంలో రాణించిన విద్యార్థులను అభినందించారు. వ్యాయామోపాధ్యాయులు వేమూరి శరత్‌బాబు, పులివర్తి రవిరాజు, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

క్రీడాకారులతో ఉపాధ్యాయులు

యథేచ్ఛగా అనధికార నిర్మాణాలు

టీపీవో సాంబశివరావుపై వేటు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో ప్లాను తీసుకోని నిర్మాణాలను అడ్డుకోవడంలో సంబంధిత అధికారులు క్రియాశీలకంగా పనిచేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని తెనాలి పురపాలక సంఘం కమిషనర్ జె.రామఅప్పలనాయుడు ఇటీవల ఉన్నతాధికారులకు నివేదిక అందించడం, వారు చర్యలు తీసుకోవడం చకచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో పురపాలక సంఘం ప్రణాళికా విభాగంలోని టీపీవో సాంబశివరావుపై వేటు పడింది. పట్టణంలో మూడంతస్తులకు ప్లాను తీసుకోవడం, ఆపైన రెండు లేదా మూడు అంతస్తులు ప్లాను లేకుండా వేసుకోవడం పరిపాటి అయింది. ఇది కాకుండా ప్లాను తీసుకుని ఉల్లంఘనలకు పాల్పడడం మామూలైంది. వీటిని చూసీ చూడనట్లుగా వ్యవహరించినందుకు సిబ్బంది నుంచి అధికారుల వరకు, అలాగే నిర్మాణాలు జరగకుండా అడ్డుపడుతున్న కొందరు వార్డు కౌన్సిలర్లకు ముడుపులు ఇచ్చుకోవడం ఒక తంతుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో 40 వార్డుల్లో 222 అనధికార, ప్లాను ఉల్లంఘనల నిర్మాణాలు జరిగినట్లు అక్టోబరులో నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైంది. వీటి వివరాలు, తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు కమిషనర్‌కు అందలేదు. ఈ నేపథ్యంలో అక్రమ కట్టడాల్లో అర్హత ఉన్న వారు బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. ఇక బీపీఎస్ పరిధిలోకి రాని అనధికార కట్టడాలపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

పనులు చేయకుంటే.. వేతనాల్లో మినహాయిస్తాం

మాట్లాడుతున్న కమిషనర్ రామఅప్పలనాయుడు, పక్కన పీడీ ప్రసాద్, ఈఈ భాస్కరరావు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ లేఔట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలకు ఎక్కువ బిల్లులు చెల్లించిన ఇంజినీర్లు, ఆ నగదుకు సరిపడా పనులు చేయించకుంటే మీ వేతనాల్లో మినహాయిస్తామని గృహ నిర్మాణ సంస్థ జిల్లా పీడీ జె.ప్రసాద్ హెచ్చరించారు. ఆయన గురువారం పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో ఇంజినీరింగ్ ఎమినిటీస్‌తో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నెలరోజుల్లో బుసక పోయించాలని, బేస్ మట్టం వేయించాలని షోకాజు నోటీసులు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, ఈఈ వై.భాస్కరరావు పాల్గొన్నారు.

పింఛను ఇప్పించండయ్యా..!

తెగిన తన చేతిని చూపుతున్న అంకమ్మ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: గత ఏడాది తిరుపతిలో రైలు నుంచి జారిపడి ఒక చెయ్యి తెగిందని, రెండో చేయి గూడు వద్ద జారిందని, పని చేసుకునే పరిస్థితి లేదని, అయినా తనకు పింఛను రావడం లేదని, సదరం శిబిరంలో 42 శాతం వికలాంగత్వం ఉన్నట్లు ధ్రువపత్రం ఇచ్చినట్లు తెనాలి పట్టణ సుల్తానాబాద్‌కు చెందిన అంకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె గురువారం పట్టణ నాజరుపేటలో డీడీవో కార్యాలయం వద్ద మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం ఇచ్చారు. పరిశీలించి న్యాయం చేస్తానని ఆయన చెప్పారు.

గంజాయి కేసులో ఇరువురికి శిక్ష

కొల్లిపర, న్యూస్‌టుడే: గంజాయి కేసులో దోషులకు శిక్ష విధిస్తూ తెనాలి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రాజశేఖర్ తీర్పు ఇచ్చారని కొల్లిపర ఎస్సై ప్రసాద్ గురువారం తెలిపారు. 2023వ సంవత్సరంలో కొల్లిపర గ్రామానికి చెందిన కూసం రంగారెడ్డి, కూసం సంజీవరెడ్డి వంద గ్రాముల గంజాయి కలిగి ఉండడంతో అప్పటి ఎస్సై ఆర్.రవీంద్రారెడ్డి కేసు నమోదు చేశారని వెల్లడించారు. నిందితులకు రూ.రెండు వేల జరిమానా లేదా ఒకనెల జైలుశిక్ష విధించారని తెలిపారు. సీనియర్ సివిల్ ఏపీపీ పి.సునీల్ కుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారని, హెడ్ కానిస్టేబుల్ కరీముల్లా సహకారం అందించారని తెలిపారు.

భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: భర్త వేధిస్తున్నాడని సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన మహిళ అందించిన ఫిర్యాదుపై గ్రామీణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

తల్లీకుమారుడిపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పొలం విషయంలో చేలరేగిన వాగ్వాదం నేపథ్యంలో తల్లీకుమారుడిపై దాడి జరిగిన ఘటన తెనాలి మండలం పెదరావూరులో బుధవారం రాత్రి జరిగింది. గాయపడిన బాధితులు గురువారం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేస్తున్నారు.

తృతీయ వర్ధంతి

కీ॥శే॥ వేజండ్ల రామకృష్ణయ్య గారు M.A.,
వల్లభరావుపాలెం, పొన్నూరు మండలం

మీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది...
మీ స్మృతిపథంలో, మీరు చూపిన మార్గంలో సాగుతూ...
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

(c) eenadu

గుంటూరు తూర్పు

పేదలకు దుప్పట్ల పంపిణీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: పేదలను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు అన్నారు. అందరి ఆనందం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం కాకుమానువారితోటలోని యానాదికాలనీలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అందరి ఆనందం సేవా సంస్థ అధ్యక్షుడు సోమేపల్లి వీరాంజనేయులు, కె.అంకమ్మరావు, య.ధనలక్ష్మి, కె. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 37, వంగ 24, బెండ 44, పచ్చిమిర్చి 38, కాకర 36, క్యారెట్ 44, క్యాబేజీ 26, బీర 30, దొండ 29, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 44, దోస 25, పొట్ల 39, చామదుంప 23, మునగ 10, గోంగూర 12, తోటకూర 15, చుక్కకూర 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 35, కీర 30, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 54, సొర 13, అరటి 8.- **న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

స్పందనకు వందనం

✸ పద్మావతినగర్ 3 లైన్‌లలో సైడు కాలువల్లో పూడికలు తీయకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికుడు అహ్మద్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి కాలువల్లో పూడికలు తొలగించారు. ✸ పట్నంబజారు చేపలమార్కెట్ ఏరియాలో చెత్త తీయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు వంశీ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ట్రాక్టర్ పంపి చెత్త తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించారు. - **న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ట్యాంకర్ల దందా... అడ్డుకట్ట పడదా?

ప్రైవేటుగా నీరు విక్రయం

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ, పట్టాభిపురం

పనేదైనా... ఓ పట్టు పట్టేయడంలో జీఎంసీ ఇంజినీరింగ్ విభాగం తీరే వేరు. రిజర్వాయర్ల నుంచి నీటిని అక్రమంగా ట్యాంకర్ల ద్వారా తరలించి విక్రయిస్తున్నా... అధికారులు పట్టనట్టు నటిస్తున్నారు. ఉండవల్లి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పంపింగ్ ద్వారా నగరానికి ముడినీరు తీసుకొచ్చి శుద్ధి చేసేందుకు ప్రతి నెలా రూ.కోట్లలోనే ఖర్చవుతోంది. అయినా కొన్ని శివారు కాలనీలు.. పైపులైన్లు లేని ప్రాంతాలకు తాగునీరందక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. కారణం.. రిజర్వాయర్ల నుంచి అనధికారికంగా 4 కేఎల్, 12 కేఎల్ ట్యాంకర్ల ద్వారా ప్రైవేటు వారికి తరలించడమే. ఈ వ్యవహారాలపై ఎన్నో ఫిర్యాదులు వెళ్తున్నా.. అధికారులకు పట్టడం లేదు. పెద్ద ఎత్తున ట్రిప్పులు ఉంటున్నా... చలానాలు ఆ మేరకు కనిపించడం లేదు.

> హెచ్‌ఎల్‌ఆర్, స్తంభాలగరువు, నల్లచెరువు, ఏటీ అగ్రహారం రిజర్వాయర్ల పరిధిలో నీటి దందా భారీగా నడుస్తోంది. ఇందుకు కొంత మంది అధికారులు, సిబ్బందికి నెలవారీ మామూళ్లు ముడుతున్నాయి.

నల్లచెరువు రిజర్వాయర్ వద్ద నీరు నింపుకొంటున్న ట్యాంకర్

చలానాలు తీసుకోకుండానే.....

నిబంధనల ప్రకారం.. 4 కేఎల్ ట్రాక్టరుకు రూ.500; 12 కేఎల్ ట్రాక్టరుకు రూ.వెయ్యి చలానా తీసుకుని నీటిని పట్టుకుని తీసుకెళ్లాలి. అదీ ఉన్నతాధికారుల అనుమతితో రహదారులు, డ్రెయిన్ల వంటి అభివృద్ధి పనులకు, ప్రభుత్వ పనులకు మాత్రమే. కానీ.. విచ్చలవిడిగా కొంతమంది అధికారులు, సిబ్బంది అందినకాడికి దండుకుని తాగునీటిని ట్యాంకర్లలో నింపేందుకు అవకాశం ఇస్తున్నారు. ఈ నీటిని ఇతర అవసరాలకు, ప్రైవేటు భవన నిర్మాణాలు, మెస్‌లు, హోటళ్లు, అపార్ట్‌మెంట్లకు తరలిస్తున్నారు. ఇందుకు సంబంధిత వ్యక్తుల నుంచి 4 కేఎల్‌కు రూ.800; 12 కేఎల్‌కు రూ. 1,500 నుంచి రూ.1,800 వరకు వసూలు చేస్తున్నారు.

హెచ్‌ఎల్‌ఆర్ వద్ద...

నాయకుల పేరు చెప్పి...

ఏళ్లుగా రిజర్వాయర్ల వద్ద పాతుకుపోయిన ఒప్పంద ఉద్యోగులు, తాగునీటిని అక్రమంగా తరలిస్తున్నవారితో కుమ్మక్కై ఈ తంతు నడిపిస్తున్నారు. స్తంభాలగరువు, హెచ్‌ఎల్‌ఆర్ పాయింట్ల వద్ద ట్యాంకర్లు నడిపేవారిలో కొందరు తమకు రాజకీయ నాయకులు తెలుసునని చోటామోటా నేతలతో సిఫార్సులు చేయించుకుని మరీ అక్రమాలకు పాల్పడుతున్నారు.

అక్రమ దందాను అడ్డుకునేందుకు అధికారులు గతంలో అనేక చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు చలానాలు పక్కాగా తీసుకునేలా సిబ్బందిని నియమించి రికార్డులో నమోదు చేయించేవారు. కొద్దికాలానికే ఈ ప్రక్రియను కొంతమంది అధికారులు కావాలనే నీరుగార్చారు.

బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న మధుకుమార్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థల్లో అనుమతుల్లేకుండా, ప్లానుకు విరుద్ధంగా ఆగస్టు 31లోపు నిర్మించిన అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు బీపీఎస్ కింద దరఖాస్తు చేసుకోవాలని పట్టణ ప్రణాళిక ఆర్డీ పి.మధుకుమార్ చెప్పారు. గురువారం కాకాని రోడ్డులోని ఏఎస్ కన్వెన్షన్ హాలులో ప్రణాళిక అధికారులు, ఎల్‌టీపీలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 225 జారీ చేసిందని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి అనధికార, అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించేదుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీపీఎస్ ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుంచి 120 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు. డిసెంబరు 1, 1997కు ముందు నిర్మించిన భవనాలకు పీనల్ ఛార్జీల్లో 25 శాతం రాయితీ ఉంటుందన్నారు. 60 చదరపు గజాల్లో జీ+1 నివాస భవనాలకు పూర్తి మినహాయింపు ఉందన్నారు. ఎల్‌టీపీల ద్వారా భవనం ప్లాను, దస్తావేజులు, పన్ను రసీదు, ఈసీ, మార్కెట్ విలువ, ప్రస్తుత భవనం ఫొటోలు రెండు, కొన్ని అండర్ టేకింగ్ లేఖలు, రూ.10 వేల చలానా చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో డీసీపీ సూరజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మాకు న్యాయం జరిగింది'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: 2022 జడ్పీటీసీ ఎన్నికల సమయంలో తాను ఎస్సీ కాదని ఒక మహిళ మోపిన అభియోగం విషయంలో న్యాయస్థానంలో తనకు న్యాయం జరిగిందని, సంతోషంగా ఉందని గుంటూరు జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా గురువారం తెలిపారు.

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న వి.ఆర్. హైస్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని వీఆర్ హైస్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. పాతగుంటూరులోని వీఆర్ హైస్కూల్‌లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమస్థానంలో యం. షణ్ముఖశ్రీ, ద్వితీయ స్థానంలో టి.గాయత్రి, తృతీయ స్థానంలో బి. మోహన్ నిలిచారు. విజేతలకు వీఆర్ హైస్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డ్రెయిన్ల నిర్మాణం పూర్తయ్యాకే రోడ్ల పనులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో డ్రెయిన్‌ల అభివృద్ధి పనులు పూర్తయ్యాకే రహదారుల నిర్మాణాలు చేపట్టాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన గుజ్జనగుండ్ల, బ్రాడీపేట, అరండల్‌పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ డ్రెయిన్ల ఆక్రమణలపై పట్టణ ప్రణాళిక అధికారులు కఠినంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ఆక్రమణలను గుర్తిస్తే ప్రణాళిక కార్యదర్శులు, టీపీబీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుజ్జనగుండ్ల హిందూ శ్మశాన వాటిక వద్ద పనులు పరిశీలించారు. అరండల్‌పేట ఒకటోలైన్‌లో డ్రెయిన్‌లో మురుగునీరు రహదారిపైకి వస్తుండటంతో స్థానికుల ఫిర్యాదుల మేరకు వెంటనే మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ వేణుగోపాల్, ఏసీపీ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

గుజ్జనగుండ్ల హిందూ శ్మశానంలో పనులు పరిశీలించిన కమిషనర్ శ్రీనివాసులు

మత్తుకు బానిసలు కావొద్దు

మాట్లాడుతున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని జేకేసీ కళాశాలలో గురువారం సంకల్పం-మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం అనే కార్యక్రమాన్ని పట్టాభిపురం పోలీసులు నిర్వహించారు. వెస్ట్ డీఎస్పీ అరవింద్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయని చెప్పారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఇప్పుడు తీసుకున్న నిర్ణయమే భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని చెప్పారు. వాటిని సరఫరా చేయడం, విక్రయించడం నేరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకసారి గంజాయి కేసు నమోదైతే వారు చాలా నష్టపోతారన్నారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు నాగేంద్రకుమార్, ప్రదీప్, కళాశాల ప్రిన్సిపల్ గోపీచంద్, శ్రీనివాసరావు, సుశీల, వీణ, అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరునగరం, పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ బీఆర్‌స్టేడియం ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తామని డీఈఈ పి.రమేష్, ఏఈ మస్తాన్ తెలిపారు. బీఆర్‌స్టేడియం, అంకమ్మతల్లి దేవాలయం, సత్యనారాయణస్వామి ఆలయం, సీవీఆర్ స్కూల్, బావాజీమఠం, మల్లినగర్‌లో కరెంటు ఉండదని పేర్కొన్నారు.

అయ్యప్ప పడిపూజ మహోత్సవం రేపు

పట్నంబజారు, న్యూస్‌టుడే: చౌత్రా సెంటర్‌లోని రామాలయం సెంటర్‌లో ఈ నెల 6న రాత్రి అయ్యప్పస్వామి ద్వితీయ పడిపూజ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు చౌత్రా శ్రీ అయ్యప్పస్వామి భక్త బృందం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గురుస్వామి ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో 18 రకాల అభిషేకాలతో భజన కార్యక్రమం ఉంటుందన్నారు. 7న ఉదయం 11 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

అప్రమత్తంగా ఉన్నాం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా చెప్పారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీసీలో కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడా సమస్యలు లేవని తెలిపారు. వీసీలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అవినీతి వ్యతిరేక కవితల పోటీ విజేతలు

గుంటూరు సాంస్కృతికం: గుంటూరు అమరావతి సాహితీ మిత్రులు సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన అవినీతి వ్యతిరేక కవితల పోటీల ఫలితాలను గురువారం ప్రకటించారు. ఇంద్రగంటి మధుసూదనరావు (నెల్లూరు), డాక్టర్ ఎస్‌హెచ్ సుధామైథిలి (గుంటూరు), యర్రాబత్తిన మునీంద్ర (నెల్లూరు) వరుస స్థానాల్లో నిలిచి నగదు బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు గుంటూరు బ్రాడీపేట 2/1 సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఈ నెల 9న ఉదయం జరిగే సభలో బహుమతులు ప్రదానం చేస్తారు. కార్యక్రమంలో ఎవరైనా వచ్చి అవినీతి వ్యతిరేక కవితలు వినిపించవచ్చని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు, ఆప్ ప్రతినిధి డాక్టర్ టి.సేవకుమార్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కవితల పోటీకి న్యాయ నిర్ణేతగా సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి సహకరించారన్నారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

విద్యార్థి మణికంఠను అభినందిస్తున్న శివాజీ, విష్ణువర్ధన్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి శివాజీ పేర్కొన్నారు. ఇటీవల నూజివీడులో 69వ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ పోటీల్లో అండర్-17 విభాగంలో తొమ్మిదో తరగతి చదువుతున్న మణికంఠ కాంస్య పతకం సాధించారు. ప్రతిభ కనబర్చిన మణికంఠను ఆయనతో పాటు కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్ గురువారం అభినందించారు. విష్ణువర్ధన్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ దుర్గాశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు రూపొందించండి

నమూనాలు తిలకిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు పదును పెట్టాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. అంజుమన్ ఇస్లామియా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. వివిధ నమూనాలను తిలకించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు రూపొందించిన అత్యాధునిక శాస్త్రీయ మోడల్స్, పర్యావరణ ప్రదర్శనలు, రోబోటిక్స్ డెమోస్, విజ్ఞాన ప్రయోగాలు, నూతన ఆవిష్కరణలతో కూడిన ప్రాజెక్టులు ఆలోచింపచేసే విధంగా ఉన్నాయన్నారు. ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనపరచిన మొదట ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల వంతున నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో అంజుమన్ ఇస్లామియా ట్రెజరర్ జహీద్, డైరెక్టర్లు అన్వర్, హుస్సేన్, షౌకత్, ప్రధానోపాధ్యాయురాలు సాహెబేగం తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థపునీరొస్తోంది...అడ్డుకోండి

కొత్తపేటలోని ఏకే బిర్యానీ సెంటర్ ఎదురు రోడ్డులో వ్యర్థపునీరు రోడ్డుపైకి చేరుతోంది. ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు నగరపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

తూకాలు.. కళ్లెదుటే మోసాలు

న్యూస్‌టుడే – పట్నంబజారు

తప్పుడు తూకాలు కట్టడి చేయడంలో తూనికలు, కొలతలశాఖ అధికారులు విఫలమవుతున్నారు. నగరంలోని కొందరు వ్యాపారులు తప్పుడు తూకాలతో మోసాలకు పాల్పడుతున్నా.. వారు పట్టించుకోలేని పరిస్థితి. తూనికలు, కొలతలశాఖల్లో వేళ్ల మీద లెక్కించే సంఖ్యలో అధికారులు ఉండడమే దీనికి కారణం. పరిధి ఎక్కువ కావడంతో అన్ని ప్రాంతాలపై నిఘా పెట్టలేకపోతున్నారు. దీన్నే కొందరు వ్యాపారులు అక్రమాలకు వీలుగా వినియోగించుకుంటున్నారు.

- తూనికలు, కొలతలశాఖ నిబంధనల ప్రకారం ఏడాదికోసారి వ్యాపారులు తాము వినియోగించే కాటాలపై ముద్రలు వేయించాలి. కానీ.. మార్కెట్ సెంటర్, పట్నంబజారు, ఏటుకూరు రోడ్డు, బస్టాండు, రైల్వేస్టేషన్ సెంటర్లలోని కొంతమంది ముద్రల్లేకుండానే తూకాలు వేస్తున్నారు.
- కిలోకు వంద గ్రాముల నుంచి రెండొందల గ్రాముల వరకు తరుగు వస్తోంది.
- మోసపోయినవారు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక వినియోగదారులు మిన్నకుండిపోతున్నారు.
- స్వీట్స్ విక్రయదారులైతే స్వీట్లను ప్యాకింగ్ చేసే బాక్సులతో కలిపి తూకం వేస్తున్నారు. దీనివల్ల 150 గ్రాముల వరకు తూకం తక్కువ వస్తుంది. నిబంధనల ప్రకారం కేవలం స్వీట్స్‌నే తూకం వేయాలి.
- పట్నంబజారులోని కొందరు కిరాణా వ్యాపారులు సైతం కిరాణా సరుకులను ప్యాకెట్లతో కలిపి తూకం వేస్తూ వినియోగదారుల్ని ఏమారుస్తున్నారు.

బాక్స్‌తో కలిపి స్వీట్స్ తూకం

వైభవంగా కృత్తిక దీపోత్సవం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్.అగ్రహారంలోని శ్రీ లక్ష్మీ నరసింహ దేవస్థానంలో గురువారం సాయంత్రం కృత్తిక దీపోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మట్టి ప్రమిదలలో దీపారాధన చేశారు. అనంతరం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

స్వామివార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

రోశయ్య సేవలు చిరస్మరణీయం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని వాసవి సేవా సమితుల సమాఖ్య జిల్లా కన్వీనర్ ఉడత మహేష్‌కుమార్ అన్నారు. గురువారం రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా హిందూ కళాశాల కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 16సార్లు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనతను సొంతం చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ నిడమానూరి సురేష్, అమరావతి వాసవి అన్నపూర్ణసత్రం ఛైర్మన్ తడవర్తి రాంబాబు, భాజపా నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, డీఎల్ కన్‌స్ట్రక్షన్ అధినేత సురేష్‌బాబు, వాసవి సేవా సమితుల సమాఖ్య పూర్వ అధ్యక్షులు డి.నరసింహారావు, కె.రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు దీక్ష

గుంటూరు సాంస్కృతికం: ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలనే ఆశయంతో ఉపవాస దీక్ష చేపట్టానని జొన్నాదుల బాలాజీ తెలిపారు. ఆర్.అగ్రహారం నరసింహ స్వామి ఆలయ అర్చకులు పరాశరం కేశవాచార్యులు ఆధ్వర్యంలో గురువారం ఆయన దీక్ష స్వీకరించారు. హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో ఉపవాస దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. 41 రోజుల దీక్షకు కారణం సనాతన ధర్మాన్ని కాపాడడం కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

7న హిందూ సమ్మేళనం

గుంటూరు సాంస్కృతికం: స్థానిక ఎన్జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి కల్యాణ మండపంలో ఈ నెల 7న ఉదయం 10 నుంచి హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు నాగేశ్వరరావు తెలిపారు. గుంటూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యతను బలపర్చడం, సామాజిక సమరసతను పెంపొందించడమే ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యమన్నారు.

స్ఫూర్తిప్రదాత సీతారామాచార్యులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కోగంటి సీతారామాచార్యులు భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని కోగంటి వెంకటాచార్యులు అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై కోగంటి సీతారామచార్యులు శతజయంత్యుత్సవాల్లో భాగంగా రెండో రోజు సభలో ఆయన దత్త వైభవాన్ని వివరించారు. అక్కిరాజు సుందరరామకృష్ణ మాట్లాడుతూ తన లాంటి వందలాది మందికి సీతారామాచార్యులు సన్నిహిత సాంగత్యం దొరకడం పూర్వజన్మ సుకృతమన్నారు. తొలుత దేవస్థానం సంయుక్త కార్యదర్శి పుట్టగుంట ప్రభాకరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంటి ఆల్వార్ కోగంటి జీవిత విశేషాలను వివరించారు. డాక్టర్ కేవీ శ్రీరంగనాయకి అతిథులను సత్కరించారు. సభకు కాశీకవి అధ్యక్షత వహించగా.. డాక్టర్ కేవీ ఎల్ఎన్ అప్పలాచార్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోగంటి వెంకటాచార్యులు

పెద్దల క్లబ్‌లో ఎన్నికల సందడి

ఎల్వీఆర్ సన్స్ క్లబ్

పట్టాభిపురం,న్యూస్‌టుడే: పెద్దల క్లబ్‌గా పేరు గాంచిన ఎల్వీఆర్ సన్స్ క్లబ్‌లో ఎన్నికల సందడి నెలకొంది. పాలకవర్గం గడువు ముగియనుండడంతో గత నెల 23న సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈమేరకు 2025-2027 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతిసారీ పెద్దలందరూ సమావేశమై ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని నియమించేవారు. ఈసారి ఎన్నికలు జరగడం అనివార్యంగా కనిపిస్తుందని సభ్యులు పేర్కొంటున్నారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు 13 మంది పాలకవర్గంలో ఉంటారు. గత నెల 29 నుంచి డిసెంబరు 5 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించేందుకు గడువు విధించారు. ఇప్పటి వరకు కార్యదర్శి పదవికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం చివరి రోజు కావడంతో అధ్యక్ష, కార్యదర్శి పదవులతో పాటు మిగిలిన పదవులు, కార్యవర్గ సభ్యులకు పలువురు నామినేషన్లు దాఖలు చేస్తారని భావిస్తున్నారు. 6న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు 7వ తేదీ వరకు గడువు ఉంది. ఏకాభిప్రాయం కుదరకపోతే ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ దఫా పెద్దలు కూడా రెండు గ్రూపులుగా ఉన్న నేపథ్యంలో ఏకాభిప్రాయం కుదిరే అవకాశాలు తక్కువగా ఉన్నాయంటున్నారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు కొందరు వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రచారం సైతం ప్రారంభించారు. ఎల్వీఆర్ సన్స్ క్లబ్ ఎన్నికల వ్యవహారం ప్రస్తుతం నగరంలో చర్చనీయాంశంగా మారింది.

SBI STATE BANK OF INDIA
REGIONAL BUSINESS OFFICE - GUNTUR
3rd Floor, Rams Premia, 17/1, Arundelpet, Guntur-522002. Ph : 80085 52536

PUBLIC NOTICE

We have to announce the merger / shifting of our **SBI NTR Stadium Road Branch** to a more convenient and spacious location with effect from **20.12.2025 (date).** The new address is **SBI LAKSHMIPURAM BRANCH (11094),** Lakshmipuram Main Road, Lakshmipuram, Guntur.

మా SBI NTR స్టేడియం రోడ్ బ్రాంచ్ విలీనం / మరింత సౌకర్యవంతమైన మరియు విశాలమైన ప్రదేశానికి మార్చబడుతున్నట్లు ప్రకటించడమైనది, **20.12.2025 (తేదీ)** నుండి అమలులోకి వస్తుంది. కొత్త చిరునామా SBI లక్ష్మీపురం బ్రాంచ్ **(11094),** లక్ష్మీపురం మెయిన్ రోడ్, లక్ష్మీపురం, గుంటూరు.

Date: 04.12.2025 **Sd/- Authorised Officer, RBO-1 Guntur**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (RACPC), గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004. ఇ-మెయిల్ : sbi.05256@sbi.co.in

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జి. రాజు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 98665 17989
ఆస్తి తనిఖీ కొరకు: 96032 88555

APPENDIX – IV –A
[SEE PROVISO TO RULE 8(6) R/W RULE 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు ఋణగ్రహీతలు : శ్రీ గౌరిశెట్టి మాధవరావు, తండ్రి : వెంకట రామయ్య మరియు శ్రీ గౌరిశెట్టి దినేష్, తండ్రి : మాధవరావు, ఫ్లాట్ నెం.410, లక్ష్మి నందన అపార్ట్‌మెంట్, 3వ లేన్, సీతారాం నగర్, మిర్చి యార్డ్ దగ్గర, నల్లపాడు రోడ్, గుంటూరు-522005 వారి నుండి డిమాండ్ నోటీసు తేది.12.09.2025 ప్రకారం తేది.12.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.35,65,117/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల అరవై ఐదు వేల నూట పదిహేడు రూపాయలు మాత్రమే) + ఖర్చులు, కాస్ట్స్, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే", "ఏది ఎలా ఉంటే అలానే", "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా పద్ధతి" పై తేది.12.01.2026 న విక్రయించబడునని సూచించడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీ గౌరిశెట్టి మాధవ రావు, తండ్రి : వెంకట రామయ్య గారికి చెందిన ఆస్తి : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.125/ఎలోని మొత్తం ఎ. 4-46 సెంట్ల విస్తీర్ణంలో ఎ.1.04.3/4 సెంట్లు, దీనిలో 2516.8 చ॥గ॥ల స్థలం అందు సమీప డోర్ నెం.25-16-268తో గల "లక్ష్మి నందన" అపార్ట్‌మెంట్. హద్దులు : తూర్పు : సర్కారు డొంక, దక్షిణం : చిల్లీస్ అపార్ట్‌మెంట్ నకు చెందిన ఆస్తి, పడమర : మెట్టు రామిరెడ్డి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : నూడా రామయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 2516.8 చ॥గ॥లు లేదా 2104.37 చ॥మీ॥ల స్థలం మరియు అన్ని నదుపాయములు, ఈజీమెంటరీ హక్కులతో సహా కలదు.
షెడ్యూలు-బి : పైన తెలిపిన ఎ షెడ్యూలు ఆస్తి మొత్తంలో 44 చ॥గ॥లు లేదా 36.78 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "లక్ష్మి నందన" అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తు నందు 1236 చ॥అ॥లు ఏరియా (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) (ప్లింత్ ఏరియా 933 అ॥లు) తో, అన్నీ కామన్ మరియు ఈజిమెంట్ హక్కులతో కూడిన ఉమ్మడి హక్కులు మరియు నదుపాయాలు మొ॥ వాటితో, పైన తెలిపిన వాటా స్థలమునకు కేటాయించబడిన స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.410. హద్దులు : తూర్పు : ఈ ఫ్లాటు & ఫ్లాట్ నెం. 409కు మధ్య గల లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : 6.6 అ॥ల వెడల్పు గల కామన్ కారిడార్.
(తేది.23.12.2019న రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.7913/2019, తేది. 21.12.2019 ప్రకారం)

రిజర్వు ధర : రూ.28,60,200/-	ధరావత్తు : రూ.2,86,020/-	బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 12-01-2026 **సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు**
(వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిషాల అపరిమిత పొడిగింపు కలదు)

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 09-01-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 – 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

తేది: 03.12.2025, ప్రదేశం: గుంటూరు **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

(c) eenadu

గుంటూరు పశ్చిమ

అదనపు నైపుణ్యాలతో అవకాశాలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఉమాదేవి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో అదనపు నైపుణ్యాలు పెంపొందించుకొంటేనే అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ బత్తుల ఉమాదేవి అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కళాశాలలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎ.జ్యోతి (సీనియర్ ఇంటర్), ఎ.సంయుక్త, కె.లక్ష్మీచేతన (జూనియర్ ఇంటర్) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ బత్తుల ఉమాదేవి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అధ్యాపకులు బీటీ జయశీల, ఎస్.రత్నకుమారి, సుచరిత పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? బ్రాడీపేట 1/1వ లైను నుంచి 1/18 వరకు రహదారి వెంబడి చెత్త నిల్వలు పేరుకున్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతుందో పాటు దోమలు పెరిగిపోయాయి. - **స్థానికులు**

✔ పారిశుద్ధ్య సిబ్బంది రోజూ చెత్త తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. - **ఎన్‌వీఎస్ ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్**

? బ్రాడీపేట 5/7వ లైనులో హౌస్ నంబర్ 5-39-35/1 పోలీస్ క్వార్టర్స్ దగ్గర కొన్ని రోజులుగా వీధి దీపం వెలగడం లేదు. దీంతో రాత్రివేళ వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. - **స్థానికులు**

✔ సిబ్బందిని పంపి వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - **దీప్తి, ఏఈ, - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

7న సిలంబం పోటీలు

ఏటీ అగ్రహారం: ఈ నెల 7న టీజేపీఎస్ కళాశాలలో సౌత్ జోన్ సిలంబం ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ ఏపీ కార్యదర్శి ఆర్.రవివర్మ గురువారం తెలిపారు. 6వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు క్రీడాకారులు ఎంట్రీలు అందజేయాలన్నారు. కోచ్‌లు శివాజీ, సిద్ధు, గణపతి, ఆర్.ఎస్.ఆర్.కృష్ణారావు, ఆదిత్య వేణు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పనులు పునఃప్రారంభం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కృష్ణనగర్‌లో అసంపూర్తిగా వదిలేసిన పనుల్ని ఎట్టకేలకు పునఃప్రారంభించారు. నవంబర్ 27న 'అరకొర పనులు.. ప్రజలకు అవస్థలు'.. అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు కృష్ణనగర్ పార్కు ప్రధాన రహదారి అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకు రూ.15 లక్షలు వెచ్చిస్తున్నారు. త్వరలో కృష్ణనగర్ కుందులరోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. వీటికి జిల్లా ఎమ్మెల్యే గల్లా మాధవి భూమి పూజ చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణనగర్ ఉద్యానవనం రహదారిని సిమెంటు రోడ్డుగా మార్చు వరకు నిర్మిస్తున్నారు. అప్పటి వరకు ప్రజలు ఆ రహదారిలో నుంచి కుందుల రోడ్డులోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ఎత్తుపల్లాలు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

కృష్ణనగర్‌లో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణం

ఈనాడు ఫలితం

ట్యాంకర్ల దందా... అడ్డుకట్ట పడదా?

ప్రైవేటుగా నీరు విక్రయం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ, పట్టాభిపురం

నల్లచెరువు రిజర్వాయర్ వద్ద నీరు నింపుకొంటున్న ట్యాంకర్

హెచ్‌ఎల్‌ఆర్ వద్ద ఇలా..

పదేళ్లనా... ఓ పట్టు పట్టేయండంలో జీఎంసీ ఇంజినీరింగ్ విభాగం తీరే వేరు. రిజర్వాయర్ల నుంచి నీటిని అక్రమంగా ట్యాంకర్ల ద్వారా తరలించి విక్రయిస్తున్నా.. అధికారులు పట్టనట్లు నటిస్తున్నారు. ఉండవల్లి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పంపింగ్ ద్వారా నగరానికి నీటిని తీసుకొచ్చి శుద్ధి చేసేందుకు ప్రతి నెల రూ.కోట్లలోనే ఖర్చవుతోంది. అయినా కొన్ని శివారు కాలనీలు.. పైప్‌లైన్లు లేని ప్రాంతాలకు తాగునీరందక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. కానీ.. రిజర్వాయర్ల నుంచి అనధికారికంగా 4 కేఎల్, 12 కేఎల్ ట్యాంకర్ల ద్వారా ప్రైవేటువారికి తరలిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎన్నో ఫిర్యాదులు వెళ్తున్నా.. అధికారుల్లో స్పందన లేదు. పెద్ద ఎత్తున ట్రిప్పులు ఉంటున్నా.. చలానాలు ఆ మేరకు కనిపించడం లేదు.

హెచ్‌ఎల్‌ఆర్, స్తంభాలగరువు, నల్లచెరువు, ఏటీ అగ్రహారం రిజర్వాయర్ల పరిధిలో నీటి దందా భారీగా నడుస్తోంది. ఇందుకు కొంత మంది అధికారులు, సిబ్బందికి నెలవారీ మామూళ్లు ముడుతున్నాయి.

చలానాలు తీసుకోకుండానే...

నిబంధనల ప్రకారం.. 4 కేఎల్ ట్రాక్టరు రూ.500; 12 కేఎల్ ట్రాక్టరుకు రూ.వెయ్యి చలనా తీసుకుని నీటిని పట్టుకుని తీసుకెళ్లాలి. అది ఉన్నతాధికారుల అనుమతితో రహదారులు, డ్రెయిన్ వంటి అభివృద్ధి పనులకు, ప్రభుత్వ పనులకు మాత్రమే. కానీ.. విచ్చలవిడిగా కొంతమంది అధికారులు, సిబ్బంది అందినకాడికి దండుకుని తాగునీటిని ట్యాంకర్లలో నింపేందుకు అవకాశం ఇస్తున్నారు. ఈ నీటిని ఇతర అవసరాలకు, ప్రైవేటు భవన నిర్మాణాలు, మెస్‌లు, హోటళ్లు, అపార్ట్‌మెంట్లకు తరలిస్తున్నారు. ఇందుకు సంబంధించి వ్యక్తుల నుంచి 4 కేఎల్‌కు రూ.800; 12 కేఎల్‌కు రూ.1,500 నుంచి రూ.1,800 వరకు వసూలు చేస్తున్నారు.

నాయకుల పేరు చెప్పి...

అనేక ఏళ్లుగా రిజర్వాయర్ల వద్ద పాతుకుపోయిన ఒప్పంద ఉద్యోగులు, తాగునీటిని అక్రమంగా తరలిస్తున్నవారితో కుమ్మక్కై ఈ తంతు నడిపిస్తున్నారు. స్తంభాలగరువు, హెచ్‌ఎల్‌ఆర్ పాయింట్ల వద్ద ట్యాంకర్లు నడిపేవారిలో కొందరు తమకు రాజకీయ నాయకుల తెలుసునని బోటమాటా నేతలతో సిఫార్సులు చేయించుకుని మరీ అక్రమాలకు పాల్పడుతున్నారు.

అక్రమ దందాను అడ్డుకునేందుకు అధికారులు గతంలో అనేక చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు చలానాలు పక్కగా తీసుకునేలా సిబ్బందిని నియమించి రికార్డులో నమోదు చేయించేవారు. కొద్దికాలానికి ఈ ప్రక్రియను కొంతమంది అధికారులు కావాలనే నీరుగార్చారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 40, వంగ 38, బెండ 44, పచ్చిమిర్చి 42, కాకర 42, బీర 54, క్యాలీఫ్లవర్ 26, క్యాబేజీ 25, క్యారెట్ 55, దొండ 27, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 48, దోస 29, సొర 18, పొట్ల 35, అరటికాయ 10, పెద్దచిక్కుడు 90, చామదుంప 24, మునగ 10, బీట్‌రూట్ 43, కీరదోసకాయ 29, బీన్స్ 59, క్యాప్సికమ్ 70, కత్తిరిమిర్చి 25, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 110. - **న్యూస్‌టుడే, పట్టాభిపురం**

అప్రమత్తంగా ఉన్నాం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా చెప్పారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీసీలో కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడా సమస్యలు లేవని తెలిపారు. వీసీలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్‌ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: సిద్ధార్థ నగర్ ఫీడర్ లైన్ మరమ్మతులు కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ గురవయ్య తెలిపారు. దీని కారణంగా నవభారత్‌నగర్ ఒకటో లైన్, ఒకటి, రెండు, మూడు, నాలుగు అడ్డ రోడ్లలో విద్యుత్తు సరఫరా ఉండదని, ఆయా ప్రాంతాల వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని డీఈఈ తెలిపారు.

అవినీతి వ్యతిరేక కవితల పోటీ విజేతలు

డాక్టర్ ఎస్‌హెచ్ సుధా మైథిలి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు అమరావతి సాహితీ మిత్రులు సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ సంయుక్తంగా నిర్వహించిన అవినీతి వ్యతిరేక కవితల పోటీల ఫలితాలను గురువారం ప్రకటించారు. ఇంద్రగంటి మధుసూదనరావు (నెల్లూరు), డాక్టర్ ఎస్‌హెచ్ సుధామైథిలి (గుంటూరు), యర్రాబత్తిన మునీంద్ర (నెల్లూరు) వరుస స్థానాల్లో నిలిచి నగదు బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు గుంటూరు బ్రాడీపేట 2/1 సర్వీస్ హెల్ప్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఈ నెల 9న ఉదయం జరిగే సభలో బహుమతులు ప్రదానం చేస్తారు. కార్యక్రమంలో ఎవరైనా వచ్చి అవినీతి వ్యతిరేక కవితలు వినిపించవచ్చని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు, ఆప్ ప్రతినిధి డాక్టర్ టి.సేవకుమార్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కవితల పోటీకి న్యాయనిర్ణేతగా సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి సహకరించారన్నారు.

పారిశుద్ధ్యం అధ్వానం.. మూగజీవాలకు అనర్థం

నగరంలో వీధుల్లో వదిలేసిన ఆవులకు రోడ్లపై చెత్త, డంపర్ బిన్లలో వేసిన వ్యర్థ పదార్థాలు ఆహారంగా మారాయి. టెలికాం నగర్ వంతెన వద్ద ఉన్న డంపర్ బిన్‌లో వ్యర్థాలు నిండి వంతెనపై పడటంతో ఆవులు, కుక్కలు వాటిని తింటున్నాయి. ఈ క్రమంలో పాలిథిన్ కవర్లను చించడంతో.. రోడ్డుపై చిందరవందరగా పడి పారిశుద్ధ్యం క్షీణించి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది. ప్లాస్టిక్‌తో పాటు కుళ్లిపోయిన వాటిని తినడంతో మూగ జీవులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముంది. డంపర్ బిన్‌లో వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు తరలించేలా చూడాలని, మూగజీవాల సంరక్షణకు జీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు**

ఇళ్లను చుట్టేస్తున్న జమ్ము

రెడ్డిపాలెంలోని బాలాజీనగర్‌లో ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. ఖాళీ స్థలాల్లో జమ్ము, ఇతర పిచ్చిగడ్డి ఏపుగా పెరిగి చుట్టుపక్కల ఇళ్లను కప్పేసే పరిస్థితి నెలకొంది. పాములు, తేళ్లు ఇతర కీటకాలు తిరుగుతుండడంతో నివాసం ఉంటున్నవారు భయాందోళన చెందుతున్నారు. ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు రోజులుగా నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంటుందని వాపోతున్నారు. జీఎంసీ అధికారులు ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులిచ్చి బాగు చేయించాలని, స్పందించని వారికి అపరాధ రుసుం విధించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు**

వైభవంగా దత్తజయంతి

చండీ హోమం చేస్తున్న రుత్వికులు

గుంటూరు సాంస్కృతికం: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భారతీ దార్శనిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో మార్గశిర పౌర్ణమి, దత్తజయంతి పురస్కరించుకొని గురువారం రాత్రి చండీహోమం జరిగింది. పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు 9 మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, రుద్ర, లక్ష్మీ గణపతి, చండీ హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కాంటినెంటల్ కాఫీ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దల క్లబ్‌లో ఎన్నికల సందడి

పట్టాభిపురం,న్యూస్‌టుడే: పెద్దల క్లబ్‌గా పేరు గాంచిన ఎల్వీఆర్ సన్స్ క్లబ్‌లో ఎన్నికల సందడి నెలకొంది. పాలకవర్గం గడువు ముగియనుండటంతో గత నెల 23న సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈమేరకు 2025-2027 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతిసారీ పెద్దలందరూ సమావేశమై ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని నియమించేవారు. ఈసారి ఎన్నికలు జరగడం అనివార్యంగా కనిపిస్తుందని సభ్యులు పేర్కొంటున్నారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు 13 మంది పాలకవర్గంలో ఉంటారు. గత నెల 29 నుంచి డిసెంబరు 5 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ చేయడం గడువు విధించారు. ఇప్పటి వరకు కార్యదర్శి పదవికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం చివరి రోజు కావడంతో అధ్యక్ష, కార్యదర్శి పదవులతో పాటు మిగిలిన పదవులు, కార్యవర్గ సభ్యులకు పలువురు నామినేషన్లు దాఖలు చేస్తారని భావిస్తున్నారు. 6న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు 7వ తేదీ వరకు గడువు ఉంది. ఏకాభిప్రాయం కుదరక పోతే ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ దఫా పెద్దలు కూడా రెండు గ్రూపులుగా ఉన్న నేపథ్యంలో ఏకాభిప్రాయం కుదిరే అవకాశాలు తక్కువగా ఉన్నాయంటున్నారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు కొందరు వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రచారం సైతం ప్రారంభించారు. ఎల్వీఆర్ సన్స్ క్లబ్ ఎన్నికల వ్యవహారం ప్రస్తుతం నగరంలో చర్చనీయాంశంగా మారింది.

మాదకద్రవ్యాలు వినియోగించడం నేరం

ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ అరవింద్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గంజాయి, మాదకద్రవ్యాలు వినియోగించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని గుంటూరు పశ్చిమ వలయ డీఎస్పీ అరవింద్ సూచించారు. జేకేసీ కళాశాలలో 'సంకల్పం-మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. డీఎస్పీ అరవింద్ మాట్లాడుతూ గుంటూరును మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. కొందరు సరదా కోసం ప్రారంభించి.. తర్వాత వాటికి బానిసలుగా మారిపోయి, దొంగలుగా మారి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల కేసులు నమోదైతే జీవితాన్ని కోల్పోతారని సూచించారు. మహమ్మారిని తరిమికొట్టేందుకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ గోపీచంద్, శ్రీనివాసరావు, నాగసుశీల పాల్గొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

విద్యార్థి మణికంఠను అభినందిస్తున్న శివాజీ, విష్ణువర్ధన్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్‌ఈ పాఠశాల గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి శివాజీ పేర్కొన్నారు. ఇటీవల నూజివీడులో 69వ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ పోటీల్లో అండర్-17 విభాగంలో తొమ్మిదో తరగతి చదువుతున్న మణికంఠ కాంస్య పతకం సాధించారు. ప్రతిభ కనబర్చిన మణికంఠను ఆయనతో పాటు కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్ గురువారం అభినందించారు. విష్ణువర్ధన్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ దుర్గాశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత సీతారామాచార్యులు


మాట్లాడుతున్న కోగంటి వెంకటాచార్యులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కోగంటి సీతారామాచార్యులు భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని కోగంటి వెంకటాచార్యులు అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై కోగంటి సీతారామచార్యులు శతజయంత్యుత్సవాల్లో భాగంగా రెండో రోజు సభలో ఆయన దత్త వైభవాన్ని వివరించారు. అక్కిరాజు సుందరరామకృష్ణ మాట్లాడుతూ తన లాంటి వందలాది మందికి సీతారామాచార్యులు సన్నిహిత సాంగత్యం దొరకడం పూర్వజన్మ సుకృతమన్నారు. తొలుత దేవస్థానం సంయుక్త కార్యదర్శి పుట్టగుంట ప్రభాకరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంటి ఆళ్వార్ కోగంటి జీవిత విశేషాలను వివరించారు. డాక్టర్ కేవీ శ్రీరంగనాయకి అతిథులను సత్కరించారు. సభకు కాశీ కవి అధ్యక్షత వహించగా.. డాక్టర్ కేవీఎల్ఎన్ అప్పలాచార్యులు పాల్గొన్నారు.

7న హిందూ సమ్మేళనం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక ఎన్జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి కల్యాణ మండపంలో ఈ నెల 7న ఉదయం 10 నుంచి హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు నాగేశ్వరరావు తెలిపారు. గుంటూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యతను బలపర్చడం, సామాజిక సమరసతను పెంపొందించడమే ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సహ నిర్వాహకులు శేషారావు, అంకయ్య, కుమార్, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, శశాంక పాల్గొని గోడ పత్రికలు, బ్యానర్‌ను ఆవిష్కరించారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు సంపూర్ణ సహకారం

గుంటూరు సాంస్కృతికం: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానం అందించారు. శ్రీసత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలోని నందమూరి తారకరామారావు వేదికపై నిర్వహించే మహాసభలకు గౌరవ అతిథిగా విచ్చేయమని ఆహ్వానించినట్లు తెలిపారు. ఏర్పాట్లను వివరించగా.. పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాల్సిందే

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత, ప్రమాణాలు పక్కాగా పాటించాల్సిందేనని ఎమ్మెల్యే గల్లా మాధవి స్పష్టం చేశారు. 20వ డివిజన్ మేనకాగాంధీ నగర్‌లో రూ.49.90 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు ఆమె గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ డివిజన్ గుంటూరు తూర్పు, పశ్చిమల్లో ఏ నియోజకవర్గం పరిధిలోకి వస్తుందనేది కొంత గందరగోళం నెలకొందన్నారు. అయినా.. ఇక నుంచి ఈ ప్రాంత ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. అనంతరం స్థానికులు సమస్యల్ని ఎమ్మెల్యే మాధవికి విన్నవించారు. అనంతవరప్పాడులో ముళ్ల పొదలతో నిండిన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని వాపోయారు. దీనికి ఎమ్మెల్యే మాధవి స్పందిస్తూ గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల పేరుతో పేదల్ని మోసం చేసిందని విమర్శించారు. దీనిపై సమీక్షించి అర్హులకు 100 గజాల స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 39వ డివిజన్‌లోని ఉద్యోగనగర్‌లో ఎమ్మెల్యే మాధవి పర్యటించారు. సంజయ్ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ పక్కన రిజర్వాయర్ నిర్మించడం వల్ల భారీ మంచినీటి ట్యాంకర్లు రావడంతో రోడ్లు దెబ్బతింటాయని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని వాపోయారు. ఆర్చి పక్కనే రిజర్వాయర్ నిర్మిస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదని స్థానికులు తెలిపారు. దేవాలయ స్థలం విషయంపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సింగంశెట్టి వీరయ్య, షేక్ రుస్తుంబాబు, రఫీ, సాంబశివరావు, రబ్బానీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు కళాదర్బార్ నివాళి

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రంగారావు తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని కళాదర్బార్-ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరి రంగారావు ఆధ్వర్యంలో అమర గాయకుడికి గురువారం నివాళులర్పించారు. నాజ్ కూడలిలోని ఘంటసాల కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘంటసాల అభిమానులు, పలువురు సంగీతప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాదర్బార్ సభ్యులు భానుప్రకాష్, పగడాల వేణుగోపాల్, చంద్రబాబు, బాబూరావు, ఖాదర్, సుధీర్‌బాబు, జమదగ్ని, హనుమాన్‌సింగ్, ధర్మసింగ్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు దీక్ష

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలనే ఆశయంతో ఉపవాస దీక్ష చేపట్టానని జొన్నాదుల బాలాజీ తెలిపారు. ఆర్.అగ్రహారం నరసింహస్వామి ఆలయ అర్చకులు పరాశరం కేశవాచార్యులు ఆధ్వర్యంలో గురువారం ఆయన దీక్ష స్వీకరించారు. హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో ఉపవాస దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో పలుమార్లు తొమ్మిది రోజులు, మూడు, నాలుగు వారాల పాటు దీక్షలు చేపట్టినా.. ప్రస్తుతం 41 రోజుల దీక్షకు కారణం సనాతన ధర్మాన్ని కాపాడడం కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

'దొంగల్ని వెనకేసుకు రావడం దుర్మార్గం'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'వైకాపా హయాంలో తిరుమల కొండను అపవిత్రం చేశారు. అధికారం ఉందని దోపిడీకి పాల్పడ్డారు. దిద్దుకోలేని తప్పులు చేశారు. వాటిని ఇప్పటికీ సమర్థించుకుంటూ జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడటం దుర్మార్గం'.. అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శించారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైకాపా హయాంలో శ్రీవారి హుండీ సొమ్ము చోరీ చేసిన దొంగల్ని వెనకేసుకొస్తూ భక్తుల మనోభావాలను దెబ్బ తీసేలా జగన్ రెడ్డి వ్యవహరించడం దుర్మార్గమని దుయ్యబట్టారు.

క్రీడాకారిణికి ప్రోత్సాహకం అందించాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: గిరిజన సామాజికవర్గానికి చెందిన పాంగి కరుణకుమారికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహకం అందించాలని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ కోరారు. గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.

SBI STATE BANK OF INDIA
REGIONAL BUSINESS OFFICE - GUNTUR
3rd Floor, Rams Premia, 17/1, Arundelpet, Guntur-522002. Ph : 80085 52536

PUBLIC NOTICE

We have to announce the merger / shifting of our **SBI NTR Stadium Road Branch** to a more convenient and spacious location with effect from **20.12.2025 (date)**. The new address is **SBI LAKSHMIPURAM BRANCH (11094),** Lakshmipuram Main Road, Lakshmipuram, Guntur.

మా SBI NTR స్టేడియం రోడ్ బ్రాంచ్ విలీనం / మరింత సౌకర్యవంతమైన మరియు విశాలమైన ప్రదేశానికి మార్చబడుతున్నట్లు ప్రకటించడమైనది, **20.12.2025 (తేదీ)** నుండి అమలులోకి వస్తుంది. కొత్త చిరునామా SBI లక్ష్మీపురం బ్రాంచ్ **(11094),** లక్ష్మీపురం మెయిన్ రోడ్, లక్ష్మీపురం, గుంటూరు.

Date: 04.12.2025 **Sd/- Authorised Officer, RBO-1 Guntur**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (RACPC), గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004. ఇ-మెయిల్ : sbi.05256@sbi.co.in

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జి. రాజు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 98665 17989
ఆస్తి తనిఖీ కొరకు: 96032 88555

APPENDIX – IV –A
[SEE PROVISO TO RULE 8(6) R/W RULE 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు ఋణగ్రహీతలు : శ్రీ గౌరిశెట్టి మాధవరావు, తండ్రి : వెంకట రామయ్య మరియు శ్రీ గౌరిశెట్టి దినేష్, తండ్రి : మాధవరావు, ఫ్లాట్ నెం.410, లక్ష్మీ నందన అపార్ట్‌మెంట్, 3వ లేన్, సీతారాం నగర్, మిర్చి యార్డ్ దగ్గర, నల్లపాడు రోడ్, గుంటూరు-522005 వారి నుండి డిమాండ్ నోటీసు తేది.12.09.2025 ప్రకారం తేది.12.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.35,65,117/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల అరవై ఐదు వేల నూట పదిహేడు రూపాయలు మాత్రమే) + ఖర్చులు, కాస్ట్స్, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే", "ఏది ఎలా ఉంటే అలానే", "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా పద్ధతి" పై తేది.12.01.2026 న విక్రయించబడునని సూచించడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీ గౌరిశెట్టి మాధవ రావు, తండ్రి : వెంకట రామయ్య గారికి చెందిన ఆస్తి : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.125/ఎలోని మొత్తం ఎ. 4-46 సెంట్ల విస్తీర్ణంలో ఎ.1.04.3/4 సెంట్లు, దీనిలో 2516.8 చ॥గ॥ల స్థలం అందు సమీప డోర్ నెం.25-16-268తో గల "లక్ష్మీ నందన" అపార్ట్‌మెంట్. హద్దులు : తూర్పు : సర్కారు డొంక, దక్షిణం : చిల్లీస్ అపార్ట్‌మెంట్‌నకు చెందిన ఆస్తి, పడమర : మెట్టు రామిరెడ్డి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : నూదా రామయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి.

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 2516.8 చ॥గ॥లు లేదా 2104.37 చ॥మీ॥ల స్థలం మరియు అన్ని సదుపాయములు, ఈజిమెంటరీ హక్కులతో సహా కలదు. షెడ్యూలు-బి : పైన తెలిపిన ఎ షెడ్యూలు ఆస్తి మొత్తంలో 44 చ॥గ॥లు లేదా 36.78 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "లక్ష్మీ నందన" అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తు నందు 1236 చ॥అ॥లు ఏరియా (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) (ప్లింత్ ఏరియా 933 అ॥లు) తో, అన్నీ కామన్ మరియు ఈజిమెంట్ హక్కులతో కూడిన ఉమ్మడి హక్కులు మరియు సదుపాయాలు మొ॥ వాటితో, పైన తెలిపిన వాటా స్థలమునకు కేటాయించబడిన స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.410. హద్దులు : తూర్పు : ఈ ఫ్లాటు & ఫ్లాట్ నెం.409కు మధ్య గల లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : 6.6 అ॥ల వెడల్పు గల కామన్ కారిడార్.
(తేది.23.12.2019న రిజిస్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.7913/2019, తేది. 21.12.2019 ప్రకారం)

రిజర్వు ధర : రూ.28,60,200/- **ధరావత్తు : రూ.2,86,020/-** **బిడ్ పెంపుదల : రూ. 10,000/-**

ఇ-వేలం తేది : 12-01-2026 **సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు**
(వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిషాల అపరిమిత పొడిగింపు కలదు)

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 09-01-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎం.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎం.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎం.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

తేది: 03.12.2025, ప్రదేశం: గుంటూరు **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

(c) eenadu

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

★ ప్రపంచ నివాస దినోత్సవం (వరల్డ్ హాబిటాట్ డే)ను ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?
జ: అక్టోబరు నెల మొదటి సోమవారం (2015లో ఈ దినోత్సవాన్ని 'అర్బన్ క్రైసిస్ రెస్పాన్స్' అనే థీమ్‌తో నిర్వహించారు.)

★ 2025 అక్టోబరు 5 నుంచి 12 వరకు 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ)ను ఎక్కడ నిర్వహించారు?
జ: బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ ('ది కామన్వెల్త్-గ్లోబల్ పార్టనర్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొన్న భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహించారు.)

★ భారతదేశం తన గగన్‌యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమంలో భాగంగా ఏ పేరు కలిగిన హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపడానికి సన్నాహాలు చేస్తుంది?
జ: వ్యోమ్‌మిత్ర (ఇస్రో ఆధ్వర్యంలో కేరళలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం ఈ రోబో అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.)

★ 2025 సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 5 వరకు ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2025ను ఎక్కడ నిర్వహించారు? (ఈ పోటీల్లో ఆరు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఏడు కాంస్యాలతో మొత్తం 22 పతకాలతో భారత్ పతకాల పట్టికలో 10వ స్థానంలో నిలిచింది. మొత్తం 44 పతకాలతో (15 + 20 + 9) బ్రెజిల్ అగ్రస్థానంలో నిలిచింది.)
జ: న్యూదిల్లీ

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?
☛ తూర్పు గోదావరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 7
☛ రైట్స్ లిమిటెడ్‌లో ఇండివిడ్యువల్ కన్సల్టెంట్ ఖాళీలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 8

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

భారతదేశ వ్యవసాయ ప్రాంతాలు

భారతదేశ వ్యవసాయక ప్రాంతాలను వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలుగా వ్యవహరిస్తారు. శీతోష్ణస్థితి ఆధారంగా ఏర్పాటు చేసిన ఒక యూనిట్‌నే వ్యవసాయ లేదా వ్యావసాయక ప్రాంతం అంటారు. ఇది నిర్దిష్ట శ్రేణిపంటలు,సాగుకు అనుకూలం. దేశంలో వ్యవసాయ ప్రాంతాలను గుర్తించడానికి వర్షపాతం, ఉష్ణోగ్రత, అక్షాంశం, ఎత్తు, మృత్తిక, పంటలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యవసాయ ప్రణాళికల కోసం వివిధ రకాల వ్యవసాయ ప్రాంతాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. వ్యవసాయ శీతోష్ణస్థితి పరిస్థితులు ప్రధానంగా నేలలు, వర్షపాతం, ఉష్ణోగ్రత, నీటిలభ్యతలను సూచిస్తాయి. 329 మిలియన్ హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణం ఉన్న భారత్‌లో పెద్దసంఖ్యలో సంక్లిష్ట వ్యవసాయ శీతోష్ణస్థితులు ఉన్నాయి. డాక్టర్ చెన్‌హన్ సెంగ్ అనే శాస్త్రవేత్త దేశాన్ని 16 వ్యవసాయ ప్రాంతాలుగా గుర్తించారు. కె.విలియం ఈస్టర్ అనే శాస్త్రవేత్త వ్యవసాయ ప్రణాళిక, నియంత్రణల కోసం వివిధ పద్ధతులను అవలంబించారు.

15 మండలాలు: విస్తృత వ్యవసాయ లక్ష్యాలు, భవిష్యత్తు వ్యూహాలను దృష్టిలో ఉంచుకుని నీటిపారుదల, ఖనిజ వనరుల ఆధారంగా దేశాన్ని 15 విస్తృత వ్యవసాయ మండలాలుగా, 72 ఉప మండలాలుగా ప్రణాళికా సంఘం విభజించింది. 14 ప్రాంతాలు ప్రధాన భూభాగంలో ఉండగా, మిగిలిన ఒక ప్రాంతం బంగాళాఖాతం, అరేబియా మహాసముద్ర దీవుల్లో ఉంది.

విశాల భూభాగం, విభిన్న భూస్వరూపాలు, వైవిధ్య శీతోష్ణస్థితి ఉన్న భారతదేశంలో అన్నిరకాల పంటలకు అనువైన పరిస్థితులు ఉన్నాయి. ప్రధాన జీవనాధారమైన వ్యవసాయంలో ప్రాంతీయ వైవిధ్యం ఎక్కువగా కనిపిస్తుంది. సారవంతమైన భూములున్న గంగా, సింధు మైదానాల్లో గోధుమ, వరి, చెరకు తదితర పంటలను పండిస్తే, పీఠభూమి స్వభావం పత్తి, మిరప, పప్పు ధాన్యాలకు అనుకూలంగా ఉంటుంది. కొండవాలు ప్రాంతాల్లో టీ, కాఫీ, రబ్బరు పంటలు సాగు చేస్తారు. హిమాలయాల్లో పండ్ల తోటలు అధికంగా ఉంటాయి. ఎక్కడ ఏ పంటలు పండుతాయో తెలిస్తేనే దేశ వ్యవసాయం తీరుపై స్థూల అవగాహన ఏర్పడుతుంది. ఇందుకోసమే నేల రకం, వాతావరణం మొదలైన అంశాల ఆధారంగా దేశాన్ని వ్యవసాయ ప్రాంతాలుగా విభజించారు. ఈ వర్గీకరణపై పోటీ పరీక్షార్థులకు తగిన పరిజ్ఞానం ఉండాలి.

సమర్థ సాగు ప్రణాళికలకు ఆధారాలు!



1 పశ్చిమ హిమాలయ ప్రాంతం
ఈ ప్రాంతంలో వేసవి ఉష్ణోగ్రత సగటున 5°-30°C వరకు, శీతాకాలంలో – 4°C వర్షపాతం 75-100 సెం.మీ.లు. ఉంటుంది. జమ్ము- కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఆపిల్, పీచ్, బెరి లాంటి సమశీతోష్ణ పండ్లు ప్రసిద్ధి. ఇక్కడి కొండవాలుల్లో వరి, మొక్కజొన్న, కూరగాయలు పండిస్తారు.

2 తూర్పు హిమాలయాలు
దేశ తూర్పు భూభాగంలోని పశ్చిమ బెంగాల్, సిక్కిం, డార్జిలింగ్ కొండ ప్రాంతాలు, అస్సాం కొండలు, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర మేఘాలయ ఈ ప్రాంతంలో ఉన్నాయి. వార్షిక వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. 30°-10°C వరకు ఉష్ణోగ్రత. తక్కువ సారవంతమైన ఎరుపు, గోధుమ రంగులో నేల ఉంటుంది. వరి, మొక్క జొన్న, పండ్లతోటలతో పాటు తేయాకు పండిస్తారు.

3 దిగువ గంగా మైదానం
100 - 200 సెం.మీ. వర్షపాతం, ఉష్ణోగ్రత 12°-30°C. వాతావరణం తేమగా ఉంటుంది. బిహార్ ప్రాంతం, పశ్చిమ బెంగాల్, అస్సాంలో బ్రహ్మపుత్ర లోయ ఈ ప్రాంతంలోకి వస్తాయి. వరి, జనపనార సాగుకు అనుకూలం. గోధుమ ఇక్కడి శీతాకాల పంట.

4 మధ్య గంగా - మైదానం
ఉత్తర్‌ప్రదేశ్ తూర్పు భాగం, బిహార్ ప్రాంతం, గంగానది నిక్షిప్త సారవంతమైన నేల. వార్షిక వర్షపాతం 100-150 సెం.మీ., ఉష్ణోగ్రత 10°-40°C వరకు ఉండి వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. ప్రధాన ఖరీఫ్ పంటలు వరి, మొక్కజొన్న, మినుములు. రబీ పంటలు గోధుమ, పప్పుధాన్యాలు, బార్లీ, బఠానీ, ఆవాలు.

5 ఎగువ గంగా మైదానం
గంగా, యమునా దోబ్, లఖ్‌నవూ డివిజన్, పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోహిల్ ఖండ్, ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఉష్ణోగ్రత 10°-40°C, ఈ ప్రాంతం ఉప-తేమతో కూడిన ఖండాంతర వాతావరణంతో ఉంటుంది. గోధుమ, వరి, చెరకు, మినుములు, పప్పుధాన్యాలు ప్రధాన పంటలు.

6 ట్రాన్స్ - గంగా మైదానం
ఇది పంజాబ్, హరియాణా, దిల్లీ, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఉష్ణోగ్రత 10° - 40°C వరకు ఉంటుంది. వార్షిక వర్షపాతం 75 - 100 సెం.మీ. చలి, ఎండ ఎక్కువ. ప్రధాన పంటలు గోధుమ, వరి, చెరకు, మొక్కజొన్న, పత్తి, పప్పుధాన్యాలు.

7 తూర్పు పీఠభూములు, కొండలు
చోటానాగ్‌పుర్ పీఠభూమి, రాజ్‌మహల్ కొండలు, ఛత్తీస్‌గఢ్ మైదానాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడి నేలలు లేటరైట్, ఒండ్రు మట్టితో ఎరుపు, పసుపు రంగులో ఉంటాయి. వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ. ఉష్ణోగ్రత 10° - 40°C. వర్షాధార వ్యవసాయం ఎక్కువ. వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, రాగి, ప్రధాన పంటలు.

8 మధ్య పీఠభూములు, కొండలు
వీటిలో తూర్పు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని అంచుల ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ పాక్షిక-శుష్క పరిస్థితులు ఉంటాయి. వార్షిక వర్షపాతం 50-100సెం.మీ. ఉష్ణోగ్రత 10°-40°C. ఎరుపు, పసుపు, నలుపు రంగులో నేలలు ఉంటాయి. ఎక్కువగా గోధుమ సాగవుతుంది.

9 పశ్చిమ పీఠ భూమి, కొండలు
ఇది మాల్వా పీఠభూమి దక్షిణ ప్రాంతం, మహారాష్ట్రలోని దక్కన్ పీఠభూమి ప్రాంతం. ఇక్కడ రేగర్ (నల్ల) నేలలు ఉంటాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం25 - 75 సెం.మీ. జొన్న, పత్తి, చెరకు, వరి పండుతాయి.

10 దక్కన్ పీఠ భూమి, కొండలు
ఈ ప్రాంతంలో దక్షిణ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు ఉన్నాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం 50 - 100 సెం.మీ. ఉష్ణోగ్రత 13° - 40°C వరకు ఉంటుంది. ఇక్కడ సిరిధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, కాఫీ, టీ, యాలకులు పండుతాయి.

11 తూర్పు తీరమైదానాలు, కొండలు
వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ. ఉష్ణోగ్రత 20°-30°C. ప్రధానంగా వరి, జనుము, పొగాకు పండుతాయి. ఈ ప్రాంతంలో గోదావరి, కృష్ణా, కావేరి నదుల నిక్షేపణ ద్వారా డెల్టా ఏర్పడుతుంది.

12 పశ్చిమ తీరమైదానం, కనుమలు
ఇది తపతి నది నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ తీర ప్రాంతాల్లో ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. ఉష్ణోగ్రత 18° - 32°C. వరి, కొబ్బరి, నూనె గింజలు, చెరకు, మినుములు, పప్పులు, పత్తి పండుతాయి.

13 గుజరాత్ మైదానాలు, కొండలు
ఇక్కడ కథియవార్ మైదానాలు, కొండలు, మహీ నది, సబర్మతి నదులు ఉంటాయి. పాక్షిక - శుష్క ప్రాంతం, సగటు వార్షిక వర్షపాతం 50-100 సెం.మీ. ఉష్ణోగ్రత 15° - 42°C. వరి, పత్తి, వేరుశనగ, మినుములు, నూనె గింజలు ప్రధాన పంటలు.

14 పశ్చిమ పొడి ప్రాంతం
ఆరావళి పర్వతాల పశ్చిమాన ఉన్న రాజస్థాన్ పశ్చిమ ప్రాంతం ఇందులో ప్రధాన భాగం. ఇది శుష్క ప్రాంతం. వార్షిక వర్షపాతం 25 సెం.మీ. శీతాకాలం 5°C కంటే తక్కువగా, వేసవి కాలం 40°C కన్నా ఎక్కువగా వేడి ఉంటుంది.

15 ద్వీప ప్రాంతం
అండమాన్ - నికోబార్ (బంగాళాఖాతం), లక్షదీవులు (అరేబియన్ సముద్రం) ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడి భూమధ్య రేఖా శీతోష్ణ స్థితి ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ., సగటు ఉష్ణోగ్రత 30°C. తీరం వెంట ఇసుక నేలలు, దిగువ వాలులో బంకమట్టి ఉంటాయి. వరి ప్రధాన పంట.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

SENIOR INTER Mathematics - IIA — Complex Numbers



1. If $x + iy = \frac{1}{1+\cos\theta+i\sin\theta}$ then show that $4x^2 = 1$.

Sol: Given $x + iy = \frac{1}{1+\cos\theta+i\sin\theta}$

$$= \frac{1}{1+\cos\theta+i\sin\theta} \times \frac{1+\cos\theta-i\sin\theta}{1+\cos\theta-i\sin\theta}$$

$$\therefore x + iy = \frac{1+\cos\theta}{2(1+\cos\theta)} + i\left(\frac{-\sin\theta}{2(1+\cos\theta)}\right)$$

4 Marks

Real point $x = \frac{1+\cos\theta}{2(1+\cos\theta)} = \frac{1}{2} \Rightarrow 2x = 1 \Rightarrow 4x^2 = 1$

2. If $x + iy = \frac{3}{2+\cos\theta+i\sin\theta}$ then show that $x^2 + y^2 = 4x - 3$.

Sol: Given $x + iy = \frac{3}{2+\cos\theta+i\sin\theta} \times \frac{2+\cos\theta-i\sin\theta}{2+\cos\theta-i\sin\theta}$

$$\therefore x + iy = \frac{6+3\cos\theta}{5+4\cos\theta} + i\left(\frac{-3\sin\theta}{5+4\cos\theta}\right)$$

$$L.H.S = x^2 + y^2 = \frac{(6+3\cos\theta)^2 + 9\sin^2\theta}{(5+4\cos\theta)^2}$$

$$= \frac{9(5+4\cos\theta)}{(5+4\cos\theta)^2} = \frac{9}{5+4\cos\theta}$$

Final Exams-2026 IMPORTANT Q & A

$$R.H.S = 4x - 3 = 4\left(\frac{6+3\cos\theta}{5+4\cos\theta}\right) - 3$$

$$= \frac{9}{5+4\cos\theta} \quad \therefore L.H.S = R.H.S$$

3. If $(x - iy)^{1/3} = a - ib$ then show that $\frac{x}{a} + \frac{y}{b} = 4(a^2 - b^2)$.

Sol: Given $(x - iy)^{\frac{1}{3}} = a - ib \Rightarrow x - iy = (a - ib)^3$

$$\therefore x - iy = (a^3 - 3ab^2) - i(3a^2b - b^3)$$

$$\therefore \frac{x}{a} + \frac{y}{b} = \frac{a(a^2-3b^2)}{a} + \frac{b(3a^2-b^2)}{b}$$

$$= 4a^2 - 4b^2 = 4(a^2 - b^2).$$

For more Imp Q & A

Practice Questions — 4 Marks

1. If $u + iv = \frac{2+i}{z+3}$ and $z = x + iy$ then find u, v.
2. Show that the points in the argand diagram represented by the complex number $2 + 2i$, $-2 - 2i$ and $-2\sqrt{3} + 2\sqrt{3}i$ are the vertical of an equilateral triangle.

Writer: B.Eswar Rao

సమావేశానికి తప్పకుండా రండి
తల్లిదండ్రులకు తెనాలిలో విభిన్న ఆహ్వానం

రంగుల పేపర్లు, సీతాకోకచిలుకల అలంకరణతో తయారుచేసిన ఆహ్వాన పత్రికలు

రాజపత్రం నమూనాలో..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 5న జరగనున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి తెనాలి స్పెషల్ మున్సిపల్ ముస్లిం ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయిని భట్టిప్రోలు మాధవి, ఉపాధ్యాయిని షేక్.లాల్‌బీ వినూత్న ప్రయత్నం చేశారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరుతూ రంగుల కాగితాలు, అట్టలు, పేపర్‌తో రాజపత్రం నమూనాలో ఆహ్వాన పత్రికలు తయారు చేశారు. పత్రిక తెరిస్తే ఆహ్వానం ఉండేలా ఏర్పాటు చేశారు. గురువారం వాటిని తల్లిదండ్రులకు అందించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించడం ద్వారా రానున్న ఏడాది మరింత మంది పిల్లలు చేరడానికి దోహదపడుతుందని ఇలా కొత్తగా ప్రయత్నించామని మాధవి, లాల్‌బీ వివరించారు.

వేగం పుంజుకున్న సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు

సీడ్‌యాక్సెస్ రోడ్డు ఫేజ్-2లో తారు రోడ్డు నిర్మాణం

తుళ్లూరు, న్యూస్‌టుడే : అమరావతి నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. రాజధానికి ప్రధాన రహదారి మార్గమైన సీడ్ యాక్సెస్ రోడ్డు ఫేజ్-2 నిర్మాణంలో కొంతదూరం గ్రావెల్, వెట్ మిక్స్ పనులు పూర్తి చేసుకొని డీబీఎం పనులు ప్రారంభమయ్యాయి.

మిషన్‌తో తారు వేసే పనులు చేస్తున్న కార్మికులు

ధన్యవాదాలు.. డిప్యూటీ సీఎం

వర్చువల్‌గా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో మాట్లాడుతున్న మంత్రి మనోహర్, వేదికపై అధికారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెనాలి డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని వర్చువల్ విధానంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో తొలిగా తెనాలి డీడీవో కుసుమ శ్రీదేవితో మాట్లాడారు. గ్రూపు వన్ అధికారిగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించి దాదాపు పాతికేళ్లుగా అదే పోస్టులో ఉన్నానని, ప్రస్తుతం మీరు చేపట్టిన సంస్కరణల ఫలితంగా ఉద్యోగోన్నతి పొంది సంపూర్ణ అధికారాలతో డివిజనల్ అధికారిగా వ్యవహరించే అవకాశం దక్కిందని ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న తపనతో మీరు గ్రామీణ పాలన వ్యవహారాల్లో తీసుకొచ్చిన మార్పులు వ్యవస్థలను బలోపేతం చేస్తుందని, బాధ్యతనూ పెంచుతుందని ప్రజల తరపున థ్యాంక్యూ సార్ అంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ వర్చువల్‌గా ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సీఈవో జ్యోతిబసు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పార్థసారథి, 8 మండలాల నుంచి అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

మేనమామ మోసం.. మేనల్లుడి ఆత్మహత్య

అహ్మద్(పాతచిత్రం)

పెదకాకాని, న్యూస్‌టుడే : మేనమామ చేసిన మోసాన్ని భరించలేని మేనల్లుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్సై మిరాజ్ కథనం ప్రకారం.. తక్కెళ్లపాడుకు చెందిన షేక్.సుభానీ, ఖాదరాబీ దంపతులకు ఇద్దరు కుమారులు రఫీ, అహ్మద్(26), ఒక కుమార్తె. రఫీ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తుండగా, అహ్మద్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. అహ్మద్ మేనమామ జబ్బార్‌ది ఇదే గ్రామం. కొన్ని నెలల క్రితం జబ్బార్ తాము ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, నీ ఇల్లు తనఖా పెట్టి రుణం ఇప్పిస్తే.. వాయిదాలు తామే కడతామని మేనల్లుడు అహ్మద్‌ని అడిగాడు. దీంతో గుంటూరులోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఇల్లు తనఖా పెట్టి రూ.4 లక్షలు తీసుకొని ఇచ్చారు. జబ్బార్ రెండు నెలల వాయిదాలు కట్టి వదిలేశాడు. దీంతో బ్యాంకర్లు వాయిదాలు చెల్లించాలని అహ్మద్‌ను ఒత్తిడి చేస్తున్నారు. వాయిదాలు కట్టాలని జబ్బార్‌కు చెప్పినా వారు పట్టించుకోలేదు. మేనమామ మోసం, బ్యాంకర్ల ఒత్తిడి తాళలేక అహ్మద్ ఇంట్లో ఫ్యాన్‌కి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మేనమామ మోసం చేయడంతోనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అహ్మద్ సూసైడ్ నోట్ రాశాడు.

వసతిగృహం పైనుంచి పడి విద్యార్థి మృతి

హేమంత్ (పాత చిత్రం)

చేబ్రోలు, న్యూస్‌టుడే: వసతిగృహం పైనుంచి పడి విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. చేబ్రోలు ఎస్సై వీరనారాయణ కథనం ప్రకారం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన టి.హేమంత్(21) వడ్లమూడిలోని శ్రీశ్రీనివాస వసతిగృహంలో ఉంటూ ఓ విద్యాలయంలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం వసతిగృహం పైఅంతస్తులో ఉండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. గాయపడిన హేమంత్‌ను సహచర విద్యార్థులు స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేఎల్‌యూలో ఉద్భవ్- 2025 ముగింపునకు ముగ్గురు మంత్రులు రాక

తాడేపల్లి, న్యూస్‌టుడే : రాజధాని అమరావతిలోని తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్) ఉద్భవ్-2025 పేరుతో నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవాలు శుక్రవారంతో ముగియనున్నాయి. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ముగింపు ఉత్సవంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

శారదానికేతన్ మరో వెయ్యేళ్లు కొనసాగాలి

సభలో మాట్లాడుతున్న తమ్మారెడ్డి భరద్వాజ

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: వందేళ్ల చరిత్ర కలిగిన శ్రీ శారదానికేతనంలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినుల భవిష్యత్తు గురించి ప్రభుత్వాలు, పెద్దలు ఆలోచించి మరో వెయ్యేళ్లు కొనసాగేలా చర్యలు చేపట్టాలని చలనచిత్ర నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ సూచించారు. శారదా నికేతనంలో ఉన్నవ లక్ష్మీనారాయణ 148వ జయంతి సందర్భంగా అమరావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మాలపల్లి నవలా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆనాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టేలా మాలపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారన్నారు. ఉన్నతమైన ఆశయాలతో ఉన్నవ దంపతులు స్థాపించిన శ్రీ శారదా నికేతనం భావితరాలకు సేవలందించేలా ప్రభుత్వాలు, సేవాతత్పరులు సహకారం అందించాలని కోరారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఉన్నవ లక్ష్మీనారాయణ ఒక మహర్షి అని కొనియాడారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం, ఉన్నవ కుటుంబ సభ్యరాలు హేమ, కళాశాల ప్రిన్సిపల్ కోటిరత్నం, హైస్కూలు ప్రిన్సిపల్ ఉషాకుమారి, వినయ్ కుమార్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ చలపతిరావు, మేకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

జ్యోతి వెలిగిస్తున్న ఐజీ త్రివిక్రమ వర్మ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌పీఎఫ్ ఐజీ డాక్టర్ తివిక్రమ వర్మ సూచించారు. గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్, సైన్స్, ఫార్మసీ, వ్యాయామ కళాశాలల నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ త్రివిక్రమ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధిని లఘుచిత్రం రూపంలో ప్రదర్శించారు. అనంతరం ఐజీ మాట్లాడుతూ విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని.. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. అరగ్రాము మత్తు పదార్థాలున్నా.. భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగం రాదని... విదేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టు కూడా రాదన్నారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ ఏఎన్‌యూని మత్తుపదార్థాలు, ర్యాగింగ్ రహిత విశ్వవిద్యాలయంగా పేర్కొన్నారు. కేవలం అమెరికా లక్ష్యంగా విద్యనభ్యసించడం కాదని.. ఇతర దేశాలల్లోనూ అంతకంటే ఎక్కువ అవకాశాలున్నాయని చెప్పారు. కృత్రిమ మేధతో ఉద్యోగాల కొరత రాదని.. అది కేవలం అపోహే అని వీసీ తెలిపారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. ఏఎన్‌యూలో చాలా సర్టిఫికెట్ కోర్సులున్నాయని, వాటిలో చేరాలని సూచించారు. అనంతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఐజీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ కోర్సుల విభాగాధిపతులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆచార్య సురేష్‌కుమార్, ఆచార్య పాల్‌కుమార్, ఆచార్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత

తుళ్లూరు, న్యూస్‌టుడే : అమరావతి రాజధాని ప్రాంతంలోని ఓ ప్రముఖ విశ్వ విద్యాలయంలో గురువారం కలుషిత ఆహారం తిని వసతి గృహంలో ఉంటున్న పదుల సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో కొందరికి విశ్వవిద్యాలయంలోని ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించగా కోలుకుని వసతి గృహానికి వెళ్లారు. ఐదుగురు బయట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని పోలీసులు తెలిపారు.

ప్రాచీన మానవుడు.. ఎంతో వివేకవంతుడు
మన గ్రామ దేవతల చరిత్ర ప్రపంచ వ్యాప్తమైంది

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బండ్ల మాధవరావు, శ్రీపద్మ, బాలాంత్రపు ప్రసూన, చినవీరభద్రుడు

ఈనాడు, అమరావతి: ప్రాచీన మానవుడు.. మన కంటే ఎంతో వివేకంతో, సమగ్రమైన పరిజ్ఞానం కలిగి ఉండేవాడని.. విశ్రాంత ఐఏఎస్ అధికారి వాడ్రేవు చినవీరభద్రుడు పేర్కొన్నారు. ప్రస్తుతం మనం పూజిస్తున్న దేవతలంతా చరిత్ర(కాంస్య) యుగానికి చెందిన వాళ్లేనన్నారు. నింగి, నేల విడిపోయిన సమయంలో కొందరు ఆకాశ దేవతలుగా, మరికొందరు పృథ్వీ దేవతలుగా విడిపోయారని.. చారిత్రక పుస్తకాల్లో నిక్షిప్తమై ఉందన్నారు. ప్రవాసాంధ్రురాలైన ప్రముఖ రచయిత డాక్టర్ శ్రీపద్మ రాసిన.. 'గ్రామ దేవత' పుస్తకావిష్కరణ విజయవాడలో గురువారం జరిగింది. 2013లో శ్రీపద్మ రాసిని 'Vicissitudes of the Goddess' పుస్తకాన్ని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించింది. ఈ పుస్తకాన్ని ప్రస్తుతం తెలుగులో అనువదించి ఆవిష్కరించారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ హెరిటేజ్(ఇన్‌టాక్) విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో కృష్ణా నదిలో నౌకావిహారం చేస్తూ ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వాడ్రేవు చినవీరభద్రుడు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని గ్రామ దేవతలపై సుదీర్ఘ అధ్యయనం చేసి శ్రీపద్మ రాసిన ఈ పుస్తకం వల్ల.. ప్రపంచమంతా మన ఊరి దేవుళ్ల గురించి చదువుతోందన్నారు. దీనివల్ల మన ఎల్లమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ.. లాంటి గ్రామ దేవతలను చూసేందుకు వాళ్లు ఇక్కడికి వస్తారని పేర్కొన్నారు. ఇది మన సమాజానికి అత్యంత విలువైన పుస్తకమన్నారు. బెజవాడ కనకదుర్గమ్మ నుంచి ప్రస్తుతం మనం పూజించే అనేక మంది దేవతలంతా.. ఒకప్పుడు గ్రామ దేవతలుగానే ఉండేవారని పుస్తక రచయిత్రి శ్రీపద్మ పేర్కొన్నారు. అన్ని ప్రముఖ ఆలయాలకూ గ్రామదేవతలే మూలమన్నారు. గ్రామ దేవతగా ఉండే కనకదుర్గమ్మ.. కాలనుగుణంగా బ్రాహ్మణ దేవతగా, తర్వాత రాజుల కులదేవత, శైవ దేవతగా.. పరిణామ క్రమంలో ఎలా మారిందనేది లోతుగా అధ్యయనం చేశానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలు, గ్రామ దేవతలపై ఏళ్ల తరబడి అధ్యయనం చేశాక.. అనేక చారిత్రక విషయాలను పొందుపరుస్తూ పుస్తకాన్ని రాశానన్నారు. మన సంస్కృతి, వారసత్వం గురించి ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ప్రముఖ రచయిత, చరిత్రకారులు, ఇన్‌టాక్ విజయవాడ ఛాప్టర్ కన్వీనర్ సాయి పాపినేని తెలిపారు. కార్యక్రమంలో.. ఇన్‌టాక్ కోకన్వీనర్ బాలాంత్రపు ప్రసూన, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, విజయవాడ మాజీ మేయర్ జంధ్యాల శంకర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చారిత్రక ప్రియులు హాజరయ్యారు.

ఎట్టకేలకు అక్రమ కట్టడం స్వాధీనం

తెనాలి(కొత్తపేట): తెనాలి నందులపేట విఘ్నేశ్వరస్వామి ఆలయ భూమిలోని అక్రమ కట్టడాన్ని ఆందోళనల అనంతరం దేవాదాయశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు దేవాదాయశాఖ అధికారులు గురువారం సదరు ఆలయ భూమిలో అనధికార భవనాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఉపక్రమించారు. వీరికి ఆక్రమణదారులు సహకరించకపోగా వాగ్వాదానికి దిగారు. వీరి చర్యను నిరసిస్తూ జంగమ సంక్షేమ సంఘం ప్రతినిధులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఇక్కడికి ఆలస్యంగా వచ్చిన పోలీసు అధికారులు దేవాదాయశాఖ అధికారులను అడ్డుకోరాదని ఆక్రమణదారులకు సూచించారు. దేవాదాయ అధికారులు పంచనామా చేసి ఇంటిని స్వాధీన పరుచుకున్నట్లు ప్రకటించారు. రెండు వారాల గడువు తరువాత ఆక్రమణదారులు ఖాళీ చేస్తారని, అందాక ఆగాలని రాజకీయ నాయకులతో దేవాదాయశాఖ అధికారులకు చెప్పించినా అందుకు వారు అంగీకరించలేదు.

(c) eenadu

తారల తళుకులు

హీరో తేజ సజ్జా, హీరోయిన్ మీనాక్షి చౌదరిలు గురువారం నగరంలో సందడి చేశారు. బెంజిసర్కిల్ సమీపంలోని చంద్రమౌళిపురంలో ఏర్పాటు చేసిన ఓ సిల్క్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారిని చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
- న్యూస్‌టుడే, బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ)

గోనె సంచుల కొరత లేకుండా చర్యలు

కలెక్టరేట్ (మచిలీపట్నం): జిల్లాలో రైతుల అవసరాల మేరకు గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ డీకే బాలాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీసీకి కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తో పాటు జేసీ నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో సంచుల కొరత గురించి ప్రధాన కార్యదర్శి ప్రస్తావించగా కలెక్టర్ సమాధానమిస్తూ ఇప్పటివరకూ 50లక్షల సంచులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కసారిగా వరి కోతలు పెరగడంతో మరిన్ని సంచుల అవసరం ఉన్నట్లు గుర్తించామన్నారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి తమిళనాడు నుంచి 20లక్షల సంచులు తెప్పించామని, సీఎంఆర్ డీలర్ల నుంచి సంచులు తీసుకొచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇతర జిల్లాలో మిగులు ఉన్న సంచులను జిల్లాకు సరఫరా చేసేలా చూడాలని కోరగా స్పందించిన ప్రధాన కార్యదర్శి తక్షణం చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఆర్వో చంద్రశేఖరరావు, కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి, పౌరసరఫరాల శాఖ డీఎం శివరాంప్రసాద్, డీఎస్‌వో మోహనరావు తదితరులు వీసీకి హాజరయ్యారు.

పోర్టు అనుసంధాన రోడ్లపై ప్రత్యేక చొరవ చూపండి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం : మచిలీపట్నం పోర్టు త్వరలో నిర్మాణాలు పూర్తయి అందుబాటులోకి రానుందని.. పోర్టుకు అనుసంధాన రోడ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఎంపీ బాలశౌరి దిల్లీలోని జాతీయ రహదారుల అధికారులతో చర్చించారు.

నేషనల్ హైవేస్ ఛైర్మన్ సంతోష్‌కుమార్, కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమాశంకర్‌తో మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి

నేషనల్ హైవేస్ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్, కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమాశంకర్‌తో గురువారం ఎంపీ సమావేశమయ్యారు. 'మచిలీపట్నం పోర్టు నుంచి మాచవరం రైస్ మిల్లు వరకు 3.7 కి.మీ 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారి.. మాచవరం రైస్ మిల్లు సెంటర్ నుంచి నేషనల్ హైవే 65 వద్ద ఉన్న అండర్ పాస్ వరకు 4 కి.మీ (ప్రస్తుతం ఉన్న 2 వరుసలను 4 వరుసలుగా) రోడ్డు అభివృద్ధి చేయాలి. మంగినపూడి బీచ్ నుంచి మచిలీపట్నం వరకు 8 కి.మీ రోడ్డును 4 వరుసలుగా విస్తరించండి. ఈ రహదారుల్లో అవసరమైనచోట్ల ఆర్‌వోబీలు నిర్మించాల్సి ఉంది. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు చర్యలు చేపట్టి పనులను త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని' ఎంపీ వారికి వివరించారు.

కొన్ని పనులు ఆగిపోయాయి..

'జాతీయ రహదారి 16లో కరపర్రు- చినఆవుటపల్లి మధ్య 6 వరుసల రహదారి పనులు పూర్తయినా ఇంకా కొన్ని సర్వీసు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ఆగిపోయాయి. నేషనల్ హైవే 216హెచ్ గుడివాడ- హనుమాన్‌జంక్షన్- నూజివీడు- లక్ష్మీపురం రోడ్‌లో పెడన నుంచి నూజివీడు వరకు సుమారు 78 కి.మీ రహదారిని 4 వరుసలుగా.. నూజివీడు-తిరువూరు 42 కి.మీ రోడ్డును 2 వరుసలుగా అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలి' అని ఎంపీ కోరారు.
❖ మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో చాలా చోట్ల సర్వీసు రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని.. భూసేకరణ, ఆక్రమణల తొలగింపుపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఒప్పుకోవద్దు ఓటమి.. వదులుకోవద్దు ఓరిమి..

ఈనాడు, అమరావతి

సమస్యలు అధిగమించలేక.. బలవన్మరణం

ప్రేమ విఫలం.. అనారోగ్య సమస్యలు.. తల్లిదండ్రులు మందలించారని.. ఇలా పలు కారణాలతో ఒత్తిడికి లోనై చాలా మంది ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎంతో విలువైన జీవితాన్ని అర్ధంతరంగా ముగిస్తున్నారు. ఈ తరహా ఘటనలు ఇటీవలి కాలంలో జిల్లాలో పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి.

క్షణికావేశంలో నిర్ణయం.. నగరంలోని ఓ సంస్థలో పనిచేస్తున్న యువతికి ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇది ప్రేమ వరకు వెళ్లింది. పెళ్లి చేసుకోవాలని వీరిద్దరు నిర్ణయించుకున్నారు. వీరి పెళ్లికి పెద్దల నుంచి ఆమోదం లభించకపోవడంతో ఇటీవల ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

★ **ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక** చదువుపై సరిగా దృష్టి సారించడం లేదు. నిత్యం మొబైల్ చూస్తుండడంతో ఇటీవల ఆమె తల్లి గట్టిగా మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ప్రాణం తీసుకుంది.

అనారోగ్య సమస్యలతోనే ఎక్కువగా.. ఎన్‌సీఆర్‌బీ తాజా గణాంకాల ప్రకారం నగర కమిషనరేట్ పరిధిలో మొత్తం 577 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. వీరిలో పురుషుల సంఖ్య ఎక్కువగా ఉంది. 455 మంది పురుషులు, 122 మంది మహిళలు ఉన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ 201 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో పురుషులు 147 మంది, మహిళలు 54 మంది ఉన్నారు. కుటుంబ సంబంధిత సమస్యలతో 163 మంది తనువు చాలించారు. ఆర్థికంగా తీవ్ర కష్టాలు ఎదుర్కొని దివాలా తీయడం, అప్పులపాలవడంతో 115 మంది ప్రాణం తీసుకున్నారు.

కుంగుబాటుతో నిర్ణయం.. సమస్యలు ఎదురైనప్పుడు వ్యక్తిలోని క్షణికావేశం ఆత్మహత్యలకు దారితీస్తోంది. ముఖ్యంగా యువతలో జీవితంపై సరైన దృక్పథం లేకపోవడమూ కారణమే. యువతలో ప్రేమ విఫలం కావడం, తమ పెళ్లికి ఆమోదం లభించలేదని తొందరపాటు నిర్ణయం తీసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలూ కుటుంబాల్లో గొడవలకు కారణమవుతున్నాయి. భార్యాభర్తలకు తమ మధ్య బంధాలపై సరైన అవగాహన ఉండడం లేదు.
★ వ్యాపారం, వ్యవసాయం వంటి వాటిల్లో అప్పులు పెరిగిపోయి, విద్యార్థులు పరీక్షల్లో తప్పామని, చదువుల్లో వెనుకబడ్డామని జీవితంపై విరక్తితో ప్రాణం తీసుకుంటున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఆందోళనతో ఆత్మస్థైర్యం దెబ్బతిని, విశ్లేషణశక్తి కొరవడుతుంది.

ఇలా చేస్తే.. ● తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. ● సమస్య ఏదైనా వివేకంతో ఆలోచించాలి. ● ఇతరులెలా అధిగమిస్తున్నారో గమనించాలి. ● కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో సమస్యను పంచుకోవడం ద్వారా కుంగుబాటు నుంచి బయటపడవచ్చు.

ఏ తీరముగ.. దయ చూపెదరో?!

ఆలివ్ రిడ్లే తాబేళ్ల మృత్యువాతను అడ్డుకుందాం

గత ఏడాది తీరానికి వచ్చినవి : 542
పెట్టిన గుడ్లు : 60,000
కడలికి వదిలిన పిల్లలు: 53,769

"సంతానోత్పత్తి కోసం జిల్లాలో సముద్ర తీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్లు వస్తున్నాయి. ఇవి సదా సాగరంలోనే గడిపినా గుడ్లు పెట్టేందుకు తీరానికి వస్తాయి. లక్షల కిలోమీటర్లు ప్రయాణించి డిసెంబరు-మే నెలల్లో గుడ్లు పెట్టడానికి ఒడ్డుకు వస్తాయి."
"ఇదే తరుణంలో నిషేధిత తీరంలో తిరిగే మత్స్యకారుల వలలకు చిక్కడమో.. మర పడవల పంకాలకు తగిలో మృత్యువాత పడుతున్నాయి. నిరుడు మంగినపూడి, పెదపట్నం, పోర్టు పరిసరాలు, పాలకాయతిప్ప, సంగమేశ్వరం, జింకపాలెం, లైట్ హౌస్, పల్లెతుమ్మలపాలెం తదితర చోట్ల తీరం వెంట వేల తాబేళ్ల కళేబరాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి."

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ఆలివ్ రిడ్లే తాబేళ్లు ఎక్కడ పుట్టాయో అక్కడికే వచ్చి గుడ్లు పెడుతుంటాయి. పలు జంతువులు వీటిని తినేస్తున్నాయి. ఒడ్డుకు వచ్చి వెళ్లేటప్పుడు మత్స్యకారుల వలలకు చిక్కి వల దెబ్బతింటుందని వాటి ఉసురు తీసేస్తున్నారు. అంతరించే జీవుల్లో ఆలివ్‌రిడ్లే తాబేళ్లున్నాయి. ఈ సీజన్‌లోనైనా నిషేధిత వలల వినియోగం అరికట్టాలి. పొరబాటున ఆ జీవులు వలలో పడితే సురక్షితంగా వదిలేసేలా.

. వాటి ప్రాణం విలువ తెలిసేలా అధికారులు మత్స్యకారులకు అవగాహన కల్పించాలి.

ప్రత్యేకతలు

పరిమాణం: 2 అడుగులు
బరువు: 50 కిలోలకుపైగానే
పెట్టే గుడ్లు: 50-150
పొదిగే సమయం: 45-50 రోజులు

అవగాహన కల్పిస్తున్నాం

మత్స్యశాఖ, ఇతర అధికారుల సహకారంతో తాబేళ్ల రక్షణపై మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నాం. అవి గుడ్లు పెట్టేందుకు వచ్చే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కేంద్రాలు పెట్టి సంరక్షిస్తాం. **- సునీత, జిల్లా అటవీ అధికారి**

సాగరానికి ఆక్సిజన్ ఇవే...

సముద్రంలో వివిధ రకాల కలుపు మొక్కలు, వ్యర్థాలను ఇవి తిని జలాలను శుభ్రం చేస్తాయి. అడ్డదిడ్డంగా పెరిగే సీగ్రాస్‌ను తినడంతో సీ-గ్రాస్ బెడ్ ఏర్పడి చేపలు గుడ్లు పెట్టేందుకు వీలుగా మారుతుంది. సాగరంలో ఈ జీవి ఆక్సిజన్ పెంచి.. కడలి జీవావరణ వ్యవస్థ సమతుల్యతకు ఉపకరిస్తుంది.

సంరక్షణ కేంద్రాలకు వేళాయె..

వన్యప్రాణి సంరక్షణ విభాగ అధికారులు ప్రత్యేకంగా పై ఏడు ప్రాంతాల్లో తడికలు, ఇనుప నెట్లతో సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. సిబ్బందిని నియమించి గుడ్లను జాగ్రత్తగా సేకరించి ఆ కేంద్రాల్లో గుంతలు తీసి వాటిని పెట్టి ఇసుక కప్పుతారు. నిర్దేశిత ఉష్ణోగ్రత నడుమ తాబేళ్ల పిల్లలు గుడ్ల నుంచి బయటకు వచ్చాక ఎప్పటికప్పుడు సముద్రంలోకి వదులుతారు.

డప్పుకొడుతూ..

కూచిపూడి నృత్య ప్రదర్శన

పిల్లనగ్రోవి వాయిస్తూ..

ఉరకలెత్తిన ఉత్సాహం.. ఎగసిపడిన తరంగం

అట్టహాసంగా ప్రారంభమైన కృష్ణాతరంగ్

జానపద నృత్యాలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు, సంగీత గానం ఇలా అనేక ప్రదర్శనలు, యువత కేరింతలతో కృష్ణా విశ్వవిద్యాలయం హోరెత్తిపోయింది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కృష్ణా తరంగ్-2025 కార్యక్రమం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. సంగీతం, డ్యాన్స్, మిమిక్రీ, వివిధ రకాల వాయిద్యాల ప్రదర్శన, క్విజ్ తదితర విభాగాల్లో విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధానంగా నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా కళాశాలల విద్యార్థులు ఒకరితో ఒకరు పోటీపడుతూ చేసిన ప్రదర్శనలు ఆహూతుల మన్ననలు అందుకున్నాయి. తోటి విద్యార్థులు చప్పట్లు చరుస్తూ, ఈలలు వేస్తూ సందడి చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణం కోలాహలంగా కనిపించింది. **- న్యూస్‌టుడే, కృష్ణా విశ్వవిద్యాలయం (మచిలీపట్నం)**

గిరిజన నృత్యప్రదర్శనతో ఆకట్టుకున్న దుర్గామల్లేశ్వరి కళాశాల విద్యార్థులు

భక్తిగీతానికి అమ్మోరు నృత్యంతో అలరించిన పీబీ సిద్దార్థ కళాశాల విద్యార్థులు



దాత ఆర్‌వీఆర్ చౌదరికి రసీదు అందిస్తున్న మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే మండలి. పక్కన కొనకళ్ల నారాయణ, కొమ్మారెడ్డి పట్టాభి, ఆలయ డీసీ వరప్రసాదరావు

భక్తుల ఇలవేల్పు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

50 కిలోల వెండితో తయారు చేసిన మండపం, పానవట్టం బహూకరణ

మోపిదేవి, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా మోపిదేవిలోని మోహినీపుర క్షేత్రం భక్తుల పాలిట కల్పతరువని, భక్తుల కోర్కెలు శీఘ్రగతిన నెరవేర్చే ఇలవేల్పు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అని హైదరాబాద్‌కు చెందిన ఆర్‌వీఆర్ గ్రూపు అధినేత, ఆర్‌వీఆర్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్మన్ రావి వీరరాఘవ చౌదరి, సౌభాగ్యలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. స్వామివారికి రూ.కోటి విలువ చేసే 50 కిలోల వెండితో తయారు చేయించిన మండపం, పానవట్టాన్ని గురువారం వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆలయానికి బహూకరించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్,

అలంకరణలో మండపం, పానవట్టం

ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు ద్వారా స్వహస్తాలతో దాత దంపతులు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందించారు. శిలాఫలకం ఆవిష్కరించారు. తొలుత 11 మంది రుత్వికులు, ఆలయ ప్రధానార్చకులు బుద్ధుపవన్‌కుమార్ శర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ, బాలకృష్ణ, బండ్లమూడి మణిదీప్‌లు దాత కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. నాగదేవత పుట్టకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతులు సమర్పించారు.

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)
(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)
Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org
WANTED FACULTY
Applications are invited for the Posts of
Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell Lab Technicians, Wardens, Office Staff
Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred.
Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.
Secretary & Correspondent

గూడు చెదిరింది.. గుండె బరువైంది!

ఇళ్లను కాపాడుకోలేక పోయామని బాధితుల గగ్గోలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

రూపాయి రూపాయి కూడబెట్టుకున్న నిరుపేద, మధ్య తరగతి జీవితాలు వారివి. కలల గూడు సొంతం చేసుకోవాలని కొండంత ఆశతో ఇళ్లను కట్టుకున్నారు. అధికారులు వాటిని కూల్చివేస్తామంటూ రాగా ఆపాలంటూ వేడుకున్నా వీలుకాలేదు. రెండు దశాబ్దాల పాటు ఆత్మీయంగా చూసుకున్న పొదరిళ్లు కళ్లెదుటే కుప్పకూలడంతో గుండెలవిశాయి. ఇళ్లే లేకుంటే బ్యాంకు రుణాలు ఎలా తీర్చాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈసీలో ఎటువంటి అభ్యంతరాల్లేవని నిర్ధారించిన తర్వాత ప్లాట్ కొనుగోలు చేసినా వారికి కష్టాలు తప్పలేదు. ఇంటి పన్ను, కుళాయిలు, విద్యుత్తు కనెక్షన్ల కోసం రూ.వేలు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. విజయవాడ జోజినగర్‌లోని 42 ప్లాట్లలో నివాసం ఉంటున్న బాధితుల వేదన ఇది.

కూల్చిన ఆవాసాల వద్ద బాధితులు

ఖాళీ చేయమనడం అన్యాయం

ప్లాట్ల రిజిస్ట్రేషను సమయంలో పట్టించుకోని సొసైటీ సభ్యులు 15 ఏళ్ల తర్వాత తమను ఖాళీ చేయమనడం అన్యాయం. బ్యాంకు రుణం తీసుకుని రూ.లక్షలు ఖర్చు పెట్టి కొన్న స్థలంలో గృహం నిర్మించుకుంటే దాన్ని కూల్చారు. బ్యాంకు అధికారులకు మేము ఏమి సమాధానం చెప్పాలి. నగదు, ఇల్లు, ప్లాటు పోయి రుణం చెల్లించాలంటే భారమవుతోంది. **- లలిత కుమారి**

పెద్దలు స్పందించాలి

రిజిస్టరైన ప్లాటులో కార్పొరేషన్ అనుమతితో ఇంటి ప్లాను తీసుకొని నిర్మించుకుంటే దాన్ని కూల్చడం ఎంత వరకు సబబు. కుళాయి, విద్యుత్తు కనెక్షన్లు, ఇంటి పన్ను అన్నీ ఉన్నాయి. ఇళ్లను నేలమట్టం చేయడం తగదు. ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించాలి. **- విజయలక్ష్మి**

తప్పని చెప్పే వారు లేరు



డిసెంబరు 31 వరకు తొందర పడొద్దని న్యాయస్థానం ఇచ్చిన స్టే ఉత్తర్వును పోలీసులు, కబ్జాదారులు ఎందుకు ఉల్లంఘించారో? సమాధానం చెప్పాలి. సామగ్రిని రోడ్డు మీద పడేసి ఇల్లు కూలుస్తుంటే తప్పని చెప్పే వారు కరవయ్యారు. సమయం ఇస్తే సర్దుకుంటాం అని చెప్పినా పట్టించుకోలేదు. **- ప్రవీణ్**

చెరకు క్రషింగ్ ప్రారంభం

ఉయ్యూరు: ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారంలో 2025-26 సీజన్ క్రషింగ్‌ను గురువారం రాత్రి కర్మాగారం యూనిట్ హెడ్ యలమంచిలి సీతారామదాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రాంగణంలో సీతారామదాసు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు చెరకు సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్మిక, కర్షక సంక్షేమమే లక్ష్యంగా కర్మాగారం యాజమాన్యం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో కేసీపీ ఏరియా చెరకు రైతుల సంఘం అధ్యక్షుడు ఎస్వీ కృష్ణారావు, నాయకులు తిమ్మారెడ్డి, రత్నగిరిరావు, శివరామ్, మోహనరెడ్డి, కేసీపీ జీఎంలు వి.వి.పున్నారావు(కేన్), వసంతరావు(ఆర్థిక విభాగం), చంద్రబాబు(డిస్టిలరీ), డీజీఎంలు వెంకటేశ్వర్లు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న సమగ్రశిక్షా ఏపీసీ తదితరులు

అందుబాటులో అనేక వసతులు

మచిలీపట్నం: ప్రత్యేక అవసరాల చిన్నారులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని సమగ్ర శిక్షా ఏపీసీ కుముదినిసింగ్ అన్నారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం ప్రత్యేక అవసరాల చిన్నారులకు నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు కొంత శ్రద్ధ తీసుకుంటే సాధారణ విద్యార్థులకు దీటుగా రాణిస్తారన్నారు. పారా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఝాన్సీ తదితరులు ప్రసంగించారు. చిన్నారులు వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. విజేతలకు అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అధికారులు ఏడుకొండలు, నగేష్, రమేష్, సుభాన్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సత్యవర్ధన్ అపహరణ కేసు..

వంశీ అనుచరుడు రామాంజనేయులు అరెస్టు

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో వల్లభనేని వంశీ అనుచరుడైన యర్రంశెట్టి రామాంజనేయులు అలియాస్ రాము అలియాస్ పొట్టి రాము (ఏ9)ను పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలోని ఆయన ఇంట్లో ఉండగా గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. గత పది నెలలుగా నిందితుడు పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలో ఉన్నాడు. ఇటీవల విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురైంది. విచారణ అనంతరం నిందితుడిని శుక్రవారం ఎస్సీ, ఎస్టీ కోర్టులో న్యాయాధికారి ఎదుట హాజరుపరిచే అవకాశం ఉంది.

రామాంజనేయులు

కిడ్నాప్‌లో కీలకపాత్ర.. .. తెదేపా కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను బెదిరించి కేసును ఉపసంహరించుకునేలా చేయడంలో రామాంజనేయులు కీలకపాత్ర పోషించాడు. సత్యవర్ధన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో హనుమాన్ జంక్షన్ తీసుకెళ్లి బెదిరించాడు. వాంగ్మూల పత్రాలపై సంతకాలు తీసుకున్నాడు. మరుసటి రోజు బాధితుడిని విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తీసుకెళ్లి.. ఈ కేసుకు తనకు సంబంధం లేదనీ, ఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనని అతనితో న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇప్పించాడు. వాంగ్మూలం ఇచ్చిన అనంతరం.. ఫిబ్రవరి 10న సత్యవర్ధన్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లి.. మై హోమ్ బుజాలో వంశీని కలిపించారు. ఆ రాత్రి అక్కడే ఉంచి బెదిరించారు. అనంతరం 11న ఏపీ 40 బీజీ 5005 నంబరు గల కారులో మిగిలిన నిందితులతో కలసి విశాఖపట్నం తీసుకెళ్లాడు.

వైకాపా హయాంలో గన్నవరంలో అక్రమాలు...

వైకాపా హయాంలో వల్లభనేని వంశీ గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అతని పలుకుబడిని ఉపయోగించుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డాడు. బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన రామాంజనేయులు.. బాపులపాడు, గన్నవరం మండలాల్లో సీఆర్‌డీఏ అనుమతి లేకుండా కుప్పలుతెప్పలుగా లే ఔట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. నియోజకవర్గంలో వేసిన జగనన్న కాలనీల కోసం సేకరించిన భూముల విషయంలో భారీగా దండుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అటు అధికారులు, ఇటు రైతులకు మధ్యవర్తిగా వ్యవహరించి సొమ్ము చేసుకున్నాడు. అంపాపురంలో నిర్వహించిన సంక్రాంతి జూద శిబిరం నిర్వహణలో కీలక భూమిక పోషించాడు. వివాదాల్లో ఉన్న ఆస్తులను గుర్తించి తక్కువ ధరకు చేజిక్కుంచుకునేవాడు.

అంతిమయాత్ర



కీ॥శే॥ చిట్టినేని వీరేంద్రనాథ్ ముఖర్జీ గారు
ది. 5-12-2025 ఉదయం 9. గంటలకు మా స్వగృహం
ఋషివాటిక గన్నవరం (రాఫ్‌ఫిన్, భార్గవి నగర్) నుండి
అంతిమయాత్ర బయలుదేరును
మీ ఆకస్మిక మరణం మాకు తీరని లోటు
భువి నుండి దివికేగిన మీకు మా అశ్రునివాళులు
ఇట్లు
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
సెల్: 98492 50296

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు వర్మ, పక్కన ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఆత్మీయ పలకరింపు.. చిరునవ్వుతో ప్రత్యేక గుర్తింపు

పెనమలూరు, న్యూస్‌టుడే: నాయకులుగా రాణించాలంటే మంచి లక్షణాలు ఉండాలని, ఇందులో చిరునవ్వు ముఖ్యమైందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు వర్మ అన్నారు. పోరంకిలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యాలయంలో గురువారం రాత్రి నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసంపై తెదేపా నాయకులు, కార్యకర్తలకు కార్యశాల నిర్వహించారు. మూడు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ఏకాగ్రతతో ఆలకించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ చిరునవ్వు అనేది ఎటువంటి ప్రతికూల పరిస్థితులనైనా సానుకూల వాతావరణం సృష్టిస్తుందన్నారు. చిరునవ్వుతో శత్రువును కూడా జయించవచ్చన్నారు. ఆత్మీయ పలకరింపు, చిరునవ్వుతో అభివాదం, సమాధానం చెప్పడం ప్రత్యేక గుర్తింపునిస్తాయన్నారు. ప్రతి వ్యక్తి గౌరవం, గుర్తింపు కోరుకుంటారని, అందుకు తగ్గట్టు వ్యవహరించడం ద్వారా అందరి మనస్సు గెలవొచ్చన్నారు. ప్రజలతో అనుబంధం పెంపొందేవిధంగా మాట్లాడాలని, వారితో కలిసిమెలిసి ఉండటం ద్వారా ప్రజాదరణ పొందుతారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొన్నారు.

కార్పొరేట్ జోక్యంతో ప్రభుత్వ విద్య నిర్వీర్యం

మహాసభలో ప్రసంగిస్తున్న విశ్వమోహన్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కార్పొరేట్ వశమైందని, చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విద్యావేత్త, విశ్రాంతి ఎంఈవో కె.విశ్వమోహన్ ఆరోపించారు. స్థానిక శ్రీ నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన మందిరంలో గురువారం ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా 51వ మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావిధానం, కార్పొరేట్ వ్యవస్థల జోక్యంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేలా కృషి జరగాలన్నారు. మహాసభలో నాలుగు తీర్మానాలకు ప్రవేశపెట్టి ఆమోదించారు. అనంతరం 17 మందితో ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పూజిత, ఎస్.సమరం, ఉపాధ్యక్షులు సలీం నాగేంద్ర, హారిక, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

ఈనాడు - హైదరాబాద్

కళాశాల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్లు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు ఉంటాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అబ్డామినల్ గార్డ్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్ క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు, గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా: ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీస్, గొడవర్రు విలేజ్, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా-521104

వివరాలకు: 9121170928, 91549 91113

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: Chalapathi Institute of Technology, Autonomous, Mothadaka Campus
District Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P.
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
FM Partner: Mee FM · TV Partner: ఈటీవీ · Organised by: ఈనాడు

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

డివిజన్ సంక్షేమం, అభివృద్ధి డీడీవోల బాధ్యత

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బాలాజీ, పక్కన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పోతేపల్లి (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: డివిజన్ సంక్షేమం, అభివృద్ధి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి బాధ్యత అని కలెక్టర్ డి.కె.బాలాజీ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో డీడీవో కార్యాలయంతో పాటు రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన 77 డీడీవో కార్యాలయ భవనాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామ సచివాలయం పైభాగంలో నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, రాష్ట్ర ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అదనపు కమిషనర్ శివప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డీఎల్‌డీవో జి.పద్మ, డీఎల్పీవో రజావుల్లా, ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దారు నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నూతన సంస్కరణలు తీసుకుని వచ్చారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక గ్రామీణ నీటి సరఫరా కార్యాలయం ఆవరణలో నూతనంగా గుడివాడ డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని గురువారం అధికారులతో కలిసి ప్రారంభించారు. చిత్తూరులో జరుగుతున్న పవన్ కల్యాణ్ సభను ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. డీఎల్‌పీవో, డ్వామా ఏపీడీ కార్యాలయాలను గుడివాడ ప్రత్యేక అధికారి నరసింహులు ప్రారంభించారు. కార్యక్రమంలో డీడీవో సునీత శర్మ, డీఎల్‌పీవో సంపత్ కుమారి, పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, నేతలు బూరగడ్డ శ్రీకాంత్, చాట్రగడ్డ రవికుమార్, వాసే మురళీ, గోళ్ల రామకృష్ణ, జోన్సు దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, ఘంటసాలవారి వీధి, గాయత్రినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520008

సర్ఫేసి చట్టం 2002 ప్రకారం ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇప్పటినుండి చట్టం అని పిలువబడును) క్రింద స్థిర/చరాస్తుల అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులు ... [illegible]

... వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం. 103/1 మరియు 3/16వ వాటాలో బావి, ఆర్.యస్.నెం.103/1, 1/6వ జాయింట్ రైట్‌లో బావి, పై హద్దులలో ఎ.0.19 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ 919.6 చ॥గ॥ లేదా 768.90 చ॥మీ॥ల ఖాళీ స్థలం అన్ని అనుషంగిక హక్కులతో.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వర రావు, తండ్రి : సాంబయ్య గారి పేరున గల ఆస్తి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.928/1984, తేది.24.03.1984 ఎస్ఆర్.ఓ గన్నవరం ప్రకారం

6. యస్ఆర్ఓ గన్నవరం, రిజిష్టర్ సేల్ డీడ్ నెం.2852/1988 : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.153/1బిలో ఎ.0.85 సెంట్లు విస్తీర్ణం. హద్దులు: తూర్పు: బండి శివ రామ కృష్ణ ఆస్తి, దక్షిణం: కోటగిరి వెంకట శోభనచలపతి రావు ఆస్తి, పడమర: కోటగిరి కోటేశ్వరరావు & ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం: మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం.112/5లో ఎ.0.011/2 సెంట్లలో 1/8వ ఉమ్మడి హక్కుతో బావి, పై హద్దులలో ఎ.0.85 సెంట్లలో ల్యాండ్ కన్వర్షన్ 4114 చ॥గ॥ లేదా 3439.83 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలంతో అన్ని అనుషంగిక హక్కులు కలవు.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వర రావు, తండ్రి : సాంబయ్య గారి పేరున గల ఆస్తి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.2852/1988, తేది.15.09.1988 ఎస్ఆర్.ఓ గన్నవరం ప్రకారం

మొత్తం విస్తీర్ణం : ఎ. 10.94 సెంట్లు.

రిజర్వు ధర: రూ. 8,42,38,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 84,23,800/-**

ఆసక్తి గల బిడ్డర్లు టైటిల్ డీడ్ మరియు ఇతర అందుబాటులోనున్న డాక్యుమెంట్లను మా ప్రజాశక్తి నగర్ బ్రాంచ్‌లో చూసుకోవచ్చును. సంప్రదించండి. ఫోన్ నెం.0866-2438499, మొబైల్ నెం.73311 43302.

బ్యాంకుకు తెలిసి ఆస్తికి సంబంధించిన ఏవైనా ఎన్‌కంబ్రెన్స్‌లు (ఇతర సౌకర్యం లేదా సంస్థ కొరకు తనఖా పెట్టిన ఆస్తి)	లేవు
అధీకృత అధికారికి తెలిసిన స్థానిక ప్రభుత్వ బకాయిల వివరములు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥)	సంబంధిత విభాగం వారి ఉత్తర్వుల ప్రకారం
ఇ-వేలం తేది మరియు సమయం	తేది 24-12-2025 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.ల వరకు
వేలం సమయం పొడిగింపు	చివరి 5 నిమిషాల్లో చెల్లుబాటు అయ్యే బిడ్‌పై 5 నిమిషాలు
ఇ-వేలం జరుగు వెబ్‌సైట్	https://sarfaesi.auctiontiger.net
బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది	తేది 23-12-2025, సాయంత్రం 5 గం.ల వరకు
కనీస బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 50,000/-
ఆసక్తి గల కొనుగోలుదారు ఆస్తి తనిఖీకు తేది మరియు సమయం	ముందస్తు అనుమతితో బ్యాంకు పనివేళలలో తేది.22-12-2025 వరకు సా॥ 5.00 గం.లోపు

ఒకవేళ సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ వారికి పైన తెలిపిన ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కొనుగోలు చేయాలని భావిస్తే వారు కూడా పాల్గొనవచ్చు మరియు ఇ-వేలంకు బిడ్ వేయవచ్చును. ధరావత్తు సొమ్మును అకౌంట్ నెం: 96007821585, ఐఎఫ్ఎస్ కోడ్: COAS0000001. బ్యాంక్ పేరు: కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ బ్రాంచ్, కృష్ణా జిల్లా వారికి జమచేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేయుటకు, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం కొరకు సంప్రదించండి: https://sarfaesi.auctiontiger.net, బి-704, వాల్ స్ట్రీట్-II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ దగ్గర, ఇల్లీస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006 లేదా శ్రీ. ప్రవీణ్ కుమార్ తీవార్, సెల్: 9722778828, డి: 079-68136842/6837/6875, ఇ-మెయిల్ ఐడి: Praveen.thevar@auctiontiger.net లేదా Support@auctiontiger.net మరియు ఆస్తికు సంబంధించిన వివరములకు చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్: 70930 53666.

తేది: 04-12-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

వెలుగుచూసిన స్క్రబ్‌టైఫస్ కేసులు

మోపిదేవి, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ కేసులు మండలంలో వెలుగు చూసినట్లు పెదకళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రీరామ్‌సాయి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలను గుర్తించి రక్త పరీక్షలు చేస్తున్నామన్నారు. అనుమానం వచ్చిన వారి నుంచి సేకరించిన నమూనాలను మచిలీపట్నం పంపామన్నారు. మాస్కులు ధరించాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో సున్నం, బ్లీచింగ్ చల్లించారు.

దోకిపర్రులో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు

గజ వాహనంపై స్వామివారు

దోకిపర్రు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని దోకిపర్రు శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయ దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం గజ వాహనం, రథోత్సవం, గరుడోత్సవం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు బాపిరెడ్డి, నాగిరెడ్డి ప్రసన్న దంపతులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

91.9FM Vijayawada Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-WB-4377 Ley Land 3718 Model 2018 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

AP-39-VF-8348 TATA 3118 Model 2017 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

AP-39-TT-1991 TATA 3118 Model 2018 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

AP-16-TH-8668 TATA 3118 Model 2016 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును.స్పాట్ క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

TENDER

ప్రకటన

యూత్ హాస్టల్ విజయవాడ నందు నిరుపయోగముగా యున్న సామన్లు ఎలా ఉన్నాయో అలాగు ఆక్షన్ వేయబడును. ఆసక్తి కలిగిన వారు కొటేషన్ లేదా టెండరు లో పాల్గొనగలరు. ఆసక్తి గల వారు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 99663 57021 90009 30777

EDUCATION

విజయవాడలో BPT / B.Sc. మెడికల్ ల్యాబ్ / డిప్లొమా ఇన్ MLT, అనస్తీషియా, కార్డియాక్, డయాలసిస్, రేడియోగ్రఫీ, మెడికల్ ఇమేజింగ్ కోర్సులు. అర్హత: ఇంటర్. CQ / MQ సీట్లు - తక్కువ ఫీజు. స్కాలర్‌షిప్ / హాస్టల్స్ కలవు. ✆ 88866 54339.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 90926 92403, చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూప్, VJA, వృద్దులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

REAL ESTATE

LAND FOR SALE

VIZAG The city of destiny
THE NEXT GLOBAL INVESTMENT HUB!
Software Hub @ Vizag
Google AI Hub Data Center
TAKE ADVANTAGE OF OPPORTUNITY
PRIME LAND FOR SALE
8 ACRES LAND @ LANKELAPALEM, VISAKHAPATNAM
Opp. Homibaba Tata Cancer Hospital for Commercial / Residential Use Abutting National Highway
12.80 ACRES LAND @ KANITHI, Near. Sardar Nest Gated Community, Visakhapatnam
Contact : 96662 94443
E-mail: csvppl@gmail.com

Uppaluru(Vi),K ankipadu (Mdl.) Krishna (dt.) Total land:3.16 Acres, R.S.No: 4-2C-1Acres, R.S.No:4-2B-1Acres R.S.No:4-2A-1A-Ac0.895Cs, R.S.No:4-2A-1B-Ac0.18Cs, R.S.No:4-2A-2-Ac 0.085CS and Total land (S.Yards): 653.35 Sy. Yards.Rs .No.4/1C-283.98S.Yrds R.S.4/1C-369S. Yrds. 97012 51090, 90141 12000

PLOT FOR SALE

12గ్ర॥ గోల్డ్& రిజి ఫ్రీ కంచికచర్ల- అమరావతి ORRకి దగ్గర ఇళ్ళకు అనుకొని CRDA &4 గ్ర॥ గోల్డ్& రిజి ఫ్రీ ఇళ్ళకు దగ్గర పంచాయతీ ప్లాట్లు. 88018 03689

TO LET

COMMERCIAL

విజయవాడ గవర్నరుపేట కోదండ రామిరెడ్డి వీధి శ్రీమహేశ్వరీ ప్యాలెస్ నందు గ్రౌండ్‌ఫ్లోర్ 2000 Sft ఫస్ట్‌ఫ్లోర్ 3500 Sft అద్దెకు కలదు. ✆ 94909 15637

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/ AXIS బ్యాంక్, క్లర్క్ లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆:76599 88728

Wanted Female Telecallers. Qualification any Degree. Age limit 25 to 45 years, Salary: 10000/- to 12000/- working location: Master Minds College, Vijayawada. Contact: 89781 80832.

Wanted Telecallers. Q: Inter/ Degree. Salary: Negotiable ★ Gates Institute of Management & Sciences, VJA. ✆ 86449 93322

Wanted Male Class Incharges, Computer Operators & Graphic Designers to work in Sri Medha Jr. College, Labbipet. Pay upto 18K. Exp: Min 3 years. Age: 30-40 Yrs. Qual: Any Degree/ B.Tech. 91542 10069.

Hiring Now FINGER6 ARCHITECTS, Vijayawada Vacancy: Architect, site Engineer, Office Boy Freshers / Experienced can Apply Contact: 90630 26178, Mail Id: stepinfinger6@gmail.com

గుడివాడలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 99123 40968.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో పర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 ట 29000 వ: 18-35 ✆: 77309 58410.

WANTED ACCOUNTANT (FEMALE) Well experience in Tally Prime, MS Office, GST & Office Maintenance. Knowledge in English & Hindi
MODERN FOOD PRODUCTS Phase 3, Plot No. 31, Autonagar, Vijayawada-520 007. Email: modefru@rediffmail.com ✆ 98485 42020 0866 2542020

ఉప్పులూరు, పటమట, VJA సిటీలో సె॥గార్డ్స్ & గాంధీనగర్‌లోని హాస్పటల్‌కు ఆయాలు కావలెను. వయస్సు, చదువుతో పనిలేదు అనుభవం బట్టి జీతం, వసతికలదు. ✆ 92472 71222, 88019 53666

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 89776 39662, 89776 39663

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

VJAలోని ప్రముఖ ఆఫీసు కొరకు ఇంటర్ పాసైన 20- 40yrs, జీ:10-20 వేలు+ ఇన్సెంటివ్ T.C/TL/ Exe కావలెను ✆70957 91736, 93816 91391

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 94408 03362

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

క్రీడా పోటీల్లో బాలల ప్రతిభ

బహుమతులు సాధించిన విద్యార్థులు

పెడన, న్యూస్‌టుడే: సమగ్రశిక్షా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలకు మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. పెడనకు చెందిన ఐదుగురు బాలలు ప్రతిభ చూపించి బహుమతులను సాధించినట్లు రిసోర్స్‌పర్సన్ ఎం.హమీద్ చెప్పారు. పరుగు పందేలు, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో విభాగాల్లో బాలలు మురాల రోహిత్, మురాల సాయికిరణ్, పాము మహేశ్వరి, బొడ్డు హిమబిందు, కొనసం నాగరాజు బహుమతులు పొందారు.

ధర వరలు

టమాట 39, వంగ 22, బెండ 46, పచ్చిమిర్చి 42, కాకర 36, క్యాబేజీ 24, క్యారెట్ 56, దొండ 28, బంగాళదుంప 31, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 44, దోస 28, సొర 20, అరటికాయ 7.6, చిక్కుళ్లు 95, బీర 32, చామదుంప 28, మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 44, కీరదోస 32, బీన్స్ 65, క్యాప్సికం 75, అలసందలు 45, చిలకడదుంప 42, కొత్తిమీర 18/09, పుదీనా 15/05.
శుక్రవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. **- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే**

సినిమాలు

రేవతి: రివాల్వర్ రీటా **మినీరేవతి:** ప్రేమంటే **సిరికృష్ణ:** రాజు వెడ్స్ రాంబాయి **సిరివెంకట్:** ఆంధ్రాకింగ్ తాలూకా **- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

★ నగరంలోని హౌసింగ్‌బోర్డు సర్కిల్ ప్రాంతంలో రోడ్డు పక్కన ఉన్న చెత్త తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ నగరంలోని డీమార్ట్ ప్రాంతంలో రోడ్డు పక్కన తవ్విన గుంత ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సంబంధిత సంస్థ ప్రతినిధులకు చెప్పి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకున్నారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

గుంత పూడ్చి అమర్చిన ప్లేట్లు

★ బంటుమిల్లికి చెందిన పలువురికి ఇటీవల కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు వారి చరవాణికి మేసేజ్ ద్వారా సమాచారం వచ్చింది. కానీ వారికి ఎటువంటి రేషన్ కార్డులు ఇవ్వలేదని మేమున్నాం మీకు తోడు ద్వారా పలువురు లబ్ధిదారులు తహసీల్దార్ కాగిత వన పూర్ణ చంద్రరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించారు. ఆర్ఐ శివశంకర్ వారి ఆధార్ కార్డుల ఆధారంగా వారి రేషన్ కార్డు నంబరు ఇవ్వడంతో పాటు, వారికి సంబంధించిన గుర్తింపు పత్రాన్ని అందించారు. త్వరలో కార్డులు వస్తాయని చెప్పారు. **-న్యూస్‌టుడే, బంటుమిల్లి**

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: ? బల్లిపర్రు గ్రామ మైక్రోవాటర్ ఫిల్టర్ నిర్మాణం చివర దశకు వచ్చి పూర్తి కావడం లేదు. పూర్తి చేసి శుద్ధజలం అందించండి. **- స్థానికులు** ✔ వారం రోజుల్లో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. **- నవీన్, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్**

సచివాలయాలకు పర్యవేక్షణ అధికారులు

పెడన, న్యూస్‌టుడే: పురపాలికలోని 9వ వార్డు సచివాలయాలను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ముగ్గురు పర్యవేక్షణ అధికారుల్ని నియమించింది. పెడన పురపాలికలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్వీ కృష్ణయ్యకు ప్రధాన బాధ్యతలు అప్పగించారు. ఆయన సచివాలయ ఉద్యోగుల హాజరు తదితర వ్యవహారాలను పర్యవేక్షిస్తారు. సచివాలయ ఉద్యోగుల పనితీరు పర్యవేక్షించే బాధ్యతలను జూనియర్ అసిస్టెంట్ టి.రాజేశ్వరరావుకు అప్పగించారు. సాంకేతిక పర్యవేక్షణకు 6వ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి పామర్తి జీవధర్మను నియమించారు. ప్రభుత్వ పథకాల అమలు, ఆన్‌లైన్‌లో సాంకేతికంగా ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారం తదితర విధులను ఈయన నిర్వర్తిస్తారు. పురపాలిక రీజినల్ డైరెక్టర్ గురువారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత రామాంజనేయులుకు రిపోర్ట్ చేసి బాధ్యతలు చేపట్టారు. త్రీటైర్ విధానంలో భాగంగా ఈ నియామకాలు జరిగాయి.

శిథిల భవనం.. కూల్చేస్తేనే భద్రం..

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

బందరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న శిథిల భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేసేవారు. గత కొంతకాలంగా అలాంటి భవనాలను పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఇటీవల నగరంలోని పలుచోట్ల శిథిల భవనాలు కూలి రోడ్డుపై పడిన ఘటనలతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనాలు కూలిపోయినప్పుడు హడావుడిగా నోటీసులు జారీ చేయడం, ఆ తరువాత వదిలేయడంపై నగరవాసుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పట్టించుకోక... ప్రమాదకరంగా..

బందరు నగరం 50 డివిజన్ల పరిధిలో 2లక్షలకుపైగా జనాభా ఉన్నారు. ఆయా డివిజన్ల పరిధిలో చాలామంది తమ పూర్వీకుల నిర్మించిన శిథిల భవనాల్లోనే నివాసం ఉంటున్నారు. మరి కొందరు శిథిల స్థితికి చేరాయని భవనాలను ఖాళీ చేసి ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఖాళీ భవనాలు కూల్చకుండా వదిలేయడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. నగరంలో ఎక్కడెక్కడ ఎన్ని భవనాలు శిథిలావస్థకు చేరాయి, వాటిలో నివాసం ఉంటున్నారా.. ఖాళీగా ఉన్నాయా అని సచివాలయాల ఉద్యోగులతో పాటు నగర ప్రణాళికా విభాగం సిబ్బందితో కలిసి సర్వే నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వం స్పందించకపోవడంతో అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. అన్నీ ప్రమాదకరంగా మారాయి.

అనేకచోట్ల అంతే..

◆ ఇటీవల దుర్గామహల్ సెంటరులో రోడ్డు పక్కన ఓ శిథిల భవనం కూలి రోడ్డుపై పడడంతో అక్కడున్న వాహనాలు దెబ్బతిన్నాయి. నిత్యం రాకపోకలు సాగించే రహదారిలో అలా జరగడం, ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గొడుగుపేట, చింతగుంటపాలెం తదితర ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన భవనాలు వర్షాల కారణంగా కూలిన ఘటనలు ఉన్నాయి. నగరంలో 40కి పైగా భవనాలు శిథిలావస్థకు చేరినట్లు గుర్తించిన అధికారులు యజమానులకు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం వాటి సంఖ్య మరింత పెరిగిందని అధికారులే చెబుతున్నారు.

◆ జవ్వారుపేట సెంటరులో రోడ్డు పక్కన ఓ భవనం శిథిల స్థితికి చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.

◆ చింతగుంటపాలెంలో ప్రధాన రహదారి పక్కన ఓ శిథిల భవనం పైకప్పు కూలిపోయి, గోడలు ఏ క్షణాన కూలిపోతాయో అన్నట్టుగా ఉంది. అర్బన్ బ్యాంకు ఎదురు వీధిలో మరో భవనం కూలడానికి సిద్ధంగా ఉంది.

◆ బలరామునిపేటలో రామాలయం సమీపంలో ఓ భవనం ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లుగా ఉంది. ఇలాంటి భవనాలను ఆర్‌అండ్‌బీ అధికారులు, నగరపాలకసంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పరిశీలించి కూల్చివేయాలని ధ్రువీకరించాల్సి ఉంది. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

చింతగుంటపాలెంలో కూలడానికి సిద్ధంగా..

బీసీ సంఘ అధ్యక్షుడిగా రామాంజనేయులు

గూడూరు, న్యూస్‌టుడే: బీసీ సంఘ గూడూరు మండల అధ్యక్షులుగా గూడూరుకు చెందిన బచ్చుల రామాంజనేయులు నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శౌంఠి నాగరాజు ఆదేశాలతో జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు, బొల్లా ఫణిబాబులు ఉత్తర్వులు జారీ చేశారని రామాంజనేయులు తెలిపారు. మండలంలో బీసీల సమస్యల పరిష్కారంతో పాటు సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫైలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

గూడూరు, న్యూస్‌టుడే: ఫైలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్లవోలు పీహెచ్‌సీ వైద్యులు డా. తరుణ్‌శంకర్, రూపశ్రీలు అన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆదేశాలతో గురువారం రాత్రి మండల పరిధిలోని పోలవరం గ్రామంలో ఫైలేరియా నిర్ధారణ పరీక్షల నిమిత్తం రక్తనమూనాలు సేకరించారు. ఎంపీహెచ్‌ఈవో తాతబ్బాయి, వైద్య సిబ్బంది సింధూజ, రాజాహరిగోపాల్, సుబ్రహ్మణ్యం, శిరీష, సోవమ్మ, భార్గవరి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ రక్త నమూనాలు సేకరించారు.

పేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

పెడన, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హత సాధించిన 21 మందికి రూ.14.88లక్షలను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గురువారం చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. స్థానిక తోటమూల కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా ఉంటూ వైద్య ఖర్చులకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలన్న లక్ష్యంగా ఇప్పటివరకు దాదాపు రూ.5కోట్ల వరకు నియోజకవర్గంలో పంపిణీ చేశామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకం వరం లాంటిదని స్పష్టం చేశారు. కూటమి నేతలు బొడ్డు వేణుగోపాలరావు, అర్జా నగేశ్, యక్కల శ్యామలయ్య తదితరులు పాల్గొన్నారు. ● అంతకుముందు నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సఖి వన్‌స్టాప్ సెంటర్ సందర్శన

బాలికల వివరాలు తెలుసుకుంటున్న మహిళా కమిషన్ సభ్యురాలు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భాస్కరపురంలో నిర్వహిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు బూసి వినీత గురువారం సందర్శించారు. ఓఎస్‌సీ సిబ్బంది సమక్షంలో కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించారు. బాలురు, బాలికల వివరాలు తెలుసుకున్నారు. రిజిస్టర్లు, కేసు వివరాలను పరిశీలించారు.

అనర్గళంగా ఉపన్యాసం.. విరబూసిన చైతన్యం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో గురువారం ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించగా వివిధ తరగతుల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చరవాణి అవసరం, అధికంగా వినియోగిస్తే తలెత్తే సమస్యలు తదితర అంశాలపై ఉపన్యసించి ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో ఎండీ షఫీ (9వ తరగతి), ఆర్.హాసిత (7వ తరగతి), ఫాతిమా(6వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ సీహెచ్ సాయిసుధీర్, క్లస్టర్ ప్రిన్సిపల్ ఎస్.శ్రీనివాసరావు, అకడమిక్ డీన్ బి.శ్వేత, ఏవో వి.రవికుమార్, పోటీ పరీక్షల ఇన్‌ఛార్జి కాగిత శంకరసాంబశివరావు తదితరులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ చాటుకోవడానికి పోటీలు వినియోగించుకోవాలని సూచించారు. ఈనాడు సంస్థలు విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలతో ప్రిన్సిపల్, ఏవో తదితరులు

రోశయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య నేతలు

రాజనీతిజ్ఞుడు రోశయ్య

పెడన, న్యూస్‌టుడే: నిష్కలంక ప్రజా జీవితానికి ఉమ్మడి ఏపీ మాజీ సీఎం దివంగత కొణిజేటి రోశయ్య ప్రతిరూపమని పలువురు ఆర్యవైశ్య సంఘ నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత నేత 4వ వర్ధంతి సందర్భంగా గురువారం పెడనలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ నేతలు కొల్లూరి సత్యనారాయణ, కొల్లిపర పూర్ణప్రదీప్, ఉదయగిరి గోపాల్, భవిరిశెట్టి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. రోశయ్య అలంకరించిన ప్రతి పదవిని సమర్థంగా నిర్వర్తించి రాజనీతిజ్ఞుడిగా ప్రఖ్యాతి గడించారని శ్లాఘించారు.

ఖాళీ స్థలాలు.. అయ్యాయ్ తటాకాలు..

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు మురుగు తటాకాలుగా మారాయి. ఆర్టీసీకాలనీ, లక్ష్మణరావుపురం, నిజాంపేట, బలరామునిపేట, హౌసింగ్‌బోర్డుకాలనీ, ఈడేపల్లి తదితర ప్రాంతాల్లో అనేక మంది తమ స్థలాలను ఖాళీగా వదిలేయడం, అవి పల్లంగా ఉండటంతో మురుగు అంతా వచ్చి అక్కడకు చేరుతుంది. రాత్రయితే చాలు దోమల దాడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్ల మధ్య ఇలా..

పైడమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం

పెడన, న్యూస్‌టుడే: పెడన గ్రామదేవత పైడమ్మ అమ్మవారి వార్షికోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 14 వరకు 11 రోజులు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉత్సవ క్రతువులో భాగంగా గత నెల 26న మచిలీపట్నం అలంకరణ కోసం వెళ్లిన పైడమ్మ వారిని ఆ క్రతువు పూర్తయిన అనంతరం గురువారం అక్కడి నుంచి ఊరేగింపుగా మేళతాళాలతో అర్ధరాత్రి దాటిన తర్వాత పెడన తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారు మచిలీపట్నంలో భక్తుల జయజయ ధ్వానాల మధ్య నగరోత్సవం చేశారు. అర్ధరాత్రి పెడన వచ్చిన పైడమ్మ వారిని మెట్టినింటి దాసు వంశీయులు, పుట్టినింటి తోట వంశీయుల ఇంటికి తీసుకెళ్లి అక్కడ సంప్రదాయ రీతిలో ఆచారం ప్రకారం పూజలు నిర్వహించి శుక్రవారం ఉదయం అమ్మవారిని ఆలయంలోకి ప్రవేశ పెడతారు. ఇక్కడ నుంచి భక్తుల రాక మొదలవుతుంది. ఉత్సవాల సందర్భంగా స్థానిక కాపులవీధి భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం భారీ స్థాయిలో వేడుకలను నిర్వహించనున్నారు. సంప్రదాయరీతిలో 11 శిడిబండ్ల(ప్రభలు)తో కాపులవీధి భక్తులు ఆలయానికి తరలివెళ్తారని పురప్రముఖుడు చందన నారాయణరావు చెప్పారు. భక్తులకు త్వరితగతిన దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేశామని, ఇతర ఆలయాల సిబ్బందిని ఇక్కడ నియమించామని ఈవో గోవాడ వెంకట కృష్ణారావు చెప్పారు.

12వ వార్డులో ఉత్సవ స్వాగత ఫ్లెక్సీలు

ఉచిత న్యాయసహాయాన్ని వినియోగించుకోవాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పేదలకు అందిస్తున్న ఉచిత న్యాయసహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. గురువారం ఆయన గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని కొండలమ్మ తల్లిని దర్శించుకున్నారు. తిరిగి బందరు వస్తున్న సమయంలో వివిధ ప్రాంతాల్లో రహదారులపై ధాన్యం ఆరబెట్టిన రైతులతో మాట్లాడి అందుతున్న ధర, దిగుబడి తదితర అంశాలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. ఎరువులు, పురుగు మందులు, వివిధ పరికరాల కొనుగోలు సమయంలో రసీదు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి సేవాలోపాలు ఉన్నా సంస్థను సంప్రదిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య

ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోండి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా పెయ్య దూడలను ఉత్పత్తి చేసే వీర్య నాళికలను రాయితీపై రూ.150కి అందిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎస్.నాగభూషణబాబు తెలిపారు. పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దీనిని వినియోగించడం ద్వారా పెయ్య దూడలు పుడతాయని పేర్కొన్నారు. తద్వారా భవిష్యత్తులో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుందన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. గురువారం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఆ శాఖ వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ముంజులూరు, తదితర గ్రామాల్లో పెయ్య దూడలను పరిశీలించారు. ముంజులూరు గోపాల మిత్ర వీరబాబును ఆయన అందించిన సేవలకుగాను అభినందించారు. పశువైద్యురాలు వేమూరి స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే బందరు డిపోనకు గుర్తింపు

డీఎంకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న జిల్లా ప్రజారవాణా శాఖాధికారి వెంకటేశ్వర్లు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఉద్యోగులు అందరి సహకారంతో మచిలీపట్నం డిపోకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా ప్రజారవాణా శాఖాధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు అన్నారు. సెప్టెంబరులో బందరు డిపో జీరో బ్రేక్‌డౌన్‌తో రాష్ట్రంలో తన ప్రత్యేకత చాటుకుందన్నారు. సర్వీసు సమయంలో రహదారి మధ్యలో బస్సులు ఆగకుండా విజయవంతంగా నడిపినందుకు ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ప్రత్యేకంగా ప్రశంసాపత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఆ పత్రాన్ని గురువారం గ్యారేజీలోని మెకానిక్‌ల సమక్షంలో డిపో మేనేజర్ టి.పెద్దిరాజుకు అందజేశారు.

మద్యం దుకాణంలో చోరీ

పెడన, న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారిపై మండలంలోని బల్లిపర్రు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి తెగబడ్డారు. ఈ రహదారి పక్కగా ఉన్న ఒక మద్యం దుకాణంలోకి పక్కడోరు నుంచి ప్రవేశించి ముందుగా సీసీ కెమెరాల డీవీఆర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత నగదు బాక్స్‌ను తెరిచి కొంత మొత్తం అపహరించారు. కొన్ని ఖరీదైన మద్యం బాటిళ్లతో అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న పెడన ఎస్సై గంట్ల సత్యనారాయణ గురువారం ఉదయం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జాతీయ రహదారిపై గతంలో నందమూరులో ఈ తరహా చోరీలు జరిగాయి. ఫొటో స్టూడియోలోకి ప్రవేశించి ఖరీదైన కెమెరాలను అపహరించారు.

బంటుమిల్లి: జ్యోతుల ఊరేగింపులో భవానీలు

బంటుమిల్లిలో సాయిబాబా

వైభవంగా జ్యోతుల ఊరేగింపు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: శ్రీకనకదుర్గమ్మవారి దేవస్థానం వద్ద భవానీల ఆధ్వర్యంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం జానకిరామపురంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం నుంచి బంటుమిల్లి కనకదుర్గమ్మవారి ఆలయం వరకు భక్తులు, భవానీలు జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. .

వైభవంగా దత్త జయంతి: దత్త జయంతి సందర్భంగా బంటుమిల్లిలోని శ్రీ షిరిడీసాయి బాబా మందిరంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. దత్తాత్రేయుడి చిత్రపటంతో తెల్లవారుజామున నగర సంకీర్తన చేశారు.

నేటితో ముగియనున్న పంచరాత్ర మహోత్సవాలు: కృత్తివెన్ను, న్యూస్‌టుడే: శ్రీఅభయాంజనేయస్వామి పంచరాత్ర మహోత్సవాలు శుక్రవారంతో ముగియనున్నాయి. ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమం జరగనుంది.

మాట్లాడుతున్న రామకృష్ణ, పార్టీ నాయకులు

‘పేర్ని తీరు మార్చుకో’

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి, వైకాపా నాయకులు పేర్ని వెంకట్రామయ్య(నాని) తన ఉనికి చాటుకునేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ జనసేన నాయకులు ధ్వజమెత్తారు. జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ పేర్నితో పాటు వైకాపా నాయకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్‌కల్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై, గ్రామీణ యువత, గిరిజన వర్గాల జీవనోపాధిపై దృష్టి పెడితే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కోనసీమ గురించి పవన్ చేసిన వాఖ్యలను వక్రీకరించి విమర్శలు చేస్తూ రాక్షసానందం పొందడం సిగ్గుచేటన్నారు. పేర్ని ఎన్ని వెటకారపు విమర్శలు చేసినా వైకాపాకు రాజకీయ భవిష్యత్తు శూన్యం అన్న విషయం తెలుసుకుంటే మేలన్నారు. కష్టార్జితంతో సంపాదించుకున్న కోట్లాది రూపాయలను సమాజం కోసం ఖర్చు చేసే పవన్ గురించి మాట్లాడే అర్హత రాజకీయ ముసుగులో కోట్లు కూడబెట్టుకున్న వైకాపా నాయకులకు లేదన్నారు. ఇప్పటికైనా తీరుమార్చుకోవాలంటూ హితవు పలికారు. పార్టీ నాయకులు గళ్లా తిమోతి, గడ్డం రాజు, వంపుగడల చౌదరి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసి, సొంత ఆస్తులు సమకూర్చుకున్న వైకాపాకు ప్రజలు గుణపాఠం చెప్పినా పద్ధతులు మార్చుకోకపోవడం హేయమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పినిశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర మరువని అపూర్వ గాయకుడు ఘంటసాల

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు చరిత్ర మరువలేని అపూర్వ గాయకులంటూ పలువురు వక్తలు కొనియాడారు. ఘంటసాల జయంతిని పురస్కరించుకుని గురువారం ప్రధాన పార్కు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ పక్షాలకు చెందిన ఫణికుమార్, గోపు సత్యనారాయణ, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, హరికృష్ణ, సురేష్ తదితరులు మాట్లాడుతూ సినీ ప్రపంచంలో ఘంటసాల తన మధురగాత్రంతో మకుటం లేని మహారాజుగా వెలుగొందారన్నారు. ఆయన స్వరం నుంచి వెలువడిన భగవద్గీత, భక్తిగీతాలు, జానపదులు, దేశభక్తి, సినీగేయాలు నిత్యనూతనంగా నిలుస్తున్నాయన్నారు. పలువురు ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పించిన వివిధ పక్షాల నాయకులు

నివాళులు అర్పిస్తున్న రవికుమార్ తదితరులు

తెలుగు చలనచిత్రసీమలో తొలిగా ప్రఖ్యాతిగాంచి..

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఘంటసాల గానం అజరామరమని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ అన్నారు. నగరంలోని జిల్లా గ్రంథాలయంలో ఘంటసాల జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్రసీమలో తనగానంతో ప్రత్యేక ఖ్యాతిని పొందిన తొలితరం గాయకుడు ఘంటసాల అన్నారు. ఆయనతో పాటు ఉపగ్రంథాలయ అధికారి బీరం వెంకటరవణ తదితరులు ఘంటసాల చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు బి.విజయ్ కుమార్, ఐవీ రామారావు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి అధికారులంతా సహకరించండి

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: అధికారులంతా మండలాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని, ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లాలని ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి గరుడప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై పురోగతి ఉండాలని, లేకపోతే ఈ సమావేశానికి అర్థంలేదని ఎంపీపీ అన్నారు. ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గ్రామాలకు సరఫరా అయ్యే తాగునీరు మురికిగా ఉంటోందని, శుద్ధి చేసిన తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరాశాఖ ఏఈ నాగేశ్వరరావును ఆదేశించారు. జడ్పీటీసీ రత్నకుమారి, ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావు, తహసీల్దార్ లక్కాప్రగడ శశికుమార్, వైస్ ఎంపీపీలు రేవు సత్యనారాయణ, గూట్ల నిరోషా, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ తదితరులు

ఎక్సైజ్ దాడుల్లో 7.75 లీటర్ల సారా స్వాధీనం

కరఅగ్రహారం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: విజయవాడ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మచిలీపట్నం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుధాకర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు గురువారం పెదకరఅగ్రహారంలో నిర్వహించిన దాడుల్లో 7.75 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన పరసా రాజు వద్ద నాటుసారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.రామశేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ కృష్ణా జిల్లా, పెడన సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా గూడూరు మండలం, ఆకులమన్నాడు కాపురస్తులు ప్రస్తుతం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు శ్రీ ఎజ్జు కేశవరావు గారి కుమారుడు ఎజ్జు శివాజీ గారి అధ్యక్షతన ఉన్న ఆకులమన్నాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్ కృష్ణా జిల్లా, పెడన సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామ కాపురస్తులు మద్దుల నాగ వెంకట మహాలక్ష్మీ ప్రసాద్ గారి కుమారుడు మద్దుల దినేష్ గారి వారికి ఆర్థిక అవసరాలు రీత్యా డబ్బులు అవసరమై ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని అమ్మజూపగా నా క్లయింట్ సదరు వారి వద్ద ది. 24-11-2025న షెడ్యూల్ దాఖలా ఆస్తిని విక్రయ అస్వాధీన అగ్రిమెంట్ ద్వారా రూ. 35,00,000/- (అక్షరాల ముప్పది ఐదు లక్షల రూపాయలకు) కొనుగోలు చేసి ధరావత్తులో రూ. 2,00,000/- అడ్వాన్సుగా ఇచ్చి అస్వాధీన అగ్రిమెంట్ పొందినారు. కావున షెడ్యూల్ దాఖలా ఆస్తిపై అన్యులు గాని, యావత్తు ప్రజానీకం గాని ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో నేరుగా నా క్లయింట్లకు గాని లేదా నాకు గాని తమ అభ్యంతరాలు తెలియజేయగలరు. అట్లు అభ్యంతరాలు ఏమియు రానియెడల ఈ షెడ్యూల్ దాఖలా ఆస్తి నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింట్ సదరు అమ్మకందారుల నుండి సరియగు క్రయ దస్తావేజు వ్రాయుంచుకొనగలరు. సదరు గడువు తీరిన దర్మిలా వచ్చు అభ్యంతరాలు నా క్లయింట్‌ను బాధ్యుడు చేయజాలవు అని ఇందుమూలముగా తెలియచేయడము అయినది.
షెడ్యూల్ ఆస్తి: కృష్ణా జిల్లా పెడన సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామంలో గల ఆస్తి ఆర్.సి.సి. డాబా గృహము, మూడు షాపులు, టాయిలెట్స్, కరెంటు సర్వీస్ నెం, మంచినీటి పంపు-1తో సహా ఇంటికి సంబంధించిన యావత్తు కలప సామాన్లు సహా 220.70 చ.గ.కి **హద్దులు: తూర్పు:** బాల భాస్కర్ వీవర్స్ సొసైటీ వారి స్థలం, **దక్షిణం:** పెడన - గూడూరు రోడ్, **పడమర:** ఈ క్రయాస్తి తాలూకు ఇంటి గోడ అవతల ప్రత్తిపాటి వీరబాబు గారి షాపు గోడ, **ఉత్తరం:** బాల భాస్కర్ వీవర్స్ సొసైటీ వారి స్థలం. పై హద్దుల మధ్య 220.70 చ.గ. సర్వ హక్కులతో.
కన్నంరెడ్డి శ్రీమన్నారాయణ మూర్తి, లక్ష్మీశెట్టి క్రుపామణి
న్యాయవాదులు, 16/448, మాచవరం మెట్టు, మచిలీపట్టణం, సెల్: 93463 12022
విజయవాడ, తేది 04-12-2025.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

సిమెంట్ బల్లల వితరణ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో రూ.1.5 లక్షల విలువైన 28 సిమెంట్ బల్లలను జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద గురువారం ఏర్పాటు చేశారు. బాలుర జడ్పీ పాఠశాల క్రీడా ప్రాంగణం, పోలీసుస్టేషన్, రైతుబజార్, కోర్టు, అగ్నిమాపక కార్యాలయం వద్ద వీటిని ఏర్పాటు చేసినట్లు దాతలు మదుపల్లి బలభద్రమూర్తి, శర్మ ప్రసాద్, వీరేశం ప్రసాదరావు, ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, గన్నే వెంకట్రావు, సయ్యద్ లాల్, కృష్ణమోహన్ తెలిపారు.

రైతుబజార్ వద్ద ఏర్పాటు చేసిన బల్లల వద్ద దాతలు

అత్యవసర వైద్యానికి చేయూత

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సకు నగదు లేక ఇబ్బంది పడుతున్న బాపులపాడు మండలం తిప్పనగుంట కు చెందిన ముద్రాల ప్రవీణ్‌కు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అండగా నిలిచారు. ప్రవీణ్‌కు అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాలని, ఇందుకు రూ.4 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో బాధిత కుటుంబం బాపులపాడు డీసీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి రాజేష్ ద్వారా యార్లగడ్డను ఆశ్రయించారు. స్పందించిన ఆయన సీఎం సహాయనిధి కార్యాలయ అధికారులతో మాట్లాడారు. రూ.3 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన పత్రాలను ప్రవీణ్ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

★ కానూరు సనత్‌నగర్‌లో కొన్ని రోజులుగా మురుగు కాలువలో పూడిక తీత పనులు చేయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. కమిషనర్ షేక్ నజీర్ స్పందించి.. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

★ యనమలకుదురు వినాయకనగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ స్పందించి.. సమస్య పరిష్కరించారు. - కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే

బిడ్డకు భరోసా.. పేదలకు ఆర్థిక ప్రయోజనం!

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో దశాబ్ద కాలం కిందట ఏర్పాటు చేసిన నవజాత శిశు సంరక్షణ విభాగం పట్టణ, గ్రామీణ ప్రజలకు ఉపయుక్తంగా ఉంది. దీన్ని ఆధునికీకరించి, అవసరమైన సౌకర్యాలు సమకూర్చితే మరింత మెరుగైన సేవలందించేందుకు అవకాశంగా ఉంటుంది. ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రైవేటు వైద్యశాలల్లో పసి పిల్లలకు అవసరమైన ప్రత్యేక వైద్యం కోసం రూ.వేలు ఖర్చు చేస్తున్న తరుణంలో దీని ద్వారా ఆయా వర్గాలు ప్రయోజనం పొందే వీలుంటుంది.

నవజాత శిశువులకు వైద్యసేవలందించే వార్మర్ల విభాగం

✦ సీహెచ్‌సీలోని ఎన్‌బీఎస్‌యూ విభాగం ఇక్కడ పుట్టిన బిడ్డలతో పాటు కనుమూరు, వీరంకిలాకు, కపిలేశ్వరపురం, చినఓగిరాల, కాటూరు, తోట్లవల్లూరు, ఉయ్యూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది. ఆయా వైద్యశాలల్లో పుట్టిన పసిపిల్లల ఆరోగ్య అవసరం మేరకు ఇక్కడ చికిత్సలందించవచ్చు. సీహెచ్‌సీలో నెలకు 10 నుంచి 15 కాన్పులు జరుగుతున్నాయి. ఏడు పీహెచ్‌సీల పరిధిలో మరికొన్ని చేస్తున్నారు. వీరితో పాటు ఇళ్ల వద్ద కాన్పులు జరిగిన పిల్లలకు సైతం వైద్య సేవలు అందించవచ్చు.

సీహెచ్‌సీ పరిధిలో: గ్రామాలు:	60
పురపాలక సంఘం:	ఉయ్యూరు
ప్రసూతి విభాగంలో మంచాలు:	10

✦ ఎన్‌బీఎస్‌యూ కేంద్రంలో ఫొటో థెరపీ లైట్లు రెండే ఉన్నాయి. మరో నాలుగు అవసరం. అలాగే సిరంజి పంపుల అవసరం కూడా ఎక్కువగానే ఉంది. సిబ్బంది కొరతతో ఒకేసారి ఎక్కువ మందికి వైద్య సేవలు అందించడం కష్టతరంగా మారుతోంది. తక్కువ బరువుతో పుట్టే వారు, కామెర్ల బారిన పడిన వారికి ఈ విభాగంలో ప్రత్యేక వైద్యం అందిస్తారు. ప్రైవేటు వైద్యశాలలో ఫొటోథెరపీకి రోజుకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఖర్చు అవుతుంది. ఇక్కడైతే ఆ భారం ఉండదు.

పేదలు సద్వినియోగం చేసుకోవాలి

సీహెచ్‌సీలో నవజాత శిశువులకు అవసరమైన అత్యవసర చికిత్సలు వెంటనే అందిస్తున్నాం. పేద, మధ్య తరగతి వర్గాలు సద్వినియోగం చేసుకోవాలి. **-డాక్టర్ పి.మురళి, పిల్లల వైద్యనిపుణుడు, సీహెచ్‌సీ**

మురుగు నిల్వ లేకుండా చర్యలు

కానూరు, న్యూస్‌టుడే: సనత్‌నగర్, పంటకాలువ రోడ్డు, తులసీనగర్-5వ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో ఎక్కడా మురుగు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఉదయం కానూరులోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మహదేవపురం కాలనీ, వృద్ధాశ్రమం, అమరావతి కాలనీ రహదారులు, కల్వర్టు నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ షేక్ నజీర్, అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి

రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పక్కన సర్పంచి గంగారత్నం, ఏఎంసీ ఛైర్మన్ నర్సయ్య తదితరులు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లోని అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రసాదంపాడులో రూ.90 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. అధ్వానంగా మారిన రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, సర్పంచి గంగారత్నం, నాయకులు దిన్ని రామారావు, బాలాజీ, హరికృష్ణ, నాగేంద్ర కుమార్(నాని), రమణ పాల్గొన్నారు.

డీడీవో కార్యాలయం ప్రారంభం

ప్రసాదంపాడు సచివాలయం-3 భవనంలో ఏర్పాటు చేసిన విజయవాడ డివిజన్ డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పంచాయతీ రాజ్ అడిషనల్ కమిషనర్ సుధాకర్‌రావు, డీఎల్‌డీవో నిర్మలజ్యోతి, సర్పంచి గంగారత్నం పాల్గొన్నారు.

కేసరపల్లిలో ప్రజాదర్బార్ నేడు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం మండలం కేసరపల్లిలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ప్రత్యేకాధికారి షేక్ షాహిద్ బాబు తెలిపారు. బుద్ధవరం, అజ్జంపూడి, సావరగూడెం, జక్కులనెక్కలం, గన్నవరం, కేసరపల్లి గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

పాడి రైతు ఆదాయం పెరిగేలా కార్యాచరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పాడి రైతు ఆదాయం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. పాల ఉత్పత్తి పెరగాలంటే రైతులకు పశుపోషణ లాభసాటిగా ఉండాలని, ఆ దిశగానే విజయ డెయిరీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో రెండో విడత బోనస్ పంపిణీలో భాగంగా గురువారం హనుమాన్‌జంక్షన్ క్లస్టర్ పరిధిలోని పాల సంఘాలకు ఆయన చెక్కులు అందించారు.

రైతులకు చెక్కులు అందిస్తున్న చలసాని ఆంజనేయులు

మొత్తం 140 సంఘాలకు రూ.1,58,56,854లు బోనస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే నియోజకవర్గానికో పశువుల వసతిగృహం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించడం శుభపరిణామమన్నారు. దాణా కమిటీ సభ్యుడు పిన్నమనేని లక్ష్మీప్రసాద్, మేనేజర్ మాగంటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సంస్థ గన్నవరం కమిటీ ఛైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ గురువారం తెలిపారు. స్థానిక సివిల్ జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్ నందు సివిల్, రాజీపడదగిన క్రిమినల్, ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఉయ్యూరు మండలం గండిగుంట సచివాలయ ప్రాంగణం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మేలు జరగాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, సర్పంచి గెత్తం అనుపమ, జిల్లా పంచాయతీ అధికారి జె.అరుణ, డీఎల్‌పీవో రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నౌకాదళ సిబ్బంది సేవలు స్ఫూర్తిదాయకం

కానూరు, న్యూస్‌టుడే: భారత నౌకాదళ సిబ్బంది సేవలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఇండియన్ నేవీ డే-2025 సందర్భంగా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నౌకాదళ రక్షణలో సాంకేతికత, ఆవిష్కరణలు ఎంతో ముఖ్యమన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రోవైస్‌ఛాన్సలర్ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ శివరామప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

అనుబంధానికి నాంది.. బాధ్యతకు భరోసా!

కంకిపాడు, ఉయ్యూరు గ్రామీణం-న్యూస్‌టుడే

విద్యాశాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్-టీచర్స్' సమావేశం మంచి ఫలితాలనిస్తుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో జులైలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించగా.. విజయవంతం కావడంతో మరింత ఉత్సాహంతో శుక్రవారం జరగనున్న వేడుకకు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

అజెండా ఇదీ..: ఆరు నెలల కిందట నిర్వహించిన సమావేశంలో తల్లిదండ్రులు ప్రస్తావించిన సమస్యలు, సూచనలు ఎంత వరకు అమలయ్యాయి. ☛ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత, గతేడాది, ఇప్పటి పరిస్థితి. ☛ ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షల ఫలితాలపై నివేదిక, మదింపు. ☛ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ. ☛ విద్యాబోధన, పథకాల అమలుపై సమీక్ష. ☛ విద్యార్థుల గైర్హాజరుతో ఎదురవుతున్న ఇబ్బందులపై తల్లిదండ్రులకు అవగాహన. ☛ సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, మెనూపై విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలు వ్యక్తీకరణ. ☛ మౌలిక వసతుల కల్పన, క్రీడా ప్రాంగణాలు, విద్యేతర అంశాలపై శిక్షణ. ☛ ఏకరూప దుస్తులు, బ్యాగులు తదితర విద్యాసామగ్రి నాణ్యతపై అభిప్రాయాలు. ☛ చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేత. ☛ 90-100శాతం హాజరుకలిగిన విద్యార్థులకు అభినందన. ☛ ఉన్నత స్థితికి ఎదిగిన పాఠశాల పూర్వ విద్యార్థులపై అవగాహన, స్ఫూర్తిదాయక అంశాల ప్రస్తావన. ☛ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధం.

నియోజకవర్గంలో..:

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య:	సుమారు 15వేలు
జడ్పీ పాఠశాలలు:	25
ఎంపీపీ, ఎంపీపీ యూపీ:	72
ఉర్దూ:	6

సీతారామా.. నీ ఆలయం ఎవరికీ పట్టదేమీ?

దాదాపు వందేళ్ల క్రితం నిర్మించిన దేవాలయమది. నూజివీడు జమీందార్ల సంకల్పంతో ఇక్కడ ఏర్పాటైంది. ఆలయ నిర్వహణకు, ధూప దీప నైవేద్యాలకు ఎలాంటి లోటు లేకుండా ఆలయ నిర్మాణకర్తలు పదెకరాల పొలం రాసిచ్చారు. కాలక్రమంలో దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లింది. దీంతో నిర్వహణ మరింత మెరుగుపడుతుందనుకుంటే, ఇందుకు విరుద్ధంగా నానాటికీ అధ్వానంగా తయారైంది బాపులపాడు మండలం కానుమోలు శ్రీసీతారామస్వామి గుడి పరిస్థితి.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

బ్రిటిష్ కాలంలో కానుమోలు కీలక వర్తక ప్రాంతంగా ఉండేది. దీంతో ఇక్కడ పలు దేవాలయాలు నిర్మించారు. నూజివీడు జమీందార్ల చేయూతతో వీటి నిర్వహణ మెరుగ్గా ఉండి, భక్తుల రాకతో నిరంతరం కళకళలాడుతూ ఉండేవి. ఈ క్రమంలో ఓ వెలుగు వెలిగి భక్తుల ఆదరణ పొందిన సీతారామస్వామి ఆలయం ప్రస్తుతం వెలవెలబోతోంది. స్వామివారి సేవలు, ఉత్సవాలు గత వైభవంగానే మిగిలిపోయాయన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

బీటలు వారిన ప్రహరీ

అరుదుగా స్వామి దర్శనం.. గత కొంతకాలంగా భక్తులకు స్వామి దర్శన భాగ్యం అరుదుగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పలు ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకుడే ఇక్కడా ఉదయం, సాయంత్రం ధూప దీప నైవేద్యాలు సమర్పించి వెళ్తున్నారు. ఆ తర్వాత స్వామివారు, ఇతర దేవతామూర్తులు కొలువై ఉన్న మందిరాలకు తాళం వేస్తున్నారు.

బయటపడ్డ వివాదాలు.. దేవస్థానం నిర్మాణ సమయంలోనూ, అనంతరం నిర్వహణలోనూ కొన్ని కుటుంబాలు కీలకపాత్ర పోషించాయి. ఇటీవల కాలంలో వీరికి సముచిత గౌరవం ఇవ్వడంలో, వారి ద్వారా సమకూరిన ఆభరణాలను ప్రత్యేక సందర్భాల్లో అలంకరించడంలో అర్చకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఇవి తారాస్థాయికి చేరి బహిర్గతమయ్యాయి.

జీర్ణోద్ధరణ అత్యవసరం : ప్రస్తుతం ఈ ఆలయం జీర్ణోద్ధరణ దశకు చేరుకుంది. ప్రహరీ బీటలు వారి, రంగులు వెలసిపోయి, గుడి ప్రాంగణంలో ఫ్లోరింగ్ కుంగిపోయి అధ్వానంగా తయారైంది. గతంలో గ్రామస్థులు చొరవ తీసుకుని దాతల సాయంతో తూర్పు, ఉత్తర గోపురాలను బాగు చేయించారు. ఇటీవల ఆలయ నిర్వాహకులకు, దేవాదాయశాఖకు సమన్వయం లోపించడంతో ఎవరూ ముందుకు రావడం లేదు. దీనిపై ఆలయ ఈవో కృష్ణకిశోర్‌ని 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టానని, ఆలయ నిర్వహణ మెరుగుపడేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

క్లిష్టమైన కార్డియో కేసులకు నైపుణ్యంతో చికిత్సలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: గత పదేళ్లలో అత్యధిక సక్సెస్ రేట్‌తో 15 వేల కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ చికిత్సలు చేసి కామినేని హాస్పిటల్ విజయప్రస్థానంలో మరో కీలక మైలురాయి అధిగమించిందని ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఎన్ పవన్‌కుమార్ అన్నారు. మొగల్రాజపురంలోని ఓ హోటల్లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్డియాలజీ విభాగంలో ముగ్గురు అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, ఇద్దరు కార్డియోథొరాసిక్ సర్జన్ల బృందం.. క్లిష్టమైన కేసులకు అత్యంత నైపుణ్యంతో చికిత్సలు చేస్తోందన్నారు. సర్జన్లు డాక్టర్ సురేశ్, డాక్టర్ భరత్‌లు మాట్లాడుతూ శస్త్రచికిత్సల్లో అత్యాధునిక సాంకేతిక వినియోగించడం వల్ల రోగులు వేగంగా కోలుకుంటున్నారన్నారు. ఓపెన్ హార్ట్, బైపాస్ శస్త్రచికిత్సలు, వాల్వ్ రీప్లేస్‌మెంట్, బాల్య హృదయ సమస్యలకు చికిత్సలు అందజేస్తున్నామన్నారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు కల్యాణ్, అర్చన, క్లస్టర్ హెడ్ పి.సునీల్‌కుమార్, మార్కెటింగ్ హెడ్ రమణారావుపాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ పవన్‌కుమార్

నేటి నుంచి నేషనల్ లీగ్ ఫెస్ట్-2025

కానూరు, న్యూస్‌టుడే: వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాలలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జస్టిస్ చల్లా కొండయ్య మెమోరియల్ సిద్ధార్థ 4వ నేషనల్ లీగ్ ఫెస్ట్-2025 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ చెన్నుపాటి దివాకరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మూట్ కోర్టు, రీసెర్చర్ టెస్టు, లీగల్ క్విజ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వందకుపైగా కళాశాలల విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు.

కలశజ్యోతులతో ఉత్సవం

కంకిపాడులో భవానీల ప్రదర్శన, అమ్మవారి ఊరేగింపు

మద్దూరు-కాసరనేనివారిపాలెం కరకట్టపై దుర్గమ్మ స్వరూపం

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడులో గురువారం రాత్రి భవానీదీక్షధారులు కలశజ్యోతులతో గ్రామోత్సవం నిర్వహించారు. కనకదుర్గమ్మ స్వరూపాన్ని ఊరేగించారు. అనంతరం శివాలయంలో భవానీలకు భిక్ష ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. * పౌర్ణమిని పురస్కరించుకుని భవానీ దీక్షధారులు మద్దూరు-కాసరనేనివారిపాలెం కరకట్టపై నిర్వహించిన కలశజ్యోతుల ఉత్సవం భక్తులను ఆకట్టుకుంది. దుర్గమ్మ స్వరూపాన్ని ప్రత్యేక రథంపై ఊరేగించారు. అమ్మవారి నామస్మరణతో కరకట్ట మార్మోగింది..

ఘనంగా దత్త జయంతి

గండిగుంట (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట దత్త ఆశ్రమంలో గురువారం దత్త జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. హోమాలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

గండిగుంటలో స్వామివారికి పూజలు

రోశయ్యకు ఘన నివాళి

రోశయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. హనుమాన్‌జంక్షన్‌లోని ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలోని రోశయ్య విగ్రహానికి నాయకులు కొనకళ్ల రాజశేఖర్, కాళీ వరప్రసాద్, రూపాశంకర్, మిట్టపల్లి పద్మలత, నార్కిమిలి ప్రసాద్, చామర్తి రాంబాబు, వెచ్చా వెంకటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేశారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం ఆరుగొలను వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. పోలీసుల కథనం మేరకు.. ఉయ్యూరు మండలం గురజాడకు చెందిన మన్నెం సురేష్(31) కొంతకాలం నుంచి బాపులపాడులో నివాసం ఉంటూ, అల్యూమినియం పరికరాల తయారీ పనిచేస్తున్నాడు. గురువారం ద్విచక్ర వాహనంపై ఆరుగొలను వైపు నుంచి జంక్షన్ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో సురేష్ తల ఛిద్రమై అక్కడికక్కడే చనిపోయాడు. ప్రమాద స్థలానికి ఎస్సై వి.సురేష్ చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

ఉయ్యూరు గ్రామీణం: మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాన్ని పాడుచేసుకోవద్దని ఉయ్యూరు రూరల్ ఎస్సై సురేశ్‌బాబు అన్నారు. ఆ మేరకు ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని కోరారు.

ద్వితీయ వర్ధంతి

ప్రేమ, మంచితనం, మమతానురాగాలకు మారుపేరుగా నిలచి మా ఉన్నతికి అహర్నిశలు కృషిచేసిన శ్రీమతి కాసరనేని సతీ అనసూయ గారు మా నుండి దూరమై 2 సం॥లు గడచిననూ మీ మధుర స్మృతులు మా వెన్నంటే ఉన్నాయి. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

జననం 2-8-1982 మరణం 5-12-2023

శ్రీమతి కాసరనేని సతీ అనసూయ గారు

తెలుగుదేశం పార్టీ నాయకురాలు, వణుకూరు

భర్త: కాసరనేని మురళి Ex. సర్పంచ్,

Ex. A.P. రాష్ట్ర MPTCల సంఘం అధ్యక్షులు, వణుకూరు. Cell: 93921 20399

మామగారు: కాసరనేని గోపిచంద్ (లేటు) - అత్తగారు: కాసరనేని కల్పనావతి

కుమారుడు: కాసరనేని పంకజ్ దత్తా కుమార్తె: కాసరనేని చారుమతి

తండ్రి: తలశిల పూర్ణచంద్రరావు - తల్లి: తలశిల రాజ్యలక్ష్మి

ప్రకటన

నా క్లయింట్ డోర్ నెం. 74-27-27, Plot No. 45, 2nd floor, ఓమ్ నిలయం, వెలగపూడి వారి స్ట్రీట్, స్వామి అయ్యప్పనగర్, విజయవాడ వాస్తవ్యులైన శ్రీ వల్లూరి దొరయ్యా గారి కుమారుడు వల్లూరి శేషగిరి మరియు ఇతరుల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

నా క్లయింట్లు దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని కృష్ణా జిల్లా, డోర్ నెం. 4-186, పెనమలూరు గ్రామము, ప్రస్తుత నివాసం తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ వాస్తవ్యులైన శ్రీ లేటు తాతినేని వెంకట కోటేశ్వరరావు గారి కుమార్తె మరియు లేటు ముత్తలూరు నరసింహులు గారి భార్య అయిన శ్రీమతి ముత్తలూరు జయశ్రీ మరియు వీరి కుమార్తె అయిన శ్రీమతి సింగమనేని సబల గార్ల వద్ద నుండి దిగువ షెడ్యూల్ ఆస్తులను క్రయము చేయదలచి కొంత సొమ్మును బయానాగా చెల్లించి అగ్రిమెంట్ చేసుకొని ఉన్నారు. సదరు దిగువ షెడ్యూల్ ఆస్తులను లేటు ముత్తలూరు నరసింహులు గారి భార్య అయిన శ్రీమతి ముత్తలూరు జయశ్రీ గారి తండ్రి గారు మరియు వీరి కుమార్తె అయిన శ్రీమతి సింగమనేని సబల గారి తాత గారైన లేటు శ్రీ తాతినేని వెంకట సుబ్బయ్య గారి కుమారుడు శ్రీ తాతినేని వెంకట కోటేశ్వరరావు ...

B.V.SATISH, Advocate,
D.No. 40-7-28, 1st Floor, Behind South Indian Bank, Mogharajpuram,
Vijayawada-520 010, Mob: 93939 92979, 92904 26012.

(c) eenadu

గుడివాడ

●గుడివాడ ●పామర్రు ●అవనిగడ్డ

ప్లాస్టిక్ విక్రయాలు నిషేధం

ప్లాస్టిక్ కవర్లను పరిశీలిస్తున్న దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పురపాలక సంఘంలో పూర్తిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించామని, ఎవరైనా ప్లాస్టిక్ సంచులు, వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పురపాలక సంఘ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. పురపాలక శానిటరీ సిబ్బంది గురువారం ప్లాస్టిక్ సంచుల విక్రయాలపై దాడులు నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం మొలకెత్తుతోంది... రైతుల్ని కనికరించండి

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రతీ ధాన్యపు గింజా కొంటామని చెబుతున్నారని, కానీ సకాలంలో రైతు మిల్లులకు చేరక రోడ్ల పైనే ధాన్యం నిల్వలు ఉండి వర్షాలకు మొలకెత్తుతోందని గుడివాడ వైకాపా నాయకుడు ఆర్‌సీపీ రెడ్డి పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో రైతు మిల్లులకు సకాలంలో ధాన్యం చేరక మొలకెత్తిన ధాన్యాన్ని గురువారం ఆయన పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. తక్షణం రైతులను తేమ శాతం పేరుతో దోచుకుంటున్న దళారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మొక్క వచ్చిన ధాన్యం చూపుతున్న ఆర్‌సీపీ రెడ్డి

శ్రీకొండలమ్మ ఆలయంలో చండీ హోమం

హోమంలో జడ్జి రామకృష్ణయ్య కుటుంబీకులు, ఛైర్మన్ మోహన్

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థానంలో గురువారం మార్గశిర మాస పౌర్ణమిని పురస్కరించుకుని చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, మచిలీపట్నం సీనియర్ సివిల్ జడ్జి కేవీ.రామకృష్ణయ్య, ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్, సభ్యులు వడ్లమాని రవీంద్రబాబు, కళ్లేపల్లి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణయ్య కుటుంబ సభ్యులతో అమ్మవారికి పూజలు చేశారు.

అసంపూర్తిగా మిగిలిన షాదీఖానా!

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

గుడివాడలోని ముస్లింలకు ఎంతో ఉపయోగకరమైన షాదీఖానా భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఏళ్ల తరబడి ఈ నిర్మాణ పనులు ఆగిపోవడంతో కట్టడాలపై పిచ్చిమొక్కలు పెరిగిపోయి పురాతన భవనంగా కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. గతంలో రెండంతస్తుల భవన నిర్మాణానికి రూ.96లక్షల వ్యయ అంచనాలతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. తొలి విడత నిధుల మంజూరులో భాగంగా రూ.20 లక్షలు విడుదలయ్యాయి. ఆ మేరకు గుత్తేదారుడు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత వైకాపా అధికారంలోకి రావడం పర్యవసానంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. గుడివాడ నియోజకవర్గంలో ముస్లిమ్ జనాభా ఎక్కువే. పురపాలక సంఘంలోని 10, 11, 12 వార్డులతో పాటు గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెంలో వీరి జనాభా అధికంగా ఉన్నారు. అయితే ఈ షాదీఖానా నిర్మాణ పనులు ఆగిపోవడంతో కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు కల్యాణ మండపాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ మేరకు షాదీఖానా కార్యదర్శి సయ్యద్ మహబూబ్ అలీ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత నిధుల మంజూరు ఆగిపోయిందని, దీంతో పేద ముస్లిం కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారం వచ్చిన నేపథ్యంలో నిధులు మంజూరు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముస్లిం కులపెద్దలు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిశామని, నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

పిల్లర్ల దశలోనే నిర్మాణం

ప్రజా దర్బార్‌లో సమస్యల వెల్లువ

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలు చెబుతున్న అర్జీదారులు

కోడూరు(అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సమస్యలపై పలువురు 57 అర్జీలు సమర్పించారు. కోడూరులోని జగనన్న కాలనీకి రహదారి లేకపోవడంతో గృహాలు నిర్మించుకున్నా బయట అద్దె వాటిలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. నోటీసు ఇవ్వకుండా 22ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చిన సుమారు 25,000 ఎకరాల రైతుల పట్టా భూములను సమీక్షించి విడుదల చేయించాలని కోరారు. న్యూ ఐరాలి డ్రైన్, పాలకాయతిప్ప ఉల్లిపాలెం వద్ద అవుట్ ఫాల్ స్లూయిస్‌లను పునర్నిర్మించాలని కోరారు. 5 ఏళ్లుగా పంటకు నోచుకోని రైతులకు రావాల్సిన సొమ్ము ఇవ్వాలని, పంట వేసుకునే అవకాశం కల్పించాలని ఉప్పు బసవయ్య, రేవల్లి యోగప్రకాష్, తదితరులు కోరారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సాయిబాబు, తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఎంపీడీవో సుధాప్రవీణ్, డీఈలు ఎం.రమేష్, పి.సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు అవసరం

మాట్లాడుతున్న డీఎస్పీ ధీరజ్‌వినీల్

నందివాడ (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: చేపల చెరువుల వద్ద ఎలాంటి అగ్ని, ప్రాణాపాయ ప్రమాదాలు జరగకుండా ఆక్వా రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ ధీరజ్‌వినీల్ పేర్కొన్నారు. నందివాడలో గురువారం ఆక్వా రైతులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చేపల చెరువుల వద్ద తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యుత్‌శాఖ అధికారులు నిర్దేశించిన నిబంధనలు పాటించాలన్నారు. సీఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు, ఎస్.ఐ కె.శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

సహకార సేవల మెరుగుదలకు చర్యలు

మాట్లాడుతున్న అధికారి కృష్ణకాంత్

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: సహకార రంగంలో ఆర్థిక స్థితి మరింత మెరుగు పడేందుకు చర్యలపై దృష్టి పెట్టాలని గుడివాడ విభాగ సహకార అధికారి వి.కృష్ణకాంత్ తెలిపారు. గుడివాడ అర్బన్ బ్యాంక్ ఆవరణలో గురువారం ఆర్థిక పరిస్థితులపై డివిజన్ సహకార బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఎన్‌పీఏ ఖాతాల నిర్వహణ, వసూలుకు తీసుకోవాల్సిన చర్యలు, బ్యాంక్ డిపాజిట్లు పెంపుదలపై పలు సూచనలు అందించారు. బ్యాంక్ సీఈఓ జేఎస్ఎస్ఆర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి

చౌటపల్లిలో ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘంటసాలలో వెంకటేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుడివాడ మానవత సంస్థ అధ్యక్షుడు దుందుముడి సీతారామ స్వామి పేర్కొన్నారు. ఘంటసాల జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన చౌటపల్లిలో ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పెద్దలు అట్లూరి గాంధీ, సుబ్రహ్మణ్యం, తిరుమల రావు, డాక్టర్ కొడాలి సోమసుందరరావు తదితరులు నివాళులర్పించారు. పట్టణంలోని పాత పురపాలక సంఘం రోడ్డులో ఉన్న ఘంటసాల విగ్రహం వద్ద కళాకారుల సమాఖ్య నేతలు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గౌరవ అధ్యక్షుడు బి.వి. మోహన్ రెడ్డి, అధ్యక్షుడు బుజ్జి, సత్యం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘంటసాల: వెంకటేశ్వరరావు జయంతిని ఘంటసాల గ్రామంలో గురువారం నిర్వహించారు. పలువురు కళాకారులు ఘంటసాల పాడిన పాటలను ఆలపించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, విశ్రాంత ఎంఈఓ పోతన వెంకటేశ్వరరావు, రేడియో ఆర్టిస్ట్ జలి వెంకటేశ్వరరావు, కళాకారులు కె.సుబ్బారావు, జి.చక్రవర్తి, జిలామురు, పాల్గొన్నారు.

అవనిగడ్డ: అవనిగడ్డ వంతెన కూడలిలో ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

టేకుపల్లి(మోపిదేవి): ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని టేకుపల్లిలో నిర్వహించారు. ఆయన పాడిన పాటలను గానం చేశారు.

పామర్రు: బుద్ధమ్మ ఆశ్రమంలో ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాస్ కళాకారులు విజయకుమారి, వరలక్ష్మి, సీతామహాలక్ష్మిలను సన్మానించారు.

క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ పి.అలేఖ్య

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సచివాలయం-5 వద్ద గురువారం నిర్వహించిన క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 97 మందికి గైనకాలజిస్టు డాక్టర్ పి.అలేఖ్య, రేడియాలజిస్టు డాక్టర్ డి.గీత మాధురి స్కానింగ్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి 13 మందికి క్యాన్సర్ ఉన్నట్లు అనుమానించారు. వారిని తదుపరి పరీక్షలకు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లమని సూచించినట్లు వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి.రాహుల్ ప్రభాకర్ చెప్పారు. కార్యక్రమంలో డి.భాగ్యశ్రీ, జి.రంజిత్ కుమార్, కె.తారకరామారావు, ఆశా కార్యకర్తలు సహకరించారు.

రెండు దేవాలయాలకు రూ.3.50 కోట్లు మంజూరు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని రెండు దేవాలయాలకు రూ.3.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. ఘంటసాల మండలం, శ్రీకాకుళంలోని ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.2.5 కోట్లు, నాగాయలంకలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి రూ.1 కోటి మంజూరైనట్లు చెప్పారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ఆలయాల పునరుద్ధరణ పనులకు సర్వశ్రేయోనిధి నుంచి ఈ నిధులు మంజూరు చేసినట్లు వివరించారు.

ఆలయ పునర్నిర్మాణ దాతలకు సత్కారం

శ్రీకాకుళం(ఘంటసాల), న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చారు. శ్రీకాకుళానికి చెందిన తమ్మన సోమేశ్వరరావు(సోమలు)-సావిత్రీ లక్ష్మి రూ.8లక్షలు అందజేశారు. దాసం రామకృష్ణ, కొండవీటి కోటేశ్వరరావు, కొంగాల అర్జేశ్వరరావు రూ.50,116, సూరపనేని కిశోర్ రూ.50వేలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దాతలను నేతలు తాడికొండ చిన్నా, శీలం శ్రీనివాస్, కొండవీటి నాని, మాదాసు వినయ్, తమ్మన దినేష్, తమ్మన పవన్‌కుమార్, రవి, తదితరులు సత్కరించారు.

కోసూరులో ఉచిత కంటిపొర చికిత్స

కోసూరు(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం కోసూరులోని విజయశ్రీ సస్యేషర్ ఫౌంటేషన్ ప్రాంగణంలో ఉచిత కంటిపొర చికిత్స శిబిరం ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు కంటిపొర పరీక్షలు నిర్వహిస్తారు. శంకరనేత్రాలయ(పుట్టిపర్తి) వారి వైద్యులచే రాజ్యలక్ష్మీ, డాక్టర్ బి.కృష్ణమోహన్‌ల సహకారంతో వేములమడ కృష్ణవేణి, గోవిందరావు, డాక్టర్ మాధవి, శ్రీనివాససురేష్‌బాబు(యు.ఎస్.ఏ)ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా చెప్పారు.

ప్రజల కోసమే ప్రజా దర్బార్

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు, న్యూస్‌టుడే: 'ప్రతి పల్లెలో ప్రజాదర్బార్'లో భాగంగా గురువారం స్థానిక 1వ సచివాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కారవేదిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ప్రజా దర్బార్ నిర్వహించారు. 30 అర్జీలు రాగా ఆరు సమస్యలను తక్షణ పరిష్కారాలు అందించారు. జనసేన ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: తెదేపా నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కుమార్‌రాజా అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో పార్టీ నాయకుల సమస్యలను తెలుసుకున్నారు.

శిథిలావస్థలో నీళ్లట్యాంకు

పులిగడ్డ(అవనిగడ్డగ్రామీణం), న్యూస్‌టుడే: పులిగడ్డలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న నీళ్లట్యాంకును అవనిగడ్డ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం సబ్ డివిజన్ డీఈఈ బి.భవానీ, ఏఈ జగత్ గురువారం పరిశీలించారు. సర్పంచి దాసరివిజయ్ కుమార్, ఈవో బి.అనిత ట్యాంకు స్థితిగతులను ఆమెకి వివరించారు. ఇది వినియోగానికి పనికిరాదని గుర్తించి నూతన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు సమర్పిస్తానని ఆమె తెలిపారు.

నీళ్లట్యాంకును పరిశీలిస్తున్న అధికారులు

సామాజిక భవనం పెచ్చులూడుతోంది!

కపిలేశ్వరపురం(పమిడిముక్కల), న్యూస్‌టుడే: ఎస్సీకాలనీలోని సామాజిక భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నందున దాని స్థానంలో నూతన భవనం నిర్మించాలని కపిలేశ్వరపురం తూర్పు ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ఈ భవనం 1985లో ప్రారంభించి 1989లో పూర్తిచేసి 2001లో ప్రారంభించారు. అప్పట్లో స్థానికులకు శుభకార్యాలకు, సమావేశాలకు, తుపాను సమయంలో పునరావాసానికి ఎంతో ఉపయోగపడింది. నాలుగు దశాబ్దాల నాటి ఈ భవనం క్రమంగా శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడిపడుతోంది. లోపల బయట గచ్చు పగిలిపోయింది. కూలడానికి సిద్ధంగా ఉండి నిరుపయోగంగా మారింది. ఈ సామాజిక భవన మరమ్మతుల నిమిత్తం గత పాలనలో ఎంపీ నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. అధికారులు ఆ సొమ్ముతో సమీపంలోని సి.బి.యం చర్చి ప్రహరీ నిర్మించారని స్థానికులు ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమ కాలనీలోని కుటుంబాలకు సామూహిక కార్యక్రమాల నిర్వహణకు, ప్రకృతి వైపరీత్యాలలో తలదాచుకునేందుకు వసతి లేక అవస్థ పడుతున్నామన్నారు.

శిథిలావస్థలో సామాజిక భవనం

పగిలిన పైపు.. మురుగులోనే రాకపోకలు

స్థానిక ఐదో వార్డులో సీతారామ వేదపరిషత్ మందిరం ఎదురుగా ప్రైవేటు మురుగు నీటి పైపు పగలడంతో అదంతా ప్రధాన రహదారి పైకి పారుతోంది. గత కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండగా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపుల ద్వారా మురుగు నీరు తరలించడానికి భూమిపైకి పైపులు వేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఇలా జరిగిందని జనం ఆవేదన వ్యక్త చేస్తున్నారు. - అవనిగడ్డ, న్యూస్‌టుడే

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

తనిఖీ నిర్వహిస్తున్న డీఐఈఓ సరళకుమారి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కృష్ణాజిల్లా ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డీఐఈవో) సరళకుమారి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, ట్రైనింగ్ తరగతులను పరిశీలించారు. ఈనెల 5న జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్‌పై చర్చించారు. పెడన, పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ చంద్రశేఖర రామారావు, అరుణప్రభ, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస వార్షిక ఉత్సవాలకు ఏర్పాట్లు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : గుడివాడ పట్టణం జగన్నాథపురంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస వార్షిక ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆహ్వాన పత్రికను గురువారం ఉత్సవ కమిటీ ఛైర్మన్ లింగం శివరామ ప్రసాద్, కమిటీ సభ్యులు, కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు విడుదల చేశారు. ఈ నెల 16వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.

దుకాణానికి తాళాలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలో అప్పులు చేసి ఉడాయించిన మద్దుల వెంకటసుబ్బారావు షాపునకు ఆప్కాబ్ బ్యాంక్ అధికారులు గురువారం తిరిగి తాళాలు వేసి సీలు వేశారు. 2021లో తీసుకున్న రూ.2లక్షల లోను సహా సుమారు రూ.50లక్షలకు పైగా అప్పులు చేసి 2023లో పరారైన సుబ్బారావు షాపులోని సరకును బ్యాంక్ సిబ్బంది నమోదు చేసుకొన్నారు. మేనేజర్ కె.కళ్యాణి, సేల్స్ ఆఫీసర్ డి.శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు తెదేపా ముఖ్య నేతల సమావేశాలు

మోపిదేవి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల ముఖ్యనేతల సమావేశాలు మోపిదేవి ఎస్.విహార్ హోటల్‌లో 5, 6 తేదీలలో నిర్వహిస్తున్నట్లు పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. 5న ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, కోడూరు మండలాలు, 6న నాగాయలంక, అవనిగడ్డ మండలాల ముఖ్య నేతలు పాల్గొనాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

వేకనూరు (అవనిగడ్డగ్రామీణం), న్యూస్‌టుడే: అవనిగడ్డ-నాగాయలంక ప్రధాన రహదారిపై ప్రమాదం జరిగింది. ఎస్సై కె.శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. అవనిగడ్డ నుంచి ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై నాగాయలంక వైపు వెళ్తుండగా వేకనూరు వద్ద అదుపుతప్పి పడిపోవడంతో గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం అవనిగడ్డ సామాజిక ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఒకరిని మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వృద్ధుడు అదృశ్యంపై ఫిర్యాదు

కోడూరు (అవనిగడ్డ),న్యూస్‌టుడే: మందపాకల గ్రామానికి చెందిన బెల్లంకొండ పోతురాజు (70) ఈనెల 2వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోతురాజుకు పాక్షికంగా పక్షవాతం ఉందని, ఆచూకీ తెలిసిన వారు కోడూరు ఎస్.ఐ చాణక్య 94407 96468, సీఐ యువకుమార్ 94497 96466 నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

దాతల సహకారంతో కృష్ణానది పాయలో బాట అభివృద్ధి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: దాతల సహకారంతో కృష్ణానది పాయలో బాట అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వరదల కారణంగా ప్రతి ఏటా కొట్టుకుపోతోందని తెలిపారు. ప్రతిసారి రైతులు స్వచ్ఛందంగా వేసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో దాతలు మైనేని చంటి, రామినేని రాజా సహకారంతో బాట పనులు చేస్తున్నారని తెలిపారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు గోపయ్య, తటుకూరి రమణ, ఎం.డి.దౌలా పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న గురుమూర్తి, తదితరులు

భవానీల కలశజ్యోతి పూజలు

చల్లపల్లిలో కలశజ్యోతి పూజలో ఎస్.ఐ.కె.వై.దాస్

భూషణగుళ్లలో ఊరేగింపు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలోని భవానీ దీక్షాపరుల ఆధ్వర్యంలో చేస్తున్న కలశజ్యోతి పూజా మహోత్సవానికి చల్లపల్లి ఎస్.ఐ కె.వై.దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుంటూరు వెంకటేశ్వరరావు గురుభవానీ ఆధ్వర్యంలో భవానీల నామస్మరణతో చల్లపల్లిలోని శ్రీసంపటాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద నుంచి పురవీధుల్లో తిరిగారు. కృష్ణా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మోర్ల శివ, నేతలు వీరబాబు, కారంకి సతీష్, పరిశే రాంబాబు, మల్లం నాంచారయ్యలు పాల్గొన్నారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని భూషణగుళ్ల గ్రామంలో భవానిలు, అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో కలశజ్యోతుల గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీగంగా పార్వతి పర్వత వర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ముందుగా పూజలు చేశారు. గురుస్వాములు కె.వి.ఆర్.భవాని, శివాజీస్వామి పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ ఛార్జీలు తగ్గించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: ఇటీవల పెరిగిన లారీల ఫిట్‌నెస్ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని గుడివాడ లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు గుత్తా శివరామకృష్ణ(చంటి) పేర్కొన్నారు. స్థానిక లారీ యజమానుల సంఘం కార్యాలయంలో గురువారం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇటీవల లారీలకు పెంచిన వివిధ రకాల చలానాలు, పన్నులు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. గుడివాడ పరిసర ప్రాంతాలలో లారీలపై ఆధారపడి చాలా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. కార్యదర్శి ఆర్‌బీఆర్.ప్రసాద్, కళ్యాణ్, నూరుల్లా, సాధిక్, ముజీబ్, ఆసీఫ్, కొండా, సర్దార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు గుత్తా చంటి

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండల ఎస్టీయు అధ్యక్షునిగా ముసిబోయిన శ్రీనివాసరావు(భట్లపెనుమర్రు) ఎన్నికయ్యారు. గురువారం కూచిపూడిలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మొవ్వ మండల కమిటీని ఏకవగ్రీంగా ఎన్నికున్నారు. ప్రధాన కార్యదర్శిగా జన్ను జగన్‌శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శిగా తుంగల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎం.నరేంద్ర, జిల్లా కౌన్సిలర్స్‌గా ఎ.శ్రీనివాసరావు, పి.వీరబాబు, ఎం.విజయలక్ష్మి, కె.స్వరూపరాణీలు ఎన్నికయ్యారు. ఆర్థిక సహాయ కార్యదర్శులుగా కె.కాంత్రి కుమార్, జే.ఏసు, సీహెచ్‌ఎస్‌వి.ప్రసాద్‌లు ఎన్నికైనట్లుగా చెప్పారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: ఈనెల 5న వీరంకి, అమీనపురం, ముదిరాజుపాలెంలో, 6న గౌడపాలెం, కూడేరు, ఐనపూరు, శ్రీరంగపురం, లంకపల్లిలో ఉదయం 7గంటల నుంచి 10 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ గోవిందరావు తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం ఈ అంతరాయమని తెలిపారు.

రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్‌కు విద్యార్థుల ఎంపిక


రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్‌కు ఎంపికైన విద్యార్థులు

ఎదురుమొండి(నాగాయలంక), న్యూస్‌టుడే: నాగాయలంలోని ఎదురుమొండి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు లీలా మనోహర్, అనూషలు జిల్లాస్థాయి కౌశల్ క్విజ్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బడే లలిత కుమారి గురువారం తెలిపారు.

వైద్యంపై విద్యార్థినులకు శిక్షణ

సీపీఆర్‌పై విద్యార్థినికి శిక్షణ ఇస్తున్న శేషగిరిరావు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏవీఆర్ కళాశాలలో విద్యార్థినులకు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఆర్‌ఎంపీ వైద్యుడు వంగర శేషగిరిరావు కార్డియో అరెస్టు, సీపీఆర్ గురించి అవగాహన కల్పించారు. జి.విష్ణుప్రసాద్, ప్రిన్సిపల్ ఎం.గంగాధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం ప్రారంభం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక రైతు సేవా కేంద్రం-1ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ ఛైర్మన్ యలవర్తి నాగమునేశ్వరరావు, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు జయప్రద, ఎంపీపీ తుంగల సుమతి, ఏవో శుభహారిక, పీఆర్‌డీఈ పి.సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతల వితరణ

తాడంకి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: తాడంకిలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం దాతలు రూ.2.22,116లు ఇచ్చారని సర్పంచి జంపాన ధనలక్ష్మి తెలిపారు.

ఉత్తమ రాజకీయవేత్త రోశయ్య

గుడివాడ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం ఒకే పార్టీలో ఉన్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ ఆధ్వర్యంలో రోశయ్య 4వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. నేతలు జవ్వాజి గంగరాజు, మజ్జాడ నాగరాజు, పంద్రాజు సాంబయ్య, రామధేని వేణుబాబు, రవికుమార్ పాల్గొన్నారు.

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి నిర్వహించారు. నాయకులు పువ్వాడ సురేష్, జగదీష్, నందిపాటి ఆంజనేయులు, పవన్ కుమార్, మండవ గోపీ, నాగేశ్వరరావు, రామమోహనరావు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: రోశయ్యకు పామర్రు ఆర్యవైశ్య సంఘ నాయకులు నివాళులు అర్పించారు. నాయకులు మండా కమలాకరనాథ్, సాయిబాబు గురుస్వామి, తాళ్లూరి నరేష్, పిచ్చేశ్వరరావు, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయస్వామి జన్మ తిథి వేడుకలు

అవనిగడ్డ, కోడూరు, న్యూస్‌టుడే: దత్తాత్రేయ స్వామి జన్మ తిథిని పురస్కరించుకుని స్థానిక కొత్తపేట రోడ్‌లోని షిర్డీ సాయి మందిరంలో దత్తాత్రేయస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు.

కోడూరులోని షిర్డీసాయి దివ్య, ధ్యాన జ్ఞాన మందిరంలో దత్తాత్రేయస్వామి వారికి వైభవంగా పంచామృతాలతో, ఆవుపాలతో అభిషేకాలు నిర్వహించారు. లలిత విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.

(c) eenadu

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

★ ప్రపంచ నివాస దినోత్సవం (వరల్డ్ హేబిటాట్ డే)ను ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?

జ: అక్టోబరు నెల మొదటి సోమవారం (2015లో ఈ దినోత్సవాన్ని 'అర్బన్ క్రైసిస్ రెస్పాన్స్' అనే థీమ్‌తో నిర్వహించారు.)

★ 2025 అక్టోబరు 5 నుంచి 12 వరకు 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ)ను ఎక్కడ నిర్వహించారు?

జ: బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ ('ది కామన్వెల్త్-గ్లోబల్ పార్ట్‌నర్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొన్న భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహించారు.)

★ భారతదేశం తన గగన్‌యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమంలో భాగంగా ఏ పేరు కలిగిన హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపడానికి సన్నాహాలు చేస్తుంది?

జ: వ్యోమమిత్ర (ఇస్రో ఆధ్వర్యంలో కేరళలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం ఈ రోబో అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.)

★ 2025 సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 5 వరకు ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2025ను ఎక్కడ నిర్వహించారు? (ఈ పోటీల్లో ఆరు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఏడు కాంస్యాలతో మొత్తం 22 పతకాలతో భారత్ పతకాల పట్టికలో 10వ స్థానంలో నిలిచింది. మొత్తం 44 పతకాలతో (15 + 20 + 9) బ్రెజిల్ అగ్రస్థానంలో నిలిచింది.)

జ: న్యూఢిల్లీ

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ తూర్పు గోదావరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 7

☛ రైట్స్ లిమిటెడ్‌లో ఇండివిడ్యువల్ కన్సల్టెంట్ ఖాళీలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 8

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

సమర్థ సాగు ప్రణాళికలకు ఆధారాలు!

విశాల భూభాగం, విభిన్న భూస్వరూపాలు, వైవిధ్య శీతోష్ణస్థితి ఉన్న భారతదేశంలో అన్నిరకాల పంటలకు అనువైన పరిస్థితులు ఉన్నాయి. ప్రధాన జీవనాధారమైన వ్యవసాయంలో ప్రాంతీయ వైవిధ్యం ఎక్కువగా కనిపిస్తుంది. సారవంతమైన భూములున్న గంగా, సింధు మైదానాల్లో గోధుమ, వరి, చెరకు తదితర పంటలను పండిస్తే, పీఠభూమి స్వభావం పత్తి, మిరప, పప్పు ధాన్యాలకు అనుకూలంగా ఉంటుంది. కొండవాలు ప్రాంతాల్లో టీ, కాఫీ, రబ్బరు పంటలు సాగు చేస్తారు. హిమాలయాల్లో పండ్ల తోటలు అధికంగా ఉంటాయి. ఎక్కడ ఏ పంటలు పండుతాయో తెలిస్తేనే దేశ వ్యవసాయం తీరుపై స్థూల అవగాహన ఏర్పడుతుంది. ఇందుకోసమే నేల రకం, వాతావరణం మొదలైన అంశాల ఆధారంగా దేశాన్ని వ్యవసాయ ప్రాంతాలుగా విభజించారు. ఈ వర్గీకరణపై పోటీ పరీక్షార్థులకు తగిన పరిజ్ఞానం ఉండాలి.



భారతదేశ వ్యవసాయ ప్రాంతాలు

భారతదేశ వ్యవసాయక ప్రాంతాలను వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలుగా వ్యవహరిస్తారు. శీతోష్ణస్థితి ఆధారంగా ఏర్పాటు చేసిన ఒక యూనిట్‌నే వ్యవసాయ లేదా వ్యావసాయక ప్రాంతం అంటారు. ఇది నిర్దిష్ట శ్రేణిపంటలు,సాగుకు అనుకూలం. దేశంలో వ్యవసాయ ప్రాంతాలను గుర్తించడానికి వర్షపాతం, ఉష్ణోగ్రత, అక్షాంశం, ఎత్తు, మృత్తిక, పంటలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యవసాయ ప్రణాళికల కోసం వివిధ రకాల వ్యవసాయ ప్రాంతాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. వ్యవసాయ శీతోష్ణస్థితి పరిస్థితులు ప్రధానంగా నేలలు, వర్షపాతం, ఉష్ణోగ్రత, నీటిలభ్యతలను సూచిస్తాయి. 329 మిలియన్ హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణం ఉన్న భారత్‌లో పెద్దసంఖ్యలో సంక్లిష్ట వ్యవసాయ శీతోష్ణస్థితులు ఉన్నాయి. డాక్టర్ చెన్‌హన్ సెంగ్ అనే శాస్త్రవేత్త దేశాన్ని 16 వ్యవసాయ ప్రాంతాలుగా గుర్తించారు. కె.విలియం ఈస్టర్ అనే శాస్త్రవేత్త వ్యవసాయ ప్రణాళిక, నియంత్రణల కోసం వివిధ పద్ధతులను అవలంబించారు.

15 మండలాలు: విస్తృత వ్యవసాయ లక్ష్యాలు, భవిష్యత్తు వ్యూహాలను దృష్టిలో ఉంచుకుని నీటిపారుదల, ఖనిజ వనరుల ఆధారంగా దేశాన్ని 15 విస్తృత వ్యవసాయ మండలాలుగా, 72 ఉప మండలాలుగా ప్రణాళికా సంఘం విభజించింది. 14 ప్రాంతాలు ప్రధాన భూభాగంలో ఉండగా, మిగిలిన ఒక ప్రాంతం బంగాళాఖాతం, అరేబియా మహాసముద్ర దీవుల్లో ఉంది.

1 పశ్చిమ హిమాలయ ప్రాంతం

ఈ ప్రాంతంలో వేసవి ఉష్ణోగ్రత సగటున 5°-30°C వరకు, శీతాకాలంలో – 4°C వర్షపాతం 75-100 సెం.మీ.లు. ఉంటుంది. జమ్ము- కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఆపిల్, పీచ్, బెర్రీ లాంటి సమశీతోష్ణ పండ్లకు ప్రసిద్ధి. ఇక్కడి కొండవాలుల్లో వరి, మొక్కజొన్న, కూరగాయలు పండిస్తారు.

2 తూర్పు హిమాలయాలు

దేశ తూర్పు భూభాగంలోని పశ్చిమ బెంగాల్, సిక్కిం, డార్జిలింగ్ కొండ ప్రాంతాలు, అస్సాం కొండలు, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర మేఘాలయ ఈ ప్రాంతంలో ఉన్నాయి. వార్షిక వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. 30°-10°Cవరకు ఉష్ణోగ్రత. తక్కువ సారవంతమైన ఎరుపు, గోధుమ రంగులో నేల ఉంటుంది. వరి, మొక్క జొన్న, పండ్లతోటలతో పాటు తేయాకు పండిస్తారు.

3 దిగువ గంగా మైదానం

100 - 200 సెం.మీ. వర్షపాతం, ఉష్ణోగ్రత 12°-30°C. వాతావరణం తేమగా ఉంటుంది. బిహార్ తూర్పుప్రాంతం, పశ్చిమ బెంగాల్, అస్సాంలో బ్రహ్మపుత్ర లోయ ఈ ప్రాంతంలోకి వస్తాయి. వరి, జనపనార సాగుకు అనుకూలం. గోధుమ ఇక్కడి శీతాకాల పంట.

4 మధ్య గంగా - మైదానం

ఉత్తర్‌ప్రదేశ్ తూర్పు భాగం, బిహార్ ప్రాంతం, గంగానదీ నిక్షిప్త సారవంతమైన నేల. వార్షిక వర్షపాతం 100-150 సెం.మీ., ఉష్ణోగ్రత 10°-40°C వరకు ఉండి వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. ప్రధాన ఖరీఫ్ పంటలు వరి, మొక్కజొన్న, మినుములు. రబీ పంటలు గోధుమ, పప్పుధాన్యాలు, బార్లీ, బఠానీ, ఆవాలు.

5 ఎగువ గంగా మైదానం

గంగా, యమునా దోబ్, లఖ్‌నవూ డివిజన్, పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోహిల్ ఖండ్, ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఉష్ణోగ్రత 10°-40°C, ఈ ప్రాంతం ఉప-తేమతో కూడిన ఖండాంతర వాతావరణంతో ఉంటుంది. గోధుమ, వరి, చెరకు, మినుములు, పప్పుధాన్యాలు ప్రధాన పంటలు.

6 ట్రాన్స్ - గంగా మైదానం

ఇది పంజాబ్, హరియాణా, దిల్లీ, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఉష్ణోగ్రత 10° - 40°C వరకు ఉంటుంది. వార్షిక వర్షపాతం 75 - 100 సెం.మీ. చలి, ఎండ ఎక్కువ. ప్రధాన పంటలు గోధుమ, వరి, చెరకు, మొక్కజొన్న, పత్తి, పప్పుధాన్యాలు.

7 తూర్పు పీఠభూములు, కొండలు

చోటానాగ్‌పుర్ పీఠభూమి, రాజ్‌మహల్ కొండలు, ఛత్తీస్‌గఢ్ మైదానాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడి నేలలు లేటరైట్, ఒండ్రుమట్టితో ఎరుపు, పసుపు రంగులో ఉంటాయి. వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ; ఉష్ణోగ్రత 10°-40°C. వర్షాధార వ్యవసాయం ఎక్కువ. వరి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, రాగి, ప్రధాన పంటలు.

8 మధ్య పీఠభూములు, కొండలు

వీటిలో తూర్పు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని అంపల ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ పాక్షిక-శుష్క పరిస్థితులు ఉంటాయి. వార్షిక వర్షపాతం 50-100సెం.మీ. ఉష్ణోగ్రత 10°-40°C. ఎరుపు, పసుపు, నలుపు రంగులో నేలలు ఉంటాయి. ఎక్కువగా గోధుమ సాగవుతుంది.

9 పశ్చిమ పీఠ భూమి, కొండలు

ఇది మాల్వా పీఠభూమి దక్షిణ ప్రాంతం, మహారాష్ట్రలోని దక్కన్ పీఠ భూమి ప్రాంతం. ఇక్కడ రేగర్ (నల్ల) నేలలు ఉంటాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం25 - 75 సెం.మీ. జొన్న, పత్తి, చెరకు, వరి పండుతాయి.

10 దక్కన్ పీఠ భూమి, కొండలు

ఈ ప్రాంతంలో దక్షిణ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు ఉన్నాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం 50 - 100 సెం.మీ. ఉష్ణోగ్రత 13° - 40°C వరకు ఉంటుంది. ఇక్కడ సిరిధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, కాఫీ, టీ, యాలకులు పండుతాయి.

11 తూర్పు తీరమైదానాలు, కొండలు

వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ. ఉష్ణోగ్రత 20°-30°C. ప్రధానంగా వరి, జనుము, పొగాకు పండుతాయి. ఈ ప్రాంతంలో గోదావరి, కృష్ణా, కావేరి నదుల నిక్షేపణ ద్వారా డెల్టా ఏర్పడుతుంది.

12 పశ్చిమ తీరమైదానం, కనుమలు

ఇది తపతి నది నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ తీర ప్రాంతాల్లో ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. ఉష్ణోగ్రత 18° - 32°C. వరి, కొబ్బరి, నూనె గింజలు, చెరకు, మినుములు, పప్పులు, పత్తి పండుతాయి.

13 గుజరాత్ మైదానాలు, కొండలు

ఇక్కడ కథియవార్ మైదానాలు, కొండలు, మహీ నది, సబర్మతి నదులు ఉంటాయి. పాక్షిక - శుష్క ప్రాంతం, సగటు వార్షిక వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 15° - 42°C. వరి, పత్తి, వేరుశనగ, మినుములు, నూనె గింజలు ప్రధాన పంటలు.

14 పశ్చిమ పొడి ప్రాంతం

ఆరావళి పర్వతాల పశ్చిమాన అంటే రాజస్థాన్ పశ్చిమ ప్రాంతం ఇందులో ప్రధాన భాగం. ఇది శుష్క ప్రాంతం. వార్షిక వర్షపాతం 25 సెం.మీ. శీతాకాలం 5°C కంటే తక్కువగా, వేసవి కాలం 40°C కన్నా ఎక్కువగా వేడి ఉంటుంది.

15 ద్వీప ప్రాంతం

అండమాన్ - నికోబార్ (బంగాళాఖాతం), లక్షద్వీప్ (అరేబియన్ సముద్రం) ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడ భూమధ్య రేఖా శీతోష్ణస్థితి ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ, సగటు ఉష్ణోగ్రత 30°C. తీరం వెంట ఇసుక నేలలు, దిగువ వాలులో బంకమట్టి ఉంటాయి. వరి ప్రధాన పంట.



రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

SENIOR INTER Mathematics - IIA — Complex Numbers

1. If $x + iy = \frac{1}{1 + \cos\theta + i\sin\theta}$ **then show that** $4x^2 = 1$.

Sol: Given $x + iy = \frac{1}{1 + \cos\theta + i\sin\theta}$

$$= \frac{1}{1 + \cos\theta + i\sin\theta} \times \frac{1 + \cos\theta - i\sin\theta}{1 + \cos\theta - i\sin\theta}$$

$$\therefore x + iy = \frac{1 + \cos\theta}{2(1 + \cos\theta)} + i\left(\frac{-\sin\theta}{2(1 + \cos\theta)}\right)$$

4 Marks

Real point $x = \frac{1 + \cos\theta}{2(1 + \cos\theta)} = \frac{1}{2} \Rightarrow 2x = 1 \Rightarrow 4x^2 = 1$

2. If $x + iy = \frac{3}{2 + \cos\theta + i\sin\theta}$ **then show that** $x^2 + y^2 = 4x - 3$.

Sol: Given $x + iy = \frac{3}{2 + \cos\theta + i\sin\theta} \times \frac{2 + \cos\theta - i\sin\theta}{2 + \cos\theta - i\sin\theta}$

$$\therefore x + iy = \frac{6 + 3\cos\theta}{5 + 4\cos\theta} + i\left(\frac{-3\sin\theta}{5 + 4\cos\theta}\right)$$

$$L.H.S = x^2 + y^2 = \frac{(6 + 3\cos\theta)^2 + 9\sin^2\theta}{(5 + 4\cos\theta)^2}$$

$$= \frac{9(5 + 4\cos\theta)}{(5 + 4\cos\theta)^2} = \frac{9}{5 + 4\cos\theta}$$

Final Exams-2026 IMPORTANT Q & A

$$R.H.S = 4x - 3 = 4\left(\frac{6 + 3\cos\theta}{5 + 4\cos\theta}\right) - 3$$

$$= \frac{9}{5 + 4\cos\theta} \quad \therefore L.H.S = R.H.S$$

3. If $(x - iy)^{1/3} = a - ib$ **then show that** $\frac{x}{a} + \frac{y}{b} = 4(a^2 - b^2)$.

Sol: Given $(x - iy)^{\frac{1}{3}} = a - ib \Rightarrow x - iy = (a - ib)^3$

$$\therefore x - iy = (a^3 - 3ab^2) - i(3a^2b - b^3)$$

$$\therefore \frac{x}{a} + \frac{y}{b} = \frac{a(a^2 - 3b^2)}{a} + \frac{b(3a^2 - b^2)}{b}$$

$$= 4a^2 - 4b^2 = 4(a^2 - b^2).$$

For more Imp Q & A

Practice Questions

4 Marks

1. If $u + iv = \frac{2 + i}{z + 3}$ and $z = x + iy$ then find u, v.
2. Show that the points in the argand diagram represented by the complex number $2 + 2i$, $-2 - 2i$ and $-2\sqrt{3} + 2\sqrt{3}i$ are the vertical of an equilateral triangle.

Writer: B.Eswar Rao

తిరుపతమ్మా.. తిప్పలు తప్పించమ్మా..!

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు కనీస సౌకర్యాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ఉద్యోగుల పర్యవేక్షణ లేకపోవడంతో భక్తులు అడుగడుగునా దోపిడీకి గురవుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుందామని ఎంతో దూరం నుంచి వచ్చే భక్తులకు నిరాశే మిగులుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలపై నిర్వహించిన సమీక్షలోనూ పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులకు అందించే సేవల్లో చివరి స్థానంలో ఉంది. దీంతో ఆలయ అధికారి కిశోర్‌కుమార్‌ను దీర్ఘకాలిక సెలవుపై పంపించారు. అధికారులున్నా.. రెండు, మూడు గంటలు ఉండి వెళ్లిపోతున్నారు. ఒకరిద్దరు ఉద్యోగులు చెప్పిన మాటలతోనే అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, దీంతో దిగువ స్థాయిలో ఉద్యోగులు భక్తులకు సేవలందించడంపై దృష్టి సారించట్లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం

వేలల్లో భక్తులు రాక

తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి శుక్ర, ఆదివారాలు, అమ్మవారి ఉత్సవాల సమయంలో వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. గతంలో ఆర్‌జేసీ స్థాయిలో ఉండే ఆలయ స్థాయిని తగ్గించి ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ అధికారి స్థాయికి తగ్గించారు. అమ్మవారికి మొక్కుబడులు సమర్పించి పూజలు చేసుకునే క్రమంలో ఆలయం వద్ద, సత్రాలు, మునేరు అవతలి వైపు ఉన్న ప్రైవేట్ మామిడి తోటల్లో భక్తులు విడిది చేస్తుంటారు. వీరికి రక్షణ కరవైంది. కనీస భద్రత లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

◆ ఆలయం వద్ద పలు దుకాణాలకు పాటలు నిర్వహిస్తున్న కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తూ భక్తులను దోపిడీ చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

◆ భక్తులపై స్థానికులు దాడులు చేస్తే.. అధికారులు, పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుల చేసినా ఫలితం ఉండట్లేదు. స్థానికులకు రాజకీయ అండదండలు ఉండడంతో ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదు. చివరికి భక్తులే అవమానాలతో, గాయాలతో సొంత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

◆ ఆలయం వద్ద హోంగార్డులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సౌకర్యాల కల్పనతో పాటు భద్రతకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: విజయవాడ ఎంజీ రోడ్డు బెంజిసర్కిల్ సమీపంలోని చంద్రమౌళిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి సిల్క్స్ షోరూమ్‌ను హీరో తేజ సజ్జా, హీరోయిన్ మీనాక్షి చౌదరి గురువారం ప్రారంభించారు. తేజ సజ్జా మాట్లాడుతూ విస్తృత శ్రేణి వస్త్రాలు ఈ షోరూమ్‌లో ఉన్నాయని, పండగైనా, వివాహమైనా ఇక్కడ కొనుగోలు చేయాలని కోరారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ ఈ షోరూమ్ విజయవాడలో చీరలకు ల్యాండ్ మార్క్‌గా నిలుస్తుందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ యేచూరి, డాక్టర్ స్పందన మద్దుల మాట్లాడుతూ నాణ్యమైన సంప్రదాయ, ఆధునిక వస్త్రాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందుతున్నామన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా రూ.10వేలు కొనుగోలుపై బంగారు నాణెం, రూ.15వేలు కొనుగోలుపై బంగారం, వెండి ఉచితంగా అందించడంతోపాటు రూ.1500 ఓచర్ ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ ఈ నెల 14 వరకు మాత్రమే ఉంటుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలకు ఐఫోన్(ప్రథమ), 500 గ్రాముల వెండి(ద్వితీయ) బహుమతులుగా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చీరలు ప్రదర్శిస్తున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి, స్పందన, మణిదీప్, హీరో తేజ సజ్జా

సినిమా పైరసీ చాలా బాధాకరం

సినిమా పైరసీ చేయడం చాలా బాధాకరమని హీరో తేజ సజ్జా అన్నారు. విజయవాడకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మల్టీస్టార్ సినిమాలు చేయాలని ఉందని తెలిపారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ సంక్రాంతికి తన సినిమా అనగనగ ఒక రాజు వస్తోందని తెలిపారు.

నకిలీ మద్యం కేసులో..బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ఎక్సైజ్ కోర్టులో వాదనలు ముగిశాయి. 11 మంది నిందితులు వేసిన పిటిషన్లపై గురువారం ఇరుపక్షాల వాదనలు జరిగాయి. అనంతరం తీర్పుల నిమిత్తం వాయిదా పడ్డాయి. మాజీ మంత్రి జోగి రమేష్ (ఏ18), జోగి రాము (ఏ19), అద్దేపల్లి జనార్దన్‌రావు (ఏ1), జగన్మోహన్‌రావు (ఏ2), బాదల్ దాస్ (ఏ7), ప్రదీప్ దాస్ (ఏ8), రవి (ఏ4), కల్యాణ్ (ఏ12), తిరుమలశెట్టి శ్రీనివాసరావు పిటిషన్ల తీర్పు కోసం ఈనెల 18కి వాయిదా వేశారు. శ్రీనివాస్‌రెడ్డి (ఏ11), చెక్కా సతీష్ (ఏ17) బెయిల్ పిటిషన్లపై తీర్పు నిమిత్తం ఈనెల 11కి వాయిదా పడింది.

ప్రాచీన మానవుడు.. ఎంతో వివేకవంతుడు

'గ్రామ దేవత' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బండ్ల మాధవరావు, శ్రీపద్మ, బాలాంత్రపు ప్రసూన, చినవీరభద్రుడు

ఈనాడు, అమరావతి: ప్రాచీన మానవుడు.. మనకంటే ఎంతో వివేకంతో, సమగ్రమైన పరిజ్ఞానం కలిగి ఉండేవాడని.. విశాంత్ర ఐఏఎస్ అధికారి వాడ్రేవు చినవీరభద్రుడు పేర్కొన్నారు. ప్రస్తుతం మనం పూజిస్తున్న దేవతలంతా చరిత్ర(కాంస్య) యుగానికి చెందిన వాళ్లేనన్నారు. నింగి, నేల విడిపోయిన సమయంలో కొందరు ఆకాశ దేవతలుగా, మరికొందరు పృథ్వీ దేవతలుగా విడిపోయారని.. చారిత్రక పుస్తకాల్లో నిక్షిప్తమై ఉందన్నారు. ప్రవాసాంధ్రురాలైన ప్రముఖ రచయిత డాక్టర్ శ్రీపద్మ రాసిన.. 'గ్రామ దేవత' పుస్తకావిష్కరణ విజయవాడలో గురువారం జరిగింది. 2013లో శ్రీపద్మ రాసిని 'Vicissitudes of the Goddess' పుస్తకాన్ని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించింది. ఈ పుస్తకాన్ని ప్రస్తుతం తెలుగులో అనువదించి ఆవిష్కరించారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ హెరిటేజ్(ఇన్‌టాక్) విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో కృష్ణా నదిలో నౌకావిహారం చేస్తూ ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వాడ్రేవు చినవీరభద్రుడు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని గ్రామ దేవతలపై సుదీర్ఘ అధ్యయనం చేసి శ్రీపద్మ రాసిన ఈ పుస్తకం వల్ల.. ప్రపంచమంతా మన ఊరి దేవుళ్ల గురించి చదువుతోందన్నారు. దీనివల్ల మన ఎల్లమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ.. లాంటి గ్రామ దేవతలను చూసేందుకు వాళ్లు ఇక్కడికి వస్తారని పేర్కొన్నారు. ఇది మన సమాజానికి అత్యంత విలువైన పుస్తకమన్నారు. బెజవాడ కనకదుర్గమ్మ నుంచి ప్రస్తుతం మనం పూజించే అనేక మంది దేవతలంతా.. ఒకప్పుడు గ్రామ దేవతలుగానే ఉండేవారని పుస్తక రచయిత్రి శ్రీపద్మ పేర్కొన్నారు. అన్ని ప్రముఖ ఆలయాలకూ గ్రామదేవతలే మూలమన్నారు. గ్రామ దేవతగా ఉండే కనకదుర్గమ్మ.. కాలనుగుణంగా బ్రాహ్మణ దేవతగా, తర్వాత రాజుల కులదేవత, శైవ దేవతగా.. పరిణామ క్రమంలో ఎలా మారిందనేది లోతుగా అధ్యయనం చేశానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలు, గ్రామ దేవతలపై ఏళ్ల తరబడి అధ్యయనం చేశాక.. అనేక చారిత్రక విషయాలను పొందుపరుస్తూ పుస్తకాన్ని రాశానన్నారు. మన సంస్కృతి, వారసత్వం గురించి ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ప్రముఖ రచయిత, చరిత్రకారులు, ఇన్‌టాక్ విజయవాడ ఛాప్టర్ కన్వీనర్ సాయి పాపినేని తెలిపారు. కార్యక్రమంలో.. ఇన్‌టాక్ కోకన్వీనర్ బాలాంత్రపు ప్రసూన, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, విజయవాడ మాజీ మేయర్ జంధ్యాల శంకర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చారిత్రక ప్రియులు హాజరయ్యారు.

మాదిగ జాతి ముద్దుబిడ్డ.. చంద్రబాబు

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు మాదిగ. వేదికపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, విల్సన్, కృపాకర్, వీరయ్య, సువర్ణరాజు తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో చట్టబద్ధం చేసి, 59 కులాల్లో సామాజిక న్యాయం చేసిన మాదిగజాతి ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కొనియాడారు. ఆయనకు మాదిగ జాతి జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం రాత్రి విజయవాడలోని జింఖానా మైదానంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. గతంలో చంద్రబాబు హయాంలోనే వర్గీకరణ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సుప్రీం కోర్టులో సుదీర్ఘపోరాటం తర్వాత ఇప్పుడు చట్టబద్ధత కల్పించి.. మాదిగలకు మేలు చేసింది కూడా ఆయనేనని పేర్కొన్నారు. వైకాపా అధినేత జగన్.. మాదిగలను అన్ని విధాలా వంచించారని మండిపడ్డారు. చంద్రబాబు కృషితో నేడు వివిధ విభాగాల్లో 24500 ఉద్యోగాలు వచ్చాయని, అలాగే డీఎస్సీలో మరో 1650 ఉద్యోగాలు వచ్చాయని, రాజకీయంగానూ ఎంతో మేలు జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ వెంకటేశ్వరరావు మాదిగ నేతృత్వంలో బహిరంగ సభ నిర్వహించడం అభినందనీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు అన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మాదిగలకు 14 సీట్లు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృతి అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్, మాదిగ సంఘం రాష్ట్ర నాయకులు కృపాకర్ మాదిగ, దండు వీరయ్య మాదిగ, దాసరి సువర్ణరాజు, రాయగంటి రాందాసు, అన్ని జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యవర్ధన్‌పై దాడి కేసు పునర్విచారణకు అనుమతి

ఏసీపీ దామోదర్ పిటిషన్‌పై ఉత్తర్వులిచ్చిన ఎస్సీ, ఎస్టీ కోర్టు

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసు పునర్విచారణకు ... ఎస్సీ, ఎస్టీ కోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. కేసు దర్యాప్తు అధికారి, సెంట్రల్ ఏసీపీ దామోదర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. ఇటీవల నిందితులు తేలప్రోలు రాము, వజ్రకుమార్‌లు కోర్టులో లొంగిపోయారు. తాజాగా రామాంజనేయులును పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా ముగ్గురు నిందితులు కొమ్మా కోట్లు (ఏ2), చేబోలు శ్రీనివాస్ (ఏ11), వేణు (ఏ12) అరెస్టు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని, పరారీలో ఉన్న నిందితులు ఇంకా దొరకలేదని.. అపహరణకు వాడిన ఏపీ 40 బిజి 5005 నెంబరు గల కారును ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేసులో నేరపూరిత కుట్రకు సంబంధించి, ఆర్థిక వనరులు సమకూర్చిన వ్యక్తులు, డిజిటల్, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను సేకరించాల్సి ఉన్న దృష్ట్యా కేసును లోతుగా దర్యాప్తు చేపట్టాలని ఐవో దామోదర్ వేసిన పిటిషన్‌కు కోర్టు అనుమతి ఇవ్వడంతో తిరిగి విచారణ చేపట్టనున్నారు. కొందరు నిందితులను తిరిగి కస్టడీకి కోరే వీలుందని తెలిసింది.

ఏ3, ఏ6 బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా...

ఈ కేసులో కోర్టులో లొంగిపోయి రిమాండ్‌లో ఉన్న తేలప్రోలు రాము (ఏ3), చోడవరపు వజ్రకుమార్ (ఏ6)లు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ప్రాసిక్యూషన్ కౌంటర్ల దాఖలు కోసం ఈనెల 8కి కోర్టు వాయిదా వేసింది. వీరిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన పిటిషన్‌పై నిందితుల తరఫు న్యాయవాది కౌంటరు కోసం సోమవారానికి వాయిదా వేశారు.

పటమట స్టేషన్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీపై..

ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి 15 వరకు పటమట పోలీసుస్టేషన్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని కోర్టు ముందుంచేలా ఆదేశించాలని వల్లభనేని వంశీ వేసిన పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్ కౌంటరు దాఖలుకు ఈనెల 8కి న్యాయాధికారి భాస్కరరావు వాయిదా వేశారు.

ఎస్ఈలకు ఉద్యోగోన్నతి.. బదిలీలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: ఏపీ సీపీడీసీఎల్‌లోని పలువురు ఎస్ఈలకు సీఈలుగా పదోన్నతి కల్పిస్తూ ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణాజిల్లా ఎస్ఈ ఎం. సత్యానందంకు సీఈగా ఉద్యోగోన్నతి కల్పించి.. కార్పొరేట్ ఆఫీస్‌లో సీజీఎం (ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్)గా బదిలీ చేశారు. సీజీఎం (ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్) కె.వెంకటకృష్ణను సీజీఎం (ప్లానింగ్ అండ్ మెయిన్‌టెనెన్స్)గా బదిలీ చేశారు. అదే విధంగా జి.జయకృష్ణబాబును సీఈగా పదోన్నతి కల్పించి కార్పొరేట్ ఆఫీస్‌లో సీజీఎం (హెచ్ ఆర్‌డీ)గా నియమించారు. గురువారం సాయంత్రం ఎం.సత్యానందం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యానందం

తిరుపతమ్మ ఆలయ ఉపకమిషనర్‌గా మహేశ్వరరెడ్డి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయం ఉప కమిషనర్‌గా బి.మహేశ్వరరెడ్డి నియమితులయ్యారు. గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఉద్యోగులు స్వాగతం పలకగా.. అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కార్యాలయంలో ఆలయ ఉప కమిషనర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. దీనిలో భక్తులకు మెరుగైన సేవలందించడంలో ఉపకమిషనర్ స్థాయి కలిగిన 14 ముఖ్య ఆలయాల్లో పెనుగంచిప్రోలు భక్తుల సంతృప్తి స్థాయిలో 52.7 శాతంతో చివరి స్థానంలో ఉంది. దీనిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్ ఆలయాల ఈవోలతో సమీక్షించారు. భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన పెనుగంచిప్రోలు ఆలయ ఈవో కిశోర్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని, ఎక్కడా పోస్టింగ్ ఇవ్వొద్దని ఆదేశించారు. దీంతో బుధవారం రాత్రికే మూడు నెలల దీర్ఘకాలిక సెలవుపై ఈవో కిశోర్‌కుమార్ వెళ్లిపోయారు. ఆ స్థానంలో మహేశ్వరరెడ్డి నియమితులయ్యారు.

పూజలో పాల్గొన్న మహేశ్వరరెడ్డి

(c) eenadu

ఈనాడు అమరావతి ఎన్టీఆర్

తారల తళుకులు

హీరో తేజ సజ్జా, హీరోయిన్ మీనాక్షి చౌదరిలు గురువారం నగరంలో సందడి చేశారు. బెంజిసర్కిల్ సమీపంలోని చందమామపేటలో ఏర్పాటు చేసిన ఓ సిల్క్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారిని చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. - న్యూస్‌టుడే, బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ)

చూస్తే తీగలు.. తాకితే నాగులు..

లారీ పైకెక్కి, విద్యుత్తు తీగలను గమనించకుండా ప్రమాదకరంగా తాళ్లతో లోడును ఎలా కడుతున్నారో చూడండి. పైగా చేతిలో ఇనుప రాడ్డు కూడా ఉంది. తీగలకు తగిలితే ఏమిటి పరిస్థితి. హనుమాన్‌పేటలో ప్రైవేటు ట్రావెల్స్ ఏజెన్సీలు ఉండడంతో బస్సులు, లారీలు వరుసగా నిలుపుతారు. బస్సులు, లారీలపైన లోడు కట్టే సమయంలో పైన విద్యుత్తు తీగలను గమనించకుంటే జరిగే ప్రమాదాన్ని ఊహించుకోవచ్చు. తస్మాత్ జాగ్రత్త. - ఈనాడు, అమరావతి

డప్పుకొడుతూ..

కూచిపూడి నృత్య ప్రదర్శన

పిల్లనగ్రోవి వాయిస్తూ..

ఉరకలెత్తిన ఉత్సాహం.. ఎగసిపడిన తరంగం

అట్టహాసంగా ప్రారంభమైన కృష్ణాతరంగ్

జానపద నృత్యాలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు, సంగీత గానం ఇలా అనేక ప్రదర్శనలు, యువత కేరింతలతో కృష్ణా విశ్వవిద్యాలయం హోరెత్తిపోయింది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కృష్ణా తరంగ్-2025 కార్యక్రమం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. సంగీతం, డ్యాన్స్, మిమిక్రీ, వివిధ రకాల వాయిద్యాల ప్రదర్శన, క్విజ్ తదితర విభాగాల్లో విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధానంగా నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా కళాశాలల విద్యార్థులు ఒకరితో ఒకరు పోటీపడుతూ చేసిన ప్రదర్శనలు ఆహూతుల మన్ననలు అందుకున్నాయి. తోటి విద్యార్థులు చప్పట్లు చరుస్తూ, ఈలలు వేస్తూ సందడి చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణం కోలాహలంగా కనిపించింది. - న్యూస్‌టుడే, కృష్ణా విశ్వవిద్యాలయం (మచిలీపట్నం)

గిరిజన నృత్యప్రదర్శనతో ఆకట్టుకున్న దుర్గామల్లేశ్వర కళాశాల విద్యార్థులు

భక్తిగీతానికి అమ్మోరు నృత్యంతో అలరించిన పీబీ సిద్ధార్థ కళాశాల విద్యార్థులు

ఒప్పుకోవద్దు ఓటమి.. వదులుకోవద్దు ఓరిమి..

సమస్యలు అధిగమించలేక.. బలవన్మరణం

ఈనాడు, అమరావతి

ప్రేమ విఫలం.. అనారోగ్య సమస్యలు.. తల్లిదండ్రులు మందలించారని.. ఇలా పలు కారణాలతో ఒత్తిడికి లోనై చాలా మంది ప్రాణాలు తీసుకుంటున్నారు. ఎంతో విలువైన జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారు. ఈ తరహా ఘటనలు ఇటీవలి కాలంలో జిల్లాలో పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి.

క్షణికావేశంలో నిర్ణయం.. నగరంలోని ఓ సంస్థలో పనిచేస్తున్న యువతికి ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇది ప్రేమ వరకు వెళ్లింది. పెళ్లి చేసుకోవాలని వీరిద్దరు నిర్ణయించుకున్నారు. వీరి పెళ్లికి పెద్దల నుంచి ఆమోదం లభించకపోవడంతో ఇటీవల ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

★ ఎనిమిదో తరగతి చదువుతున్న బాలిక చదువుపై సరిగా దృష్టి సారించడం లేదు. నిత్యం మొబైల్ చూస్తుండడంతో ఇటీవల ఆమె తల్లి గట్టిగా మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ప్రాణం తీసుకుంది.

అనారోగ్య సమస్యలతోనే ఎక్కువ.. ఎన్‌సీఆర్‌బీ తాజా గణాంకాల ప్రకారం నగర కమిషనరేట్ పరిధిలో మొత్తం 577 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. వీటిలో పురుషుల సంఖ్య ఎక్కువగా ఉంది. 455 మంది పురుషులు, 122 మంది మహిళలు ఉన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ 201 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో పురుషులు 147 మంది, మహిళలు 54 మంది ఉన్నారు. కుటుంబ సంబంధిత సమస్యలతో 163 మంది తనువు చాలించారు. ఆర్థికంగా తీవ్ర కష్టాలు ఎదుర్కొని దివాలా తీయడం, అప్పులపాలవడంతో 115 మంది ప్రాణం తీసుకున్నారు.

కుంగుబాటుతో నిర్ణయం.. సమస్యలు ఎదురైనప్పుడు వ్యక్తిలో క్షణికావేశం ఆత్మహత్యలకు దారితీస్తోంది. ముఖ్యంగా యువతలో జీవితంపై సరైన దృక్పథం లేకపోవడమూ కారణమే. యువతలో ప్రేమ విఫలం కావడం, తమ పెళ్లికి ఆమోదం లభించలేదని తొందరపాటు నిర్ణయం తీసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలూ కుటుంబాల్లో గొడవలకు కారణమవుతున్నాయి. భార్యాభర్తలకు తమ మధ్య బంధాలపై సరైన అవగాహన ఉండడం లేదు.

★ వ్యాపారం, వ్యవసాయం వంటి వాటిల్లో అప్పులు పెరిగిపోయి, విద్యార్థులు పరీక్షల్లో తప్పుతామని, చదువుల్లో వెనుకబడ్డామని జీవితంపై విరక్తితో ప్రాణం తీసుకుంటున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఆందోళనతో ఆత్మస్థైర్యం దెబ్బతిని, విశ్లేషణ శక్తి కొరవడుతుంది.

ఇలా చేస్తే.. ● తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. ● సమస్య ఏదైనా వివేకంతో ఆలోచించాలి. ● ఇతరులెలా అధిగమిస్తున్నారో గమనించాలి. ● కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో సమస్యను పంచుకోవడం ద్వారా కుంగుబాటు నుంచి బయటపడవచ్చు.

6న యువతులకు ఉద్యోగ మేళా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో నగరంలోని ఆంధ్ర లయోలా డిగ్రీ కళాశాలలో ఈనెల ఆరో తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ఉద్యోగ మేళా (కంపెనీ స్పెసిఫిక్ డ్రైవ్) నిర్వహించనున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీ.టెక్ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల వయసులోపు యువతులు (మహిళలు) అర్హులని పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీ టాటా ఎలక్ట్రానిక్స్ వారు పాల్గొంటున్నట్లు వివరించారు. ఇందులో ఎంపికైన వారికి నెలకు రూ.19,000ల నుంచి రూ.21,000 వరకు జీతం, ఉచిత వసతి, భోజన సదుపాయాలు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలి. రెజ్యూమ్ (బయోడేటా)తో పాటు ఆధార్, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నంబరు, పాన్, సర్టిఫికెట్ల నకళ్లతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు రామకృష్ణను (చరవాణి నంబరు 97018 34062) సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతులకు విజ్ఞప్తి చేశారు.

అమ్మానాన్నలకు స్వాగతం!

మెగా పీటీఎం-3.0 నేడు

విజయవాడ సిటీ: కూటమి ప్రభుత్వం కొలువుదీరాక.. సర్కారు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. వసతుల కల్పన.. మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం పంపిణీ వంటివి నిర్వహిస్తోంది. ఇక్కడ చదివే పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు పరీక్షల్లో వస్తున్న మార్కులు, ప్రతిభ. . తదితరాలను తెలిపేందుకు మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ (పీటీఎం) ఇప్పటికే రెండుసార్లు నిర్వహించింది. వీటితో సత్ఫలితాలు రావడంతో మూడోసారి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు.

రారండోయ్..

❖ విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, అధికారులు, దాతలను ఆహ్వానిస్తారు. ❖ తర్వాత ఒక్కో విద్యార్థి ప్రోగ్రెస్, బేస్‌లైన్ పరీక్షలో ప్రతిభను ఉపాధ్యాయుడు తల్లిదండ్రులకు వివరిస్తారు. ❖ విద్యార్థి ఇంకా మెరుగ్గా రాణించాలంటే తల్లిదండ్రుల ఎలా సహకరించాలో తెలియజేస్తారు. ❖ లీప్ యాప్‌ను ఎలా ఇన్‌స్టాల్ చేయాలో వీడియో ద్వారా వివరిస్తారు. ❖ మంచి, చెడు స్పర్శలు, కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్, స్కిల్ ఎడ్యుకేషన్‌పై వీడియోలు చూపిస్తారు. తర్వాత వేదికలపైకి అతిథులను ఆహ్వానించి ప్రసంగాలు.. ఆపై మధ్యాహ్న భోజనం చేస్తారు.

పాఠశాలలు...	
ప్రాథమిక	682
ప్రాథమికోన్నత	23
ఉన్నత	208
విద్యార్థులు	97,000

వికాస "మస్తు".. ❖ విద్యార్థులు.. సాంస్కృతిక ప్రదర్శనలు, గ్రంథాలయ పుస్తకాలు, క్రీడా పరికరాలు, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శిస్తారు. ❖ ఈ కార్యక్రమంతో పిల్లలు ఎలా చదువుతున్నారు? ప్రతిభ స్థాయిపై అవగాహన వస్తుంది. ❖ లోపాలను సరిదిద్ది.. అత్యధిక మార్కులు సాధించేలా తీర్చిదిద్దడానికి ఉపకరిస్తుంది. ❖ మరోవైపు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలు మెరుగవుతాయి. ❖ విద్యా విషయాలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ పెరిగి.. విద్యార్థి వికాసానికి దోహదం చేస్తుంది.

చెరకు క్రషింగ్ ప్రారంభం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారంలో 2025-26 సీజన్ క్రషింగ్‌ను గురువారం రాత్రి కర్మాగారం యూనిట్ హెడ్ యలమంచిలి సీతారామదాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రాంగణంలో సీతారామదాసు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు చెరకు సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్మిక, కర్షక సంక్షేమమే లక్ష్యంగా కర్మాగారం యాజమాన్యం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో కేసీపీ ఏరియా చెరకు రైతుల సంఘం అధ్యక్షుడు ఎన్వీ కృష్ణారావు, నాయకులు తిమ్మారెడ్డి, రత్నగిరిరావు, శివరామ్, మోహనరెడ్డి, కేసీపీ జీఎంలు వి. వి. పున్నారావు(కేన్), వసంతరావు(ఆర్థిక విభాగం), చంద్రబాబు(డిస్టిలరీ), డీజీఎంలు వెంకటేశ్వర్లు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ANDHRA PRADESH TOURISM · Ministry of Tourism Government of India · Ministry of Culture Government of India · Sangeet Natak Akademi

Incredible India

కర్ణాటక సంగీతం మరియు ఆంధ్ర యొక్క ఘనమైన వారసత్వపు వైభవోపేత కళా సంబరాలు

Krishnaveni Sangeetha Neerajanam

ఉ.9.00 గం. నుండి 6 మరియు 7, డిసెంబరు 2025

వేదిక: తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ

వేదిక: దుర్గా ఘాట్‌వద్ద పంచరత్న కృతులు

7 డిసెంబరు ఉ.7.00 గం.ల నుండి ఉ.8.00 గం.ల వరకు

సంగీత నాటక అకాడమి, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖతో కలిసి పర్యాటక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంచే ఈ ఆంధ్రప్రదేశ్ సంగీత, కళాకృతుల, జౌళి, వంట సంప్రదాయాల మరియు వారసత్వపు మనోహర సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించబడుతున్నది.

వివరాలకు సంప్రదించండి: krishnavenimusicfest.com

ప్రవేశం ఉచితం. అందరూ ఆహ్వానితులే

గూడు చెదిరింది.. గుండె బరువైంది!

ఇళ్లను కాపాడుకోలేక పోయామని బాధితుల గగ్గోలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

రూపాయి రూపాయి కూడబెట్టుకున్న నిరుపేద, మధ్య తరగతి జీవితాలు వారివి. కలల గూడు సొంతం చేసుకోవాలని కొండంత ఆశతో ఇళ్లను కట్టుకున్నారు. అధికారులు వాటిని కూల్చివేస్తామంటూ రాగా ఆపాలంటూ వేడుకున్నా వీలుకాలేదు. రెండు దశాబ్దాల పాటు ఆత్మీయంగా చూసుకున్న పొదరిళ్లు కళ్లెదుటే కుప్పకూలడంతో గుండెలవిశాయి. ఇళ్లే లేకుంటే బ్యాంకు రుణాలు ఎలా తీర్చాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈసీలో ఎటువంటి అభ్యంతరాల్లేవని నిర్ధారించిన తర్వాత ప్లాట్ కొనుగోలు చేసినా వారికి కష్టాలు తప్పలేదు. ఇంటి పన్ను, కుళాయిలు, విద్యుత్తు కనెక్షన్ల కోసం రూ.వేలు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. విజయవాడ జోజినగర్‌లోని 42 ప్లాట్లలో నివాసం ఉంటున్న బాధితుల వేదన ఇది.

కూల్చిన ఆవాసాల వద్ద బాధితులు

ఖాళీ చేయమనడం అన్యాయం

ప్లాట్ల రిజిస్ట్రేషను సమయంలో పట్టించుకోని సొసైటీ సభ్యులు 15 ఏళ్ల తర్వాత తమను ఖాళీ చేయమనడం అన్యాయం. బ్యాంకు రుణం తీసుకుని రూ.లక్షలు ఖర్చు పెట్టి కొన్న స్థలంలో గృహం నిర్మించుకుంటే దాన్ని కూల్చారు. బ్యాంకు అధికారులకు మేము ఏమి సమాధానం చెప్పాలి. నగదు, ఇల్లు, ప్లాటు పోయి రుణం చెల్లించాలంటే భారమవుతోంది. - లలిత కుమారి

పెద్దలు స్పందించాలి

రిజిస్టరైన ప్లాటులో కార్పొరేషన్ అనుమతితో ఇంటి ప్లాను తీసుకొని నిర్మించుకుంటే దాన్ని కూల్చడం ఎంత వరకు సబబు. కుళాయి, విద్యుత్తు కనెక్షన్లు, ఇంటి పన్ను అన్నీ ఉన్నాయి. ఇళ్లను నేలమట్టం చేయడం తగదు. ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించాలి. - విజయలక్ష్మి

తప్పని చెప్పే వారు లేరు



డిసెంబరు 31 వరకు తొందర పడొద్దని న్యాయస్థానం ఇచ్చిన స్టే ఉత్తర్వును పోలీసులు, కబ్జాదారులు ఎందుకు ఉల్లంఘించారో? సమాధానం చెప్పాలి. సామగ్రిని రోడ్డు మీద పడేసి ఇల్లు కూలుస్తుంటే తప్పని చెప్పే వారు కరవయ్యారు. సమయం ఇస్తే సర్దుకుంటాం అని చెప్పినా పట్టించుకోలేదు. - ప్రవీణ్

పశువులకూ.. వసతి గృహాలొస్తున్నాయ్!

ప్రయోగాత్మకంగా ఎన్టీఆర్ జిల్లాలో అమలు

ఈనాడు, అమరావతి

పశువులను వసతిగృహాల్లో పెట్టే.. యానిమల్ హాస్టల్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్థలం..సమయం లేని వారి పశువులను ఈ హాస్టళ్లల్లో పెట్టి ఆలనాపాలన వారే చూసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ జిల్లాను ఎంపిక చేశారు.

ఒక్కో హాస్టల్‌కు 25 పశువులు..

✦ ప్రాథమికంగా రాష్ట్రంలో నియోజకవర్గానికో హాస్టల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్నారు. నందిగామ మండలంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు పరిశీలిస్తున్నారు.

✦ ఒక్కో హాస్టల్ అరెకరం స్థలంలో ఏర్పాటు చేయాలన్నది ఆలోచన. ఇందులో 20-25 పశువులు పట్టేలా నిర్మాణం చేపడతారు. మిగిలిన స్థలంలో గడ్డి అభివృద్ధి చేస్తారు. నిర్మాణానికి రూ.10లక్షల నిధులు ఉపాధిహామీ నుంచి విడుదల చేస్తారు.

✦ ఇవన్నీ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. కొద్ది రోజులు నిర్వహించిన తర్వాత పాడి రైతులంతా సంఘాలుగా ఏర్పడి ఇలాంటి హాస్టళ్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. సొంత స్థలం ఉంటే సరే లేదంటే ప్రభుత్వమే స్థలం సమకూరుస్తుంది. షెడ్డు నిర్మాణానికి సైతం ఉపాధి హామీ నుంచి నిధులు సమకూర్చేలా అధికారులు సమాలోచన చేస్తున్నారు.

✦ గ్రామాల్లో ఆసక్తి ఉన్నవారు తమ పశువులను అక్కడికి తరలిస్తే వాటికి దాణా, గడ్డి, నీరు అన్నీ నిర్వాహకులు చూసుకుంటారు. ఉదయం సాయంత్రం వెళితే యజమానుల ముందే పాలు పితికి అప్పగిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహణకు అయ్యే ఖర్చు యజమానులు చెల్లించాల్సి ఉంటుంది.

VIJAYA ENGINEERING COLLEGE

(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH, Hyd.)

Wyra Road, Ammapalem, KHAMMAM. Cell : 9553702799 ,9951962799

FACULTY RECRUITMENT

Wanted **Professors, Associate Professors, Assistant Professors** in the Departments of **CSE, CSE (AI & ML), CSE (Data Science), ECE, EEE, English, Physics, Chemistry, Maths & MBA.**

Qualifications and Pay Scale are as per AICTE Norms.

Qly: NET/SLET/SET/Ph.D is compulsory for **Maths, Chemistry, Physics & English** candidates

Interested and eligible candidates can apply by sending their resume along with certificates by mail to **vec.vijaya@gmail.com on or before 15-12-2025.**

Dr.V.Chinnaiah, M.Tech, Ph.D Principal — Sri P.Ushakiran Kumar, M.Tech Secretary

OPENS TODAY

BRIDAL & LIFESTYLE JEWELLERY FROM RENOWNED JEWELLERS

HI LIFE JEWELS

DISCOVER JEWELLERY TRENDS

OVER 75+ JEWELLERY BRANDS

5.6.7 DEC

NOVOTEL VIJAYAWADA VARUN

10 am - 9 pm | Valet Parking | Entry fee Rs.60

కలశ జ్యోతులు.. కమనీయ కాంతులు

సింహ వాహనంపై ఊరేగుతున్న గంగా పార్వతీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి

భవానీ దీక్షల విరమణను పురస్కరించుకొని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో దీక్షాధారులు కలశజ్యోతుల ఊరేగింపును గురువారం నిర్వహించారు. దారి పొడవున జై భవానీ.. జైజై భవానీ, అమ్మ దుర్గమ్మ.. జగన్మాత దుర్గమ్మ అంటూ అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. - న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

కలశజ్యోతుల ప్రదర్శనలో భక్తులు

సత్యవర్ధన్ అపహరణ కేసు..

వంశీ అనుచరుడు రామాంజనేయులు అరెస్టు


రామాంజనేయులు

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్ అపహరణ, దాడి కేసులో వల్లభనేని వంశీ అనుచరుడైన యర్రంశెట్టి రామాంజనేయులు అలియాస్ రాము అలియాస్ పొట్టి రాము (ఏ9)ను పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలోని ఆయన ఇంట్లో ఉండగా గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. గత పది నెలలుగా నిందితుడు పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలో ఉన్నాడు. ఇటీవల విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురైంది. విచారణ అనంతరం నిందితుడిని శుక్రవారం ఎస్సీ, ఎస్టీ కోర్టులో న్యాయాధికారి ఎదుట హాజరుపరిచే అవకాశం ఉంది.

కిడ్నాప్‌లో కీలకపాత్ర..

.. తెదేపా కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను బెదిరించి కేసును ఉపసంహరించుకునేలా చేయడంలో రామాంజనేయులు కీలక పాత్ర పోషించాడు. సత్యవర్ధన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో హనుమాన్ జంక్షన్ తీసుకెళ్లి బెదిరించాడు. వాంగ్మూల పత్రాలపై సంతకాలు తీసుకున్నాడు. మరుసటి రోజు బాధితుడిని విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తీసుకెళ్లి.. ఈ కేసుకు తనకు సంబంధం లేదనీ, ఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనని అతనితో న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇప్పించాడు. వాంగ్మూలం ఇచ్చిన అనంతరం.. ఫిబ్రవరి 10న సత్యవర్ధన్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లి.. మై హోమ్ భుజాలో వంశీని కలిపించారు. ఆ రాత్రి అక్కడే ఉంచి బెదిరించారు. అనంతరం 11న ఏపీ 40 బీజీ 5005 నంబరు గల కారులో మిగిలిన నిందితులతో కలసి విశాఖపట్నం తీసుకెళ్లాడు.

వైకాపా హయాంలో గన్నవరంలో అక్రమాలు...

వైకాపా హయాంలో వల్లభనేని వంశీ గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అతని పలుకుబడిని ఉపయోగించుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డాడు. బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన రామాంజనేయులు.. బాపులపాడు, గన్నవరం మండలాల్లో సీఆర్డీఏ అనుమతి లేకుండా కుప్పలుతెప్పలుగా లే ఔట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. నియోజకవర్గంలో వేసిన జగనన్న కాలనీల కోసం సేకరించిన భూముల విషయంలో భారీగా దండుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అటు అధికారులు, ఇటు రైతులకు మధ్యవర్తిగా వ్యవహరించి సొమ్ము చేసుకున్నాడు. అంపాపురంలో నిర్వహించిన సంక్రాంతి జూద శిబిరం నిర్వహణలో కీలక భూమిక పోషించాడు. వివాదాల్లో ఉన్న ఆస్తులను గుర్తించి తక్కువ ధరకు చేజిక్కించుకునేవాడు.

జిల్లాలో నూతన ఇసుక రేవులు.. 7

ఎన్టీఆర్ కలెక్టరేట్: జిల్లాలో ప్రస్తుతం 9 ఇసుక రేవుల్లో 7.27 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయి. త్వరలో మరో ఏడు కొత్త రేవులు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఇసుక విధానాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉల్లంఘనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి 6వ జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని గురువారం వర్చువల్‌గా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక సరఫరా జరిగేలా పని చేయాలన్నారు. నూతన రేవులకు సంబంధించి కృష్ణా నది, మునేరు వాగు పరిధిలో జగ్గయ్యపేట, చందర్లపాడు మండలాల్లో రెండేసి, కంచికచర్ల మండలంలో మూడు రేవులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా కాకుండా పోలీసు శాఖ సహకారంతో పటిష్ఠ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 248 కేసులను నమోదు చేయగా, 440 మందిని అరెస్టు చేసినట్టు వివరించారు. జేసీ ఎస్.ఇలక్కియా, గనుల శాఖ డీడీ శ్రీనివాసరావు, సమన్వయ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)

(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)

(Accredited with A++ Grade by NAAC)

Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)

Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org

WANTED FACULTY

Applications are invited for the Posts of

Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell Lab Technicians, Wardens, Office Staff

Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred. Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.

Secretary & Correspondent

(c) eenadu



దాత ఆర్‌వీఆర్ చౌదరికి రసీదు అందిస్తున్న మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే మండలి. పక్కన కొనకళ్ల నారాయణ, కొమ్మారెడ్డి పట్టాభి, ఆలయ డీసీ వరప్రసాదరావు

భక్తుల ఇలవేల్పు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

50 కిలోల వెండితో తయారుచేసిన మండపం, పానవట్టం బహూకరణ

అలంకరణలో మండపం, పానవట్టం

మోపిదేవి, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా మోపిదేవిలోని మోహినీపుర క్షేత్రం భక్తుల పాలిట కల్పతరువని, భక్తుల కోర్కెలు శీఘ్రగతిన నెరవేర్చే ఇలవేల్పు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అని హైదరాబాద్‌కు చెందిన ఆర్‌వీఆర్ గ్రూపు అధినేత, ఆర్‌వీఆర్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్మన్ రావి వీరరాఘవ చౌదరి, సౌభాగ్యలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. స్వామివారికి రూ.కోటి విలువ చేసే 50 కిలోల వెండితో తయారు చేయించిన మండపం, పానవట్టాన్ని గురువారం వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయానికి బహూకరించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు ద్వారా స్వహస్తాలతో దాత దంపతులు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందించారు. శిలాఫలకం ఆవిష్కరించారు. తొలుత 11 మంది రుత్వికులు, ఆలయ ప్రధానార్చకులు బుద్ధుపవన్‌కుమార్ శర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మ, బాలకృష్ణ, బండ్లమూడి మణిదీప్‌లు దాత కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. నాగదేవత పుట్టకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతులు సమర్పించారు.

నగరంలో చిరు జల్లులు

ఎన్టీఆర్ కలెక్టరేట్: దిత్వా తుపాను ప్రభావంతో విజయవాడలో చిరు జల్లులు పడ్డాయి. బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ గాంధీనగర్, భవానీపురం 1.8, అజిత్‌సింగ్‌నగర్ 1.4, పటమటలో 1.2 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంది. తుపాను ప్రభావంతో జిల్లాలో ఆకాశం మేఘావృతమైంది.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology, AUTONOMOUS, MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY, RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
FM Partner: Mee FM | TV Partner: ETV Andhra Pradesh | Organised by: ఈనాడు

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, బీఈడీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్ జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్లు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణ పత్రం (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్స్, అండర్ గార్డ్, హ్యాండ్ గ్లోవ్స్ వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్ క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా: ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీసు, గూడవల్లి విలేజ్, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా-521104

వివరాలకు: 9121170928, 91549 91113

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ఎస్సీ.. ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం పటిష్ఠంగా అమలు

నూతన కమిటీ సభ్యులతో కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. సదరు చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. వేధింపుల కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పని చేయాలని సభ్యులకు సూచించారు. ఏవైనా లోపాలను గుర్తిస్తే వెంటనే తెలియజేయాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాత కమిటీ గడువు ముగియండంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. డీసీపీ సరిత మాట్లాడుతూ.. జిల్లాలో 49 కేసులు విచారణ దశలో ఉన్నట్టు తెలిపారు.

పీఎం ఏజీవై కింద 82 గ్రామాలు : ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎం ఏజీవై) కింద మూడు దశల్లో జిల్లాలో 82 గ్రామాలను గుర్తించినట్టు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలను సదరు పథకం కింద అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, ఏసీపీలు పావన్ కుమార్, దుర్గారావు, డీఎంహెచ్‌వో ఎం.సుహాసినీ, డీఏవో విజయకుమారి, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి.కీర్తి, కమిటీ అనధికార సభ్యులు బి.రాజు, పి.ఆనంద కీర్తి, ముత్యాల రాణి, వై.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నయన మనోహరంగా కలశజ్యోతుల ఊరేగింపు

జ్యోతులతో వెళ్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ తదితరులు

సందడిగా కోలాట ప్రదర్శన

ఇంద్రకీలాద్రి, సత్యనారాయణపురం(గాంధీనగర్) న్యూస్‌టుడే : భవానీ దీక్షల విరమణను పురస్కరించుకొని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో దీక్షాధారులు కలశజ్యోతుల ఊరేగింపును గురువారం నిర్వహించారు. సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రం నుంచి ఇంద్రకీలాద్రి వరకు ప్రదర్శన సాగింది. శివరామకృష్ణ క్షేత్రంలో ఉత్సవమూర్తులకు విజయవాడ మధ్య నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ దీక్షాధారులతో కలిసి ప్రత్యేక పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మాట్లాడుతూ 1981 నుంచి భవానీ దీక్షల విరమణ సందర్భంగా కలశజ్యోతుల ఊరేగింపును నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని చెప్పారు. సత్యనారాయణపురం నుంచి గాంధీనగర్, ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు, పోలీసు కంట్రోల్ రూమ్, వినాయకుడి గుడి పైవంతెన, రథం సెంటర్ మీదుగా ఊరేగింపు ఇంద్రకీలాద్రికి చేరింది. ఇందులో కోలాట, నృత్య బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కనకదుర్గానగర్‌లో భవానీ దీక్షాధారులు తీసుకొచ్చిన కలశజ్యోతులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఉంచి లిఫ్టు, మెట్ల మార్గంలో దీక్షాధారులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందులో పాల్గొన్న దీక్షాధారులకు అధికారులు ఉచితంగా ప్రసాదం పంపిణీ చేశారు. ట్రస్టు బోర్డు సభ్యులు బడేటి ధర్మారావు, గూడపాటి సరోజనీ దేవి, శ్రీనివాసరావు, రాఘవ రాజు, వెలగపూడి శంకర్ బాబు పాల్గొన్నారు.

ఇళ్ల కూల్చివేతపై కొనసాగుతున్న ఆందోళన

కలెక్టర్‌ను కలిసిన బాధితులు

ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బాధితుల నిరసన

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే- విద్యాధరపురం, భవానీపురం : విజయవాడ జోజినగర్‌లో న్యాయస్థానం ఆదేశాలంటూ బుధవారం 42 ఇళ్లు కూల్చేసిన అంశంపై ఆందోళన కొనసాగుతోంది. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న పేదల గృహాలను కూల్చడంపై బాధితులు ఆందోళన బాట పట్టారు.

న్యాయం చేయాలి : భవానీపురంలోని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన నిర్వహించారు. అన్యాయంగా తమ గృహాలను కూల్చారని, తప్పుడు పత్రాలు సృష్టించి న్యాయస్థానంలో కేసులు వేశారని ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి న్యాయం చేయాలని కార్యాలయం వద్దనే బైఠాయించారు.

అండగా నిలుస్తాం : బాధితులకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడ శ్రావణ్ కుమార్ అన్నారు. ఇళ్లు కూల్చిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించి బాధితులతో మాట్లాడారు. న్యాయబద్ధంగా ప్లాట్లు కొని ఇళ్ల రిజిస్ట్రేషను చేయించుకుంటే ఏకపక్షంగా పోలీసుల మద్దతుతో సొసైటీ నిర్వాహకులు ఏ విధంగా కూలగొడతారన్నారు. ఇళ్లు లేని వారికి గృహాలు ఇస్తామని చెబుతూనే అప్పులు చేసి నిర్మించుకున్న ఇళ్లను కోర్టు స్టే ఉత్తర్వులున్నా కూల దోశారని, నివాసితులను రోడ్డు పాలు చేయడం అమానవీయమని, వారికి న్యాయం చేయాలని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు డిమాండ్ చేశారు.

విచారణ చేయిస్తాం : బాధితుల ఆవేదనపై ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది బాధితులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దగ్గరకు తీసుకెళ్లారు. బాధితులకు సంబంధించిన స్థల పత్రాలను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విచారణ చేయిస్తానని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

విద్యుత్తు శాఖ పనితీరుపై ఎమ్మెల్యే మండిపాటు

పైపులైన్ పగిలిన వీడియో చూపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తిరువూరు, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలానికి కృష్ణా జలాలను తీసుకురావాలనే లక్ష్యంతో రూ.50 కోట్ల అంచనాతో పైపులైన్ పనులు చేస్తుంటే.. విద్యుత్తు శాఖ దానికి తూట్లు పొడుస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు మండిపడ్డారు. గురువారం తిరువూరు మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన కృష్ణా జలాల సరఫరాకు ఏర్పాటు చేస్తున్న పైపులైను పగిలిన వీడియోలను సభ్యులకు చూపించారు. విద్యుత్తు శాఖ తీరుతో పైపులు పగలడంతో రూ.మూడున్నర కోట్ల వరకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అనంతరం పలువురు సభ్యులు లేవనెత్తిన సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శ్మశానవాటికల ఇబ్బందులపై పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని.. సమస్యల పరిష్కారానికి స్థలాలు పరిశీలించాలని, సాధ్యమైనంత త్వరగా ఇబ్బందులు తొలగించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీ గద్దల భారతి, జడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, ఎంపీడీవో రవిబాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నావికాదళ మాజీ సైనికుల కుటుంబ సభ్యుల సదస్సు నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : నావికాదళ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో నేవీ హెడ్‌క్వార్టర్స్ ఈస్టర్న్ నావెల్ కమాండ్ ఐఎన్ఎస్ కళింగ అధికారులతో కలిసి నేవీ మాజీ సైనికులు, కుటుంబ సభ్యులకు ముఖాముఖి నిర్వహిస్తామని జిల్లా సైనిక సంక్షేమాధికారిణి కె.కల్యాణవీణ తెలిపారు. నేవీకి చెందిన మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల కోసం అమలు చేస్తున్న ఉపకారవేతనాలు, మ్యారేజ్ గ్రాంట్ పెన్షన్ల మంజూరు, పంపిణీలో ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన నేవీ మాజీ సైనికులు /వితంతువులు, వారి కుటుంబ సభ్యులు హాజరవ్వాలని ఆమె కోరారు.

NOTICE

As per the instructions given by my clients (1) **Katarapu Rani** wife of Katarapu Jaya Rao (2) **Katarapu Suresh Babu** Son of Katarapu Jaya Rao, (3) **Yarasani Mariyamma** Daughter of Katarapu Jaya Rao, (4) **Katarapu Chanti Babu Son of Katarapu Jaya Rao,** All of them are resident at Door No 24-161, Gollapudi, Vijayawada Rural Mandal, NTR District, A.P., India.

Whereas my first client Katarapu Rani's husband, and my remaining clients father Mr. Katarapu Jayarao is the absolute true and lawful owner of an extent of 250-0 Sq. Yards or 209-032 Sq. Mts of vacant site, located at Surayapalem area in Re-Survey No 7/2A Situated at the Gollapudi Village, Vijayawada Rural Mandal, NTR District, that property was purchased From Sri. Kukutla Koteswara Rao, on 22-June-2000 and got the sale deed registered before the Sub-Registrar of Ibrahimpatnam, vide document No. 2304/2000 and entered into book No.1, and **Sri. Kukutla Koteswara Rao** has delivered the possession and title to Mr. Katarapu Jayarao on the same day. And enjoying the same in Mr. Katarapu Jayarao possession with absolute rights without any disputes whatsoever. The said Mr. Katarapu Jayarao died intestate on 20-October-2021. But above said document Layout plan number and Plot no are not mentioned

My claints acquired the plan and conducted survey of the plot in the year 2023, Plot No 19, an extent of 250 Sq. yards of site in re-survey No 7/2A situated at the Gollapudi Village, on the basis of layout plan bearing No 53/81/ASUDA, Plot No 19 was demarcated with stones in accordance with the layout plan bearing No 53/81/ASUDA belongs to File No. C3-1931/81. My claints are jointly enjoying the same in their possession with absolute rights without any disputes from anybody and with specific boundaries of Plot No 19, an extent of an extent of 250-0 Sq. Yards of vacant site I declare to all that, my clients are not getting any income from the below mentioned schedule property and decided to sell the property for sale and for the offer made by my clients, the purchaser Mr. Sompaka Mani Kumar son of Mohan Rao, resident at 24-175, Nallakunta, Gollapudi Village and others has agreed to purchase the below mentioned schedule property for a valuable consideration. If anybody has any objections in this conection over the scheduled property should intimate within one week from the date of this notice by registered post to the below mentioned address. I declare to all that the objections which come after seven days shall not bind my clients.

SCHEDULE: An extent of 250-0 Sq. Yards or 209-032 Sq. Mts, Plot No 19, bearing L.P No 53/81, Property situated at Surayapalem area, in re-survey No. 7/2A situated at the Gollapudi Village, within the limits of the Vijayawada Rural mandal, NTR district, within the jurisdiction of the Joint Sub-Registrar, Ibrahimpatnam and within the following **boundaries: EAST:** Plot No 26 belong to Katamneni Rangarao, **SOUTH:** Plot No 20 belong to Gudavalli Ramabhadra Acharlu and others, **WEST:** 33-0 feet wide Road, **NORTH:** Plot No 18 belong to Kota rajaiha and others. In between the above four boundaries an extent of **250-0 Sq. Yards or 209-032 Sq.mts** of vacant site, along with all easements rights was already agreed to sold by my clients to the purchaser Mr. Sompaka Mani Kumar and Others.

G. SIVA PRASADA RAJU B.Com., B.L..
ADVOCATE & NOTARY
23-5-6, Vandanapu Vari Street, Satyanarayanapuram,
VIJAYAWADA-520 011, Cell: 99480 84840

91.9 FM Vijayawada Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-WB-4377 Ley Land 3718 Model 2018 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

AP-39-VF-8348 TATA 3118 Model 2017 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

AP-39-TT-1991 TATA 3118 Model 2018 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

AP-16-TH-8668 TATA 3118 Model 2016 is for sale in as is Where is Condition. Sundaram Finance Ltd. ✆ 94409 09701, 85006 67210

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును.స్పాట్ క్యాష్. ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆83338 33368

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

TENDER

ప్రకటన

యూత్ హాస్టల్ విజయవాడ నందు నిరుపయోగముగా యున్న సామన్లు ఎలా ఉన్నాయో అలాగు ఆక్షన్ వేయబడును. ఆసక్తి కలిగిన వారు కొటేషన్ లేదా టెండరు లో పాల్గొనగలరు. ఆసక్తి గల వారు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 99663 57021 90009 30777

EDUCATION

విజయవాడలో BPT / B.Sc. మెడికల్ ల్యాబ్ / డిప్లమో ఇన్ MLT, అనస్తీషియా, కార్డియాక్, డయాలసిస్, రేడియోగ్రఫీ, మెడికల్ ఇమేజింగ్ కోర్సులు. అర్హత: ఇంటర్. CQ / MQ సీట్లు - తక్కువ ఫీజు. స్కాలర్‌షిప్ / హాస్టల్స్ కలవు. ✆ 88866 54339.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 90926 92403, చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

గాయిత్రి గ్రూపు, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆99590 21122, 96038 42233

REAL ESTATE

LAND FOR SALE

VIZAG The city of destiny
THE NEXT GLOBAL INVESTMENT HUB!
Software Hub @ Vizag
Google AI Hub Data Center
TAKE ADVANTAGE OF OPPORTUNITY
PRIME LAND FOR SALE
8 ACRES LAND @ LANKELAPALEM, VISAKHAPATNAM
Opp. Homibaba Tata Cancer Hospital for Commercial / Residential Use Abutting National Highway
12.80 ACRES LAND @ KANITHI, Near. Sardar Nest Gated Community, Visakhapatnam
Contact : 96662 94443
E-mail: csvppl@gmail.com

Uppaluru(Vi),K ankipadu (Mdl.) Krishna (dt.) Total land:3.16 Acres, R.S.No: 4-2C-1Acres, R.S.No:4-2B-1Acres R.S.No:4-2A-1A-Ac0.895Cs, R.S.No:4-2A-1B-Ac0.18Cs, R.S.No:4-2A-2-Ac 0.085CS and Total land (S.Yards): 653.35 Sy. Yards.Rs .No.4/1C-283.98S.Yrds R.S.4/1C-369S. Yrds. 97012 51090, 90141 12000

PLOT FOR SALE

12గ్రా|| గోల్డ్& రిజి ఫ్రీ కంచికచర్ల-అమరావతి ORRకి దగ్గర ఇళ్ళకు అనుకొని CRDA &4 గ్రా|| గోల్డ్& రిజి ఫ్రీ ఇళ్ళకు దగ్గర పంచాయతీ ప్లాట్లు. 88018 03689

TO LET

COMMERCIAL

విజయవాడ గవర్నరుపేట కోదండ రామిరెడ్డి వీధి శ్రీమహేశ్వరీ ప్యాలెస్ నందు గ్రౌండ్‌ఫ్లోర్ 2000 Sft ఫస్ట్‌ఫ్లోర్ 3500 Sft అద్దెకు కలదు. ✆ 94909 15637

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/ AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆:76599 88728

Wanted Female Telecallers. Qualification any Degree. Age limit 25 to 45 years, Salary: 10000/- to 12000/- working location: Master Minds College, Vijayawada. Contact: 89781 80832.

Wanted Telecallers. Q: Inter/ Degree. Salary: Negotiable ★ Gates Institute of Management & Sciences, VJA. ✆ 86449 93322

Wanted Male Class Incharges, Computer Operators & Graphic Designers to work in Sri Medha Jr. College, Labbipet. Pay upto 18K. Exp: Min 3 years. Age: 30-40 Yrs. Qual: Any Degree/ B.Tech. 91542 10069.

Hiring Now FINGER6 ARCHITECTS, Vijayawada Vacancy: Architect, site Engineer, Office Boy Freshers / Experienced can Apply Contact: 90630 26178, Mail Id: stepinfinger6@gmail.com

గుడివాడలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 99123 40968.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000 వ: 18-35 ✆: 77309 58410.

WANTED
ACCOUNTANT (FEMALE)
Well experience in Tally Prime, MS Office, GST & Office Maintenance. Knowledge in English & Hindi
MODERN FOOD PRODUCTS
Phase 3, Plot No. 31, Autonagar, Vijayawada-520 007.
Email: modefru@rediffmail.com
✆ 98485 42020 0866 2542020

ఉప్పులూరు, పటమట, VJA సిటీలో సె॥గార్డ్స్ & గాంధీనగర్‌లోని హస్పటల్‌కు ఆయాలు కావలెను. వయస్సు, చదువుతో పనిలేదు అనుభవం బట్టి జీతం, వసతికలదు. ✆ 92472 71222, 88019 53666

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 89776 39662, 89776 39663

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

VJAలోని ప్రముఖ ఆఫీసు కొరకు ఇంటర్ పాసైన 20- 40yrs, జీ:10-20 వేలు+ ఇన్సెంటివ్ T.C/TL/ Exe కావలెను ✆70957 91736, 93816 91391

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 94408 03362

BOOK YOUR COLOUR CLASSIFIED ₹ 1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు
• తిరువూరు • మైలవరం

రైతు సంక్షేమమే ధ్యేయం

కార్యక్రమంలో తెదేపా నాయకులు, రైతులు

తిరువూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు కిలారు విజయబిందు పేర్కొన్నారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రోలుపడి గ్రామ సచివాలయం వద్ద రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ..ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో 270 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రూ.3.5 కోట్లను 24 గంటల్లోనే ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు.

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభం

తిరువూరు, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురంలో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీఎల్‌డీవో) కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో వెంకటరమణ, అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన వందనం

★ పట్టణంలోని ఆరో వార్డులో డ్రైయిన్‌జీలో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని స్థానికుడు రాజశేఖర్ 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించి శుభ్రం చేయించారు. ★ పట్టణంలోని నాలుగో వార్డులో డ్రైయిన్‌జీలో మురుగు పారక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుడు కృష్ణారావు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించి.. శుభ్రం చేయించారు. **- తిరువూరు టౌన్‌ న్యూస్‌టుడే.** ★ మండలంలోని నరసాపురం ఎస్టీకాలనీలో వీధుల వెంట చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. పంచాయతీ ఈవో జి.స్వాతి స్పందించి.. శుభ్రం చేయించారు. **- విస్సన్నపేట, న్యూస్‌టుడే**

? స్థానిక పులివాగు వంతెన దాటాక మైలవరం వెళ్లే ప్రధాన రహదారి వెంట మురుగు కాలువలు పూడుకుపోయి దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నాం. -వెంకటేశ్వరరావు గ్రామస్థుడు. ✓ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో కాలువల పూడిక తీయించి దోమల నివారణకు చర్యలు చేపడతాం. **-వై.బసవలింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి - జి.కొండూరు, న్యూస్‌టుడే**

మద్దతు దక్కక.. మార్పు దిశగా..

పెరుగుతున్న విత్తన మొక్కజొన్న సాగు

మైలవరం, న్యూస్‌టుడే

సాధారణ మొక్కజొన్నకు మద్దతు ధర గగనంగా మారుతోంది. అష్టకష్టాలు పడి పండించాక ప్రకృతి వైపరీత్యాలతోపాటు కొనుగోళ్లు పూర్తిగా వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటంతో సాగుకు కర్షకుల్లో నిరుత్సాహం ఆవహించింది. దాంతో లాభాల బాట వేసే దిశగా.. పెట్టుబడులకు ఇబ్బందులు ఉండవని మూడొంతులకు పైగా విత్తన మొక్కజొన్న సాగుకు మొగ్గు చూపుతున్నారు.

రబీలో ఆరుతడి పంటల్లో ప్రధానంగా గత నాలుగేళ్లుగా విత్తన మొక్కజొన్న సాగు చేపడుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 5 వేల ఎకరాల వరకు సాగు చేస్తుండగా, గత రెండేళ్ల నుంచి విత్తన కంపెనీలు మైలవరం, తిరువూరు ప్రాంతాల్లో ప్రవేశించాయి. అప్పటివరకు కేవలం పదుతూ ప్రాంతం (జీనరేకు) మొక్కజొన్న సాగు చేసిన రైతులను విత్తన కంపెనీలు ఆహ్వానించడంతో ఆ దిశగా 'సేద్యం' చేపట్టారు. విత్తనాల సరఫరా, రసాయన ఎరువుల పంపిణీ ఆయా కంపెనీలే బాధ్యత తీసుకోవడంతోపాటు ఒప్పందం మేరకు విత్తన దశలోనే సగం నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ఈ సాగుపై ఆసక్తి పెరిగింది. ఎకరానికి కనీసం 3 టన్నుల దిగుబడి అంచనాతో.. రూ.90 వేల చొప్పున చెల్లిస్తుండగా, అందులో తొలి విడతగా సగం డబ్బులు, విత్తనాల నాటక ముందే రైతుల ఖాతాల్లో వేస్తుండడంతో సాగుకు వెనుకాడటం లేదు. సాధారణ రకం సాగుచేస్తే.. విత్తనాలు అమ్మే వరకు ధీమా లేకపోవడంతో ఈ ఏడాది విత్తన సాగు పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

పామాయిల్‌లో అంతర పంటగా మొక్కజొన్న సాగు

దాంతో పాటు ఈ ఏడాది పాప్‌కార్న్ మొక్కజొన్న పైనా ఆసక్తి పెరగడంతో, కొంతమేరకు ఆ దిశగానూ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ సేద్యంలో పాప్‌కార్న్ రకం విత్తనాలకు గిరాకీ ఏర్పడగా, అవి దొరకడం లేదని చెబుతున్నారు. సాధారణ రకం విత్తనాలతో సాగు కనీసం 15 శాతం పోసినా రైతులు, అధికారులు చెబుతున్నారు.

మూడొంతులు ఇదే..

ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న సాగు మొదలైంది. దాదాపు 70 నుంచి 80 శాతం విత్తనాలనే నాటారు. మిగతా రైతులు పత్తి చేలను దున్నేసి, నాటేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు చేపట్టిన సాగులో మూడొంతులకు పైగా విత్తన మొక్కజొన్న కావడం విశేషం.

దళారులతో జాగ్రత్త

వ్యాపారానికి అధికారులు, ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం లేకుండా రైతుతో విత్తన కంపెనీలు, నేరుగా పంట ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అంతా సవ్యంగా సాగితే ఎకరానికి రూ.90 వేల నుంచి రూ.లక్ష వరకు దిగుబడి చెల్లిస్తున్నారు. అయితే కంపెనీలు, రైతులకు మధ్య ఉంటున్న దళారులు కంపెనీల నుంచి వచ్చే సొమ్ములను నొక్కేసి కర్షకులను ఏడిపిస్తున్నారు. గతేడాది పంట కోతక, ఎగుమతుల సమయంలో డబ్బులు చెల్లించకపోవడంతో పలు గ్రామాల్లో గొడవలు జరిగాయి. లారీలను కదలనివ్వకుండా ఆపిన ఉదంతాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచిస్తున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: తెదేపా మండల కార్యాలయంలో కొర్లమండ ప్రాంతానికి చెందిన అయిదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2,51,941 విలువైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు, నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు, కట్టలూరు రాజా, కొంగల శ్రీను, పల్లెపాము రాంబాబు, బబ్రి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ చేస్తున్న తెదేపా నాయకుడు సుబ్బారావు తదితరులు

బుల్లా రాజుకు అభినందన

జి.కొండూరు: మండలంలోని కవులూరు గ్రామానికి చెందిన బుల్లా రాజు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడిగా గురువారం కలెక్టర్ నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి అక్కల రామ్మోహనరావు, జి.కొండూరు మండల అధ్యక్షుడు వై.ఎల్.నరసింహారావు అభినందించారు. రాజు నియామకానికి తోడ్పాటు అందించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్‌కు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలి నేత్రాలు దానం

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెనికి చెందిన వజినేపల్లి సుభద్ర(79) అనే వృద్ధురాలు మృతిచెందగా.. ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి దానం చేశారు. నేత్రదానం ఆవశ్యకతను లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి వివరించగా సుభద్ర కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఆసుపత్రి వైద్యులు గురువారం గంపలగూడెం వచ్చి కార్నియాలు సేకరించారు.

సుభద్ర (పాతచిత్రం)

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తిరువూరుటౌన్ న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం.. తిరువూరు మండల పరిధిలోని లక్ష్మీపురం, దళితవాడ, మల్లెల గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కృష్ణారెడ్డి తెలిపారు.

యోగాలో విద్యార్థుల ప్రతిభ

మైలవరం, న్యూస్‌టుడే: అంతర కళాశాలల సెంట్రల్ జోన్ యోగా పోటీల్లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. ప్రకాశం జిల్లా చీమకుర్తిలోని బీవీసీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో సీహెచ్ అనూరాధ(తృతీయ స్థానం), జి.షణ్ముఖరావు(నాలుగో స్థానం), ఎం.గౌతమ్(9వ స్థానం) సత్తా చాటి జాతీయ పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. బాలికల విభాగంలో కె.భవానీ అయిదో స్థానం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

హిందీ పోటీల్లో..

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: గత సెప్టెంబరులో దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షల పోటీలో స్థానిక శ్రీనిధి పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను అభినందించారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించగలరని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పేర్కొన్నారు. గుంటుపల్లి జడ్పీ ఉన్నతపాఠశాలలో గురువారం ఆమె జిల్లాస్థాయి పారా ఒలింపిక్స్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గలిగిన విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. సహిత విద్య సమన్వయకర్త కె.నాగబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో దాదాపు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారికి పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని వివరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు పుష్పలత, మాలినిలు మాట్లాడారు. క్రీడా ఉపాధ్యాయులు సురేంద్రబాబు, శ్రీనివాసరావు, చక్రవర్తి, పద్మప్రణీతలు పోటీలు నిర్వహించారు. విజేతలకు పతకాలు, ధ్రువపత్రాలు అందజేశారు.

క్రీడా కోర్టు ప్రారంభిస్తున్న ఎంఈవో పుష్పలత

ఘనంగా దత్త జయంతి

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని పెనుగొలను శిర్డీసాయిబాబా మందిరంలో గురువారం దత్త జయంతి ఘనంగా నిర్వహించారు. సాయిబాబా మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు డి.రామలింగేశ్వరశర్మ, సత్యనారాయణశర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు 108 దీపాలు వెలిగించారు. సాయిబాబా నామ పారాయణం చేశారు. ఈ సందర్భంగా మందిరంలో గీతా ప్రచార పరిషత్తు వారు నిర్వహించిన భగవద్గీత పారాయణం పోటీల్లో గెలుపొందిన బాలిక దాములూరు రితిక్షరమాహేశ్వరిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. **గోపాలపురం (ఎ.కొండూరు), గంపలగూడెం, న్యూస్‌టుడే:** గంపలగూడెం శిర్డీసాయి ధ్యాన నిలయంలో అర్చకుడు శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో బాబా విగ్రహాన్ని వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఆలయంలోని దత్తాత్రేయుని విగ్రహం వద్ద మహిళలు వ్రతం ఆచరించారు. ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని సాయి మందిరంలో బాబాకు, దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

పెనుగొలను శిర్డీ సాయిబాబా ఆలయంలో దీపాలు వెలిగించిన భక్తులు

గంపలగూడెంలో దత్తాత్రేయుని వ్రతంలో మహిళలు

ప్రకటన

మా క్లయింటు కృష్ణా జిల్లా, కానూరు కాపురస్తులు ములకపల్లి వెంకటేశ్వరరావు గారి కుమారుడు ములకపల్లి శేషసాయి మరియు తాడపనేని సుబ్బారావు గారి భార్య తాడపనేని స్రవంతి గార్ల సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా.. ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ గ్రామ కాపురస్తులు 1. బాల శివకుమార్ గారి భార్య బాల రోజా రాణి గారు, వీరి సంతతి 2. బాల శివకుమార్ గారి కుమారుడు బాల సూర్య తేజ, 3. బాల శివకుమార్ గారి కుమారుడు బాల ధర్మ తేజ, 4. బాల శివకుమార్ గారి కుమార్తె షన్ముకి ప్రియ గార్లకు బాల రోజారాణి గారికి భర్త గారు మరియు బాల సూర్యతేజ, బాల ధర్మతేజ, షన్ముకి ప్రియ గార్లకు తండ్రి గారు అయినటువంటి శివకుమార్ గారు వారి స్వార్జితపు సొమ్ముతో ది. 17.01.2005న కుంపటి శీతారామయ్య గారి తరపున అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు కం. జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన బేతాళం వెంకట మోహన మురళీ కృష్ణంరాజు గారి వద్ద నుండి క్రయమును పొంది సదరు క్రయ దస్తావేజును వ్రాసుకొని సదరు దస్తావేజును మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 133/2005 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యాన్నూ, ది.17.01.2005న కుంపటి శేషమ్మ గారి తరపున అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు కం. జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన బేతాళం వెంకట మోహన మురళీకృష్ణంరాజు గారి వద్ద నుండి క్రయమును పొంది సదరు క్రయ దస్తావేజును వ్రాసుకొని సదరు దస్తావేజును మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 134/2005 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యాన్నూ, ది.17.01.2005న గోళ్ళ ఆంజనేయులు గారి తరపున అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు కం. జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన బేతాళం వెంకట మోహన మురళీకృష్ణంరాజు గారి వద్ద నుండి క్రయమును పొంది సదరు క్రయ దస్తావేజును వ్రాసుకొని సదరు దస్తావేజును మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 135/2005 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యాన్నూ, ది.17.01.2005న తోట నాగేశ్వరరావు గారి తరపున అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు కం. జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన బేతాళం వెంకట మోహన మురళీకృష్ణంరాజు గారి వద్ద నుండి క్రయమును పొంది సదరు క్రయ దస్తావేజును వ్రాసుకొని సదరు దస్తావేజును మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 136/2005రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యాన్నూ వారికి సంక్రమించిన ఆస్తిని ఆ తదాది నుండి నా సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచూ, శివకుమార్ గారు ది. 22.09.2020వ తేదీన నదీ తీరంలో ఈతకొట్టడానికి వెళ్ళగా మరలా తిరిగిరానందున సదరు శివకుమార్ గారి కుటుంబ సభ్యులు పోలీసు వారికి కంప్లైంటు ఇవ్వగా వారి సదరు ప్రాంతమంతటినీ వెతికినసూ దొరకలేదు. సదరు శివకుమార్ గారు మిస్సింగ్ అయినట్లుగా వారు ఒక కేసును రిజిష్టరు చేసినారు. కేసు నెం. 729/2020రుగా రిజిష్టరు చేసిన దరిమిలా శివకుమార్ గారి ఆచూకీ ఇంకా తెలియలేనట్లుగా వారు ది. 27.10.2023వ తేదీన ఒక సర్టిఫికేట్ను మంజూరు చేసినారు. అప్పటి నుండి సదరు ఆస్తి హిందు వారసత్వ రీత్యా బాల రోజారాణి, బాల సూర్యతేజ, బాల ధర్మతేజ, షన్ముకి ప్రియ గార్లకు సంక్రమించిన ఆస్తిని ఆ తదాది నుండి వారి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు.

సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా క్లయింటు క్రయమును పొందుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింటు పేరగాని, వారు కోరిన వారి పేరున గాని రిజిష్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు దాఖలాస్తిపై ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణలు, తనఖాలు, కోర్టు దావాలు, డబల్ రిజిస్ట్రేషన్లు, క్లయిములు, మైనరు హక్కులు, వారసత్వపు హక్కులు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 10 రోజుల లోపల చేరునట్లుగా ఎక్నాలెడ్జిమెంట్ గల రిజిష్టరు పోస్టు ద్వారా మా చిరునామాకు తెలియపరచవలసినది. అట్లు గడువు తేదీలోపు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు రానియెడల దిగువ షెడ్యూలు దాఖలాస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింటు క్రయమును పొందుదురు. గడువు తేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిములు, ఛార్జీలు, అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు మా క్లయింటును బద్ధులను చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: యన్.టి.ఆర్ జిల్లా, మైలవరం సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా, వెల్లటూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన వెల్లటూరు గ్రామ రీ. సర్వే నెం.532/1రు దాఖలా య. 3.98 ట్లు భూమికి **హద్దులు: తూర్పు :** కందుల జ్యోతిలక్ష్మి గారి ఆస్తి, **దక్షిణం :** డొంక, **పడమర :** గుబ్బం ప్రసాద్ మరియు వగైరాల ఆస్తి, **ఉత్తరం :** డొంక.

ఇట్లు
యలమంచిలి రామకృష్ణ, యలమంచిలి యశస్విని పద్మావతి, న్యాయవాదులు
షాపు నెం. 10, రాధాకృష్ణ రెసిడెన్సి, న్యూ ఆర్.టి.సి. కాలనీ, పటమట,
విజయవాడ, తేది: 04.12.2025 విజయవాడ- 7. ఫోన్ నెం. 94946 23679, 99594 54322

8న కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ దీక్ష

మైలవరం, గంపలగూడెం, జి.కొండూరు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం, హక్కుల కోసం ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ దీక్ష నిర్వహిస్తున్నట్లు సీఆర్ఎం ఉపాధ్యాయ ఐక్యఫోరం నాయకులు గోపాలరావు, నాగరాజు, ఉషారాణిలు పేర్కొన్నారు. ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎంఈవో, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ప్లకార్డులు ప్రదర్శించి, అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను వివరించారు. 22న విజయవాడలో రాష్ట్రస్థాయి ఆత్మగౌరవ దీక్ష చేస్తున్నట్లు పేర్కొన్నారు.★ గంపలగూడెం, జి.కొండూరులో తహసీల్దార్‌లు రాజకుమారి, వెంకటేశ్వర్లకు వినతిపత్రాలు అందజేశారు.

జి.కొండూరు: తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న సీఆర్ఎంటీలు

గంపలగూడెంలో...

పశుపోషకులు..రాయితీలు వినియోగించుకోండి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి మెరుగుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు సూచించారు. జూపూడి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో జాతీయ లైవ్ స్టాకు మిషన్ ఆధ్వర్యంలో గురువారం 'లాభసాటి పాడి పశువుల పెంపకం' అంశంపై మండల స్థాయిలో పాడిపోషకులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. పాడి రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఉప సంచాలకులు మోసెస్ వెస్లీ, సహాయ సంచాలకులు కృష్ణమూర్తి, పశు వైద్యులు టి.శ్రీనివాస్, మోహన్ కృష్ణ, శైలు మాధురి, స్వాతి అయ్యప్ప, సిబ్బంది పాల ఉత్పత్తిపై పోషకులకు సూచనలు చేశారు.

తెదేపా నాయకుడికి నివాళి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేటకు చెందిన తెదేపా నాయకుడు అబ్బినేని రామాంజనేయులు(కొండయ్య) వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి.. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. రామాంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు రాయల సుబ్బారావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ

మైలవరం, న్యూస్‌టుడే: ఈనెల 31వ తేదీ నుంచి విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభల గోడపత్రికలను గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో నాయకులు, కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ సుధాకర్ పేర్కొన్నారు. కేంద్రం కొత్తగా తెచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, గతంలో ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు మధు, శ్రీనివాసరావు, శారద, పుష్పకుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో బీసీలకు ప్రాధాన్యం

గొల్లపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని విజయవాడ మధ్య ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఏపీ నాగవంశం అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం గొల్లపూడిలోని బీసీభవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే వారికి అనేక పరికరాలు అందించి చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురికి నాగవంశం కార్పొరేషన్‌లో డైరెక్టర్లుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఏపీ నాగవంశం కార్పొరేషన్ అభివృద్ధి ఛైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సహకారంతో నాగవంశం కల్యాణమండపానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథం, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గరుడ సేవ

తిరువూరు, న్యూస్‌టుడే: పాత తిరువూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటాచలస్వామి ఆలయంలో గురువారం రాత్రి గరుడ సేవ వైభవంగా నిర్వహించారు. అర్చకులు డీవీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మూలవిరాట్‌లకు విశేష పూజలు చేశారు. ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. పంచహారతులు ఇచ్చారు.

స్వామికి హారతి ఇస్తున్న భక్తులు

శబరిమలకు తరలిన అయ్యప్ప దీక్షాధారులు

ఊటుకూరు (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరులో అయ్యప్ప దీక్ష తీసుకున్న 21 మంది భక్తులు గురువారం స్థానిక రామాలయంలో కె.పవన్‌శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి, శబరిమల యాత్రకు తరలివెళ్లారు.

వేణుగోపాలుని కల్యాణం

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి కృష్ణాలయంలో గురువారం రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి మాస కల్యాణం.. అర్చకులు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన పలువురు దంపతులు కన్యాదాన క్రతువులో పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షురాలు కె.శశిరేఖ పర్యవేక్షించారు.

కల్యాణ శోభలో ఉత్సవమూర్తులు

శ్రీరామ సేవకుల పాదయాత్ర

మేడూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: పౌర్ణమిని పురస్కరించుకుని గంపలగూడెం, తోటమూలకు చెందిన శ్రీరామ సేవకుల ఆధ్వర్యంలో గంపలగూడెం సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి మేడూరులోని వీరాంజనేయస్వామి గుడి వరకు 30వ పాదయాత్ర గురువారం నిర్వహించారు. జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలతో 5 కి.మీ పాదయాత్ర చేశారు. మేడూరు వీరాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

మత్తు పదార్థాల వాడకం అనర్థం

మైలవరం, న్యూస్‌టుడే: ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు, మద్యపానానికి దూరంగా ఉండాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పేర్కొన్నారు. మండలంలోని మొర్సుమిల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గురువారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి డ్రగ్స్, ఆల్కహాల్, ధూమపానం నివారణ, నీటి పొదుపు, నీటి వనరుల పునరుద్ధరణ అంశాలపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకంతో జీవితాలు నాశనమవుతాయని వివరించారు. ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్, ప్రోగ్రాం ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

వివాహిత బలవన్మరణం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నంకు చెందిన పి.రత్నకుమారి(38)కి కొండపల్లికి చెందిన వెంకటేశ్వరరావుకు 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. వెంకటేశ్వరరావు కొంతకాలంగా మద్యం, ఇతర వ్యసనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన రత్నకుమారి భర్తతో వివాదానికి దిగింది. బుధవారం రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొంది. కొంత సమయానికి ఆమెను గమనించిన ఇరుగుపొరుగు వారు ఇంటిలోకి వెళ్లి ఆమెను కిందకు దింపి పోలీసులకు సమాచారం ఇచ్చారు. చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారా ఒలింపిక్స్‌లో ప్రతిభ

విస్సన్నపేట: గుంటుపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పారా ఒలింపిక్స్ పోటీల్లో విస్సన్నపేట మండలానికి చెందిన ఆరుగురు దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో పెరుమాళ్ల దుర్గా భవానీ 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్‌లో (ప్రథమ), మర్రి అఖిలసాయి మణికంఠ లాంగ్‌జంప్‌లో ద్వితీయ బహుమతి గెలుపొందినట్లు ఎంఈవోలు శంకరరావు, సుధాకర్ తెలిపారు.

రోశయ్యకు నివాళి

తిరువూరు, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా, వివిధ శాఖల మంత్రిగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.ప్రకాశరావు, మండల అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, నాయకులు కృష్ణమోహన్, గోపాలకృష్ణ, జగన్నాథం, ఆర్.శ్రీనివాసరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని పురస్కరించుకొని తిరువూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మురళి, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో

ఎస్‌జీఎఫ్ పోటీల్లో సత్తా చాటండి

కొండపల్లి, న్యూస్‌టుడే: వాలీబాల్ శిక్షణ పొందుతున్న విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) పోటీల్లో సత్తా చాటి టోర్నీని సొంతం చేసుకోవాలని పురపాలక సంఘం ఛైర్మన్ చిట్టిబాబు సూచించారు. అండర్-14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన స్థానిక బాలికోన్నత పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులను కూటమి నాయకులు గురువారం అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని హేమలత, పీడీ రత్నం, రుద్వానా, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న టీచర్-పేరెంట్ సమావేశం ఏర్పాట్లను వీరు పరిశీలించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న నాయకులు

ప్రకటన

నా క్లయింటున్నూ 1) ఎన్.టి.ఆర్. జిల్లా, గొల్లపూడి, సారాకొట్టు సెంటర్, డోరు నెం. 8-90రు నందు నివాసముంటున్న మోర చెంచిరెడ్డి గారి కుమారుడైన మోర లక్ష్మీనారాయణరెడ్డి (2) ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, భవానీపురం, చర్చిరోడ్, డోరు నెం. 76-10/3-14రు నందు నివాసముంటున్న మోర చెంచిరెడ్డి గారి కుమారుడైన మోర ఆదినారాయణరెడ్డి అనువారల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ ఈ క్రింది విధముగా తెలియచేయడమైనది.

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, గుణదల, రైసుమిల్లు వీధి, డోరు నెం. 47-8-9రు నందు నివాసముంటున్న శొంఠి కోటేశ్వరరావు గారి కుమారుడైన శొంఠి వీర గంగాధరరావు గారి నుండి కొనుగోలు చేయుచుటకు నిర్ణయించుకొని వారితో ది. 17-11-2020 ఒక విక్రయ ఖరారు అగ్రిమెంటు వ్రాయించుకొనియున్నారు.

షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైన తెలిపిన శొంఠి వీరగంగాధరరావు గారి భార్య అయిన లుక్కా లక్ష్మీతులశమ్మ గారు వారి స్త్రీ ధనపు సొమ్ముతో ది. 31-10-1995వ తేదీన పొన్నం భాస్కరరావు గారి నుండి కొనుగోలు చేసి అందుకు నిదర్శనముగా వారి పేరుతో విక్రయ దస్తావేజును వ్రాయించుకొని దానిని శ్రీ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం. 2616/1995రుగా రిజిష్టరు చేయించుకొనియున్నారు. దర్మిలా సదరు లుక్కా లక్ష్మీతులశమ్మ గారు ది. 11-04-2015వ తేదీన ఇంటెస్టేటుగా చనిపోయినారనియూ, వారికి ఎట్టి సంతానము లేరనియూ పైన తెలిపిన వారు మాత్రమే చట్టరీత్యా ఏకైక ముఖ్య వారసుడని నా క్లయింటుకు నమ్మబలికి యున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, కోర్టు జప్తులు, హామీలు, బ్యాంకు ష్యూరిటీలు, భాగలబ్ధ తగాయిదాలు, హక్కులు వగైరా ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు తగు ఆధారములతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రస్సుకు రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. సదరు గడువు లోపు ఎవరినుండైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరా రానియెడల నా క్లయింట్లు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి పైన తెలిపిన వారి నుండి రిజిష్టరు విక్రయ దస్తావేజు ద్వారా పొందగలరు. గడువు అనంతరము వచ్చే అభ్యంతరములు వగైరా వరిగణలోనికి తీసుకొనబడవు మరియు నాక్లయింట్లను బైండు చేయజాలవు.

షెడ్యూలు: లోగడ కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామం తాలూకు రీ. సర్వే నెం. 34/1సి, 3బి దాఖలా ప్లాటు నెం. 89రు దాఖలా స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం. 90రు దాఖలా ఆస్తి హద్దు - అ. 57.0లు, **దక్షిణం:** ప్లాటు నెం. 96రు దాఖలా ఆస్తి హద్దు - అ. 27.0లు, **పడమర:** ప్లాటు నెం. 89ఎ దాఖలా పొన్నం వెంకటేశ్వరరావు గారి ఆస్తి హద్దు - అ.57.0లు, **ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు - అ. 29.3లు. యీ నాలుగు హద్దుల మధ్య గల చ.గ. 178-0లు లేక చ.మీ. 148-831ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

ఇట్లు **గుడిపాటి కృష్ణ,** అడ్వకేట్ & నోటరి
హెచ్.ఐ.జి-479, న్యూ హెచ్.బి.కాలనీ, భవానీపురం,
విజయవాడ – 520 012, సెల్ నెం. 98662 15405.

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి..

నందిగామ: విజేతలతో ప్రిన్సిపల్ విజయలక్ష్మి

కంచికచర్ల: విద్యార్థులతో ఉపాధ్యాయులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ జయసింధ్యార్థ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు.. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బి.మహిత(ఎనిమిదో తరగతి), పి.దివిజశ్రీహర్ష (ఎనిమిదో తరగతి), జి.కార్తీక్ (తొమ్మిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ పి.విజయలక్ష్మి అందజేశారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల శ్రీ అక్షర పాఠశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొమ్మిదో తరగతికి చెందిన ఎల్.ప్రవీణ్ కుమార్, ఎనిమిదో తరగతికి చెందిన ఎస్.జస్విత, ఏడో తరగతికి చెందిన ఎ.మేఘ శ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ కె.రామారావు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.వందన, ఏవో మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ ఆర్డీవో

ఈనాడు తోడు

ఆర్డీవో బాలకృష్ణ

నందిగామ: నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో నెలకొన్న రెవెన్యూ, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూములు, వాటి కొలతల్లో తేడాలు, ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు తదితర సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఆర్డీవో' కార్యక్రమం జరగనుంది. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ఆయా సమస్యలను ప్రజలు, రైతులు ఫోన్‌లో ఆర్డీవో బాలకృష్ణకు తెలియజేస్తే చాలు.. వాటిని పరిష్కరిస్తారు.

★ ఫోన్ చేయాల్సిన: 91549 70459 ★ తేదీ: 06.12.2025(శనివారం)

★ సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

ఇంటింటికీ కుళాయి ఎప్పుడో?

నిలిచిన పనులు.. పట్టించుకోని అధికారులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో చేపట్టిన జలజీవన్ మిషన్(జేజేఎం) పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. గుత్తేదారుల నిర్లక్ష్యం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఉదాసీనత వల్ల ఈ పనుల్లో పురోగతి కనిపించడం లేదు. గుత్తేదారులు పనులు చేయకపోయినా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అగ్రిమెంట్ గడువు పెంచుతూ పోతున్నారు. ఇంటింటికీ తాగునీరు ఎప్పటికి అందుతుందో? అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

★ నందిగామ నియోజకవర్గానికి జేజేఎంలో రూ.50 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మొత్తం 228 పనులు చేయాల్సి ఉండగా కేవలం 96 పూర్తి చేశారు. 20 పనులు అసలు మొదలు పెట్టలేదు.

★ పనుల్లో భాగంగా పైపులైన్ విస్తరించి ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేయాలి. పలు గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు.

★ నందిగామ, కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు మండలాల్లో 56,627 గృహాలకు కుళాయిలు ఏర్పాటు చేయాలి. ఇప్పటి వరకు 30,236 ఇళ్లకే వీటిని ఏర్పాటు చేశారు.

★ మాగల్లులో కొన్ని మాసాల క్రితం గుత్తేదారు పైపులైన్ విస్తరించారు. ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు పనులు కొంతమేర చేసి వదిలేశారు. ఇక్కడ ఎన్‌డీఏ నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. కుళాయిలు ఏర్పాటు చేస్తే ఇంటింటికీ తాగునీరు సరఫరా అవుతుంది. ★ కొత్త కంచలలో పైపులైన్ విస్తరించినా పాత కంచలలో విస్తరించకుండా వదిలేశారు. ★ రాఘవాపురంలో ఎస్సీ, బీసీ కాలనీల కోసం ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ఈ కాలనీల్లో కుళాయిల ఏర్పాటు పనులు పూర్తయినా ట్యాంకు వినియోగంలో లేదు. ★ కమ్మవారిపాలెంలో ఎస్సీ కాలనీలో ట్యాంకు నిర్మించి వదిలేశారు. పైపులైన్ విస్తరిస్తే తాగునీరు అందుతుంది. ★ లింగాలపాడు, అడవిరావులపాడు గ్రామాల్లో పాత ట్యాంకులు శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ట్యాంకులకు నీరు నింపకుండా పైపులైన్ ద్వారా నేరుగా ఈ గ్రామాలకు పబ్లిక్ కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఈ గ్రామాల్లో కొత్త ట్యాంకులు నిర్మించాలి. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ట్యాంకులు నిర్మిస్తే ఇంటింటికీ తాగునీటి సరఫరాకు వీలుపడుతుంది.


రాఘవాపురంలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు

మార్చి ఆఖరు వరకు గడువు: ఎంవీవీఎస్ శాస్త్రి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ

నియోజకవర్గంలో జేజేఎం నిధులతో చేయాల్సిన పనులను గుత్తేదారులు వచ్చే మార్చి ఆఖరు నాటికి పూర్తి చేయాలని అగ్రిమెంట్ ఉంది. పనులు చేయని వారికి నోటీసులిచ్చాం. ఓ ప్యాకేజీలో ఒకే గుత్తేదారు 58 పనులు పూర్తి చేయాలి. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

'పవన్ కల్యాణ్ మాటలు వక్రీకరించడం తగదు'

నందిగామ, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాటలను తెలంగాణ నాయకులు వక్రీకరించి మాట్లాడటం తగదని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి, శ్రీకరణుద్యమ్మ ఆలయ ధర్మకర్త తంబళ్లపల్లి రమాదేవి తెలిపారు. నందిగామలో గురువారం ఆమె మాట్లాడుతూ రాజోలు సభలో పవన్ కల్యాణ్ చెప్పిన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. రైతులను ఉద్దేశించి క్రమంలో మాట్లాడారని చెప్పారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటారని కోరుకుంటున్నామని తప్పుగా మాట్లాడడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

భక్తితో ఇరుముడుల వేడుక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివాలయంలో గురువారం అయ్యప్ప మాలధారుల ఇరుముడుల వేడుక వైభవంగా నిర్వహించారు. మండల దీక్షలు పూర్తిచేసుకున్న 140 మంది మాలధారులకు గురుస్వామి కొల్లు రమేశ్ ఇరుముడులు కట్టారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మండవ కృష్ణకుమారి, కంచికచర్ల ఏఎంసీ ఛైర్మన్ కోగంటి బాబు, పట్టణ తెదేపా అధ్యక్షుడు ఏచూరి రాము, కౌన్సిలర్ మారం అమరయ్య పాల్గొన్నారు.

దుర్గామాతకు దీపోత్సవం

జగ్గయ్యపేట: పట్టణంలోని దుర్గామాత ఆలయం సహా పలు అమ్మవార్ల ఆలయాలకు భక్తులు అఖండ దీపాలతో నగరోత్సవం నిర్వహించి నీరాజనాలు అర్పించారు. భజనలు, భక్తి గీతాలతో పట్టణ ప్రధాన వీధుల్లో ఈ దీపోత్సవం కనులపండువగా సాగింది.

డీడీవో వ్యవస్థతో పరిపాలనా సౌలభ్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన విప్ సౌమ్య, కలెక్టర్ లక్ష్మీశ, వసంత

ఐతవరం(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ శాఖలో డీడీవో వ్యవస్థ ద్వారా పరిపాలనా సౌలభ్యంతో గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఐతవరం గ్రామ సచివాలయం పైఅంతస్తులో ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ జి.లక్ష్మీశ, మాజీ హోం మంత్రి వసంత్‌తో కలిసి ప్రారంభించారు. డీడీవో, ఉపాధి హామీ ఏపీడీ గదులను ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి చేసిన పవన్ కల్యాణ్ ప్రసంగాన్ని భారీ తెరపై వీక్షించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ఈ భవనం వద్ద పనులకు జడ్పీ నిధులు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అడవి ఆవుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, వికసిత్ ఏపీకి ఈ వ్యవస్థ ఎంతో దోహదపడుతుందన్నారు. మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా గెలిచిన తన సమకాలీకుల్లో తానొక్కడినే ఇంకా ఈ వ్యవస్థలో మార్పు చూస్తున్నానని అన్నారు. గ్రామంలో శ్మశాన వాటిక ఏర్పాటుకు స్థలపరిశీలన చేయాలని కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుత కలెక్టర్ లక్ష్మీశ పనితీరు బాగుందని అభినందించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఇద్దరు మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆర్డీవో బాలకృష్ణ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రాము, డీఆర్‌డీఏ నాంచారయ్య, జీఎస్‌డబ్ల్యూవో జిల్లా నోడల్ అధికారి జ్యోతి, డీఎల్‌డీవో లక్ష్మీకుమారి, పంచాయతీరాజ్ ఈఈ టి.బాపిరెడ్డి, ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు, తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు, పంచాయతీరాజ్ డీఈఈ రమేష్, సొసైటీ అధ్యక్షుడు మద్దుకూరు రామారావు, తెదేపా నాయకులు వీరాస్వామి, సురేష్, అంకురావు, హనుమయ్య, పంచాయతీ కార్యదర్శి జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు లేక కార్యదర్శుల ఇక్కట్లు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఐతవరంలో డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవానికి మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ హాజరయ్యారు. అధికారులు, మహిళలతో కుర్చీలన్నీ నిండాయి. దీంతో కార్యదర్శులకు కుర్చీల్లేక విలేజ్ క్లినిక్ భవనం వద్ద కూర్చున్నారు. కూర్చోడానికి కుర్చీలులేవని కొందరు పంచాయతీ కార్యదర్శులు వాపోయారు.

ముప్పాళ్ల వాసి చొరవతో కంప తొలగింపు

చందర్లపాడు, న్యూస్‌టుడే: ముప్పాళ్ల, కోనాయపాలెం గ్రామాల మధ్య డొంక రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన కంప తొలగింపు పనులను కోనాయపాలెం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సూచనల మేరకు ముప్పాళ్లకు చెందిన రాయల శ్రీనివాసరావు.. రైతుల సహకారంతో పనులు చేపట్టారు. ముళ్ల చెట్లను తొలగించి రోడ్డుపై పడిన గుంతలు పూడ్చనున్నారు. స్వచ్ఛందంగా పనులు చేపడుతున్న శ్రీనివాసరావును రైతులు అభినందించారు. ముప్పాళ్ల సహకార సంఘ అధ్యక్షుడు నల్లాని రవికుమార్, తెదేపా నాయకుడు నల్లాని అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామికి పుష్పాలంకరణ

పెనుగంచిప్రోలు: స్థానిక ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న సత్యనారాయణ స్వామి పవిత్రోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాలంకరణతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మఠం శివాలయానికి పాదవర్గ స్థాపన ప్రారంభం

జగ్గయ్యపేట: పట్టణంలోని పాలేటి ఒడ్డున కృష్ణ శిలలతో నిర్మిస్తున్న మఠం శివాలయానికి రెండో దశగా ప్రారంభించిన పాదవర్గ స్థాపనకు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య శ్రీకారం చుట్టారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

శివాపురంలో వైద్య శిబిరం నేడు

పెనుగంచిప్రోలు: శివాపురంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సంస్థ సమన్వయకర్త కట్టా వెంకట నరసింహారావు తెలిపారు. రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు వరకు శిబిరం కొనసాగుతుందని చెప్పారు. నేత్ర, సాధారణ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్‌కార్డు, ఫోన్ నంబరు తీసుకురావాలని కోరారు.

రోడ్డెక్కిన మురుగు

జమ్మవరం-గండేపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలువలు లేకపోవడంతో మురుగునీరు రహదారిపై చేరుతూ స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో అక్కడ దుర్గంధం వెదజల్లడమేకాక దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, జమ్మవరం(వీరులపాడు)

కమ్మేస్తున్న పొగ

మండలంలోని అంబారుపేట గ్రామం వద్ద పంట పొలంలో పత్తి కట్టెను తగలబెట్టడంతో గురువారం దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులు అసౌకర్యానికి గురయ్యారు. ఎదురుగా ఉన్న వాహనాలు కనిపించలేదు. అధికారులు తక్షణమే దృష్టి సారించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

భవనం అందుబాటులోకి తెస్తే మేలు

గండేపల్లిలో గ్రామ సచివాలయ భవన నిర్మాణాన్ని ఉపాధి హామీ నిధులతో చేపట్టారు. గుత్తేదారుకుగత ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఆగిపోయాయి. దీంతో నాటి నుంచి సచివాలయ సిబ్బంది విధులను గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, గండేపల్లి(కంచికచర్ల)

మాజీ గవర్నర్ రోశయ్యకు నివాళి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయకులు మాజీ గవర్నర్ రోశయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక రథం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు జనార్దనరావు, గాంధీ, వాసు, సముద్రాల సురేష్ బాబు, పార్థ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట ఆర్టీసీ బస్టాండు వద్ద జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బండారు రవికుమార్, కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి మోహన్, జిల్లా కార్యదర్శి కొత్తమాసు రామారావు, శ్రీకాంత్, కొండ, రామలింగం, వినోద్, శేఖర్ పాల్గొన్నారు.

ఉద్యోగాలివ్వాలని వినతి

నందిగామ: స్థానిక పురపాలక సంఘంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన, మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కమిషనర్ లోవరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తూ ఐదుగురు ఉద్యోగ విరమణ చేశారని, మరో ఐదుగురు పని చేస్తూనే మృతి చెందారని చెప్పారు. ఎన్నో దశాబ్దాలుగా మున్సిపాలిటీలో పలు విభాగాల్లో పని చేశారన్నారు. కార్మికుల ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.

బాలికలకు కరాటే శిక్షణ

నందిగామ గ్రామీణం: చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. ఆత్మరక్షణ విద్యలో భాగంగా కరాటే మాస్టర్ వజ్రకుమార్ ఆధ్వర్యంలో వారంలో ఒక రోజు ఈ శిక్షణ ఇస్తున్నారు. ఇలా 16 వారాలు శిక్షణ ఇస్తారని ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, పీడీ రాణి తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించేలా ఏపీ ఎన్జీవో సంఘం బాధ్యత తీసుకుంటుందని సంఘ జిల్లా సహ అధ్యక్షుడు వీవీ ప్రసాద్ అన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కంచికచర్ల తాలూకా యూనిట్ ఎన్నికల్లో భాగంగా నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్జీవో భవనంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, 12వ పీఆర్‌సీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంచికచర్ల యూనిట్ నూతన అధ్యక్షుడిగా ఏవీ శివారెడ్డి, సహ అధ్యక్షుడిగా కె.చంద్రశేఖర్, కార్యదర్శిగా కె.అప్పారావు, కోశాధికారిగా వి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. సంఘ జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు ఎం.రాజబాబు, కంచికచర్ల యూనిట్ మాజీ కార్యదర్శి రవికుమార్, భిక్షాలు, డా.మధురిమ పాల్గొన్నారు.

22న విజయవాడలో ఆత్మగౌరవ దీక్ష

జగ్గయ్యపేట: సమస్యలు పరిష్కరించాలని సీఎంఆర్ టీచర్స్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయంలో గురువారం పలువురు వినతిపత్రం అందజేశారు. పాఠశాల కాంప్లెక్స్‌లను ఎ, బీ క్లస్టర్లుగా మార్చాలనే ప్రతిపాదన విరమించాలని, వేతనాలు పెంచి ఎంటీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వాటి సాధనకు ఈనెల 22న విజయవాడలో ఆత్మగౌరవ దీక్ష చేస్తామని తెలిపారు. ఫోరం కమిటీ సభ్యులు రాంప్రసాద్, రమేష్‌నాయక్, వెంకటేశ్వర్లు, కె.రమాదేవి, దుర్గ పాల్గొన్నారు.

పట్టణంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రసంగిస్తున్న తాతయ్య, వేదికపై రాఘవేంద్ర, కౌన్సిలర్లు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పురపాలక సంఘం ద్వారా ఒకేసారి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం రావడం మున్సిపాలిటీ చరిత్రలోనే ఒక మైలురాయి అని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. ఏకకాలంలో మంజూరైన రూ.100.67 కోట్లతో త్వరలోనే అన్ని పనులకు శ్రీకారం చుట్టి.. వీలైనంత త్వరగా పూర్తి చేసేలా కృషి చేద్దామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్లో గురువారం నిర్వహించిన సమావేశంలో తాతయ్య మాట్లాడారు. సమగ్ర మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు, పారిశుద్ధ్యం మెరుగు, తాగునీటి వనరుల కల్పన, పట్టణ సుందరీకరణ, స్వచ్ఛ జగ్గయ్యపేట, వ్యర్థాల నిర్వహణ, మెరుగైన వీధి దీపాలు, పచ్చదనం వంటి అన్ని అంశాలను ఇందులో సాకారం చేయాల్సి ఉందన్నారు. రాఘవేంద్ర సహా కౌన్సిలర్లు ఈ మేరకు కృషి చేసిన తాతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో దీనిని సాకారం చేద్దామని తెలిపారు.

వైభవంగా పున్నమి గరుడ వాహన సేవ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లగిరి కొండపై అలివేలుమంగా పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామికి గురువారం పౌర్ణమి గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించారు. గరుడ వాహనంపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఏర్పాటుచేసి ప్రదక్షిణ చేశారు. వీరులపాడు మండలం పెద్దాపురం మహిళలు భగవన్నామ సంకీర్తనలు ఆలపించారు. ది నందిగామ చెరువు బజారు శిర్డీ సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ జయంతి నిర్వహించారు. ది అనఘాదేవి వ్రతం నిర్వహించారు. అంబారుపేట బోధానంద ఆశ్రమంలో బోధానందస్వామికి అభిషేకం చేశారు.

గ్రామ దేవతకు బోనాల సమర్పణ

చందర్లపాడు, న్యూస్‌టుడే: చింతలపాడు గ్రామ దేవత నూకేశ్వరి అమ్మవారికి భక్తులు గురువారం బోనాలు సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు దేవతను దర్శించుకుని కానుకలు సమర్పించారు.

సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ వార్షికోత్సవం

జగ్గయ్యపేట: స్థానిక నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం దత్త జయంతిని పురస్కరించుకుని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ◆ శబరిమల అయ్యప్ప సన్నిధానాన్ని జనసేన పార్టీ జిల్లా శాఖ అధ్యక్షుడు సామినేని ఉదయభాను దర్శించుకున్నారు.

పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

వెంకటేశ్వరరావుకు వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావు

నందిగామ, న్యూస్‌టుడే: మార్కెట్ యార్డుల్లో సీసీఐ పత్తి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు విమర్శించారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం వైకాపా ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు పరిశీలించడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేను సీఐ వైవీవీఎల్ నాయుడు, పోలీసులు గేటు వద్ద అడ్డుకున్నారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరావు అనుమతి మేరకు యార్డులోకి వచ్చి వినతిపత్రం అందజేశారు. జగన్మోహనరావు మాట్లాడుతూ నందిగామ, కంచికచర్ల మార్కెట్ యార్డుల్లో సీసీఐ కేంద్రాలు ప్రారంభించినా పత్తి కొనుగోలు చేయట్లేదని విమర్శించారు. మద్దతు ధర క్వింటాకు రూ.8110 ఉన్నా రైతులకు అందట్లేదని అన్నారు. మాజీ యార్డు ఛైర్మన్లు ముక్కపాటి నరసింహారావు, వెలగపూడి వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు మహ్మద్ మస్తాన్, చల్లా బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

బస్సులో చోరీ కేసు.. ఛేదించిన పోలీసులు

పట్టుబడ్డ నిందితురాలితో డీసీపీ లక్ష్మీనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: విజయవాడ, కంచికచర్ల మధ్య ఆర్టీసీ బస్సులో జరిగిన రూ.7 లక్షల నగల చోరీ కేసును జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు 48 గంటల్లో ఛేదించారు. డీసీపీ లక్ష్మీనారాయణ సమక్షంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న నగలతో పాటు నిందితురాలిని హాజరుపర్చారు. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన సమాచారం మేరకు వివరాలివీ... ఈనెల 2న విజయవాడ నుంచి కంచికచర్ల వచ్చే బస్సులో ప్రయాణించిన శొంఠి అమలేశ్వరి అప్రమత్తంగా లేని సమయంలో రూ.7 లక్షల విలువైన 80 గ్రాముల బంగారు నగలతో పాటు 8 తులాల వెండి పట్టీలు ఉన్న ఆమె చేతి సంచి అపహరణకు గురైంది. కంచికచర్లలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ జగ్గయ్యపేట సీఐ బృందానికి పరిశోధనను అప్పగించారు. పలు చోట్ల పెట్టిన సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించిన పేట పోలీసులు కంచికచర్ల బస్టాండ్ ఇన్‌గేటు వద్ద చేతి సంచితో బాబును ఎత్తుకొని దిగుతున్న ఇద్దరు మహిళలను గుర్తించారు. స్థానిక పోలీసుల సాయంతో వారి వివరాలు తెలుసుకొని దర్యాప్తు చేపట్టారు. వారిలో ఒక మహిళను అదుపులోకి తీసుకొని విచారించగా బస్సులో ఫిర్యాది నిద్రిస్తున్న సమయంలో ఆమెకు తెలియకుండా బ్యాగు అపహరించినట్లు అంగీకరించడంతో.. నగలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. నిందితురాలు కంచికచర్ల మండలంలోని ఎస్.అమరవరం గ్రామానికి చెందిన పాలవర్తి విశాలాక్షిపై కేసు నమోదు చేశారు. 48 గంటల్లో చోరీ కేసును చాకచక్యంగా ఛేదించి పూర్తి సొత్తును రికవరీ చేసిన సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు సూర్యశ్రీనివాస్, బీఎస్ఎన్ మణికంఠలతో పాటు సిబ్బందిని డీసీపీ అభినందించారు.

ఘంటసాల గానం అజరామరం

రంజాన్‌బీ దంపతుల సన్మానంలో గోపాలకృష్ణ సాయి, కళాకారులు

నందిగామ: నందిగామలో ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బళ్లారి రాఘవ కళాసమితి కార్యాలయంలో ప్రముఖ కళాకారుడు బబ్బెళ్లపాటి గోపాలకృష్ణసాయి ఆధ్వర్యంలో కళాకారులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘంటసాల పాటలను అద్భుతంగా ఆలపించిన కళాకారిణి రంజాన్‌బీ దంపతులను సన్మానించారు. గోపాలకృష్ణసాయి మాట్లాడుతూ ఘంటసాల పాట, పద్యం తెలుగు సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. కవి ఏనుగుదాడి నరసింహరాజు, కళాకారులు మార్కపూడి ప్రసాద్, శామ్యూల్, ఆర్.వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

నందిగామ, న్యూస్‌టుడే: మండలంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, విశ్రాంత హెచ్ఎం రాజగోపాల్, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సత్రంలో కార్యాలయముంటే సమస్యలేం తెలుస్తాయ్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్దే ఈవో, కార్యాలయం ఉండాలని, అమ్మవారి సత్రాల్లో ఈవో కార్యాలయం ఉండటం ఏమిటని రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ ప్రశ్నించారు. ఆలయం వద్ద ఉంటే భక్తుల సమస్యలు తెలుసుకోవడానికి వీలవుతోందన్నారు. రాష్ట్రంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబునాయుడు, సీఎస్ సమీక్షలో తిరుపతమ్మ ఆలయంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఆఖరి స్థానంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆర్‌జేసీ గురువారం ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అన్ని విభాగాలు పరిశీలించారు. ఆవరణలో ఎత్తు తక్కువలో వేసిన రేకులు షెడ్లు తొలగించాలని, క్యూలైన్‌లోని లడ్డూ ప్రసాదాల కౌంటర్లను ఉత్తరం వైపునకు మార్చాలన్నారు. ఆవరణలోని దుకాణాలను తొలగించి దూరంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, మెరుగుపడాలన్నారు. అనంతరం పొంగళ్ల షెడ్లు, దుకాణాలు పరిశీలించి భక్తులతో మాట్లాడారు. పొంగళ్ల షెడ్డులో అన్నదానం చేస్తున్నందున అక్కడే ఆహార పదార్థాలు తయారుచేయాలని ఆదేశించారు. అమ్మవారి సత్రాల వద్ద సెక్యూరిటీ పెంచాలని, గుర్తింపు కార్డులు ఉన్నవారినే సత్రాల్లోకి అనుమతించాలన్నారు. సత్రాల్లో గదులకు మరమ్మతులు చేయించాలని తెలిపారు. వీఐపీల కోసం సత్రాల్లో ప్రత్యేకంగా గదులు కేటాయించడం ఎందుకని ప్రశ్నించారు. వీటిని ఇతర అవసరాలకు వినియోగించాలని ఆదేశించారు. ఆలయం వద్ద హోంగార్డులు సక్రమంగా విధులు నిర్వహించట్లేదని విశ్రాంత ఎస్ఐ ముండ్లపాటి ప్రభాకరరావు ఆర్‌జేసీ దృష్టికి తీసుకురాగా.. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అమ్మవారి సత్రాల వద్ద పరిశీలిస్తున్న రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్, పక్కన ఈవో మహేశ్వరరెడ్డి

రాజీమార్గంలో కేసులు పరిష్కరిస్తే మేలు

న్యాయవాదులతో న్యాయమూర్తి శ్రీనివాసరావు

నందిగామ, న్యూస్‌టుడే: రాజీ మార్గంలో కేసులను పరిష్కరించడం ద్వారా ఇరుపక్షాల వారికి న్యాయం జరుగుతుందని స్థానిక జిల్లా అదనపు న్యాయాధికారి పి.శ్రీనివాసరావు తెలిపారు. ఏడీజే కోర్టులో గురువారం న్యాయవాదులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 13న జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో రాజీ చేయదగ్గ కేసులన్నింటినీ ఇరుపక్షాల మధ్య రాజీమార్గంలో పరిష్కరిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల కోసం కక్షిదారులు అనేక వ్యయప్రయాసలకు గురవుతుంటారని తెలిపారు. నందిగామలో నాలుగు కోర్టుల పరిధిలో కేసులు పరిష్కరించనున్నట్లు, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు దర్శి అర్జున్, మట్టా ప్రసాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, M/s అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్, బూదవాడ వారు, జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామ కాపురస్తులు గడ్డం చిన్న వీరస్వామి గారి కుమారుడు గడ్డం పెద్ద సైదులు గారి భూమి సర్వే నెం. 79/2లో గల య. 0.49 సెంట్ల భూమిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నందున ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, వ్రాతపూర్వకంగా తగు డాక్యుమెంట్ల కాపీలతో ఈ క్రింది నోటీసు ఇచ్చిన న్యాయవాదికి 7 రోజులలో పంపగలరు. లేనియెడల తదుపరి వచ్చే అభ్యంతరములను పరిగణనలోనికి తీసుకొనబడవని తెలియజేయుచున్నాము.

షెడ్యూల్: NTR జిల్లా, జగ్గయ్యపేట మండలం, బూదవాడ గ్రామం, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ ఇలాకా, సర్వే నెం. 79/2లో భూమి య. 0.49 సెంట్ల విస్తీర్ణమునకు **హద్దులు: తూర్పు:** గడ్డం భిక్షాలు గారి భూమి, **దక్షిణం:** గడ్డం రామాంజనేయులు వగైరాలు వారి భూమి, **పడమర:** 79/1లోని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ వారి భూమి, **ఉత్తరం:** డొంక రోడ్డు.

ఇట్లు

Samineni Venkateswar Rao, B.Com, LLM.
Advocate, Door No. 5-55/1A, Main Road,
Jaggaiahpet, Ph: 93927 22225
జగ్గయ్యపేట, తేది 04-12-2025

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, M/s అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్, బూదవాడ వారు, జగ్గయ్యపేట మండలం. బూదవాడ గ్రామ కాపురస్తులు గడ్డం చిన్న వీరస్వామి గారి కుమారులు గడ్డం భిక్షాలు గారి భూమి సర్వే నెం. 79/2లో గల య. 0.40 సెంట్లు, గడ్డం రామారావు య. 0.42 సెంట్లు, గడ్డం వెంకటేశ్వరరావు య. 0.27 సెంట్లు మరియు గడ్డం శ్రీలక్ష్మి, భర్త లేటు గడ్డం శ్రీను య. 0.42 సెంట్లు భూమి వెరసి ఏక ఖండముగా ఉన్నటువంటి మొత్తము య. 1.51 సెంట్ల భూమిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నందున ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, వ్రాతపూర్వకంగా తగు డాక్యుమెంట్ల కాపీలతో ఈ క్రింది నోటీసు ఇచ్చిన న్యాయవాదికి 7 రోజులలో పంపగలరు. లేనియెడల తదుపరి వచ్చే అభ్యంతరములను పరిగణనలోనికి తీసుకొనబడవని తెలియజేయుచున్నాము.

షెడ్యూల్: NTR జిల్లా, జగ్గయ్యపేట మండలం, బూదవాడ గ్రామం, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ ఇలాకా, సర్వే నెం. 79/2లోని భూమి య. 1.51 సెంట్ల విస్తీర్ణమునకు **హద్దులు: తూర్పు:** ఈ సర్వే నెంబర్‌లో గల గడ్డం వెంకటేశ్వరరావుకి మిగిలిన భూమి, **దక్షిణం:** గడ్డం రామాంజనేయులు వగైరాలు వారి భూమి, **పడమర:** గడ్డం పెద్దసైదులు గారి భూమి, **ఉత్తరం:** ఇండ్ల స్థలములు మరియు డొంక రోడ్డు.

ఇట్లు

Samineni Venkateswar Rao, B.Com., LLM
Advocate, Door No. 5-55/1A, Main Road,
Jaggaiahpet, Ph: 93927 22225
జగ్గయ్యపేట, తేది: 04-12-2025

(c) eenadu

విజయవాడ తూర్పు

సత్తా చాటారు.. బహుమతులు గెలిచారు

విజేతలతో వరలక్ష్మి, ఫణి కిషోర్, శైలజ

కృష్ణలంక, న్యూస్‌టుడే: బాలాజీనగర్ సుధాకర్స్ మహితా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చూపారు. ఎస్.యజ్ఞశ్రీ మనోజ్(9వ తరగతి) ప్రథమ, సి.నాగ గాయత్రి(8వ తరగతి) ద్వితీయ, ఎన్.పూజ్యేష్(7వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ కె.వరలక్ష్మి, ఉపాధ్యాయులు పి.ఫణి కిషోర్, వై.శైలజ విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం

✦ నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి రంగారావు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు.

✦ 3వ డివిజన్ శ్రీ గణేష్ నగర్, కామినేని నగర్ ప్రాంతాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి శివ శంకర్ మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు. ✦ 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ 3-12/74 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రాజ్యలక్ష్మి ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అద్విక మోసం కేసులో మరో ఏజెంట్ అరెస్టు

పటమట, న్యూస్‌టుడే: ట్రేడింగ్ పేరుతో డిపాజిటర్ల నుంచి రూ.కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన అద్విక మోసం కేసులో మరో ఏజెంట్‌ను సిట్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. భవానీపురానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి 62 మంది నుంచి డిపాజిట్లు సేకరించాడు. కమిషన్ రూపంలో సుమారు రూ.4.5 కోట్లు లబ్ధి పొందాడు. దీంతో అతడిని గురువారం పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి వద్ద హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

తాగునీటి సరఫరా నిలిపివేత

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని 5 ఎంజీడీ ప్లాంటుకు సంబంధించిన 300 ఎంఎం పంపింగ్ మెయిన్ పైపులైన్లకు పాత బస్టీ పాడిహిల్స్ ప్రాంతంలో మరమ్మతులు చేపడుతున్నందున నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు 5వ తేదీ సాయంత్రం నుంచి 6వ తేదీ ఉదయం వరకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు పూర్తిచేసి తిరిగి నీటిని యథావిధిగా సరఫరా చేస్తామని, ప్రజలు నీటిని నిల్వ చేసుకుని సహకరించాలని సూచించారు.

◆ గాంధీహిల్ పరిసర ప్రాంతాలు, పంజా సెంటర్, మొహమ్మద్ అలీపురం, [illegible], వించిపేట కొండ ప్రాంతం, నిజాం గేట్, జెండా చెట్టు ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై దృష్టి

అసిస్టెంట్ కలెక్టర్‌కు అమరావతి జోనింగ్ రెగ్యులరైజేషన్ పుస్తకం అందిస్తున్న అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరానికి అవసరమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు సహాయ పట్టణ ప్రణాళికాధికారి మోహన్‌బాబు తెలిపారు. నూతన మాస్టర్ ప్లాను రూపకల్పనకు సంబంధించిన అంశాలను నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి అసిస్టెంట్ కలెక్టర్ పర్వీన్ జాహిద్ దృష్టికి తెచ్చారు. ప్లాన్ రూపకల్పనకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జోనింగ్, డీఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ భవన నిర్మాణ అనుమతులు, ల్యాండ్ రెగ్యులరైజేషన్, బిల్డింగ్ పీనలైజేషన్, డిస్‌ప్లే డిజైన్ పాలసీ వంటి వాటిని పొందుపరుస్తున్నట్లు వివరించారు. నగరంలోని ఆక్రమణల తొలగింపు, మాస్టర్‌ప్లాన్ కింద రహదారుల విస్తరణ, పరిశ్రమల అంశాలను పొందుపరుస్తున్నట్లు వివరించారు. అదనపు జంక్షన్ల అభివృద్ధి, మల్టీమోడల్ ట్రాన్సుపోర్టు ఇంటిగ్రేషన్ సిస్టం, కంటోన్మెంట్ ప్రాంతాలతో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడకు 2006లో తయారు చేసిన మాస్టర్‌ప్లాను ప్రస్తుతం అమలులో ఉండగా.. నగర విస్తరణ, అభివృద్ధి, అవసరాలు, మౌలిక వసతుల కల్పన వంటి అనేక అంశాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి 2026 నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అందుకు అనువుగా ప్రణాళికల రూపకల్పన జరుగుతుందని ఆమె దృష్టికి తెచ్చారు. అమరావతి జోనింగ్ రెగ్యులరైజేషన్ పుస్తకాన్ని అసిస్టెంట్ కలెక్టర్‌కు బహూకరించారు. టీపీవో మతీన్, పీఆర్‌వో రజియా షబీనా పాల్గొన్నారు.

ఉత్సాహంగా కృష్ణా వర్సిటీ వాలీబాల్ పోటీలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దోనేపూడి దయాకరరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగే కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు గురువారం ఐజీఎంసీ స్టేడియంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి దోనేపూడి దయాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, టోర్నీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ ఎం.బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా.. కార్యనిర్వాహక కార్యదర్శి బీసీహెచ్ సంగీతరావు మాట్లాడుతూ టోర్నీలో 18 కళాశాలల నుంచి జట్లు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోటీలు నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిగిన పోటీల్లో డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మైలవరం), వైవీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కైకలూరు), ఎస్సార్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(విజయవాడ), వికాస్ వ్యాయామ విద్య కళాశాల(నున్న) జట్లు తమ సమీప ప్రత్యర్థి జట్లపై విజయం సాధించి లీగ్ దశలోకి ప్రవేశించాయి. డీఎస్‌డీవో కాకర్ల కోటేశ్వరరావు పోటీలను తిలకించారు. రెండో రోజు లీగ్ పోటీలు స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తామని కార్యనిర్వాహక కార్యదర్శి బీసీహెచ్ సంగీతరావు ప్రకటించారు. పలు కళాశాలల వ్యాయామ సంచాలకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జిల్లా కోర్టు నందు

ఇ.పి. నెం. 35/2019 ఇన్ ఓ.ఎస్. నెం. 68/2009

మధ్య,

తమ్మారెడ్డి అశోక్ కుమార్, తండ్రి: కృష్ణారావు, మొఘల్రాజపురం, విజయవాడ. ....**డిక్రీ హోల్డరు**

[illegible]

వెంకట్ ఎస్.పి.ఎం.

డి.హెచ్.ఆర్. తరఫున న్యాయవాది

విజయవాడ, తేది: 4-12-2025.

సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు పరిచి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. 20వ డివిజన్ నెహ్రూనగర్‌లో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద కుటుంబాల భవిష్యత్తును మారుస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే సూచనల మేరకు నియోజకవర్గంలో ఎక్కడా పథకాలకు ఆటంకం లేకుండా లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గల్లా శ్రీను, జయకుమార్, పల్లపురాజు, కొడాలి సాయిబాబా, రమాదేవి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

నిధులు లేక.. పనులు పడక

మొండిచేయి చూపిన గత వైకాపా ప్రభుత్వం ★ పట్టించుకోని పాలకపక్షం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలకసంస్థ పరిధిలో కీలకమైన పశ్చిమలో చేపట్టిన క్రీడా ప్రాంగణ నిర్మాణం ఏళ్లుగా నత్తనడకన సాగుతోంది. అక్కడ ఇండోర్ స్టేడియం పనులు ప్రారంభించినప్పటికీ గత వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో నగరపాలక సంస్థ సాధారణ నిధులతో పనులు పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసినా.. పాలకపక్షం ఆ పనులు పూర్తి చేయడానికి కూడా ఆపసోపాలు పడుతోంది.

విద్యాధరపురంలోని కార్మిక శాఖకు చెందిన 8.91 ఎకరాల స్థలాన్ని గతంలో నగరపాలక సంస్థకు బదలాయించగా.. అక్కడ క్రీడా ప్రాంగణంతో పాటు, ఇతర క్రీడా సముదాయాలు, పలు ముఖ్యనిర్మాణాలను చేపట్టి అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. పనులకు ప్రాథమికంగా రూ.14 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. గత వైకాపా ప్రభుత్వం నగరాభివృద్ధికి రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ నిధుల నుంచి రూ.8 కోట్లను క్రీడా ప్రాంగణ నిర్మాణానికి కేటాయించి పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక ప్రతిపాదన తెచ్చారు. అందుకు అనువుగా ప్రాంగణ ప్రాంతంలో పలు నిర్మాణాలు చేపట్టేందుకు డీపీఆర్ తయారు చేశారు. కన్సల్టెన్సీ ద్వారా డిజైన్లు రూపొందించారు. కానీ అప్పటి వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఉత్తర్వులకు భిన్నంగా అసంపూర్తిగా నిధులు విడుదల చేయడంతో ప్రత్యామ్నాయంగా నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.6 కోట్లతో క్రీడా ప్రాంగణ నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అందుకు పాలకపక్షం తీర్మానం చేసింది. ఆ నిధుల విడుదలలోనూ జాప్యం చేస్తుండడంతో పనులు పూర్తి కావడం లేదు. రెండేళ్ల క్రితం చేపట్టిన ఇండోర్ స్టేడియం పనులు నేటికీ నత్తనడకనే సాగుతున్నాయి.

అసంపూర్తిగా ఇండోర్ క్రీడాప్రాంగణ నిర్మాణం

ఇవన్నీ పూర్తయ్యేనా?

క్రీడాప్రాంగణ ప్రాంతంలో నాలుగు ఇండోర్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింగ్, సీటింగ్ గ్యాలరీ, టెన్నిస్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించాల్సి ఉంది. ఆరు క్రికెట్ పిచ్‌లు, కరాటే ప్రాక్టీస్ ప్రాంతం, వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ కోర్టులు, కబడ్డీ కోర్టులు, యోగా ప్రాంతం, ఓపెన్ జిమ్ము, పార్కింగ్ ప్రాంగణం, ఈతకొలను, లాండ్ స్కేపింగ్ వంటి పనులు మొదలు పెట్టాల్సి ఉంది. ఇవన్నీ అయ్యాక అదే ప్రాంగణంలో ప్రత్యేకంగా పలు వ్యాపార, వాణిజ్య సంస్థల కోసం వివిధ నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అన్నీ చేపట్టాలన్నా, చేయాలన్నా మరెన్నాళ్లు పడుతుందోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

దాతల సేవలు అభినందనీయం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని 14వ డివిజన్ కృష్ణవేణి రోడ్డులోని అంగన్వాడీ కేంద్రం ప్రాంతంలో ఆయన పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ ఆసుపత్రి సహకారంతో అంగన్వాడీ కేంద్రంలో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడానికి ఆయుష్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకు వచ్చి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ.5 లక్షలను అందజేసిందని కొనియాడారు. కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయడానికి శ్రీరామ్ ఫైనాన్స్ రూ.35 లక్షలను అందజేశారని గుర్తు చేశారు. ఆయుష్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ వై.రమేష్‌బాబు మాట్లాడుతూ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని వైద్యులు కోరుకుంటారని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, నాయకులు పేరేపి ఈశ్వర్, కర్ణ రమేష్ బాబు, గరికపాటి బద్రి, యడ్లపల్లి నాగరాజు, కర్ణ కోటేశ్వరరావు, వీరంకి డాంగేకుమారి, రాధారపు యల్లబాబు, రేపాకుల ప్రసాద్, గల్లా రవి, కెల్లా రమేష్, యార్లగడ్డ సందీప్, వెంకట్రావ్, బద్దిపూడి రాము, ప్రేమ్, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఔషధాలపై పరిశోధనలు చేయండి

మాట్లాడుతున్న లీలా మోహన్‌కుమార్, వేదికపై సునీత తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఏ పరికరమైనా, ఔషధమైనా ఎలా రూపొందించారు? ఏవిధంగా పని చేస్తోంది. దీనివల్ల ప్రయోజనం ఏమిటి? అనే సందేహాలు వస్తేనే ఆలోచనాశక్తి పెరిగి పరిశోధకులుగా మారడానికి దోహదపడుతోందని హైదరాబాద్‌కు చెందిన అజాంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్స్ సంస్థ అసోసియేట్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.లీలా మోహన్‌కుమార్ అన్నారు. సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సు గురువారం ముగిసింది. సాంకేతిక అంశాలపై చర్చ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన లీలా మోహన్‌కుమార్ మాట్లాడుతూ ప్రయోగశాలలో నూతన ఔషధాలపై పరిశోధన చేయడంతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ నూతన ఔషధాల ఆవిష్కరణలను రూపొందించి దేశానికి ప్రపంచ స్థాయిలో ఖ్యాతి తీసుకురావాలని కోరారు. అనంతరం ఈ పోస్టర్, ఓరల్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు హాజరై తాము తయారు చేసిన పరిశోధనలను ప్రదర్శించారు. వీటిలో గుంటూరుకు చెందిన చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల(ప్రథమ), గుంటూరుకు చెందిన ప్రియదర్శిని ఫార్మసీ కళాశాల(ద్వితీయ) స్థానాల్లో నిలిచాయి. వీరికి అతిథులు బహుమతులు అందజేశారు.

చదరంగంలో చిన్నారుల ప్రతిభ

సాత్విక్‌రెడ్డి

కృష్ణ కార్తికేయ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన ఇద్దరు చిన్నారులు డిసెంబరు నెలలో ప్రకటించిన ఫిడే రేటింగ్ చెస్‌లో కొత్తగా రేటింగ్ సాధించారని అకాడమీ అధ్యక్షుడు బొబ్బా శ్రీనివాసకుమార్ తెలిపారు. సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న వంగా సాత్విక్ రెడ్డి(1445 రేటింగ్) స్టాండర్డ్ రేటింగ్ సాధించాడని పేర్కొన్నారు. గత నెలలో జరిగిన ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నీలో సాత్విక్ రెడ్డి నాలుగు పాయింట్లు స్కోర్ చేయడం ద్వారా కొత్తగా ఈ రేటింగ్ పొందాడన్నారు. అదే విధంగా సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న కృష్ణ కార్తికేయ బొబ్బా(1421 రేటింగ్) బ్లిట్జ్ రేటింగ్ సాధించాడన్నారు. ఫిడే బ్లిట్జ్ రేటింగ్ టోర్నీలో మూడు పాయింట్లు స్కోర్ చేయడం ద్వారా ఈ రేటింగ్ సాధించాడన్నారు. వీరిని అకాడమీ శిక్షకులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాల ప్రతినిధులు అభినందించారు.

అంతర్ వర్సిటీ టీటీ పోటీలకు ఎంపిక

క్రీడాకారిణులను అభినందిస్తున్న సుబ్రహ్మణ్యం కుమార్, పీడీ హేమ వెంకటలక్ష్మి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ మహిళా టేబుల్ టెన్నిస్ పోటీలకు తమ కళాశాలకు చెందిన క్రీడాకారిణి ఎ.శ్రీరజిని ఎంపికైందని ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపల్ వీవీ సుబ్రహ్మణ్యం కుమార్ తెలిపారు. ఈ నెల 2వ తేదీన నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళా టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ కళాశాల జట్టు రన్నరప్ ట్రోఫీ కైవసం చేసుకుందన్నారు. ట్రోఫీ సాధించిన జట్టు సభ్యులను, అంతర్ వర్సిటీ పోటీలకు ఎంపికైన శ్రీరజినిని, పీడీ ఎన్.హేమ వెంకటలక్ష్మిని కళాశాల కన్వీనర్ సీహెచ్ కృష్ణారావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు అభినందించారు.

నగరంలో శంబాల చిత్ర బృందం సందడి

పటమట, న్యూస్‌టుడే: నగరంలో గురువారం శంబాల చిత్ర బృందం సందడి చేసింది. స్టెల్లా కళాశాల సమీపంలో ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో ఆది మాట్లాడుతూ శంబాల ఒక మిస్టరీ థ్రిల్లర్ అని, 1980లో ఒక గ్రామంలో ఉల్కాపాతం పడిన తర్వాత జరిగే అతీంద్రియ సంఘటనలు చుట్టూ తిరుగుతుందన్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఎన్నో చిత్రాలు వచ్చాయని వాటన్నిటికీ భిన్నంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రం తీశారని పేర్కొన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుందని, చిత్రాన్ని వీక్షించాలని కోరారు. హీరోయిన్ అర్చన, నటులు ఇంద్ర నీల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడిన చెత్త వాహనం

పటమట, న్యూస్‌టుడే: ఆటోనగర్‌లోని చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద చెత్త తరలించే వాహనం అదుపుతప్పి పైనుంచి కాలువలో పడిపోయింది. సుమారు 15 అడుగుల ఎత్తు నుంచి కాలువలో పడిపోవడంతో వాహనం నుజ్జునుజ్జయ్యింది. డివిజన్ నుంచి సేకరించిన చెత్తను దింపేందుకు డ్రైవర్ శ్రీనివాస్‌రావు వాహనంతో పాటు గురువారం సాయంత్రం ఆటోనగర్‌లోని చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద వచ్చారు. పైన వాహనాలు అన్‌లోడ్ చేస్తుండడంతో ర్యాంపుపై వాహనాన్ని ఆపారు. హ్యాండ్ బ్రేక్ వేసి కిందకు దిగుతుండగా వాహనం అదుపుతప్పి వెనక్కి వెళ్లి కాలువలో పడిపోయింది. శ్రీనివాస్‌రావు ర్యాంపు పైన కిందపడడంతో స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పటమట పోలీసులు తెలిపారు. వాహనాల మరమ్మతుల్లో నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా వాటిని కండిషన్‌లో ఉంచాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, జ్యోతి డిమాండ్ చేశారు.

కౌన్సిల్ ఎజెండా సిద్ధం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ ప్రధాన ఎజెండా సిద్ధమైంది. 140 ప్రతిపాదిత అంశాలతో తయారు చేసిన ఎజెండా ప్రతులను కార్యదర్శి విభాగం అధికారులు వైకాపా, తెదేపా, భాజపా, జనసేన, సీపీఎం సభ్యులకు పంపిణీ చేశారు. అలాగే మరిన్ని ప్రతిపాదనలతో అదనపు ఎజెండా తయారు చేస్తున్నారు. ఈనెల 10 కౌన్సిల్ సమావేశం ముందుకు టేబుల్ అంశాలు సైతం మరిన్ని చర్చకు రానున్నాయి.

ఆకాశవాణి కార్యక్రమాలు తెలుగు భాష ప్రామాణికతకు దిక్సూచి


జానపద కళాకారులతో డీడీజీ సోమేశ్వరరావు, ప్రసాద్

కృష్ణలంక, న్యూస్‌టుడే: ప్రస్తుత సమాజానికి అనుగుణంగా, శ్రోతల మన్ననలు పొందేలా ఆకాశవాణి కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నామని ఆకాశవాణి విజయవాడ కేంద్రం డీడీజీ, కార్యాలయ అధిపతి ఎం.సోమేశ్వరరావు అన్నారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 77 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కేంద్రంలో పని చేసి, ఉద్యోగ విరమణ పొందిన ఇంజినీరింగ్ సిబ్బందిని సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్ మాట్లాడుతూ ప్రజల జీవన విధానంతో ఆకాశవాణి ముడిపడి ఉందని, ప్రసారమయ్యే కార్యక్రమాలు తెలుగు భాష ప్రామాణికతకు దిక్సూచిగా ఉన్నాయని పేర్కొన్నారు. తానా పూర్వ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ ఆకాశవాణి కార్యక్రమాలు ఎప్పటికీ శ్రోతల మన్ననలు పొందుతున్నాయన్నారు. పూర్వ ఏడీజీ ఆర్‌వి పద్మనాభరావు, సంగీత విద్వాంసులు అన్నవరపు రామస్వామి, మల్లాది సూరిబాబు, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ ఎంసి దాస్, వార్తా విభాగాధిపతి హెన్రీరాజ్, ప్రోగ్రాం ఇన్‌ఛార్జి డాక్టర్ చుండూరు మాణిక్యాలరావు, ఆకాశవాణి సిబ్బంది, శ్రోతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూరు శాతం ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో సుబ్బారావు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనేది లక్ష్యమని, అందుకనుగుణంగా ప్రణాళిక తయారు చేసి అమలు చేస్తున్నామని జిల్లా విద్యాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. మాచవరంలోని టీఎంఆర్‌ఆర్ ఎంపీఎల్ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. సాంఘిక, గణితం పాఠ్యాంశాలకు సంబంధించి అసెస్‌మెంట్ పుస్తకాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రింగు రోడ్డు సెక్షన్ పరిధిలో 11కేవీ కరెన్సీనగర్ ఫీడర్ విద్యుత్తు తీగల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెన్సీనగర్, నలంద స్కూల్ ప్రాంతం, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, మహాత్మాగాంధీ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నామని వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గుణదల కార్యనిర్వాహక ఇంజినీరు పి.హరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

తోపుడు బండ్ల అందజేత

కరెన్సీనగర్: నగరంలో వైఎస్‌ఆర్ ఛారిటీస్ ఎందరో నిరుపేదలకు జీవనోపాధి కల్పించడంతో పాటు పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతోందని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. నాలుగో డివిజన్ బ్యాంక్ కాలనీకి చెందిన కుంచా ధనరాజ్‌కు, 11వ డివిజన్ ఆటోనగర్ ప్రాంతానికి చెందిన కోరంపూడి శివ కుమార్‌కు రూ.40వేలు విలువ చేసే తోపుడు బండ్లను గురువారం ఆయన అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్ యలమంచిలి జయ ప్రకాష్, కో-ఆప్షన్ సభ్యులు ముసునూరు సుబ్బారావు, మీర్ హుస్సేన్, పర్వతనేని బాబీ, రిజ్వాన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

కృష్ణలంక: మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని పీఎన్‌బీఎస్ సమీపంలోని కాళీమాత ఆలయంలో గురువారం మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేకం, పంచహారతులు ఇచ్చారు. మహాలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని సాయంత్రం సువాసినులు సామూహిక కుంకుమ పూజను నిర్వహించారు.



ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 14వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో **GWOP No.90/2025**

BETWEEN:-

కోటగిరి ధనలక్ష్మి – వాది

మరియు

Nill – **ప్రతివాదులు**

పై నెంబర్ పిటీషనరు వారి యొక్క ఆస్థికి గార్డియన్‌గా నియమించుటకు మైనర్ల యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని విక్రయించి సదరు ప్రతిఫలమును మైనర్ల పేర బ్యాంకులో డిపాజిట్ చేయించుటకు అనుమతించమని దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల **ది.29.12.2025న** ఉదయం గం॥10.30ని॥లకు స్వయంగా గానీ, లేక అడ్వకేట్ గారి ద్వారా గానీ, పై కోర్టులో హాజరై తెలియపరచవలెను. లేనిచో పరోక్షమున తెలియపరచబడును.

షెడ్యూలు : NTR జిల్లా, విజయవాడ నగరపాలక సంస్థ ఏరియాలో చేరినటువంటి గుణదల సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, విజయవాడ, గుణదల **రీ.సర్వే నెం.34/2 A** దాఖలా **చ.గ.150.0** స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు – **తూర్పు :** కోటగిరి శ్రీనివాస రావు, భూసం వెంకట రమణమ్మ గార్ల ఆస్తి; **దక్షిణం :** బత్తుల రాధాకృష్ణ గారి ఆస్తి; **పడమర :** కోనేరు సుబ్బారావు వగైరాల ఆస్తి; **ఉత్తరం :** యలమంచిలి రామయ్య గారి ఆస్తి.

ఇట్లు,

రావి రామమోహన్ రావు, గుమ్మడి అనిత, తూమాటి బాలమురళీకృష్ణ, అడ్వకేట్స్

ఫస్ట్ ఫ్లోర్, శ్రీ సాయిదత్త టవర్స్, శేషాద్రిశాస్త్రి స్ట్రీట్,

గవర్నర్‌పేట, విజయవాడ – 520002.

ఫోన్ : 9293110119

(c) eenadu

విజయవాడ పశ్చిమ

వంకాయలు-22/34, టమాటా-38, బెండ-46, పచ్చిమిర్చి-42, కాకర-36, బీర-42/46, క్యాలీ ఫ్లవర్-20, క్యాబేజి-24, క్యారెట్-56, దొండ-28, బంగాళదుంప-30, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-44, దోస-28, సొర-18/20, పొట్ల-35, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-80, మునగ-20/18, ఆకు కూరలు (కట్ట)-3/7, కంద-40, బీట్ రూట్-44, కీరదోస-32, బీన్స్-65/55, క్యాప్సికమ్-75, చింతకాయలు-60, నిమ్మ (డజను)-24/18, కొత్తిమీర-8/16, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/15 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

కౌన్సిల్ ఎజెండా సిద్ధం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ ప్రధాన ఎజెండా సిద్ధమైంది. 140 ప్రతిపాదిత అంశాలతో తయారు చేసిన ఎజెండా ప్రతులను కార్యదర్శి విభాగం అధికారులు వైకాపా, తెదేపా, భాజపా, జనసేన, సీపీఎం సభ్యులకు పంపిణీ చేశారు. అలాగే మరిన్ని ప్రతిపాదనలతో అదనపు ఎజెండా తయారు చేస్తున్నారు. ఈనెల 10 కౌన్సిల్ సమావేశం ముందుకు టేబుల్ అంశాలు సైతం మరిన్ని చర్చకు రానున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

❖ చిట్టినగర్ ఫ్రైజర్‌పేట సీఎస్ఐ చర్చి కొండ ప్రాంతంలో మెట్లు ధ్వంసమయ్యాయి అని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన ఇంజినీరింగ్ అధికారులు మెట్లకు మరమ్మతులు నిర్వహించేందుకు పనులు ప్రారంభించారు. ❖ సామారంగం చౌకీ రామాలయం వీధిలో పూడిక తీయడం లేదని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో కాలువల్లో పూడిక తీయించారు.

? వాగు సెంటర్ బావి వీధి ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతుంది. **- రామలక్ష్మి, స్థానికురాలు.** ✔ నీటి పరీక్షలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం. **- రామకృష్ణ, తాగునీటి విభాగం ఏఈ.** ? కబేళా రోటరీ నగర్ ఆర్చి వద్ద డ్రెయిన్‌లో పూడిక పేరుకుంది. దీంతో మురుగు పారక తీవ్ర దుర్వాసన వస్తుంది. **- సురేశ్, స్థానికుడు.** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి పూడిక తీయిస్తాం. **- వెంకటేశ్వరరావు, స్థానిక శానిటరీ అధికారి**

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఎల్‌వోసీ పత్రాల అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే : పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురికి ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను భవానీపురంలోని కార్యాలయంలో గురువారం అందజేశారు. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న 52వ డివిజన్‌కు చెందిన ఆకుల దివ్యకు రూ.11.76 లక్షలు, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న 41వ డివిజన్‌కు చెందిన దుర్గాప్రసాద్‌కు రూ.3.65 లక్షలు మంజూరయ్యాయి. ఆ పత్రాలను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు వారికి ఇచ్చారు

కూలుతున్న గోడలు.. భయంతో ప్రజలు

చిట్టినగర్, న్యూస్‌టుడే

వర్షాలకు, తుపాన్లు సంభవించినప్పుడు గోడలు కూలి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దిగువ భాగంలో అద్దెలు చెల్లించలేక, స్థలాలు కొనుగోలు చేయలేక వారు కొండప్రాంతాలను ఆశ్రయించారు. అక్కడే ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారు. విపత్తులు వచ్చినప్పుడు భయంతో ఉంటున్నారు. ఎప్పుడు ఏ గోడ కూలుతుందో, ఏ బండరాయి విరిగి దొర్లి పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రక్షణ గోడలు నిర్మించడంలో అధికారులు, పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారని వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అంచనాలు వేసి అనుమతులు మంజూరైన పనులు ప్రారంభానికి నోచుకోలేదంటున్నారు. కొండ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అంచనాలు సిద్ధం చేసి..

కస్తూరి బాయి ఆశ్రమం ఎదురుగా కొండ ప్రాంతంలో లంకె సావిత్రమ్మ వీధి నుంచి పొన

శంకుస్థాపనకే పరిమితమైన రక్షణ గోడ

మాల సుబ్బారావు వీధి వరకు రక్షణ గోడ నిర్మాణానికి రూ.31 లక్షలు అంచనాలు సిద్ధం చేయగా అనుమతులు వచ్చాయి. భూమిపూజ చేసి 35 రోజులు పైగా గడిచింది. ఇంత వరకు పనులు ప్రారంభించ లేదు. ☛ గొల్లపాలెం గట్టు నూకాలమ్మ గుడి పైభాగంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.49 లక్షలతో అంచనాలు తయారు చేసి అనుమతులు ఇచ్చారు. భూమి పూజ కూడా చేశారు. ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ☛ గొల్లపాలెం గట్టు క్వారీ కొండ ప్రాంతంలో రక్షణ గోడ కూలిపోయేలా ఉంది. దాని స్థానంలో నూతనంగా గోడ నిర్మించాలని రూ.33 లక్షలు అంచనాలతో నగరపాలక సంస్థ కమిషనర్ నుంచి అనుమతులు లభించాయి. చెట్లు వరకు కొట్టేసి పనులు ఆపేశారు. ☛ భీమనవారిపేట, సయ్యద్ అప్పల స్వామి కళాశాల వెనుక కొండ ప్రాంతంలో మొంథా తుపానుకు నడక దారి కూలింది. రూ.42 లక్షలు అంచనా వేశారు. టెండర్ల ప్రక్రియకే పరిమితమైంది. ☛ పాల ఫ్యాక్టరీ కొండమూల ప్రాంతంలో మొంథా తుపానుకు రక్షణ గోడ కూలి రెండు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఆ ప్రాంతంలో రిటైనింగ్ గోడ నిర్మాణానికి నోచుకోలేదు.

గుత్తేదారులకు బకాయిలున్నాయి

ఇప్పటి వరకు గుత్తేదారులకు రూ.250 కోట్ల బకాయిలు ఉన్నాయి. దీంతో పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. నగరాభివృద్ధికి రూ.640 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి పాలక పక్షం రాబట్టి అభివృద్ధి పనులు చేపట్టాలి. లేదంటే ప్రజా మద్దతుతో ఆందోళన చేపడతాం.
- సత్యబాబు, సీపీఎం ఫ్లోర్ లీడర్

నూతన కార్యవర్గం ఎన్నిక

మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షురాలు రాధమ్మ, పక్కన కోటమ్మ, గంగాభవాని

విద్యాధరపురం: రాష్ట్ర ప్రభుత్వ నర్సస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎస్ఎంసీ ఎకడమిక్ హాల్లో గురువారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా రాధమ్మ, ప్రధాన కార్యదర్శిగా కోటమ్మ, కోశాధికారిగా గంగా భవాని, జిల్లా అధ్యక్షురాలిగా క్షమాబేగం ఎన్నికయ్యారు. 13 జిల్లాల నుంచి ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి అధ్యక్షురాలు రాధమ్మ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందికి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక స్టాఫ్ నర్సు సెలవు తీసుకుంటే డ్యూటీలో ఉన్న నర్సు 24 గంటలు పని చేయాల్సి వస్తోందని వాపోయారు. ఇటువంటి సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

కనుల పండువగా ఆది దంపతుల గిరిప్రదక్షిణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : విశ్వావసు నామ సంవత్సర మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఆది దంపతుల గిరిప్రదక్షిణను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈవో శీనానాయక్ కొబ్బరికాయ కొట్టి దుర్గగుడి టోల్ గేటు నుంచి ఊరేగింపును ప్రారంభించారు. పలు ప్రాంతాల మీదుగా ఇంద్రకీలాద్రిపైకి చేరింది. దారి పొడవునా మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. డప్పు, కోలాట నృత్య బృందాల ప్రదర్శన ఆకట్టుకుంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు స్వర్ణ కృత దుర్గమ్మను దర్శించుకున్నారు. స్థానాచార్య శివప్రసాదశర్మ, వేద పండితులు శంకర శాండిల్య, శ్రీనివాస శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపును ప్రారంభిస్తున్న ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ ముత్యాలంపాడుకు చెందిన పాములపాటి నరేంద్ర దంపతులు రూ.1,01,116 విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అధికారులు అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ జగదీష్ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

దాత నరేంద్రకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న సూపరింటెండెంట్ జగదీష్

విద్యాధరపురం: దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి జగన్మాత దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాద శర్మ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

కొణిజేటి సేవలు స్ఫూర్తిదాయకం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఆర్యవైశ్య సంఘ నాయకుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు అన్నారు. రోశయ్య నాల్గవ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేముల హజరత్తయ్య గుప్తా, శేగు వెంకటేశ్వర్లు, గొంట్ల మోహనరావు, ఓలేటి రంగ, రామకృష్ణరావు పాల్గొన్నారు.

రోశయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘాల నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే : సితార సెంటర్ సమీపంలోని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కార్యాలయంలో ఛైర్మన్ డూండీ రాకేష్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు వి.వి.కె. నరసింహారావు, నూకల నాగేశ్వరరావు, సతీష్, టాటా శ్రీనివాస్, చుండూరి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

రోశయ్య చిత్రపటం వద్ద డూండీ రాకేష్ తదితరులు

ఆలయాల్లో పౌర్ణమి వేడుకలు

చిట్టినగర్, న్యూస్‌టుడే : చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లోని పలు ఆలయాల్లో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీవిజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో, వీఎంసీ కాలనీలోని శ్రీకనక దుర్గ దేవస్థానంలో, చిట్టినగర్‌లోని శ్రీనగరాల సీతారామ స్వామి మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో, ఆంజనేయవాగు సెంటర్‌లోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానంలో అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. అభిషేకాలతో పాటు లలితాసహస్ర పారాయణం వంటి పూజాధికాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.

విజయదుర్గా అమ్మవారు

హుండీల ఆదాయం లెక్కింపు

మాచవరం, న్యూస్‌టుడే : మాచవరంలో వేంచేసిన స్వయంభు దాసాంజనేయ స్వామి దేవస్థానంలోని హుండీలను గురువారం లెక్కించారు. హుండీల ద్వారా రూ.8,82,060ల నగదు, ఒక అమెరికన్ డాలర్, పది యూకే పౌండ్స్ లభించాయని ఈవో పి.లోకేశ్వరి తెలిపారు.

ఘంటసాల గానం అజరామరం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : ప్రముఖ గాయకుడు ఘంటసాల గానం అజరామరం అని వేముల ఛారిటీస్ వ్యవస్థాపకుడు హజరత్తయ్య గుప్తా అన్నారు. ఘంటసాల 103వ జయంతిని పురస్కరించుకొని గురువారం వేముల ఛారిటీస్, పద్మశ్రీ ఘంటసాల సంగీత కళావేదిక సంయుక్తంగా కేకును కోసి, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నంత కాలం ఘంటసాల పాటలు తెలుగు వారికి వీనుల విందు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల సంగీత కళావేదిక సభ్యులు లీలాకుమార్, హరికృష్ణ, విష్ణుప్రియ, కేఎల్ యూనివర్సిటీ జోనల్ ఛైర్మన్ శివరామకృష్ణ, కళాభిమానులు సింహాచలం, నాగరాజు, లాల్ అహ్మద్ పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న హజరత్తయ్య గుప్తా తదితరులు

బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే : జోజినగర్‌లో ఇళ్లు కోల్పోయిన బాధితులను పలువురు నేతలు గురువారం పరామర్శించారు. వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పోతిన వెంకట మహేష్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నరహరిశెట్టి నరసింహారావు, బాజీ వేర్వేరుగా బాధితులకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బాధితులకు తక్షణం ఇళ్లు కట్టించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కోటిరెడ్డి, గోదావరి గంగా పాల్గొన్నారు.

నిధులు లేక.. పనులు పడక

మొండిచేయి చూపిన గత వైకాపా ప్రభుత్వం ★ పట్టించుకోని పాలకపక్షం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నగరపాలకసంస్థ పరిధిలో కీలకమైన పశ్చిమలో చేపట్టిన క్రీడా ప్రాంగణ నిర్మాణం ఏళ్లుగా నత్తనడకన సాగుతోంది. అక్కడ ఇండోర్ స్టేడియం పనులు ప్రారంభించినప్పటికీ గత వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో నగరపాలక సంస్థ సాధారణ నిధులతో పనులు పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసినా.. పాలకపక్షం ఆ పనులు పూర్తి చేయడానికి కూడా ఆపసోపాలు పడుతోంది.

విద్యాధరపురంలోని కార్మిక శాఖకు చెందిన 8.91 ఎకరాల స్థలాన్ని గతంలో నగరపాలక సంస్థకు బదలాయించగా.. అక్కడ క్రీడా ప్రాంగణంతో పాటు, ఇతర క్రీడా సముదాయాలు, పలు ముఖ్యనిర్మాణాలను చేపట్టి అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. పనులకు ప్రాథమికంగా రూ.14 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. గత వైకాపా ప్రభుత్వం నగరాభివృద్ధికి రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ నిధుల నుంచి రూ.8 కోట్లను క్రీడా ప్రాంగణ నిర్మాణానికి కేటాయించి పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక ప్రతిపాదన తెచ్చారు. అందుకు అనువుగా ప్రాంగణ ప్రాంతంలో పలు నిర్మాణాలు చేపట్టేందుకు డీపీఆర్ తయారు చేశారు. కన్సల్టెన్సీ ద్వారా డిజైన్లు రూపొందించారు. కానీ అప్పటి వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఉత్తర్వులకు భిన్నంగా అసంపూర్తిగా నిధులు విడుదల చేయడంతో ప్రత్యామ్నాయంగా నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.6 కోట్లతో క్రీడా ప్రాంగణ నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అందుకు పాలకపక్షం తీర్మానం చేసింది. ఆ నిధుల విడుదలలోనూ జాప్యం చేస్తుండడంతో పనులు పూర్తి కావడం లేదు. రెండేళ్ల క్రితం చేపట్టిన ఇండోర్ స్టేడియం పనులు నేటికీ నత్తనడకనే సాగుతున్నాయి.

అసంపూర్తిగా ఇండోర్ క్రీడాప్రాంగణ నిర్మాణం

ఇవన్నీ పూర్తయ్యేనా?

క్రీడాప్రాంగణ ప్రాంతంలో నాలుగు ఇండోర్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింగ్, సీటింగ్ గ్యాలరీ, టెన్నిస్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించాల్సి ఉంది. ఆరు క్రికెట్ పిచ్‌లు, కరాటే ప్రాక్టీస్ ప్రాంతం, వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ కోర్టులు, కబడ్డీ కోర్టులు, యోగా ప్రాంతం, ఓపెన్ జిమ్ము, పార్కింగ్ ప్రాంగణం, ఈతకొలను, లాండ్ స్కేపింగ్ వంటి పనులు మొదలు పెట్టాల్సి ఉంది. ఇవన్నీ అయ్యాక అదే ప్రాంగణంలో ప్రత్యేకంగా పలు వ్యాపార, వాణిజ్య సంస్థల కోసం వివిధ నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అన్నీ చేపట్టాలన్నా, చేయాలన్నా మరెన్నాళ్లు పడుతుందోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కూటమి పాలనలో బీసీలకు ప్రాధాన్యం

నాగవంశం అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

గొల్లపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని విజయవాడ మధ్య ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఏపీ నాగవంశం అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం గొల్లపూడిలోని బీసీభవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే వారికి అనేక పరికరాలు అందించి చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురికి నాగవంశం కార్పొరేషన్‌లో డైరెక్టర్లుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఏపీ నాగవంశం కార్పొరేషన్ అభివృద్ధి ఛైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సహకారంతో నాగవంశం కల్యాణ మండపానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథం, నాయకులు పాల్గొన్నారు.

ఎత్తుగా పోశారు.. అవస్థలు తెచ్చారు

చిట్టినగర్ సమీపంలోని కలరా ఆసుపత్రి సెంటర్ సర్కిల్- 1 కార్యాలయం ఎదురుగా తాగునీటి డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ లీకైతే రోడ్డు తవ్వి మరమ్మతులు చేసి పూడ్చారు. దానిపై కంకర రాళ్లు, డస్టు కలిపి ఉన్న మిశ్రమాన్ని రహదారికి సమాంతరంగా కాకుండా ఎత్తుగా పోశారు. దీంతో వాహన చోదకులు అక్కడ కింద పడుతున్నారు. కొన్ని వాహనాలు జారిపోతున్నాయి. నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే రోడ్డుకు మరమ్మతులు పూర్తి చేసి ఇబ్బంది లేకుండా చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

ఉత్సాహంగా కృష్ణా వర్సిటీ వాలీబాల్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగే కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు గురువారం ఐజీఎంసీ స్టేడియంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి దోనేపూడి దయాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, టోర్నీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ ఎం.బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా.. కార్యనిర్వాహక కార్యదర్శి బీసీహెచ్ సంగీతరావు మాట్లాడుతూ టోర్నీలో 18 కళాశాలల నుంచి జట్లు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోటీలు నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిగిన పోటీల్లో డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మైలవరం), వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కైకలూరు), ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(విజయవాడ), వికాస్ వ్యాయామ విద్య కళాశాల(నున్న) జట్లు తమ సమీప ప్రత్యర్థి జట్లపై విజయం సాధించి లీగ్ దశలోకి ప్రవేశించాయి. డీఎస్‌డీవో కాకర్ల కోటేశ్వరరావు పోటీలను తిలకించారు.

అద్వికా చీటింగ్ కేసులో మరో ఏజెంట్ అరెస్టు

పటమట, న్యూస్‌టుడే: ట్రేడింగ్ పేరుతో డిపాజిటర్ల నుంచి రూ.కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన అద్వికా చీటింగ్ కేసులో మరో ఏజెంట్‌ను సిట్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. భవానీపురానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి 62 మంది నుంచి డిపాజిట్లు సేకరించాడు. కమిషన్ రూపంలో సుమారు రూ.4.5 కోట్లు లబ్ధి పొందాడు. దీంతో అతడిని గురువారం పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి వద్ద హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

కానిస్టేబుల్‌పై వేధింపుల కేసు నమోదు

మధురానగర్, న్యూస్‌టుడే : వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా దుర్భాషలాడుతూ భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్న కానిస్టేబుల్ వి.శ్రీనుపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు వేధింపుల కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటరుకు చెందిన బుజ్జులు, శ్రీను భార్యాభర్తలు. వీరు 2004, సెప్టెంబరు 3న ప్రేమ వివాహం చేసుకున్నారు. 9 సంవత్సరాలు పాయకరావుపేట, 4 సంవత్సరాలు ఉయ్యూరులో కాపురం ఉన్నారు. తర్వాత అజిత్‌సింగ్‌నగర్‌కు వచ్చారు. శ్రీను 4వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. గత 5 సంవత్సరాలుగా మద్యానికి అలవాటు పడి.. కుటుంబాన్ని సరిగా పట్టించుకోవడం లేదు. శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవటం లేదని భార్య.. అతడిని నిలదీశారు. దీంతో విడాకులు ఇస్తానని శ్రీను బెదిరించాడు. ఈ విషయాన్ని పెద్దల్లో పెట్టినా మార్పు రాలేదు.

తాగునీటి సరఫరా నిలిపివేత

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని 5 ఎంజీడీ ప్లాంటుకు సంబంధించిన 300 ఎంఎం పంపింగ్ మెయిన్ పైపులైన్లకు పాతబస్తీ పాడిస్ట్రిట్ ప్రాంతంలో మరమ్మతులు చేపడుతున్నందున నియోజకవర్గంలోనిపలు ప్రాంతాలకు 5వ తేదీ సాయంత్రం నుంచి 6వ తేదీ ఉదయం వరకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు పూర్తిచేసి తిరిగి నీటిని యథావిధిగా సరఫరా చేస్తామని, ప్రజలు నీటిని నిల్వ చేసుకుని సహకరించాలని సూచించారు.

మాస్టర్ ప్లాను రూపకల్పనపై దృష్టి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరానికి అవసరమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు సహాయ పట్టణ ప్రణాళికాధికారి మోహన్ బాబు తెలిపారు. నూతన మాస్టర్ ప్లాను రూపకల్పనకు సంబంధించిన అంశాలను నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ దృష్టికి తెచ్చారు. ప్లాన్ రూపకల్పనకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జోనింగ్, డీపీఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ భవన నిర్మాణ అనుమతులు, ల్యాండ్ రెగ్యులరైజేషన్, బిల్డింగ్ పీనలైజేషన్, డిస్‌ప్లే డివైజెస్ పాలసీ వంటి వాటిని పొందుపర్చుతున్నట్లు తెలిపారు. నగరంలోని ఆక్రమణల తొలగింపు, మాస్టర్‌ప్లాన్ కింద రహదారుల విస్తరణ, పరిరక్షణ అంశాలను పొందుపరుస్తున్నట్లు వివరించారు. అదనపు జంక్షన్ల అభివృద్ధి, మల్టీ మోడల్ ట్రాన్సుపోర్టు ఇంటిగ్రేషన్ సిస్టం, కంటోన్మెంట్ ప్రాంతాలతో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడకు 2006లో తయారు చేసిన మాస్టర్‌ప్లాను ప్రస్తుతం అమలులో ఉండగా.. నగర విస్తరణ, అభివృద్ధి, అవసరాలు, మౌలిక వసతుల కల్పన వంటి అనేక అంశాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి 2026 నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అందుకు అనువుగా ప్రణాళికల రూపకల్పన జరుగుతుందని ఆమె దృష్టికి తెచ్చారు.

అసిస్టెంట్ కలెక్టర్‌కు రెగ్యులైషన్ పుస్తకం అందిస్తున్న అధికారులు

దౌర్జన్యం చేశారని ఫిర్యాదు

భవానీపురం: తనపై కొందరు వ్యక్తులు దౌర్జన్యం చేశారని న్యాయవాది భవానీపురం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... రామలింగేశ్వరనగర్ ప్రాంతంలో పి.వి.ఎస్.జి.ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆయన న్యాయవాదిగా పని చేస్తున్నారు. కోర్టు ఆదేశాలతో విద్యాధరపురం జోజినగర్ ప్రాంతంలోని నివాసాలను బుధవారం తొలగిస్తుండగా వెస్టన్ మెలోడీస్ అపార్టుమెంటు వాసులు, అక్కడున్న మరికొందరు తనపై దౌర్జన్యం చేసినట్లు ప్రసాద్ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కాలువలు.. ప్రాణాలు తీస్తున్నాయ్..

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీపురం ఊర్మిళానగర్ ప్రాంతంలోని అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రాణాంతకంగా మారాయి. ఈ ప్రాంతంలోని 40, 41, 42, 43 డివిజన్ల పరిధిలోని వందలాది నివాసాల నుంచి వచ్చే మురుగు నీరంతా ఓపెన్ డ్రెయినేజీ ద్వారా ఊర్మిళానగర్ మీదుగా బయటకు వెళ్తుంది. అయితే వాటిపై సరైన మెస్‌లు లేకపోవడం.. కాలువల వెంట నివాసాలు, పాఠశాలలు ఉండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● బొమ్మసానినగర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్ల వెంట నివాసం ఉండే ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. వర్షాలు పడినప్పుడు రహదారులు, కాలువలు కూడా ఏకం అవుతున్నాయి. ● మందుబాబులు మద్యం తాగి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కొన్నిసార్లు పశువులు వాటిలో పడడంతో బయటకు తీయడం కష్టంగా మారుతుంది. ● ప్రస్తుతం వన్‌టౌన్ ప్రాంతంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్లపై మెస్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కాలువలో చెత్త నిలిచిన తొలగించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ విధంగా ఈ ప్రాంతంలోనే అభివృద్ధి చేస్తే కొంత మేర ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఊర్మిళానగర్ వద్ద ప్రమాదకరంగా..

డాక్యుమెంట్ పోయినది

NTR జిల్లా, విజయవాడ రూరల్ (మం), ప్రసాదంపాడు కాపురస్తులు ముక్కోల్లు వెంకటేశ్వరబాబు, S/o రంగారావు తెలియజేయునది ఏమనగా, గుణదల సబ్ రిజిస్ట్రారు పరిధిలో సర్వే నెంబరు 126/2లో ఉన్న 200 చ॥గ॥ల స్థలమునకు సంబంధించిన 4388/1993 నెంబరు గల ఒరిజినల్ డాక్యుమెంట్ ది. 28-11-2025వ తేదీన వన్‌టౌన్‌లో బైక్‌మీద (కాళేశ్వరరావు మార్కెట్) సమీపంలో వస్తుండగా జారిపోయినది. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
✆ 94830 93398

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

స్పందనకు వందనం

సీతారాంపురం: మారుతినగరలోని డ్వార్ విశ్వనాథ సత్యనారాయణ వీధిలో డోర్ నెం: 31-10-23/1 వద్ద గల విద్యుత్తు స్తంభం దీపం వెలగడం లేదు. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా..'కు తెలిపారు. దీనిపై ఈ నెల 4వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ ఏఈ ఎం.బాలసుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో దీపం ఏర్పాటు చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆత్మీయ సన్మానం

సుశీలను సత్కరిస్తున్న రంగనాయకి తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: వెన్నెల్లో కోయిల, పద్మభూషణ్ పి.సుశీలను కృష్ణమాచార్య కళాపీఠం అధ్యక్షురాలు కె.రంగనాయకి, కార్యదర్శి సి.హెచ్.బుచ్చయాచార్యులు తదితరులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేకంగా వచ్చి సత్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సంగీతం, తెలుగు వారి ప్రేమాభిమానాలు ఎనలేనివని అన్నారు సంస్థ నిర్వాహకులు వివరించారు. ఎస్.ఆర్.చక్రవర్తి, రామానుజాచార్యులు, కృష్ణమాచార్యుల శిష్యులు సి.వి.పి.శాస్త్రి, ఎం.మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

గుణదల ఉపకేంద్రంలో మరమ్మతులు నేడు

మధురానగర్: గుణదల 220 కె.వి. విద్యుత్తు ఉపకేంద్రంలో శుక్రవారం ఉదయం మరమ్మతు పనులు చేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎ.కిషోర్ బాబు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఆపివేస్తారు. పనులు జరిగే సమయంలో.. ఉపకేంద్రం పరిధిలోని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరా చేస్తారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

హుండీల కానుకల సొమ్ము లెక్కింపు రేపు

గవర్నర్‌పేట: స్థానిక కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం హుండీల సొమ్మును ఈ నెల 6వ తేదీ ఉదయం లెక్కిస్తున్నట్లు ఈవో యడ్లపల్లి సీతారామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, రెవెన్యూ, పోలీస్, హిందూ సేవాదళ్ సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీలను తెరిచి కానుకలు లెక్కిస్తారు. ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని ఈవో తెలిపారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

గవర్నర్‌పేట: త్రిమూర్తుల అంశతో జన్మించిన అవతారమూర్తి దత్తాత్రేయుడని, అపార జ్ఞాన సంపన్నుడని శిర్డీ నాగసాయిబాబా, నాగమానసాదేవి మందిర వ్యవస్థాపకుడు సుధాస్వామి పేర్కొన్నారు. గురువారం దత్తాత్రేయ జయంతి సందర్భంగా దేవరకొండ బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో దత్తాత్రేయ హోమం, నాగమానసాదేవి హోమం నిర్వహించారు. పవిత్ర పుణ్యక్షేత్రం హరిద్వార్ నుంచి తీసుకొచ్చిన లక్ష్మీదేవి లాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు.

విజయవాడ నగరపాలక సంస్థ, క్రీడలు

నిధులు లేక.. పనులు పడక

మొండిచేయి చూపిన గత వైకాపా ప్రభుత్వం ★ పట్టించుకోని పాలకపక్షం

నగరపాలకసంస్థ పరిధిలో కీలకమైన పశ్చిమలో చేపట్టిన క్రీడా ప్రాంగణ నిర్మాణం ఏళ్లుగా నత్తనడకన సాగుతోంది. అక్కడ ఇండోర్ స్టేడియం పనులు ప్రారంభించినప్పటికీ గత వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో నగరపాలక సంస్థ సాధారణ నిధులతో పనులు పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసినా.. పాలకపక్షం ఆ పనులు పూర్తి చేయడానికి కూడా ఆపసోపాలు పడుతోంది.

విద్యాధరపురంలోని కార్మిక శాఖకు చెందిన 8.91 ఎకరాల స్థలాన్ని గతంలో నగరపాలక సంస్థకు బదలాయించగా.. అక్కడ క్రీడా ప్రాంగణంతో పాటు, ఇతర క్రీడా సముదాయాలు, పలు ముఖ్యనిర్మాణాలను చేపట్టి అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. పనులకు ప్రాథమికంగా రూ.14 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. గత వైకాపా ప్రభుత్వం నగరాభివృద్ధికి రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ నిధుల నుంచి రూ.8 కోట్లను క్రీడా ప్రాంగణ నిర్మాణానికి కేటాయించి పనులు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక ప్రతిపాదన తెచ్చారు. అందుకు అనువుగా ప్రాంగణ

అసంపూర్తిగా ఇండోర్ క్రీడాప్రాంగణ నిర్మాణం

ప్రాంతంలో పలు నిర్మాణాలు చేపట్టేందుకు డీపీఆర్ తయారు చేశారు. కన్సల్టెన్సీ ద్వారా డిజైన్లు రూపొందించారు. కానీ అప్పటి వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఉత్తర్వులకు భిన్నంగా అసంపూర్తిగా నిధులు విడుదల చేయడంతో ప్రత్యామ్నాయంగా నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.6 కోట్లతో క్రీడా ప్రాంగణ నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అందుకు పాలకపక్షం తీర్మానం చేసింది. ఆ నిధుల విడుదలలోనూ జాప్యం చేస్తుండడంతో పనులు పూర్తి కావడం లేదు. రెండేళ్ల క్రితం చేపట్టిన ఇండోర్ స్టేడియం పనులు నేటికీ నత్తనడకనే సాగుతున్నాయి.

ఇవన్నీ పూర్తయ్యేనా?

క్రీడాప్రాంగణ ప్రాంతంలో నాలుగు ఇండోర్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింగ్, సీటింగ్ గ్యాలరీ, టెన్నిస్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించాల్సి ఉంది. ఆరు క్రికెట్ పిచ్‌లు, కరాటే ప్రాక్టీస్ ప్రాంతం, వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ కోర్టులు, కబడ్డీ కోర్టులు, యోగా ప్రాంతం, ఓపెన్ జిమ్ము, పార్కింగ్ ప్రాంగణం, ఈతకొలను, లాండ్ స్కేపింగ్ వంటి పనులు మొదలు పెట్టాల్సి ఉంది. ఇవన్నీ అయ్యాక అదే ప్రాంగణంలో ప్రత్యేకంగా పలు వ్యాపార, వాణిజ్య సంస్థల కోసం వివిధ నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అన్నీ చేపట్టాలన్నా, చేయాలన్నా మరెన్నాళ్లు పడుతుందోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు

కాలనీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఉమా, కార్పొరేటర్ లలిత తదితరులు

గాంధీనగర్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాన్ని రూ.300 కోట్లతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వెల్లడించారు. కార్పొరేటర్ వీరమాచినేని లలిత డివిజన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి.. సమానంగా తీర్చిదిద్దారని కొనియాడారు. గురువారం 28వ డివిజన్ బానుసరగర్‌లోని మధురానగర్ అండర్‌పాస్ బ్రిడ్జి వైపు వెళ్లే మార్గంలోని కాలనీకి బొండా ఉమా పేరును నామకరణం చేశారు. ఈ సందర్భంగా రూ.50లక్షల వ్యయంతో నూతనంగా రహదారులు, డ్రైనేజీ లైన్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. తనతోపాటు ఎంపీ చిన్ని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.

కూటమి పాలనలో బీసీలకు ప్రాధాన్యం



ప్రమాణస్వీకారం చేస్తున్న ఛైర్మన్ రమణారావు, డైరెక్టర్లు

గొల్లపూడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని విజయవాడ మధ్య ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఏపీ నాగవంశ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే వారికి అనేక పరికరాలను అందించి చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో డైరెక్టర్లుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఏపీ నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ రమణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సహకారంతో నాగవంశ కళ్యాణమండపానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథం, నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాల అందజేత

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం న్యూ రాజీవ్‌నగర్‌లో ఏపీ ప్రభుత్వం, గృహ నిర్మాణ సంస్థ ప్రధాన మంత్రి ఆవాస యోజన కింద ఇళ్ల నిర్మాణానికి మంజూరైన 22 మందికి రూ.2.50 లక్షల చొప్పున పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీని అమలు చేయడం ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్పొరేటరు తిరుపతమ్మ, స్థానిక నాయకులు తులసి, శ్రీనివాసరావు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య సేవలు మరువలేం

నివాళులర్పిస్తున్న మస్తాన్‌వలీ, నరసింహారావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసి అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కొణిజేటి రోశయ్యకు దక్కుతుందని ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మస్తాన్‌వలీ, నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పేర్కొన్నారు. గురువారం ఆంధ్రరత్న భవన్‌లో రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. బడ్జెట్ రూపకల్పనలో ఘనాపాటిగా పేరొందారని కొనియాడారు. వై.ఎస్.ఆర్. మరణం తర్వాత ముఖ్యమంత్రిగా రోశయ్య బాధ్యతలు చేపట్టి 14 నెలల పాటు పదవిలో కొనసాగారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్సారీ, వేముల శ్రీనివాస్, బేగ్, కుసుమంచి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పాటల పోటీల్లో ప్రతిభ

గవర్నర్‌పేట : ఘంటసాల జయంతి సందర్భంగా ఠాగూర్ గ్రంథాలయంలో గురువారం ఘంటసాల జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వక్తలు పూలమాలలు వేసి నివాళలర్పించారు. చిన్నారులకు పాటల పోటీలు నిర్వహించారు. వి.వి.రావు, నెల్సన్, జయలక్ష్మిలు తొలి మూడు బహుమతులు గెలుపొందారు. మరో ఏడుగురికి కన్సోలేషన్ బహుమతులు అందించారు. న్యాయనిర్ణేతలుగా కొమ్మినేని రత్నకుమారి, ఆనందబాబు వ్యవహరించారు. లోకోపైలట్ డి.మంగరాజు అధ్యక్షత వహించారు. గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి పాల్గొన్నారు.

అంజన్న ఆలయ ఆదాయం రూ.8.82 లక్షలు

మాచవరం: మాచవరంలో వేంచేసిన స్వయంభు దాసాంజనేయస్వామి దేవస్థానంలోని హుండీల ద్వారా రూ.8,82,060ల నగదు, ఒక అమెరికన్ డాలర్, పది యూకే పౌండ్స్ లభించాయని ఈవో పి.లోకేశ్వరి తెలిపారు. మూడు నెలల, ఏడు రోజులకు. . భక్తులు కానుకల రూపంలో వీటిని సమర్పించారని చెప్పారు. దేవాదాయ ధర్మదాయశాఖ తనిఖీ అధికారి ఎ.సుజన్‌కుమార్ పర్యవేక్షించారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ సోడిశెట్టి కృష్ణప్రసాద్, సభ్యులు, సేవా సంఘ సభ్యులు, భక్తుల సమక్షంలో ఎనిమిది హుండీలను తెరిచి లెక్కించామని ఈవో పేర్కొన్నారు.

నగదు లెక్కిస్తున్న సేవా సంఘ సభ్యులు, పర్యవేక్షిస్తున్న సుజన్‌కుమార్, లోకేశ్వరి

ధాన్యం ప్రదర్శిస్తున్న హరిబాబు, శివశంకర్, సుబ్బారావు తదితరులు

మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయాలి

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని సత్వరం కొనుగోలు చేసి, మద్దతు ధర అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం బాలోత్సవ భవన్‌లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడారు. ధాన్యం విక్రయాలపై రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రకటనలకు ఆచరణకు పొంతన లేదని విమర్శించారు. హాయ్ అని వాట్సాప్‌లో సందేశం పెడితే ధాన్యం కొనుగోలు జరిగిపోతుందని, సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే క్షణాల్లో పరిష్కారం అవుతాయంటూ ప్రకటనలు చేశారని పేర్కొన్నారు. కానీ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పలుచోట్ల రైతులను మిల్లుల వద్దకు పంపుతున్నారని చెప్పారు. రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందికి ధాన్యం తేమ శాతం తప్పించి.. మిగిలిన పెరామీటర్స్ ఎంత శాతం ఉండొచ్చన్నది నిర్ధారించలేకపోతున్నారని విమర్శించారు. మిల్లుల యాజమాన్యాలు చెప్పిన ధరను రైతులకు చెబుతుండటం దారుణమన్నారు. ధాన్యం బాగున్నప్పటికీ తేమ శాతం పేరుతో తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల వల్ల దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఒక్కో బస్తాకు రూ.200 నుంచి రూ.300లు రైతులు నష్టపోతున్నారని వివరించారు. సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, జొన్నా శివశంకర్, అన్నే సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదంగా వీఐపీల మార్గం

సూర్యారావుపేట పింగళి వెంకయ్య మార్గ్‌లో సెంట్రల్ డివైడర్‌పై పెరుగుతున్న కాగిత పూల మొక్కలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. వీఐపీల రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ మార్గంలో సుందరీకరణకు నగరపాలక సంస్థ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కలెక్టర్ నివాసం ఎదురుగా డివైడర్‌పై బోగన్‌విల్లియా మొక్కలు పెంచుతున్నారు. ఇది తాజాగా రంగు రంగుల పూలతో అందరినీ అలరిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, సూర్యారావుపేట**

డ్రైనేజీ నిర్మాణం అస్తవ్యస్తం

స్థానిక 33వ డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల కోసం నిర్మించిన డ్రైనేజీ పిట్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ముదిగొండ వారి వీధిలో.. మట్టిని చదును చేయకుండా పనులు చేశారు. పైపులైన్‌ను డ్రైనేజీకి కనెక్షన్ ఇచ్చేశారు. వర్షం వస్తే.. నీళ్లు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. డ్రైనేజీ పొంగి.. రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు, వాహనచోదకులకు అవస్థలు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి. . పిట్లు నిర్మాణం సమీపంలో టైల్స్ లేదా సిమెంటు వేసి సమానంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్యనారాయణపురం(గాంధీనగర్)**

అంతా.. వాళ్లిష్టం..!

లెనిన్‌సెంటరులో సాయంత్రమైతే రాకపోకలకు వీలు లేనంతగా రోడ్డు మీదనే ఆటోలను నిలిపివేస్తున్నారు. ఇక్కడి రోడ్డును సగం వరకు హాకర్లు ఆక్రమించేయగా. మిగిలిన దానిలో రాకపోకలు సాగిస్తున్నారు. అయితే గురువారం రాత్రి ఆ కాస్త దారిలోనే ఆటోలను అడ్డదిడ్డంగా పెట్టారు. దీంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయారు. చందన బ్రదర్స్ వైపు నుంచి వచ్చే ద్విచక్రవాహనాలు, కార్లు అడుగు ముందుకు వేసేందుకు వీలులేకుండా పోయింది. ఆటో డ్రైవర్లు అందుబాటులో లేకపోవటంతో తొలగించే వారు లేక ట్రాఫిక్ స్తంభించింది. దీనికి కూతవేటు దూరంలోనే పోలీస్‌స్టేషన్ ఉన్నా.. ఆక్రమణలపై చర్యలు తీసుకునే వారు లేరు. సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట**

మురుగుకూపం..!

గవర్నర్‌పేట, ప్రకాశం రోడ్డును మురుగు నీరు ముంచెత్తింది. ఇక్కడ ఐవీ ప్యాలెస్ సమీపంలో రోడ్డుపైకి చేరింది. దాదాపు 100 అడుగుల మేర విస్తరించింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. వాహనచోదకులు, పాదచారులు అలాగే రాకపోకలు సాగించారు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో. మురుగు పారుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట**

కార్యకర్తలే తెదేపాకు వెన్నెముక

గాంధీనగర్, న్యూస్‌టుడే : తెదేపాకు కార్యకర్తలే వెన్నెముక అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం 36వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని ఊర్వశి ఐనాక్స్ థియేటర్ వద్ద ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గాంధీనగర్, సీతన్నపేట, రామకోటి మైదానం, హనుమాన్‌పేటలు తెదేపాకు కంచుకోటలని చెప్పారు. అన్ని డివిజన్లలో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కార్యాలయాలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమాను నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, అమరావతి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బోను హరిబాబు, ఎస్.కె.ఇంతియాజ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల జీవితం.. స్ఫూర్తిదాయకం

నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ తదితరులు

గీతాలు ఆలపిస్తున్న నారాయణ, వైష్ణవి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఉమాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి తదితరులు ఘంటసాల విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొండా మాట్లాడుతూ.. తెలుగు సినీ సంగీతానికి అసాధారణమైన అమరత్వాన్ని ఘంటసాల అందించారని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంగీత దర్శకుడిగా.. ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన జీవితం ఆదర్శనీయమని చెప్పారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ.. తెలుగు పాటలకు స్వరమాధుర్యం అందించారని కొనియాడారు. సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, విద్యార్థులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాల్సిందే

మాట్లాడుతున్న రామన్న. వేదికపై అనిల్ కుమార్, కృష్ణ తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడి హత్యకు గురైన పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వక్తలు కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ డీవైఎఫ్ఐ, పీఎన్ఎం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి మాఫియా రాజ్యమేలుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. యువత మత్తు పదార్థాల వైపు కాకుండా క్రీడలు, చదువులు, ఉద్యోగాలపై దృష్టిసారించాలని కోరారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ.. నెల్లూరులో డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా కళాకారుడు పెంచలయ్యను నరికి చంపడం దారుణమన్నారు. అరెస్టుకు వెళ్లిన పోలీసులపైనే దాడి చేయడం.. శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. మాదకద్రవ్యాలను అరికడదాం మంచి సమాజాన్ని నిర్మిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పలు సంఘాల నాయకులు చంద్రనాయక్, పి.కృష్ణ, శ్రీదేవి, పిచ్చయ్య, రంగారెడ్డి, అప్పన్న, జగన్, సుబ్బారావు, పోలారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

మధురానగర్, న్యూస్‌టుడే : ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఒక వ్యక్తిని మోసం చేయడమే కాకుండా.. కులం పేరుతో దుర్భాషలాడిన మహిళపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చల్లగాలి అనిల్‌కుమార్ ఈ ఏడాది జులైలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పొటుమేరక లక్ష్మీదుర్గ అనే మహిళ ఆయనకు పరిచయం అయ్యింది. తనకు పెద్ద పెద్ద అధికారులు తెలుసని చెప్పింది. అంగన్‌వాడీ సెంటరులో 3 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని లేదా డ్వాక్రాలో ఆర్‌పీ పోస్టులు ఇప్పిస్తానని నమ్మించింది. తన కుమార్తె ఇంటర్ చదువుతూ ఆపేశారని, తనకు ఉద్యోగం కావాలని అనిల్‌కుమార్ కోరారు. రూ.1.5 లక్షలు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తాననడంతో.. లక్ష్మీదుర్గకు జులై 15న రూ.లక్ష చెల్లించారు. అక్టోబరు 5న ఆమె అజిత్‌సింగ్‌నగర్‌కు వచ్చి.. మిగిలిన రూ.50వేలు ఇవ్వాలని అంది. ఉద్యోగం ఇప్పిస్తేనే మిగిలిన సొమ్ము చెల్లిస్తాననడంతో ఆమె కోపంతో.. కులం పేరుతో దుర్భాషలాడింది. దీనిపై ఈ నెల 1న అనిల్‌కుమార్ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

తలుపులు పగలకొట్టి బంగారం చోరీ

మధురానగర్, న్యూస్‌టుడే : ఒక ఇంట్లో దొంగలు పడి రూ.80వేల విలువైన బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్ సమీపంలో ఉండే షేక్ నాగుల్‌మీరా స్కేటింగ్ కోచ్‌గా పని చేస్తున్నారు. గత నెల 29న ఇంటికి తాళం వేసి భార్యను గుంటూరులోని అత్తగారి ఇంట్లో దింపారు. ఆయన కాకినాడలో జరిగే స్కేటింగ్ పోటీలకు వెళ్లారు. బుధవారం ఉదయం తిరిగి రాగా.. ఇంటి తాళాలు పగలకొట్టి ఉన్నాయి. బీరువా తెరిచి ఉంది. రూ.80వేల విలువైన బంగారు ఆభరణాలు, రూ.10వేల నగదును దొంగలు చోరీ చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

యువతికి గాయాలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : గొడవ పడుతున్న స్నేహితురాలిని, ఆమె భర్తకు సర్దిచెప్పబోయిన యువతిని తోసి వేయడంతో తలకు బలమైన గాయమైనట్లు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పాత రాజరాజేశ్వరీపేటకు చెందిన జాలపర్తి ప్రియాంక.. సీతారాంపురానికి చెందిన గొట్టం మణి స్నేహితులు. ఈ నెల 2వ తేదీ సాయంత్రం మణి తన స్నేహితురాలికి ఫోన్ చేసి, ఇంటికి రమ్మని పిలిచారు. మణి, ఆమె భర్త వెంకటేష్‌లు గొడవ పడుతుండగా.. ప్రియాంక వారికి సర్దిచెప్పబోయారు. దీంతో వెంకటేష్ ఆమెను తోసి వేయడంతో. . తలకు బలమైన గాయమైంది. 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై క్షతగాత్రురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కానిస్టేబుల్‌పై వేధింపుల కేసు నమోదు

మధురానగర్, న్యూస్‌టుడే : వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా దుర్భాషలాడుతూ భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్న కానిస్టేబుల్ వి.శ్రీనుపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు వేధింపుల కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటరుకు చెందిన బుజ్జులు, శ్రీను భార్యాభర్తలు. వీరు 2004, సెప్టెంబరు 3న ప్రేమ వివాహం చేసుకున్నారు. 9 సంవత్సరాలు పాయకరావుపేట, 4 సంవత్సరాలు ఉయ్యూరులో కాపురం ఉన్నారు. తర్వాత అజిత్‌సింగ్‌నగర్‌కు వచ్చారు. శ్రీను 4వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. గత 5 సంవత్సరాలుగా మద్యానికి అలవాటు పడి.. కుటుంబాన్ని సరిగా పట్టించుకోవడం లేదు. శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవటం లేదని భార్య.. అతడిని నిలదీశారు. దీంతో విడాకులు ఇస్తానని శ్రీను బెదిరించాడు. ఈ విషయాన్ని పెద్దల్లో పెట్టినా మార్పు రాలేదు. బాధితురాలు బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతుబజారుల్లో కూరగాయల ధరలు

వంకాయలు-22/34, టమాటా-38, బెండ-46, పచ్చిమిర్చి-42, కాకర-36, బీర-42/46, క్యాలీ ఫ్లవర్-20, క్యాబేజి-24, క్యారెట్-56, దొండ-28, బంగాళదుంప-30, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-44, దోస-28, సొర-18/20, పొట్ల-35, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-80, మునగ-20/18, ఆకుకూరలు (కట్ట)-3/7, కంద-40, బీట్ రూట్-44, కీరదోస-32, బీన్స్-65/55, క్యాప్సికమ్-75, చింతకాయలు-60, నిమ్మ (డజను)-24/18, కొత్తిమీర-8/16, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/15 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**



(c) eenadu

ఈనాడు ప్రతిభ

https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

★ ప్రపంచ నివాస దినోత్సవం (వరల్డ్ హాబిటాట్ డే)ను ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?

జ: అక్టోబరు నెల మొదటి సోమవారం (2015లో ఈ దినోత్సవాన్ని 'అర్బన్ క్రైసిస్ రెస్పాన్స్' అనే థీమ్‌తో నిర్వహించారు.)

★ 2025 అక్టోబరు 5 నుంచి 12 వరకు 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ)ను ఎక్కడ నిర్వహించారు?

జ: బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ ('ది కామన్వెల్త్-గ్లోబల్ పార్టనర్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొన్న భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహించారు.)

★ భారతదేశం తన గగన్‌యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమంలో భాగంగా ఏ పేరు కలిగిన హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపడానికి సన్నాహాలు చేస్తుంది?

జ: వ్యోమ్‌మిత్ర (ఇస్రో ఆధ్వర్యంలో కేరళలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం ఈ రోబో అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.)

★ 2025 సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 5 వరకు ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2025ను ఎక్కడ నిర్వహించారు? (ఈ పోటీల్లో ఆరు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఏడు కాంస్యాలతో మొత్తం 22 పతకాలతో భారత్ పతకాల పట్టికలో 10వ స్థానంలో నిలిచింది. మొత్తం 44 పతకాలతో (15 + 20 + 9) బ్రెజిల్ అగ్రస్థానంలో నిలిచింది.)

జ: న్యూదిల్లీ

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ తూర్పు గోదావరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 7

☛ రైట్స్ లిమిటెడ్‌లో ఇండివిడ్యువల్ కన్సల్టెంట్ ఖాళీలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 8

భారతదేశ వ్యవసాయ ప్రాంతాలు

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

సమర్థ సాగు ప్రణాళికలకు ఆధారాలు!

విశాల భూభాగం, విభిన్న భూస్వరూపాలు, వైవిధ్య శీతోష్ణస్థితి ఉన్న భారతదేశంలో అన్నిరకాల పంటలకు అనువైన పరిస్థితులు ఉన్నాయి. ప్రధాన జీవనాధారమైన వ్యవసాయంలో ప్రాంతీయ వైవిధ్యం ఎక్కువగా కనిపిస్తుంది. సారవంతమైన భూములున్న గంగా, సింధు మైదానాల్లో గోధుమ, వరి, చెరకు తదితర పంటలను పండిస్తే, పీఠభూమి స్వభావం పత్తి, మిరప, పప్పు ధాన్యాలకు అనుకూలంగా ఉంటుంది. కొండవాలు ప్రాంతాల్లో టీ, కాఫీ, రబ్బరు పంటలు సాగు చేస్తారు. హిమాలయాల్లో పండ్ల తోటలు అధికంగా ఉంటాయి. ఎక్కడ ఏ పంటలు పండుతాయో తెలిస్తేనే దేశ వ్యవసాయం తీరుపై స్థూల అవగాహన ఏర్పడుతుంది. ఇందుకోసమే నేల రకం, వాతావరణం మొదలైన అంశాల ఆధారంగా దేశాన్ని వ్యవసాయ ప్రాంతాలుగా విభజించారు. ఈ వర్గీకరణపై పోటీ పరీక్షార్థులకు తగిన పరిజ్ఞానం ఉండాలి.

భారతదేశ వ్యవసాయక ప్రాంతాలను వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలుగా వ్యవహరిస్తారు. శీతోష్ణస్థితి ఆధారంగా ఏర్పాటు చేసిన ఒక యూనిట్‌నే వ్యవసాయ లేదా వ్యావసాయక ప్రాంతం అంటారు. ఇది నిర్దిష్ట శ్రేణిపంటలు,సాగుకు అనుకూలం. దేశంలో వ్యవసాయ ప్రాంతాలను గుర్తించడానికి వర్షపాతం, ఉష్ణోగ్రత, అక్షాంశం, ఎత్తు, మృత్తిక, పంటలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యవసాయ ప్రణాళికల కోసం వివిధ రకాల వ్యవసాయ ప్రాంతాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. వ్యవసాయ శీతోష్ణస్థితి పరిస్థితులు ప్రధానంగా నేలలు, వర్షపాతం, ఉష్ణోగ్రత, నీటిలభ్యతలను సూచిస్తాయి. 329 మిలియన్ హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణం ఉన్న భారత్‌లో పెద్దసంఖ్యలో సంక్లిష్ట వ్యవసాయ శీతోష్ణస్థితులు ఉన్నాయి. డాక్టర్ చెన్‌హన్ సెంగ్ అనే శాస్త్రవేత్త దేశాన్ని 16 వ్యవసాయ ప్రాంతాలుగా గుర్తించారు. కె.విలియం ఈస్టర్ అనే శాస్త్రవేత్త వ్యవసాయ ప్రణాళిక, నియంత్రణల కోసం వివిధ పద్ధతులను అవలంబించారు.

15 మండలాలు: విస్తృత వ్యవసాయ లక్ష్యాలు, భవిష్యత్తు వ్యూహాలను దృష్టిలో ఉంచుకుని నీటిపారుదల, ఖనిజ వనరుల ఆధారంగా దేశాన్ని 15 విస్తృత వ్యవసాయ మండలాలుగా, 72 ఉప మండలాలుగా ప్రణాళికా సంఘం విభజించింది. 14 ప్రాంతాలు ప్రధాన భూభాగంలో ఉండగా, మిగిలిన ఒక ప్రాంతం బంగాళాఖాతం, అరేబియా మహాసముద్ర దీవుల్లో ఉంది.



1 పశ్చిమ హిమాలయ ప్రాంతం

ఈ ప్రాంతంలో వేసవి ఉష్ణోగ్రత సగటున 5°-30°C వరకు, శీతాకాలంలో – 4°C వర్షపాతం 75-100 సెం.మీ.లు. ఉంటుంది. జమ్ము- కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఆపిల్, పీచ్, బెరి లాంటి సమశీతోష్ణ పండ్లకు ప్రసిద్ధి. ఇక్కడి కొండవాలుల్లో వరి, మొక్కజొన్న, కూరగాయలు పండిస్తారు.

2 తూర్పు హిమాలయాలు

దేశ తూర్పు భూభాగంలోని పశ్చిమ బెంగాల్, సిక్కిం, డార్జిలింగ్ కొండ ప్రాంతాలు, అస్సాం కొండలు, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర మేఘాలయ ఈ ప్రాంతంలో ఉన్నాయి. వార్షిక వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. 30°-10°Cవరకు ఉష్ణోగ్రత. తక్కువ సారవంతమైన ఎరుపు, గోధుమ రంగులో నేల ఉంటుంది. వరి, మొక్క జొన్న, పండ్లతోటలతో పాటు తేయాకు పండిస్తారు.

3 దిగువ గంగా మైదానం

100 - 200 సెం.మీ. వర్షపాతం, ఉష్ణోగ్రత 12°-30°C. వాతావరణం తేమగా ఉంటుంది. బిహార్ తూర్పుప్రాంతం, పశ్చిమ బెంగాల్, అస్సాంలో బ్రహ్మపుత్ర లోయ ఈ ప్రాంతంలోకి వస్తాయి. వరి, జనపనార సాగుకు అనుకూలం. గోధుమ ఇక్కడి శీతాకాల పంట.

4 మధ్య గంగా - మైదానం

ఉత్తర్‌ప్రదేశ్ తూర్పు భాగం, బిహార్ ప్రాంతం, గంగానదీ నిక్షిప్త సారవంతమైన నేల. వార్షిక వర్షపాతం 100-150 సెం.మీ. , ఉష్ణోగ్రత 10°-40°C వరకు ఉండి వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. ప్రధాన ఖరీఫ్ పంటలు వరి, మొక్కజొన్న, మినుములు. రబీ పంటలు గోధుమ, పప్పుధాన్యాలు, బార్లీ, బఠానీ, ఆవాలు.

5 ఎగువ గంగా మైదానం

గంగా, యమునా దోబ్, లఖ్‌నవూ డివిజన్, పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోహిల్ ఖండ్, ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఉష్ణోగ్రత 10°-40°C, ఈ ప్రాంతం ఉప-తేమతో కూడిన ఖండాంతర వాతావరణంతో ఉంటుంది. గోధుమ, వరి, చెరకు, మినుములు, పప్పుధాన్యాలు ప్రధాన పంటలు.

6 ట్రాన్స్ - గంగా మైదానం

ఇది పంజాబ్, హర్యానా, దిల్లీ, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లోని విస్తరించింది. ఉష్ణోగ్రత 10° - 40°C ఉంటుంది. వార్షిక వర్షపాతం 75 - 100 సెం.మీ. చలి, ఎండ ఎక్కువ. ప్రధాన పంటలు గోధుమ, వరి, చెరకు, మొక్కజొన్న, పత్తి, పప్పుధాన్యాలు.

7 తూర్పు పీఠభూములు, కొండలు

చోటానాగ్‌పుర్ పీఠభూమి, రాజ్‌మహల్ కొండలు, ఛత్తీస్‌గఢ్ మైదానాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడి నేలలు లేటరైట్, ఒండ్రు మట్టితో ఎరుపు, పసుపు రంగులో ఉంటాయి. వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ; ఉష్ణోగ్రత 10°-40°C. వర్షాధార వ్యవసాయం ఎక్కువ. వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, రాగి, ప్రధాన పంటలు.

8 మధ్య పీఠభూములు, కొండలు

వీటిలో తూర్పు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని అంచుల ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ పాక్షిక-శుష్క పరిస్థితులు ఉంటాయి. వార్షిక వర్షపాతం 50-100సెం.మీ. ఉష్ణోగ్రత 10°-40°C. ఎరుపు, పసుపు, నలుపు రంగులో నేలలు ఉంటాయి. ఎక్కువగా గోధుమ సాగవుతుంది.

9 పశ్చిమ పీఠభూమి, కొండలు

ఇది మాల్వా పీఠభూమి దక్షిణ ప్రాంతం, మహారాష్ట్రలోని దక్కన్ పీఠభూమి ప్రాంతం. ఇక్కడ రేగర్ (నల్ల) నేలలు ఉంటాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం25 - 75 సెం.మీ. జొన్న, పత్తి, చెరకు, వరి పండుతాయి.

10 దక్కన్ పీఠభూమి, కొండలు

ఈ ప్రాంతంలో దక్షిణ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు ఉన్నాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం 50 - 100 సెం.మీ. ఉష్ణోగ్రత 13° - 40°C వరకు ఉంటుంది. ఇక్కడ సిరిధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, కాఫీ, టీ, యాలకులు పండుతాయి.

11 తూర్పు తీరమైదానాలు, కొండలు

వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ. ఉష్ణోగ్రత 20°-30°C. ప్రధానంగా వరి, జనుము, పొగాకు పండుతాయి. ఈ ప్రాంతంలో గోదావరి, కృష్ణా, కావేరి నదుల నిక్షేపణ ద్వారా డెల్టా ఏర్పడుతుంది.

12 పశ్చిమ తీరమైదానం, కనుమలు

ఇది తపతి నది నుంచి కన్యాకుమారి వరకు విస్తరించింది, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ తీర ప్రాంతాల్లో ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. ఉష్ణోగ్రత 18° - 32°C. వరి, కొబ్బరి, నూనె గింజలు, చెరకు, మినుములు, పప్పులు, పత్తి పండుతాయి.

13 గుజరాత్ మైదానాలు, కొండలు

ఇక్కడ కఠియవార్ మైదానాలు, కొండలు, మహీ నది, సబర్మతి నదులు ఉంటాయి. పాక్షిక - శుష్క ప్రాంతం, సగటు వార్షిక వర్షపాతం 50-100 సెం.మీ. ఉష్ణోగ్రత 15° - 42°C. వరి, పత్తి, వేరుశనగ, మినుములు, నూనె గింజలు ప్రధాన పంటలు.

14 పశ్చిమ పొడి ప్రాంతం

ఆరావళి పర్వతాల పశ్చిమాన ఉంటే రాజస్థాన్ పశ్చిమ ప్రాంతం ఇందులో ప్రధాన భాగం. ఇది శుష్క ప్రాంతం. వార్షిక వర్షపాతం 25 సెం.మీ. శీతాకాలం 5°C కంటే తక్కువగా, వేసవి కాలం 40°C కన్నా ఎక్కువగా వేడి ఉంటుంది.

15 ద్వీప ప్రాంతం

అండమాన్ - నికోబార్ (బంగాళాఖాతం), లక్షద్వీప్ (అరేబియన్ సముద్రం) ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడ భూమధ్య రేఖా శీతోష్ణస్థితి ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ., సగటు ఉష్ణోగ్రత 30°C. తీరం వెంట ఇసుక నేలలు, దిగువ వాలులో బంకమట్టి ఉంటాయి. వరి ప్రధాన పంట.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

SENIOR INTER Mathematics - IIA — Complex Numbers



1. If $x + iy = \dfrac{1}{1 + \cos\theta + i\sin\theta}$ **then show that** $4x^2 = 1$.

Sol: Given $x + iy = \dfrac{1}{1 + \cos\theta + i\sin\theta}$

$$= \frac{1}{1 + \cos\theta + i\sin\theta} \times \frac{1 + \cos\theta - i\sin\theta}{1 + \cos\theta - i\sin\theta}$$

$$\therefore x + iy = \frac{1 + \cos\theta}{2(1 + \cos\theta)} + i\left(\frac{-\sin\theta}{2(1 + \cos\theta)}\right)$$

4 Marks

Real point $x = \dfrac{1 + \cos\theta}{2(1 + \cos\theta)} = \dfrac{1}{2} \Rightarrow 2x = 1 \Rightarrow 4x^2 = 1$

2. If $x + iy = \dfrac{3}{2 + \cos\theta + i\sin\theta}$ **then show that** $x^2 + y^2 = 4x - 3$.

Sol: Given $x + iy = \dfrac{3}{2 + \cos\theta + i\sin\theta} \times \dfrac{2 + \cos\theta - i\sin\theta}{2 + \cos\theta - i\sin\theta}$

$$\therefore x + iy = \frac{6 + 3\cos\theta}{5 + 4\cos\theta} + i\left(\frac{-3\sin\theta}{5 + 4\cos\theta}\right)$$

$$L.H.S = x^2 + y^2 = \frac{(6 + 3\cos\theta)^2 + 9\sin^2\theta}{(5 + 4\cos\theta)^2}$$

$$= \frac{9(5 + 4\cos\theta)}{(5 + 4\cos\theta)^2} = \frac{9}{5 + 4\cos\theta}$$

Final Exams-2026 IMPORTANT Q & A

$$R.H.S = 4x - 3 = 4\left(\frac{6 + 3\cos\theta}{5 + 4\cos\theta}\right) - 3$$

$$= \frac{9}{5 + 4\cos\theta} \quad \therefore L.H.S = R.H.S$$

3. If $(x - iy)^{1/3} = a - ib$ **then show that** $\dfrac{x}{a} + \dfrac{y}{b} = 4(a^2 - b^2)$.

Sol: Given $(x - iy)^{\frac{1}{3}} = a - ib \Rightarrow x - iy = (a - ib)^3$

$$\therefore x - iy = (a^3 - 3ab^2) - i(3a^2b - b^3)$$

$$\therefore \frac{x}{a} + \frac{y}{b} = \frac{a(a^2 - 3b^2)}{a} + \frac{b(3a^2 - b^2)}{b}$$

$$= 4a^2 - 4b^2 = 4(a^2 - b^2).$$

For more Imp Q & A

Practice Questions

4 Marks

1. If $u + iv = \dfrac{2 + i}{z + 3}$ and $z = x + iy$ then find u, v.

2. Show that the points in the argand diagram represented by the complex number $2 + 2i$, $-2 - 2i$ and $-2\sqrt{3} + 2\sqrt{3}i$ are the vertical of an equilateral triangle.

Writer: B.Eswar Rao

తిరుపతమ్మా.. తిప్పలు తప్పించమ్మా..!

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు కనీస సౌకర్యాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ఉద్యోగుల పర్యవేక్షణ లేకపోవడంతో భక్తులు అడుగడుగునా దోపిడీకి గురవుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుందామని ఎంతో దూరం నుంచి వచ్చే భక్తులకు నిరాశే మిగులుతుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలపై నిర్వహించిన సమీక్షలోనూ పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులకు అందించే సేవల్లో చివరి స్థానంలో ఉంది. దీంతో ఆలయ అధికారి కిశోర్‌కుమార్‌ను దీర్ఘకాలిక సెలవుపై పంపించారు. అధికారులున్నా.. రెండు, మూడు గంటలు ఉండి వెళ్లిపోతున్నారు. ఒకరిద్దరు ఉద్యోగులు చెప్పిన మాటలతోనే అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, దీంతో దిగువ స్థాయిలో ఉద్యోగులు భక్తులకు సేవలందించడంపై దృష్టి సారించట్లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వేలల్లో భక్తులు రాక

తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి శుక్ర, ఆదివారాలు, అమ్మవారి ఉత్సవాల సమయంలో వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. గతంలో ఆర్‌జేసీ స్థాయిలో ఉండే ఆలయ స్థాయిని తగ్గించి ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ అధికారి స్థాయికి తగ్గించారు. అమ్మవారికి మొక్కుబడులు సమర్పించి పూజలు చేసుకునే క్రమంలో ఆలయం వద్ద, సత్రాలు, మునేరు అవతలి వైపు ఉన్న ప్రైవేట్ మామిడి తోటల్లో భక్తులు విడిది చేస్తుంటారు. వీరికి రక్షణ కరవైంది. కనీస భద్రత లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

◆ ఆలయం వద్ద పలు దుకాణాలకు పాటలు నిర్వహిస్తున్న కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తూ భక్తులను దోపిడీ చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

◆ భక్తులపై స్థానికులు దాడులు చేస్తే.. అధికారులు, పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుల చేసినా ఫలితం ఉండట్లేదు. స్థానికులకు రాజకీయ అండదండలు ఉండడంతో ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదు. చివరికి భక్తులే అవమానాలతో, గాయాలతో సొంత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

◆ ఆలయం వద్ద హోంగార్డులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సౌకర్యాల కల్పనతో పాటు భద్రతకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: విజయవాడ ఎంజీ రోడ్డు బెంజిసర్కిల్ సమీపంలోని చంద్రమౌళిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి సిల్క్స్ షోరూమ్‌ను హీరో తేజ సజ్జా, హీరోయిన్ మీనాక్షి చౌదరి గురువారం ప్రారంభించారు. తేజ సజ్జా మాట్లాడుతూ విస్తృత శ్రేణి వస్త్రాలు ఈ షోరూమ్‌లో ఉన్నాయని, పండగైనా, వివాహమైనా ఇక్కడ కొనుగోలు చేయాలని కోరారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ ఈ షోరూమ్ విజయవాడలో చీరలకు ల్యాండ్ మార్క్‌గా నిలుస్తుందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ యేచూరి, డాక్టర్ స్పందన మద్దుల మాట్లాడుతూ నాణ్యమైన సంప్రదాయ, ఆధునిక వస్త్రాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందుతున్నామన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా రూ.10వేలు కొనుగోలుపై బంగారు నాణెం, రూ.15వేలు కొనుగోలుపై బంగారం, వెండి ఉచితంగా అందించడంతో పాటు రూ.1500 ఓచర్ ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ ఈ నెల 14 వరకు మాత్రమే ఉంటుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలకు ఐఫోన్(ప్రథమ), 500 గ్రాముల వెండి(ద్వితీయ) బహుమతులుగా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చీరలు ప్రదర్శిస్తున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి, స్పందన, మణిదీప్, హీరో తేజ సజ్జా

సినిమా పైరసీ చాలా బాధాకరం

సినిమా పైరసీ చేయడం చాలా బాధాకరమని హీరో తేజ సజ్జా అన్నారు. విజయవాడకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మల్టీస్టార్ సినిమాలు చేయాలని ఉందని తెలిపారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ సంక్రాంతికి తన సినిమా అనగనగ ఒక రాజు వస్తోందని తెలిపారు.

నకిలీ మద్యం కేసులో..బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ఎక్సైజ్ కోర్టులో వాదనలు ముగిశాయి. 11 మంది నిందితులు వేసిన పిటిషన్లపై గురువారం ఇరుపక్షాల వాదనలు జరిగాయి. అనంతరం తీర్పుల నిమిత్తం వాయిదా పడ్డాయి. మాజీ మంత్రి జోగి రమేష్ (ఏ18), జోగి రాము (ఏ19), అద్దేపల్లి జనార్దన్‌రావు (ఏ1), జగన్మోహన్‌రావు (ఏ2), బాదల్ దాస్ (ఏ7), ప్రదీప్ దాస్ (ఏ8), రవి (ఏ4), కల్యాణ్ (ఏ12), తిరుమలశెట్టి శ్రీనివాసరావు పిటిషన్ల తీర్పు కోసం ఈనెల 18కి వాయిదా వేశారు. శ్రీనివాస్‌రెడ్డి (ఏ11), చెక్కా సతీష్ (ఏ17) బెయిల్ పిటిషన్లపై తీర్పు నిమిత్తం ఈనెల 11కి వాయిదా పడింది.

మాదిగ జాతి ముద్దుబిడ్డ.. చంద్రబాబు

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు మాదిగ. వేదికపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, విల్సన్, కృపాకర్, వీరయ్య, సువర్ణరాజు తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో చట్టబద్ధం చేసి, 59 కులాల్లో సామాజిక న్యాయం చేసిన మాదిగజాతి ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కొనియాడారు. ఆయనకు మాదిగ జాతి జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం రాత్రి విజయవాడలోని జింఖానా మైదానంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. గతంలో చంద్రబాబు హయాంలోనే వర్గీకరణ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సుప్రీం కోర్టులో సుదీర్ఘపోరాటం తర్వాత ఇప్పుడు చట్టబద్ధత కల్పించి.. మాదిగలకు మేలు చేసింది కూడా ఆయనేనని పేర్కొన్నారు. వైకాపా అధినేత జగన్.. మాదిగలను అన్ని విధాలా వంచించారని మండిపడ్డారు. చంద్రబాబు కృషితో నేడు వివిధ విభాగాల్లో 24500 ఉద్యోగాలు వచ్చాయని, అలాగే డీఎస్సీలో మరో 1650 ఉద్యోగాలు వచ్చాయని, రాజకీయంగానూ ఎంతో మేలు జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ వెంకటేశ్వరరావు మాదిగ నేతృత్వంలో బహిరంగ సభ నిర్వహించడం అభినందనీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు అన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మాదిగలకు 14 సీట్లు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృతి అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్, మాదిగ సంఘం రాష్ట్ర నాయకులు కృపాకర్ మాదిగ, దండు వీరయ్య మాదిగ, దాసరి సువర్ణరాజు, రాయగంటి రాందాసు, అన్ని జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యవర్ధన్‌పై దాడి కేసు పునర్విచారణకు అనుమతి

ఏసీపీ దామోదర్ పిటిషన్‌పై ఉత్తర్వులిచ్చిన ఎస్సీ, ఎస్టీ కోర్టు

ఈనాడు - అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసు పునర్విచారణకు ... ఎస్సీ, ఎస్టీ కోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. కేసు దర్యాప్తు అధికారి, సెంట్రల్ ఏసీపీ దామోదర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. ఇటీవల నిందితులు తేలప్రోలు రాము, వజ్రకుమార్‌లు కోర్టులో లొంగిపోయారు. తాజాగా రామాంజనేయులును పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా ముగ్గురు నిందితులు కొమ్మా కోట్లు (ఏ2), చేబోలు శ్రీనివాస్ (ఏ11), వేణు (ఏ12) అరెస్టు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని, పరారీలో ఉన్న నిందితులు ఇంకా దొరకలేదని.. అపహరణకు వాడిన ఏపీ 40 బిజె 5005 నెంబరు గల కారును ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేసులో నేరపూరిత కుట్రకు సంబంధించి, ఆర్థిక వనరులు సమకూర్చిన వ్యక్తులు, డిజిటల్, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను సేకరించాల్సి ఉన్న దృష్ట్యా కేసును లోతుగా దర్యాప్తు చేపట్టాలని ఐవో దామోదర్ వేసిన పిటిషన్‌కు కోర్టు అనుమతి ఇవ్వడంతో తిరిగి విచారణ చేపట్టనున్నారు. కొందరు నిందితులను తిరిగి కస్టడీకి కోరే వీలుందని తెలిసింది.

ఏ3, ఏ6 బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా...

ఈ కేసులో కోర్టులో లొంగిపోయి రిమాండ్‌లో ఉన్న తేలప్రోలు రాము (ఏ3), చోడవరపు వజ్రకుమార్ (ఏ6)లు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ప్రాసిక్యూషన్ కౌంటర్లు దాఖలు కోసం ఈనెల 8కి కోర్టు వాయిదా వేసింది. వీరిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన పిటిషన్‌పై నిందితుల తరపు న్యాయవాది కౌంటరు కోసం సోమవారానికి వాయిదా వేశారు.

పటమట స్టేషన్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీపై..

ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి 15 వరకు పటమట పోలీసుస్టేషన్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని కోర్టు ముందుంచేలా ఆదేశించాలని వల్లభనేని వంశీ వేసిన పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది. దీనిపై ప్రాసిక్యూషన్ కౌంటరు దాఖలుకు ఈనెల 8కి న్యాయాధికారి భాస్కరరావు వాయిదా వేశారు.

ప్రాచీన మానవుడు.. ఎంతో వివేకవంతుడు

'గ్రామ దేవత' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బండ్ల మాధవరావు, శ్రీపద్మ, బాలాంత్రపు ప్రసూన, చినవీరభద్రుడు

ఈనాడు, అమరావతి: ప్రాచీన మానవుడు.. మనకంటే ఎంతో వివేకంతో, సమగ్రమైన పరిజ్ఞానం కలిగి ఉండేవాడని.. విశ్రాంత ఐఏఎస్ అధికారి వాడ్రేవు చినవీరభద్రుడు పేర్కొన్నారు. ప్రస్తుతం మనం పూజిస్తున్న దేవతలంతా చరిత్ర(కాంస్య) యుగానికి చెందిన వాళ్లేనన్నారు. నింగి, నేల విడిపోయిన సమయంలో కొందరు ఆకాశ దేవతలుగా, మరికొందరు పృథ్వీ దేవతలుగా విడిపోయారని.. చారిత్రక పుస్తకాల్లో నిక్షిప్తమై ఉందన్నారు. ప్రవాసాంధ్రురాలైన ప్రముఖ రచయిత డాక్టర్ శ్రీపద్మ రాసిన.. 'గ్రామ దేవత' పుస్తకావిష్కరణ విజయవాడలో గురువారం జరిగింది. 2013లో శ్రీపద్మ రాసిని 'Vicissitudes of the Goddess' పుస్తకాన్ని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించింది. ఈ పుస్తకాన్ని ప్రస్తుతం తెలుగులో అనువదించి ఆవిష్కరించారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ హెరిటేజ్(ఇన్‌టాక్) విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో కృష్ణా నదిలో నౌకావిహారం చేస్తూ ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వాడ్రేవు చినవీరభద్రుడు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని గ్రామ దేవతలపై సుదీర్ఘ అధ్యయనం చేసి శ్రీపద్మ రాసిన ఈ పుస్తకం వల్ల.. ప్రపంచమంతా మన ఊరి దేవుళ్ల గురించి చదువుతోందన్నారు. దీనివల్ల మన ఎల్లమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ.. లాంటి గ్రామ దేవతలను చూసేందుకు వాళ్లు ఇక్కడికి వస్తారని పేర్కొన్నారు. ఇది మన సమాజానికి అత్యంత విలువైన పుస్తకమన్నారు. బెజవాడ కనకదుర్గమ్మ నుంచి ప్రస్తుతం మనం పూజించే అనేక మంది దేవతలంతా.. ఒకప్పుడు గ్రామ దేవతలుగానే ఉండేవారని పుస్తక రచయిత్రి శ్రీపద్మ పేర్కొన్నారు. అన్ని ప్రముఖ ఆలయాలకూ గ్రామదేవతలే మూలమన్నారు. గ్రామ దేవతగా ఉండే కనకదుర్గమ్మ.. కాలనుగుణంగా బ్రాహ్మణ దేవతగా, తర్వాత రాజుల కులదేవత, శైవ దేవతగా.. పరిణామ క్రమంలో ఎలా మారిందనేది లోతుగా అధ్యయనం చేశానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలు, గ్రామ దేవతలపై ఏళ్ల తరబడి అధ్యయనం చేశాక.. అనేక చారిత్రక విషయాలను పొందుపరుస్తూ పుస్తకాన్ని రాశానన్నారు. మన సంస్కృతి, వారసత్వం గురించి ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రముఖ రచయిత, చరిత్రకారులు, ఇన్‌టాక్ విజయవాడ ఛాప్టర్ కన్వీనర్ సాయి పాపినేని తెలిపారు. కార్యక్రమంలో.. ఇన్‌టాక్ కోకన్వీనర్ బాలాంత్రపు ప్రసూన, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, విజయవాడ మాజీ మేయర్ జంధ్యాల శంకర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చారిత్రక ప్రియులు హాజరయ్యారు.

ఎస్ఈలకు ఉద్యోగోన్నతి.. బదిలీలు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: ఏపీ సీపీడీసీఎల్‌లోని పలువురు ఎస్ఈలకు సీఈలుగా పదోన్నతి కల్పిస్తూ ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణాజిల్లా ఎస్ఈ ఎం. సత్యానందంకు సీఈగా ఉద్యోగోన్నతి కల్పించి.. కార్పొరేట్ ఆఫీస్‌లో సీజీఎం (ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్)గా బదిలీ చేశారు. సీజీఎం (ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్) కె.వెంకటకృష్ణను సీజీఎం (ప్లానింగ్ అండ్ మెయిన్‌టెనెన్స్)గా బదిలీ చేశారు. అదే విధంగా జి.జయకృష్ణబాబును సీఈగా పదోన్నతి కల్పించి కార్పొరేట్ ఆఫీస్‌లో సీజీఎం (హెచ్ ఆర్‌డీ)గా నియమించారు. గురువారం సాయంత్రం ఎం.సత్యానందం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యానందం

తిరుపతమ్మ ఆలయ ఉపకమిషనర్‌గా మహేశ్వరరెడ్డి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయం ఉప కమిషనర్‌గా బి.మహేశ్వరరెడ్డి నియమితులయ్యారు. గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఉద్యోగులు స్వాగతం పలకగా.. అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కార్యాలయంలో ఆలయ ఉప కమిషనర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. దీనిలో భక్తులకు మెరుగైన సేవలందించడంలో ఉపకమిషనర్ స్థాయి కలిగిన 14 ముఖ్య ఆలయాల్లో పెనుగంచిప్రోలు భక్తుల సంతృప్తి స్థాయిలో 52.7 శాతంతో చివరి స్థానంలో ఉంది. దీనిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్ ఆలయాల ఈవోలతో సమీక్షించారు. భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన పెనుగంచిప్రోలు ఆలయ ఈవో కిశోర్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని, ఎక్కడా పోస్టింగ్ ఇవ్వొద్దని ఆదేశించారు. దీంతో బుధవారం రాత్రికే మూడు నెలల దీర్ఘకాలిక సెలవుపై ఈవో కిశోర్‌కుమార్ వెళ్లిపోయారు. ఆ స్థానంలో మహేశ్వరరెడ్డి నియమితులయ్యారు.

పూజలో పాల్గొన్న మహేశ్వరరెడ్డి

(c) eenadu

వెనుకంజ లేకుండా.. వందరోజులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రగతి కోసం విద్యాశాఖ అడుగులు వేసింది. శతశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పక్కా ప్రణాళిక రూపొందించింది. వంద రోజుల కార్యాచరణ తయారు చేసి పాఠశాలలకు పంపించింది. ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేకమైన షెడ్యూల్ రూపొందించింది.

జిల్లాలో పాఠశాలలు.. విద్యార్థుల వివరాలు

జిల్లాలో జడ్పీ పాఠశాలలు	: 213
రాష్ట్ర ప్రభుత్వం	: 27
మున్సిపల్	: ఆరు
ఎయిడెడ్, అన్ ఎయిడెడ్	: 151
కేంద్ర ప్రభుత్వ	: రెండు
మొత్తం పదో తరగతి విద్యార్థులు	: 20,760
బాలురు	: 10,485
బాలికలు	: 10275
ప్రభుత్వ పాఠశాల్లో చదివేవారు	: 14,392

ప్రత్యేక తరగతిలో విద్యార్థులు

2023-24 విద్యా సంవత్సరంలో వచ్చిన పది ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 12వ స్థానంలో ఉండగా 2024-25 ఏడాదిలో మెరుగుపడి ఆయిదవ స్థానానికి చేరుకుంది. ఇదే స్ఫూర్తితో మార్చిలో నిర్వహించే పది పరీక్షల్లో జిల్లాను మొదటి మూడుస్థానాల్లో నిలపడానికి విద్యాశాఖాధికారులు వందరోజుల ప్రణాళికను ఉపయోగించుకోవడానికి ముందుకొస్తున్నారు.

ఇలా సన్నద్ధం

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి పాఠశాల విద్యాశాఖ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేసింది. డిసెంబర్ 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు ఈ ప్రణాళిక అమలులో ఉండగా 16 నుంచి పది పరీక్షలు జరగనున్నాయి. దీని ప్రకారం ప్రతిరోజూ ఉదయం 8-9 గంటల వరకు, సాయంత్రం 4-5 వరకు ఒక గంట అదనంగా పూర్తయిన పాఠ్యాంశంపై రెమిడియల్ తరగతులు, అసైన్‌మెంట్ నిర్వహించనున్నారు. జనవరి ఆయిదు నుంచి పార్ట్ టెస్ట్ అసైన్‌మెంట్-3 పరీక్షలు నిర్వహించనున్నారు. సంక్రాంతి సెలవుల్లో రోజుకు నాలుగు సబ్జెక్టుల విద్యార్థులు ఇళ్లవద్ద చదవాల్సి ఉంటుంది.

మొదటి మూడుస్థానాల్లో జిల్లాను ఉంచుతాం..

వందరోజుల ప్రణాళికను ఉపయోగించుకుని జిల్లాలో రాష్ట్రంలో మొదటి మూడు స్థానాల్లో ఉండాలనే లక్ష్యంతో పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాం. ఇప్పటికే దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులకు దిశానిర్దేశం చేశాం. దీనికి అవసరమైన మెటీరియల్ త్వరలో అందిస్తాం. - గిడ్డి అప్పారావునాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి

గవర్నర్ రాక రేపు

విశాఖపట్నం: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 6న విశాఖ రానున్నారు. ఆ రోజు విజయవాడ నుంచి బయలుదేరి, ఉదయం 8 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి నోవాటెల్ హోటల్‌కు వెళ్తారు. మధ్యాహ్నం 12.45 గంటలకు పీఎంపాలెం క్రికెట్ స్టేడియానికి చేరుకుని, భారత్-దక్షిణాఫ్రికా క్రికెట్ మ్యాచ్ వీక్షిస్తారు. 7న తేదీ మధ్యాహ్నం బయలుదేరి విజయవాడ వెళ్తారు.

పగలు కంచె.. రాత్రి దందా

గొల్లపేట - నారాయుడుపాలెం రహదారి పక్క గ్రావెల్ అక్రమంగా తవ్వుతున్న ప్రదేశం

మునగపాక, న్యూస్‌టుడే: పాటిపల్లి రెవెన్యూ పరిధిలో గ్రావెల్ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. కూటమి నాయకుల కనుసన్నల్లోనే గుట్టుచప్పుడు కాకుండా రూ.లక్షల విలువజేసే కంకర తరలిపోతుందనే ఆరోపణలు వస్తున్నాయి. పగలంతా గస్తీ నిర్వహిస్తుండటంతో చాలు పొక్లెయిన్‌తో తవ్వకాలు చేపట్టి టిప్పర్లు, ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. కొండలు కరిగిపోతున్నాయి. నిత్యం ప్రభుత్వ రికార్డుల్లో సాగించే పాటిపల్లి శివారు గొల్లపేట నుంచి నారాయుడుపాలెం వెళ్లే రహదారి పక్కనే గ్రావెల్ దందా సాగుతోంది. బయటకు ఏమీ తవ్వకాలు జరగనట్టుగా సిమెంట్ స్తంభాలు ఏర్పాటుచేసి కంచె ఏర్పాటుచేశారు. రాత్రి అయిందంటే కంచె తొలగిపోతుంది. గ్రావెల్ తరలిపోతోంది. ఉదయానికే సరికి కంచె వేసేస్తున్నారు. తోటాడ ఎత్తిపోతల పథకం వద్ద గ్రావెల్ తవ్వకాలకు అడ్డూ అదుపు లేదు. ఎత్తిపోతల పథకం పైపులను తొలగించి మరీ గ్రావెల్ తవ్వేస్తున్నారు. అధికారులేమో చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

విశాఖ సాగర తీరాన 5 దశాబ్దాల క్రితం పురుడు పోసుకున్న తెలుగువారి ప్రియ పుత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు విశాఖ నగరం వేదిక కాబోతోంది. ఈనెల 6న అచ్యుతాపాలెంలోని విశాఖ పోర్ట్ అథారిటీ డైమండ్ జూబ్లీ స్టేడియంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, స్కిట్స్, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకకు హోస్ట్ బ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ సినీ నేపథ్య గాయని గాయకులు సునీత, వందేమాతరం శ్రీనివాస్, రమ్య బెహరా, మోహన భోగరాజు, శ్రీకృష్ణ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్లు పండు, పల్సర్ బైక్ ఝాన్సీ, మురళీ బాబాయ్‌లు డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది ఈవెంట్ యాంకర్లుగా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. -ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, అచ్యుతాపురం

నేడు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 5న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు అచ్యుతాపురంలోని పోర్ట్ స్టేడియం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

చకచకా ఏర్పాట్లు: హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక సిబ్బంది, నిపుణులు వేదిక నిర్మాణం, లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రవణానందంగా ఉండేలా ఆధునాతన ఆడియో సిస్టమ్‌లను సిద్ధం చేస్తున్నారు. ప్రేక్షకులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ స్క్రీన్లు సిద్ధం చేస్తున్నారు. దాదాపు పది వేల మంది ప్రేక్షకులు కూర్చుని వీక్షించేలా పకడ్బందీగా, అన్ని భద్రతా చర్యలతో ఏర్పాట్లు సాగుతున్నాయి.

సమఉజ్జీలు.. సమరానికి సై!

రోహిత్‌శర్మ

విరాట్‌కోహ్లి

6న భారత్-దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్

నగరానికి చేరుకున్న క్రికెటర్లు

ప్రసిద్ కృష్ణ

అర్ష్‌దీప్‌సింగ్

తిలక్‌వర్మ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: భారత్- దక్షిణాఫ్రికా క్రికెటర్లు గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. అక్కడ నుంచి ఏసీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు బస్సుల్లో బయలుదేరి బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకున్నారు. క్రికెటర్లు వస్తున్నారని తెలియడంతో అభిమానులు పెద్దఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. జోర్డాల రెండు జట్లు సాధిస్తున్న భారీ స్కోర్లు, బ్యాటర్ల సెంచరీలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

★ ఇప్పటికే ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో గెలుపొందారు. శనివారం పీఎంపాలెంలోని అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్ వన్డే సిరీస్ ఫలితాన్ని తేల్చనుంది. దీంతో రెండు దేశాల క్రీడాకారులతో పాటు, అభిమానులూ ఎంతో ఉత్కంఠతో ఉన్నారు. భారత జట్టుకు కలిసొచ్చిన విశాఖ పిచ్‌పై క్రీడాకారులు చెలరేగి ఆడతారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తరువాత రోహిత్‌శర్మ, కోహ్లీ విశాఖలో ఆడుతుండటంతో... వారి ఆటను కళ్లారా చూడాలని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.

సత్తువ చూపండి.. సత్తా చాటండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

దివ్యాంగ విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు జీవిత కాలంలో ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి. అక్షరాలు చేరుకునేందుకు వైకల్యం అడ్డురాకుండా కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. ఇప్పటికే పర్వతారోహణ, సాహస క్రీడలకు సన్నద్ధం చేస్తున్నారు. పారాలింపిక్స్‌లోనూ సత్తా చాటి పతకాలు సాధించేందుకు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా ఛాంపియన్ షిప్ దశ దాటేలా ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయి పోటీలు డిసెంబరు 6న అనకాపల్లిలో జరగనున్నాయి.

★ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు గతేడాది నుంచి ఈ తరహా ఆటలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. దివ్యాంగ విద్యార్థులు అప్పికొండ గణేష్, ఎన్.ఆల సరస్వతి, దొని భాస్కర్ జాతీయ స్థాయి పోటీలకు చేరుకుని నాలుగో స్థానంలో నిలిచారు. రాష్ట్ర పారా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా స్థాయి పోటీలకు శిక్షణ ఇచ్చేందుకు క్రీడానిపుణులు రాజేష్, అప్పారావును నియమించింది. ఉత్సాహం ఉన్న దివ్యాంగులను ఎంపిక చేసే బాధ్యత భవిత కేంద్రాల ఉపాధ్యాయులకు అప్పగించారు.

★ దివ్యాంగ విద్యార్థుల్లో క్రీడాసామర్థ్యం, ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడనున్నాయి. వీరిలో ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఉపకరిస్తాయి. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారు సత్తా చాటితే 2028లో లాస్‌ఏంజెల్స్‌లో జరగనున్న పారా ఒలింపిక్ గేమ్స్‌లో పాల్గొనే అవకాశం దక్కుతుంది. వీరిని సన్నద్ధం చేయడంతోపాటు జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు సమాయత్తమవుతున్నారు. సమగ్ర శిక్షా అధికారులు ఎంపికైన వారికి వసతులు సమకూర్చనున్నారు. అనకాపల్లి వచ్చే వారికి రవాణా, భోజన ఖర్చులు ప్రభుత్వమే భరించనుంది.



★ అనకాపల్లిలోని ఎన్టీఆర్ స్టేడియంలో డిసెంబరు 6న అండర్-17, 20 విభాగాల్లో 100 నుంచి 1500 మీటర్ల పరుగు పోటీలు, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, జావలిన్‌త్రో, డిస్కస్‌త్రో పోటీలు జరగనున్నాయి. ఆసక్తి ఉన్న పిల్లల జాబితాలను ప్రత్యేక ఉపాధ్యాయులు ఇప్పటికే సిద్ధం చేశారని జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ చెప్పారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా అమరపురి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అమరపురి జ్యోతిర్మయిబాబా ఆశ్రమం అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. కోమళ్లపూడి శివారు అమరపురి ఆశ్రమంలో జ్యోతిర్మయిబాబా శతజయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బాబా దివ్యస్థలిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. ఆధ్యాత్మిక భావనలతోనే ప్రశాంతమైన జీవనం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యుడు సి.ఎం. రమేష్ రూ. 20 లక్షల నిధులు కేటాయించారని, త్వరలో ఆయనతో కలిసి కొండపైన భవనాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి శారద, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ ఆడారి రమాకుమారి, తెలుగురైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరులు బాబా దివ్యసమాధిని దర్శించుకుని పూజలు చేశారు.

జ్యోతిర్మయిబాబా దివ్యస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే రాజు, గంటా సతీమణి శారద తదితరులు

ముఖ్య కార్యక్రమానికే గైర్హాజరైతే ఎలా?

అయ్యన్న అసంతృప్తి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: 'రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డివిజినల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 12 మంది ఎంపీడీఓలకు నలుగురు గైర్హాజరయ్యారు. ఇలా అయితే ఎలా' అని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు జిల్లా పరిషత్తు ముఖ్యకార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి, డివిజనల్ అభివృద్ధి అధికారి నాగలక్ష్మిపై అసహనం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం వర్చువల్‌గా డివిజినల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ప్రారంభించారు. దీనికి అయ్యన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓల గైర్హాజరుపై అధికారులను ప్రశ్నించగా.. ఇద్దరు శిక్షణలో ఉన్నారని వారు బదులిచ్చారు. ఇంత ముఖ్య కార్యక్రమం పెట్టుకుని శిక్షణలో ఉన్నారని చెప్పడమేంటంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో జడ్పీటీసీ సభ్యుడికి ఏటా రూ.15 లక్షలు ఇస్తున్నారు. ఆ నిధులతో ఎక్కడ ఏ పనులు చేపట్టారో ఎప్పుడైనా పరిశీలించారా. ఇప్పటికైనా వెళ్లి చూడండని ఆదేశించారు.' ఉపాధి హామీ పథకం నిధులతో పంట కాలువలను సిమెంటు లైనింగ్ చేయిస్తే సాగునీరు వృథా కాకుండా ఉంటుందని ఉప ముఖ్యమంత్రికి అయ్యన్న సూచించారు. నర్సీపట్నం ఆర్‌డీఓ వి.వి.రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ పాల్గొన్నారు.

వీడియో సమావేశంలో సభాపతి అయ్యన్న, అధికారులు

భగ్గుమన్న భోగాపురం భూవివాదం

ఈనాడు డిజిటల్, అనకాపల్లి - న్యూస్‌టుడే, అచ్యుతాపురం

అచ్యుతాపురం మండలం భోగాపురం రెవెన్యూ పరిధిలో రూ. కోట్ల విలువ చేసే భూవివాదం మళ్లీ రాజుకుంది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 50 మంది ఓ వాహనంలో వచ్చి.. పొక్లెయిన్ సాయంతో ఆ భూమిలో ఉన్న ఇంటిని, పశువులశాల, సీసీ కెమెరాలు, ద్విచక్ర వాహనాలు ధ్వంసం చేసి కొబ్బరి మొక్కలను తొలగించేశారు. సుమారు రూ. 200 కోట్ల విలువైన 33 ఎకరాల భూమికి సంబంధించి నడుస్తున్న ఈ వివాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ గతంలోనే విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఓ సీఐ, తహసీల్దార్‌పై బదిలీ వేటు కూడా పడింది. అంతా సద్దుమణిగే తరుణంలో రాజకీయ జోక్యంతో మళ్లీ వివాదం రాజుకుంది.

వివాదం నేపథ్యమిదీ..

భోగాపురంలోని 33 ఎకరాల భూమి తమదంటే తమదంటూ భోగాపురానికి చెందిన పైలా అప్పలస్వామి, విశాఖపట్నానికి చెందిన పి.ఆర్.ఎస్.నాయుడు స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వివాదాలు పడ్డారు. వివాదం నడుస్తున్న భూమిలో కొంతభాగంలో పైకప్పులవరకు ఇంటిని కూడా నిర్మించారు. భూవివాదం ఎంతకూ పరిష్కారం కాకపోవడంతో పైరెండు పక్షాలు ఈమధ్య కాలంలోనే కోర్టు బయట రాజీపడటానికి ప్రయత్నించాయి. అయితే 33 ఎకరాల భూమిలో నాయుడు పేరుతో 22 ఎకరాలు, విజయనగరానికి చెందిన రమణబాబు పేరుతో 11 ఎకరాలు రిజిస్ట్రేషన్ అయింది. తన పేరుతో రిజిస్ట్రేషన్ అయిన భూమిలోకి నాయుడు, అప్పలస్వామి వర్గీయులు అన్యాయంగా వస్తున్నారని... రమణబాబు కొన్నాళ్ల క్రితం అచ్యుతాపురం తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్నేళ్లూ కోర్టుల చుట్టూ తిరిగి విసిగిపోయి రాజీ చేసుకున్నా నియోజకవర్గానికి చెందిన జనసేన ప్రజా ప్రతినిధి అడ్డుపడి.. డబ్బులు డిమాండ్ చేస్తూ మళ్లీ వివాదానికి తెరలేపుతున్నారంటూ నాయుడు, అప్పలస్వామి కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో అచ్యుతాపురం సీఐ గణేష్, తహసీల్దార్ సత్యనారాయణ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలింది. దీంతో వారిద్దరిపై కొద్ది రోజుల క్రితం బదిలీవేటు వేశారు. ఇప్పుడు ఈ వివాదాస్పద స్థలంలో రమణబాబు వర్గానికి చెందిన 50 మంది ప్రవేశించి నిర్మాణంలో ఉన్న ఇంటిని నేలమట్టం చేశారు.

వివాదాస్పద స్థలంలో కూల్చివేసిన నిర్మాణం

14 మందిపై కేసు నమోదు

భోగాపురం భూవివాదంలో 14 మందిపై కేసు నమోదు చేసినట్లు అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు తెలిపారు. పైలా అప్పలస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అచ్యుతాపురం జడ్పీటీసీ సభ్యుడు, వైకాపా నాయకుడు లాలం రాంబాబు, అతని సోదరులు లాలం పైడికొండ, నాయుడుతో పాటు మరో 11 మందిపై కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు.

కనకదుర్గ ఆలయంలో కలశ జ్యోతి ప్రదర్శన

శీతలదుర్గ అవతారంలో

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్థానిక గవరపాలెం శతకంపట్టు కనకదుర్గ అమ్మవారు గురువారం భక్తులకు శీతలదుర్గగా దర్శనమిచ్చారు. మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా కలశజ్యోతి ప్రదర్శన నిర్వహించారు. నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, పి.వి.రమణ, భీమరశెట్టి వరహానూకరాజు పాల్గొన్నారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

జ్యోతులతో పాల్గొన్న భక్తులు

రాష్ట్రమంత్రి లోకేశ్‌కు సాదర స్వాగతం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విజయనగరం, శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు విజయవాడ నుంచి స్థానిక విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు వినతులు అందించారు. ఇరుముడితో విమానాశ్రయంలోకి అనుమతించడంతో అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లాకి రోడ్డుమార్గంలో బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, కోండ్రు మురళి, బండారు సత్యనారాయణమూర్తి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేశ్‌కి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు, అధికారులు

పండిస్తే లాభం.. తింటే ఆరోగ్యం

అనకాపల్లి, న్యూస్‌టుడే

ఇటీవల కాలంలో ప్రజలు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ చూపుతున్నారు. దీంతో పోషక విలువలు ఎక్కువగా ఉండే చిరుధాన్యాల వినియోగం పెరిగింది. గతంతో పోలిస్తే వీటికి మార్కెట్‌లో మంచి ధర లభిస్తుండటంతో వీటి సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. నీటి అవసరం అంతగా లేకపోవడం, సాగు ఖర్చులు తక్కువగా ఉండటం కూడా కలిసొచ్చి చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెరుగుతోంది.

నాగవరంలో వేసిన జొన్న

జిల్లాలో సాగు ఎకరాల్లో

కొర్ర	82
సామ	109
సజ్జ	411
జొన్న	813
చోడి	1,768

100 గ్రాముల్లో పోషకాల శాతం

పంట	ప్రొటీన్	పీచు	పిండి పదార్థం
చోడి	7.3	3.6	72
కొర్ర	12.3	8	60.9
సామ	7.7	7.6	67
అరికె	8.3	9	65.9
ఊద	6.2	9.8	65.5

ఇవీ ప్రయోజనాలు

★ వరి, గోధుమ పంటలతో పోలిస్తే చిరుధాన్యాల సాగు ఖర్చు చాలా తక్కువ. నీటి అవసరం అంతగా ఉండదు. ★ జొన్న ఎకరాకు 15 నుంచి 17 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. 105 నుంచి 110 రోజుల్లో పంట కోతకు వస్తుంది. ★ సజ్జ ఎకరాకు 12 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి ఉంటుంది. 80 నుంచి 85 రోజుల్లో కోతకు వస్తుంది. ★ కొర్రలు 70 నుంచి 75 రోజుల్లో కోతకు వస్తాయి. హెక్టారుకు దిగుబడి 20 నుంచి 25 టన్నుల వరకు ఉంటుంది. సేంద్రియ ఎరువులతోనే సాగు చేయవచ్చు.

ప్రభుత్వ సహకారం

చిరుధాన్యాల సాగు చేస్తే రైతులకు ఆదాయం బాగుంటుంది. ఖర్చు తక్కువ. మార్కెట్‌లో ఇటీవల వీటికి డిమాండ్ పెరిగింది. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. కొత్తగా సాగు చేయాలనుకునే రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలి.
- ఎం.ఆశాదేవి, జిల్లా వ్యవసాయాధికారి

రూ. 10కే ప్రాసెసింగ్

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో చిరుధాన్యాలను ప్రాసెసింగ్ చేసే యంత్రాలు ఉన్నాయి. పరిశోధన కేంద్రం పనివేళల్లో రైతులు పండించిన ఉత్పత్తులను తీసుకువచ్చి ప్రాసెసింగ్ చేసుకోవచ్చు. ఇందుకు కేవలం కేజీకి రూ. 10 రుసుం చెల్లిస్తే సరిపోతుందని పంటకోత అనంతర విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు పి.వి.కె.జగన్నాథరావు తెలిపారు.

బడి పండగకు వేళాయె!

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), రోలుగుంట, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన విద్యాసంస్థల్లో శుక్రవారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు (పీటీఎం) పండగ వాతావరణం నిర్వహించడానికి పాఠశాలలు, కళాశాలలను అందంగా సిద్ధం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 1831, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 22 ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 2.50 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. తల్లిదండ్రులకు స్వాగతం పలకడం దగ్గర నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. తరగతి గదులను అందంగా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులతోపాటు స్థానిక ఎమ్మెల్యేలు సైతం హాజరు కానున్నారు. కలెక్టర్ జిల్లాలో ఏదో ఒక పాఠశాలకు హాజరు కానున్నారు. పకడ్బందీగా కార్యక్రమం చేపట్టనున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు సైతం చేయనున్నారు

ప్రత్యేక వేషధారణలో సమావేశానికి ఆహ్వానం పలుకుతున్న వెలంకాయలపాలెం విద్యార్థులు

(c) eenadu

జిల్లా పరిషత్తు ఆస్తుల పరిరక్షణకు చర్యలు

నారాయణమూర్తి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి విశాఖ జిల్లాలో జిల్లా పరిషత్తు ఆస్తుల పరిరక్షణ చేపడుతున్నట్లు జడ్పీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నారాయణమూర్తి తెలిపారు. నర్సీపట్నంలో గురువారం మాట్లాడుతూ.. భూములకు హద్దులు నిర్ణయించి రక్షణ కంచె వేయిస్తామన్నారు. సింహాచలంలో జడ్పీ భూమిలో దుకాణ సముదాయం నిర్మాణానికి రూ.45 లక్షలు కేటాయించామని, దాని వెనుక అతిథి గృహం నిర్మిస్తామన్నారు. ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డులో 80 సెంట్ల భూమిలో అతిథి గృహం ఉందని, దీన్ని వినియోగంలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఆనందపురంలో రూ. 10 లక్షలు, భీమునిపట్నంలో రూ. 50 లక్షలతో అతిథి గృహాలను సుందరీకరించినట్లు పేర్కొన్నారు. పెందుర్తిలో రూ. 1.2 కోట్లతో నిర్మించిన జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాన్ని నెల రోజుల్లో వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయాల్లో సిబ్బంది ఖాళీలను నెలాఖరులోగా పదోన్నతులతో భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. 47 సీపీడబ్ల్యూ పథకాల నిర్వహణకు ఏటా రూ. 18 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కొత్త డిజైన్‌తో నిర్మించిన షెడ్డు

90 శాతం రాయితీపై గోకులం షెడ్లు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పాడి పశువుల ఆవాసాలు అందుబాటులోకి రానున్నాయి. సంక్రాంతి నాటికి నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు. మినీ గోకులాలు వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురయ్యాయి. కూటమి ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనానికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా గోకులాల నిర్మాణాలు ఊపందుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు మంజూరైన వీటి నిర్మాణాలను నెల రోజుల కిందట ప్రారంభించారు. గత ఏడాది నిర్మించిన షెడ్లకు భిన్నంగా ఈ ఏడాది కొత్త డిజైన్ రూపొందించారు. ఒక్కొక్కటి రూ. 2 లక్షల అంచనా వ్యయంతో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్నారు. 90 శాతం రాయితీ వర్తింపచేసింది. జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లోని 645 పంచాయతీల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,451 షెడ్లు మంజూరయ్యాయి. ఇప్పటికే 450 పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. పాడి రైతులు పది శాతం వాటా భరిస్తే సరిపోతుందని డ్వామా పీడీ పూర్ణిమాదేవి చెప్పారు. పనులు ప్రారంభించిన 15 రోజుల్లో పూర్తయ్యేలా చూస్తామన్నారు.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.net TV Partner: ETV Andhra Pradesh Organised by: ఈనాడు

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయి మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్లు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఉమ్మడి జిల్లాలో ప్రాతిపదికన.. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్ల లోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీస్, రత్నమాల రెసిడెన్సీ, డోర్ నెం. 45-40-42, 3వ అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం-530016.
వివరాలకు: 9618775577
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబరులో సంప్రదించొచ్చు.

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కళాశాల సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కళాశాల సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కళాశాల సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్‌నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

డీడీఓ కార్యాలయం ప్రారంభం

అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన అనకాపల్లి డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. స్థానికంగా కార్యాలయ శిలాఫలకం, ప్రాంగణాలను కలెక్టర్‌తో కలిసి అనకాపల్లి, మాడుగుల, పెందుర్తి ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు ప్రారంభించారు. అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, జిల్లాపరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, డీడీఓ మంజులావాణి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా జలయాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమాదేవి, డీఈలు వేణుగోపాల్, ఎంపీడీఓ ఆశాజ్యోతి, సర్పంచి సప్పారపు ప్రసన్న లక్ష్మి, ఉప కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మందుల కొరత లేకుండా చూడాలి

అనకాపల్లి, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధిగ్రస్థులకు మందుల కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని 11 గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో అనేక మంది బాధపడుతున్నారని తెలిపారు. స్థానిక గుండాల కూడలిలోని జీవీఎంసీ భవన్‌లో గురువారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయుష్మాన్ మందిర్ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి స్థల పరిశీలన తర్వగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో తాను కూడా పాల్గొంటానన్నారు. ఆర్డీఓ ఆయిషా, జోనల్ కమిషనర్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు తోటారావు, సుబ్బులక్ష్మి, ప్రభావతి, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది జూన్‌లో బదిలీ అయి అదే పాఠశాలలో పనిచేస్తున్న 51 మంది హిందీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో భాగంగా సెలవు రోజుల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలనడం సరికాదన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు సెలవులు తీసుకునే విషయంలో ఇబ్బందులు పడుతున్న సందర్భాలు జిల్లాలో అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి, రొంగలి అక్కునాయుడు, మామిడి బాబురావు పాల్గొన్నారు.

డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు

'అభివృద్ధి ముందు శాపనార్థాలు పని చేయవు'

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి వైకాపా నాయకులు ఓర్వలేక శాపనార్థాలు పెడుతున్నారని, అభివృద్ధి ముందు ఈ శాపనార్థాలు పనిచేయవని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి పేర్నినాని హెలికాప్టర్ పడిపోవాలి, తుపాన్లు రావాలి అంటూ శాపనార్థాలు పెడుతున్నారని మంత్రిగా పని చేసిన వ్యక్తి హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.

వరకట్న నిషేధ సలహా బోర్డులో సభ్యత్వానికి దరఖాస్తుల స్వీకరణ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో వరకట్న నిషేధ సలహా బోర్డులో సభ్యత్వానికి అర్హత కలిగిన స్వచ్ఛంద, సేవా సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎన్ సూర్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు తమ వ్యక్తిగత బయోడేటా, ఆయా సంస్థల సేవలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఈనెల 17 లోగా తమ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. స్త్రీ, శిశు సమస్యల సాధికారత నిమిత్తం సేవలందించే స్వచ్ఛంద సంస్థలకు చెందిన మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎటువంటి జీతభత్యాలు ఉండవన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగనున్న సమావేశంలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. పూర్తి సమాచారానికి 08924-293294 నంబరులో సంప్రదించాలని కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్ట్‌గేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్ట్‌గేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ✆ ✆ 9396 999 669

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

GENERAL

భోగాపురంలో ఇండిపెండెంట్ హౌస్ 48లక్షలు. ఓపెన్ ప్లాటు గజం 9వేలు, 12వేలు, 14వేలు. ప్రతి ప్లాట్‌పై 5గ్రా గోల్డ్ కాయిన్. ✆ 9701598389.

LAND FOR SALE

SEETHAMMADHARA

484 sq.yd, prime location corner land, no broker direct contact Phone: 9441887237

GENERAL

VIZAG The city of destiny
THE NEXT GLOBAL INVESTMENT HUB!
Software Hub @ Vizag
Google AI Hub
Data Center
TAKE ADVANTAGE OF OPPORTUNITY
PRIME LAND FOR SALE
8 ACRES LAND @ LANKELAPALEM, VISAKHAPATNAM
Opp. Homibaba Tata Cancer Hospital for Commercial / Residential Use Abutting National Highway
12.80 ACRES LAND @ KANITHI, Near. Sardar Nest Gated Community, Visakhapatnam
Contact : 96662 94443
E-mail: csvppl@gmail.com

PLOT FOR SALE

BHOGAPURAM

353 చ॥గ॥ ఉడా అప్రూవ్డ్ ప్లాట్ పోలిపల్లి గ్రామం (భోగాపురం) NH-16కు ఆనుకొని ఉన్నది. అమ్మకంనకు కలదు. Ph: 9491734616, 9849334616.

MADHURAWADA

మధురవాడ రెవిన్యూ లేఅవుట్‌దరి వైశాఖి గేటెడ్ కమ్యూనిటీ ప్రక్కన IT హిల్స్‌కి దగ్గరలో ఉడా ప్లాట్ సౌత్ ఫేసింగ్ 200గ॥ (30x60) కలదు. 9646482888.

GENERAL

ప్రాపర్టీబజార్ ఇయర్‌ఎండింగ్ సేల్స్ కాకినాడ. 1 to 10L డిస్కౌంట్. గేటెడ్ కమ్యూనిటీ APSPవద్ద అపార్ట్‌మెంట్స్ & అచ్చంపేట, ADBరోడ్డు కుడా లేఅవుట్‌ప్లాట్స్, 80% లోన్. ✆ 9247612222.

JOBS

Wanted (1) Accounts Manager (M)- having knowledge in Tally. (2) Data Entry (M) for Tally. E-mail Resume to: info@premcoals.in

Marketing Executives 30K, Telecallers 15K, Digital (GMP, Web, Social Media seo) 20K. Contact: 9381756318, 9948011609

Wanted Business Managers (M/F), Telecallers (M/F), Customer Adviser age below 35 yrs. Walk-in 2nd Floor, RK Vijaya Lakshmi Nilayam, Visalakshinagar Main Rd. ✆ 7993187448.

Computer Data Operator (M/F) with min1 Year exp in Excel. Job at MVP Sector-1, Visakhapatnam. Email: giri.fomra@gmail.com ✆ 93902 07565, 99482 05000

Receptionist, Telecallers, Nursing & Marketing Staff, Helpers, Cooks Wanted for AJA Home Care : 91004 28173.

JOB OPPORTUNITY
A Fast Growing ORG. 2 Decades Completed No:1 Position AP & TS States new Projects at Vizag Region.wanted the below possitions
❖REGIONAL MANAGERS : M/F - Posts -5
☛Qlf: Retired Regional Managers in any Sector.
☛YEARLY PACKAGE: 25 Lakhs (Salary + Allowances and other benefits)
❖MANAGERS/ MANAGER TRAINEES: M/F- Posts-25
☛Qlf: Working/ Retd/ Would be retired State and Central in any Department.
☛YEARLY PACKAGE: 10 to 15 Lakhs (Salary + Incentive Negotiable)
Note: Interviews at Corporate Office. INTERVIEWS ON: 5th & 6th -Dec-25 *Appoint Immediately.
GORLE RAMA RAO- GM Doctors Colony, VSP
✆ 9553529529 9133366051

సెక్యూరిటి గార్డ్స్ కావలెను
ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు
NIFS-PM PALEM, VIZAG
✆ 88855 14355 92997 52543

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్‌కి కుక్స్ (వంటవారు) సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యానీ/ పలావ్ చేసేవారు, వెయిటర్స్, హెల్పర్స్ కావలెను. ఫోన్: 9440346269

వాంటెడ్ ఆఫీస్ అసిస్టెంట్ (M) జీ॥ 15వేలు, 2 వీలర్ ఉండాలి, ★ రిసెప్షనిస్ట్ F & No పార్కింగ్ బోర్డ్స్ పెట్టుటకు బాయ్స్ కావలెను. ✆ 8978726685.

మీ ఇంటి దగ్గరలో PRO జాబ్. లెస్ వర్క్, లెస్ టైమ్. ఈజీ వర్క్. నో టార్గెట్. గుడ్ కమీషన్. అందరూ అర్హులే. నో ఎక్స్‌పీరియన్స్. ✆ 9490972901.

శర్వాణి స్వీట్స్ వైజాగ్‌లో పనిచేయుటకు * సెక్యూరిటీ గార్డ్స్ మరియు * హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. జీతం: 12000/- మరియు భోజన సదుపాయం కలదు. ✆ 9948557714, 8185880340.

విశాఖపట్నం R.T.C డిపోనందు అసిస్టెంట్ మెకానిక్‌గా పనిచేయుటకు ఐటీఐచదివిన అభ్యర్థులు కావలెను. జీతం:11500/- P.F. E.S.I కలదు. Ph:9848078290.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000 వ:18-35 ✆: 77309 58410.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, All (డిగ్రీ, B.Tech, Dip. & ITI) కావలెను. Sal: 18-25K, Age: 35లోపు, స్పాట్ జాయిన్ ✆ 7995439539.

ఆయా కావలెను: స్కూల్లో పని చేయుటకు 45సం॥లోపు ఆడమనిషి కావలెను: N.T. స్కూలు, అక్కయ్యపాలెం, వైజాగ్-16. ✆ 9398709459, 9959094720.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

ఫైనాన్స్‌రంగంలో అనుభవంగల వైజాగ్‌లో పనిచేయుటకు బ్రాంచ్‌మేనేజర్ &అనకాపల్లి, గాజువాక, చోడవరం నర్సీపట్నం ఏరియాలలో పని చేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్‌స్టాఫ్ కంప్యూటర్ నాలెడ్జ్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్ + TA రాఘవ ఆటో ఫైనాన్సియర్స్, దొండపర్తి 7680880513, 9100902198, 9100980842.

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటి 9 గం॥. ✆ 8309564664/ 9603216460.

హైస్కూల్ టీచర్లు మరియు పార్ట్ టైమ్ ట్యూటర్స్, DTP ఆపరేటర్, డ్రైవర్ కావలెను. (శ్రీహరిపురం, వైజాగ్). ✆ 9059062990, 7396999968.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

FACULTY/ TEACHERS

స్కూల్ టీచర్స్ & హెల్పింగ్ టీచర్స్ 20 నుండి 45 సం॥లవారు అర్జెంటుగా సంప్ర. జీతం 15-25 వేలు వరకు గాజువాక/ కూర్మన్నపాలెం. ✆ 8096767935.

MEDICAL

ఫార్మసిస్ట్ (M/F) కావలెను. 2-3 సం॥లు అనుభవం ఉండవలెను. జీతం: 18వేలు, సంప్ర॥ Medplus, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా ✆ 9959991783.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex - Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

సెక్యూరిటీ గార్డులు కావలెను. గాజువాక, అనకాపల్లి, గోపాలపట్నం ఏరియాల్లో 30 రోజులు పనిచేయుటకు రోజుకి రూ॥ 500/-. వయస్సు: 20-50 సం॥ ✆ 9963157250 / 9381533726.

సెక్యూరిటీగార్డులు కావలెను RTC కాంప్లెక్స్, జగదాంబ ఏరియాలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 500/-. వయస్సు: 20-50 సం॥. సంప్ర॥ 9603216460, 6301352727.

వైజాగ్ సిటీ పరిసర ప్రాంతాల్లో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీగార్డ్స్, సేల్స్‌గర్ల్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్ & ఆఫీస్ స్టాఫ్. జీతం: 18 వేలు, 36 వేలు, రూమ్, భోజనం కలదు. 6300071128.

విశాఖపోర్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M) కావలెను. డ్యూ: 12 గం॥. జీ: 25,000/-, వ॥ 45 సం॥లోపు 10th పాస్ & ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీలో అనుభవం ఉన్న సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 7396869911, 9959925735.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏలేరు కాలువలో బాలుడి మృతదేహం లభ్యం

కశింకోట, న్యూస్‌టుడే: ఏలేరు కాలువలో గల్లంతైన బాలుడి మృతదేహం గురువారం లభ్యమైంది. అచ్యుతాపురం మండలం కొండకర్లకు చెందిన ఏడేళ్ల సబ్బి రిత్విక్ బుధవారం కాళ్లు కడుక్కునేందుకు కాలువలో దిగి గల్లంతైన విషయం తెలిసిందే. సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు సాయంత్రం వరకు గాలించినా ఆచూకి లభించలేదు. గురువారం తిరిగి గాలింపు చేపట్టగా బాలుడి మృతదేహం లభ్యమైంది. శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ వివరించారు.

పెదపల్లి గ్రామస్థుల దీక్షల విరమణ

యువకులతో మాట్లాడుతున్న ఆర్డీవో

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పెదపల్లిలో ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట యువకులు మూడు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలను గురువారం విరమించారు. అర్ధరాత్రి దాటాక ఆర్డీఓ, పోలీసు ఉన్నతాధికారులు శిబిరం వద్దకు చేరుకుని వారితో చర్చలు జరిపారు. 21 రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ఆర్డీఓ ఆయిషా హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు సర్వే చేసి సరిహద్దులు గుర్తిస్తామని, తహసీల్దార్‌తో విచారణ చేసి గ్రామస్థులకు న్యాయం జరిగేలా చేస్తామని పేర్కొన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. కుమార్, గణేష్, బొద్దపు ఎర్రయ్యదొర, నాని, బొద్దపు రమణ తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి ఆత్మహత్య

రెడ్డి తాతబాబు (పాత చిత్రం)

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంటకు చెందిన తానార రమణ(47) తన భార్యతో తరచూ గొడవలు జరుగుతుండటంతో మనస్తాపం చెంది పురుగుమందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రమణ మద్యానికి బానిస కావడంతో ఇంట్లో తరచూ గొడవలు జరిగేవి. ఇందులో భాగంగానే బుధవారం భార్య వరలక్ష్మితో తగవు పడ్డారు. దీంతో మనస్తాపం చెందిన రమణ ఆత్మహత్యకు పాల్పడినట్లు రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ప్రాంతీయాసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

చెరువులో పడి ఒకరి మృతి

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని రొంగలపాలెం గ్రామానికి చెందిన రెడ్డి తాతబాబు (52) బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తూ చెరువులోపడి మృతి చెందినట్టు రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. తాతబాబు గురువారం ఉదయమే గ్రామానికి సమీపంలోని చెరువు వద్దకు బహిర్భూమికెళ్లి ప్రమాదవశాత్తూ జారిపడటంతో మృతిచెందినట్లు మృతుని భార్య రాజు ఫిర్యాదు ఇచ్చారని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించామన్నారు.

బస్టాప్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఊడేరు గ్రామంలోని బస్‌స్టాప్ సమీపంలో 70 నుంచి 75 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు తెలిపారు. కేసు నమోదుచేసినట్లు గ్రామీణ ఎస్సై రవికుమార్ తెలిపారు. మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రిలోని శవాగారంలో భద్రపరిచారు. వివరాలకు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించవచ్చన్నారు.

చికిత్స పొందుతూ మహిళ

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఈ నెల 3న షేకాళీపాలెం వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొని గాయపడ్డ మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. కశింకోట మండలం అచ్చుతాపురానికి చెందిన అప్పికొండ చిన్నమ్మలు(51)ను అనకాపల్లి వైపు వెళ్తున్న ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. గాయపడిన ఆమెను ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిందని వైద్యులు తెలిపారు. చిన్నమ్మలు కుమార్తె కోట్ని అప్పలనర్స ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

లాడ్జీల్లో తనిఖీలు

ఎలమంచిలి, పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఎలమంచిలి, పాయకరావుపేట పట్టణాల్లోని అన్ని లాడ్జిల్లో గురువారం రాత్రి పోలీసులు తనిఖీలు చేపట్టారు. నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారా అనే అంశాలను ఆరా తీశారు. జూదాలకు గదులు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. పేటలో సీఐ అప్పన్న ఆధ్వర్యంలో, ఎలమంచిలిలో పట్టణ ఎస్సై సావిత్రి సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

వాహనాలు నడుపుతున్న మైనర్లకు జరిమానా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో వాహనాలు నడుపుతున్న ఇద్దరు మైనర్లకు గురువారం రూ. 5 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. అధిక లోడ్‌తో వెళ్తున్న క్వారీ లారీకి ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించారు. అండర్ బ్రిడ్జి వద్ద గురువారం తెల్లవారుజామున నిర్వహించిన తనిఖీలో నిబంధనలు పాటించకుండా క్వారీ పిక్కను తరలిస్తున్న లారీకి రూ. 20,023 నగదు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు
(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	118
లైవ్	147	138
డ్రెస్డ్	213	246
స్కిన్‌లెస్	243	256

ఇప్పుడు మన తునిలో... సరికొత్త షాపింగ్ ప్రపంచం అందర్నీ ఆత్మీయంగా ఆహ్వానిస్తోంది...

ఉ॥ గం. 10:30 లకు
నేడే గొప్ప ప్రారంభం

SOUTH INDIA shopping mall

శ్రీరామ కాంప్లెక్స్, శ్రీరామ థియేటర్ ఎదురుగా,
GNT రోడ్, తుని

ముఖ్య అతిథులు

Smt. Vangalapudi Anitha Garu	Sri. Tangella Uday Srinivas Garu	Sri. Yanamala Ramakrishnudu Garu	Smt. Yanamala Divya Garu
Minister of Home Affairs and Disaster Management, Govt. of AP.	Member of Parliament, Kakinada.	Ex-Minister and Politburo Member, Telugu Desam Party.	WHIP, Govt. of AP and MLA, Tuni.

ప్రముఖ సినీతార
కుమారి ఐశ్వర్య రాజేష్ గారు
(సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్)

ప్రముఖ బాల నటుడు
రేవంత్ (బుల్లి రాజు)
(సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్)

ప్రారంభోత్సవ ఆఫర్
కాస్ట్ to కాస్ట్ సేల్
అన్ని రకాల వస్త్రాలపై

PATTU SAREES

TISSUE PATTU	MEENA PATTU	3 FINGERS PATTU
BUY 3 ₹2999	BUY 3 ₹3999	BUY 3 ₹4999

LIFESTYLE, REWAA, ANTRA, Meena Prints, karishma, RATAN, Palki, Laxmipati, Vishal, AMIT, Triveni, JOH RIVAAJ, RAJGURU, TANA BANA, Shangrila, VIPUL, Shilp Kala, KOMAL SAREES, shvetambar

BUY 1 ALAMKARI SAREE @3995
& GET 2ND SAREE @ ₹39

SAREES

~~₹2895~~ ₹1950 KANCHI BROKET
GET VADDANAM FREE



BUY 3 ₹598 LINEN COTTON	BUY 3 ₹550 TURKEY SILK	~~₹325~~ ₹119 KAVERI PRINT	~~₹450~~ ₹295 SPRING SILK	~~₹795~~ ₹350 SOUTH SILK
BUY 5 ₹300 VENKATGIRI PRINT	~~₹850~~ ₹395 DEEPIKA WORK SAREES	~~₹895~~ ₹450 BANGALORE SILK	~~₹950~~ ₹495 SRI VALLI SILKS	~~₹1395~~ ₹650 CHINNON PATTU

BUY 1 ₹495 BANARAS FANCY	BUY 2 ₹895 BANARAS FANCY	BUY 1 ₹750 BANARAS FANCY	BUY 3 ₹1199 CHANDERI PRINTS
BUY 3 ₹1995 BANARAS FANCY	BUY 3 ₹2495 KOLKATA DESIGNER WORK SAREES	BUY 3 ₹2999 KOLKATA DESIGNER WORK SAREES	BUY 3 ₹2999 BANARAS ORGANJA STONE WORK
	BUY 3 ₹2999 BANARAS CRUSH	BUY 3 ₹4995 DESIGNER WORK SAREES	BANARAS FANCY SAREES

SAREES FLAT 50% OFF

50% OFF ~~₹398~~ ₹199 NAVYA TISSUE	50% OFF ~~₹550~~ ₹275 RICCO PATTU	50% OFF ~~₹596~~ ₹298 VISTARA PRINT	50% OFF ~~₹598~~ ₹299 DOLA PRINT	50% OFF ~~₹650~~ ₹325 VISCOS SILK
50% OFF ~~₹698~~ ₹349 GATTU SILK	50% OFF ~~₹798~~ ₹399 TUSSER SILK	50% OFF ~~₹950~~ ₹475 DHARMAVARAM	50% OFF ~~₹1198~~ ₹599 TISSUE PATTU	50% OFF ~~₹1550~~ ₹775 VARANASI BROKET SAREE

Laxmipati SAREES
1 SAREE+2 WORK BLOUSE
~~₹395~~ ₹150

LADIES WESTERN

4 PCS ₹500 NIGHTY	2 PCS ₹699 ALPINE NIGHTY	2 PCS ₹799 COTTON DRESS MATERIALS	2 PCS ₹999 LEHANGAS

1 PC ₹99 DOOR CURTAINS
2 PCS ₹150 PILLOWS
4 PCS ₹999 DOUBLE BEDSHEETS SET

MENS WEAR

3 PCS ₹500 T-SHIRTS	3 PCS ₹999 CASUAL SHIRTS	3 PCS ₹999 JEANS	3 PCS ₹999 COTTON TROUSERS
3 PCS ₹999 FORMAL TROUSERS	ADAM PARKER 15% OFF	PAN AMERICA 10% OFF	ROCKSTAR JEANS 10% OFF
TWILLS 10% OFF	REPUBLICAN 50% OFF	CROSS COLORS BUY 1 OFF 30%	SPHERE BUY 2 OFF 40%

4 PCS ₹500 GIRLS SHORTS & PYJAMA
6 PCS ₹550 GIRLS T-SHIRTS
4 PCS ₹600 GIRLS TRACK PANT 3/4
4 PCS ₹550 BOYS SHORTS
4 PCS ₹595 BOYS T-SHIRTS
BOYS PANTS FLAT 50% OFF

buy 1 @ 245
buy 3 @ 695
GIRLS COTTON FROCKS

4 PCS ₹600 BOYS SHORTS
FLAT 50% OFF BOYS SHIRTS

BOYS T-SHIRTS & NICKER SET
buy 1 @ 295 buy 3 @ 745

buy 1 @ 345
buy 3 @ 895
GIRLS COTTON FROCKS

KIDS WEAR

SCAN FOR THE LOCATION

1800 570 0999 CALL US | Shop Online 24x7 @ www.SISMO.in | Follow us on: SouthIndiaShoppingMalls SouthIndiaShopping

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: రాజు వెడ్స్ రాంబాయి, సత్యనారాయణ స్క్రీన్-2: స్కూల్ లైఫ్, పరమేశ్వర: ప్రేమంటే, విజయలక్ష్మి: రివాల్వర్ రీటా, రామచంద్ర: జటాధర, సత్యనారాయణ స్క్రీన్-1: ఆంధ్ర కింగ్ తాలూకా, వెంకటేశ్వర: బిజినెస్ మేన్, అచ్యుతాపురం: ఎస్‌బీఎల్ స్క్రీన్-1 ఆంధ్ర కింగ్ తాలూకా, స్క్రీన్-2: రివాల్వర్ రీటా

ముగ్గురు వైద్య సిబ్బందికి తాఖీదులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని ముగ్గురు సిబ్బందికి ఉన్నతాధికారులు తాఖీదులు జారీ చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం ఈ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో ఆసుపత్రిలో లేకపోవడంతో వైద్యాధికారులు సౌందర్య, సుభాష్, స్టాఫ్‌నర్స్ ప్రభలకు ఉన్నతాధికారులు తాఖీదులు ఇచ్చారు.

పేటలో హోంమంత్రి పర్యటన నేడు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలో శుక్రవారం హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించనున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే మెగా పీటీఎం కార్యక్రమానికి హాజరు కానున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు.

అఖిల భారత మహాసభలు విజయవంతం చేయండి

నక్కపల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి నిర్వహించనున్న అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు కోరారు.

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా 'సంకల్ప'

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలనే 'సంకల్పం'తో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు.

పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టడీ అవర్ నిర్వహణ

జిల్లాలో కళాశాలల వివరాలు	
ప్రభుత్వ కళాశాలలు	20
ప్రైవేటు	77
హైస్కూల్+	7
మోడల్ స్కూల్స్	5
కేజీబీవీలు	20
సోషల్ వెల్ఫేర్	8
బీసీ వెల్ఫేర్	1

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు: 13,148

ద్వితీయ సంవత్సరం: 13,125

స్టడీఅవర్స్‌లో దీటుగా...

విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని క్యాటగిరీల వారీగా విభజించి పాఠ్యాంశాలను చదివిస్తున్నారు. సందేహాలను అక్కడికక్కడే అధ్యాపకులు నివృత్తి చేస్తున్నారు.

ఉత్తీర్ణత పెంపే లక్ష్యంగా...

నిరంతరం కళాశాలల్లో జరుగుతున్న బోధన తీరును పరిశీలిస్తున్నాం. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణుడు కావాలనే ఉద్దేశంతో 'సంకల్పం' చేపట్టాం. – వినోద్‌బాబు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి

ప్రసంగాల్లో దిట్టలు.. సాధించారు బహుమతులు

వక్తృత్వ పోటీలో జీవీఎంసీ గాంధీ నగరం ఉన్నత పాఠశాల విద్యార్థి

పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యాకుమారి

ప్రసంగిస్తున్న జీవీఎంసీ ప్రధాన పాఠశాల విద్యార్థి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ

ఉపాధి పనుల తనిఖీలకు సహకరించండి

...చంద్రశేఖర్ అధికారులను కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండల, గ్రామస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు జరిగిన ఉపాధి పనుల తనిఖీలు జరుగుతున్నాయన్నారు. ఏపీఓ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీఓ కూర్మారావు, ఏఈలు వర్మ, వరప్రసాద్ పాల్గొన్నారు.

పట్టణంలో ఘంటసాల జయంతి

...పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు సీనియర్ వైద్యుడు డాక్టర్ దక్షిణామూర్తి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీలకు చెత్త రిక్షాల పంపిణీ

ఎలమంచిలి గ్రామీణం: ములకలాపల్లి, మన్యంపాలెం, లైనుకొత్తూరు, లక్కవరం గ్రామాలకు ములకలాపల్లి మహా సిమెంట్ ఫ్యాక్టరీ ఆర్థిక సాయంతో ట్రై సైకిళ్లు అందచేశామని కంపెనీ యూనిట్ హెడ్ బి.రామస్వామి తెలిపారు. సర్పంచి అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ములకలాపల్లిలో రిక్షాలు అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాలెం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఆటో, వ్యాన్ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్ష తగదు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్ష చూపొద్దని జీవీఎంసీ మున్సిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సత్యనారాయణ అన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ చక్రవర్తి కలిసి వినతిపత్రం అందజేశామని చెప్పారు. అనంతరం జరిగిన సంఘ నూతన కమిటీ ఎన్నికల్లో గౌరవాధ్యక్షులుగా కోన లక్ష్మణ, అధ్యక్షులుగా యర్రంశెట్టి అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా మర్రంశెట్టి సుమన్, ప్రధాన కార్యదర్శిగా రవికుమార్, కార్యదర్శిగా నిమ్మకాయల నర్సింహమూర్తిలను ఎన్నుకున్నారు.

డిప్యూటీ ఎంపీడీఓగా శ్రీరామమూర్తి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి డిప్యూటీ ఎంపీడీఓగా కె శ్రీరామమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం విధుల్లో చేరారు. అనకాపల్లి మండలం కొత్తూరు కార్యదర్శి సుభాస్‌కు డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి లభించింది. ఆయనను పరవాడలో నియమించినట్లు అధికారులు తెలిపారు.

'విద్యను వ్యాపారం చేయవద్దు'

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విద్యను వ్యాపారం చేయవద్దని నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి కంబాల జోగులు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద గురువారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, జడ్పీటీసీ సభ్యుడు లంకా సూరిబాబు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గెడ్డమూర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాంబిల్లి: ఎలమంచిలిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని లేకుంటే అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఉంచాలని మండల వైకాపా సమావేశంలో తీర్మానించారు. స్థానిక జగదాంబ కూడలిలో మానవహారం నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని ఆర్.ఐ. రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం ధర్మశ్రీ, జడ్పీటీసీ సభ్యుడు దూళి నాగరాజు, సర్పంచులు కిల్లాడ తాతబ్బాయి, బద్ది నారాయణరావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **INDUS IND BANK Anakapalle Branch,** I issued the following notice to general public. My client intends to grant loan to **Sri Barnikala Eswara Rao** S/o Chenchubabu by keeping the below mentioned schedule property of **Sri Barnikala Eswara Rao** S/o Chenchubabu as security by way of Registered Sale Agreement Court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All the property admeasureing with an extent of 87.11 sq.yds or 72.83 sq.mts and L.P.No. 1559 in covered under S.No. 506, Grama Khantam, Garugubilli Village and Chowduvada Gram Panchayat, K.Kotapadu Mandal, K.Kotapadu Sub-Registry, Anakapalle District.

East : Vacant Site of Barnikala Apparao
South : C.C.Road
West : Vacant Site of Barnikala Somulu
North : Rastha & Kaluva

Y.T.K. Alisha Devi
Advocate
Anakapalle
Dt.04-12-2025
D.No.6-10-17, Velpulla Street, Anakapalle-531001.

మలుపుల్లో తుప్పలతో అవస్థలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొప్పాక రహదారిలో తీగజాతి, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోయి వాహనాలు కనిపించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో ఈ రహదారిపై వెళ్లాలంటే వాహనదారులు, గ్రామస్థులు హడలిపోతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి మలుపుల వద్ద తీగజాతి మొక్కలు తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ఎలమంచిలి మండలం షేకాలీపాలెం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా మారింది... ఇక్కడ ట్రక్ లేబై వద్ద ఫ్యూజ్‌బాక్స్ డోర్ వేయకపోగా చేతికి అందే ఎత్తులో తీగలు పైకి కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో రాత్రుళ్లు డ్రైవర్లు విశ్రాంతి తీసుకుంటారు. రద్దీగానూ ఉంటుంది. ఎవరైనా చూసుకోకుండా ఇటువైపు వస్తే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదముంది. వాహనాలు దీన్ని ఢీకొట్టినా ప్రమాదమే. – ఎలమంచిలి, న్యూస్‌టుడే

బొజ్జన్నకొండ దారి ఆదమరిస్తే...

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మపాల నుంచి బొజ్జన్నకొండకు వెళ్లే దారి మరమ్మతుకు గురికావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి పడ్డ పెద్ద గోతులతో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. బొజ్జన్నకొండకు సందర్శకుల తాకిడి పెరుగుతోంది. క్వారీ లారీల రాకపోకలతో రహదారి మరింత దెబ్బతింది. ఈ ప్రాంతంలోని రహదారికి పడ్డ గోతులతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

కల్వర్టు నిర్మించినా.. మురుగు పోయే దారి లేదు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కుమారపురంలో డ్రైనేజీల్లో మురుగు పోయేందుకు వీలుగా నిర్మించిన కల్వర్టు గ్రామస్థులకు శాపంగా మారింది. ఈ కల్వర్టు కాలువకు తక్కువ ఎత్తులో నిర్మించడంతో మురుగు పారడం లేదు. ఎగువ ప్రాంతంలో పూడిక పెరిగిపోయి దోమల వ్యాప్తి చెందుతున్నాయి. దీని నిర్మాణంలో లోపాల కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతోపాటు మురుగు నిల్వ కారణంగా తీవ్రమైన దుర్వాసన వస్తోందని పలువురు వాపోతున్నారు. అధికారులు సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

పాయకరావుపేట, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండలశాఖ అధ్యక్షుడిగా కేఎస్ఆర్‌కే రాజు, గౌరవాధ్యక్షుడిగా కె.శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులుగా ప్రసూనాంబ, కట్టా శ్రీను ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కె.లోవరాజు, మండల కార్యదర్శులుగా చినబాబు, చంద్రశేఖర్, నాగరాజు, ప్రసాద్, అపర్ణ, నాగేశ్వరరావు, ఫణికుమార్, రామారావులను నియమించారు. ప్రచార విభాగం కన్వీనర్‌గా డి.ఐజాక్, సాంస్కృతిక విభాగం కన్వీనరుగా లక్ష్మణరావు ఎంపికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసరావు, వరప్రసాద్, నానాజీ, గోపాలరావు, రామలక్ష్మి, చంటియ్య, రాజేష్‌లను నియమించారు.

కార్యవర్గ సభ్యులు

నూకాంబికకు మార్గశిర మాస పూజలు

కట్టుబోలులో భవానీలు, స్వాముల అంబలం పూజ

కశింకోట, లక్ష్మీదేవిపేట (అనకాపల్లి),న్యూస్‌టుడే: మార్గశిర మాసం రెండో గురువారం పురస్కరించుకుని క్షీరాబ్ధి కన్యకకు మహిళలు నీరాజనాలు అందించారు. కశింకోట గవరపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వెలవలపల్లి బాబ్జీ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మకు మహిళలు గురువారం రాత్రి దీప కలశాలు సమర్పించారు. అనకాపల్లి గవరపాలెం నూకాంబికకు అభిషేకాలు, అష్టోత్తర గోత్ర నామపూజలు, అభిషేకాలు చేశారు.

గవరపాలెంలో నూకాంబిక

రాంబిల్లి: కట్టుబోలులో నవదుర్గా మాత జాతర జరిగింది. ఉదయం భవానీలు, స్వాములచే అంబలం పూజ నిర్వహించారు. సాయంత్రం శూలాల మహోత్సవం, రాత్రి భవానీ మాలధారులచే అగ్ని గుండాల ఉత్సవం జరిగింది.

ఎలమంచిలిలో కనకమహాలక్ష్మి ఆలయంలో భక్తులు

కశింకోటలో దుర్గమ్మ కలశాలతో ఊరేగింపు..

ఎలమంచిలి/గ్రామీణం:పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. జంపపాలెంలో దుర్గమ్మ ఘటాల ఊరేగింపు నిర్వహించారు.

అచ్యుతాపురం: ఎం.జగన్నాథపురంలో ఏనుగు కొండ, గజేంద్ర గిరిగా ప్రశిద్ధి చెందిన కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేశారు. గ్రామంలో దుర్గమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఏనుగు ఆకారంలో ఉండే కొండపై భ్రమరాంబిక, వేంకటేశ్వరస్వామి మల్లికార్జునస్వామి ఆలయాలు ఉన్నాయి.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

కశింకోట, న్యూస్‌టుడే: దత్త జయంతిని పురస్కరించుకుని తేగాడలో దత్తాత్రేయుని దేవాలయంలో గురువారం విశేషపూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వేదుల శంకర భరద్వాజ్ ఆధ్వర్యంలో అర్చకులు గుళ్లపల్లి శివకుమార్ స్వామికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక రథంలో ఉంచి తేగాడ, గంటవానిపాలెం, పేరంటాలపాలెం, కొత్తపల్లి, బయ్యవరం గ్రామాల మీదుగా సంకీర్తనలతో గిరి ప్రదక్షిణ నిర్వహించారు.

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రేవుపోలవరం సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

కుట్టు శిక్షణతో మహిళల ఆర్థికాభివృద్ధి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: కుట్టుశిక్షణ మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని జోనల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు. పట్టణంలో రోటరీక్లబ్ ఆధ్వర్యాన ఉచితంగా ఏర్పాటు చేసిన టైలరింగ్, ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ శిక్షణ కోర్సుల కార్యక్రమానికి జోనల్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మహిళలంతా మూడు నెలలపాటు ఇచ్చే ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కిల్ మిషన్ ఆఫ్ ఇండియా సహకారంతో మహిళలకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. రాయితీపై రుణాలు, పరికరాలు కూడా లభిస్తాయన్నారు. జిల్లా ఒకేషనల్ ఛైర్మన్ ఉగ్గిన శ్రీనివాస్, డైరక్టర్ హర్ష, క్లబ్ కార్యదర్శి ప్రకాశ్‌రావు, ప్రోగ్రాం ఛైర్మన్ బుద్ధ సత్యనారాయణ, క్లబ్ పూర్వపు అధ్యక్షులు పీజే. నాయుడు, సానా త్రినాథ్, అచ్యుతరామయ్య, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ చక్రవర్తి

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రైతులు భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వినియోగించాలని ఏఓ సౌజన్య సూచించారు. సైతారుపేట, ఉప్పరాపల్లిలలో భూసార పరీక్షల వల్ల ఉపయోగాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిణి విజేత, కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శిరీష, సర్పంచి శానాపతి శ్రీరాములు పాల్గొన్నారు.

కశింకోట: తాళ్లపాలెంలో ఆత్మ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలు, ఎరువుల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ, కూటమి నాయకులు ఉల్లింగల రమేష్, గల్లా రాజు, చిన్ని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సైతారుపేటలో భూసార పరీక్ష కార్డులు చూపుతున్న రైతులు

అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన: ఎమ్మెల్యే

మునగపాక, న్యూస్‌టుడే: ప్రజలకు చేరువుగా పాలన అందివ్వాలనే సంకల్పంతో ప్రతీ పంచాయతీకి పక్కాభవనాలు ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. కాకరాపల్లిలో రూ.32 లక్షలతో చేపట్టిన పంచాయతీ భవనం నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చెట్టిబలిజపేటలో రూ.అయిదు లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచి కొల్లి ముసిలినాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు ఇల్ల శిరీషా, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, దాడి ముసిలినాయుడు, టెక్కలి పరశురామ్, మొల్లేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

కాకరాపల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం: అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అధికారులను కోరారు. రోడ్డు విస్తరణ, కూడలిలో ఫైవంతెన నిర్మాణ పనులపై ఆయన గురువారం ఏపీఐఐసీ వన్‌స్టాఫ్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోజు ప్రణాళిక వేసుకొని నిర్మాణాన్ని వేగం పెంచాలన్నారు. నేర నివారణపై డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

స్పందనకు వందనం

రాంబిల్లి: సముద్రతీరానికి పర్యాటకులు వచ్చే మార్గంలో ప్రమాదకరంగా ఉన్న నేల బావికి చుట్టూ రక్షణ గోడ నిర్మిస్తామని లాలంకోడూరుకార్యదర్శి సంతోష్ చెప్పారు. సీతపాలెం తీరానికి వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా ఉన్న బావిపై ఈ నెల 1న 'అదుపు తప్పితే బావిలోకే' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుడు నూక రాజు బావిని పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేటలోని పాండురంగస్వామి దేవస్థానం ఎదుట ఫుట్‌పాత్‌పై చేపలు విక్రయిస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. – **చిక్కాల శ్రీనివాస్, పాయకరావుపేట,** ✓: దేవస్థానం ఎదుట చేపల అమ్మకాలు అమ్మకుండా చర్యలు తీసుకుంటాం. – **కె.డేవిడ్, ఈవో**

అనకాపల్లి, న్యూస్‌టుడే: గవరపాలెం సాగి సుబ్బరాజువీధిలోని కాలువలో మురుగు నిలిచిపోతుంది. – **కొణతాల రాము, అనకాపల్లి** ✓: కాలువలు శుభ్రం చేయిస్తాం.– **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్, అనకాపల్లి**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రింగురోడ్డులో వ్యర్థాలు పడేస్తున్నారు. ఎప్పటికప్పుడు తొలగించక ఆ ప్రాంతం దుర్గంధభరితంగా మారుతోంది. – **శ్యామ్‌కుమార్, అనకాపల్లి,** ✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

పాయకరావుపేట: పాయకరావుపేటలోని బాలికోన్నత పాఠశాల ఎదురుగా ఉన్న డ్రైనేజీ మురుగుతో నిండిపోయింది. నీరు రోడ్డుపైకి చేరుతోంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. – ఈశ్వరరావు, స్థానికుడు...

అరట్లకోటలో స్పేసెస్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అరట్లకోట గ్రామంలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఈ నెల 10వ తేదీ వరకు స్వచ్ఛభారత్, వివిధ అవగాహన... కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని సూచించారు. నాయకులు కట్టా శ్రీను, తూము రమణ, వేమూల వెంకటేశ్వరరావు, రాజేష్...

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సర్పంచి, విద్యాసంస్థల ప్రతినిధులు

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

పీహెచ్‌సీ వద్ద ఉన్న ఆక్రమణలు పరిశీలిస్తున్న అధికారులు

దివ్యాంగుల జీవితాల్లో మార్పునకే ఇంద్రధనుస్సు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: దివ్యాంగుల జీవితాల్లో మార్పుకోసం కూటమి ప్రభుత్వం 'ఇంద్రధనస్సు' కార్యక్రమం అమలు చేస్తోందని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని...

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

ప్రసంగాలతో అదరగొట్టారు..

బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఏసుదాను

చోడవరం, న్యూస్‌టుడే: పల్లెలో చదువుకుంటున్నా ఉపన్యాసాలు ఇవ్వడంలో మేమేమీ తీసిపోమనే రీతిలో లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపించారు. అంశమేదైనా అనర్గళంగా మాట్లాడారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభా పాటవ పోటీల్లో సత్తాచాటారు. 'విద్యార్థి జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై సందేశాత్మకంగా ప్రసంగించారు. చరవాణి వాడకం మితిమీరితే ఎదురయ్యే అనర్థాలను ఉదాహరణలతో వివరించారు. ఈ పోటీల్లో ఎస్. వంశీకృష్ణ, ఎ. మూర్తి, ఎన్. బేబీ దుర్గ విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్.ఎం. ఏసుదాను బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, గంగునాయుడు, బి. రేవతి పాల్గొన్నారు.

పోటీలో మాట్లాడుతున్న విద్యార్థి

అంగన్‌వాడీ భవనాలు పూర్తయ్యేదెప్పుడో..?

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం, చీమలపాడు గిరిజన పంచాయతీల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. ఏళ్లుగా మొండిగోడలకే పరిమితమవుతున్నాయి. వాటిలో ఇప్పటికే చాలావరకు శిథిలావస్థకు చేరుతున్నాయి.

★ కేంద్రం నిర్వహణకు అద్దె ఇళ్లు దొరక్క కార్యకర్త సొంత ఇంట్లోనే కొనసాగిస్తున్నారు. చీమలపాడు పంచాయతీలో 16 గిరిజన గ్రామాలు ఉండగా చీమలపాడు, కల్యాణపులోవ, జెడ్. జోగింపేట, ములకలాపల్లి, చలిసింగం. పాత ధర్మవరం పంచాయతీలో కొత్త ధర్మవరం, పాత ధర్మవరంలో మాత్రమే అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అజయపురం, కడగెడ్డ, దుకులంపాడు, బంగారుబంధలు, జీలుగులోవ, తాడిపర్రి, రొమ్మవనుకు, సీకాయపాడు తదితర ప్రాంతాల్లో కేంద్రాలు లేవు. అలాంటి ప్రదేశాల్లో పౌష్టికాహారం తెచ్చుకోవడానికి గర్భిణులు, బాలింతలు మైళ్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా పాత ధర్మవరం అంగన్‌వాడీ కేంద్ర భవనం పదేళ్లుగా పూర్తిచేయలేదు. ప్రస్తుతం అక్కడ పనులు మొండిగోడలకే, పిచ్చి మొక్కలు పెరిగి దారుణంగా దర్శనమిస్తున్నాయి. కొత్త ధర్మవరంలో స్లాబు వరకు వేసి ప్లాస్టరింగ్, గచ్చులు మిగతా పనులు నాలుగేళ్లుగా పూర్తి చేయకుండా వదిలేశారు. ములకలాపల్లి, జెడ్. జోగింపేటలో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఈ భవనాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తే ఆ ప్రాంత ప్రజల అవస్థలు తొలగుతాయన్నారు.

కొత్త ధర్మవరంలో మొండి గోడలతో కనిపిస్తున్న భవనం

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: రివాల్వర్ రీటా, జనతా బార్, స్కూల్ లైఫ్, రాజు వెడ్స్ రాంబాయి, ఆడి 2: ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్ డ్యూయల్, ఆడి 3: ఆంధ్రా కింగ్ తాలుకా, ఆడి 4: జూటోపియా, ఆంధ్రా కింగ్ తాలుకా, బంగార్రాజు: ప్రీ వెడ్డింగ్‌షో, రాజా: జింగిరి.
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలుకా సాయిలక్ష్మి: శివ, పూర్ణా: రాజు వెడ్స్ రాంబాయి

చోడవరంలో రద్దీగా ఉన్న లక్ష్మమ్మ ఆలయం

శుభదిన్ భోజనంలో పైచేయి

ఉపాధ్యాయుల చొరవతో ముందుకొస్తున్న దాతలు

నర్సీపటనం, న్యూస్‌టుడే: శుభదిన్ భోజనంలో జిల్లా ముందంజలో ఉంది. దాతలు వారి ఇంట్లో శుభకార్యాల సందర్భంగా ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను శుభదిన్ భోజనంగా పేర్కొంటున్నారు. రెండేళ్లలో 1,253 మంది దాతలు వీటి పంపిణీకి ముందుకు రావడం విశేషం. ఉపాధ్యాయుల చొరవతో ఇవి పిల్లలకు లభిస్తున్నాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే అనపల్లిలోనే ఈ కార్యక్రమానికి ఆదరణ పెరుగుతోందని తాజాగా గుర్తింపు లభించింది.

★ ప్రధాన మంత్రిపోషణ్ అభియాన్‌లో భాగంగా దేశంలోని అన్ని పాఠశాలల్లో 2003 సంవత్సర నుంచి మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. తదనంతర కాలంలో తిథి భోజనం పేరుతో కేంద్రం ఆధ్వర్యంలో దాతల సాయంతో అదనపు పోషక విలువ ఆహారాన్ని కొన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో కూటమి సర్కారు చొరవతో 2023లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం పేరిట పలు మార్పులతో అమలు చేస్తున్నారు. విద్యార్థులకు మంచి రుచితో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారు. దీనికి కేంద్రం తరహాలోనే శుభదిన్ భోజనం పేరిట దాతల భాగస్వామ్యంతో పిల్లల్లో మంచి ఆరోగ్యానికి వీలుగా మరిన్ని పోషకాలు ఉండే పదార్థాలను అందిస్తున్నారు.

★ జిల్లాలో 2023 జనవరి నుంచి ఇప్పటి వరకు మొత్తం 1396 పాఠశాలల్లోని 92,049 మంది విద్యార్థులకు 1253 మంది దాతలు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. జిల్లాలోని నక్కపల్లి మండలంలో ఇప్పటికి 77 మంది దాతలు వీటిని అందజేసి ప్రథమ స్థానంలో నిలిచారు. అనకాపల్లి, మాకవరపాలెం మండలాలు 76 మంది చొప్పున దాతలతో ద్వితీయస్థానాన్ని దక్కించుకున్నాయి. మాకవరపాలెంలోని తూటిపాలలోని ఎంపీయూపీ స్కూల్ ఉపాధ్యాయుడు కోసూరు రాము ఒక్కరే ఏకంగా యాభై మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడి ఎంఈఓ పీఎస్ఎన్ మూర్తి ప్రశంసలు అందుకున్నారు. ఈ పథకాన్ని మరింతగా ప్రగతి దిశగా నడిపించేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు కోరారు.

తూటిపాల బడిలో విద్యార్థులకు ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న దాతలు

★ పుట్టిన రోజులు, వివాహాలు, గృహప్రవేశాల తదితర అన్ని శుభకార్యాలు నిర్వహించుకునే వారు ఈ భోజనం అందించడానికి వీలు కల్పించారు. పీఎం పోషణ్ లేదా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం వెబ్‌సైట్లో తమ వివరాలు నమోదు చేయడం ద్వారా ఎవరైనా సరే విద్యార్థులకు భోజనాన్ని పంపిణీ చేయవచ్చు. దాతలు పండ్లు, స్వీట్లు, కూరలను అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీని గురించి అవగాహన ఉన్న వారు వైబ్‌సైట్‌లో నమోదై ఇందులో పాల్గొంటున్నారు. ఉపాధ్యాయులు చొరవ ఫలితంగా చాలా మంది ముందుకు వచ్చి వీటిని అందిస్తున్నారు.

అమ్మవారి సన్నిధికి పోటెత్తిన భక్తులు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణంలో మార్గశిర మాసం రెండో గురువారం సందర్భంగా లక్ష్మమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు కోవెలకు పోటెత్తారు. పసుపు, కుంకుమలతో పూజించి పాలాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ కోశాధికారి నున్న గోపాలం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ నెల 18న అన్నసంతర్పణ ఏర్పాటు చేసినట్లు గోపాలం పేర్కొన్నారు.

మాడుగుల గ్రామీణం: మాడుగులలో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకొని మాడుగులలో భవాని మాలధారులు కలశ జ్యోతి మహోత్సవం నిర్వహించారు. కలశ జ్యోతి ప్రమిదలు, కాగడాలు పట్టుకొని గ్రామంలోని ఊరేగించారు. కృష్ణ భూపాల లింగేశ్వరస్వామి సన్నిధిలో కలశాలను ఉంచారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, గురు భవానీలు కండేపల్లి కొండబాబు, దరిమిశెట్టి నాయుడు పాల్గొన్నారు.

ఇటుక బట్టీలకు లైసెన్సులు తప్పనిసరి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇటుక బట్టీల నిర్వహణకు యజమానులు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని ఆర్డీఓ వి.వి.రమణ సూచించారు. సబ్ కలెక్టరేట్‌లో గురువారం నర్సీపట్నం నియోజకవర్గంలోని బట్టీల యజమానులతో సమావేశమయ్యారు. తహసీల్దార్లు, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఇటుకల బట్టీలను విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తహసీల్దారు ఎస్వీ అంబేడ్కర్ సూచించారు. ఇటుకల బట్టీలు నివాస ప్రాంతాలకు ఒక కిలో మీటరు దూరంలోనూ, వ్యవసాయ భూములకు 100 మీటర్లు, నదులకు 100 మీటర్లు, జాతీయ రహదారులకు 200 మీటర్లు, గ్రామ పరిధిలోని రోడ్లకు 25 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లా పరిశ్రమల అధికారి వద్ద ఇటుకల బట్టీలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న నకలును జతచేసి సంబంధిత అనుమతి పత్రాలను మండల రెవెన్యూ కార్యాలయానికి అందజేయాలని తహసీల్దారు పేర్కొన్నారు.

తొలగని అడ్డంకులు.. నిలిచిన నిర్మాణాలు

రోలుగుంట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం అనాలోచితంగా చేపట్టిన పనులకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు నేటికీ తొలగలేదు. స్థానికులు కోర్టును ఆశ్రయించడంతో ఆయా నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయి. జానకిరాంపురం గ్రామస్థులకు తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.54 లక్షల అంచనా వ్యయంతో మూడేళ్ల కిందట జలజీవన్ పనులకు శ్రీకారం చుట్టారు. ట్యాంకు నిర్మాణం పంట కాలువకు చెందిన స్థలంలో చేపట్టారంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. కొవ్వూరులో రైతు భరోసా కేంద్రాన్ని బహిరంగ స్థలంలో నిర్మిస్తున్నారంటూ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కోర్టును ఆశ్రయించారు. న్యాయపరమైన అడ్డంకులు తొలగితే తప్ప నిర్మాణాలు పూర్తయ్యే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు.

జానకిరాంపురంలో నిలిచిన జలజీవన్ పనులు

న్యాయం చేయాలంటూ వినతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పి.పి. అగ్రహారం గ్రామస్థులు గురువారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును కలిశారు. తెదేపా నాయకుడు దైతా నానిబాబు ఆధ్వర్యంలో పలువురు కోమల్లపూడి వద్ద ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. సిమెంటు దిమ్మ నిర్మాణం వివాదంపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాము ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను వివరించారు. రోడ్డుపక్కన స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు చేస్తుండటంతో కొంతమంది అడ్డుకుంటున్నారని, అక్రమంగా కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఎస్సై శ్రీనివాసరావు, తహసీల్దారు లక్ష్మితో ఎమ్మెల్యే మాట్లాడారు. స్థలాన్ని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించాలని తహసీల్దారుకు సూచించారు. అక్కడ నుంచి వెళ్లి పి.పి.అగ్రహారం గ్రామస్థులు తహసీల్దారును కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న గ్రామస్థులు

ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు గ్రామాల్లో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కేంద్రాలు కొన్ని గ్రామాలకే పరిమితం అవుతున్నాయన్నారు. కొత్తమల్లంపేట, అనంతసాగరం, అమ్మపేట, బుద్దపాడు తదితర గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎంకే వల్లాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా ఎం. కోటేశ్వరరావు, కార్యదర్శిగా జేసీఎస్ కృష్ణ, గౌరవాధ్యక్షుడిగా బి.వి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా వై. నాగరాజు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిబద్ధతతో పని చేస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెండింగ్‌లోని డీఏ బకాయిలు, సీపీఎస్, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.

పీఎం సూర్యఘర్ యోజనపై విస్తృత ప్రచారం

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాయి. రాయితీపై ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్‌పై ఏర్పాటు చేసుకుంటే కరెంటు బిల్లు ఆదా అవుతుందని అవగాహన కల్పిస్తూ.. గ్రామాల్లో సచివాలయాలు, ఇతర ప్రాంతాల్లో ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2కేవీకు రూ.60 వేలు, 3కిలోవాట్లకు రూ.78 వేలు అందిస్తున్నట్లు తెలిపారు.

భూసార ఆధారంగా పంటలు వేస్తే లాభదాయకం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: భూసార ఆధారంగా పంటలు వేస్తే రైతులకెంతో లాభదాయకమని అనకాపల్లి భూసార పరీక్ష కేంద్రానికి చెందిన మాధురి శరణ్య సూచించారు. మండల వ్యవసాయాధికారిణి ఎల్. కాంతమ్మ ఆధ్వర్యంలో దేవరాపల్లి, రైవాడలో భూసార సంరక్షణ పథకంపై రైతు అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాధురి శరణ్య మాట్లాడుతూ ఏప్రిల్ మే నెలల్లో సేకరించిన మట్టి నమూనాల్లో భూసారాన్ని పరీక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యాలయం.. మరమ్మతులకు దూరం

కె.కోటపాడు, న్యూస్‌టుడే : కె.కోటపాడులోని వ్యవసాయ శాఖ కార్యాలయం మరమ్మతులకు ఎదురుచూస్తోంది. 2004లో దీన్ని నిర్మించిన నాటి నుంచి ఒక్కసారి కూడా పట్టించుకోలేదు. వర్షం కురిస్తే స్లాబు పెచ్చులూడుతూ అధ్వానంగా మారి భయాన్ని రేపుతోంది. అధికారులు, పాలకులు పట్టించుకోని కారణంగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. వెంటనే మరమ్మతులు చేయాలని సిబ్బంది కోరుతున్నారు. లేకుంటే భవనం పూర్తిగా పాడై కార్యకలాపాలకు దూరమయ్యే పరిస్థితి ఉందని చెబుతున్నారు.

తరగతి గదులకు దేశ నాయకుల పేర్లు

చోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని గోవాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులకు దేశ నాయకుల పేర్లను కమిటీ పెట్టింది. ఉన్నత పాఠశాలలోని 18 తరగతి గదులకు గురువారం భరత్‌సింగ్, సర్వేపల్లి, ఆర్యభట్ట, రుద్రమదేవి తదితర పేర్లను గదులకు పెట్టినట్లు విద్యాకమిటీ ఛైర్మన్ కుప్పిలి గజపతమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేషు, కుప్పిలి అప్పలస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వానాలు

రోలుగుంట, న్యూస్‌టుడే: నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'మెగా పేరెంట్ మీటింగ్' కార్యక్రమాన్ని పురస్కరించుకొని విజయవంతం చేయాలని మండలంలోని కొండపాలెం శివారు వెలంకాయలపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సంకల్పించారు. ఇందులో భాగంగా ఇళ్లకు పిల్లలతో వినూత్నంగా టోపీలను ధరించి ఆహ్వాన పత్రికలను వారి తల్లిదండ్రులకు అందజేశారు. హెచ్.ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం: మెగా 'పేరెంట్ టీచర్ సమావేశానికి ప్రత్యేక అధికారులు నియామకం చేయడం జరిగిందని ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని, ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, తల్లిదండ్రులు సమావేశానికి వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమావేశాన్ని పండగలా జరిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రహరీ పూర్తిచేసి గేటు మరిచారు

చీడికాడ మండలం కట్టువాని అగ్రహారం ప్రాథమిక పాఠశాల చుట్టూ కొన్నాళ్ల కిత్రం ప్రహరీ నిర్మించారు. నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ముఖద్వారం వద్ద గేటు ఏర్పాటు చేయలేదు. దీంతో పాఠశాల ఆవరణలోకి మూగజీవాలు ప్రవేశించి పాడు చేస్తున్నాయి. అధికారులు స్పందించి అసంపూర్తి పనులు పూర్తిచేసి, గేటు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. - చీడికాడ, న్యూస్‌టుడే

సేవా గుణం అలవర్చుకోవాలి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా గుణం మానవతాదృక్పథం అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా నర్సయ్యపేటలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సేవా కార్యక్రమాల ద్వారా పరిణితి చెందాలన్నారు. సర్పంచి నాగబాబు, ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ మాల్యాద్రి, రత్నభారతి, పిచ్చమ్మ, అప్పలనాయుడు, సుధీర్, నారాయణమూర్తి పాల్గొన్నారు.

13న ఉద్యోగుల సంఘ ఎన్నికలు

చోడవరం, న్యూస్‌టుడే: ఏపీఎన్‌జీవోల చోడవరం తాలుకా యూనిట్ ఎన్నికలు ఈ నెల 13న చోడవరంలోని ఎన్‌జీవోల సంఘ భవనంలో జరుగుతాయని ఎన్నికల అధికారి జి.వి.రమణ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

నర్సీపట్నం గ్రామీణం, కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యార్థులంతా శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి ఎమ్. వినోద్‌బాబు సూచించారు. వేములపూడి, గొలుగొండ మండలం కృష్ణదేవిపేట జూ.కళాశాలను గురువారం సందర్శించి అధ్యాపకులతో మాట్లాడుతూ సంకల్ప్ కార్యక్రమం మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. అధ్యయన సామగ్రిని విద్యార్థులంతా ఉపయోగించుకునేలా చూడాలన్నారు. శుక్రవారం నిర్వహించే విద్యార్థులు-తల్లిదండ్రుల సమావేశాలను వేడుకగా జరపాలని ఆదేశించారు.

అధ్యాపకులకు సూచనలు ఇస్తున్న వినోద్‌బాబు

★ కృష్ణదేవిపేట ప్రభుత్వకళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాబోధనపై అధ్యాపకులను ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమైన వినోద్‌బాబు మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్-2026' కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా కళాశాల విద్యార్థుల విద్యా సామర్థ్యం గుర్తించి మెరుగైన ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు శ్రీహరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలెన్నో..

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లాను బాల్య వివాహాల రహితంగా చేయాలన్న లక్ష్యంతో సోసైటీ పర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ డవలప్‌మెంట్ స్థానిక బాలికోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఎస్ఈఈడీ సంస్థ బాల వివాహ ముక్త భారత్ కార్యక్రమం ఏడాదైన సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సీఈవో కమల తెలిపారు. పాఠశాలలు, విద్యా సంస్థలు, ఆధ్యాత్మిక ప్రాంతాలలోనూ పనిచేస్తున్నట్లు పేర్కొంది.

బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

గొలుగొండ, న్యూస్‌టుడే: ఊహతెలియని వయసులో ఆడపిల్లలకు వివాహం చేయడమంటే ముమ్మాటికీ సాంఘిక దురాచారమేనని సీడీపీఓ శ్రీగౌరి అన్నారు. గొలుగొండ కేజీబీవీ పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు.

కె.కోటపాడు, రావికమతం : సీడీపీఓ లలితకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నవారంతా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. బాల వివాహముక్త భారత్‌లో భాగంగా జరిగాయి. కొత్తకోటలో బాల్య వివాహాలతో తలెత్తే అనార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రావికమతం ఐసీడీఎస్ సీడీపీవో వి.మంగతాయారు ఆదేశాల మేరకు కొత్తకోట సెక్టారు సూపర్‌వైజర్ ఉన్నిషాబేగం ఆధ్వర్యంలో కొత్తకోటలోని 9 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలకు ఆఖరి తేదీ నేడే

రోలుగుంట, న్యూస్‌టుడే: పాఠశాల విద్య సంచాలకుల ఆదేశాల మేరకు మండలంలోని వివిధ కేటగిరీల్లో మూడు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా తాత్కాలిక విధానంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీలోగా దరఖాస్తులు పంపించాలని ఎంఈఓ జాన్‌ప్రసాద్ కోరారు. ఈ మేరకు రోలుగుంట, కొమరవోలు, కుసర్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో హిందీ సబ్జెక్టుకు బోధించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ రోజే అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేయాలన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

రావికమతం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవోగా జి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో భానోజీరావు ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మండల పరిషత్ ఏవో సీతారామస్వామి అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. డిప్యూటీ ఎంపీడీవోగా విధుల్లో చేరిన శ్రీనివాసరావును మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేట పాలకేంద్రం వద్ద పైపులైను దెబ్బతిని తాగునీరు వృథాగా పోతుంది. దీంతో రోడ్డు బురదగా మారడంతోపాటు స్థానికులకు సరిపడా నీరందని పరిస్థితి నెలకొంది. – అప్పలనాయుడు, గవిరంపేట, ✓: సమస్యను స్థానికులు సచివాలయం దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. – శివ, కార్యదర్శి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం రేఖపల్లిలో రైతులు వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా పదిరోజులుగా నిలిపేశారు. వైర్లపై కొమ్మలు పడుతున్నాయనే ఉద్దేశంతో సరఫరా నిలిపివేశారు. – వి.సూర్యనారాయణ, రేఖపల్లి, ✓: ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. జంగిల్ క్లియరెన్స్ చేసి తక్షణం సరఫరా పునరుద్ధరిస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– సాగర్, సచివాలయం లైన్‌మెన్

స్పందనకు వందన

కోనాంలో సరకుల పంపిణీ

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం కోనాం రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు బుధవారం సరకుల పంపిణీ జరిగింది. ఇక్కడ రేషన్ దుకాణంలో సరకుల అందక లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులపై 'సరకుల అందక పడిగాపులు' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పౌరసరఫరాల అధికారులు తక్షణమే ఇన్‌ఛార్జి డీలర్‌తో బుధవారం కార్డుదారులకు రేషన్ సరకుల పంపిణీ చేయించారు.

ప్రతి ఖాతాదారుడికి బీమా వర్తింపు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : తమ బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు జీవిత బీమా పథకం వర్తింపజేస్తామని ఎస్‌బీఐ ఎం.అలమండ బ్రాంచి మేనేజరు రవి కిరణ్ పేర్కొన్నారు. ఏడాదికి పీఎంఎస్‌బీవై కింద కేవలం రూ.20 చెల్లించినా, అదే విధంగా పీఎంజేజేబీవై పథకం కింద ఏడాదికి రూ.436లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇలా చెల్లించిన వ్యక్తి సహజంగా మరణిస్తే రూ.2 లక్షలు బీమా నగదుని వారి కుటుంబానికి అందజేస్తామన్నారు. రూపే ఏటీఎం కార్డు వినియోగించే బ్యాంకు ఖాతాదారుకు రూ.2 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. ముషిడిపల్లికి చెందిన గురే రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఆమె భర్త మరిడిబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు మేనేజరు బి.కిషోర్‌రెడ్డి, ఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు గణేష్, అప్పారావుతో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజరు రవి కిరణ్

శరవేగంగా కళాశాల పనులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్నేళ్లుగా కలగా మిగిలిపోయిన డిగ్రీ కళాశాల పురోగతికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృషి ఉందని మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు అన్నారు. మండలంలో డిగ్రీ కళాశాల భవనాలు, అన్న క్యాంటీన్ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్న పనులను గురువారం పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుప్పాలరమేష్, కూటమినాయుకులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న నాయకులు

విద్యుత్తు సరఫరా నిలుపుదల రేపు

చోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని జన్నవరం విద్యుత్తు ఉపకేంద్రంలో ఆర్‌డీఎస్ఎస్ పనులు చేస్తున్నందున జన్నవరం, కన్నంపాలెం, బెన్నవోలు పంచాయతీలకు, వెంకన్నపాలెం పరిధిలో నర్సాపురానికి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ నర్సీపట్నం డీఈఈ ఎ.అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు.

చీడికాడ, న్యూస్‌టుడే: కొత్తలైన్ ఏర్పాటు పనుల్లో భాగంగా చీడికాడ మండలంలోని తురువోలు ఫీడర్ పరిధిలో గ్రామాలకు శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ అప్పారావు, ఏఈ వెంకటరావు చెప్పారు. తురువోలు, అర్జునగిరి, జి.కొత్తపల్లి, పెదగోగాడ, చెట్టుపల్లి, చుక్కపల్లి, వరహాపురం గ్రామాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు దీనికి సహకరించాలన్నారు.

WANTED
Shriram Chitsలో పనిచేయుటకు
రికవరీ ఎగ్జిక్యూటివ్ మరియు BDE's, ET's
కావలెను. ట్రైనింగ్ పీరియడ్‌లో
జీతం: 20,000/- మరియు TA+DA.
విద్యార్హత: ఇంటర్, డిగ్రీ మరియు MBA.
ఇన్సెంటివ్: Unlimited.
Location: నర్సీపట్నం, అనకాపల్లి, చోడవరం, గాజువాక, అచ్యుతాపురం, యలమంచిలి, తాళ్లపాలెం.
SHRIRAM CHITS
నర్సీపట్నం, (బ్రాంచిమేనేజర్)
©9032219220

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 ఆంధ్ర కింగ్ తాలూకా

స్క్రీన్-2 - రాజు వెడ్స్ రాంబాయి

దివ్యాంగులకు బహుమతులు అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పరవాడ భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండేళ్ల గిరిజన బాలికకు శస్త్రచికిత్స

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడిన రెండేళ్ల గిరిజన చిన్నారికి శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యులు శస్త్రచికిత్స చేసి ఆ చిన్నారికి కంటి చూపు ప్రసాదించారు. ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాలిలా.. చింతపల్లి సమీప తాడిబంద గ్రామానికి చెందిన రెండేళ్ల వయసు గల చిన్నారి ఆడుకుంటూ కింద పడిపోవడంతో కంటికి తీవ్ర గాయమైంది. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వెంటనే శస్త్రచికిత్స చేయాలని సూచించడంతో నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్య నిపుణులు నస్రిన్ పర్యవేక్షణలో డాక్టర్లు శస్త్ర చికిత్స చేసి చూపు ప్రసాదించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – డి.నాగేశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి

?: సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరం వ్యాపార దుకాణాల ముందు నిలిచిపోతోంది. – జి.మంగునాయుడు, సబ్బవరం, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే : ?: ప్రహ్లాదపురం మారుతీనగర్ వీధిలో పాడైపోయిన చేతిపంపు అడుగుభాగం మార్గమధ్యలో ఉండిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – రాము, మారుతీనగర్, ✓: బోరు అడుగుభాగాన్ని పూర్తిగా తొలగించి సమస్య పరిష్కరిస్తాం. – రాజశేఖర్, మంచినీటి విభాగం ఏఈ

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సబ్‌స్టేషన్ సమీప ఊటగెడ్డ కూడలి రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – సన్యాసిరావు, పరవాడ ✓: త్వరలో మరమ్మతులు చేయిస్తాం. – లలిత, ఆర్‌అండ్‌బి ఏఈ

ఇంటర్‌లో శతశాతం ఉత్తీర్ణతకు సంకల్ప్..

పరవాడ, న్యూస్‌టుడే

ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని 'సంకల్ప్' అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం 50 రోజులు ఉంటుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం సమకూర్చినందున విద్యార్థుల ఇబ్బందులు తీరాయి.

ఇస్లాంపేట కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

నియోజకవర్గంలోని కళాశాలలు	విద్యార్థుల వివరాలు
పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల:	763
రాంపురం ప్లస్2 కళాశాల:	12
పరవాడ ప్ర.జూ.క.:	300
పరవాడ ప్లస్-2 బాలికల కళాశాల:	48
ఇస్లాంపేట ప్ర.జూ.క:	82
తానాం గురుకుల బాలికల కళాశాల:	300
సబ్బవరం ప్ర.జూ.క.:	590
సబ్బవరం కేజీబీవీ కళాశాల:	74
మొత్తం	2169

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23న ప్రారంభం కానున్నాయి. సంకల్ప్ కార్యక్రమం నవంబరు 24 నుంచి మొదలైంది. ఇది ఫిబ్రవరి 20వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ మేరకు కళాశాలల్లో ఉదయం 9.10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు బోధిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. అర్థ సంవత్సర పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించారు. ఎ కేటగిరీ విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు. బి, సి గ్రేడు విద్యార్థులకు ఇంటర్ బోర్డు అందించిన స్టడీ మెటీరియల్‌లోని ముఖ్యమైన ప్రశ్నలు చెప్పడం, చదివించడం, చూడకుండా రాయించడం చేస్తున్నారు. ఈనెల 15 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 21 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టడీ అవర్స్ నిర్వహించి నూరు శాతం ఫలితాల సాధనకు కృషి చేస్తారు. ఇదే సమయంలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడంతో పాటు వారిని చదివించడానికి కేర్ టేకర్లను నియమించారు. విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై రోజుకొక పీరియడ్ కేటాయించి బోధిస్తున్నారు. ఇందుకు అవసరమైన విద్యా సామగ్రిని ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు సమకూర్చింది.

■ నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా బోధిస్తున్నాం. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సందేహాలను నివృత్తి చేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాం. అందులో భాగంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆ మేరకు సమష్టిగా ముందడుగు వేస్తూ వారంతా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నాం.

– వివేకానందరావు, ప్రిన్సిపల్, ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఘంటసాలకు నివాళి

ఎస్‌ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని ప్రహ్లాదపురం ప్రాంతానికి చెందిన 'మోహన మురళీ నాద నీరాజనం' బృందం గురువారం సంగీత విభావరి నిర్వహించారు. పెందుర్తి మండలం ఎస్‌ఆర్‌పురం సమీప సంపత్ వానప్రస్థ ఆశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో బృందం అడ్మిన్ రమణమూర్తి అధ్యక్షతన 15మంది ఔత్సాహిక గాయకులు ఘంటసాల గీతాలను ఆలపించారు. గాయకులు ఓలేటి భాస్కర రామకృష్ణ, టీఎస్ మూర్తి, కె.కె.రాఘవకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పరవాడలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితర నాయకులు ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఘంటసాల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అతిథులను ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.జగదీశ్వరరావు తదితరులు సత్కరించారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు, స్థానిక కూటమి నాయకులు మాసవరపు అప్పలనాయుడు, పైలా జగన్నాథరావు, పంచకర్ల ప్రసాద్, కన్నూరు వెంకటరమణ, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తదితరులు

కౌశలం పరీక్షకు అవరోధం

పెందుర్తి, న్యూస్‌టుడే: యువతకు వర్క్‌ఫ్రం హోమ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కౌశలం పరీక్షలకు సర్వర్ అడ్డంకులు తప్పడం లేదు. ఈ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభం కాగా పెందుర్తి గ్రామీణ మండలంలో రెండు రోజులు సర్వర్ అనుసంధానం కాలేదు. దాంతో సంబంధిత అభ్యర్థులు రీషెడ్యూల్ చేసుకున్నారు. గురువారం కూడా సర్వర్ మొరాయింపు కొనసాగింది. జుత్తాడ గ్రామ సచివాలయం పరిధిలో ఉదయం ఒక అభ్యర్థి విజయవంతంగా పరీక్ష ముగించారు. మిగిలిన ఎనిమిది గ్రామ సచివాలయాల్లో సర్వర్ సమస్యలు కొనసాగినట్లు సిబ్బంది పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి సక్రమంగా పరీక్షలు జరిగేలా చూడాలని అభ్యర్థులు కోరుతున్నారు.

స్పందనకు వందనం

ఎట్టకేలకు విద్యుత్తు పనులు

పొర్లుపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: 95వవార్డు పరిధి పొర్లుపాలెంలో విద్యుత్తు స్తంభాలు వేసి తీగల పనులు చేపట్టలేదు. ఈ సమస్యపై 'స్తంభాలు వేసి వదిలేశారు' శీర్షికన ఈ నెల 4వ తేదీన 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్పందించారు. సిబ్బందితో అక్కడ వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరి చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిడిమాంబకు జేజేలు

వెన్నెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో గురువారం శ్రీమరిడిమాంబ అమ్మవారి నెలపండగ ఘనంగా నిర్వహించారు. భక్తులు పసుపు, కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, సీఐ మల్లికార్జునరావు, స్థానిక నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధనలో 3వేల మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బుర్రకథ ఆకట్టుకుంది.

భక్తుల పూజలందుకున్న అమ్మవారు

అన్నసమారాధన ప్రారంభిస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కనకదుర్గమ్మకు నీరాజనం

ఎస్‌ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి మండలం ఎస్‌ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారు గురువారం శ్రీగంధం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు జగన్మాతను చందనంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధిలో పౌర్ణమి పూజలు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో కొలువైన శ్రీరమా సత్యనారాయణ స్వామి సన్నిధిలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు, ఆరాధన, సహస్రనామార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మల్లికార్జునస్వామి ఆలయంలో భ్రమరాంబికాదేవి అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

← భ్రమరాంబికాదేవి

ఫార్మాసిటీ సమావేశం వాయిదా

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మా కాలుష్యం బెడద, నిర్వాసితులకు ఉపాధి తదితర సమస్యలపై ఈనెల 6వ తేదీన ఫార్మా కంపెనీల యాజమాన్య ప్రతినిధులతో జరగాల్సిన సమావేశం.. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అందుబాటులో లేని కారణంగా వాయిదా పడిందని కూటమి నాయకులు తెలిపారు. మళ్లీ ఎప్పుడు చేపడతామన్న విషయం త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

ఘనంగా గ్రీన్ ఉత్సవ్

పెందుర్తి, న్యూస్‌టుడే: చిన్నారులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో పెందుర్తి ఆదిత్యనగర్‌లోని యూనిక్ పాఠశాలలో గురువారం గ్రీన్ ఉత్సవ్ నిర్వహించారు. ప్రిన్సిపల్ కోనేటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చిన్నారులను ఆకుపచ్చ రంగుతో విచిత్ర వేషధారణ చేయించారు. ఆకుపచ్చ రంగుకు పర్యావరణంతో ఉన్న సంబంధాన్ని వివరించారు. బాలలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ విశాలాక్షి, చిన్నారుల తల్లులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విచిత్ర వేషధారణ బాలలతో ఉపాధ్యాయులు

ఫార్మా సంస్థల్లో భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలి

కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని సంస్థల్లో భద్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. మ్యాన్‌కైండ్ ఫార్మా కంపెనీని గురువారం సందర్శించిన సందర్భంగా సంస్థలో అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, తదితర వాటి గురించి ఎస్పీ తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) అనుసరించాలన్నారు. డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐ మల్లికార్జునరావు, కంపెనీ ప్రతినిధులు హానీ రిజ్వాని, గౌరవ్‌సింగ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం రావులమ్మపాలెంలో గురువారం బాల్య వివాహాల నిరోధానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సబ్బవరం సీడీపీవో వి.లలితకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇవి చట్టరీత్యా నేరమని చైతన్యపర్చారు. వీటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇలాంటివి ఎదురైనపుడు 1098 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

ఉప ముఖ్యమంత్రి వీసీలో మండల అధికారులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెందుర్తి మండల అధికారులు పాల్గొన్నారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, సీడీపీవో నీలవేణి, ఎంఈవో సువర్ణ, వ్యవసాయాధికారి చంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమాన్ని మండలంలోని అధికారులు, నాయకులు వీక్షించారు.

మెగా పీటీఎంకు సిద్ధం

పెందుర్తి జూనియర్ కళాశాలను ముస్తాబు చేస్తున్న విద్యార్థులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాలయాల్లో ప్రభుత్వం శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎం-3 (పేరెంట్ టీచర్ మీటింగ్) సమావేశానికి విద్యాలయాలు ముస్తాబయ్యాయి. నియోజకవర్గంలోని పెందుర్తి, పరవాడ, సబ్బవరం, పెదగంట్యాడ మండలాల పరిధిలోని 213 విద్యాలయాల్లో మెగా పీటీఎం నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా విద్యాలయాలను విద్యార్థులు శోభాయమానంగా సిద్ధం చేశారు. విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన పత్రికలను ఇప్పటికే తల్లిదండ్రులకు, అతిథులకు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి విచ్చేసే అతిథులను ఆహ్వానించేందుకు కాగితాలతో రూపొందించిన పుష్పగుచ్ఛాలు ఆకట్టుకుంటున్నాయి.

తయారు చేసిన వర్ణచిత్రాలు, కాగితం పుష్పగుచ్ఛాలను చూపిస్తున్న పీఎంశ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

రౌడీషీటర్‌పై మహిళ ఫిర్యాదు

గాజువాక, న్యూస్‌టుడే : రౌడీషీటర్ పి.కృష్ణ తన ఇంట్లోకి వచ్చి దాడి చేశాడంటూ ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లయ్ ఏఎస్ఓ టి.కృష్ణ సతీమణి కృష్ణకుమారి గాజువాక పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. మీ ఆయనను చంపేస్తానని, అడిగిన డబ్బు ఇవ్వాలంటూ దౌర్జన్యానికి దిగి దుర్భాషలాడాడని, తాను ప్రతిఘటించడంతో పారిపోయాడని ఆమె పోలీసులకు వివరించారు. దీనిపై సీఐ పార్థసారథి వివరణ కోరగా.. వాస్తవాలను పరిశీలిస్తున్నామని, విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇటీవల భాజపా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడుగా నియమితులైన గొట్టివాడ సామ్రాట్ కుమార్ గురువారం పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు గండి బాబ్జీ ఆయన్ని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రామునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు నందవరపు అప్పలరాజు, గనిశెట్టి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విచారణకు డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జరుగుతున్న అవినీతిపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని సీఐటీయూ(సిటూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద సిటూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సబ్బవరం న్యూస్‌టుడే: 'మన పల్లెకు మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా గురువారం సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం, టెక్కలిపాలెం పంచాయతీలలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తొలుత అంతకాపల్లిలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తర్వాత సబ్బవరం-వెంకన్నపాలెం రహదారి నుంచి సబ్బవరం-కొత్తవలస వయా గొట్టివాడ, అంతకాపల్లి రావులమ్మపాలెం రహదారిని కలుపుతూ రూ.1.96 కోట్లతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గండి అనూరాధకు మంజూరైన రూ.47వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చొక్కాకుల వెంకటరమణ, మిడతాడ మహాలక్ష్మినాయుడు, రొంగలి దేముడు తదితరులతో పాటు తహసీల్దారు బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వినతులు స్వీకరించారు.

రావులమ్మపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

వేపగుంట, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులంతా బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఆ వివరాలిలా.. పారపూడి వెంకటేశ్వరరావు సివిల్ ఇంజినీరింగు పనులు చేయిస్తుంటారు. ఉపాధ్యాయినిగా పని చేస్తున్న భార్య, కుమారుడితో కలిసి వేపగుంట సమీప వరలక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్నారు. సమీప బంధువు మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా బుధవారం సాయంత్రం ఇంటికి తాళాలు వేసుకుని కిలోమీటరు దూరంలో ఉన్న కృష్ణరాయపురం వెళ్లారు. రాత్రంతా అక్కడే ఉండి మర్నాడు దహన సంస్కారాలు జరిగాక గురువారం మధ్యాహ్నం తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో తూర్పు ద్వారం తెరిచి ఉండడంతో లోపలకు వెళ్లి చూడగా సామాన్లన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువాలోని బంగారం, వెండి, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్‌టీం వేలిముద్రలు సేకరించింది. ఈ ఘటనలో సుమారు 22 తులాల బంగారం, 400 గ్రాముల వెండి, రూ.15వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు పేర్కొన్నారు.

ప్రజలకు చేరువగా.. పంచాయతీరాజ్ సేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో తీసుకొచ్చిన నూతన సంస్కరణల ఆధారంగా పంచాయతీరాజ్ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. పాతనగరం సూర్యాబాగ్ జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఓ (డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించి జిల్లా అధికారులతో మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... నూతన కార్యాలయాల ఏర్పాటుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు.

చిట్టి చేతులు.. పెద్ద సాయం

హెల్ప్ ఏజ్ ఇండియా ట్రస్టుకు రూ.1.10 లక్షల విరాళం

పెందుర్తి, న్యూస్‌టుడే: వృద్ధులకు సేవ చేస్తున్న హెల్ప్ ఏజ్ ఇండియా ట్రస్టుకు చిన్నారులంతా కలిసి భారీ విరాళాన్ని సమకూర్చారు. పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు రూ.1,10,700 మొత్తాన్ని విరాళాలుగా సేకరించి ట్రస్ట్ మేనేజర్ లంకపల్లి మ్రినల్ శ్రీకాంత్‌కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయివేటు పాఠశాలల యాజమాన్య సంఘం చీఫ్ మెంటార్ ఎ.కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, సురేశ్ చేతుల మీదుగా బాలలకు విరాళం ధ్రువపత్రాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కరస్పాండెంట్ కేఎస్ఎన్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అక్షిత్ వర్మ, వైష్ణవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో అతిథులు, ఉపాధ్యాయులు

స్వచ్ఛంద సేవకులు.. సామాజిక హితులు

పెందుర్తి, న్యూస్‌టుడే

సమాజంలో తోటి వారికి ఏదైనా ఆపద సంభవిస్తే మేమున్నామంటూ ముందుకు రావడానికి ఎంతో గొప్ప హృదయం కావాలి. ప్రపంచంలో అలాంటి వారు అతి స్వల్పంగానే ఉంటారు. ఉన్న వారిలో మెరుగైన సేవలు చేస్తూ అందరి మన్ననలు పొందే స్వచ్ఛంద సేవకులను అభినందించకుండా ఉండలేం. అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు యువకులు అందిస్తున్న సేవలను గుర్తు చేసుకుందాం.

సేవే పరమార్థం.. పెందుర్తికి చెందిన దాడి శ్రీను 2016లో సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పారు. ఆపదలో ఉన్న వారికి రక్తం సమకూర్చాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ఈ ట్రస్టు కాలానుగుణంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసింది. కొవిడ్-19 సమయంలో పేదలకు నిత్యావసరాల పంపిణీ, ఆక్సిజన్ సదుపాయం, ఉచిత ఆటో అంబులెన్సు సదుపాయాలు కల్పించారు. 44 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 2500 యూనిట్ల రక్తాన్ని రక్తనిధి కేంద్రాలకు అందించారు. 25 మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ★ దాతల సహకారంతో అంతిమ యాత్ర వాహనాన్ని ప్రారంభించి ఉచిత సేవలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు 151 మృతదేహాలను తరలించారు. ★ అవయవదానంపై సమాజంలో అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు 30 కుటుంబాల్లో చైతన్యం నింపి మృతుల నేత్రాలు దానం చేయించారు. ★ ఇటీవల మోక్ష రథం పేరిట వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీని ద్వారా దూర ప్రాంతాలకు చెందిన మృతదేహాలను ఉచితంగా తరలిస్తున్నారు. అత్యవసర సమయంలో ఉచిత అంబులెన్సుగా వినియోగిస్తున్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న సాయి ట్రస్టు ప్రతినిధులు, రక్తదాతలు

★పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో ప్రతి నెలా 150మందికి పైగా వృద్ధులకు, దివ్యాంగులకు స్వచ్ఛంద క్షవర సేవ నిర్వహిస్తున్నారు. ★ సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు సేవలను ప్రోత్సహిస్తున్న దాతలు, ట్రస్టు సభ్యుల సహకారం మరువలేనిదని ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వివరించారు.

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డుపరిధి లంకెలపాలెం గ్రామానికి చెందిన ఆర్టీసీ, స్టీల్‌ప్లాంటు, డాక్‌యార్డ్ ఉద్యోగులు, వ్యాపారులు తదితరులు కలిసి 20ఏళ్ల క్రితం సహాయం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. వీరంతా స్థానిక జడ్పీహైస్కూల్లో విద్య అభ్యసించి ఉద్యోగాలు పొందారు. వారికి వచ్చే సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు, విద్యార్థులకు సహాయం చేయాలని సుమారు 20మంది ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి అధ్యక్షుడు రౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సేవలందిస్తున్నారు. స్థానిక ఉన్నత పాఠశాలకు రూ.50వేలతో మైక్‌సెట్, సౌండ్‌సిస్టమ్ అందజేశారు. పేదప్రజలకు వస్త్రాలు, విద్యార్థులకు నోటుపుస్తకాలు క్రీడాకారులకు బూట్లు, టీషర్టులు పంపిణీ చేశారు. రూ.48వేలు వెచ్చించి పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు.

మహిళా సంఘాలకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: మహిళా సంఘాలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ కె.శచీదేవి అన్నారు. స్థానిక మండల సమాఖ్య భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రానున్న అయిదేళ్ల భవిష్యత్ ప్రణాళిక తయారీకి సంబంధించి చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నాలుగు రోజుల పాటు జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.వెంకటరమణ, ఏపీడీ ఫైజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శచీదేవి

LOSS OF CERTIFICATE

I, **BANGARU RAVI**, S/o Bangaru Appala Konda. Residing at Ravada (Village), Paravada (Mandal), Anakapalli District. I have lost my 10th class original marks certificate **Roll No: 0510009** while I was travelling on motor cycle from Ravada to Parawada on **26-11-2025** If anybody find, kindly return to the above address or contact **Ph: 9490204074**

(c) eenadu

అసూయ, ద్వేషాలు..

✦ బంధాలు, విలువలు కాపాడుకుంటేనే భద్రత

పెరిగే కొద్దీ దారుణాలు!

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: 'మనిషిలో మానవత్వం మటుమాయం అవుతోందనడానికి ఉమ్మడి జిల్లాలో పలు ఘటనలు నిరూపిస్తున్నాయి. రెండు నెలలుగా జిల్లాలో పెద్దల మీద కక్షతో పిల్లలను కనికరం లేకుండా హతమార్చుతుండటం వంటి సంఘటనలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఎదిగితే అసూయ పడే జనం సమాజంలో ఎక్కువయ్యారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కుటుంబ సభ్యులు, బంధువులు ఘాతుకాలకు పాల్పడుతున్నారు.

ఇరుగు పొరుగు..

మనుషుల్లో స్వార్థం పెరిగిపోయింది. మన, తన అనే తారతమ్యాలు లేవు. స్నేహానికి విలువ లేదు. బంధాలకు భద్రత లేదు. ఇరుగుపొరుగు అంటే కుటుంబ సభ్యుల తర్వాత అన్ని విషయాల్లో ఆదుకునేవారు, అండగా ఉండేవారు వాళ్లే. కష్ట సుఖాలు, మంచీ చెడులూ ఒకరితో ఒకరు చెప్పుకునే రోజులు నేడు ఆవిరయ్యాయి. నమ్మినవారే అని పిల్లలను వదిలి పెట్టే పరిస్థితులు లేవు. అక్టోబరు 27న అనంతపురం నగరంలోని అరుణోదయ కాలనీలో పెన్నయ్య.. సుశాంత్ అనే ఐదేళ్ల చిన్నారిని గొంతు నులిమి హత్య చేశాడు. నిందితుడి భార్య, చిన్నారి తల్లితో స్నేహంగా ఉండటంతో తమ మధ్య గొడవలకు కారణం పిల్లవాడి తల్లేనని కక్ష పెంచుకున్నాడు. రాత్రి వేళల్లో తల్లిదండ్రులు లేని సమయంలో చిన్నారిని పొదల్లోకి తీసుకెళ్లి ఊపిరాడకుండా చంపేశాడు. బాధితులు, నిందితుడు ఒకే కాలనీలో ఉండే ఇరుగుపొరుగు వారే కావడం గమనార్హం.

డబ్బులు ఉంటే మరోలాగా!

డబ్బుంటే బంధువులు లేదంటే.. గద్దలుగా మారుతున్నారు. అలాంటి ఘటనే గత నెల 26న శ్రీసత్యసాయి జిల్లాలో చోటు చేసుకుంది. తలుపుల మండలం గరికపల్లికి చెందిన నాలుగేళ్ల హర్షవర్ధన్‌ను అతని మేనమామ ప్రసాద్ గొంతు నులిమి దారుణంగా కడతేర్చాడు. నిందితుడి కుమారుడి జబ్బును నయం చేయించడానికి బావ గంగాధర్ డబ్బులు ఇవ్వలేదని, బావమరిది ఘాతుకానికి పాల్పడటం గమనార్హం. అంతవరకూ అన్ని రకాలుగా సాయం చేసిన బావ..చికిత్సకు అయ్యే ఖర్చుకు సహకరించలేదని కిరాతకుడిలా మారాడు. ఎలా నమ్మాలి? బంధువులను. అసలు బంధాలకు భద్రత ఉందా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

● డబ్బుంటే దగ్గరై అంతా మనవాళ్లే అంటారు. అదే లేకపోతే తమకు ఏమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తారు. ఒకరు ఎదిగితే ఓర్చుకోలేని వారు అసూయ పెంచుకుంటున్నారు. అది వ్యక్తిగత కక్షలుగా మారి ఎదుటి వారి నాశనాన్ని కోరుకుంటున్నారు. మనిషి ఎదిగే క్రమంలో ప్రతి ఒక్కరిపైనా నిఘా పెట్టడం అవసరం. తెలిసినవారే కదా అని మరీ దగ్గరవడంపై ఆలోచించాలి. దాని వెనుక అసూయ ఉండవచ్చు. చనువుగా ఉంటూనే కాటేసే కామాంధులు ఉన్నారు. ఆడపిల్లలను ఒంటరిగా ఎక్కడా వదిలిపెట్టకూడదు. మనం ఎంత జాగ్రత్తగా ఉంటే అంత రక్షణ ఉంటుంది.

ఎస్కేయూలో తక్షణ ప్రవేశాలు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వివిధ పీజీ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్లను తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్లు) ద్వారా భర్తీ చేస్తున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య నరసింహన్ తెలిపారు. ఈ నెల 8న ఉదయం 10 గంటల నుంచి అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. పీజీసెట్‌లో అర్హత సాధించిన వారు, పీజీసెట్ రాయని విద్యార్థులు కూడా ప్రవేశాలు పొందవచ్చన్నారు. కోర్సు ఫీజు పూర్తిగా ఆ రోజే చెల్లించాల్సి ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

తెగులు సోకిన దానిమ్మ కాయలు

ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి

- చంద్రశేఖర్, శ్రీసత్యసాయి జిల్లా ఉద్యాన శాఖాధికారి

చెన్నై, బెంగళూరుతోపాటు ఇతర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నందున దానిమ్మ ధరలు తగ్గాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. కొద్ది రోజుల్లోనే ధరలు పెరుగుతాయని అంటున్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బ్లైట్, ఆంత్రాక్నోస్ తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ ఒక గ్రాము, ఎం45 అనే మందు 2.5 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

తెగుళ్లు, ధరలు..

దానిమ్మతో దిగాలు

✦ ఆందోళనలో కర్షకులు

తాడిమర్రి, ముదిగుబ్బ, న్యూస్‌టుడే: సరిగ్గా నెల రోజుల క్రితం విపణిలో దానిమ్మ మంచి ధరలు పలికాయి. టన్ను రూ.1,35,000 నుంచి 1,50,00 వరకు అమ్ముడయ్యాయి. దీంతో సాగు చేసిన రైతులు ఎంతో సంతోష పడ్డారు. రెండు నెలలపాటు ధరలు స్థిరంగా ఉంటాయని అందరూ ఆశపడ్డారు. వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. వాతావరణంలో మార్పుల కారణంగా ధరలు అమాంతం పడిపోయాయి. ఎంతలా అంటే టన్ను ఏకంగా రూ.70 వేలకు పడిపోయింది. అది కూడా కాయకు ఎటువంటి మచ్చలు లేకపోతే, పెద్ద పరిమాణంలో ఉంటేనే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 18 వేల ఎకరాల్లో దానిమ్మ పంట సాగులో ఉంది.

చీలికలు.. మచ్చలు

● సాధారణంగా దానిమ్మ పంటకు నీటి శాతం తక్కువగా ఉండాలి. ముఖ్యంగా కోతకు వచ్చే సమయంలో నీటిని ఎక్కువగా వినియోగించరు. వాతావరణం పొడిగా, సూర్యరశ్మి ఉంటే. ..కాయల పరిమాణం బాగా వృద్ధి చెందుతుంది. వారం రోజులుగా ముసురు, చిరుజల్లుల కారణంగా కాయలకు తెగులు వ్యాపిస్తోంది. బ్లైట్ అనే తెగులుతో కాయకు మచ్చపడి సగానికి చీలుతోంది. ఆంత్రాక్నోస్ సోకితే మచ్చలు ఎక్కువగా పడుతున్నాయి. దీన్ని సకాలంలో గమనించకపోతే తోటంతా వ్యాపించి రైతులకు కోలుకోని దెబ్బస్తుంది.

● మార్కెట్‌లో దొరికే పురుగు మందులను పిచికారీ చేసి రూ. లక్షలు ఖర్చు చేస్తున్నారు. తెగులు సోకిన కాయలను రైతులు తొలగించేస్తున్నారు.

● ఈ నేపథ్యంలో కాయలు నాణ్యంగా లేవని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. గతంలో ఒప్పందం చేసుకున్న వారు అప్పటి ధర చెల్లించలేమంటున్నారని రైతులు వాపోతున్నారు. దిగుబడి ఉంటే, ధరలు ఉండవు. .. మంచి ధరలున్నప్పుడు దిగుబడి ఉండటం లేదని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

శిక్షణ.. ఉపాధికి రక్షణ

● కియా సహకారం.. ఆర్టీసీ ప్రోత్సాహం

హిందూపురం, న్యూస్‌టుడే

లక్ష్యం నిరుద్యోగులకు ఉపాధి..

ఎవరికి చోదన రంగంలో స్థిరపడాలనుకునే వారికి

శిక్షణ ఆర్టీసీలో 32 రోజులు పాటు

ఫలితాలు ఇప్పటివరకు పది బ్యాచ్‌లుగా 352 మందికి తర్ఫీదు అందించగా 300 మంది కియా, అనుబంధ సంస్థలు, ఆర్టీసీ ఇతర కంపెనీల్లో చోదకులుగా ఉద్యోగాలు

అర్హులు లైట్ లైసెన్స్ కలిగి ఒక సంవత్సరం ముగింపు గడువు ఉన్నవారు.

హిందూపురంలో శిక్షణ పొందిన చోదకులు

తర్ఫీదు తీరు ఎలా ఉంటుంది

30 రోజుల శిక్షణలో 15 రోజులు డిపోలో ఉన్న శిక్షణ పాఠశాలలో బోధన రూపంలో ఇస్తారు. వాహనాల విడి భాగాలు, అవి పనిచేసే విధానం, ప్రమాదాలు, ఇంధనం పొదుపు, రహదారి సూచికలు విషయాలపై సుశిక్షతులైన, సీనియర్ డ్రైవర్ దృశ్య, బోధన రూపంలో శిక్షణ ఇస్తారు. మిగిలిన 15 రోజులు బస్సు నడిపే విధానంపై రోడ్డుపై ప్రయోగాత్మకంగా శిక్షణ ఉంటుంది. ఇక్కడ శిక్షణ పొందిన వారికి 3 రకాల ధ్రువ పత్రాలు ఇస్తారు. వీటి ద్వారా సులవుగా ఉపాధి లభించే అవకాశాలున్నాయి.

కంపెనీ చేయూత

సామాజిక సేవా నిధుల కింద ఆర్టీసీ వారికి డబ్బు రూ.23 వేలు చెల్లించి ఉచితంగా శిక్షణ పొందే సౌకర్యం కియా కంపెనీ కూడా సహకారం అందిస్తోంది. ఇప్పటికే ఈ విధానంలో 16 మంది శిక్షణ పొందగా మరో 16 మందికి ఉచితంగా శిక్షణ అందించేందుకు కియా సిద్ధమైంది. ఈ విధానంలో శిక్షణ పొందాలంటే చోదకులు కియాలో దరఖాస్తు చేసుకోవాలి.

చోదక రంగంలో మెరుగైన ఉపాధి

- శ్రీకాంత్, ఆర్టీసీ డిపో మేనేజర్, హిందూపురం

ప్రస్తుతం నైపుణ్యత కలిగిన చోదకులు దొరకడం కష్టం. ఆర్టీసీలో శిక్షణలో వృత్తి నైపుణ్యత ఒనగూరుతుంది. వారికి వెంటనే ఉపాధి లభిస్తోంది. సీనియర్ చోదకులు అన్ని విషయాలపై రాటుదేలే విధంగా శిక్షణ ఇస్తారు. చోదకరంగంపై ఆసక్తిగా ఉన్నవారు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

విద్యార్థిని మృతిపై మహిళా కమిషన్ సీరియస్

ఈనాడు, అమరావతి: ధర్మవరం మండలం పులేటిపల్లికి చెందిన మైనర్ విద్యార్థిని మృతిపై రాష్ట్ర మహిళా కమిషన్ బుధవారం సీరియస్ అయింది. జిల్లా ఎస్పీతో ఛైర్మన్ రాయపాటి శైలజ గురువారం ఫోన్‌లో మాట్లాడారు. పోలీసుల అలసత్వం కారణంగానే బాలిక మృతి చెందిందంటూ తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణలపై వివరణ కోరారు. తనను ఓ విద్యార్థి వేధిస్తున్నారంటూ బాధిత విద్యార్థిని ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేశామని, వేధింపులకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేశామని ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రుల అనుమానాల్ని నివృత్తి చేయాలని ఆమె సూచించారు. విద్యార్థిని ఆత్మహత్యకు ప్రేరేపిత కారణాలపై సమగ్ర నివేదికను అందించాలన్నారు. మైనర్లను వేధించిన వారిపై చర్యలు చేపట్టడంలో తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు.

నేత్రపర్వం.. సత్యసాయి శ్రీగిరి రథోత్సవం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి భక్తుల నామస్మరణతో పట్టణ వీధులు మార్మోగాయి. గురువారం పౌర్ణమి పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో భక్తిగీతాలు, వేదమంత్రోచ్చారణ నడుమ శ్రీగిరి సాయి రథోత్సవం నేత్రపర్వం చేసింది. ప్రతి పౌర్ణమికి శ్రీగిరి సాయిరథోత్సవం నిర్వహించడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ప్రవేశ ద్వారం వద్ద భక్తులు రథాన్ని రంగురంగుల పూలతో అలంకరించి సత్యసాయి నామస్మరణ నడుమ భక్తులు లాగారు. గోకులం, గణేశ్ కూడలి, పెట్రోల్ బంకు, చింతతోపు, గోవింద పేట, శివాలయం వీధుల మీదుగా ఏడు కిలోమీటర్లు ఊరేగింపు సాగింది.

పుట్టపర్తి ప్రధానవీధిలో రథోత్సవం..

ప్రేమ, సేవలే భక్తి రూపాలు

సత్యసాయి, శిర్డీసాయి ఒక్కరనేనని.. ప్రేమ, సేవా మార్గాలు భక్తి రూపాలని, అంతర్గత ఆధ్యాత్మికత దైవత్వానికి దగ్గర చేస్తుందనే సందేశాన్ని సింగపూర్ బాలవికాస్ చిన్నారులు సాయికుల్వంత్ మందిరంలో ప్రదర్శించిన 'లోపలికి చూడటం' అనే నృత్య నాటికతో కళ్లకుగట్టారు. సత్యసాయి గ్లోబల్ సభ్యులు రవీంద్ర పర్బుడే, విలియం ధియాన్ కోక్‌చోంగ్ సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని భక్తులకు తెలిపారు. అనంతరం భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు.

నేడే మెగా పీటీఎం

✦ పాఠశాలల్లో ముమ్మర ఏర్పాట్లు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రగతిని మెరుగు పరచడంలో భాగంగా ప్రభుత్వం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) ఈనెల 5న నిర్వహిస్తోంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ఆరంభం కానుంది. అనంత జిల్లాలో 1,249 ప్రాథమిక పాఠశాలలు, 59 ప్రాథమికోన్నత పాఠశాలలు, 416 ఉన్నత పాఠశాలలు, 26 జూనియర్ కళాశాలల్లో మొత్తం 1,752 విద్యా సంస్థల్లో ఈ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. 1,92,484 మంది విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.49,82,400లు నిధులు మంజూరయ్యాయి. ఆత్మకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొంటారు. ప్రజాప్రతినిధులు స్థానికంగా పాఠశాలల్లో పాల్గొంటారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్థానికంగా అందుబాటులోలేరు. ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, బండారు శ్రావణి, అస్మిత్‌రెడ్డి, గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు ఆయా నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో పాల్గొంటారు. వారితో పాటు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొంటారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశంలో కీలకం. తమ పిల్లల విద్యాభివృద్ధి, సాధించిన మార్కులు తదితర అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చిస్తారు. పాఠశాలల్లో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాగతోత్సవ ఏర్పాట్లు చేశారు. పాఠశాల ఆవరణాల్లో రంగవల్లులు, స్వాగత తోరణాలు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లతో కోలాహలం నెలకొంది.

నకిలీ పట్టాలపై విచారణకు ఆర్డీఓ ఆదేశం

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో నకిలీ ఇళ్ల పట్టాలపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు విచారణకు దిగారు. కొందరు నకిలీ సీళ్లతో తహసీల్దార్ల సంతకాలను ఫోర్జరీ చేస్తూ ఒక్కో పట్టాకు రూ.10-15వేలు తీసుకుంటున్న వైనంపై గురువారం 'ఈనాడు'లో 'నకిలీ పత్రాలతో ఇళ్లపట్టాలు' అనే శీర్షికతో గురువారం కథనం ప్రచురితం కావడంతో గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ స్పందించారు. సమగ్ర విచారణకు గుత్తి తహసీల్దారు పుణ్యవతిని ఆదేశించారు. నకిలీ పట్టాల తయారీ ముఠా గుట్టురట్టు చేసేందుకు అధికారులు రంగంలోకి దిగారు.

ఆలయ ప్రాంగణం ఆనుకుని మురుగు కాలువ

నెట్టికంటయ్యా.. మురుగు తొలగేదెన్నడయ్యా!

✦ ప్రగతి పనులకు తీవ్ర అవరోధం

గుంతకల్లు, న్యూస్‌టుడే: రాయలసీమలోనే నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి ప్రత్యేకత ఉంది. వ్యాసరాయలు ప్రతిష్ఠించిన క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైనది కావడం విశేషం. ఇంతటి ప్రాధాన్యమున్న ఆలయాన్ని దాతల సహకారంతో ప్రగతి పనులు చేపడుతున్నారు. అన్నీ బాగానే ఉన్నా.. కసాపురం గ్రామానికి చెందిన ప్రధాన మురుగు కాలువ కోవెల అభివృద్ధికి అవరోధంగా మారింది. నిత్యం వివిధ ప్రాంతాల నుంచి క్షేత్ర సందర్శనకు వచ్చే వందలాది మంది భక్తులు మురుగు గుండా వెళ్లాల్సి వస్తోంది.

● కసాపురం గ్రామంలో దాదాపు 1500 ఇళ్లు, 3 వేల జనాభా ఉన్నారు. గృహాల నుంచి వచ్చే మురుగు బయటకు వెళ్లడానికి ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో ఆలయ సమీప పరిసరాల్లో మురుగు పారుతోంది. గతంలో చిన్నపాటి కాలువను ఆలయం వెనుకభాగంలో గోడకు ఆనుకుని ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు మురుగుతో ఇబ్బంది పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

ఆలయ పరిసరాల్లోకి మురుగు రాకుండా దారి మళ్లించడానికి తగిన చర్యలు తీసుకుంటాం. ఈమేరకు ప్రణాళిక రూపొందిస్తాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్వరుడు, సహాయ కార్యనిర్వహణాధికారి

రూ.2 కోట్లు దారి మళ్లాయి!

కసాపురం గ్రామంలో మురుగు సమస్య పరిష్కారానికి నాలుగేళ్ల కిందట ప్రభుత్వం కాలువ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించింది. ఆయా పనులకు అప్పటి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి భూమి పూజ చేశారు. తరువాత ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో పనులు ప్రారంభం కాలేదు. ఫలితంగా మురుగుతో గ్రామప్రజలే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నానా అగచాట్లు పడుతున్నారు.

25 మండలాల్లో జల్లులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో మూడ్రోజులుగా ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్ముకుంది. చలి గాలులు వీస్తున్నాయి. ముసురు వాతావరణం నెలకొంది. పంట కోతలు కోయలేని పరిస్థితి. తుపాన్ ప్రభావంతో బుధవారం రాత్రి జిల్లాలోని 25 మండలాల్లో మోస్తరు నుంచి చిరుజల్లులు పడ్డాయి. రాప్తాడు మండలంలో 24.8 మి.మీలు అత్యధిక వర్షపాతం నమోదైంది. కళ్యాణదుర్గం 11.0, యల్లనూరు 10.0, అనంతపురం అర్బన్ 9.8, పుట్లూరు 9.4, తాడిపత్రి 9.2, బెళుగుప్ప 7.8, అనంతపురం గ్రామీణంలో 6.2, బుక్కరాయసముద్రం, పెద్దపప్పూరు, రాయదుర్గం, నార్పల, గార్లదిన్నె, ఆత్మకూరు, యాడికి, శింగనమల, ఉరవకొండ, పెద్దవడుగూరు, వజ్రకరూరు, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, కణేకల్లు, పామిడి, విడపనకల్లు, గుమ్మఘట్ట మండలాల్లో చిరుజల్లులు పడ్డాయని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి అశోక్‌కుమార్ తెలిపారు.

ఆదమరిస్తే అదుపు తప్పేను!

అది జాతీయ రహదారి.. ఈమార్గంలో నిత్యం అనంతపురం-బళ్లారి మధ్య వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విడపనకల్లు మండలం పెంచులపాడు వద్ద జాతీయ రహదారి అస్తవ్యస్తంగా మారింది. చాలా చోట్ల డివైడర్లను పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. గుంతలు ఉండటంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. అక్కడే మరోచోట అసంపూర్తి పనుల కారణంగా వాహనాలు ఒకవైపు నుంచే వెళుతున్నాయి. ఈ క్రమంలో అంచనా వేయని వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సాఫీగా ప్రయాణం సాగేలా తగిన చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విడపనకల్లు

ERA INTERNATIONAL SCHOOL
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com

WANTED
EXECUTIVE OFFICERS/PROS

A leading institution providing excellent education since a decade is looking for dynamic and result -oriented Marketing Executive Officers/Public Relations Officers (PROs) to join our school admissions & outreach team

Location : ANANTAPUR
District Salary: 15 K to 30K + Incentives+ Food
Responsibilities:
- Lead Local Promotional Campaign
- Coordinate School Visits & Parent Interactions
- Manage Apartment & Community Engagement Drives

Interested Candidates may call or Whatsapp 7095399991

ERA INTERNATIONAL SCHOOL
WE ARE HIRING
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com

A leading institution providing excellent education since a decade is looking for dynamic candidates

PRINCIPAL / VICE PRINCIPAL
Master's Degree, Age 40-45 preferred, B.Ed/M.Ed with minimum 5 years of experience
PRE-PRIMARY TEACHER
Graduate with PPTIC
PRIMARY (CLASS 1-5) ALL SUBJECTS
Graduate with B.Ed/D.El.Ed
HIGH SCHOOL (CLASS 6-10) ALL SUBJECTS
Graduate / Post Graduate with B.Ed
MUSIC, ART & CRAFT
Technical Qualification in the respective field
OTHERS
Librarian, Graphic Designer, Wellness Counsellor, Special Educator, Computers, Drivers & Cooks

Interested Candidates may call or Whatsapp 7095399991

అనుమతి గోరంత.. దోపిడీ కొండంత!

యథేచ్ఛగా ఎర్రమట్టి తరలింపు

ఈనాడు, పుట్టపర్తి: ప్రగతి పేరుతో ప్రకృతి వనరులను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ పరోక్షంగా తోడ్పాటునందిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. వందల ఏళ్లనాటి కొండలు, గుట్టలు కరిగిపోతున్నాయి. జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తుంది. గుత్తేదారులు నాణ్యమైన రహదారులు నిర్మించాల్సి ఉంటుంది. నిధులు మిగిలించుకునేందుకు కొందరు అక్రమదారులు ఎంచుకుంటున్నారు.


నల్లమాడ వద్ద దోపిడీకి సజీవ సాక్ష్యం...

జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. నల్లమాడ వద్ద జరుగుతున్న పనులకు అవసరమైన నాణ్యమైన ఎర్రమట్టి కోసం గుత్తేదారు సంస్థ రెవెన్యూ, గనులశాఖలకు దరఖాస్తు చేసుకుంది. నల్లమాడలో సర్వే నంబరు 1368లో 2.45 ఎకరాల్లో 25వేల మెట్రిక్ టన్నుల వరకు తవ్వుకోవడానికి తాత్కాలిక అనుమతి ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం సదరు సంస్థ రాయల్టీ ఛార్జీల కింద రూ.3.25 లక్షలు చెల్లించింది. మట్టిని బెంగళూరు- విజయవాడ ఎకనమిక్ కారిడార్‌లోని వానవోలు నుంచి వక్రకుంట వరకు జరుగుతున్న పనులకు వాడాలని తాత్కాలిక అనుమతి పత్రంలో పేర్కొన్నారు. మట్టిని ప్రస్తుతం నల్లమాడ వద్ద జరుగుతున్న పనులకు వాడుతున్నారు.

ఒకటే.. తోలుడు

వాస్తవానికి అనుమతి తీసుకున్న ప్రాంతం చుట్టూ హద్దురాళ్లు పాతాలి. అందులోనే తవ్వకాలు జరపాలి. ప్రస్తుతం ఆ ప్రాంతానికి వెళ్లి చూస్తే కళ్లు బైర్లుకమ్మాల్సిందే. కనీసం 50 ఎకరాలకు పైగానే కొల్లగొట్టేశారు. 3 మీటర్ల లోతుతో ముళ్లకంపలు, ఎర్రమట్టితో కప్పబడిన చిన్న దిబ్బని మాత్రమే తాత్కాలిక అనుమతి పత్రంలో పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పెద్దకొండ దర్శనమిస్తుంది. పుట్టపర్తి నుంచి నల్లమాడకు వెళ్లే రహదారి పక్కనే ఇంత జరుగుతున్నా.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

అధికారుల తాత్సారం

మట్టి తవ్వకానికి అనుమతి ఇచ్చిన ప్రాంతం పక్కనే పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డు స్థలం ఉంది. మంగళవారం స్థలాన్ని పరిశీలించిన అనంతరం పక్కనే యథేచ్ఛగా జరుగుతున్న దోపిడీ విషయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూల శివప్రసాద్ గనులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించలేదు. మరుసటి రోజు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మూడ్రోజులైనా చర్యలు లేవు. మరోవైపు తవ్వకాలు జోరుగా సాగుతూనే ఉన్నాయి.

తనిఖీలు చేస్తాం

- ఓబుళరెడ్డి, గనులశాఖ ఏడీ, మనోజ్‌కుమార్, ఇన్‌ఛార్జి తహసీల్దార్

నల్లమాడ వద్ద గుట్టను పరిమితికి మించి తవ్వుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. సంయుక్తంగా తనిఖీలు చేయాలని నిర్ణయించాం. ఎంత మొత్తంలో తవ్వేశారో గుర్తించి అందుకనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటాం.

(c) eenadu

ఓటమి గండం నుంచి గట్టెక్కిన ఆంధ్ర జట్టు

మ్యాచ్ రెఫరీ మౌమిత చక్రవర్తికి జ్ఞాపికను అందజేస్తున్న యుగంధర్‌రెడ్డి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక జట్ల మధ్య జరిగిన అంతర్ రాష్ట్ర అండర్-19 కూచ్‌బెహర్ నాలుగు రోజుల మ్యాచ్ డ్రాగా ముగిసింది. చావు తప్పి కన్నులొట్టబోయినట్టుగా ఆంధ్ర జట్టు ఓటమి నుంచి గట్టెక్కడానికి సర్వశక్తులు ఒడ్డింది. గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో ఓవర్‌నైట్ స్కోరు 36/2తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 83 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మూడంకెల స్కోరు కూడా అధిగమించకనే ఆలౌట్ అవుతుందని అందరూ ఊహించారు. అయితే కెప్టెన్ ఎన్.రాజేష్ (41), సిద్ధూ కార్తిక్‌రెడ్డి (50) సమయస్ఫూర్తిని ప్రదర్శించడంతో 83 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. కర్ణాటక స్పిన్ బౌలర్ ధ్యాన్ హిరేమత్ (6 వికెట్లు) ఆంధ్ర పతనాన్ని శాసించాడు. అనంతరం 203 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక జట్టు నిర్దేశించిన 15 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 36 పరుగులు మాత్రమే చేయడంతో ఆంధ్ర జట్టు ఊపిరి పీల్చుకుంది. ఆంధ్ర జట్టు 9 వికెట్‌కు విలువైన పరుగులు జోడించడంతో ఓటమి తప్పింది.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: MITS Deemed to be University, Madanapalle Institute of Technology & Science
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్ | Organised by: ఈనాడు | Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat

ఈనాడు - హైదరాబాద్

ముఖ్య విషయం

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయి మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళా జట్లు ఈఎస్ఎల్లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్‌ క్రీడాకారిణులకు కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంపుతో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు కార్యాలయం, ఈవెంట్స్ డిపార్ట్‌మెంట్, బెంగళూరు హైవే, రాప్తాడు, అనంతపురం - 515001

వివరాలకు: 80080 01704

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్ఎల్లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

సర్వజనాసుపత్రి ఆర్ఎంఓగా హేమలత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కీలక ఆర్ఎంఓగా డాక్టర్ హేమలత నియమితులయ్యారు. ఈ వైద్యశాల పర్యవేక్షకుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం గురువారం నియామక ఉత్తర్వు జారీ చేశారు. మొన్నటి దాకా ఆర్ఎంఓగా పనిచేసిన డాక్టర్ రామకృష్ణ గత నెలలో పదవీ విరమణ పొందిన సంగతి తెలిసిందే. ఈయన స్థానంలోకి ప్రస్తుత ఉప ఆర్ఎంఓ డాక్టర్ హేమలతకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పలువురు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

9న ఉద్యోగ మేళా

అనంతపురం (రుద్రంపేట), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా నిరుద్యోగ యువకులకు కోర్టు రోడ్డు సమీపంలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఈనెల 9న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి పల్లవి తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు చదివి 18-32 సం.లు లోపు వయసు ఉన్న నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

FOOD

ATP విద్యుత్‌నగర్ సర్కిల్ ఐ.ఓ.బి. ఎదురుగా బాలాజి హోమ్ ఫుడ్స్ ప్రారంభమైంది. పిండి వంటల ఆహార పదార్థాల కోసం సంప్ర: వెంకటేశ్వరరెడ్డి. సెల్: 9885763347.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అందుబాటు ధరతో అనంతనగర నడిబొడ్డున నిర్మిస్తున్న మీనాక్షిఅపార్ట్మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. 7416560179, 9515651111

JOBS

ట్రాక్టర్ అమ్మడంలో 4-5 సం||ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్వరాజ్ ట్రాక్టర్స్ మార్కెటింగ్ కొరకు రామగిరి, నార్పల, గుత్తి, వజ్రకరూరు, తాడిపత్రి, పప్పూరు, BKS, కనగానపల్లి, యల్లనూరు, పుట్లూరు మండలాలకి. 8465066566, 8374559867.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K 8977639662, 8977639663

Mypatta కంపెనీ నందు పనిచేయుటకు Office Boy కావలెను (9.00 Am to 07.00 Pm) Inter, బేసిక్ ఆఫీస్ వర్క్ తెలిసుండాలి. శాలరీ (9000-11000) Cell:9000088636.

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

MARKETING/ SALES

అనంతపురం G-Studio నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు/ స్త్రీలు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు. సంప్రదించండి. 9151590505.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds — 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

వైభవంగా శ్రీనీలకంఠేశ్వరుని రథోత్సవం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పేట ఏరియాలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం గురువారం అశేష భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకము, వెండి కవచాలంకరణ, ప్రత్యేక పుష్పాలంకరణతో భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను రథంపై కొలువు దీర్చి రథాన్ని భక్తులు పాదకట్ట వరకు లాగారు. డి.హీరేహాళ్ సరిహద్దులోని ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

బాలిక ఆత్మహత్య కేసులో.. జువైనల్ హోంకు నిందితుడు

పోలీసుల నిర్లక్ష్యం లేదు: డీఎస్పీ

ధర్మవరం, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: వికృత చేష్టలతో విద్యార్థినిపై భౌతిక దాడికి దిగి మృతికి కారణమైన నిందిత బాలుడిని పోలీసులు జువైనల్ హోంకు తరలించారు. గత నెల 26న విద్యార్థిని స్పందనపై నిందితుడు దాడి చేయడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. అప్పటి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రితో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. బాలుడిని గురువారం అరెస్టు చేసి జూనియర్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించారని ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసు నమోదులో పోలీసుల నిర్లక్ష్యం లేదన్నారు. సంఘటన చెన్నేకొత్తపల్లిలో జరిగినందున అక్కడ ఫిర్యాదు చేయాలని సూచించామని, బాలిక కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లిన వెంటనే ఎస్సై సత్యనారాయణ బాలుడిపై పోక్సో కేసు నమోదు చేశారన్నారు. బుధవారం బాలిక మృతి చెందడంతో బాలుడిపై 305 ఎస్12 ఐపీసీ సెక్షన్ చేర్చామన్నారు. నిందితుడు బాలుడు కావడంతో చట్టపర నిబంధనల మేరకే పోలీసులు నడుచుకున్నట్లు వెల్లడించారు.

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

సమావేశంలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాంతటా రహదారుల భద్రతపై సభలు, సదస్సులు నిర్వహించి తగిన అవగాహన కల్పించాలని వారు చెప్పారు. అనంత నగరంలో 23 పార్కింగ్ ప్రాంతాలను గుర్తించారు. వచ్చే నెలలోపు వీటిని అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. ఇదే క్రమంలో మరో వంద ప్రైవేటు పార్కింగ్ ప్రాంతాలను కూడా గుర్తించాలి. నగరంలో ట్రాఫిక్ పూర్తి నియంత్రణ ఉండాలన్నారు. రాప్తాడు రైల్వే బ్రిడ్జి పూర్తి అయింది. రెండు వారాల్లో ప్రారంభించి వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తామన్నారు. రామ్‌నగర్-ఆస్పత్రి వంతెన రోడ్డుపై ఆస్పత్రి వైపుగా ఎదురుగా వచ్చే వాహనాలను నియంత్రించాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా ఉన్నాయి. ఇలాంటి వాటిని తొలగించాలన్నారు.

మాదకద్రవ్యాలపై నిఘా

గంజాయి, డ్రగ్స్.. వంటి మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టేలా నిర్దేశిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాలు-గంజాయి నియంత్రణపై సమావేశం జరిగింది. నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పోలీసు శాఖ సమన్వయంతో మత్తు పదార్థాల నియంత్రణ, అనర్థాలపై అవగాహన పెంచాలన్నారు. జూనియర్ కళాశాలల నుంచి ఉన్నత విద్యా సంస్థలు దాకా పూర్తి అవగాహన కల్పించేలా విస్తృత సదస్సులు నిర్వహించాలన్నారు. డీఆర్‌ఓ మాలోల, ఎక్సైజ్ పర్యవేక్షకుడు రామ్మోహన్‌రెడ్డి, ఐబీ డీఎస్పీ రాజగోపాల్, డీఎస్పీ శ్రీనివాసరావు, డీఈఓ ప్రసాద్‌బాబు, డీవీఈఓ వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

బాధితుల ఇళ్ల వద్దకే చరవాణుల అందజేత

నగరంలోని రహమత్‌నగర్‌లో మహిళకు ఫోన్ అందజేస్తున్న కానిస్టేబుల్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: పౌరులు పోగొట్టుకున్న చరవాణులను గుర్తించి వాటిని నేరుగా యజమానులకు చేరవేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'మీ మొబైల్..మీ ఇంటికి' అనే ప్రత్యేక ప్రజాహిత కార్యక్రమాన్ని గురువారం ఎస్పీ జగదీశ్ నూతనంగా జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. జిల్లాలోని 42 పోలీస్ స్టేషన్ల పరిధిల్లో ప్రజలు పోగొట్టుకున్న రూ. 2.13 కోట్లు విలువ చేసే 1,025 ఫోన్లను యజమానుల ఇళ్ల వద్దకే ఆయా గ్రామ, వార్డులకు ప్రత్యేకంగా అధికారులు, ఆయా ఎస్సైలు వెళ్లి అందజేశారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లపై ప్రజలు చాట్‌బాట్ లేదా సీఈఐఆర్‌ల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక పోలీసు టీమ్‌లు ఏర్పాటు చేసి, ఐఎంఈఐ ఆధారిత ట్రాకింగ్, టెక్నికల్ పరిశోధన, సైబర్ విభాగం సహకారంతో ఫోన్లను గుర్తించి స్వాధీనం చేస్తున్నామన్నారు.

చాట్‌బాట్, సీఈఐఆర్ ద్వారా ఇప్పటివరకు ఫిర్యాదులు	28,428
ఇప్పటివరకు అందజేసిన ఫోన్లు	13,619
అందజేసిన చరవాణుల విలువ	రూ.26.24 కోట్లు
ఇతర రాష్ట్రాల నుంచి ఇప్పటివరకు స్వాధీనం చేసినవి	1,182
ఏపీలోని 18 జిల్లాల నుంచి స్వాధీనం చేసుకున్నవి	2,858

కాలిపై కాపీరైట్..

ఎస్కేయూ, న్యూస్‌టుడే: డిగ్రీ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కి పాల్పడుతున్న 17 మంది విద్యార్థులు గురువారం డీబార్ అయ్యారు. ఎస్కేయూ పరిధిలోని డిగ్రీ 3, 5 సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. అనంతపురంలోని ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాల కేంద్రంలో ఓ విద్యార్థిని కాలిపై కాపీ రైట్ రాసుకొని రావడంతో ఇన్విజిలేటర్ గుర్తించారు. ఆ కళాశాలలో నలుగురు, గుత్తిలోని ఎంఎస్ కళాశాలలో ముగ్గురు, హిందూపురంలోని బాలయేసు కళాశాలలో ఇద్దరు, బాలాజీ విద్యామందిర్‌లో 8 మంది విద్యార్థులను పట్టుకున్నారు. వారిని డీబార్ చేసినట్లు వివరించారు.

అప్పుల బాధతో వ్యాపారి బలవన్మరణం

నాగలింగం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: పుట్లూరు మండలానికి చెందిన ఓ వ్యాపారి అప్పుల బాధ తాళలేక మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పుట్లూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన చిల్లా నాగలింగం (46) రైతాంగంతోపాటు సీజనల్ పంటల వ్యాపారం చేసేవాడు. 2021 నుంచి 2024 సంవత్సరాల మధ్య కాలంలో చేసిన వ్యాపారంలో తీవ్ర నష్టాలు వచ్చాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటను బెంగళూరుకు తరలిస్తుండేవాడు. అక్కడ సరకు కొనుగోలు చేసిన వారు ఇవ్వాల్సిన డబ్బులు సక్రమంగా ఇవ్వకపోవడంతో రైతుల నుంచి ఒత్తిడి అధికమైంది. దానికి తోడు కుటుంబ పోషణ, పిల్లల చదువులకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పు చేశాడు. అటు వ్యాపారంలో నష్టం, పంట అమ్మిన వారు డబ్బులివ్వకపోవడం, చేసిన అప్పులు తీరకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. తరచూ కుటుంబ సభ్యులతో అప్పుల గురించి ప్రస్తావిస్తూ బాధపడుతుండేవాడు. గురువారం సాయంత్రం నాగలింగం క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు సంతానం. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఐసీపీఎస్ పీఓలకు శిశుగృహ బాధ్యతలు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అనుబంధ సమగ్ర బాలల సంరక్షణ సమితి (ఐసీపీఎస్) కార్యక్రమ అధికారులకు (పీఓ) శిశుగృహ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. వీరిద్దరికి తాత్కాలిక బాధ్యతలు అప్పగిస్తూ పీడీ అరుణకుమారి ఉత్తర్వు జారీ చేశారు. ఇన్‌ఛార్జి మేనేజర్‌గా వెంకటేశ్వరి, సోషల్ వర్కర్ బాధ్యతలను చంద్రకళకు అప్పగించారు. ఉద్యోగం నుంచి తొలగింపు గురైన దీప్తి, లక్ష్మీదేవి అక్కడి రికార్డు, దస్త్రాలు, ఇతరాత్ర వాటిని అప్పగించారు. ఈ క్రమంలో పాత సోషల్ వర్కర్ మరొక్కసారి తనదైన శైలిలో రాద్ధాంతం చేశారు. బీరువా తాళాలు, వాటిని అప్పగించే క్రమంలో తీవ్ర స్థాయిలో వాగ్వాదం చేసినట్లు తెలుస్తోంది. ఒకనొక దశలో పోలీసులకు ఫోన్ చేసి బలవంతంగా బయటకు పంపడానికి యత్నించారు. పీడీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఈ వివాదం సద్దుమణిగినట్లు సమాచారం. శిశుగృహ కేంద్రంలో ఖాళీగా ఉన్న 11 పోస్టుల భర్తీకి శుక్ర, శని వారాల్లో ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది.

కళ్యాణదుర్గం పుర ఛైర్మన్ ఎన్నికకు ఏర్పాట్లు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటన విడుదల చేసింది. గతంలో మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న తలారి రాజ్‌కుమార్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇటీవల ఆయనను పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. దీంతో తాత్కాలిక ఛైర్మన్‌గా మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఉన్న తిమ్మప్పను నియమించారు. ప్రస్తుతం పూర్తిస్థాయి ఛైర్మన్‌ను ఎన్నుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం ప్రకటన జారీ చేసింది. ఈనెల 7వ తేదీన మున్సిపల్ కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు సమావేశం చర్చించుకోవాలని, ఈనెల 11వ ఛైర్మన్‌ను ఎన్నుకోవాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. మూడు నెలల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వరకు ప్రస్తుతం ఎన్నుకోబోయే ఛైర్మన్ పదవిలో కొనసాగుతారు.

వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యం

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ద్వారా దళారీలు, మధ్యవర్తులు లేకుండా రైతులకు లాభసాటి వ్యవసాయం అందివ్వాలన్నదే ఉద్దేశం అని డీఆర్‌డీఏ పీడీ శైలజ పేర్కొన్నారు. గురువారం జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని ఉరవకొండ, గుత్తి, రాప్తాడు, కూడేరు, ఆత్మకూరు మండలాలను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసుకొని ఎఫ్‌పీఓ, ఎన్జీఓల సహకారంతో బలోపేతం చేస్తామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థకు అవసరం అయిన లైసెన్సులు, మార్కెటింగ్ వసతి కల్పనకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు, మందులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో తీసుకోవాలన్నారు. వాసన్ సంస్థ ఆధ్వర్యంలో పలు అంశాలను అందజేస్తారన్నారు. జీవనోపాధుల జిల్లా మేనేజరు గంగాధర్, ఏపీఎంలు రియాజ్, శివప్రసాద్, ఏపీఎంలు, సీసీలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

అట్టహాసంగా పారా క్రీడలు

లాంగ్‌జంప్‌లో దివ్యాంగ విద్యార్థి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సమగ్రశిక్షా ఆధ్వర్యంలో అండర్-17, అండర్-19 పారా క్రీడలు గురువారం అట్టహాసంగా జరిగాయి. జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఈ క్రీడల్లో 150 మంది బాలబాలికలు పాల్గొన్నారు. సమగ్రశిక్షా పథకం అదనపు సమన్వయకర్త శైలజ, ఉప విద్యాశాఖాధికారి మల్లారెడ్డి, క్రీడాభివృద్ధి అధికారి మంజుల ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా పోటీలు ప్రారంభించారు. పరుగు పందెం, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్ తదితర పోటీలు జరిగాయి. శైలజ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటోందన్నారు. సమగ్రశిక్షా పథకం కింద అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉల్లాసంగా హోంగార్డుల ఆటల పోటీలు

షాట్‌పుట్ పోటీలో హోంగార్డులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో హోంగార్డులకు ఆటల పోటీలు నిర్వహించారు. డిసెంబరు 6న హోంగార్డుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో భాగంగా పురుషుల విభాగానికి వందమీటర్ల పరుగు, షాట్‌పుట్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్.. మహిళా విభాగానికి 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, లాంగ్‌జంప్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ ఆటలు నిర్వహించారు. అధిక సంఖ్యలో హోంగార్డులు పాల్గొని ఉత్సాహంగా పోటీల్లో ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు ఎస్పీ జగదీశ్ అందజేయనున్నారు.

పశుగ్రాస పరిశోధనా కేంద్రంలో దొంగలు

చాకచక్యంగా పట్టుకున్న సిబ్బంది

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రెడ్డిపల్లి పశుగ్రాస పరిశోధనా కేంద్రంలో కెమికల్ క్యాన్లు చోరీ చేయడానికి వచ్చిన మహిళా దొంగలను సిబ్బంది స్థానికుల సాయంతో పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఏడీఏ సుబ్రహ్మణ్యం 370 కెమికల్ క్యాన్లను పరిశోధనా కేంద్రంలో ఉంచారు. వీటిని కొన్ని రోజులుగా దొంగలు చోరీ చేస్తూ వస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన పశుపరిశోధనా కేంద్రం ఏడీఏ రాత్రి సమయంలో వాచ్‌మెన్‌తో నిఘా ఉంచారు. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు నలుగురు మహిళా దొంగలు క్యాన్లను ఎత్తుకెళ్లడానికి రాగానే సిబ్బంది వారిని పట్టుకునేందుకు యత్నించారు. అందులో ఇద్దరిని పట్టుకున్నారు. మరో ఇద్దరు పారిపోయారు. పట్టుబడిన ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఫిర్యాదు తీసుకుని విచారణ చేపట్టారు.

భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

అనంత సాంస్కృతికం: తి.తి.దే. శ్రీవాణి ట్రస్టు నిధులతో గ్రామాల్లో భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ శాఖ సూచించింది. జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ బోయపాటి సుధారాణి ఆ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు. దేవాలయ నిర్మాణ స్థలం ఆధారంగా మందిరాలను ఏ, బీ, సీ, విభాగాలుగా విభజిస్తామన్నారు. అర్హత గల విభాగాన్ని పరిగణలోకి తీసుకుని రూ.10 లక్షలు నుంచి రూ. 20 లక్షల వరకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. స్థల యజమానులు స్థలం వివరాలు, యజమాని ఎన్‌ఓసీ (అభ్యంతరం లేని సర్టిఫికెట్)ను జతచేసి దరఖాస్తులను సహాయ కమిషనర్, జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం, అనంతపురానికి అందచేయాలని ఆమె సూచించారు.

(c) eenadu

రాయదుర్గం
•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

ఘనంగా ఘంటసాల జయంతి

ఉరవకొండ, న్యూస్‌టుడే: నేపథ్య గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని ఉరవకొండ లయన్స్‌క్లబ్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు, పండితుడు శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సభ్యులు నాగేశ్వరరావు, నిరంజన్‌గౌడ్, వెంకట, గోపాల్, లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కంది రైతుల సమస్యలపై ఆరా

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి.. తీరా కంది పంట చేతికొచ్చాక విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న రైతుల స్థితిగతులపై గురువారం అధికారులు విచారణ చేపట్టారు. 'కొనుగోళ్లు లేక.. వేదన తీరక' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవేంద్రకుమార్ స్పందించారు.

ఉద్యాన పంటలపై అవగాహన

శెట్టూరు, న్యూస్‌టుడే: రైతు చటాకుల రఘు మామిడి తోటలో గురువారం ఉద్యాశాఖ శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. మిరపతోటలు పరిశీలించి సలహాలు ఇచ్చారు. శెట్టూరు సర్పంచి కుమార్, ఉద్యానశాఖ సహాయ సంచాలకులు దేవానంద్, ఉద్యానశాఖ అధికారి గౌసియాభాను, రైతులు పాల్గొన్నారు.

అరటిలో తెగుళ్ల నివారణకు చర్యలు

బెళుగుప్ప(ఉరవకొండ): అరటిలో తెగులు ప్రారంభ దశలో ఉన్నప్పుడే నివారణకు చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం గంగవరంలో తోటలు పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులు సిఫారసు చేసిన మోతాదులోనే మందులు, ఎరువులు వేసుకోవాలని కోరారు. ఉద్యాన ఏడీ దేవానంద్, హెచ్‌వో కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: బోదపల్లి పాఠశాల వద్ద శౌచాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. **- బొజ్జప్ప, గ్రామస్థుడు**
సమాధానం: కొత్తవి నిర్మాణం చేయిస్తున్నాం.
- తిప్పేస్వామి, ఎంఈఓ.2
సమస్య: జంబుగుంపలలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ఎదుట మురుగుతో అపరిశుభ్రత నెలకొంది. **- గ్రామ యువకులు**
సమాధానం: తగు చర్యలు తీసుకుంటాం.
- లక్ష్మీశంకర్, ఏవో. – న్యూస్‌టుడే, కుందుర్పి

'సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె'

కళ్యాణదుర్గం: కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని మున్సిపల్ కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు గురువారం పుర మేనేజరుకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా పేర్కొన్నారు.

తీసుకునేవారు లేకపోవడంతో.. కొత్త రేషన్ కార్డులు వెనక్కు!

న్యూస్‌టుడే, రాయదుర్గం

నియోజకవర్గంలో 10117 మంది 'స్మార్ట్ రేషన్ కార్డులు' తీసుకెళ్లేందుకు రాకపోవటంతో అవి రద్దయ్యే అవకాశం ఉంది. పలు మార్లు అధికారులు గడవును పెంచినా లబ్ధిదారుల నుంచి స్పందన కరవైంది. ఆగస్టు 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను చౌక దుకాణాల డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే వయోవృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి వీటిని అందివ్వగా.. స్థానికంగా లేని వారి చరవాణి నంబర్లకు సైతం సమాచారాన్ని చేరవేసినా ఫలితం లేదు.

నిత్యావసరాల పక్కదారి: నియోజకవర్గంలో మొత్తం 97707 రేషన్ కార్డుల్లో ఇప్పటి వరకు 87591 స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తయింది. మిగిలిన 10117 కార్డులు పలు కారణాలతో పంపిణీకి నోచుకోలేదు. కానీ ఇప్పటి వరకు ఈ కార్డుల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ జరుగుతున్నట్లు దస్త్రాలు చెబుతున్నాయి. అంటే ప్రతినెలా సుమారు 10 వేల కార్డులకు సంబంధించిన నిత్యావసరాలు పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం, ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల్లో వీరికి రెండుచోట్ల కార్డులు ఉండటం, ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో కొన్ని కార్డులు ఉండటం, మరణించిన వారి పేరుతో స్మార్ట్ కార్డులు ఉండటం తదితర కారణాలు వీటన్నింటికి కారణమని తెలుస్తోంది.

వృద్ధుల ఇంటివద్దే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

మండలం	మొత్తం కార్డులు	పంపిణీ	పెండింగ్
రాయదుర్గం	30244	27761	2483
కణేకల్లు	19097	16580	2517
డి. హీరేహాళ్	14323	12273	2050
బొమ్మనహాళ్	18017	16185	1832
గుమ్మఘట్ట	16026	14792	1234

కార్డులు తీసుకోకపోతే రద్దవుతాయి

- నాగరాజు, తహసీల్దార్, రాయదుర్గం

స్మార్టు కార్డులను ప్రజలు తీసుకెళ్లాలి. లేకుంటే రద్దవుతాయి. ఇకపై ఈ కార్డులకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరుగదు. సంబంధిత లబ్ధిదారులు వీలయినంత త్వరగా తీటిని తీసుకెళ్లాలి.

చంద్రబాబు చొరవతో హెచ్చెల్సీకి అదనపు నీరు: కాలవ

కణేకల్లు, న్యూస్‌టుడే: అన్నదాతల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉంటుందని ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పౌరసరఫరాల డీఎం రమేష్‌రెడ్డి, ఆర్డీఓ వసంతబాబు ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదర్శభారతి సొసైటీ నిర్వహణలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బస్తా తూకం వేసి కొనుగోళ్లు ప్రారంభించారు. ★ జిల్లా రైతులు, ఆయకట్టదారులపై సీఎం చంద్రబాబుకు ఉన్న ప్రేమాభిమానాలు, చొరవతోనే తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి అదనంగా 1 టీఎంసీ నీరు విడుదలకు కృషి చేశారని కాలవ పేర్కొన్నారు. హెచ్చెల్సీ అత్యవసర మరమ్మతులలో భాగంగా గురువారం నాగేపల్లి సమీపంలో రూ.1.47 కోట్లతో నిర్మించిన డబుల్ లైన్ వంతెన శిలాఫలకాన్ని ఈఈ పార్థసారథి, డీఈ దివాకరరెడ్డితో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ★ కేజీబీవీలో రూ.41.30 లక్షలతో నిర్మించిన లైబ్రరీ, ల్యాబ్ గదులు, బాలుర ఉన్నత పాఠశాలలో రూ.15.58 లక్షలతో నిర్మించిన గదిని రూ.37.02 లక్షలతో ఆధునీకరించిన బీసీ బాలుర వసతి గృహాన్ని కాలవ లాంఛనంగా ప్రారంభించారు. తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, నాయకులు ఆనందరాజు, ఆది, బసవరాజు, సుదర్శన, రమేష్, వెంకటేష్ చౌదరి, చంద్రశేఖరగుప్తా, నరేంద్ర, జయరాం చౌదరి, గోపాల్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీ వంతెనను ప్రారంభిస్తున్న విప్ కాలవ, అధికారులు, నాయకులు

భక్తిశ్రద్ధలతో గురుదత్త జయంతి

రాయదుర్గం, ఉరవకొండ, కుందుర్పి, బొమ్మనహాళ్, వజ్రకరూరు, కణేకల్లు, న్యూస్‌టుడే: శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం శ్రీదత్త జయంతిని భక్తులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ధూప హారతి, సాయిభజన, శేజహారతి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి తాయిశ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ★ కోటలోని జంబుకేశ్వరస్వామిని కమల పుష్పాలతో అలంకరించారు. ★ ఉరవకొండలోని షిరిడీ సాయిబాబా ఆలయంలోదత్త జయంతి నిర్వహించారు. బాబా మాలధారులు ఇరుముడులు కట్టుకున్నారు. ★ బొమ్మనహాళ్ మండలం శ్రీధరఘట్టలోని గురుదత్త ఆశ్రమంలో దత్త జయంతికి ఆంధ్రా, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ★ వజ్రకరూరులోని సాయిబాబా దేవాలయంలో దత్త జయంతి నిర్వహించారు. సాయంత్రం పల్లకీఉత్సవం నిర్వహించారు. ★ కణేకల్లు మండలం కొత్తపల్లి సమీపంలోని షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. దీక్ష చేపట్టిన షిరిడీ సాయి మాలాధారులు ఇరుముడితో షిరిడీ క్షేత్రానికి పయనమయ్యారు. ★ కుందుర్పి మండలం మందుర్పమ్మ అమ్మవారు కొలువైన చారిత్రక కొండమ్మద్దట్టు గ్రామస్థులు, యువకులు గ్రామంలో ప్రదక్షిణ చేశారు. దీంతోపాటు గ్రామంలోని శ్రీరామస్వామి, వెంకటేశ్వర ఆలయం, శ్రీనరసింహస్వామి ఆలయం, శ్రీఆంజనేయస్వామి ఆలయం తదితర ప్రాంతాల్లోనూ పూజలు నిర్వహించారు.

శ్రీదత్తాత్రేయస్వామి

శ్రీధరఘట్టలో..

ఉరవకొండలో..

ప్రతిభ చూపితేనే ఉన్నతి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపితేనే ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని జ్ఞానభారతి విద్యా సంస్థల కరస్పాండెంట్ రమేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం జ్ఞానభారతి విద్యా సంస్థల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాల్లో చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీలకు 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉపన్యసించారు. పోటీల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఆర్.రుఖయ్యా ఫాతిమా ప్రథమ, టి.రామముక్తేష్ ద్వితీయ, ఎం.భవ్య తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైల, సూర్యప్రకాష్, సురేష్‌లు పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విజేతలతో కరస్పాండెంట్ రమేష్‌బాబు, ఉపాధ్యాయులు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: అమిలినేని

కన్నేపల్లి(బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం కన్నేపల్లి- బూసినముద్దం మధ్యలో వేదావతి హగరిలో వంతెన, తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో తరగతి గదులు అసంపూర్తిగా వదిలేశారని, వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని పంచాయతీలు, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో సొంత నిధులతో ఫ్రిజర్ శవపేటికలను ఏర్పాటు చేస్తామన్నారు. బీటీ ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరు అందిస్తామని తెలిపారు.

కన్నేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం గ్రామీణం: పట్టణంలో అభివృద్ధి చేసిన నగరవనాన్ని త్వరలోనే ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో వర్చువల్‌గా ప్రారంభింపజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం ఉదయం నగరవనాన్ని ఆర్డీవో వసంత్ బాబు, అటవీశాఖ రేంజర్ రామచంద్రుడు, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవితో కలిసి సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ● స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్దనున్న అన్నా క్యాంటీన్‌లో ఎమ్మెల్యేతోపాటు అధికారులు అల్పాహారం భుజించారు. అనంతరం క్రిస్మస్ వేడుకకు సంబంధించిన గోడ పత్రాలను ఆవిష్కరించి విడుదల చేశారు. ● గ్రామీణాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. అనంతపురం మార్గంలో నూతన డివిజన్ అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని(డీడీవో) ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజనల్ అధికారి నాగేశ్వరరావు, ఉపాధిహామీ ఏపీడీ రమేశ్‌నాయక్, పంచాయతీరాజ్ డీఈ రాజన్న, 11 మండలాల ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ఎంటీల సమస్యలు పరిష్కరించండి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా విభాగంలో నాలుగేళ్లుగా ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ ఉపాధ్యాయుల(సీఆర్ఎంటీ) సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు వెంకటరమణ, శివప్రసాద్, ఆదిలక్ష్మి కోరారు. గురువారం కూడేరు ఎంఈవోలు మహమ్మద్‌గౌస్, సాయికృష్ణలకు వినతిపత్రాన్ని అందించిన సందర్భంగా వారు మాట్లాడారు. సిబ్బందిని ఇతర మండలాలు, జిల్లాలకు బదిలీ చేస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: సీఆర్ఎంటీల హక్కుల సాధనకు ఉద్యమం చేపడతామని ఆ సంఘం యునైటెడ్ ఫోరం సభ్యులు జిల్లా కార్యదర్శి అమరేష్ పేర్కొన్నారు. గురువారం తహసీల్దారు మునివేలు, ఎంఈఓ మల్లికార్జునలకు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఆర్ఎంటీలు భాస్కర్, రామాంజనేయులు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మలుపులో జాగ్రత్త!

డి.హీరేహాళ్ నుంచి హెచ్.సిద్ధాపురం గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ల చెట్లు పెరగడంతో అవతలివైపు నుంచి వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మలుపులో గతంలో పలువురు గాయపడ్డారు. అయినా అధికారులు నివారణకు చర్యలు తీసుకోలేదు. మలుపుల వద్ద ముళ్లపొదలను తొలగించి కనీసం హెచ్చరిక బోర్డులైనా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

గుంతల దారిలో తీరని కష్టాలు

కూడేరు మండలం జల్లిపల్లి ప్రధాన వీధిలో ఎక్కువగా గుంతలు ఉండటంతో ప్రజల రాకపోకలకు కష్టాలు తప్పడం లేదు. ఇళ్లనుంచి వచ్చే వ్యర్థపు నీరు దారిలోకి వస్తుండటంతో బురదగా మారుతోంది. పైగా వర్షం పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. దీనిని అధికారులు గుర్తించి దారి ఆధునికీకరణ దిశగా చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కూడేరు(ఉరవకొండ)

నిర్మించారు... నిరుపయోగంగా మార్చారు

కూడేరులో రైతుల బహుళ ప్రయోజనార్థం సహకార శాఖ అధికారులు రూ.40 లక్షల నాబార్డు నిధులతో గోదాము నిర్మించి ఏడాదిన్నరగా నిరుపయోగంగా మార్చారు. కనీసం దాని ప్రయోజనాలు ఏమిటి? ఏ పంట ఉత్పత్తులు నిల్వ చేసుకోవాలి? ఇతరత్రా వివరాలు రైతులకు తెలియజేయలేదు. ఏడాదిన్నరగా నిత్యం దీనిని చూస్తున్న వారు ఇది ఏ భవనమని చర్చించుకుంటుంటారు. సంబంధిత అధికారులు గోదాము రైతులకు ఉపయోగపడేలా చూడాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, కూడేరు(ఉరవకొండ)

ప్రమాదకర స్తంభాలు మార్చాలి: ఎస్ఈ

కంబదూరు, న్యూస్‌టుడే: ప్రమాదకరంగా మారిన విద్యుత్తు ఇనుప స్తంభాల స్థానంలో నూతన సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్తు ఏడీను ఎస్ఈ శేషాద్రి శేఖర్ ఆదేశించారు. గురువారం ఉపకేంద్రంను ఎస్ఈ శేషాద్రిశేఖర్ తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. బ్యాక్ ఫీడర్ ఏర్పాటుకు స్థలం పరిశీలించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడి సోమశేఖర్, ఏఈ గంగాధర్, మండల విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ శేషాద్రి శేఖర్

నియంత్రికను ఎత్తులో ఏర్పాటు చేయాలి

రాయదుర్గం పట్టణం: మొలకాల్మూరు రోడ్డు గొల్లపల్లికి వెళ్లే ప్రాంతంలో నియంత్రికలకు గురువారం ఆవు తాకడంతో మృతిచెందింది. ఇప్పటికైనా అధికారులు నియంత్రికను ఎత్తులో ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని పలువురు కోరుతున్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్సై

కంబదూరు, న్యూస్‌టుడే: అండేపల్లిలో కంసలి అనుసూయమ్మ వృద్ధాప్యం మీదపడి గురువారం చనిపోగా.. ఆమెకు వారసులు లేకపోవడంతో ఎస్సై లోకేశ్ సొంత ఖర్చుతో హిందూ సంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు చేయించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

మహిళా సంఘం డబ్బులు వాడుకున్నారని ఫిర్యాదు!

బెళుగుప్ప, న్యూస్‌టుడే: బ్యాంకులో తీసుకున్న రుణానికి నగదు జమ చేయాలని మహిళా సంఘం సభ్యురాలికి ఇస్తే ఆమె సొంతానికి వాడుకోవడంతో విరుపాపల్లికి చెందిన మైత్రి సంఘం సభ్యులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు సభ్యురాలు రూ.1.50 లక్షలు సొంతానికి వాడుకున్నట్లు పలువురు వాపోయారు. ఆ సొమ్మును 20 రోజుల్లో చెల్లిస్తామని సభ్యురాలు హామీ ఇవ్వడంతో వివాదం సర్దుమణిగింది. దీనిపై వెలుగు సీసీ నారాయణ మాట్లాడుతూ వాడుకున్న డబ్బులు వారు తిరిగి చెల్లిస్తామని చెప్పారని తెలిపారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

'స్కౌట్' యూనిట్ ఏర్పాటు

కుందుర్పి, న్యూస్‌టుడే: అపిలేపల్లి ఉన్నత పాఠశాలలో జిల్లా స్కౌట్, గైడ్స్ జిల్లా కార్యదర్శి బొమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం 'స్కౌట్ అండ్ గైడ్స్' యూనిట్ ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం బిసి.తిమ్మప్ప తెలిపారు. దీనిద్వారా విద్యార్థుల్లో శ్రమదానం, సేవాబావం తదితరాలు అలవడుతాయన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కుందుర్పి, న్యూస్‌టుడే: కొలిమిపాళ్యం ఉన్నత పాఠశాలలో హిందీ భాష అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం సాయంత్రంలోగా దరఖాస్తులు ఎంఆర్‌సీలో అందజేయాలని ఎంఈఓ కోరారు.

స్వామిత్వ గ్రామసభ

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం వేల్పుమడుగులో స్వామిత్వ గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి తిప్పారెడ్డి, ఈఓ ఆర్‌డీ సత్యబాబు, ఏఓ భాస్కర్ బాబు, ఈఓ మున్నాఫ్ పాల్గొన్నారు.

'దూదేకులు'గా నమోదు చేయండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: దూదేకుల సామాజిక వర్గానికి చెందిన పిల్లల విద్యా ధ్రువీకరణ పత్రాల్లో 'ముస్లిం దూదేకుల' అని నమోదు చేయాలని ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు ఎంఈవో ఈశ్వరప్పకు గురువారం వినతిపత్రం ఇచ్చారు.

జూదరుల అరెస్టు

బెళుగుప్ప: స్థానిక మంగారు చెరువు వద్ద కొనసాగుతున్న జూద స్థావరంపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. రూ.10250 నగదు స్వాధీనం చేసుకుని, ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ వివరించారు.

ఇంటి వద్దకే చరవాణులు

బొమ్మనహాళ్: 'మీ మొబైల్ మీ ఇంటికి' కార్యక్రమంలో భాగంగా బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూరులో చరవాణి పోగొట్టుకున్న బాధితుల ఇళ్ల వద్దకు గురువారం ఎస్సై నబీరసూల్, శిక్షణ ఎస్సై నవీన్, ఏఎస్సై హనుమంతరెడ్డి వెళ్లి అందించారు. దీనిద్వారా ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై చెప్పారు.

యానిమేటర్ మృతికి సంతాపం

కుందుర్పి: కుందుర్పికి చెందిన వెలుగు యానిమేటర్ సజ్జల రుద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందగా.. తెదేపా మండల పరిశీలకుడు దేవినేని ధర్మతేజ, ఇతర నాయకులు నివాళి అర్పించారు.

బాల్య వివాహాల నివారణకు కృషి

కళ్యాణదుర్గం గ్రామీణం: బోరంపల్లి ప్రాథమిక పాఠశాలలో వీడియో కాన్ఫరెన్స్‌లో 'బాలల వివాహ ముక్త భారత్' వంద రోజుల ప్రధాన మంత్రి కార్యక్రమ సందేశాన్ని గురువారం విద్యార్థులకు వినిపించినట్లు హెచ్ఎం బాపూజీ పేర్కొన్నారు.

విష జ్వరంతో చిన్నారి మృతి

విడపనకల్లు, న్యూస్‌టుడే: తీవ్ర జ్వరంతో బాధపడుతూ చిన్నారి గురువారం చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన విడపనకల్లు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. విడపనకల్లు బీసీ కాలనీకి చెందిన వినోద్- వసంత దంపతుల కుమార్తె తనుశ్రీ(2)ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించారు. గురువారం సాయంత్రం అపస్మారక స్థితికి వెళ్లగా కుటుంబ సభ్యులు అత్యవసర 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.

అనారోగ్యంతో ఒకరి బలవన్మరణం

బెళుగుప్ప(ఉరవకొండ), న్యూస్‌టుడే: కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆవులెన్న గ్రామానికి చెందిన వన్నూరుస్వామి(44) ఆత్మహత్య చేసుకున్నట్లు బెళుగుప్ప పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

అమ్మానాన్నకు.. ఇదే ఆహ్వానం

నేడు మెగా పీటీఎం సమావేశం

న్యూస్‌టుడే, రాయదుర్గం: కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధనతో పాటు విద్యార్థులు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు తెలుసుకునేలా ప్రతి బడిలో సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో పాఠశాల అభివృద్ధికి ఏం చేయాలో తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటారు. దాతల సహకారంతో అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తారు. ఇందుకు ఈనెల 5న ప్రతీ పాఠశాలలో 'మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం' నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం కొన్ని నిధులు కూడా మంజూరు చేసింది. గతంలో జులై 10న పీటీఎం-2.0ను నిర్వహించిన విషయం తెలిసిందే.

విద్యార్థుల ప్రగతి నివేదికల అందజేత

రాయదుర్గం పట్టణం, మండలంలోని 79 పాఠశాలలు, కళాశాలల్లోని 14620 మంది విద్యార్థులు, తల్లిదండ్రులతో ఈ సమావేశాల ఏర్పాటుకు ఉపాధ్యాయులు ఏర్పాట్లు పూర్తిచేశారు. తల్లిదండ్రులతో పాటు సామాజిక సేవకులు, పూర్వ విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులను కూడా ఆహ్వానిస్తారు. విద్యార్థుల ప్రాజెక్టుల ప్రదర్శన అనంతరం అభ్యసన సామర్థ్యాలపై ఉపాధ్యాయులు మాట్లాడి ప్రగతి నివేదికలు అందచేస్తారు. బోధనలో అమలు చేస్తున్న నూతన పద్ధతులు, వీడియోలు, 1, 2 తరగతుల విద్యార్థుల కోసం 'జాదు పితారా మంత్ర పెట్టె', విలువల విద్య పుస్తకాలు, ఆట వస్తువులు ప్రదర్శిస్తారు. బాలికలకు మంచి, చెడు స్పర్శ తదితరాలపై సమావేశంలో అవగాహన కల్పిస్తారు. దీనిపై రాయదుర్గం ఎంఈవో-2 వెంకటరమేష్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని సూచించాం.

ఆహ్లాదం... అందనంత దూరం

● హామీలకే పరిమితమైన పార్కుల ఏర్పాటు

న్యూస్‌టుడే, ఉరవకొండ: నేటి యాంత్రిక జీవనంలో మనషులు ఆహ్లాద వాతావరణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. సమయం చిక్కినప్పుడు అలాంటి ప్రదేశంలో సేద తీరడానికి ఆసక్తి చూపుతున్నారు. ఉరవకొండ పట్టణంలో ఇలాంటి వాతావరణం లేక ఆహ్లాదం అందనంత దూరంగా మారింది. 20 కాలనీలు 40 వేల వరకు జనాభా ఉన్న పట్టణంలో ఒక్క ఉద్యాన వనం కూడా లేకపోవడం గమనార్హం. దీంతో పట్టణవాసులు పిల్లాపాపలతో కలిసి కాసేపు సేద తీరాలన్న అవకాశం లేదు. రెండేళ్ల కిందట విద్యుత్తు కార్యాలయం వెనుక అహుడా అధికారులు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోనే పిల్లలు కొందరు ఆడుకొంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

ఊరికి దూరంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్

ఏళ్లు గడుస్తున్నా పట్టింపు శూన్యం

ఉరవకొండలోని పంచాయతీకి చెందిన స్థలాల్లో పార్కుల ఏర్పాటుకు అవకాశం ఉన్నా.. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. ప్రతిసారీ స్థానిక సంస్థల ఎన్నికల ముందే నాయకులు పార్కుల ఏర్పాటు అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తారు. తదుపరి పదవులను చేపట్టాక ఐదేళ్లు వీటి ఊసే ఎత్తరు. ఉన్నతాధికారులైనా తగిన చొరవ చూపాలని వారు విన్నవిస్తున్నారు.

తగిన ఏర్పాటుకు చర్యలు

- రవిప్రసాద్, ఎంపీడీవో, ఉరవకొండ

పట్టణంలో పంచాయతీకి సంబంధించిన ఖాళీ స్థలాలను గుర్తించి పార్కుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలిస్తాం. చెరువు కట్టను అభివృద్ధి చేసి అక్కడ నడకకు అవకాశం కల్పించేలా తగిన ఏర్పాట్లకు చేస్తాం.

కోతకు గురైన హెచ్చెల్సీ గట్టు

తుంబిగనూరు వద్ద హెచ్చెల్సీ గట్టు కోతకు గురైంది. రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న హెచ్చెల్సీ డీఈ దివాకరరెడ్డి, జేఈ నరేంద్రమారుతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతంలో గట్టుకు రక్షణగా ఏర్పాటు చేసిన ఇసుక బస్తాలు ఒరిగిపోవడంతోనే గట్టు కోతకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రమాదం లేదని, చెరువు సంఘం అధ్యక్షుడు రమేష్ సహకారంతో ఇసుక బస్తాలు రక్షణగా వేయిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కణేకల్లు

పేదల కంటి వైద్యానికి భరోసా

ఉరవకొండ, బెళుగుప్ప, న్యూస్‌టుడే: పేదల కంటి వైద్యానికి లయన్స్‌క్లబ్ భరోసా ఇస్తోందని స్థానిక క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రీజియన్ ఛైర్మన్ గణేశ్‌బాబు పేర్కొన్నారు. కంటి శస్త్ర చికిత్సల నిమిత్తం గురువారం పలువురిని ప్రత్యేక వాహనంలో బళ్లారికి పంపారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శ్రీధర్, నాగేశ్వరరావు, ఆప్తాలమిక్ అధికారిణి ఉష పాల్గొన్నారు. ● బెళుగుప్ప మండలంలోని ఎర్రగుడిలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ తెదేపా నాయకుడు లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపాడు.

మహాసభ గోడ ప్రతుల విడుదల

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించే 'ఆల్ఇండియా మహాసభల' గోడ ప్రతులను పలు యూనియన్ నాయకులు గురువారం కళ్యాణదుర్గంలో విడుదల చేశారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, KALYANADURG
O.S.No. 135/2021
Between:-
Andhra Pragathi Grameena Bank, Muddinayanapalli Branch, repd. By its Manager Head office Kadapa ....**Plaintiff**
Vs
1.G.Saraswathi, 2.H.Ramanjineyulu ....**Defendants**
TO
D1
G.Saraswathi, W/o G.Anjineyulu, aged 40 years, Obulapuram Village, Kalyandurg mandal, Anantapuramu Dist.
D2
H.Ramanjineyulu, S/o H.Subbanna, aged 42 years, Obulapuram Village, Kalyandurg mandal, Anantapuramu Dist.
ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమేమనగా పై దావాలోని వాది మీ పైన బాకీ వసూలు నిమిత్తం పై దావాను పై కోర్టులో మీపై దాఖలు చేసి ఉన్నారు సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 22/12/2025 వ తేదీన వాయిదా ఉన్నది సదురు తేదీ 22/12/2025 వ తేదీన పై కోర్టులో ఉదయం 10.30 గంటల నుండి కోర్టు ముగియులోపన ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరై సదురు దావా పై ఆక్షేపణలు తెలియజేసుకోవచ్చును. లేనియెడల మీ పరోక్షమును పై దావా తీర్మానించబడును.
G.RAMGOPAL, Advocate, Anantapuramu

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

భక్తిశ్రద్ధలతో దత్తజయంతి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి, గుత్తిఆర్.ఎస్, చెట్నేపల్లిలలోని శిరిడీ సాయి బాబా ఆలయాల్లో గురువారం దత్తజయంతిని భక్తులు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయుడి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చారు.

ప్రత్యేక అలంకరణలో దత్తస్వామి

వైభవంగా ఆకాశ దీపోత్సవం

దీపాన్ని తీసుకొస్తున్న అర్చకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రసిద్ధి చెందిన చింతలరాయుని ఆలయంలో గురువారం వైభవంగా ఆకాశదీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల వెంకటరమణస్వామి, ఆనందవల్లి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఎదుట ఉన్న ధ్వజ స్తంభంపై ఆకాశదీపోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. దీపోత్సవాన్ని చూసేందుకు పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో పాత బస్టాండు ఏరియాలో చికెన్ సెంటర్ల రోడ్డులో కల్వర్టుకు రంధ్రం పడింది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరమ్మతులు చేయించాలి.- ఎర్రిస్వామి.

సమాధానం: కొత్త కల్వర్టు నిర్మాణం తొందరలో మొదలవుతుంది - యోగనందా, మౌలిక వసతుల కార్యదర్శి, ఇన్‌ఛార్జి 19వ సచివాలయం. – న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

కూలుతున్నా పట్టించుకోరేం?

మున్సిపల్ గదుల పైకప్పు స్లాబ్ పాడైపోయింది ఇలా..

శిథిలావస్థలో పురపాలిక దుకాణాలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : షాపింగ్ గదులకు మున్సిపల్ అధికారులు సంవత్సరాల తరబడి మరమ్మతులు చేయకపోవడంతో అద్దెకు ఉంటున్న వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. గదుల్లో కొన్ని భాగాలు తరచూ కూలుతుంటే దినదినగండంగా ఉంటోందని వారు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు 40 ఏళ్ల కిందట కూరగాయల మార్కెట్‌లో 40 దాకా వ్యాపార దుకాణాలను నిర్మించారు. వాటికి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడంతో స్లాబులు పెచ్చులూడటంతో పాటు, కూలుతున్నాయి. కొన్నిసార్లు వ్యాపారులు, కొనుగోలుదారులు ప్రమాదాల నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. ఇప్పటికైనా పురపాలిక అధికారులు మరమ్మతులు చేయాలని వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

రాయలసీమలో అత్యధికంగా ఇక్కడే..

సీమలోని మున్సిపాలిటీల్లో గుంతకల్లులో మాత్రమే అత్యధికంగా దుకాణసముదాయాలు ఉన్నాయి. ఇక్కడ 414 వరకు గదులున్నాయి. వాటికి వ్యాపారులు అద్దెలు చెల్లిస్తున్నా రక్షణ గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రైవేటు గదులు లభించక, గత్యంతరం లేక ఇక్కడ ఉంటున్నామని వ్యాపారులు వాపోతున్నారు. అద్దెల ద్వారా పురపాలికకు ఏటా రూ. 1.50 కోట్ల ఆదాయం వస్తోంది. మార్కెట్‌లోనివే కాకుండా పాతబస్టాండులో ఉన్న వాటి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎప్పుడు కూలిపోతాయనే భయంతో కొందరు అద్దెకు తీసుకోలేదు. ఫలితంగా ఇవి వృథాగా ఉన్నాయి. దాదాపు 150 గదుల పరిస్థితి అధ్వానంగా ఉంది.

మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం

గదులను పరిశీలించి అవసరమైన వాటికి మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. పడిపోతున్న వాటి రక్షణకు చర్యలు చేపడతాం. వెంటనే పరిశీలించి బలహీనంగా ఉన్న గదుల వివరాలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరుకు కృషి చేస్తాం.

- ఇంతియాజ్, ఈఈ.

నీటి ఉపరితల ట్యాంకుల పరిశీలన

గుంతకల్లు, న్యూస్‌టుడే : స్థానిక మున్సిపాలిటీలోని మండీబజార్, బాగ్యనగర్‌లోని నీటి ఉపరితల ట్యాంకులను జేఎన్టీయూకు చెందిన నిపుణులు గురువారం పరిశీలించారు. ఈ ట్యాంకులను 40 సంవత్సరాల కిందట నిర్మించారు. గత నెలలో మండీబజార్‌కు చెందిన ట్యాంకు పైకప్పు కూలింది. ట్యాంకులో పటిష్ఠత లేకపోవడంతో కూలిందేమోనన్న అనుమానంతో తనిఖీలు నిర్వహించి, ట్యాంకు పటిష్ఠతను ప్రయోగశాలలో పరీక్షలు చేసి త్వరలో నివేదిక ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, ఈఈ ఇంతియాజ్ పాల్గొన్నారు.

లోకో రన్నింగ్ స్టాఫ్ ఉద్యోగుల నిరసన

ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

గుత్తి, న్యూస్‌టుడే: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ గుత్తిలో లోకో రన్నింగ్ స్టాఫ్ ఉద్యోగులు గురువారం ఆందోళన చేశారు. 8గంటల పనికి బదులుగా అధికారులు ఎక్కువ పని గంటలు చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైలేజీలో ఆదాయ పన్నును రద్దు చేయాలన్నారు. వరుసగా లైన్‌మీద విధులను నాలుగు రోజులపాటు నిర్వహించలేమని వివరించారు. విశ్రాంతి లేకుండా పనులు చేయడం ఇబ్బందిగా ఉందని వాపోయారు. కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, హక్, సీఐటీయూ నాయకులు నరసింహులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు గురువారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాడిపత్రిలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతుండేది. బుధవారం ఇంటి నుంచి వెళ్లిపోవడంతో బంధువుల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. చివరికి పోలీసులను ఆశ్రయించారు. విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

భర్త వేధింపులపై భార్య..

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన అశ్విని అనే వివాహిత తన భర్త హరికృష్ణ వేధిస్తున్నాడని గురువారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తన భర్త గత రెండు నెలల నుంచి అనుమానంతో వేధింపులకు గురి చేశాడు. తనతో పాటు తన తండ్రిపై హరికృష్ణ దాడి చేసి గాయపరిచాడని పోలీసుస్టేషన్‌లో ఆశ్రయించానని వివరించింది. ఈ సంఘటనపై విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: కనంపల్లి గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసరెడ్డి అనే యువకుడు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. నార్పల మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన ఇతను ద్విచక్ర వాహనంపై పామిడి వైపుకు వెళ్తుండగా అదుపు తప్పి కిందపడటంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయరాం అన్నారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బారును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి స్థలాలు కేటాయించాలని, ఇళ్లను నిర్మించి ఆదుకోవాలంటూ ప్రజలు ఎమ్మెల్యేకు వినతిపత్రాలను అందజేశారు. వివిధ రోగాలతో ఇబ్బంది పడుతూ ప్రభుత్వ సాయం కోరిన 54 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 28.02 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, తెదేపా నాయకులు హనుమంతు, మస్తాన్ యాదవ్, శివన్న, మహమ్మద్ బాషా, సద్దాం, అంజలి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధి కార్యాలయం ప్రారంభం

గుంతకల్లు పట్టణం, : డివిజన్ స్థాయిలో ప్రజలకు మంచి సేవలను అందించడానికి సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా డివిజన్ అభివృద్ధి అధికారి(డీడీవో) కార్యాలయాలను తీసుకొచ్చారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గుంతకల్లులో గురువారం ఎమ్మెల్యే, రాష్ట్ర క్షత్రియ సంక్షేమ శాఖ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడుయాదవ్ ముఖ్య అతిథిలుగా హాజరై డీడీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. తెదేపా మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ఆర్డీవో శ్రీనివాస్, ఎంపీడీవోలు, నాయకులు పాల్గొన్నారు.

భూగర్భ మురుగు కాలువలను బాగు చేస్తాం

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతకోట కాలనీలో ఉన్న ప్రధాన మురుగు కాలువతో కొన్నేళ్లుగా స్థానికులు అవస్థలు పడ్డారు. కాలనీవాసులు నంద్యాల రోడ్డుకు వెళ్లేందుకు చుట్టేసుకుని పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రూ.4 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గాంధీకట్ట వద్ద శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థను బాగు చేసేందుకు పనులను ప్రారంభించామని వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివ రామకృష్ణ, డీఈ రాంప్రసాద్, టీడీపీ సుజాత, ఏఈ తేజ, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు శరాని అరుణ, శెక్షావలి, పాతకోట ఇన్‌ఛార్జి బబ్లూ తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగ భద్రత కల్పించాలని సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు కోరారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉద్యోగ భద్రతను, జీతాలను పెంచాలని కోరారు. సీఆర్‌టీలను విద్యాశాఖలో విలీనం చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అనారోగ్యం, ప్రమాదవశాత్తు మరణిస్తే ఉద్యోగులకు రూ.10లక్షలు బీమా ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్‌టీల ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర కుమార్, కార్యవర్గ సభ్యులు గంగానాయక్, సువర్ణ, విద్యాబాయ్, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల ఆందోళన

గుత్తి: పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందంటూ సీసీఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయకుండా నిరాకరిస్తుండటంతో గురువారం గుత్తిలో రైతులు రోడ్డెక్కారు. గుత్తి వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం నుంచి రైతులతో సీసీఐ అధికారులు కొనుగోళ్లను ప్రారంభించడంతో పెద్దవడుగూరు, యాడికి, పామిడి మండలాలకు చెందిన రైతులు పండించిన పత్తితో వచ్చారు. పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని కొనుగోలు చేయబోమని చెప్పడంతో రైతులు యార్డు ఎదుట ఉండే గుత్తి-పత్తికొండ రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. రైతులతోపాటు సీపీఎం కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. పత్తిని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనను విరమింపజేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు రేణుక, నిర్మల, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులు

గుత్తి, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్టీయూ ఉపాధ్యాయుల సంఘం సమావేశమై గుత్తి ఎస్టీయూ నూతన కమిటీని ఎన్నిక చేసుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా కొలంబస్‌బాబు, అధ్యక్షుడిగా నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శిగా చిన్నరామాంజనేయులు, కోశాధికారిగా కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ప్రసాద్,వెంకటరమణయ్య వ్యవహరించారు. సంఘం ఉపాధ్యాయుల తరఫున ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడతాయని నాయకులు పేర్కొన్నారు. మండలంలో యూనియన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

వైభవంగా అశ్వర్థనారాయణ స్వామి కల్యాణం

పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రసిద్ధి చెందిన అశ్వర్థ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. నారాయణ స్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయాల్లో అభిషేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అశ్వర్థనారాయణస్వామి, శ్రీదేవి, భూదేవి, శ్రీభవానీశంకరస్వాములను వేద పండితులు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణం ఘనంగా జరిపించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు పల్లకి సేవ నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు ఆసుపత్రి భవనం ప్రారంభం

పెద్దవడుగూరు: పెద్దవడుగూరులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాన్ని శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి తెలిపారు. భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. ఎమ్మెల్యే చొరవతో భవనాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైందన్నారు.

వేర్వేరు చోట్ల ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె సమీపంలోని జాతీయ రహదారిపై ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 10 ట్రాక్టర్లను గురువారం పట్టుకున్నట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలిపారు. పెన్నానది నుంచి ట్రాక్టర్ల ద్వారా అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా సీఐతో పాటు ఎస్సై గౌస్‌బాషా, శిక్షణ ఎస్సై సురేంద్రబాబు పోలీసు సిబ్బంది దాడులు చేశారు. వాటిని స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు.

శింగనమల(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: మండల పరిధిలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ కౌలుట్లయ్య స్పష్టం చేశారు. గురువారం తరిమెల గ్రామ శివార్లలోని పెన్నానదిలో ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మండల పరిధిలో ఇల్లు నిర్మించుకునే ప్రజలు సంబంధిత అధికారుల నుంచి అనుమతి పత్రాలు తీసుకుని తరలించాలని సీఐ తెలిపారు.

లాడ్జిపై పోలీసుల దాడి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో గుత్తిరోడ్ సమీపంలో ఓ వ్యభిచార గృహంపై పోలీసులు దాడిచేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సీఐ పుల్లయ్య తెలిపిన వివరాల మేరకు గుత్తిరోడ్ సమీపంలో ఉన్న జే గ్రాండ్ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో దాడిచేసి భీమవరానికి చెందిన ఒక మహిళ, కర్నూలుకు చెందిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో యువకుడు పరారైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

సాగునీటి కాలువ బాగు చేయరూ!

గుంతకల్లు-గుత్తి వర ప్రదాయినిగా ఉన్న ఎర్ర తిమ్మరాయ చెరువు సాగునీటి కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదు. చెరువు కింద దాదాపు 5వేల ఎకరాల ఆయకట్టు పైగానే ఉంది. కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగి, రాళ్లు అడ్డుగా పడి ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడి రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాలువల్లో పూడిక, పిచ్చిమొక్కలు, రాళ్లు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

రోడ్డు కంపోస్టు యార్డుగా మారుతోంది!

పాతగుంతకల్లుకు చెందిన బైపాస్‌రోడ్డు (కొనకొండ్ల రోడ్డు) ప్రస్తుతం కంపోస్టు యార్డుగా మారింది. గుత్తి నుంచి పాతగుంతకల్లు గుండా వెళ్లే జాతీయ రహదారికి, అనంతపురం రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఈ రోడ్డు చెత్తచెదారంతో నిండుకుంది. ఇళ్లలోని చెత్తను తెచ్చి రోడ్డులో పడేస్తున్నారు. ముందే మట్టిరోడ్డు, దానికి తోడు చెత్త ఉండడంతో వాహనాలు వెళ్లే సమయంలో విపరీతంగా దుమ్ము రేగుతోంది. వెనకవెళ్లే వచ్చే వాహనదారులకి దుమ్ము కారణంగా రోడ్డు సక్రమంగా కనిపించక ప్రమాదాలకు గురౌతున్నారు. పురపాలిక అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. –న్యూస్‌టుడే, గుంతకల్లు

సీసీరోడ్డుకు నెర్రెలు

గుంతకల్లులోని మొదినాబాదు నాయీబ్రాహ్మణ కాలనీలో సీసీరోడ్డుకు నెర్రెలొచ్చాయి. కాలనీలో 70 కుటుంబాలు దాకా ఉన్నాయి. కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లు శిథిలావస్థకు చేరి మధ్యలో నెర్రెలుబారి పిచ్చిమొక్కలు మొలిచాయి. కాలనీలో ఉన్న అన్నీ వీధుల్లో సీసీరోడ్లుకు నెర్రెలుబారాయి. మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని స్థానికులు తెలిపారు.

–న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

దిమ్మె సరే.. నియంత్రికేదీ?

లోఓల్టేజీ సమస్యతో కాలనీవాసులు ఇబ్బంది పడుతుంటే సమస్యను పరిష్కరించడానికి అధికారులు విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేయడానికి రాతి దిమ్మెను నిర్మించారు. కానీ నియంత్రికను ఏర్పాటు చేయలేదు. ఫలితంగా పట్టణంలోని హౌసిన్‌బోర్డు కాలనీలో లోఓల్టేజీ సమస్య వెంటాడుతోంది. వెంటనే అధికారులు నియంత్రికను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, గుంతకల్లు

ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని మండల స్థాయి స్టాక్‌పాయింట్‌ను గురువారం డిప్యూటీ కలెక్టర్ రామమోహన్ తనిఖీ చేశారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన ఆయన గోదాముకు వెళ్లి అక్కడ నిల్వ ఉన్న బియ్యాన్ని చూశారు. అలాగే చక్కెర నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాకు రిజిస్ట్రర్‌లను తనిఖీ చేశారు. డీలర్లకు కచ్చితమైన తూకాలతో బియ్యం ఇవ్వాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే తూకాల్లో తేడాలు రాకూడదన్నారు. తహసీల్దారు పుణ్యవతి తదితరులు పరిశీలించారు.

గ్రామస్థుల సహకారంతో పాఠశాలకు భోజన షెడ్డు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మండలంలోని గుత్తిఅనంతపురంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు సరైన గది లేక అవస్థలు పడుతుండేవారు. ఇక్కడి పాఠశాలలో స్థలం ఉన్నా, తినడానికి సరైన వసతి లేదు. గ్రామస్థుల దృష్టికి ఈవిషయాన్ని తీసుకెళ్లడంతో వారు స్పందించి రూ.1.5లక్షలు వెచ్చించి రేకుల షెడ్డు నిర్మించారు. సమస్య తీరిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిదంబరరెడ్డి తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు కొంత డబ్బు వెచ్చించి ప్రహరీ నిర్మించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల కృషి ఎనలేనిదని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు.

నూతనంగా నిర్మించిన షెడ్డు

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తితాలూకాలోని పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఉప ఖజానా అధికారి సురేశ్‌బాబు కోరారు. గురువారం స్థానిక పెన్షనర్ల భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుంచి ఫిబ్రవరి 28 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఇవ్వలేని పక్షంలో పెన్షన్లు నిలుపుదల చేస్తామన్నారు. ధ్రువీకరణ పత్రాలు పెన్షనర్ల, ఖజానా కార్యాలయాల్లో ఇవ్వాలని సూచించారు.

పబ్లిక్ ప్రకటన

చలువడి కరుణ ప్రియదర్శిని అనే నాకు సంబంధించిన పాస్ పోర్టు బుక్ గుత్తి RTC పరిసర ప్రాంతంలో పోయినది కావున దొరికిన వారు క్రింద ఫోన్ నంబరుకు తెలుపవలసినదిగా కోరుచున్నాను.
పాస్ పోర్టు No:- 88274181
Cell No:- 7801050160, 9515150160

బండల వ్యర్థం... ప్రాణాలతో చెలగాటం!

చుక్కలూరు క్రాస్ వద్ద నాపరాళ్ల వ్యర్థాలు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి ప్రాంతంలో ప్రధాన నగరాలకు వెళ్లే జాతీయ రహదారులపై నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇలా రద్దీగా ఉన్న ప్రధాన రహదారుల పక్కనే నాపరాళ్ల వ్యర్థాలు పడేస్తుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నాపరాళ్ల పరిశ్రమల్లో వచ్చిన వ్యర్థ బండలను దారుల పక్కనే పడేస్తున్నారు. ప్రతి రోజు ట్రాక్టర్లలో తీసుకొచ్చి వేయడం పరిపాటిగా మారింది. భారీ వాహనాలతో పాటు గ్రామాల ప్రజలు ఉదయాన్నే ఉపాధి నిమిత్తం వెళ్తుంటారు. ఆదమరిచి రోడ్డు పక్కకు వెళ్తే ప్రమాదం జరిగే అవకాశముంది.

ప్రధానంగా ఇక్కడే..

● తాడిపత్రి పరిసరాల్లోని చుక్కలూరు క్రాస్ వద్ద తాడిపత్రి-గుత్తి జాతీయ రహదారిపై వందలాది ట్రాక్టర్ల వ్యర్థాలను పడేశారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినపప్పుడు రోడ్డు పక్కకు వెళ్లారంటే అంతే! అధికారులు స్పందించి రోడ్డుపక్కన వ్యర్థాలను పడేయకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

● తాడిపత్రి-బుగ్గ జాతీయ రహదారిలో ఉన్న సజ్జలదిన్నె గ్రామం వద్ద రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలను పడేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అవి రోడ్డు పైకి చేరి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు.

● తాడిపత్రిలోని పప్పూరు రోడ్డులోనూ ఇదే పరిస్థితి. నాపరాళ్ల వ్యర్థాలతో పాటు, గ్రానైట్ బండల వ్యర్థాలను కూడా అక్కడే వేస్తున్నారు. ఇక్కడ సమస్య మరింత ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ఆయా అధికారులు వాటిని తొలగించి సమస్య లేకుండా చూడాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

పరిశీలించి తొలగిస్తాం

చుక్కలూరు, సజ్జలదిన్నె, నందలపాడు గ్రామాల పరిధిలో రహదారులపై పడేసిన వ్యర్థాలను ఆయా పరిశ్రమల యజమానులతో మాట్లాడి శుభ్రం చేయిస్తాం. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రోడ్డుపైన వ్యర్థాలను పడేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడా జారీ చేస్తాం.

-శివగంగాధర్‌రెడ్డి, గ్రామీణ సీఐ తాడిపత్రి

ఆక్రమణల తొలగింపులో అభ్యంతరం

తాడిపత్రి: పట్టణంలోని పాతకోట కాలనీలో గాంధీకట్ట నుంచి నంద్యాల రోడ్డు వరకు ఉన్న ప్రధాన మురుగు కాలువపై సీసీదారి వేసేందుకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే శ్రీరాములపేటలో ఉన్న నేషనల్ పాఠశాల కాలువపైన ఉన్నందున మున్సిపల్ అధికారులు వాటిని తొలగించారు. దీంతో ఆ స్థల యజమాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగిస్తారని అధికారులను ప్రశ్నించారు. పాఠశాలలో ఉన్న నిర్మాణాలను తొలగించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. దీనిపై పట్టణ ప్రణాళికాధికారిని సుజాతను వివరణ కోరగా.. కాలువపై ఆక్రమించిన వాటిని పరిశీలించి తొలగించామని, 15 రోజులకు ముందే మార్కింగ్ చేశామని తెలిపారు. వారం రోజుల కిందటే సమాచారం అందించినట్లు ఆమె తెలియజేశారు.

చోరీ గురైన చరవాణులు అందజేత

బాధితుడికి చరవాణి అందించిన పోలీసులు

శింగనమల(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: మండల పరిధిలో పలు గ్రామాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సీఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు 'మీ మొబైల్.. మీ ఇంటికి' కార్యక్రమంలో భాగంగా సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తే రికవరీ చేసి ఇళ్ల వద్దకి వచ్చి అందిస్తున్నామని సీఐ తెలిపారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గుత్తి: గుత్తి, బాచుపల్లి, వన్నెదొడ్డిలకు చెందిన ఆరుగురు పోగొట్టుకున్న చరవాణులను గురువారం పోలీసులు అందించారు. సీఐ రామారావు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలు పోగొట్టుకున్న చరవాణులను పత్తాచేసి ఇచ్చారు. కానిస్టేబుళ్లను బాధితుల ఇళ్లవద్దకు పంపి అప్పగించారు. తాము పోగొట్టుకున్న రూ.లక్షలు విలువైన చరవాణులను పోలీసులు తమకు అప్పగించడం పట్ల బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-I Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant Kasumurthi Lokesh, S/o Ramachandraiah, R/o D.No.3/50, Gummanurukottala Village, Chippagiri Mandal, Kurnool District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Ananthapuram District Registration, Gunthakallu Sub Registration, Gunthakallu Mandal, Gunthakallu Village, in Sy.No.355, Residential Area, Ward No.6, Near Door No. 6/610, out of an extent of Ac. 2.35 cents, in it Plot Nos. 39, 40 covering an extent of 140 sq.yards of site, measuring East - West 42 feet or 12.80 meters, North - South 30 feet or 9.14 meters, bounded by **East:** 20 feet wide Road, **West:** Land of J.P. Gopal, **North:** Site in Plot No. 38, **South:** Site in Plot No. 41

Sd/- M.S.S. PRASAD
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

(c) eenadu

అనంతపురం

డీడీఓ నూతన కార్యాలయం ప్రారంభం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: పంచాయతీరాజ్‌లో నూతనంగా సృష్టించిన డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీఓ) కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. అనంతపురం గ్రామీణ పంచాయతీ పరిధిలోని సచివాలయం-2లో పై అంతస్తులో ఈ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని జడ్పీ ఉప సీఈఓ వెంకటసుబ్బయ్య, డీడీఓ నాగరాజునాయుడు, డీడీఓ నాగిరెడ్డిలు, పంచాయతీరాజ్ డీఈఈ లక్ష్మీనారాయణ, గ్రామీణ ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీఓ సబ్బులు ఆదినారాయణమ్మ, ఆశాజ్యోతి, ఎంపీడీఓ దివాకర్, ఏఓ నాందారయ్య పాల్గొన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డీడీఓ కార్యాలయాలను ప్రారంభించారు.

13న బీఎస్ఎన్ఎల్ లోక్‌అదాలత్

అరవిందనగర్ (అనంతపురం): జిల్లాలో వివిధ కోర్టుల్లో డిసెంబరు 13న (శనివారం) నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్ నందు క్లెయిమ్ చేసిన బీఎస్ఎన్ఎల్ ల్యాండ్ ఫోన్, ఎఫ్‌టీటీహెచ్ ఫోన్ వినియోగదారులకు వారి బకాయిలను తగిన రాయితీతో చెల్లించేందుకు సంస్థ వీలు కల్పించింది. ఈ విధంగా క్లెయిమ్ చేసిన ఫోన్ వినియోగదారులకు న్యాయసేవాధికార సంస్థల ద్వారా నోటీసు జారీ చేశారు. కోర్టుకు హాజరుకాకుండా ముందుగా డిసెంబరు 13లోపు వారి బకాయిలు చెల్లించవచ్చని సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ముజీబ్ పాషా తెలిపారు. సమస్యను పరిశీలించిన అనంతరం తగిన రాయితీ సదరు వినియోగదారులు పొందవచ్చన్నారు. 94404 08226, 94415 53313 ఈ మొబైల్ ఫోన్ నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన ఫోన్ బకాయిదారులకు సూచించారు.

బతుకు పాఠం..

కనుసెప్పలు మూత పడితే కాలం జో కొడుతుంది. కష్టపడితే ముందుకెళ్లే కాలం జై కొడుతుంది. ఈ తత్వాన్ని ఒంటబట్టించుకున్నారు అనంతపురం సాయినగర్‌కు చెందిన నాగభూషణం. శ్రమించే మనసుండాలేగానీ ఎక్కడైనా ఉపాధి దొరుకుతుందని నిరూపిస్తున్నారు. వయసులో ఉన్నప్పుడు ప్రైవేటు ఉద్యోగాలు చేశారు. వయసు పైబడ్డాక చిన్న చిన్న హోటళ్లలో పనిచేశారు. సరైన వేతనాలు రాక వినూత్నంగా ఆలోచించారు. 69 ఏళ్ల వయసులో సొంతంగా శొంఠి కాఫీ, టీ తయారు చేసి సైకిల్‌పై తిరుగుతూ విక్రయం ప్రారంభించారు. అవి పెట్టుకోవటానికి సైకిల్ వెనుక చిన్న స్టాండ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. వర్షం వచ్చిన సమయాల్లో అవి తడవకుండా పైభాగం ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 5 నుంచి 9 వరకు, మళ్లీ సాయంత్రం 4 నుంచి 7 వరకు సాయినగర్, సప్తగిరి సర్కిల్, కమలానగర్, ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం కలిపి 200 వరకు టీ, కాఫీ కప్పు రూ.7లతో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలా రోజుకు రూ.1400 సంపాదిస్తున్నారు. అందులో రూ.400 వాటి తయారీ ఖర్చు పోను రూ. 1000 వరకు మిగులుతుందన్నారు. ఇంకేం సైకిల్ తొక్కినందుకు ఆరోగ్యం, టీ, కాఫీ అమ్ముతూ వ్యాపారం.. ఇలా జీవితం హాయిగా సాగుతోందంటున్నారు. - **న్యూస్‌టుడే, అనంతపురం (కమలానగర్)**

గుర్తింపు నంబరుతో తంటా!

1800 మంది గృహ లబ్ధిదారుల పరిస్థితి ప్రశ్నార్థకం

న్యూస్‌టుడే, తపోవనం (అనంత గ్రామీణం)

సొంతింటి కల నెరవేర్చ ప్రభుత్వం దానికి ఎన్ని పథకాలు అమలు చేసినా కొందరికి దరిచేరడం లేదు. గత ప్రభుత్వ హయాంలో అనంతపురం అర్బన్, గ్రామీణ మండలంలోని 1800 మంది లబ్ధిదారుల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి.. అన్న చందంగా మారింది.

అనంతపురం గ్రామీణ మండలం కొడిమి, కామారుపల్లి గ్రామాల్లో వేల మందికి పేదలకు పట్టాలు మంజూరు చేశారు. భూముల సేకరణలో పరిహారం ఇవ్వలేదన్న కారణంగా కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు. పేదలకు పట్టాలిచ్చి, గుర్తింపు సంఖ్యను కేటాయించి ఇళ్లు మంజూరు చేసినట్లు లెక్కల్లో రాసుకున్నారు. ఆయా స్థలాల్లో ఇళ్లను నిర్మించుకోవడానికి వెళ్తున్న 1800 మంది లబ్ధిదారులను భూమి యజమానులు అడుగు పెట్టకుండా అడ్డుకుంటున్నారు.

● 2020, 21 సంవత్సరాల్లో వారికి పట్టాలు మాత్రం జారీ చేశారు. ఇళ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్నా వారికి ప్రత్యామ్నాయంగా మరోచోట స్థలం మంజూరు చేయలేదు. ఈలోగా ప్రభుత్వం మారింది. ఇళ్లు లేని పేదలందరికీ మంజూరు చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దరఖాస్తు చేసుకోవడానికి సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా తిరస్కరణకు గురవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వారికి ఇళ్లు మంజూరైనట్లు అంతర్జాలంలో చూపించడమే ప్రధాన కారణం. కేంద్ర కమిటీ నిర్ణయం తీసుకుని అంతర్జాలంలో తొలగిస్తే తప్ప వీరికి ఇళ్లు మంజూరయ్యే పరిస్థితి కనిపించడం లేదు.

కేంద్ర కమిటీ తొలగిస్తేనే అవకాశం

అనంతపురం అర్బన్, గ్రామీణంలో 1800 మంది లబ్ధిదారుల పరిస్థితి ఎటూ కాకుండా ఉంది. గతంలో వారికి ఇళ్లు మంజూరు చేసి గుర్తింపు సంఖ్య కేటాయించడం వల్ల కొత్త ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది.

- శ్రీమన్నారాయణ, హౌసింగ్ డీఈఈ

అద్దెలు చెల్లించలేకపోతున్నాం

గతంలో మాకు ఇచ్చిన పట్టాలు ఎందుకూ పనికి రాలేదు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూములకు అధికారులు పట్టాలిచ్చారు. అక్కడికి వెళ్తే స్థలంలోని రానీయకుండా యజమానులు అడ్డుపెట్టనీయకుండా అడ్డుకున్నారు. ఇపుడు సచివాలయం చుట్టూ తిరుగుతున్నాం. మా దరఖాస్తు తిరస్కరిస్తున్నారు. గతంలో ఇల్లు మంజూరైనట్లు చూపించడమే అందుకు కారణం. కూలి చేసుకుని జీవిస్తున్న మాకు అద్దె భారంగా మారింది. గతంలో మాకు ఇళ్ల మంజూరైనట్లు అంతర్జాలంలో నమోదు అయినందున వల్లే కొత్త ఇల్లు మంజూరుకు అభ్యంతరాలు చెబుతున్నారు.

- రాములమ్మ, రిజ్వానా, పాపంపేట

నృత్య దర్శకుడిని అభినందించిన కలెక్టర్

అనంత సాంస్కృతికం: స్థానిక అరవింద నృత్య శిక్షణాలయం వ్యవస్థాపకుడు, నృత్యదర్శకుడు సురేశ్‌కు ఇటీవల అమెరికా బోస్టన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. 36 ఏళ్లుగా కళారంగంలో ఎనలేని సేవలు అందించి లెక్కకు మించి అవార్డులు అందుకున్న నేపథ్యంలో గ్లోబల్ యూనివర్సిటీ ఆఫ్ బోస్టన్, అమెరికా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ సంయుక్త నిర్వహణలో ముంబయిలో డాక్టరేట్ అందించి సత్కరించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆనంద్ సురేశ్‌ను తన ఛాంబర్‌కు పిలిపించి ఘనంగా సత్కరించారు. సురేశ్ సేవలపట్ల డాక్టరేట్ రావడం జిల్లా ప్రజలు గర్వించదగ్గ విషయంగా ప్రశంసించారు.

ఇళ్లను కూల్చొద్దు: సీపీఎం

ఆర్కే నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం నగరం కమలానగర్ డీసీఎంఎస్ కార్యాలయం వద్ద గత యాభై ఏళ్లుగా పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, వాటిని కూల్చడం సమంజసం కాదని సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి కమలానగర్‌లో బాధితులను కలిసి వారి సమస్యను తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయంగా తమకు స్థలాలు చూపమని బాధితులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

అకడమిక్ కన్సల్టెంట్లను నియమించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అకడమిక్ కన్సల్టెంట్లను నియమించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. యూటీఎఫ్ నాయకులు గురువారం డీఈవో ప్రసాద్‌బాబుకు వినతి పత్రం సమర్పించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి, ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో కన్సల్టెంట్లను నియమించాలని కోరారు. తాడిపత్రి, గార్లదిన్నె, పెనకచర్ల తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. అలాంటి పాఠశాలల్లో వాలంటీర్లను నియమించాలన్నారు.

'భూకబ్జాదారుల్ని ప్రశ్నిస్తే రౌడీషీట్ తెరుస్తారా?'

శ్రీనివాస్‌నగర్: ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అక్రమార్కులకే పోలీసు అధికారులు అండగా నిలపడటం అన్యాయం, అక్రమం.. ఇలాంటి వారిని ప్రశ్నిస్తే రౌడీషీటు తెరుస్తారా? అని బహుజన రాజకీయ పార్టీల నాయకులు ఆక్రోశించారు. గురువారం బహుజన పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జడ్జీ క్రిష్టప్ప మాట్లాడుతూ.. అనంత రెవెన్యూ డివిజన్ పరిధిలోని హెచ్చెల్సీ కాలువ కింద వంకపోరంబోకు స్థలాన్ని కొందరు ఆక్రమించారు. పది సర్వే నంబర్ల పరిధిలో 50 ఎకరాలకుపైగా కబ్జా చేశారు. బహుజన పార్టీ సారథ్యంలో 93/2 సర్వే నంబరులో 2 ఎకరాల్లో పేదలకు గుడిసెలు వేశారన్నారు. దీనికి మూడో పట్టణ సీఐ శాంతిలాల్ జైభీమ్‌రావ్ భారత్ పార్టీ కార్యదర్శి రామాంజినేయులుపై రౌడీ షీటు తెరవడం అన్యాయమన్నారు. ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రిలేదీక్ష చేస్తున్న బహుజన సంఘాల నాయకులు

గ్లోబల్ పాఠశాలలో జరిగిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విజేతలు

వక్తృత్వ పోటీలతో వాక్‌చాతుర్యం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: వక్తృత్వ పోటీలతో విద్యార్థుల్లో వాక్‌చాతుర్యం అలవడుతుందని గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో గురువారం టీవీటవర్ సమీపంలోని గ్లోబల్ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 10వ తరగతి విద్యార్థిని లోక్షిత ప్రథమ, 7వ తరగతి విద్యార్థిని దివిజశ్రీ ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి ప్రమీల మురళి తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. ప్రిన్సిపల్ విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఉపాధ్యాయులు వసుంధర, సుధాకర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాప్తాడు: 6304766286
తపోవనం: 8008573010
ఆత్మకూరు: 9701452321,

సమస్య: ఆదిమూర్తి నగర్‌లో రోడ్డు పక్కన చెత్తను వదిలేయడంతో కాలువలోకి పడుతోంది. **- పవన్‌కుమార్**

సమాధానం: వెంటనే చెత్తను తొలగిస్తాం.

సమస్య: అశోక్‌నగర్ నుంచి డ్రైవర్స్ కాలనీకి వెళ్లే మార్గంలో కాలువ శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. **-నరేష్**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువ శుభ్రం చేయిస్తాం

(పై ప్రశ్నలకు నగరపాలక ఇంఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహా సమాధానాలు ఇచ్చారు.) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

బకాయి వేతనాలు చెల్లించాలి

రాప్తాడు: రాప్తాడు పంచాయతీలో పని చేసే పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రాప్తాడు పంచాయతీ కార్మికులకు 5 నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు పంచాయతీ ఎదుట గురువారం నిరసన తెలియజేశారు. గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు గత 5 నెలలుగా వేతనాలు అందక అధికారులు చుట్టూ తిరిగినా స్పందించక పోవడం తగదన్నారు.

రాప్తాడు పంచాయతీ ముందు నిరసన తెలుపుతున్న సీఐటీయూ, పంచాయతీ కార్మికులు

పత్రకుల విద్యార్థులకు పఠన సామగ్రి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ యాజమాన్య, కేజీబీవీ, ఏపీ మోడల్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న పత్రకుల విద్యార్థులకు ఉచితంగా పఠన సామగ్రి వితరణ చేయనున్నట్లు విశ్రాంత వసతి సంరక్షణ అధికారి టి.బసవరాజు తెలిపారు. రాష్ట్రంలో చదువుతున్న ఆ కుల విద్యార్థులందరికీ ఉచితంగా అవసరమైన సామగ్రి అందజేయనున్నట్లు ఆయన వివరించారు. కేవలం ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న వారికి మాత్రమే ఈ సామగ్రి పంపిణీ చేస్తామన్నారు. వివరాలకు 99491-66160 చరవాణి నంబరును సంప్రదించాలని ఆయన సూచించారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎంపిక

రుద్రంపేట: నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్జీఓ హోమ్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా గౌస్ పీరా, సహాధ్యక్షుడుగా భాస్కర్, కార్యదర్శిగా కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా లక్ష్మీదేవి, జయచంద్ర, కోశాధికారిగా వాజిద్ బాషాను కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్షావలిని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను ఏపీఎన్జీఓ రాష్ట్ర నాయకులు మాధవ్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు అభినందించారు.

సభ్యులను అభినందిస్తున్న ఏపీ ఎన్జీఓ రాష్ట్ర నాయకుడు మాధవ్

శివకోటి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: బెంగళూరు రోడ్డులోని శివకోటి ఆలయంలో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని గురువారం పలు ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ట్రస్టు అమర్‌నాథ్ శర్మ, ప్రధాన అర్చకుడు హరికృష్ణ శర్మ, ట్రస్టు సభ్యుడు నరసింహ నేతృత్వంలో ఉదయం దత్తాత్రేయ స్వామి జయంత్యుత్సవం వైభవంగా జరిపారు. గురువులందరికీ మూలపురుషుడైన దత్తాత్రేయ స్వామి జయంతి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

అలంకరణలో దత్తాత్రేయుడు

పాతూరు దత్తాత్రేయ మందిరంలో ప్రత్యేక అలంకరణలో దేవతా మూర్తులు

గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో హోమం నిర్వహిస్తున్న అర్చక బృందం

దత్తాత్రేయుని జయంత్యుత్సవం

అనంత సాంస్కృతికం: నగరంలో గురువారం దత్తాత్రేయ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున దత్తుడికి పంచామృతాభిషేకం, తైలాభిషేకం, హోమాలు, పుష్పాలంకరణ సేవలు ఘనంగా జరిగాయి. పాతూరు శృంగేరి శారదాపీఠం దత్తాత్రేయ దేవస్థానంలో ఆలయ మేనేజరు సుధీర్ పర్యవేక్షణలో తెల్లవారుజాము 3గంటలకు సుగంధ అభిషేకం, రజిత కవచాలంకరణ, పుష్పాలంకరణ సాయంత్రం స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ఒకటో రోడ్డు మంత్రాలయ రాఘవేంద్రుని సన్నిధి, ఆదిమూర్తినగర్, న్యూ రెవెన్యూ కాలనీ, మూడో రోడ్డులోని శిర్డీ సాయిబాబా ఆలయాలు, జెడ్పీ ఎదురు దత్తమందిరం తదితర ఆలయాల్లో దత్తజయంతి వేడుకలు జరిపారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు

అనంత సాంస్కృతికం: మార్గశిర చతుర్దశి పౌర్ణమి పురస్కరించుకుని గురువారం నగరంలో పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. స్థానిక అశోక్‌నగర్‌లోని సత్య దేవాలయం, హౌసింగ్‌బోర్డు, రాంనగర్‌లలోని వేంకటేశ్వరాలయాలు, మొదటి రోడ్డులోని మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠం, అరవింద నగర్‌లోని అరవింద మందిరం, చెరువుకట్ట, వేమన భవన్ ఎదురుగా, శారదానగర్, న్యూ రెవెన్యూ కాలనీ, రాంనగర్, మొదటిరోడ్డులలోని శిర్డీ సాయిబాబా ఆలయాలు, పాతూరు దత్తమందిరం, నసనకోట ముత్యాలమ్మ ఆలయం, శృంగేరి శ్రీపీఠంలలో వ్రతాలు నిర్వహించారు.

మూడో రోడ్డు శిర్డీ సాయి సన్నిధిలో వ్రతం చేస్తున్న భక్తులు

పీవీకేకే ఐటీ కళాశాలలో స్పోర్ట్స్ టెక్ 2కే 25 సందర్భంగా రబ్బర్ బెలూన్లు ఎగురవేస్తున్న జేఎన్టీయూ వీసీ సుదర్శనరావు

పోటీతత్వం పెంచడంలో క్రీడలు కీలకం

రుద్రంపేట, న్యూస్‌టుడే: పోటీతత్వం పెంచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జేఎన్టీయూ వీసీ సుదర్శనరావు పేర్కొన్నారు. స్థానిక రుద్రంపేట పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులు జరిగే ఇంటర్ జూనియర్ కళాశాల క్రీడా పోటీల పేరుతో నిర్వహిస్తున్న స్పోర్ట్స్‌టెక్ 2కే25 పోటీలను గురువారం జేఎన్టీయూ వీసీతో పాటు, కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ద్వారకనాథరెడ్డి క్రీడా జ్యోతి వెలిగించి, రబ్బర్ బెలూన్లు ఎగుర వేసి పోటీలు ప్రారంభించారు. కళాశాల ఛైర్మన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో పీవీకేకే ఐటీ కళాశాల విద్యార్థులు, విద్యతోపాటు క్రీడల్లో తీర్చిదిద్దుతున్నామన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఇంటర్ కళాశాలల క్రీడా కారులు కళాశాల ప్రాంగణం సందడి చేశారు. యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు రమేశ్‌బాబు, సుబ్బారావు, డీన్ సంతోష్‌కుమార్ రెడ్డి, ఏఓ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు మండలం మాంటిస్సోరి ఎలైట్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎంపికయ్యారు. ఇటీవల వివిధ స్థాయిల్లో ఎస్‌జీఎఫ్ నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో వివిధ తరగతి విద్యార్థులు అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎండీ కృష్ణభరత్, కరెస్పాండెంట్ కృష్ణసమీరా తెలిపారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడం ఎన్నో సంవత్సరాల కృషికి నిదర్శనమన్నారు.

మచ్చా రామలింగారెడ్డికి పురస్కారం

అశోక్‌నగర్, తపోవనం, న్యూస్‌టుడే: అనంతపురం నగరం అశోక్‌నగర్‌లో నివాసం ఉంటున్న మచ్చా రామలింగారెడ్డికి సనాతన దత్త బంధు బిరుదు ప్రదానం చేశారు. గురువారం దత్త జయంతిని పురస్కరించుకొని మైసూరు దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి, దత్త విజయానందతీర్థ స్వామి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. లక్ష నగదు, జ్ఞాపిక, సత్కారం చేశారు. దేశవ్యాప్తంగా పలు రంగాల్లో చేసిన సేవలకు 21 మందికి దత్త బంధు బిరుదులు ప్రదానం చేశారు.

పీహెచ్‌డీ ప్రదానంపై విచారణ జరిపించాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పదేళ్లలో జారీ చేసిన పీహెచ్‌డీ డిగ్రీలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. యూజీసీ, ఉన్నత విద్యామండలి నిబంధనలకు విరుద్ధంగా పరిశోధన, అభివృద్ధి మండలి పీహెచ్‌డీలు జారీ చేశారని ఆరోపించారు. విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రమణయ్య, ప్రదీప్‌రెడ్డి, జయప్రకాష్ పాల్గొన్నారు.

చిట్టీల పేరుతో మోసం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం గ్రామీణం నందమూరి నగర్‌కు చెందిన ఓ మహిళ చిట్టీల పేరుతో మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదిలక్ష్మి అనే మహిళ నందమూరి నగర్‌లో డ్వాక్రా సంఘాల యానిమేటర్‌గా పనిచేసేది. సంఘాల సభ్యులకు సన్నిహితంగా ఉంటూ వారితో ప్రైవేటుగా చిట్టీలు వేసింది. రూ.లక్షల్లో డబ్బులు వసూలు చేసి, సభ్యులకు ఇవ్వకుండా రాత్రి రాత్రే కాలనీ వదిలి పెట్టి వెళ్లిపోయింది. రూ.కోటి మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు.

అవీ.. ఇవీ..

బాల్య వివాహాలను నివారిద్దాం

శ్రీనివాస్‌నగర్: బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పని చేయాలని అనంత అర్బన్ ఐసీడీఎస్ సీడీపీఓ అనురాధ పేర్కొన్నారు. గురువారం ఆ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీలకు అవగాహన సమావేశం జరిగింది. ఎవరి స్థాయిలో వారు బాల్య వివాహాల నియంత్రణకు నడుం బిగించాలని ఆమె అన్నారు. ఏ అనుమానం వచ్చినా సత్వరమే 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

లేఅవుట్లలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అహుడా పరిధిలోని ఎంఐజీ లేఅవుట్లు, ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లో మౌలిక సదుపాయాలు పెంచుతామని ఛైర్మన్ వరుణ్, జేసీ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. గురువారం అహుడా కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేయాలన్నారు. అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ వేగిరం చేయాలన్నారు.

రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయండి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తోపుదుర్తి రిజర్వాయర్ పూర్తి చేయించడానికి ప్రయత్నించాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తోపుదుర్తికి సునీత ఏం చేయలేదని కేవలం ప్రచారం కోసం మా మీద విమర్శలు చేస్తున్నారన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి గతంలో బిల్లులు ఇవ్వకుంటే వైకాపా హయాంలో రూ. 170కోట్లు బిల్లులు ఇప్పించామన్నారు.

'ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అరటి వ్యాపారి ఆత్మహత్య'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి వ్యాపారి నాగలింగం ఆత్మహత్య ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరిగిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. అరటికి సరైన గిట్టుబాటు ధర లేక అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణం పరిధి సిండికేటు నగర్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యాపారి సుబ్బును పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 13 సంచుల రేషను బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయించడానికి వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వంతెన కింద ఆహ్లాదం మాయం..

రాంనగర్ ఫ్లైఓవర్ వంతెన అరవిందనగర్ వెళ్లే కూడళ్లలో వంతెన కింది భాగంలో దిమ్మెల చుట్టూ నిర్మించిన పార్కింగ్ గోడల మధ్యలో చెత్త, వ్యర్థాలతో నిండిపోవడంతో అందవిహీనంగా దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి పార్కింగ్ గోడల మధ్యలో ఉన్న వ్యర్థాలు తొలగించి చుట్టూ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రుద్రంపేట

బస్టాప్ లేక రోడ్డు మీదే నిలబడిన ప్రయాణికులు

కృష్ణ డీలక్స్ కూడలి వద్ద బస్టాప్ ఉన్నా నిరుపయోగం

బస్టాప్‌లు సమస్యలమయం

నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రయాణికులు రోడ్డు మీదే నిలబడుతున్నారు. కృష్ణా డీలక్స్ కూడలి వద్ద త్రివేణి వంతెన సమీపంలో బస్టాప్ ఉన్నా అది కేవలం వ్యాపారాల ప్రకటనలకు ఉపయోగపడుతుందే గానీ ఇక్కడ బస్సులు ఆగవు. ఇంకొంచెం ముందుకు వెళ్లిన తర్వాత, సూర్యనగర్ రోడ్డు కూడలి వద్ద బస్సులు ఆగుతున్నా అక్కడ బస్టాప్‌లు లేవు.

- న్యూస్‌టుడే, అశోక్‌నగర్, రుద్రంపేట

బస్‌బే నిరుపయోగం

రాప్తాడు మండలం రామినేపల్లి వద్ద బస్‌బే ఉన్నా ఉపయోగకరంగా లేదు. పిచ్చి మొక్కల్లో ఉంది. పంగల్ రోడ్డు వద్ద బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి మీదుగా బెంగళూరు, చెన్నై, ధర్మవరం, కదిరి, హిందూపురం వైపు వెళ్లే వారికి బస్‌స్టాప్‌లు లేవు **- న్యూస్‌టుడే, రాప్తాడు**

కమనీయంగా ఘంటసాల జయంతి వేడుకలు

అనంత సాంస్కృతికం: హౌసింగ్‌బోర్డు చిల్డ్రన్స్ పార్కు ఘంటసాల మండప ఆవరణలో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలు గురువారం ఉల్లాస భరితంగా జరిగాయి. పద్మశ్రీ ఘంటసాల సంగీత సాంస్కృతిక సేవా ట్రస్ట్, పాత పాటల ప్రేమికుల (పీపీపీ) సంఘం సంయుక్త నిర్వహణలో అమర గాయకుడి విగ్రహానికి నివాళులర్పించేందుకు జిల్లాలోని గాయనీగాయకులు తరలి వచ్చి పుష్పమాలలు వేశారు. ముఖ్య అతిథిలుగా చెన్నై ఘంటసాల ఆరాధకులు ప్రభాకరయ్య, డీఆర్వో మాలోల, ట్రస్టు ఛైర్మన్ జగర్లపూడి శ్యాంసుందర శాస్త్రి, ట్రస్టీ జీవిరామయ్య పీపీపీ ప్రతినిధి మాయకుంట్ల ఓబులదాసు, డీఎంఒ ఓబులు పర్యవేక్షణలో స్వర నివాళి అర్పించారు. కమలానగర్‌లోని వృద్ధాశ్రమం, పెద్దాసుపత్రి వద్ద అన్నదానం నిర్వహించారు.

ఘంటసాల విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గాయనీ గాయకులు

లలిత కళాపరిషత్‌లో గురువారం రాత్రి ఘంటసాల సంగీత విభావరి ఘనంగా జరిగింది. ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది గాజుల పద్మజ స్వాగతోపన్యాసం చేయగా, డీఆర్వో మాలోల సినీ పాటలు పాడి ఆకట్టుకున్నారు. మీనాక్షి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవికాంత్ రమణను సన్మానించారు.

(c) eenadu

అవస్థలే.. ఆదర్శమా!

ఈ చిత్రాలు గాలివీడు ఎమ్మార్సీ పరిధిలోని ఆవులశెట్టిగారిపల్లె ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోనివి. ఇక్కడ 48 మంది విద్యార్థులకు ఒక్కటే తరగతి గది. నలుగురు ఉపాధ్యాయులు ఒక్కచోటే పాఠాలు చెప్పాల్సిన దుస్థితి. భవనం ఇప్పటికే పెచ్చులూడి వర్షం పడితే ఉరుస్తోంది. కారే నీరు పట్టేందుకు ప్లాస్టిక్ డబ్బాలు ఉంచాల్సి వస్తోంది. పుస్తకాల సంచులు తడిసిపోకుండా పిల్లలు బల్లల కింద భద్రపరుచుకుంటున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు ఉండటం లేదని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, గాలివీడు

భక్తజన జ్యోతిక్షేత్రం

కాశినాయన, న్యూస్‌టుడే: కాశినాయన ఆరాధనోత్సవాలు మండలంలోని జ్యోతి క్షేత్రంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో జ్యోతి క్షేత్రం కిక్కిరిసింది. కాశి నాయన నామ స్మరణతో మార్మోగింది.

అలా.. ఖనిజం వెలుగు చూసింది...

బెరైటీస్‌ను పట్టించిన రాయి బరువు



మంగంపేట ముగ్గురాయి గని

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పెట్రోల్, సహజ వాయువు.. ఇవే ప్రపంచానికి ఇంధన వనరులు. ఇలాంటి పరిశ్రమల్లో డ్రిల్లింగ్ మడ్(మట్టిని చిక్కబరిచేందుకు) ప్రక్రియ అనేది ఎంతో కీలకం. ఇందులో వినియోగించేది బెరైటీస్. అటువంటి కీలక ఖనిజానికి పుట్టినిల్లు ఓబులవారిపల్లె మండలం మంగంపేట. ప్రపంచంలోనే అతిపెద్ద దట్టమైన సింగిల్ లేయర్ బెరైటీస్ నిక్షేపాలకు ఇది నెలవు. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గిరాకీ ఎక్కువ. ఇటువంటి ఖనిజం బయల్పడిన వైనం మాత్రం కాస్త విచిత్రం. ఆ వివరాలు ఓసారి చదువుదాం...

● మంగంపేటలో 1960 ప్రాంతంలో ముగ్గురాయి నిల్వలు వెలుగుచూశాయి. సల్లావుద్దీన్ అనే వ్యాపారవేత్త 1959లో కడప నుంచి తిరుపతికి వెళ్తూ మార్గం మధ్యలో మంగంపేట వద్ద ఆగారు. ఈ సమయంలో అతన్ని ఓ చిన్నపాటి రాయి అమితంగా ఆకర్షించింది. పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ బరువుగా ఉండడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రయోగశాలకు తీసుకెళ్లి పరీక్ష చేయించారు. దీంతో కీలకమైన బెరైటీస్ నిల్వలు ఈ ప్రాంతంలో ఉన్నట్లు ప్రపంచానికి వెల్లడైంది.

తవ్వకాలకు పోటాపోటీ

మంగంపేటలో 1965లో ప్రైవేట్‌గా గనుల లీజులు తీసుకొని ముగ్గురాయి తవ్వకాలను ప్రారంభించారు. సల్లావుద్దీన్ మొదటిసారి 3.93 ఎకరాల భూమిని లీజుగా పొందారు. అప్పటి నుంచి ఉత్పత్తి మొదలైంది. ఆ తర్వాత వైఎస్.రాజారెడ్డి మరో మైనింగ్ లీజు తీసుకున్నారు. కాలక్రమేణా ఐబీసీ, ట్రైమాక్స్, ప్రగతి, మినరల్స్, సీఎంఆర్, విజయలక్ష్మి మినరల్స్ వంటి అనేక సంస్థలు లీజులు పొంది ముగ్గురాయి తవ్వకాలు ప్రారంభించాయి. ప్రారంభంలో టన్ను ధర కూడా కేవలం రూ. 50 మాత్రమే ఉండేది. ప్రస్తుతం ఏ గ్రేడ్ ధర రూ. 7,226 పలుకుతోంది.

ఇంతింతై.. ధర రూ. వేలై

1971లో ఆంధ్రప్రదేశ్ మినరల్ కార్పొరేషన్(ఏపీఎంసీ) ఆధ్వర్యంలో తవ్వకాలను ప్రారంభించారు. 1992 వరకు ప్రైవేట్, ప్రభుత్వ గనుల లీజులు కొనసాగాయి. 1993లో ప్రైవేట్ గనుల లీజులను పూర్తిగా రద్దు చేసి, ప్రభుత్వమే ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎండీసీ) పేరుతో పూర్తిస్థాయి తవ్వకాలను సాగించింది. 1992లో ఏ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ. 212.70, బీ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.143 ఉండేది. సీ,డీ గ్రేడ్ ముగ్గురాయిని పూర్తి పక్కన పెట్టేవారు. 2002లో సీ, డీ గ్రేడ్ టన్ను రూ. 65కు విక్రయించారు. ఏ గ్రేడ్ రూ. 690, బీ గ్రేడ్‌కు రూ.408 ధర ఉండేది. ప్రస్తుతం ఏ గ్రేడ్ రూ. 7,226, బీ గ్రేడ్ రూ.5,611, సీ, డీ గ్రేడ్ రూ. 1,680 పలుకుతోంది.

చెరువులో నాటుకున్న అక్రమం!

ఈనాడు, కడప: నాలుగేళ్ల కిందట అన్నమయ్య డ్యాం మట్టికట్ట కొట్టుకుపోయింది. ఆ ప్రభావం పెనగలూరు చెరువుపై పడింది. వరద తాకిడికి కట్ట తెగిపోయింది. అప్పటి నుంచి నీటి నిల్వ లేకపోయింది. ఇదే అదనుగా కొందరు ఆక్రమణలకు దిగారు. 400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువుకు పది గ్రామాల్లోని 1,500 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుంది. చెరువు పునరుద్ధరణకు రూ.8 కోట్లతో జల వనరుల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి పంపగా నిధుల మంజూరుకు అనుమతులు లభించాయి. త్వరలోనే టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నారు. ఈలోపే కొందరు వంద ఎకరాల వరకు ఆక్రమించి వరి పంట సాగుకు సన్నాహాలు చేస్తున్నారు. అక్రమాన్ని అడ్డుకోకుంటే మరమ్మతులకూ ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశముంది.

తుమ్మనగుట్ట వద్ద మైనింగ్ అధికారులు జప్తు చేసిన కంకర క్వారీ

క్వారీ మెడకు నకిలీ మద్యం ఉచ్చు

నిందితుడు తెదేపా బహిష్కృత నేత బంధువు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ కేసు రోజు రోజుకూ మలుపులు తిరుగుతోంది. లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఈ కేసులో ఓవైపు నిందితుల సంఖ్య పెరుగుతుండగా.. మరోవైపు అక్రమాలు కూడా వెలుగు చూస్తున్నాయి. తెదేపా బహిష్కృత నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి బావమరిది ఎం.గిరిధర్‌రెడ్డి. ఇతను ఇప్పటికే మద్యం నకిలీ కేసులో 18వ నిందితుడిగా ఉన్నారు. తాజాగా అక్రమ మైనింగ్‌కు సంబంధించిన మరో కేసులోనూ అతడిని బి.కొత్తకోట పోలీసులు నిందితుడిగా చేర్చారు.

● కోర్టు ఆదేశాలతో దర్యాప్తు: ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ బయటపడిన తర్వాత ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో గత అక్టోబరు 9న బి.కొత్తకోట మండలం తుమ్మనగుట్ట వద్ద అనుమతి లేకుండా నడుస్తున్న స్టోన్‌క్రషర్‌తో పాటు కంకర క్వారీని మైనింగ్ అధికారులు గుర్తించి జప్తు చేశారు. గిరిధర్‌రెడ్డి ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఈ కంకర క్వారీ నడుపుతున్నట్లు మైనింగ్, రెవెన్యూ అధికారులు ధ్రువీకరించుకున్నారు. అనంతరం జిల్లా మైనింగ్ శాఖ ఏడీ డీవీ రంగకుమార్ మదనపల్లె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు గిరిధర్‌రెడ్డిపై కేసు నమోదు చేయడంతో దర్యాప్తు ప్రారంభించినట్లు బి.కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు.

పొంగిన ఏరులు.. ఆగిన రాకపోకలు

పుల్లంపేట: అధికారుల నుంచి చెరువు కాలువల పరిస్థితి తెలుసుకుంటున్న కలెక్టర్ నిశాంత్ కుమార్.. చిత్రంలో సబ్ కలెక్టర్ భావన

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని చెరువులు నిండుకుండలా మారాయి. పలుచోట్ల అలుగు పారుతున్నాయి. ఏర్లు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. అనంపల్లె వద్ద అలుగేరు ప్రవాహంతో గురువారం ఉదయం నుంచి రాపూరు- చిట్వేలి మధ్య, గుండెనేరుతో బొమ్మవరం- తుమ్మకొండ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పీ రామనాథ్‌హెగ్డే ఆయా ప్రాంతాలను పరిశీలించారు. చిట్వేలి పట్టణంలోని పలు వీధులు జలమయమయ్యాయి.

● ప్రతి చెరువూ నింపాలి: వరద నీటితో ప్రతి చెరువును నింపాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. పుల్లంపేట చెరువు వద్ద చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. పనుల నివేదికలను సమర్పించాలని నీటి పారుదలశాఖ అధికారులను ఆదేశించారు. ఆ చెరువుపైనా నీరు రాకుంటే అడ్డంకులు తొలగించి నీటితో నింపాలని సూచించారు. కలెక్టర్ వెంట రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇరిగేషన్ ఏఈ నాగేంద్రనాయక్, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఏవో శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, తెదేపా నాయకులు చంద్రశేఖర్‌నాయుడు, రామచంద్రనాయుడు తదితరులున్నారు.

పెత్తనానికి కాదు.. అభివృద్ధికే జిల్లా కేంద్రం

కృతజ్ఞతా ర్యాలీలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, నేతలు, కార్యకర్తలు

రాయచోటి, న్యూస్‌టుడే: 'కొందరు అసత్య ప్రచారంతో ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులను భయపెట్టే ప్రయత్నం చేశారు. పెత్తనం కోసం తాను జిల్లా కేంద్రంగా రాయచోటిని ఉండాలనుకోవడం లేదు. ఇక్కడ వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. భవిష్యత్తులో కార్యాలయాలు, పరిశ్రమలకు భూ సమస్య ఉండదు. ఇతర ప్రాంతాల ప్రజలు చేస్తున్న పోరాటాలనూ గౌరవిస్తాం' అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగింపుపై పట్టణంలో గురువారం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక శివాలయం కూడలి నుంచి నేతాజీ కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. మెగా జాబ్ మేళాలతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను సీఎం నిలుపుకొన్నారన్నారు. రాయచోటి ఎప్పటికీ జిల్లా కేంద్రంగానే ఉంటుందని తెలిపారు. రూ. 400 కోట్లతో పదమూడు ఎకరాల్లో సమీకృత కలెక్టరేట్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యూనివర్సిటీ, మెడికల్ కళాశాల నిర్మించబోతున్నామన్నారు. జిల్లా సబ్ జైలుకు స్థలం కేటాయించినట్లు తెలిపారు. రెండో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.1,890 కోట్లతో గువ్వలచెరువు ఘాట్‌పై డబుల్ లైన్ సొరంగ మార్గం ఏర్పాటవుతుందని, రాయచోటి- కడప, రాయచోటి- పీలేరు, రాయచోటి- మదనపల్లె ప్రధాన మార్గాలు రానున్న మూడేళ్లలో నాలుగు వరుసలుగా మారనున్నాయని ఆయన చెప్పారు. అనంతరం ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, వ్యాపార, రాజకీయ, ఇతర వర్గాల ప్రతినిధులు మంత్రిని సత్కరించారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు పి.మదన్‌మోహన్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, నాగిరెడ్డి, పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు, డైరెక్టర్లు రెడ్డెయ్య, కొండా బాస్కర్‌రెడ్డి, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శనకు తరలివచ్చిన జనంతో కిక్కిరిసిన ప్రధాన రహదారి

మనోహరం.. సీతారాముల కల్యాణం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పౌర్ణమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని ఒంటిమిట్ట కోదండ రామాలయంలో గురువారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య మనోహరంగా నిర్వహించారు. తొలుత సీతమ్మ, రామయ్యను పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. చూసిన కనులదే భాగ్యం అన్నట్లు పరిణయం ఘట్టం సాగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి కనులారా వీక్షించారు.

అరకొరగానే టమాట

ములకలచెరువు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో ములకలచెరువు మార్కెట్ యార్డుకు టమాట దిగుబడులు గణనీయంగా పడిపోయాయి. గురువారం ఆశించిన స్థాయిలో కాయలను రైతులు తేలేదు. దీంతో మొదటి రకం కిలో రూ. 34 పలికింది. నలభై అయిదు రోజుల క్రితం ములకలచెరువు మార్కెట్ నుంచి 60 వేల బాక్సులు వివిధ ప్రాంతాలకు ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం తమిళనాడు, కోల్‌కతా, బనారస్ ప్రాంతాలకు మాత్రమే వెళ్తున్నాయి. అవి కూడా ప్రతి రోజూ పది వేల బాక్సులే కావడం గమనార్హం.

గండికోట @ 26.30 టీఎంసీలు

ఉమ్మడి కడప జిల్లాలో అతి పెద్ద జలాశయమైన గండికోట ప్రాజెక్టులో 26.30 టీఎంసీల నీటి నిల్వలున్నట్లు జల వనరుల శాఖ ఈఈ ఉమామహేశ్వర్లు గురువారం తెలిపారు. జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు. ప్రస్తుతం 26.30 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు ఆయన వెల్లడించారు. దీంతో నిండుకుండలా జలాశయం కళకళలాడుతోంది. - న్యూస్‌టుడే, కొండాపురం

లబ్ధిదారులూ.. మీరెక్కడ!

● పంపిణీకి నోచని 29,492 స్మార్ట్ రేషన్ కార్డులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చౌక దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేసే రేషన్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది సెప్టెంబరు 18 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, డీలర్ల ద్వారా వీటిని లబ్ధిదారులకు అందిస్తోంది. ఈ ప్రక్రియ నవంబరు 30తో ముగిసింది. జిల్లాలోని 30 మండలాల్లో ఉన్న 1,123 చౌక దుకాణాల పరిధిలో ఇంకా 29,492 కార్డులు పంపిణీ కాలేదు. మిగిలిపోయిన కార్డులను ఉన్నతాధికారుల వచ్చే ఆదేశాలకు అనుగుణంగా వెనక్కు పంపుతామంటున్నారు. లబ్ధిదారులు జీవనోపాధికి వలస వెళ్లడం వంటి కారణాలతో ఆగిపోయినట్లు భావిస్తున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి డీఎస్వో సుమతి మాట్లాడుతూ.. కార్డులు తీసుకొనేందుకు నవంబరు 30 వరకు అవకాశం ఉన్నట్లు చెప్పినా.. తదుపరి ఉత్తర్వులు ఇంకా రాకపోవడంతో తీసుకోని వారుంటే వెంటనే తీసుకోవచ్చన్నారు. రాష్ట్రస్థాయి నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే వెనక్కు పంపే అవకాశం ఉందని తెలిపారు.

పట్టణం పేరు	పంపిణీ కాని కార్డులు
రాయచోటి	3,343
మదనపల్లె	3,132
రాజంపేట	2,214
కోడూరు	2,102
పీలేరు	1,570
తంబళ్లపల్లె	365

● మండలాలు: 30
● చౌక దుకాణాలు: 1,123
● జిల్లాకు వచ్చిన స్మార్ట్ కార్డులు: 4,87,246
● పంపిణీ చేసినవి: 4,57,754 ● ఇంకా మిగి లినవి: 29,492

కిడ్నీ మార్పిడి కేసులో గ్లోబల్ ఆసుపత్రి సీజ్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కిడ్నీ మార్పిడి రాకెట్ వ్యవహారంలో విమర్శలు ఎదుర్కొంటున్న మదనపల్లెలోని గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. మదనపల్లె పీపీ యూనిట్ వైద్యుడు శ్రీధర్, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సచివాలయ వీఆర్వో శిరీషా, అడ్మిన్ కార్యదర్శి మునుస్వామితో పాటు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడితో కలిసి ఆసుపత్రిని ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అనధికారికంగా ఆపరేషన్ చేసి కిడ్నీ తొలగిస్తుండగా విశాఖపట్నం జిల్లా బొడ్డపాలేనికి చెందిన యమున(29) అనే యువతి గత నెల 9న మృతి చెందినట్లు చెప్పారు. ఆమె తల్లి సూరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఇప్పటికే డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులుతో పాటు మదనపల్లె, కదిరి డయాలసిస్ కేంద్రాల మేనేజర్లు బాలరంగడు, మెహరాజ్, విశాఖపట్నానికి చెందిన పద్మ, సత్య, సూరిబాబు, కడపకు చెందిన ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు కొండయ్య, సుమన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ప్రస్తుతం మదనపల్లె సబ్‌జైలులో ఉన్నారన్నారు. ఇదివరకే ఆసుపత్రిని తాత్కాలికంగా సీజ్ చేశారని.. కోర్టు అనుమతితో ప్రస్తుతం పూర్తిస్థాయిలో సీజ్ చేస్తున్నట్లు చెప్పారు.

● లొంగిపోయిన నిందితుడు: కిడ్నీ మార్పిడి రాకెట్ వ్యవహారంలో నిందితుడైన వైద్యుడు టీఎం.పార్థసారథిరెడ్డి ఎట్టకేలకు గురువారం సాయంత్రం మదనపల్లె కోర్టులో లొంగిపోయారు. ఇతనిది పులివెందుల. కేసులో ఇతను ఏ2గా ఉన్నారు. మదనపల్లె రెండో అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ న్యాయస్థానంలో లొంగిపోయారు. పద్నాలుగు రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

పార్థసారథిరెడ్డి

ఓటరూ.. చిరునామా మార్చుకోవచ్చు

కమలాపురం, న్యూస్‌టుడే: ఓటరు కార్డు అనేది ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికే అని చాలా మంది భావిస్తుంటారు. వ్యక్తిగత గుర్తింపు కార్డుగానూ వినియోగించుకోవచ్చనే విషయాన్ని విస్మరిస్తున్నారు. ఈ ప్రాధాన్యం తెలిసిన వారు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటారు. పట్టణాలు, నగరాల్లో అద్దెకు ఉండేవారు తరచూ ఇళ్లు మారుతుంటారు. అటువంటి పరిస్థితుల్లో కార్డులోని చిరునామాను మార్చుకోవాలి. ఇందుకు గతంలో చిరునామా(ఫారం-8) మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం నిర్ణీత సమయాల్లోనే అనుమతించేది. తాజాగా ఆన్‌లైన్(ఓటర్స్ సర్వీస్ పోర్టల్) ద్వారా ఎప్పుడైనా మార్చుకునే వెసులుబాటు కల్పించింది.

ముకోసం



● తేడాలకు తావివ్వొద్దు: ఆన్‌లైన్‌లో ఓటరు కార్డు చిరునామా మార్పునకు ఆధార్, పాస్‌పోర్ట్, పాన్‌కార్డు తదితర గుర్తింపు కార్డులను అనుమతిస్తారు. ఆధార్‌లో పేరు ఎలా ఉందో ఓటరు కార్డుల్లోనూ అలాగే ఉండాలి. చిన్నపాటి మార్పులున్నా తిరస్కరణకు గురవుతుంది. ఆన్‌లైన్‌లో ఫారం-8 పూర్తి చేసిన తర్వాత చివరిలో ఓటీపీ వెరిఫికేషన్ ఈ-సైన్ చేయాల్సి ఉంది. పేరులో ఏ మాత్రం తేడా ఉన్నా సమీపంలోని బీఎల్వోలను సంప్రదించాలి.

● ఆధారాలు సమర్పిస్తే చాలు: రెండు కార్డుల్లోనూ పేర్లు ఒకేలా ఉంటే వివరాలను ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చు. దరఖాస్తు తిరస్కరణకు గురైతే బీఎల్వోను సంప్రదించాలి. చిరునామా మార్పునకు తగిన పత్రాలు అందిస్తే ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూరించి చిరునామా మారుస్తారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాగుతోంది. ఆఫ్‌లైన్లో చిరునామా మార్చుకోవాలంటే ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

సైబర్ సిటీలో దుంగల దొంగల ముఠా

బెంగళూరు(యలహంక), న్యూస్‌టుడే: ఎర్రచందనం దుంగల అక్రమ రవాణా ముఠాలను బెంగళూరు పోలీసులు కట్టడి చేశారు. రెండు వేర్వేరు ముఠాలను సిటీ పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. రూ. 1.75 కోట్ల విలువైన దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కొత్వాల్ సీమంత్‌కుమార్‌సింగ్ గురువారం వివరించారు. హుళిమావు పోలీసులు తనిఖీలు చేస్తుండగా సారాయిపాళ్య నివాసి అహ్మద్ పాషా అనే స్మగ్లర్ దొరికాడు. అతని నుంచి రూ. కోటి విలువైన 1,143 కిలోల దుంగలు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఆర్‌టీ నగర పోలీసుల దాడుల్లో మరో ముఠా చిక్కింది. మదనపల్లి ప్రాంతానికి చెందిన రాజశేఖర్, వరప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తులను అరెస్టు చేసి రూ. 75 లక్షల విలువైన 754 కిలోల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

చేనేతకు ఊతమిద్దాం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చేనేత కార్మికులు తమ నైపుణ్యంతో గుంత మగ్గాలుపై తమ నైపుణ్యాన్ని కలబోసి చీరలు, లుంగీలు, దోవతి, టవల్స్ నేస్తుంటారు. ఇవి నాణ్యత, మన్నికతో ఉంటాయి. వీటికి ఇప్పుడు వినియోగదారుల్లోనూ ఆదరణ పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థగా ఆప్కో 1976లో ఏర్పాటైంది. నేతన్నలు తయారు చేసిన పట్టు, కాటన్ వస్త్రాలను ఈ సంస్థ ద్వారా విక్రయిస్తున్నారు. పండగలు, శుభకార్యాలను పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ఇప్పుడు సదరు వస్త్రాలను 40 శాతం రాయితీపై విక్రయాలకు అనుమతిచ్చింది. దీంతో పలువురు వీటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.

● ప్రోత్సహించని గత ప్రభుత్వం: ఉమ్మడి జిల్లాలోని కడప నగరంలోని సెవెన్ రోడ్స్, కలెక్టరేట్ ప్రాంగణం, ప్రొద్దుటూరులోని శివాలయం వీధి, పులివెందుల, రాజంపేట, రైల్వేకోడూరులో ఆప్కో చేనేత వస్త్రాలయాలున్నాయి. గత వైకాపా పాలనలో ఆప్కో వస్త్రాల అమ్మకాలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందించలేదు. దీంతో తయారు చేసిన వస్త్రాలు గుట్టలుగా పేరుకుపోయి సంస్థకు భారంగా మారింది. కూటమి ప్రభుత్వం వీటికి పునర్జీవం కల్పించేలా చర్యలు చేపట్టింది. చేనేత కార్మికులకు గతం కన్నా మెరుగైన ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా మహిళలు, యువతులను ఆకట్టుకునేలా మంగళగిరి, ఉప్పాడ, బందరు పట్టుచీరలు, వెంకటగిరి జరీ చీరలు, చీరాల, మాధవరం పట్టు/ కాటన్ శారీస్, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్‌ను రాయితీపై విక్రయిస్తోంది. రెడీమేడ్ షర్ట్స్, దోవతులు కూడా అందుబాటులో ఉంచింది. దుప్పట్లు, పొందూరు షర్టింగ్, లుంగీలు, టవల్స్ విక్రయిస్తోంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : కడప : 99899 97626
మదనపల్లి : 80080 01768

సీసాల్లో గరళం.. వ్యాధులు ధారాళం

నడింపల్లె పాఠశాలలో ప్లాస్టిక్ సీసాలు పక్కన పెట్టుకుని భోజనం తింటున్న విద్యార్థులు

గాలివీడు మండలం నడింపల్లె (బలిజపల్లె) మండల ప్రాథమిక పాఠశాలలో 39 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు మంచి నీటిని ప్లాస్టిక్ సీసాల్లో తెచ్చుకుని తాగుతున్నారు. తాగునీరు కలుషితం అవుతున్నప్పటికీ విధి లేని పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలకు ఈ సీసాల్లో నీటిని పంపుతున్నారు. ఇందులో ప్లాస్టిక్ కరిగి పిల్లలు వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. స్టీల్, రాగి సీసాలు ఉపయోగిస్తే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండగలరు. దాతలు, స్థానికులు పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఉచితంగా వీటిని అందిస్తే భావి భారతం ఆరోగ్యంగా ఉంటుంది. - **న్యూస్‌టుడే, గాలివీడు**

జాతీయ రహదారి దాటుతున్న బాతుల సమూహం

రోడ్డుపై కబాతు

కవాతు.. అంటే విన్నాం కానీ ఈ కబాతు ఏంటనుకుంటున్నారా.. అదేనండి బాతులు చేసే కవాతునే కబాతు అంటారు.. పోలీసులు ఎలా క్రమశిక్షణతో వెళ్తారో అలా ఈ బాతులు కూడా ఒకటెనక ఒకటి వరుస కట్టి రోడ్డు దాటుతుంటే చూడముచ్చటగా ఉంది కదూ.. రామాపురం మండలంలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై మేదరపల్లె సమీపంలోని గుండ్లకుంట కింద బీడు పొలాల్లో చిత్తూరు జిల్లాకు చెందిన పెంపకందారులు గుడారాలు వేసుకుని బాతులను మేపుతున్నారు. వరి కోతలు పూర్తవడంతో ఆయకట్టు పొలాల్లో గింజలు, చిన్న చిన్న పురుగులు, గడ్డి గింజలు తింటున్నాయి. జాతీయ రహదారిని వరుస క్రమంలో దాటుతుండగా తీసిన చిత్రమిది. - **న్యూస్‌టుడే, రామాపురం**

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, పక్కన సబ్ కలెక్టర్ భావన, తెదేపా నేత జగన్‌మోహన్‌రాజు

ప్రజల వద్దకు పంచాయతీ పాలన

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయ ఏర్పాటుతో గ్రామీణులను సమర్థంగా ప్రభుత్వ సేవలు అందడంతో పాటు, గ్రామాలు, మండలాలు మరింత అభివృద్ధి చెందుతాయని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి మండలంలోని చెన్నముక్కపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... డీడీవో కార్యాలయాల ఏర్పాటుతో పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బలోపేతం దిశగా పంచాయతీరాజ్ వ్యవస్థ

రాజంపేట గ్రామీణ: పంచాయతీ రాజ్ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి, డివిజన్ పరిధిలోని పంచాయతీ రాజ్ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలను మెరుగుపరచడానికి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాజంపేట మండలం బోయనపల్లి సీఎల్‌ఆర్‌సీ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ భావన, రాజంపేట తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన పార్లమెంట్ అధ్యక్షుడు యల్లటూరి శ్రీనివాసరాజు, క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్‌రాజులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలను అమలు చేయడానికి ఈ విధానం ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, తెదేపా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్ తెదేపా నాయకులు గీతాంజలి వెంకట రమణ, రాష్ట్ర బీసీ కార్యదర్శి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ నాయుడు, తహసీల్దార్ పీరుమున్ని, ఎంపీడీవోలు, వరప్రసాద్, విజయరావు, ఉపాధి సిబ్బంది, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

డీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నారులూ జాగ్రత్త
చలికాలంలో వచ్చే వ్యాధులపై 6న 'ఈనాడు' ఫోన్‌ఇన్

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : ప్రస్తుత చలికాలంలో చిన్న పిల్లలకు వచ్చే జబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రముఖ రిమ్స్ చిన్న పిల్లల విభాగం వైద్యులు డాక్టర్ వంశీధర్ పలు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఫోన్‌లో అందుబాటులో ఉంటారు. జిల్లా, నగర ప్రజలు చరవాణికి ఫోన్ చేసి చిన్నపిల్లలకు సంబంధించిన ఆరోగ్యపరమైన సమస్యలపై వైద్యులను అడిగి సలహాలు సందేహాలు తెలుసుకోవచ్చు.

95150 67092 | శనివారం 6-12-2025 | ఉదయం 10.30 నుంచి 12.00 గంటల వరకు

13న జాతీయ లోక్ అదాలత్

రాజంపేట: ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక న్యాయస్థానం సముదాయంలో గురువారం జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసు, సోమశిల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. పరిష్కారం కాని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ చక్కటి వేదికన్నారు. సోమశిల మునక ప్రాంతానికి సంబంధించి చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా చూడాలని సోమశిల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి టి.కేశవ, జూనియర్ సివిల్ జడ్జి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్, సోమశిల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.రామకృష్ణ, ఏజీపీ మౌనిక, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

12వ పీఆర్సీ కమిషన్ వేయాలి: ఎస్టీయూ

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిషన్ వేయాలని, 30 శాతం ఐఆర్‌ని ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర సహ అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, మురళీ డిమాండ్ చేశారు. రాజంపేట పట్టణం మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్టీయూ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా ఇంత వరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార విషయంలో స్పష్టమైన హామీలు ఏమీ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెంటనే ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు పిలిచి సమస్యల పరిష్కార విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. రీజనల్ కన్వీనర్ నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శివారెడ్డి, మధుసూదన్, మహేష్, మురళీ మనోహర్, ఓబులేసు, అశోక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర సహ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు : డీఎంహెచ్‌వో

రాయచోటి, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు లక్ష్మీ నరసయ్య ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా పరిధిలో ఇప్పటి వరకు 289 నమూనాలు సేకరించామని వారిలో కేవలం 39 మందికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. వ్యాధి తీవ్రమైనది కాదని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందన్నారు. అధిక జ్వరం, తలనొప్పి, అధిక నొప్పులు, వైరల్ జ్వరంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. ప్రజలు సహకారంతో స్క్రబ్ టైఫస్ ప్రమాదాన్ని త్వరితగతిన తగ్గించుకోవచ్చుని ఆయన తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతి గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.

విద్యాభివృద్ధిలో యూటీఎఫ్ పాత్ర కీలకం

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధిలో యూటీఎఫ్ పాత్ర కీలకమైందని డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన పదవ తరగతి మోడల్ పేపరు ఆవిష్కరించారు. కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించిన సంఘంగా రాణిస్తోందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల క్షేమం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్ చెప్పారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులచే మోడల్ ప్రశ్నా పత్రాలను రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. మోడల్ పేపర్లు అవసరమైన విద్యార్థులు 9440181800, 9849534690 నంబర్లతో పాటు యూటీఎఫ్ నాయకులను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, జిల్లా కార్యదర్శి దావూద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ..

కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

- రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.
- మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా
ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, ఆలంఖాన్‌పల్లి, కడప-516 003.
వివరాలకు: 9154991003, 8008551774.
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

ఫిర్యాదులపై జిల్లా రిజిస్ట్రార్ విచారణ

స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా రిజిస్ట్రార్ వెంకటరమణమూర్తి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అమల్లో ఉన్న పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం ప్రకారం ప్రజలు ఇళ్ల వద్దనే దస్తావేజులను రాయించుకుని నేరుగా తమ కార్యాలయాల్లో ఆస్తుల క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవచ్చునని అన్నమయ్యజిల్లా రిజిస్ట్రార్ ఎ.వెంకటరమణమూర్తి వెల్లడించారు. బి.కొత్తకోట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలపై సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో జిల్లా రిజిస్ట్రార్ గురువారం ఇక్కడికి వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతంగా ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకుని దస్తావేజులను నేరుగా తమ కార్యాలయాల్లో ఇచ్చే వెసులుబాటు ఉందని వివరించారు. దస్తావేజు లేఖరులకు గతంలో లైసెన్సులను తమ శాఖ ద్వారా జారీ చేసేవారమని, ఇప్పుడు ఆ విధానానికి ప్రభుత్వం స్వస్తి పలికిందని గుర్తు చేశారు. తమ కార్యాలయంలో దస్తావేజులను అందజేసిన గంట వ్యవధిలోనే రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని, దీనిపై కార్యాచరణ సిద్ధమవుతోందన్నారు. స్టాంపులను అధిక ధరలకు అమ్మితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో పనులు మందకొడిగా సాగుతున్నాయని, ఖాళీలను భర్తీ చేయాలని స్థానికులు కోరగా తగు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

మత్తు తలకెక్కి.. అతను స్తంభం ఎక్కి

విద్యుత్తు నియంత్రికపై కూర్చున్న నాగార్జున

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓ యువకుడు విద్యుత్తు స్తంభం ఎక్కిన ఘటన మండలంలోని గజ్జవారిపల్లెలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గజ్జలవారిపల్లెలో గురువారం విద్యుత్తు స్తంభాలకు ఉన్న వీధిలైట్ల మరమ్మతుల పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న నాగార్జునను వీధిలైట్లకు సంబంధించిన సామగ్రి తీసుకున్నాడని అక్కడే ఉన్న పంచాయతీ కార్యదర్శి ప్రశ్నించారు. తననే ప్రశ్నిస్తావా అంటూ కార్యదర్శిని బెదిరించే క్రమంలో విద్యుత్తు స్తంభం ఎక్కి ఆపైన ఉన్న నియంత్రికపై కూర్చొన్నాడు. ఆ సమయంలో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గమనించిన గ్రామస్థులు కిందకి దిగమని ఎంత చెప్పినా వినకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై చంద్రశేఖర్ విద్యుత్తు స్తంభం నుంచి నాగార్జునను కిందకు దింపి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

వసతి గృహంలో విద్యార్థి బలవన్మరణం


వరుణ్‌రెడ్డి (పాతచిత్రం)

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: బెంగళూరులోని ఓ వసతిగృహంలో బీటెక్ విద్యార్థి ఉరేసుకుని మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు... అన్నమయ్యజిల్లా పెద్దతిప్పసముద్రం జంబుగానిపల్లెకు చెందిన వరుణ్‌రెడ్డి(21) బెంగళూరు ఏఎంసీ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. ఈ క్రమంలో తాను ఉంటున్న వసతి గృహంలోనే బుధవారం ఉరేసుకుని మృతి చెందారు. ఈ విషయాన్ని వసతి గృహ సిబ్బంది బెంగళూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. వరుణ్‌రెడ్డి మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

చెరువులు నిండాలి.. కరవులు పోవాలి

పుల్లంపేట : కురుస్తున్న వర్షంతో పొంగిపొర్లు తున్న వాగులు, వంకల ద్వారా ప్రతి చెరువు నిండాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం పుల్లంపేట చెరువులోకి నీరు రావడానికి జరుగుతున్న పనులను పరిశీలించారు. పుల్లంపేట చెరువుకు నీరు రావాలంటే పూడిక తొలగించాలని ఇరిగేషన్ ఏఈ నాగేంద్ర నాయక్ కలెక్టర్‌కు వివరించారు.

ప్రాణాలు తీసిన మద్యం మత్తు

వీరభద్రయ్య (పాత చిత్రం)

మునికుమార్ (పాత చిత్రం)

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టాల మీద మద్యం తాగుతున్న ఇద్దరిని రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి కలికిరి రైల్వేస్టేషన్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణానికి చెందిన జి.వీరభద్రయ్య (49) మద్యానికి బానిసయ్యారు. కుటుంబ సభ్యులతో నిత్యం గొడవపడి మద్యం తాగేవారు. ఈ క్రమంలో మద్యం తాగడానికి సోమల మండలం ఇరికిమెంటకు చెందిన మునికుమార్(27)తో కలిసి రైల్వేస్టేషన్ సమీపంలోని పట్టాల వద్దకు వెళ్లారు. అక్కడ ఇద్దరూ మద్యం తాగి పట్టాలపై పడిపోవడంతో వేగంగా వచ్చిన రైలు వారిని ఢీకొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని యువకుడు...

ఆరమడక (వాల్మీకిపురం) : ప్రమాదవశాత్తు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని కూరపర్తిలో గురువారం చోటు చేసుకుంది. మండలంలోని ఆరమడకకు చెందిన శ్రీనాథ్ (38) స్వగ్రామం నుంచి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా.. కూరపర్తి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ అక్కడ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

కాలువలో పడి వృద్ధుడి మృతి

నందలూరు, న్యూస్‌టుడే: మండలంలోని నందలూరు పంచాయతీ టీవీ పురం గ్రామానికి చెందిన ఎర్రగళ్ల రోశయ్య (65) మద్యం మత్తులో ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలికి చేరుకొని వృద్ధుడి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. గతంలో కూడా ఇదే కాలువలో పడి ఇద్దరు మృతి చెందారు.

నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలి

మదనపల్లె పట్టణం,న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలు పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనల ప్రకారమే చేపట్టాలని పట్టణ ప్రణాళికా విభాగం ప్రాంతీయ సంచాలకులు (ఆర్డీ) సంజయ్ కుమరన్ తెలిపారు. మదనపల్లె పురపాలకసంఘం కౌన్సిల్ హాల్లో గురువారం రాయచోటి, పుంగనూరు, మదనపల్లె పురపాలకసంఘాల్లోని సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలకు, ఎల్‌టీపీఎస్‌లకు బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌పై కమిషనర్ ప్రమీల అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్ స్కీంలను తీసుకొచ్చిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా, పట్టణ ప్రణాళిక జారీ చేసిన ప్లానింగ్‌ను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినా బీపీఎస్ స్కీం కింద రెగ్యులరైజ్ చేసుకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు, ఎల్‌టీపీఎస్‌లు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న పురపాలకసంఘం స్ట్రక్చరల్ ఇంజినీరు హరినాథరెడ్డి మాట్లాడుతూ మదనపల్లె పురపాలకసంఘం కార్యాలయం పట్టణ ప్రణాళిక విభాగంలో టీపీఓ, టీపీఎస్ లేరని తద్వారా అనేక సమస్యలు ఎదురౌతున్నాయని ఆర్డీకి తెలిపారు. చాలా మంది వార్డు ప్లానింగ్ సెక్రటరీలు నిర్మాణానికి సంబంధించి ప్లానింగ్ ఇవ్వకుండా షార్ట్‌ఫాల్ కింద నమోదు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సమావేశంలో పీకెఎం పీవో సంధ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీ సంజయ్ కుమరన్

జాతీయ స్థాయిలో స్కౌట్ విద్యార్థుల ప్రతిభ

రాయచోటి, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో గత నెల 22 నుంచి 29 వరకు నిర్వహించిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ జాతీయ జంబోరీలో పాల్గొని ప్రతిభ చూపిన స్కౌట్స్ విద్యార్థులను రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో నేపాల్, శ్రీలంక, సౌదీ అరేబియా దేశాలతో పాటు దేశ వ్యాప్తంగా 35 వేల మంది ఇందులో పాల్గొన్నారు. జిల్లా నుంచి 62 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా కంటిన్‌జెంట్ లీడరుగా గుర్రంకొండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గురునాథరెడ్డి వ్యవహరించారు. జాతీయ స్థాయి శిబిరంలో పాల్గొనడం వల్ల క్రమ శిక్షణ, సేవా భావం, స్వయం కృషి, బృంద స్ఫూర్తి వంటి విలువలను ప్రత్యక్షంగా నేర్చుకున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎం.నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, స్కౌట్ మాస్టర్ నితిన్‌రెడ్డి, ప్రేమసాగర్, చినబాబు, ఖాదర్‌బాషా, గైడ్ కెప్టెన్లు నిర్మల, లక్ష్మీ, తిరుమలదేవి, రేష్మ, వివిధ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛ నుంచి నీటి విడుదల

సుండుపల్లి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో పింఛ జలాశయంలోకి వస్తున్న వరద ప్రవాహం గురువారం పెరిగిందని జలాశయ ఏఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. జలాశయంలోకి 1,260 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా గేటు ద్వారా అంతే ప్రమాణంలో నదిలోకి నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. సుండుపల్లిలో గురువారం 44.8 మి.మీ. వర్షపాతం నమోదు అయింది.

EENADU Classifieds

BUSINESS SERVICES

తాకట్టులో ఉన్న బంగారం విడిపించి అదే రోజు మార్కెట్ ధరకి కొనబడును. ✆ 9063177739, 8008195434.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

MARRIAGE SERVICES

పద్మశాలి 40సం|| డైవర్స్, G.జాబ్, ఫెయిర్, 5' 10'', నోచిల్డ్రన్స్ & సిబ్లింగ్స్, వెల్‌సెటిల్డ్‌కి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్: 9440339516.

JOBS

MH Fruits కంపెనీ నందు పట్టణాల వారిగా TLగా పనిచేయడానికి బాయ్స్ కావలెను. నెల జీతం: 15000 నుండి 20000/-. సెల్: 7075663936.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న గంగాధర్ తదితరులు

పీలేరు గ్రామీణ: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీసీఈబీ కార్యదర్శిగా నియమితులైన జంగంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాటిపర్తి గంగాధర్ తదితరులు గురువారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు ఎమ్మెల్యేను సత్కరించారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

తంబళ్లపల్లె, ములకలచెరువు: దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమర్‌ఫరూక్ సూచించారు. గురువారం తంబళ్లపల్లె భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జడ్జి దివ్యాంగుల చేత కేకు కోయించారు. దివ్యాంగులు ఎందులో తక్కువ కాదని, వారు విద్యతో పాటు మానసిక ఉల్లాసంగా ఉండాలని ఆకాంక్షించారు.

కేకు కోస్తున్న తంబళ్లపల్లె జడ్జి ఉమర్‌ఫరూక్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

?: మదనపల్లెలోని ఎన్వీఆర్ విస్తరణ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ మహిళలు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. **- గౌస్‌బాషా, ఎన్వీఆర్ వీధి**

✓: మరమ్మతులు చేయించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- ప్రమీల, కమిషనర్, పురపాలక సంఘం, మదనపల్లె**

?: మండలంలోని నీరుగట్టువారిపల్లె నుంచి కోళ్లబైలు రహదారికి ఇరువైపులా చెత్తను వేస్తున్నారు. దుర్వాసన కారణంగా దోమలు పెరుగుతున్నాయి. **- గోపాల్‌నాయుడు, నీరుగట్టువారిపల్లె**

✓: పారిశుద్ధ్య పనులు చేయించి చెత్తను తొలగిస్తాం. **- భారతి, డిప్యూటి ఎంపీడీవో, మదనపల్లె**

?: మండలంలోని సీటీఎం నుంచి అంగళ్లు మార్గంలో మురుగు కాలువలు నిర్వహణ లేక రహదారిపై వర్షపునీరు, మురుగు నిలిస్తున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. **- నరసింహులు, సీటీఎం**

✓: మురుగు కాలువల్లో పూడికలు తీయించి నీరు నిలబడకుండా చర్యలు తీసుకుంటాం. **- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె**

?: పోతబోలు పంచాయతీ కేంద్రంలో మురుగు కాలువలు పూడిపోయి నీరుపారడం లేదు. దీంతో దుర్వాసన వస్తోంది. **- ఖాన్, పోతబోలు**

✓: పారిశుద్ధ్య పనులు చేయించి పూడికను తొలగిస్తాం. **- నాగరాజు, డీఎల్‌పీవో, మదనపల్లె, - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

పారిశుద్ధ్య లోపం.. గ్రామీణులకు శాపం

మదనపల్లె గ్రామీణ, నిమ్మనపల్లె, రామసముద్రం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మురుగుతో పాటు వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఇంటింటా చెత్తసేకరణ అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ కేంద్రాల్లో తప్ప మిగిలిన గ్రామాల్లో రోజువారి తడిపొడి చెత్తసేకరణ సక్రమంగా జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కడా ఫాగింగ్ యంత్రాలు వినియోగించడం లేదు. ఈ కారణంగా గ్రామాల్లో దోమలతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు.

సీటీఎం క్రాస్ వంకలో పేరుకుపోయిన చెత్త

● మదనపల్లె నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 54 గ్రామ పంచాయతీలకు గాను 647 గ్రామాలున్నాయి. పంచాయతీ కేంద్రాల్లో తప్ప పూర్తి స్థాయిలో ఎక్కడా ఇంటింటా చెత్తసేకరణ నిర్వహించడం లేదు. కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉంది. పంచాయతీలకు కేటాయించిన ఫాగింగ్ యంత్రాలను మూలన పడేశారు. దోమల నియంత్రణకు ఎక్కడా వీటిని వినియోగంచడం లేదు.

బయ్యారెడ్డికాలనీలో ఇలా...

● మదనపల్లె మండలంలో 25 పంచాయతీల్లో 356 గ్రామాలున్నాయి. పంచాయతీ ప్రధాన కేంద్రాల్లో తప్ప ఎక్కడా చెత్తసేకరణ పూర్తిస్థాయిలో నిర్వహించడం లేదు. మురుగు కాలువల్లో చెత్తచెదారం వేస్తుండటంతో పూడికలు నిండి మురుగు ముందుకు పోవడం లేదరు. పట్టణానికి పంచాయతీ సరిహద్దులైన బసినికొండ, ఈశ్వరమ్మకాలనీ, రంగారెడ్డికాలనీ, బాబుకాలనీ, వన్నూర్‌సాబ్‌గుట్ట ప్రాంతాల్లో రోడ్లపై చెత్తదిబ్బలు దర్శనమిస్తున్నాయి.

● సీటీఎం క్రాస్, నేతాజీ కాలనీల మధ్యలోని వంకల్లో చెత్తను వేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో మురుగు కాలువలు పూడిపోవడంతో వర్షపునీరు ప్రవహించేందుకు వీలులేక మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. ● నిమ్మనపల్లె మండలంలోని 10 పంచాయతీలో 157 గ్రామాలున్నాయి. రామసముద్రం మండలంలో 19 పంచాయతీలుల్లో 134 గ్రామాలుండగా రామసముద్రం, నిమ్మనపల్లె మండల కేంద్రాల్లో ఇంటింటా చెత్తసేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. దీంతో ఇళ్లనుంచి చెత్తను తీసుకొచ్చి రహదారుల పక్కనే పడేస్తున్నారు. ఈ దిబ్బలతో దోమలకు ఆవాసాలుగా మారాయి. ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు.

పనులు పూర్తిస్థాయిలో జరిగేలా చూస్తాం

కాలువల్లో పూడికలు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీవోలకు సూచిస్తాం. రోడ్లపై వర్షపునీరు, మురుగు నిలబడకుండా చర్యలు తీసుకుంటాం. రోజువారి తడిపొడిచెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించేలా పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూస్తాం. **- నాగరాజు, డీఎల్‌పీవో, మదనపల్లె**

మార్కెట్‌లో సమస్యల పరిష్కారానికి వినతి

మదనపల్లె పట్టణం, మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మార్కెట్‌యార్డులో రైతుల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటి జంగాల శివరాం కోరారు. గురువారం డీడీవో కార్యాలయాల ప్రారంభోత్సవానికి చిత్తూరుకు వచ్చిన డిప్యూటీ సీఎంను ఛైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి అర్జీ సమర్పించారు. మదనపల్లె టమాట మార్కెట్ ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోవడం లేదని, స్థల సేకరణ అవసరమన్నారు. రైతులకు ప్రభుత్వం తరపున రాయితీతో క్రేట్లను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఛైర్మన్ తెలిపారు. ● ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించినందుకు సీఎం చంద్రబాబును మదనపల్లె జిల్లా సాధన సమితి సభ్యుడు రాటకొండ గురుప్రసాద్ శాలువతో సన్మానించారు. అమరావతిలోని సచివాలయంలో బుధవారం ఆయన సీఎంని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న మార్కెట్‌యార్డు ఛైర్మన్ జంగాల శివరామ్

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: ఎస్టీయూ మండల నూతన శాఖకు మండల కేంద్రంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా శాఖకు నూతన అధ్యక్షురాలిగా కె.పుష్పలత, మండల ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, ఆర్థికశాఖ కార్యదర్శిగా జి.నాగప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఏ.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జనార్ధన్‌రెడ్డి, సభ్యులు సీవీరమణ, కృష్ణయ్య, సదాశివ, మధుకర్, రాజేంద్ర, మాధవి, గంగాధర్ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పుష్పలత

వెంకటేశ్వర్లు

వాజ్‌పేయీ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

భూమిపూజ చేస్తున్న భాజపా నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహం ఏర్పాటుకు భాజపా నాయకులు భూమి పూజ చేశారు. ఆ పార్టీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు సాయిలోకేశ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గురువారం అమ్మచెరువుమిట్ట అన్నమయ్య కూడలిలో విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో వాజ్‌పేయీ విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మదనపల్లెలో అన్నమయ్య కూడలిలో విగహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ రోజు జరిగే విగ్రహావిష్కరణకు పరిసర నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు మదనపల్లెకు రావాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నాయకులు యల్లంపల్లె ప్రశాంత్, జబ్బల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలని విన్నపం

మాట్లాడుతున్న పాలకుంట శ్రీనివాసులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: భారతీయ అంబేడ్కర్ సేన 14వ ఆవిర్భావ మహా సభలను విజయవంతం చేయాలని ఈ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు గురువారం పీలేరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబరు 20, 21వ తేదీల్లో విజయవాడలో జరిగే ఈ వేడుకల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రవీంద్ర, మల్లికార్జున, ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తత అవసరం

చింతపర్తి(వాల్మీకిపురం), న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి జులేక బేగం అన్నారు. మండలంలోని చింతపర్తి పీహెచ్‌సీ ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో వారపు సంతలో గురువారం రైతులకు, రైతుకూలీలకు వ్యాధి వ్యాప్తిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. చిగ్గర్ అనే చిన్న కీటకాల కాటు ద్వారా ఈ వ్యాధి వస్తోందన్నారు. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల పాకలు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అరుణ, భానుబీ, హృదఈశ్వరీ, ఆశా కార్యకర్తలు, రైతులు, రైతుకూలీలు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

రోగులకు దుప్పట్ల వితరణ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్ల పంపిణీ చేశారు. వీటిని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ మాలతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రిలో ఉన్న రోగులకు చలికాలం దృష్ట్యా వీటిని అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పీటీఎం ఎస్సైగా **పరమేశ్వర్‌నాయక్** గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న హరిహరప్రసాద్ అన్నమయ్య జిల్లా కేంద్రానికి బదిలీ కాగా వీఆర్‌లో ఉన్న పరమేశ్వర్‌నాయక్‌ను ఉన్నతాధికారులు పీటీఎంకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

కంభంవారిపల్లి: కంభంవారిపల్లె ఎస్సైగా **వెంకట శివకుమార్** గురువారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న చిన్న రెడ్డెప్ప పుల్లంపేట మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . మండలంలో అసాంఘిక కార్యక్రమాల నిర్మూళనకు కృషి చేస్తానన్నారు.

మదనపల్లె ప్రభుత్వాసుపత్రి తనిఖీ

యంత్రాలను పరిశీలిస్తున్న మైక్రోబయాలజిస్ట్ సింధుహాసిని

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: క్షయ నివారణ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని తిరుపతి డీఎస్‌టీ ల్యాబ్ మైక్రోబయాలజిస్ట్ సింధుహాసిని అన్నారు. గురువారం మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని క్షయ విభాగం పరిధిలో ఉన్న గళ్ల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో అందిస్తున్న సేవలు, నమోదైన కేసుల వివరాలు, బయోసేఫ్టీ ప్రమాణాలు, పరీక్షల ఫలితాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్షయ కేసుల గుర్తింపు పెంచాలని, నిక్షయ్ యాప్‌లో వందశాతం నమోదు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. క్షయ విభాగం సూపర్‌వైజర్లు దయాలన్, ప్రభాకర్, శాంతి, జ్ఞానతిలగం, అన్నమయ్య జిల్లా ల్యాబ్ సూపర్‌వైజర్లు గంగన్న, మల్లికార్జున, భూపతిలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చక్రాల కుర్చీలు అందజేత

దివ్యాంగులకు చక్రాల కుర్చీలను అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

బహుమతులను అందజేస్తున్న ఎంఈవో హేమలత

మదనపల్లె పట్టణం,న్యూస్‌టుడే: ఎమ్మెల్యే షాజహాన్ బాషా పట్టణంలోని తన నివాసం వద్ద గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో నిర్వహించిన దివ్యాంగుల వారోత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్‌ఛైర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెలుగు ప్రత్యేక పాఠశాల సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రామసముద్రం: దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈవో హేమలత అన్నారు. రామసముద్రం తూర్పు పాఠశాలలో గురువారం భవితకేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించారు. ఎంఈవో-2 ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కంభంవారిపల్లి: దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుందని ఎంఈవో సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

మదనపల్లె విద్య: మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంఈఓ 2 రాజగోపాల్ మాట్లాడుతూ దివ్యాంగులు భవితా కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు మౌళాలి, నాయకులు కృష్ణమూర్తి, రఘు, చంద్ర, గురుప్రసాద్, గిరిబాబుతో పాటు దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దొంగతనాలపై కేసు నమోదు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మరమ్మతులకు ఇచ్చిన బోరు మోటార్లను చోరీ చేసిన ఘటన మండంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని కందుకూరుకు చెందిన ఆనంద్ అక్కడే బోరు మోటర్ల మరమ్మత్తులు చేస్తుంటారు. ఈ క్రమంలో రైతులు మరమ్మత్తులకు ఇచ్చిన మోటర్లను దుకాణంలో ఉంచి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు ధ్వంసం చేసి ఎత్తుకెళ్లారన్నారు. అలాగే దూలవారిపల్లికి చెందిన ఎనిమిది మంది రైతుల వ్యవసాయ బోర్లకు ఉన్న కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు వివరించారు.

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గారబురుజులోని ఓ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై తిప్పేస్వామి తెలిపిన వివరాల మేరకు.. గారబురుజుకు చెందిన మంచూరు వేణుగోపాల్‌రెడ్డికి ఆ గ్రామంలో ఎదురెదురుగా రెండు ఇళ్లు ఉన్నాయి. ఓ ఇంటిలో వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా ఉన్న మరో ఇంట్లోకి దొంగలు చొరబడి బీరువాను ధ్వంసం చేసి అందులోని బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లారని చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

డ్రైవరన్నా లగేజీ ఎక్కడ పెట్టుకోవాలి

ప్రయాణికుల సీట్ల పైభాగంలో లగేజీ క్యారేజీ లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. పీలేరు డిపో బస్సు నెం.ఏపీ03 జడ్ 0034లో ప్రయాణికులు కూర్చునే సీట్ల పైభాగంలో లగేజీ క్యారేజీ లేదు. ఇది పీలేరు-మదనపల్లె మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటుంది. ప్రయాణికులు తమ బ్యాగులను పెట్టుకోవడానికి ఎక్కడా స్థలం లేక పోవడంతో తమ సీట్ల మధ్యలో, కాళ్లపై పెట్టుకొని ఇబ్బందిగా ప్రయాణించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకొని లగేజీ క్యారేజీ ఏర్పాటుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పీలేరు**

వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

సమావేశంలో మాట్లాడుతున్న అనంత్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని ఫెమీ-9 మేనుస్ట్రుల్ హైజిన్ ఎడ్యుకేటర్స్ అనంత్, జయశ్రీ అన్నారు. గురువారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా సాధికార విభాగం(డబ్ల్యూఈసీ) ఆధ్వర్యంలో తమిళనాడుకు చెందిన స్త్రీ సాధికారత భారతదేశం ఫెమీ-9 సంస్థ ప్రతినిధులు మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో మిట్స్ మహిళా సాధికారత విభాగం ఛైర్‌పర్సన్ డాక్టర్ షణ్ముగప్రియ, డాక్టర్ కె.వి.గీతాదేవి, కె.కవిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

పరిపాలనా సౌలభ్యానికే డీడీవో కార్యాలయాలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పంచాయతీల పరిపాలన సౌలభ్యం కోసం డీడీవో కార్యాలయాలు దోహదపడతాయని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలోని డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పంచాయతీల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కార్యదర్శులు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో నాగరాజు, ఏపీడీ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు దారి.. బురదగా మారి

పీలేరు పట్టణంలో మదనపల్లె, చిత్తూరు మార్గాల్లో జరుగుతున్న రైల్వే వంతెన పనులు కొనసాగుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా మట్టి దారిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ దారి వర్షాలకు బురదగా మారింది. ఆ దారిలో వాహనాలు తప్ప ప్రజలు నడచి వెళ్లే పరిస్థితి లేదు. గురువారం తుపాను ప్రభావం కాస్త తగ్గడంతో పాదచారులు అటుగా వెళ్లేటప్పుడు బురద పాదచారులపై పడి దుస్తులు బురదమయంగా మారుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పీలేరు**



రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

అమ్మవారిశాలలో శ్రీచక్ర పూజ

శాంతి హోమం నిర్వహిస్తున్న వేద పండితులు, ఆర్యవైశ్యులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో గురువారం శ్రీచక్ర పూజను వైభవంగా నిర్వహించారు. శ్రీచక్ర అధిష్ఠాన దేవత అయిన శ్రీలలితా త్రిపుర సుందరి జన్మ తిథిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఉదయం శాంతి హోమం నిర్వహించారు. సాయంత్రం శ్రీలలితా సహస్ర నామ పఠనంతో అమ్మవారిని పూజించారు. వేదపండితుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక ఆర్యవైశ్యులు విశేషంగా పాల్గొన్నారు.

పోలి చెరువు నిండిందోచ్

రాజంపేట మండలంలో 1,430 ఎకరాలకు నీరందించే పోలి చెరువు నాలుగేళ్ల తర్వాత నిండు కుండలా మారింది. తుపాన్ కారణంగా ఎగువ నుంచి వరద నీరు గత రెండు రోజులుగా చెరువులోకి భారీగా చేరుతోంది. దీంతో చెరువు జలకళతో కళకళలాడుతోంది. చెరువు నిండడంతో రాజంపేట మండలంతో పాటు పెనగలూరు మండలంలోని చక్రంపేట, నల్లపురెడ్డిపల్లి, బెస్తపల్లి ఇలా నాలుగు పంచాయితీల పరిధిలో భుగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**

అన్నదాతకు ఎంత కష్టం.. నష్టం..

❖ దిత్వా తుపానుతో దెబ్బతిన్న పంటలు

❖ ఎడతెరిపి లేని వర్షాలతో అతలాకుతలం

అయ్యవారిపల్లె వద్ద నీట మునిగిన అరటి తోట

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను కారణంగా గత వారం రోజులుగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఈ వర్షాల వల్ల వ్యాపార, వ్యవసాయ రంగాలు కుదేలవుతున్నాయి. వర్షాల ధాటికి రోడ్లు, గ్రామాలు, పంట పొలాలు జలమయమవుతున్నాయి. శేషాచలం అడవుల్లో కురుస్తున్న వర్షాలకు రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని చెరువులు, కాలువలు నీటితో నిండుతున్నాయి. కడప - చెన్నై జాతీయ రహదారిపై ఉన్న రైల్వేకోడూరు పట్టణ ప్రధాన రహదారి నిరంతరం జలమయంగా మారుతోంది.

ప్రారంభ దశ పంటలకూ...

- రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల పరిధిలో బొప్పాయి, అరటి పంటలు ప్రస్తుతం ప్రారంభ దశలో ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లో పక్వ దశలో ఉన్నాయి. ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పొలాల్లో నీరు నిలిచింది. మరో రెండు, మూడు నెలలు ఈ తేమ, బురద ఆరదని రైతులు చెబుతున్నారు.
- అనేక మంది బొప్పాయి మొలకలు, అరటి మొలకలు, పిలకలు నాటుకున్నారు. ఇప్పుడు నీరు నిలిచిపోవడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. అరటి గెలలు తెగే సమయంలో పొలాల్లో నీరు నిండిపోవడంతో కాలు పెట్టలేని స్థితి. దీంతో చెట్లు, గెలలు దెబ్బతింటాయని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- సుమారు రెండు వేల ఎకరాల్లో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. మరో రెండు, మూడు రోజులు తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండడం అన్నదాతలకు ఇబ్బందికరంగా మారుతోంది.

నాలుగెకరాలు నీటిపాలు

నాలుగెకరాల్లో జీ9 అరటి సాగవుతోంది. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లభించక అందరం ఇబ్బందిపడుతున్నాం. దానికితోడు భారీ వర్షాలతో పొలమంతా నీటితో నిండిపోయింది. గెలలు కొట్టడానికి ఎవరూ రావడం లేదు. ముప్పావు వంతు కాపు తోటలోనే ఉంది. నీరు, బురద ఆరడానికి కనీసం రెండు నెలలు పడుతుంది. ఈ లోపు చెట్లు, గెలలు పాడైపోతాయి. చేతికి వచ్చిన పంట నీటిపాలవుతోంది. సుమారు రూ. 4 లక్షల నష్టం వాటిల్లుతోంది.

- వెంకటయ్య, రైతు, అయ్యవారిపల్లె

పంట నష్టం నమోదు కాలేదు

కాపు దశలో పంటలు దెబ్బతింటే పంట నష్టం కిందకు వస్తుంది. ప్రారంభ దశలో ఉండే పంటలకు అది వర్తించదు. మొలకలు, పిలకలు నాటుకున్న రైతులు పొలాల్లో నీరు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీరు వెలుపలికి వెళ్లిపోయేలా కాలువలు ఏర్పాటు చేసుకోవాలి. వర్షం ఆగగానే వాటికి తగిన ఎరువులు, మందులు వేసుకుని పంటలను కాపాడుకోవాల్సి ఉంటుంది. నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు పంట నష్టం నమోదు కాలేదు. **- ఎం.వెంకట భాస్కర్, ఉద్యాన శాఖ అధికారి, రైల్వేకోడూరు**

ఊరు ఏరైంది.. కునుకు కరవైంది

అంబేడ్కర్ నగర్‌లో మోకాలులోతు నీటిలో నిరసన తెలుపుతున్న స్థానికులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఊరేదో - ఏరేదో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. సరైన రహదారులు, మురుగు నీటి పారుదల వ్యవస్థలు లేక ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గురువారం కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని అంబేడ్కర్ నగర్, రంగనాయకులపేట, లక్ష్మీనగర్, జగడంపల్లె తదితర ప్రాంతాలలో వీధుల్లో మోకాటి లోతున నీరు ప్రవహిస్తోంది. ఆ నీటిలో ఎలా తిరగాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పల్లె ప్రాంతాలలో మట్టిరోడ్లు, సిమెంటు రోడ్లు సైతం జలమయమై దారి ఎక్కడుందో తెలియని స్థితి ఏర్పడింది.

- ఓబనపల్లె - బయనపల్లె మధ్య దారి పూర్తిగా నీటితో నిండిపోయింది. అక్కడి రైతులు ఏర్పాటు చేసుకున్న చీనీ, నిమ్మ నర్సరీలు సైతం వర్షపునీటితో నిండాయి. దిత్వా తుపాను ఎడతెరిపిలేని వర్షాలను కురిపిస్తుండడం ప్రజలను, పంటలను తీవ్రంగా ఇబ్బందిపెడుతోంది.

చక్రాల మడుగులోకి వరద

నిండుగా చక్రాలమడుగు

రాజంపేట, న్యూస్‌టుడే: గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాజంపేట పట్టణంలోని చక్రాలమడుగుకు వరద నీరు చేరుతోంది. పైతట్టు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడడంతో పుల్లంపేట పుల్లంగేరు హోరున ప్రవహిస్తోంది. ఆ వరద నీరు ఇటు పోలి చెరువు, చక్రాలమడుగుకి చేరుతోంది. ఇలా చక్రామడుగులోకి చేరిన నీరంతా చెయ్యేరుతో కలుస్తోంది.

సంతలో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

గాలివీడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని గాలివీడు వారపు సంతలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సంత దారిలోని వ్యర్థాలను తొలగించారు. రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి పనులను పూర్తి చేశారు. సెప్టెంబరు 19న 'ఈనాడు'లో 'కొనాలంటే బురద తొక్కాల్సిందే' శీర్షికన కథనం ప్రచురితమైంది. పంచాయతీ సర్పంచి లక్ష్మీదేవి స్పందించి తుపాను, వర్షాలకు వ్యాపారులు, వినియోగదారులు అవస్థలు పడకుండా పారిశుద్ధ్య పనులు చేయించారు. గుంతలను పూడ్చి బ్లీచింగు పౌడరు చల్లించారు. వ్యర్థాలు పడేయకుండా సహకరించాలని సచివాలయం సిబ్బంది కోరారు.

గాలివీడులో సంత దారిలో మరమ్మతు పనులు

3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రాజంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రొ॥ కె.తులసీ మనోహర్ (బాబు)

LVTT లక్ష్మీ వెంకటేశ్వర టింబర్స్ & ట్రేడర్స్

మా వద్ద UPVC విండోస్, PVC డోర్స్, అల్యూమినియం కప్‌బోర్డ్స్, గ్లాస్ వర్క్స్, ACP షీట్ వర్క్స్, అల్యూమినియం పార్టీషన్స్ తయారు చేసి ఇవ్వబడును.

4/411, డి.బి.ఎస్.పల్లి క్రాస్ రోడ్డు ఎదురుగా, మద్రాస్ రోడ్, రాజంపేట.

9704302029, 9346841069.

యంత్రాంగం అందుబాటులో ఉండాలి

పునరావాస ఏర్పాట్లు, ఆసుపత్రిలో వైద్య సేవలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ భావన, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తదితరులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తుపాను పరిణామాల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన సూచించారు. ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలసి గురువారం ఆమె రైల్వేకోడూరులో పర్యటించారు. గుంజనేటికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలైన నరసరాంపేట, ధర్మాపురం, గాండ్లవీధి, ఆంజనేయస్వామి గుడి వీధి ప్రాంతాలకు చెందిన ప్రజలకు స్థానిక బాలికోన్నత పాఠశాలలో పునరావాస ఏర్పాట్లు చేశారు. తహసీల్దారు అమర్‌నాథ్, ఎంపీడీవో నాగిరెడ్డితో కలసి ఆ పాఠశాలను, అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ప్రభుత్వాసుపత్రిలో అత్యవసర చికిత్సలు నిర్వహించాల్సిన వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తుపాను కారణంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు హేమరాజ్, నవీన్, పఠాన్ మౌలా తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లూరు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో ఆదినారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో పనిచేసే ఉద్యోగుల హాజరు, ప్రభుత్వం నుంచి చేయాల్సిన సర్వేలపై ఆరా తీశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇంటింటా చెత్త సేకరణను పరిశీలించారు. ప్రజలు తడి, పొడి చెత్తలు వేర్వేరుగా ఇచ్చేటట్లు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా మార్చాలని వినతి

పవన్ కల్యాణ్‌కు వినతి అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లాగా మార్చాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. గురువారం చిత్తూరు పర్యటనకు వచ్చిన ఆయనను కలసి ఇక్కడి ప్రజల ఆకాంక్షను వివరించామన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉన్నందున రాజంపేట, రైల్వేకోడూరు ప్రజలు, అధికారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే వివరించారు.

రాజంపేట గ్రామీణ: రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గురువారం రాజంపేట మండలం బోయనపల్లి వద్ద జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు రాజంపేట తెదేపా నియోజకవర్గ బాధ్యుడు జగన్‌మోహన్‌రాజు, కూటమి నాయకులు, ఐకాస నేతలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేటలో మౌలిక సదుపాయాలున్నాయని, రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి నియోజకవర్గాలకు కేంద్రంగా ఉండే అన్ని ప్రాంతాల వారికి సమాన దూరం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పార్లమెంట్ బాధ్యుడు యల్లటూరి శ్రీనివాసరాజు, ఐకాస నేతలు లక్ష్మీనారాయణ, గీతాంజలి రమణ, రాజంపేట మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్‌రాజు, రవికుమార్ నాయుడు, బీసీ నాయకుడు కుమార్, ఇతర నేతలు పాల్గొన్నారు.

గుంజనేరు వంతెనపై రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఐకాస నేతలు

తిరుమల పాదయాత్ర వాయిదా

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట నుంచి ఏటా తిరుమలకు జరిగే పాదయాత్రను ఈ సంవత్సరం వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ... ఎస్పీ, అటవీశాఖ అధికారుల హెచ్చరికల మేరకు వన్యప్రాణుల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈసారి అన్నమయ్య కాలిబాట మార్గంలో పాదయాత్ర చేయడం లేదని ఆకేపాడు ఎస్టేట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇప్పటి వరకు 22 సార్లు అడవి మార్గం ద్వారా పాద యాత్ర సాగించామని, గతంలో ఎన్నడూ ఇలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఇప్పటికే సిద్ధమైన భక్తులతో ఒంటిమిట్టకు పాదయాత్రను కొనసాగిస్తామని ఆయన చెప్పారు.

సైబర్ నేరాలపై అవగాహన

గాలివీడు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లె సీఐ టీవీ కొండారెడ్డి తెలిపారు. గోరాన్‌చెరువు సచివాలయంలో గురువారం రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మండల సమావేశం నేడు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం మండల సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆదినారాయణ తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై సభ్యులు చర్చిస్తారన్నారు. ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు.

పాఠశాలలకు బోధకులు కావాలి

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దజంగంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు గురువారం తెలిపారు. పెద్దజంగపల్లె హైస్కూల్‌లో బయాలజీ పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. స్థానికులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు.

సుండుపల్లి: మండలంలోని రాయవరం ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం బోధించడానికి అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేయడానికి అర్హులైన వారు శుక్రవారం తమ దరఖాస్తును మండల విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని ఎంఈవో వెంకటేశు నాయక్ కోరారు. ఎంపికైన వారికి నెలకు రూ.12,500లు ఇస్తారని అర్హత ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండల ఎస్సైగా బదిలీపై వచ్చిన ఎస్‌కేఎం హుస్సేన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

భూ ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

రాజంపేట గ్రామీణ: బోయనపల్లి గ్రామం వద్ద ఉన్న దోబీ ఘాట్‌ను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సెప్టెంబరు 1న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బోయనపల్లిలో పర్యటన సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ.. రజకులకు ఉండటానికి ఇంటి స్థలాలు, దోబీ ఘాట్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తమకు చెందిన 1.5 ఎకరాల భూమి ఆక్రమణను గురికావడం జరిగిందని, భూమికి సంబంధించిన సరిహద్దులు ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

ప్రతిభకు పురస్కారం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని ఐకే జూనియర్ కళాశాలలో ఈనాడు-మీతోడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై గురువారం ప్రతిభా పాటవ పోటీలు (ఉపన్యాసం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఇంటర్ మెదటి సంవత్సరం చదువుతున్న రిధా, రిఫా, ద్వితీయ సంవత్సర విద్యార్థిని ముష్కిరా విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల కరస్పాండెంట్ ఇషాక్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీల్లో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కళాశాల కరస్పాండెంట్ ఇషాక్

ప్రజా సమస్యల పరిష్కారం అధికారుల బాధ్యత

మాట్లాడుతున్న ఎంపీపీ నాగశ్రీలక్ష్మి

సంబేపల్లె: ప్రజా సమస్యల పరిష్కారానికే మండల సమావేశాలను నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మి అన్నారు. గురువారం సంబేపల్లె మండల పరిషత్ సభా భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలన్నారు. దాదాపు 35 చెరువులు నిండకుండా ఉన్నాయని చెప్పారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాదైనా కరవు మండలంగా సంబేపల్లెను ప్రకటించేలా చూడాలన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్తును ఏకకాలంలో అందిస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గుంతల దారి.. నరకంగా మారి

మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ పక్కన, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ప్రధాన రహదారి గుంతలతో దర్శనమిస్తోంది. నిత్యం ప్రజలు ఈ మార్గంలోనే ప్రయాణించాలి. పెద్ద పెద్ద గోతులు ఏర్పడినా విధిలేని పరిస్థితిలో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ఆటోల్లోనూ, ద్విచక్ర వాహనాలపైనా ప్రయాణించే వారు నిత్యం నరకం చవిచూస్తున్నారు. అధికారులు స్పందించి ఈ గుంతలను పూడ్చితే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె**

పాఠశాలలో పరిశుభ్రతా చర్యలు

గంగిరెడ్డిగారిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యాకమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం ఉన్న నేపథ్యంలో విద్యా కమిటీ అధ్యక్షుడు చొరవ తీసుకొని ఇటీవల వర్షాలకు ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించారు. పరిశుభ్రతా చర్యలు చేపట్టడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

ఘనంగా ఘంటసాల జయంతి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు 103 జయంతి వేడుకలు గురువారం లక్కిరెడ్డిపల్లె మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారుడు యలమకూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఘంటసాల మంచి గాత్రంతో పాడిన మధురమైన పాటలు, సంగీతం, పద్యాలు, భగవద్గీత ఎంతో ప్రాచుర్యం పొంది నేటికి మంచి ప్రజాదరణ పొందుతున్నాయన్నారు. ప్రతి కళాకారుడు ఆయనను స్మరించుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. తితిదే హార్మోనిస్టు జిల్లెల మహదేవ, చెక్క భజన గురువులు ఆదినారాయణ, అశోక్‌కుమార్, కాకుల వరం శంకరయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో ఘంటసాల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాకారులు

బహిరంగ ప్రకటన

రాయచోటి మండలం, మాసాపేట గ్రామంలో ఉండే మెక్కంటి కోదండరామయ్య, తండ్రి కొండయ్య మాకు ఇచ్చిన సరియైన సూచనల మేరకు ఇచ్చు బహిరంగ ప్రకటన మా కక్షిదారుడు మెక్కంటి కోదండరామయ్య క్రింది షెడ్యూలు ఆస్తిపై రాయచోటి 5వ జిల్లా జడ్జి కోర్టులో దావా OS No. 38/2011 దాఖలు చేసినాడు. సదరు దావా పూర్తి విచారణ తరువాత మా కక్షిదారునికి అనుకూలముగా కోర్టు వారు 29.12.2017లో డిక్రీ ఇచ్చి ఉన్నారు. పై కేసులోని ప్రతివాదులు దఫేదారుగారి అబ్దుల్ రహిమాన్, దఫేదారుగారి జమ్‌రుద్దీన్, మొగల్ అల్లాబకష్ బేగ్, షేక్ అబ్దుల్ గఫార్, డి.ఎస్.హబీబుర్ రహిమాన్, డి.ఎస్.పజుల్ రహిమాన్, డి.ఎస్.ముతీన్ రహిమాన్, డి.ఎస్.ముహెబుర్ రహిమాన్, డి.ఎస్.అతాపుల్లా రహిమాన్ మరియు డి.ఎస్.ఆఫ్రీన్ అనువారు ఇతరులకు మోసం చేసి అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నారు. **A.S.No.1161/2018** హైకోర్టులో దావా పెండింగ్‌లో ఉన్నది. కావున పై వారి నుండి కొన్నవారు ఎలాంటి హక్కు పొందజాలరని ఇందుమూలముగా తెలియచేయుచున్నాము.

షెడ్యూలు

అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం, మాసాపేట ఏరియాలోని S.No. 3/6 Ac 2.41 పైకి Ac 0.80 సెంట్లు.

చెక్కుబంది వివరము:

తూర్పు : ఇతరుల జాగా, **పడమర :** సాహిత్య హాల్ రస్తా,

ఉత్తరం : ఇతరుల జాగా, **దక్షిణం :** రాజంపేట-కదరి రోడ్డు

ఇట్లు :

కె.రాజమనోహర్, న్యాయవాది, రాయచోటి.

(c) eenadu

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో డిసెంబరు 11వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : డిసెంబరు 7**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

ప్రజలకు చేరువగా పాలన: కలెక్టర్

డీఎల్‌డీవో కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వినోద్‌కుమార్

బాపట్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పట్టణంలోని శీలంవారిపాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూ.15.15 లక్షలతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్లలో డీఎల్‌డీవో కార్యాలయాలు ఏర్పాటయ్యాయన్నారు. ఇవి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి దోహదపడతాయన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఏడీ జనార్దన్‌రావు, డీఎల్‌డీవో విజయలక్ష్మి, పీడీ డ్వామా విజయలక్ష్మి, డీపీవో ప్రభాకర్, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, ఎంపీడీవో బాబూరావు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ పర్యటన నేడు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం చిలకలూరిపేట రానున్నారు. స్థానిక శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు, క్రీడాసామగ్రి అందజేస్తారు. పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, విద్యా శాఖాధికారులు పర్యవేక్షించారు.

పర్యటన సాగనుందిలా.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం ఉదయం 10 గంటలకు మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. 11 గంటలకు శారదా జడ్పీ ఉన్నత పాఠశాలకు చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెగా పీటీఎంలో పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడతారు. అనంతరం బయల్దేరి 2 గంటలకు మంగళగిరికి చేరుకుంటారు. డీసీఎం రాక సందర్భంగా పాఠశాలను సుందరంగా ముస్తాబు చేశారు.

ప్రణాళిక లోపం.. రైతులకు శాపం

వరదతో పంటలకు ముంపు ముప్పు

ఈనాడు- అమరావతి, న్యూస్‌టుడే - మార్టూరు

పర్చూరు వాగును విస్తరించకపోవడం.. పర్చూరు దిగువన ప్రవాహానికి అడ్డంకులు ఉండటంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద వెనక్కి వచ్చి పంటలు ముంపునకు గురవుతున్నాయి. మొంథా తుపాను సమయంలో వరద ప్రవాహం పర్చూరు వాగులోకి వెళ్లలేని పరిస్థితుల్లో పంటలు ముంపునకు గురవుతున్నాయని వాడరేవు - చిలకలూరిపేట మార్గంలో రెండుచోట్ల రోడ్డు తవ్వేసి నీటిని దిగువకు వదలాల్సి వచ్చింది. పర్చూరు దాటిన తర్వాత వాగు ప్రవాహం కొమ్మమూరు కాలువ కిందగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ వరద మొత్తం వెళ్లే అవకాశం లేకపోవడంతో నీరు వెనక్కి తన్నింది. నీటి ప్రవాహం ఎక్కడికక్కడ ఆగిపోవడంతో వెనుక వైపు పొలాలు మునిగాయి.

రోడ్డు వెంబడి నిలిచిపోతున్న నీరు.. ఎగువ నుంచి వచ్చే నీరు వాడరేవు- చిలకలూరిపేట రోడ్డు వెంబడి ప్రవహిస్తూ పర్చూరు వాగులో కలుస్తుంది. మార్గం వెంబడి డ్రెయిన్ లేకపోవడంతో వర్షపునీరు పొలాల మీదుగా ప్రవహిస్తోంది. రోడ్డుకు ఇరుపక్కలా మురుగునీటి కాలువ డిజైన్‌లో లేనందున నిర్మించలేదు. అంతకు ముందు ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా డ్రెయిన్ లేకపోయినా వరద నీరు లోతట్టు ప్రాంతం గుండా వెళ్లేది. పర్చూరు నుంచి కారంచేడు వరకు రోడ్డు వెంబడి వరద ప్రవహించడానికి కాలువ ఉండేది. జాతీయ రహదారి నిర్మాణంలో దాన్ని పూడ్చివేశారు. నిబంధనల మేరకు డిజైన్లో ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణం లేనందున సమస్య ఏర్పడింది. కొన్నిచోట్ల కల్వర్టులు నిర్మించారు. మొంథా తుపాను ప్రభావంతో రోడ్డు వెంబడి కిలోమీటర్ల మేర నీరు నిలిచి పొలాలు ముంపునకు గురికావడంతో అవసరమైన ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

పిచ్చిమొక్కలతో నిండిన పర్చూరు వాగు

● పర్చూరు - తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు పక్కన ఉన్న 220 కేవీ విద్యుత్తు కేంద్రం వద్ద పొలాలు మునిగిపోవడంతో ఇప్పుడు శాశ్వతంగా డ్రెయిన్ ఏర్పాటు చేస్తున్నారు. వాడరేవు - చిలకలూరిపేట జాతీయ రహదారి 167ఏ నిర్మాణాన్ని మొత్తం 47 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా రూ.677.88 కోట్లతో చేపట్టారు. ఫిబ్రవరి 2024లో మొదలైన పనులు ఫిబ్రవరి 2026 నాటికి పూర్తి చేయాలనేది ఒప్పందం. లక్ష్యం మేరకు పనులు సాగడంతో వచ్చే ఫిబ్రవరి నెలలోనే అందుబాటులోకి రానుంది.

రెండు కల్వర్టుల నిర్మాణం.. రహదారి నిర్మాణం డిజైన్ మేరకు పూర్తి చేస్తున్నాం. రోడ్డు తవ్వేసిన రెండుచోట్ల పది మీటర్ల వెడల్పున కల్వర్టులు నిర్మించాలని జిల్లా యంత్రాంగం నుంచి సూచనలు రావడంతో ఆ మేరకు పనులు చేపట్టాం' అని జాతీయ రహదారుల విభాగం డీఈ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

6న అగ్రి బీఎస్సీ(ఆనర్స్) ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రి బీఎస్సీ (ఆనర్స్) కోర్సులో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాలకు అగ్రిసెట్-2025లో ర్యాంకులు సాధించి ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 6న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ జరగనుందన్నారు. పూర్తి వివరాలకు angrau.ac.inని చూడాలని సూచించారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our NARASARAOPET BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager **Mr.M.ADISESHA RAO,** for futher details.
Mobile No. 8008229506, Landline: 08647-222674, 227161.

6న త్రికోటేశ్వరుడికి ఆరుద్రోత్సవం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండపై మేధాదక్షిణామూర్తి స్వరూప త్రికోటేశ్వర స్వామి ఆరుద్రోత్సవం ఈ నెల 6న నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కార్తిక మాసం తర్వాత వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయంలో వేడుక నిర్వహిస్తారు. ఆ రోజు రాత్రి 12 గంటలకు జ్యోతి దర్శనం ఏర్పాటు చేస్తారు. అనంతరం మహన్యాస పూర్వకంగా మహారుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఆవు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, సుగంధ ద్రవ్యాలు, విభూది, గంధం, కుంకుమ, తైలంతో 11 సార్లు అభిషేకం చేస్తారు. అన్నాభిషేకం నిర్వహిస్తారు. మరుసటి రోజు 7వ తేదీన స్వామికి అభిషేకాలు ఉండవు. ఉదయం గణపతి, రుద్ర, శాంతి, వాస్తు హోమాలు, పూర్ణాహుతి నిర్వహిస్తారు.

దీక్ష విరమణ.. మేధాదక్షిణామూర్తి దీక్ష స్వీకరణతో సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. 40 రోజుల పాటు దీక్షలు ఆచరిస్తారు. దీక్షలు స్వీకరించిన భక్తులు పట్టణంలోని శివాలయం నుంచి పాదయాత్రగా కొండకు చేరుకుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి భక్తులు దీక్షల విరమణకు కొండకు రానున్నారు. దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు పాల్గొంటారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ దాతల సహకారంతో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేసింది.

పత్రం చెబుతుంది.. విద్యార్థి భవిత!

నేడు మెగా పీటీఎం-3.0లో అందజేత



ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసే సమగ్ర ప్రగతి పత్రం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ యాజమాన్య కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు (సమగ్ర ప్రగతి పత్రం) అందించే విధంగా ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి చర్యలు తీసుకుంది. కళాశాలల్లో శుక్రవారం జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం-3.0)లో వీటిని విద్యార్థుల తల్లిదండ్రులకు అందించనున్నారు. పత్రంలోని నాలుగు పేజీల్లో ఆకట్టుకునేలా ముఖ చిత్రం, విద్యార్థి వివరాలు, విద్యా నైపుణ్యం (మార్కులు, హాజరు), సమగ్ర పరిశీలన (అభ్యసన స్థాయి గ్రేడ్లు, నైపుణ్యాలు, ఉద్యోగపరంగా భవిష్యత్తు లక్ష్యం, క్లాస్ ఇన్‌ఛార్జి అభిప్రాయం), తల్లికి వందనం లబ్ధి అందిందా లేదా? అనే వివరాల్ని ప్రిన్సిపల్ సంతకంతో పొందుపర్చారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు కళాశాల నుంచి ఎలాంటి సహకారం అవసరమో తెలుసుకునేలా తల్లిదండ్రుల అభిప్రాయాల్ని నమోదు చేయనున్నారు. ప్రభుత్వ యాజమాన్య కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులందరికి సమగ్ర ప్రగతి పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా ఇంటర్ బోర్డు పర్యవేక్షకాధికారిణి లీలావతిదేవి తెలిపారు.

ఏసీబీ వలలో విద్యుత్తు ఏఈ

కారంపూడి, న్యూస్‌టుడే: ఇనుప పరికరాలు తయారు చేసే దుకాణానికి విద్యుత్తు సర్వీసు, మీటరు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన ఏఈ కోట పెద మస్తాన్‌ను ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. కారంపూడికి చెందిన షేక్ మస్తాన్ జానీ ఇనుప సామగ్రి దుకాణం ఏర్పాటు చేసి, మూడు నెలలుగా విద్యుత్తు సర్వీసు, మీటరు కోసం తిరుగుతున్నారు. ఏఈ రూ.25 వేలు డిమాండ్ చేయడంతో విసుగెత్తి ఏసీబీని ఆశ్రయించారు. లంచం తీసుకుంటుండగా ఏఈని పట్టుకున్న ఏసీబీ అధికారులు అతని నుంచి రూ.25 వేలు స్వాధీనం చేసుకున్నారు. సీఐలు నాగరాజు, సుబ్బారావు, ఎస్సైలు మన్మథరావు, సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-బస్సుకు ఆర్టీసీ ఎస్

రీజియన్ పరిధిలో 150 కావాలని ప్రతిపాదన

ఈనాడు - అమరావతి

పర్యావరణహితంగా.. కాలుష్యరహితంగా ఉండే విద్యుత్తు బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. గుంటూరు, మంగళగిరి నుంచి రాజధాని అమరావతి, విజయవాడ మధ్య వినియోగించేందుకు 150 ఈ-బస్సులు అవసరమని ప్రతిపాదించారు.

ఎందుకంటే... ● కూటమి ప్రభుత్వం రాగానే రాజధాని అమరావతి నిర్మాణ పనులు తిరిగి పట్టాలెక్కాయి. ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగుల రాకపోకలకు ఆర్టీసీ ప్రస్తుతం కొన్ని సర్వీసులు నడుపుతోంది. ● భవిష్యత్తులో రద్దీ మరింతగా పెరుగుతుందన్న అంచనాతో మంగళగిరి డిపోనకు 50, గుంటూరు-2 డిపోనకు వంద విద్యుత్తు బస్సులు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ● మంగళగిరి డిపో నుంచి సచివాలయం, హైకోర్టు, సీఆర్డీఏ కార్యాలయం, విజయవాడ మధ్య నడపాలని నిర్ణయించారు. ● గుంటూరు-2 డిపో నుంచి రాజధాని, విజయవాడతోపాటు పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని ప్రధాన పట్టణాల వరకు వినియోగించాలని కూడా ప్రతిపాదించారు. ● గుంటూరు-విజయవాడ నాన్‌స్టాప్ బస్సుల స్థానంలో వీటిని ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు.

● ప్రయాణికుల అభిప్రాయాలు, ఆయా మార్గాల్లో భవిష్యత్తు అవసరాలపై అధ్యయనం చేసిన అధికారులు.. ఛార్జింగ్ పాయింట్లు ఎక్కడ పెట్టాలి? ఏమేం వసతి సౌకర్యాలు కల్పించాలో ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. మంగళగిరి డిపో గ్యారేజీలోని ఖాళీ స్థలం.. ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ప్రస్తావించారు.

● ఉమ్మడి జిల్లాలో కాలం చెల్లిన బస్సులు అనేకం గతంలో ఉండేవి. క్రమేణా వాటిని మూలకు పెడుతున్నారు. ఆర్టీసీ నిబంధనల ప్రకారం.. 15 సంవత్సరాలు పూర్తయిన, 17 లక్షల కిలోమీటర్లు తిరిగినవాటిని రవాణాకు వినియోగించకూడదు. వాటికి ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం సమకూర్చే విద్యుత్తు బస్సులపై దృష్టి పెట్టామని ఆర్టీసీ అధికారులు 'ఈనాడు'కు తెలిపారు.

బిల్లులు చెల్లించేదెప్పుడు?

తుపాను సహాయక చర్యలకు రూ.వేల ఖర్చు

న్యూస్‌టుడే, (రైలుపేట) బాపట్ల, చీరాల అర్బన్



పునరావాస కేంద్రంలో బాధితులకు ఆహారం వడ్డన

మొంథా తుపాను సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు, నిరుపేదలకు పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందించిన బిల్లుల తాలూకు చెల్లింపుల్లో జాప్యం చోటుచేసుకుంటోంది. జనరేటర్లు, దీపాలు ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులు రూ.వేలు ఖర్చు చేశారు. కార్యదర్శులు ఖర్చుల వివరాలు ఎంపీడీవోలకు అందజేశారు. ఇవి ఎలా చెల్లించాలి, నిధుల విషయంలో ఇంకా స్పష్టత లేదు.

జిల్లాలో అక్టోబరు 27 నుంచి 30 వరకు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 460 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేశారు. బాపట్ల, రేపల్లె, చీరాల, అద్దంకి పట్టణాలతో పాటు గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటుచేసి పేదలకు అల్పాహారం, భోజనం అందించారు. ఖర్చుల నిమిత్తం ఒక్కో నియోజకవర్గానికి రూ.5 లక్షల చొప్పున కేటాయించారు. జిల్లా కేంద్రంలో పునరావాస కేంద్రాల నిర్వహణ, మూడ్రోజులు భోజన ఖర్చుల కింద రూ.5 లక్షలకు పైగా వ్యయమైంది. రూ.లక్షన్నర చెల్లించారు. ఇంకా రూ.మూడున్నర లక్షలకు పైగా రావాల్సి ఉంది.

● పునరావాస కేంద్రాల నిర్వహణ బిల్లులు రూ.25 లక్షలకు పైగా ఉన్నాయి. తుపాను వచ్చి వెళ్లి నెల దాటిందని తమ జేబులో నుంచి తీసి ఖర్చు పెట్టామని, బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని కార్యదర్శులు అడుగుతున్నారు. విషయాన్ని కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ నిధుల నుంచి బిల్లులు తీసుకునే అవకాశం కల్పిస్తూ డీపీవో ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు.

● పునరావాస కేంద్రాల్లో వసతుల కల్పనకు పంచాయతీ కార్యదర్శులు కొంత మొత్తం ఖర్చు చేశారు. తుపాను తీరం దాటే సమయంలో 28న రాత్రి జోరువాన కురిసింది. కరెంటు సరఫరా నిలిచిపోవడంతో జనరేటర్లు, దీపాలు అద్దెకు తెచ్చి ఏర్పాటు చేశారు. తాగునీటి వసతి కల్పించారు. భోజనాలు కాకుండా వీటికే ఒక్కో పంచాయతీలో రూ.8 - రూ.15 వేల వరకు వ్యయమైంది. భోజనాల ఖర్చుకు మాత్రమే బిల్లులను తహసీల్దార్లు ఆర్డీవోల ద్వారా డీఆర్వోకు పంపించారు. బాపట్ల, చీరాల, రేపల్లె డివిజన్ల పరిధిలో ఈ బిల్లుల వ్యయమే రూ.1.10 కోట్ల వరకు ఉంది. ప్రభుత్వం నుంచి జిల్లాకు రూ.1.03 కోట్లు వచ్చినట్లు తెలిసింది. ఆహార సరఫరా బాధ్యతను చాలావరకు వీఆర్వోలే తీసుకున్నారు. వారు చేయలేని చోట పంచాయతీ కార్యదర్శులు భోజనం వండించి పంపిణీ చేశారు.

విపత్తులు వీడక.. వేట సాగక..

ఇబ్బందుల్లో మత్స్యకారులు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: మొన్న మొంథా.. నిన్న దిత్వా తుపానుతో సముద్రంలో చేపల వేట సాగడం లేదు. చేపలు ఎక్కువగా లభించే అవకాశమున్న అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో తుపాన్లు, అల్పపీడన ప్రభావంతో వేట సాగకపోవడంతో జీవనం కష్టంగా మారిందని మత్స్యకారులు వాపోతున్నారు. ఈ సంవత్సరం వేట నిషేధం దగ్గర నుంచి ఇవే పరిస్థితులు ఎదురవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.



- తీర ప్రాంతం: 74 కిలోమీటర్లు
- మండలాలు: 8
- మత్స్యకార గ్రామాలు: 63
- నమోదైన బోట్ల సంఖ్య: 2852

జిల్లాలోని రేపల్లె, బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం, పిట్టలవానిపాలెం, చీరాల, చిన గంజాం, వేటపాలెం మండలాల్లో తీరం వెంట ఉన్న గంగపుత్రుల ప్రధానవృత్తి చేపల వేట. వేకువ జామునే వేటకు వెళ్లి తెచ్చిన మత్స్య సంపదను విక్రయించగా వచ్చిన ఆదాయంపైనే జీవనం సాగిస్తుంటారు. ఒకప్పుడు సముద్రంలో కొద్ది దూరం వెళితే చేపలు సమృద్ధిగా దొరికేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంజిన్ లేని మరబోటుకు ఇద్దరు వెళ్లి వస్తే కనీసం రోజు వారీ కూలి గిట్టుబాటు కావడం లేదని మత్స్యకారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వరుస ప్రకృతి వైపరీత్యాలతో వేట సాగక ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు. చేపల వేట విరామ సమయంలో సాయం అందిస్తున్న ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టి, తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

(c) eenadu

జాతీయ రహదారి విస్తరణకు చర్యలు తీసుకోండి

బాపట్ల, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 216ని నాలుగు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనకు సంబంధించి తక్షణమే చర్యలు చేపట్టాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కోరారు. గురువారం న్యూ దిల్లీలో మంత్రిని ఎంపీ కలిశారు. బాపట్ల పార్లమెంటు పరిధిలో ఈ పనులు పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు తీరప్రాంత అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి పనులు ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడుతున్న ఎంపీ కృష్ణప్రసాద్

9న మెగా ఉద్యోగ మేళా

బాపట్ల: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 9న అద్దంకి నియోజకవర్గంలో 12 కంపెనీలతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడపత్రికను కలెక్టర్ వినోద్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో విభిన్న రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని యువత పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిణి మాధవి, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్ బేగాల, ఏడీ ఎస్డీ రవికిరణ్, డీఎంహెచ్‌వో విజయమ్మ ఉన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే : జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ చెప్పారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా అధికార యంత్రాంగంతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎక్కడా గోనె సంచులు కొరత లేకుండా చూడాలని, కేంద్రాల ద్వారా రైతుల నుంచి వేగవంతంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణకు టెస్టింగ్ కిట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. సంయుక్త కలెక్టర్ భావన, డీఎంహెచ్‌వో విజయమ్మ, ఇన్‌ఛార్జి డీఏవో అన్నపూర్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డీపీవో ప్రభాకర్, డీఎస్‌వో జమీర్‌బాషా, సివిల్‌సప్లయ్ డీఎం శ్రీలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పోటీతత్వంతోనే ప్రగతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సమాజంపై అవగాహన పెంచుకుని అన్ని రంగాల్లో రాణించాలని డీఆర్వో ఓబులేసు పేర్కొన్నారు. ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల పరిధిలో జాతీయ రహదారుల వెంబడి ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో... పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఒంగోలు దక్షిణ బైపాస్‌లోని ఆస్టోనా ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన వేడుకలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. పోటీతత్వం, నైపుణ్యాభివృద్ధితో మంచి అవకాశాలు పొందవచ్చన్నారు. మొత్తం 180 మందిని ప్రోత్సహకాలకు ఎంపిక చేసి... మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.5 వేలు చొప్పున అందజేశారు. డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, జాతీయ రహదారుల సంస్థ పీడీ అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు చెక్కు అందజేస్తున్న డీఆర్వో ఓబులేసు, డీఎస్పీ శ్రీనివాసరావు

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Digital Partner TV Partner Organised by

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్ జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలోని తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్స్, అబ్డామినల్ గార్డ్, హ్యాండ్ గ్లోవ్స్ వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అంపైర్ నిర్ణయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☞ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☞ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా
ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీసు, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు-522 005
వివరాలకు: 7799102585, 8328360034
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెడ్చల్‌లను ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

పంచాయతీ నిధులు ఏమైనట్లు?

★ మూడేళ్లలో రూ.3 కోట్లకు పైగా అవినీతి ★ సర్పంచి చెక్ పవర్ పునరుద్ధరణ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మేజర్ గ్రామ పంచాయతీలో 2022-23 సంవత్సరంలో రూ.1.73 కోట్ల సాధారణ నిధుల దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై విచారణ జరిగి రెండేళ్లు కావస్తున్నా చర్యలు శూన్యం. దీనిపై కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు నిర్లక్ష్యం కనిపిస్తోంది. నిధుల దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలతో కార్యదర్శి మోహన్‌బాబును విధుల నుంచి తొలగించారు. సర్పంచి ప్రసన్న చెక్ పవర్ రద్దు చేశారు. దుర్వినియోగమైన నిధులు రాబట్టకపోగా సర్పంచికి తాజాగా చెక్ పవర్ పునరుద్ధరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిధుల దుర్వినియోగం, సర్పంచి వివరణలపై కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ 2024 మార్చి 15న పంచాయతీ కార్యాలయంలో విచారించారు. నిబంధనలకు విరుద్ధంగా నిధులను గుత్తేదారుకు చెల్లించారని ప్రధాన ఆరోపణ. పంచాయతీ నిబంధనల ప్రకారం సర్పంచి బంధువులకు కాంట్రాక్టు పనులు అప్పగించకూడదు. శిఖా వెంకటేశ్వర్లు అనే గుత్తేదారుకు పనులు అప్పగించి నిధులు డ్రా చేసుకున్నారు. వెంకటేశ్వర్లు సర్పంచి ప్రసన్న తండ్రి కావడం గమనార్హం. 2022 జనవరి నుంచి 2023 మార్చి వరకు కాంట్రాక్టు సిబ్బంది 67 మందికి రూ.92 లక్షలు చెల్లించినట్లు పేర్కొన్నారు. పంచాయతీలో చెత్త సేకరించే ట్రాక్టర్లు రెండు మాత్రమే వినియోగంలో ఉండగా మూడింటికి డీజిల్ వినియోగించారని, ఫాగింగ్, పెట్రోలు వినియోగానికి రూ.10.33 లక్షలు వెంకటేశ్వర్లుకు చెల్లించినట్లు తప్పుడు బిల్లులు పెట్టినట్లు విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఆరోపణల నేపథ్యంలో కార్యదర్శి మోహన్‌బాబును విధుల నుంచి తొలగించి సర్పంచి ప్రసన్నకు నోటీసులు జారీ చేశారు. సరైన సమాధానం రానందున మూడు నెలల పాటు చెక్‌పవర్ రద్దు చేశారు. ఇది గతనెలాఖరు వరకు కొనసాగింది. కాగా ఈ నెల 2న సర్పంచి చెక్ పవర్‌ను పునరుద్ధరిస్తూ డీపీవో ఆదేశాలు జారీచేశారు. షరతులతో చెక్‌పవర్ పునరుద్ధరించామని డీపీవో ప్రభాకరరావు తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు విచారణ పూర్తికానప్పటికి కొన్ని షరతులతో చెక్‌పవర్ ఇస్తున్నామన్నారు. విచారణలో అవినీతి రుజువైతే ఆ మొత్తాన్ని సర్పంచి నుంచి రికవరీ చేస్తామన్నారు. విచారణ త్వరలో ముగిసేలా చూస్తామన్నారు.

★ పంచాయతీలో 2021-22 సంవత్సరంలోనూ రూ.2.34 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు హైకోర్టు అడ్వొకేట్ గోపాలకృష్ణ, కలెక్టరుకు ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి డీపీవో రమేష్ 2022 సెప్టెంబరులో విచారణ జరిపారు. ఇప్పటికీ వివరాలు బహిర్గతం కాలేదు.

టైర్ పంక్చరై.. కారు బోల్తా

ఒకరి దుర్మరణం... ఇద్దరికి గాయాలు

మనోహర్‌రాజు (పాతచిత్రం)

కారంచేడు: ప్రమాదవశాత్తూ టైరు పంక్చరు కావడంతో కారు బోల్తా కొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. కారంచేడు పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని రామనగర్, ఉప్పల్ ప్రాంతాల్లో నివసించే ముంగర మనోహర్‌రాజు(45), జాన్‌సిల్వెస్టర్‌రాజు, నిరీక్షణరాజులు అన్నదమ్ములు. చీరాల మండలం వాడరేవులో తమ పెద నాన్న కుమారుడి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గురువారం కారులో వస్తున్నారు. మండల పరిధిలోని కుంకలమర్రు వద్ద పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారిపై ఒక్కసారిగా కారు వెనుకటైరు పంక్చర్ కావడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి, అవతలి రోడ్డుపై పడింది. ఈ ఘటనలో మనోహర్‌రాజు తలకు, కుడి చేతికి తీవ్ర గాయాలై అక్కడికక్కడ మృతిచెందారు. గాయాలపాలైన మరో ఇద్దర్ని చికిత్స నిమిత్తం 108లో చీరాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని కారంచేడు ఎస్సై ఖాదర్‌బాషా పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం చీరాల ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు హైదరాబాద్‌లోని ఓ టీవీ ఛానల్‌లో వీడియో ఎడిటర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో పాల ఆటో చోదకుడి మృతి

పున్నయ్య (పాత చిత్రం)

చక్రాయపాలెం(అద్దంకి): ఆగి ఉన్న లారీని పాల ఆటో ఢీకొన్న సంఘటనలో చోదకుడు మురికిపూడి పున్నయ్య(55) మృతిచెందారు. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. శిక్షణ ఎస్సై వెంకటేశ్వర రెడ్డి అందించిన సమాచారం మేరకు.. మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన పున్నయ్య సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు-ఏల్చూరు మధ్య గల ప్రైవేటు డెయిరీకి పాలు సరఫరా చేస్తుంటారు. రోజు మాదిరిగా బుధవారం రాత్రి డెయిరీ వద్ద పాల క్యాన్‌లు దింపాడు. ఖాళీ క్యాన్‌లతో అద్దంకి వైపు వస్తున్నారు. చక్రాయపాలెం సమీపంలోని మలుపు వద్ద కందిపప్పు లోడు లారీ మరమ్మతులకు గురై నిలిచింది. ఎలాంటి ముందస్తు సూచికలు లేకపోవడంతో ఆ లారీని పాల ఆటో ఢీకొట్టింది. ఆటో నడుపుతున్న పున్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఆయన్ను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు. మృతుడికి భార్య కుమారి, ఐదుగురు సంతానం ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శిక్షణ ఎస్సై తెలిపారు.

● లారీ ఢీకొని..

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ యాచకుడు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. చినగంజాంకు చెందిన యాచకుడు హరిబాబు (68)... గత కొంతకాలంగా ఉప్పుగుండూరు బైపాస్‌లోని బస్ షెల్టర్‌లో ఉంటున్నారు. గురువారం తెల్లవారు జామున రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు.

జాతీయ ఈత పోటీల్లో కానిస్టేబుల్ ప్రతిభ

నాగబ్రహ్మారెడ్డిని అభినందిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జాతీయ మాస్టర్స్ ఈత పోటీల్లో బాపట్లకు చెందిన కానిస్టేబుల్ నాగబ్రహ్మారెడ్డి ప్రతిభ చూపి మూడో స్థానం సాధించి కాంస్య పతకం సాధించాడు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కానిస్టేబుల్‌ను ఎస్పీ ఉమామహేశ్వర్ అభినందించారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పతకాలు గెలిచి పోలీసు శాఖ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

లోపభూయిష్టంగా డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ పురపాలక సంఘానికి రూపొందించిన డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్ పూర్తి లోపభూయిష్టంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పురపాలక కమిషనర్‌కు ఆయన బుధవారం లేఖ రాశారు. లేఖలోని వివరాలను ఆయన విడుదల చేశారు. నూతన రోడ్లు, రహదారుల విస్తరణ జోన్ల ఏర్పాటు ప్రతిపాదనలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇది ఆమోదం పొందితే బాపట్ల ప్రాంత ప్రజలు నిర్మాణ అనుమతులకు తీవ్రంగా ఇబ్బంది పడతారన్నారు. రెండు, మూడు సెంట్ల స్థలాలు కలిగి ఎన్నో తరాలుగా నివసిస్తున్న చిన్న, మధ్యతరగతి వర్గాల వారు నూతనంగా నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు రాక తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. దీనిని నిశితంగా పునఃపరిశీలన చేయాలన్నారు. మాస్టర్‌ప్లాన్‌పై అభ్యంతరాల స్వీకరణ గడువును మరో నెల రోజులు పొడిగించాలని కోరారు.

అదుపు తప్పితే కాలువలోకే..

కుర్రవానిపాలెం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం సమీపంలో పమిడిపాడు మేజర్ కాలువపై నిర్మించిన కల్వర్టుపై కొద్దినెలల క్రితం రక్షణ గోడలు నిర్మించారు. అవి నిర్మించిన కొద్దిరోజులకే పడిపోయాయి. దీంతో దానిపై వాహనాలు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నాయి. ప్రమాదవశాత్తు అదుపుతప్పితే వాహనాలు నేరుగా కాలువలో పడిపోయే అవకాశం ఎక్కువగా ఉంది. గతంలో ఈ ప్రదేశంలో వాహనాలు కాలువలో పడిన సందర్భాలు ఉన్నాయి. అధికారులు స్పందించి కల్వర్టుకు రక్షణ గోడలు నిర్మించాలని చోదకులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా వెళ్తున్న వాహనం

యాంపీ థియేటర్ ప్రారంభం రేపు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లోని సర్కిల్ ఆఫ్ ట్రస్ట్ ప్రాంగణంలో శనివారం యాంపీ థియేటర్ ప్రారంభించనున్నారు. ఎన్ఆర్ఐ, దాత రాజా కరణం ఆర్థిక సహకారంతో ఆయన సతీమణి డాక్టర్ వై.నిర్మల పేరిట రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. మరో రూ.20 లక్షలతో సమీపంలోనే శుశ్రుతుడి విగ్రహాన్ని నెలకొల్పనున్నారు. గత మూడు నెలలుగా రాజస్థాన్‌లో మకరానా మార్బుల్‌తో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. మరికొన్ని విగ్రహాలు కూడా నెలకొల్పనున్నట్లు జీజీహెచ్ వర్గాలు తెలిపాయి.

నేడు అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు శుక్ర, శనివారాల్లో శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు పీఈటీ డాక్టర్ టి.సుశీలమ్మ తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం కళాశాలలో ఆవిష్కరించారు. పోటీలకు ఛైర్మన్‌గా ప్రధానాచార్యులు డాక్టర్ వేల్పుల మోహనరావు వ్యవహరిస్తారన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులతో వర్సిటీ' వాలీబాల్ జట్టును ఎంపిక చేస్తారన్నారు. ఈనెల 11 నుంచి కాకినాడలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో ఈ జట్టు భాగస్వామ్యం అవుతుందని చెప్పారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు

చీరాల అర్బన్: ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన నాగిరెడ్డి పట్టణ పరిధిలోని పాపరాజుతోటలో తన మిత్రుడి వద్దకు బుధవారం వచ్చారు. ముంతావారి సెంటరు సమీపంలోని ఓ రెస్టారెంట్ వద్ద తన హోండా షైన్ వాహనాన్ని నిలిపి, పక్కనే ఉన్న బ్యాంకులోకి వెళ్లి రాగా, బండి కనిపించలేదు. దీంతో చోరీకి గురైందని గుర్తించిన బాధితుడి ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, 152, 163 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

చేపల పట్టేందుకు చెరువు నీరు విడుదల

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంట చెరువు నుంచి నీటిని విడుదల చేయడంతో మొక్కజొన్న, మిర్చి సాగు చేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి మండలంలోని అలవలపాడులో చోటుచేసుకుంది. గ్రామంలో పంట చెరువును చేపలు పెంచుకోవడానికి అధికారులు అద్దెకు ఇచ్చారు. గడువు ముగియడంతో చేపలు పట్టేందుకు నిర్వాహకులు నీటిని నాలుగు రోజులుగా విడుదల చేస్తున్నారు. దీంతో చెరువుపై ఆధారపడి 50 ఎకరాల మొక్కజొన్న, 15 ఎకరాలు మిరప సాగు చేశారు. చెరువులో నీరు అడుగంటడంతో పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ నారాయణస్వామికి కర్షకులు బాచిన సురేంద్రబాబు, మరికొంత మంది ఫోన్‌లో ఫిర్యాదు చేయగా గురువారం సాయంత్రం ఆయన చెరువును పరిశీలించారు. తక్షణం నీటి విడుదల నిలిపివేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎన్ఎస్పీ అధికారులతో మాట్లాడి వెంటనే చెరువును నింపాలని వారికి సూచించారు.

నీటి విడుదలను తక్షణం నిలిపివేయాలని కాపలదారుడికి సూచిస్తున్న ఏఈ నారాయణస్వామి

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట, బేబీ కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9154085588, 9154935588.

REAL ESTATE

FLAT FOR SALE

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్2 లోటస్ అపార్ట్‌మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్ 3000 Sft ఫ్లాట్ అమ్మకం. ఫుల్ ఫినిష్డ్. 94402 60714.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Civil Engineer. Exp. in 3 Yrs. Work at Chirala. Qly: Diploma/ B.Tech/ M.Tech. Cont: Assetpri Constructions. Ph:7416488208.

Wanted Sales Executives For Guntur, Ongole for Mahesh Extruions (P) Ltd Bellari Send Your Resumes maheshpvcpipes@gmail.com.

Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist. English fluency is must. Montessori EM School, GNT. 8121400100.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్. HDFC/AXIS బ్యాంక్, క్లర్క్ లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 97039 71968.

గుంటూరు ఆర్.టి.సి కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 80740 28964.

హోటల్ కుంభకర్ణ, కొరిటిపాడు, గుంటూరు రూమ్ సర్వీస్ బాయ్స్ (ఉ॥8-సా॥6) హౌస్ కీపింగ్ స్టాఫ్ (M) (ఉ॥8-సా॥5) సెక్యూరిటీ గార్డ్స్ (సా॥6-ఉ॥6) కావలెను. 80564 30833.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతన కొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్, రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు, మంగళగిరి నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూవీలర్ తప్పనిసరి. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

మహానాడు మీడియా, గుంటూరులో పనిచేయుటకు "వీడియో ఎడిటర్" కావలెను. Ph: 73372 22004.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K. ✆ 8977639662, 8977639663.

చీరాల పట్టణంలో నూతనంగా ప్రారంభంకానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. ఆసక్తిగల వారు ✆ 98668 99390.

గుంటూరు, బ్రాడీపేటలోని ప్రముఖ జ్యూయలరీ షోరూం వారికి 25-30 సం॥ల వయస్సు, జ్యూయలరీ సేల్స్‌లో 2సం॥ అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్/ గర్ల్స్ కావలెను. ✆ 98485 58182.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీలత

కొల్లూరు: కొల్లూరు మండల డిప్యూటీ ఎంపీడీవోగా గురువారం శ్రీలత బాధ్యతలు చేపట్టారు. ఆమెను సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు కలిసి అభినందనలు తెలిపారు.

బౌద్ధపూజ కార్యక్రమం విజయవంతం చేయాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రేపల్లెలో ఈ నెల 6న నిర్వహించే ర్యాలీ, బౌద్ధ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. గురువారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ప్రజాస్వామ్యవాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రతినిధులు గోడపత్రిక ఆవిష్కరించారు. సాయంత్రం నాలుగు గంటలకు ర్యాలీ అనంతరం తాలూకా సెంటర్లో అంబేడ్కర్ విగ్రహం ఎదుట బౌద్ధపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. రమేష్‌రాజ్, సాంబశివరావు, మణిలాల్, భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

మెగా పీటీఎం సమావేశానికి ఏర్పాట్లు పూర్తి

నగరం, న్యూస్‌టుడే: ఈనెల 5న నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి 30 ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో వీరాంజనేయ రావు గురువారం తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 84 పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు మీటింగ్ ప్రారంభమవుతుందన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

మరుప్రోలువారిపాలెం (బాపట్ల టౌన్): బాపట్ల పార్సిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గురువారం 4వ రోజు మరుప్రోలువారిపాలెంలో సేవలు నిర్వహించారు. వాలంటీర్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఎత్తు, బరువు కొలతలు చేపట్టి పౌష్టికాహారం గురించి వివరించారు. గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పూర్ణచంద్రరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? చెరుకుపల్లి మసీదు పక్క వీధిలో పంది మరణించి పరిసర ప్రాంతాలకు దుర్వాసన వ్యాపిస్తోంది. **-గుగ్గిలం చంద్రశేఖరరావు, చెరుకుపల్లి** ✔ సిబ్బందిని పంపి కళేబరాన్ని తొలగిస్తాం. **-కేజేపీ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి -న్యూస్‌టుడే, చెరుకుపల్లి**

? మండలంలోని మంతెనవారిపాలెం గ్రంథాలయం పక్కన చెట్టు వద్ద చెత్త చెదారం వేయటంతో స్థానికులు, పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. **- వెంకటరాజు, మంతెనవారిపాలెం** ✔ పరిశీలించి వెంటనే తొలగిస్తాం. **- వసుంధరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, మంతెనవారిపాలెం -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

చేతిపంపులకు మరమ్మతులు

స్పందన వందనం

రేపల్లె అర్బన్: రేపల్లె మండలం బేతపూడి ముస్లిం కాలనీలో రెండు, రేపల్లె 17, 22 వార్డు మసీదు సమీపంలో నాలుగు చేతి పంపులు పనిచేయడంలేదు. సమస్యను మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ఈనెల 4న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన బేతపూడి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, మున్సిపల్ ఏఈ శామ్యూల్ గురువారం కార్మికులను పంపి మొత్తం చేతిపంపులను బాగు చేయించారు.

నాలుగు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు.. రేపల్లె రింగు రోడ్డు కూడలిలో నాలుగు హైమాస్ట్ లైట్లు వెలగడం లేదు. సమస్యను ఈనెల 1న మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ గురువారం కార్మికులతో నాలుగు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించారు.

నివాళి అర్పిస్తున్న కమిటీ సభ్యులు

ఘంటసాల జయంతి

భట్టిప్రోలు: ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని స్థానిక మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న విగ్రహానికి వివేకానంద విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు గురువారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన పాడిన మధురమైన పాటలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. బందారు శ్రీనివాసరావు, వంగర చలమయ్య, బొలిశెట్టి శ్రీనివాసరావు, వేల్పూరి శ్రీనివాసరావు, బోసు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఫైబర్.. సేవలు నిల్

న్యూస్‌టుడే, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం)

గ్రామాల్లో సచివాలయాల ద్వారా అంతర్జాల సదుపాయం అందించాలనే ఆలోచనతో గత ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకు అవసరమైన పరికరాలను సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో అమర్చారు. దీని కోసం ఒక్కో చోట సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చు అయినట్లు అంచనా. అంతా బాగున్నా నిర్వహణను గాలికొదిలేయడంతో పరిస్థితి మొదటికొచ్చింది. పరికరాలు మూలకు చేరి దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో సిబ్బంది ప్రైవేటు కంప్యూటర్ సెంటర్లు, చరవాణుల ద్వారా పనులు చేయాల్సి వస్తోంది.

★ బాపట్ల నియోజకవర్గంలోని 67 సచివాలయాల్లో వీటిని ఏర్పాటు చేశారు. బాపట్ల మండలంలో 30 శాతం, మిగతా మండలాల్లో 10 శాతం మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతా చోట్ల ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. ఫైబర్ నెట్‌వర్క్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్లకు వీటి ద్వారా సేవలందించాలని భావించినా సాధ్య పడలేదు. పాలకులు దృష్టి సారించి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో శేఖర్‌బాబు మాట్లాడుతూ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో ఉన్న ఫైబర్ నెట్‌వర్క్ పరికరాలు పని చేయడం లేదని, వీటిపై ఉన్న చరవాణి నంబర్లకు కార్యదర్శులతో పాటు తాము పలుమార్లు సంప్రదించామని, అయినా స్పందన లేదన్నారు. జిల్లా అధికారులకు సైతం సమస్య తెలియజేశామని తెలిపారు.

పీవీపాలెంలో నిరుపయోగంగా పరికరం

రోశయ్యకు నివాళి

వేమూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేమూరులో నివాళి నిర్వహించారు. మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు రోశయ్య సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: కొణిజేటి రోశయ్య వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన చిత్రపటం వద్ద తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూము గుంట్ల సాయిబాబా నివాళులర్పించారు.

మాట్లాడుతున్న సీఐ ఆనందరావు

హాజరైన డిగ్రీ విద్యార్థినులు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన ఎంతో అవసరమని చుండూరు సీఐ వేమూరు ఇన్‌ఛార్జి సీఐ ఎం.ఆనందరావు అన్నారు. స్థానిక కేఏస్‌కే బాలికల డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రిన్సిపల్ మాచర్ల భాస్కర్ అధ్యక్షత వహించారు. సీఐ మాట్లాడుతూ నకిలీ యాప్‌లపై జాగ్రత్త వహించాలని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఇంటి వద్దే ఉండి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మొద్దని, ఎటువంటి నగదు చెల్లించవద్దని సూచించారు. సోషల్ మీడియాలో ఉన్న ఖాతాలపై జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. బెదిరించే కాల్స్ వస్తే వెంటనే 1930 నంబరుకు ఫోన్‌చేసి సమీప పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఎక్కువగా చదువుకొన్నవారే మోస పోతున్నారని, ప్రలోభాలకు లొంగొద్దని సూచించారు. విద్యార్థినులు పోటీ యుగానికి అనుగుణంగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఎల్.సునీత, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ విక్టర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి డీఎల్‌డీవో వ్యవస్థ

రేపల్లె అర్బన్: గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని వక్తలు అన్నారు. రేపల్లె డివిజనల్ అభివృద్ధి అధికారి నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. పంచాయతీల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతం చేసేలా నిత్యం పర్యవేక్షించేందుకు డీఎల్‌డీవో వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాల్లో ఆర్థిక వనరుల పెంపునకు ప్రణాళికలు రూపొందించి సక్రమంగా అమలు జరిగేలా డీఎల్‌డీవో చూస్తారని తెలిపారు. ఆర్డీవో రామలక్ష్మి, తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్, ఛైర్‌పర్సన్ కట్టా మంగ, డీడీవో, కవిత, నర్ సాంబశివరావు, ఎంపీడీవోలు రవిబాబు, శ్రీను, రవికుమార్, నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్

పాడిపశువులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ఇంటూరు, (అమృతలూరు), న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. ఇంటూరులో గురువారం డ్వాక్రా మహిళలకు రుణ సౌకర్యం ద్వారా పాడి పశువులను పంపిణీ చేశారు. కొల్లూరు మండలానికి చెందిన మహిళలకు ఉన్నతి, స్త్రీనిధి, సీఐఎఫ్, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వీటిని అందజేశారు. డ్వాక్రా మహిళలు రుణ సౌకర్యంపై పాడి పశువులు కావాల్సిన వారు యానిమేటర్ల ద్వారా తీసుకోవచ్చని నియోజకవర్గ డ్వాక్రా ప్రత్యేక అధికారి రమేష్‌బాబు తెలిపారు. వేమూరు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, ఎంపీడీవో శేషమాంబ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రక్కు చోరీకి యత్నం

నగరం, న్యూస్‌టుడే: నగరం శివారు పాత సినిమా హాలు సమీపంలో చెరుకుపల్లి రహదారి పక్కన ఉన్న ట్రాక్టర్ ట్రక్కును గుర్తుతెలియని దుండగులు బుధవారం రాత్రి చోరీ చేశారు. గ్రామానికి చెందిన రైతు శివయ్య వ్యవసాయ పనులు పూర్తికాగానే రోజులాగే రహదారి పక్కన ట్రాక్టర్‌తో పాటు ట్రక్కు ఉంచాడు. ట్రాక్టర్‌ను వదిలేసి కేవలం ట్రక్కును మాత్రమే చోరీ చేసే ప్రయత్నం చేశారు. ట్రక్కును తీసుకు వెళ్లడం కుదరక ఏమో డిగ్రీ కళాశాల సమీపంలో రేపల్లె రహదారిలో ట్రక్కు వదిలేశారు. గురువారం ఉదయం ట్రాక్టర్ కున్న ట్రక్కు కనిపించకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తాళాలు వేస్తే.. ఎలా వినియోగించేది?

మండలంలోని చావలి ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి అవసరాల నిమిత్తం వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తేకుండా తాళాలు వేశారు. బాలబాలికలు ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై ఎంఈవో వెంకటేశ్వరరావును వివరణ కోరగా ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, వేమూరు**

జమ్ము మొలిచి.. మురుగు నిలిచి

రేపల్లె మండలం పేటేరు పంట మురుగు కాలువలో జమ్ము గడ్డి విపరీతంగా పెరిగింది. పారుదలకు అవరోధంగా మారి పరిసరాలు దుర్వాసన వస్తోంది. దీనికితోడు దోమలు వృద్ధి చెంది వాటి కాటుకు గురైన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం కురిస్తే పంట చేలల్లో నీరు బయటకు వెళ్లేందుకు ఆటంకంగా మారుతోంది. తద్వారా ఆర్థిక నష్టానికి గురవుతున్నామని రైతులు ఆగ్రహిస్తున్నారు. డ్రైనేజీ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, పేటేరు (రేపల్లె అర్బన్)**

అల్లుకున్న నిర్లక్ష్యం

పెదపులుగువారిపాలెంలో పలు విద్యుత్తు స్తంభాలతో పాటు తీగలకు పిచ్చి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. వర్షం పడి గాలి వీచినప్పుడు మంటలు చెలరేగి తరచూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. సమస్యపై విద్యుత్తు శాఖ ఇన్‌ఛార్జి ఏఈ దుర్గా ప్రసాద్‌ను వివరణ కోరగా స్తంభాలతో పాటు తీగలకు అల్లుకున్న పిచ్చి మొక్కలు వెంటనే తొలగింపజేస్తామన్నారు. **-న్యూస్‌టుడే, కర్లపాలెం**

నిరుపయోగంగా ఊర చెరువు

మండల పరిధిలోని కంకటపాలెం గ్రామంలో 7 ఎకరాల ఊర చెరువు నిరుపయోగంగా ఉంది. ఈ చెరువుకు నీరు చేరే కాలువ, నీటిని తొలగించే కాలువలు పూడిపోయాయి. గతంలో ఈ చెరువు నీళ్లు గ్రామస్థులు వినియోగించేవారు. చెరువుకు నీటి పారుదల లేక నీళ్లు పచ్చగా ఉంటున్నాయి. చెరువుకు నీళ్లు వర్షం ద్వారానే సమకూరుతున్నాయి. గతంలో పాట నిర్వహించి చేపలు పెంచుకునే వారు. దీంతో గ్రామానికి కొంత ఆదాయం వచ్చేది. పదేళ్ల నుంచి పాట నిలుపుదల చేయడంతో చేపలు చనిపోయి సమీప గృహాల వారికి వాసన వస్తోందని వాపోతున్నారు. చెరువును తాగునీటి చెరువుగా మారిస్తే వేసవిలో నీటి ఎద్దడి తగ్గుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి తాగునీటి చెరువు నిర్మాణానికి చర్యలు చేపడతానన్నారు. **- న్యూస్‌టుడే, కంకటపాలెం (బాపట్లటౌన్)**

రక్తదాతలు.. ఆపద్బాంధవులు

అత్యవసర సమయంలో ఆదుకుంటున్న యువకులు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: మనిషికి రక్తం చాలా అవసరం. చాలా మంది పలు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమై మరణిస్తున్నారు. ఇది గమనించిన తీరంలోని చెరుకుపల్లి మండలానికి చెందిన పలువురు యువకులు ఏటా రెండుసార్లు రక్తం దానం చేస్తూ ఇతరుల ప్రాణాలు నిలపడంతో పాటు సమాజంపై తమ బాధ్యతను నెరవేరుస్తున్నారు. అలాంటి వారి గురించి తెలుసుకుందాం.

చిరంజీవి నుంచి జ్ఞాపిక అందుకుంటున్న నాంచారయ్య

చిరంజీవి స్ఫూర్తితో ..

ఆరుంబాకకు చెందిన కొత్రా నాంచారయ్య చిరంజీవి అభిమాని. ఆయన స్ఫూర్తితో ఏటా రెండు సార్లు రక్తదానం చేస్తున్నారు. 65 సార్లు రక్తం ఇచ్చారు. గతేడాది చిరంజీవి ఆయన్ను ప్రత్యేకంగా పిలిపించి అభినందించి సత్కరించారు.

ఇంట్లోవారికి అవగాహన కల్పించి

చెరుకుపల్లికి చెందిన యన్నం నాని బి.టెక్ పూర్తి చేసి చిరు వ్యాపారం చేస్తున్నారు. ఐదేళ్లల్లో 12 సార్లు రక్తం అందించారు. రక్తదానం చేయడం వల్ల నష్టం లేదని, దాని వల్ల ఒకరి ప్రాణం నిలబెట్టడంతో పాటు మన ఆరోగ్యం కూడా బాగుంటుందని ఇంట్లో వారికి అవగాహన కల్పించడంతో వారు సమ్మతించారు.

కారు ట్రావెల్స్ నడుపుతూనే

చెరుకుపల్లి కొత్తపేటకు చెందిన పి.వెంకట్‌కు కారు ట్రావెల్స్ ఉంది. తాను చూసిన ప్రమాదకర పరిస్థితుల అనుభవంతో ఆయన రక్తదానం చేయడం మొదలు పెట్టారు. ఇప్పటి వరకు దాదాపు 15 సార్లు దానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు వారికి వివరించి చైతన్య పరుస్తున్నారు. వారితో కూడా రక్తదానం చేయిస్తున్నారు.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం

ఆరుంబాకకు చెందిన చెరుకుపల్లి రామసుబ్బారావు శర్మ వృత్తి రీత్యా అర్చకుడు. ఇప్పటి వరకు 18 సార్లు రక్తదానం చేశారు. భార్య, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తనను ముందుకు నడిపిస్తోందని అంటున్న ఆయన స్ఫూర్తిగా నిలిచారు.

అన్నదాతకు కాస్తంత ఊరట

ఉల్లిపాలెం (నగరం), చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో నాలుగైదు రోజులుగా తీరంలో తేలికపాటి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. తుపాను తీరం దాటడంతో బుధవారం సాయంత్రం నుంచి తీర గ్రామాల్లో వాతావరణం కాస్తంత మెరుగుపడింది. గురువారం ఉదయం నుంచి ఎండ రావడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. నిన్నటి వరకు పట్టల కింద దాచిన ధాన్యాన్ని రోడ్డుపైన ఆరబోసుకునే పనుల్లో రైతులు మునిగారు. నగరం, మంత్రిపాలెం, ఉల్లిపాలెం, అద్దంకివారిపాలెం, ధూళిపూడి, పెద్దవరం పిట్టలవానిపాలెం చందోలు, పిట్టలవానిపాలెం, ఖాజీపాలెం, జి.ఎన్.పాలెంలో తదితర గ్రామాల్లో యంత్రాలతో వరి కోతలు కోసి రోడ్లపై రాసులు పోసుకున్నారు. తేమ 25 శాతంపైగా ఉంటే బస్తాకు రూ.3 నుంచి 400 వందలు తగ్గించి అడుగుతుండటంతో తేమ తగ్గే వరకు ధాన్యాన్ని రహదారులపై ఆరబోస్తున్నారు.

చందోలు వద్ద జాతీయ రహదారిపై ఆరబెడుతున్న రైతు

సామూహిక దీపారాధనలో మహిళలు

భావదేవునికి పౌర్ణమి ప్రత్యేక దీపారాధనలు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీ భావనారాయణ స్వామి దేవాలయంలో గురువారం పౌర్ణమి ప్రత్యేక దీపారాధనలు చేశారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో దీపారాధనలు, ప్రత్యేక పూజలు చేస్తారు. పౌర్ణమి రోజు చేపట్టాల్సిన పూజా విధానాలు, పారాయణలు, సామూహిక దీపార్చనల విశిష్టతను మహిళా భక్తులకు ఫౌండేషన్ సభ్యులు వివరించారు.

దత్తాత్రేయ జయంతి

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే : శంకర విద్యాలయంలోని దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర విద్యాలయ 109 వార్షికోత్సవాల్లో భాగంగా స్వామికి విశేషపూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. విద్యాలయ కమిటీ సభ్యులు, గురువులు, విద్యార్థులు పూజలు నిర్వహించారు. సాయంత్రం అచ్యుతాని నవ్య లక్ష్మి,శిరీష భక్త బృందం ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలను ఆలపించారు.

పూజలు చేస్తున్న అర్చకులు

నేటి నుంచి ఆఫ్ క్యాంపస్ ఎంపికలు

వేటపాలెం, న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్ర, శనివారాల్లో ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఆఫ్ క్యాంపస్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. 2026 బీటెక్‌లో ఈఈఈ, ఈసీఈ బ్రాంచీలు పూర్తి చేయబోయే విద్యార్థులు అర్హులని ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్ బాబు చెప్పారు. ఉదయం 9 గంటలకు ఇది ప్రారంభమవుతుదని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.

పొన్నూరు వీరాంజనేయస్వామి సేవలో కలెక్టర్

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరులో వేంచేసి ఉన్న వీరాంజనేయస్వామిని గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో గద్దె అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఈ భవనాల గతి ఇంతేనా?

పిట్టలవానిపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రం పాత భవన సముదాయం, ప్రాంగణాలు గత మూడున్నర ఏళ్లుగా నిరుపయోగంగా ఉంచడంతో విషపురుగులకు నిలయంగా మారింది. జాతీయ రహదారి నుంచి పిట్టలవానిపాలెం వెళ్లే రోడ్డుకు సమీపంలో భవనాలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న మూడు భవనాలు శిథిలావస్థకు చేరాయి. వీటికి మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకురావచ్చని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

జాతీయ రహదారిపై వెలగని దీపాలు

ఒంగోలు- దిగమర్రు జాతీయరహదారి 216(ఎ)పై వీధిదీపాలు సరిగా వెలగటం లేదు. మండల పరిధిలోని వెదుళ్లపల్లి నుంచి స్టూవర్టుపురం వరకు ఈ రహదారిపై రెండునెలలుగా దీపాలు వెలగడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. రాత్రి సమయంలో దీపాలు లేక వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. చీకటిగా ఉండటంతో రోడ్డుపై నడవాలంటే ప్రాణసంకటంగా మారిందని పాదచారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలగకపోవటంతో రహదారిపై ఒక్కసారిగా శునకాలు అడ్డు రావటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్లవెస్ట్**

దివ్యాంగుల సంక్షేమానికి తెదేపా కృషి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : దివ్యాంగుల సంక్షేమానికి తెదేపా చిత్తశుద్ధితో పలు పథకాలు అమలు చేసిందని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు నీలా జోజిబాబు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యం, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించటం వంటి ఏడు వరాలను ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంఘ నాయకులు చెరుకుపల్లిలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కాలమానిని ఆవిష్కరణ

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు తెలుగు బాప్టిస్టు (ఉత్తరం) చర్చిలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అద్దేపల్లి కృపమ్మ జ్ఞాపకార్థం భర్త వెంకయ్య, కుటుంబ సభ్యుల సహకారంతో జరిగిన కార్యక్రమంలో పాస్టరు శ్రీకాంత్ విశ్వనాథ్, సంఘపెద్దలు పాల్గొన్నారు. అనంతరం నూతన క్యాలెండరును ఇంటింటికి పంపిణీ చేశారు.

అపీ ఇపీ

అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచండి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ కార్యకర్తల జీతాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్ అన్నారు. అంగన్‌వాడీ సమస్యలపై 12న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఐసీడీఎస్ పీడీ రాధా మాధవికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచలేదన్నారు. జీతాల పెంపునకు 2023లో 42 రోజులు ధర్నా చేపట్టినప్పుడు జీతాలు పెంచుతామని ప్రభుత్వం మాట ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

శతాధిక వృద్ధురాలి మృతి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : స్థానిక విఠలేశ్వరనగర్‌కు చెందిన శతాధిక వృద్ధురాలు బట్టు మీనాక్షమ్మ(110) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. మృతురాలికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. స్థానికులు నివాళి అర్పించారు.

నలుగురిపై కేసు నమోదు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: పట్టణ శివారులో ఇండేన్ గ్యాస్ గోదాం సమీపంలో చికెన్ దుకాణంలో కోడిమాంసం కొనుగోలు విషయంలో గురువారం వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో బిహర్‌కు చెందిన కార్మికుడు ఇస్తాకర్‌పై మరుప్రోలువారిపాలేనికి చెందిన డి.మరియదాసు, డి.పాములు, ఆర్.తుఫాన్, ఎం.కుమార్ దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసు స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ రాంబాబు తెలిపారు.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

పర్చూరు, మార్టూరు, బల్లికురవ, అద్దంకి, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ సీఆర్‌ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర పిలుపు మేరకు ఫోరం మండల నాయకులు గురువారం పర్చూరు, మార్టూరు తహసీల్దార్లు పి.బ్రహ్మయ్య, ప్రశాంతిలకు వినతిపత్రాలు అందజేశారు. గడిచిన తొమ్మిదేళ్లుగా తమ వేతనాల్లో ఎటువంటి పెంపుదల లేదని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. ఈనెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, 22న విజయవాడలో రాష్ట్ర వ్యాప్త ఆత్మగౌరవ దీక్ష చేపడుతున్నట్లు సీఆర్‌ఎంటీల జిల్లా అధ్యక్షుడు గద్దె రమేష్ తెలిపారు. విరిష్ట నాయకులు ఎ.సాయికుమార్, మహేశ్వరరావు, బి.కోటేశ్వరరావు, స్వామ్రాజ్యలక్ష్మి ఉన్నారు. బల్లికురవ, అద్దంకి తహసీల్దార్లకు వారు వినతిపత్రాలు అందించారు.

'రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు'

ఇసుకదర్శి(మార్టూరు): రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈమేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలను, రైతులను మరోసారి తప్పుదారి పట్టించేలా జగన్ మాట్లాడటం తగదన్నారు. తమ పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్ అబద్ధాలకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ వైకాపా అసత్యాలు ప్రచారం చేస్తూ కుట్రలకు పాల్పడ్డారని చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేలా విప్లవాత్మక మార్పులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లను చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. పంటల బీమా కింద రూ.1,990 కోట్లను వైకాపా చెల్లించలేదని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను ఆదుకునేందుకు రూ.50 కోట్ల మేర పెట్టుబడి రాయితీని కూటమి ప్రభుత్వం అందించి, రైతులకు అండగా నిలిచినట్లు చెప్పారు.

ప్రమాదకరంగా వ్యర్థాలు

తొలగించాలని ప్రజలు వేడుకోలు

న్యూస్‌టుడే, పాతమాగులూరు (సంతమాగులూరు)

సంతమాగులూరు నుంచి పాతమాగులూరు వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కన ఇలా..

వ్యర్థం.. అనర్థంగా మారింది. 60 వేల మందికి పైగా జనాభా ఉన్న 20 గ్రామ పంచాయతీలకు మండల కేంద్రం సంతమాగులూరు. మండల స్థాయి ఉన్నతాధికారులందరూ నిత్యం కార్యకలాపాలు నిర్వహించే ప్రధాన కేంద్రం. ఇక్కడి నుంచి పాతమాగులూరు వెళ్లే మార్గంలో అమరావతి-అనంతపురం జాతీయ రహదారి అంచున వ్యర్థాలను స్థానికులు కొందరు కుప్పలుగా పోస్తున్నారు. ఇక్కడున్న వంతెన ప్రాంతంలో వీటి కుప్పలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డు పక్కన తాగేసిన కొబ్బరి బోండాలు, పురాతన కట్టడాల శిథిలాల వ్యర్థాల గుట్టలుగా పోస్తున్నారు. దీంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు రహదారి అంచులోకి వెళ్లే ద్విచక్ర వాహనదారులు, బాటసారులు పక్కకు తొలగే అవకాశం లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనికి తోడు పాతమాగులూరు పంచాయతీ పరిధిలో ఉన్న గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల వద్ద నుంచి నెర్రలిచ్చిన రాళ్లను తీసుకొచ్చి రహదారి అంచుల్లో పోయడంతో మరింత ప్రమాదకరంగా ఇవి మారాయి. అధికారులు స్పందించి వీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, తిరిగి మళ్లీ వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఖాళీ జాగా.. కనిపిస్తే పాగా

న్యూస్‌టుడే, వలపర్ల (మార్టూరు)

వలపర్లలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో సామగ్రి

ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలం కనిపిస్తే.. చాలు పాగా వేస్తున్నారు. సామగ్రి పెట్టి ఆక్రమించేస్తున్నారు. మార్టూరు మండలంలో వాణిజ్య కేంద్రంగా బాసిల్లే వలపర్లలో రక్షిత మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద పంచాయతీకి చెందిన స్థలం సుమారు 15 సెంట్లు గతంలో సమకూర్చారు. కొంతమేర ట్యాంక్ నిర్మాణం పూర్తవడంతో మరికొంత ఖాళీగా ఉంది. దీంట్లో ఓ వ్యక్తి ఇనుప రేకులతో ప్రహరీ ఏర్పాటుచేసి, సెంట్రింగ్ సామగ్రి భద్రపరుచుకుంటున్నాడు. సుమారు రూ.30 లక్షల ప్రభుత్వ ఆస్తిలో ఇతరులు పాగా వేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పంచాయతీకి చెందిన సిబ్బందిని ఆవైపు రానీయడంలేదని అంటున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా

పంచాయతీకి చెందిన బావి వద్ద విశాలమైన ప్రాంగణం చీకటిపడితే చాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు చిందులు తొక్కుతూ ఖాళీ సీసీలను అక్కడే వదిలేస్తున్నారు. దూరప్రాంత యువకులు మద్యం మత్తులో దాడులకు పాల్పడటంతో ఆప్రాంతం వైపు వెళ్లాలంటే స్థానిక ప్రజలు భయపడుతున్నారు. ఇక ఆ ప్రదేశానికి చీకటి పడితే చాలు ఆడ మగ సంచారం అధికంగా ఉంటోందని అంటున్నారు. పంచాయతీకి చెందిన బావి స్థలం చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు. అంతేకాక గత వైకాపా ప్రభుత్వం హద్దురాళ్లను తీసుకొచ్చి అక్కడే వదిలేసింది.

రక్షణ కంచె ఏర్పాటు చేస్తాం..

ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద స్థలం పంచాయతీకి చెందినది. అక్కడ ఆక్రమణలకు పాల్పడితే సహించేదిలేదు. ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఎలాంటి పట్టాలు ఇవ్వొద్దని కోరాం. బావి ప్రాంతంలో రక్షణ కంచె ఏర్పాటుకు చొరవ చూపుతాం.

- హరిబాబు, పంచాయతీ కార్యదర్శి, వలపర్ల

వదిలేశారు!

గుంతను తవ్వేశారు..

న్యూస్‌టుడే, చినగంజాం

పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డు ఇలా..

చినగంజాంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.10 లక్షలతో సుమారు అయిదున్నర కిలోమీటర్ల పరిధిలో పైపులైను పనులు కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. ఇవి అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆగం ట్యాంకు నుంచి వచ్చే నీరు చినగంజాం నుంచి పల్లెపాలెం గ్రామానికి పంపేందుకు పైపులైను పనులు చేస్తున్నారు. స్థానిక అన్నపూర్ణ థియేటర్ వద్ద నుంచి పోలీసు స్టేషన్ వరకు ఆర్‌అండ్‌బీ శాఖ రోడ్డును జలజీవన్ పథకంలో పైపులైను కోసం పొడవుగా గుంతలు తవ్వి, పైపులైను వేస్తున్నారు. పైపులైను వేసి వెంటనే గుంతలను యథాస్థితిలో పూడ్చి ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి. కానీ ఆ గుంతను అలాగే వదిలేశారు. దీనికి ఉత్తరంగా కొద్ది దూరంలో ప్రభుత్వ పశువైద్యశాల ఎదురుగా తారురోడ్డు మధ్యలో పగులకొట్టి గుంతను తీసి, పైపులు వేశారు. రోడ్డును సరిగా పూడ్చలేదు. ఈ రహదారిపై రోజుకు వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. దీనివల్ల ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.జనవరాణిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా గుంతను వెంటనే పూడ్చించి, రోడ్డును బాగు చేయిస్తానని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? చెరుకూరులోని సైడ్ కాలువల్లో మురుగుపారుదల లేక ఎక్కడికక్కడ చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. - రాజేంద్ర, చెరుకూరు

✔ రెండ్రోజుల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - వి.ప్రద్యుమ్నకుమార్, ఎంపీడీవో, పర్చూరు

-న్యూస్‌టుడే, పర్చూరు

ఆర్టీసీ డిపో మేనేజరుగా రామ్మోహనరావు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజరుగా బెల్లం రామ్మోహనరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల క్రితం బదిలీపై పుట్టపర్తి వెళ్లిన ఆయన తిరిగి అద్దంకి డిపోకు బదిలీ అయ్యారు. ఇన్‌ఛార్జి డిపో మేనేజరుగా పనిచేస్తున్న మహబూబీ ఒంగోలు కార్గో ఏటీఎంగా బదిలీ అయ్యారు.

నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు

పర్చూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పర్చూరు యూనిట్ తాలూకా(ఏపీఎన్‌జీజీవో) ఎన్నికలు గురువారం స్థానిక రోటరీ క్లబ్ భవనంలో నిర్వహించారు. ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, బాపట్ల తాలూకా అధ్యక్షుడు జి.ఇస్మాయిల్ ప్రకటించారు. అధ్యక్షుడిగా టి.సుధాకర్, కార్యదర్శిగా సిహెచ్.ప్రేమ్‌చంద్, కోశాధికారిగా వి.వి.నరసింహులుతో పాటు మరో 13మంది సభ్యులు, మహిళా విభాగంలో అధ్యక్షురాలిగా కె.రమాదేవితోపాటు 9మంది ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ఎన్నికల అధికారి పి.శోభారాణి తెలిపారు. కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, నియామకపత్రాలు అందజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె.శరత్‌బాబు, కార్యదర్శి కృష్ణారెడ్డి, బాపట్ల జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ పి.నాగేశ్వరరావు, కన్వీనర్ బి.ప్రసాదరావు, మార్టూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు పి.చంద్రశేఖర్‌లు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

కొణిజేటి సేవలు చిరస్మరణీయం

రోశయ్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు, ఆర్యవైశ్య నేతలు

చీరాల, న్యూస్‌టుడే: ఆర్థిక మంత్రిగా అత్యధికసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా సమర్థంగా పనిచేసిన కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. మాజీ సీఎం, గవర్నర్ రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం తెలుగుదేశం నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెదేపా అధికార ప్రతినిధి ఎం.మహేంద్రనాథ్, మున్సిపల్ చైర్మన్ ఎం.సాంబశివరావు, వైస్ చైర్మన్ సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు సురేష్, మహిళా అధ్యక్షురాలు నాగేంద్రమణి, ఎంజీసీ అధ్యక్షుడు వేముల చంద్రశేఖర్, టీటీఎంఏ అధ్యక్షుడు శీరాం వేణుగోపాల్, కోటా శ్రీమన్నారాయణ, బాబాజీ, పి.వేణు, గురుప్రసాద్, గుంటూరు మాధవరావు, తేలప్రోలు రమేష్ పాల్గొన్నారు.

వేగనిరోధకం తొలగింపు

పర్చూరు వైజంక్షన్ వద్ద వేగనిరోధకాన్ని పొక్లెయిన్‌తో తొలగిస్తున్న ప్రతినిధులు

ఈనాడు స్పందన

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: 'వెన్ను విరుస్తున్న.. వేగనిరోధకాలు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి, తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారిపై పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా వేగనిరోధకాలు ఏర్పాటు చేశారు. దీనిపై ఈనెల ఒకటిన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి ఎత్తైన వేగనిరోధకాలను పొక్లెయిన్‌తో తొలగించారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే చోదకులు, ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

కొత్త విద్యుత్తు లైన్ నిర్మాణ పనులు అడ్డగింత

వలపర్ల(మార్టూరు), న్యూస్‌టుడే: ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, పంచాయతీ ఆస్తికి నష్టం వాటిల్లేలా నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులను పంచాయతీ అధికారులు అడ్డుకున్నారు. ప్రభుత్వం మండలంలోని వలపర్ల, ఇసుకదర్శి, జొన్నతాళి గ్రామంలో నూతనంగా స్తంభాలు, తీగ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది. గుత్తేదారు ఆయా గ్రామాల్లో పాతవి తొలగించి కొత్త స్తంభాలు, తీగను అమర్చుతున్నారు. వలపర్లలో స్తంభాలకు ఉన్న వీధి దీపాలు దెబ్బతినేలా, భూమిలో ఉన్న పైపులు ధ్వంసమయ్యేలా ఇతర రాష్ట్ర కార్మికులు పనులు చేపట్టి పంచాయతీ ఆస్తికి నష్టం చేకూర్చుతున్నారు. పలుమార్లు వివరించినా పట్టనట్లు వ్యవహరిస్తూ కార్మికులు తమ పనులు చేసుకుంటూ ముందుకు సాగడంతో పంచాయతీ ఆస్తికి నష్టం వాటిల్లకుండా పనులు చేపట్టాలని, లేకుంటే నిలిపివేయాలని గ్రామ కార్యదర్శి హరిబాబు గురువారం పనులను నిలుపుదల చేశారు.

పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

సాధారణ జబ్బులపై నిర్లక్ష్యం తగదు

శింగరకొండపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే: సాధారణ జబ్బులపై నిర్లక్ష్యం తగదని మోదేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్.జగదీష్ అన్నారు. శింగరకొండపాలెం వద్ద కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులు ఇంటింటికీ తిరిగి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని శిబిరం వద్దకు తీసుకొచ్చారు. మొత్తం 143 మందికి పరీక్షలు చేయగా సాధారణ ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వైద్యులు బ్లెస్సీ, హేమమాధురి పరీక్షలు చేశారు. ఆరోగ్యవిస్తరణాధికారి అద్దంకి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. డాక్టర్ ఎన్.షర్మిలారాణి, రాజశేఖర్, చెన్నయ్య, మానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా జనరేటర్లు

విద్యుత్తు సరఫరా అంతరాయం కలిగినప్పుడు అత్యవసర సేవలు అందించేందుకు రెవెన్యూ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. రెవెన్యూ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చిన సమయంలో వీటిని ఏర్పాటు చేశారు. ఒక్కో జనరేటర్ రూ.13 లక్షలతో ఏర్పాటు చేశారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ఆరుబయట వర్షంలో తడుస్తున్న కారణంగా కొన్నాళ్లు మాత్రమే ఇవి పనిచేశాయి. గడిచిన పదేళ్లుగా జనరేటర్లు పనిచేయడంలేదు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఇదేపరిస్థితి నెలకొంది. వీటికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తే రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్తు సమస్యలు పరిష్కారమై ప్రజలకు ఆన్‌లైన్ సేవలు సకాలంలో అందుతాయి. **- న్యూస్‌టుడే, ఇంకొల్లు**

మా రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

అధ్వానంగా రహదారి

ఈ చిత్రంలోని రహదారి చీరాల మండలం రామకృష్ణాపురం తొమ్మిదో వార్డులో ఉంది. చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో రహదారులు వేస్తున్నా తమ ప్రాంతంలో వేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. దీనికితోడు పిచ్చిమొక్కలు రెండు వైపుల పెరగడంతో రాత్రులు విషసర్పాలు సంచరిస్తున్నాయని అంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని ఆప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, రామకృష్ణాపురం (చీరాల అర్బన్)

దేవాలయాల పునర్నిర్మాణానికి రూ.8.40 కోట్లు విడుదల

పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఏడు దేవాలయాల పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో రాష్ట్ర ప్రభుత్వం రూ.8.40కోట్ల విడుదల చేసినట్లు ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సీజీఎఫ్ నిధులు కింద మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పర్చూరులోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.75కోట్లు, శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.50కోట్లు, దేవరపల్లిలోని శ్రీ వేణుగోపాలస్వామి గుడికి రూ.కోటి, గర్నెపూడిలోని శ్రీ విఘ్నేశ్వర, శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయానికి రూ.రూ.కోటి, అనంతవరంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.05కోట్లు, సూరవరపుపల్లిలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయానికి రూ.1.05కోట్లు, సంతరావూరులోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి రూ.1.05కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు.

ఇంకొల్లులో కలెక్టర్ పర్యటన

నేడు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: కలెక్టర్ వినోద్‌కుమార్ శుక్రవారం ఇంకొల్లులో పర్యటించనున్నారు. ఉదయం 9గంటలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే మెగా తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల, న్యూస్‌టుడే: మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు వైకుంఠపురం, హరిప్రసాద్‌నగర్, బాలసాయినగర్, విఠల్‌నగర్‌లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు జయంతిపేట, జాన్‌పేట, మరియమ్మపేట, ఐక్యనగర్ ప్రాంతాలకు ఉండదని చెప్పారు.

ఆఫ్ క్యాంపస్ ఎంపికలు

వేటపాలెం, న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్ర, శనివారాల్లో ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఆఫ్ క్యాంపస్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. 2026 బీటెక్‌లో ఈఈఈ, ఈసీఈ బ్రాంచీలు పూర్తి చేయబోయే విద్యార్థులు అర్హులని ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్ బాబు చెప్పారు. ఉదయం 9 గంటలకు ఇది ప్రారంభమవుతుదని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP.16/2023 in O.S.1/2013

మధ్య: బొమ్మిశెట్టి సాంబశివరావు ... DHR

మరియు

శ్రీమతి బొమ్మిశెట్టి కేదారపల్లి వగైరా ...JDRs

పై నెంబరు EPపిటిషనులో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలము నిమిత్తం శ్రీ కోర్టువారు ది.15.12.2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంపాట పాడుకొనుటకు ఆసక్తి గలవారు ది.15.12.2025వ తేదీన శ్రీకోర్టు నందు ఉదయం గం.10.30లకు హాజరై, కోర్టువారు విధించే షరతులకు లోబడి, వేలం పాట పాడుకొనవలసినది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, చీరాల స.డి., వేటపాలెం మండలం, పందిళ్లపల్లి గ్రామం, సర్వే నెం:70/4, 5వ బ్లాకు, 636 చ.అ.లలోని ACC రేకుల షెడ్ నెం:7-17, మొత్తం విస్తీర్ణం 225 చ.గ.లలో లెట్రిన్ మరియు బాత్ రూముతో సహా గల ఆస్తికి హద్దులు: తూర్పు: బుద్ది రవిప్రసాద్ స్థలం - 58 అ., దక్షిణం: పోలా శ్రీదేవి స్థలం - 35 అ., పడమర: పృథ్వీ శివపార్వతి స్థలం - 58 అ., ఉత్తరం: జాయింట్ గల్లీ - 35అ.

DHR విలువ: రు.2,70,000/-,

అమీనా విలువ: రు.5,00,000/-

వేలం తేది: 15-12-2025.

తదుపరి విచారణ: 22-12-2025

కోటిక ఉదయభాస్కరరావు, B.A, B.L., న్యాయవాది, కడవకుదురు, Ph: 98662 08206.

డిప్యూటీ ఎంపీడీవోగా అబ్దుల్‌ఖాదర్ జిలానీ

పర్చూరు, న్యూస్‌టుడే: మండల డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్)గా షేక్ అబ్దుల్ ఖాదర్‌జిలానీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల మండలం అప్పికట్ల గ్రామ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

శ్లోకాల పోటీల్లో బంగారు పతకం

అద్దంకి, న్యూస్‌టుడే : మైసూరు దత్తపీఠంలో ఈనెల ఒకటో తేదీన భగవద్గీత శ్లోకాలపై నిర్వహించిన పోటీల్లో అద్దంకి పట్టణానికి చెందిన భక్తురాలు ఎం.పద్మావతికి బంగారు పతకం లభించింది. ఆమేరకు పీఠాధిపతి ద్వారా పసిడి పతకం అందుకున్నారు. మొత్తం 400 మంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విష్ణు సహస్రనామపారాయణ

యద్దనపూడి, న్యూస్‌టుడే: గన్నవరంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం శ్రీమద్భగవద్గీత, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణలు ఘనంగా నిర్వహించారు. ఆర్‌ఎస్ఎస్ పర్చూరు ఖండ్ సంఘ్, ముంబైనకు చెందిన శ్రీకాంత్ ప్రభూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పర్చూరు, యద్దనపూడి మండలాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

గ్రంథాలయం తనిఖీ

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం శాఖా గ్రంథాలయాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి శివారెడ్డి గురువారం సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ నిర్వహణ బాగుందని కితాబుచ్చారు. గ్రంథపాలకుడు ఎ.మోహనలక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

గాన గంధర్వుడికి నివాళి

అద్దంకి, న్యూస్‌టుడే: గాన గంధర్వుడు, దివంగత ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి అద్దంకిలో గురువారం నిర్వహించారు. జానపద కళాపీఠం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళితో పాటు పద్య రచయిత చెన్నుపాటి రామాంజనేయులు, దాస భారతీయ కళాపీఠం అధ్యక్షుడు చెన్నుపల్లి నాగేశ్వరరావు, రోటరీక్లబ్ పూర్వపు అధ్యక్షుడు చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

దీక్షాపరులకు బియ్యం వితరణ

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ అయ్యప్ప స్వామి గుడి వద్ద జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి అద్దంకి సేవాస్ఫూర్తి కమిటీ బాధ్యులు 2.25 క్వింటాళ్ల బియ్యం అందించారు. జ్యోతి రమేష్‌బాబు, శ్రీరాం రామలింగేశ్వరరావు, కుమ్మరపల్లి రామసుబ్బారావు, గార్లపాటి మురళీకృష్ణ, మోహనవర్మ, నేరెళ్ల శ్రీనివాసరావు సైదులు పాల్గొన్నారు.

దుకాణాలు మూసివేత

అద్దంకి, న్యూస్‌టుడే: ఎక్సైజ్ అధికారుల ప్రవర్తనతో మనస్తాపానికి గురైన వైన్స్, బార్ దుకాణాలు మూసివేసినట్లు యజమానులు ప్రకటించారు. ఆమేరకు స్థాని ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. అద్దంకిలోని మద్యం, బార్ దుకాణ యజమానులతో ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి నరహరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల అద్దంకిలో చోటు చేసుకున్న పలు అంశాలపై ప్రస్తావించారు. ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకోవటాన్ని గుర్తు చేశారు. సమావేశంలో దుకాణదారులపై ఆయన కఠినంగా మాట్లాడినట్లు ఆరోపిస్తున్నారు. కె.శేఖర్‌బాబు, పి.ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

నేడు సంతమాగులూరులో మంత్రుల పర్యటన

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరులో శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సచివాలయ భవనాన్ని మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ ఉంటుందని చెప్పారు

చప్టా వద్ద చూసుకుని వెళ్లాల్సిందే

మండలంలోని చినమల్లవరం- కల్లవారిపాలెం గ్రామాల మధ్య ఉన్న నేల చప్టాకు ఇరువైపులా గోతులు ఏర్పడి వాహనచోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. చప్టాకు రక్షణ గోడలు లేకపోవడంతో వాహనచోదకులు చప్టాలో పడి ప్రమాదాలకు బారిన పడుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి మరమ్మతులు చేసి, సమస్యను పరిష్కరించాలని వాహనచోదకులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జె.పంగులూరు

ఘనంగా దత్త జయంతి

కొత్తపాలెంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

చీరాల అర్బన్, వేటపాలెం, అద్దంకి, న్యూస్‌టుడే: చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డు నుంచి కొత్తపాలేనికి వెళ్లేదారిలో ఉన్న క్షిప్ర ప్రసన్న దత్త క్షేత్రంలో దత్తాత్రేయుని జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఎమ్మెల్యే తనయుడు మహేంద్రనాథ్ స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. చీరాల స్వర్ణ రోడ్డులోని శ్రీ అనఘా సమేత శివ దత్త క్షేత్రంలోనూ వేడుకలు నిర్వహించారు.

✦ శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద లక్ష తమలపాకుల పూజ జరిగింది. గుంటూరుకు చెందిన మార్నింగ్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆయన తరపున జె.సతీష్‌కుమార్ హాజరయ్యారు. అద్దంకిలోని ధన్వంతరి దత్తపాదుకాక్షేత్రం వద్ద హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. నిర్వాహకుడు నాగసూరి హనుమత్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి మా ఇంటి ఆరాధ్యదైవం మా తల్లిగారైన కీ॥శే॥ నలదల గోవిందమ్మ గారు (W/o నలదల వెంకట నరసయ్య, Rtd Tahsildar) 22.11.2025 శనివారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

శోకతప్త హృదయాలతో...

కుమారులు / కోడళ్లు

నలదల ప్రసాద్ - లలిత

నలదల జగదీష్ - లావణ్య

కీ॥శే॥ నలదల గోవిందమ్మ గారు

జననం: 01-07-1960

మరణం: 22-11-2025

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

వివరములకు: 9885679191

Scan for Location

పెద్దకర్మ: తేది 6-12-2025 శనివారం ఉ॥ 11.00 గం॥లకు ప్రకాశం జిల్లా, ఒంగోలు, నెల్లూరు బస్టాండ్, దారావారితోట మారుతీరామ్ అపార్ట్‌మెంట్‌లోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయుచున్నాము.

(c) eenadu

గోడు వినండి.. దారి చూపండి..

చౌడేపల్లి బీసీ బాలుర వసతి గృహం విద్యార్థుల అవస్థలు ఇవి. 2009లో దాత జి.బాలసిద్దప్ప స్థలం సమకూర్చగా భవనాలు నిర్మించారు. అప్పట్లో వంద మంది వరకు ఇక్కడ ఆశ్రయం పొందేవారు. అభ్యసన కోసం ఊర్లోకి వెళ్లాలి. అప్పటి నుంచి సరైన దారి మాత్రం ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే బురద, చుట్టూ పిచ్చి మొక్కలతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య సైతం బాగా తగ్గి 32కు చేరింది. సిమెంటు రహదారి నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చౌడేపల్లె

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. బుధవారం శ్రీవారిని 69,887 మంది దర్శించుకున్నారు. రూ.3.79 కోట్ల హుండీ కానుకలు లభించాయి. ● తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు గురువారం 13 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

ముసురేసి.. ముంచేసి

■ వెంటాడుతున్న అల్పపీడన వర్షాలు
■ పీకల్లోతు నష్టాల్లో రైతులు
■ జలదిగ్బంధంలో పలు ప్రాంతాలు

దిత్వా తుపాను ముప్పు తప్పినా అల్పపీడన వర్షాలు రైతులను ముంచెత్తుతున్నాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తీరప్రాంతంలోని పలు మండలాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాగులు, వంకలు పొంగడంతో లోతట్టు ప్రాంతాలు వరదనీటిలో చిక్కుకున్నాయి. గ్రామాల నుంచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తీర గ్రామాల్లో విద్యుత్తు అంతరాయంతో చీకట్లు కమ్ముకున్నాయి. వాకాడు మండలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. గతనెల 30 నుంచి గురువారం సాయంత్రం వరకు 470.8 మి.మీ. కురిసింది. చెరువులు, వాగులకు గండ్లు పడటంతో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.

- ఈనాడు డిజిటల్, తిరుపతి; న్యూస్‌టుడే బృందం

బాలాయపల్లి మన్నూరులో ముంపులో నిమ్మ తోట

గాయం.. వ్యవసాయం

ఐదు వేలకు పైగా హెక్టార్లలో పంట మునిగింది. ఎక్కువగా వాకాడు, చిట్టమూరు, ఓజిలి, దొరవారిసత్రం, తడ, సూళ్లూరుపేట, పెళ్లకూరు.. తదితర మండలాల్లో తీవ్ర ప్రభావం చూపింది. తడ మండలంలో కాళంగి, పాముల కాలువ, కరిపేటి కాలువ, ఉప్పొంగి చుట్టు పక్కల పొలాలు మునిగిపోయాయి. ఇరకందీవిలో నుంచి పులికాట్ ఉప్పునీరు పొలాల్లోకి చేరి వందల ఎకరాల మేర పంట దెబ్బతినింది. గూడూరులో సుమారు 2 వేల ఎకరాల నారుమళ్లు నీట మునిగాయి.

పదెకరాల పొలం మునిగిపోయిందని చూపిస్తున్న వాకాడు మండలంలోని కొత్తూరుకు చెందిన రైతు కొప్పోల ఆనంద్

ముంపులో తడ కండ్రిగ-చేనిగుంట పొలాలు

చేనిగుంట వద్ద వరదలో పంట పొలాలు

వెంకటగిరి వద్ద ప్రవాహం

14 మండలాల్లో వర్షం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో బుధవారం రాత్రి జిల్లాలోని 14 మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. నింద్ర మండలంలో 34.8మి.మీటర్లు, నగరి 14.8 మి.మీటర్లు కురవగా.. మిగిలిన మండలాల్లో చిరుజల్లుల వర్షపాతం నమోదైంది.

వెయ్యిమందిపైగా శిబిరాల్లో..

లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం 11 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 1165 మంది బాధితులను వీటిలోకి తరలించారు. చెంబేడు చెరువు కింది భాగంలోని ఎగువ తాగాలి గ్రామాన్ని పోలీసులు రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించి చిల్లకూరులో పునరావాసం ఏర్పాటు చేశారు.

రూ.16.34 కోట్లు నష్టం

గూడూరు డివిజన్‌లో రోడ్లు, విద్యుత్తు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో రూ.16.34 కోట్లకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొన్నారు. పంచాయతీరాజ్ పరిధిలోని 70 రోడ్లు దెబ్బతిన్నాయి. 11 చోట్ల కాజ్‌వేలు తెగిపోయాయి. విద్యుత్తు సరఫరా వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలిగింది. చిట్టమూరు మండలం చందోడులోని ఉపకేంద్రం నీట మునిగింది. అధికారులు 14 గంటలు శ్రమకోర్చి పునరుద్ధరించారు. రూ.14 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా.

స్నేహధర్మం

నాగలాపురం: మండలంలోని కొట్టకాడు ఎస్సీ కాలనీకి చెందిన నవీన్ (22) గురువారం తీవ్ర జ్వరంతో మంచానపడ్డారు. అతడిని చికిత్స నిమిత్తం నాగలాపురానికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బంది పడ్డారు. స్థానిక లోలెవల్ కాజ్‌వే దెబ్బతినడంతో పాటు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో నాగలాపురానికి వాహనాల రాకపోకలు గురువారం స్తంభించాయి. దీంతో స్నేహితులు భుజాలపై వాగు దాటించి వైద్యశాలకు తీసుకెళ్లారు.

తొట్టంబేడు: శివనాథపాలెం చెరువుకు పడిన గండి

వడమాలపేట: కల్లూరు సమీప నక్కల వాగు

ప్రభుత్వం ఆదుకోవాలి

దిత్వా తుపానుకు ఏడు ఎకరాల్లో వరిపంట నీట మునిగింది. దీంతో మళ్లీ నాట్లు వేయాలి. ప్రభుత్వం ఆదుకోవాలి. ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. **- బందిలి పెంచలయ్య, రైతు, శ్రీనివాసపురం మెట్ట**

నవీన్‌ను భుజాలపై మోస్తూ వాగు దాటిస్తున్న స్నేహితులు

కార్తిక దీపోత్సవం: శ్రీవారి ఆలయంలో మూకుడులో నేతి వత్తుల దీపాలతో శ్రీపెద్దజీయర్ స్వామి, తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు - న్యూస్‌టుడే, తిరుమల

ఇక నూతన పంచాయతీలు

■ పునర్వ్యవస్థీకరణకు పచ్చజెండా

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పంచాయతీల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 30 ఏళ్లుగా ఉన్న పల్లె ప్రజల కల సాకారమయ్యే అవకాశం వచ్చింది. దీంతో కొత్త పంచాయతీల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ రెండో తేదీ నాటికి పాలకవర్గాల గడువు తీరనున్న నేపథ్యంలో పాత వాటితో పాటు కొత్తవాటికి ఎన్నికలు నిర్వహించనున్నారు.

జిల్లాలోని పంచాయతీలు: 696

స్పెషల్ గ్రేడ్	గ్రేడ్-1	గ్రేడ్-2	గ్రేడ్-3
4	61	214	417

ఇవీ మార్గదర్శకాలు..
- ప్రస్తుత పాలకవర్గాలు తీర్మానం చేయాలి.
- మండల పరిధిలోనే మార్పులు చేస్తారు.
- మండలానికి చెందిన శివారు పంచాయతీని మరో మండలంలో కలపడం వేరు చేయడం కుదరదు.
- పాలకవర్గాలు లేని పంచాయతీల్లో ప్రత్యేకాధికారి గ్రామసభ ద్వారా తీర్మానిస్తారు.
- ఆయా తీర్మానాలను ఉన్నతాధికారులకు అందజేయాలి.

ప్రతిపాదనలు ఇలా..

పంచాయతీ ఏర్పాటు కావాలంటే గ్రామంలో జనాభా, వనరులు, ప్రస్తుత పంచాయతీకి ప్రతిపాదిత గ్రామానికి మధ్య దూరం, రెవెన్యూ సర్వే నంబర్ల విభజన తదితర అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. ప్రజల వినతుల స్వీకరణతో పాటు కొత్త వాటికి ప్రతిపాదనలు కోరుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవోలకు ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 20వ తేదీ లోగా ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేశారని డీపీవో సుధాకర్‌రావు తెలిపారు.

స్వచ్ఛ సేవలకు.. ఈ-ఆటోలు

✦ నియోజకవర్గానికి 112 కేటాయింపు

శాంతిపురం మండలానికి కేటాయించిన వాహనాలు

ఇవీ వివరాలు..
కుప్పం నియోజకవర్గం:
మండలాలు: 4
పంచాయతీలు: 97
అందజేసిన ఈ ఆటోలు: 112
(శాంతిపురం- 23, కుప్పం గ్రామీణ- 29, పురపాలిక- 19, రామకుప్పం- 23, గుడుపల్లె- 18)

కుప్పం, న్యూస్‌టుడే: స్వచ్ఛ కుప్పం సాధన దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇళ్ల నుంచి చెత్త, వ్యర్థాలను సేకరించనున్నారు. దీనిలో భాగంగా ఈ ఆటోలను పంపిణీ చేశారు.

గత పాలనలో మూలకు..

పారిశుద్ధ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇళ్ల నుంచి నేరుగా చెత్త, వ్యర్థాలు సేకరించాలని గతంలోనే ప్రభుత్వం ఆలోచన చేసింది. గత తెదేపా కాలంలో ఎనిమిదేళ్ల క్రితం కుప్పం, శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం మండలాలకు బ్యాటరీ ఆటోలు సమకూర్చారు. సంపద కేంద్రాలు ఏర్పాటు చేశారు. వైకాపా వచ్చాక ఆటోలు మూలకు చేరాయి. కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. కొన్ని పంచాయతీల్లో వాహనాలు విక్రయించేశారు. తర్వాత మూడు చక్రాల సైకిళ్లు అందజేసినా వినియోగించలేదు.

'కడా' తరఫున అందజేత..

సీఎం చంద్రబాబు ఆదేశాలతో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ (కడా) ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలు 112 సమకూర్చారు. పాత వాహనాలతో పాటు వీటిని వినియోగించనున్నారు. రోజూ సేకరించే చెత్తను కేంద్రానికి తరలించి సేంద్రియ ఎరువు తయారు చేయనున్నారు. గ్రామాలకు రోజూ ఉదయం వాహనాలు వెళ్లి చెత్త సేకరిస్తాయని అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

యువ.. సంకల్పం

ఈ యువకుడి పేరు ప్రదీప్‌కుమార్. స్వస్థలం అనంతపురం జిల్లా కల్యాణదుర్గం. దేశవ్యాప్తంగా ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలను సైకిల్‌పై వెళ్లి దర్శించుకోవాలన్న సంకల్పంతో ఈ నెల ఒకటో తేదీన విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనం అనంతరం అక్కడి కృష్ణలంక అంబేడ్కర్ కూడలి నుంచి యాత్ర ప్రారంభించాడు. నాలుగురోజులు సైకిల్‌పై ప్రయాణించి శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం చేసుకుని కాణిపాకం చేరుకున్నాడు. అక్కడి నుంచి రామేశ్వరం వెళ్తూ తిరుపతి తనపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిలో కనిపించాడు. 'జై కిసాన్.. జై జవాన్, సేవ్ ఫార్మర్స్.. సేవ్ గర్ల్స్' అంటూ ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నాడు. గతంలో అనంతపురం నుంచి జమ్మూకశ్మీర్‌కు సైకిల్‌పై వెళ్లి వచ్చాడు. **- ఈనాడు, తిరుపతి**

పర్వదినాల్లో సిఫార్సు దర్శనాలు రద్దు

తిరుమల, న్యూస్‌టుడే: ఈనెల నుంచి జనవరి వరకు పర్వదినాల్లో శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ సిఫార్సు దర్శనాలను రద్దు చేసినట్లు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి ముందురోజైన ఈనెల 29వ తేదీ, ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు, జనవరి 25న రథసప్తమి నిర్వహించనున్నారు.

16న తితిదే బోర్డు సమావేశం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ధర్మకర్తల మండలి సమావేశం ఈనెల 16వ తేదీన జరుగనుంది. స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులు హాజరై వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ఇందులో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం.

వేళకు ఎగిరేనా..?

సాంకేతిక లోపంతో ఆగిన విమానం

రేణిగుంట, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనార్థం విమానాల్లో వచ్చే భక్తులకు ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలతో నిర్ణీత సమయానికి దర్శన స్లాట్లు బుక్ చేసుకున్నవారు సకాలంలో చేరగలమా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు.

తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చేవారిలో ముందుగానే స్లాట్ బుక్ చేసుకునే వారితో పాటు

ఇటీవలి ఘటనలు పరిశీలిస్తే..

✈ హైదరాబాద్ నుంచి రేణిగుంటకు రోజూ రాకపోకలు సాగించే ఇండిగో విమానం శనివారం ఉదయం 179 మందితో హైదరాబాద్ వెళ్లే సమయంలో సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. ఇంధన లీకేజీతో సర్వీసు రద్దు చేశారు. సాయంత్రం ముంబయి విమానంలో హైదరాబాద్ తరలించారు. ఇందుకోసం ముంబయి సర్వీసు రద్దు చేశారు.

✈ విజయవాడకు వెళ్లే బెంగళూరు - రేణిగుంట ఇండిగో విమానం మంగళవారం సాయంత్రం ఆలస్యంగా నడిచింది.

✈ బుధవారం నుంచి ఏర్పడిన ఇబ్బందులతో ఆ రోజు రాత్రి ఏడు గంటలకు ఇక్కడికి రావాల్సిన విమానం రాత్రి 10 గంటలకు చేరుకుంది.

✈ గురువారం ఇండిగో సంస్థకు చెందిన విమానాలన్నీ ఆలస్యంగా నడవడంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

విమానాల జాప్యంతో శ్రీవారి భక్తులకు సంకటం

సిఫార్సు లేఖలు, శ్రీవాణి టికెట్లు పొందిన వారూ ఉంటున్నారు. విమానాల రాకపోకల్లో జాప్యం వారిని ఒత్తిడికి గురిచేస్తోంది. ఇటీవలే డీజీసీఏ పైలెట్లు సహా ఇతర సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విమానాల రాకపోకల సమయాల్లో మార్పులు చేసింది. ఇండిగో సంస్థపై ఈ ప్రభావం పడి సమస్య ఉత్పన్నమైందని నిపుణులు చెబుతున్నారు.

ఆటపాటల అభ్యసన

■ మానసికోల్లాసం పెంపొందేలా నో బ్యాగ్ డే అమలు

పుత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడి సంచి మోత బరువు నుంచి విద్యార్థులకు ఒకరోజు విముక్తి కల్పించి ఆటపాటలతో కూడిన అభ్యసన చేపట్టేలా చర్యలకు ఉపక్రమించాయి. జాతీయ నూతన విద్యా విధానంలో నో బ్యాగ్ డే అమలు చేయాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. ఇప్పటివరకు కొన్ని పాఠశాలల్లోనే ఇది అమలవుతోంది. మిగిలిన పాఠశాలల్లోనూ సక్రమంగా అమలు కావాల్సిందేనని, శనివారం పాఠశాలల్లో ఆటపాటలతో విద్యార్థులు ఉల్లాసంగా గడపడానికి నిధులు మంజూరు చేసింది. విద్యార్థులు శనివారం పుస్తకాల సంచి లేకుండా హాజరై ఆ రోజంతా హాయిగా ఆటపాటలతో గడపొచ్చు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకత, నైపుణ్యాలు వెలికితీసే కార్యక్రమాలకు ఇది నాంది కానుంది.

అమలులో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు

1, 2 తరగతులు: పాడుకుందాం, మాట్లాడుకుందాం, నటిద్దాం, సృజన

3, 4, 5 తరగతులు: తోటకు పోదాం, సృజన, చదువుకుందాం, విందాం, పరిశుభ్రం చేద్దాం

6-10 తరగతులు: సృజనాత్మకత, విద్యావైజ్ఞానిక నమూనాల రూపకల్పన, ఆటపాటలు

నిధుల మంజూరు ఇలా..

ప్రభుత్వం ఈ కార్యక్రమాల నిర్వహణకు ఈ విద్యా సంవత్సరానికి ఒక్కో ప్రాథమిక పాఠశాలకు రూ.500, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.వెయ్యి చొప్పున కేటాయించింది. ఈ నిధులతో ఆయా పాఠశాలలకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసుకోవాలి.

ఎంపికైన పాఠశాలలు: **2,325**
కేటాయించిన నిధులు: రూ. **13.44** లక్షలు

ఆదర్శ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలకు రూ.13 కోట్లు

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామాల కింద ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు జడ్పీ నిధుల నుంచి రూ.13 కోట్లు మంజూరు చేశామని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. వివిధ శాఖల అధికారులతో గురువారం నిర్వహించిన వీసీలో ఆయన మాట్లాడారు. ఒక్కో గ్రామానికి మంజూరు చేసిన రూ.20 లక్షలతో సోలార్ లైట్లు, తాగునీటి పైపు లైన్లు, బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్వామిత్వ సర్వే పకడ్బందీగా చేపట్టాలని, గ్రామ/వార్డు సచివాలయాల్లో సిబ్బంది హాజరయ్యేలా పర్యవేక్షించాలని, వ్యక్తిగత సెలవుపై వెళ్లిన సిబ్బంది.. ఏ కారణాలతో సెలవు తీసుకున్నారనే విషయాల్ని పరిశీలించాలని ఆదేశించారు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అమ్మానాన్నా.. రారండి బడికి

■ నేడు జిల్లాలో మెగా పేరెంట్ మీటింగ్

చిత్తూరు విద్య, తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వాములను చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోంది. చదువుతో పాటు విద్యార్థులు క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం, సహకారం అవసరమని భావించిన కూటమి ప్రభుత్వం శుక్రవారం(నేడు) మెగా తల్లిదండ్రుల సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనుంది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలను పర్యవేక్షించినా మిగిలిన సమయంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళిక రూపొందించింది. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ఈ సమావేశం నిర్వహించేందుకు విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఏర్పాట్లు చేశాయి. ఇప్పటికే గతేడాది డిసెంబరు 7న, ఈ ఏడాది జులై 10న మెగా తల్లిదండ్రుల సమావేశాలు జరిగాయి.

కార్వేటినగరం: వర్షంలో గొడుగులతో తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతున్న డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

నిర్వహణ ఇలా..

నేటి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా తల్లిదండ్రుల సమావేశం జరుగుతుంది. పిల్లల విద్యా ప్రగతి, తీసుకోవాల్సిన చర్యలపై మాత్రమే చర్చ జరగాలని, రాజకీయాలకు ఆస్కారం లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ సమావేశం ప్రతి పాఠశాలలో నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం జిల్లాకు రూ.47.54 లక్షలు విడుదల చేసింది.

చిత్తూరు జిల్లా..

యాజమాన్యం	పాఠశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	2,437	1,32,996
ప్రైవేటు	506	86,162
---	కళాశాలలు	
ప్రభుత్వ	31	7,256
ప్రైవేటు	67	9,102

ఏర్పాట్లు పూర్తి.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేశాం. సమావేశాల నిర్వహణకు పాఠశాలలకు నిధులు ఇచ్చాం. విద్యార్థుల మనోవికాసం, ఉన్నత లక్ష్యాలు చేరుకునేలా ప్రోత్సహిస్తారు. **- వరలక్ష్మి, డీఈవో, చిత్తూరు**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: MITS Deemed to be University, Madanapalle Institute of Technology & Science
FM Partner: Mee FM | TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | Organised by: ఈనాడు | Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్–1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్–2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్–3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్–1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్–2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్–3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్–4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, నేంద్రగుంట (వి & పో), పాకాల (మం), తిరుపతి (జి) - 517112
వివరాలకు: 90634 38851, 80087 05935
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

కాలం చెల్లిందా.. ఫీజు కట్టాల్సిందే

☛ ఫిట్‌నెస్ రుసుము సహా ఇతర ఛార్జీలు ☛ వాహనదారులపై భారం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు.. కారు.. భారీ వాహనాలు అప్పుచేసింది కదాని.. కాలం చెల్లిన రోడ్లపై దర్జాగా తిప్పితే భారీ మూల్యం చెల్లించాల్సిందే. ఒక్కో వాహనానికి ఒక్కో శ్లాబ్ ప్రకారం మూడు నాలుగింతలు కట్టే పరిస్థితి ఉంది. ఎలాంటి వాహనమైనా వాటి కాలపరిమితి 15 ఏళ్లే. అంతకుమించి వాటిని తిప్పరాదని, గుజరీ వాహనంతో సమానమనే విషయం అందరికీ తెలిసిందే. 15 ఏళ్లు దాటినా వినియోగించాలంటే ఫిట్‌నెస్(సామర్థ్యం) పరీక్షలు చేసుకుని రోడ్లపై తిప్పాలి. కొన్ని ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల వద్ద, మరికొన్ని ప్రాంతాల్లో ఆటోమేటిక్ టెస్టింగ్ కేంద్రాల్లో ఫీజులు చెల్లించి పరీక్ష చేయించుకోవాలి. అలా అనుమతి పొందకనే రోడ్లపై తిప్పాలి. అలా పరీక్షలు చేయకపోవడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఫీజు భారీగా పెంచింది. సర్టిఫికెట్ ఫీజు, గ్రాంట్, రెన్యూవల్ ఫీజులు వాటికి తోడుగా జీఎస్టీ ఛార్జీలు జోడించి వాహనదారులపై భారీ బండ మోపింది. ద్విచక్ర వాహనదారులు వాటిని భరించినా.. వ్యాపార నిమిత్తం మూడు, నాలుగు, అంతకు మించిన చక్రాల వాహనదారులకు భారం కానుంది. ఆలస్యం చేసినా వాటికి ఛార్జీలు మరింత భారమయ్యే అవకాశాలు ఉన్నాయి.



జిల్లాలో వాహనాలు	
ద్విచక్ర వాహనాలు	2,90,589
మోటారు కార్లు	23,541
ట్రాక్టర్, ట్రాలీలు	20,484
గూడ్స్ క్యారియర్లు	17,181
మొత్తం	3,67,008

ఫీజుల వివరాలు (జీఎస్టీ అదనం)..					
	మోటారు సైకిల్.. 15–20 సంవత్సరాల లోపు రూ.1,500, అంతకు మించి రూ.3,000	ఆటో రిక్షా/క్యాబ్.. 15–20 సంవత్సరాల లోపు రూ.4,500, అంతకు మించి రూ.9,000	ఎల్‌ఎమ్‌వీ/ఎల్‌ఎంవీ.. 15–20 సంవత్సరాల లోపు రూ.8,500 అంతకు మించి రూ.17,000	ఎంజీవీ.. 15–20 ఏళ్ల లోపు రూ. 11,300, అంతకు మించి రూ.22,600	హెచ్‌జీవీ/హెచ్‌పీవీ.. 15–20 ఏళ్ల లోపు రూ.14,000, అంతకు మించి రూ.28,000

జిల్లాలో ప్రభావం ఎక్కువ..

జిల్లాలో పాత ద్విచక్ర వాహనాలపై మోజు ఉన్న చాలా మంది పొరుగు రాష్ట్రాల నుంచి వాహనాలు కొనుగోలు చేసి స్థానికంగా తిప్పుతున్నారు. అక్కడి రిజిస్ట్రేషన్ నంబర్లతోనే తిప్పుతున్నారు. పేరొందిన కంపెనీల వాహనాలు 15 ఏళ్లు దాటినా వాటిని గుజరీకి వేయకుండా రీ-మోడల్ మార్చి వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీ రేట్లు పెరగటంతో చాలామంది వాటిని పూర్తిగా విస్మరించే అవకాశాలు ఉన్నాయి. కార్లు, భారీ వాహనాలు అధికంగా ఉండటంతో వారు ఎఫ్‌సీలు చేయకుండా టారా లేక అధికారుల కళ్లుగప్పి అలానే తిప్పుతారా అనేది చూడాలి.

స్వచ్ఛరథాలు పరిశీలించిన డిప్యూటీ సీఎం

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని గ్రామీణ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పంచాయతీరాజ్‌శాఖ ఇటీవల చేపట్టిన స్వచ్ఛ రథాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురువారం చిత్తూరులో పరిశీలించారు. తిరుపతి జిల్లా తిరుచానూరు, కరకంబాడి పంచాయతీలకు చెందిన రథాలను ఆయన పరిశీలించి ప్రజలకు ఏవిధంగా సేవలు అందిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ● పంచాయతీరాజ్ కమిషనర్ ఎం.కృష్ణతేజ మాట్లాడుతూ పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు 57, 58ను తెచ్చామన్నారు. మండల స్థాయిలో అభివృద్ధి శాఖకు ఎంపీడీవోలు, రెవెన్యూకు తహసీల్దార్లు, పోలీస్‌శాఖకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఉంటారని, వీరికి సంబంధించి రెవెన్యూ, పోలీస్ శాఖలకు డివిజన్ కార్యాలయాలు ఉండగా ఇప్పుడు పంచాయతీరాజ్‌కు డివిజనల్ స్థాయి అధికారులను నియమించామన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన సమీక్షలు నిర్వహించవచ్చన్నారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయని, అక్కడ జీప్లస్ వన్ తరహాలో జడ్పీ నిధులతో భవనాలు, మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు, డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు రవికుమార్, శ్రీదేవి, చిత్తూరు డీడీవో రవికుమార్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పక్కన డీపీవో సుశీలా దేవి

పేరుకే వృద్ధుడు.. పరుగులో యువకుడు

ఈ చిత్రంలో కనిపిస్తున్న వృద్ధుడికి 70 ఏళ్ల వయసు. చిత్తూరు కలెక్టరేట్ సమీపంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కార్యక్రమం ఉన్నందున పోలీసులు అక్కడ ట్రాఫిక్ నియంత్రించారు. వేలూరు నుంచి చిత్తూరు నగరంలోకి వెళ్తున్న ప్రైవేటు బస్సు ట్రాఫిక్‌లో నిలిచిపోయింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ఓ వృద్ధుడు పవన్ కల్యాణ్‌ను చూసేందుకు కిందకు దిగాడు. ఉన్నపళంగా బస్సు కదిలి వెళ్తుండటంతో బస్సు ఎక్కేందుకు దానివెంట పరుగులు తీశాడు. వేగంగా వెళ్లి 20 ఏళ్ల యువకుడిలా ఆ బస్సు ఎక్కటం చూసి అక్కడికొచ్చిన యువకులు ఆశ్చర్యపోయారు. ఈ దృశ్యాలను 'ఈనాడు' కెమెరా 'క్లిక్' మనిపించింది. -ఈనాడు, చిత్తూరు

రూ.5 లక్షలతో అఖండ సినిమా టికెట్ కొనుగోలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: అఖండ సినిమా టికెట్లను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రూ.5 లక్షలకు కొనుగోలు చేశారు. బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులు గురువారం చిత్తూరు నగరంలో ఎమ్మెల్యేను కలిసి సినిమా టికెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలకృష్ణ అభిమానిగా సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అభిమానుల కోరిక మేరకు నగరంలో బాలకృష్ణ పేరుతో బస్సు షెల్టర్ నిర్మాణం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి, నగర అధ్యక్షుడు ఎల్.డి.నాయుడు, మాజీ అధ్యక్షుడు మురళీనాయుడు పాల్గొన్నారు.

సినిమా టికెట్ చూపుతున్న ఎమ్మెల్యే జగన్మోహన్

నేటి నుంచి గరికపాటి ప్రవచనాలు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: శ్రీ కాళహస్తీశ్వర శతకంపై చిత్తూరు నారాయణి సేవా సమితి ఆధ్వర్యంలో పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం ఈనెల ఐదో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరగనుంది. చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో మూడ్రోజులపాటు సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం

విరాళం అందజేస్తున్న నాగమ్మ

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన టి.నాగమ్మ రూ.5 లక్షల చెక్కును ఆలయ ఏఈవో రవీంద్రబాబుకు గురువారం అందజేశారు. దాతకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో టీజీఆర్‌ఈడీసీవో ఛైర్మన్

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎ.శరత్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

నిషేధిత జాబితా నుంచి తొలగింపు

ఈనాడు- చిత్తూరు: నగరి మండలం గుండ్రాజుకుప్పంలోని మూడు సర్వే నంబర్లలోని 9.72 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది.

చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు సహకారంతో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీని ప్రారంభించిందని, 20 వేల కొత్త స్టార్టప్‌లను, లక్ష ఉద్యోగాలు సృష్టించడమే దీని లక్ష్యమన్నారు. మూడేళ్లలో 200 వందే భారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ రాపిడ్ రైలు సర్వీసులు ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోందన్నారు. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్ అప్‌గ్రేడ్, టెలికాం సేవల మెరుగుదల సహా భద్రతా అంశాలకు సంబంధించి రూ.1,16,514 కోట్ల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. డిజిటల్ ఇండియా పథకం, ప్రధానమంత్రి వీగ్రామ్ యోజన కింద పాఠశాలల్లో బ్రాడ్ కనెక్టివిటీ విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపీ పేర్కొన్నారు.

దగ్గుమళ్ల ప్రసాదరావు

నిధుల కోసం నిరీక్షణ

● వైకాపా నిర్లక్ష్యంతో నిలిచిన మత్స్యశాఖ కార్యాలయ భవనం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈ చిత్రంలో కనిపిస్తోంది చిత్తూరు కలెక్టరేట్ సమీపంలో అసంతృప్తిగా నిలిచిన జిల్లా మత్స్యశాఖ కార్యాలయ భవనం. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం నూతన కార్యాలయ నిర్మాణానికి ఆర్‌ఐడీఎఫ్ పథకం కింద రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. అప్పట్లో రూ.40 లక్షల మేర పనులు జరిగాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు నిధులు విడుదల చేయకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం రాగానే పనుల నిర్వహణకు ఇటీవల రూ.87 లక్షలు మంజూరుకు జిల్లా మత్స్యశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నిధులొస్తే తప్ప పనులు ముందుకు సాగే పరిస్థితి లేదు. ప్రస్తుతం జిల్లా మత్స్యశాఖ కార్యాలయం పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని ఓ భవనంలో కొనసాగుతోంది. అది తేలికపాటి వర్షానికే ఉరుస్తుండటంతో ఎప్పుడు పడిపోతుందోననే భయాందోళనల నడుమ అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి నిధులు తెచ్చి త్వరగా ఈ భవనం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

తమిళ సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేస్తాం

● చెన్నై ఐఐటీ ప్రొఫెసర్ మంజరి

పుత్తూరు, న్యూస్‌టుడే: తమిళ సంస్కృతి, సంప్రదాయాలు కాశీ ప్రజలకు తెలియజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెన్నై ఐఐటీ సిద్ధ యోగ ప్రక్రియ ప్రొఫెసర్ మంజరి పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రం తెన్కాశిలో ఈ నెల రెండో తేదీన కాశీ-తమిళ సంఘం పేరిట మొదలైన వాహన ర్యాలీ గురువారం పుత్తూరుకు చేరింది. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమణప్రసాద్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు ర్యాలీకి స్వాగతం పలికారు. ప్రొఫెసర్ మంజరి మాట్లాడుతూ అగస్త్య మహర్షి స్ఫూర్తిగా ఈ యాత్ర ప్రారంభించామన్నారు. వారణాసిలో తమిళనాడు సంస్కృతి తెలియజేసేందుకే ఈ కార్యక్రమం మొదలు పెట్టామన్నారు. ఈ ర్యాలీతో తమిళనాడు, కాశీ ప్రజల మధ్య ఐక్యతా భావం మరింత బలపడుతుందన్నారు. ఈ వాహన యాత్ర వివిధ రాష్ట్రాల మీదుగా వారణాసికి ఈ నెల 11న చేరుతుందని, ఇందులో 15 స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయన్నారు. తమ సంకల్పానికి ఆంధ్ర సరిహద్దులో ఘనస్వాగతం దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, ఎంఈవో తిరుమలరాజు, అధ్యాపకులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనకు కృషిచేద్దాం

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో పోలియో వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషిచేయాలని జిల్లా క్షయ నివారణాధికారి వెంకటప్రసాద్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం పల్స్‌పోలియోపై నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పోలియో కేసులు లేకున్నా ఏటా డిసెంబరు 21న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆరోజు నుంచి మూడ్రోజుల పాటు ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలన్నారు. జిల్లా టీకాల అధికారి హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలు 2,21,502 మంది ఉన్నారని, వారికి 14,730 పోలియో వైల్స్ అవసరమన్నారు. 142 మార్గాలలో.. 5,794 కేంద్రాల్లో జిల్లాలో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తామని అందరి సహకారం అవసరమన్నారు. వైద్యులు అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టామని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం సేకరణ, ఎరువుల పంపిణీ, ప్రభుత్వ సేవలు ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు.

కాణిపాకం ఆలయంలో తమిళ పౌర్ణమి వేడుక

ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తున్న ఈవో పెంచల కిషోర్ దంపతులు

కాణిపాకం, న్యూస్‌టుడే: తమిళ కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి గురువారం రాత్రి విహరించారు. ఉభయదారులచే స్వామివారి మూలమూర్తికి అభిషేకం నిర్వహించారు. ఈవో పెంచల కిషోర్ దంపతులు, ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, భక్తులు పాల్గొన్నారు.

తిరుచ్చిపై వేణుగోపాలుడి విహారం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: తితిదే అనుబంధ శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం కార్తిక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం దీపాలు వెలిగించారు. స్వామివారిని తిరుచ్చిపై ఊరేగించారు.

చిరుతలు.. నక్కలు..

● అడవిలో ఆనవాళ్లు లభ్యం

సర్వే సమయంలో చిత్తూరులో కనిపించిన ఏనుగులు

పలమనేరు, న్యూస్‌టుడే: వన్య ప్రాణుల సర్వే నేపథ్యంలో జిల్లాలోని అడవిలో ఏనుగులతోపాటు చిరుతలు, నక్కలు, అడవి శునకాల ఆనవాళ్లు లభిస్తున్నాయి. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి సర్వే చేస్తున్న విషయం తెలిసిందే. గత శుక్రవారం ముసలిమడుగు కుంకి ఏనుగుల కేంద్రంలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. చిత్తూరు పరిధిలోని 84 బీట్లలో ఫారెస్టు సిబ్బంది, ఎలిఫెంట్ ట్రాకర్స్, స్ట్రైక్ ఫోర్సు, బేస్‌క్యాంపు సిబ్బంది సర్వేలో పాల్గొన్నారు. ప్రస్తుతం మాంసాహార జంతువుల వివరాలు సేకరిస్తున్నారు. తొలుత ట్రైల్‌పాత్ పేరుతో 84 బీట్లు, 3 లొకేషన్లు ఎంపిక చేశారు. ప్రతి బీట్‌కు 5 కిలోమీటర్ల చొప్పున 1,260 కి.మీ పరిధిలో పరిశీలించాల్సి ఉంటుంది. ప్రస్తుతం చిరుతలతో పాటు గుంటనక్కలు, అడవి కుక్కల ఆనవాళ్లు లభించినట్లు అధికారులు చెబుతున్నారు. అవి ఎన్ని ఉన్నాయో తెలియాల్సి ఉందని, వచ్చే ఏడాది జూన్‌కు పూర్తి వివరాలు దిల్లీలోని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ పంపిస్తామని డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు.

స్నేహితుడి కుమార్తెపై అత్యాచారం

● బెదిరించి మరీ లైంగిక దాడి
● నిందితుడు తమిళనాడులో రౌడీషీటర్

గుడిపాల, న్యూస్‌టుడే: స్నేహితుడి కుమార్తెపై అత్యాచారం చేసిన తమిళనాడు వేలూరు జిల్లాకు చెందిన రౌడీషీటర్ అలెక్స్(25)పై రెండు కేసులు నమోదు చేసి, అతడిని గురువారం అరెస్టు చేశామని ఎస్సై రామ్మోహన్ విలేకరులకు తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని అనుపు ఎస్టీ కాలనీకి చెందిన దీపక్‌కి ఏడాది క్రితం ఓ మద్యం దుకాణం వద్ద అలెక్స్ పరిచయం కావడంతో తన ఇంటికి తీసుకెళ్లేవాడు. అలా పరిచయం పెంచుకుని అతడి కుమార్తెను బలవంతంగా భయపెట్టి శారీరకంగా అనుభవించేవాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించేవాడు. ఎట్టకేలకు ఆ యువతి.. తన తల్లిదండ్రులకు జరిగింది చెప్పగా సహించలేక వారిని కూడా కొట్టేవాడు. దీంతో అతడు వచ్చినప్పుడు వారు భయపడి అడవిలోకి వెళ్లిపోగా ఆ సమయంలో ఆమెను బలవంతంగా అనుభవించేవాడు. అడ్డొచ్చిన వారిపై పెప్పర్ చల్లేవాడు. డిసెంబర్ ఒకటో తేదీన అలెక్స్. ఆ యువతి ఇంటికి వచ్చి బలవంతంగా, శారీరకంగా అనుభవించి ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు అతడిపై గురువారం అత్యాచారం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు. అతడి గురించి విచారించగా వేలూరు జిల్లాలో పేరు మోసిన రౌడీ షీటర్ అని, అతడిపై సుమారు 50 కేసులు ఉన్నట్లు తెలిసిందని ఎస్సై పేర్కొన్నారు.



అలెక్స్

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి - చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర॥ 9505502346

TO LET

తిరుపతి శ్రీనివాసం పక్కన వెజ్ రెస్టారెంట్ బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి. Ph: 90303 41903.

JOBS

TELE CALLERS Female Q: Any Degree & Basic System Knowledge. N. Sreenatha reddy Recovery Agency, Bairagipatteda, TPT. 9032801545.

Wanted Managers/ Marketing Executives/ Receptionist/ Telecallers for a Reputed Company @ Tirupati. ✆ 9949622043.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

ఇంజినీరింగ్ కాలేజీ, యూనివర్సిటీ అడ్మిషన్లు డిపార్టుమెంట్‌లో వర్క్ చేయుటకు అనుభవం కల్గి, డిగ్రీ అర్హత కల్గిన జెంట్స్ & లేడీస్ కావలెను. ✆ 6301511415

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

తిరుపతిలోని సూర్య హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executiveలు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ✆ 99635 75832.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

●చిత్తూరు ●పూతలపట్టు ●గంగాధరనెల్లూరు ●నగరి

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

? కొంగారెడ్డిపల్లి మారుతీనగర్‌లో మట్టి రోడ్డులో రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నాం. - స్థానికులు ● రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. - వెంకట్రామిరెడ్డి, ఎంఈ - న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

? సంతపేట ఇంద్రానగర్‌లోని కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు పేరుకుపోతోంది. - రమేష్ ● కాలువల్లో పూడికతీత పనులు చేపడతాం. - లోకేశ్, ఆరోగ్యాధికారి, - న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

? పొన్నేడుపల్లిలో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. సీసీ రోడ్లు నిర్మించాలి. - స్థానికులు ● పంచాయతీ పరిధిలోని అధికారులతో మాట్లాడి అవసరమైన వీధుల్లో రోడ్లు నిర్మించేలా చూస్తాం. - హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో - న్యూస్‌టుడే, తవణంపల్లె

అభినందన సభకు తరలిరావాలి

చిత్తూరు(జిల్లా పంచాయతీ): కాణిపాకంలో ఈ నెల ఏడో తేదీన నిర్వహించనున్న ఆత్మీయ అభినందన సభకు విచ్చేయాలని తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సి.ఆర్.రాజన్‌ను.. కాణిపాకం దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు ఆహ్వానించారు. గురువారం తెదేపా కార్యాలయంలో రాజన్‌ను కలిసి మాట్లాడారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన పాఠశాలకు చెందిన విద్యార్థిని తనూజ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయురాలు శశికళ గురువారం తెలిపారు. స్థానిక ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తనూజను అభినందిస్తున్న హెచ్ఎం శశికళ, ఉపాధ్యాయులు

ఎస్టీయూ నూతన కార్యవర్గం

సుబ్రహ్మణ్యం పిళ్లై

రంగనాథం

యాదమరి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) మండల నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆ శాఖ మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం పిళ్లై, గౌరవాధ్యక్షుడిగా విశ్రాంత ఉపాధ్యాయులు గుణశేఖరన్, ప్రధాన కార్యదర్శిగా రంగనాథం ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా గణపతి, రమేష్, ఉపాధ్యక్షులుగా బాషా, ఓబుల్‌రెడ్డి, లోహితానందవల్లి, కార్యదర్శులుగా మణిరెడ్డి, తులసీరామ్‌ను ఎన్నుకున్నారు. సీపీఎస్ కన్వీనర్‌గా నాగభూషణం, మహిళా విభాగం కన్వీనర్‌గా ఉమ, మహిళా విభాగం కార్యదర్శులుగా ప్రమీల కుమారి, కస్తూరి, లక్ష్మి, రేవతి, మల్లీశ్వరి ఎన్నికయ్యారు.

‘రైతన్నా-మీకోసం’ విజయవంతం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ‘రైతన్నా-మీకోసం’ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతమైందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వెనక్కి ఇచ్చేయండి..

● మిగిలిన స్మార్ట్‌కార్డుల అప్పగింత
● ఉపక్రమించిన అధికారులు

స్మార్ట్ బియ్యం కార్డు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

కూటమి ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ కార్డులను సెప్టెంబరు నెలలో అందుబాటులోకి తెచ్చింది.. వీటి పంపిణీ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, చౌక దుకాణాల డీలర్లకు అప్పగించారు.. మూడు నెలలు కావస్తున్నా వేల సంఖ్యలో కార్డులు అందజేయలేదు.. వీటిని పొందేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదా..? వలస వెళ్లారా..? అధికారులు ఇవ్వలేదా..? అసలు లబ్ధిదారులు ఉన్నారా..? లేదా అనే విషయంలో స్పష్టత కొరవడింది.. కార్డుల పంపిణీకి గత నెల 30 వరకు గడువు విధిస్తూ ఆ తర్వాత వెనక్కి ఇవ్వాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది.. దీంతో పంపిణీ చేయని కార్డుల సేకరణలో పౌరసరఫరాల శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.. చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, నగరి నియోజకవర్గాల్లో స్మార్ట్‌కార్డుల పంపిణీపై ప్రత్యేక కథనం.

అక్రమాలకు సాక్ష్యం ఇదే..

గత వైకాపా ప్రభుత్వంలో వాలంటీర్ల అక్రమాలకు ఇదే సాక్ష్యమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారు ఇష్టారీతిలో అవినీతికి పాల్పడ్డారు. లబ్ధిదారులను, కార్డుల మ్యాపింగ్ తప్పులతడకగా చేశారు. దీంతో తమ కార్డు ఎక్కడుందో లబ్ధిదారులకు తెలియని పరిస్థితి. ఫలితంగా అవి వచ్చినా తీసుకోలేని దయనీయ స్థితి. మరణించిన వారికి సైతం వీటిని జారీ చేయడం గమనార్హం. మిగిలిన కార్డులు అక్రమాలకు సాక్ష్యంగా నిలుస్తాయని ఆ శాఖ అధికారులే పేర్కొంటున్నారు.

అవి అప్పగించాల్సిందే..

చిత్తూరు అర్బన్, గ్రామీణ మండల పరిధిలోనే ఎక్కువగా 4,009 స్మార్ట్ కార్డులు పంపిణీకి నోచుకోలేదు. విజయపురం మండలంలో తక్కువ సంఖ్యలో 381 కార్డులు పంపిణీ చేయలేదు. వాటిని తొలుతగా తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలి. వారం రోజుల్లో లబ్ధిదారులు పొందకపోతే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని రాష్ట్ర ఉన్నతాధికారులు.. జిల్లా పౌరసరఫరాల శాఖను ఆదేశించారు.

మండలం	మొత్తం కార్డులు	పంపిణీ చేసింది	పంపిణీకి నోచుకోనివి
చిత్తూరు	49,694	45,685	4,009
బంగారుపాళ్యం	21,827	20,464	1,363
గంగాధరనెల్లూరు	19,749	17,900	1,849
గుడిపాల	12,372	11,658	714
ఐరాల	15,042	13,888	1,154
పాలసముద్రం	6,397	5,807	590
పెనుమూరు	12,341	10,803	1,538
పులిచెర్ల	12,048	11,335	713
రొంపిచెర్ల	8,748	8,333	415
ఎస్ఆర్‌పురం	11,340	10,601	739
తవణంపల్లె	15,875	15,124	751
వెదురుకుప్పం	14,185	12,944	1,241
విజయపురం	8,733	8,352	381
యాదమరి	13,745	13,130	615
నగరి	25,759	24,891	866
నింద్ర	8,403	7,974	456

శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన

పూజా సామగ్రి ఊరేగింపుగా తీసుకెళ్తున్న ఆలయ ఛైర్మన్ మణినాయుడు, అధికారులు

కాణిపాకం, న్యూస్‌టుడే: తమిళ కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ మరగదాంబికా సమేత మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ మణినాయుడు, అధికారులు పూజా సామగ్రిని ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, అర్చక, వేదపండితులు పాల్గొన్నారు.

వేపగుంటలో తాగునీటి సమస్య పరిష్కారం

పుత్తూరు, న్యూస్‌టుడే: వేపగుంట దళితవాడలో మూడ్రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను.. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చొరవతో పీఎంఏజేవై నిధులు రూ.3 లక్షలు కేటాయించి పరిష్కరించామని పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. గురువారం గ్రామంలో బోరు మోటారుకు పూజచేసి ప్రారంభించారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కవిత, గ్రామ కార్యదర్శి కిరణ్, బుజ్జిబాబు, రమేష్‌బాబు, గౌతమి, సజ్జమ్మ పాల్గొన్నారు.

వైద్య బృందం పర్యటన

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: కేజీసత్రంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ గురువారం పర్యటించారు. స్క్రబ్ టైఫస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL., CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR
O.S.NO. 227 OF 2023
A.Babu Naidu and another ......Plaintiffs
And:
E.Krishnama and others ...Defendants
NOTICE TO DEFENDANTS 12 TO 15
To
D12. A.Nagarajulu Naidu, S/o Late A.Sreenivasulu Naidu,
D13. A.Prabhakar Naidu, S/o Late A.Sreenivasulu Naidu,
D14. P.Amaramma, W/o P.Subramanyam Naidu,
D15. A.Sudhakar Naidu, S/o Late A.Sreenivasulu Naidu,
Nos. 12 to 15 are r/at Venugopalapuram village, Thugundram Post, G.D.Nellore Mandal,Chittoor District.,
Sir,
It is hereby brought to your notice that the above named Plaintiff filed suit in O.S.No.227 of 2023 for your appearance on 19-12- 2025, so that you are hereby ordered to appear before the Court on 19-12- 2025 at about 10.30 A.M. either in person or through pleader and answer the said suit, failing which the matter will be heard and determined in your absence.
(B.O.)
Sd/- C.K.RAGHU
Advocate for Plaintiffs

IN THE COURT OF THE Prl. SENIOR CIVIL JUDGE, CHITTOOR
(In the matter of deceased, Late A.Asha W/o K.Gunasekhar)
S.O.P.No. 13 of 2025
Between:
Tanvi Kandra (Minor) D/o K.Gunasekhar, Rep.By her next friend Maternal Grand Mother A.Prabhavathi W/o A.Harinadha Naidu, Hindu , House wife, aged about 50 years, Residing at Door No:25-510/47, Sujeevana Nagar , G K Nagar, Anupalli, Reddigunta, Chittoor Town and District, A.P-517002 ...Petitioner
And:
K.Gunasekhar, S/o K.Jayantha Naidu, Hindu, Software, aged about 30 years, Residing at Door No:6-6 , Obaiah Gari palli Village, Kaligiri Post, Penumuru Mandal, Chittoor District , A.P ... Respondent
NOTICE TO GENERAL
To
General /Public
Sir/Madam,
Whereas the Petitioner filed the above said S.O.P.No. 13 of 2025 against the Respondent Rep.By her next friend Maternal Grand Mother A.Prabhavathi . The above SOP stands posted to 08-01-2026 for any body having Objections in the said SOP , they can appearance before the Prl. Senior Civil Judge Court , Chittoor please be present at about 10.30 AM on the above said date either in person, or through an Advocate failing which, the matter will be decided on merits.
SCHEDULE
Death Benefits from SUBEX, Pritech Park-SEZ, Block-09, 4th Floor B Wing, Survey No.51 to 64/4, Outer Ring Road, Bellandur Village, VarathurHubli, Bangalore-560103 Software Company for a Sum of Rs.4,05,596 (Rupees Four Lakhs Five Thousand Five Hundred and Ninty Six only)
Sri D.Janardhana Naidu
Advocate, Chittoor, cell : 9440958395

జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

చిత్తూరు(వైద్య విభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో వర్షాలు కురుస్తుండటంతో జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో గురువారం ఆయన సబ్-యూనిట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా నీరు నిలిచి, కాలువలు పొర్లడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో దోమలు వృద్ధి చెందుతాయని, అవి కుట్టడం ద్వారా జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి డ్రెయిన్లు, నీటి కుంటలు, ఇళ్ల పరిసరాలు గుర్తించి అవసరమైన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హై-రిస్క్ ప్రాంతాలు ముందుగానే గుర్తించి స్థానికంగా రసాయనాలు స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేపలు వదలాలని సూచించారు. తద్వారా దోమలను పూర్తిగా అరికట్టొచ్చని చెప్పారు. ఈ విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యంగా ఉండరాదని ఆయన హెచ్చరించారు. సబ్‌యూనిట్ పరిధిలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకంతో భూమి నిస్సారం

పుత్తూరు, న్యూస్‌టుడే: అధిక రసాయన ఎరువుల వాడకంతో భూమి నిస్సారంగా మారుతుందని జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్యలక్ష్మి పేర్కొన్నారు. భూసార పరీక్షలపై రైతులకు గురువారం పుత్తూరులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. తద్వారా సాగు ఖర్చులు బాగా తగ్గుతాయని, ప్రతి రైతు విధిగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎరువుల వాడకం తగ్గించుకోవడం ద్వారా పరావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఖరీఫ్-2025లో తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన రైతులు భూసార పరీక్ష ఫలితాల కార్డులు తప్పక తీసుకుని వాటి ఆధారంగా ఎరువులు ఉపయోగించాలన్నారు. పుత్తూరు ఏడీఏ లక్ష్మీదేవి, ఏవో కోదండయ్య, మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ సౌభాగ్యలక్ష్మి

గూళూరు చెరువు మొరవ పోతున్న దృశ్యం

కలెక్టర్ చెబితే మాకేంటి..?

వడమాలపేట మండల పరిధిలోని గూళూరు చెరువు ఆయకట్టు మొత్తం పుత్తూరు మండలంలో ఉంది. వర్షాకాలంలో ఈ చెరువు నిండి గ్రామంలోకి నీరు చేరుతోందని, తూము పూర్తిగా పూడిపోవడం వల్ల చెరువులో నీరు నిల్వ ఉండటంతో పైర్లు వేయలేక ఇబ్బందిపడుతున్నామని ఎస్‌బీఆర్‌పురం వాసులు.. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు ఇటీవల విన్నవించారు. దీంతో ఆయన ఓసారి పరిశీలించి చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కోరగా.. గత నెల 18న కలెక్టర్ వెంకటేశ్వర్, ఆర్డీవో రామ్మోహన్, జలవనరుల శాఖ అధికారులు సదరు కలుజు పరిశీలించారు. అక్కడ వేసిన ఫెన్సింగ్ తొలగించాలని, కలుజు వద్ద పెరిగిన గడ్డిమొక్కలు జేసీబీతో తొలగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. 15 రోజులుగా వడమాలపేట రెవెన్యూ అధికారులు ఎవరూ కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోకపోవడం గమనార్హం.

- న్యూస్‌టుడే, పుత్తూరు

కుంట కాదు.. రహదారే...!

అరగొండ-చిత్తూరు ప్రధాన రహదారిలో తవణంపల్లె వద్ద వర్షం వస్తే రహదారిపై కుంటలా వర్షపు నీరు నిలుస్తోంది. గుంతలు పడిన ఈ రహదారిలో వర్షపు నీరు చేరి ప్రయాణం నిత్యం ప్రమాదకరంగా మారింది. గతంలో ఇక్కడ పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, అధికారులు ఈ రహదారిపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తవణంపల్లె

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పల్లెనిద్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే థామస్

వెదురుకుప్పం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందని ఎమ్మెల్యే థామస్ తెలిపారు. గురువారం మారేపల్లె ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే.. పార్టీ నాయకులతో కలిసి పల్లెనిద్ర చేపట్టారు. స్థానికులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించి ఆపై వారి నుంచి వినతులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌మురళి, శ్రీనాథరెడ్డి, సర్పంచి అన్నురాశి, తహసీల్దారు బాబు, ఎంపీడీవో పురుషోత్తం, సింగిల్‌విండో అధ్యక్షుడు సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

రాష్ట్ర స్థాయికి ఎంపికైన సాఫ్ట్‌బాల్ జట్లు

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అండర్-19 చిత్తూరు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌ఆర్‌ఎస్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-19 సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు గురువారం జరిగాయి. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల నుంచి 150 మంది బాలబాలికలు పాల్గొనగా వారిలో 16 మంది బాలికలు, 16 మంది బాలురతో జట్లు ఎంపిక చేశామన్నారు. ఈ జట్లు ఈ నెల ఆరో తేదీన గుంటూరు జిల్లా మోదుకూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఎంపిక పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు బాబు, జయప్రకాష్, సాంబశివరావు, లోకనాథం, దశరథ, మురళి, ఆర్ముగం పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ సంస్థ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే ప్రాయోజితం)
రామాపురం శాఖ, గుడిపాల మండలం, చిత్తూరు జిల్లా
బంగారు నగల వేలము ప్రకటన
ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ దిగువ కనబరచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకొన్న రుణములు గడువు తీరినను తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులకు అనేక పర్యాయములు నోటీసులు పంపివున్నారు. సదరు నోటీసులను పంపినప్పటికి ఖాతరుచేయనందున వారి బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలను అనుసరించి 18-12-2025(గురువారం) మధ్యాహ్నం 4 గంటలకు బ్యాంకు ఆవరణలో బహిరంగముగా వేలము వేయుటకు నిర్ణయించడమైనది. వేలములో పాల్గొన దలచిన వారు ఇతర నియమ,నిబంధనలు కొరకు బ్రాంచ్ నందు సంప్రదించగలరు.

వ. నెం.	అకౌంట్ నెంబరు	అప్పుదారుని పేరు మరియు చిరునామా	నగల బరువు (గ్రా॥ల లో)	తీసుకున్న రుణము
1	641930000164093	లోకనాయగి బాలాజీ, D/o బాలాజీ, 2-4,కడిగాని కండిగ(గ్రా),ఎ.ఎల్.పురం పోస్ట్, గుడిపాల(మం)-517403	11.000	30000/-

-బ్రాంచ్ మేనేజర్

డీడీవోలతో ప్రజలకు చేరువగా పాలన

ప్రారంభోత్సవంలో డీడీవో ఇందిర, ఆర్డీవో అనుపమ

నింద్ర, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువయ్యేలా డీడీవో కార్యాలయాలను డివిజన్ స్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిందని నగరి డీడీవో ఇందిరమ్మ అన్నారు. చిత్తూరులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలోని డీడీవో కార్యాలయాలను వర్చువల్ విధానంలో ప్రారంభించిన అనంతరం స్థానిక డివిజన్ స్థాయిలోని నియోజకవర్గ అధికారుల సమక్షంలో నింద్రలో నగరి డీడీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆర్డీవో అనుపమ, కమిషనర్ కృష్ణారెడ్డి, డివిజన్ పరిధిలోని నగరి, నింద్ర, విజయపురం, పాలసముద్రం, కార్వేటినగరం ఎంపీడీవోలు వాణి, శివప్రసాద్ వర్మ, రాజేంద్రన్, సతీష్, చంద్రమౌళి, డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఎంపీపీ నాగినేని దుర్గాదేవి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వరావు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిర్వాహకులతో మాట్లాడుతున్న ఆర్డీవో అనుపమ

వసతులపై ప్రభుత్వానికి నివేదిక

విజయపురం: మండలంలోని జగన్నాథపురం, పన్నూరు అంగన్‌వాడీ కేంద్రాలను నగరి ఆర్డీవో అనుపమ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో సౌకర్యాలు పరిశీలించారు. నీటి వసతి, మరమ్మతులు కొత్త భవనాల్లో లోటుపాట్లు, వసతి సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిస్తానని ఆమె తెలిపారు. అనంతరం పిల్లలకు అందించే పౌష్టికాహారం తనిఖీ చేశారు. తహసీల్దార్ కిరణ్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చిరుతల సంచారంపై నిఘా

ఐరాల: పుత్రమద్ది గ్రామ పరిసరాల్లో ఇటీవల చిరుతల సంచారం ఎక్కువైంది. వీటిని గుర్తించేందుకు పనలకొండ అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను అటవీ అధికారులు గురువారం ఏర్పాటు చేశారు. డీఆర్వో రాకేశ్‌కుమార్ మాట్లాడుతూ చిరుతలకు హాని కలిగించేలా విద్యుత్తు తీగలు లాగడం, విష ప్రయోగాలు చేయొద్దని సూచించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

చిత్తూరు గ్రామీణ: భూ వివాదాలు, సర్వే సమస్యలు పారదర్శకంగా పరిష్కరించి, ప్రతిఒక్కరికీ న్యాయం చేస్తామని గ్రామీణ తహసీల్దారు కల్యాణి తెలిపారు. తాళంబేడు పంచాయతీలో రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా గురువారం జాయింట్ ల్యాండ్ పార్సిల్ మ్యాప్(జేఎల్‌పీఎం)పై నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని అవగాహన కల్పించారు.

విద్యారంగాన్ని కాపాడుకోవాలి

ఐరాల: విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు పిలుపునిచ్చారు. యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. హెచ్ఎం గోపీనాథరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో పౌర్ణమి వేడుకలు

అర్ధగిరి(తవణంపల్లె): అర్ధగిరి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో గురువారం కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుదీపాలతో చక్కగా అలంకరించారు. ఉదయం 9 గంటలకు అభిషేకం, 11 గంటలకు సుదర్శన హోమం చేశారు. రాత్రి 8 గంటలకు ఉత్సవ విగ్రహంతో సంజీవరాయ పుష్కరిణి చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు అన్నదానం చేశారు. పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


25 వ వర్ధంతి
మీ రూపం మా కళ్లెదుటే కదలాడుతోంది...
మీ జ్ఞాపకాలు మా వెన్నంటే ఉన్నాయి...
మీరు పంచిన ప్రేమ, అభిమానం,
వాత్సల్యం ఎన్నటికీ మరువలేము.
మీరు భౌతికంగా దూరమై 25 సం॥లు గడిచినా
మీ మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...
కీ॥శే॥ జి.వి.నరసింహం
B.A., B.L, అడ్వొకేట్
ఇట్లు
కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది
TRIPLEX AGENCIES
H.P. GAS DISTRIBUTOR - CHITTOOR.

వరదరాజునికి ప్రాకారోత్సవం


ప్రాకారోత్సవంలో శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వరదరాజస్వామి.. తమిళ కార్తిక పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి ప్రాకారోత్సవంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. ఈవో పెంచల కిషోర్ దంపతులు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, భక్తులు పాల్గొన్నారు. **వెదురుకుప్పం:** డీఆర్ఎన్ కండ్రిగ అరుణగిరిపై ఉన్న శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వరాలయంలో ఆలయ కమిటీ గిరి వలయం(కొండ చుట్టు) ఉత్సవాన్ని కనులపండువగా నిర్వహించింది. ప్రత్యేక వాయిద్యాలు, భజనలతో స్వామివారికి కొండచుట్టు ఉత్సవం చేపట్టారు. **పెనుమూరు:** కాశీ విశాలాక్షి ఆలయంలో పూజలు నిర్వహించి శిఖరంపై దీపాన్ని వెలిగించారు. పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులను అలంకరించి నంది వాహనంపై ఊరేగించారు. పులిగుండు గుంటీశ్వర స్వామి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. కన్నికల కొండపై భక్తులు కావళ్లు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. **చిత్తూరు(సంతపేట):** తమిళ కార్తిక మాసం సందర్భంగా గిరింపేటలోని చెంగల్వరాయకొండపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో పూజల అనంతరం భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ● సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గిరింపేట వీధుల్లో సత్యసాయి పల్లకీ సేవ నిర్వహించారు.

దీపాలతో అర్చకులు, ఆలయ సిబ్బంది ప్రదక్షిణ

చిత్తూరు(క్రీడలు): దత్తాత్రేయ జయంతిని కట్టమంచిలోని షిర్డీ విశ్వ సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ విగ్రహానికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. మందిరం ట్రస్టీ సీకేలావణ్య, భక్తులు పాల్గొన్నారు.

ప్రసన్న వేంకటేశ్వరుడి ఆలయంలో దీపోత్సవం

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దీపోత్సవాన్ని కనులపండువగా చేపట్టారు. గరుడాళ్వార్, పద్మావతి, ఆండాళ్లమ్మ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో దీపాలు వెలిగించారు. ఆలయాధికారి వేణుగోపాల్ రాజు, అర్చకులు తిప్పాచార్యులు, రమణాచార్యులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవం.. కోటి తేజం

పాలసముద్రం, న్యూస్‌టుడే: క్రిష్ణజిమ్మాపురం పంచాయతీ కొండం గ్రామంలోని శ్రీద్రౌపదీ దేవీ ఆలయంలో లక్ష దీపోత్సవం, శివపార్వతుల కల్యాణం గురువారం రాత్రి వైభవంగా, కనులపండువగా నిర్వహించారు. ఆలయంలో శివపార్వతులను ప్రత్యేకంగా అలంకరించి మహాహోమం జరిపించారు. భక్తుల శివనామ స్మరణల మధ్య కల్యాణం జరిగింది. భక్తులు ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున దీపాలు వెలిగించారు. అర్చకులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బాలయ్యానాయుడు దంపతులు, బెంగళూరు, మండల వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

శివలింగం ఆకారంలో దీపాలు వెలిగించిన భక్తులు

అశ్రునివాళి

జననం: 21.01.1947
మరణం: 04.12.2025
శ్రీ గాలి కృష్ణయ్య గారు
Retd, Chief Engineer, Kovur Co-operative Sugar Factory
మా అందరి ఆత్మీయత, అనురాగాలను పంచి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి మాకు ఆదర్శమూర్తిగా నిలిచిన మా తండ్రిగారైన శ్రీ గాలి కృష్ణయ్య గారు 04.12.2025వ తేది మ॥ 1.25 గం॥లకు స్వర్గస్తులైనారు. తదుపరి దహనక్రియలు: 05.12.2025వ తేది శుక్రవారం మ॥ 1.00 గం॥లకు మా స్వగ్రామము కిచ్చమనాయుడుపల్లె, వెదురుకుప్పం మండలం నందు జరుగునని తెలియజేయడమైనది.
శోకతప్త హృదయాలతో... భార్య: శ్రీమతి గాలి లక్ష్మి
కుమారులు: గాలి కేశవరావు, గాలి సుభాష్ చంద్రబోస్
కోడళ్ళు: గాలి రాధిక, గాలి శాంతి
కుమార్తె: గాలి యామిని
అల్లుడు: గోళ్ల విజయకుమార్
మరియు కుటుంబ సభ్యులు

చౌడేపల్లిలో పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు

మెగా సమావేశానికి ముస్తాబు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశానికి మండలంలోని పాఠశాలలను ఉపాధ్యాయులు ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. తోరణాలతో ఆహ్లాదకర వాతావరణం కల్పించారు. తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందించారు. మండలంలోని 76 పాఠశాలల్లో 4,192 మంది విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం కార్యక్రమంలో పాల్గొననున్నారు.

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

బైరెడ్డిపల్లిలో 7న వైద్య శిబిరం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7న మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుప్పం పీఈఎస్ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

? కుప్పం పట్టణంలోని కుమతమూరు రోడ్డు కూడలి పక్కన కంకర తేలి ప్రమాదకరంగా మారింది. - వెంకటేష్
✔ గుంతలను పూడుస్తాం. - శ్రీనివాసరావు, కమిషనర్
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

? పట్టణంలోని శికారి కాలనీలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. మురుగును తొలగించాలి. - చిరంజీవి
✔ సిబ్బందిని పంపించి పూడిక తొలగించి సమస్య పరిష్కరిస్తాం. - ఎన్.వి.రమణారెడ్డి, పుర కమిషనర్
- న్యూస్‌టుడే, పలమనేరు

? చంద్రమాకులపల్లెలో రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేయాలి. కలుషిత నీరు సరఫరా అవుతోంది. - చంద్రప్ప
✔ ట్యాంకు శుభ్రం చేసి రక్షిత నీరు సరఫరా చేస్తాం. - వెంకటరత్నమ్మ, కార్యదర్శి
- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

పరిసరాలు శుభ్రం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కిట్టన్నమిషన్ వీధిలో పుర సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకున్న మురుగు తొలగించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని 'ఈనాడు'లో వార్త ప్రచురించగా అధికారులు స్పందించారు.

మురుగు ముప్పు.. కలగదా కనువిప్పు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడు పంచాయతీలను కలుపుతూ పురపాలికగా గత వైకాపా పాలనలో కుప్పం స్థాయి పెంచారు. అప్పటి నుంచి పన్నులు వసూలు చేస్తున్నా పనులు మాత్రం చేపట్టలేదు. దీంతో డబ్బులు కడుతూ ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మొత్తం 25 వార్డుల్లో పట్టణ ప్రధాన రహదారులు, శివారు ప్రాంతాల్లో మురుగు కాలువలు లేక నీరు రోడ్లపైకి చేరుతోంది.

ఆదర్శ కాలనీలో నిలిచిన మురుగు

ఆర్‌యూబీల వద్ద సమస్యలు..

కుప్పం ప్రధాన మార్గంలోని రాజీవ్ కాలనీ వద్ద కాలువలు లేకపోవడంతో రోడ్డుపై మురుగు పారుతోంది. సమీపంలోని ఆర్‌యూబీ కింద నీరు నిల్వ చేరుతోంది. డి. కె.పల్లి ఆర్‌యూబీ వద్ద ఇదే పరిస్థితి ఉంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన్న వర్షం పడినా వాహనాలు నిలిచిపోతున్నాయి. ఆదర్శ కాలనీలో ఇళ్ల నుంచి వచ్చే నీరు సమీప ట్యాంకు వద్ద నిల్వ ఉంటోంది.

ఇక్కడ ఇబ్బందులు..

పురపాలిక పరిధిలోని శీగలపల్లె, నారాయణపురం, సామగుట్టపల్లె, ఎన్టీఆర్ కాలనీ, మోడల్ కాలనీ, పిష్షర్ కాలనీ, గుళ్లేపల్లి, తంబిగానిపల్లె ప్రాంతాల్లో మురుగు కాలువలు లేవు. ఈ ప్రాంతాల్లో సుమారు 750కి పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారంతా ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు. ఇక్కడ మురుగు కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. విషయం పుర కమిషనర్ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు.

దండిగా నిధులు.. జోరుగా పనులు

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. పురపాలక సాధారణ నిధులతో పాటు వివిధ గ్రాంట్లను సకాలంలో సద్వినియోగం చేసుకోవడంతో పనులు ఊపందుకున్నాయి. పట్టణంలోని కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, పైపులైన్లు ఏళ్లుగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఆయా చోట్ల సంబంధిత పనులు జోరుగా జరుగుతున్నాయి.

విస్తరిస్తున్న ప్రాంతాలు..

గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు వార్డుల్లో పర్యటించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపించగా నిధులు మంజూరయ్యాయి. వాటితో చిన్న, శివారు వీధుల్లో సీసీ రోడ్లు, కాలువల పనులు ప్రారంభించారు. పట్టణంలోని 31 వార్డుల్లో 60 వేల మందికి పైగా జనాభా ఉన్నారు. నక్కబండ, భగత్‌సింగ్ కాలనీ, మేలుపట్ల, శాంతినగర్, సూర్యానగర్, కొత్తఇండ్లు, రహ్మత్‌నగర్, మదనపల్లె రోడ్డు తదితర ప్రాంతాలు ఇటీవల కాలంలో విస్తరిస్తున్నాయి.

గోకుల్ వీధిలో జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులు

విడతల వారీగా..

కోనేటిపాళ్యం, కొత్తఇండ్లు, రాగానిపల్లె రోడ్డు, దండుపాళ్యం భగత్‌సింగ్ కాలనీ, నానబాల వీధి, మోతీనగర్, చంద్రకాంత్ వీధి తదితర ప్రాంతాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.2 కోట్లతో 18 రహదారుల పనులు పూర్తి చేశారు. మరో రూ.18.48 లక్షలతో రాంనగర్, గోకుల్ వీధిలో మురుగు కాలువల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. ✦ పుర సాధారణ నిధులు రూ.13.46 లక్షలతో పైపులైన్ల విస్తరణ, పుర కార్యాలయానికి ప్రహరీ నిర్మాణం జరిగింది. సీఎస్ఆర్ నిధులు రూ.6 లక్షలతో దండుపాళ్యం రోడ్డు మార్గంలో బోరు, మోటారు ఏర్పాటు చేసినట్లు పుర కమిషనర్ మధుసూదనరెడ్డి తెలిపారు. విడతల వారీగా పనులు పూర్తి చేస్తామన్నారు.

ఇవీ వివరాలు..	మొత్తం పనులు: 31	పూర్తయినవి: 27	చేయాల్సినవి: 4	అంచనా వ్యయం: రూ.1.30 కోట్లు

వేగ నిరోధకాల ఏర్పాటుకు వినతి

కమ్మనపల్లె ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. మదనపల్లె- కృష్ణగిరి జాతీయ రహదారి పక్కన పాఠశాల ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డుపై వాహనాలు వేగంగా వెళ్తుండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమస్యను పలుమార్లు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పరిష్కారం చూపడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం

పలమనేరు, కుప్పం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ కార్యాలయం ప్రారంభించారు. ప్రజలకు జవాబుదారీగా పని చేసేందుకు కొత్త వ్యవస్థ తీసుకొచ్చినట్లు చెప్పారు. డీఎల్‌డీవో రామచంద్ర, ఏపీడీ ధనలక్ష్మి, డీఈ మహేశ్ కుమార్, పుర కమిషనర్ రమణారెడ్డి, తెదేపా నాయకులు బాలాజీ, రాజన్న, కిశోర్‌గౌడ్, విజయభాస్కరెడ్డి, జగదీశ్, ఖాజా, నదీమ్ పాల్గొన్నారు. ✦ కుప్పంలోని డీఎల్‌డీవో కార్యాలయాన్ని ఆర్టీసీ ఉపాధ్యక్షుడు మునిరత్నం, తితిదే బోర్డు సభ్యుడు శాంతారామ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్ ప్రారంభించారు. ఏఎంసీ అధ్యక్షుడు మునిరాజు, ఎంపీడీవో కుమార్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న అమరనాథరెడ్డి, నాయకులు

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

రామకుప్పం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా ఉంటుందని గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునిస్వామి, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం రామకుప్పం తెదేపా కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 11 మందికి రూ.8.16 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు చూపుతున్న లబ్ధిదారులు

ఉపాధి సిబ్బందికి వేతనాల నిలుపుదల

శాంతిపురం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందికి డిసెంబరు నెల వేతనం నిలిపేసినట్లు ఎంపీడీవో కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. తుమ్మిశి, చిన్నారిదొడ్డి, చెంగుబళ్ల, దండికుప్పం, గుంజార్లపల్లె, కర్లగట్ట, మఠం, ఎంకేపురం, రేగడదిన్నెపల్లె పంచాయతీల్లోని క్షేత్ర సహాయకులు ఉపాధి పనుల్లో నిర్దేశిత లక్ష్యసాధనలో వెనుకబడినట్లు చెప్పారు. దీంతోపాటు సమీక్ష సమావేశానికి గైర్హాజరు కావడంతో జీతాలు ఆపేశామన్నారు. ● **సర్వేతో ఉపాధి..** మండల పరిధిలో సామాజిక ఆధారిత అవసరాల గుర్తింపు (సీబీఎన్) సర్వేతో యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. కడపల్లె పంచాయతీలో గురువారం సర్వే నిర్వహించారు. ఇళ్లకు వెళ్లి ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. యువతకు నైపుణ్యం పెంచి, ఉపాధి లభించేలా చూస్తామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్, కార్యదర్శి అంజాద్‌బాషా పాల్గొన్నారు.

వీల్‌ఛైర్లు, స్ట్రెచర్లు అందజేస్తున్న సభ్యులు

ఆసుపత్రికి పరికరాల వితరణ

పలమనేరు, న్యూస్‌టుడే: చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి 2 వీల్ ఛైర్లు, 2 స్ట్రెచర్లు అందజేశారు. కాఫీబడ్డీస్ పేరుతో సంస్థ ఏర్పాటు చేసి గురువారం వితరణ చేపట్టారు. సంఘం స్థాపించి 15 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో సాయం చేసినట్లు దాతలు తెలిపారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి మమతారాణి, డాక్టర్ యుగంధర్ పాల్గొన్నారు.

మొక్కలు తొలగించి.. ప్రమాదాలు తప్పించి

రామకుప్పం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని 89 పెద్దూరు నుంచి రామాపురం తండా వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా ఉన్న పనికిరాని మొక్కలను 3 పొక్లెయిన్లతో తెదేపా నాయకులు తొలగించారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశాలతో రోడ్ల శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పనికిరాని మొక్కలతో ప్రమాదాలు నెలకొంటున్న నేపథ్యంలో చర్యలు చేపట్టారు. మండలాధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కామరాజనాయక్, నారాయణ, రఘు, రఫీ, మురళి పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిసరాల్లో మట్టి తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. చుట్టుపక్కల గ్రామాల్లోని గుట్టలు, చెరువుల్లో పొక్లెయిన్ల సాయంతో తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. లోడు మట్టి రూ.1000 నుంచి రూ.1,500 వరకు పలుకుతుండటంతో తవ్వకాలు ఎక్కువగా సాగుతున్నాయి. అడ్డు, అదుపు లేకుండా తరలిస్తున్నా అధికారులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. విషయం తహసీల్దారు రాము వద్ద ప్రస్తావించగా.. తవ్వకాలపై సమాచారం ఇస్తే చర్యలు చేపడతామన్నారు.

హుండీ ఆదాయం రూ.1.81 లక్షలు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సత్యగంగమ్మ ఆలయ హుండీ ఆదాయం గురువారం లెక్కించారు. రూ.1.81 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ తెలిపారు. గురువారం భక్తుల సమక్షంలో 4 నెలల కాలానికి సంబంధించిన నగదు లెక్కించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పుంగనూరు గ్రామీణం: ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. పుంగనూరు- రామసముద్రం మార్గంలో మొండోని తోపువద్ద కర్ణాటక రాష్ట్రం చింతామణికి చెందిన వెంకటరమణ ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రగాయాలు కావడంతో 108లో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జలాలు రావాలి.. చెరువులు నిండాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: శాశ్వత సాగునీటి వనరులు లేని జిల్లాలోని పడమటి మండలాలకు హంద్రీనీవా కాలువ దిక్కుగా మారింది. ఈ నీటిని కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని చెరువులకు మళ్లించాలి. కానీ పుంగనూరు పట్టణ దాహార్తి తీర్చే సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, భూగర్భ జలాలు వృద్ధి చెందే పుంగమ్మ, రాయల చెరువులకు నీరు చేరకపోవడంతో స్థానికంగా సమస్యలు ఎదురవుతున్నాయి.

పట్టణంలో ప్రధానమైన రాయలచెరువు దుస్థితి

పట్టాలెక్కని ప్రతిపాదనలు..

రాయల చెరువుకు కృష్ణా జలాలను మళ్లించకపోతే రానున్న ఏప్రిల్, మేలో బోర్లలో నీటిమట్టం తగ్గే ప్రమాదముంది. 2019లో హంద్రీనీవా ద్వారా తొలిసారి జలాలను పుంగమ్మ చెరువు, ట్యాంకుకు మళ్లించారు. అప్పట్లో పుంగమ్మ, రాయల, సుబ్బమ్మ, చదళ్ల, లద్దిగం చెరువులకు నీరు పంపించాలనే ప్రతిపాదన ఉన్నా పట్టించుకోలేదు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు లేని పుంగనూరులో 1,277 చెరువులున్నాయి. వాటిలో చాలా వరకు నీటి కోసం ఎదురుచూస్తున్నాయి. సోమల, చౌడేపల్లె, సదుం మండలాల్లో కొన్ని చెరువులు, కుంటలు మోస్తరుగా నిండాయి.

100 చెరువులకే అవకాశం..

పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 188 చెరువులకు కృష్ణా జలాలు నింపాలని హంద్రీనీవా అధికారుల లక్ష్యం. ఇప్పటి వరకు కుప్పం నియోజకవర్గంలో 66, పలమనేరులో 30, పుంగనూరులో 4 చెరువులు మాత్రమే నిండాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఆగితే తొలకరి వరకు వేచి చూడాల్సిందే. ఈ మధ్యలో రానున్న వేసవిలో సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పుంగనూరు పట్టణంలోని రాయల, పుంగమ్మ చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నింటినీ నింపుతాం..

కుప్పం, పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లోని చెరువులను విడతల వారీగా నింపుతున్నాం. పుంగనూరు పరిధిలో 9 చెరువులకు తొలి విడతలో నీరు మళ్లిస్తాం. ఇప్పటికే నాలుగు చెరువులు నిండాయి. అన్నింటికీ నీటిని మళ్లించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **- విఠల్ ప్రసాద్, ఎస్ఈ, హంద్రీ-నీవా.**

వరదరాజునికి ప్రాకారోత్సవం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వరదరాజస్వామి.. తమిళ కార్తిక పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి ప్రాకారోత్సవంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సామూహిక సత్యనారాయణ వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. ఈవో కిశోర్ దంపతులు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా లక్ష బిల్వార్చన

కాణిపాకం: తమిళ కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ మరగదాంబికా సమేత మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. పాలకమండలి ఛైర్మన్ మణినాయుడు, అధికారులు పూజా సామగ్రిని ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

కుప్పంలో పూజలు అందుకుంటున్న సాయిబాబా

బైరెడ్డిపల్లెలో శ్రీదేవి, భూదేవి సమేత శేషాద్రి స్వామి

పుంగనూరులో అలంకరణలో స్వామివారు

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి

కుప్పం పట్టణం, పుంగనూరు, సదుం, న్యూస్‌టుడే: గురుదేవ దత్తాత్రేయ జయంతి కుప్పంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు, గణపతి, మృత్యుంజయ, గురుదత్తాత్రేయ, హయగ్రీవ హోమాలు నిర్వహించారు. గురుదత్తాత్రేయ, సాయిబాబా విగ్రహాలకు క్షీరాభిషేకం, విశేష పూజలు చేశారు. ✦ పుంగనూరులోని పుంగమ్మ చెరువు మొరవలోని దత్తాత్రేయ ఆలయంలో విశేష పూజలు చేశారు. ✦ బైరెడ్డిపల్లె మండలంలోని శేషాద్రి ఆలయంలో అర్చకులు తిప్పాచార్యులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కుప్పనపల్లె కాళభైరవేశ్వరుడు, పట్నపల్లె కల్యాణ వెంకటరమణ ఆలయాల్లో పూజలు జరిగాయి. ✦ సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లెలో అయ్యప్పస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకం, పూజలు చేశారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

పలమనేరు, పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మదర్ థెరెసా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గంగవరం మండలం మేలుమాయిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్ పథకం గురించి వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రోగ్రాం అధికారి దేవేంద్రరెడ్డి పర్యవేక్షించారు. ✦ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పుంగనూరులోని బసవరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయానందరాజు సూచించారు. పట్టణంలోని మంగళం కాలనీ పరిసరాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు.

బూత్ కమిటీలకు ప్రాధాన్యం

సోమల, న్యూస్‌టుడే: తెదేపాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలు కృషి చేయాలని సోమల మండల పర్యవేక్షకుడు నౌషాద్, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు సూచించారు. సోమలలో గురువారం సభ్యులతో సమావేశమయ్యారు. పలు వీధుల్లో పర్యటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మద్దతుదారుల విజయానికి కృషి చేయాలన్నారు. గ్రామస్థాయి నాయకులకు పార్టీలో ప్రాధాన్యం ఉందన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మునీశ్వరరావు, నాయకుడు మల్లికార్జున పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఇద్దరి దుర్మరణం

వీరభద్రయ్య (పాతచిత్రం)

మునికుమార్ (పాతచిత్రం)

కలికిరి గ్రామీణం, సోమల న్యూస్‌టుడే: పట్టాల మీద మద్యం తాగుతున్న ఇద్దరిని రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం అర్ధరాత్రి కలికిరి రైల్వేస్టేషన్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలికిరి పట్టణానికి చెందిన జి.వీరభద్రయ్య (49) మద్యానికి బానిసయ్యారు. కుటుంబ సభ్యులతో నిత్యం గొడవపడి మద్యం తాగేవారు. ఈ క్రమంలో మద్యం తాగడానికి సోమల మండలం ఇరికిపెంటకు చెందిన మునికుమార్(27)తో కలిసి రైల్వేస్టేషన్ సమీపంలోని పట్టాల వద్దకు వెళ్లారు. అక్కడ ఇద్దరూ తాగి పడిపోయారు. ఆ సమయంలో రైలు వారిని ఢీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందారు. వీరభద్రయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మునికుమార్‌కు భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నట్లు చెప్పారు.

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అండర్-19 చిత్తూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఎస్ఆర్ఎస్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-19 సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు గురువారం జరిగాయి. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల నుంచి 150 మంది బాలబాలికలు పాల్గొనగా వారిలో 16 మంది బాలికలు, 16 మంది బాలురతో జట్లు ఎంపిక చేశామన్నారు. వీరు ఈ నెల ఆరో తేదీన గుంటూరు జిల్లా మోదుకూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపిక పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు బాబు, జయప్రకాశ్, సాంబశివరావు, లోకనాథం, దశరథ, మురళి, ఆర్ముగం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన సాఫ్ట్‌బాల్ జట్లు

రైతులకు నోటమాట రావట్లే

పలమనేరు, న్యూస్‌టుడే: టమాట రైతులు మరోసారి దెబ్బతిన్నారు. ధరలు అనూహ్యంగా పతనం కావడంతో దిగాలు పడిపోయారు. వాణిజ్య పంటల్లో ఎక్కువ లాభాలు తెచ్చి పెట్టే టమాట ఈసారి రైతులను నష్టాల్లోకి నెట్టింది. నియోజకవర్గం పరిధిలో 3 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. వారం క్రితం 15 కిలోల బాక్సు రూ.1000 పలకగా.. ఇప్పుడు రూ.400 నుంచి రూ.300కు పడిపోయింది.

కాయల్లో నీరు.. పలమనేరు మార్కెట్ టమాట ఎగుమతులకు అనువుగా ఉంటుంది. దీంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వచ్చేవారు. ప్రస్తుతం కలకడ, గుర్రంకొండ, అనంతపురం వైపు హంద్రీనీవా నీరు రావడంతో రైతులు విరివిగా టమాట పండిస్తున్నారు. దీనికి తోడు కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి సరకు రావడంతో జిల్లాలోకి బయట నుంచి వ్యాపారులు రావడం లేదు. దీనికి తోడు వర్షాలతో ఈసారి నష్టం జరిగింది. కాయల్లో నీరు చేరడంతో ఎక్కువ కాలం తాజాగా ఉండటం లేదు. గతంలో మార్కెట్‌కు 200 టన్నుల వరకు సరకు రాగా ప్రస్తుతం 20 టన్నులే వస్తోంది.

వర్షంతో పంటలకు నష్టం

సోమల, న్యూస్‌టుడే: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంటలు పాడవుతున్నాయని రైతులు వాపోతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన వరి కోత దశలో నేలకొరిగిందని ఆవేదన చెందుతున్నారు. ఇరికిపెంటలో భానుప్రకాశ్ నాయుడుకు చెందిన టమాట కాయలు రాలిపోయాయి. ఎర్రనాగులవారిపల్లెలో సుబ్రహ్మణ్యంకు చెందిన వరి పంట నేలకొరిగి నీట మునిగింది. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

పాడైన టమాట పంట

అద్దె భవనంలో.. అవస్థల వసతి

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహం అద్దె భవనంలో నడుస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఏళ్ల తరబడి విధిలేని పరిస్థితిలో చిన్న ఇరుకు గదుల్లో తలదాచుకుంటున్నారు. గతంలో పలుమార్లు కొత్త భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినా ఉపయోగం లేకుండా పోయింది. ఇటీవల ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చొరవతో రెవెన్యూ అధికారులు స్థలం ఎంపిక చేశారు.

101 మంది బాలికలు ఉంటున్న అద్దె భవనం

నిద్ర, తిండి అక్కడే..

ఇక్కడ అద్దె భవనంలో మొత్తం 101 మంది బాలికలు ఉంటున్నారు. జూనియర్ కళాశాలలో చదివే వారంతా చిన్న హాలులో నిద్రించడం, పక్కనున్న మరో గదిని భోజనాలకు వినియోగిస్తున్నారు. పురపాలిక కుళాయి ద్వారా వచ్చే నీరే దిక్కు. రాత్రి వేళ అందరూ ఒకే చోట చదవడంతో ఏకాగ్రత దెబ్బతింటోంది. ప్రతి నెలా భవనానికి రూ.19 వేలు అద్దె చెల్లిస్తున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం పాకెట్ మనీ కింద నెలకు రూ.200 ఇవ్వాలి. కానీ 2, 3 నెలలుగా రావడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. పలమనేరులో 1.1 ఎకరాల్లో స్థలం గుర్తించామని, ఎస్సీ, బీసీ జూనియర్ కళాశాలల బాలికలు ఉండేలా నిర్మాణం చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమాధికారి శివుడు తెలిపారు. త్వరలో పాకెట్ మనీ ఇవ్వనున్నట్లు చెప్పారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి

శాంతిపురం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాంతిపురం ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి వంశీకృష్ణ సూచించారు. కెనమాకులపల్లె పంచాయతీ ఎద్దులపల్లెలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న నల్లిని పోలిన కీటకం కరవడంతో జ్వరంతో పాటు శరీరంపై నల్లని మచ్చలు, దద్దుర్లు వస్తాయన్నారు. చెట్ల పొదలు, వరి పొలాల గట్లపై ఈ కీటకాలు సంచరిస్తాయన్నారు. రైతులు, కూలీలు జాగ్రత్తలు పాటించాలన్నారు. సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రాజు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి వంశీకృష్ణ

శుభ్రతపై దృష్టి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో వర్షాలు కురుస్తుండటంతో జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ ఆదేశించారు. గురువారం సబ్ యూనిట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాలతో నీరు నిలిచి, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి శుభ్రం చేయించాలన్నారు.

(c) eenadu

కపిలేశ్వరపురం: వల్లూరులో స్వాగతం పలకడానికి విద్యార్థుల ఏర్పాట్లు

సమావేశం.. సార్థకత

నేడు పీటీఎం 3.0 నిర్వహణ

న్యూస్‌టుడే, ముమ్మిడివరం, పామర్రు, అంగర

పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం 3.0) శుక్రవారం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారని డీఈవో షేక్ సలీంబాషా తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలతో పాటు అక్కడి సమస్యలు, వాటి పరిష్కారంపైనా చర్చించి ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు.

● ఉపాధ్యాయులు చెప్పేవి

- ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలు, వారి వ్యక్తిత్వ వికాస అభివృద్ధి, వారికి పాఠశాలల్లో సమకూరుస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తారు. అసెస్‌మెంట్ పుస్తకాలపై వివరణ ఇస్తారు.
- ప్రాథమిక పాఠశాలల్లో చదవడం, రాయడం, ఎఫ్ఎల్ఎన్ నిర్వహణ గురించి వివరిస్తారు.
- సెకండరీ, ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల ఫలితాలమీదనే చర్చిస్తారు.

● తల్లిదండ్రులు చేయాల్సినవి

- నాడు-నేడు పథకంలో పలు నిర్మాణాలు అసంపూర్తిగానే ఆగిపోయాయి.
- ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి వసతులు లేవు.
- జిల్లాలో 237 జడ్పీ ఉన్నత పాఠశాలలకు 160 చోట్ల మాత్రమే క్రీడా మైదానాలు ఉన్నాయి. అక్కడ ఆటలు ఆడేందుకు వీలుగా ఏర్పాట్లు లేవు.
- పీఎంశ్రీ పాఠశాలల్లో క్రీడా కోర్టుల ఏర్పాటుకు నిధులు వచ్చినా పనులు పూర్తికాలేదు.

● నిధులు ఇలా..

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహణ నిమిత్తం పలు ఏర్పాట్లు చేస్తున్నారు. దీని కోసం విద్యార్థుల తల్లిదండ్రుల హాజరును బట్టి నిధులు కేటాయించి యాజమాన్య ఖాతాలకు జమ చేస్తారు. 30 మంది లోపుంటే రూ.900, 100 మంది వరకు రూ.2250లు, 250 వరకు రూ.4500లు, 251 నుంచి 1000 వరకు రూ.6750లు ఇస్తారు. నిధుల విడుదలతో సంబంధం లేకుండా అన్నచోట్లా భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు.

మొలక.. నష్టాల మునక

తాళ్లరేవు: తాళ్లరేవు మండలంలో దిత్వా తుపాను ప్రభావంతో ధాన్యం తడిసిపోయాయి. లచ్చిపాలేనికి చెందిన రైతు రెండెకరాల్లో పంట కోసి ధాన్యం కళ్లంలో ఉంచారు. వర్షాలకు తడిసి కొంతభాగం ఇలా పాడైంది.

సూక్ష్మ గ్లాసు

జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసు, లోగోను అమలాపురానికి చెందిన స్వర్ణకారుడు తాళ్లబత్తుల బ్రహ్మాజీ వెండితో సూక్ష్మరూపంలో తయారు చేశారు. సెంటీమీటర్ ఎత్తు, 0.75 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న దీనిని 0.550 గ్రాముల వెండి వినియోగించి ఒక రోజులో తయారు చేసినట్లు చెప్పారు. **-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం**

పట్టా లెక్క తేలనుంది..!

జగనన్న లే-అవుట్లలో సర్వే

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో పేదల పేరుతో వైకాపా కార్యకర్తలు, వాలంటీర్లు, వారి స్నేహితులు, బంధువులు, ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురికి పట్టాలు జారీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా కాలనీల్లో అక్రమాలపై కూటమి ప్రభుత్వం గతంలో సర్వే చేసింది. తాజాగా ఇంటి స్థలాల మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టింది.

సమగ్ర సర్వే..!

లే-అవుట్లలో ఖాళీగా ఉన్న ప్రతి ఇంటి స్థలం మ్యాపింగ్ చేస్తున్నారు. దీనికి మూడు అంచెల్లో సర్వే చేస్తున్నారు. మొదట వీఆర్వో మ్యాపింగ్ చేసిన తర్వాత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సర్వే చేసి వివరాలు తహసీల్దార్ లాగిన్‌కు పంపుతారు. గ్రామం, లేఔట్, ఇళ్ల పట్టాలు పొందిన వారి పేర్లతో పాటు స్థలానికి నాలుగు దిక్కుల్లో ఉన్న వారి వివరాలు నమోదు చేస్తారు. ఖాళీగా ఉన్న స్థలాలతో పాటుగా అనర్హుల వివరాలు తేలే అవకాశం ఉంది. వాటిని కొత్త వారికి ఇస్తారు.

త్వరలో ఇళ్ల స్థలాలు

గ్రామీణంలో మూడు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. త్వరగా అర్హులకు పట్టాల జారీకి కసరత్తు వేగవంతం చేసింది.

జిల్లాలో వివరాలు

మొత్తం లేఔట్లు	: 372
గతంలో అనర్హులుగా గుర్తించిన వారు	: 1,062
ఖాళీగా ఉన్న ప్లాట్లు	: 6,730
మ్యాపింగ్ పూర్తిచేసినవి	: 3,459
చేయాల్సినవి	: 3,271

అల్లవరం: బోడసకుర్రులోని జగనన్న లేఔట్‌లో ఖాళీ స్థలాలు, అసంపూర్తి నిర్మాణాలు

వేగంగా మ్యాపింగ్

ప్రభుత్వ లేఔట్లలో ఇంటి స్థలాల మ్యాపింగ్ వేగంగా సాగుతోంది. వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. తద్వారా ఖాళీ స్థలాల లెక్క తేలుతుంది.

-కె.మాధవి, డీఆర్వో

నృసింహుని కల్యాణోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వరప్రసాద్, కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగే కల్యాణోత్సవాలపై ఆలయ ఆవరణలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం, దాతల సహకారంతో కోనేరు, బస్సు టెర్మినల్ నిర్మించడానికి కృషి చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గత వైఫల్యాలను గుర్తించి పునరావృతం కాకుండా చూడాలన్నారు. సుమారు 5 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి తగ్గ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్పీ రాహుల్ మీనా, జేసీ నిశాంతి, ఆర్డీవో మాధవి, దేవాదాయశాఖ డీసీ రమేష్‌బాబు, జిల్లా ఏసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్

ఇండిగో సర్వీసులకు తీవ్ర అంతరాయం

కోరుకొండ: ఇండిగో విమాన సర్వీసుల రద్దు రాజమహేంద్రవరంలోనూ కొనసాగింది. ఆ సంస్థకు చెందిన రెండు హైదరాబాద్ విమాన సర్వీసుల రాకపోకలు గురువారం పూర్తిగా రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో పలు సర్వీసుల రాకపోకల వేళల్లో మార్పులు చేశారు.

ఎంచెక్కా మింగేశారు!

కోరింగ అభయారణ్య పనుల్లో అక్రమాలపై చర్యలు షురూ

ఈ చెక్క వంతెన నిర్మాణంలోనే అక్రమాలు

ఈనాడు, కాకినాడ: ఉమ్మడి జిల్లాలోని కోరింగ అభయారణ్యం అభివృద్ధి పేరుతో అటవీశాఖ అధికారులు పాల్పడిన అక్రమాలపై చర్యలు తీసుకోబోతున్నారు. 2015-17 మధ్య చేపట్టిన చెక్క వంతెన, బోట్ల కొనుగోలు, రోప్ వంతెన పనుల్లో అవకతవకలు జరిగాయి. ఇదివరకే అభియోగాలను నమోదు చేశారు. తాజాగా విచారణ కమిటీ ఎదుట అభియోగాల నిరూపణకు ప్రెజెంటింగ్ అధికారిగా డీఎఫ్‌వో రామచంద్రరావును నియమించారు.

నడక వంతెనలో చక్కబెట్టేసి..

వణ్యప్రాణి అభయారణ్యంలో 2,290 మీటర్ల పొడవునా కలపతో నడక వంతెన నిర్మించారు. రూ.69.59 లక్షలతో ఎకో డెవలెప్‌మెంట్ కమిటీ (ఈడీసీ)తో ఎనిమిది పనులు, అటవీశాఖ ద్వారా ఒకటి చేపట్టాలి. అనుమతి లేకుండానే అంచనాలు మార్చి మూడు పనులు ఈడీసీకి అప్పగించి మిగతావి గుత్తేదారుతో చేయించారు. టెండర్లు పిలవకుండా విలువను తగ్గించి నామినేషన్ పద్ధతిలో కావాల్సిన వారికి అప్పగించారు. రూ.23 వేల కంటే తక్కువలో బిల్లులు చూపించారు. 2015 నవంబర్‌లో పనులు అంచనాలు సవరించి మంజూరు చేస్తే సెప్టెంబర్ 23 నాటికే రూ.4.56 లక్షలు గుత్తేదారు పేరిట చెల్లించడాన్ని విచారణలో గుర్తించారు.

పాత బోట్లకు కొత్త కలరింగ్..

పాత బోట్లను కొని రంగులు వేశారు. కొత్త ఇంజిన్ రూ.4.5 లక్షలకు దొరికితే, రీకండీషన్డ్ ఇంజిన్‌ను రూ.6.30 లక్షలు పెట్టి కొన్నట్లు బిల్లులు చూపారు. రూ.25 లక్షల మేర తప్పుడు బిల్లులతో బొక్కేశారనే ఆరోపణలున్నాయి. ముగ్గురు అధికారులపై చర్యలకు అవకాశముంది.

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)

(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)
Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org

WANTED FACULTY

Applications are invited for the Posts of
Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell
Lab Technicians, Wardens, Office Staff

Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred. Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.

Secretary & Correspondent

ఉద్యోగావకాశాలు

APEPDCL వారి అనుమతి పొందిన మరియు ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రిలో ఈ క్రింది ఉద్యోగాలలో పనిచేయుటకు సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అకౌంటెంట్	1	టాలి మరియు జి.ఎస్.టి తెలిసిన వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
వీడియో ఎడిటర్స్	2	వీడియో ఎడిటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
కంప్యూటర్ ఆపరేటర్స్	3	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ గల వారికి ప్రాధాన్యత
సూపర్‌వైజర్స్	5	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్స్	3	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
ఎలక్ట్రీషియన్స్	5	ఎలక్ట్రికల్ వర్క్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
హెల్పర్లు	10	10వ తరగతి ఆపైన చదివిన వారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి వసతి, భోజనం, ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.
ఆసక్తి గలవారు 12-12-2025 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
State & Central Governments Approved Organisation
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103
Mail: indiangreenenergysolutionsadm@gmail.com
✆ 9603684999, 9703864999, 9703894999

WALK-IN-INTERVIEW

For below mentioned Non-Teaching positions called Walk in Interview on 07-12-2025 at 10:00 AM to 03:00 PM

1) Administrative Officer(M)	Qlf:Degree/PG	- Salary upto 30,000/-
2) Accountant(M/F)	Qlf: Degree/PG	- Salary upto 30,000/-
3) Cashier (M)	Qlf: Degree/PG	- Salary upto 20,000/-
4) Store Keeper(M)	Qlf: Degree	- Salary upto 20,000/-
5) Warden(Boys/Girls) (M/F)	Qlf: Degree	- Salary upto 20,000/-
6) Maintanance Supervisor (M)	Qlf: upto Degree	- Salary upto 20,000/-
7) Security Supervisor(M)	Qlf: upto Degree	- Salary upto 20,000/-
8) Student Counsellor(M/F)	Qlf:Degree/PG	- Salary upto 30,000/-

☛ Free Transport Facility, PF & ESI facility will be given
Salary negotiable for deserving candidates

PYDAH GROUP OF INSTITUTIONS
PYDAH GROUP EDUCATIONAL INSTITUTIONS
Yanam Road, Patavala(v), Tallarevu (M), Kakinada Dist.-533461, Ph: 7396218932, 9491999597, 8331040530
www.pydahgroup.com/careers

SRI SHIRDI SAI
GROUP OF EDUCATIONAL INSTITUTIONS

KADIAM 92810 30219
RAJAHMUNDRY 92810 30301

follow us on sss_jr_college | website : www.sssjc.in

Your destination for unmatched excellence

ATTENTION Students of Class 10th (STATE, CBSE, ICSE)

Reward the Academic Excellence in You!

8 CRORE MEGA SCHOLARSHIP TEST
upto 100%

Bijapuri Campus Diwancheruvu RAJAMAHENDRAVARAM
SUN 7 DEC'25 10:00 am

For Registration : www.srishirdisaigroup.com

Since Inception
LAKSHYA IIT ACADEMY
IIT ADV - 2025
AIR 18 I.S.S. HIMNISH
AIR 35 CH. MOKSHITH
362 Selections in IIT / NIT / IIIT
180+ Seats in National Universities

Since Inception
DAFNE CIVILS ACADEMY
CLAT - 2025
AIR 6 S. SNEHITHA SRI NALSAR
AIR 36 G. ROHINI KANTH NALSAR
308 Selections in NLU / IIM CUET / NIFT

Since Inception
DEEKSHYA MEDICAL ACADEMY
NEET - 2025
STATE 13 PAAVAN THANAYA
AIIMS BHUBANESWAR MANGALAGIRI
B SANJANA
92 Selections in AIIMS/NEET BDS

* All category ranks

చదువుల గుడికి.. బుడుగుల ఆహ్వానం

నేడు జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముమ్మిడివరం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో అతిథులకు ఇచ్చేందుకు ఆహ్వాన బొకేలు, గ్రీటింగ్ కార్డులు, బహుమతులు వంటివి పిల్లలే తయారు చేశారు. రంగు రంగుల కాగితాలు, చెక్క, పుల్లలు వంటి వాటితో చేసిన ఈ సామగ్రి భలేగా ఆకట్టుకుంటున్నాయి. **- న్యూస్‌టుడే, ముమ్మిడివరం**

కోనసీమ కోల కథలు

దాదాపు మూడు దశాబ్దాల క్రితం వరకు కోనసీమలో కోల కథలకు ఆదరణ ఉండేది. రాత్రి 8 గంటలకు మొదలుపెట్టి తెల్లవారుజాము 5 వరకు కొనసాగేవి. కళాకారులు వివిధ దేవతామూర్తుల వేషధారణలతో కథలు చెప్పేవారు. కాలక్రమంలో ఇవన్నీ మరుగునపడ్డాయి. ప్రస్తుతం వీటికి పునరుత్తేజం కల్పించడానికి కొంతమంది ఔత్సాహికులు చొరవ చూపుతున్నారు. మూస పద్ధతిలో కాకుండా వీక్షకుడికి ఆసక్తిని కలిగించేలా హాస్యం పండిస్తూ, కథలోని అంశానికి అనుగుణంగా అభినయం ప్రదర్శిస్తుండటంతో క్రమేపీ ఆదరణ పెరుగుతోంది. **- న్యూస్‌టుడే, పి.గన్నవరం**

గతం కన్నా మిన్నగా..

ధాన్యం విక్రయించిన 24 గంటల్లోగా చెల్లింపులు

అన్నదాత ఆనందంగా

న్యూస్‌టుడే, పి.గన్నవరం

గత ప్రభుత్వ హయాంలో వరి రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి డబ్బుల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ వెతల నుంచి పూర్తిగా విముక్తి కలిగింది. వారం రోజుల్లోగా డబ్బులు చెల్లిస్తామని ప్రకటించింది. దానికంటే వేగంగా 24 గంటలు తిరక్కుండానే ఖాతాల్లో జమవుతుండటంతో అన్నదాతల మోమున ఆనందం వెల్లివిరుస్తోంది.

అధిక శాతం ఇక్కడి నుంచే..

మండపేట, కె.గంగవరం, రాయవరం, రామచంద్రాపురం, కపిలేశ్వరపురం, ఆలమూరు, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో ముందుగా మాసూళ్లు జరిగాయి. ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యంలో 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇక్కడి నుంచే వచ్చింది. పి.గన్నవరం, ముమ్మిడివరం, రాజోలు, అమలాపురం రూరల్, అంబాజీపేట, అయినవిల్లి, ఉప్పలగుప్తం, అల్లవరం, మామిడికుదురు, ఐ.పోలవరం మండలాల్లో మాసూళ్లు ఊపందుకున్నాయి. ఇచ్చిన లక్ష్యం పూర్తయితే సమీపంలోని కేంద్రం నుంచి వెంటనే సర్దుబాటు చేసి కొనుగోలు చేసేలా క్షేత్రస్థాయి నుంచి ఏర్పాట్లు చేస్తున్నామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు తెలిపారు.

జిల్లాలో ఇలా...

వరిసాగు విస్తీర్ణం: 4.69 లక్షల ఎకరాలు

మొంథా తుపానుకు నష్టపోయింది: 72,325 ఎకరాలు

ధాన్యం కొనుగోలు లక్ష్యం: 3.50 లక్షల మెట్రిక్ టన్నులు

ఇంతవరకు కొనుగోలు: 1.85 లక్షల మెట్రిక్ టన్నులు

నగదు చెల్లింపులు: రూ.425.04 కోట్లు (39,218 మందికి)

నరేంద్రపురంలో విక్రయించిన ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తున్న రైతులు

అత్యంత వేగంగా చెల్లింపులు

13 ఎకరాలు కౌలు సాగు చేస్తున్నాను. గతంలో ధాన్యం విక్రయించిన మూడు నెలలకు గాని డబ్బులు పడలేదు. ఇప్పుడు 11 ఎకరాలకు సంబంధించిన ధాన్యం విక్రయించాను. రూ.6,15,940లు 24 గంటలు దాటకుండా నా బ్యాంకు ఖాతాలో జమయ్యాయి. **- యర్రంశెట్టి శ్రీరాములు, పప్పులవారిపాలెం**

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
FM Partner, TV Partner, Organised by ఈనాడు

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయి మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళా జట్లు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోరులో తలపడతారు. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అబ్డామినల్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్-18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్-25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

నాకౌట్ పద్ధతిలో..

జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంపుతో ఈనాడు కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు కార్యాలయం, ఎన్‌హెచ్-16, హుకుంపేట, రాజమహేంద్రవరం-533107
వివరాలకు: 96666 31768
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

భీమేశ్వరం.. భజే విశ్వనాథం..

శివలింగాలకు పంచామృతాలతో అభిషేకం చేస్తున్న శివస్వాములు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: పాషాణ చతుర్దశిని పురస్కరించుకొని శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి జన్మదిన వేడుకలను గురువారం వేడుకగా నిర్వహించారు. ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఉదయం డోలు సన్నాయితో నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి సోమవారపు మండపంలో ప్రత్యేకంగా ఆస్థాన పూజ, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈవో ఏవీ దుర్గాభవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- భీమేశ్వరస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని శివ దీక్ష విరమణ సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో మహాకుంభాభిషేకాన్ని మాస శివరాత్రి కమిటీ అధ్యక్షుడు తాళ్ల సాంబశివరావు నేతృత్వంలో నిర్వహించారు. 41 రోజులుగా మండల దీక్ష చేసిన శివ స్వాములు 15 గుండాల్లో రుద్రహోమాలు చేశారు. మధ్యాహ్నం ప్రత్యేకంగా తయారు చేసిన 1001 శివలింగాలకు మహిళలు జలాలతో అభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

మినీ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి హామీ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ విధానానికి ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్, అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్ ఛైర్మన్ మహేష్‌కుమార్ హెచ్చరించారు. హార్బర్‌ను ఎస్పీ రాహుల్ మీనా, జేసీ నిశాంతి, ఆర్డీవో మాధవి, మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హార్బర్ నిర్వహణను ఆర్ఆర్ ఏజెన్సీకి అప్పగించామన్నారు. ఇప్పటికే విద్యుత్తు సౌకర్యం కల్పించడం, తుప్పల తొలగింపు, మురుగు బోదెల్లో పూడికతీత, భవనాలకు రంగులు వేయడం జరిగిందన్నారు. రోడ్డు, తాగునీటి ట్యాంకు నిర్మాణం, విద్యుత్తు దీపాలు త్వరగా వేయించాలని సూచించారు. పనులకు కొందరు ఆటంకం కలిగించడంపై మండిపడ్డారు. ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన మత్స్యకారులతో సౌకర్యాలు, సమస్యలపై చర్చించారు. హార్బర్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. డీఎస్పీ మురళీమోహన్, సీఐ నరేష్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

టెండర్ ప్రకటన

స్టూడెంట్ క్యాంటీన్/ఆర్.ఎం.సి./యస్ 1/2025-26 Dt:04-12-2025

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల సంబంధించిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆవరణలో ఉన్న స్టూడెంట్ కో- ఆపరేటివ్ క్యాంటీన్ నిర్వహణ / సరఫరా కోసం ఒక సంవత్సరంనకు కాంట్రాక్ట్ చేయుటకు ప్రముఖ కంపెనీదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది మరింత సమాచారం కోసం Visit rmckakinada.com

Sd/- ప్రిన్సిపాల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

అందుబాటులో 5,225 టార్పాలిన్లు

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలోని రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు జేసీ నిశాంతి తెలిపారు. అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించుకునేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో 5,225 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వీటిని తీసుకున్న రైతులు తమ అవసరాలు తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు అప్పగించాలని సూచించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-UF -2855 TATA INTRA V30 Model 2022 ★AP -39-UQ9400 VE CV Eicher Pro 2110Model 2023 ★ నంబర్లు గల వాహనములు ఏ కండీషన్‌లో ఉన్నాయో అదే కండీషన్‌లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.NO 76-5-29, గానుగ వీధి, గాంధీపురం -2 రాజమండ్రి-533 103 ✆ 94409 09764, 94914 52714, 89859 66479.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 98491 38626.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 9396999669.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో ఋణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA RURAL

ప్రాపర్టీబజార్ ఇయర్‌ఎండింగ్ సేల్స్ కాకినాడ. 1 to 10L డిస్కౌంట్. గేటెడ్ కమ్యూనిటీ APSPవద్ద అపార్ట్‌మెంట్స్ & అచ్చంపేట, ADBరోడ్డు కుడా లేఔట్‌ప్లాట్స్, 80 % లోన్. ✆9247612222.

సామర్లకోట రైల్వేస్టేషన్ దగ్గరగా రోడ్డు ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ ఇళ్లస్థలాలు, కమర్షియల్‌ప్లాట్స్ కుడా & రేరా అప్రూవ్‌తో 50Lకే ఇండివిడ్యు హౌస్ ✆ 9391065819

JOBS

Krishna Pradeep's 21st Century IAS
WE ARE HIRING
TELE MARKETERS
10 No's (ONLY FEMALE)
Qlf: Intermediate / Degree with Good communication skills in Telugu & English.
Attractive Pay & Incentives
OPP. Z.P. HIGH SCHOOL, TORREDU, RAJAHMUNDRY.
8247417713

Wanted Male Counselors & Marketing Team Leaders. Qualification: Any Degree, Age Limit: 25 to 45 Years, Salary upto: 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted Managers to Motivate Team/ Targets/ Salary upto 50K/ Tanuku/ age above 30Yr/ must Insurance Exp. ✆ 98494 21277.

Wanted Collection Field Executives for Kakinada with Bank experience & Freshers can Whatsapp your detail 8688178774.

ఏ బాదరబందీలేని 35 ఏళ్లలోపు పనిమనిషి కావాలి. 1 సం॥ బిడ్డ సంరక్షణ + ఇంటి పనుల కోసం, వసతి ఉచితం, వైజాగ్. ✆ 9989366363.

రాజమండ్రి J.N.రోడ్, ఐరన్ హిల్ పక్కన ఉన్న మా నూతన రెడిమేడ్ బట్టలషాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర: 98664 11308, 70206 93543.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

సదరన్ డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్స్ (Eno Factory) ధవళేశ్వరంలో పనిచేయడానికి B.Sc (MPC)/Diploma (EEE) చదివిన, అనుభవంఉన్న స్టాఫ్ కావలెను. Vacancy 01: Jr.Chemist (0 to 2Y)& 02: Jr.Engineer (0 to 2Y) Freshers also apply Cell: 9397114405 Email: sdpenohr@gmail.com

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamatham-job@gmail.com కు పంపగలరు.

ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో (కాకినాడ, రాజమండ్రి, వైజాగ్) పనిచేయుటకు HR Manager (MBA) బ్రాంచ్‌మేనేజర్, ఆపరేషన్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ Exp 3-5Yrs, కమ్యూనికేషన్‌స్కిల్స్ తప్పనిసరి. ✆ 9063044804

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

6న అండర్-17 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

అంబాజీపేట, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్-17 బాలుర క్రికెట్ జట్టును అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 6న ఎంపిక చేయనున్నట్లు డీఈవో సలీంబాషా ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆ రోజు ఉదయం 9 గంటల లోపు చేరుకోవాలని సూచించారు. ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. వివరాలకు 9346920718, 9440094984 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

పుల్లేటికుర్రులో డెంగీ కేసు నమోదు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు మార్కెట్‌పాలెంలో డెంగీ కేసు నమోదైనట్లు ముక్కామల పీహెచ్‌సీ వైద్యాధికారి టి.దివ్యశ్రీ తెలిపారు. దీంతో అప్రమత్తమైన పంచాయతీ, పీహెచ్‌సీ సిబ్బంది గురువారం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్థానికంగా ఓ వ్యక్తికి గత నెల 30న జ్వరం రావడంతో ముక్కామల పీహెచ్‌సీకి వచ్చారు. వైద్యపరీక్షల అనంతరం అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అక్కడ డెంగీగా నిర్ధారించారు. ప్రస్తుతం అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి రక్త నమూనాలు సేకరిస్తున్నారు. దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. సర్పంచి జల్లి బాలరాజు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బి.మమత, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్ పరిస్థితిని పర్యవేక్షించారు.

కోనసీమ రైల్వే పనుల వేగవంతానికి వినతి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కోటిపల్లి- నర్సాపురం రైల్వేలైను పనులను వేగవంతం చేయాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్ బాలయోగి కోరారు. దిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో గురువారం కలిశారు. తాళ్లరేవు మండలం కోరింగలో నూతన విమానాశ్రయం నిర్మించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుని హరీష్ మాథుర్ మరోసారి కోరారు. గురువారం ఆయనను కలిసినట్లు చెప్పారు.

కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు వినతి అందిస్తున్న ఎంపీ హరీష్

కల్లలైన కలల జీవితం..

లారీ ఢీకొని యువ జంట దుర్మరణం

రాజానగరం, న్యూస్‌టుడే: వారిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భవిష్యత్తు గురించి ఎన్నెన్నో కలలు కన్నారు. వారి ప్రేమకు ప్రతిరూపంగా పాప కూడా ఉంది. ఎంతో ముచ్చటగా సాగిపోతున్న వారి జీవితాన్ని ఓ లారీ మృత్యు రూపంలో కబళించింది. ఈ విషాదకర ఘటన రాజానగరం మండలంలో గురువారం చోటు చేసుకుంది. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రాజానగరం మండలం నందరాడకు చెందిన జుత్తుక లీలాప్రసాద్(21), జుత్తుక సౌమ్య(19) ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించి సుమారు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి మూడు నెలల పాప ఉంది. ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని బర్మాకాలనీ వద్ద నివాసం ఉంటున్నారు. లీలాప్రసాద్.. ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆధార్ నవీకరణ నిమిత్తం గురువారం రాజానగరం వచ్చారు. అక్కడి నుంచి స్వగ్రామమైన నందరాడ వెళ్లేందుకు నరేంద్రపురం కూడలిలో హైవే దాటుతున్నారు. అదే సమయంలో ఓ లోడు లారీ రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నం వైపు అతి వేగంగా వస్తుంది. కూడలిలో అదుపు తప్పి ఓ స్కూటీపై వెళ్తున్న నానమ్మ, మనుమరాలను ఢీకొని ఎడమవైపునకు దూసుకుపోయి లీలాప్రసాద్, సౌమ్య వెళ్తున్న స్కూటీని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో వీరిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు.

లీలాప్రసాద్, సౌమ్య (పాత చిత్రం)

ముక్కుపచ్చలారని వయసులో..

మూడు నెలల కుమార్తెను ఇంటి దగ్గర పెద్దల వద్ద ఉంచడంతో ప్రాణాలు నిలిచాయి. ముక్కుపచ్చలారని వయసులో తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారిని చూస్తుంటే గుండెలు తరుక్కుపోతున్నాయని బంధువులు విలపించారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మరో ఇద్దరికి తీవ్రగాయాలు..

లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన నానమ్మ, మనుమరాలు.. బొడ్డు వెంకటలక్ష్మి, సూర్యకుమారిది కోరుకొండ మండలం గాదరాడ. వారికి తీవ్రగాయాలు కావడంతో రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నో బ్యాగ్ డే నిర్వహణకు నిధులు

ఉమ్మడి జిల్లాకు రూ.22.02 లక్షల కేటాయింపు

పామర్రు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో శనివారాలు నిర్వహించే నో బ్యాగ్‌డే నిర్వహణకు రాష్ట్ర సమగ్ర శిక్షా నుంచి నిధులు విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలోని 3,765 పాఠశాలలకు రూ.22.02 లక్షలు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నిధులను ఆయా పాఠశాలల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎంశ్రీ పథకం అమల్లో లేని పాఠశాలలకు ఈ నిధులిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలకు ఒక్కోదానికి రూ.500, ఉన్నత పాఠశాలలకు రూ.1000 చొప్పున ఇస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో చేతిపనులు, డిజైన్లు చేయడానికి, క్విజ్, కళలు, పాటల పోటీలు నిర్వహించడానికి ఖర్చు చేయాలి. ఉన్నత పాఠశాలల్లో మాక్ పార్లమెంటు నిర్వహణ, సృజనాత్మక వ్యక్తీకరణ పనులు, క్విజ్, కృత్యాధార కార్యక్రమాలు చేపట్టడానికి వినియోగించాలని తెలిపారు.

నిధుల వివరాలివీ..

జిల్లా	పాఠశాలలు	నిధులు (రూ.ల్లో)
తూర్పుగోదావరి	959	5,76,000
అంబేడ్కర్ కోనసీమ	1561	8,91,000
కాకినాడ	1,245	7,35,000

గురుకుల విద్యార్థినిపై అత్యాచారం

- మోసపూరితంగా బయటకు తీసుకెళ్లిన వైనం
- నిందితుడిపై పోక్సో, అత్యాచారం, కిడ్నాప్ కేసు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కాట్రేకోన మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇక్కడ పదో తరగతి చదువుతోంది. తల్లి ఉపాధి నిమిత్తం విదేశాల్లో ఉండగా.. తండ్రి పనుల కోసం బెంగళూరులో ఉంటున్నాడు. సెలవుల్లో బాలిక నాయనమ్మ వద్ద ఉంటోంది. అదే ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల వివాహితుడు మోకా గిరిబాబు బుధవారం మరో మహిళతో కలిసి పాఠశాలకు వెళ్లాడు. బాలికను ఆసుపత్రిలో చూపించాలని చెప్పి బయటకు తీసుకెళ్లాడు. బాలిక ఎంతకీ రాకపోవడంతో ప్రిన్సిపల్ శారద ఆమె నాయనమ్మకు ఫోన్ చేయగా.. అసలు విషయం బయటపడింది. అతడు మోసపూరితంగా ఆమెను బయటకు తీసుకువెళ్లినట్లు తేలింది. కుటుంబ సభ్యులు లేకుండా విద్యార్థినిని మరో వ్యక్తితో ఎలా పంపిస్తారని బాలిక బంధువులు ఆందోళన చేశారు. ఆ బాలిక గురువారం ఉదయం పాఠశాల వద్ద ప్రత్యక్షమైంది. డీఎస్పీ పాఠశాలకు వెళ్లి బాలికను, సిబ్బందిని విచారించారు. నిందితుడు గిరిబాబు బాలికను ఓ లాడ్జికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. బాలిక ఇంటి వద్ద సైతం పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు బాలిక తమ విచారణలో వెల్లడించిందన్నారు. అతడికి అర్చన అనే మహిళ సహకరించినట్లు గుర్తించామన్నారు. ఇతరుల సహకారంపైనా విచారణ నిర్వహించి కేసు నమోదు చేస్తామన్నారు. నిందితుడిపై పోక్సో, అత్యాచారం, కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.జ్వాలాసాగర్ తెలిపారు.

పాఠశాలలో విచారణ జరుపుతున్న డీఎస్పీ ప్రసాద్

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

స్వామివారి చిత్రపటాలు అందిస్తున్న ఆలయ అధికారులు

అంతర్వేదిలో కలెక్టర్, ఎస్పీ పూజలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా గురువారం దర్శించుకున్నారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరికి ఏసీ ప్రసాద్, ఛైర్మన్ రాజా బహదూర్ స్వామివారి చిత్రపటాలు, ప్రసాదం అందించారు.

సీఎం చంద్రబాబు ప్రకటనపై హర్షం

రాయవరం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల్లో విభిన్న ప్రతిభావంతులకు రాజకీయ అవకాశం కల్పిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడంపై అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవల్లి భరత్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాయవరం మండలం వెంటూరులో ఆయన మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, అమరావతిలో దివ్యాంగ భవన్ నిర్మాణం, వినికిడి లోపంతో ఉన్నవారికి డిగ్రీ కళాశాల ఏర్పాటు తదితర ఏడు వరాలు వారి ఉన్నతికి దోహదపడతాయన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వారంతా రుణపడి ఉంటారన్నారు.

ముగిసిన తిరునక్షత్ర ఉత్సవాలు

హారతి చూపుతున్న అర్చకుడు

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని ఆళ్వారు సన్నిధిలో గత నెల 30న ప్రారంభమైన తిరుమంగై యాళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయం వేలాది మంది భక్తజనంతో శోభిల్లింది. ద్రవిడ వేదపారాయణం, నీరాజన మంత్రపుష్పం, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు కనులపండువగా జరిగాయి. ఏర్పాట్లను ఈవో సూర్యచక్రధరరావు పర్యవేక్షించారు.

ఆశల సేద్యంలో కన్నీటి మొలకలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రహదారులు, కల్లాలో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ఈ కారణంగా మొలకలు వస్తున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. గత రెండు రోజులు వాతావరణం కాసేపు తెరిపి ఇవ్వడంతో ఆరబెట్టుకుంటున్నారు. అయినవిల్లి మండలం మాగం గ్రామానికి చెందిన కౌలురైతు అరిగెల విశ్వనాథం రెండెకరాలు వరిచేను యంత్రంతో మాసూలు చేసి రహదారిపైకి తరలించి బరకాలు కప్పారు. వర్షాల కారణంగా నీరుచేరి ధాన్యం రంగుమారింది. మొలకలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుచేసి పెట్టుబడి పెట్టినట్లు వాపోయారు. జిల్లాలోని చాలామందికి ఇదే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

చురుగ్గా కాలిబాటల నిర్మాణం

దిండి, పాశర్లపూడి మధ్య 216 జాతీయ రహదారి పక్కన పేవ్‌మెంట్ల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. దిండి, శివకోటి, మామిడికుదురు, పాశర్లపూడి ప్రాంతాల్లో నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలు ఉన్నచోట భూగర్భ క్లోజ్డ్ డ్రెయినేజీలు నిర్మించారు. వీటికి, రహదారికి మధ్య పేవ్‌మెంట్లు నిర్మిస్తున్నారు. త్వరలోనే పూర్తి చేస్తామని ఏఈ వెంకటరమణ చెప్పారు. – న్యూస్‌టుడే, మలికిపురం

ధాన్యం కొనుగోళ్లలో తొలగిన సాంకేతిక సమస్యలు

మండపేట, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో సాంకేతిక సమస్య ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించినట్లు ఆలమూరు ఏడీఏ సీహెచ్‌కేవీ చౌదరి తెలిపారు. గురువారం మండపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం సర్వర్ సమస్య లేదని, ధాన్యం కొనుగోళ్లు యధావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దత్తజయంతి

అంబాజీపేటలో..

చింతలూరులో..

ఆలమూరు, అంబాజీపేట: దత్త జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలమూరు సాయిబాబా ఆలయంలో ఉన్న దత్తాత్రేయస్వామి సన్నిధిలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. చింతలూరు భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది..

న్యూస్‌టుడే, మలికిపురం, రాజోలు, మామిడికుదురు, రావులపాలెం పట్టణం

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సంబంధాలను బలపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం)-3.0 కార్యక్రమాన్ని నిర్వహించడానికి సంకల్పించింది. ఈ నెల 5(శుక్రవారం) నిర్వహించేందుకు స్వాగత ద్వారాలను చూడముచ్చటగా అలంకరించారు. అరటి మొక్కలను గుమ్మాలకు ఇరువైపులా పెట్టి, కొబ్బరి ఆకులను స్తంభాలకు చుట్టి, మామిడి తోరణాలను చుట్టుకట్టి చక్కగా తీర్చిదిద్దారు.

అరటి మొక్కలతో అందంగా తీర్చిదిద్దిన పాశర్లపూడి పాఠశాల స్వాగత ద్వారం

పిల్లల అభ్యసన సామర్థ్యాలపై చర్చ

తల్లిదండ్రులు, సామాజిక సేవకులు, పూర్వ విద్యార్థులు, ఎస్ఎంసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులను పిల్లల పక్షాన కూర్చోబెడతారు. వారు రూపొందించిన ప్రాజెక్టుల ప్రదర్శనలతో సమావేశం నిర్వహిస్తారు. విద్యార్థుల హోలిస్టిక్ కార్డులపై చర్చ ఉంటుంది. ఎసెస్‌మెంట్ బుక్‌లెట్‌లోని ప్రగతి నివేదికలు చదివి వినిపిస్తారు. బోధనలో నూతన పద్ధతులను వీడియోల రూపంలో ప్రదర్శిస్తారు. మంచి, చెడు స్పర్శ, నైపుణ్య ఆంధ్ర తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.

నియోజకవర్గం	పాఠశాలలు	కళాశాలలు	విద్యార్థులు
రాజోలు	285	7	15,132
పి.గన్నవరం	282	–	15,101
కొత్తపేట	236	3	18,006

తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు

మెగా పీటీఎం-3.0 సమావేశాలకు పిల్లలే తమ తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందించారు. అందుకోసం స్వయంగా రంగు రంగుల ఆహ్వాన పత్రికలను రూపొందించారు.

పకడ్బందీగా నిర్వహణ

ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులకు అవసరమైన సూచనలు అందించాం. సమావేశాలు విజయవంతంగా జరిగేలా ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాం. ఉదయం 9 గంటలకు కచ్చితంగా ప్రారంభమై మధ్యాహ్నం 12.45 గంటలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో అందరూ భోజనాలు చేసిన తర్వాత ముగుస్తుంది.

- షేక్ సలీంబాషా, డీఈవో

నైపుణ్యాల పెంపుతోనే ఉద్యోగావకాశాలు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో 'ఫార్మసీలో అవకాశాలు' అనే అంశంపై గురువారం కార్యశాల నిర్వహించారు. పూర్వ విద్యార్థి, శాస్త్రవేత్త కె.దివ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నైపుణ్యాల పెంపు, ఉద్యోగ అవకాశాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.సాయిబాబు, ఉప ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, సీహెచ్ చినసత్యనారాయణ, నల్లి రాజు, మధుకుమార్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో బరకాలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: సార్వా పంట మాసూళ్లకు బరకాలు లేక అవస్థలు పడుతున్న రైతులకు ఊరట కలిగింది. మామిడికుదురు మండలంలోని నగరం, ఈదరాడ, పాశర్లపూడి సహకార సంఘాలకు 110 బరకాలు పౌరసరఫరాల శాఖ ద్వారా సమకూరాయి. ఇందులో నగరం సహకార సంఘానికి 75 కేటాయించారు. ఏవిధమైన రుసుములు చెల్లించనవసరం లేకుండా అవసరాల మేరకు రైతులు వీటిని తీసుకువెళ్లి ధాన్యం మాసూళ్ల అనంతరం తిరిగి అందజేయాల్సి ఉందని నగరం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఈలి శ్రీనివాస్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

వ్యర్థాల తొలగింపు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం గోపాలపురంలో ప్రధాన రహదారి చెంతన వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందిని పంపించి తొలగించారు.

స్పందనకు వందనం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: మెర్లపాలెం డ్రెయిన్లలో పూడికలు పేరుకుపోవడంతో మురుగు పారుదల లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి మెర్ల శ్రీరామచంద్రమూర్తి వద్ద ప్రస్తావించగా పారిశుద్ధ్య సిబ్బందితో పూడికలు తీయించారు.

కొళాయికి మరమ్మతులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం ఆదిలక్ష్మీ నగర్‌లో వీధి కొళాయికి మరమ్మతులు రావడంతో నీరు వృథాగా పోతోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందితో బాగు చేయించారు.

మలికిపురంలో పారిశుద్ధ్య పనులు

మలికిపురం: మలికిపురం భూపతివారిపేట కూడలిలో రోడ్డు పక్కన చెత్త పెద్దఎత్తున పేరుకుపోయింది. ఇక్కడి సమస్యను సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, కార్యదర్శి తాడి ఏసుబాబు దృష్టికి తేగా పంచాయతీ సిబ్బందితో తొలగించి బ్లీచింగ్ చల్లించారు.

ప్రగతికి వైకల్యం అవరోధం కారాదు

రాజోలు, అంబాజీపేట, న్యూస్‌టుడే: శారీరక వైకల్యం విద్యార్థి ప్రగతి, మనోవికాసానికి అవరోధం కాదని సమగ్రశిక్షా సీఎంవో బొరుసు సుబ్రహ్మణ్యం అన్నారు. రాజోలు భవిత కేంద్రంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీయాలన్నారు. అటువంటి వారిని ప్రోత్సహించేందుకే ఈ కేంద్రాలు ఉన్నాయన్నారు. సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కసుకుర్తి త్రినాథస్వామి, ఎంఈవో నల్లి మనోహరం, వాసవీక్లబ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కె.సరస్వతి, జి.విజయభాస్కరరావు పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

● ప్రత్యేకావసరాల చిన్నారులను ప్రేమతో ఆదరించాలని అంబాజీపేట మండల విద్యాశాఖాధికారులు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ అన్నారు. మాచవరం భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఐఈఆర్టీ ఎస్.కె.కె.బేగం అధ్యక్షతన జరిగిన సభలో వారితో పాటు రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు మాట్లాడారు. తొలుత పిల్లలకు వివిధ ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. హెచ్ఎంలు కడలి సాయిరాం, అనూష, ఐఈఆర్టీ ఎం.ఆశ, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో ప్రభుత్వ పాలన

కొత్తపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడానికి డీఎల్‌డీవో కార్యాలయాలు ఏర్పాటు చేసినట్లు [illegible] శ్వరరావు అన్నారు. గురువారం కొత్తపేట మండలం వాడపాలెంలోని కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జనసేన ఇంఛార్జి బండారు శ్రీనివాసరావు, తెదేపా నాయకుడు బండారు సంజీవ్ హాజరై శిలాఫలకం ఆవిష్కరించారు.

శిలాఫలకం ఆవిష్కరణలో బండారు శ్రీనివాస్, సంజీవ్ తదితరులు

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఈ కార్యాలయాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.రమాదేవి, ఎం.గంగాధర్, ముత్యాల బాబ్జి, పాలూరి సత్యానందం, సలాది రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గుంతలమయం.. ప్రయాణమంటే భయం

బి.సావరం నుంచి కడలి వరకు సుమారు 6 కిలోమీటర్ల ర.భ.శాఖ రహదారి దుర్భరంగా మారింది. పెద్దపెద్ద గుంతలు పడి వర్షంనీరు చేరడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పది గ్రామాల ప్రజలు రాజోలు రావాలంటే ఇదే ఆధారం. దీనిపై ఏఈ సురేష్‌ను వివరణ కోరగా రూ.2 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, అనుమతులకు ఆలస్యమైతే తాత్కాలిక మరమ్మతులు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

కాలువ అధ్వానం.. పారుదలకు అవరోధం

ఈదరాడ పంటకాలువపై సుమారు 472 ఎకరాల వరి ఆయకట్టు ఉంది. దీని మధ్యలో పలుచోట్ల ఎండిపోయిన చెట్ల కొమ్మలు వేయడంతో నీటిపారుదలకు అడ్డంకిగా మారింది. నగరం నుంచి ఈదరాడ వరకు గట్టు ఆక్రమణల బారిన పడటంతో ఇబ్బందులు శ్రుతిమించుతున్నాయి. మూడుచోట్ల గట్టు కుంగిపోయి బలహీనంగా మారడంతో అవస్థలు తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. నీటిపారుదలకు అడ్డంకులు లేకుండా చర్యలు చేపడతామని ఏఈఈ రమేష్‌బాబు తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

పునాదులు దాటని భవనం

ఇసుకపూడిలో గత వైకాపా హయాంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవన నిర్మాణం పునాదుల దశ దాటలేదు. రూ.30 లక్షలతో స్థానిక చెరువుగట్టు వద్ద భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం స్తంభాలపై పిచ్చిమొక్కలు మొలుస్తున్నాయి. దీనిపై సర్పంచి తరపట్ల మోహన్‌సింగ్‌బాబూరావును వివరణ కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

చిట్టడవిలా ఏటిగట్టు

కట్టుంగ గ్రామంలో వశిష్ఠ ఏటి గట్టు నడవడానికి వీలులేకుండా ఉంది. ముళ్లకంచెలు, పిచ్చిమొక్కలతో చిట్టడవిని తలపిస్తోంది. ఈ కారణంగా చెంతన ఉన్న ఇళ్లల్లోకి విష సర్పాలు, కీటకాలు చేరుతున్నాయి. అధికారులు తగు చర్యలు తీసుకొని ఏటిగట్టును శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా ఉపాధిహామీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పెరిగిన తూడు.. అన్నదాత అవస్థ

వేపచెట్టు మీడియం డ్రెయిన్‌లో తూడు, గడ్డి విపరీతంగా పెరిగిపోయి మురుగునీరు పారని దుస్థితి నెలకొంది. మలికిపురం భాష్యం పాఠశాల సమీపంలో, పెదతిప్ప ప్రాంతాల్లో మరీ ఎక్కువగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై డ్రెయినేజీ ఏఈ బి.రేష్మను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

మంగళగిరి ఏపీఐఐసీ వద్ద మహిళ నిరసన

తాడేపల్లి, మంగళగిరి: మంగళగిరి ఏపీఐఐసీ వద్ద ఓ మహిళ గురువారం నిరసన వ్యక్తం చేసింది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న బడుగు వికాస పథకంలో భాగంగా ఆర్టీసీ హయ్యర్ బస్సు కొనగా.. ఎస్సీలకు 45 శాతం రాయితీ కింద రూ.42.61 లక్షలు రావాల్సి ఉందని, నేటి వరకు ప్రభుత్వం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. రాయితీ నగదు ఇప్పించాలని అయినవిల్లి మండలం వీరవల్లిపాలేనికి చెందిన సత్యనారాయణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది.

ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కట్టుంగ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేశారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 2 అర్ధరాత్రి సమయంలో స్వామివారికి అలంకరించిన 2,500 గ్రాముల వెండి తొడుగు, మూడు గ్రాముల బొట్టుబిళ్ల అపహరించుకుపోయారు. వీటి విలువ రూ.4 లక్షల పైబడి ఉంటుందని అంచనా. విషయం తెలుసుకున్న పోలీసులు, క్లూస్‌టీం వచ్చి పరిశీలించారు. అర్చకుడు బద్రిరాజు వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి తణుకు పట్టణానికి చెందిన జొన్నలగడ్డ శ్రీరామచంద్రమూర్తి, బాలాత్రిపురసుందరి దంపతులు రూ.25,001, కొత్తపల్లికి చెందిన మద్దాల వెంకటమురళీగోపాలకృష్ణ, నాగదుర్గవేణి దంపతులు రూ.25,116 విరాళం సమర్పించారు. స్వామివారి నిత్య కైంకర్యాల నిమిత్తం రావులపాలేనికి చెందిన మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్ ప్రతినిధి కె.జగన్నాథం 80 పెద్ద స్టీలు కంచాలు అందజేశారు. వీరికి దేవస్థానం అధికారులు స్వామివారి చిత్రపటం అందజేసి అభినందించారు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం

రాజోలు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని తాటిపాకలో గురువారం నిర్వహించారు. స్థానిక కూడలిలో ఉన్న విగ్రహానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల బాబి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు పోశెట్టి సూరిబాబు, లక్కింశెట్టి బాబులు, కాసు శ్రీనివాస్, కంచర్ల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

తాటిపాకలో విగ్రహానికి పూలమాల వేస్తున్న బాబి

ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్టీయూ నూతన కార్యవర్గం

విద్యాభివృద్ధికి మరిన్ని సేవలందించాలి

మామిడికుదురు, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు మరిన్ని సేవలు అందించడం ద్వారా ప్రగతిపథంలో ఉండాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శి సరిదే సత్యపళ్లంరాజు కోరారు. మండల శాఖ అధ్యక్షుడు కారుపల్లి కల్యాణ్‌బాబు అధ్యక్షతన మామిడికుదురులో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండల శాఖ నూతన అధ్యక్షుడిగా చిక్కం రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా నేల వెంకటేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శిగా కొట్నాల కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు, ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సేవలు అభినందనీయం

కొత్తపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు నిరంతరం ప్రగతిశీల పోరాట మార్గంలో పయనించాలని, సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్‌తో కలిసి నడవాలని ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని, ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం, సమాజ పురోభివృద్ధి కోసం యూటీఎఫ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. మండల ప్రధాన కార్యదర్శులుగా టి.శివకుమార్, జి.రామ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించారు. కార్యక్రమంలో డి.వి.రాఘవులు, కేపీసీహెచ్ సూర్యారావు, పి.సురేంద్ర, ఎ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపిమూర్తి

సమస్యల పరిష్కారానికి ధర్నా

ఆత్రేయపురం, ఆలమూరు, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్లు ధర్నా నిర్వహించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీడీవో వెంకటరామన్, ఎంఈవో పీవీ ప్రసాదరావుకు వినతిపత్రాలు అందజేశారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

● క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్లను క్రమబద్ధీకరించాలని, కచ్చితమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని, వాటితో పాటు పలు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ ఆలమూరులో తహసీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, విద్యాశాఖాధికారి భమిడిపాటి అప్పాజీలకు వినతిపత్రాలు అందజేశారు.

ట్రాక్టర్ ట్రక్కు కిందపడి వృద్ధుడి మృతి

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని వెంటూరు-తాళ్లపాలెం రహదారిలో బుధవారం ట్రాక్టర్ ట్రక్కు కింద పడి వెంటూరుకు చెందిన డ్రైవర్ చందాల వీరవెంకట సత్యనారాయణ (57) దుర్మరణం చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు గురువారం తెలిపారు. సత్యనారాయణ ద్విచక్ర వాహనంపై తాళ్లపాలెం వైపు నుంచి వెంటూరులో ఇంటికి వెళ్తుండగా లోడ్ ట్రాక్టర్‌ను తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తూ ట్రక్కు కింద అక్కడికక్కడే మృతి చెందారు. అతడికి భార్య భూలక్ష్మి, కుమారుడు, ఇద్దరు చిన్నారులతో పుట్టింటే ఉంటున్న కుమార్తె, వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు. కుటుంబ పోషణకు పెద్ద దిక్కైన సత్యనారాయణ మృతితో తామంతా అనాథలయ్యామని, తమకు దిక్కెవరంటూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆయన ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

హమ్మయ్య.. ధరలు దిగొచ్చాయ్

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

గోదావరి వరదలు, అధిక వర్షాలతో గోదావరి లంకలతో పాటు మాగాణి భూముల్లో కూరగాయల పంటలు దెబ్బతినడంతో నెల రోజుల క్రితం వరకు ధరలు విపరీతంగా పెరిగిపోయి వినియోగదారులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వరదల సీజన్ వెళ్లిపోయి వర్షాలు తగ్గడంతో మళ్లీ దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధరలు క్రమేపీ దిగొస్తున్నాయి.

పి.గన్నవరంలో కూరగాయల దుకాణం

సామాన్యుడు ఊపిరి పీల్చుకున్నాడు.

మిగతా రకాలు..

బీర, బెండ ధరలు నిలకడగా ఉన్నాయి. టమాటా మాత్రం నెల రోజుల క్రితం కిలో రూ.30 ఉంటే ఇప్పుడు రూ.50 పలుకుతుంది. మునగ విపరీతంగా పెరిగింది. గతంలో కిలో రూ.100 ఉండగా ప్రస్తుతం రూ.400 ఉంది. ఆకుకూరల ధరలు సైతం తగ్గుముఖం పట్టాయి.

ధరలు ఇలా (కిలోకు రూ.లలో)

రకం	నెల రోజుల క్రితం	ప్రస్తుతం
వంగ	120	60
బీర	80	80
బెండ	80	80
దొండ	80	40
చిక్కుడు	160	80
క్యాబేజీ	60	40
ఆనప	40	20

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

ప్రత్యేక అవసరాల పిల్లలకు సౌకర్యాలు

అల్లవరం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని సమగ్ర శిక్షా అదనపు సంచాలకులు జి.మమ్మి తెలిపారు. గురువారం గోడిలంక భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మమ్మి మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అధైర్య పడకుండా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం గోడిలంక భవిత కేంద్రంలోని విద్యార్థులకు ఆటలపోటీలు, పలు రకాల పరీక్షలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాయకులు లక్ష్మీపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

అల్లవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. గురువారం కొమరగిరిపట్నం మెట్ల రామమూర్తి సహకార సంఘంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎ-గ్రేడ్ ధాన్యానికి బస్తా(75కేజీలు) రూ.1792, సాధారణ రకానికి రూ.1777 ధర ఇస్తున్నట్లు చెప్పారు. మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడి సోంబాబు, పెద్దిరెడ్డి నాయుడు, యాళ్ల భాస్కరరావు, గుర్రం నరసింహమూర్తి, కొమ్మూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సమర్థంగా అమలుచేయాలి

అమలాపురం కలెక్టరేట్: సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవల్లో మరింత పారదర్శకత పెంచాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో ఔషధలు, పడకలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. డీఆర్వో కె.మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో తొలగిన సాంకేతిక సమస్యలు

మండపేట, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లలో సాంకేతిక సమస్య ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించినట్లు ఆలమూరు ఏడీఏ సీహెచ్‌కేవీ చౌదరి తెలిపారు. గురువారం మండపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం సర్వర్ సమస్య లేదని, ధాన్యం కొనుగోళ్లు యధావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌శాఖ బలోపేతానికి చర్యలు

అమలాపురం గ్రామీణం: పంచాయతీరాజ్‌శాఖ బలోపేతానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పేరూరులోని భీమభక్తునిపాలెంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించగానే ఎమ్మెల్యే ఆనందరావు కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బను కత్తిరించారు. డీడీవో జె.వేణుగోపాల్, మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, అల్లాడ స్వామినాయుడు, అధికారి జయవెంకటలక్ష్మి, నిమ్మకాయల శివరామప్రసాద్, డి.రాంబాబు, జీఎస్‌డబ్ల్యూఎస్ డీసీ సువిజయ్, పంచాయతీరాజ్ డీఈఈలు పి.ఎస్.రాజ్‌కుమార్, అన్యం రాంబాబు, సర్పంచి దాసరి అరుణ, పెచ్చెట్టి విజయలక్ష్మి, మంథా ఫణి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎందుకింత.. నిర్లక్ష్యం..!

నిరుపయోగంగా అగ్నిమాపక కేంద్ర భవనం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా మారింది. ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉండగా. . పట్టించుకునేవారే కరువయ్యారు. అమలాపురం పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం భవనం దుస్థితి ఇదీ. గత తెదేపా ప్రభుత్వంలో వడ్డిగూడెంలో ఈ భవనం నిర్మించారు. వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా అదే పరిస్థితి కనిపిస్తోంది.

పాతది శిథిలం.. కొత్తది ఇలా

నల్లవంతెన వద్ద అగ్నిమాపక కేంద్రం ఉంది. ఆ భవనం శిథిల దశకు చేరుకోవడంతోపాటు అధ్వానస్థితిలో దర్శనమిస్తోంది. అరకొర వసతుల మధ్యనే అక్కడి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. 2019లో తెదేపా ప్రభుత్వ హయాంలో పట్టణంలోని వడ్డిగూడెంలో బాలికల వసతిగృహం వెనుక భాగంలో స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పనులు వేగంగానే జరిగాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ పనులు చివరి దశలో నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఎక్కడివేసిన గొంగళి అక్కడే అన్నట్లు దర్శనమిస్తోంది. ఏడాదిన్నర క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో నల్లవంతెన వద్ద శిథిలదశకు చేరిన భవనంలోనే అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

అగ్నిమాపక కేంద్రం పరిధి ఇదే..

అమలాపురం, అల్లవరం, ఉప్పలగుప్తం, అయినవిల్లి, పి.గన్నవరం, అంబాజీపేట మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఏ అగ్నిప్రమాదం జరిగినా అమలాపురంలో ఉండే అగ్నిమాపక శకటమే దిక్కు.

అందుబాటులోకి రావాలంటే..

ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలంటే రహదారి సౌకర్యం, విద్యుత్తు సదుపాయంతోపాటు ప్రహరీ నిర్మించాలి. ఈ పనులు చేసేందుకు సుమారు రూ.30 లక్షలు వెచ్చించాల్సి ఉంది. ఈ నిధుల కోసం ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించారు.

వడ్డిగూడెంలో నిర్మించిన అగ్నిమాపక కేంద్రం

20 శాతం పనులు చేయాలి

వడ్డిగూడెంలోని అగ్నిమాపక కేంద్రం భవనానికి సంబంధించి 20 శాతం మేర పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు వివరించాం. బడ్జెట్ కేటాయిస్తే పనులు పూర్తి చేస్తాం.

- ఎం.రాజా, అగ్నిమాపక అధికారి, అమలాపురం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935 గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం విద్యుత్తునగర్‌లో రోడ్డు వ్యర్థాలతో నిండి అపరిశుభ్రంగా మారింది. -రవికిరణ్, స్థానికుడు

సమస్య: నల్లావీధిలో మురుగుకాలువ పూడికలు తొలగించాలి. -శ్యామ్, స్థానికుడు

సమస్య: భూపయ్యఅగ్రహారం రోడ్డు మీద చెట్లవ్యర్థాలు తొలగించకపోవడంతో క్రిమికీటకాలు పెరిగిపోయాయి. -దొర, వ్యాపారి

సమస్య: ఈడబ్ల్యూఎస్ మార్కెట్‌కాలనీలోని మురుగుకాలువలో కొన్ని నెలలుగా వ్యర్థాలను తొలగించడం లేదు. -రాబర్ట్, స్థానికుడు

స్పందనకు వందనం

పరిష్కారం: విద్యుత్తు నగర్, నల్లావీధి, భూపయ్యఅగ్రహారం, ఈడబ్ల్యూఎస్ మార్కెట్‌కాలనీ సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. వాటిని దగ్గరుండి సిబ్బందితో తొలగింపజేశారు. రోడ్డుమీద, మురుగుకాలువలలో వ్యర్థాలు వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

15 బస్సుల్లో సాంకేతిక లోపాలు

అమలాపురం గ్రామీణం: జిల్లాలోని విద్యా సంస్థలకు చెందిన 19 బస్సులను తనిఖీ చేయగా 15 వాహనాల్లో సాంకేతిక లోపాలు గుర్తించినట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. వారం రోజులలోపు లోపాలను సరిచేయాలని నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, కౌశిక్ పాల్గొన్నారు.

రక్షణగోడ పనులకు కేంద్రం అనుమతి: మల్లాడి

యానాం: ఫ్రాన్సుతిప్ప నుంచి దరియాలతిప్ప వరకు రూ.199 కోటతో వరద రక్షణ గోడ, దరియాలతిప్ప మూడవ నంబరు దీవికి రక్షణ గట్టు నిర్మాణ ప్రతిపాదనలపై 57 రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేంద్ర జలశక్తి బృందం ఆదేశించినట్లు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. గురువారం మాట్లాడుతూ వరద రక్షణ గోడకు రూ.199 కోట్లు, దరియాలతిప్ప సొసైటీ భూమి చుట్టూ రక్షణ గట్టుకు ఖర్చును చెల్లించడానికి సిద్ధమని జలశక్తి కార్యదర్శి బృందం తెలిపిందన్నారు.

పోటీలతో విజ్ఞానం పెంపు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోటీలతో విద్యార్థుల్లో జ్ఞానం పెరుగుతుందని నారాయణ ఈ-టెక్నో పాఠశాల ఏజీఎం ఎన్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలోని కె.అగ్రహారం నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు గురువారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై 7, 8, 9 తరగతుల విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నారు. ఎస్.నాగ సిరిప్రణవి, కె.మోక్ష ప్రతిజ్ఞ, పి.జాస్మిత మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ సి.రామచంద్రం, డీన్ ఆకెళ్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సత్యవేణి, సత్యనారాయణ అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ సి.రామచంద్రం, డీన్ ఆకెళ్ల వెంకటేశ్వరరావు, ఏవో మురళీకృష్ణ, సత్యవేణి

అమలాపురం నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థిని

అమలాపురం పట్టణం: అమలాపురం భూపయ్య అగ్రహారంలోని ఏఎస్ఎన్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ(ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. గిడ్ల మమెగ్న, బొడ్డు లీల, ముత్యాల పల్లి ప్రశాంతి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ ఏవీఎస్ మహాలక్ష్మి, అధ్యాపకులు భైరవభట్ల ధన్వంతరి, టి.వెంకటేశ్వరావు, సురేష్, కమలాదేవి అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ మహాలక్ష్మి, అధ్యాపకురాలు భైరవభట్ల ధన్వంతరి

అమలాపురం ఏఎస్ఎన్ కళాశాలలో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థిని

విజయలక్ష్మీదుర్గ అమ్మవారికి పూజలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మార్గశిర మాస పౌర్ణమి సందర్భంగా గెద్దనపల్లిలోని చింతలమెరకలో కొలువైన విజయలక్ష్మీదుర్గ అమ్మవారికి చింతపల్లి శ్రీమన్నారాయణ వారి కుటుంబ సభ్యులతో పంచామృత అభిషేకం నిర్వహించారు. పురోహితులు ఆకొండి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కందికుప్పకు చెందిన విల్లా శ్రీనివాస్, యశోదలు అమ్మవారికి బంగారపు బొట్టు, వెండి ముక్కుపుడక సమర్పించారు. కముజు లక్ష్మీరమణారావు, సత్యనారాయణ, సూర్యపవన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

ఆలయంలో చండీ హోమం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం వద్ద చండీహోమం గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామలకుమార్ ఆధ్వర్యంలో గణపతి పూజ, మడపారాధన, చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, ఈఓ వి.సత్యనారాయణ పర్యవేక్షించారు.

సమస్యల పరిష్కారానికి వినతి

కాట్రేనికోన: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆత్మగౌరవదీక్షలో భాగంగా కాట్రేనికోనలో పనిచేస్తున్న సీఆర్ఎం టీచర్లు గురువారం తహసీల్దార్ రవికిరణ్, ఎంఈవో వెంకటరమణకు వినతిపత్రాలు అందించారు. స్కూల్ కాంప్లెక్సులకు ఎ, బి ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా సీఆర్ఎం టీల వేతనాలను పెంచాలని, ఎంటీఎస్ అమలు చేయాలని, డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెన్సు తదితర డిమాండ్లను ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ పి.రవికుమార్, కె.నాగభూషణం, ఎం.శ్రీనివాస్, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ నివాస్‌గా మార్పు

యానాం: గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల నివాస సముదాయాలను రాజ్‌భవన్, రాజ్‌నివాస్‌గా సంబోధిస్తున్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాద ధోరణికి అనుగుణంగా ఉన్న ఆ పేర్లు మార్చాలని నిర్ణయించారు. ఈ మేరకు కొత్తగా లోక్ నివాస్ పేరిట తయారు చేసిన నామ ఫలకాలను గురువారం గేట్లకు ఇరువైపులా అమర్చారు.

అదుపుతప్పితే ప్రమాదమే

ఉప్పూడి- కాట్రేనికోన ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్డు పరిధి ఉప్పూడిలోని పంటకాలువ వద్ద రోడ్డుకు ఇరువైపులా రక్షణగోడ లేదు. ఇటుగా వెళ్లే వాహనదారులు అదుపుతప్పితే పంటకాలువలో పడే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రక్షణగోడను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

బడి ఆటో ఎంత భద్రం?

విద్యార్థులను తరలించే బడి ఆటోల్లో భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఆటో లోపల భాగంలో కొందరు విద్యార్థులను ఎక్కించుకుంటుంటే.. వెనుక మరికొందరిని కూర్చోబెడుతున్నారు. కామనగరువు ప్రధాన రహదారిలో ఇదే తీరులో విద్యార్థులు ప్రయాణిస్తున్న పరిస్థితి గురువారం కనిపించింది. ఇలాంటి ప్రయాణాలు ప్రమాదకరమని తెలిసినా కొందరు ఆటో డ్రైవర్లు తీరు మార్చుకోవడం లేదు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

వాహనచోదకుల హడల్

జిల్లా కేంద్రం అమలాపురం పట్టణానికి రావాలంటే ఈదరపల్లి వంతెన రహదారే ప్రధాన దిక్కు. ఇంత కీలకమైన ఈ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. వాహనదారులు, కార్లు, ప్రయాణికులు ఇటువైపు వెళ్లాలంటే హడలిపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, నాయకులు

ఆత్మీయ కలయికకు తరలిరావాలి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: అమలాపురంలోని కొంకాపల్లి సత్తెమ్మతల్లి ఆలయం వద్ద ఈ నెల 11న నిర్వహించే జిల్లా వ్యాప్త మాదిగల ఆత్మీయ కలయికకు సంఘీయులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. ఐ.పోలవరం మండలం కొమరగిరిలో జిల్లా మాదిగల రాజకీయ జేఏసీ ఛైర్మన్ చెయ్యేటి శ్రీనుబాబు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఇజ్రాయిల్ మాట్లాడారు. జాతి ఐక్యత కోసం జరుగుతున్న ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు తరలిరావాలని కోరారు. చుట్టుగుళ్ల దాసు, వీధి శేఖర్‌బాబు, లోవరాజు, ఉందుర్తి జాన్సన్, జొన్నాడ అజయ్, సమర్పణం, ఆకుమర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వైజ్ఞానిక ప్రదర్శన

యానాం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంచడం లక్ష్యంగా పుదుచ్చేరి విద్యాశాఖ నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సత్ఫలితాలు ఇస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. స్థానిక పీఎంశ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో మంగళవారం నుంచి మూడు రోజులు పాటు జరిగిన ప్రదర్శన విజయవంతంగా ముగిసింది. న్యాయనిర్ణేతలు 117 అంశాలను పరిశీలించి 16 మందిని పుదుచ్చేరిలో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎంపిక చేశారు. ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి డాక్టర్ టి.రవిశంకర్, విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణప్రవీణ్, సమగ్ర శిక్ష ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.రత్నప్రభ, న్యాయనిర్ణేతలు దంగేటి త్రిమూర్తులు, బ్రహ్మాజీరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యం అంశానికి బహుమతి అందుకుంటున్న అల్లూరి యశస్వి

నిందితులను శిక్షించాలి

అమలాపురం పట్టణం: నెల్లూరులో ప్రజా నాట్యమండలి నాయకుడైన పెంచలయ్యను హత్య చేసిన గంజాయి మూకలను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అమలాపురం గడియారస్తంభం కూడలిలో ప్రజా సంఘాల నాయకులు గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శన చేశారు. వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, హరీష్‌కుమార్, డేవిడ్ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి సర్వం సిద్ధం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలను అందంగా అలంకరించారు. జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా జడ్పీ బాలికల పాఠశాలలో క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు వి.దుర్గాభవాని ఆధ్వర్యంలో విద్యార్థినులు తయారుచేసిన అలంకరణలను పరిశీలించారు.

చెయ్యేరులో భారతదేశ చిత్రంతో ఆకట్టుకున్న విద్యార్థులు

కాట్రేనికోన: నేడు జరగనున్న మెగా పేరెంట్ టీచర్ల సమావేశానికి మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో సర్వం సిద్ధం చేశామని ఎంఈవోలు వెంకటరమణ, కృష్ణమోహన్ తెలిపారు.

ముమ్మిడివరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు

★ మెగా పీటీఎంను పురస్కరించుకుని పాఠశాలల్లో విద్యార్థులు వివిధ అలంకరణలో తల్లిదండ్రులకు స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. చెయ్యేరులో భారతదేశ మ్యాపును రంగులతో వేసి, దేశ దిక్కులు, ఎక్కడెక్కడ ఏ ప్రాంతాలు ఉన్నాయో తెలిపేలా బోర్డులు ఏర్పాటుచేశారు.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళి

అమలాపురం పట్టణం: మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతిని గురువారం నిర్వహించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో వైశ్య సంఘ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నివాళి అర్పించారు. నంబూరి సత్యనారాయణ, నరేష్, కొమ్మూరి ప్రసాద్, వరదా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: భీమనపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నరు కొనిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం ఆధ్వర్యంలో నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వరదా రమేష్, రాము, మునుకోటి శ్రీనివాసు, కంకటాల నవీన్, సురేష్, గోకవరపు వీరేష్, గ్రంధి రాము తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఖాతాలలో నగదు జమ

యానాం: ప్రకృతి వైపరీత్య సహాయాన్ని యానాం ప్రాంత మత్స్యకారులు 5,216 మంది ఖాతాల్లో రూ.6వేల చొప్పున జమచేసినట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దడాల గొంతెయ్య తెలిపారు. గతేడాది రూ.3వేలు మంజూరు చేయగా ఈ ఏడాది దీనిని రెట్టింపు చేశారు. రాష్ట్రంలో 20వేల మందికి రూ.12కోట్లు మొత్తాన్ని ఖాతాల్లో వేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉప్పలగుప్తం: వేతనాలను పెంచాలని సీఆర్ఎం టీచర్స్ డిమాండ్ చేశారు. ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా గురువారం భోజన విరామసమయంలో ఉప్పలగుప్తం మండల విద్యాశాఖాధికారి సత్యకృష్ణ, తహసీల్దారు కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కె.శ్రీనివాసరావు, ఎంవీ లవకుమార్, పి.నాగేశ్వరరావు, సత్తిబాబు తదితరుల పాల్గొన్నారు.

రాశుల్లో ధాన్యానికి మొలకలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతో కాట్రేనికోన మండలంలో పంటచేలో వరిపనలు తడిచి, చేలు ముంపునకు గురవ్వడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ముందుగా వరికోత యంత్రాలతో మాసుళ్లు చేసుకుని ధాన్యం కుప్పలు పెట్టుకోగా వర్షాలకు నీరు చేరడంతో అడుగున ధాన్యానికి మొలకలు వచ్చాయి. చేలల్లో పనలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. గురువారం వాతావరణం బాగుండటంతో తడిచిన ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. కొన్ని చోట్ల చేలల్లో తడిచిన పనలను తిరగేసే పనులను చేశారు.

చెయ్యేరులో తడిచిన ధాన్యం ఆరబోస్తున్న రైతులు

సరిపల్లిలో యంత్రం నుంచి బస్తాల్లోకి..

ఇలా మాసూలు.. అలా అమ్మకం

ఉప్పలగుప్తం: వాతావరణం సరిగా లేకపోవడంతో యంత్రాలతో మాసూళ్లు చేస్తున్నారు. కోత సమయంలో ధాన్యం నేరుగా సంచుల్లో పట్టి మిల్లులకు తరలిస్తున్నారు. ఉప్పలగుప్తం మండలం సరిపల్లిలో గురువారం కనిపించిన దృశ్యమిది. రైతులు యంత్రంతో ఒబ్బిడి చేసిన ధాన్యాన్ని సంచుల్లోకి పట్టి మిల్లులకు తరలిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురంలోని తెదేపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ఆనందరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 1030 మంది వినతులు అందజేశారు. తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లేందుకు జనం బారులుతీరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలలో తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామని, వాటిని త్వరలో పరిష్కారం చేసేలా చూస్తామని అన్నారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా నాయకులు మెట్ల రమణబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళీ, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, బొర్రా ఈశ్వరరావు, జనసేన కౌన్సిలర్‌లు యేడిద శ్రీను, గొలకోటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, తెదేపా నాయకులు

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ఉప్పలగుప్తం: విలసవిల్లి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తారని సర్పంచి సలాది ఊర్మిళాదేవి తెలిపారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

మెగా పేటీఎం విజయవంతానికి పిలుపు

అల్లవరం: ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 5న నిర్వహించనున్న మెగా పేటీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో కిరణ్‌బాబు కోరారు. మండలంలో 79 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

స్కేటింగ్‌లో విద్యార్థి సత్తా

అమలాపురం పట్టణం: రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో కోటుం కుమార్ చందు శ్రీధర్ ప్రతిభ చాటడం గర్వకారణమని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా అన్నారు. వెత్సావారి అగ్రహారం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం గణ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థి శ్రీధర్‌ను డీఈవో సలీం భాషా గురువారం అభినందించారు. అనంతరం ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాకినాడలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కుమార్ వెయ్యి మీటర్ల విభాగంలో వెండి పతకం, 3వేల మీటర్లలో కాంస్యం సాధించాడని తెలిపారు.

శ్రీధర్‌ను అభినందిస్తున్న డీఈవో సలీం బాషా, ఉపాధ్యాయులు

(c) eenadu

మండపేట

•మండపేట •రామచంద్రపురం

అలంకరణలో పాణింగిపల్లి దత్తాత్రేయుడు

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం పాణింగిపల్లి, అముజూరులోని దత్తాత్రేయ ఆలయాల్లో గురువారం భక్తి శ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకాలు, దత్తాత్రేయ మంత్రోచ్ఛారణలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు తొలగిన సమస్య

మండపేట: ధాన్యం కొనుగోళ్లలో సాంకేతిక సమస్య ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించినట్లు ఆలమూరు ఏడీఏ సీహెచ్‌కేవీ చౌదరి తెలిపారు. ప్రస్తుతం సర్వర్ సమస్య లేదని, ధాన్యం కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు.

కంటి వైద్య పరీక్షలు పునఃప్రారంభం

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగర పీహెచ్‌సీలో కంటి వైద్య పరీక్షలు పునఃప్రారంభించినట్లు వైద్యాధికారిణి డా.రత్నకుమారి తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ప్రతి గురువారం కంటి వైద్య నిపుణుడు డా.ఎస్‌వీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సమీప గ్రామాల ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ నేడు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం టేకిలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం పర్యటిస్తారని జిల్లా తెదేపా అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్ తెలిపారు. టేకిలో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఉదయం ఆయన భూమి పూజ చేస్తారన్నారు. కూటమి నాయకులంతా పాల్గొనాలని కోరారు.

ఘనంగా మార్గశిర పౌర్ణమి పూజలు

పీఠంలో పుష్పాలంకరణలో విజయదుర్గాదేవి

రాయవరం, న్యూస్‌టుడే: వెదురుపాక విజయదుర్గాపీఠంలో మార్గశిర పౌర్ణమి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. విజయ వేంకటేశ్వరస్వామికి సుప్రభాతసేవ, తులసీదళార్చన, విజయదుర్గాదేవికి కుంకుమ పూజలు, భవానీ శంకర అష్టలింగేశ్వరస్వామికి ఏకవార రుద్రాభిషేకాలు చేశారు. పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం(గాడ్) భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ నిత్యం దైవరాధనతో మానసిక ప్రశాంతత, సర్వశుభాలు జరుగుతాయన్నారు. తొలుత పీఠంలోని దత్తాత్రేయ మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు చేశారు. విజయదుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది. పీఠం పర్యవేక్షకుడు వీవీ బాపిరాజు, పీఠ ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్య వెంకట కామేశ్వరి, జలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, బుజ్జి, పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబీ), గాదే కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

పాల్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం తోడైతే మరింత రాణించగలరని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. విద్యార్థులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్థానిక గౌతమి మున్సిపల్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. కొత్త సాంకేతిక విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు, ఎంఈవోలు నాయుడు రామచంద్రరావు, సీహెచ్‌వీ సోమిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దంటు శ్రీనివాస్, పాల్ ల్యాబ్ ఎఫ్ఎంఎస్ఏ సురేష్‌కుమార్, ఇన్‌ఛార్జి జె.రజని, నోడల్ ఉపాధ్యాయులు కె.సత్యవాణి, ఎన్ఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

స్పందనకు వందనం

వ్యర్థాలు తొలగించారు

ద్వారపూడి: మండపేట మండలం వెలగతోడు రక్షిత నీటి ట్యాంకు వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికుడు పి.శ్రీనివాస్ తెలిపిన సమస్యను పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.వి.కె.ఎస్.ఎన్. పద్మజకు తెలియజేయగా సిబ్బందిని పంపి వ్యర్థాలను తొలగింపజేశారు.

రామచంద్రపురంలో అరటి చెట్లు, మామిడితోరణాలతో స్వాగత ద్వారాలు

స్వాగత సన్నాహానికి విద్యార్థుల వాయిద్య సాధన

వల్లూరులో ఆహ్వానపత్రిక ఇస్తున్న ఉపాధ్యాయుడు

కె.గంగవరంలో గదిని అలంకరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పీటీఎం పండగకు పాఠశాలల ముస్తాబు

న్యూస్‌టుడే, రామచంద్రపురం, మండపేట, అంగర, పామర్రు

• నేడే అంతటా సమావేశాలు

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో బుధవారం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను పండగ వాతావరణంలో నిర్వహించేందుకు పాఠశాలలు, జూనియర్ కళాశాలలను ముస్తాబు చేశారు. తల్లిదండ్రులను వారి పిల్లలే ఆహ్వానించేలా ఏర్పాట్లు చేశారు. ద్వారాలకు అరటి చెట్లు, మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. ఫొటో షూట్లకు ఏర్పాట్లు, అలంకరణలతోపాటు ముఖ్య అతిథులను ఆహ్వానించేందుకు వాయిద్యాలతో విద్యార్థులు సిద్ధమయ్యారు. రామచంద్రపురం పట్టణంలో ఐదు పురపాలక ఉన్నత పాఠశాలలు, జడ్పీ, ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాల, కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులు ఏర్పాట్లు చేశారు. చింతపల్లి సూరన్న నగర్ పురపాలక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.వి.సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించేందుకు ప్రత్యేకించి డ్రమ్ములు కొనుగోలు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం అంతా కలసి సహపంక్తి భోజనాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ● కపిలేశ్వరపురం మండలం వల్లూరులోని మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కాగితాలతో రూపొందించిన ఆహ్వాన పత్రికలు ఆకట్టుకుంటున్నాయి. వాటిని ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటశ్రీధర్ విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసి సమావేశానికి ఆహ్వానించారు. అతిథులకు స్వాగతం పలకడానికి పలువురు విద్యార్థులు రంగు కాగితాలతో అక్షరాలు తయారు చేశారు.

తల్లిదండ్రులు చర్చించాల్సిన అంశాలివీ..

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ బాగుంది. పలు పాఠశాలల్లో గతంలో వైకాపా హయాంలో నాడు-నేడు పథకంలో మొదలు పెట్టిన అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వంటశాలల నిర్మాణాలు పలుచోట్ల అసంపూర్తిగా నిలిచిపోయాయి. వీటి గురించి చర్చించే అవకాశాన్ని వినియోగించుకోవాలి. పిల్లల చదువు గురించి బడిలో ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారో అడిగి తెలుసుకోవాలి.

అభిరుచి పెంచేలా పాఠాలు చెప్పాలి

అభిరుచి, ఆసక్తి పెంపొందించేలా చదువు చెప్పాలంటూ విద్యార్థులు ఆకాంక్షించారు. శుక్రవారం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా మండపేటలోని జవహర్‌లాల్ మున్సిప్ ఉన్నత పాఠశాలలో పలు విద్యార్థులతో 'న్యూస్‌టుడే' ముచ్చటించింది. పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపునకు ఉపాధ్యాయుల నుంచి ఏం కోరుకుంటున్నారని అడగగా పలువురు తమ మనోగతాన్ని వెల్లడించారు.

గ్రామర్ అర్థమయ్యేలా చెప్పాలి

తెలుగు, ఆంగ్ల పాఠాలు చెప్పే సమయంలో ఆసక్తికర అంశాలు జోడిస్తూ గ్రామర్ సులభతరంగా అర్థమయ్యేలా చెబితే బాగుంటుంది. గణితం, ఫిజికల్ సైన్స్ వంటి పాఠాలు డయాగ్రం రూపంలో, వాటి నమూనాలు తయారుచేసి చెప్పాలి. సాంఘిక శాస్త్రం మ్యాప్ పాయింటింగ్ గుర్తింపుపై ఎక్కువ కసరత్తు చేయించాలి.

- టి.ఉమాశశాంక్, 9వ తరగతి, జవహర్‌లాల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, మండపేట

కంప్యూటర్ పాఠాలు నేర్పించాలి

పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేకపోవడం వల్ల సంబంధిత పాఠాలు నేర్చుకునే అవకాశం ఉండటం లేదు. ఎక్కువ మంది కంప్యూటర్‌పై పరిజ్ఞానం పొందుతున్నారు. మాకు కూడా అటువంటి అవకాశం కల్పిస్తే బాగుంటుంది. పాఠశాలకు మైదానం లేకపోవడం వల్ల క్రీడలు సాధన చేసేందుకు ఆసక్తి ఉన్నా అవకాశం ఉండటం లేదు.

- ఎస్.సాయి 8వ తరగతి, జవహర్ మున్సిపల్ పాఠశాల, మండపేట

ప్రతిభ చూపారు.. బహుమతి సాధించారు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌వీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన (స్పీచ్) ఉన్యాసం పోటీలో పలుఅంశాలు ప్రస్తావించారు. 9వ తరగతి విద్యార్థి పి.హర్షరాజ్, 7వ తరగతి విద్యార్థిని ఎం.ఇంద్రజ, 10వ తరగతి విగ్యార్థిని జె.ఎస్తేరురాణి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఓవీఎస్ఎస్ శ్రీనివాసరావు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా ఎల్.శ్రీనివాసరావు, ఐఎస్ఎస్ ప్రసాద్ వ్యవహరించారు.

బహుమతులు అందజేసిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

ఉపన్యాస పోటీలో ఎస్‌విఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

మెహర్ విద్యానికేతన్‌లో..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక మెహర్ విద్యానికేతన్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై నిర్వహించిన ఉపన్యాసం (స్పీచ్) పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 7వ తరగతి విద్యార్థిని షేక్ గౌషియా, 8వ తరగతి విద్యార్థిని ముత్యాల మోక్షిత, 7వ తరగతి విద్యార్థి కేతా సూర్యవర్ధన్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ వి.మెహర్‌చైతన్య అందజేశారు. బి.కృష్ణకుమార్, కె.మీరాసాహెబ్, కేవీ జ్యోతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలతో కరస్పాండెంట్ మెహర్ చైతన్య, ఉపాధ్యాయులు

పోటీలో మెహర్ చైతన్య పాఠశాల విద్యార్థులు

సదస్సులో కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్ ఛైర్మన్ అఖిలేష్‌శుక్లా, నాయకులు

సృజన అభియాన్‌లో భాగస్వాములుకండి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే. దేశ వ్యాప్తంగా సంఘటన్ సృజన అభియాన్ కార్యక్రమం జరుగుతుందని అందులో అందరూ భాగస్వాములు కావాలని అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు అఖిలేష్ శుక్లా కోరారు. మండపేట మండలం ఏడిద గ్రామంలోని ఎస్ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అధ్యక్షత వహించిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని, రైతులకు అందించే ప్రభుత్వ పథకాలు, రాయితీలు వీరికి అందించినప్పుడే ఆనందంగా ఉంటారన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి అరిగెల అరుణకుమారి, పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అల్లూరి రఘురామరాజు, నాయకుడు జంగా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు ప్రకటనపై హర్షం

రాయవరం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల్లో విభిన్న ప్రతిభావంతులకు రాజకీయ అవకాశం కల్పిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడంపై అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాయవరం మండలం వెంటూరులో ఆయన మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, అమరావతిలో దివ్యాంగ భవన్ నిర్మాణం, వినికిడి లోపంతో ఉన్నవారికి డిగ్రీ కళాశాల ఏర్పాటు తదితర ఏడు వరాలు వారి ఉన్నతికి దోహదపడతాయన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వారంతా రుణపడి ఉంటారన్నారు.

డిమాండ్ల పరిష్కారానికి సీఆర్పీల వినతి

రాయవరం: తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మండల సీఆర్పీలు వాసంశెట్టి సీతాధనలక్ష్మి, కె.పోసిరాములు, కుంచే నీనాసిరి, వీర్రాజు గురువారం డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల సముదాయాలను ఎ, బి క్లస్టర్లుగా విభజించే ప్రతిపాదన విరమించాలని, పెరిగిన ధరలు, సీఆర్పీల అర్హత ఆధారంగా వేతనాలు పెంచాలని కోరారు. ఎంటీఎస్ అమలు చేయాలని, డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని, ప్రయాణ భత్యం పునరుద్ధరించాలన్నారు. సీఆర్ఎంటీలను విద్యాశాఖలో విలీనం చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

ట్రాక్టర్ ట్రక్కు కింద పడి వృద్ధుడి మృతి

సత్యనారాయణ (పాత చిత్రం)

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని వెంటూరు-తాళ్లపాలెం రహదారిలో బుధవారం ట్రాక్టర్ ట్రక్కు కింద పడి వెంటూరుకు చెందిన డ్రైవర్ చందాల వీరవెంకట సత్యనారాయణ (57) దుర్మరణం చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు గురువారం తెలిపారు. సత్యనారాయణ ద్విచక్ర వాహనంపై తాళ్లపాలెం వైపు నుంచి వెంటూరులో ఇంటికి వెళ్తుండగా లోడ్ ట్రాక్టర్‌ను తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తూ ట్రక్కు కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. అతడికి భార్య భూలక్ష్మి, కుమారుడు, ఇద్దరు చిన్నారులతో పుట్టింటే ఉంటున్న కుమార్తె, వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు. కుటుంబ పోషణకు పెద్ద దిక్కైన సత్యనారాయణ మృతితో తామంతా అనాథలయ్యామని, తమకు దిక్కెవరంటూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

భవిత కేంద్రానికి ఫిజియోథెరపీ పరికరాలు

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో వీరరాఘవరెడ్డి

ద్రాక్షారామ, మండపేట, న్యూస్‌టుడే: రామచంద్రపురం మండల భవిత కేంద్రంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు వీర రాఘవరెడ్డి, వి.నాగేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇటీవల భవిత కేంద్రాన్ని సందర్శించినపుడు ఇక్కడి అవసరాలు తెలుసుకొన్నారని, రూ.3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను వివిధ కంపెనీల నుంచి సీఎస్ఆర్ నిధుల ద్వారా సమకూర్చారని తెలిపారు. చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేసి బహుమతులు అందించారు. సిబ్బంది నాగమణి, ఎంవీ బాబు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. ● మండపేటలోని భవిత కేంద్రంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో నాయుడు రామచంద్రరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత, సీఆర్పీ శేషారావు, ఐఈఆర్టీలు ఎస్.అనూరాధ, డీఏ శంకర్, ఐఈడీఎస్ఎస్ టీచర్ శ్రీనివాస్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభం

ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకిస్తున్న నాయకులు

ద్రాక్షారామ: ద్రాక్షారామ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ గురువారం అమరావతి నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెరపై స్థానిక నాయకులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఎంపీపీ అంబటి భవాని, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం, ద్రాక్షారామ సర్పంచి కొత్తపల్లి అరుణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, డీఎల్‌డీవో వి.విజయలక్ష్మి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టరు పెంకే అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ శాకా బాబి తదితరులు పాల్గొన్నారు.

బస్సులకు సామర్థ్య తనిఖీలు చేయించాలి

బస్సులు తనిఖీ చేస్తున్న ఎంవీఐ శ్రీదేవిలక్ష్మి

మండపేట, న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాల బస్సులకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ తనిఖీ చేయించుకోవాలని లేదంటే సీజ్ చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ప్రమాదాల నివారణ, రహదారి భద్రత చర్యల్లో భాగంగా జిల్లాలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. గురువారం మండపేట పరిధిలో 10 పాఠశాలల బస్సులు తనిఖీ చేయగా 2 బస్సుల్లో లోపాలు గుర్తించి వాటి యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ప్రత్యేక తనిఖీల్లో మండపేట ఎంవీఐ శ్రీదేవిలక్ష్మి పాల్గొన్నారు.

తూర్పులో మండపేట విలీనంపై హర్షం

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

అంగర, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గురువారం కపిలేశ్వరపురం రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్, వీఆర్వోలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కపిలేశ్వరపురం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారనీ, ఇప్పుడు ప్రతీ ఒక్కరికీ సౌలభ్యంగా ఉంటుందని తహసీల్దార్ అన్నారు.

రహదారిపైనే వాహనాలు.. రాకపోకలకు అవస్థలు

శారదా నర్సింగ్‌హోమ్ ఎదుట రోడ్డుకు రెండు వైపులా వాహనాలు

రామచంద్రపురం పట్టణంలో కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం, బ్రాడీపేట శారదా నర్సింగ్ హోమ్ ఎదుట రహదారులపై, సూర్యా సినీ మ్యాక్స్ వీధిలో రెండు వైపులా వాహనాలు నిలపడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఇతర వాహనాలు వెళ్లే దారిలేక తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. క్రీడా ప్రాంగణం ఎదుట రహదారిపై నిలుపుతున్న వాహనాలను సమీపంలోని రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో నిలపాలని సూచిస్తూ కృత్తివెంటి విద్యా ట్రస్టు ఛైర్మన్ సలాది వెంకప్పనాయుడు ఇటీవల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. బ్రాడీపేట, సూర్యా సినీ మ్యాక్స్ రహదారులపైనా వాహనాలు నిలపకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు. దీనిపై కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజును వివరణ కోరగా సంబంధిత ప్రాంతాలను పరిశీలించి రోడ్లపై వాహనాలు నిలపకుండా చూస్తామన్నారు. అవసరమైతే పోలీసుశాఖ సహకారం తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, రామచంద్రపురం

టీచ్ టూల్‌తో ఉపయుక్తం

మండపేట గ్రామీణం: ఉపాధ్యాయుడికి, విద్యార్థికి మధ్య తరగతి గదిలో జరిగే బోధనను బలోపేతం చేయడానికి టీచ్ టూల్ ఉపకరిస్తుందని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు అన్నారు. అర్తమూరులో జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన పరిశీలించారు. సైన్స్ ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం బోధన తీరును పరిశీలకులు శేషారత్నం పరిశీలించారు. ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ. జిల్లాలో 430 మంది టీచ్ టూల్ అబ్జర్వర్లకు రెండు రోజుల అవగాహన కార్యక్రమం పూర్తి చేశామన్నారు. వీరు ఉపాధ్యాయుల బోధన ప్రక్రియను పరిశీలించి లీప్ యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. హెచ్ఎం టీవీవీ వేణుగోపాల్, ఉపాధ్యాయులు చింతపల్లి ప్రసాద్, దొంగ త్రిమూర్తులు, మట్టపర్తి జైరామ్, పీవీబీపీ ఆండాళమ్మ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాలు

త్రిచక్ర వాహనాలు అందజేస్తున్న సభ్యులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ముచ్చుమిల్లి రోడ్డులోని సాయిబాబా ఆలయ సన్నిధిలో మాతాజీ కృష్ణప్రియ పుణ్యతిథి పురస్కరించుకుని గురువారం సమితి సభ్యుల సహకారంతో విభిన్న ప్రతిభావంతులకు ఐదు, మూడు చక్రాల సైకిళ్లను అందజేశారు. 300 మంది వృద్ధులకు దుప్పట్లు, 1,500 మందికి అన్నసమారాధన నిర్వహించారు. సమితి అధ్యక్షులు ఎ.వకుళమాల, సభ్యులు ఎ.వి.హనుమంతరావు, ఎ.శ్రీధర్, ఎం.వి.లక్ష్మీపతిరావు, కె.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగర పీహెచ్‌సీని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.బి.సత్యనారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీ రిజిస్ట్రేషన్, ఇన్ పేషెంట్ వార్డు, లేబర్ రూమ్, లేబొరేటరీ, ఫార్మసీ, వ్యాక్సిన్ స్టోరేజీ గది మొదలైన విభాగాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారిణి డా.రత్నకుమారికి పలు సూచనలు చేశారు. డా.అనూజ ప్రియాంక, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మూడంచెల సచివాలయ వ్యవస్థపై శిక్షణ

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయం వద్ద గురువారం సచివాలయ వ్యవస్థపై ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇక నుంచి సచివాలయాలు గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి ఆధ్వర్యంలో పనిచేస్తాయని డిప్యూటీ ఎంపీడీవో వెలిచేటి శ్రీరామమూర్తి తెలిపారు. సచివాలయ సిబ్బంది ఉదయం 10, సాయంత్రం 5 గంటలకు హాజరు తప్పనిసరిగా వేయాలని సూచించారు. శాఖాపరమైన పనులతో పాటు, జనరల్ సర్వేలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందించాలని కోరారు.

ఎస్టీయూ మండలశాఖ నూతన కార్యవర్గం

రాయవరం, న్యూస్‌టుడే: మండల ఎస్టీయూ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా లచ్చిరెడ్డి సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడిగా దేవరకొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా రాయవరపు భాస్కరరావు, ఆర్థిక కార్యదర్శిగా పంపన వెంకటరమణ, జిల్లా కౌన్సిలర్‌గా యాకల విశ్వేశ్వరరావు, సహాధ్యక్షుడిగా పడాల ఈశ్వరరెడ్డి, అభయ్ సమన్వయకర్తగా మల్లేశ్వరపు రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన ఎస్టీయూ సంఘ సభ్యులు బండారు శ్రీనివాస్, వి.రాధాకృష్ణ, వెలగల భామిరెడ్డిలను కార్యవర్గ సభ్యులు సత్కరించారు.

'రెవెన్యూ డివిజన్ కాపాడటంలో మంత్రి విఫలం'

రామచంద్రపురం, న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజనలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కనుమరుగయ్యే ప్రమాదం కనిపిస్తున్నా మంత్రి సుభాష్‌కు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాష్, పలువురు పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం గాంధీపేటలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలోని రాయవరం, కపిలేశ్వరపురం మండపేట మండలాలు రాజమహేంద్రవరం డివిజన్‌లో విలీనమైతే.. రెండు మండలాలకే పరిమితమయ్యే రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌ను ఎత్తివేసే పరిస్థితి వస్తుందన్నారు. ఈ నెల 30 వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న సమయంలో ప్రజల తరఫున వైకాపా పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 12న పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహం వద్ద ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపడతామన్నారు.

(c) eenadu

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో 'జేసీతో ఫోన్ ఇన్' రేపు

న్యూస్‌టుడే, కలెక్టరేట్: ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లలో సిబ్బందితో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? ఆర్ఎస్‌కేల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు ఉన్నాయా? సంచులు అందుబాటులో ఉన్నాయా..? తూకం వేసిన బస్తాలను సకాలంలో మిల్లులకు తరలించలేకపోతున్నారా..? తేమ శాతం ఇబ్బందులు ఎదురవుతున్నాయా ? తదితర సమస్యలకు జిల్లా సంయుక్త కలెక్టర్ వై.మేఘాస్వరూప్ పరిష్కారం చూపనున్నారు.

తేదీ : 6-12-2025 (శనివారం)
సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు
నంబరు : 83094 87151

కోటసత్తెమ్మ తిరునాళ్లు ప్రారంభం

నిడదవోలు: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో వేంచేసిఉన్న కోట సత్తెమ్మ తిరునాళ్లు వైదిక స్మార్త ఆగమ ఆచార ప్రకారం కలశస్థాపన పూజతో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారు స్వర్ణాభరణాలు, ప్రత్యేకపూల అలంకరణలో దర్శనమిచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ, మహాలింగార్చన, సూర్యనమస్కారాలు, మహాన్యాసపఠనం, అమ్మవారికి ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష కుంకుమార్చన, మహానివేదన నిర్వహించారు.

కోటసత్తెమ్మ తిరునాళ్లకు కలశస్థాపన పూజ



శ్రద్ధాంజలి

మంచితనం, మంచి వ్యక్తిత్వం కలిగి సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించిన మీరు మా నుండి దూరమైనను మీ మధుర స్మృతులు మాలో పదిలం! మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారుడు: సుబ్రహ్మణ్యశర్మ ఉపాధ్యాయుల

కీ॥శే॥ శ్రీ ఉపాధ్యాయుల విశ్వనాథం గారు (Advocates Clerk)
జననం: 01-06-1937 మరణం: 29-11-2025

(వైకుంఠ సమారాధన బుధవారం) (10th డిసెంబర్ 2025) మా స్వగృహము నందు జరపబడును.

Address: LAKE VIEW MIRRA RESIDENCY
Brahmanwadi, Begumpet, Near Begumpet Railway Station
Begumpet Post Office. 7799109472/ 8142028725

ఉద్యోగావకాశాలు

APEPDCL వారి అనుమతి పొందిన మరియు ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రిలో ఈ క్రింది ఉద్యోగాలలో పనిచేయుటకు సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అకౌంటెంట్	1	టాలి మరియు జి.ఎస్.టి తెలిసిన వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
వీడియో ఎడిటర్స్	2	వీడియో ఎడిటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
కంప్యూటర్ ఆపరేటర్స్	3	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ గల వారికి ప్రాధాన్యత
సూపర్‌వైజర్స్	5	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్స్	3	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
ఎలక్ట్రీషియన్స్	5	ఎలక్ట్రికల్ వర్క్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
హెల్పర్లు	10	10వ తరగతి ఆపైన చదివిన వారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి వసతి, భోజనం, ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.

ఆసక్తి గలవారు 12-12-2025 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
State & Central Governments Approved Organisation
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103
Mail: indiangreenenergysolutionsadm@gmail.com
9603684999, 9703864999, 9703894999

ప్రకృతి మెచ్చేలా.. పంట దక్కేలా

■ జిల్లాలో 41వేల ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో సాగు

"రైతులందరిలో చైతన్యం రావాలి.. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. అదే సమయంలో ఇతరుల ఆరోగ్యాన్ని చెడగొట్టొద్దు. ఎరువులు వేసి క్యాన్సర్ అంటిస్తే ప్రజలు బాధపడతారు. అందరి మార్గం ప్రకృతి సేద్యం కావాలి"
-నల్లజర్లలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా.. మీకోసం'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు, రాజమహేంద్రవరం

జిల్లాలో గతంలోకంటే ప్రకృతి సేద్యం చేసే రైతుల సంఖ్య పెరిగింది. కొంత దిగుబడి తగ్గుతున్నా, స్థానికంగానే ఈ ఉత్పత్తులకు గిరాకీ ఉండడంతో మంచి ధర లభిస్తోంది. జిల్లాలో 41 వేల ఎకరాల్లో 37,330 మంది సాగు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో 4500 మంది రైతులు 5,300 ఎకరాల్లో వేశారు.

దేవరపల్లి: యాదవోలులో దేశీయ రకం 'కాలభట్టి' నల్ల వరి సాగు

'మొంథా' ఎదుర్కొని..

ఇటీవల మొంథా తుపాను ప్రభావానికి జిల్లాలో 14,600 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లగా, సమీపంలో ప్రకృతి సేద్యం అనుసరించినవారి పంట బాగుందని వ్యవసాయాధికారుల పరిశీలనలో తేలింది. పైగా వీరికి 20 శాతం ఖర్చులు తగ్గాయి. 30 శాతం మేర ధర్మవరం (కొవ్వూరు), బంధాపురం, దేవరపల్లి, త్యాజంపూడి (దేవరపల్లి), కడియం, దుళ్ల (కడియం)లో దిగుబడి అధికంగా ఉందని తేలింది.

ప్రయోజనాలు

❖ పచ్చిరొట్ట పంటలు భూమిలో కలిసి సారం పెరుగుతుంది. ❖ నాట్లు వేసిన తరువాత బలమైన కాండం, వేర్ల వ్యవస్థ ఏర్పడుతుందని జిల్లా మేనేజర్ తాతారావు తెలిపారు. ❖ విపత్తులు ఉరిమినా, ఈదురు గాలులు వీచినా చేలు తట్టుకుని నిలబడతాయి.

గత ఏడాది ఇలా.. ● 32,400: కొత్తగా ప్రకృతి సాగు చేపట్టినవారు ● 37,450: ఎకరాలు ● 45,500: రబీలో సాగయ్యే ఎకరాలు ● 43,000: ఈ సీజన్‌లో పండించేవారి సంఖ్య

ఇండిగో సర్వీసులకు తీవ్ర అంతరాయం

కోరుకొండ, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా నెలకొన్న ఇండిగో విమాన సర్వీసుల రద్దు రాజమహేంద్రవరంలోనూ కొనసాగింది. ఇక్కడి విమానాశ్రయం నుంచి ఇండిగో విమానయాన సంస్థకు చెందిన రెండు హైదరాబాద్ విమాన సర్వీసుల రాకపోకలు గురువారం పూర్తిగా రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో పలు సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాకపోకల వేళల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. సాయంత్రం 6.20 గంటలకు బయలుదేరవలసిన ముంబయి సర్వీసు రాత్రి 11.30 గంటలకు బయలుదేరుతుందని ప్రకటించారు. దిల్లీ, హైదరాబాద్, బెంగళూరు విమాన సర్వీసులు గంట చొప్పున ఆలస్యంగా ప్రయాణించాయి. విమానాల రద్దు, సమయాల మార్పు ముందస్తుగానే ప్రయాణికులకు సమాచారం అందించారు.

రారండోయ్ వేడుక చేద్దాం..!

శ్యామలా సెంటర్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు డీఎస్ఈవో వాసుదేవరావు తెలిపారు. 1570 పాఠశాలల్లో సమావేశాలు ఉంటాయన్నారు. 2,37,754 మంది విద్యార్థులు పాల్గొంటారని వివరించారు.

WALK-IN-INTERVIEW

For below mentioned Non-Teaching positions called Walk in Interview on 07-12-2025 at 10:00 AM to 03:00 PM

1) Administrative Officer(M)	Qlf:Degree/PG	- Salary upto 30,000/-
2) Accountant(M/F)	Qlf: Degree/PG	- Salary upto 30,000/-
3) Cashier (M)	Qlf: Degree/PG	- Salary upto 20,000/-
4) Store Keeper(M)	Qlf: Degree	- Salary upto 20,000/-
5) Warden(Boys/Girls) (M/F)	Qlf: Degree	- Salary upto 20,000/-
6) Maintanance Supervisor (M)	Qlf: upto Degree	- Salary upto 20,000/-
7) Security Supervisor(M)	Qlf: upto Degree	- Salary upto 20,000/-
8) Student Counsellor(M/F)	Qlf:Degree/PG	- Salary upto 30,000/-

☛ Free Transport Facility, PF & ESI facility will be given
Salary negotiable for deserving candidates

PYDAH GROUP OF INSTITUTIONS
PYDAH GROUP EDUCATIONAL INSTITUTIONS
Yanam Road, Patavala(v), Tallarevu (M), Kakinada Dist.-533461, Ph: 7396218932, 9491999597, 8331040530
www.pydahgroup.com/careers

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)

(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)
Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org

WANTED FACULTY

Applications are invited for the Posts of
Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell Lab Technicians, Wardens, Office Staff

Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred. Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.

Secretary & Correspondent

కలలు ఛిద్రం..!

లారీ ఢీకొని యువ దంపతుల దుర్మరణం

రాజానగరం, న్యూస్‌టుడే: వారిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భవిష్యత్తు గురించి ఎన్నెన్నో కలలు కన్నారు. వారి ప్రేమకు ప్రతిరూపంగా పాప కూడా ఉంది. ఎంతో ముచ్చటగా సాగిపోతున్న వారి జీవితాన్ని ఓ లారీ మృత్యు రూపంలో కబళించింది. ఈ విషాదకర ఘటన రాజానగరం మండలంలో గురువారం చోటు చేసుకుంది. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రాజానగరం మండలం నందరాడకు చెందిన జుత్తుక లీలా ప్రసాద్(21), జుత్తుక సౌమ్య(19) ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించి సుమారు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి మూడు నెలల పాప ఉంది. ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని బర్మాకాలనీ వద్ద నివాసం ఉంటున్నారు. లీలాప్రసాద్.. ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆధార్ నవీకరణ నిమిత్తం గురువారం రాజానగరం వచ్చారు. అక్కడి నుంచి స్వగ్రామమైన నందరాడ వెళ్లేందుకు నరేంద్రపురం కూడలిలో హైవే దాటుతున్నారు. అదే సమయంలో ఓ లోడు లారీ రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నం వైపు అతి వేగంగా వస్తుంది. కూడలిలో అదుపుతప్పి ఓ స్కూటీపై వెళ్తున్న నానమ్మ, మనుమరాలను ఢీకొని ఎడమవైపునకు దూసుకుపోయి లీలాప్రసాద్, సౌమ్య వెళ్తున్న స్కూటీని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో వీరిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు.

లీలాప్రసాద్, సౌమ్య (పాత చిత్రం)

ముక్కుపచ్చలారని వయసులో..

మూడు నెలల కుమార్తెను ఇంటి దగ్గర పెద్దల వద్ద ఉంచడంతో ప్రాణాలు నిలిచాయి. ముక్కుపచ్చలారని వయసులో తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారిని చూస్తుంటే గుండెలు తరుక్కుపోతున్నాయని బంధువులు విలపించారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మరో ఇద్దరికి తీవ్రగాయాలు..

లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన నానమ్మ, మనుమరాలు.. బొడ్డు వెంకటలక్ష్మి, సూర్యకుమారిది కోరుకొండ మండలం గాదరాడ. వారికి తీవ్రగాయాలు కావడంతో రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SRI SHIRDI SAI
GROUP OF EDUCATIONAL INSTITUTIONS

KADIAM 92810 30219
RAJAHMUNDRY 92810 30301

follow us on sss_jr_college | website : www.sssjc.in

Your destination for unmatched excellence

ATTENTION Students of Class 10th (STATE, CBSE, ICSE)

Reward the Academic Excellence in You!

8 CRORE MEGA SCHOLARSHIP TEST
upto 100%

Bijapuri Campus Diwancheruvu RAJAMAHENDRAVARAM

SUN 7 DEC'25 10:00 am

For Registration : www.srishirdisaigroup.com

LAKSHYA IIT ACADEMY
IIT ADV - 2025
AIR 18 I.S.S. HIMNISH
AIR 35 CH. MOKSHITH
Since Inception
362 Selections in IIT / NIT / IIIT
180+ Seats in National Universities

DAFNE CIVILS ACADEMY
CLAT - 2025
AIR 6 S. SNEHITHA SRI NALSAR
AIR 36 G. ROHINI KANTH NALSAR
Since Inception
308 Selections in NLU / IIM CUET / NIFT

DEEKSHYA MEDICAL ACADEMY
NEET - 2025
STATE 13 PAAVAN THANAYA
AIIMS BHUBANESWAR MANGALAGIRI B SANJANA
Since Inception
92 Selections in AIIMS/NEET BDS

* All category ranks

కపిలాయ.. కదళీ ప్రియాయ

చాగల్లులోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమద్ వ్రత మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారికి లక్ష తమలపాకుల అర్చన, సహస్ర కదళీఫలార్చన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, చాగల్లు

భీమేశ్వరం.. భజే విశ్వనాథం..

శివలింగాలకు పంచామృతాలతో అభిషేకం చేస్తున్న శివస్వాములు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: పాషాణ చతుర్దశిని పురస్కరించుకొని శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. ఏకాదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఉదయం డోలు సన్నాయితో నంది వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి సోమవారపు మండపంలో ప్రత్యేక పూజ, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈవో ఏవీ దుర్గాభవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● భీమేశ్వరస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని శివదీక్ష విరమణ సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో మహాకుంభాభిషేకం కార్తిక మాస శివరాత్రి కమిటీ అధ్యక్షుడు తాళ్ల సాంబశివరావు నేతృత్వంలో నిర్వహించారు. 41 రోజులు మండల దీక్ష చేసిన శివస్వాములు 15 గుండాల్లో రుద్రహోమాలు చేశారు. మధ్యాహ్నం ప్రత్యేకంగా తయారు చేసిన 1001 శివలింగాలకు మహిళలు జలంతో అభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సూక్ష్మ గ్లాసు

జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసు, లోగోను అమలాపురానికి చెందిన స్వర్ణకారుడు తాళ్లూరి బ్రహ్మాజీ వెండితో సూక్ష్మ రూపంలో తయారు చేశారు. సెంటీమీటర్ ఎత్తు, 0.75 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న దీనిని 0.550 గ్రాముల వెండి వినియోగించి ఒక రోజులో తయారు చేసినట్లు చెప్పారు.
-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.
☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు కార్యాలయం, ఎన్‌హెచ్-16, హుకుంపేట, రాజమహేంద్రవరం-533107
వివరాలకు: 96666 31768
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

నేరుగా పది, ఇంటర్‌లోకి..

ప్రవేశాల దరఖాస్తుకు రేపటితో ముగియనున్న గడువు

న్యూస్‌టుడే, గోపాలపురం, కొవ్వూరు పట్టణం

వివిధ కారణాలతో విద్యకు దూరమై మళ్లీ చదువుకోవాలనుకునే వారు నేరుగా పది, ఇంటర్‌లో చేరే అవకాశాన్ని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఓపెన్ స్కూల్) ద్వారా కల్పిస్తోంది. ఇప్పటికే దరఖాస్తు చేసుకోవడానికి గడువు ముగిసింది. ఇంకా చాలా మంది ఆసక్తి చూపడంతో ఈనెల 6 వరకు రూ.600 అదనపు రుసుంతో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది.

ఎవరు అర్హులంటే..

14 ఏళ్లు పైబడి చదవడం, రాయడం వచ్చి మధ్యలో బడిమానేసిన వారు నేరుగా పది, ఇంటర్‌లో చేరవచ్చు. సెలవు రోజుల్లో శిక్షణ పొంది పరీక్షలు రాయవచ్చు. ఇంటర్‌లో నచ్చిన సబ్జెక్టు ఎంచుకుని శిక్షణ తరగతులకు హాజరై పరీక్షలు రాయాలి.

ఉచితంగా పుస్తకాలు...

వీరికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, సులభతరమైన స్వీయ అభ్యసన సామగ్రి పంపిస్తారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్, ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్ల ద్వారా సంబంధిత సబ్జెక్టుల పాఠ్యాంశాలు, పరీక్షల విధివిధానాలు, నమూనా ప్రశ్న పత్రాలు వంటి సమాచారం తెలుసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, మాజీ సైనికులకు ప్రవేశ రుసుంలో రాయితీ ఇస్తున్నారు.

ఈ ఏడాది జిల్లాలో పదికి 1,735 మంది, ఇంటర్‌కు 3,472 మంది దరఖాస్తు చేసుకున్నారు.

మీ కోసం

పదిలో ఒక సబ్జెక్టు తప్పినా..

గతేడాది నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో కేవలం ఒక్క సబ్జెక్టు తప్పిన విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పించారు. సార్వత్రిక విద్యాపీఠం ద్వారా వీరు ఆ సబ్జెక్టు తిరిగి పరీక్ష రాస్తే సరిపోతుంది. ఆ విధంగా పదో తరగతిలో ఒక సబ్జెక్టు తప్పిన వారు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సుమారు 1200 మంది విద్యార్థులు ఉన్నారని సార్వత్రిక విద్యాపీఠం అధికారులు చెబుతున్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డీఈవో వాసుదేవరావు కోరారు. మండల కేంద్రాల్లోని ఉన్నత పాఠశాలల్లో సైతం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు.

శ్రీపాద వల్లభుడికి రూ.2 కోట్ల భవనం విరాళం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి రూ.2 కోట్లు విలువైన భవనాన్ని విరాళం ఇస్తున్నట్లు కాకినాడకు చెందిన విశ్రాంత ఉద్యోగి చక్కా కుక్కుటేశ్వరరావు, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న కుమారుడు వెంకట రాజేశ్వర్ తెలిపారు. గురువారం శ్రీపాద దత్త జయంతి సందర్భంగా భవనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు శ్రీపాద వల్లభుడి సన్నిధిలో అంగీకార పత్రాన్ని ఈవో సౌజన్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో సౌజన్య మాట్లాడుతూ దత్త భక్తుడైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకట రాజేశ్వర్ 940 చదరపు అడుగుల స్థలంలో రూ.2 కోట్లు విలువైన వసతి భవనాన్ని నిర్మించారని చెప్పారు. త్వరలో ఆ భవనాన్ని ఆలయం పేరున రిజిస్ట్రేషన్ చేయిస్తానని తెలిపారన్నారు. దత్త జయంతి సందర్భంగా మంచిరోజు కావడంతో సంబంధిత అంగీకార పత్రాన్ని సమర్పించారన్నారు. భవనాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత భక్తుల కోసం వినియోగిస్తామన్నారు. విరాళం ప్రకటించిన తండ్రి, కుమారులను ఈవో ఆలయ మర్యాదలతో సత్కరించారు.

సమర్థ పాలనకు డీడీవో కార్యాలయాలు

లాలాచెరువులో భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

రాజానగరం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ వ్యవస్థలో లోపాలు సవరించి, నూతన అధ్యయనానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సమర్థ సేవల కోసం రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో డీడీవో కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రాజానగరం మండలంలోని లాలాచెరువులో కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి.శాంతమణి, డివిజనల్ అభివృద్ధి అధికారి పి.వీణాదేవి తదితరులు మాట్లాడారు.

రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

టెండర్ ప్రకటన

స్టూడెంట్ క్యాంటీన్/ఆర్.ఎం.సి./యస్1/2025-26 Dt:04-12-2025

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల సంబంధించిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆవరణలో ఉన్న స్టూడెంట్ కో- ఆపరేటివ్ క్యాంటీన్ నిర్వహణ / సరఫరా కోసం ఒక సంవత్సరానికు కాంట్రాక్ట్ చేయుటకు ప్రముఖ కంపెనీదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది మరింత సమాచారం కోసం Visit rmckakinada.com

Sd/- ప్రిన్సిపాల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

ఆలయాల్లో సదుపాయాల కల్పనపై దృష్టి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని దేవాలయాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలు అంశాలపై వీసీ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు జేసీ మేఘాస్వరూప్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల్లో శుభ్రతతోపాటు తాగునీరు, విద్యుత్తు, పార్కింగ్ వంటి సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు. * వ్యాధుల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్క్రబ్ టైఫస్ వైద్యసిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని, కేసులను ముందుగానే గుర్తించి బాధితులకు తక్షణ వైద్యం అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఆహార తనిఖీలు నిర్వహించాలన్నారు.

భూసేకరణ విభాగాలకు డిప్యూటీ కలెక్టర్ల నియామకం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు భూసేకరణ విభాగాలకు ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీఏ టు స్పెషల్ కలెక్టర్(రాజమహేంద్రవరం)గా డిప్యూటీ కలెక్టర్ టి.రాజేశ్వరరావు, పోలవరం ఎడమ ప్రధాన కాల్వ-1 స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా జి.కనకరాజును నియమించారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-UF -2855 TATA INTRA V30 Model 2022 ★AP -39-UQ9400 VE CV Eicher Pro 2110Model 2023 ★ నంబర్లు గల వాహనములు ఏ కండీషన్‌లో ఉన్నాయో అదే కండీషన్‌లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.NO 76-5-29, గానుగ వీధి, గాంధీపురం -2 రాజమండ్రి-533 103 ✆ 94409 09764, 94914 52714, 89859 66479.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 98491 38626.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 9396999669.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA RURAL

స్రాపర్టీబజార్ ఇయర్‌ఎండింగ్ సేల్స్ కాకినాడ. 1 to 10L డిస్కౌంట్. గేటెడ్ కమ్యూనిటీ APSPవద్ద అపార్ట్‌మెంట్స్ & అచ్చంపేట, ADBరోడ్డు కుడా లేఅవుట్‌ప్లాట్స్, 80% లోన్. ✆9247612222.

సామర్లకోట రైల్వేస్టేషన్ దగ్గరగా రోడ్డు ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ ఇళ్లస్థలాలు, కమర్షియల్‌ప్లాట్స్ కుడా & రేరా అప్రూవ్‌తో 50Lకే ఇండివిడ్యు హౌస్ ✆ 9391065819

JOBS

Krishna Pradeep's 21st Century IAS
WE ARE HIRING
TELE MARKETERS
10 No's (ONLY FEMALE)
☛Qlf: Intermediate / Degree with Good communication skills in Telugu & English.
☛Attractive Pay & Incentives
OPP. Z.P. HIGH SCHOOL, TORREDU, RAJAHMUNDRY.
✆8247417713

Wanted Male Counselors & Marketing Team Leaders. Qualification: Any Degree, Age Limit: 25 to 45 Years, Salary upto: 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted Managers to Motivate Team/ Targets/ Salary upto 50K/ Tanuku/ age above 30Yr/ must Insurance Exp. ✆ 98494 21277.

Wanted Collection Field Executives for Kakinada with Bank experience & Freshers can Whatsapp your detail 8688178774.

ఏ బాదరబందీలేని 35 ఏళ్లలోపు పనిమనిషి కావాలి. 1 సం॥ బిడ్డ సంరక్షణ + ఇంటి పనుల కోసం, వసతి ఉచితం, వైజాగ్. ✆ 9989366363.

రాజమండ్రి, J.N.రోడ్, బరన్ హిల్ పక్కన ఉన్న మా నూతన రెడీమేడ్ బట్టలషాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర: 98664 11308, 70206 93543.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

సదరన్ డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్స్ (Eno Factory) ధవళేశ్వరంలో పనిచేయడానికి B.Sc (MPC)/Diploma (EEE) చదివిన, అనుభవమున్న స్టాఫ్ కావలెను. Vacancy 01: Jr.Chemist (0 to 2Y)& 02: Jr.Engineer (0 to 2Y) Freshers also apply Cell: 9397114405 Email: sdpenohr@gmail.com

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో (కాకినాడ, రాజమండ్రి, వైజాగ్) పనిచేయుటకు HR Manager (MBA) బ్రాంచ్‌మేనేజర్, ఆపరేషన్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ Exp 3-5Yrs, కమ్యూనికేషన్‌స్కిల్స్ తప్పనిసరి. ✆ 9063044804

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-50 పైౖ
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	18,500
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

పెద్ద పెద్ద వైద్యులే చనిపోతారు. మీ కూతురో లెక్కా..?

జీజీహెచ్‌లో వైద్యురాలి సమాధానంపై ఆందోళన

మాతాశిశు విభాగం వద్ద బంధువుల నిరసన

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే : తమ కుమార్తె ఎలా మృతి చెందిందని అన్న వారితో 'పెద్ద పెద్ద వైద్యులే చనిపోతారు.. మీ కూతురో లెక్కా..' అని ఓ వైద్యురాలి దురుసు సమాధానం ఇవ్వడంతో జీజీహెచ్‌లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు... లాలాచెరువుకు చెందిన జయంతి (22) కాన్పు కోసం జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగానికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఈ నెల 2న తెల్లవారుజామున 4.30 గంటలకు బిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం బిడ్డను బంధువులకు చూపించి ఎస్ఎన్‌సీయూలో ఉంచారు. అప్పటి నుంచి జయంతి పరిస్థితి ఎలా ఉందని అడిగినా వైద్యుల నుంచి సమాధానం రాలేదు. మధ్యాహ్నం 12.30 గంటలకు జయంతి మృతి చెందారని తెలిపారు. మళ్లీ కాసేపటికి ఓ నెగెటివ్ రక్తం, ప్లాస్మా తెచ్చుకోండి అని బంధువులకు సూచించారు. వారు తెచ్చుకునేందుకు సిద్ధం అవుతుండగా 2.30 గంటలకు ఈసీజీ తీసి జయంతి మృతి చెందారని తెలిపారు. ముందు కాన్పులో ఆపరేషన్ జరిగిందని, రెండో కాన్పులో సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించడమేంటని బంధువులు ప్రశ్నించారు. జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ వద్ద గురువారం జయంతి బంధువులు ఆందోళన చేపట్టారు. దీనిపై సూపరింటెండెంట్ సత్యనారాయణను వివరణ కోరగా విచారణ కమిటీని నియమించి సమగ్రంగా దర్యాప్తు చేస్తామన్నారు.

ఉపాధి కోసం వెళ్లి దుబాయ్‌లో అవస్థలు

ప్రభుత్వ చొరవతో స్వస్థలానికి చేరిన బాధిత మహిళ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నకిలీ ఏజెంట్ వల్ల మోసపోయి ఎనిమిది నెలలపాటు దుబాయ్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న జిల్లాకు చెందిన ఒక బాధిత మహిళ రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల చొరవతో క్షేమంగా స్వదేశానికి చేరారు. ఈ ఏడాది మార్చిలో కొవ్వూరు మండలం ధారావరం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ బీబీ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లారు. అక్కడ భరించలేని పని ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులు గత నెల 3న కలెక్టర్ కీర్తి చేకూరి దృష్టికి ఈ సమస్యను తీసుకొచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 'వికాస' ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు ప్రభుత్వానికి, విదేశీ అంబాసిడర్‌కు మెయిల్ ద్వారా సమాచారం అందించారు. గత నెల 29న నాగూర్‌బీబీ స్వగ్రామానికి చేరారు. గురువారం ఆమె తన కుటుంబ సభ్యులతో కలెక్టరేట్‌కు వచ్చారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

విద్యుత్తు తీగలకు కత్తి తగిలి ఒకరి మృతి

ఆరేపల్లి సోమరాజు (పాత చిత్రం)

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ గెలలు కోయడానికి వెళుతుండగా భుజంపైనున్న కత్తి విద్యుత్తు తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురై పుల్లలపాడుకు చెందిన ఆరేపల్లి సోమరాజు (35) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన ఆవపాడు శివారులోని తోటలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రకాశరావుపాలేనికి చెందిన గద్దే సత్యనారాయణ పొలంలో ఆయిల్‌పామ్ గెలలు కోయడానికి సోమరాజు పొడవాటి ఇనుప కత్తిని భుజాన వేసుకుని వెళుతుండగా పైన ఉన్న తీగలు తగిలి విద్యుత్తు సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు నల్లజర్ల ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

ఉద్యోగోన్నతులు పొందిన వారితో జడ్పీ ఛైర్మన్, సీఈవో

జడ్పీ సిబ్బందికి ఉద్యోగోన్నతులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్‌లో పనిచేస్తున్న 13 మంది జూనియర్ సహాయకులు (జేఏ), ఒక టైపిస్టుకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. వారికి గురువారం జడ్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ వేణుగోపాలరావు, సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావులు ఉత్తర్వులు అందించారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగోన్నతులు పొందిన వారు నిబద్ధతతో పనిచేసి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. డిప్యూటీ సీఈవో జీఎస్ రామ్‌గోపాల్, పాలనాధికారి సుబ్రహ్మణ్యం, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీవీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నో బ్యాగ్ డే నిర్వహణకు నిధులు

ఉమ్మడి జిల్లాకు రూ.22.02 లక్షల కేటాయింపు

పామర్రు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో శనివారాలు నిర్వహించే నో బ్యాగ్‌డే నిర్వహణకు రాష్ట్ర సమగ్ర శిక్షా నుంచి నిధులు విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలోని 3,765 పాఠశాలలకు రూ.22.02 లక్షలు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నిధులను ఆయా పాఠశాలల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎంశ్రీ పథకం అమల్లో లేని పాఠశాలలకు ఈ నిధులిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలకు ఒక్కోదానికి రూ.500, ఉన్నత పాఠశాలలకు రూ.1000 చొప్పున ఇస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో చేతిపనులు, డిజైన్లు చేయడానికి, క్విజ్, కళలు, పాటల పోటీలు నిర్వహించడానికి ఖర్చు చేయాలి. ఉన్నత పాఠశాలల్లో మాక్ పార్లమెంటు నిర్వహణ, సృజనాత్మక వ్యక్తీకరణ పనులు, క్విజ్, కృత్యాధార కార్యక్రమాలు చేపట్టడానికి వినియోగించాలని తెలిపారు.

నిధుల వివరాలివీ..

జిల్లా	పాఠశాలలు	నిధులు (రూ.ల్లో)
తూర్పుగోదావరి	959	5,76,000
అంబేడ్కర్ కోనసీమ	1561	8,91,000
కాకినాడ	1,245	7,35,000

మార్చిలోగా ఎస్సీ వసతిగృహాల్లో ఆర్వో ప్లాంట్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మార్చిలోపు ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేస్తామని సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి గజాయుద్దీన్ తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలపై 'ఈనాడు' ఇటీవల ప్రచురితమైన కథనాలపై ఆయన స్పందించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 32 ఎస్సీ హాస్టళ్లలో 22 సొంత భవనాల్లో, 8 అద్దె భవనాల్లో ఉన్నాయన్నారు. వీటిలో ఎనిమిది శిథిలావస్థకు చేరగా కొత్త భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామన్నారు. వసతి గృహ సంక్షేమాధికారుల పోస్టులు ఆరు ఖాళీగా ఉన్నాయన్నారు.

రాజమహేంద్రవరం

13న జాతీయ లోక్ అదాలత్

కంబాలచెరువు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 13న నిర్వహించనున్నట్లు జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ సేవలు వేగంగా అందేలా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, రోడ్డు ప్రమాదాల కేసులు, బ్యాంకు, విద్యుత్తు, ఇతర ప్రీ-లిటిగేషన్ కేసులను తక్కువ సమయంలో తక్కువ వ్యయంతో పరిష్కరించుకోవచ్చన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

దేవీచౌక్, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 వాలంటీర్లు గురువారం పిడింగొయ్యి గ్రామంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి కాలుష్య నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి శ్రీరామ్‌పవన్, పాఠశాల హెచ్‌ఎం సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక ఆల్కట్‌గార్డెన్స్ వద్ద కాలువలో పూడిక పేరుకుపోయింది. - సుబ్బారావు

సమాధానం: సిబ్బందితో కాలువలో పూడిక తీయిస్తాం. - మున్సిపల్ ఆరోగ్యాధికారిణి, వినూత్న

సమస్య: బర్రెనగర్‌లో కాలువలో పూడిక తొలగించడం లేదు. - లక్ష్మి

- న్యూస్‌టుడే, టి.నగర్

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పోటీల్లో స్కేటింగ్ విభాగంలో ఇంటర్ విద్యార్థిని మహ్వష్ హనీఫా మెహ్రూజ్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల ప్రిన్సిపల్ రాఘవ కుమారి అన్నారు. డిసెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు కాకినాడలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అండర్-17 స్కేటింగ్ పోటీల్లో మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించిందన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సమీపంలో డిసెంబరు 24 నుంచి 30 వరకు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైందన్నారు. పీడీ సుధారాణి, ఎ.నాగు, వైస్ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి తదితరులు అభినందించారు.

విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపల్ తదితరులు

నిఘా నేత్రం.. అంతంత మాత్రం..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరంలో జీవిత నేరాలు పెరుగుతున్నాయి. అటు విశాఖ ఏజెన్సీ ఇటు మారేడుమిల్లి మధ్య అన్ని రకాల రవాణా మార్గాలకు అనుకూలంగా ఉండటంతో పలు నేరాలకు అనుకూలంగా మారింది. మరోవైపు గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఈ నేపథ్యంలో నగరంలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

కొంతమూరు గామన్ బ్రిడ్జి వద్ద సీసీ కెమెరా దుస్థితి

మరమ్మతులు మరిచి..

నగరంలో చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. 2015 పుష్కరాల సమయంలో అప్పటి ప్రభుత్వం 340 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. శివారు ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, గూడెం వద్ద వీటిని అమర్చారు. ప్రస్తుతం కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. వీటిని బాగు చేయడంలో యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది. నెలలో కనీసం ఆయా స్టేషన్ల పరిధిలో రోజుకు రెండు మూడు గొలుసు దొంగతనాలు, బైక్ చోరీలు జరుగుతున్నాయి. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కొంత మంది యువత దారి తప్పుతున్నారు. మరోవైపు బ్లేడ్ బ్యాచ్‌ల ఆగడాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఎక్కడెక్కడ అంటే..

గామన్ బ్రిడ్జి, ఎయిర్‌పోర్టు రోడ్డు, లాలాచెరువు, క్వారీ ఏరియా, ఆవ ప్రాంతం, కోటిపల్లి బస్టాండ్, రోడ్డు కం రైలు వంతెన, గోదావరి గట్టు ప్రాంతం తదితర చోట్ల బ్లేడ్‌బ్యాచ్‌లు తిష్ట వేస్తున్నాయి. ఎవరైనా ప్రతిఘటిస్తే బ్లేడ్‌తో దాడి చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో సీసీ కెమెరాలే కీలకంగా మారాయి.

పుష్కరాల నేపథ్యంలో..

2027 పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని నిఘా వ్యవస్థ మరింత బలోపేతం చేయాల్సి ఉంది. పుష్కరాల్లో ఏఐ టెక్నాలజీ వినియోగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని అంచనా వేసేందుకు అవకాశం ఉంటుంది. సుమారు వెయ్యి కెమెరాలు అవసరమని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కనీసం ఉన్నవాటిని బాగు చేయాల్సిన అవసరం ఉంది.

'మోగ్లీ' సరికొత్త ప్రేమ కథా చిత్రం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన 'మోగ్లీ' చిత్రం సరికొత్త ప్రేమకథా చిత్రమని కథానాయకుడు రోషన్ కనకాల తెలిపారు. చిత్ర ప్రచారంలో భాగంగా గురువారం నగరంలోని హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక సాధారణ యువకుడి పాత్రలో కనిపిస్తా.. ప్రేక్షకులను అలరించేందుకు తన వంతు కృషి చేశానన్నారు. చిత్ర విజయంపై నమ్మకంతో ఉన్నామన్నారు. కథానాయిక సాక్షి మాట్లాడుతూ ఇది తన తొలి చిత్రమని, ప్రేక్షకుల ఆదరణ కావాలన్నారు. కమెడియన్ హర్ష మాట్లాడుతూ సినిమాలో తన పాత్ర కీలకమన్నారు. డిసెంబరు 12న చిత్రం విడుదలవుతుందని చెప్పారు.

మాట్లాడుతున్న హీరో రోషన్ కనకాల

క్రీడాకారులతో నిర్వాహకులు

పకడ్బందీగా పుష్కర పనులు : ఎమ్మెల్యే గోరంట్ల

టి.నగర్, న్యూస్‌టుడే: పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని పకడ్బందీగా పనులు చేపట్టనున్నట్లు గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. గురువారం 16వ డివిజన్‌లో ధోబీ ఘాట్ ఆధునికీకరణకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి రజకుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వాసిరెడ్డి రాంబాబు, దాలిపర్తి వేమన, బొమ్మదేవర శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

మహిళలకు భరోసా కల్పించడమే లక్ష్యం: ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం వైద్యం: మహిళలపై దాడులను అరికట్టి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మహిళల కోసం ఏర్పాటు అవుతున్న వన్‌స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రూ.60 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో దీనిని నిర్మిస్తున్నామన్నారు. బాధిత మహిళలకు వైద్య, పోలీసు, న్యాయ సహాయంతోపాటు కౌన్సెలింగ్, తాత్కాలిక ఆశ్రయం కల్పించడానికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. భవనాన్ని త్వరలోనే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

వన్‌స్టాప్ కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రథమ, ఏలూరు సీఆర్ఆర్ ద్వితీయ, రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తృతీయ, కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాల నాల్గో స్థానంలో నిలిచాయని డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ జి.మోజెస్ తెలిపారు. మొత్తం 15 జట్లు పాల్గొన్నట్లు పీడీ బి.వి.నరసింహరాజు పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు ఆల్కాట్‌గార్డెన్స్, కన్నమ్మతల్లి గుడి వెనుక ప్రాంతం, కన్నాంబ వీధి, గోదావరి రోడ్డు, పోస్టాఫీసు వీధి, ఆశ్రమంవీధి, నారాయణవీధి, వేమనవీధి, శారదవీధి, త్రినాథ్‌వీధి, విజయలక్ష్మీవీధి, రైల్వేస్టేషన్‌రోడ్డు, గోకులవీధి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సాంకేతికత సాయంతో నేర నియంత్రణ : ఎస్పీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: సాంకేతికత ద్వారా జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని ఎస్పీ డి.నరసింహకిషోర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అయిదు వేల సీసీ కెమెరాలు, 17 డ్రోన్లతో నిరంతర నిఘా పెట్టి శాంతిభద్రతలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించామన్నారు. జూదం 399, కోడిపందేలు 242, మద్యం తాగి వాహనం నడిపినవారిపై 1,137, బహిరంగంగా మద్యం తాగిన 12,284 కేసులు నమోదు చేశామన్నారు. శాంతిభద్రతలకు సంబంధించి 317 మందిపై రౌడీ షీట్లు తెరిచామన్నారు.

కృత్రిమ మేధతోనే భవిత

- 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో కళాశాల యాజమాన్యం

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వీఎల్ నరసింహం మాట్లాడుతూ కృత్రిమ మేధతో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచమంతా ఏఐతోనే ముడిపడి ఉందన్నారు. కె.భాగ్యలక్ష్మి, పి.కల్యాణి సిరి (ద్వితీయ సంవత్సరం), పి.విశ్వాస్ వామన్ (ప్రథమ సంవత్సరం) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఎ.కోటేశ్వరరావు, వి.సత్యవాణి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రోశయ్యకు ఘన నివాళి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ తీగెల రాజా మాట్లాడుతూ నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడు రోశయ్య సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రతిపక్షాలు సైతం ఆయన రాజనీతిని అభినందించే రీతిలో మన్ననలు పొందిన నాయకుడన్నారు. క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న క్లబ్ ప్రతినిధులు

ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా?

గోకవరం నుంచి జగ్గంపేట వెళ్లే దారిలో కొత్తపల్లి దాటిన తరువాత బురదకాలువ వంతెనపై రోడ్డు దెబ్బతిని గొయ్యిలా మారింది. ఈ గుంతను నెలలు తరబడి పూడ్చకపోవడంతో వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించే క్రమంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపినా ప్రమాదం తప్పదు. మరమ్మతులు చేయాని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, గోకవరం

అధ్వానంగా కాలిబాట

రాజమహేంద్రవరం రోడ్డు, రైల్వే వంతెన కింద కాలిబాట కుంగి, పలకలు దెబ్బతిని నడిచేందుకు వీలు లేకుండా తయారైంది. గోదావరి బండ్ మీదుగా కోటిపల్లి బస్టాండ్ వైపు వెళ్లే మార్గంలో ఉన్న ఈ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ఇక్కడ మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

కుంగిన మ్యాన్‌హోల్

నగరంలో ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో ఒకటైన గంటాలమ్మ గుడి వీధిలో మ్యాన్‌హోల్ చుట్టూ రోడ్డు కుంగిపోయింది. రాత్రి సమయాల్లో చోదకులు దీనిని గమనించకపోతే ప్రమాదం బారిన పడతారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

స్తంభాన్ని తొలగించరూ..!

ఆర్యాపురంలోని అగ్ని మాపక కేంద్రం సమీపంలో పాఠశాల వద్ద వీధి మలుపులో విద్యుత్తు స్తంభానికి ఆసరాగా(సపోర్టుగా) ఉన్న మరో ఇనుప స్తంభం అడుగు భాగం పూర్తిగా తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉంది. అధికారులు స్పందించి స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పూడిక తీశారు.. వదిలేశారు..!

ఆర్యాపురం రెడ్డీలపేట జంక్షన్ వద్ద మురుగు కాలువల్లో పూడిక మట్టిని పారిశుద్ధ్య సిబ్బంది తీసి రోడ్డు పై గుట్టలుగా వేశారు. అక్కడ నుంచి తరలించకుండా అలాగే వదిలేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గట్టిగా వర్షం వస్తే ఆ మట్టి మళ్లీ డ్రైనేజీల్లోకి వెళ్లే అవకాశం ఉందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి గుట్టలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

అక్రమ నిర్మాణాల తొలగింపు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అనుమతి లేకుండా చేపట్టిన కట్టడాలను నగరపాలక సంస్థ యంత్రాంగం కూల్చివేసింది. గురువారం మోరంపూడి జంక్షన్ వద్ద అక్రమ నిర్మాణాన్ని గుర్తించి యంత్రాలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు మాట్లాడుతూ అనధికారికంగా నిర్మించిన కట్టడాలపై నిర్వహించిన సర్వే ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు అమలు చేస్తున్న బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనధికార కట్టడాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

'ప్రభుత్వ మిగులు భూములు పేదలకు పంచాలి'

వి.ఎల్.పురం: జిల్లాలోని ప్రభుత్వ మిగులు భూములను నిరుపేదలు, వ్యవసాయ కూలీలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.మధు డిమాండ్ చేశారు. ఏలూరులో ఈ నెల 13న జరగనున్న భూపోరాట సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వేలాది ఎకరాల్లోని ప్రభుత్వ మిగులు భూములు భూస్వాముల వద్ద ఉండిపోయాయని, వాటిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఏలూరులో జరిగే భూపోరాట సదస్సుకు జిల్లా నుంచి అధిక సంఖలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, లావణ్య, రామ్‌ప్రసాద్‌రెడ్డి, రమణ, వెంకటేశ్వరరావు, దుర్గమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

భూపోరాట సదస్సు ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

అసంక్రమిత వ్యాధుల సర్వేపై శిక్షణ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: జిల్లాలో అసంక్రమిత వ్యాధుల నివారణకు పీఎల్ఏ- ఎన్‌సీడీ అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఓ ప్రైవేటు సమావేశ మందిరంలో జిల్లా ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డా.హరిశ్చంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నూరా రాష్ట్ర, జిల్లా వైద్య బృందాలైన డా.రేష్మ, సందీప్‌లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కొంతమూరులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షణ్ముఖ పీఠం పీఠాధిపతి స్కంద స్వామి నిర్వహణలో స్వామివారి కల్యాణ వైభవంగా జరిగింది. గురువారం షష్ఠి మహోత్సవాల్లో భాగంగా గణపతి హోమం, దత్తహోమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య దేవేరీ సమేత స్వామివారి కల్యాణ వేడుక కనుల పండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు.

కల్యాణ వేడుకలో దేవతామూర్తులు

ఘనంగా దత్త జయంతి

ఏవీఏ రోడ్డు: వి.ఎల్ పురం ఆల్ బ్యాంక్ కాలనీలోని శ్రీ మహాగురుస్థాన్‌లో దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే గణపతి, కాలభైరవ, జయదుర్గా పరమేశ్వరిమూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయిబాబాకు సుప్రభాత సేవ చేసి, కాగడా హారతి ఇచ్చారు. అనంతరం పుష్పయాగం నిర్వహించారు.

అమ్మవారికి అభిషేకాలు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : వీరభద్రాపురం ప్రాంతంలోని కనక మహాలక్ష్మీవారికి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు షణ్ముకరావు, లోకేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

టి.నగర్: మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయడానికి ప్రజాప్రతినిధులు స్థల పరిశీలన చేశారు. గురువారం సాయంత్రం జాగృతి బ్లడ్ బ్యాంక్ సెంటర్ వద్ద స్థలాన్ని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తదితరులు కలిసి పరిశీలన చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలనలో మంత్రి కందుల దుర్గేష్, కూటమి నాయకులు

చరవాణులకు దూరంగా ఉండాలి

కొంతమూరు, న్యూస్‌టుడే: సత్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రేడు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ట్రస్ట్ ఛైర్మన్ తమ్మారవి మాట్లాడుతూ విద్యార్థులు తెల్లవారుజామునే నిద్ర లేచి చదువుకోవాలని, మొబైల్‌కి దూరంగా ఉండాలని కోరారు. వృత్తి ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా, అందరూ తమకు ఇష్టమైన రంగాల్లో రాణించాలని అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్లు వి.సత్యనారాయణ, ఎం.త్రినాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఆర్.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన ఆహ్లాదం..!

కాలనీ సమస్యలు

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్: నగరంలోని శారదానగర్ శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ పార్కులో సమస్యలు తాండవిస్తున్నాయి. ఈ ప్రాంతంలో సుమారు 250 గృహాలున్నాయి. రోజు 150 మందికి పైగా ఉద్యానానికి వస్తుంటారు. కొన్నేళ్లుగా పార్కును నగరపాలక సంస్థ పట్టించుకోకపోవటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు ఆడుకునే జారుడుబల్ల సగం ముక్క విరిగి పక్కన పడిపోగా, అప్ అండ్ డౌన్ బల్లలు పనిచేయటం లేదు. చెత్త బుట్టలు తిరగేసి ఉన్నాయి. వాకింగ్ ట్రాక్‌లో పూర్తిగా వర్షానికి కొట్టుకొచ్చిన మట్టి ఉండటం వల్ల నడిచేటప్పుడు పిల్లలు జారిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

చెత్తబుట్టలు ఇలా..

శారదానగర్‌లోని మంగళంపల్లి బాలమురళీకృష్ణ పార్కులో జారుడుబల్ల ఇలా..

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి డీడీవోలు

రాజానగరం: పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి డీడీవోలను ప్రవేశపెట్టినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. లాలాచెరువులో గురువారం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ వ్యవస్థ అమలుతో డీఎల్‌పీవో, ఉపాధి హామీ నరేగా అధికారులు, సచివాలయ సిబ్బంది ఒకేచోట పనిచేయడం ద్వారా పరిపాలనలో వేగం, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పనుల నిమిత్తం మండలస్థాయిలో ఎంపీడీవోను సంప్రదించాల్సి వచ్చేదని ఇకపై డివిజన్ స్థాయిలోనే సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా జరిగే పనులను పర్యవేక్షించడానికి ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. లోపాలను తక్షణమే పరిష్కరించేలా ఈ కార్యాలయాలు వారధిలా పనిచేస్తాయన్నారు.

సుమధుర గాత్రం ఘంటసాల సొంతం

కడియం: సుమధుర కంఠం ఘంటసాల సొంతమని ఆయన అభిమాన సంఘం అధ్యక్షుడు ప్రత్తిపాటి నల్లరాజు కొనియాడారు. వేమగిరిలో ఘంటసాల జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ధవళేశ్వరం: తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్రవేసిన ఘంటసాల చిరస్మరణీయుడని తెలుగు విశ్వవిద్యాలయం వీసీ మునిరత్నంనాయుడు అన్నారు. ధవళేశ్వరం జలవనరులశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కులో విగ్రహానికి నివాళి అర్పించారు.

CHANGE OF NAME

I, V R NAGALAKSHMI NETHI D/o. VEERA VENKATA SATYA NARAYANA MURTHY NETHI D.No: 6-11-6/2, Shivalayam Street, T.Nagar, Rajamahendravaram (Urban), E.G.Dt, A.P- 533101, I have changed my Name from CHERUKUMILLI VENKATA RAMA NAGALAKSHMI (Old Name) to V R NAGALAKSHMI NETHI (New Name). Henceforth I am being called V R NAGALAKSHMI NETHI W/o Venkata Ramana Ratnakumar Cherukumilli, for all purposes.

CHANGE OF NAME

I METTAPANTA GANGADEVI D/o ARAVA SURYANARAYANA D.No: - 20-1-1/1 6, Thumm - alova, Rajamahendravaram (Urban), E.G.Dt, A.P.- 533 101, I have changed my Name from ARAVA GANGADEVI (Old Name) to METTAPANTA GANGADEVI (New Name). Henceforth I am being called METTAPANTA GANGADEVI W/o Mettapanta Siva Sankar Prasad, for all purposes.

లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

కొజ్జా వరకు ఆదిలక్ష్మి పేరుతో ఉన్న లింకు డాక్యుమెంట్ నెం.288/1987 కలదు. వాటిని Xerox నిమిత్తం ఆనంద్‌నగర్‌లో మా ఇంటి వద్ద నుండి (D.No.65-10-16, ఆనంద్‌నగర్ 2వ వీధి రాజమండ్రి) పేపర్ మిల్లు సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు తెచ్చి ఇచ్చిన తగిన పారితోషికం ఇవ్వబడును.

మేడబోయిన సునీల్ కుమార్ 90598 82093

CHANGE OF NAME

I, the undersigned PENDURTHI PURNA CHANDRA RAO etc., called Purna Chandra Rao, S/o Suryanarayana, Resident of D.No.3-176/b, Sanjay Nagar, Church Road, Katheru, Rajamahendravaram Rural-533105 solemnly declare. That for and on behalf of myself and my remitter issue wholly renounce/relinquish and abandon the use of my former name of PURNA CHANDRA RAO (Old Name) Changed to PENDURTHI PURNA CHANDRA RAO (New Name) and so that I and my remitter issue may hereafter be called, known, and distinguished not by my former name, but assumed name of PENDURTHI PURNA CHANDRA RAO.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

13న జాతీయ లోక్ అదాలత్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ సేవలు వేగంగా అందేలా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, రోడ్డు ప్రమాదాల కేసులు, బ్యాంకు, విద్యుత్తు, ఇతర ప్రీ-లిటిగేషన్ కేసులను తక్కువ సమయంలో తక్కువ వ్యయంతో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో అన్ని కోర్టుల్లో ఒకేసారి లోక్‌అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

విద్యార్థులు లక్ష్యాలు చేరుకోవాలి

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు టి.వాసు సి.పి.రెడ్డి సూచించారు. దివాన్‌చెరువులోని వీజీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం జరిగిన సమావేశంలో విద్యార్థులకు కెరియర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను పొందాలన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యా ప్రయాణానికి బలమైన పునాది ఏర్పాటు చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637
ఉ. 10 - మ. 1

దయనీయంగా వడిశలేరు రోడ్డు

సమస్య: ఏడీబీ రోడ్డు నుంచి వడిశలేరు వరకు రోడ్డును తవ్వేసి నెలలు గడుస్తున్నా నిర్మాణం మొదలుపెట్టలేదు. రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ రోడ్డు త్వరగా నిర్మించాలి. - వీరన్న, వడిశలేరు

సమాధానం: ఈ రోడ్డుని 5 మీటర్ల వెడల్పుతో నిర్మించాల్సి ఉంది. ఇది ప్రధానమైన రోడ్డు కావడంతో 7.5 మీటర్ల వెడల్పు కావాలని కొందరు కోరడంతో ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాం. త్వరలో కొలిక్కి వస్తుంది. - కె.శ్రీనివాసరావు, జేఈ, పంచాయతీరాజ్, రంగంపేట

చెత్తను తొలగించండి

మోరంపూడి: శాటిలైట్ సిటీ సీ బ్లాక్‌లో పాఠశాల పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. ఆ వ్యర్థాలను తినటానికి వచ్చే జంతువులు అటుగా వెళుతున్న విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలి.- శంకర్రావు, స్థానికుడు.

పరిష్కారం: సిబ్బందిని పంపి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - టి.కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, శాటిలైట్ సిటీ

– న్యూస్‌టుడే, రంగంపేట

వంతెన పనులు చకచకా

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై దివాన్‌చెరువు వద్ద సుమారు రూ.326 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పై వంతెన పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. దివాన్‌చెరువు వద్ద జాతీయ రహదారిపై 2.55 కి.మీ. దూరం దీనిని నిర్మించనున్నారు. ఏ మేరకు స్థలం సేకరించనున్నది రహదారి పక్కనున్న గృహాలు, వాణిజ్య సముదాయాలు, దుకాణాలకు మార్కింగ్ ఇచ్చారు. స్థలాలు కోల్పోతున్న యజమానులకు నష్ట పరిహారం కూడా చెల్లించారు. ఆ తర్వాత మరింత పరిధి పెంచారు. ఆ మేరకు మే నెలలో మార్కింగ్ ఇచ్చారు. స్థల సేకరణలో భాగంగా భవనాలు, ఇతరత్రా కట్టడాలు తొలగిస్తున్నారు.

దివాన్‌చెరువులో విస్తరణ పనుల్లో భవనాలు తొలగింపు

వారి పరిస్థితిపై సందిగ్ధం..

ముందు వేసిన మార్కింగ్ వరకే పరిహారం ఇచ్చారని, ఆ తర్వాత వారికి పరిహారం ఇచ్చిన తర్వాత కట్టడాలు తొలగించాలని సంబంధిత భూ యజమానులు అడ్డుచెప్పడంతో కొంతమేర పనులు నిలిచాయి. భూయజమానులు కలెక్టర్, ఆర్డీవోకు తమ సమస్యలు వివరించారు. ఆర్డీవో కృష్ణనాయక్ భూయజమానుల విజ్ఞప్తి మేరకు సర్వేయర్లతో మరోసారి కొలతలు వేయించారు. దీనిపై స్పష్టత రాకపోవడంతో సీనియర్ సర్వేయర్లతో ఓ బృందాన్ని నియమించింది. వాస్తవిక నివేదికను ఇవ్వాలని ఆర్డీవో ఆదేశించారు.

కాలయాపన లేకుండా..

సీనియర్ సర్వేల బృందం ఓసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. మరోవైపు ఎన్‌హెచ్ఏఐ అధికారులు తమ పరిధిలో పనులు చేస్తున్నారు. యజమానులు సమ్మతించి, అప్పగించిన భాగాలలో విస్తరణ పనులు నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులుగా హైవేకు ఇరువైపులా మొదటి మార్కింగ్ మేరకు చెట్లు, కట్టడాలు తొలగించే పనిలో పడ్డారు.

పుష్కరాల నాటికి అయ్యేలా..

2027లో రానున్న గోదావరి పుష్కరాలనాటికి దివాన్‌చెరువు వద్ద పైవంతెనను ప్రజలకు అందుబాటులో తెచ్చే లక్ష్యంతో పనులు చేపడుతున్నాం. మొదటి మార్కింగ్ వరకు కట్టడాలు, ఇతరత్రా తొలగింపజేస్తున్నాం. వంతెన పొడవు 1.83 కి.మీ, మొత్తంగా 2.55 కి.మీ ఉంటుంది. ఆరు వరుసల రహదారి వెడల్పు 29 మీటర్లు, మొత్తం 38 స్తంభాలు ఉంటాయి. తొలుత సర్వీసు రోడ్డు పనులు ప్రారంభిస్తాం. - బి.కృష్ణమూర్తి, పీడీ, ఎన్‌హెచ్ఏఐ

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి డీడీవోలు

రాజానగరం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి డీడీవోలను ప్రవేశపెట్టినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. లాలాచెరువులో గురువారం కార్యాలయాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఈ వ్యవస్థ అమలుతో డీఎల్‌పీవో, ఉపాధిహామీ పథకం అధికారులు, సచివాలయ సిబ్బంది ఒకేచోట పనిచేయడం ద్వారా పరిపాలనలో వేగం, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పనుల నిమిత్తం మండలస్థాయిలో ఎంపీడీవోను సంప్రదించాల్సి వచ్చేదని ఇకపై డివిజన్ స్థాయిలోనే సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా జరిగే పనులను పర్యవేక్షించడానికి ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. సచివాలయాల పనితీరును విశ్లేషించి లోపాలను [illegible] పరిష్కరించాలన్నారు. ● అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చాలాకాలం తర్వాత పంచాయతీరాజ్‌లో క్రమబద్ధీకరణ జరుగుతోందన్నారు. భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసినందుకు ఈఈ బి.వెంకటగిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు తమ్మిరెడ్డి శ్రీనివాస్‌బాబు, అసిస్టెంట్ ఇంజినీరు వేచర్ల అవినాష్, పంచాయతీ కార్యదర్శి చదలవాడ మురళీని కలెక్టర్ అభినందించారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి.శాంతమణి, డివిజనల్ అభివృద్ధి అధికారి పి.వీణాదేవి, డివిజనల్ గ్రామ పంచాయతీ అధికారి ఎం.నాగలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.వి.రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

బిక్కవోలు, న్యూస్‌టుడే: దత్తాత్రేయ జయంతిని బలభద్రపురం ఆంధ్రా శిర్డీసాయి మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, దత్తాత్రేయహోమం, ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రబిల్వార్చన 11 రకాల ద్రవాలతో అభిషేకాలు నిర్వహించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్‌వీవీకే పురుషోత్తమరెడ్డి, అనసూయ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనపర్తి గ్రామీణం : దత్తాత్రేయ జయంతి సందర్భంగా కొత్తూరులోని పీఠంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం దత్తక్షేత్రం నుంచి అనపర్తి దత్త పాదుకలను తీసుకువచ్చారు. భక్తులు పాదుకలను దర్శించుకున్నారు. దత్తగురుస్వామి మల్లిడి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజలందుకున్న దత్తాత్రేయుడు

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

కొంతమూరు, న్యూస్‌టుడే: కొంతమూరులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షణ్ముఖ పీఠం పీఠాధిపతి స్కంద స్వామి నిర్వహణలో స్వామివారి కల్యాణ వైభవంగా జరిగింది. గురువారం షష్ఠి మహోత్సవాల్లో భాగంగా గణపతి హోమం, దత్త హోమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య దేవేరీ సమేత స్వామివారి కల్యాణ వేడుక కనుల పండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు.

కల్యాణ వేడుకలో శతమానం చూపిస్తున్న వేద పండితులు

పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది పట్టించుకోవట్లేదు

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సక్రమంగా వైద్యం అందించకపోయినా, మందులు సక్రమంగా పంపిణీ చేయకపోయినా ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. అనపర్తి మండలం రామవరంలోని పీహెచ్‌సీని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లిన 20 నిమిషాల వరకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఓపీ తక్కువ ఉండడంపై వైద్యురాలు డా.మీనాక్షీదేవిపై మండిపడ్డారు. కొన్నిరోజులుగా ఆసుపత్రిలో వైద్య సేవలు సరిగా లేవని, మందులు, పరీక్షలు జరగట్లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై కలెక్టర్‌కు, డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

రామవరంలో వైద్యురాలిని నిలదీస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

ఆసుపత్రిలో ఉన్నారన్నారు. డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్తే అంతా సక్రమంగా ఉందని చెబుతున్నారన్నారు. సర్పంచి గంగాభవాని, కూటమి నాయకులు గోపాలకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పేలవంగా వైద్యఆరోగ్యశాఖ పనితీరు..

అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జిల్లాస్థాయిలో వైద్యఆరోగ్యశాఖ పనితీరు పేలవంగా ఉందన్నారు. సమస్యలు పట్టించుకునేందుకు ఉన్నతాధికారులకు తీరికలేదన్నారు. దివ్యాంగులకు తప్పుడు ధ్రువీకరణపత్రాలు ఇచ్చారని, దీనిపై ఫిర్యాదు చేసినా చర్యలు లేవన్నారు. తప్పులు సరిదిద్దుకోవడం మాని సమర్థించుకోవడం గర్హనీయమన్నారు. సమస్యను వైద్యఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. 16 మందికి అయిదుగురే

పరిశీలించిన డీపీఎంవో..

ఎమ్మెల్యే నల్లమిల్లి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఆదేశాలతో డీపీఎంవో డా.శ్రీవల్లి పీహెచ్‌సీని సందర్శించారు. రికార్డులను, ఓపీ పుస్తకాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన తదితర విధులతో వైద్యులు అందుబాటులో ఉండట్లేదన్నారు. అందువల్లే ఓపీ తక్కువగా ఉందన్నారు. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేయొద్దని ఓపీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు.

కెరియర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

కొంతమూరు, న్యూస్‌టుడే: సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రేడు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ట్రస్ట్ ఛైర్మన్ తమ్మారవి మాట్లాడుతూ విద్యార్థులు తెల్లవారుజామునే నిద్ర లేచి చదువుకోవాలని, మొబైల్‌కి దూరంగా ఉండాలని కోరారు. వృత్తి ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా, అందరూ తమకు ఇష్టమైన రంగాల్లో రాణించాలని అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్లు వి.సత్యనారాయణ, ఎం.త్రినాథ్ పాఠశాల ప్రధానోపధ్యాయులు సాయిబాబా, ఆర్.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు

బిక్కవోలు: అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు కొంకుదురు వైద్యాధికారి విజయలక్ష్మి తెలిపారు. కొంకుదురులో సచివాలయం 1 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఎత్తు, బరువు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లల్లో ఏమైనా సమస్యలుంటే డైస్ సెంటరుకు రిఫర్ చేస్తామన్నారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ ఏసిడ్ మాత్రలు పంపిణీ చేశామన్నారు.

ఐరన్ ఫోలిక్ ఏసిడ్ మాత్రలు వేస్తున్న వైద్య బృందం

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

రాజానగరం, న్యూస్‌టుడే: జనరల్ ఫిజియోథెరపిస్టులు స్పెషలైజ్డ్ ఫిజియోథెరపిస్టులుగా నైపుణ్యాలను పెంచుకోవాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ఫిజియోథెరపిస్ట్స్ (ఏఐపీ) ఉపాధ్యక్షుడు డా.ఎ.సురేష్‌బాబు రెడ్డి సూచించారు. జీఎస్ఎల్‌లో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మందులు వాడకుండా కేవలం చేతులతో రోగులకు నొప్పి తొలగించే హీలింగ్ హ్యాండ్ ఫిజియోథెరపీలో నైపుణ్యం సంపాదించాలన్నారు. విద్యా సంస్థల ఛైర్మన్ డా.గన్ని భాస్కరరావు, ప్రిన్సిపల్స్ డా.చతుర్వేది, డా.అప్పారావు, డా.వి.ఎస్.గురునాథం తదితరులు మాట్లాడారు. అనంతరం కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు.

కోర్సు పూర్తి చేసిన విద్యార్థికి పట్టా అందజేస్తున్న డా.సురేష్‌బాబు రెడ్డి

కోర్సుల్లో మార్పులు..

ఫిజియోథెరపీ కోర్సుల్లో మార్పులు రానున్నాయని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ఫిజియోథెరపిస్ట్స్ (ఏఐపీ) ఉపాధ్యక్షుడు డా.ఎ.సురేష్‌బాబు రెడ్డి తెలిపారు. జీఎస్ఎల్ వైద్య కళాశాలలో గురువారం ఆయన మాట్లాడుతూ కోర్సులో ప్రవేశానికి 2026-27 సంవత్సరం నుంచి తప్పనిసరిగా నీట్ పరీక్షలో అర్హత సాధించాలన్నారు. ఈ కోర్సుకు దేశమంతా ఒకే సిలబస్ ఉంటుందన్నారు. నాలుగేళ్ల కోర్సు అయిదేళ్లకు పెరుగుతుందన్నారు.

ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా?

గోకవరం నుంచి జగ్గంపేట వెళ్లే దారిలో కొత్తపల్లి దాటిన తరువాత బురదకాలువ వంతెనపై రోడ్డు దెబ్బతిని గొయ్యిలా మారింది. ఈ గుంతను నెలలు తరబడి పూడ్చకపోవడంతో వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించే క్రమంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపినా ప్రమాదం తప్పదు. మరమ్మతులు చేయాని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, గోకవరం

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

ధవళేశ్వరం: తన పాటలతో తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్రవేసిన ఘంటసాల చిరస్మరణీయుడని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. ఘంటసాల 103వ జయంతి సందర్భంగా రాకా సాంస్కృతి సంస్థ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ధవళేశ్వరం జలవనరులశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కులో విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వేల పాటలు పాడిన ఆయన తెలుగు వారిని మైమరపించి, భగవద్గీత గానం చేసే ప్రతి ఇంటా నిత్యం అస్వాదించేలా చేశారన్నారు. రాకా కార్యదర్శి జి.వి.రమణ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు, ఆదాయపు పన్నుశాఖ విశ్రాంత కమిషనర్ తిరుమల కుమార్, పసుమర్తి శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ మునిరత్నంనాయుడు

కడియం: సుమధుర కంఠం ఘంటసాల సొంతమని ఆయన అభిమాన సంఘ అధ్యక్షుడు ప్రత్తిపాటి నల్లరాజు కొనియాడారు. వేమగిరిలో ఘంటసాల జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సాయిరామ్ ఆటోయూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

కోరుకొండ, న్యూస్‌టుడే: రోగులకు వారి మూలాలతో సహా రోగాన్ని పోగొట్టేది హోమియో వైద్యం అని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. స్థానిక రెడ్డి పంతుల సత్రంలో భాజపా సీనియరు నాయకుడు ఏపీఆర్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం గ్రామ సేవా యజ్ఞం పేరుతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సోము వీర్రాజు మాట్లాడుతూ తాను కూడా హోమియోపతిని వాడుతున్నానన్నారు. వైద్యుడు శ్రీకాంత్ వారంలో కొన్ని రోజులు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారని కొనియాడారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మండల అధ్యక్షుడు అడపా సుధీర్‌కుమార్, సర్పంచి కర్రి లక్ష్మీసరోజ, కర్రి వీరగణేష్, మోది సత్తిబాబు, పసుపులేటి బాపిరాజు, తగరంపూడి గణపతి, పచ్చారి నరసింహమూర్తి పాల్గొన్నారు.

హోమియో వైద్య పరీక్ష చేయించుకుంటున్న సోము వీర్రాజు

సాంకేతికత సాయంతో నేర నియంత్రణ : ఎస్పీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: సాంకేతికత ద్వారా జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని ఎస్పీ డి.నరసింహకిషోర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అయిదు వేల సీసీ కెమెరాలు, 17 డ్రోన్లతో నిరంతర నిఘా పెట్టి శాంతిభద్రతలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించామన్నారు. జూదం 399, కోడిపందేలు 242, మద్యం తాగి వాహనం నడిపినవారిపై 1,137, బహిరంగంగా మద్యం తాగిన 12,284 కేసులు నమోదు చేశామన్నారు. శాంతిభద్రతలకు సంబంధించి 317 మందిపై రౌడీ షీట్లు తెరిచామన్నారు.

అదృశ్యమైన బాలిక మృతి

సీతానగరం (కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన సాత్విక మల్లి(13) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్ఐ డి.రాంకుమార్ తెలిపారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి సాత్విక కనిపించట్లేదని పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మూడు రోజుల తరువాత గోదావరిలో శవమై తేలింది. మృతదేహాన్ని శవపంచనామాకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేస్తున్నామని ఎస్ఐ డి.రాంకుమార్ తెలిపారు.

విద్యతోపాటు సమాజ సేవ చేయాలి

బొమ్మూరు (హుకుంపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవ కూడా చేయాలని తెదేపా రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డా.గోరంట్ల రవిరామ్ కిరణ్ అన్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌సీసీ సేవా శిబిరం ముగింపు కార్యక్రమం హుకుంపేట పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైద్యం, సీజనల్ వ్యాధులుపై అవగాహన కల్పించిన ఎన్‌సీసీ విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.రామచంద్ర, ఆర్ట్స్ ప్రోగ్రాం అధికారి కె.సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సీసీ ద్వారా సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు చేయవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు సేవా ధ్రువపత్రాలు అందజేశారు. గ్రామ కమిటీ ప్రెసిడెంట్ దుడ్డుపూడి రమేష్, సొసైటీ అధ్యక్షుడు బొప్పన శ్రీనివాస్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ హిమబిందు, గారపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ధ్రువపత్రాలతో విద్యార్థులు

బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

భీమవరం పట్టణం: నన్నయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రథమ, ఏలూరు సీఆర్ఆర్ ద్వితీయ, రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తృతీయ, కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాల నాల్గో స్థానంలో నిలిచాయని డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ జి.మోజెస్ తెలిపారు.

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యసిబ్బంది

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: జిల్లాలో అసంక్రమిత వ్యాధుల నివారణకు పీఎల్ఏ-ఎన్‌సీడీ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో జిల్లా ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డా.హరిశ్చంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నూరా రాష్ట్ర, జిల్లా వైద్య బృందాలైన డా.రేష్మ, సందీప్‌లతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైపర్‌టెన్షన్, డయాబెటిస్, నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పీఎల్ఏ-ఎన్‌సీడీపై అవగాహన, నివారణ చర్యలను గ్రామస్థాయిలో విస్తరించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని డీఎంహెచ్‌వో అన్నారు.

నిఘా నేత్రం.. అంతంత మాత్రం..!

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరంలో ఇటీవల నేరాలు పెరుగుతున్నాయి. అటు విశాఖ ఏజెన్సీ, ఇటు మారేడుమిల్లికి మధ్య అన్ని రకాల రవాణా మార్గాలకు అనుకూలంగా ఉండటంతో మావోయిస్టు కదలికలకు అనుకూలంగా మారింది. మరోవైపు గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో నగరంలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

కొంతమూరు గామన్ బ్రిడ్జి వద్ద సీసీ కెమెరాల దుస్థితి

మరమ్మతులు మరిచి..

నగరంలో చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. 2015 పుష్కరాల సమయంలో అప్పటి ప్రభుత్వం 340 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. శివారు ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రహదారుల వద్ద వీటిని అమర్చారు. ప్రస్తుతం కొన్ని మరమ్మతుకు గురయ్యాయి. వీటిని బాగు చేయడంలో యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది. నెలలో కనీసం ఆయా స్టేషన్ల పరిధిలో రోజుకు రెండు మూడు గొలుసు దొంగతనాలు, బైక్ చోరీలు జరుగుతున్నాయి. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కొంత మంది యువత దారి తప్పుతున్నారు. మరోవైపు బ్లేడ్ బ్యాచ్‌ల ఆగడాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఎక్కడెక్కడ అంటే..

గామన్ బ్రిడ్జి, ఎయిర్‌పోర్టు రోడ్డు, లాలాచెరువు, క్వారీ ఏరియా, ఆవ ప్రాంతం, కోటిపల్లి బస్టాండ్ , రోడ్డు కం రైలు వంతెన , గోదావరి గట్టు ప్రాంతం తదితర చోట్ల బ్లేడ్‌బ్యాచ్‌లు తిష్ఠ వేస్తున్నాయి. ఎవరైనా ప్రతిఘటిస్తే బ్లేడ్‌లతో దాడి చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో సీసీ కెమెరాలు కీలకంగా మారతాయి.

పుష్కరాల నేపథ్యంలో..

2027 పుష్కరాలకు దృష్టిలో పెట్టుకొని నిఘా వ్యవస్థ మరింత బలోపేతం చేయాల్సి ఉంది. పుష్కరాల్లో ఏఐ టెక్నాలజీ వినియోగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని అంచనా వేసేందుకు అవకాశం ఉంటుంది. సుమారు వెయ్యి కెమెరాలు అవసరమని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కనీసం ఉన్నవాటిని బాగు చేయాల్సిన అవసరం ఉంది.

ఆక్రమణలపై సర్వే

అనపర్తి గ్రామీణం: ఎండీవో కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా అనపర్తిలో ప్రభుత్వ భూములను ఆక్రమించి దుర్వినియోగం చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై గురువారం చర్యలు చేపట్టారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీకాంత్‌రెడ్డి, రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది, సర్వేయర్‌తో కలిసి గాంధీనగర్‌లోని యూనియన్ బ్యాంక్ వీధి, పాతవూరులోని చినబాపనమ్మ ఆలయం వద్ద సర్వే చేపట్టారు. గ్రామకంఠంలో జిరాయితీగా లేకుండా ఉన్న భూములను కొలతలు వేస్తున్నామన్నారు. సర్వే చేపట్టి ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

బహిరంగ వేలం

తేది: 05-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP16TG1997	TATA LPT 3118 CUMMINS FBT	2014

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి, 0883-2465088, 98499 81384

CHANGE OF NAME

I, the undersigned PENDURTHI PURNA CHANDRA RAO etc., called Purna Chandra Rao, S/o Suryanarayana, Resident of D.No.3-176/b, Sanjay Nagar, Church Road, Katheru, Rajamahendravaram Rural-533105 solemnly declare. That for and on behalf of myself and my remitter issue wholly renounce/relinquish and abandon the use of my former name of PURNA CHANDRA RAO (Old Name) Changed to PENDURTHI PURNA CHANDRA RAO (New Name) and so that I and my remitter issue may hereafter be called, known, and distinguished not by my former name, but assumed name of PENDURTHI PURNA CHANDRA RAO.

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలు ముస్తాబు

ఉండ్రాజవరం: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గురువారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహణకు పాఠశాలల్లో ఏర్పాట్లు చేశారు. మామిడి తోరణాలు, రంగులతో ప్రాంగణాలను తీర్చిదిద్దారు. సరస్వతీదేవి మందిరాలను అలంకరించారు. వేదికలను సిద్ధం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

తాడిపర్రు ఉన్నత పాఠశాలలో పనులు

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు

నల్లజర్ల: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోతవరం ప్రభుత్వ సుస్తి వైద్యాధికారిణి సీహెచ్.శైలజ తెలిపారు. ఈ వ్యాధిపై ఆసుపత్రి వద్ద గురువారం అవగాహన కల్పించారు. నల్లిపురుగులా ఉండే కీటకం కుడితే ఈ వ్యాధి సోకుతుందన్నారు. కుట్టిన చోట ఎర్రటి మచ్చ కనిపిస్తుందన్నారు. పొలాలు, తోటలు, గుబురు చెట్లు ఉన్న ప్రదేశాలకు వెళ్లే వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. పొడవు చేతుల దుస్తులు, ప్యాంట్లు వేసుకోవడం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం వల్ల కీటకం కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చునని సూచించారు. జ్వరం లేదా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
ఉ. 10 - మ. 1 | నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

వీధి దీపాలు వెలగక ఇక్కట్లు..

సమస్య: చాగల్లులోని రంగారావుగారి వీధిలోని దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - మహాలక్ష్మి, చాగల్లు

సమాధానం: వీధి దీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. - ఎం.డి.మహబూబ్ అలీ, కార్యదర్శి

- న్యూస్‌టుడే, చాగల్లు

స్పందనకు పందనం

మురుగుకాలువ శుభ్రం

తాళ్లపూడి: మండలంలోని గజ్జరం బీసీ ఏరియాలో డ్రెయిన్‌లో వ్యర్థాలు చేరి మురుగు పారడం లేదు. దుర్వాసన వస్తుండడంతోపాటు దోమలు పెరిగిపోతున్నాయని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను సర్పంచి గండి రాంబాబు, కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి కార్మికులతో కాలువలో వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించారు.

బిరడా బిగించారు..

తాళ్లపూడి: మండలంలోని గజ్జరం జడ్పీ ఉన్నత పాఠశాలలో కొళాయికి బిరడా ఏర్పాటు చేసి తాగునీటి వృథా అరికట్టారు. గతంలో బిరడా లేక తాగునీరు వృథా కావడంతోపాటు పరిసరాలు అధ్వానంగా మారేవి. ఈ సమస్యను ప్రధానోపాధ్యాయుడు మోహన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి కొళాయికి బిరడా ఏర్పాటు చేశారు.

బడి పండగకు రారండోయ్..!

నేడు మెగా పీటీఎం సమావేశం

న్యూస్‌టుడే, గోపాలపురం, కొవ్వూరు పట్టణం

గత వైకాపా ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. తగిన ప్రణాళిక లేకుండా ఆంగ్ల మాధ్యమం అమలు, పాఠశాలల విలీనం వంటి చర్యలు చేపట్టడంతో గందరగోళం తలెత్తింది. విద్యా ప్రమాణాలు సైతం దిగజారాయి. తదుపరి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బడులకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించింది. దానిలో భాగంగా కళాశాలలు, పాఠశాలల్లో స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేలా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్(పీటీఎం)లకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు సమావేశాలు పూర్తయ్యాయి. సత్ఫలితాలు రావడంతో మరింత ఉత్సాహంతో శుక్రవారం మూడో సమావేశం నిర్వహణకు సిద్ధమయ్యారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉండేలా సమావేశాలు నిర్వహించి చిన్నారుల చదువులు, ప్రవర్తన, భవిష్యత్తు కోసం ఇంకేం చేయాలనే అంశాలపై చర్చించనున్నారు. గత ఏడాది డిసెంబరు 7న, ఈ ఏడాది జులై 9న సమావేశాలు నిర్వహించి చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. వాటిలో సుమారు 85 శాతం వరకు సరిపడా పుస్తకాలు, క్రీడా సామగ్రి, ఆవరణలు శుభ్రం, విద్యుత్తు సౌకర్యం, సీసీ కెమెరాలు, శుద్ధి చేసిన తాగునీరు వంటి తక్షణ అవసరాలు పూర్తయ్యే పనులు వీటిలో ఉన్నాయి. ఇందుకు దాతలు సహకారం అందించారు. తల్లిదండ్రులు సైతం చాలా చోట్ల వారి పిల్లల ప్రవర్తన, హాజరు శాతం, ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రభుత్వం ద్వారా చేయాల్సిన అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, కొన్ని పాఠశాలల్లో క్రీడా మైదానం ఏర్పాటు వంటివి పనులకు ప్రతిపాదనలు పంపించారు.

ఊహించిన ఫలితాలు వచ్చాయి...

కొవ్వూరు డివిజన్‌లో ఇలా..

పాఠశాలలు	సంఖ్య	విద్యార్థులు
ప్రాథమిక	704	28,220
ప్రాథమికోన్నత	32	2,386
ఉన్నత	213	58,485
జూ. కళాశాలలు	18	1,458

● గోపాలపురం మండల పరిధిలోని కొవ్వూరుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 340 మంది పిల్లలు ఉన్నారు. జులై 9 జరిగిన సమావేశంలో పాఠశాలకు అవసరమైన సౌకర్యాల గురించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చర్చించుకున్నారు. దాత సహకారంతో మధ్యాహ్న భోజన సమయంలో కంచాలు శుభ్రం చేసుకునేందుకు సుమారు రూ.60 వేలతో వాష్‌బేసిన్ ఏర్పాటు చేశారు.

● కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 290 మంది చదువుతున్నారు. విద్యార్థులు సైకిళ్లు నిలిపేందుకు షెడ్డు లేకుండా బయట పెడుతున్నారు, చోరీలు జరుగుతున్నాయని గత సమావేశంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

రంగులు వేయించి షెడ్డు నిర్మించాలి

నాడు-నేడు పనులు పూర్తయినా కళాశాల రంగులు వేసే పనులు కాలేదు. అలాగే సైకిళ్లు బయట పెట్టుకుంటున్నాం. గతంలో నా సైకిల్ చోరీకి గురైంది. కళాశాల లోపల పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలి.

-కె.విరలక్ష్మి, ద్వితీయ ఎంపీసీ, పశివేదల

విద్యార్థికి గుర్తింపు పత్రం అందిస్తున్న డీఈవో కె.వాసుదేవరావు

ప్రత్యేక తరగతులతో ఉత్తీర్ణత పెంపు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి ఉజ్వల భవితకు పదో తరగతి ఫలితాలు దిశానిర్దేశం చేస్తాయని డీఈవో కె.వాసుదేవరావు అన్నారు. కొవ్వూరు మండలంలోని పంగిడి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, పాఠ్యాంశాల బోధనపై ఆరా తీసి, దస్త్రాలను పరిశీలించారు. విద్యార్థుల గుర్తింపు పత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ 100 రోజుల ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు శ్రమిస్తున్నామన్నారు. దీక్ష, పట్టుదలతో చదివి సంకల్పాన్ని నెరవేర్చాలన్నారు. ఈనెల 5న మెగా పేరెంట్స్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఆ దిశగా మార్గదర్శకాలిచ్చామన్నారు. పీఎంశ్రీ పాఠశాలలకు నిధుల కొరత లేదన్నారు. సమగ్ర శిక్షా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారులు గౌరీశంకర్, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు మంగెన శ్రీరామారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుష్కరాల పనులకు నిధులివ్వాలని వినతి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రాబోయే పుష్కరాలకు కొవ్వూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులివ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయనను కలిసి పుష్కరాలకు వచ్చే యాత్రికులు, భక్తులకు సౌకర్యాల కల్పనకు పంచాయతీరాజ్, దేవాదాయ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్.అండ్.బి, పర్యాటక, జలవనరుల శాఖలకు సంబంధించి రూ.425 కోట్లతో తయారు చేసిన ప్రతిపాదనలు అందించినట్లు చెప్పారు.



పుష్కరాల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

రాలు పంపించాలని పురపాలక కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో అభివృద్ధి అధికారి కార్యాలయాలను గురువారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయంలో శిలాఫలకాన్ని, డీఎల్పీవో, డీడీవో, ఏపీడీ కార్యాలయాలను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఉమ్మడిప్రాంతంలో పాల్గొన్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. డీడీవో ఎ.స్వీవారెడ్డి, ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, మూడు కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక సంఘం హోదా పెంచాలి..

కొవ్వూరు పురపాలక సంఘాన్ని ప్రథమ శ్రేణి స్థాయికి పెంచాలని సంబంధిత మంత్రి నారాయణను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గురువారం సాయంత్రం సచివాలయ ఛాంబరులో ఆయనను కలిసి పురపాలక ఆదాయం, స్థాయిని పెంచాల్సిన ఆవశ్యకతను వివరించి వినతిపత్రం ఇచ్చామన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన వివ

సంఘాలతో ఉద్యోగుల సంక్షేమానికి తోడ్పాటు

కొవ్వూరు పట్టణం: ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి సంఘాలు తోడ్పడతాయని ఏపీ ఎన్జీజీవో (నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఆఫీసర్స్) సంఘం జిల్లా కమిటీ ఛైర్మన్ మీసాల మాధవరావు అన్నారు. కొవ్వూరులో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి సభ్యత్వాల నమోదు ప్రక్రియ గురువారం చేపట్టారు. సబ్‌రిజిస్ట్రార్, వైద్య ఆరోగ్యశాఖ, ఉపఖజానా, వ్యవసాయ, పురపాలక తదితర కార్యాలయాల్లో సంఘ సభ్యులు సభ్యత్వాలు సేకరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటరమణ, రాష్ట్ర జేసీసీ కార్యదర్శి వేణుమాధవరావు, జిల్లా ట్రెజరి సంఘ ఉపాధ్యక్షుడు సీహెచ్ విజయకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ సత్యమూర్తి, కొవ్వూరు ఎన్జీవో సంఘ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు అందజేత

నిడదవోలు: చైతన్య కళాభారతి సాంస్కృతిక సేవా సంఘం 25వ వార్షికోత్సవం సందర్భంగా నిడదవోలు కుమ్మరిగూడెం కాలనీలో 25 మంది వృద్ధులకు గురువారం దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షుడు జీఎస్ఆర్‌కే పరమహంస, సభ్యులు రామం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు దంపతులకు సత్కారం

నిడదవోలు: రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన నిడదవోలుకు చెందిన లక్ష్మణరావు గురువారం విజయవాడలోని గొల్లపూడి బీసీ సంక్షేమ సంఘ భవనంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు దంపతులను పట్టణ తెదేపా అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు తదితరులు సత్కరించారు.

8 నుంచి నిడదవోలు రైల్వేగేటు తాత్కాలికంగా మూసివేత

నిడదవోలు: నిడదవోలు రైల్వేగేటు వద్ద అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈనెల 8 నుంచి 12 వరకు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తాడేపల్లిగూడెం సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఎస్.వెంకటకృష్ణ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు గమనించాలని కోరారు.

విజయవాడకు ఎమ్మార్పీఎస్ నాయకులు

గోపాలపురం: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు గత వర్షాకాల శాసనసభ సమావేశంలో ఆమోదం తెలిపిన సందర్భంగా విజయవాడలో నిర్వహించే విజయోత్సవ సభకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ప్రత్తిపాటి రాంబాబు ఆధ్వర్యంలో గోపాలపురం మండలం నుంచి గురువారం అధిక సంఖ్యలో ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు.

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ డిమాండ్ చేశారు. ఆర్.ఎం.హెచ్ అధ్యక్షతన గురువారం కొవ్వూరు పట్టణంలో జరిగిన ప్రైవేటు ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో రమణ మాట్లాడుతూ ఆరేళ్లుగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలు నిలిపివేశారన్నారు. పారిశ్రామిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంబారి శ్రీమన్నారాయణ, ఇఫ్టూ రాష్ట్ర కమిటీ నాయకుడు పి.నాగేశ్వరరావు, ప్రగతిశీల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈమని గ్రీష్మకుమార్ మాట్లాడారు. అంతకుముందు ద్విచక్ర వాహన ప్రదర్శన చేపట్టి కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం అందించారు.

శిథిలం.. విషపురుగుల భయం

నిడదవోలు పట్టణంలోని గాంధీనగర్‌లోని అల్లూరి సీతారామరాజు పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రహరీ శిథిలావస్థకు చేరుకుంది. బీటలు వారి ఏ క్షణంలోనైనా కూలడానికి సిద్ధంగా కనిపిస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. పక్కనే పిచ్చిమొక్కలు పెరగడంతో వాటి నుంచి గోడ బీటల ద్వారా విషపురుగులు పాఠశాల ఆవరణ, తరగతి గదుల్లోకి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

పిచ్చి మొక్కలు.. చెత్త కుప్పలు

నిడదవోలు పట్టణంలోని రాయిపేట పాశిమవారి వీధిలో ఖాళీస్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకున్నవారు లేక చెత్తచెదారాన్ని కూడా అక్కడే వేస్తుండడంతో దుర్వాసన, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగించి, చెత్తాచెదారం వేయకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

గుంత.. రాకపోకలకు చింత

కొవ్వూరు పట్టణ పరిధి గౌతమినగర్ ప్రధాన రహదారిలో గ్రంథాలయం ఎదురుగా ప్రధాన పైపులైన్ దెబ్బతిని నీరు వృథాగా పోతుండడంతో సుమారు 25 రోజుల క్రితం మరమ్మతులు చేపట్టేందుకు గుంత తవ్వారు. నీటి వృథాకు పూర్తిగా అడ్డుకట్ట పడక పోవడంతో ఆ గుంతను ఇంత వరకు పూడ్చలేదు. అసలే ఇరుకు రహదారి. . ఆపై సగం వరకు గుంత ఉండడంతో రాకపోకలకు బెంబేలెత్తుతున్నారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా వెలగక దగ్గరికొచ్చే వరకు గుంత కనబడక అవస్థలు పడుతున్నారు. ఈ విషయం కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు పూర్తి చేసి గుంత పూడ్చివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మలుపు.. ప్రమాదాల పిలుపు

దేవరపల్లి మండలం యాదవోలు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇది యర్నగూడెం నుంచి పొంగుటూరు వెళ్లడానికి ప్రధానమార్గం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇదే రహదారిలో నిమ్మకాయల మార్కెట్ ఉండడంతో లోడు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపులో హెచ్చరిక బోర్డు, విద్యుత్తు దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో గుర్తించలేక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్‌ని సంప్రదించగా పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

భవానీల కలశజ్యోతి ఊరేగింపు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు చిన్నకాశీరేవులో వేంచేసిఉన్న కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని దుర్గాశక్తి భవాని పెద్ద పీఠంలో చండీ హోమం మాలధారణ సందర్భంగా గురువారం సాయంత్రం భవానీలు కలశజ్యోతి ఊరేగింపు నిర్వహించారు. చిన్నకాశీరేవు నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు పోలీస్‌స్టేషన్, ఆర్వోబీ, గణేష్‌చౌక్‌కూడలి, గణపతి కూడలి, నంగాలమ్మ ఆలయం, గాంధీబొమ్మకూడలి మీదుగా సాగింది.

బహుముఖ ప్రజ్ఞ రోశయ్య సొంతం

విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థిక చాణిక్యుడిగా బహుముఖ ప్రజ్ఞతో రోశయ్య విమర్శకులు, ప్రతిపక్షాల ప్రశంసలు పొందడం అభినందనీయమని కొవ్వూరు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నాళం శ్రీనివాసరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పూర్వాధ్యక్షులు ఎం.బి.ఎస్.దత్తుడు, మట్టే ప్రసాద్, నాయకులు కొల్లేపర శ్రీను, కంకటాల రాంబాబు, గ్రంధి ప్రవీణ్, వలివేటి ప్రసాద్, కొత్తమాసు వాసు, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఇంటి నంబరున్న వారికి ఒకచోటే ఓటు

గోపాలపురం, న్యూస్‌టుడే: ఒకే ఇంటి నంబరు కలిగిన వారందరికీ ఒకే చోట ఓట్లు ఉండేట్లు చూడాలని తహసీల్దార్ సాయిప్రసాద్ బీఎల్వోలకు సూచించారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బీఎల్వోలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన వారికి వేర్వేరు చోట్ల ఓట్లు ఉంటే వారందరికీ ఒకేచోట ఉండే విధంగా చర్యలు తీసుకునేందుకు ఈనెల 11 లోపు సర్వే చేసి వివరాలు సేకరించాలని తెలిపారు.

నిడదవోలులో కోటి సంతకాల సేకరణ

నిడదవోలు: ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిడదవోలులో వైకాపా నాయకులు గురువారం సాయంత్రం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్టీఆర్‌నగర్, ఎంవీనగర్ ప్రాంతాల్లో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి వెంకటసత్యనారాయణ, కౌన్సిలర్లు దాకే అనిల్‌కుమార్, అహ్మదున్నీసా బేగం, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్‌కు మాతృవియోగం

నల్లజర్ల: స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ్ భాస్కర్ తల్లి పుష్పావతి (75) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున దూబచర్లలోని ఇంటి వద్ద మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి ఎమ్మెల్యే వెంకటరాజు నివాళి అర్పించి కొంతదూరం పాడె మోశారు. హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు సత్యనారాయణ నివాళి అర్పించారు.

భార్యను గాయపరచిన భర్త

నిడదవోలు : మండలంలోని పురుషోత్తపల్లికి చెందిన గుంజే ఏసు తన భార్య పుష్పను గురువారం ఉదయం కొట్టి గాయపరిచినట్లు సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలెందుకు..?

పెరవలి: సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకని సభ్యులు ధ్వజమెత్తారు. ఆగ్రహంతో బయటకు వెళ్లిపోగా ఎంపీపీ నచ్చజెప్పడంతో మళ్లీ తిరిగొచ్చారు. పెరవలి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కె.సీతారామప్రసాద్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. అన్నవరప్పాడులో రోడ్డుపై మురుగు నీరు వదిలేస్తుండంపై ఈవోపీఆర్డీ వెంకటరమణను ప్రశ్నించగా వివాదం న్యాయస్థానం పరిధిలో ఉందని సమాధానం ఇవ్వడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమస్యలు పరిష్కరించకపోవడం వల్లే ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని, అన్నవరప్పాడు సమస్యపై గడిచిన మూడు సమావేశాల్లో ప్రస్తావిస్తున్నా సరైన సమాధానం ఇవ్వకుండా ఇప్పుడు న్యాయస్థానం పరిధిలో ఉందని చెప్పటం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో గందరగోళం సృష్టించి బయటకు వెళ్లిపోయారు. ఎంపీపీ వారికి నచ్చజెప్పడంతో తిరిగి సమావేశానికి వచ్చారు. కానూరు రోడ్డు అధ్వానంగా ఉందని, నల్లాకులవారిపాలెం-యర్రవంతెన రోడ్డు నిర్మించాలని సభ్యులు బొక్కే వెంకటేశ్వరరావు, గండేపల్లి రామకృష్ణ కోరారు. పెరవలిలో బస్‌లు ఆపేలా చర్యలు తీసుకోవాలని మల్లేశ్వరం, పెరవలి ఎంపీటీసీ సభ్యులు కోటిపల్లి దేవికారాణి, రాపాక ప్రమీలా రాణి కోరారు. తాగునీరు శుభ్రంగా ఉండటం లేదని కానూరు అగ్రహారం ఎంపీటీసీ హరిదాసు సుబ్బారావు పేర్కొన్నారు. ఎంపీడీవో కె.ఉమారాజ్యలక్ష్మీపద్మజ, తహసీల్దార్ కె.నిరంజన్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సమావేశంలో పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకే ప్రశ్నించే హక్కు

ఉండ్రాజవరం: మండల సర్వసభ్య సమావేశాల్లో సమస్యలు ప్రస్తావించడానికి, ప్రశ్నించటానికి ఎంపీటీసీ సభ్యులకే హక్కు ఉందని ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి అన్నారు. ఆమె అధ్యక్షతన గురువారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు, ప్రస్తుతం మండలంలోని ఆయా గ్రామాల్లో పేదలకు ఇవ్వాల్సిన స్థలాలపై చర్చించారు. అర్హులందరికీ స్థలాలు మంజూరు చేస్తామని తహాలాల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ తెలిపారు. ఆయా శాఖల అధికారులు అభివృద్ధి పనులను వివరించారు. ఏఎంసీ ఛైర్మన్ గాలింకి జిన్నాబాబు, ఎంపీడీవో మడిపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సహకరించాలి

నిడదవోలు : మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి కోరారు. నిడదవోలు మండల పరిషత్తు సమావేశం గురువారం నిర్వహించారు. మండల పరిషత్తు నిధులతో చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయాలని, గ్రామాల్లో అర్హులైన వారిని గుర్తించి ఇళ్లు అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని గ్రామస్థాయిలో అందించాలని పలువురు సభ్యులు కోరారు. ప్రతి ఒక్కరూ సౌర పలకలు ఏర్పాటు చేసుకుని విద్యుత్తు బిల్లును ఆదా చేసుకోవాలని సంబంధిత అధికారులు కోరారు. సమావేశంలో ఏఎంసీ అధ్యక్షుడు గాలింకి జిన్నాబాబు, వైస్ ఎంపీపీలు రత్నకుమారి, కానుబోయిన ప్రభావతి, జడ్పీటీసీ సభ్యుడు కె.సూరిబాబు, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

కొవ్వూరు పట్టణం: మార్గశిర పూర్ణిమ మహా పర్వదినం సందర్భంగా గురు దత్తాత్రేయ జయంతిని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని సుందర సాయి మందిరానికి ఉపాలయంగా ఉన్న దత్తాత్రేయునికి ఏకవార అభిషేకం, అర్చన చేశారు. బ్రహ్మశ్రీ తుట్టగుంట భైరవమూర్తి సామూహిక దత్త వ్రతాలు చేయించారు. మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకరశర్మ దత్తవైభవంపై ప్రసంగించారు. షిర్డీసాయి ఆధ్యాత్మిక కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన వ్రతం, పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మద్దిపాటి పూజలు..

నల్లజర్ల: దూబచర్లలో దత్త సాయి పంచావతార మహా పీఠం వద్ద జరుగుతున్న ఉత్సవాల్లో గురువారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట నల్లజర్ల, ద్వారకాతిరుమల తెదేపా మండలశాఖ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, లంకా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దత్తసాయి సన్నిధిలో ఎమ్మెల్యే మద్దిపాటి, నాయకులు

శాస్త్రోక్తంగా మహానీరాజనం

కొవ్వూరు పట్టణం: సంస్కృతికి మూలమైన గోదావరికి నీరాజనం సమర్పించడం సత్సాంప్రదాయమని గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు అన్నారు. మార్గశిర మాస పూర్ణిమ సందర్భంగా గోదావరి మాతకు 243వ మాసోత్సవ మహా నీరాజనాన్ని గురువారం సమర్పించారు. గణపతిపూజ, శ్రీసూక్త విధానంలో అమ్మవారికి అర్చన చేసి నీరాజనమిచ్చారు. అనంతరం దీపోత్సవాన్ని జరిపించగా పండితులు ఇనగంటి ఉమా రామారావు, పాలకోడేటి సత్యనారాయణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

హనుమత్ వ్రత మహోత్సవాలు

చాగల్లు : హనుమత్ వ్రత మహోత్సవాలు చాగల్లు, మండల గ్రామాల్లో కొనసాగుతున్నాయి. స్వామివారికి లక్ష తమలపాకులార్చన, సింధూరార్చన, సహస్ర పుష్పార్చన, సహస్ర కదలిఫలార్చనా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా సువర్చలా హనుమత్ కల్యాణం

తాళ్లపూడి : ప్రక్కిలంక ఆలయ ప్రాంగణంలో అమృత సంజీవిని హనుమత్ హోమం నిర్వహించారు. సాయంత్రం సువర్చలా హనుమత్ కల్యాణం జరిగింది. కల్యాణవస్త్రాలను ఎస్సై టి.రామకృష్ణ తీసుకొచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించారు.

విద్యార్థుల రక్తదానం: నల్లజర్ల: స్థానిక ఏకేఆర్జీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ (ఏలూరు) ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డిగ్రీ, ఫార్మసీ విద్యార్థులు 42 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ చావా గోకుల, కార్యదర్శి వడ్లమూడి రామారావు, డిగ్రీ, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ వట్టికూటి శివరామ్, నల్లజర్ల సాయికృష్ణ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి..: నిడదవోలు: విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జరిగే సీఐటీయూ 20వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జువ్వల రాంబాబు కోరారు. నిడదవోలు పురపాలక సంఘ ఆర్పీలతో సమావేశమై మహాసభల విజయవంతంపై చర్చించారు.

ప్రకటన

నా క్లయింట్ గొల్లపల్లి సూర్యనారాయణ శర్మ & బ్రదర్స్, సిస్టర్ ది.02-01-2025 గొల్లపల్లి వారి వీధి, పందలపర్రు గ్రామం, నిడదవోలు మండలం, నాకు ఇచ్చిన సంజాయిషీ పై నేను యిచ్చు ప్రకటన,

నా అన్నగారు గొల్లపల్లి జగన్నాథ శర్మ (లేటు) ది.21-06-2023వ తేదీన వీలునామా వ్రాసియున్నారు. అందు నా భార్య గొల్లపల్లి వెంకట రమణ 75 సం.లు మరియు నా ఇద్దరు కుమారులు గొల్లపల్లి వెంకట సూర్య శివరామ ప్రసాద్, గొల్లపల్లి సత్య సూర్య ఫణి రాజు అమాయకులు అగుట వలన నా స్థిర చరాస్థులను నా తదనంతరం నా కుటుంబ సభ్యులు నా తమ్ములకు 1. గొల్లపల్లి సూర్యనారాయణ శర్మ 2. గొల్లపల్లి మురళీకృష్ణ 3. గొల్లపల్లి కైలాసానాథ్ నా సోదరి దశిక శర్వాణి వారికి పూర్తిగా అధికారం ఇచ్చుట జరిగింది. కుటుంబ బాగోగులు చూసి స్థిరా చరాస్తుల ప్రతిఫలములు వారి కుటుంబ బాగోగులకు ఖర్చు చేస్తూ అని మొదలగు షరతులతో నా పేరున వీలునామా వ్రాసియున్నారు.

ఆస్థి వివరణ

నా స్థిర చరాస్తులు వివరాలు :

1. తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణంలో మేడ, షాపుల **సరిహద్దులు : తూర్పు** : శ్రీ పెంటపాటి ప్రసాద్, తండ్రి : చిట్టి తాతయ్య గారి మేడ (ప్రస్తుతం ఊర్వశి బార్), **ఉత్తరం** : ప్రక్కిలంక టు నరసాపురం మెయిన్ రోడ్ (200 అ. వెడల్పు), **పడమర** : శ్రీ కె.రమేష్ గారి డాబా మరియు శ్రీ దాసరి భాస్కర రావు గారి మేడ, **దక్షిణం** : సరిహద్దుల మధ్య గల స్థలం 217 చ.గ.లలో మేడ, నాలుగు షాపులు కలవు.

మున్సిపాలిటీ వారి ప్రాపర్టీ టాక్స్ బాకీలు లేవు. 2023-24 మొదటి ఆరు నెలలు టాక్స్ కట్టినాము. డిశంబర్ 2023లో రెండవ ఆరు నెలలు టాక్స్ కట్టాలి. రశీదుల ఫైల్స్ కలవు.

	అసెస్‌మెంట్ నెం.	పేరు :	డో.నెం. :
1)	1078001392-మేడ-గ్రౌండ్ ఫ్లోర్, 12997లో మొదటి అంతస్థు 2011 లో నిర్మాణం జరిగింది.	గొల్లపల్లి జగన్నాథ శర్మ	4-6-6
	1078001342-తూర్పు నుండి1, 2 షాపులు	గొల్లపల్లి జగన్నాథ శర్మ	4-6-8
	1078001343-తూర్పు నుండి 3వ షాపు	గొల్లపల్లి సత్యసూర్య ఫణిరాజు	4-5-9/1
	1078001344-తూర్పు నుండి 4వ షాపు	గొల్లపల్లి వెంకట రమణ	4-5-9/2

2) నా భార్యకొచ్చే ఫ్యామిలీ పెన్షన్ ఆమె ఆభరణాలు

3) తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, పందలపర్రు గ్రామంలో గల పొలము మరియు ఇల్లులు, రోడ్లు, పొలం పట్టా నెం.297 పాస్‌బుక్ టైటిల్ డీడ్ ప్రకారం

సర్వే నెం.35/2లో య.1.06 సెంట్లు, సర్వే నెం.37/3లో య.0.54 సెంట్లు

సర్వే నెం.37/1బి3లో య.0.37 సెంట్లు, సర్వే నెం.లో య.2.00 సెంట్లు

సర్వే నెం.58/8ఎలో య.0.50 సెంట్లు, మొత్తం య.4.47 సెంట్లు, కాక 2013లో గొల్లపల్లి మురళీకృష్ణ వద్ద కొన్న పొలం పాస్‌బుక్‌లో నమోదు కావాలి.

4) గృహ అవసరాలకు కొన్న సామాగ్రి, పంట సమానం, ఉదా : టి.వి., వాషింగ్ మిషన్, ఫ్రిజ్, గ్రైండర్, మిక్సీ, వగైరా,

ఈ ఆస్థులను అన్యాక్రాంతాం అవ్వకుండా పైన చెప్పబడిన స్థిర చరాస్థులను ఎవరైనా తెలియకుండా కొన్నా చెల్లదు. మరియు ఈ వీలునామా రీత్యా అధికారం ఇవ్వబడిన గొల్లపల్లి సూర్యనారాయణ శర్మ మరియు ఇద్దరు అన్నదమ్ములు వాళ్ళ సోదరి దశిక శర్వాణికి సంక్రమించినది. వీరు నిడదవోలు కోర్టులో ఇంజక్షన్ దావా వేసియున్నారు. (ఓ.యస్.నెం.157/2025) మరియు ఈ దావాలో గొల్లపల్లి వెంకట రమణ మరియు వీరి కుమార్లు ఎక్సపార్టీ అయిపోయినందున నా క్లయింటుకు పూర్తి అధికారము యీ వీలునామా ద్వారా సంక్రమించినది. కావునా యీ స్థిర, చరాస్థులపై యితరులు ఎవరైనా కొనుగోలు, అమ్ముట జరిపినచో చెల్లదని యీ ప్రకటన ద్వారా నా క్లయింట్సు తెలియచేయడమైనది.

స్థలం : నిడదవోలు

తేది : 04-12-2025

పచ్చిగోళ్ళ సూర్యనారాయణ, B.A, B.L.,
అడ్వకేట్, నిడదవోలు, సెల్ నెం. : 98496 82517

(c) eenadu



పాదుకా దర్శనం

ఎముకలు కొరికే చలి.. కనిపించని కొండబాట.. అవన్నీ దాటుకుని వేలాది మంది భక్తులు గురువారం తెలవారుజామునే బాబాబుడాన్‌గిరి-దత్త పీఠం క్షేత్రానికి చేరుకున్నారు. దత్త జయంతిలో భాగంగా చిక్కమగళూరు సమీపంలో దత్తాత్రేయుడి పాదుకలను గిరిధామంపై ఓ గుహలో దర్శించుకోవడానికి విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. ఎలాంటి అవాంఛనీయాలూ తలెత్తకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. **(న్యూస్‌టుడే, చిక్కమగళూరు)**

పోరాటాలతోనే హక్కుల సాధన

మహిళలకు డీకే పిలుపు

ముఖ్యమంత్రి సిద్ధు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను సత్కరిస్తున్న ఉద్యోగినులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ఉద్యోగినులు కుల సంఘాల్లో చేరి, రాజకీయాలు చేయరాదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హితవు పలికారు. కష్టపడి, ఉద్యోగాలు సంపాదించుకుని ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ఎటువంటి కుల సంఘం మద్దతు ఇవ్వలేదని గుర్తుంచుకోవాలని సూచించారు. ఒకవేళ సంఘంగా ఏర్పడితే అది మహిళా ఉద్యోగినులకే ప్రత్యేకంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగినుల సంఘం విధానసౌధ బాంక్వెంట్ హాల్‌లో గురువారం నిర్వహించిన సమ్మేళనాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కలిసి డీకే ప్రారంభించి మాట్లాడారు. బంగారప్ప మంత్రివర్గంలో తాను మంత్రిగా మొదటిసారి పని చేశానని, గత 40 ఏళ్లుగా మీ సంఘాన్ని దగ్గర నుంచి చూస్తూ వచ్చానని గుర్తు చేశారు. మీ ఐక్యత విషయంలో రాజీ పడకుండా, హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. కులం, మతం ఆధారంగా విడిపోవద్దని కోరారు. విద్యాశాఖలో 50 శాతం ఉద్యోగినులు ఉన్నారని వివరించారు. మీ వద్దకు వచ్చే ప్రజలకు కరుణతోనే సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, నాకన్నా ఎక్కువ దక్షతతో పని చేస్తారని తెలిపారు. కర్ణాటకలో మహిళా డీజీపీగా ఒకరు, ఇప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా మహిళే ఉన్నారని గుర్తు చేశారు. కన్నడిగుల నాడ దేవత చాముండేశ్వరి కాగా.. కన్నడ మాత భువనేశ్వరిని తామంతా భక్తిశ్రద్ధలతో గౌరవిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ తీసుకురాగా, 224 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల మహిళలు ఎన్నికయ్యారని చెప్పారు. మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్, కేపీసీసీ మహిళా అధ్యక్షురాలు సౌమ్యా రెడ్డి, విధాన పరిషత్తు అధ్యక్షుడు బసవరాజ హొరట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

● ఇకపై ప్రతి ఏటా సెప్టెంబరు 13ను ఉద్యోగినుల దినోత్సవంగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. మహిళల కోసం శక్తి, గృహ లక్ష్మి పథకాలు, ఉద్యోగినులకు నెలలో ఒకరోజు రుతుచక్రం ఉన్నప్పుడు సెలవు తదితరాలను తమ ప్రభుత్వం అములులోకి తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ప్రతి బాలిక చదువుకునేందుకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

విధానసౌధలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఉద్యోగినులు

ఉద్యాననగరికి సొరంగ సొబగులు

● హెబ్బాళ- మేఖ్రీ మధ్య పనులు
● మంత్రివర్గ సమావేశంలో తీర్మానం



సంచార అవసరాలకు సిద్ధంకానున్న సొరంగ మార్గాల నమూనా

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో హెబ్బాళ నుంచి మేఖ్రీ కూడలి వరకు మూడు వరుసల జంట సొరంగ మార్గాల నిర్మాణాన్ని 'కట్ అండ్ కవర్' విధానంలో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దానికి అనుబంధంగా ఎలివేటెడ్ కారిడార్, డౌన్ ర్యాంప్‌లను రూ.2,215 కోట్లతో నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం పలికింది. డిసెంబరు 8 నుంచి బెళగావిలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో ఎనిమిది ముసాయిదాలను ప్రవేశపెట్టాలని మంత్రిమండలిలో తీర్మానించారు. రాజీవ్ గాంధీ ఆరోగ్య వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ద్వారా కలబురగి, గదగ, దావణగెరె, మంగళూరు, కెంగేరి సమీపంలోని భీమనకుప్పె, మైసూరులో రూ.452.89 కోట్ల ఖర్చుతో అత్యాధునిక కౌశల్య ప్రయోగశాలలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ గురువారం ఇక్కడ వెల్లడించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో గురువారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన విలేకరులకు వివరించారు. హాసన జిల్లా ఒక్కలిగర సంఘం గ్రామీణ విద్యార్థులకు హాస్టల్, సముదాయ భవనం నిర్మాణాలకు 30 ఏళ్లకు ప్రభుత్వం భూమిని లీజుగా ఇచ్చింది. దానికి సంబంధించి రూ.3.38 కోట్ల బకాయిలను సంఘం మిగుల్చుకుంది. ఆ మొత్తాన్ని మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వేర్వేరు నగర ప్రణాళికల ప్రాధికార, స్థానిక సంస్థల పరిధిలో అందుబాటులో ఉన్న నివేశనాలను కాంగ్రెస్ కార్యాలయాల నిర్మాణానికి ఒప్పంద పద్ధతిలో అందించేందుకు అక్కడి మార్కెట్ విలువలో ఐదు శాతానికి అందించేలా తీర్మానించారు. దేవనహళ్లి తాలూకా, చెన్నరాయపట్టణ పరిధిలో 13 గ్రామాల్లో 1,777 ఎకరాల భూమిని డీనోటిఫికేషన్ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా, కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2400 చొప్పున కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని చర్చించామని పాటిల్ తెలిపారు. ప్యాలెస్ మైదానంలో ఈ ఏడాది ప్రథమార్ధంలో నిర్వహించిన ఇన్వెస్ట్ కర్ణాటక-2025 నిర్వహణకు వచ్చిన ఖర్చును పరిష్కరించిన అనంతరం రూ.100.70 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించారు. కర్ణాటకపై ద్వేష ప్రసంగాలు, అపరాధాలు, బయలు సీమ ప్రదేశాభివృద్ధి మండలి చట్టసవరణ, మల్నాడు ప్రదేశాభివృద్ధి మండలి చట్టం సవరణ, కర్ణాటక హిందూ ధార్మిక సంస్థలు, ధర్మాదాయ ట్రస్టుల చట్టం, శ్రీ చాముండేశ్వరి క్షేత్ర అభివృద్ధి ప్రాధికార తదితర ముసాయిదాలను శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టాలను చేయాలని సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామన్నారు. కొప్పళ జిల్లాసుపత్రి ఆవరణలో రూ.28.69 కోట్ల ఖర్చుతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం, అల్పసంఖ్యాకుల సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న 19 మొరార్జీ దేశాయి హాస్టళ్లను స్వంత భవంతుల్లోకి మార్చేందుకు రూ.304 కోట్లతో నిర్మాణాలు చేపట్టడం, బెంగళూరులో నిరాశ్రితుల పరిహార కేంద్రం ఉన్న సజ్జెపాళ్యలో అందుబాటులో ఉన్న మూడు ఎకరాల భూమిని నెఫ్రో యూరాలజీ సంస్థ ఆసుపత్రి నిర్మించేందుకు ఒప్పంద పద్ధతిలో మంజూరు చేశారు. వీటితో పాటు పలు చోట్ల చెరువులను నింపడం, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, తాగు నీటి సదుపాయాల కల్పన తదితర అంశాలపై మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చించి అనుమతులు మంజూరు చేసేందుకు నిర్ణయాలను తీసుకున్నామని పాటిల్ వివరించారు.

కాలం కలిసి రాకపోతే..

బెంగళూరు (జేపీనగర) : ముఖ్యమంత్రి పీఠాన్ని కాపాడుకునేందుకు సిద్ధరామయ్య.. దాన్ని దక్కించుకునేందుకు సరైన సమయం కోసం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వేచి చూస్తున్నారు. ఇదే క్రమంలో సిద్ధరామయ్య ఇచ్చిన అల్పాహార విందుకు ఉపముఖ్యమంత్రి హాజరు కాగా.. తమ ఊరు దొడ్డఆలహళ్లిలో పెంచుకుంటున్న నాటు కోళ్లను తెప్పించి.. కూర చేయించి, ఇడ్లీ, దోసెలతో ముఖ్యమంత్రికి శివకుమార్ అల్పాహార విందు ఇవ్వడం నిన్న మొన్నటి సంబరం. ఈ సమయంలో ఈ నాయకులు ఇద్దరూ ధరించిన చేతిగడియారాలు అత్యంత ఖరీదైనవని భాజపా కర్ణాటక శాఖ పేర్కొంది. 'కార్టియర్' సంస్థకు చెందిన ఈ చేతి గడియరాల మార్కెట్ ధర రూ.43.20 లక్షలని భాజపా నాయకులు తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లతో పాటు తమ ఇద్దరి సమయం బాగుందని చెప్పేందుకే పోటాపోటీగా ఈ విలాసవంతమైన గడియారాలు ధరించారని కమలనాథులు ఎద్దేవా చేస్తూ విమర్శలు గుప్పించారు. మొదటి సారి ముఖ్యమంత్రి అయిన సమయంలో దుబాయికి చెందిన ఒక పారిశ్రామికవేత్త నుంచి రూ.70 లక్షల విలువైన హోబ్లాట్ గడియారాన్ని సిద్ధు అందుకున్నారు. ఆ పారిశ్రామికవేత్తకు మేళ్లు చేసేందుకు దాన్ని బహుమతిగా అందుకున్నారని ఆరోపణలు రావడంతో చేతి గడియారాన్ని సచివాలయం మ్యూజియానికి అందజేశారు. ఇప్పుడు ఇద్దరూ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లలో ధరించిన కార్టియర్ చేతి గడియారం విలువ రూ.43.20 లక్షలని భాజపా పోస్టరును విడుదల చేసింది. వాటిని తమ ఆదాయ పన్ను శాఖ రిటర్న్‌లలో చూపించారా? లేదా? ఆ గడియారాలను ఎక్కడ కొనుగోలు చేసుకున్నారో వెల్లడించాలంటూ భాజపా కర్ణాటక శాఖ ట్వీట్ చేసి వారిద్దరిపై ప్రశ్నాస్త్రాలను సంధించింది.

చేదు జ్ఞాపకం: 2016లో సిద్ధు ధరించిన గడియారంతోనే వివాదం

ప్రస్తుతం.. సిద్ధు, శివుడు ధరించిన గడియారాలు

వారిద్దరూ రామలక్ష్మణులు!

బీదర్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ రామలక్ష్మణుల్లాంటి వారని కేపీసీసీ కార్యాధ్యక్షుడు సలీం అహ్మద్ వ్యాఖ్యానించారు. వారిద్దరూ అల్పాహారం, ఉపాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలను కలిసి చేస్తే భాజపా నాయకులకు వచ్చిన సమస్య ఏమిటని ప్రశ్నించారు. జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్‌లో నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు సహజమని, వాటిని సరి చేసేందుకు తమ అధిష్ఠానం ఉందన్నారు. భాజపా నాయకులు పెరుగులో రాళ్లను వెతుకుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, భాజపా కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల కమిషన్, ఐటీ, బీటీ, సీబీఐ, ఇతర దర్యాప్తు సంస్థలను తన స్వార్థానికి వినియోగించుకుంటోందని ఆరోపించారు. ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలో ఓట్ల చోరీకి పాల్పడుతూ, అడ్డదారిలో గెలుస్తోందన్న అనుమానం ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. సందేహ నివృత్తి చేయవలసిన ఎన్నికల కమిషన్ ఏకంగా భాజపా అధికార ప్రతినిధిలా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు.

బాధ్యత గాలికొదిలి.. రక్షకుడి దొంగబుద్ధి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : సైబర్ క్రైమ్‌కు సంబంధించిన ఓ కేసులో విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తిని పోలీసు కమిషనర్ కార్యాలయం ఆవరణలో ఉన్న సంబంధిత ఠాణాకు తీసుకొచ్చారు. ఆ నిందితుడు ఉపయోగించిన కారులో ఉన్న రూ.11 లక్షల నగదు సంచిని హెడ్‌కానిస్టేబుల్ జబీవుల్లా మాయం చేసిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. అప్పట్లో నిందితుడిని విచారించాక ఆగమేఘాలపై రిమాండు తరలించారు. రిమాండు నుంచి వచ్చాక.. తన కారులో సొమ్ము కనిపించడం లేదని ఆ బాధితుడు కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) విభాగం డీసీపీ రాజా ఇమామ్ ఖాసీంకు ఫిర్యాదు చేశారు. కమిషనర్ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలను ఆ అధికారులు పరిశీలించారు. జబీవుల్లా చేతివాటం ఏమిటో వాటిలో గుర్తించారు. ఆ ఉద్యోగి ఇంట్లో పోలీసులు తనిఖీలు చేపట్టగా రూ.2 లక్షల నగదు దొరికిందని సంబంధిత అధికారులు గురువారం ధ్రువీకరించారు. ఎత్తుకెళ్లిన నగదుతో ఆ ఉద్యోగి తన భార్యకు బంగారు నగలు కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. ఆయనపై శాఖాపరమైన విచారణ కొనసాగే అవకాశం ఉందని సమాచారం. ఈ అంశంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి, నష్టనివారణ చర్యలకు ఉపక్రమించారు.

బెంగళూరు బాటలో ఎర్ర దుంగల ముఠా

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఎర్రచందనం దుంగల అక్రమ రవాణా ముఠాలను బెంగళూరు పోలీసులు కట్టడి చేశారు. రెండు వేర్వేరు ముఠాలను సిటీ పోలీసులు కటకటాల వెనక్కి నెట్టి రూ.1.75 కోట్ల విలువ చేసే ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారని కొత్వాల్ సీమంత్‌కుమార్‌సింగ్ గురువారం ఇక్కడ విలేకరులకు వివరించారు. ఎలక్ట్రానిక్‌సిటీ విభాగం డీసీపీ ఎం.నారాయణ తదితరులతో కలిసి ఆ దుంగలను పరిశీలించారు. హుళిమావు పోలీసుల దాడుల్లో ధణిసంద్ర ప్రధాన రహదారి సారాయిపాళ్య నివాసి అహ్మద్ పాషా(29) అనే స్మగ్లర్ దొరికిపోయాడు. అతని నుంచి రూ.కోటి విలువైన 1143 కిలోల దుంగలు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఆర్‌టీ నగర పోలీసుల దాడుల్లో మరో ముఠా చిక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రాంతానికి చెందిన రాజశేఖర్ (29), వరప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తులను అరెస్టు చేసి రూ.75 లక్షల విలువచేసే 754 కిలోల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీమంత్‌కుమార్ సింగ్ వివరించారు. పూర్వ కడప జిల్లాలోని వివిధ అటవీ ప్రాంతాల నుంచి తక్కువ ధరకే ఎర్రచందనం కొనుగోలు చేసి.. ఇతర ప్రాంతాల్లో ఎక్కువ మొత్తానికి విక్రయించడానికి ఈ ముఠాలు ఎత్తుగడ వేసినట్లు వెల్లడించారు. మదనపల్లె సమీపంలోని సుండేపల్లి అటవీ ప్రదేశంలో ఎర్రచందనం దొంగిలించి ఆర్‌టీ నగరకు తెచ్చి విక్రయించేందుకు ప్రయత్నించే సమయంలో రాజశేఖర్, వరప్రసాద్ చిక్కినట్లు పోలీసులు తెలిపారు.

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, డీసీపీ ఎం.నారాయణ తదితరులు

మరో మత్తు జట్టు ఆటకట్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో విక్రయించడానికి పెద్దఎత్తున మాదక ద్రవ్యాలను బెంగళూరు నగరానికి తరలించుకొస్తున్న ముఠాలపై పోలీసులు దృష్టిసారించారు. నగరంలో బుధవారమే ఓ ముఠా ఆటకట్టడి చేయగా.. గురువారం సార సిమ్రాన్ అనే మహిళతో పాటు సైవుద్దీన్ షేక్ అనే వ్యక్తిని మహాలక్ష్మీ లేఔట్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.18.60 కోట్ల విలువ చేసే 18 కిలోల హైడ్రోగంజాయి స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ విలేకర్లకు తెలిపారు. రాణి అబ్బక్క ఆటమైదానంలో ఈ నిందితులు హైడ్రోగంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి అరెస్టు చేశారు. విదేశాల నుంచి తక్కువ ధరలకు అక్రమ మార్గాల్లో ఈ సరకు కొనుగోలు చేసి నగరానికి తెచ్చి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని గుర్తించారు.

స్వాధీనం చేసుకున్న హైడ్రో గంజాయి పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్

అక్రమ సిమ్‌బాక్స్‌ల స్వాధీనం

అక్రమంగా అంతర్జాతీయ ఫోన్ కాల్స్‌ను స్థానిక 'కాల్స్'గా మార్చే సిమ్ బాక్స్‌లను కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వివిధ సంస్థలకు చెందిన రూ.40 లక్షల విలువ చేసే 1193 సిమ్ కార్డులు, ల్యాప్‌టాప్‌లు, రూటర్స్‌లను సీజ్ చేశామని పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ విలేకర్లకు తెలిపారు. వొడా సంస్థ ప్రతినిధులు సైబర్‌క్రైమ్ పోలీసుఠాణాలో ఫిర్యాదు చేయడంతో ఎలక్ట్రానిక్ సిటీ ఫేస్-2లో ఓ ఇంటిపై దాడి చేశారు. అక్కడి డేటా సెంటర్‌ను సీజ్ చేశారు. జాతీయ భద్రతకు ముప్పు కలిగించడంతో పాటు టెలికాం సంస్థలకు ఆర్థిక నష్టాలకు కారణమవుతున్నారని గుర్తించారు. దీని ప్రధాన సూత్రధారులు దుబాయిలో ఉన్నట్లు తేలింది. వారి అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

భార్యను కడతేర్చి.. ఉరేసుకున్న భర్త

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతూ చక్రాల కుర్చీకే పరిమితమైన భార్య బేబీ (65)ని కడతేర్చి.. ఆ భర్త వెంకటేశన్ (68) చివరికి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద సంఘటన బుధవారం అర్ధరాత్రి సుబ్రహ్మణ్యపుర పోలీసుఠాణా పరిధిలో ఆవేదన మిగిల్చింది. నిందితుడు వెంకటేశన్ బీఎంటీసీ డ్రైవర్‌గా పని చేసి పదవీవిరమణ చేశారు. వారికి ఇద్దరు పిల్లలున్నా.. ఇంటికి దూరంగా ఉన్నారు. దంపతులు చిక్కగౌడనపాళ్యలో ఉండేవారు. రాత్రి భార్యతో గొడవపడిన వెంకటేశన్.. ఆమె గొంతు నులిపి హత్య చేసిన అనంతరం చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని దర్యాప్తు అధికారులు గురువారం వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

యాదగిరి, న్యూస్‌టుడే : యరగోళ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న టోల్‌గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో సచిన్ (22) అనే యువకుడు మరణించాడు. బాధితుడు కలబురగి జిల్లా చిత్తాపుర తాలూకా యాగాపుర తాండాకు చెందిన వ్యక్తి. రహదారిపై పోసిన ఇసుక, కంకర గుట్టను చూసుకోకుండా ముందుకు రావడంతో అతని ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడింది. బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. యాదగిరి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రెచ్చగొట్టే పోస్టులపై దృష్టి

మంగళూరు, న్యూస్‌టుడే : టీమ్ టార్గెట్ 900, కరావళి అఫీషియల్ పేరిట ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను ప్రారంభించి బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసుకున్నామని పోలీసు అధికారిణి అనితా నిక్కం తెలిపారు. 'కలాయి అష్రఫ్ హత్యకు ప్రతీకారం తీర్చుకుంటాం. అతన్ని హత్య చేసిన భరత్ కుమ్డేలును ఇంకా మర్చిపోలేదు' అంటూ ఆ పేజీలను నిర్వహిస్తున్న వ్యక్తులు పోస్టులు పెట్టారు. వీటితో పాటు ఇమ్మూభాయ్ ఫ్యాన్, కింగ్స్ ఆఫ్ మంగళూరు పేజీల్లోనూ ద్వేష భావనలను రెచ్చగొట్టే పోస్టులు ఉన్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసుకున్నామని అనితా నిక్కం తెలిపారు.

రహస్యం.. బ్రహ్మపదార్థం

రాజకీయ మంతనాల లోగుట్టు

వేణుగోపాల్- సిద్ధు రహస్య చర్చలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దక్షిణ కన్నడ జిల్లా పర్యటనలో ఉన్నప్పుడు ఏఐసీసీ నాయకుడు కేసీ వేణుగోపాల్‌తో మంగళూరులోని కావేరి అతిథిగృహంలో బుధవారం పావు గంట పాటు ఏకాంత చర్చలు కొనసాగించారు. అప్పటి వరకు తమతో ఉన్న సీనియర్ మంత్రులు జి.పరమేశ్వర్, సతీశ్ జార్కిహొళి, జమీర్ అహ్మద్ ఖాన్, లక్ష్మీ హెబ్బాళ్కర్‌లను బయటకు పంపించి.. ఆ ఇద్దరూ మాట్లాడుకున్నారు. అనంతరం బయటకు పంపించిన వారిని పిలిపించుకుని కలిసి భోజనం చేశారు. వేణుగోపాల్‌తో తాను రాజకీయాలు చర్చించలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేయడం కొసమెరుపు. విమానాశ్రయానికి వచ్చిన వేణుగోపాల్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధరామయ్యను పూర్తి సమయం ముఖ్యమంత్రిగా కొనసాగించాలని నినాదాలు చేశారు. మరో వైపు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సమయంలో డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రి చేయాలంటూ మరికొందరు నినాదాలు చేశారు.

ఆయన.. ఓ ఏజెంటు : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులకు ఓ రహస్య ఏజెంటు అని విపక్ష నాయకుడు ఆర్.అశోక్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో సిద్ధరామయ్య చేరి 20 ఏళ్లయిన అనంతరం డీకే ఇంటికి వెళ్లి 'హోం టూర్' చేశారని ఎద్దేవా చేశారు. నాటి కోడి కూర, ఇడ్లీలను తిని.. తదుపరి సమావేశం ఎక్కడ పెట్టుకుందామో వారిద్దరూ చర్చించుకున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి మీరు కలవడానికి ముందస్తుగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను చూసి వద్దామని సీఎం, డీసీఎంలను ఆయన ఆహ్వానించారు. ఇటువంటి సిగ్గులేని ప్రభుత్వాన్ని ప్రపంచ చరిత్రలో ఎక్కడా చూడడం సాధ్యం కాదన్నారు. మరుగుదొడ్లు లేని, శిథిలావస్థకు చేరుకున్న గదులు, పడిపోతున్న గోడలు, ఉపాధ్యాయులు లేని తరగతి గదులను ఒకసారి కంటినిండుగా చూడాలని సూచిస్తూ తన ఎక్స్ కార్ప్ ఖాతాలో ఆయన ట్వీట్ చేశారు.

సిద్ధుతో శ్రీధర్‌బాబు చర్చలు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : తెలంగాణ ఐటీ, జలవనరుల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను గురువారం రాత్రి బెంగళూరులో కలిసి చర్చించారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, ఇతర అంశాలపై మర్యాదపూర్వకంగా చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి తెలిపారు.

* భాజపా అధికారంలో ఉన్నప్పుడు 2019లో జస్టిస్ బి.వీరప్ప ఒక నివేదికను విడుదల చేశారు. అందులో ప్రభుత్వ శాఖల్లో 63 శాతం అవినీతి ఉందని ఆయన పేర్కొన్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, నైతిక బాధ్యత వహించి తక్షణమే పదవులకు రాజీనామా చేయాలని విపక్ష నేత అశోక్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఎండీఎంఏ గుళికల జప్తు

మంగళూరు, న్యూస్‌టుడే : గ్రీన్ పార్కు మైదానం వద్ద ఎండీఎంఏ గుళికలు విక్రయిస్తున్న మహ్మద్ ఫాయిక్ అనే నిందితుడ్ని ఉత్తర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి 3.94 గ్రాముల ఎండీఎంఏ గుళికలు, చరవాణిని జప్తు చేసుకున్నారు. జప్తు చేసుకున్న మాదక ద్రవ్యం విలువను రూ.55 వేలుగా అంచనా వేశామని ఎస్సై ఫైజున్నీసా తెలిపారు.

చలి.. వాన : రాష్ట్రంలో వాతావరణ పరిస్థితి సంక్లిష్టంగా మారింది. బెంగళూరుతో పాటు అనేక నగరాల్లో రాత్రి ఉష్ణోగ్రత 15 డిగ్రీలకు దిగువకు పడిపోగా.. తుపాను ప్రభావ వర్షం మరింత వణికిస్తోంది. చిక్కమగళూరులో గురువారం సాయంత్రం వాన హోరు ఇలా పరుగులు తీయించింది. ఉత్తర, దక్షిణ మైదాన ప్రాంతాలు, కరావళి, మలెనాడు ప్రాంతాల్లో అక్కడక్కడ వర్షసూచన ఉందని, రానున్న 24 గంటల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు. వానల ప్రభావంతో చలి వాతావరణం మందగిస్తుందనీ అంచనా వేస్తున్నారు. **(న్యూస్‌టుడే, చిక్కమగళూరు)**

'మఠాధిపతులకు రాజకీయాలేల?'

హాసన, న్యూస్‌టుడే : కొందరు మఠాధిపతులు వ్యక్తులు, కులాలు, పార్టీలకు మద్దతుగా మాట్లాడడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే, 'పరిసరక్కాగి నావు' సంఘటన వ్యవస్థాపకుడు ఏటీ రామస్వామి వ్యాఖ్యానించారు. ఆయన గురువారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని ఆదిచుంచనగరి మఠాధిపతి నిర్మలానంద స్వామి చేసిన ప్రకటన దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ధర్మగురువులు చేసే ప్రకటనలు అన్ని సముదాయాల హితాన్ని కోరుకునేవిగా ఉండాలని సూచించారు. కర్ణాటకలోని ప్రకృతి సంపద, సహజ వనరులను దోచుకునే వారి సంఖ్య ఎక్కువైందని ఆరోపించారు. అటువంటి నాయకులతో కర్ణాటకలో అవినీతి ఎక్కువని చెడ్డపేరు మూటగట్టుకుందని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

తుంగభద్ర క్రస్ట్‌గేట్ల బిగింపునకు వేళాయె..

నేటి నుంచి ముందస్తు పనులు షురూ

హొసపేటె, న్యూస్‌టుడే: కర్ణాటకాంధ్ర జీవనాడి తుంగభద్రకు కొత్తగేట్ల బిగింపు పనులకు ఎట్టకేలకు ముహూర్తం కుదిరింది. గేట్ల బిగింపునకు ముందస్తుగా చేపట్టాల్సిన పనులను శుక్రవారం నుంచి మొదలుపెడుతున్నారు. నిపుణ కార్మికులు, పర్యవేక్షకుల సమక్షంలో, యంత్రాలను తెప్పించి పనులు ప్రారంభించనున్నారు. నిరుడు ఆగస్టులో కొట్టుకుపోయిన 19వ గేటు నుంచి పనులు ప్రారంభించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ గేటు స్థానంలో స్టాప్ లాగ్ అమర్చడం తెలిసిందే. గేటు కొట్టుకుపోయిన తరువాత దానికి సంబంధించి మిగిలిన ఇనుప చువ్వలు, శిథిలాలను తొలుత తొలగిస్తారు. స్టాప్‌లాగ్ తొలగించే సమయంలో జలాశయ నిపుణుడు కన్నయ్యనాయుడును పిలిపిస్తున్నారు. ముందస్తుగా చాలా పనులు ఉన్నందున, వాటిని పూర్తి చేసిన తరువాతే స్టాప్‌లాగ్ తొలగింపు పనులు ప్రారంభించాలని ఇంజినీర్లు ఆలోచిస్తున్నారు.

2024లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో స్టాప్‌లాగ్ అమర్చే ప్రాంతం (పాతచిత్రం)

ఇంజినీర్లపై పెరిగిన ఒత్తిడి

తుంగభద్రకు కొత్త గేట్లను బిగించాలని మండలి సభ్యులు, ఇంజినీర్లపైన గత మూడు నెలల నుంచి ఒత్తిడి పెరుగుతూనే ఉంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తీవ్ర ఒత్తిడి చేయడంతో గేట్ల బిగింపు ముందస్తు పనులు ప్రారంభిస్తున్నారు. జలాశయంలో రెండో పంటకు కావాల్సినంత జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ, త్వరగా గేట్లను అమర్చాలన్న ఉద్దేశంతో రబీకి నీటిని విడుదల చేయలేదు. జలాశయం నీటినిల్వలు 43 టీఎంసీలకు చేరుకోగానే గేట్ల అమరిక పనులు చేపడతారు. ప్రస్తుతం జలాశయంలో 67 టీఎంసీల నీటినిల్వలు ఉన్నాయి. డిసెంబరు చివరికల్లా 43 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉంది. ఈలోపు గేట్ల అమరికకు అవసరమైన ఏర్పాట్లను మండలి ఇంజినీర్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే 15 గేట్ల నిర్మాణం పూర్తయింది. వాటిని అమర్చేలోగా మిగిలిన గేట్లనూ సిద్ధం చేయనున్నారు. వచ్చే నీటిఏడాది మే చివరిలోగా గేట్ల అమర్చే ప్రక్రియ పూర్తిచేయాలన్న ఒత్తిడి పెరిగింది.

తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లు

మత్తు రహిత యువ కర్ణాటక మన లక్ష్యం

చైతన్య జాతాలో పాల్గొన్న ఎమ్మెల్యే చంద్రప్ప, ఆధ్యాత్మిక గురువులు

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: మత్తు రహిత కళాశాలల ప్రాంగణాలు, ఆరోగ్య యువ కర్ణాటక నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు రాజీవ్ గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. భగవాన్ పేర్కొన్నారు. వర్సిటీ, అనుబంధ కళాశాలలు సంయుక్తంగా ఒణకే ఓబవ్వ కూడలిలో నిర్వహించిన మత్తు రహిత భారత్, అవయవ దానం జన జాగృతి జాతాను ప్రారంభించి మాట్లాడారు. ఉన్నత కళాశాల విద్యార్థుల్లో దురలవాట్లు సహజమైన వ్యసనంలా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు, మద్యపానం, తదితరాల వినియోగం విద్యార్థుల్లోని చైతన్యం, శక్తి, సామర్థ్యాలను హరించి వేస్తున్నాయి. విద్యార్థులలో చైతన్యం పెంపొందించి దురలవాట్లకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత అందరి ఉందన్నారు. హొళల్కెర ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప, ఆధ్యాత్మిక గురువులు డా. బసవకుమారస్వామి, శివలింగానందస్వామి, బసవమూర్తి మాదార చెన్నయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి చైతన్య సభకు హాజరైన వేలాది మంది విద్యార్థులు

ఏటీఎం ఎత్తుకెళ్లారు

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి తాలూకాలోని హొస వంటెమూరి గ్రామంలో ఇండియా బ్యాంక్-1కు చెందిన ఏటీఎంను నిందితులు ఎత్తుకెళ్లడంతో కలకలం రేగింది. ఆ యంత్రం కోసం గత మంగళవారం నుంచి వెతకగా.. ఊరి శివార్లలోని నిర్జన ప్రదేశంలో గురువారం ఉదయం లభించింది. దాన్ని పగలగొట్టి నగదు తీసుకోవడం సాధ్యం కాకపోవడంతో అక్కడే వదిలి నిందితులు పరారయ్యారు. ముగ్గురు యువకులు ఏటీఎం యంత్రాన్ని దొంగిలించుకుని వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజీలో రికార్డయింది.

నకిలీ కార్డుల రద్దు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలో గత ఐదేళ్లలో 2.43 లక్షల తెల్ల రేషన్ కార్డులను ఆహార, పౌర సరఫరాల శాఖ రద్దు చేసింది. కలబురగి ఎంపీ రాధాకృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నిముబెన్ జయంతి భాయి బంభానియా ఈ సమాచారం వెల్లడించారు. సాంకేతిక ఆధారంగా పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, శ్రీమంతులను గుర్తించడం తొలగించడంతో పాటు, నకిలీ కార్డులను అన్ని చోట్ల ఏరివేస్తున్నామని ఆమె తెలిపారు.

విద్యార్థులూ.. ఇష్టపడి చదవండి

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు భయంతో కష్టపడి చదవరాదని, ఇష్టపడి చదివితే వందకు వంద మార్కులు సాధించవచ్చని హొళల్కెర ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప పేర్కొన్నారు. గురువారం ఆయన హొళల్కెరలో తాలూకా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థుల పరీక్షల తయారీ చర్చా సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సారి పదో తరగతి పరీక్షల్లో వంద శాతం మార్కులు గడించే విద్యార్థులందరికీ వ్యక్తిగతంగా తలా రూ.లక్ష నగదు బహుమానాన్ని అందిస్తానని ప్రకటించారు. గతేడాది ఇద్దరు విద్యార్థులకు తలా రూ. 50 వేలు నగదు బహుమతులను అందించినట్లు గుర్తు చేశారు. తాలూకా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ విశ్రాంత డైరెక్టర్ ప్రసన్న కుమార్, నాగభూషణ్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల పరీక్షల తయారీ చర్చా సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంద్రప్ప

జలమార్గానికి మహర్దశ

పథకం పునరుద్ధరణకు అధికారుల చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : లండన్ తరహాలో బెంగళూరు నగరంలో తలపెట్టిన కోరమంగల రాజకాలువ (కె-100) ప్రజా జలమార్గానికి మళ్లీ జలకళ రానుంది. ఏడేళ్ల నుంచి నిలిచిన ఈ పథకాన్ని పునరుద్ధరించనున్నారు. యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పథకాన్ని చేపట్టారు. అనంతరం అధికారంలోకి వచ్చిన పాలకులు పట్టించుకోలేదు. దీనికి మళ్లీ జీవం పోసేందుకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) కొత్త పథకాన్ని సిద్ధం చేసింది. ఈ పథకాన్ని ఏ విధంగా అమలు చేయాలన్న అంశాన్ని గురించి పరిశీలించేందుకు గురువారం ఇక్కడి ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు జలమార్గాన్ని సందర్శించారు. ఆనేపాళ్య కూడలి నుంచి శాంతినగర బస్‌డిపో వరకు రెండు కిలోమీటర్ల మార్గంలో నడుస్తూ ..రాజకాలువలోకి మురుగునీరు ప్రవహిస్తున్నట్లు గుర్తించారు. మురుగునీటి ప్రవాహం కారణంగా ఆమార్గంలో నడిచేందుకు ప్రజలు ఇష్టపడలేదు. దుర్వాసన మధ్య ప్రజలు సంచారం ఇబ్బందికరంగా మారింది. కాలువ పొడవునా నివసిస్తున్న ప్రజలు తమ ఇంట్లో పోగవుతున్న చెత్తను ఆమార్గంలో వేయడంతో జలమార్గానికి ఉన్న సౌందర్యం మలినంలో కొట్టుకుపోతోంది. కాలువలో పూడిక తొలగించలేదు. జలమార్గంలో మురుగునీరు ప్రవహించకుండా ప్రత్యేక మురుగునీటి శుద్ధీకరించే కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటు చేసి మంచినీరు విడుదల చేసేందుకు జలమండలి పథకాన్ని రూపొందించి అమలు చేయనుంది. చుట్టుపక్కల నివాసాల నుంచి వచ్చే చెత్త నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు. మార్గం పొడవునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సర్వత్ర కాపాడే చర్యలు చేపడతారు. నడకమార్గం పూర్తిగా మలినం కావడంతో శుభ్రం చేయాలని చీఫ్ కమిషనర్ అధికారులకు సూచించారు. కోరమంగల రాజకాలువ (కె-100) కె.ఆర్.మార్కెట్ నుంచి బెళ్లందూరు వరకు 9.2 కిలోమీటర్ల వరకు జలమార్గం నిర్మాణ పనులు పూర్తి దశకు వచ్చాయి. కంబారగుండి వద్ద ఐదు ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్‌టీపీ ఏర్పాటు చేసి అక్కడ శుద్ధీకరించిన మంచినీరు కాలువలోకి విడుదల చేస్తామని చీఫ్ కమిషనర్ వివరించారు. మంచినీరు పూర్తిగా కాలువలో ప్రవహిస్తే ప్రజలు సంచరించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

అధికారులతో కలిసి.. కాలువ పనులు పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

నగరంలో ఆగిపోయిన జలమార్గం.. ప్రస్తుత పరిస్థితి

కొడిగడుతున్న విద్యాప్రభ

కన్నడ వర్సిటీలో ప్రాధ్యాపకుల కొరత

హంపీ కన్నడ విశ్వవిద్యాలయం ప్రాంగణం

హొసపేటె, న్యూస్‌టుడే: కన్నడ భాష, నేల సంరక్షణ, పరిశోధనల కోసం ఆవిర్భవించిన హంపీ కన్నడ విశ్వవిద్యాలయం ఆర్థిక, విద్యాపరమైన కష్టాలను ఎదుర్కొంటోంది. ప్రాధ్యాపకులు, పరిశోధక విద్యార్థులతో కళకళలాడాల్సిన తరగతి గదులు బోసిపోతున్నాయి. బోధనలు చేసే ప్రాధ్యాపకుల కొరతతో సరస్వతి నిలయం మూగబోతోంది. సగానికి సగం ప్రాధ్యాపకుల స్థానాలను భర్తీ చేయకపోవడంతో వర్సిటీ ఆవిర్భావ ఉద్దేశమే నీరుగారిపోతోందని భాషా కోవిదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీలో ఉన్న 16 విభాగాల్లో మొత్తం 72 మంది ప్రాధ్యాపకుల స్థానాల్లో కేవలం 34 మంది మాత్రమే మిగిలి ఉన్నారు. ప్రాధ్యాపకులు వృత్తివిరమణ పొందిన తరువాత ఆ స్థానాలను ప్రభుత్వం భర్తీ చేయకపోవడంతో పరిశోధనలకు అడ్డంకిగా మారుతోంది. దీంతో ఏడాదికేడాది వర్సిటీలో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గుతోందని వర్సిటీ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీరుగారిన ఉద్దేశం

కన్నడ భాష, సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రపై పెద్ద ఎత్తున పరిశోధనలు చేయటానికి భాషాపరమైన వర్సిటీ అవసరమని అప్పటి ముఖ్యమంత్రులు సారెకొప్ప బంగారప్ప, వీరప్పమొయిలీ సంకల్పించి 1991లో కమలాపుర సమీపం కన్నడ వర్సిటీకి బీజం వేశారు. ఆదిలో వర్సిటీలో బోధనలు, పరిశోధనలు చురుగ్గా సాగేవి. పదేళ్ల క్రితం నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపణలు రావడంతో ప్రభుత్వం కేటాయింపు పూర్తిగా తగ్గించింది. ఖాళీగా ఉన్న ప్రాధ్యాపకుల స్థానాలను కూడా భర్తీచేయలేదు. వర్సిటీలో పరిశోధక పట్టా (పీహెచ్‌డీ) పుచ్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని అభ్యర్థులు ఇక్కడ ప్రవేశం పొంది, ప్రాధ్యాపకులు లేక ఇబ్బంది పడుతున్నారు.

ప్రభుత్వానికి పలుమార్లు నివేదిక

వర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రాధ్యాపకుల స్థానాలను భర్తీచేయాలని పలుమార్లు ఉన్నత విద్యాశాఖకు నివేదిక సమర్పించాం.. కాని స్పందనలేదు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై గళమెత్తాలని విజయనగర జిల్లాల ఎమ్మెల్యేలను కోరాం.

-డాక్టర్ విరూపాక్షి పూజారహళ్లి, కులసచివుడు, హంపీ కన్నడ విశ్వవిద్యాలయం

తుంగభద్ర కలుషితంపై జల జాగృతి

సిరుగుప్ప, న్యూస్‌టుడే: తుంగభద్ర కలుషితంపై జల జాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జాతీయ స్వాభిమాన ఆందోళన, పర్యావరణ ట్రస్ట్ సంచాలకుడు మహిమా పాటిల్ పేర్కొన్నారు. పట్టణంలోని కమ్మ సంఘం కల్యాణమండపంలో పర్యావరణ వేత్తలు, స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ తుంగభద్ర నది పుట్టుక నుంచి చివరి వరకు పరిశ్రమలు, ఇతరత్రా వచ్చి చేరుతున్న కలుషిత నీటితో తుంగభద్ర నదిలో పర్యావరణం దెబ్బతిని నీటిలోని జలచరాలతో పాటు, ప్రాణులు, పక్షులు, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందన్నారు. నీరు తాగేందుకు అనువుగా లేకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కలుషితాన్ని అరికట్టేందుకు ప్రజలందరితో కలిసి ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. సభ్యులు మధవన్, బాలకృష్ణ నాయుడు, బసవలింగప్ప, చాగి సబ్బయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సిద్ధేశ్వర తాత పుణ్యస్మరణ

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: కురుగోడు తాలూకాలోని సిద్ధరాంపుర సిద్ధేశ్వర తాత 21వ పుణ్యస్మరణ కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా పూజ నిర్వహించి కలశాలతో ఊరేగింపుగా వచ్చారు. డోళు కుణిత, పూర్ణకుంభ, నందిధ్వజం, వీరగాసె తదితర కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. 11 మంది నవ వధూవరులు ఒక్కటయ్యారు. అనంతరం చిదానందతాత, వామదేవ శివాచార్య, మరిబసవరాజ రాజదేశీకేంద్ర శివాచార్య స్వామీజీలకు పలువురు భక్తులు తులాభారం నిర్వహించారు. స్వామీజీలు మాట్లాడుతూ నేడు విద్యార్థులతో పాటు ఇతరులు కూడా చరవాణి, టీవీ, సినిమాల మోజులో పడ్డారు. విద్యార్థులు పుస్తకపఠనం, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై దృష్టి పెడితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉటకనూరు మరిబసవరాజ రాజదేశీకేంద్ర శివాచార్య స్వామిజీ మాట్లాడుతూ భక్తులు భక్తిభావంతో నడిచే విధంగా ఏటా శ్రీమఠంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సిద్ధేశ్వర తాత, శ్రీశైల వీరభద్ర శివాచార్య ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి మాట్లాడారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు.

కలశాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

స్వామీజీకి తులాభారం నిర్వహిస్తున్న భక్తులు

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

జనవరి 3న అంబాదేవి జాతర

వేడుక ప్రారంభించనున్న సీఎం

సింధనూరు, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటక ప్రాంతంలో పెద్ద జాతర్లలో ఒకటైన సింధనూరు తాలూకా అంబామఠంలోని అంబాదేవి జాతర జనవరి 3న ప్రారంభం కానుంది. ఈ ఏడాది విశేషంగా నూతన ఆలయ నిర్మాణంలో ఉండగా జాతర జరుగుతోంది. జాతరను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని శాసనసభ్యుడు బాదర్లి హంపన గౌడ వెల్లడించారు. ఆయన మాజీ ఎంపీ కె.విరుపాక్షప్ప, అధికారులతో కలిసి గురువారం జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా పాతకాలపు దుకాణాలు, కట్టడాలు తొలగించి మైదానాన్ని విశాలంగా మార్చారు. దేశంలోని 18 శక్తిపీఠాల్లో సింధనూరు అంబాదేవి పీఠం కూడా ఒకటని, దీనికి 400 ఏళ్ల చరిత్ర ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ఏడాది జాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరపనున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

అంబామఠంలో అధికారులతో కలసి జాతర ఏర్పట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంపీ

కనుల పండువగా ఆంజనేయ రథోత్సవం

ప్యాటి ఆంజనేయ స్వామి రథోత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణ ప్రజల ఆరాధ్య దేవుడు భట్రహళ్లి ఆంజనేయస్వామి రథోత్సవం గురువారం సాయంత్రం కనుల పండువగా జరిగింది. స్వామివారి ఆలయం నుంచి ప్రధానవీధి వరకూ భక్తులు రథాన్ని లాగారు. పటేల్‌నగర్, అమరావతి, అనంతశయనగుడి, చాపలగడ్డ, హంపీ మార్గం నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు.

సిరుగుప్ప, న్యూస్‌టుడే: దేశనూరు రహదారిలో వెలసిన ప్యాటి ఆంజనేయ స్వామి ఆలయ ఉత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా ఉదయం తుంగభద్ర నదికి వెళ్లి గంగా పూజ నిర్వహించారు. స్వామికి పంచామృత అభిషేకం, పూర్ణ కుంభాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. వెండి ఆభరణాలు, తులసి దండలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు.

అలంకరణలో ప్యాటి ఆంజనేయ స్వామి

వైభవంగా గురుదత్తాత్రేయస్వామి జయంతి

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: దత్తజయంతిని పురస్కరించుకుని ఇంటూరి నగర్‌లోని అనఘాదేవిసమేత దత్తాత్రేయస్వామి ఆలయంలో గురువారం వేడుకలు ఘనంగా ఆచరించారు. రామకృష్ణశాస్త్రి నేతృత్వంలో స్వామివారి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పుష్పాలు, ఆభరణాలతో అలంకరించారు. దత్తసాయి నగర్‌లోని దత్తాత్రేయుడికి పుష్పాలు, పండ్లతో అలంకరించి పూజలు చేపట్టారు. బ్రాహ్మణ వీధిలోని నాగేశ్వర ఆలయంలో గురుదత్తస్వామి, శిర్డీసాయిబాబాలను అభిషేకించారు. పుష్పాలతో అలంకరించారు. ఆలయ పండితుడు శంకరభట్ దత్తచరిత్రను భక్తులకు ఉపదేశించారు. ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఇంటూరి నగర్ కాశీ విశాలాక్షి, విశ్వనాథుడికి ప్రత్యేక పూజలు జరిపారు. పౌర్ణమిని పురస్కరించుకుని సత్యనారాయణవ్రతం చేపట్టారు. ఆలయాల కమిటీల అధ్యక్షులు, సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దత్తసాయిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: దత్త జయంతిని గురువారం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పట్టణంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శారద శంకర సేవా సమితి, బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో దత్తాత్రేయుడు, శృంగేరి శారదాంబ, ఆదిగురు శకరచార్య చిత్రపటాలను ప్రతిష్ఠించి పూలమాలలతో అలంకరించారు. దత్తయాగం, ఇతర ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి లోక కల్యాణార్థం హోమం జరిపారు.

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం 17వ వార్డు దత్తసాయి నగర్‌లో వెలిసిన దత్తాత్రేయ దేవస్థానంలో గురువారం గురుదేవ దత్తజయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామికి అభిషేకం, ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, రాజేశ్వరి, హొన్నప్ప తదితరులు దత్తసాయిని దర్శనం చేసుకున్నారు.

సాలుంచిమర క్యాంపు (కారటగి), న్యూస్‌టుడే: తాలూకాలోని సాలుంచిమర క్యాంపు షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం దత్త జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం కాకడ హారతి అనంతరం దత్త స్వరూపి షిర్డీ సాయిబాబాకు మంగళద్రవ్య పంచామృత అభిషేకం తర్వాత బాబా వారిని అలంకరించి పూజలు జరిపారు. నవగ్రహ అష్ట దిక్పాలక మంటపారాధన, సహస్ర నామ దత్త హోమం నిర్వహించారు. ఆలయ సమితి అధ్యక్షుడు కొల్లా నాగేశ్వరరావు, కార్యదర్శి కంఠమని శ్రీనివాసరావు, ఇతర సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో షిర్డీ సాయిబాబా

బళ్లారి గ్రామీణ : నాగేశ్వర ఆలయంలోని గురుదత్తకు, శిర్డీ సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ

బళ్లారి : దత్తసాయికి విశేష అలంకరణ

గంగావతి శంకరమఠంలో దత్తజయంతి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

గంగావతి,న్యూస్‌టుడే: గంగావతి శంకరమఠంలో గురువారం దత్త జయంతిని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దత్తాత్రేయుని పాదుకలకు అభిషేకం, అష్టోత్తర పారాయణం, పల్లకీ ఉత్సవం, ఊయల సేవలను నెరవేర్చారు. అర్చకులు మహేశ్‌భట్ జోషి, కుమార్‌భట్ ఈ ధార్మిక కార్యాలను నెరవేర్చారు. కార్యక్రమంలో శకంరమఠం ధర్మకర్త నారాయణరావ్ వైద్య, జగన్నాథ్ అళవండికర్, బాలకృష్ణ దేశాయ్, శేషగిరి గడీద్ పాల్గొన్నారు.

సిరుగుప్ప: దత్త హోమం నిర్వహిస్తున్న దృశ్యం

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

సత్యాగ్రహంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజు, చిత్రంలో సత్యబాబు, తదితరులు

1084వ రోజుకు నిరవధిక సత్యాగ్రహం

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని భూపోరాట సమితి చేస్తున్న నిరవధిక సత్యాగ్రహం గురువారానికి 1084వ రోజుకు చేరుకుంది. కుడతిని, వేణివీరాపురం, జానెకుంటె, హరగినడోణి, సిద్ధమ్మనహళ్లి, కొళగల్లు, యరంగలి తదితర గ్రామాలకు చెందిన రైతులు ఆందోళనలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజు, సత్యబాబు, తిప్పేస్వామి, జంగ్లిసాబ్ తదితరులు మద్దతు పలికారు.

ఘనంగా సామూహిక వివాహాలు

సామూహిక వివాహ కార్యక్రమంలో ఒక్కటైన జంటలు

కారటగి, న్యూస్‌టుడే: బూదగుంప, తిమ్మాపుర, హాలసముద్ర మూడు గ్రామాల కూడలి శరణ బసవేశ్వర ఆలయ ఆవరణలో గురువారం సామూహిక వివాహాలు జరిగాయి. 16 జంటలు నూతన దాంపత్య జీవనంలోకి అడుగిడాయి. బుక్కసాగర కరిసిద్ధేశ్వర మఠ విశ్వారాధ్య స్వామీజీ నూతన వధూవరులను ఆశీర్వదించి మాట్లాడుతూ వధూవరులు ఒకరినొకరు అర్థం చేసుకుని సంసార జీవితాన్ని సుఖమయం చేసుకోవాలన్నారు. పిల్లల్ని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. బూదగుంప గ్రామ కొట్టూరు స్వామి, విరక్తిమఠ సిద్ధేశ్వర స్వామీజీ మాట్లాడారు.

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

యశవంతకుమార్ (పాతచిత్రం)

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర గాంధీనగర వ్యాప్తికి చెందిన యశవంతకుమార్ (24) అనే యువకుడు అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. యశవంతకుమార్ స్థానిక జానకి ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. డిసెంబరు 2న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. అతని వివరాలు తెలిస్తే తమకు తెలియజేయాలని పోలీసు కోరారు.

ప్రోత్సాహధనానికి దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి అల్పసంఖ్యాక సముదాయానికి చెందిన బీఎడ్ అభ్యర్థులకు విశేష ప్రోత్సాహధనం అందించడానికి ఆసక్తి గల వారి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

నేడు వీఎస్కేయూలో యువజనోత్సవం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10గంటలకు వీఎస్కేయూలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ సభాభవనంలో అంతర్ కళాశాలల యువజనోత్సవం-2025 నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాజ్యోత్సవ పురస్కార గ్రహీత శాంతిబాయి, ఉపకులపతి మునిరాజు, రిజిస్ట్రార్ ఎన్.ఎం.సాలి, అధ్యాపకులు నాగరాజ, శాంతనాయక్ తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

లోకేష్ రాథోడ్ దాము.. మట్టిలో మాణిక్యం

ఖేలో ఇండియా విశ్వవిద్యాలయం స్థాయిలో రాణింపు


లాంగ్‌జంప్‌లో లోకేష్ రాథోడ్ దాము

బళ్లారి, న్యూస్‌టుడే: రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం.. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్తేనే నాలుగేళ్లు నోట్లోకి వెళ్తాయి. ఇలాంటి కుటుంబంలో జన్మించిన లోకేష్ రాథోడ్ దాము క్రీడల్లో రాణించాలనే పట్టుదలతో నిరంతరం శ్రమిస్తున్నాడు. అదే కసితో కష్టపడి విశ్వవిద్యాలయం స్థాయిలో రాణించి ఖేలో ఇండియా పోటీలకు ఎంపికయ్యాడు. రాజస్థాన్‌లో జరిగిన ఖేలో ఇండియా (అథ్లెటిక్) డెకాథ్లాన్‌లో 4,900 పాయింట్లతో కాంస్య పతకం సాధించి, బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చాడు.

ప్రతిభను పేదరికం అడ్డురాదు

ప్రతిభకు పేదరికం అడ్డురాదని క్రీడాకారుడు లోకేష్ రాథోడ్ నిరూపించాడు. యాదగిరి ఉక్కినహళు గ్రామ పంచాయతీ, భీమానాయక్ తాండాకు చెందిన దాము రాథోడ్, గంగాబాయిల కుమారుడు లోకేష్ రాథోడ్ దాము (22). నిరుపేద కుటుంబం కావడంతో ఉపాధి కోసం మహారాష్ట్ర, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లడంతో అక్కడే చదువుకున్నాడు. ప్రస్తుతం ఉమ్మడి బళ్లారి జిల్లా హూవినహడగలి పట్టణంలోని జీబీఆర్ డిగ్రీ కళాశాలలో బీఏ చివరి ఏడాది చదువుతున్నాడు. ఎన్ని కష్టాలు వచ్చినా లోకేష్ రాథోడ్ ప్రాథమిక దశ నుంచి అథ్లెటిక్‌లో ప్రతిభ కనబరిచాడు. అతనిలో ఉన్న ప్రతిభను గుర్తించి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. 15సార్లు పైగా జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు.

జాతీయ స్థాయిలోనూ సత్తా..

బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వ్యాప్తిలోకి హూవినహడగలి జీబీఆర్ కళాశాల వస్తోంది. యాదగిరి అత్యంత వెనుకబడిన ప్రాంతం కావడంతో క్రీడాకారులకు ప్రోత్సాహం కరవై చివరికి జీబీఆర్ కళాశాలలో బీఏలో చేరాడు. విశ్వవిద్యాలయం స్థాయిలో జరిగే అథ్లెటిక్స్‌లో లోకేష్ రాథోడ్ సత్తాచాటాడు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో ఈ నెల 1 నుంచి జరుగుతున్న డెకాథ్లన్‌లో (100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, 400 మీటర్ల పరుగు, 110 మీటర్ల హర్డిల్స్, డిస్కస్‌త్రో, 1500 మీటర్ల పరుగులో ప్రతిభ కనబరిచి 4,900 పాయింట్లు సాధించాడు. గతంలో 6,441 పాయింట్లు సాధించిన ఇతడు కాలుకు గాయం అవడంతో పట్టుదలతో శ్రమించి 4,900 పాయింట్లతో కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరాజు, రిజిస్ట్రార్లు, వ్యాయామ విభాగం ఆచార్యులు, తదితరులు రాథోడ్ అభినందించారు. లోకేష్ రాథోడ్ దాము 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ యాదగిరి అత్యంత వెనుకబడిన జిల్లా. ఈ జిల్లాకు చెందిన యువకుడు ఒలింపిక్స్ రాణించి, దేశంలోనే యాదగిరికి ప్రత్యేక గుర్తింపు తీసుకుని రావాలని ఉంది. భవిష్యత్తులో ఈ కల నెరవేరుతుందని అతడు పేర్కొన్నాడు.

ఖేలో ఇండియాలో విజేతగా నిలిచిన క్రీడాకారులతో రాథోడ్ (కుడి చివరి వ్యక్తి)

వీధి కుక్కలను నియంత్రించాలి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె వ్యాప్తిలో వీధి కుక్కలను నియంత్రించాలని నగర పాలికె కమిషనర్ మంజునాథ తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం పాలికె వ్యాప్తిలోకి వచ్చే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఆసుపత్రులు, క్రీడామైదానాలు, బస్సు ప్రాంగణాలు, తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని ఆయా యాజమాన్యాలకు సూచించారు. ఈ ప్రాంతాల్లో ఉన్న వీధి కుక్కల సమాచారం నగర పాలికెకు సమాచారం ఇవ్వాలన్నారు. పాలికె అధికారులు పట్టుకొని కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స తర్వాత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్డులో వదిలి ఆహారం, సౌకర్యాలు కల్పిస్తారని పేర్కొన్నారు.

12న తపాలా పింఛను అదాలత్

బళ్లారి, న్యూస్‌టుడే: తపాలా శాఖలో పింఛనుదారుల సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 12న సాయంత్రం 4 గంటలకు బళ్లారి విభాగ తపాలా శాఖ కార్యాలయంలో పింఛను అదాలత్ నిర్వహిస్తున్నట్లు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పింఛనుదారులు పూర్తి వివరాలను స్థానిక కోటె ప్రదేశంలోని ప్రాదేశిక తపాలా శాఖ కార్యాలయంలో ఈనెల 10లోపు సమర్పించాలని సూచించారు.

6న ఉచిత వైద్య పరీక్ష శిబిరం

శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేస్తున్న సంఘం ప్రముఖులు

హొసపేటె, న్యూస్‌టుడే: వాల్మీకి సమాజానికి చెందిన ప్రస్తుత, వృత్తి విరమణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, వాల్మీకి నాయక సంఘాలు సంయుక్తంగా ఈనెల 6న ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రముఖులు దేవరమనె శ్రీనివాస్, వైద్యులు మహేంద్ర తళవార్, ప్రశాంత్ తెలిపారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 35వ వార్డు పుణ్యానందపురి కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరం ఉదయం 10 నుంచి సాయంత్రం 4దాకా సాగుతుందని తెలిపారు. మహిళలు, వృద్ధులు, యువకులు అన్ని వర్గాలకు సంబంధించిన వ్యాధులకు సుమారు 15 మంది వైద్యులు శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు, బిళ్లలు కూడా అందిస్తామన్నారు. ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేనివారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సంఘం ప్రముఖులు డాక్టర్ కడ్లబాళు పన్నంగధర, కిశోర్‌కుమార్, శివశంకర్ తదితరులు పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు.

నేడు చిరుధాన్యాలపై అవగాహన నడక

హొసపేటె, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చిరుధాన్యాలపై అవగాహన నడక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆ శాఖ సంయుక్త సంచాలకుడు మంజునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు ఏపీఎంసీ యార్డు నుంచి ప్రముఖ కూడళ్లగుండా సాగి, క్రీడామైదానాన్ని చేరుకుంటుందని తెలిపారు. పలు సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. డీసీ కవితా మన్నికేరి ప్రారంభిస్తారు.

● **10న చిరుధాన్యాల వంటకాల పోటీలు..** చిరు ధాన్యాల వంటకాల పోటీలను 10వ తేదీన వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశామని సంయుక్త సంచాలకుడు తెలిపారు. పురుషులు కూడా పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఉత్సాహంతులు పాల్గొనాలని కోరారు.

దారి తప్పిన జింకపిల్లకు సాంత్వన

సేదతీరుతున్న జింకను ఆసక్తిగా చూస్తున్న చిన్నారులు, విద్యార్థులు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పీడబ్ల్యూడీక్యాంపులో గురువారం ఉదయం ఓ జింక పిల్ల దారి తప్పి హ్యాపీ కిడ్స్ పాఠశాల మైదానంలోకి వచ్చేసింది. దీంతో అక్కడున్న చిన్నారి విద్యార్థులు కంగారు పడ్డారు. విషయం తెలుసుకుని అక్కడే ఉన్న వనసిరి ఫౌండేషన్ పరతినిధులు అక్కడకు చేరుకుని జింకను పట్టుకుని సంరక్షించారు. మాన్విలోని అటవీ అధికారులకు కబురు పెట్టగా మధ్యాహ్నం సింధనూరు చేరుకున్న మాన్వి రేంజ్ అధికారులు జింకను తమ వశం చేసుకున్నారు. దీనిని మళ్లీ జింకల మందకు తరలిస్తామని అధికారులు తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కంప్లి, న్యూస్‌టుడే: స్థానిక బెళగోడు మార్గంలోని చంద్రమౌళేశ్వర రుక్మిణి పాండురంగ ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం కంప్లికోటె తుంగభద్ర నది నుంచి ఊరేగింపుగా గంగా జలం తెచ్చి విగ్రహాలను అభిషేకించారు. వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి. గుండ్లద్దిగెరె ప్రవచన కార జంబణ గౌడ ధార్మిక ఉపన్యాసం చేశారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. రుక్మిణి పాండురంగ సేవా ట్రస్టు ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అలంకరణలో రుక్మిణీ పాండురంగ స్వామి

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

04-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1622.23	1629.61
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	476	3,246
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,309	5,224
నీటి నిల్వ (టి.ఎం.సి)	67.806	92.610
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

'పరమేశ్వర్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలి'

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు శివకుమార్, చిత్రంలో సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీలో నిజాయతీ గల కార్యకర్తగా, పార్టీలో సీనియర్ నేతగా ఉంటూ పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్న డా.పరమేశ్వర్‌ను ముఖ్యమంత్రి చేయాలని చలవాది మహాసభ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం పత్రికా భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ డా.జి.పరమేశ్వర్‌కు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. పార్టీని బలోపేతం చేసి వరుసగా ఎనిమిది సంవత్సరాలు కేపీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఆయన కేపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రిగా అయ్యే అవకాశాన్ని చాలాసార్లు కోల్పోయారు. ప్రస్తుతం ఆయనకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై పార్టీ అధిష్ఠానం ఆలోచన చేయాలని కోరారు. సంఘం సభ్యులు లోకేష్, శంకర్, హనుమేష్, కట్టేమని, మానయ్య, మల్లికార్జున్, మధురాజ్, శేషప్ప పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతానికి పిలుపు

సాంగత్రయ సంస్కృత పాఠశాలలో జాగృతి కార్యక్రమంలో పాల్గొన్న అభియాన ప్రతినిధులు, తదితరులు

కంప్లి, న్యూస్‌టుడే: నిర్మల తుంగభద్ర అభియాన చేపడుతున్న మూడో విడత జల జాగృతి - జన జాగృతి పాదయాత్రను విజయవంతం చేద్దామని అభియాన ప్రధాన సంచాలకుడు మహిమా పటేల్ తెలిపారు. కంప్లి సాంగత్రయ సంస్కృత పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేవరకు పరిసరాల సంరక్షణ సాధ్యం కాదన్నారు. అభియాన సంచాలకుడు డాక్టర్ శివకుమార్ మాలిపాటిల్ మాట్లాడుతూ తుంగభద్ర నదిలో కలుస్తున్న మురుగు ప్రదేశాలను గుర్తించామన్నారు. ఆయా ప్రదేశాల్లో గ్రామ పంచాయతీల పాలక మండళ్లకు మురుగు కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచిద్దామన్నారు. జాగృతి పోస్టర్లను ప్రదర్శించారు. అభియాన తాలూకా సంచాలకుడు వై.మాధవ రెడ్డి, మాధవన్, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ జంబునాథ గౌడ, ఎం.సుధీర్, బ్రహ్మయ్య, వి.ఎల్.బాబు, ఎ.సి.దానప్ప, ఎస్.ఎం.నాగరాజ్ పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో హిరియూరులో యూజీడీ పనులు

యూజీడీ పనులపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా బాధ్యమంత్రి సుధాకర్

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: రూ. 100 కోట్లతో హిరియూరులో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (యూజీడీ) పనులను చేపట్టనున్నట్లు జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఇక్కడ అధికారుల సభలో యూజీడీ పనుల ప్రగతిని సమీక్షించారు. హిరియూరు పట్టణం పాత ఊరులో వేదావతి నదికి దక్షిణ ప్రాంతాన తొలుత పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందన్నారు. అధికారులు వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి అభివృద్ధి పనులను ప్రారంభించాలని సూచించారు. పట్టణంలో మురుగు నీటిపారుదలకు సుమారు 109 కి.మీ. దూరం నూతన పైపులైను నిర్మించాల్సి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

అయ్యప్ప భక్తుడి దాతృత్వం

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాలధారులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఒక్క రోజు, రెండు రోజులు కాదు.. ఏకంగా అయిదేళ్ల నుంచి 500 మంది అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం దానం చేస్తూ అయ్యప్ప భక్తిని చాటుతున్నారు బళ్లారి నగరానికి చెందిన అయ్యప్ప మాలధారి సుబ్బారెడ్డి. ఈయన స్థానిక సిరుగుప్ప రహదారిలోని రామనగర కోదండ రామ దేవస్థానం ఎదురుగా హెచ్చెల్సీ-14 కాలువ గట్టుపై నిర్మించిన ఆశ్రమంలో అయ్యప్ప పీఠం ఏర్పాటు చేశారు. ఆశ్రమానికి ఆనుకుని కాలువలో తుంగభద్ర నీరు ప్రవహిస్తుంది. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో అయ్యప్ప మాల ధరించిన భక్తులు ఆశ్రమానికి చేరుకుని అక్కడే స్నానాలు చేసి శివపూజ, ఆంజనేయ, శ్రీరాముడికి పూజలు చేసి అయ్యప్పను స్వామిని దర్శనం చేసుకుంటారు. అక్కడే భక్తుడు సుబ్బారెడ్డి తన బృందంతో సిద్ధం చేసిన అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3.30 గంటలకు ఎంత మంది భక్తులు వచ్చినా అన్నప్రసాదం వడ్డిస్తారు. రోజూ 60 కిలోల బియ్యంతో అన్నం, పాయసం, ఇతర వంటకాలను వండి వడ్డిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తుడు సుబ్బారెడ్డి 'న్యూస్‌టుడే' మాట్లాడుతూ ఐదేళ్లుగా అన్నదానం చేస్తున్నాం. నిత్యం రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు ఖర్చు వస్తుందన్నారు. భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తే తీసుకుంటున్నాం. నగర ప్రముఖుడు భీమనేని భాస్కర్ ఈసారి 45 రోజులకు సరిపడా పాయసం వండటానికి అవసరమైన సరకులు అందిస్తున్నారు. అయ్యప్ప భక్తులకు ప్రసాదం వితరణ చేయడం తృప్తిగా ఉందని ఆయన పేర్కొన్నారు.

అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

రథోత్సవంలో పాల్గొన్న విద్యాభారతి స్వామీజీ భక్తులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి సత్యనారాయణ పేటెలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం లక్ష్మీ వేంకటేశ్వర కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం మహాభిషేకం, లక్ష్మీ నారాయణ హోమం అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి కల్యాణం జరిగింది. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తుల జయ, జయ ధ్వనుల మధ్య బ్రహ్మ రథోత్సవం నిర్వహించారు. పరమ హంస నారాయణ విద్యాభారతి స్వామీజీ సాన్నిధ్యం వహించారు. స్వామి కల్యాణం సందర్భంగా అయిదు రోజులుగా ఆలయంలో వివిధ ధార్మిక కార్యక్రమాలు జరిగాయి.

భక్తిశ్రద్ధలతో మండల పూజ

అయ్యప్ప మండలపూజలో పాల్గొన్న మాలధార స్వాములు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: అయ్యప్ప మండల పూజను గురువారం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పూజ పురస్కరించుకుని స్వామికి ఉదయం వివిధ అభిషేకాలు, పూజలు నిర్వహించి, పల్లకీ సేవ నిర్వహించారు.

రాజ్యాంగాన్ని గౌరవించాలి

ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి.శాంతి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని

బళ్లారి, న్యూస్‌టుడే: సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయం, ఆలోచన, వ్యక్తీకరణ, విశ్వాసం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్యం, వ్యక్తి పట్ల గౌరవం వంటి అన్ని అంశాలు రాజ్యాంగంలో పొందుపరిచారు. ఇది దేశానికి దృఢమైన పునాది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ అధ్యక్షురాలు జస్టిస్ కె.జి.శాంతి పేర్కొన్నారు. జిల్లా న్యాయవ్యవస్థ, న్యాయసేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వుంకి సన్నరుద్రప్ప లా కళాశాల సభాభవనంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని, రాజ్యాంగాన్ని 1949 నవంబరు ఆమోదించారన్నారు. ఆమోదం పొందిన రోజును గుర్తుచేసుకునేందుకు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లు న్యాయమూర్తి వివరించారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది, లిఖిత రూపం, దేశంలో ఏదైనా చట్టం రూపొందించాలంటే రాజ్యాంగం దాని దృఢమైన పునాదిగా పనిచేస్తుందన్నారు. దేశంలోని పరిపాలన, శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, అన్ని చట్టాలు చట్టబద్ధంగా పనిచేయడానికి రాజ్యాంగం మార్గనిర్దేశం చేస్తుందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం. ఇందులో అనేక కులాలు, మతాలు, భాషలు, విభిన్న సంస్కృతులు ఉన్నాయి. రాజ్యాంగానికి అనుగుణంగా జీవించే అవకాశం ఉంది. రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తే ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని, లా కళాశాల అధ్యక్షుడు టి.నరేంద్రబాబు, సభ్యులు చంద్రశేఖర్, ఉడేద ప్రభుదేవ, కళాశాల ప్రధాన ఆచార్యులు డా.రజనికుమారి, అధ్యాపకులు, లా విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయవాదులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు



(c) eenadu

'సామాజిక బహిష్కరణ'కు అంతమేదీ?

బెంగళూరు (హలసూరు),న్యూస్‌టుడే : ఏ వ్యక్తి లేదా కుటుంబాన్ని, కుటుంబ సభ్యుడిని సామాజికంగా బహిష్కరిస్తే కఠిన శిక్షను, జరిమానాను విధించేలా ప్రభుత్వం ముసాయిదాను సిద్ధం చేసింది. సామాజిక బహిష్కరణకు పాల్పడిన వారికి రూ.లక్ష జరిమానా, మూడేళ్ల కారాగార శిక్ష విధించేలా నిబంధనలు రూపొందించారు. బహిష్కరించే వారు, పంచాయితీ నిర్వహించి తీర్పులు ఇచ్చేవారందరూ నిందితులు అవుతారు. కర్ణాటక సామాజిక బహిష్కారం నుంచి ప్రజలకు రక్షణ ముసాయిదా-2025ను డిసెంబరు 8 నుంచి బెళగావిలో ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. బహిష్కరణకు గురైన వారు స్థానిక ఠాణా లేదా న్యాయమూర్తికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. న్యాయమూర్తి విచారణకు ఆదేశించడంతో పాటు బాధితులకు పరిహారాన్ని అందించేలా ముసాయిదాను సిద్ధం చేశామని న్యాయ, శాసనసభ వ్యవహారాల శాఖ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. గ్రామాలు, సముదాయం నుంచి బహిష్కరణ, ధార్మిక, బహిరంగ ప్రదేశాల నుంచి, హోటళ్లు, పాఠశాల, ఆసుపత్రి, సముదాయ భవనాలు, వివాహం, అంత్యక్రియలు తదితర ప్రాంతాలకు రాకుండా బహిష్కరణ శిక్షను విధించినా, చట్టం వర్తించేలా ముసాయిదాను రూపొందించామని ఆయన వివరించారు.

జలమార్గానికి మహర్దశ

పథకం పునరుద్ధరణకు చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : లండన్ తరహాలో బెంగళూరు నగరంలో తలపెట్టిన కోరమంగల రాజకాలువ (కె-100) ప్రజా జల మార్గానికి మళ్లీ జలకళ రానుంది. ఏడేళ్ల నుంచి నిలిచిన ఈ పథకాన్ని పునరుద్ధరించనున్నారు. యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పథకాన్ని చేపట్టారు. అనంతరం అధికారంలోకి వచ్చిన పాలకులు పట్టించుకోలేదు. దీనికి మళ్లీ జీవం పోసేందుకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) కొత్త పథకాన్ని సిద్ధం చేసింది. ఈ పథకాన్ని ఏ విధంగా అమలు చేయాలన్న అంశాన్ని గురించి పరిశీలించేందుకు గురువారం ఇక్కడ ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు జలమార్గాన్ని సందర్శించారు. ఆనేపాళ్య కూడలి నుంచి శాంతినగర బస్టాండ్ వరకు రెండు కిలోమీటర్ల మార్గంలో నడుస్తూ ..రాజకాలువలోకి మురుగునీరు ప్రవహిస్తున్నట్లు గుర్తించారు. మురుగునీటి ప్రవాహం కారణంగా ఆమార్గంలో నడిచేందుకు ప్రజలు ఇష్టపడలేదు. దుర్వాసన మధ్య ప్రజలు సంచారం ఇబ్బందికరంగా మారింది. కాలువ పొడవునా నివసిస్తున్న ప్రజలు తమ ఇంట్లో పోగవుతున్న చెత్తను ఆమార్గంలో వేయడంతో జలమార్గానికి ఉన్న సౌందర్యం మలినంలో కొట్టుకుపోతోంది. కాలువలో పూడిక తొలగించలేదు. జలమార్గంలో మురుగునీరు ప్రవహించకుండా ప్రత్యేక మురుగునీటి శుద్ధీకరించే కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటు చేసి మంచినీరు విడుదల చేసేందుకు జలమండలి పథకాన్ని రూపొందించి అమలు చేయనుంది. చుట్టుపక్కల నివాసాల నుంచి వచ్చే చెత్త నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు. మార్గం పొడవునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి స్వచ్ఛత కాపాడే చర్యలు చేపడతారు. నడకమార్గం పూర్తిగా మలినం కావడంతో శుభ్రం చేయాలని చీఫ్ కమిషనర్ అధికారులకు సూచించారు. కోరమంగల రాజకాలువ (కె-100) కె.ఆర్.మార్కెట్ నుంచి బెళ్లందూరు వరకు 9.2 కిలోమీటర్ల వరకు జలమార్గం నిర్మాణ పనులు పూర్తి దశకు వచ్చాయి. కుంబారగుండి వద్ద ఐదు ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్‌టీపీ ఏర్పాటు చేసి అక్కడ శుద్ధీకరించిన మంచినీరు కాలువలోకి విడుదల చేస్తామని చీఫ్ కమిషనర్ వివరించారు. మంచినీరు పూర్తిగా కాలువలో ప్రవహిస్తే ప్రజలు సంచరించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

అధికారులతో కలిసి.. కాలువ పనులు పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

సగంలో ఆగిపోయిన జలమార్గం.. ప్రస్తుత పరిస్థితి

అవినీతి.. ఆకాశమంత!

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కేరళలో అవినీతి, లంచగొండితనం 10 శాతం ఉండగా, కర్ణాటకలో 63 శాతం ఉందని ఉప లోకాయుక్త జస్టిస్ బి.వీరప్ప తెలిపారు. తాను ఉపలోకాయుక్తగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆ దరిద్రాన్ని కళ్లారా చూడవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానంలో న్యాయవాది తుళశవనూరు శంకరప్ప రాసిన 'ఓవర్‌సీస్ ట్రావెలాగ్' పుస్తకాన్ని విడుదల చేసి మాట్లాడారు. అవినీతి విషయంలో కర్ణాటక దేశంలో ఏదో స్థానంలో ఉందన్నారు. అవినీతి, లంచగొండితనాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించకపోతే భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరించారు. తాను వెళ్లిన ఆసుపత్రి, ప్రభుత్వ హాస్టళ్లలో అవినీతికి దూరంగా ఉంటామని సిబ్బందితో ప్రమాణం చేయిస్తానని చెప్పారు. మహిళలు శక్తిసంఘాలుగా మారుతున్నప్పటికీ వారిలో కొందరు లంచాలు తీసుకుంటున్నారని తెలిపారు. సీనియరు న్యాయవాదులు ఎంటీ నాణయ్య, తుళశవనూరు శంకరప్ప, న్యాయవాది సంఘం అధ్యక్షుడు వివేక్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

దత్తాత్రేయుడికి చంద్రహారతి!

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : విద్యానగరి నది ఒడ్డున హనుమంతనగరలో వెలసిన బలమురి శేషమహాగిరి పతి ఆలయంలో కొలువైన దత్తాత్రేయుడికి దత్తజయంతి సందర్భంగా పెద్దఎత్తున పూజలు, అభిషేకాలు, హోమాలు, పూర్ణాహుతులు నిర్వహించారు. మూలవిరాట్టుకు వెండికవచ ధారణతో శోభిల్లేలా అలంకరించారు. చంద్రహారతి, సూర్యహారతి, నక్షత్రహారతి, మహామంగళ హారతుల వీక్షణకు భక్తులు తరలివచ్చారు. ఆలయంలో గురుశాంతి హోమం నిర్వహించిన వేదపండితులు. భక్తులకు ఆశీర్వచనం పలికారు. మాజీ మేయర్ కె.చంద్రశేఖర్ తదితర ప్రముఖులు ఆలయాన్ని సందర్శించారు.

దివ్యాలంకరణలో శ్రీదత్తాత్రేయుడు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	55
క్యారెట్-	70
బీరకాయలు-	60
క్యాబేజీ-	35
క్యాలీఫ్లవర్(ఒక్కటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	105
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	80
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	60
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	165
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	95
బత్తాయి-	60

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

తుంగభద్ర క్రస్ట్‌గేట్ల బిగింపునకు వేళాయె..

నేటి నుంచి ముందస్తు పనులు షురూ

హొసపేటె, న్యూస్‌టుడే: కర్ణాటకాంధ్ర జీవనాడి తుంగభద్ర డ్యామ్ క్రస్ట్‌గేట్ల బిగింపు పనులకు ఎట్టకేలకు ముహూర్తం కుదిరింది. గేట్ల బిగింపునకు ముందస్తుగా చేపట్టాల్సిన పనులను శుక్రవారం నుంచి మొదలుపెడుతున్నారు. నిపుణ కార్మికులు, పర్యవేక్షక సమక్షంలో, యంత్రాలను తెప్పించి పనులు ప్రారంభించనున్నారు. నిరుడు ఆగస్టులో కొట్టుకుపోయిన 19వ గేటు నుంచి పనులు ప్రారంభించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ గేటు స్థానంలో స్టాప్‌లాగ్ అమర్చడం తెలిసిందే. గేటు కొట్టుకుపోయిన తరువాత దానికి సంబంధించి మిగిలిన ఇనుప చువ్వలు, శిథిలాలను తొలగిస్తారు. స్టాప్‌లాగ్ తొలగించే సమయంలో జలాశయ నిపుణుల [illegible] ముందుగా చాలా పనులు ఉన్నందున, వాటిని పూర్తిచేసిన తరువాత స్టాప్‌లాగ్ తొలగింపు పనులు ప్రారంభించాలని ఇంజినీర్లు ఆలోచిస్తున్నారు.

తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లు

2024లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో స్టాప్‌లాగ్ అమర్చే ప్రాంతం (పాతచిత్రం)

● ఇంజినీర్లపై పెరిగిన ఒత్తిడి: తుంగభద్రకు కొత్త గేట్లను బిగించాలని మండలి సభ్యులు, ఇంజినీర్లపైన గత మూడు నెలలనుంచి ఒత్తిడి పెరుగుతూనే ఉంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తీవ్ర ఒత్తిడి చేయడంతో గేట్ల బిగింపు ముందస్తు పనులు ప్రారంభిస్తున్నారు. జలాశయంలో రెండో పంటకు కావాల్సినంత జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ, త్వరగా గేట్లను అమర్చాలన్న ఉద్దేశంతో రబీకి నీటిని విడుదల చేయలేదు. జలాశయం నీటినిల్వలు 43 టీఎంసీలకు చేరుకోగానే గేట్ల అమరిక పనులు చేపడతారు. ప్రస్తుతం జలాశయంలో 67 టీఎంసీల నీటినిల్వలు ఉన్నాయి. డిసెంబరు చివరికల్లా 43 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉంది. ఈలోపు గేట్ల అమరికకు అవసరమైన ఏర్పాట్లను మండలి ఇంజినీర్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే 15 గేట్ల నిర్మాణం పూర్తయింది. వాటిని అమర్చేలోగా మిగిలిన గేట్లనూ సిద్ధం చేయనున్నారు. వచ్చే నీటిఏడాది మే చివరిలోగా గేట్ల అమర్చే ప్రక్రియ పూర్తి చేయాలన్న ఒత్తిడి పెరిగింది.

'రాణి చెన్నమ్మ దళం' దూకుడు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాల కట్టడి, బాలికలకు సతాయింపులు నిలువరించడమే లక్ష్యంగా విద్యాలయాల్లో శిబిరాల నిర్వహణలో 'రాణి చెన్నమ్మ దళం' దూకుడు ప్రదర్శిస్తోంది. విద్యార్థినులను వెంటాడే ఆకతాయిల ఆటకట్టించడానికి ప్రభుత్వం ఇటీవలే ఈ దళాన్ని ఏర్పాటు చేయడం ప్రస్తావనార్హం. వివిధ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి అక్కడ ఉన్న విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రాణి చెన్నమ్మ దళంలో ముగ్గురు మహిళా పోలీసులు, మరో నలుగురు మహిళా ఎన్‌సీసీ కేడెట్లు ఉంటారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తారు. బాలికలను సతాయించే వారికి తగిన బుద్ధి చెబుతారు. విద్యార్థినులకు రక్షణ కల్పించడానికి ఆ దళం ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

తరగతి గదిలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, వేధింపులను గురించి వివరిస్తున్న రాణి చెన్నమ్మపడె నేతలు

పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకూ అవగాహన కల్పించే ప్రయత్నం

'ఏటీఎం' ఎత్తుకెళ్లారు

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి తాలూకాలోని హొస వంటమూరి గ్రామంలో ఇండియా బ్యాంక్-1కు చెందిన ఏటీఎంను నిందితులు ఎత్తుకెళ్లడంతో కలకలం రేగింది. ఆ యంత్రం కోసం గత మంగళవారం నుంచి వెతకగా.. ఊరి శివార్లలోని నిర్జన ప్రదేశంలో గురువారం ఉదయం లభించింది. దాన్ని పగలగొట్టి నగదు తీసుకోవడం సాధ్యం కాకపోవడంతో అక్కడే వదిలి నిందితులు పరారయ్యారు. ముగ్గురు యువకులు ఏటీఎం యంత్రాన్ని దొంగిలించుకుని వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజ్‌లో రికార్డయింది. బెళగావి గ్రామీణ ఠాణా పోలీసులు నిందితుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

నకిలీ కార్డుల రద్దు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలో గత ఐదేళ్లలో 2.43 లక్షల తెల్ల రేషన్ కార్డులను ఆహార, పౌర సరఫరాల శాఖ రద్దు చేసింది. కలబురగి ఎంపీ రాధాకృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నిముబెన్ జయంతి బాయి బంబానియా ఈ సమాచారం వెల్లడించారు. సాంకేతికత ఆధారంగా పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, శ్రీమంతులను గుర్తించడం తొలగించడంతో పాటు, నకిలీ కార్డులను అన్ని చోట్లా ఏరివేస్తున్నామని ఆమె తెలిపారు.

విమానాశ్రయ 'పార్కింగ్' మోత

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిసెంబరు 8 నుంచి పార్కింగ్ ఫీజులను పెంచుతున్నామని విమానాశ్రయం కేఐఎల్ సీఈఓ హరి మరార్ తెలిపారు. ఇది దేశంలో మూడో అతి పెద్ద విమానాశ్రయం కాగా, నిత్యం 1.30 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడ సేవలు అందుకుంటున్నారు. విమానాశ్రయం మార్గంలో నిత్యం ఒక లక్ష వాహనాలు వచ్చి వెళుతుంటాయని గుర్తు చేశారు. రెండు టెర్మినల్స్ వద్ద రద్దీని, వేచి ఉండే సమయాన్ని తగ్గించే దిశలో పార్కింగ్ ఫీజుల పెంపు అనివార్యమైందని చెప్పారు. వైట్ బోర్డు వాహనాలను గరిష్ఠంగా ఎనిమిది నిమిషాలు టెర్మినల్ పరిధిలో నిలుపుకొనేందుకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 8 నుంచి 13 నిమిషాలకు రూ.150, ఆపై 18 నిమిషాల వరకు రూ.300 చెల్లించాలి. అంతకు మించి ఎక్కువ సమయం వాహనాన్ని నిలిపితే పోలీసులు దాన్ని టోయింగ్ చేస్తారని, జరిమానాతో పాటు, అదనపు శుల్కాన్ని వసూలు చేస్తారని చెప్పారు. ఎల్లో బోర్డు, ట్యాక్సీ, ఇతర వాణిజ్య వాహనాలు గరిష్ఠంగా పది నిమిషాలు మాత్రమే టెర్మినల్ సమీపంలో నిలిపే అవకాశం ఉంటుంది. ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తే పార్కింగ్ లాట్‌కు వెళ్లవలసి ఉంటుందని చెప్పారు.

ప్రయాణవేళ.. డిజిటల్ చెల్లింపుల ఊపు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ప్రజారవాణా సంస్థ- బీఎంటీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారు 52 శాతం మంది డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యమిస్తున్నారని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ.470 కోట్ల ఆదాయం సమకూరిందని ప్రకటించారు. కరోనా మహమ్మారి సమయంలో మొదటిసారి (2021) యూపీఐ చెల్లింపు వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రారంభంలో దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయం, బన్నేరుఘట్ట, దొడ్డబళ్లాపుర, హొసకోటె తదితర ప్రాంతాలకు వెళ్లే ఏసీ బస్సుల్లోనే ఈ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి అనంతరం దశల వారీగా అన్ని బస్సుల్లోనూ అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రయాణికులు స్కాన్ చేసి, తాము వెళ్లవలసిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని చెల్లింపు చేసే వ్యవస్థ అందుబాటులోకి రావడంతో కండక్టరు క్యూఆర్ కోడ్‌ను మెడలో వేసుకుని తిరిగే అవసరం తప్పింది. ప్రారంభంలో రోజుకు రూ.15 వేల చెల్లింపులు జరిగేవి. గత ఏడాది రోజుకు రూ.33 లక్షలకు, ఈ ఏడాది రోజుకు రూ.1.25 కోట్ల నుంచి రూ.1.5 కోట్లకు చేరుకుందని లెక్కలు చెబుతున్నాయి. ఒక స్టేజ్‌కు రూ.6, రెండో స్టేజ్‌కు రూ.12 చొప్పున ప్రయాణికులు చెల్లించవలసి ఉంటుంది. డిజిటల్ చెల్లింపులతో చిల్లర సమస్య పూర్తిగా తగ్గుముఖం పట్టింది. నగరంలో 7,400 బీఎంటీసీ బస్సులు ఉండగా, నిత్యం 43 లక్షల మంది వీటి సేవలను వినియోగించుకుంటున్నారు. వీరిలో 23 లక్షల మంది శక్తి పథకాన్ని వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించారు.

పేదల ఇంట కల్యాణానికి చేయూత

మైసూరు, న్యూస్‌టుడే : ఆర్థికంగా వెనుకబడిన అల్పసంఖ్యాక సముదాయాలకు చెందిన వారు తమ కుటుంబాల్లో సరళంగా చేసుకునే ప్రతి వివాహానికీ రూ.50 వేల సాయం అందిస్తామని నరసింహరాజ నియోజకవర్గం ఎమ్మెల్యే తన్వీర్ సేఠ్ తెలిపారు. జిల్లాధికారి కార్యాలయంలో అల్పసంఖ్యాకుల శాఖ అధికారులతో ఆయన గురువారం సమావేశమయ్యారు. మైసూరు జిల్లాలో ఈ ఏడాది 150 కుటుంబాలకు ఈ పథకాన్ని అందించేందుకు ప్రభుత్వం అనుమతించిందని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వధువు 18-42 ఏళ్లు, వరునికి 21-45 ఏళ్ల వయసు ఉండాలని తెలిపారు. బాల్య వివాహాలను అడ్డుకునే దిశలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తండ్రి లేదా తల్లి లేని వధువులను గుర్తించి, వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అల్పసంఖ్యాకుల పరిధిలోకి వచ్చే ముస్లిం, క్రైస్తవ, జైన, బుద్ధ, సిక్కు, పార్సీలు ఈ సరళ వివాహ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే తన్వీర్ సేఠ్

నీటి పథకాలకు 'ప్రపంచ' సాయం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : అన్ని ఎత్తిపోతల పథకాలకు ప్రపంచబ్యాంకు సాయం, సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిందని చిన్న నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి బీకే పవిత్ర తెలిపారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో సచివాలయం క్లబ్‌లో నిర్వహించిన 'ఇంధన అకౌంటింగ్, ఇంధన ఆదాకు ప్రముఖ విధానాలు' అనే కార్యశాలలో ఆయన గురువారం మాట్లాడారు. ఎత్తిపోతల పథకాల వద్ద ఇంధన ఉత్పత్తికి చర్యలు తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. వృషభావతి వ్యాలీ పథకంలోనే విద్యుత్తు ఉత్పాదనకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. వృషభావతి వ్యాలీ పథకంలో చెరువులు నింపే రెండో దశ పనులకు ప్రపంచ బ్యాంకు రూ.250 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఆల్బర్ట్స్ విలియమ్స్, చిన్ననీటి పారుదల శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీకే పవిత్ర

ఉన్ని దుస్తుల విక్రయాల జోరు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : గత పది రోజులుగా నగరాన్ని చలి పులి వణికిస్తోంది. గత వారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలకు పడిపోయాయి. పొగమంచుతో విమానాల రాకపోకల్లోనూ జాప్యం జరుగుతోంది. శివాజీనగర, మెజెస్టిక్ సమీప ప్రాంతాలలో ఉన్ని దుస్తులు, మఫ్లర్లు, మంకీ క్యాప్‌లు, చేతి గ్లౌజుల విక్రయాలు ఊపందుకున్నాయి. మైసూరు జిల్లాలోని బైలకుప్పెలోని టిబెటియన్ పునరావాస క్యాంప్, నేపాల్ నుంచి వలస వచ్చిన వారే ఎక్కువగా వీటిని విక్రయిస్తున్నారు. ఉన్ని వస్త్రాలకు ఎక్కువ నగదు చెల్లించలేని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఈ మార్కెట్లపై ఆధారపడుతున్నారు.

ఉన్ని దుస్తుల కొనుగోలులో వినియోగదారులు

'సూపర్ హిట్' సందడి షురూ

యువతను ఆకట్టుకునేలా సినిమా గోడపత్రిక

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : బుల్లి తెర హాస్య నటుడు, రియాల్టీ షోలలో పాల్గొంటున్న 'గిల్లి' కథానాయకునిగా నటించిన 'సూపర్ హిట్' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సినిమా పోస్టరు, టీజర్‌ను దర్శకుడు విజయానంద్, నిర్మాత జి.ఉమేశ్ బెంగళూరులో ఇటీవల విడుదల చేశారు. 'రన్నింగ్ సక్సెస్‌ఫుల్లీ' అనే ట్యాగ్‌లైన్‌ను చిత్రానికి పెట్టారు. 'సు ఫ్రం సో' విడుదల అనంతరం హాస్యప్రధాన చిత్రాలకు ప్రేక్షకాదరణ పెరిగిందని గుర్తించి, ఈ చిత్రాన్ని థ్రిల్లర్ కామెడీ జానర్‌లో తెరకెక్కించామని నిర్మాత వివరించారు. విజయలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్‌లో గిల్లి, గౌరవ్ శెట్టి, శ్వేత, తదితరులు ప్రధాన పాత్రల్లో పోషించారు. సాంకేతిక నిపుణుల్లో ఆర్‌డీ నాగార్జున, శ్రీకాంత్, వి.నాగేంద్ర ప్రసాద్, సాధుకోకిల డ్రాగన్ మంజు, సీను భాయ్, నాగవర్ధన్, కరిసుబ్బు, టెన్నిస్ కృష్ణ, అశ్విని రావు, స్వప్న శెట్టిగార్, మంగళూరు మీనానాథ ఉన్నారని విజయానంద్ తెలిపారు.

కొడిగడుతున్న విద్యాప్రభ

హొసపేటె, న్యూస్‌టుడే: కన్నడ భాష, నేల సంరక్షణ, పరిశోధనల కోసం ఆవిర్భవించిన హంపీ కన్నడ విశ్వవిద్యాలయం ఆర్థిక, విద్యాపరమైన సంకష్టాలను ఎదుర్కొంటోంది. ప్రాధ్యాపకులు, పరిశోధక విద్యార్థులతో కళకళలాడాల్సిన తరగతి గదులు బోసిపోతున్నాయి. బోధనలు చేసే ప్రాధ్యాపకుల కొరతతో సరస్వతి నిలయం మూగబోతోంది. సగానికి సగం ప్రాధ్యాపకుల స్థానాలను భర్తీ చేయకపోవడంతో వర్సిటీ ఆవిర్భావ ఉద్దేశమే నీరుగారిపోతోందని భాషా కోవిదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీలో ఉన్న 16 విభాగాల్లో మొత్తం 72 మంది ప్రాధ్యాపకుల స్థానాల్లో కేవలం 34 మంది మాత్రమే మిగిలి ఉన్నారు.

హంపీ కన్నడ విశ్వవిద్యాలయం ప్రాంగణం

'చిత్రకళా' వస్త్ర సోయగాలు చూడతరమా

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారవుతున్న పట్టు వస్త్రాలు, చీరలను ప్రభుత్వ చిత్రకళా పరిషత్తులో సిల్క్ మార్క్ ఎక్స్‌పో-2025 పేరిట ప్రదర్శనకు ఉంచారు. ప్రముఖ ఫ్యాషన్ స్టైలిస్ట్ ప్రగతి రిషబ్ శెట్టి, కేంద్ర సిల్కుబోర్డు ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ఎస్ అధికారి పి.శివకుమార్, ఆ సంస్థ సీఈఓ ఎన్.నరేశ్‌బాబు సంయుక్తంగా ఈ ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేనేతలు, వస్త్ర వ్యాపారులు 43 స్టాళ్లను ఏర్పాటు చేశారు. టుస్సార్, మైసూరు, కాంచీవరం, బనారసి చీరలతో పాటు పోచంపల్లి, ముర్షిదాబాద్, ఉప్పాడ, పితాని, కాంతార వర్కు చీరలు, వస్త్రాలను విక్రయానికి ఉంచారు. చీరలు, సంచులు, జాకెట్లు, ధోతీలు తదితరాలను విక్రయిస్తున్నామని భారత సిల్కు మార్కు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గూళ్ల నుంచి పట్టు తీయడం, దాన్ని దారాలుగా చేయడం తదితరాలను కూడా ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శన డిసెంబరు 9 వరకు కొనసాగనుంది.

రిబ్బను కత్తిరిస్తున్న ప్రగతి రిషబ్‌శెట్టి

EENADU eClassifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

JOBS

ఒమెగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఉపరాష్ట్రపతిని కలిసిన వీరేంద్ర హెగ్గడే

ధర్మస్థల ధర్మాధికారి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ వీరేంద్ర హెగ్గడే గురువారం దిల్లీలో పార్లమెంటు భవనంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పలు అంశాలపై చర్చలు సాగించారు. అనంతరం శ్రీక్షేత్రం ధర్మస్థలకు విచ్చేయ వలసిందిగా ఆయన్ను ఆహ్వానించారు.

\- న్యూస్‌టుడే, బెంగళూరు (సాంస్కృతికం)

రాఘవేంద్రస్వామి ఆలయంలో పౌర్ణమి పూజలు

జయనగరంలోని నంజనగూడు రాఘవేంద్రస్వామి మఠంలో పౌర్ణమి సందర్భంగా గురువారం మఠం వ్యవస్థాపకుడు ఆర్. కె.వాందీంద్రాచార్యుల నేతృత్వంలో ఆలయంలోని మూల విగ్రహం రాఘవేంద్రస్వామి బృందావనానికి ప్రత్యేక అలంకారం, పూజా కార్యక్రమాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.

\- న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)

హో సూ రు క బు ర్లు

కట్టె సాధనలో 85 పతకాలు

విజేతలతో నాగరాజ్, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరుకు చెందిన కుంగ్‌ఫూ, కరాటే శిక్షకుడు డాక్టర్ వి.నాగరాజు నేతృత్వంలో ఆత్మరక్షణకు కట్టెసాదన సిలంబం క్రీడ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆయన వందలాది మంది విద్యార్థులు, యువతకు శిక్షణ ఇస్తూ వారి క్రీడాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఇటీవల కృష్ణగిరి జిల్లా సిలంబం సంఘం ఆధ్వర్యంలో ఈరోడ్డు బీఈటీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన 8వ రాష్ట్ర స్థాయి సిలంబం పోటీలో 57 మంది బంగారు పతకాలు, 13 మంది వెండి పతాకాలు, 15 మంది కాంస్య పతకాలను గెలుపొందారు. ఈ పోటీలకు రెఫరీలుగా తమిళ్‌మణి, జోసెఫ్ మానిక్‌రాజ్ వ్యవహరించారు. హోసూరు సిలంబం క్రీడాకారుల ప్రతిభను హోసూరులోని వివిధ సంఘాలు, విద్యా సంస్థలు అభినందించాయి.

ఘనంగా భాజపా నాయకుడి జన్మదిన వేడుకలు

నాగరాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రతినిధులు సభ్యులు

హోసూరు, న్యూస్‌టుడే : భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.నాగరాజు జన్మదినం సందర్భంగా గురువారం హోసూరులో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ ఆర్.వి.పాఠశాల మైదానంలో వాకర్స్ సంఘం సభ్యులు నాగరాజును కలిసి కేకు కోశారు. మీరా మహల్‌లో భాజపా కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీ సి.నరసింహన్, నాయకులు దేవగానపల్లి రవీంద్ర, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఏనుగుల కదలికలపై డ్రోన్లతో నిఘా

ఏనుగులను అడవులకు తరలిస్తున్న దృశ్యం

హోసూరు, న్యూస్‌టుడే : కర్ణాటక బన్నేరుగట్ట అడవుల నుంచి గత నెలలో 200 ఏనుగులు వచ్చి హోసూరు, డెంకణీకోట తాలూకాల్లోని గ్రామాల పరిసరాల్లో సంచరిస్తూ పంటలను నాశనం చేస్తూ, ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఏనుగులు గ్రామాలవైపు వెళ్లకుండా శిక్షణ పొందిన 20 మంది అటవీ సిబ్బంది పహారా కాస్తున్నారు. డ్రోన్ల ద్వారా ఏనుగుల కదలికలను గుర్తించి వాటిని దారి మళ్లిస్తున్నారు. హోసూరు డీఎఫ్‌వోలు తంగమణి, పగాన్ జగదీస్, అటవీశాఖ అధికారి పార్థసారథి పర్యవేక్షిస్తున్నారు.

ధ్వంసమైన వరి పంట

డెంకణీకోట తాలూకా తమ్మాపురం గ్రామానికి చెందిన రైతు మూర్తి ఎకరా భూమిలో వరి సాగు చేశాడు. పంట కోతకొచ్చే సమయంలో బుధవారం రాత్రి ఏనుగులు పొలంలో పడి వరిపంటను తొక్కి నాశనం చేశాయి. అప్పులు చేసి సాగు చేసిన పంట నేలపాలైందని రైతు కన్నీరు మున్నీరయ్యాడు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు అభ్యర్థిస్తున్నాడు. ఈ సందర్భంగా రైతు సంఘ జిల్లా కార్యదర్శి గణేశ్‌రెడ్డి మాట్లాడుతూ తమ్మాపురం నుంచి దేవరబెట్ట వరకు ఇనుప కంచె వేసి ఏనుగులను పంటల వైపు రాకుండా నియంత్రించాలని ప్రభుత్వం, అటవీశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. - న్యూస్‌టుడే, డెంకణీకోట

వాణిజ్య భవన నిర్మాణం ప్రారంభం

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రూపకళ, తదితరులు

ముళబాగిలు: కేజీఎఫ్ తాలూకా బేతమంగల గ్రామంలోని పాత గ్రామపంచాయితీ భవనం స్థలంలో వాణిజ్య దుకాణం నిర్మాణానికి ఎమ్మెల్యే ఎం.రూపకళ గురువారం భూమి పూజ చేశారు. రూ 24 లక్షల వ్యయంతో భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే నిధులతో పూర్తి చేస్తామని ఆమె చెప్పారు. గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు అలివేలమ్మ, జిల్లా పంచాయతీ మాజీ సభ్యుడు అ.ము.లక్ష్మీనారాయణ, నాయకులు రామచంద్ర, మమతా గణేశ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు నుంచి మాన్వికి ఆర్టీసీ బస్సు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బెంగళూరు నుంచి బాగల్‌కోట్, మాన్విలకు నూతనంగా ఏసీ నాన్ ఏసీ, స్లీపర్ కె.ఎస్.ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించింది. బెంగళూరు నుంచి బాగల్‌కోట్‌కు ఏసీ స్లీపర్ బస్సు రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.15 గంటలకు చేరుకుంటుంది. బాగల్‌కోట్ నుంచి రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.15 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. తుమకూరు, చిత్రదుర్గ, హొస్పేట్, కుష్టిగి, ఇళకల్, హనగుంద మార్గంలో సంచరించి బాగల్‌కోట్‌కు చేరుతుంది. ఛార్జీ రూ.1246 వసూలు చేస్తారు. బెంగళూరు నుంచి మాన్వి నాన్ ఏసీ బస్సు రాత్రి 9.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.45 గంటలకు చేరుకుంటుంది. మాన్వి నుంచి రాత్రి 8.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 4.15 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని వివరించారు. తుమకూరు, హిరియూరు, బళ్లారి, సిరగుప్ప, సింధనూరు మార్గం గుండా మాన్వికి వెళుతుంది. ఛార్జీ రూ.990గా నిర్ణయించారు.

పాదచారిమార్గంలో ఆక్రమణల తొలగింపు

తొలగించిన సామగ్రిని ట్రాక్టర్‌లో వేస్తున్న సిబ్బంది

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని ప్రధాన రహదారుల్లో ఒకటైన బసవనగుడి గాంధీబజారులో పాదచారి ఆక్రమణలను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) అధికారులు తొలగిస్తున్నారు. టెండర్ ష్యూర్ పథకం కింద ఆ రహదారిని అభివృద్ధి చేశారు. రహదారి, పాదచారిమార్గాలను అందంగా తీర్చిదిద్దారు. వ్యాపారులు పాదచారిమార్గాన్ని ఆక్రమించి పండ్లు, కూరగాయలు, దుస్తులు ఇతర వస్తువుల వ్యాపారం చేయడం మొదలు పెట్టారు. అధికారులు పలుమార్లు వ్యాపారులను హెచ్చరించినా తొలగించలేదు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రహదారి అభివృద్ధి చేస్తే మళ్లీ ఆక్రమణలకు గురి కావడంపై పాదచారులు నిరసన వ్యక్తం చేశారు. పాదచారి మార్గంపై ఉన్న తోపుడు బండ్లు, బంకులు తదితర వాటిని జేసీబీలతో తొలగించారు. తొలగించిన వస్తువులను ట్రాక్టర్లతో బయటకు తరలించారు. పాదచారిమార్గంపై ప్రజలు స్వేచ్ఛగా సంచరించే వాతావరణం కల్పించారు.

ఉపరితల వంతెనలపై సీసీ కెమెరాల ఏర్పాటు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఏటీఎం వాహనంలో రూ.7 కోట్ల నగదు దోపిడీ సంఘటన తరువాత అప్రమత్తమైన నగర పోలీసులు ఉపరితల వంతెనలు, పాదచారి వంతెనలు, కింద వంతెనల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ)కు విజ్ఞప్తి చేశారు. డెయిరీ కూడలి ఉపరితల వంతెనపై నిందితులు నగదు దోపిడీకి పాల్పడ్డారు. అక్కడ సీసీ కెమెరాలు లేక పోవడంతో దర్యాప్తు నిదానంగా సాగిందని గుర్తు చేశారు. నగరంలోని 42 ఉపరితల వంతెనలు, 29 పాదచారి వంతెనలు తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జీబీఏకు పోలీసు అధికారులు లేఖ రాశారు. అత్యంత శక్తివంతమైన కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కెమెరాలతో పాటు ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తే దొంగతనాలు, మహిళలపై లైంగిక వేధింపులు నియంత్రించవచ్చని సూచించారు. లేఖకు స్పందించిన చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్య తీసుకోవాలని ఐదు పాలికెల కమిషనర్లను ఆదేశించారు.

దత్తపీఠం బయలుదేరిన మాలధారులు

తుమకూరు, న్యూస్‌టుడే : చిక్కమంగళూరు జిల్లా దత్తపీఠంలో నిర్వహించనున్న దత్తజయంతిలో పాల్గొనేందుకు గురువారం తుమకూరు నుంచి వందలాదిమంది మాలధారుల పయనమయ్యారు. తుమకూరులోని టౌన్‌హాల్ సర్కిల్ వద్ద నాగరకట్టె గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాల ధారులు గుబ్బి సర్కిల్ కుంటమ్మతోటలోని ఆంజనేయ దేవాలయం వరకు పాదయాత్ర చేసి అక్కడా పూజలు చేశారు. అక్కడి నుంచి 300 మంది ఆరు బస్సుల్లో దత్తపీఠం బయలుదేరారు. కార్యక్రమంలో బసవలింగస్వామీజీ, ప్రముఖులు టి.బి.శేఖర్, ధనియాకుమార్, మంజుభార్గవ్, మధుగిరి మోది, కృష్ణయ్య, మహేష్, కేశవ మూర్తి, గోకుల మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌హాల్ వద్ద ప్రదర్శన చేస్తున్న భక్తులు

జాతాను ప్రారంభిస్తున్న చంద్రకాంత్, తదితరులు

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తే ఆరోగ్యంపై దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, యువత వీటికి దూరంగా ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణాధికారి చంద్రకాంత్ తెలిపారు. గురువారం ఆయన భరమసాగరలో పొగాకు రహిత యువ చైతన్య జాతాను ప్రారంభించి మాట్లాడారు. నెల రోజుల్లో జిల్లాలో 224 కేసులను నమోదు చేసుకొని నిందితుల నుంచి రూ.28 వేలు జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు, యువతను పొగాకు ఉత్పత్తుల వినియోగం నుంచి దూరంగా ఉంచాలన్నారు.

శంకరమఠంలో ఘనంగా దత్త జయంతి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : కెంగేరి ఉపనగరంలోని శంకరమఠ శారదాంబ ఆలయంలో దత్తజయంతి వేడుకలను ఘనంగా ఆచరించారు. గురువారం ఆలయంలో దత్తాత్రయుడి చిత్రపటానికి పుష్పార్చన, పూజలు చేశారు. ఉదయం నుంచి గురుప్రార్థన, గణపతిపూజ, కలశ స్థాపన, దత్త హోమం, పూర్ణాహుతి, మంగళహారతి పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దత్తాత్రేయుడి చిత్రపటానికి పుష్పాలంకారం

అందుబాటులోకి.. తాత్కాలిక మరుగుదొడ్లు

స్వాతంత్ర్య ఉద్యానంలో నిరసన ప్రదర్శనలు, ప్యాలెస్ మైదానంలో బహిరంగ సభలు నిర్వహిస్తున్న సమయంలో వాటిలో పాల్గొనే వారిని దృష్టిలో ఉంచుకుని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార తాత్కాలిక మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకు పరిమిత సంఖ్యలోనే వాటిని ఆయా ప్రాంతాల్లో అవసరాలకు అనుగుణంగా ఉపయోగించారు. ఇకపై కార్యక్రమాలకు అనుగుణంగా 100 మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ప్రాధికార నిర్ణయించింది. స్వచ్ఛ బెంగళూరు కార్యక్రమంలో భాగంగా ఐదు పాలికెల పరిధిలో వీటిని దశల వారీగా సమకూర్చుతామని అధికారులు తెలిపారు. - న్యూస్‌టుడే, బెంగళూరు (సదాశివనగర)

వర్తుల రహదారిలో చెత్త తొలగించరూ!

వలయ వర్తుల రహదారి అంబేడ్కర్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద పాదచారి మార్గంలో పేరుకుపోయిన వ్యర్థాలు ఇవి. వారానికి ఒకసారి మాత్రమే వ్యర్థాలను తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికులు వస్తుండడంతో స్థానికులు కొందరు ఉదయం వేళల్లో పాదచారి మార్గంలో చెత్తను కుమ్మరించి వెళుతున్నారు. సీసీ కెమెరాలు, మార్షల్స్ నిఘాను ఏర్పాటు చేయాలని పాదచారులు, విద్యార్థులు డిమాండ్ చేశారు.

\- న్యూస్‌టుడే, బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్)

నలుగురిపై సస్పెన్షన్ వేటు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలపై ఇద్దరు ఏఎస్‌ఐలు, ఇద్దరు కానిస్టేబుళ్లను నగర ఉత్తర విభాగం డీసీపీ నేమగౌడ సస్పెండ్ చేశారు. సంజయనగర, సుబ్రమణ్యనగర, నందినీలేఅవుట్ పోలీసుఠాణాల్లో పనిచేస్తున్న ఏఎస్‌ఐ శ్రీనివాసమూర్తి, జయరామేగౌడ, హెడ్‌కానిస్టేబుల్ ధర్మ, కానిస్టేబుల్ నజీర్‌లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. నందినీలేఔట్ పోలీసుఠాణా ఏఎస్‌ఐ శ్రీనివాసమూర్తి ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించకపోవడం, సుబ్రమణ్యనగర పోలీసుఠాణా ఏఎస్‌ఐ జయరామేగౌడ, కానిస్టేబుల్ ధర్మ ఓ కేసులో సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించకపోవడం, కానిస్టేబుల్ నజీర్, సీఎం సిద్ధరామయ్య ఇంటి వద్ద బందోబస్తు విధులకు హాజరు కాకపోవడంతో వేటు వేసినట్లు వివరించారు.

మహిళ అరెస్టు

కోలారు, న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న ప్రేమ (35) అనే మహిళను కామసముద్రం ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.10.70 లక్షల విలువైన ఆభరణాలు, రూ.1.70 లక్షల నగదు జప్తు చేసుకున్నారు. భీమగానహళ్లి గ్రామంలో శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో ఆమె వీటిని దొంగిలించిందని ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఆమెను న్యాయస్థానం ముందు హాజరు పరచగా, న్యాయ నిర్బంధానికి పంపిస్తూ న్యాయమూరి ఆదేశించారు.

ప్రమాదంలో మరణించిన కార్మికుడు

బెళగావి, న్యూస్‌టుడే : మూడలగి తాలూకా యాదవాడ గ్రామంలోని దాల్మియా సిమెంటు పరిశ్రమలో సంభవించిన ప్రమాదంలో రమేష్ (38) అనే కార్మికుడు మరణించాడు. నందకుమార్, మహేంద్ర తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం బాగలకోటె జిల్లా కెరోడి ఆసుపత్రిలో చేర్పించారు. మృతుడు, బాధితులు బిహారుకు చెందిన వారు.

చిత్రీకరణ సమయంలో గుండెపోటుతో మృతి

శివమొగ్గ: సినిమా చిత్రీకరణ సమయంలో గుండెపోటుతో దర్శకుడు సంగీత్ సాగర్ కన్నుమూశారు. హరిహరపురలో చిత్రీకరణ చేస్తున్న సమయంలో గుండెపోటుకు గురికావడంతో చికిత్స కోసం కొప్పలోని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం శివమొగ్గలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మరణించారని వైద్యులు తెలిపారు.

దర్శన్‌కు టీవీ భాగ్యం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : హత్య కేసులో కారాగారం చేరిన నటుడు దర్శన్‌కు టీవీ సదుపాయాన్ని కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అర్జీపై విచారణ పూర్తి చేసి న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో ఆ దిశలో కారాగారం అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు.

వసతి గృహంలో విద్యార్థి బలవన్మరణం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: బెంగళూరులోని ఓ వసతిగృహంలో బీటెక్ విద్యార్థి ఉరేసుకుని మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం జంబుగానిపల్లెకు చెందిన వరుణ్ రెడ్డి(21) బెంగళూరు ఏఎంసీ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. వసతి గృహంలో బుధవారం ఉరేసుకొని మృతి చెందాడు. విద్యార్థి మృతిపై పోలీసులు విచారిస్తున్నారు.

‘పరమేశ్వర్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించాలి’

ఆందోళన చేస్తున్న ప్రతినిధులు

తుమకూరు, న్యూస్‌టుడే : హోం మంత్రి పరమేశ్వర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల కర్ణాటక పరమేశ్వర్ సేనే ఆధ్వర్యంలో తుమకూరులోని టౌన్‌హాల్ సర్కిల్‌లో రక్తంతో వందలాది మంది దళిత ప్రతినిధుల సంతకాలు సేకరించి ఏఐసీసీకి పంపించారు. యువ సేన రాష్ట్ర అధ్యక్షుడు నగుతా రంగానాథ్ నేతృత్వంలో అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోకిల్ సందీప, భీమసంద్ర మహేష్, ఆదేశ్, గోవిందరాజు, అరకెరె శంకర్, కొరటగెరె మల్లికార్జున్, మోహన్‌కుమార్, హెగ్గెరె కృష్ణమూర్తి, సి.భానుప్రకాష్, చలవాది శేఖర్, బండేకుమార్, నాగమణి, కె.నాగణ్ణ, నిధికుమార్, ధరణేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏడాది క్యాలెండర్ ఆవిష్కరణ

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : పీణ్యాదాసరహళ్లి సమీపంలోని భువనేశ్వరి నగరలో కాయకయోగి సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన ఏడాది క్యాలెండర్‌ను తుముకూరుకు చెందిన సిద్ధగంగా మఠం సిద్ధలింగస్వామీజీ ఆవిష్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో శివసాయి ఎలెక్ట్రికల్ ముఖ్యుడు సిద్ధలింగప్ప, కాయకయోగి బసవరాజణ్ణ, ప్రముఖులు ఎం.కె.జగదీష్, ఎస్.సుబ్బణ్ణప్రకాశ్, లారీ మునిరాజు, శివకుమార్ పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలపై ప్రజల్లో చైతన్యం

ప్రచార వాహనం వద్ద కుమారస్వామి, ప్రతినిధులు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : వీధినాటకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలు, ఇతర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల్లో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కళాబృందాల ద్వారా వీధినాటకాలు, జాతాలు నిర్వహించనున్నట్లు అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి తెలిపారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం ఆవరణలో కళా బృందాల జాతా వాహనాన్ని ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. గ్యారంటీ పథకాలతో పేదలు, మహిళల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. ప్రజా సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంబంధాల శాఖ అధికారి తుకారామారావు, గ్యారంటీ సమితి జిల్లా అధ్యక్షుడు శివణ్ణ, ఉపాధ్యక్షుడు మైలారప్ప తదితరులు పాల్గొన్నారు.

స్వామీజీ విగ్రహ ప్రతిష్ఠకు విరాళం

చెక్కు అందిస్తున్న ప్రతినిధులు

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు నగర శివారులోని సిద్ధగంగామఠం ఆవరణంలో శివకుమారస్వామీజీ విగ్రహం ఏర్పాటుకు తుమకూరులోని స్వామి వివేకానంద సహకార సంఘం ప్రతినిధులు రూ. 3 లక్షల చెక్కును మఠం అధ్యక్షుడు సిద్ధలింగస్వామీజీకి అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పి.మూర్తి, పదాధికారులు బి.ఆర్.రమేష్, నంజుండయ్య, రామచంద్రప్ప, రవిశంకర్, సరోజరాజు, గంగాధరయ్య, బ్యాంక్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విజయ్ మర్చెంట్స్ ట్రోఫీ కెప్టెన్‌గా అరుశ్‌జైన్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రాయ్‌పూర్‌లో ఈనెల ఏడు నుంచి ప్రారంభం కానున్న విజయ్ మర్చెంట్స్ ట్రోఫీ క్రికెట్ కర్ణాటక జట్టు కెప్టెన్‌గా అరుశ్‌జైన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పోటీలో పాల్గొనే జట్టును కర్ణాటక క్రికెట్ సంఘం ప్రకటించింది. ఆర్.రోహిత్‌రెడ్డి, ఎం.రోహిత్, ఎన్.అనిరుద్ధ-వైస్‌కెప్టెన్, ఆదిత్యజా-వికెట్‌కీపర్, .సుకృత్, అధర్వ్‌దేశ్‌పాండే, సువిక్‌గిల్, విక్రం, సమర్థ్‌కులకర్ణీ, ఆర్యాసింగ్ ఎన్.చౌడా, ఎస్.విదాత్, అశ్రిత్ ఆర్.రెడ్డి, గోకుల్, ఈశన్‌మణిగందన్, నిరంజన్‌అశోక్ జట్టులో పాల్గొంటారు.

రహదారుల మరమ్మతులు ప్రారంభం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : పద్మనాభనగర్ నియోజకవర్గంలోని రాఘవేంద్ర లేఅవుట్, అయోధ్యానగర్ ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. గురువారం ప్రతిపక్షనాయకుడు ఆర్.అశోక్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఇప్పటికే నియోజకవర్గంలో రోడ్డుకు తారువేయడం, సిమెంట్ రహదారులు నిర్మాణాలు, తాగునీటి సరఫరా పనులు ముమ్మరంగా సాగుతున్నారు. కార్యక్రమంలో హొసకెరెహళ్లి మాజీ కార్పొరేటర్ చోళరాజ్, అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

తెలుగు క్రైస్తవ కాలమాని విడుదల

కాలమాని విడుదల చేస్తున్న తెలుగు క్రైస్తవ ప్రముఖులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పులికేశినగరలోని మిస్పా తెలుగు క్రైస్తవ ప్రార్థనా మందిరం సిద్ధం చేసిన 2026 తెలుగు కాలమానిని చర్చి సంఘం ప్రతినిధి బెరాకాఆండ్యీ తదితరులు కలిసి ఆవిష్కరించారు. నగరంలోని తెలుగు క్రైస్తవ ప్రజలు నివశించే 84 ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే క్రిస్మస్ క్రికెట్ పోటీలను నిర్వహించామని, ఈనెల7న మహిళా క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించాలి

బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, శ్రీనివాసన్, తదితరులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి) : కళాశాలలో చదువుకునే విద్యార్థులు తమ ప్రతిభను తెలియజేయాలని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు సూచించారు. నాగసంద్రలోని సెయింట్ మేరీస్ పాఠశాల, పీయూ కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు యు.ఆర్.రావు, ఎం.ఎస్ శ్రీనివాసన్, ప్రిన్సిపల్ లిజ్జఆరక్క పారంబిల్, పీణ్యా ఇన్‌స్పెక్టర్ చిత్రేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంటీ లేఅవుట్‌లో రాజ్యోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న మమత వారనహళ్లి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: కన్నడనాట కన్నడను ఎక్కువగా వాడినపుడే భాషను కాపాడుకోవచ్చునని రచయిత్రి మమత వారనహళ్లి తెలిపారు. చొక్కసంద్రలోని హెచ్‌ఎంటీ లేఅవుట్‌లో స్నేహజీవి బళగ తరపున ఏర్పాటు చేసిన కన్నడ రాజ్యోత్సవ వేడుకలను ధ్వజారోహణ చేసిన ఆమె మాట్లాడారు. స్నేహజీవి బళగ అధ్యక్షుడు ఎం.కె.జగదీశ్ మాట్లాడుతూ ఏటా ఇక్కడ కన్నడ రాజ్యోత్సవం వేడుకలను ఆచరిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిలోను కన్నడ భాషను మాట్లాడాలని సలహాఇచ్చారు. కార్యక్రమంలో ప్రముఖులు రాధాకృష్ణ-వెంకీ, చన్నబసప్ప, పునీత్, మోహన్ జోగీ, గంగనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగంగా సాగుతున్న రహదారి పనులు

పనులను పర్యవేక్షిస్తున్న వెంకటస్వామినాయుడు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చిక్కల్లసంద్ర వార్డుకు చెందిన కొన్ని ప్రాంతాల్లో ఇటీవల విపక్షనాయకుడు ఆర్.అశోక్ రోడ్లకు తారువేసే పనులు, సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. వార్డు మాజీ కార్పొరేటర్ వెంకటస్వామినాయుడు పర్యవేక్షణలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. త్వరలో పనులన్నీ పూర్తి చేయిస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన వెల్లడించారు. ఇక్కడ ప్రజలు తమ రోడ్లకు మంచి దశపట్టిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

పాదుకా దర్శనం

ఎముకలు కొరికే చలి.. కనిపించని కొండబాట.. అవన్నీ దాటుకుని వేలాది భక్తులు గురువారం తెలవారుజామునే బాబాబుడాన్‌గిరి-దత్తపీఠం క్షేత్రానికి చేరుకున్నారు. దత్త జయంతిలో భాగంగా చిక్కమగళూరు సమీపంలో దత్తాత్రేయుడి పాదుకలను గిరిధామంపై ఓ గుహలో దర్శించుకోవడానికి విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. ఎలాంటి అవాంఛనీయాలూ తలెత్తకుండా గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. – న్యూస్‌టుడే, చిక్కమగళూరు

'రాజ'సానికి తెర

అన్ని రాష్ట్రాల రాజ్‌భవన్‌లనూ 'లోక్‌భవన్'లుగా మార్పు చేయడానికి శ్రీకారం చుట్టారు. బెంగళూరులోని భవంతికీ పేరు మార్చడానికి అధికారులు ముందడుగు వేశారు. ఒకటి రెండు రోజుల్లో కొత్త నామపలాకలు ఏర్పాటు కానున్న తరుణంలో.. గురువారం నాటి భవంతి నిండుదనమిలా కానవచ్చింది.

- న్యూస్‌టుడే, బెంగళూరు

అన్నదాతల సమస్యలు పట్టని ప్రభుత్వం

రాయచూరు, న్యూస్‌టుడే : అన్నదాతల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవటానికి భాజపా రైతు మోర్చా ఆధ్వర్యంలో గురువారం టిప్పుసుల్తాన్ ఉద్యానవనంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు వీరనగౌడ మాట్లాడుతూ అన్నదాతలు సమస్యలతో సతమతవుతున్నా పాలకులకు ఏ మాత్రం పట్టలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పెద్దల్లో చిత్తశుద్ధి కరవైనందునే తుంగభద్ర రైతులకు రెండో సాగుకు నీటి సరఫరాపై చేతులెత్తేశారని ఆరోపించారు. రబీ పంట లేనందున ఎకరాకు పాతిక వేల పరిహారాన్ని, క్వింటాల్ వరి ధాన్యానికి రూ.500 ప్రోత్సాహధనాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజనలో కేంద్రం ఇస్తున్న రూ.6 వేలకు రాష్ట్రం అదనంగా రూ.4 వేలు అందజేసి రైతన్నకు ఆర్థిక ఆసరా కల్పించాలన్నారు. రైతుల పిల్లలకు విద్యానిధి ఉపకార వేతనాలు, పాడిపరిశ్రమకు సాయాన్ని, చిన్న రైతులకు వ్యవసాయ ఉపకరణాల పంపిణీని కొనసాగించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పంటను విక్రయించిన కర్షకులకు సకాలంలో సొమ్మును జమ చేయాలని, పత్తి ఖరీదు కేంద్రాల సంఖ్యను పెంచాలని, ఏపీఎంసీల్లో మోసాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, రైతు మోర్చా జిల్లా అధ్యక్షుడు సిద్ధనగౌడ, నాయకులు ఎన్.శంకరప్ప, బసనగౌడ బ్యాగవ్యాట్, కరియప్ప, బండేశ్, సంతోష రాజగురు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిసున్న భాజపా అధ్యక్షుడు వీరనగౌడ

రాయచూరులో దేవరాజ అరసు విగ్రహం

రాయచూరు, న్యూస్‌టుడే : సామాజిక సంఘ సంస్కర్త, భూసంస్కరణలకు ఆద్యుడు, కర్ణాటకను అత్యధికాలం పాలించిన దివంగత ముఖ్యమంత్రి దేవరాజ్ అరసు కంచు విగ్రహాన్ని రాయచూరులో ఏర్పాటు చేస్తున్నారు. 10 అడుగుల కట్టపై నిలబెట్టిన విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రాలయం రహదారికి దగ్గర్లోని మావిన చెరువు ఎదురుగా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద 21 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చుట్టూ ప్రహరీ కట్టి గేట్లు నిర్మించారు. కోటిన్నర రూపాయలు వ్యయం చేశారు. జిల్లా యంత్రాంగం, నగర పాలక సంస్థ, నగరాభివృద్ధి ప్రాధికార సహకారంతో నిర్మిత కేంద్రం నిర్మించింది. కల్యాణ కర్ణాటక మండలి నిధులను కేటాయించింది. మిగిలిన స్థలాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాయచూరులో అనేక మంది మహనీయుల ప్రతిమలను నెలకొల్పారు. బీసీల అభ్యున్నతికి శ్రమించిన అరసు విగ్రహం లేని లోటు ఉండేది. జిల్లా వెనుకబడిన వర్గాల ఒక్కూట ఒత్తిడి కారణంగా ఏర్పాటవుతోంది.

ప్రతిష్టకు సిద్ధమైన విగ్రహం

నెలాఖరులో సీఎం ప్రారంభిస్తారు

ఈనెల చివర్లో విగ్రహం ప్రతిష్ఠ చేయడానికి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. చిన్న చిన్న పనులు నాలుగైదు రోజుల్లో పూర్తి అవుతాయి. బీసీల చిరకాల స్వప్నం సాకారం కానుంది. మిగిలిన మూడున్నర ఎకరాల సర్కారు స్థలంలో అరసు భవనాన్ని నిర్మించాలని ఒక్కూట ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అరసు, సిద్ధూ మైసూరు జిల్లా వాసులు. రాష్ట్ర బీసీల నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్నారు.

- కె.శాంతప్ప (జిల్లా వెనుకబడిన వర్గాల ఒక్కూట అధ్యక్షుడు)

శాస్త్ర, సాంకేతిక రంగాలతోనే పురోగతి

రాయచూరు, న్యూస్‌టుడే : కన్నడ సాహిత్యాన్ని నేర్చుకునేందుకు మాత్రమే పరిమితం కావొద్దని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పట్టు సంపాదించాలని హంపీ కన్నడ విశ్వవిద్యాలయం సాహిత్య అధ్యయన విభాగం ముఖ్యుడు డాక్టర్ వెంకటగిరి దళవాయి విద్యార్థులకు సూచించారు. మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయం సభా భవనంలో కన్నడ సాహిత్య సంఘం కార్యకలాపాల ప్రారంభ జ్యోతి వెలిగించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సాహిత్యం కడుపు నింపదని చెబుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలన్నారు. హంపీ విశ్వవిద్యాలయం అధ్యయన నిర్దేశకుడు అమరేశ్ యాతగల్ ప్రసంగిస్తూ సాహిత్యం, చరిత్రపై విస్తృత పరిశోధనలు చేయాలని కోరారు. ఉపకులపతి ఆచార్య శివానంద మాట్లాడుతూ ప్రాచీన భాష కన్నడను సంరక్షించుకుందామని పిలుపునిచ్చారు. మాతృభాషపై మమకారం పెంచుకుంటూనే ఇతర భాషలను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో కన్నడ విభాగం ముఖ్యురాలు ఆచార్య పార్వతి, ఉప రిజిస్ట్రార్ వెంకటేష్, కళాశాల అభివృద్ధి మండలి నిర్దేశకుడు సుయిమీంద్ర కులకర్ణి, శివరాజ్, శరణప్ప, బిరాదార్, భాస్కర్, లతా పాల్గొన్నారు.

జ్యోతిని వెలిగిస్తున్న దళవాయి, ప్రముఖులు

విమానాశ్రయ 'పార్కింగ్' మోత

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిసెంబరు 8 నుంచి పార్కింగ్ ఫీజులను పెంచుతున్నామని విమానాశ్రయం కేఐఏఎల్ సీఈఓ హరి మరార్ తెలిపారు. ఇది దేశంలో మూడో అతిపెద్ద విమానాశ్రయం కాగా, నిత్యం 1.30 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడి సేవలు అందుకుంటున్నారు. విమానాశ్రయం మార్గంలో నిత్యం ఒక లక్ష వాహనాలు వచ్చి వెళుతుంటాయని గుర్తు చేశారు. రెండు టెర్మినల్స్ వద్ద రద్దీని, వేచి ఉండే సమయాన్ని తగ్గించే దిశలో పార్కింగ్ ఫీజుల పెంపు అనివార్యమైందని చెప్పారు. వైట్ బోర్డు వాహనాలను గరిష్ఠంగా ఎనిమిది నిమిషాలు టెర్మినల్ పరిధిలో నిలుపుకొనేందుకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 8 నుంచి 13 నిమిషాలకు రూ.150, ఆపై 18 నిమిషాల వరకు రూ.300 చెల్లించాలి. అంతకు మించి ఎక్కువ సమయం వాహనాన్ని నిలిపితే పోలీసులు దాన్ని టోయింగ్ చేస్తారు, జరిమానాతో పాటు, అదనపు శుల్కాన్ని వసూలు చేస్తారని చెప్పారు. ఎల్లో బోర్డు, ట్యాక్సీ, ఇతర వాణిజ్య వాహనాలు గరిష్ఠంగా పది నిమిషాలు మాత్రమే టెర్మినల్ సమీపంలో నిలిపే అవకాశం ఉంటుంది. ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తే పార్కింగ్ లాట్‌కు వెళ్లవలసి ఉంటుందని చెప్పారు.

నకిలీ కార్డుల రద్దు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలో గత ఐదేళ్లలో 2.43 లక్షల తెల్ల రేషన్ కార్డులను ఆహార, పౌర సరఫరాల శాఖ రద్దు చేసింది. కలబురగి ఎంపీ రాధా కృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నిముబెన్ జయంతి బాయి బంబానియా ఈ సమాచారం వెల్లడించారు. సాంకేతికత ఆధారంగా పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, శ్రీమంతులను గుర్తించడం తొలగించడంతో పాటు, నకిలీ కార్డులను అన్ని చోట్లా ఏరివేస్తున్నామని ఆమె తెలిపారు.

'ఏటీఎం' ఎత్తుకెళ్లారు

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి తాలూకాలోని హొస వంటెమూరి గ్రామంలో ఇండియా బ్యాంక్-1కు చెందిన ఏటీఎంను నిందితులు ఎత్తుకెళ్లడంతో కలకలం రేగింది. ఆ యంత్రం కోసం గత మంగళవారం నుంచి వెతకగా.. ఊరి శివార్లలోని నిర్జన ప్రదేశంలో గురువారం ఉదయం లభించింది. దాన్ని పగలగొట్టి నగదు తీసుకోవడం సాధ్యం కాకపోవడంతో అక్కడే వదిలి నిందితులు పరారయ్యారు. ముగ్గురు యువకులు ఏటీఎం యంత్రాన్ని దొంగిలించుకుని వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజ్‌లో రికార్డయింది. బెళగావి గ్రామీణ ఠాణా పోలీసులు నిందితుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

అధికారులతో సమావేశమైన జిల్లా పాలనాధికారి

రాయచూరు, న్యూస్‌టుడే : ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శ్రమించాలని జిల్లా పాలనాధికారి నితీష్ అధికారులకు సూచించారు. జిల్లా పాలనాధికారి సభాభవనంలో గురువారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ 2,55,257 మంది (ఐదేళ్ల లోపు) చిన్నారులకు టీకా వేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు ఇతర శాఖల సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంపై విద్యార్థుల్లో జాతాలను నిర్వహించాలన్నారు. ప్రయాణికులు, గ్రామాల్లో చెక్ పోస్ట్‌లు, ప్రచార వాహనాల ఆడియో ద్వారా ప్రచారం చేయాలన్నారు. జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ మాట్లాడుతూ ఏ ఒక్క చిన్నారికి టీకా వేయలేదన్న ఫిర్యాదులు అందరాదని స్పష్టం చేశారు. డీహెచ్ఓ సురేంద్ర బాబు, సర్జన్ విజయశంకర్, ఆర్‌సీహెచ్ అధికారిణి ఎం.ఎస్.నందితా, వైద్యాధికారులు గణేష్, శివకుమార్, అనిల్, సాజీద్ పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపండి

రాయచూరు, న్యూస్‌టుడే : లింగసూగూరు తాలూకా హట్టిలో జరుగుతున్న అసాంఘిక శక్తులు, కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని ప్రోత్సహిస్తున్న లిక్కర్ మాఫియాను జిల్లా నుంచి బహిష్కరించాలని ఎస్‌ఏఐ, జేఎంఎస్, డీవైఎఫ్ఐ, సీఐటీయూ ప్రతినిధులు రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి చౌదరిపై ఒత్తిడి తెచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రమేష్ వీరాపూరు నాయకత్వంలో బుధవారం సాయంత్రం హట్టిలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. హట్టి కంపెనీ అధికారులు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో ఇళ్లలో వెట్టి చాకిరీ చేయించుకోకుండా చూడాలని, చుట్టు పక్క గ్రామాల్లో బాల్య వివాహాలు, వరకట్నం, లైంగిక వేధింపులు జరగకుండా కఠిన చర్యలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ముఖ్యులు వనజాక్షి, పెంచలయ్య, చెన్నబసవ, శాంతా, సాహిరాఖాన్, రజియా బేగం పాల్గొన్నారు.

అధ్యక్షురాలికి వివరిస్తున్న రమేష్, ప్రతినిధులు

డిజిటల్ చెల్లింపుల ఊపు

బెంగళూరు (కృష్ణరాజపురం)న్యూస్‌టుడే : ప్రజారవాణా సంస్థ- బీఎంటీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారు 52 శాతం మంది డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యమిస్తున్నారని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ.470 కోట్ల ఆదాయం సమకూరిందని ప్రకటించారు. కరోనా మహమ్మారి సమయంలో మొదటిసారి (2021) యూపీఐ చెల్లింపు వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రారంభంలో దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయం, బన్నేరుఘట్ట, దొడ్డబళ్లాపుర, హొసకోటె తదితర ప్రాంతాలకు వెళ్లే ఏసీ బస్సుల్లోనే ఈ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి అనంతరం దశల వారీగా అన్ని బస్సుల్లోనూ అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రయాణికులు స్కాన్ చేసి, తాము వెళ్లవలసిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని చెల్లింపు చేసే వ్యవస్థ అందుబాటులోకి రావడంతో కండెక్టరు క్యూఆర్ కోడ్‌ను మెడలో వేసుకుని తిరిగే అవసరం తప్పింది. ప్రారంభంలో రోజుకు రూ.15 వేల చెల్లింపులు జరిగేవి. గత ఏడాది రోజుకు రూ.33 లక్షలకు, ఈ ఏడాది రోజుకు రూ.1.25 కోట్ల నుంచి రూ.1.5 కోట్లకు చేరుకుందని లెక్కలు చెబుతున్నాయి. ఒక స్టేజ్‌కు రూ.6, రెండో స్టేజ్‌కు రూ.12 చొప్పున ప్రయాణికులు చెల్లించవలసి ఉంటుంది. డిజిటల్ చెల్లింపులతో చిల్లర సమస్య పూర్తిగా తగ్గుముఖం పట్టింది. నగరంలో 7,400 బీఎంటీసీ బస్సులు ఉండగా, నిత్యం 43 లక్షల మంది వీటి సేవలను వినియోగించుకుంటున్నారు. వీరిలో 23 లక్షల మంది శక్తి పథకాన్ని వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించారు.

భార్యను కడతేర్చి.. ఉరేసుకున్న భర్త

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతూ చక్రాల కుర్చీకే పరిమితమైన భార్య బేబీ (65)ని కడతేర్చి.. ఆ భర్త వెంకటేశన్ (68) చివరికి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద సంఘటన బుధవారం అర్ధరాత్రి సుబ్రహ్మణ్యపుర పోలీసు ఠాణా పరిధిలో ఆవేదన మిగిల్చింది. నిందితుడు వెంకటేశన్ బీఎంటీసీ డ్రైవర్‌గా పని చేసి పదవీవిరమణ చేశారు. వారికి ఇద్దరు పిల్లలున్నా.. ఇంటికి దూరంగా ఉన్నారు. దంపతులు చిక్కగౌడనపాళ్యలో ఉండేవారు. రాత్రి భార్యతో భర్త గొడవపడిన వెంకటేశన్.. ఆమె గొంతు పిసికి హత్య చేసిన అనంతరం చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని దర్యాప్తు అధికారులు గురువారం వెల్లడించారు.

'చిత్రకళా' వస్త్ర సోయగాలు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారవుతున్న పట్టు వస్త్రాలు, చీరలను ప్రభుత్వ చిత్రకళా పరిషత్తులో సిల్క్ మార్క్ ఎక్స్‌పో-2025 పేరిట ప్రదర్శనకు ఉంచారు. ప్రముఖ ఫ్యాషన్ స్టైలిస్ట్ ప్రగతి రిషబ్ శెట్టి, కేంద్ర సిల్క్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ఎస్ అధికారి పి.శివకుమార్, ఆ సంస్థ సీఈఓ ఎన్.నరేశ్ బాబు సంయుక్తంగా ఈ ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చేనేతలు, వస్త్ర వ్యాపారులు 43 స్టాళ్లను ఏర్పాటు చేశారు. టుస్సార్, మైసూరు, కాంచీవరం, బనారసి చీరలతో పాటు పోచంపల్లి, ముర్షిదాబాద్, ఉప్పాడ, పితాని, కాంతార వర్క్ చీరలు, వస్త్రాలను విక్రయానికి ఉంచారు. చీరలు, సంచులు, జాకెట్లు, ధోతీలు తదితరాలను విక్రయిస్తున్నామని భారత సిల్క్ మార్క్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. గూళ్ల నుంచి పట్టు తీయడం, దాన్ని దారాలుగా చేయడం తదితరాలను కూడా ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శన డిసెంబరు 9 వరకు కొనసాగనుంది.

రిబ్బను కత్తిరిస్తున్న ప్రగతి రిషబ్‌శెట్టి



ఘనంగా మాదార చెన్నయ్య జయంతి

రాయచూరు, న్యూస్‌టుడే : నగరంలో గురువారం మాదార చెన్నయ్య జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. మాదార చెన్నయ్య కూడలి వద్ద చిత్రపటంతో ఊరేగింపును ఎమ్మెల్యేలు శివరాజ్ పాటిల్, బసనగౌడ దద్దల్, ఎమ్మెల్సీ వసంతకుమార్ ప్రారంభించారు. రంగమందిరం వరకు సాగిన ఊరేగింపులో మహిళలు కలశాలు పట్టుకుని ముందుకు నడిచారు. వివిధ వాద్య బృందాలు ఆకర్షణీయంగా నిలిచాయి. మధ్యలో నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల ప్రతినిధులు, ఆయా పార్టీల ముఖ్యులు పాల్గొన్నారు. రంగమందిరంలో జయంతి సమావేశాన్ని నిర్వహించారు.

ఊరేగింపులో ప్రజాప్రతినిధులు

దారి తప్పిన జింకపిల్ల

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పీడబ్ల్యూడీక్యాంపులో గురువారం ఉదయం ఓ జింకపిల్ల దారి తప్పి హ్యాపీ కిడ్స్ పాఠశాల మైదానంలోకి వచ్చేసింది. దీంతో అక్కడున్న చిన్నారి విద్యార్థులు కంగారు పడ్డారు. విషయం తెలుసుకుని అక్కడే ఉన్న వనసిరి ఫౌండేషన్ పరతినిధులు అక్కడకు చేరుకుని జింకను పట్టుకుని సంరక్షించారు. మాన్విలోని అటవీ అధికారులకు కబురు పెట్టగా మధ్యాహ్నం సింధనూరు చేరుకున్న మాన్వి రేంజ్ అధికారులు జింకను తమ వశం చేసుకున్నారు. దీనిని మళ్లీ జింకల మందకు తరలిస్తామని అధికారులు తెలిపారు.

సేదతీరుతున్న జింకను ఆసక్తిగా చూస్తున్న చిన్నారి విద్యార్థులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

04-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1622.23	1629.61
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	476	3,246
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,309	5,224
నీటి నిల్వ (టి.ఎం.సి)	68.806	92.610

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఉద్యోగాలు భర్తీ చేయకపోతే ఉద్యమిస్తాం

రాయచూరు, న్యూస్‌టుడే : ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తేవటానికి ఏఐడీవైఓ రాయచూరు తాలూకా మన్సలాపూరు గ్రామంలో గురువారం సంతకాల సేకరణ అభియాన్ చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నబసవ ప్రసంగిస్తూ కేంద్రం పరిధిలో 9.79 లక్షల, రాష్ట్ర స్థాయిలో 2.85 లక్షల ఉద్యోగాలను పదేళ్లుగా భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ సమస్య అధికమైందని, ఖాళీలు లక్షలకు చేరుకున్నాయని తెలిపారు. కొత్త ఏడాది నోటిఫికేషన్ విడుదల చేయాలని, వయో పరిమితిని ఐదేళ్లు సడలించాలని, నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు పార్టీలు యువతకు ఇస్తున్న హామీని అధికారం చేపట్టాక విస్మరిస్తున్నాయని దుయ్యబట్టారు. న్యాయసమ్మతంగా చేసే పోరాటాలను అణచి వేసేందుకు సర్కార్లు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఉద్యోగాలను నింపకపోతే ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ విభాగం అధ్యక్షుడు కృష్ణా నాయక్, కార్యదర్శి సంతోష సాగర్, తదితరులు పాల్గొన్నారు.

సంతకం చేస్తున్న గ్రామ ప్రముఖులు

బెంగళూరు నుంచి మాన్వికి ఆర్టీసీ బస్సు

బెంగళూరు (యలహంక): బెంగళూరు నుంచి బాగల్‌కోట్, మాన్విలకు కె.ఎస్.ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించింది. బెంగళూరు నుంచి బాగల్‌కోట్‌కు ఏసీ స్లీపర్ బస్సు రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.15 గంటలకు చేరుకుంటుంది. బాగల్‌కోట్ నుంచి రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.15 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. తుమకూరు, చిత్రదుర్గ, హొసపెటె, కుష్టిగి, ఇళకల్, హనగుంద మార్గంలో సంచరించి బాగల్‌కోట్‌కు చేరుతుంది. ఛార్జీ రూ.1246 వసూలు చేస్తారు. బెంగళూరు నుంచి మాన్వి నాన్ ఏసీ బస్సు రాత్రి 9.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.45 గంటలకు చేరుకుంటుంది. మాన్వి నుంచి రాత్రి 8.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 4.15 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని వివరించారు.

జనవరి 3న అంబాదేవి జాతర

ప్రారంభించనున్న సీఎం

సింధనూరు, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటక ప్రాంతంలో పెద్ద జాతర్లలో ఒకటైన సింధనూరు తాలూకా అంబామఠంలోని అంబాదేవి జాతర జనవరి 3న ప్రారంభం కానుంది. ఈ ఏడాది విశేషంగా నూతన ఆలయ నిర్మాణంలో ఉండగా జాతర జరుగుతోంది. జాతరను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని శాసనసభ్యుడు బాదర్లి హంపన గౌడ వెల్లడించారు. ఆయన మాజీ ఎంపీ కె.విరుపాక్షప్ప, అధికారులతో కలిసి గురువారం జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా పాతకాలపు దుకాణాలు, కట్టడాలు తొలగించి మైదానాన్ని విశాలంగా మార్చారు. దేశంలోని 18 శక్తిపీఠాల్లో సింధనూరు అంబాదేవి పీఠం కూడా ఒకటని, దీనికి 400 ఏళ్ల చరిత్ర ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ఏడాది జాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరపనున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

అంబామఠంలో అధికారులతో కలసి జాతర ఏర్పట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంపీ

నేడు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రాయచూరు, న్యూస్‌టుడే : చంద్రబండ, జవహనగర్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తామని జెస్కాం అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. కేంద్రాల వద్ద అత్యవసర పనులు చేయాల్సి ఉన్నందున కరెంట్‌ను స్తంభింప చేస్తున్నట్లు వివరించారు. ఈ అంతరాయానికి సహకరించాలని గ్రామీణులకు విజ్ఞప్తి చేశారు.

నీటి పథకాలకు 'ప్రపంచ' సాయం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : అన్ని ఎత్తిపోతల పథకాలకు ప్రపంచబ్యాంకు సాయం, సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిందని చిన్న నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి బీకే పవిత్ర తెలిపారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో సచివాలయం క్లబ్‌లో నిర్వహించిన 'ఇంధన అకౌంటింగ్, ఇంధన ఆదాకు ప్రముఖ విధానాలు' అనే కార్యశాలలో ఆయన గురువారం మాట్లాడారు. ఎత్తిపోతల పథకాల వద్ద ఇంధన ఉత్పత్తికి చర్యలు తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. వృషభావతి వ్యాలీ పథకంలోనే విద్యుత్తు ఉత్పాదనకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. వృషభావతి వ్యాలీ పథకంలో చెరువులు నింపే రెండో దశ పనులకు ప్రపంచ బ్యాంకు రూ.250 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఆల్బర్ట్స్ విలియమ్స్, చిన్ననీటి పారుదల శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీకే పవిత్ర

(c) eenadu

ఎస్పీని కలిసేలోగా.. పుస్తకం చదవండి

కార్యాలయం వెయిటింగ్ లాంజ్‌లో పఠనాగారం

బ్రహ్మపుర ఎస్పీ కార్యాలయంలోని వేచి ఉండే గదిలో పుస్తకాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర ఎస్పీ కార్యాలయంలోని 'వెయిటింగ్ లాంజ్' (వేచి ఉండే గది)లో కొత్తగా ఏర్పాటు చేసిన పఠనాగారం ఆసక్తి కలిగిస్తోంది. వివిధ పనుల మీద ఎస్పీని కలిసేందుకు కార్యాలయానికి వస్తున్న వారు వెయిటింగ్ లాంజ్‌లో కొంతసేపు నిరీక్షించాల్సి వస్తోంది. ఆ సమయంలో వారు ఆ గదిలో ఏర్పాటు చేసిన పఠనాగారంలోని పుస్తకాలు చదువుతూ కనిపిస్తున్నారు. 'ఓ కార్యక్రమానికి ఎస్పీని ఆహ్వానించేందుకు ఆయన కార్యాలయానికి వెళ్లాం. సుమారు అరగంటపాటు వేచి ఉండాల్సి వచ్చింది. ఆ సమయంలో లాంజ్‌లో పుస్తకాల్ని చదువుతూ కాలక్షేపం చేశాం' అని రంగస్థల ప్రముఖుడు డాక్టర్ మిహిర్ త్రిపాఠి చెప్పారు. లాంజ్‌లో పఠనాగారం ఏర్పాటు చేయాలన్నది బ్రహ్మపురకు చెందిన 'ఉత్కళ కమ్యూనిటీ లైబ్రరీ' (ఫ్రీ ఫర్ ఆల్) నిర్వాహకుల ఆలోచన అని, ఇందుకు తాము సహకరిస్తున్నామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. 'ఈటీవీ భారత్‌'కు చెప్పారు. పఠనాగారానికి అవసరమైన పుస్తకాలు కూడా ఆ సంస్థే సమకూర్చిందని చెప్పారు. పఠనాగారంలో ఇర్వై వరకూ ఒడియా, ఆంగ్ల భాషల్లో ఆధ్యాత్మికం, మహనీయుల జీవిత చరిత్ర, విజ్ఞానం తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. సంబంధిత సంస్థ ప్రతినిధులే కొత్త పుస్తకాలు ఉంచి, ఉన్న పుస్తకాల్ని తీసుకెళుతున్నారని ఆయన తెలిపారు.

బిశ్వజిత్ మిశ్ర

ఎస్పీ శరవణ వివేక్

మరిన్ని కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తాం

'బ్రహ్మపుర ఎస్పీని కలిసేందుకు కార్యాలయానికి వెళ్లినపుడు లాంజ్‌లో కూర్చున్న సమయంలో కొందరు మాట్లాడుకుంటున్నారు. మరికొందరు చరవాణులు చూస్తూ కనిపించారు' అని ఉత్కళ కమ్యూనిటీ లైబ్రరీ వ్యవస్థాపకుడు బిశ్వజిత్ మిశ్ర చెప్పారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అప్పుడే లాంజ్‌లో పఠనాగారం ఏర్పాటు చేయాలన్న ఆలోచన వచ్చిందని, ఈ విషయాన్ని ఎస్పీకి తెలియజేయగా, ఆయన స్వాగతించారని చెప్పారు. గంజాం జిల్లాలోని పలువురు అధికారుల కార్యాలయాల్లో పఠనాగారాలు ఏర్పాటు చేయాలన్నది తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆయా పఠనాగారాలకు అవసరమైన పుస్తకాల్ని తామే సమకూరుస్తామని బిశ్వజిత్ పేర్కొన్నారు.

లాంజ్‌లో పుస్తకాలు చదువుతున్న ప్రజలు

బెంగాలీలను ఖాళీ చేయించడంపై కోర్టుకెళ్తా

ఒడిశా పోలీసు యంత్రాంగంపై ఎంపీ ఆగ్రహం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: నయాగఢ్‌లో బెంగాలీ మాట్లాడే నలుగురిని ఖాళీ చేయించడంపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఆమె హెచ్చరించారు. సామాజిక వేదిక 'ఎక్స్'లో ఈ అంశాన్ని మహువా పోస్టు చేస్తూ రాష్ట్ర పోలీసు యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాలీ భాష మాట్లాడినంత మాత్రాన వారు భారతీయులు కాకుండా పోతారా అని ఆమె ఎదురు ప్రశ్న వేశారు. దీనికి ఒడిశా డీజీపీ, నయాగఢ్ ఎస్పీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాకు చెందిన ఎంతోమంది పశ్చిమబెంగాల్‌లో కుక్, తోటమాలి, ప్లంబర్లుగా పనిచేస్తున్నారని మొయిత్రా గుర్తు చేశారు. తాము వారిపై ప్రేమాభిమానాలు, గౌరవం చూపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. దీనిపై నయాగఢ్ ఎస్పీ ఎస్.సుశ్రీ స్పందిస్తూ. . జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అనుమానితుల గుర్తింపు ధ్రువీకరణ అంశమై పరిశీలిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలోనే వారు నయాగఢ్ వదిలి వెళ్లి ఉండవచ్చన్న సందేహాన్ని వ్యక్తం చేశారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం: సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. భువనేశ్వర్‌లోని జయదేవ్ భవన్‌లో ఈ నెల 1 నుంచి 3 వరకు అంతర్జాతీయ దివ్యాంగుల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగ సంక్షేమ శాఖ వివిధ కార్యక్రమాలు చేపట్టింది. బుధవారం రాత్రి ముగింపు వేడుకలో పాల్గొన్న సీఎం కొందరికి చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగ సంక్షేమశాఖ మంత్రి నిత్యానంద గొండ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేస్తున్న సీఎం మోహన్. పక్కన మంత్రి నిత్యానంద

18 వేల హెక్టార్ల గంజాయి సాగు ధ్వంసం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఈ ఏడాదిలో ఇంతవరకు 18 వేల హెక్టార్లకుపైగా గంజాయి తోటలను పోలీసులు ధ్వంసం చేశారు. పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల మేరకు.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 18,111 హెక్టార్లలో గంజాయి సాగును ధ్వంసం చేసి నిప్పంటించారు. 2026 మార్చి వరకు దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ దాడులు కొనసాగించనున్నారు. ఈ ఏడాది నవంబర్ వరకు గంజాయి సాగు రవాణాకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 473 కేసులు నమోదయ్యాయి. కేసులవారీగా బౌద్ధ్ జిల్లాలో అధికంగా 181 నమోదు కాగా, 7,757 హెక్టార్లలో గంజాయి తోటలు ధ్వంసమయ్యాయి. 9,313 హెక్టార్లలో గంజాయి సాగు ధ్వంసం కాగా, 132 కేసులతో కంధమాల్ తర్వాత స్థానంలో ఉంది. వీటి తరువాత రాయగడ, మల్కాన్‌గిరి, కొరాపుట్, గజపతి, గంజాం, కేంఝర్, నవరంగపూర్ జిల్లాల్లో ఎక్కువగా గంజాయి సాగు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై డీజీపీ యోగేశ్ బహదూర్ ఖురానియా స్పందిస్తూ తక్కువ వ్యవధిలోనే వేలాది హెక్టార్లలో గంజాయి సాగును పోలీసులు ధ్వంసం చేశారన్నారు. 2024లో 594 కేసులు నమోదు కాగా, 20,863 హెక్టార్ల మేర గంజాయి తోటలను ధ్వంసం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. డ్రోన్ల సహకారంతో శాటిలైట్ నిఘాతో మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగును సులభంగా గుర్తించగలుగుతున్నామని డీజీపీ వెల్లడించారు.

గంజాయి మొక్కలకు నిప్పుపెడుతున్న పోలీసులు

కొద్దిసేపు సభలో అంతరాయం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభలో గురువారం సభాపతి సురమాపాడి తొలుత ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మహానదికి సంబంధించి మంత్రి ముఖేష్ మహాలింగ సమాధానమిస్తున్న సమయంలో కాంగ్రెస్ సభ్యులు కొంతమంది పోడియం వద్ద నినాదాలు చేశారు. సభాపతి సురమా పాడి ఎంతకీ వారు వినకపోవడంతో అరగంటపాటు సభా కార్యక్రమాలు వాయిదా వేశారు. కాంగ్రెస్ సభాపక్ష నేత రామచంద్ర కడంను తన ఛాంబర్‌కు పిలిచి మాట్లాడి పరిస్థితి చక్కదిద్దారు. బుధవారం కాంగ్రెస్ సభ్యులిచ్చిన వాయిదా తీర్మానాన్ని సభాపతి తిరస్కరించినందుకు నిరసనగా సభారంభంలో ఆ పార్టీ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేశారు.

బడ్జెట్ పద్దులపై చర్చ: 2025-26 సంవత్సరానికి సంబంధించి ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి రూ.17,440 కోట్ల అదనపు బడ్జెట్ గత నెల 28న ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ పద్దులపై సాయంత్రం చర్చ జరిగింది.

ఆయుష్మాన్ సేవల్లో ఇబ్బందులుండరాదు: సీఎస్

వైద్యాధికారులతో సమీక్షిస్తున్న సీఎస్ మనోజ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ వైద్య సేవల్లో ఇబ్బందులు ఉండకూడదని, ఈ దిశగా అన్ని జిల్లాల వైద్యాధికారులు (సీడీఎంవోలు) దృష్టి సారించాలని ఆయాచోట్ల బాధితులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) మనోజ్ అహూజా ఆదేశించారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో సీఎస్ అధ్యక్షతన వైద్య సేవలకు సంబంధించి సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అశ్వథి. ఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. వైద్యుల కొరత ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యామ్నాయంగా ఆయుష్ వైద్యులను నియమించాలని సీఎస్ ఆదేశించారు.

సరస్వతీ నమస్తుభ్యం.. అనలేని రేపటి తరం

తరగతులకు హాజరు నాస్తి.. పారిశుద్ధ్యం పనులపై ఆసక్తి..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కళ్లికోట సమితిలో ఒడియా అళపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో దృశ్యాలివీ. ఈ పాఠశాలలో శిశు వాటిక నుంచి ఎనిమిదో తరగతి వరకూ 105 మంది విద్యార్థులున్నారు. మొత్తం నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. విద్యార్థులు సకాలంలో పాఠశాలకు హాజరుకావడంలేదు. వచ్చిన వారిలో కొందరు తరగతులకు డుమ్మా కొట్టి ఆవరణలో తిరుగుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. పాఠశాలలో ట్యాంకు శుభ్రపరిచే పనుల్లో విద్యార్థులు వ్యర్థాలను బకెట్‌లలో మోస్తున్న దృశ్యం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో పాటు పాఠశాలలో మధ్యాహ్న భోజనం అపరిశుభ్ర పరిసరాల్లో వండుతున్నారన్న ఆరోపణలూ వస్తున్నాయి. పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టిన గుత్తేదారు సిమెంట్ బస్తాల్ని వంట గదిలో నిల్వ ఉంచారు. అక్కడే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు వండుతున్నారు. మూడు, నాలుగు నెలలుగా నిల్వ ఉంచిన వీటిని తొలగించాలని కోరుతున్నా గుత్తేదారు పట్టించుకోవడం లేదని ప్రధానోపాధ్యాయుడు సుదామ చంద్ర టహల్ విలేకరులకు చెప్పారు. పాఠశాలలో విద్యార్థులు వ్యర్థాల తొలగింపు పనులు జరుపుతున్నారని ఆయనను ప్రశ్నించగా.. అది తనకు తెలియదని పేర్కొన్నారు. ఆయా సమస్యల్ని 'న్యూస్‌టుడే' గురువారం కళ్లికోట సమితి విద్యాధికారి (బీఈవో) సత్యనారాయణ దాస్ దృష్టికి తీసుకెళ్లింది. ఆయన స్పందిస్తూ దీనిపై వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

తరగతి గదిలో అరకొరగా విద్యార్థులు

వ్యర్థాల్ని బకెట్‌లో మోసుకు వెళుతున్న విద్యార్థి

మన దేశం... మన గర్వం

కోణార్క్ (పూరీ జిల్లా) చంద్రభాగ తీరంలో జరుగుతున్న 'అంతర్జాతీయ సైకత మహోత్సవాల్లో' నాలుగో రోజు గురువారం ఇన్‌క్రెడిబుల్ ఇండియా అనే అంశంపై కళాకారులు సైకత శిల్పాలు తీర్చిదిద్దారు. ఇందులో పాల్గొన్న బ్రహ్మపురకు చెందిన కళాకారుడు సత్యనారాయణ మహరణా అద్భుతమైన శిల్పాన్ని తీర్చిదిద్దాడు. ఇందులో ఆర్మీ జవాను, రైతు, మిస్సైల్స్, వందే భారత్ రైలు, తాజ్‌మహల్ తదితర ఆకృతుల్ని తీర్చిదిద్దినట్లు మహరణా సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

తీర్చిదిద్దిన సైకత శిల్పంతో సత్యనారాయణ మహరణా

ఏనుగు దాడిలో ఇద్దరి మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఏనుగు దాడిలో ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన దేవగఢ్- అనుగుల్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకుంది. గురువారం ఉదయం వేర్వేరు గ్రామాల్లో జరిగిన ఈ ఘటనలకు సంబంధించి అటవీ శాఖ వర్గాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చెండిపోడ అటవీ రేంజ్ ప్రాంతానికి చెందిన దిలీప్ బెహరా భార్య రంజిత(35) గ్రామ సమీపంలో పూలు కోసుకుంటుండగా ఏనుగు దాడికి పాల్పడింది. దీనిని గమనించిన స్థానికులు ఏనుగు నుంచి రంజితను కాపాడి చెండిపోడ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం కోసం అనుగుల్ జిల్లా కేంద్రాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మరో ఘటనలో రియామల్ అటవీ సెక్షన్ పరిధి జరడంగ గ్రామానికి చెందిన కుంభాదెహూరి (70) కాలకృత్యాలు తీర్చుకునేందుకు గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ఇదే ఏనుగు కుంజాపై దాడి చేయడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనలతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. దాడికి పాల్పడిన కరిరాజు కదలికలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అటవీ అధికారులు తెలిపారు.

సీఎం కాన్వాయ్‌లో ప్రవేశించిన కారు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఒక కార్యక్రమంలో పాల్గొని బుధవారం రాత్రి తన నివాసానికి వస్తుండగా, ఆయన వాహన కాన్వాయ్‌లో ఒక ప్రైవేటు కారు ప్రవేశించింది. కమిషనరేట్ పోలీసుల సమక్షంలో ఈ ఘటన జరిగింది. అప్రమత్తమైన వారు కాన్వాయ్ మధ్యలో ప్రవేశించిన కారును ఆపి తప్పించారు. చోదకుడ్ని ప్రశ్నించి విడుదల చేశారు.

రాష్ట్రంలో 10.9 లక్షల మంది పాడి రైతులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 10.9 లక్షల మంది పాడి రైతులు డెయిరీ నిర్వహణలో భాగస్వామ్యులైనట్లు మత్స్య, జంతు వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గోకులానంద్ మల్లిక్ తెలిపారు. శాసనసభలో బుధవారం ఎమ్మెల్యే రామచంద్ర కడం అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 10,90,832 మంది పాడి రైతులు ఉన్నారు. 20వ జంతు గణాంకాల ప్రకారం.. 36,42,797 ఆవులు ఉన్నట్లు మల్లిక్ పేర్కొన్నారు. వీటి ద్వారా పాడిరైతులకు సగటున రూ.50 వేలు చొప్పున వార్షిక ఆదాయం చేకూరుతున్నట్లు మంత్రి వెల్లడించారు. గడిచిన దశాబ్ద కాలంలో 27,075.10 వేల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి జరిగిందన్నారు.

డెయిరీ నిర్వహణలో మహిళా పాడి రైతు

నేడు మహానదిపై ఉన్నత స్థాయి సమావేశం

20న ట్రైబ్యునల్‌లో విచారణ: మంత్రి మహాలింగ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల మధ్య పీటముడిగా ఉన్న మహానది జల వివాదం కొద్ది రోజుల్లో పరిష్కారం కానుందని గురువారం అసెంబ్లీలో సభా వ్యవహారాలశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి తరపున చెప్పారు. మహానదికి సంబంధించి సభ్యులడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న ధ్యేయంతో కేంద్రం మధ్యవర్తిత్వంలో ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో ఆరుసార్లు చర్చించినట్లు తెలిపారు. తొలుత హస్తినలో సీఎం మోహన్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మధ్య ఏకాంత చర్చలు జరిగాయని, అనంతరం రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగిందన్నారు. తర్వాత ఇంజినీర్లు, అధికారుల స్థాయిలో చర్చలు జరిగాయని, శుక్రవారం (5న) రెండు రాష్ట్రాల జలవనరుల శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులు భేటీ అవుతారన్నారు. ఈ నెల 20న మహానది ట్రైబ్యునల్ పరిస్థితిని సమీక్షించి సమగ్ర విచారణ చేపడుతుందన్నారు. గతంలో బిజద ప్రభుత్వం జల వివాదంపై చిత్తశుద్ధి కనబరచనందువల్లే జాప్యమైందని, ఇప్పుడు కేంద్రంలో, రెండు రాష్ట్రాల్లో భాజపా అధికారంలో ఉన్నందున పరిస్థితి సానుకూలంగా ఉందన్నారు. ఒడిశాకు న్యాయం జరుగుతుందని, వేసవి (నాన్ మాన్‌సూన్)లో ఒడిశాకు నీటి కొరత ఉండదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మహానది పరివాహక ప్రాంతంలో వేసవిలో నీటి ఎద్దడి ఉండదని కచ్చితంగా చెప్పగలుగుతున్నామన్నారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి మహాలింగ

మహానది

మరమ్మతులు జరుగుతున్నాయి..

మహానది ఉపనదులు కుసుమి, కువారియా, ఒలంది పరివాహక ప్రాంతాల్లో రివర్ ఫండ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద రాతిగట్లు నిర్మాణాలు జరుగుతున్నాయని మహాలింగ చెప్పారు. కేంద్రపడ, జగత్సింగ్‌పూర్ జిల్లాల్లోని ఆయా నదీ పరివాహక ప్రాంతాల్లో ఈ పనులకు జలవనరులశాఖ ఇదివరకే నిధులు కేటాయించిందని, అత్యాధునిక డిజైన్‌లతో పనులు జరుగుతున్నాయని, రాతిగట్లు బలంగా, దృఢంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.

హిరాకుడ్ జలాశయాన్ని పట్టించుకోండి: ప్రసన్న

మరమ్మతులు జరుగుతున్నాయి: మంత్రి సురేష్

హిరాకుడ్ జలాశయం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తున్న హిరాకుడ్ జలాశయం సామర్థ్యం అంతకంతకు తగ్గుతోందని, వ్యర్థాలు పేరుకుపోవడంతో నీటి మట్టం 27 శాతానికి తగ్గిందని విపక్ష ఉపనేత ప్రసన్న ఆచార్య చెప్పారు. గురువారం శాసనసభ శూన్యగంటలో హిరాకుడ్ గురించి ప్రస్తావించిన ఆచార్య ఈ జలాశయం చుట్టువైపులా నిర్మాణాలు వెలిశాయని, పర్యాటక కేంద్రంగా పరిగణించినందున సందర్శకుల రాకపోకలు పెరిగాయన్నారు. మరోవైపు చాలా కాలంగా పూడిక తీత పనులు జరగలేదని, స్పిల్‌వే పరిధిలో అక్కడక్కడా పగుళ్లు కనిపిస్తున్నాయని, ప్రభుత్వం ఈ దిశగా వెంటనే దృష్టి సారించాలన్నారు.

నీటిమట్టం తగ్గకుండా చర్యలు

దీనిపై సమాధానమిచ్చిన రెవెన్యూ, విపత్తు నివారణల శాఖ మంత్రి సురేష్ పూజారి సమాధానమిస్తూ జలాశయానికి ఢోకా లేదన్నారు. ఇటీవల నిపుణుల సంఘంతో అధ్యయనం జరిపించామని, దాని నివేదిక మేరకు మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. జలాశయంలో నీటిమట్టం తగ్గకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమ ఒడిశా జిల్లాల పంటలకు, పరిశ్రమలకు, ప్రజల దాహార్తి తీరుస్తున్న హిరాకుడ్‌పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు.

పిడుగులు పడి 92 మంది మృతి

◆ ఈ ఏడాది పిడుగుపాట్లతో రాష్ట్రంలో 92 మంది మృతి చెందినట్లు ఎమ్మెల్యే శారదా ప్రసాద్ జెనా ప్రశ్నకు మంత్రి సురేష్ లిఖిత పూర్వకసమాధానమిచ్చారు.

సభలో మట్లాడుతున్న మంత్రి సురేష్ పూజారి

◆ రాష్ట్రంలో 36,709 కుటుంబాల వారికి శాశ్వత గృహాలు, స్థలాలు లేవని మంత్రి సురేష్ సభ్యుడు నాగేశ్వర్ ప్రధాన్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఇంతవరకు 25,312 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు కేటాయించామన్నారు.

2,19,677 ఈ వాహనాలు

◆ ఎమ్మెల్యే అరుణ్‌కుమార్ సాహు అడిగిన ప్రశ్నకు రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 2,19,677 ఈ వాహనాలున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల కాలంలో 670 ఈ వాహనాలు కొనుగోలు చేసిందన్నారు. భువనేశ్వర్‌లో 12 ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయన్నారు.

అడవులకు నిప్పు... పర్యావరణానికి ముప్పు

ఏడాదిలో 4,600 హెక్టార్లకుపైగా వృక్ష, జంతు సంపద నష్టం

అటవీ ప్రాంతంలో వ్యాపిస్తున్న మంటలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఏటా రాష్ట్రంలోని అడవులకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. గడిచిన ఏడాదిలో వీటివల్ల 4,600 హెక్టార్లకుపైగా అటవీ ప్రాంతం నష్టానికి గురికావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే రామచంద్ర కడం అడిగిన ప్రశ్నకు అటవీశాఖ మంత్రి గణేశ్ రామ్‌సింగ్ ఇచ్చిన సమాధానంలో ఈ విషయం వెలుగుచూసింది. రాష్ట్రంలో 2024 జులై నుంచి 2025 నవంబరు వరకు చోటు చేసుకున్న ఇలాంటి ఘటనలతో 4,609.347 హెక్టార్ల మేర అటవీప్రాంతం నష్టానికి గురైంది. రాష్ట్రంలో ప్రస్తుతం 52,433.56 చదరపు కి.మీ. అటవీ ప్రాంతం ఉండగా పలు డివిజన్ల పరిధిలో వివిధ కారణాలతో తరచూ నష్టం వాటిల్లుతున్నట్లు మంత్రి ఖుంటియా అంగీకరించారు. వీటిలో నవరంగపూర్, పుల్బాణీ, సుందర్‌గఢ్, బొలంగీర్, ఖారియర్, మల్కాన్‌గిరి, జయపురం తదితర డివిజన్లతో పాటు సిమిలిపాల్, సునాబెడ, బౌద్ధ్ వంటి వన్యప్రాణి డివిజన్ల పరిధిలో ఎక్కువగా నష్టం జరుగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అడవులకు నిప్పు పెట్టడం వల్ల పక్షులు, జంతువులు, ఇతర వన్యప్రాణుల మరణాలకు సంబంధించి అటవీశాఖ వద్ద ఎలాంటి రికార్డులు లేవని ఖుంటియా వెల్లడించారు.

గణేశ్‌రామ్‌సింగ్ ఖుంటియా

49 వేల హెక్టార్లలో మొక్కలు

నష్టాన్ని పునరుద్ధరించేందుకు విరివిగా మొక్కలు నాటుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా వివిధ పథకాల కింద 49,753.24 హెక్టార్లలో 402.88 లక్షల మొక్కలు నాటినట్లు ఆయన స్పష్టం చేశారు. అడవులకు నిప్పు ఘటనల నియంత్రణకు నిరంతర నిఘా పెట్టినట్లు ఖుంటియా వెల్లడించారు. సహజ సిద్ధంగా కొన్ని చోటు చేసుకుంటుండగా, చాలావరకు మానవ తప్పిదాలు ఇందుకు కారణంగా నిలుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 వేల హెక్టార్లలో మొక్కలు నాటగా, ఈ సారి 25 వేలకు పైగా హెక్టార్లలో వీటిని నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

సంవత్సరం	హెక్టార్లు	మొక్కలు
2024-25	30,921.14	197.78 లక్షలు
2025-26	25,959.63	205.10 లక్షలు

తీరానికి కొట్టుకొచ్చిన సొరచేప కళేబరం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా తొలసరి ప్రాంతంలో భోగరాయి బీచ్ వద్దకు బుధవారం రాత్రి భారీ సొరచేప (వేల్‌షార్క్) కళేబరం కొట్టుకొచ్చింది. 30 అడుగుల పొడవు, 15 అడుగుల చుట్టుకొలతతో సుమారు 50 క్వింటాళ్ల బరువున్న దీనిని భోగారాయి సమితి షాబాజీపూర్ గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళుతున్న సమయంలో తీరానికి సమీపంలో గుర్తించారు.

నీటిలో తేలియాడుతున్న సొరచేప కళేబరం

మహాలక్ష్మికి పూజలు.. ఉత్సవమూర్తులకు అభిషేకాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మార్గశిర పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక నీలకంఠనగర్ హౌసింగు బోర్డులోని వేదమాత గాయత్రీ దేవి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరంలో వినాయకుడు, గాయత్రీమాత, శ్రీచక్ర యంత్రరాజము తదితరాలకు వేద పండితులు, భక్తులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఒడియా ప్రజల ఆఖరు మార్గశిర గురువారం కావడంతో పలు కుటుంబాల్లో మహిళలు మహాలక్ష్మికి నియమ, నిష్ఠలతో పూజలు నిర్వహించి వివిధ రకాల వంటకాల్ని నైవేద్యంగా సమర్పించారు. స్థానిక లంజిపల్లిలో రామనగర్‌లోని మా మహాలక్ష్మి మందిరంలో రోజంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గాయత్రీమాత మందిరంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలు

(c) eenadu

కళామతల్లికి నృత్య నీరాజనం

రుద్రతాండవం

గోపాలపూర్, న్యూస్‌టుడే: కోణార్క్ నృత్యోత్సవాల్లో భాగంగా చంద్రభాగ తీరం చేరువలోని సూర్యనారాయణ మూర్తి ఆలయ ప్రాంగణంలో కళామతల్లికి నృత్య నీరాజనం జరుగుతోంది. బుధవారం రాత్రి కళాకారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాల్లో శివతాండవం, భరతనాట్యం సందర్శకులను అలరించాయి. పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిద, ఎస్పీ ప్రతీక్ సింగ్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

చెన్నై భామల భరతనాట్యం

పర్యావరణానికి ప్రాధాన్యం

కోణార్క్ ఉత్సవాల్లో సైకత శిల్ప ప్రదర్శన పర్యాటక రంగానికి నేత్రపర్వం చేస్తోంది. చంద్రభాగ తీరంలో శిల్పులు సందేశాత్మక శిల్పాలు చెక్కుతున్నారు. ఈసారి పర్యావరణానికి ప్రాధాన్యమిచ్చారు. వన్యప్రాణుల రక్షణ మన బాధ్యతని, తీర కాలుష్యం వల్ల జలచరాలకు ముప్పుగా పరిణమిస్తుందని శిల్పులు సందేశమిస్తున్నారు.

పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

వేదికపై అభిషేక్, అతుతోష్, అక్షయ్ తదితరులు

రాయగడ, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని స్థిరమైన మౌలిక సదుపాయాల రూపకల్పనకు మంచి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అశుతోష్ కులకర్ణి అన్నారు. గురువారం జట్పీ సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక డైరెక్టరేట్, ఆలెండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖలు అమలు చేస్తున్న అమృత్ 2.0 పథకం ద్వారా 2051 నాటికి పట్టణాన్ని భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అన్ని విభాగాల అధికారులు సహకరించాలన్నారు. జట్పీ ముఖ్య కార్య నిర్వాహక అధికారి అక్షయ్ కుమార్ ఖేముండ్, గుణుపుర సబ్ కలెక్టర్ అభిషేక్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పోటాపోటీగా జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్

డబుల్స్ మ్యాచులో ఆడుతున్న నిమిషా బయూ, స్వాతినాయక్‌లు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని దల్మియా భారత్ గోపీచంద్ బ్యాడ్మింటన్ ఉన్నత శిక్షణ కేంద్రంలో జరుగుతున్న జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీలో వివిధ రాష్ట్రాల బాలబాలికలు పోటాపోటీగా తలపడుతున్నారు. బుధవారం నిర్వహించిన సింగిల్స్, డబుల్స్ మ్యాచులలో ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, అసోం, రాజస్థాన్, హరియాణా, దిల్లీ తదితర రాష్ట్రాల క్రీడాకారులు ప్రీక్వార్టర్, క్వార్టర్ ఫైనల్ మ్యాచులలో తలపడ్డారు. ఇందులో ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచులో ఒడిశా క్రీడాకారిణి తన్మయి ప్రతాపన్ సింగ్ చెందిన అన్య రాథోర్‌పై ఆడి గెలుపొంది క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మరోవైపు అండర్-15 బాలికల ప్రీక్వార్టర్ డబుల్స్ ఫైనల్ మ్యాచులో రాష్ట్రానికి చెందిన నిమిషా బయూ, స్వాతి నాయక్ జోడీ కేరళకు చెందిన అన్ క్రియా ఎల్సా, ఆథిల్ క్యాథన్ జోడీపై గెలుపొంది క్వార్టర్ ఫైనల్‌కు ప్రవేశించారు.

సింగిల్స్ మ్యాచులో తన్మయి ఆట

వలసకార్మికుల సమస్యను పరిష్కరించండి

శాసనసభలో మాట్లాడుతున్న అప్పలస్వామి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమలకు కొదవ లేకున్నా వలసలకు అడ్డుకట్ట పడటం లేదని ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ రాయగడలో ఉత్కళ అల్యూమినా, జేకే కాగితం, ఇంఫా తదితర పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికులకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో జిల్లాకు చెందిన వేలాది మంది తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలకు వలస వెళ్లి అవస్థలు పడుతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఆల్ ఇండియా జోనల్ కరాటేలో ఒడిశాకు 29 పతకాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భారత కరాటే సంఘం ఆధ్వర్యంలో దిల్లీలోని తాల్‌కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా జోనల్ కరాటే పోటీల్లో ఒడిశా క్రీడాకారులు ప్రతిభ చాటి 29 పతకాలు సాధించారు. ఉత్కళ కరాటే స్కూల్ (భువనేశ్వర్) కోచ్ హరిప్రసాద్ పట్నాయక్ గురువారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పోటీల్లో అండర్-12, 21, జూనియర్, సీనియర్ కేటగిరీలలో పోటీపడిన రాష్ట్ర క్రీడాకారులు కుమితె, కాటా అంశాల్లో పోటీపడి 21 పసిడి, 3 రజత, 5 కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు ఆయన చెప్పారు.

పతకాలతో రాష్ట్ర క్రీడాకారులు

ఏనుగుల సంచారం.. గ్రామస్థుల విచారం

పర్లాఖెముండి, రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని కాశీనగర్ సమితిలో గత నాలుగు నెలలుగా ఏనుగుల గుంపు తిష్ఠ వేయడంతో ఆ ప్రాంతాల్లో ఉన్న రైతులతో పాటు గ్రామస్థులు భయాందోళన చెందుతున్న విషయం తెలిసిందే. గురువారం గుమ్మ సమితి పరిధి పంచాయతీలో ఏనుగుల సంచరిస్తూ, అక్కడ వరి చేను మేయడంతో పాటు తొక్కేయడంతో నష్టం చేకూర్చాయి. ప్రజలు ఏవరూ వాటిపై రాళ్లు దాడి చేయడం, వెంబడించడం చేయవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు. పంటకు నష్టం వాటిల్లితే నష్టపరిహారం అందుతుందని వివరించారు. ● రాయగడ జిల్లాలో ఇటు కళ్యాణ సింగుపూర్ సమితి మొదలుకొని అటు బిసంకటక్ సమితి వరకు నివసిస్తున్న లంజియా సవర తెగల వారికి వారం రోజులుగా కంటిమీద కునుకు లేకుండా పోయింది. రాయగడ జిల్లాలోకి ప్రవేశించిన 30 ఏనుగుల గుంపు తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రాలేక పోతున్నారు. చేతికందిన పంటను ధ్వంసం చేస్తున్నాయి. బుధవారం పొలాలకి వెళ్లిన బాలికలకు ఏనుగుల దాడి చేసిన విషయం తెలిసిందే. ఏనుగులను అడవిలోకి పంపించేందుకు చర్యలు చేపడుతున్నామని కె.సింగుపూర్ అటవీ రేంజర్ చందన గొమాంగో తెలిపారు.

వరి చేను మేస్తున్న ఏనుగుల గుంపు

గాయత్రి దేవి ఆలయ ప్రారంభోత్సవం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కళ్యాణ సింగుపూర్‌లో మూడు రోజుల పాటు జరిగిన గాయత్రి దేవి ఆలయ ప్రారంభోత్సవం బుధవారంతో ముగిసింది. చివరి రోజు భక్తులు 108 కలశాలతో నదుల నుంచి పవిత్ర జలాలను మందిరం వద్దకు తీసుకొచ్చి పూజలు చేశారు.

భజన కార్యక్రమంలో భక్తులు

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'సేవ్ డే' సందర్భంగా స్థానిక సామంత్రాయ్ ఆకాడమీ, ఆమా ఒడిశా సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. గుసానిను వాగాలోని అకాడమీ ఆవరణలో నిర్వహించిన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎమ్కేసీజీ వైద్య కళాశాల, ఆసుపత్రి రక్తనిధి వైద్యులు, సిబ్బంది దాతల నుంచి రక్తాన్ని సేకరించారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు. చిత్రంలో నిర్వాహకులు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: శీతాకాలం దృష్టిలో ఉంచుకొని జస్టిస్ కార్నర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం గుసాని సమితి మర్కండ గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ న్యాయవాది రాజేష్ కుమార్ మిశ్ర, సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి నాయక్, కార్యదర్శి జగన్నాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ న్యాయవాది రాజేష్ కుమార్ మిశ్ర, ఇతరులు

స్టేషన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ పరిధిలోని పర్లాఖెముండి - గుణుపురం రైలు మార్గంలో మూడు స్టేషన్లలో నూతన క్రాసింగ్ స్టేషన్‌తో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ శ్రీకారం చుట్టింది. వంశధార (బంసధ), కాశీనగర్, సీతాపురం గ్రామంలో పాటు నౌపడ-పర్లాఖెముండి రైల్వే పరిధిలోని టెక్కలి, తెంబూరు, పాతపట్నం స్టేషన్ల ప్రాంతంలో నూతనంగా రెండో క్రాసింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు జరుగుతాయని రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసింది.

ఘంటసాల గాత్రం అజరామరం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: చైతన్య ఆంధ్ర సాహితీ సంస్కృతి సమితి ఆధ్వర్యంలో సంగీత దిగ్గజం ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి గురువారం జరిపారు. మహేంద్రతనయ నది సమీపంలోని ఘంటసాల విగ్రహానికి సమితి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఘంటసాల విగ్రహానికి పూలమాల వేస్తున్న రామరాజు, విగ్రహం వద్ద సభ్యులు

సీపీఆర్ సదస్సు

ఖరగ్‌పూర్: సెయింట్ జాన్, ఖరగ్‌పూర్ అంబులెన్స్ డివిజన్ ఆధ్వర్యంలో ఐఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు రెండు రోజుల సీపీఆర్ సదస్సు నిర్వహించామని నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్వచ్ఛ భువనేశ్వర్ దుస్థితి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ జాబితాలో 9వ స్థానంలో నిలిచిన రాజధాని నగరంలోని అన్ని వార్డుల్లో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయి. నగరవాసులు ఉదయం, సాయంత్రం ఇళ్ల వద్దకొస్తున్న చెత్త సేకరణ వాహనాల్లో వ్యర్థాలు వేయకుండా రోడ్లపై పడేస్తున్నారు. చెత్త సేకరణకు భువనేశ్వర్ నగరపాలక సంస్థ 435 వాహనాలు ఏర్పాటు చేసింది. విద్యావంతులు, ఉన్నతోద్యోగులకు నిలయమైన రాజధాని నగరం వ్యర్థాల వల్ల కాలుష్యానికి గురవుతోందని, దీనిపై పాలక సంస్థ చర్యలు తీసుకోవాలని పర్యావరణ వేత్తలు డిమాండ్ చేశారు.

సంగీత కళాశాల అధ్యాపకుడిపై అభియోగం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఉత్కళ సంగీత కళాశాలకు చెందిన ఒక విద్యార్థినిని అధ్యాపకుడు వేధించారని ఆరోపిస్తూ విద్యార్థులంతా గురువారం ఆందోళన చేపట్టారు. ఈ వైనం భాషా, సాంస్కృతిక శాఖ యంత్రాంగం దృష్టికి వచ్చింది. శాఖ కార్యదర్శి దేవప్రసాద్ దాస్ అధ్యక్షతన ముగ్గురు సభ్యుల సంఘాన్ని విచారణ కోసం ఏర్పాటు చేశారు.

'మా హండి రాకురాణి' ఫుట్‌బాల్ టోర్నమెంట్

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం కుములిపుట్ పంచాయతీ రండపేనగాం డలో 'మా హండి రాకురాణి' ఫుట్‌బాల్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. కొరాపుట్ రాహుల్ ఎఫ్‌సీ, మున్నా-11 జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రాహుల్ ఎఫ్‌సీ విజేతగా నిలిచింది. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్తు మాజీ సభ్యుడు బాలింకి రావు, సర్పంచి సుశీల పెంఠియా, సమితి సభ్యుడు పింకి హరిజన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న పాలనాధికారి మనోజ్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితిలో కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ గురువారం పర్యటించి స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులు సమీక్షించారు. కుర్జీ పంచాయతీ రైతులతో మాట్లాడారు. కోళ్ల పెంపకంతో మంచి లాభాలు పొందడంతో మహిళలను ప్రశంసించారు. మెగా వాటర్ ప్రాజెక్ట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమితి అభివృద్ధి అధికారి దుర్గా ప్రసాద్ దొర, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నాల్కో కర్మాగారంలో మాక్ డ్రిల్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడీలోని నాల్కో కర్మాగారంలో భద్రతా విభాగం ఆధ్వర్యంలో గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజెషన్ ప్రాంతంలో అగ్ని మాపక సిబ్బంది ప్రమాదాల నివారణపై ప్రదర్శించారు. కర్మాగారంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించే అంశాలపై అవగాహన కల్పించారు. సంస్థలో పూర్తి భద్రత కల్పించడంతో పాటు ప్రమాదాలను పూర్తిగా నివారించాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించే విధానంపై ప్రదర్శన

మిషన్‌శక్తి కార్యక్రమాలపై సమీక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మిషన్‌శక్తి, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాడి గురువారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో మిషన్‌శక్తి కార్యక్రమాల అమలుకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) అవసరాలు, ఇబ్బందులపై కూలంకషంగా చర్చ జరిగింది. రూ.10 లక్షల వరకు వడ్డీలేని బ్యాంకు రుణాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో 2025లో జరిగిన ప్రగతి గురించి పరిశీలించారు.

అధికారులతో మాట్లాడుతున్న ఉషాపాఢి

జామరుండా పాఠశాలలో విజ్ఞాన మేళా

కార్యక్రమంలో అశోక్‌కుమార్ పాఢిను సన్మానిస్తున్న బీఈవో

జయపురం, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి జామరుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సమితి స్థాయి విజ్ఞాన మేళా జరిగింది. సమితి విద్యాశాఖాధికారి ఈశ్వర్‌చంద్ర మాఝి అధ్యక్షతన జరిగిన మేళాలో సర్పంచి జగదీష్ గండ్ ఏబీఈవో పురుషోత్తం మాఝి, విద్యాశాఖ మంత్రి ప్రతినిధి అశోక్‌కుమార్ పాఢి, ఎంపీ ప్రతినిధి రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు 120 ప్రాజెక్టులు ప్రదర్శించారు.

డిమాండ్‌లు పెడచెవిన పెడితే ఆందోళన తప్పదు

దీక్షలో పాల్గొన్న సిబ్బంది

కొరాపుట్, న్యూస్‌టుడే: ఈస్ట్ కోస్ట్ రైల్వే కొరాపుట్ జంక్షన్ వద్ద రైల్వే లోకో రన్నింగ్ రూమ్ సిబ్బంది నిరాహార దీక్ష చేపట్టారు. బ్రాంచ్ కార్యదర్శి వినోద్‌కుమార్, అధ్యక్షతన దీక్షలో పాల్గొన్న సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల హక్కులను హరించే నూతన లేబర్ కోడ్‌ను వ్యతిరేకిస్తున్నట్లు, పని గంటలు కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని, విధులకు హాజరైన 36 గంటల తరువాత విశ్రాంతి ఇవ్వాలంటూ తదితర డిమాండ్లు చేస్తూ 48 గంటల నిరహార దీక్ష చేపట్టినట్లు వినోద్ తెలిపారు.

బందుగాంలో ఆకట్టుకున్న పరబ్ అలంకరణ

సిమిలిగుడ, న్యూస్‌టుడే: బందుగాంలో పరబ్ వేడుకల సందర్భంగా చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదివాసీ కళా సాంస్కృతిక పరిరక్షణ ఉద్దేశంతో నిర్వహించే ఈ వేడుకల కోసం వేదికను అందంగా తీర్చిదిద్దారు. శిల్పి వాసుదేవ్, కళాకారుడు రాజ్‌కుమార్‌లకు జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సస్మితా మెలక సత్కరించారు. ● జిల్లా సంస్కృత విభాగం నిర్వహిస్తున్న పరబ్ వేడుకలతో అన్ని ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. ముగింపు కార్యక్రమంలో పరిషత్ కార్యనిర్వాహక అధికారి వేణుధర్‌సబర్, బిజద జిల్లా అధ్యక్షుడు జీను హికాకా పాల్గొన్నారు.

బందుగాంలో అద్భుతంగా అలంకరణ

కుంద్రలో ఉత్సాహంగా ఉత్సవాలు

జయపురం: కొరాపుట్ జిల్లా కుంద్ర సమితిలో ఘనంగా పరబ్ ఉత్సవాలు గురువారం జరిగాయి. బీడీవో మనస్మితా అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవాలకు జిల్లా ఉపాధ్యక్షుడు రాధాబినోద్ సామంత్రాయ్ జడ్పీ సభ్యురాలు కనకలత పెంఠియా, తహసీల్దార్ వినోద్ కుమార్, నాయక్ ఐఐసీ అశ్విని కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ ప్రతినిధి, ప్రజాప్రతినిధులు

EENADU eClassifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జనారణ్యంలో భల్లూకాల సంచారం

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలోని మనబార్ పంచాయతీ కేంద్రంలో భల్లూకాల సంచారం స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఆహారం వెతుక్కుంటూ గ్రామాల బాట పడుతున్నాయని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై ఫిర్యాదు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఏడీఈవో, బీఈవో

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం గొడపాదర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిలీప్‌కుమార్ పండాపై నెల రోజుల కిందట విద్యార్థులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. గురువారం ఏడీఈవో చమేలి మజుయ్‌దార్, బీఈవో చందన్ కుమార్ నాయక్ దర్యాప్తు చేసి నివేదికను డీఈవోకు అందజేశారు. డీఈవో ఆదేశాల మేరకు అధికారులు దర్యాప్తు చేశారు.

ట్రాక్టర్ ఢీకొని విద్యార్థిని దుర్మరణం

రాయగడ పట్టణం: ట్రాక్టర్ ఢీకొనడంతో విద్యార్థిని దుర్మరణం చెందిన ఘటన భద్రక్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. భండారిపొఖరి ప్రాంతానికి చెందిన శ్రద్ధాంజలి పండా స్థానికంగా ఓ కళాశాలలో ప్లస్‌టూ చదువుతోంది. సైకిల్‌పై కళాశాలకు వెళుతున్న ఆమెను వెనక నుంచి ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టరు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనతో తీవ్ర ఆగ్రహం చెందిన స్థానికులు ఎన్‌హెచ్-16పై నిరసనకు దిగారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బ్రహ్మపుర నగరం: గంజాం జిల్లా ఛత్రపురం ఠాణా పరిధిలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై డీఆర్డీయే కూడలి వద్ద గురువారం ఓ ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొంది. ఈ దుర్ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళ ఘటనా స్థలంలోనే మృతిచెందింది. పోలీసులు కూడలికి చేరుకుని మృతదేహాన్ని పరీక్షకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని, చోదకుడ్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి టికిరి పోలీస్‌స్టేషన్ కలియపోడ ఘాట్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డుప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు యువకులు గాయపడ్డారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో రాయగడ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారి వివరాలు తెలియరాలేదని టికిరి ఐఐసీ బిశ్వనందిని బాగ్ తెలిపారు.

ఐదుగురు వేటగాళ్ల అరెస్టు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లా కుల్దిహ అభయారణ్యంలో వన్యప్రాణులను వేటాడుతున్న ఐదుగురు నిందితులను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అటవీ వర్గాల సమాచారం మేరకు.. ఏసీఎఫ్ సుబ్రత కుమార్ బెహర నేతృత్వంలో అటవీ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. వారు నిర్మల్ సింగ్, చింతామణి సింగ్, శ్యామ్ సింగ్, బీజకిశోర్ సింగ్, హరిమోహన్ సింగ్‌లుగా గుర్తించారు. వీరి నుంచి రెండు నాటు తుపాకులు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఖులియాగ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

గోమాంసం స్వాధీనం: మరో ఇద్దరు..

జయపురం, న్యూస్‌టుడే: గో మాంసం విక్రయించిన కేసులో జయపురం పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఐఐసీ ఉల్లాస్ చంద్ర రౌత్ తెలిపిన వివరాల ప్రకారం.. నువాసాహి హనాగూడ రహదారిపై ఉన్న ఓ ట్యాంకు వద్ద 80 కిలోల మాంసం స్వాధీనం చేసుకొని భూమిలో పాతిపెట్టారు. క్రిస్టియన్ సాహికి చెందిన పింటునాగ్ (27), అమిత్‌నాయక్ (46)లను అరెస్టు చేసినట్లు తెలిపారు.

సారా అక్రమ రవాణాలో నలుగురు...

నవరంగపూర్, న్యూస్‌టుడే: అబ్కారీ అధికారులు ప్రతాప్ కుమార్, ఆశిష్ కుమార్ నాయక్ అధ్యక్షతన గురువారం పురుణపాఠిగూడ, కొడింగ ఠాణా పరిధిలో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా సారా రవాణా చేస్తూ నలుగురు పట్టుబడ్డారని తెలిపారు. వారు పిపలగూడ, సిరిషి ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు.

తుపాకుల అక్రమ తయారీ..

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లా గొచ్ఛాపడ ఠాణా పరిధిలో పంగపజు (కట్రింగియా) గ్రామంలోని ఓ ఇంట్లో నిర్వహిస్తున్న నాటు తుపాకుల అక్రమ తయారీ కేంద్రంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. గ్రామంలోని బంఛానిధి బింధాని అనే వ్యక్తి ఇంట్లో తుపాకుల తయారీ, మరమ్మతులు చేస్తున్నట్లు తెలుసుకున్నారు. నిందితుడు బింధానిని అరెస్టు చేసి గురువారం న్యాయస్థానానికి తరలించారు. తయారీ కేంద్రంలో మూడు ఎస్‌బీఎంఎల్ నాటు తుపాకులు, ఓ పిస్తోలు, తయారీకి సిద్ధం చేసిన సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

అరెస్టయిన నిందితుడు

గంజాయి సాగు ధ్వంసం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిపరిగూడ సమితి చిపాకూర్ పంచాయతీ శరిఘాటీ ప్రాంతంలో గురువారం అబ్కారీ శాఖాధికారులు 15 ఎకరాల గంజాయి సాగును ధ్వంసం చేశారు. ఐఐసీ డంబరుధర్ నేతృత్వంలో పోలీసులు, అబ్కారీ అధికారులు దాడి చేశారు.

నిధుల దుర్వినియోగం: పీఈవో అరెస్టు.. గంజాం జిల్లా భంజనగర్ సమితిలోని బ్రాహ్మణపదర్ పంచాయతీ కార్యనిర్వహణాధికారి (పీఈవో) బిరేంద్ర కుమార్ శాస్త్రి (37) రూ.6.70 లక్షల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై భంజనగర్ బీడీవో భారతి దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తార్‌సింగ్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు శాస్త్రిని అరెస్టు చేసి గురువారం న్యాయస్థానానికి తరలించామని ఠాణా అధికారులు సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రియురాలు మాట్లాడలేదని..

భువనేశ్వర్: తాను ప్రేమించిన ప్రియురాలు ఎన్నిసార్లు ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదని కేంఝర్ జిల్లా జుడియా ఘాటి చెందిన యువకుడొకరు విద్యుత్తు టవర్ లైను ఎక్కేశాడు. ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. కిందకు దిగమని తల్లిదండ్రులు, గ్రామస్థులు, పోలీసులూ చెప్పినా ఆ యువకుడు వినిపించుకోలేదు. ప్రియురాలు తనకు ఫోన్ చేసే వరకు దిగనన్నాడు. ఎట్టకేలకు ప్రియురాలు ఫోన్ చేయడంతో టవర్ లైను పైనుంచే మాటలాడి కిందికి దిగాడు. ఈఘటనపై పోలీసులు యువకునిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

కోతులకు ఆహారం పెట్టొద్దు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కోతులకు ఆహారం పెట్టొద్దని హెచ్చరిస్తూ బ్రహ్మపుర అటవీ డివిజన్ ఆధీనంలోని బ్రహ్మపుర రేంజ్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ చోట్ల హెచ్చరిక పోస్టర్లు అతికించారు. అలా పెడితే జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. కోతులు రేబిస్, జూనోటిక్ వంటి సంక్రమిత వ్యాధుల వాహకాలని పేర్కొన్నారు.

కోతులకు ఆహారం పెట్టడం నేరమంటూ అతికించిన పోస్టరు

ఉపాధ్యాయుల డిమాండ్ల పరిశీలనకు సంఘం

భువనేశ్వర్: రాష్ట్రంలో తరచూ పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు భువనేశ్వర్‌లో ఆందోళనలు చేస్తున్నారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వ గ్రాంట్ ఇన్ ఎయిడ్ బోధనా సిబ్బంది ధర్నా చేస్తున్నారు. దీనిపై సమగ్ర అధ్యయనానికి ఐఏఎస్ విశ్రాంత అధికారి శోక్ త్రిపాఠి అధ్యక్షతన ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఒక సంఘం నియమించారు.

ప్రచార రథంతో రైతుల్లో అవగాహన

కొరాపుట్: రైతులకు అవగాహన కల్పించడం కోసం కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ ప్రత్యేక ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం జిల్లాలోని 14 సమితుల్లో రైతులకు వ్యవసాయ పనులు, విత్తనాల ఎంపిక, భూమిలో పోషకాలను బట్టి ఎలాంటి పంటలు వేయాలి లాంటి విషయాలపై విస్తృత అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపడుతుందని కలెక్టర్ వెల్లడించారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన మనోజ్ సత్యవాన్ మహాజన్

జిల్లా స్థాయి నాటక పోటీలు

జయపురం: పవర్ హౌస్ కాలనీలోని జిల్లా స్థాయి నాటక పోటీలు విజయవంతంగా జరిగాయి. గురువారం నిర్వహించిన వీటికి సూర్యకాంత్ బెహారా, నట గురు కహ్నూచరణ్ ప్రధాన్ పాల్గొన్నారు. నారాయణపట్నానికి చెందిన 'రేవతి' పొట్టంగి బృందం వేసిన నాటకాలు మెప్పించాయి.

(c) eenadu

పంటపొలాలకు వెళ్లేందుకు వంతెన ఏర్పాటు

సోంపేట, న్యూస్‌టుడే: రైతులు పంటపొలాలకు వెళ్లేందుకు పలాసపురం పెద్ద చెరువు కాలువ మూలంగా నెలకొన్న ఇబ్బందులు తీరనున్నాయి. జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద చొరవతో సమకూరిన రూ.6 లక్షలతో చెరువు పరిధిలో కాలువపై వంతెన నిర్మించారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలు వంతెన మీదుగా రాకపోకలు సాగించేందుకు సౌకర్యం కలగడంతో పలాసపురం రైతులకు వ్యవసాయ పనులతోపాటు దిగుబడులు తెచ్చుకోవడానికి ఇబ్బందులు తప్పాయి. ఈమేరకు వంతెన నిర్మాణానికి సహకరించిన జడ్పీటీసీ తడక యశోదతోపాటు సర్పంచి తడక జోగారావును గ్రామస్థులు గురువారం సన్మానించారు.

దేశ రక్షణలో నౌకాదళ పాత్ర కీలకం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ రక్షణలో నౌకాదళ పాత్ర ఎంతో కీలకమని, దేశ సముద్ర సరిహద్దులను కాపాడటంలో వారి సేవలు ఎనలేనివని ప్రధానాచార్యులు ఎం.అనిల్ అన్నారు. గురువారం భారతదేశ నౌనికాదళ దినోత్సవం సందర్భంగా కవిటిలోని ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాల వద్ద నావీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నావీ డే ఆకృతిలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు శిరీష, కృష్ణకుమార్, సుహాసిని, ఢిల్లీరావు, జ్యోతి, అంజలి, మాడికమ్మ, లక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

డిమాండ్లు అంగీకరించాలి

పలాస రైలు నిలయం వద్ద నిరాహార దీక్ష విరమింపజేస్తున్న శ్రామిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పీవీవీఎన్ రావు తదితరులు

పలాస, న్యూస్‌టుడే: రైల్వే క్రూలాబీ ఉద్యోగుల డిమాండ్లు అంగీకరించాలని సిబ్బంది డిమాండ్ చేశారు. తమ సమస్యల సాధన కోసం రైలు నిలయం ఆవరణలో 48 గంటల నిరాహార దీక్షలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఈస్టుకోస్ట్ శ్రామిక్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.వి.ఎన్.రావు, రవిచౌదరి క్రూలాబీ సిబ్బందికి పళ్ల రసం ఇచ్చి దీక్షలు విరమించేలా చేశారు. '25 కిలోమీటర్ల అలవెన్స్‌ను 1/1/2024 నుంచి పెంచాలి. 9 గంటల పని ఉండాలి. రెండు రాత్రులు దాటి విధి నిర్వహణ ఉండకూడదు. 36 గంటల్లో ఇంటికి చేరుకునేలా షెడ్యూల్ ఉండాలి. విశ్రాంతి వేళల్లో మార్పు చేయాల'న్న డిమాండ్లతో నిరాహార దీక్షలు చేశారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

పాతపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రాలోని పాతపట్నం మేజరు పంచాయతీ ఆల్ఆంధ్ర రహదారి సమీపంలో అనారోగ్యంతో ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి చెందారు. ఏఎస్సై ఎం.అప్పారావు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశాలోని గుసాని సమితి లింగుపురం గ్రామానికి చెందిన నరేంద్ర రంగని (47) హైదరాబాద్‌లో కూలి పనులు చేస్తున్నాడు. అనారోగ్యంతో స్వగ్రామానికి వచ్చేందుకు అక్కడి నుంచి గురువారం పాతపట్నం వచ్చాడు. పరిస్థితి విషమించడంతో ఆల్ఆంధ్ర రహదారికి సమీపంలో మృతి చెందారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. భార్య మాలిని రంగని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

50 వసంతాల అనుబంధానికి వారధి



సిక్కోలుకే తలమానికమైన గొట్టా బ్యారేజీ 50 వసంతాలకు చేరువైంది. హిరమండలం పరిధి గొట్టా గ్రామం వద్ద వంశధార నదిపై దీన్ని నిర్మాణానికి 1970లో శంకుస్థాపన చేశారు. 1972లో పనులు ఊపందుకోగా.. 1976 నాటికి పూర్తి చేశారు. అదే సమయంలో వంశధార ఎడమ ప్రధాన కాలువను ఏర్పాటు చేశారు. దీని ద్వారా జిల్లాలోని 12 మండలాల్లో 1.48 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 2008లో మొదటిసారిగా నీరు విడుదల చేశారు. దీని ఆయకట్టు పరిధి 62 వేల ఎకరాలు. గొట్టా బ్యారేజీ సాగు, తాగునీరు అందజేయడమే కాకుండా ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల ప్రజలు రాకపోకలకు ప్రధాన వారధిగా నిలుస్తోంది. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం నిర్మాణం జరుగుతోంది. ఇది పూర్తయితే నది నుంచి దిగువకు వృథాగా పోతున్న వరద నీటిని వంశధార జలాశయంలోకి నింపేందుకు అవకాశం ఏర్పడుతుంది. – న్యూస్‌టుడే, హిరమండలం

ఈతరానికి వేదికేది?

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆటలంటే అందరికీ గుర్తొచ్చేవి క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో.. కానీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలిగే క్రీడ ఈత.. ఈ క్రీడాంశాన్ని ఇచ్ఛాపురం యువతకు పరిచయం చేసి, వారిలో ఉన్న సత్తాను వెలికితీస్తున్నారు శిక్షకులు సుబాను, బత్తుల రామారావు. సుబాను మంచి ఈతగాడు కాగా, రామారావు వెటరన్ క్రీడాకారుడు. వీరు చెరువుల్లో చేపలను వేటాడే వృత్తిగా ఉన్న కంద్ర యువతకు తర్ఫీదునిస్తున్నారు. గత మూడేళ్లుగా పతకాల వేటలో జిల్లా, రాష్ట్ర, జాతీయ వేదికలపై వారు తమ ప్రావీణ్యాన్ని చూపుతున్నారు. అయినా ఈత నేర్పడానికి సరైన వేదికలు లేక చెరువుల్లోనే శిక్షణ తీసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

▶ వీరంతా స్వదేశీ మత్స్యకార కుటుంబాల నుంచి వచ్చినవారే. ఈదుపురానికి చెందిన గోవింద్ ఈతలో రాష్ట్ర, జిల్లా, ప్రాంతీయ స్థాయి పోటీల్లో ఒక స్వర్ణం, రెండు రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నాడు. జాతీయస్థాయి స్వర్ణ పతకమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. సింహాచలం రాష్ట్రస్థాయిలో రజతం, జిల్లా స్థాయిలో స్వర్ణం అందుకున్నాడు.

▶ 100 మీటర్ల బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, స్పీడ్ స్ట్రోక్, 200 మీటర్ల బటర్ ఫ్లై.. తదితర విన్యాసాల్లో పట్టు సాధించిన ఇచ్ఛాపురం క్రీడాకారులు సింహాచలం బెహరా, రమ్మో బెహరా, నరేష్‌కుమార్ బెహరా, సాగర బెహరా, గోవింద్ బెహరా, నిరాకరో బెహరా, తరుణ్ బెహరా 2023లో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికై సత్తా చాటారు. వీరిలో గోవింద్, సింహాచలం, తరుణ్ జాతీయ స్విమ్మింగ్ పోటీలకు ఎంపికై 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు.

బ్యాక్‌స్ట్రోక్ క్రీడాంశ సాధనలో విద్యార్థులు, శిక్షకులు

▶ జిల్లా కేంద్రంలో తప్పా ఎక్కడా ఈత కొలనులు లేవు. పోటీలు ఏవైనా అక్కడకు వెళ్లాల్సిందే. ఇచ్ఛాపురంలో టూరిజం పార్కు ఆవరణలో కొంత స్థలాన్ని స్విమ్మింగ్ పూల్‌గా మార్చితే క్రీడాకారులకు అవస్థలు తప్పుతాయని జిల్లా కోచ్ ఎండీ సుబాను పేర్కొన్నారు. నీటికొలనులో ఆణిముత్యాలను గుర్తించి, తగిన ప్రోత్సాహంతో సాధన చేయిస్తున్నామని, ఈ ఏడాది జాతీయ పతకాలే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేస్తున్నారని వెటరన్ క్రీడాకారుడు రామారావు అన్నారు.

▶ గుమ్మడి శైలజ ఈ ఏడాది విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో రజతం సాధించి, జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ బాలిక ఇచ్ఛాపురం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ చదువుతోంది. ప్రిన్సిపల్ డా.పి.శిరీష ప్రోత్సాహంతో క్రీడల్లో చక్కగా రాణిస్తోంది.

▶ ఈదుపురంలో పదో తరగతి చదువుతున్న సోమేష్ అండర్ 19 విభాగంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అభినందనలు అందుకున్నాడు. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహాలక్ష్మి బెహరా విశాఖలో జరిగిన స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది.

పేరుకే మేజర్.. అభివృద్ధిలో బేజార్

– న్యూస్‌టుడే, హిరమండలం

హిరమండలం పేరుకే మేజర్ పంచాయతీ అయినా కానీ అభివృద్ధిలో మైనర్ పంచాయతీ కంటే దారుణంగా పరిస్థితి మారింది. పంచాయతీలో 16 వార్డుల్లో 18 వేలకు పైగా జనాభా ఉన్నారు. ప్రజల అవసరాలకు తగిన సౌకర్యాలు, వసతులు లేవు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా సమస్యలు మాత్రం తీరడం లేదు. పంచాయతీలోని వనరులను వినియోగంలోకి తీసుకురాలేక పోతున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కోవెల వీధిలో పేరుకుపోయిన వ్యర్థాలు

నిరుపయోగంగా వదిలేశారు

★ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో అలిశారం-బత్తిలి రహదారి పక్కన దశాబ్దాల క్రితం జన్మభూమి నిధులతో మార్కెట్ భవనం నిర్మించారు. దీనిని చిన్న చిన్న దుకాణాలు విభజించి చిరు వ్యాపారులకు అప్పగించారు. వారు దాన్ని వినియోగించకుండా ఏబీ రహదారికి ఇరువైపులా దుకాణాలు నిర్వహిస్తున్నారు. దీంతో మార్కెట్ భవనంలో చెత్త పేరుకుపోయి నిరుపయోగంగా మారింది. చుట్టుపక్కల నివాసితులు దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ భవనంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి లీజుకు ఇస్తే పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని పలువురు అభిప్రాయం పడుతున్నారు.

★ మెనింగిజాని చెరువు పక్కన ఉన్న పాత బస్టాండు భవనం ఉపయోగంలో లేదు. శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేసి, వాణిజ్య సముదాయంగా నిర్మిస్తే మేలు జరుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వర్షానికి చెరువులా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం

★ పాత బస్టాండు ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనం గదులు నిరుపయోగంగా మారాయి. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

★ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే రహదారిలో కుష్ఠువ్యాధి నియంత్రణ ఆసుపత్రి భవనం వినియోగానికి దూరమైంది. విలువైన స్థలం కబ్జాకు గురవుతోంది. ఇక్కడ గోదాములు నిర్మిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

సమస్యలను పంచాయతీ పాలకవర్గ సమావేశంలో చర్చించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. పాత బస్టాండు భవనం స్థానంలో కొత్తగా వాణిజ్య సముదాయం నిర్మించేందుకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు చేశాం. వంశధార జలాశయం నిర్మాణం వల్ల చాలా గ్రామాలు ఖాళీ అవడంతో మేజర్ పంచాయతీకి ఆదాయ వనరులు తగ్గాయి.
– కోశీపాదరావు, ఎంపీడీవో, హిరమండలం

నేరం చేస్తారు.. మకాం మార్చేస్తారు..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లాలో ఇతర రాష్ట్రాల నిందితులు చేసిన నేరాలిలా..

ఏడాది	చోరీలు	హత్యాయత్నాలు	అరెస్టు
2023	219	9	67
2024	183	8	59
2025	151	6	28

■ శ్రీకాకుళం నగరం బలగ కుమ్మరి వీధిలో బిహార్ నుంచి వచ్చిన కొందరు ఇల్లు అద్దెకు తీసుకున్నారు. వీధుల్లో తిరుగుతూ దుప్పట్లు విక్రయించేవారు. ఆ సమయంలోనే రెక్కీ నిర్వహించి.. తాళం వేసి ఉన్న ఇళ్లను కొల్లగొట్టి పది రోజులకే పరారయ్యారు. పోలీసులు గుర్తించి ఇంటి యజమానిని స్టేషన్‌కు పిలిపించి విచారించారు.

■ పలాసలో కొన్ని నెలల కిందట ఓ మాజీ కౌన్సిలర్‌ను హత్య చేసేందుకు పొరుగు రాష్ట్రానికి చెందిన దుండగులు కాశీబుగ్గలో ఇల్లు అద్దెకు తీసుకుని ప్రణాళిక వేశారు. అమలు చేసే క్రమంలో పోలీసులకు పట్టుబడ్డారు. ఈ కేసులోనూ ఇంటి యజమాని ఇబ్బందుల పడ్డారు.

ఇటీవల పట్టుబడిన అంతర్రాష్ట్ర దొంగముఠా వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న నిందితులు

ఒకప్పుడు వీధిలో కొత్తవారు కనిపిస్తే వారి ఆరా తీసేవారు..? ఇప్పుడెక్కడా ఆ పరిస్థితి కనిపించట్లేదు. పట్టణాల్లో అయితే పక్కింట్లో ఏం జరుగుతుందో కూడా తెలియడంలేదు. ఈ ధోరణి నేరగాళ్లకు కలిసొస్తోంది. కేవలం నేరాలకు పాల్పడేందుకే పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లాకు వస్తున్నారు. ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకుని లక్ష్యం నెరవేరగానే మాయమవుతున్నారు.

చెప్పేదొకటి.. చేసేదొకటి..

కాపలాదారులుగా, బంగారు ఆభరణాల తయారీ దుకాణాల్లో, కలంకారీ, అల్లికలు, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, గ్రానైట్ పరిశ్రమలు, హోటళ్లలో పని చేసేందుకు వస్తున్నారు. మరికొందరు దుప్పట్లు, ప్లాస్టిక్ సామగ్రి, బొమ్మలు విక్రయించే పేరుతో వచ్చి కొందరు నేరాలకు పాల్పడుతున్నారు.

అద్దెకిచ్చే ముందు ఆరా తీయండి..

ఇల్లు అద్దెకిచ్చే సమయంలో యజమానులు పూర్తి వివరాలు తెలుసుకోవాలి. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు. ఎక్కడ.. ఏం పని చేస్తున్నారు. వారితో పాటు ఇంకెవరైనా వచ్చారా? సమాధానం స్పష్టంగా వారందరి వివరాలు తీసుకోవాలి. అనుమానాస్పదంగా ఉంటే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు.

ఫలితమివ్వని నాకాబందీలు..

జిల్లాలో పోలీసులు నాకాబందీ (కార్డన్ సెర్చ్)లు నిర్వహిస్తున్నారు. ఎలాంటి గుర్తింపు కార్డులు, ఆధారాల్లేనివారిని గుర్తించి విచారిస్తున్నారు. ఎక్కువగా పత్రాల్లేని ద్విచక్ర వాహనాలనే స్వాధీనం చేసుకుంటున్నారు. నేరగాళ్ల కదలికను పసిగట్టేందుకు నాకాబందీలు ఉపయోగపడట్లేదు.

ఎక్కడెక్కడి నుంచి ఎక్కువగా వస్తున్నారంటే..: ఒడిశా, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలు

బజారు కనపడదు.. రైతు గోడు వినపడదు

– న్యూస్‌టుడే, కొత్తూరు

రాష్ట్ర సరిహద్దులోని నియోజకవర్గం పాతపట్నంలో ఐదు మండలాలు, రెండు మేజర్ పంచాయతీలున్నాయి. సుమారు రెండున్నర లక్షల జనాభా ఉన్న చోట రైతు బజార్లు లేక రైతులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో వంశధార, మహేంద్రతనయ నదీతీర గ్రామాలు కూరగాయలు, ఆకుకూరల పంటలకు ప్రసిద్ధి. పలుచోట్ల పంటలను విక్రయించుకునేందుకు అవకాశం లేకుండా పోయింది.

ఇదీ పరిస్థితి..

★ కొత్తూరు మండలంలో సిరుసువాడ, కుంటిభద్ర, లబ్బ, ఇరపాడు, కర్లెమ్మ, కొత్తూరు, పొన్నుటూరు, మాతల, కడుము గ్రామాల్లోని రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు. వారంతా కొత్తూరు మాడలికి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. కొంత మంది మధ్యవర్తులు అన్నదాతల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి పాలకొండ, రాజాం, విజయనగరం, పర్లాఖెముండి వంటి ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

కొత్తూరులో రహదారిపై కూరగాయల విక్రయాలు

★ పాతపట్నం మండలంలోని సీది, తామర, తీమర, కొరసవాడ, కాగువాడ, బూరగాం, షరాళి, రొంపివలస, తిడ్డిమి గ్రామాల్లోని రైతులు కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. మార్కెట్ సదుపాయం లేకపోవడంతో మండల కేంద్రానికి తీసుకొచ్చి దళారులు చెప్పిన ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. దీని ప్రభావం కొనుగోలుదారులపై పడి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మెళియాపుట్టి, చాపర గ్రామాల రైతులు సైతం పాతపట్నం తీసుకొచ్చి విక్రయిస్తున్నారు.

★ హిరమండలం, ఎల్ఎన్‌పేట మండలాల రైతులు హిరమండలం కూడలికి తీసుకొచ్చి రహదారి పైనే విక్రయాలు చేపడుతున్నారు.

దళారి చెప్పిందే ధర

ఆరుగాలం శ్రమించి, మదుపులు పెట్టి రెండెకరాల్లో కూరగాయలు సాగు చేస్తున్నా. కొత్తూరు తీసుకొచ్చి దళారి చెప్పిన ధరకే అమ్మాల్సి వస్తుండటంతో పెట్టుబడి సైతం రావడం లేదు. పాలకులు స్పందించి, ఇబ్బందులు తీర్చాలి.
– జగన్నాథం, కర్లెమ్మ, కొత్తూరు మండలం

చర్యలు తీసుకుంటాం

పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనూ రైతుబజార్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. సమస్యను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించాం. అసెంబ్లీలోనూ ప్రస్తావించాం.
– మామిడి గోవిందరావు, ఎమ్మెల్యే, పాతపట్నం

గాంధీపై భాజపా ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

● విపక్షాల నిరసన, గాంధీ విగ్రహం వద్ద ధర్నా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభలో గురువారం సాయంత్రం 5.30 గంటలకు ఉద్రిక్తత నెలకొంది. హోంశాఖ (అనుబంధ బడ్జెట్) పద్దులపై చర్చ జరుగుతున్న సమయంలో నీలగిరి భాజపా ఎమ్మెల్యే సంతోష్ ఖటువా మహాత్ముడిపై అనుచిత వ్యాఖ్య చేశారు. గాంధీ స్వాతంత్య్రం తెచ్చినా, తర్వాత దేశ విభజనకు కారణమయ్యారన్నారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన బిజద, కాంగ్రెస్ సభ్యులంతా సభలో నిరసన చేశారు. ఈ వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేసి అసెంబ్లీ వెలుపల గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. తర్వాత సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రబినారాయణ నాయక్ తదితరులు విపక్ష నాయకుల వద్దకెళ్లి పొరపాటు జరిగిందని, సంతోష్ వ్యాఖ్యలు రికార్డుల నుంచి సభాపతి సురమాపాడి తొలగించారని, కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరడంతో విరమించారు.

గంజాయి విక్రయిస్తున్న ఒడిశావాసి అరెస్టు

ఐడీఏ బొల్లారం(జిన్నారం), న్యూస్‌టుడే: సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలో గంజాయి అమ్ముతున్న ఒడిశా వాసిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శంకర్ కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన జగన్నాథ్‌దాస్ గత ఆరు నెలలుగా అద్దె ఇంట్లో ఉంటూ ఎండు గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ దాడి చేసింది. అతని వద్ద 1.123 కిలోల ఎండు గంజాయిని గుర్తించింది. ఆ సరకుతోపాటు ఓ ద్విచక్ర వాహనం, చరవాణిని స్వాధీనం చేసుకొని, నిందితుణ్ని పటాన్‌చెరు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించింది. దాడుల్లో ఎస్సైలు అనుదీప్, హనుమంతు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి అయిదేళ్లు..

మందస మండలం బొగాబంద పంచాయతీ డబార్సింగిలోని సామాజిక భవనమిది. అయిదేళ్ల కిందట నిర్మాణ పనులు ప్రారంభించారు. సగం పనులతో వదిలేశారు. బిల్లులు రాక గుత్తేదారు పనులు ఆపేశారు. దీనిపై ఐటీడీఏ డీఈఈ కృష్ణకుమార్‌ను వివరణ కోరగా బిల్లులు జమయ్యేలా చర్యలు తీసుకుని, భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మందస

నీరు నిలవదు.. దాహం తీరదు

సన్యాసిపుట్టుగ సమీపంలో పశువుల కోసం నీటి తొట్టె ఏర్పాటు చేశారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అది మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. తొట్టెకు పగుళ్లు ఏర్పడటంతో అందులో నీరు నిల్వ ఉండే పరిస్థితి లేకుండా పోయింది. ఈ విషయమై ఏపీవో శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి, తొట్టె అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అనుసంధానం.. అధ్వానం..

ఎత్తుగా ఉన్న పాత జాతీయరహదారి మార్కెట్ కూడలి నుంచి చాలా లోతుగా ఉండే మార్కెట్ రోడ్డుకు వచ్చే కూడలి ప్రమాదకరంగా ఉంది. అప్రోచ్ రోడ్డు ఉన్నా, ఏటవాలుగా ఉండటంతో ఇటు నుంచి వెళ్లేవారు మెయిన్ రోడ్డుపై వచ్చే వాహనాలను గమనించే లోగా వాహనం అదుపు తప్పుతోంది. ప్రధాన రహదారి కూడలిలో చిరు వ్యాపారులు మార్కెట్ రోడ్డును ఆక్రమించడంతో అవస్థలు తప్పడంలేదు. అవసరమైన చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రగతి బాటపై ఆశలు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి పంచాయతీ శివరాంపురం గ్రామం ఉప్పుటేరును ఆనుకొని ఉంది. ఈ గ్రామస్థులు తుపాను మాట వినిపిస్తే చాలు హడలిపోతారు. ఎందుకంటే ఈ ఊరుకు పక్కా రహదారి లేదు. దీంతో భారీ వర్షాలతో వరదలు ముంచెత్తితే రాకపోకలు నిలిచిపోతాయి. ఏరులోకి వరదలు పోటెత్తడంతో ఉన్న మార్గం కూడా నీటిలో మునిగిపోతుంది.

దారి చూపండి

శివరాంపురంలో 90 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ చిన్న గ్రామం వజ్రపుకొత్తూరు అధికార కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉంది. అయినా ఇటు పంచాయతీ ప్రతినిధులు అటు అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. పదేళ్లకు పైగా అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయకపోవడమే దీనికి ఉదాహరణ. గల్లీ రోడ్డు నుంచి ఆ ఊరుకు కేవలం 1.2 కి.మీ. వీటి మధ్యలో ఉప్పుటేరు వరద పరుపు ఉంది. ఇక్కడ బీటీ రోడ్డుతోపాటు వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

అధ్వానంగా శివరాంపురం రోడ్డు

★ ఒక్కోసారి రెండు, మూడు రోజులు బయటకు రాలేని పరిస్థితి. సకాలంలో సహాయక చర్యలు కూడా అందని దుస్థితి. పిల్లలు చదువులకూ ఆటంకం. మరో పక్క రాళ్లు తేలి గోతులతో ప్రయాణం అస్తవ్యస్తం. తాడు ద్వారానో, ట్రాక్టర్ల మీదనో ప్రమాదకర ప్రయాణాలతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంకెప్పుడు రహదారి కష్టాలు గట్టెక్కుతాయని స్థానికులు ఎదురు చూస్తున్నారు.

వరద ప్రవాహంలో ట్రాక్టర్‌పై రాకపోకలు సాగిస్తున్న గ్రామస్థులు

★ గత తెదేపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శివాజీ పక్కా రోడ్డు ఏర్పాటుకు 1.19 కోట్ల నిధులు మంజూరు చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం వైకాపా ప్రభుత్వం 2020లో తారురోడ్డు పనులకు గ్రామీణ రహదారుల పథకం (ఏఐఐబీ-ఈఏపీ) కింద సుమారు రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజు మరో శిలాఫలకం ఆవిష్కరించారు. ఆపై సగం పనులతో వదిలేశారు.

చర్యలు చేపట్టాం

కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. శివరాంపురం రోడ్డును కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే సంబంధిత అధికారులతో సమీక్ష చేసి నివేదిక తీసుకున్నాం. ఈ సమస్యను అసెంబ్లీలో కూడా లేవనెత్తాను. గతంలో మంజూరైన ఏఐబీ గ్రాంటుతో కొన్ని ఇబ్బందులున్నాయి. వీటిని అధిగమించి నిధులు మంజూరు చేస్తాం.
– గౌతు శిరీష, ఎమ్మెల్యే, పలాస

పర్యాటకాభివృద్ధికి కృషిచేయాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మన్యంలోని ప్రకృతి అందాలు ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేయాలని ఎస్టీ కమిషన్ సభ్యుడు కద్రక మల్లేశ్వరరావు కోరారు. అమరావతిలో పర్యాటకశాఖ మంత్రిని కలిసి వినతి అందించారు. కురుపాం నియోజకవర్గంలోని గుమ్మలక్ష్మీపురం మండలం కుస జలపాతం, సవరకోటపాడు ఉద్యాన కేంద్రం, కొమరాడ మండలం గుంప దేవాలయం, జాకూరు వ్యూ పాయింట్, తెలగపాడు, జొప్పంగి, రబ్బరు జలాశయం ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దాలన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

అపరాల సాగుపై అవగాహన

మందస మండలం హరిపురం, భిన్నలమదనాపురంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన, ఆత్మ పథకాల ద్వారా అపరాల సాగు, అధిక దిగుబడులపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెసర, మినుము, మొక్కజొన్న పంటల సస్యరక్షణ, అధిక దిగుబడులకు చేపట్టాల్సిన చర్యలు, యాజమాన్య పద్ధతులు వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీ సీహెచ్.వెంకటరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్, ఏవో నాగరాజు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మూడు జిల్లాలకు భారీవర్ష సూచన

ప్యారిస్: తూత్తుకుడి, తిరునెల్వేలి, తెన్‌కాశి జిల్లాల్లో శుక్రవారం భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. దిత్వా తుపాను కారణంగా నాలుగు రోజుల తర్వాత చెన్నైలో గురువారం కాసేపు ఎండ వచ్చింది. నల్లని మబ్బులు కారణంగా పగలే రాత్రిని తలపించింది. చెన్నై వాసులు ఇక్కట్ల పరిమితమయ్యారు. అనంతరం పలు ప్రాంతాల్లో వర్షం కురవడం ప్రారంభమైంది. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాలు తీవ్రత అధికంగా ఉంది. మళ్లీ వైపు దిత్వా తుపాను కారణంగా డెల్టా జిల్లాలు, దక్షిణ జిల్లాల్లో భారీవర్షాలు కురిసిన నేపథ్యంలో గత నెల 30 నుంచి ఉత్తర తమిళనాడులో భారీ వర్షం కురిసింది. చెన్నై శివారు ప్రాంతాల్లోనేకాక పక్క జిల్లాల్లోనూ భారీవర్షం కురిసిందని తెలియజేసింది. చెన్నై నగరంలో గత 24 గంటల్లో మణలి పుదునగరం(చెన్నై) 24 సెం.మీ, ఎన్నూర్(తిరువళ్లూరు) 21, విమ్కో నగర్(చెన్నై) 20, కత్తివాక్కం(చెన్నై) 16 సెం.మీల వర్షపాతం నమోదైంది. శుక్రవారం తూత్తుకుడి, తిరునెల్వేలి, తెన్‌కాశి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం పేర్కొంది.

ప్రభుత్వ పోటీ పరీక్షల జాబితా విడుదల

ఆర్కేనగర్: వచ్చే ఏడాది జరుగనున్న ప్రభుత్వ పోటీ పరీక్షల జాబితాను టీఎన్‌పీఎస్సీ గురువారం విడుదల చేసి తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ఖాళీల సంఖ్య నోటిఫికేషన్‌లో ప్రకటిస్తామని తెలియజేసింది. గ్రూప్-1 ఖాళీల భర్తీ ప్రకటన జూన్ 23న విడుదలవుతుందని, పరీక్ష సెప్టెంబర్ 6న జరుగుతుందని తెలిపింది. అలానే గ్రూప్-4 నోటిఫికేషన్ అక్టోబర్ 6న విడుదల కానుండగా రాతపరీక్ష డిసెంబర్ 20న ఉంటుంది. గ్రూప్-2, 2ఏ ప్రకటనలు ఆగస్టు 1వ తేదీ విడుదలవుతాయి. పరీక్ష అక్టోబరు 25న నిర్వహించనున్నట్లు టీఎన్‌పీఎస్సీ పేర్కొంది.

డీఎంకే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారు: ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అనవసర సమస్యలు సృష్టిస్తున్న డీఎంకే ప్రభుత్వానికి ప్రజలు త్వరలో తగిన బుద్ధి చెబుతారని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామి తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. మదురై తిరుప్పరకుండ్రం కొండ పైన దీపపు స్తంభంలో దీపం వెలిగించడంపై హైకోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పును అమలు చేయటంలో డీఎంకే ప్రభుత్వం విఫలమైందన్నారు. రెండు రోజులుగా రాష్ట్రంలో అనవసరంగా ఉద్రిక్త పరిస్థితి సృష్టించిందని పేర్కొన్నారు. కుల, మత బేధాలు లేకుండా తటస్థంగా పాలించే వారే ఉత్తమ పాలకులని తెలిపారు.

7న రాష్ట్రానికి అమిత్‌షా రాక

సైదాపేట, న్యూస్‌టుడే: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 7వ తేదీ రాష్ట్రానికి రానున్నట్లు సమాచారం. పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ఎన్డీయేలో చేరేందుకు ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇందుకు పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ అడ్డుతగులుతున్నారు. దీంతో పీఎంకేలో చీలికలు వచ్చాయి. ఆ పార్టీని ఏకం చేసేందుకు ఇరు వర్గాలతో భాజపా పెద్దలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా విజయ్ టీవీకేను ఎన్డీయేలోకి తీసుకొచ్చేందుకు ఈపీఎస్ యత్నాలు విఫలమయ్యాయి. మరోవైపు డీఎంకే కూటమిలో కాంగ్రెస్ నియోజకవర్గాల కేటాయింపు చర్చలను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో తమిళనాడులో ఎన్డీయేని బలపరిచే పనులు వేగవంతం చేసేందుకు అమిత్‌షా రాష్ట్రానికి రానున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆయన పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి, డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలతను కలిసి మాట్లాడనున్నట్లు తెలుస్తోంది.

కుటుంబ బాధ్యతలు మోస్తున్న మహిళలకు గర్భాశయ క్యాన్సర్ సోకితే విపరీత బాధను ఎదుర్కోవడం, బరువు తగ్గడం, బలహీనమవడం లాంటి దుష్పరిణామాలుంటాయి. ఇది వారిని తీవ్రంగా కుంగిపోయేలా చేస్తోంది. రాష్ట్రంలో ఇలాంటి బాధితులు వేలాదిగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ చెబుతోంది.

ఈనాడు-చెన్నై

ముప్పును ముందే పసిగడదాం

❖ మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణకు కిట్లు ❖ ప్రయోగాత్మకంగా ధర్మపురిలో పంపిణీ

అడయార్‌లోని క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, రాష్ట్ర ఆరోగ్యశాఖ సంయుక్తంగా జరిపిన పరిశోధనలో రాష్ట్ర మహిళల్లో ప్రతి లక్షమందికి గర్భాశయ క్యాన్సర్ గురయ్యేవారి రేటు సగటున 14గా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇది కేవలం నమూనా సర్వేనే. సమగ్రంగా పరిశోధన జరిగితే వాస్తవ గణాంకాలు తెలియనున్నాయి.

పరీక్షలకు నిరాకరణ

తమకు గర్భాశయ క్యాన్సర్ ఉందా లేదా అని తెలుసుకునే నిర్ధారణ పరీక్షల కోసం ఆసుపత్రికెళ్లి చేయించుకునేందుకు మహిళలు అస్సలు ఇష్టపడటంలేదు. ఎందుకని ఆరోగ్యశాఖ ఆరా తీయగా.. మహిళలు తమ ప్రైవేటు భాగం నుంచి నమూనాలు తీసి ఇవ్వాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియను ఆసుపత్రిలో నిర్వహించుకోవడానికి వారు ససేమిరా అంటున్నట్లు తెలిసింది. ఇది తమకు తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోందని చెబుతున్నట్లు అధికారులు వివరించారు.

ఇంటికే కిట్లు

మహిళలు ఆసుపత్రికి రావడానికి ఇష్టపడని నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ కీలక ఆలోచన చేసింది. క్యాన్సర్ కారకంగా ఉంటున్న 'హ్యూమాన్ పాపిల్లోమా వైరస్(హెచ్‌పీవీ)'ను గుర్తించేందుకు ప్రత్యేక పరీక్ష కిట్లను తయారుచేసింది. వాటిని నేరుగా మహిళలున్న ఇళ్లకే పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. క్షేత్రస్థాయి ఆరోగ్యకార్యకర్తల ద్వారా 35ఏళ్లు పైబడ్డ మహిళలకు వాటిని అందించి పరీక్ష విధానాన్ని వివరించేలా ఏర్పాట్లు చేస్తోంది. మహిళలు స్వయంగా నమూనాలు తీసి తిరిగి ఆ కిట్‌ను ఆరోగ్య కార్యకర్తకు అందించాలి. వాటిని ఆసుపత్రికి తీసుకెళ్లి ల్యాబ్‌లో నిర్ధారణ అయ్యాక ఫలితాల్ని రహస్యంగా ఉంచడంతో పాటు బాధితుల్ని గుర్తిస్తారు.

ఏ ప్రాంతాల్లో ఎక్కువ?

ధర్మపురి తరహాలోనే పెరంబలూరులోనూ లక్షమంది మహిళలకు 36 మంది బాధితులు ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో అరియలూరు(29.9) ఉంది. చెన్నై నగరంలో ఆ రేటు 13గా ఉంది.

వైరస్ ఉంటే ప్రమాదమే

హెచ్‌పీవీ వైరస్ అనేది లైంగికంగా సంక్రమించే ఇన్‌ఫెక్షన్ అని ఆరోగ్యశాఖ చెబుతోంది. ఈ వైరస్ వచ్చినవారిలో 95శాతం మంది క్యాన్సర్ గురయ్యే అవకాశాలున్నట్లు డబ్ల్యూహెచ్‌వో నివేదికలున్నాయని వివరిస్తోంది. దీన్ని గుర్తించేందుకే ఇళ్ల దగ్గర మహిళలే పరీక్షించుకునేందుకు వీలుగా ప్రత్యేక కిట్లను రూపొందించినట్లు పేర్కొంది.

అత్యధికులు ఆ జిల్లాలోనే..

రాష్ట్రవ్యాప్తంగా కిట్లను పంపిణీ చేయడానికంటే ముందు ధర్మపురి జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలుచేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ నిర్ణయించాయి. రాష్ట్రంలో గర్భాశయ క్యాన్సర్‌కు గురవుతున్న మహిళల్లో అత్యధికులు ఈ జిల్లా నుంచే ఉండటంతో ధర్మపురిని ఎంచుకున్నారు. ఈ తరహా క్యాన్సర్‌కు గురయ్యేవారి వారి రేటు లక్షమందికి 36.2 మంది ఉన్నట్లు గుర్తించారు.

నివారణకు వ్యాక్సిన్

ఈ క్యాన్సర్ రాకుండా నివారించేందుకు ముందస్తు వ్యాక్సిన్లను వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 14ఏళ్ల బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయాలని అనుకుంటోంది. ఇదివరకు క్యాన్సర్ బాధితుల సంఖ్యలు నివారిద్దామనేది ఆలోచన. గతేడాది బడ్జెట్‌లో సైతం దీని ప్రస్తావన తెచ్చారు. తొలి ప్రాధాన్యంగా ధర్మపురి, అరియలూరు, పెరంబలూరు, తిరువణ్ణామలై జిల్లాలో మొదలుపెట్టే అవకాశాలున్నాయి. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గతేడాది ముఖ్యమంత్రి స్టాలిన్ అడయార్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నడిచే విభాగం ప్రభుత్వాసుపత్రిలో ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్ బారినపడకుండా ఉండేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్ని మహిళల కోసం నిర్వహించాలని ఆరోగ్యశాఖ నిర్ణయం తీసుకుంది. ఇదెలా ఉండాలనేదానిపై ప్రణాళికలు చేస్తోంది.

ఉచ్చిపిళ్లైయార్ ఆలయం వద్ద
వెలిగిన కార్తికదీపం

- హిందూ మున్నని నేతల ఆందోళన
- తోపులాటలో పోలీసులకు గాయాలు
- తిరుప్పరకుండ్రంలో 144 సెక్షన్



ఉచ్చిపిళ్లైయార్ ఆలయం వద్ద వెలిగించిన దీపం

గాయపడిన పోలీసు

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరకుండ్రం కొండపై కార్తికదీపం వెలిగించే విషయమై ఉద్రిక్తత చోటుచేసుకుంది. హిందూమున్నని, భాజపా నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. తిరుప్పరకుండ్రం కొండపై ఉచ్చి పిళ్లైయార్ ఆలయం వద్ద కార్తిక దీపోత్సవం సందర్భంగా ఏటా దీపం వెలిగిస్తారు. ఈ సంవత్సరం అక్కడ కాకుండా కొండపై సికిందర్ దర్గాకు 15 మీటర్ల దూరంలో ఉన్న దీప స్తంభంపై దీపం వెలిగించేందుకు రామ రవికుమార్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేయగా అనుమతిస్తూ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ మేరకు అక్కడ ఏర్పాట్లు చేయలేదని తెలిపి పిటిషనర్ బుధవారం సాయంత్రం 5 గంటలకు కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. 6 గంటలకు కార్తిక దీపం వెలిగించాలని లేదంటే 6.05కు కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతారని న్యాయమూర్తి తెలిపారు. దీపం వెలిగించేందుకు మదురై ధర్మాసనంలో భద్రతా విధుల్లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందితో వెళ్లాలని పిటిషనర్‌కు న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారు. అప్పటికే ఉచ్చిపిళ్లైయార్ ఆలయం వద్ద సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్వాహకం తరఫున కార్తిక దీపం వెలిగించారు.

ఉత్తర్వులు చట్టవిరుద్ధం..

తిరుప్పరకుండ్రం వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్ గురువారం న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, జస్టిస్ రామకృష్ణన్ ధర్మాసనంలో విచారణకు వచ్చింది. దీప స్తంభంలో దీపం వెలిగించే వ్యవహారంలో న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ ఉత్తర్వులను సవాలు చేస్తూ అప్పీల్ చేసేందుకు అవకాశం ఇవ్వలేదని ప్రభుత్వం తరఫున తెలిపారు. తాము అప్పీల్‌కు సిద్ధమవుతుండగా సీఐఎస్ఎఫ్ భద్రత నడుమ దీపం వెలిగించేందుకు అనుమతి ఇచ్చారని, ఇది న్యాయమా అని తెలిపారు. పిటిషనర్ 10 మందితో వెళ్లి దీపం వెలిగించేందుకు అనుమతివ్వగా ఆయన చాలామందితో బయల్దేరారన్నారు. సీఐఎస్ఎఫ్ సిబ్బందిని హైకోర్టు భద్రతకు నియమించారని, వారిని హైకోర్టు ప్రాంగణం దాటి ఏ అధికారం లేదన్నారు. రామ రవికుమార్ కార్యకలాపాలు అల్లర్లు సృష్టించేలా ఉన్నాయని, తోపులాట ఏర్పడి పోలీసులు గాయపడ్డారన్నారు. పిటిషనర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని వాదించారు. ఎప్పటిలాగా దీపం వెలిగించే ప్రాంతంలో ఎలాంటి అడ్డంకులేకుండా ఆలయ నిర్వాహకం దీపం వెలిగించిందని, 100 ఏళ్లుగా ఆచరణలో లేని దీప స్తంభంలో దీపం వెలిగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇరు తరపు వాదనలు విన్న న్యాయమూర్తులు.. పిటిషనర్‌కు సీఐఎస్ఎఫ్ భద్రత ఎందుకు కల్పించారని, సీఐఎస్ఎఫ్ అధికారాలు ఏమిటని ప్రశ్నించారు. మతసామరస్యం అందరికీ వరిస్తుందని న్యాయమూర్తి తెలిపారు. తీర్పు తర్వాత ప్రకటిస్తారని చెప్పి వాయిదా వేశారు.

ప్రభుత్వ అప్పీల్ కొట్టివేత..

దీప స్తంభంలో కార్తిక దీపం వెలిగించాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేయడానికి నిరాకరించిన న్యాయమూర్తులు రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ని కొట్టివేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో తప్పు ఉన్నట్లు తెలియలేదని, ప్రభుత్వం ఏదో ఉద్దేశంతో కేసు దాఖలు చేసిందని తెలిపారు. మరోవైపు 144 సెక్షన్ ఉత్తర్వులు రద్దు చేసిన న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తిరుప్పరకుండ్రం కొండపై గురువారం రాత్రి 7 గంటల్లోపు దీపం వెలిగించాలని ఉత్తర్వులు ఇచ్చారు. కొండపైకి వెళ్లేందుకు అనుమతి లేదని, 144 నిషేధ ఉత్తర్వులను రద్దుచేయడాన్ని సవాలు చేస్తూ ప్రభుత్వం అప్పీల్ చేయనుందని పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, సీనియర్‌నేత హెచ్.రాజా తదితరులు అరెస్టు చేశారు.

బారికేడ్లను ధ్వంసం చేసి..

దీపం వెలిగించేందుకు హిందూ మున్నని, భాజపా నేతలు భారీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలో తిరుప్పరకుండ్రం కొండ, చుట్టుపక్కల ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. 144 సెక్షన్ విధిస్తూ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు ఇచ్చారు. అదే సమయంలో తిరుప్పరకుండ్రంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లను ధ్వంసం చేసి ఆందోళనకారులు పోలీసులపై దాడిచేయడంతో ఇద్దరు పోలీసులు గాయపడ్డాడు. కొండపైకి వెళ్లేందుకు సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అనుమతివ్వలేదు. హిందూ మున్నని నిర్వాహకులతో పాటు మొత్తం 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. భాజపా రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి సూర్య సహా 15 మందిపై ఏడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

తిరుచ్చిలో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు ప్రభుత్వ రవాణ సంస్థ కుంభకోణం జోన్ తరఫున తిరుచ్చి జిల్లా తిరువెరుంబూర్ శాసనసభ నియోజకవర్గ ప్రాంతాల్లో పాఠశాల విద్యార్థులకు ఉదయం, సాయంత్ర వేళలో ఉచితంగా నాలుగు బస్సు సేవలను మంత్రులు శివశంకర్, అన్బిల్ మహేష్ గురువారం ప్రారంభించారు. శివశంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గాలవారీగా ఈ సేవలు విస్తరిస్తామని చెప్పారు. గతనెల చెన్నైలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ప్రారంభించినట్లు గుర్తు చేశారు.

బస్సు సేవలు ప్రారంభిస్తున్న మంత్రులు శివశంకర్, అన్బిల్ మహేష్

'వా వాతియార్' విడుదలకు మధ్యంతర స్టే

ప్యారిస్, న్యూస్‌టుడే: నటుడు కార్తి నటించిన 'వా వాతియార్' సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించిన 'వా వాతియార్'ను స్టూడియో గ్రీన్ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. డిసెంబరు 5న విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో మద్రాసు హైకోర్టు ఆస్తి నిర్వాహకుడి తరఫున ఓ పిటిషన్ దాఖలైంది. అందులో పారిశ్రామికవేత్త అర్జున్‌లాల్ సుందర్‌దాస్ అనే వ్యక్తి దివాలాకారుడని 2014లో ప్రకటిస్తూ, ఆయన ఆస్తులను నిర్వహించేందుకు నిర్వాహకుడిని నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. అర్జున్‌లాల్ సుందర్‌దాస్ వద్ద స్టూడియో గ్రీన్ నిర్మాణ సంస్థ రూ.10.35 కోట్లు రుణం తీసుకుందన్నారు. వడ్డీతో కలిపి ప్రస్తుతం రూ.21.78 కోట్లు అయిందని, ఈ మొత్తాన్ని చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వాలని, వా వాతియార్ విడుదలకు మధ్యంతర స్టే విధించి, సినిమా ద్వారా లభించిన ఆదాయాన్ని కోర్టులో దాఖలు చేయాలని తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ఎం సుబ్రహ్మణ్యం, జస్టిస్ కుమరప్ప ధర్మాసనం 'వా వాతియార్' విడుదలకు మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణ 8కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

శాంతిభద్రతల సమస్య సృష్టించిన ప్రభుత్వం: హిందూ మక్కల్‌కట్చి

ఆర్కేనగర్: రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల సమస్యలను సృష్టించడం ద్వారా హిందువుల ప్రార్థనా హక్కుకు వ్యతిరేకంగా వ్యవహరించిందని హిందు మక్కల్ కట్చి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గురుమూర్తి తెలిపారు. తిరుప్పరకుండ్రం వ్యవహారంపై ఆయన గురువారం మాట్లాడారు. ఈ విషయంపై పలు రాజకీయ పార్టీలు మౌనం వహిస్తున్నాయని విమర్శించారు. అలాంటి పార్టీలకు గుణపాఠం చెప్పాలంటే రాబోయే ఎన్నికలను ఆధ్యాత్మికత, ద్రవిడ వాదం సిద్ధాంతం ఆధారంగా ఎదుర్కోవాలన్నారు.

తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళకు ఓపెన్ హార్ట్ సర్జరీ

వైద్యబృందంతో చిత్రాదేవి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి గాంధీ స్మారక ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా ఓ మహిళకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేశారు. శ్రీరంగానికి చెందిన చిత్రాదేవి(47) అనే మహిళ తొమ్మిదేళ్లుగా స్పృహతప్పి పడిపోతూ, శ్వాస సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారు. చికిత్స కోసం తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో నవంబరు 15న చేరారు. పరీక్షలు చేసిన కార్డియాలజీ, వాస్కులర్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు.. చిత్రాదేవికి పుట్టినప్పటి నుంచి గుండె పైగదిలో లోపం ఉందని కనుగొన్నారు. ఆస్పత్రి డైరెక్టర్ ఎస్.కుమారవేల్ వైద్య నిపుణుల బృందం ఇటీవల చిత్రాదేవికి మొదటిసారిగా ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహించింది. యంత్రం సహాయంతో గుండె పొరలోని చిన్న భాగాన్ని తీసి, లోపం ఉన్న ప్రాంతంలో ఉంచి కుట్లు వేసి మూసివేశారు. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ వచ్చిన నేపథ్యంలో ఆమె ప్రస్తుతం పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేశారు. ముఖ్యమంత్రి ఆరోగ్య బీమా పథకం కింద ఆమెకు ఉచితంగా శస్త్రచికిత్స చేసినట్లు వైద్యులు పేర్కొన్నారు.

105 విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నగర విమానాశ్రయంలో గురువారం విమాన సేవలు అస్తవ్యస్తంగా మారాయి. అర్ధరాత్రి 12.01 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య 105 ఇండిగో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. 54 విమానాలు రద్దు కాగా 51 విమానాల సేవలు ఆలస్యమయ్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలియజేయడంలో విమానాశ్రయ వర్గాలు విఫలమయ్యాయని ఆగ్రహించారు. పైలట్లు, సిబ్బందికి డీజీసీఏ విధించిన కొత్త డ్యూటీ టైమ్ నిబంధనలతో అంతరాయం కలిగినట్లు విమానాశ్రయ వర్గాలు పేర్కొన్నాయి. తద్వారా చెన్నైతో పాటు దేశవ్యాప్తంగా విమానాల సేవలపై ప్రభావం పడిందని తెలిపాయి. అర్ధరాత్రి నుంచి గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు దిల్లీ, ముంబయి, హైదరాబాద్, కోల్‌కతా, గోవా, అహ్మదాబాద్, పుణె, బెంగళూరు, కొచ్చి, శ్రీలంక తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన 23 విమానాలు రద్దయ్యాయని, దిల్లీ, ముంబయి, కోల్‌కతా, అండమాన్, గువహాటి, భువనేశ్వర్, గోవా, పుణె, కొచ్చి, కోయంబత్తూరు, విశాఖపట్నం, శ్రీలంక నుంచి రావాల్సిన 31 విమానాలు కూడా రద్దయ్యాయని వివరించాయి. కువైట్, సింగపూర్, శ్రీలంక, దిల్లీ, ముంబయి, కోల్‌కతా, అండమాన్, సికింద్రాబాద్, విశాఖపట్నం, కొచ్చి, బెంగళూరు, మదురై, తిరుచ్చి, కోయంబత్తూరుకు వెళ్లాల్సినవి గంట నుంచి ఐదు గంటలు ఆలస్యంగా నడిచాయని, సింగపూరు, శ్రీలంక, కువైట్, దోహా, దిల్లీ, ముంబయి, కోల్‌కతా, గోవా, పుణె, తిరుచ్చి, మదురై, కోయంబత్తూరు నుంచి రావాల్సిన 30 విమానాలు గంట నుంచి ఐదు గంటలు ఆలస్యంగా చేరుకున్నాయని చెప్పాయి. దాదాపు 105 విమానాల సేవలకు అంతరాయం కలిగిందని, అర్ధరాత్రికి ఈ సంఖ్య పెరగవచ్చని పేర్కొన్నాయి.

ఇంటి నుంచే పత్రాల రిజిస్ట్రేషన్

❖ త్వరలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: ప్రజలు ఇంటి నుంచే పత్రాలు రిజిస్ట్రేషన్ చేసుకునే కొత్త పథకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ త్వరలో ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 590 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వాటిలో వివిధ రకాల పత్రాలు నమోదు చేస్తుంటారు. ఇందుకు కార్యాలయాల వద్ద భారీ రద్దీ ఉంటోంది. రిజిస్టర్డ్ పత్రాలను స్వీకరించడానికి ప్రజలు వేచి ఉండాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ దినేష్ పొన్‌రాజ్ ఆలివర్ పర్యవేక్షణలో వివిధ సంస్కరణలు చేపట్టారు. ప్రజలు సులభంగా పత్రాలను రిజిస్ట్రేషన్ చేయడానికి వీలుగా కార్యాలయాలను డిజిటలైజ్ చేస్తున్నారు. దీన్ని కొనసాగించేలా ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ శాఖ ప్రస్తుతం 'స్టార్ 3.0' అనే ప్రాజెక్టును అందుబాటులోకి తెస్తోంది. తద్వారా ఇంటి నుంచే కొత్త అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, స్థలాల కొనుగోలు, విక్రయించడానికి అనుమతి లభిస్తుంది.

అప్‌లోడ్ చేస్తే చాలు..

ప్రజలు చేయాల్సిందల్లా ఆస్తుల కొనుగోలు/విక్రయదారుల పేర్లు, చిరునామాలు, ఆస్తుల వివరాలను అప్‌లోడ్ చేస్తే సాఫ్ట్‌వేర్ స్వయం చాలకంగా డీడ్‌లను సిద్ధం చేస్తుంది. ప్రజలు తమ ఆధార్ నెంబర్‌ను అందులో నమోదు చేసుకుంటే ఓటీపీ అడుగుతుంది. తర్వాత వేలిముద్ర నమోదును కొనసాగించాల్సి ఉంటుంది. ఈ పరికరం దుకాణాల్లో రూ.1,500కు లభిస్తోంది. దాన్ని కొనుగోలు చేసి వేలిముద్రను అందులో నమోదు చేస్తే అన్ని పనులను ఇంట్లో నుంచి పూర్తి చేయొచ్చు. ఈ ప్రక్రియ మొత్తానికి వెచ్చించే సమయం గరిష్ఠంగా 10 నిమిషాలు. ఆ సమయంలోపు డీడ్ రిజిస్ట్రేషన్ కోసం మనకు పత్రాలు కూడా అందుతాయి.

పత్రాల కాపీలు కూడా..

ప్రస్తుతం ఆన్‌లైన్లో పత్రాల కాపీలు పొందడానికి నమోదు చేసుకునేటప్పుడు అనుమతి స్లిప్‌ను సబ్-రిజిస్ట్రార్‌కు పంపేవారు. ఆ తర్వాత ఆయన దాన్ని పరిశీలించి ఆమోదిస్తారు. కాపీలు పొందడానికి రెండు నుంచి వారం రోజులు సమయం పడుతుంది. ఈ జాప్యాన్ని నివారించడానికి 'సిస్టమ్ జనరేటర్ సిగ్నేచర్' సంస్కరణ అమలు చేశారు. రిజిస్ట్రేషన్ చేసిన నిముషాల్లోనే ఆ పత్రాల సర్టిఫైడ్ కాపీ పొందేందుకు వీలు కల్పిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ స్టార్ 3.0 ప్రాజెక్టును కొద్దిరోజుల్లో ముఖ్యమంత్రి ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాష్ట్రంలో 5 వస్తువులకు భౌగోళిక గుర్తింపు

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మరో 5 వస్తువులకు భౌగోళిక గుర్తింపు లభించింది. ఉరైయూరు పట్టుచీర, కవిందపాడి నాటు చక్కెర, నామక్కల్ మాక్కల్ పాత్రలు, సంప్రదాయ తూయమల్లి బియ్యం, అంబాసముద్రం సొప్పు సామాన్‌కు భౌగోళిక గుర్తింపు పొందిన జాబితాలో చేరాయి. రాష్ట్రంలో భౌగోళిక గుర్తింపు పొందిన వస్తువుల సంఖ్య 74కి చేరింది.

వినమ్రతకు నిలువెత్తు రూపం

● ఏవీఎం శరవణన్ కన్నుమూత

శరవణన్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్, రజనీకాంత్

చెన్నై, న్యూస్‌టుడే: ఏవీఎం శరవణన్... ఈ పేరు వినగానే తెల్లని దుస్తులు ధరించి విధేయతతో చేతులు కట్టుకుని కనిపించే ఆకారం కళ్లెదుట సాక్షాత్కరిస్తుంది. నిర్మాత, నిర్మాణ సంస్థకు అధినేతగా ఉన్నా అందరితోనూ వినమ్రతతో వ్యవహరించడం ఆయన నైజం. బుధవారం 86వ ఏడాదిలోకి అడుగుపెట్టిన ఆయన గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. నిర్మాతగా సుదీర్ఘ ప్రస్థానం కొనసాగించి విజయవంతమైన చిత్రాలు అందించిన ఏవీఎం శరవణన్ వ్యక్తిగత, సినీ జీవితంలో ఎన్నో మరుపురాని విషయాలు ఉన్నాయి.

పాఠశాల రోజుల నుంచి..

ఏవీఎం శరవణన్‌కు చిన్నప్పటి నుంచి తెల్లని దుస్తులు ధరించడం అలవాటు. పాఠశాల రోజుల నుంచి చేతులు కట్టుకుని నిల్చోవడం ఆయనకు ఆనవాయితీ. దీనిని ఏళ్ల తరబడి కొనసాగించారు. ఆయనకు దుర్భాషలాడటం తెలియదనే చెప్పాలి. బాగా కోపం వస్తే 'మడ సాంబ్రాణి' అనే పదం మాత్రం వాడతానంటూ ఓ ఇంటర్వ్యూలో స్వయంగా వెల్లడించారు.

శివకుమార్, సూర్య పేర్లు ఆయనవే

సీనియర్ నటుడు శివకుమార్‌ను చిత్ర పరిశ్రమకు ఏవీఎం సంస్థ పరిచయం చేసింది. పళనిసామిగా ఉన్న ఆయన పేరును శివకుమార్‌గా శరవణన్ మార్చారు. శరవణన్‌పై అభిమానంతో శివకుమార్ తన పెద్ద కుమారుడికి ఆయన పేరే పెట్టారు. వెండితెరపై ఆయన అందరికీ సూర్యగా సుపరిచితం.

సూపర్ హిట్లు..

రజనీకాంత్ కథానాయకుడిగా నటించి సూపర్‌హిట్ సాధించిన 'మురట్టుకాళై', 'పోక్కిరి రాజా', 'పాయుం పులి', 'నల్లవనుక్కు నల్లవన్', 'మిస్టర్ భరత్', 'మనిదన్', 'రాజా చిన్న రోజా', 'ఎజమాన్', 'శివాజీ', కమల్‌హాసన్ కథానాయకుడిగా నటించి సూపర్‌హిట్ సాధించిన 'సకలకళా వల్లవన్', 'తూంగాదే తంబి తూంగాదే', 'ఉయర్న్ద ఉళ్లం', 'పేర్ సొల్లుం పిళ్లై', విజయకాంత్ నటించిన 'సివప్పు మల్లి', 'వెళ్లై పుర ఒన్రు', 'ధర్మదేవదై', 'మానగర కావల్', 'సేతుపతి ఐపీఎస్' వంటి తదితర చిత్రాలు శరవణన్ నిర్మించినవే. 'నానుం ఒరు పెణ్', 'సంసారం అదు మిన్సారం', 'వేట్టైకారన్', 'మిన్సార కనవు', 'అయన్' తదితర పలు విజయవంతమైన చిత్రాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. పలు బుల్లితెర ధారావాహికలు, వెబ్ సిరీస్‌లను ఆయన నిర్మించారు.

ఎంజీఆర్, రజనీతో ప్రత్యేక అనుబంధం

రజనీకాంత్‌తో ఏవీఎం శరవణన్

దిగ్గజ నటుడు దివంగత ఎంజీఆర్, సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో శరవణన్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. 1966వ ఏడాది విడుదలై సూపర్‌హిట్ సాధించిన 'అన్బే వా' చిత్రాన్ని హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో చిత్రీకరిస్తుండగా చలికి శరవణన్‌కు గొంతు మూగబోయింది. చిత్రీకరణ స్పాట్‌కు వచ్చినా కారులోనే కూర్చున్న ఆయన వద్దకు ఎంజీఆర్ వేడి పాలు ఉన్న గ్లాసు తీసుకెళ్లి అందించారు. ఓ సినిమా గురించి చర్చించడానికి రజనీకాంత్ ఇంటి వద్ద ఉన్నారో లేదో చూడటానికి తన ప్రొడక్షన్ మేనేజర్‌ను స్కూటర్‌పై శరవణన్ పంపారు. కొద్దిసేపటికి అదే స్కూటర్‌పై రజనీకాంత్ కూడా రావడంతో ఆయన ఆశ్చర్యపోయారు. 'మీరు వస్తారని తెలిస్తే కారు పంపేవాణ్ని కదా' అని శరవణన్ అనగా... మీ నుంచి కబురు వచ్చిందని తెలియగానే వచ్చేశానంటూ రజనీకాంత్ కూల్‌గా సమాధానం చెప్పారు.

భారతియార్ వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ సస్పెన్షన్

రూప గుణశీలన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరించిన భారతియార్ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ రూప గుణశీలన్ సస్పెండయ్యారు. కోయంబత్తూరు యూనివర్సిటీలో ప్రస్తుతం రూప గుణశీలన్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. భారతియార్ వర్సిటీ ఫైనాన్స్ కమిటీ, సిండికేట్ అనుమతి లేకుండా పనులు చేసినట్లు ఆమెపై ఫిర్యాదు రావడంతో గవర్నర్ ఆర్‌ఎన్.రవి విచారణకు ఆదేశించారు. తమిళనాడు ఓపెన్ వర్సిటీ మాజీ ఉపకులపతి పార్థసారథిని దర్యాప్తు అధికారిగా నియమించారు. ఆయన దర్యాప్తు నిర్వహించి నివేదిక దాఖలు చేశారు. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ రాజవేల్ ప్రొఫెసర్ రూప గుణశీలన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

(c) eenadu

చిరుతను బంధించడానికి ఏర్పాట్లు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లా సహదేవపేట ప్రాంతంలో గత కొన్ని రోజులుగా ఓ చిరుత పులి సంచరిస్తుండటంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా సాయంపాళ్యం గ్రామ పొలిమేరలో చిరుత తిరుగుతుండటాన్ని మాజీ సైనికుడు గమనించి జిల్లా అటవీశాఖ అధికారి అరుళ్‌జ్యోతికి తెలియజేశారు. అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని పరిశీలించి చిరుత పాదముద్రలను గుర్తించారు. దానిని పట్టుకోవడానికి గత రెండు రోజులుగా సాయంపాళ్యం ప్రాంతంలో బోను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

బోనులో ఎరగా మేకను పెడుతున్న దృశ్యం

వినూత్న జింక్ ఎరువు

వ్యవసాయ వర్సిటీ పరిశోధకులకు పేటెంట్


పేటెంట్‌పత్రం చూపుతున్న పరిశోధకులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: వినూత్న జింక్ ఎరువు తయారు చేయడంతో తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేటెంట్ లభించింది. వర్సిటీ శాస్త్రవేత్తల బృందం యాజిని, త్యాగేశ్వరి, ఆనందం, సెల్వి, మారిముత్తు, మణికంఠన్, చిత్రలకు భారత ప్రభుత్వ పేటెంట్, ట్రేడ్‌మార్క్‌ల కార్పొరేషన్ పేటెంట్ మంజూరు చేసింది. డాక్టోరల్ పరిశోధనలో భాగంగా ఎక్సో పాలిసాకరైడ్ అనే పర్యావరణ అనుకూల పదార్థాన్ని ఉపయోగించి 'కెలెటెడ్ జింక్ ఎరువు' తయారు చేశారు. దానిని వరి మొక్క వేర్ల భాగాల నుంచి లభించే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా బాసిల్లస్ పారాలిచెనిఫార్మిస్ సెల్ గోడ నుంచి సంగ్రహించారు. ఈ ఈపీఎస్ జింక్ అయాన్లను బంధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సాధారణ ఎరువుతో పోలిస్తే దీనిని ఉపయోగిస్తే మొక్కల పెరుగుదల, దిగుబడి అధికంగా ఉన్నట్లు గుర్తించారు. డీన్ సురేశ్‌కుమార్ మార్గదర్శకత్వంలో పరిశోధనలు నిర్వహించారు. వర్సిటీ ఉపకులపతి తమిళవేందన్ పేటెంట్ గ్రహీతలను అభినందించారు.

మధురాంతకం అనుసంధానానికి ప్రతిపాదన

జీఎస్టీ రోడ్డులో రద్దీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: దిండివనం నుంచి చెన్నై వైపు వస్తున్న వాహనాలను చెంగల్పట్టు చేరుకునే ముందు మళ్లించడానికి మధురాంతకం (కరుంగుళి) వద్ద ఉన్న జీఎస్టీ రోడ్డు నుంచి మహాబలిపురం సమీపంలోని పూంజేరి వరకు కొత్త లింక్ రోడ్డు అభివృద్ధికి రాష్ట్ర రహదారుల శాఖ ప్రతిపాదించింది. మధురాంతకం- తాంబరం మధ్య జీఎస్టీ మార్గంలో రద్దీని తగ్గించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ ప్రతిపాదన చేశారు. ఇందుకు మొత్తం మూడు అలైన్‌మెంట్లను గుర్తించారు. మొదటిది మహాబలిపురం నుంచి మధురాంతకం సమీపంలోని కళ్ళపెట్టై వరకు 10 మీటర్ల రహదారిని వెడల్పు చేయడం. ఇది జనర్దన్ కూడిన కళ్లిక్కుళంతం ప్రాంతంగుండా వెళ్తుంది. రెండోది పూంజేరికి ఉత్తరం పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్. ఇది 32 కి.మీ పొడవున్న ఈసీఆర్ పరిధిలో ఉంది. మూడోది ఎంపిక చేసుకుంటే దక్షిణంగా ఉన్న మరో గ్రీన్‌ఫీల్డ్ కారిడార్. ఈ రహదారి కరుంగళి వద్ద లేదా కరంగుళికి 500 మీటర్ల ముందు ప్రారంభమై పూంజేరి వద్ద ముగుస్తుంది. ప్రతిపాదిత రహదారి నాలుగు, లేదా ఆరు వరుసలుగా ఉంటుంది. ప్రస్తుత మార్గాన్ని విస్తరించడానికి స్థానికుల వ్యతిరేకత దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను ఎంచుకునే అవకాశం ఉంది. పరిపాలనా ఆమోదం తర్వాత భూసేకరణ పనులు ప్రారంభమవుతాయని ఓ అధికారి తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లో విదేశీ భాషల బోధన

❖ విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందేందుకు ఉపయుక్తం ❖ వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు పెంచాలనే లక్ష్యంతో డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(డీఓటీఈ) త్వరలో జర్మనీ, జపనీస్ సహా పలు విదేశీ భాషలు నేర్పించేందుకు చర్యలు చేపట్టనుంది. ఇందుకుగాను సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుగుతున్నాయని డీవోటీఈ కమిషనర్ జె.ఇన్నోసెంట్ దివ్య పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంపై జపాన్ కాన్సులేట్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని, జర్మనీ భాష శిక్షణకు అయ్యే ఖర్చు కాస్త ఎక్కువగా ఉందని, దానిపై చర్చలు జరుగుతున్నాయని ఆమె చెప్పారు. పాలిటెక్నిక్ కళాశాలల నుంచి నైపుణ్యం కలిగిన వారిని నియమించుకోవడానికి జర్మనీలోని వివిధ కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇటీవల జర్మనీలోని సాక్సోనీ రాష్ట్రం కూడా నైపుణ్యం కలిగిన, ప్రతిభతో కూడిన బృందాన్ని నియమించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఓ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడానికి ముందుకొచ్చిందని వివరించారు.

అధునాతన ప్రయోగశాలలు

స్థాయిని పెంచిన పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇండస్ట్రీ 5.0 టెక్నాలజీలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఆటోమేషన్, రోబోటిక్స్ ల్యాబ్‌లు, ఈవీ, బ్యాటరీ టెక్నాలజీ కేంద్రాలు, సీఎన్‌సీ ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వర్క్‌షాప్‌లతో కూడిన అధునాతన ప్రయోగశాలలు ఉంటాయని డీఓటీఈ అధికారులు చెప్పారు. అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగానికి అనుగుణంగా బోధన అందించేందుకు అధ్యాపకులు కూడా ఇంటెన్సివ్ అప్‌స్కిల్లింగ్ శిక్షణ పొందుతారని, భాషా శిక్షణ ఈ సాంకేతిక అనుభవాన్ని పూర్తి చేస్తుందని వివరిస్తున్నారు. విదేశీ సంస్థల్లో చాలా వరకు ఆటోమోటివ్, మెకట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో నైపుణ్యంతో కూడిన వారికి ఉద్యోగావకాశాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు డిప్లొమా చదివే సమయంలో విదేశీ భాషను నేర్పించేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు.

టాటా టెక్నాలజీస్ సహకారంతో..

టాటా టెక్నాలజీస్ సహకారంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 44 పాలిటెక్నిక్ కళాశాలల్లో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ)లుగా స్థాయిని పెంచుతున్న సమయంలో విదేశీ భాష చర్చకు వచ్చిందని, పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న ల్యాబ్‌లతో పాటు అంతర్జాతీయ భాషా నైపుణ్యాలను తెలుసుకోవడం వల్ల ఉద్యోగావకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని, డిప్లొమా చదివిన ఎక్కువ మంది విద్యార్థులకు కూడా అవకాశాలు కలుగుతాయని చెబుతున్నారు. ప్రాజెక్టు వ్యయం రూ.2,430 కోట్లని, రాష్ట్ర ప్రభుత్వం రూ.430 కోట్లు, టాటా టెక్నాలజీస్ దాదాపు రూ.2,000 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 2.24 కోట్ల తాటి విత్తనాలు నాటిన వాలంటీర్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: గ్రీన్ తమిళనాడు ఉద్యమం ద్వారా రూ.2.24 కోట్ల తాటి విత్తనాలు నాటినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడానికి 2022లో గ్రీన్ తమిళనాడు ఉద్యమాన్ని ప్రారంభించారు. అడవుల్లోనే కాకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో మొక్కలు నాటి పెంచేందుకు చర్యలు చేపట్టారు. దీని గురించి అటవీశాఖ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 5.19 కోట్ల తాటిచెట్లు ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఉన్న తాటిచెట్ల సంఖ్యలో 50శాతం తమిళనాడులోనే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రీన్ తమిళనాడు ఉద్యమం ద్వారా 2.24 కోట్ల తాటి విత్తనాలను 16 వేల మంది వాలంటీర్ల ద్వారా నాటించినట్లు తెలిపారు. పెరంబలూరు, తిరుచ్చి, పుదుక్కోట్టై, అరియలూరు, తిరుప్పత్తూరు, శివగంగై, ఈరోడు, సేలం, నాగపట్టిణం జిల్లాల్లో అత్యధికంగా నాటారని, ఆయా ప్రాంతాల్లో జీయో ట్యాగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసులో ముగ్గురికి 17 వరకు జ్యుడిషియల్ కస్టడీ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో కళాశాల విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసులో అరెస్టైన ముగ్గురికి జ్యుడిషియల్ కస్టడీని 17వరకు పొడిగించారు. ఈ కేసులో సతీశ్, కాళీశ్వరన్, తవశిని అరెస్టు చేయగా నవంబరు 27న ఒకరోజు కస్టడీకి తీసుకుని పోలీసులు విచారణ చేశారు. ముగ్గురిపై కిడ్నాప్, నగల దోపిడీ, సామూహిక అత్యాచారం, కలిసి నేర కార్యకలాపాలకు పాల్పడటం వంటి కేసులు కూడా నమోదయ్యాయి. వాటిని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి ముగ్గురి జ్యుడిషియల్ కస్టడీని డిసెంబరు 17 వరకు పొడిగించారు.

రూ.1,316 కోట్ల విలువైన పళని ఆలయ ఆస్తులు స్వాధీనం



ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గత మూడున్నరేళ్లలో ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న పళని దండాయుధపాణి ఆలయానికి చెందిన రూ.1,316కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. చాలాఏళ్లుగా ఆలయానికి చెందిన భూములు, భవనాలు ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణల్లో ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకునేందుకు దేవస్థానం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా గత రెండేళ్లలో 2.4కి.మీ పొడవైన గిరివలం మార్గంలో అక్రమ దుకాణాలు, నివాసాలు, భవనాలను తొలగించడం ద్వారా రూ.156కోట్ల విలువైన 329 ఆస్తులను తిరిగి పొందారు. ఇదిలా ఉండగా దిండుక్కల్, తేని, కోయంబత్తూర్, తిరుప్పూర్, కరూర్ జిల్లాల్లో ఏళ్లుగా ఆక్రమణల్లో ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నారు. అందులో భాగంగా 2022 మే 9 నుంచి ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు 137.95 ఎకరాల భూములు, 8.25లక్షల చదరపు అడుగుల స్థలాలు, 86,943 చదరపు అడుగుల భవనాలను 467 మంది ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.1,316 కోట్లని పళని ఆలయ జాయింట్ కమిషనర్ మారిముత్తు తెలిపారు.

సైనిక అమరులకు నివాళి

అంజలి ఘటిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ వి.శ్రీహరి

వడపళని, న్యూస్‌టుడే: భారత నౌకాదళ దినాన్ని పురస్కరించుకుని గురువారం రాజాజీ రోడ్డులోని యుద్ధ స్మారక చిహ్నం వద్ద నావికా దళ అధికారులు పుష్పవల యాలు ఉంచి నివాళులర్పించారు. 1971 భారత్-పాకిస్థాన్ యుద్ధంలో భారత నావికాదళం పాకిస్థాన్‌లోని కరాచీ ఓడరేవుపై దాడి జరిపి నౌకలను ధ్వంసం చేసింది. ఈ సందర్భంగా నేవీ వార్ మెమోరియల్ వద్ద గురువారం దక్షిణ భారత్ కమాండ్ కమాండర్, లెఫ్టినెంట్ జనరల్ వి.శ్రీహరి నివాళులర్పించారు. సైనిక అమరుల కుటుంబ సభ్యులు, మాజీ నావికాదళ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్ష బాధితులకు ఆహారం పంపిణీ

అన్నం వడ్డిస్తున్న మంత్రి నాజర్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు తిరువళ్లూరు జిల్లా ఆవడి కార్పొరేషన్ పరిధిలోని తిరుముల్లైవాయల్ షికారీల కాలనీలో 120 ఇళ్లు కూలాయి. బాధితులకు అక్కడి ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించారు. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్ర మంత్రి నాజర్ బాధితులను పరామర్శించారు. వారికి ఆహారం, దుస్తులు, దుప్పట్లు అందజేశారు. వెంట జిల్లా కలెక్టర్ ప్రతాప్, మేయర్ ఉదయకుమార్, ఉపమేయర్ సూర్యకుమార్, కమిషనర్ శరణ్య ఉన్నారు.

వేల ఏళ్లనాటి చేప శిలాజం గుర్తింపు

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా ఒట్టపిడారం సమీపం పట్టినమరుదూర్ గ్రామంలో పురావస్తు పరిశోధనలు జరుగుతున్నాయి. అందులో భాగంగా పురాతన కుండల శకలాలు, వేల సంవత్సరాలుగా పాతిపెట్టిన స్థితిలో ఉన్న కళాఖండాలు మొదలైనవి గుర్తించారు. ఆ విధంగా లభించిన వస్తువుల్లో రాయి లాంటి వస్తువు ఉంది. మొదట దాన్ని పురావస్తు శాస్త్రవేత్తలు రాయిగానే భావించారు. అనంతరం దానిని పరిశీలించగా అది చేప శిలాజం అని తెలిసింది. దీని గురించి పురావస్తు శాస్త్రవేత్త రాజేష్ సెల్వరది మాట్లాడుతూ... అనుమానంతో రాయిని స్కాన్ చేయగా అందులో కొన్ని అవశేషాలు ఉన్నాయని, అనంతరం పరిశోధించగా అది ఓ చేప శిలాజమని తెలిసిందన్నారు. వేల సంవత్సరాల క్రితం జీవించిన చేప అయి ఉంటుందని, తదుపరి పరిశోధన కోసం దానిని నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌స్టిట్యూట్‌కి పంపినట్లు తెలిపారు.

తిరువణ్ణామలైలో ప్రేమలత కారును అడ్డుకున్న పోలీసులు

తిరువణ్ణామలై: తిరువణ్ణామలైలో మహాదీపం వెలిగించిన ఓఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ బుధవారం రాత్రి కారులో వెళ్లారు. ఆమె వెంట ఆ పార్టీ రుడు షణ్ముఖపాండియన్ కూడా ఉన్నారు. పోలూరురోడ్డులో అన్నా ఆర్చి వద్ద పోలీసులు ఆమె కారును అడ్డుకున్నారు. అడ్డుగా బారికేడ్లు పెట్టారు. స్థానిక డీఎండీకే కార్యకర్తలు వచ్చి పోలీసులతో వాగ్వాదం చేశారు. కాసేపటి తర్వాత అనుమతించారు.

కోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన ప్రభుత్వం

నయినార్ నాగేంద్రన్

టీనగర్, న్యూస్‌టుడే: తిరుప్పరకుండ్రం కొండపై దీపం వెలిగించే వ్యవహారంలో ప్రభుత్వం కోర్టు ఆదేశాలు ఉల్లంఘించిందని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తన 'ఎక్స్' పేజీలో ఆరోపించారు. హిందువుల సాంస్కృతిక హక్కులను అణచివేయాలని చూస్తున్న డీఎంకే ప్రభుత్వం పతనమవుతుందన్నారు. దీపం స్తంభంపై దీపం వెలిగించాలని న్యాయస్థానం ఆదేశించినా పట్టించుకోకుండా అక్కడ గుమికూడిన మురుగన్ భక్తులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. డీఎంకేను త్వరలో ప్రజలు తరిమికొడతారని పేర్కొన్నారు.

సనాతన ధర్మంపై విద్వేషం: అన్నామలై

టీనగర్: తిరుప్పరకుండ్రం వివాదం డీఎంకే ప్రభుత్వానికి సనాతన ధర్మంపై ఉన్న విద్వేషాన్ని వెల్లడిస్తోందని అన్నామలై తన 'ఎక్స్' పేజీలో తెలిపారు. ఇది ప్రజల విశ్వాసంపై దాడిగా అభివర్ణించారు.

గ్రీన్ ఫీల్డ్ టెర్మినల్‌కు బయలుదేరిన రైలుకు జెండా ఊపుతున్న విపిన్‌కుమార్. చిత్రంలో శైలేంద్ర సింగ్ తదితరులు

రెండో కార్గో టెర్మినల్ ప్రారంభం

వడపళని, న్యూస్‌టుడే: దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ పొన్నేరి సమీపం అనుపంపట్టు గ్రామంలో బుధవారం రెండో కార్గో టెర్మినల్ 'గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్(జీసీటీ)'ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సికాల్ మల్టీమోడల్ అండ్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్ (పొన్నేరి)కి చెందిన 45 బీఎల్‌సీపీ వ్యాగన్ల ద్వారా 1,389 కిలోమీటర్ల దూరంలో ఉన్న సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని గ్రీన్ ఫీల్డ్ ప్రయివేట్ ప్రయివేట్ టెర్మినల్‌కు సరకు రవాణా చేశారు. ఈ వ్యాగన్లున్న రైలుకు దక్షిణ రైల్వే అదనపు జనరల్ మేనేజరు విపిన్ కుమార్ జెండా ఊపారు. ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజరు జె.వినయన్, చెన్నై డివిజన్ డీఆర్ఎం శైలేంద్ర సింగ్, చీఫ్ ఫ్రయిట్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజరు ఎస్.మురుగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మతం పేరుతో రాజకీయాలు

విలేకర్లతో మాట్లాడుతున్న తిరుమా

సైదాపేట, న్యూస్‌టుడే: తిరుప్పరగుండ్రం వ్యవహారంలో మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి చర్యలు వేదన కలిగించటంతో పాటు ఖండించదగినవని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ తెలిపారు. చెన్నై విమానాశ్రయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తమిళనాడులో మతం పేరుతో రాజకీయాలు చేసేందుకు ఆర్‌ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు యత్నిస్తున్నాయని ఆరోపించారు. తమిళనాడు పోలీసుశాఖకు, కేంద్ర పోలీసుదళానికి మధ్య గొడవపెట్టేలా న్యాయమూర్తి తీర్పు ఉందన్నారు.

పలు రైళ్ల సేవల్లో మార్పులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మూరు రైల్వే స్టేషనులో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల కారణంగా పలు ప్రత్యేక రైళ్లను తాత్కాలికంగా దారి మళ్లించినట్టు దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.

● **09420** తిరుచ్చిరాపల్లి-అహ్మదాబాద్ 7, 14 తేదీల్లో 05.45కు బయదేరే రైలు వేలూరు కంటోన్మెంట్, కాట్పాడి, మేల్‌పాక్కం, తిరుత్తణి, రేణిగుంట మీదుగా వెళ్తుంది. చెంగల్పట్టు, తాంబరం, చెన్నై ఎగ్మూరు, పెరంబూరు, అరక్కోణం స్టేషన్లలో ఆగదు. ప్రయాణికుల సౌకర్యార్థం తిరుత్తణి 15.15కు చేరుకుని అయిదు నిమిషాలపాటు ఆగుతుంది. ● **09419** అహ్మదాబాద్-తిరుచ్చిరాపల్లి 11వ తేదీ 09.30 నడిచే రైలు రేణిగుంట, తిరుత్తణి, మేల్‌పాక్కం, కాట్పాడి, వేలూర్ కంటోన్మెంట్ మీదుగా నడుస్తుంది. అరక్కోణం, పెరంబూరు, చెన్నై ఎగ్మూరు, తాంబరం మార్గంగా వెళ్లదు. తిరుత్తణికి 13.00కి చేరుకుని అయిదు నిమిషాలపాటు నిలుస్తుంది.

● **తాత్కాలిక టెర్మినల్ మార్పు... 16866** తంజావూరు-ఎగ్మూరు 5 నుంచి 14 వరకు తాంబరానికి 03.45కి వస్తుంది. ● **20636** కొల్లం-ఎగ్మూరు 5 నుంచి 14 వరకు తాంబరానికి 05.20కి వచ్చి చేరుతుంది. ● **22662** రామేశ్వరం-ఎగ్మూరు 5 నుంచి 14 వరకు తాంబరానికి 06.35కి వస్తుంది. ● **16752** రామేశ్వరం-ఎగ్మూరు 5 నుంచి 14వరకు తాంబరానికి 23.00 గంటలకు వచ్చి చేరుతుంది. ● **20635** ఎగ్మూరు-కొల్లం 6 నుంచి 15 వరకు తాంబరంలో 20.20కి బయలుదేరుతుంది. ● **22661** ఎగ్మూరు-రామేశ్వరం 6 నుంచి 15 వరకు తాంబరంలో 18.20కి నడుస్తుంది. ● **16751** ఎగ్మూరు-రామేశ్వరం 6 నుంచి 15వరకు తాంబరంలో 19.42కి బయలుదేరుతుంది. ● **22158** ఎగ్మూరు-ముంబయి సీఎస్టీ ఎక్స్‌ప్రెస్ 6 నుంచి 15వ తేదీ వరకు చెన్నై బీచ్ నుంచి 06.45 గంటలకు బయలుదేరుతుంది.

వర్షాకాలంలో తగ్గిన అంటువ్యాధుల వ్యాప్తి

కొలనును పరిశీలిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వర్షాకాలంలో అంటువ్యాధుల వ్యాప్తి పెద్దగా లేదని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై గిండి రేస్‌కోర్స్ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన నాలుగు కొలనులు భారీవర్షాలకు నిండాయి. గురువారం వాటిని మా.సుబ్రమణియన్ పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సైదాపేట, గిండి, మడువిన్‌కరై, వేళచ్చేరి వంటి పలు ప్రాంతాలలో 5 లక్షలమంది ప్రజల భయాన్ని పోగొట్టేవిధంగా ఈ నీటివనరులు సృష్టించినట్లు తెలిపారు. గిండి రేస్‌కోర్స్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆరు కొలనుల ద్వారా సుమారు 24 కోట్ల లీటర్ల నీటిని సేకరించడమే కాకుండా వేళచ్చేరి, మడువిన్‌కరై, గిండి తదితర ప్రాంతాలలో వరదను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈనెల 1 నుంచి ఇప్పటివరకు చెన్నై వ్యాప్తంగా 25 సెం.మీ వర్షపాతం నమోదైందన్నారు. వేళచ్చేరి, గిండి తదితర ప్రాంతాలలో రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా గత నెల 16వ తేదీ నుంచి 59వేల ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. చెన్నై, కోవై, తంజావూర్, కడలూర్, మదురై, వేలూర్ జిల్లాల్లో డెంగీ ప్రభావం పెరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 100 నుంచి 120మంది బాధితులవుతున్నారని తెలిపారు. డెంగీ ప్రభావం ఉన్న జిల్లాల్లో అదనంగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

జయలలిత ఆదాయపుపన్ను బకాయిలు వాయిదాలుగా చెల్లిస్తున్నాం

హైకోర్టులో తెలిపిన వారసుడు

ప్యారిస్, న్యూస్‌టుడే: జయలలిత ఆదాయపుపన్ను బకాయిలను వాయిదా పద్ధతిలో చెల్లించడం ప్రారంభించినట్లు హైకోర్టులో ఆమె వారసుడు జె.దీపక్ తరఫున వివరణ ఇచ్చారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత చట్టపరమైన వారసులుగా ఆమె అన్న కుమార్తె జె.దీప, కుమారుడు జె.దీపక్‌లు ఉన్నారు. జయలలిత ఆదాయపు పన్ను బకాయిలు రూ.36.56 కోట్లు ఏడు రోజుల్లో చెల్లించాలని ఆదాయపు పన్ను శాఖ వారిద్దరికీ జులై 23న నోటీసులు పంపింది. నోటీసులకు వ్యతిరేకంగా జె.దీప దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో బకాయిలను రూ.13.69 కోట్లకు తగ్గించి కొత్త నోటీసు పంపినట్లు ఆదాయపుపన్ను శాఖ తెలిపింది. అనంతరం హైకోర్టు జె.దీప దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కొత్తగా పంపిన నోటీసులకు వ్యతిరేకంగా జె.దీప మళ్లీ కేసు వేశారు. విచారణ సమయంలో జయలలిత మరో వారసుడు జె.దీపక్‌ను కేసులో చేర్చాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసు బుధవారం మళ్లీ విచారణకు వచ్చింది. జె.దీపక్ తరఫున రూ.13.69 కోట్లను వాయిదా పద్ధతిలో కూడా చెల్లించవచ్చని ఆదాయపుపన్ను శాఖ నోటీసులు పంపిందని తెలిపారు. ఆ ప్రకారం అక్టోబరు, నవంబరు నెలలకు వాయిదా చెల్లించినట్లు, మిగిలిన మొత్తాన్ని కూడా చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

సెంగోట్టైయన్ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు

ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: సెంగోట్టైయన్ తమను విడిచి వెళ్లారని, కావున ఆయన గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం తెలిపారు. మంగళవారం దిల్లీ వెళ్లిన ఓపీఎస్ అక్కడ అమిత్‌షా తదితర భాజపా నేతలను కలిశారు. బుధవారం సాయంత్రం చెన్నై చేరుకున్న ఆయన అమిత్‌షాతో భేటీ గురించి మాట్లాడుతూ... రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి అమిత్‌షాతో చర్చించినట్లు తెలిపారు. సెంగోట్టైయన్ తమను వదిలి వెళ్లారని, కావున ఆయన గురించి మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు.

విజయ్ రోడ్‌షోకు అనుమతివ్వండి


సీఎం రంగసామికి వినతి అందిస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే శివ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: విజయ్ రోడ్‌షోకు అనుమతివ్వాలని సీఎం రంగసామి మద్దతుదారుడు, తిరునల్లారు స్వతంత్ర ఎమ్మెల్యే పీఆర్ శివ తెలిపారు. విజయ్ రోడ్‌షోతో ఎలాంటి నష్టం రాదన్నారు. భయంతోనే అనుమతివ్వడంలేదని తెలిపారు. బహిరంగసభ పెడితేనే నష్టం జరుగుతుందన్నారు. ఆయన గురువారం ముఖ్యమంత్రి రంగసామిని కలిసి వినతి అందించారు. భారీవర్షాలకు కారైక్కాల్‌లో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రేషన్‌కార్డుదారులకు రూ.10వేలు ప్రకటించాలన్నారు. పొలాల్లో పంటలు నీట మునిగాయని, రైతులను ఆదుకోవాలని కోరారు.

బహిరంగసభకు వినతిపత్రం..

ఆర్కేనగర్: విజయ్ రోడ్‌షోకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో 9న పుదుచ్చేరిలో బహిరంగసభకు అనుమతి కోరుతూ ఎస్పీ కలైవానన్‌కు టీవీకే తరఫున గురువారం వినతిపత్రం అందించారు. ఉప్పలం హార్బర్ మైదానంలో బహిరంగసభకు ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల్లోపు సమయం కేటాయించాలని కోరారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362.

ప్రేమ వివాహాలు చేసుకోవడం కష్టం

ఉదయనిధి స్టాలిన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రేమ వివాహాలు చేసుకోవడం కష్టమని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు. విరుదునగర్ జిల్లా శివకాశి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సంగీత ఇంట్లో బుధవారం రాత్రి జరిగిన వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెన్నై మొదలైన జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని, కచ్చితంగా ఈ వివాహంలో పాల్గొనాలని వచ్చినట్లు తెలిపారు. ఇక్కడికి వచ్చిన తర్వాతనే ఇది ప్రేమ వివాహమని తెలిసిందన్నారు. అందరూ ప్రేమ పెళ్లి చేసుకోవాలనుకుంటారని, కానీ అది కష్టమని చెప్పారు. మొదట ఇద్దరూ ప్రేమను వ్యక్తం చేయాలని, తర్వాత ఒకరికొకరు ఇష్టపడాలని, అనంతరం తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు. ఆ తర్వాత బంధువులు వస్తారని, పలుచోట్ల సమస్యలు వస్తాయని, ఆపేయాలని చూస్తారన్నారు. అవన్నీ దాటి నేడు ఇక్కడ ప్రేమ వివాహం జరుగుతుందని, వధూవరులకు ప్రత్యేక శుభాకాంక్షలు అని చెప్పారు.

పీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం తగదు

✦ ఎన్నికల సంఘానికి దిల్లీ హైకోర్టు హెచ్చరిక
✦ సివిల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

సైదాపేట, న్యూస్‌టుడే: అన్బుమణి, ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన దిల్లీ హైకోర్టు.. గుర్తింపులేని రాజకీయపార్టీల అంతర్గత వ్యవహారాల్లో ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోకూడదని ఆదేశించింది. పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి మధ్య కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్న సంగతి తెలిసిందే. పీఎంకే తమదంటే.. తమదని తండ్రీకొడుకులు పోట్లాడుతున్నారు.

ఒక వర్గం అభిప్రాయం తీసుకోకూడదు

ఇదిలా ఉండగా 2026 ఆగస్టు వరకు అన్బుమణే పీఎంకే అధ్యక్షుడని ఎన్నికల కమిషన్ ఇటీవల పేర్కొంది. ఇందుకు సంబంధించిన లేఖను కూడా రామదాస్ వర్గానికి పంపింది. దీంతో ఎన్నికల కమిషన్, అన్బుమణికి వ్యతిరేకంగా రామదాస్ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు గురువారం విచారణకు రాగా.. తమ వద్ద ఉన్న పత్రాల ప్రకారం అన్బుమణి అధ్యక్షుడని చెప్పామని, పార్టీకి హక్కు కోరితే రామదాస్ వర్గం తగిన పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ తెలిపింది. అలాగే రెండువైపులా సమస్యాత్మకంగా ఉంటే ఏ, బీ ఫారాల్లో రెండు వర్గాలు సంతకం చేసే హక్కుతో పాటు మామిడి పండు గుర్తును స్తంభింపజేస్తామని పేర్కొంది. అందుకు న్యాయమూర్తి. . గుర్తింపులేని రాజకీయపార్టీ హక్కు కోరే వ్యవహారంలో ఓ వర్గం అభిప్రాయాన్ని తీసుకుని ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవటం కుదరదని స్పష్టం చేశారు. అలాగే గుర్తింపులేని పార్టీల అంతర్గత వ్యవహారంలో ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోకూడదని ఆదేశించింది. పీఎంకేపై హక్కు కోరే వ్యవహారంలో సివిల్ కోర్టును ఆశ్రయించాలని పేర్కొంటూ కేసును ముగించింది.

పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ ● అన్బుమణి రామదాస్

జంతర్ మంతర్ వద్ద 'అయ్యా' వర్గం ఆందోళన

ఈ నేపథ్యంలో అన్బుమణి, ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా దిల్లీ జంతర్‌మంతర్‌లో రామదాస్ వర్గం ఆందోళనకు దిగింది. ఇందులో సీనియర్ నేత జీకే మణి, ఎమ్మెల్యే అరుళ్ తదితర పలువురు నిర్వాహకులు పాల్గొన్నారు. జీకే మణి మాట్లాడుతూ... అన్బుమణి అధ్యక్షుడని చెప్పి నకిలీ పత్రాలు ఇవ్వడం చెల్లదని, దాన్ని రద్దు చేస్తున్నట్లు దిల్లీ కోర్టు తెలిపిందన్నారు. ఇది రామదాస్‌కు, పీఎంకేకు దక్కిన అతిపెద్ద విజయమని చెప్పారు. కోర్టు ఉత్తర్వు ప్రకారం పీఎంకే అధ్యక్షుడినని అన్బుమణి చెప్పలేరని, మామిడి పండు గుర్తు కూడా వారిది కాదని తెలిపారు.

అధ్యక్షుడిని నేనే

దిల్లీ హైకోర్టు తీర్పు నేపథ్యంలో పీఎంకే అధ్యక్షుడిగా తానే కొనసాగుతానని అన్బుమణి తెలిపారు. విళుప్పురం జిల్లా దిండివనంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ విధానాల ప్రకారం ఆగస్టు వరకు తానే అధ్యక్షుడినని ఎన్నికల కమిషన్ తెలిపిందన్నారు. దీన్ని విచారించిన దిల్లీ హైకోర్టు.. సివిల్ కోర్టును ఆశ్రయించాలని సూచించిందని తెలిపారు. కావున ఎన్నికల కమిషన్, దిల్లీ హైకోర్టు అనుమతి ప్రకారం వచ్చే ఏడాది ఆగస్టు వరకు తానే అధ్యక్షుడినని తెలిపారు. మామిడి పండు గుర్తు కూడా తమవద్దే ఉందన్నారు.

(c) eenadu

ఏవీఎం శరవణన్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న విశాల్ ● వైగో ● కవి, రచయిత వైరముత్తు ● నటులు శివకుమార్, సూర్య

ఏవీఎం శరవణన్‌కు ప్రముఖుల నివాళి

చెన్నై, న్యూస్‌టుడే: ఏవీఎం ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ నిర్మాత ఏవీఎం శరవణన్ కన్నుమూసిన నేపథ్యంలో ఆయన భౌతికకాయానికి రాజకీయ, సినీ రంగ ప్రముఖులు పలువురు నివాళులర్పించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన 'ఎక్స్' పేజీలో.. . ఏవీఎం శరవణన్ మృతివార్త దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. తమిళ చిత్రపరిశ్రమ మార్గాన్ని నిర్దేశించడంలో ఆయన పోషించిన పాత్ర కీలకమని తెలిపారు. ఏవీఎం సంస్థ మార్గాన్ని నిర్ణయించడంలోనూ ఆయన పాత్ర శ్లాఘనీయమని పేర్కొన్నారు. ఏవీఎం సంస్థకు, ద్రావిడ ఉద్యమ చలనచిత్ర ప్రస్థానానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు.

తమిళ చిత్రపరిశ్రమకు తీరని నష్టం

శరవణన్ తన తండ్రి బాటలో పయనించి ఏవీఎం సంస్థను ఉత్తమంగా ముందుకు నడిపించారు. భారతీయ చిత్రపరిశ్రమ ఆశ్చర్యపడేలా మరుపురాని పలు అద్భుతమైన చిత్రాలు నిర్మించారు. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ, నిజాయతీ, వృత్తిపై భక్తికి ఆయన నిదర్శనం. ఆయన మృతి తమిళ చిత్రపరిశ్రమకు తీరని నష్టం.

- సామినాథన్, సమాచారశాఖ మంత్రి

● దర్శకుడు ఎస్ఏ చంద్రశేఖర్ ● దర్శకుడు మణిరత్నం ● భౌతికకాయాన్ని అంత్యక్రియలకు తీసుకెళుతున్న దృశ్యం

ఆ కోరిక సాధ్యపడలేదు

మహనీయుడు, జెంటిల్‌మెన్ వంటి మాటలకు శరవణన్ నిలువెత్తు నిదర్శనం. ఆయన ధరించే దుస్తులలాగానే ఆయన మనసు కూడా తెల్లగానే ఉంటుంది. సినిమాను ప్రాణంగా ప్రేమించారు. 10 నిమిషాలు మాట్లాడినా 10సార్లు 'అప్పచ్చి.. అప్పచ్చి' అంటూ తన తండ్రిని గుర్తు చేసుకునేవారు. నాపై ఎక్కువ ప్రేమను కలిగి ఉండేవారు. శ్రేయోభిలాషి, నా కష్టకాలాల్లో అండగా నిలిచారు. ఏవీఎం నిర్మాణంలో 9 చిత్రాల్లో నటించగా అవన్నీ మెగా హిట్టయ్యాయి. దానికి ముఖ్యకారణం శరవణన్. ఆయన నిర్మించిన భారీ చిత్రాల్లో 80లలో 'మురట్టుకాళై', 2000లలో 'శివాజీ' ఉన్నాయి. 2020లో నాతో ఓ చిత్రాన్ని నిర్మించాలని భావించి దాని గురించి చర్చించారు. చివరకు అది సాధ్యం కాలేదు. **- నటుడు రజనీకాంత్**

నాగరికత వికాసంలో జ్ఞాన ప్రసారం కీలకం

మద్రాసు వర్సిటీలో ధర్మనిధి ఉపన్యాసాలు ప్రారంభం



ధర్మనిధి ఉపన్యాస సంచికను ఆవిష్కరిస్తున్న బాలాంత్రపు శ్రీమతి రామనాథ్, వైవీ హరికృష్ణ, గుడిమెట్ల చెన్నయ్య, ఆచార్య ఎల్బీ శంకరరావు

టీనగర్, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల ధర్మనిధి ఉపన్యాసాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య విస్తాలి శంకరరావు మాట్లాడుతూ ఒక్కొక్క ధర్మనిధి ఉపన్యాసం ఒక్కో విశిష్ట అంశాన్ని కలిగి ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన గోపురం సంస్థ అధినేత వైవీ హరికృష్ణ ధర్మనిధి ఉపన్యాస ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. ప్రత్యేక అతిథులు బాలాంత్రపు శ్రీమతి రామనాథ్, ఆత్మీయ అతిథి గుడిమెట్ల చెన్నయ్య తెలుగు శాఖ సేవలను అభినందించారు. ప్రారంభోపన్యాసం చేసిన ఆచార్య ఎల్బీ శంకరరావు ధర్మనిధి ఉపన్యాసాల ఆవశ్యకతను, ప్రత్యేకతను వివరించారు. ఆచార్యులు పాండురంగం కాళియప్ప, పెద్దిశ నరేష్ తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు గురువారం ఆచార్య గండం అప్పారావు ధర్మనిధి ఉపన్యాసంలో భాగంగా మద్రాసు విశ్వవిద్యాలయం మలయాళ శాఖాధ్యక్షుడు ఆచార్య పి.ఎం.గిరీష్ మలయాళ సాహిత్యంలో మానవతావాద విలువలు విశిష్టం. రెండో సమావేశంలో ఆచార్యుల ప్రశాంతరావు స్మారక ధర్మనిధి ఉపన్యాసంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు మహత్యకావ్యాలు-సామాజిక సందేశం అనే అంశంపై ప్రసంగించారు. ఆచార్య మురుమూరి ధర్మనిధి ఉపన్యాసంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆచార్యులు గంపా వెంకటరామయ్య ప్రసంగిస్తూ మానవ నాగరికత వికాసంలో జ్ఞాన ప్రసారం కీలకమన్నారు. ధర్మనిధి ఉపన్యాసాలు శుక్రవారం కూడా కొనసాగనున్నాయి. ఉదయం ఆర్ చంద్రారెడ్డి స్మారక ధర్మనిధి ఉపన్యాసం, మధ్యాహ్నం ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య జీవీఎస్ఆర్ కృష్ణమూర్తి ధర్మనిధి ఉపన్యాసాలు జరుగనున్నాయి.

బంగారు వృషభ వాహనంపై ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి ● కామధేనువుపై పరాశక్తి అమ్మవారు

వైభవంగా చంద్రశేఖరుని వృషభ వాహన సేవ

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న కార్తిక మహా దీపోత్సవాల్లో భాగంగా పదో రోజైన బుధవారం సాయంత్రం 6 గంటలకు కొండపై మహాదీపం వెలిగించారు. అనంతరం రాత్రి పంచమూర్తులైన వినాయకుడిని మూషిక వాహనంపై, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని నెమలి వాహనంపై, ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామిని బంగారు వృషభ వాహనంపై, పరాశక్తి అమ్మవారిని కామధేనువుపై, చండికేశ్వరుని నంది వాహనంపై కొలువుదీర్చి ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. ఇంతటితో కార్తిక మహా దీపోత్సవాలు ముగిసినా ఆలయంలో మరో నాలుగు రోజులపాటు ఉత్సవాలు జరుగనున్నాయి. ఆ మేరకు గురువారం రాత్రి 9 గంటలకు ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామికి అయ్యన్ కోనేరులో తెప్పోత్సవం నిర్వహించారు.

వల్లకోట మురుగన్ ఆలయంలో కార్తిక దీపోత్సవం

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్ సమీపంలోని వల్లకోట మురుగన్ ఆలయంలో బుధవారం కార్తిక దీపోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున మూలవిరాట్టు, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, ఆరాధనలు చేశారు. సాయంత్రం 6.30 గంటలకు గిరిప్రాకారానికి కార్తిక దీపోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సెమలి మండపంలో శ్రీ వల్లీ దేవసేన సమేత స్వామివారి చిత్రపటానికి పూజలు నిర్వహించిన అర్చకులు రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో సొక్కబానం వెలిగించారు. తదుపరి కార్తిక దీపాన్ని వెలిగించారు.

నేడు వరదరాజ పెరుమాళ్ క్షేత్రంలో...

కాంచీపురం: కాంచీపురంలోని ప్రసిద్ధ వరదరాజ పెరుమాళ్ ఆలయంలో శుక్రవారం విష్ణు కార్తిక సందర్భంగా సాయంత్రం 6 గంటలకు సొక్కబానం వెలిగిస్తారు. ఈ సందర్భంగా అద్దాల గది నుంచి శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. తరువాత ఉత్సవరు ఊరేగింపు ఉంటుంది. రాత్రి 8.30గంటలకు తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 9.30 గంటలకు మూలవిరాట్టుకు తైలకాప్పు నిర్వహించి 10 గంటలకు తిరువారాధన నిర్వహిస్తారు.

దీపాన్ని తీసుకొస్తున్న అర్చకులు ● సొక్కబానం వెలిగిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఉద్యోగుల రాస్తారోకో

ఆర్కేనగర్: తిరుప్పూర్‌లో నిరసనకారులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

వేలూరు, న్యూస్‌టుడే: పలు డిమాండ్ల సాధనకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (జాక్టోజియో) తరపున గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, రాస్తారోకోలు జరిగాయి. అందులో భాగంగా వేలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సంఘ జిల్లా అధ్యక్షుడు జోషి నేతృత్వంలో రాస్తారోకో జరిగింది. సంఘ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని, సెలవు దినాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించడాన్ని రద్దు చేయాలని తదితర పలు డిమాండ్ల సాధనకు నినాదాలు చేశారు. పోలీసులు 100 మందికిపైగా ఉద్యోగులను అరెస్టు చేసి కల్యాణ మండపానికి తరలించారు. ☛ **ట్రిప్లికేన్:** అరియలూరు పట్టణంలోని అన్నా విగ్రహం గురువారం జరిగిన ఆందోళనలో పలు డిమాండ్ల సాధనకు నినాదాలు చేశారు. పోలీసులు వంద మందికి పైగా ఉద్యోగులను అరెస్టు చేసి ప్రైవేటు కల్యాణ మండపానికి తరలించారు. ☛ **ఆర్కేనగర్:** తిరుప్పూర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన రాస్తారోకో కారణంగా ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పోలీసులు నిరసనకారులతో చర్చలు జరిపినా ఆందోళన విరమించలేదు. దీంతో 100మందిని అరెస్ట్ చేశారు.

జమ్మూ కశ్మీర్‌లో కాల్పులు

తిరుత్తణికి చెందిన సైనికుడి వీరమరణం

శక్తివేల్(పాతచిత్రం)

తిరుత్తణి, న్యూస్‌టుడే: జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో జరిగిన కాల్పుల్లో తమిళనాడుకు చెందిన యువకుడు వీరమరణం పొందారు. తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణి సమీపంలోని సత్రంజయపురం గ్రామానికి చెందిన శక్తివేల్ (30) 2018 నుంచి కాశ్మీర్‌లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో భద్రతా విధుల్లో ఉన్న శక్తివేల్‌కు ఉగ్రవాదులకు మధ్య భీకరమైన తుపాకీ కాల్పులు జరిగాయి. కాల్పుల్లో బుల్లెట్ గాయమై శక్తివేల్ వీరమరణం పొందారు. ఈ విషయాన్ని భారత సైన్యం తరపున తిరుత్తణి పోలీసుస్టేషన్‌కు, శక్తివేల్ కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

స్వగ్రామానికి భౌతికకాయం.. శక్తివేల్ భౌతికకాయాన్ని కాశ్మీర్‌లోని ఆర్మీ క్యాంపు నుంచి సత్రంజయపురానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. అక్కడ కుటుంబ సభ్యులు, ప్రజలు అంజలి ఘటించిన తర్వాత సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. శక్తివేల్‌కు భార్య దేవశ్రీ(26), కుమార్తె ఆషికా సెర్లిన్(4), కుమారుడు లెనిన్ ఆక్రన్(2) ఉన్నారు.

'ఎస్ఐఆర్' పనులపై సమీక్ష

తిరుత్తణి, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి శాసనసభ నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పనులపై సమీక్ష సమావేశం గురువారం జరిగింది. తిరుత్తణి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో కనిమొళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలువురు పాల్గొని సూచనలు ఇచ్చారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కెనాల్ పునర్నిర్మాణానికి పునాదిరాయి అందజేస్తున్న మంత్రి గాంధీ

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా అరక్కోణం పట్టణం సమీపంలోని కొత్త బస్టాండ్ వద్ద గురువారం ప్రజాపనుల శాఖ తరపున పెరియ ఏరి ఇన్‌ఫ్లో కెనాల్ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర జౌళిశాఖ మంత్రి ఆర్.గాంధీ పనులను ప్రారంభించారు. అదేవిధంగా ఆర్కాడు పంచాయతీ యూనియన్ ముప్పదువెట్టి పంచాయతీలోని యూనియన్ మాధ్యమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన రెండు తరగతి గదులను మంత్రి గాంధీ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రకళ, ఆర్కాడు ఎమ్మెల్యే జేఎల్ ఈశ్వరప్పన్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నాడీఎంకేకు ఆహ్వానం

సైదాపేట, న్యూస్‌టుడే: కులగణనకు డిమాండ్ చేస్తూ 17న చెన్నై ఎగ్మూర్ రాజారత్నం స్టేడియంలో ఆందోళన చేపట్టనున్నట్లు అన్బుమణి రామదాస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆందోళనలో పాల్గొనాలని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామికి అన్బుమణి తరపున ఆహ్వానం అందించింది. పీఎంకే న్యాయవాది బాలు, నిర్వాహకులు లేఖను ఈపీఎస్‌కు అందించారు.

పళనిసామికి పూలబుట్ట అందిస్తున్న పీఎంకే నిర్వాహకులు

క్రీడాకారులకు ఘన స్వాగతం

వేలూరు, న్యూస్‌టుడే: జమ్మూ కశ్మీర్‌లో 42వ నేషనల్ జూనియర్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నవంబరు 26 నుంచి 30వ తేదీ వరకు జరిగాయి. ఇందులో తమిళనాడు తరపున మహిళల జట్టు పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది. అదేవిధంగా పురుషుల జట్టు రజత పతకాన్ని దక్కించుకుంది. అలాగే పలు విభాగాల్లో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించారు. తమిళనాడు జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకుని రైలులో గురువారం రాష్ట్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా క్రీడాకారులకు వానియంబాడి రైల్వే స్టేషన్‌లో ప్రజలు, క్రీడాభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.

గవర్నర్ తీరుకు నిరసనగా ఆందోళన

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తమిళులను ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తున్న గవర్నర్ ఆర్ఎన్.రవి తీరును ఖండిస్తూ గురువారం అరియలూరులోని అన్నా విగ్రహం వద్ద డీఎంకే, కూటమి పార్టీల తరపున ఆందోళన జరిగింది. తమిళనాడు, తమిళ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న గవర్నర్ ఆర్ఎన్.రవి తన తీరు మార్చుకోవాలని, భాజపా కీలుబొమ్మగా వ్యవహరిస్తున్న ఆయన తమిళుల భావాలను అర్థం చేసుకోవాలని నినాదాలు చేశారు.

జయలలిత వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి జయలలిత 9వ వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని అన్నాడీఎంకే కృష్ణగిరి ఈస్ట్ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్యే అశోక్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబరు 5వ తేదీ ఈస్ట్ జిల్లా వ్యాప్తంగా తమతమ ప్రాంతాలలో జయలలిత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని సూచించారు. పార్టీలోని అన్ని విభాగాల నాయకులు పాల్గొనాలని గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

పెరియపాళ్యం: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం సిత్తంబాక్కానికి చెందిన గోవిందస్వామి రైస్ మిల్లు నిర్వహిస్తున్నారు. ఇందులో రెడ్‌హిల్స్ సమీప పాడియనల్లూరుకు చెందిన సతీష్ (38) హమాలీగా పని చేస్తున్నాడు. ఈయన గురువారం కన్వేయర్ బెల్టుపై బస్తాలను లోడ్ చేస్తుండగా పైన వేలాడుతున్న విద్యుత్తు తీగ తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వెంగల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో వృద్ధుడు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం కల్లారుకు చెందిన పన్నీరుసెల్వం (60) మేకల కాపరి. ఈయన గ్రామ పొలిమేరలో గురువారం మేకలు మేపుతూ గమనించకుండా తెగి పడి ఉన్న విద్యుత్తు తీగను తొక్కాడు. విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కవరప్పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు నుంచి అదుపుతప్పి పడి మహిళ...

ఆర్కేనగర్: దిండుక్కల్ నుంచి నత్తం బస్టాండ్‌కు బుధవారం సాయంత్రం ఓ ప్రైవేట్ బస్సు 50మంది ప్రయాణికులతో బయలుదేరింది. వైయాలిపట్టికి చెందిన తంగరాజ్ భార్య అమరావతి(50) గోపాల్‌పట్టి నుంచి నత్తం వెళ్లేందుకు బస్సు ఎక్కారు. కన్వాయ్‌పట్టి వద్ద డ్రైవర్ సడన్‌బ్రేక్ వేయడంతో బస్సు నుంచి అమరావతి మెట్ల మార్గాన కిందపడిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స కోసం మదురై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు కంపెనీ ఉద్యోగి...

రెడ్‌హిల్స్: కాంచీపురం జిల్లా పింజివాక్కానికి చెందిన గోపి(46) తిరువళ్లూరు సమీప మప్పేడులోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈయన ద్విచక్ర వాహనంపై గురువారం తిరువళ్లూరు బయలుదేరాడు. కూవం రోడ్డులో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గోపీని స్థానికులు సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మప్పేడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని పూజారి...

పళ్లిపట్టు: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా నెల్లికుంద్రం నగర్‌కు చెందిన రత్నవేలు(51) ఆలయ పూజారి. ఈయన గురువారం ఆలయానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో వెనుక నుంచి వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రత్నవేలును స్థానికులు చెన్నై రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పొదటూరుపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదంగా మూడు ఏనుగులు...

వేలూరు: వేలూరు జిల్లా పేర్నాంపట్టు సమీపంలోని సరస్సులో ఓ ఏనుగు కళేబరాన్ని స్థానికులు గుర్తించారు. అదేవిధంగా అక్కడి కొండ ప్రాంతంలో మరో రెండు ఏనుగుల కళేబరాలను మేకల కాపరులు గుర్తించారు. సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది గురువారం అక్కడకు చేరుకున్నారు. ఏనుగుల మృతికి కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

అన్నాడీఎంకే నేత దారుణహత్య

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా హోసూర్ సమీపం పేరండపల్లి వద్ద ఉన్న మాదచంద్రం ప్రాంతానికి చెందిన హరీష్(32) అన్నాడీఎంకే కృష్ణగిరి వెస్ట్ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా హోసూర్ బస్తీలో నివాసం ఉంటున్న ఓ అన్నాడీఎంకే ప్రముఖుడి వద్ద కారు డ్రైవరుగా పనిచేస్తున్నారు. ఈయనకు భర్తను విడిచిపెట్టిన 35ఏళ్ల మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆ మహిళ గత ఫిబ్రవరిలో హరీష్ తనను ఇబ్బంది పెడుతున్నాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల దర్యాప్తులో ఆమెకు హరీష్‌తో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మహిళ ఇంటికి వెళ్లిన హరీష్ అక్కడే భోజనం చేసి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరాడు. అతన్ని వెంబడించిన దుండగులు మారుతీ నగర్‌లో అడ్డగించి దారుణంగా హత్య చేశారు. బుధవారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులు తెలియజేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరు భర్త...

ప్యారిస్: భూ వివాదంలో ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరు భర్త హత్యకు గురైన ఘటన తూత్తుకుడిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... తూత్తుకుడి జిల్లా సాత్తాన్‌కుళానికి చెందిన జేమ్స్ సిద్ధర్ సెల్వన్(57) భార్య మెటిల్డా జయరాణి సాత్తాన్‌కుళం పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో జేమ్స్ సిద్ధర్ సెల్వన్ తల్లికి సొంతమైన బుద్ధన్‌తరువైలో ఉన్న ఇంటి స్థలాన్ని కొలతలు వేసే వ్యవహారమై స్థానికంగా ఉంటున్న జాకబ్ అనే వ్యక్తితో చాలా కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం వారి మధ్య మళ్లీ గొడవ జరిగింది. అప్పుడు జాకబ్ తన వద్ద ఉన్న కత్తితో జేమ్స్ సిద్ధర్ సెల్వన్‌పై దాడిచేశాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అతను మృతిచెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న జాకబ్ కోసం గాలిస్తున్నారు.

పూడ్చిపెట్టిన బాలిక మృతదేహం అదృశ్యం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా అరసడి ప్రాంతానికి చెందిన తంగరాసుకు ముగ్గురు పిల్లలున్నారు. ఇందులో రెండో కుమార్తె దర్షిక(12) ఏడో తరగతి చదువుతోంది. ఇటీవల బాలిక అనారోగ్యానికి గురై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని మన్నియారు శ్మశానంలో ఖననం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శ్మశానం వైపుగా వెళ్లిన కొందరు బాలికను పూడ్చిపెట్టిన చోట గుంత తవ్వి ఉండటాన్ని గమనించారు. సమాచారం మేరకు కుటుంబ సభ్యులు వచ్చి చూడగా బాలిక మృతదేహం కనిపించలేదు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు ఘటనా స్థలిని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

పాఠశాల విద్యార్థులు ఇద్దరి అదృశ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా తోగైమలై సమీపం ఆలందూర్‌కు చెందిన చినరాసు కుమారుడు శరవణవేల్(11). తల్లిదండ్రులు మృతి చెందడంతో బంధువు సంరక్షణలో ఉంటూ స్థానిక పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. తిరుచ్చి జిల్లా అమ్మాపేట్టై పంచాయతీ పూలాంగుళత్తుపట్టికి చెందిన సెల్వం కుమారుడు నితీష్(14) కావల్‌కారన్‌పట్టిలోని ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. శరవణవేల్, నితీష్ బంధువులు కావడంతో తరచూ కావల్‌కారన్‌పట్టిలోని శరవణవేల్ బామ్మ ఇంటికి వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన ఇద్దరూ తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబీకులు పలు చోట్ల వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో బుధవారం తోగైమలై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని వారి కోసం గాలింపు చేపట్టారు.

ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ హఠాన్మరణం

- విషయం తెలిసి స్పృహ కోల్పోయిన తండ్రి
- ప్రాణాపాయ స్థితిలో చికిత్స

సంతోష్ (పాతచిత్రం)

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా పొదటూరుపేటకు చెందిన శంకరన్ కుమారుడు సంతోష్(27) ఆవడి ప్రత్యేక పోలీసు దళంలో పనిచేస్తున్నారు. గురువారం విధుల్లో ఉండగా స్పృహకోల్పోయి కిందపడ్డారు. తోటివారు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో మృతి చెందినట్లు ధ్రువీకరించారు. విషయం పొదటూరుపేటలో ఉన్న తండ్రి శంకరన్‌కు తెలిసింది. వెంటనే ఆయన కుటుంబ సభ్యులతో కారులో ఆస్పత్రికి బయలుదేరారు. తిరుత్తణికి చేరుకోగానే శంకరన్ స్పృహకోల్పోయారు. ఆయన్ను తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ తీవ్ర చికిత్స అందిస్తున్నారు. చిన్న కుమారుడు ఢిల్లీరాజన్ నాలుగేళ్ల క్రితం తిరువళ్లూరు సమీపం కనకమ్మసత్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం గమనార్హం.

ఆలయాల్లో చోరీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీపం పెరియకుప్పంలో మూంగాతమ్మ వారి ఆలయం ఉంది. అర్చకుడు శివకుమార్ గురువారం ఉదయం ఆలయం తలుపులు తీయడానికి రాగా తాళం పగులగొట్టి ఉంది. లోపలకెళ్లి చూడగా హుండీలోని కానుకలు, అమ్మవారి మెడలోని వెండి నగలు కనిపించలేదు. శివకుమార్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వేలూరు: తిరుపత్తూరు జిల్లా కందిలి సమీపం మనపల్లి పంచాయతీ తెలుగుమద్రపల్లి వద్ద మారియమ్మన్ ఆలయం ఉంది. బుధవారం రాత్రి పూజారి పెరుమాళ్ ఆలయాన్ని మూసేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. లోనికెళ్లి చూడగా అమ్మవారి మెడలోని ఐదు సవర్ల బంగారు హారం, హుండీలోని కానుకలు నాలుగు అడుగుల పొడవైన ఇత్తడి కత్తి, ఇత్తడి గిన్నెలు కనిపించలేదు. పెరుమాళ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువతి బలవన్మరణం

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆర్కేపేట యూనియన్ పద్మాపురం గ్రామానికి చెందిన కూలీ దేవన్(50), వళ్లియమ్మ(45) దంపతులు. వీరి కుమార్తె ధనలక్ష్మి(27) అవివాహితురాలు. ఈమె వెన్నెముక, కడుపునొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకుంది. ఇరుగుపొరుగువారు గమనించి ఆమెను శోలింగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. తండ్రి ఫిర్యాదు మేరకు ఆర్కేపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని ధనలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

వేలూరు: ఎర్ర చందనం దుంగలు అక్రమంగా తరలిస్తున్నట్లు బుధవారం రాత్రి తిరుపత్తూరు జిల్లా ఆంబూరు అటవీశాఖ అధికారి బాబుకు సమాచారం అందింది. వెంటనే ఆయన సిబ్బంతో కలిసి గురువారం తెల్లవారుజామున నైక్కనేరి-పనాంగ్ జంక్షన్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు అటుగా వచ్చిన ఓ కారును ఆపడానికి యత్నించగా వేగంగా దూసుకెళ్లింది. దీంతో అటవీశాఖ సిబ్బంది కారును 15 కి.మీ వెంబడించి అడ్డుకున్నారు. కారులోంచి దిగిన నలుగురు దుండగులు పారిపోతుండగా అందులో ఒకరిని పట్టుకున్నారు. అతను నైక్కనేరి నడుపూర్ ప్రాంతానికి చెందిన సందీప్‌గా తెలిసింది. కారు సహా అందులో ఉన్న ఎర్ర చందనం దుంగల్ని స్వాధీనం చేసుకున్నారు.

తిరుపత్తూరు బస్టాండులో మానసిక దివ్యాంగుడి హల్‌చల్

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు పట్టణంలోని బస్టాండ్ వద్ద శరవణన్ అనే వ్యక్తి టీ దుకాణం నడుపుతున్నారు. బుధవారం రాత్రి దుకాణం ముందు నిలబడి ఉన్న మానసిక దివ్యాంగుడిపై జాలిపడి తాగేందుకు ఉచితంగా టీ ఇచ్చారు. టీ తాగిన అతను గ్లాసును పగులగొట్టి శరవణన్‌పై దాడిచేసి చెవిని కోశాడు. అతన్ని అడ్డుకునేందుకు యత్నించిన ప్రయాణికుడు ప్రవీణ్‌పై దాడిచేసి గాయపరిచాడు. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మానసిక దివ్యాంగుడిని పట్టుకుని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు

నాటుబాంబులు తయారు చేసిన వ్యక్తి అరెస్టు



బాలమురుగన్

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం మప్పేడు పోలీసులు గురువారం కూవం ప్రాంతంలో గస్తీ నిర్వహించారు. వారిని చూసిన ఓ వ్యక్తి ఓ ఇంట్లో దాక్కున్నాడు. పోలీసులు ఇంట్లో తనిఖీ చేసి 30 నాటుబాంబులను స్వాధీనం చేసుకున్నారు. పుదుకోట జిల్లా మణల్‌మేల్‌కుడికి చెందిన బాలమురుగన్‌ని అరెస్టు చేశారు.

నేరస్థులు ఇద్దరిపై గూండా చట్టం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా పరమత్తివేలూర్ సమీపం పాండమంగళానికి చెందిన కరుణానిధి గత నెల 8వ తేదీ కరూర్ జిల్లా నొయ్యల్ సమీపంలో ఆయన నడుపుతున్న పాఠశాలకు వెళ్లి సాయంత్రం ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. వేలాయుధపాలయం సమీపం ముత్తనూర్ ప్రాంతంలో వస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు అడ్డగించి కరుణానిధి ధరించిన 10 సవర్ల బంగారు గొలుసు లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి చెన్నై ఎర్ణావూరుకు చెందిన భూమినాథన్(46), కరూర్ సోమూర్‌కు చెందిన గిజాబ్బాయ్(25)ని అరెస్ట్ చేసి తిరుచ్చి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిపై పలు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నందున జిల్లా కలెక్టర్ తంగవేల్ ఉత్తర్వుల మేరకు ఇద్దరిని బుధవారం గూండా చట్టం కింద అరెస్ట్ చేశారు.

క్రైం కార్నర్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

శ్రీఆంజనేయం.. ప్రసన్నాంజనేయం!

జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మహాపూర్ణాహుతిని గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హనుమ మాలధారులు వేలాదిగా తరలివచ్చి ఇరుముడులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం హనుమ నామస్మరణతో మార్మోగింది. **-జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే**

మద్ది క్షేత్రంలో హారతి తీసుకుంటున్న హనుమ మాలధారులు

పరిహారం అందజేతలో జాప్యంపై మంత్రి ఆగ్రహం

పునరావాసంపై అధికారులతో సమీక్ష

అధికారులతో సమీక్షిస్తున్న రామానాయుడు

ఈనాడు-ఏలూరు పోలవరం-న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు భూసేకరణ, పునరావాసం పరిహారం కింద ప్రభుత్వం రూ.1000 కోట్లు ఇచ్చి నెల గడిచినా ఇంకా చాలా మందికి పరిహారం ఎందుకు జమకాలేదని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ప్రశ్నించారు. పరిహారం పంపిణీ.. భూసేకరణలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని పరిశీలించిన అనంతరం క్యాంప్ కార్యాలయంలో పునరావాసం, ప్యాకేజీ, భూసేకరణ, కాలనీల నిర్మాణాలపై అధికారులతో సమీక్షించారు. లబ్ధిదారులకు పరిహారమిప్పిస్తామని కొందరు ప్రచారం చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.

పనుల్లో రాజీపడొద్దు.. నిర్వాసితులే కదా అని పనులు నాణ్యతలేమితో చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, మంచి భూములు కొనుగోలు చేయటానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. 2026 జూన్ కల్లా తొలిదశ ఆర్ అండ్ ఆర్ ఫేజ్-1 కింద 41.5 కాంటూరు పరిధిలోని వారికి పునరావాసం, పరిహారం, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే పూర్తయిన కాలనీలను డీనోటిఫై చేసి వాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు మంత్రికి సూచించారు. ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ ప్రశాంతి, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్, జేసీ అభిషేక్ గౌడ ఏలూరు, ఏఎస్‌ఆర్ జిల్లాలకు చెందిన ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ట్రైకార్ సంస్థఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఓఎస్డీ చౌదరి, ఎస్ఈ తిరుమలరావు, ఏజెన్సీల ప్రతినిధులు సతీష్, గంగధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అటవీ పర్యాటకంలో నగర వనాలు 14లో

అమ్మా.. నాన్నా.. బడికి రండి!

నేడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు

నూజివీడు, ఏలూరు అర్బన్, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయి.. తరగతి గదిలో, బడిలో వారి నడవడిక ఎలా ఉంది.. ఇంట్లో ఎలా ఉంటున్నారు.. వారి బంగారు భవిష్యత్తుకు ఏం చేస్తే.. ఎలా చేస్తే బాగుంటుందో చర్చించేందుకు.. విద్యాభివృద్ధే లక్ష్యంగా శుక్రవారం మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం) ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్నారు. తల్లిదండ్రులకు ఆటలు, రంగోలి పోటీలు, మొక్కలు నాటడం వంటివి గతంలో నిర్వహించారు. అలాంటివి పక్కన పెట్టి ఈ సారి కేవలం విద్యార్థుల ప్రగతిపైనే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ, ఆర్‌ఐవో కె.యోహాను తెలిపారు.

ఎలా జరుగుతుందంటే..

- ఉదయం 9 నుంచి 9.30 వరకు తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, దాతలు, విద్యావంతులు, పాఠశాల యాజమాన్య కమిటీ, పూర్వ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతారు.
- 9.30 గంటల నుంచి 10.50 గంటల వరకూ తరగతి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల చదువు, ఆరోగ్య పరిస్థితిపై చర్చిస్తారు.
- 10.50 నుంచి 11 వరకూ పాఠశాలల్లోని క్రీడా సామగ్రి, గ్రంథాలయాలు, జాదూయి పిఠారా కిట్లు, తదితర విద్యా సామగ్రిని తల్లిదండ్రులు పరిశీలిస్తారు.
- 11 నుంచి సభా కార్యక్రమం ఆరంభమవుతుంది. ఉపన్యాసాల అనంతరం ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తారు.
- 12.45 గంటలకు సమావేశం ముగించిన తరువాత మధ్యాహ్న భోజనం చేస్తారు.

అనిశా వలలో గ్రామీణ నీటి సరఫరా అధికారులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ నీటి సరఫరా విభాగం కొయ్యలగూడెం సబ్ డివిజన్ డీఈఈ చెల్లపరెడ్డి రమేశ్, ఏఈ సిరిపురపు మురళీకృష్ణ అవినీతి నిరోధక శాఖ(అనిశా) దాడుల్లో గురువారం పట్టుబడ్డారు. అనిశా ఏలూరు డీఎస్పీ వి. సుబ్బరాజు తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా డివిజన్ పరిధిలో పలు చోట్ల పైపులైను పనులు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్న గుత్తేదారు నల్లబోతు కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు వల పన్ని పట్టుకున్నామని చెప్పారు. కొయ్యలగూడెం మండలంలో చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.75 లక్షల మేర బిల్లులు చేసి ఉన్నతాధికారులకు పంపడానికి తీవ్ర జాప్యం చేస్తుండటంతోపాటు చేసిన పనుల్లో ఏఈ 3 శాతం, డీఈఈ 1.5 శాతం కమీషన్ల రూపంలో ఇవ్వాలని గుత్తేదారును డిమాండ్ చేశారు. పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో చేసేది లేక గుత్తేదారు అనిశాను ఆశ్రయించారని వివరించారు. ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదు చేసి దాడులు చేశామన్నారు. గురువారం సాయంత్రం 6.15 గంటలకు కొయ్యలగూడెంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయంలో గుత్తేదారు ఏఈకి రూ.లక్ష, డీఈఈకు రూ.50 వేలు నగదు ఇస్తున్న సమయంలో పట్టుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. రసాయన పరీక్షల ఫలితాలను బట్టి ఏఈ, డీఈఈలు అవినీతికి పాల్పడినట్లు ధ్రువీకరించామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే 1064 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

అనిశాకు చిక్కిన ఏఈ మురళీకృష్ణ, డీఈఈ రమేశ్

అవినీతికి సహకారం

బంగారు బాతుల్లా పీఏసీఎస్‌లు

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో నిధులు ఇష్టారాజ్యంగా అధికారులు కాజేయడంతో సంఘాలు నీరసపడుతున్నాయి. సంఘానికి వచ్చే ఆదాయంలో 30 శాతం మాత్రమే జీతాలకు చెల్లించాల్సి ఉన్నా అందుకు విరుద్ధంగా కొన్ని సంఘాలు నిధులను విచ్చలవిడిగా వాడుకుంటున్నా వార్షిక తనిఖీల్లో ఆడిటర్లు ఎందుకు వీటిని అంగీకరిస్తున్నారో దేవుడికే ఎరుక. మరోవైపు ముడుపులు ముట్టజెబితే చాలు ఉద్యోగోన్నతులతో పాటు.. అధిక జీతాల్ని సైతం చెల్లించేలా అధికారులు కొమ్ము కాస్తుండటం పరిపాటిగా మారింది. దీంతో రైతులకు చెందాల్సిన సంఘ సొమ్ము అక్రమార్కుల జేబుల్లో చేరుతోంది.

ఎవరికీ పట్టదే

మండవల్లి మండలం తక్కెళ్లపాడు ప్రాథమిక సహకార పరపతి సంఘం మొత్తం నిధులు రూ.2.72 కోట్లు(అయిదేళ్ల క్రితం ఈ మొత్తం రూ.3 కోట్లు). దాని నుంచి వచ్చే వార్షిక ఆదాయం రూ.3 లక్షలలోపే ఉంటుంది. కానీ అక్కడ పని చేస్తున్న సీఈవోకు నెలకు రూ.60 వేల వరకు జీతం చెల్లిస్తున్నారు. ఏటా ఆయన జీతం 7.2 లక్షలు కాగా.. సంస్థ ఆదాయం పోను అదనంగా ఏటా సంఘం నిధుల నుంచి రూ.4 లక్షలు తరిగిపోతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు.

✦ మండవల్లి సహకార సంఘంలో సీఈవోగా పని చేస్తున్న వ్యక్తిని అవినీతి ఆరోపణలతో అధికారులు సస్పెండ్ చేశారు. తిరిగి అదే వ్యక్తిని పులపర్రు సహకార సంఘానికి గుమస్తాగా చేసి ఆ తరువాత కొన్ని నెలలకే ఏకంగా సీఈవోను చేశారు. అదేలా జరిగిందో.. దాని వెనుక ఎంత మొత్తం చేతులు మారిందోనని రైతులు చెవులు కొరుక్కుంటున్నారు.

నచ్చిన వారికి రుణాలు

✦ భుజబలపట్నంలో సీఈవోగా పని చేస్తున్న వ్యక్తి కైకలూరులో పలు వ్యాపారాలను నిర్వహించుకుంటూ.. అతని స్థానంలో 6 ఏళ్ల క్రితం అక్కడ ఉద్యోగ విరమణ పొందిన వ్యక్తిని పెట్టి నడిపిస్తున్నారు. ఆ వ్యక్తి అన్నీ తానై నడిపిస్తూ తనకు నచ్చిన వాళ్లకు రుణాలు ఇస్తున్నారు. గుమస్తాగా కొన్ని నెలలు తన కుమార్తెనే పెట్టి నడపడం కొసమెరుపు.

ఏళ్లుగా తిష్ఠ

✦ కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి మండలాల్లో కొన్ని పెద్ద సహకార సంఘాల్లో ఏళ్లుగా తిష్ఠ వేసుకుని ఉన్న సీఈవోలు ఇష్టారాజ్యంగా బిల్లులు పెడుతూ ఆదాయాన్ని కాజేయడంతో పాటు ఏటా భారీ ఎత్తున పొలాలు, ఇతర ఆస్తులను కూడబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

✪ దీనిపై డీసీవో శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. వేతనాలు చెల్లింపులకు సంబంధించి నూతన పాలసీపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఉద్యోగులను సైతం బదిలీలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

నియామకాల ప్రక్రియ నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని డీఎస్‌హెచ్ ఇన్‌స్టిట్యూట్‌ల్లో ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదికన 31 ఉద్యోగాల నియామక ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీశ్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తదుపరి ఉత్తర్వులొచ్చాక, నియామక ప్రక్రియ చేపడతామని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

26 లక్షలకు పెరిగిన స్త్రీ శక్తి ప్రయాణికులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో రోజూ ప్రయాణించే మహిళల సంఖ్య 16 లక్షల నుంచి 26 లక్షలకు పెరిగిందని ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమల రావు పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోను గురువారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలులోకి రాక ముందు 60 శాతం పురుషులు ప్రయాణిస్తే మహిళల సంఖ్య 40 శాతం ఉండేదన్నారు. ఇప్పుడు మహిళల సంఖ్య 65 శాతానికి పెరగ్గా పురుషులు 35 శాతం ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల మాదిరిగానే విభిన్న ప్రతిభావంతులకు కూడా ఉచిత ప్రయాణ సదుపాయం ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఆర్టీసీకి కొత్తగా 1,050 బస్సులు రానున్నాయన్నారు. జంగారెడ్డిగూడేనికి ఎక్స్‌ప్రెస్ బస్సులు కొన్ని కొత్తగా ఇస్తామని హామీ ఇచ్చారు. పాడైన బస్సుల స్థానంలో కొత్తవి సమకూరుస్తామన్నారు. బస్సుస్టాండ్‌లో ఆర్‌ఓ ప్లాంట్‌తోపాటు ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. డీఎం గంగాధరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను సందర్శించిన ఎండీ ద్వారకాతిరుమల రావు

పల్లె పాలనలో సంస్కరణలు: ఎమ్మెల్యేలు

ఏలూరు వన్ టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లె పాలనలో సంస్కరణలు తీసుకొస్తోందని ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్ అన్నారు. స్థానిక శనివారపుపేటలోని డీఎల్‌డీవో కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభించారు. కలెక్టర్ వె.వెట్రిసెల్వి, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా నోడల్ అధికారి కె.ఆనంద్, జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో కె.భీమేశ్వర్, డ్వామా ఏపీడీ ఆర్.విక్టర్, డీఎల్‌పీవో అమ్మాజీ హాజరయ్యారు.

శిలాఫలకం వద్ద కలెక్టర్ వెట్రిసెల్వి, జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, చంటి, ప్రభాకర్, ఎమ్మెల్సీ వెంకటరమణ తదితరులు

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)
(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)
Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org
WANTED FACULTY
Applications are invited for the Posts of
Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell
Lab Technicians, Wardens, Office Staff
Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred. Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.
Secretary & Correspondent

ఏఆర్ ఏఎస్పీ బాధ్యతల స్వీకరణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా ఏఆర్ ఏఎస్పీ జి.మునిరాజా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఏఆర్ వ్యవస్థలో తొలుత ఆర్ఎస్సైగా 1992లో మునిరాజా ఎంపికయ్యారు. 2000లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొంది కడప, అనంతపురం, తితిదే విజిలెన్స్‌లో పని చేశారు. 2010లో డీఎస్పీగా ఉద్యోగోన్నతి పొంది తిరుపతి ఏఆర్, అనంతపురం, ఎస్టీఎఫ్, కల్యాణ్ డ్యామ్ పీటీసీలో పనిచేశారు. అనంతరం ఏఆర్ ఏఎస్పీగా ఉద్యోగోన్నతిపై ఏలూరుకు వచ్చారు. ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏఎస్పీ సూర్యచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

భాజపా అనుబంధ శాఖల జిల్లా అధ్యక్షుల నియామకం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక భాజపా కార్యాలయంలో.. పార్టీ అనుబంధ శాఖల జిల్లా అధ్యక్షులను గురువారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ అధ్యక్షత వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా అగ్రహారపు వెంకటేశ్వరరావు, యువ మోర్చా అధ్యక్షుడిగా అదబాక నాగసురేశ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ఇలపకుర్తి కుసుమకుమారి, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కీర్తి రాంప్రసాద్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా బుర్రి శ్రీకర్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సయ్యద్ మీర్ జాఫర్ అలీ నియమితులయ్యారు. వారికి విక్రమ్ కిశోర్ నియామక పత్రాలు అందజేశారు.

హత్యకు యత్నించిన ముఠా అరెస్టు

ప్రధాన నిందితుడిగా వైకాపా ఎంపీటీసీ సభ్యురాలి భర్త

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తిని కొట్టి చంపేందుకు యత్నించిన ముఠాను జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్సై వీరప్రసాద్ కథనం మేరకు.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన దిర్శిపాము ప్రసాద్, కొల్లి మురళీకృష్ణ, ముక్కపూడి భాస్కరప్రసాద్, మద్దిపాటి శ్రీను, యడ్లపల్లి యుగంధర్ ముఠాగా ఏర్పడి సోమవారం పేరంపేట గ్రామానికి చెందిన కంపా కోటయ్యను ఆయన పొలంలో పనులు చేసుకుంటుండగా కర్రతో దాడిచేసి చంపేందుకు యత్నించారు. కోటయ్య కేకలు వేయడంతో వారంతా పరారయ్యారు. గాయాలైన కోటయ్య జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రిలో చికిత్స పొంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామానికి చెందిన ఇళ్ల శ్రీనివాసరెడ్డి (వైకాపా ఎంపీటీసీ సభ్యురాలి భర్త) కోటయ్యను హత్య చేయాలని పాపదాసు రమేశ్‌రెడ్డితో కలిసి పథకం పన్నినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఈ మేరకు ఇళ్ల శ్రీనివాసరెడ్డి, పాపదాసు రమేశ్ రెడ్డి ద్వారా దిర్శిపాము ప్రసాద్‌కు రూ. 34 వేలు నగదు జమ చేసినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఏడుగురు నిందితులను గురవారం అరెస్టు చేశామని.. వారిని న్యాయస్థానంలో హాజరుపరుస్తామని ఎస్సై తెలిపారు.

అటవీ పర్యాటకంలో నగర వనాలు

'న్యూస్‌టుడే'తో డీఎఫ్‌వో వెంకట సందీప్ రెడ్డి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే

అటవీ పర్యాటకంలో భాగంగా నగర వనాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎఫ్‌వో పి. వెంకట సందీప్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే దీని ముఖ్యోద్దేశమన్నారు. అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. నూజివీడు వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'కు పలు విషయాలు వివరించారు.

ముఖాముఖి

● ఏలూరు జిల్లా వ్యాప్తంగా పులుల గణన జరుగుతోందని తెలిపారు. అవసరమైన చోట కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేసి అటవీ భూముల్లో ఏఏ జంతువులు మనుగడ సాగిస్తున్నాయో గుర్తిస్తున్నామన్నారు. ఈ సర్వే ఆధారంగా ఆయా జంతువుల రక్షణకు చర్యలు చేపడతామన్నారు.

2047 నాటికి పచ్చదనం పెంపు

రెండు వేల నలభై ఏడో సంవత్సరం నాటికి పచ్చదనం పెంపొందించడంలో భాగంగా నగర వనంతో పాటు పలు ప్రదేశాల్లో మొక్కల పెంపకం, సంరక్షణపై దృష్టి పెట్టామన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలో బత్తులవారిగూడెం మాదిరిగానే చింతలపూడికి నగర వనం మంజూరైందన్నారు. ఉంగుటూరు మండలంలోని ప్రకాశరావుపాలెంలోనూ నగర వనం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

కొరుటూరులో కాటేజీలు

ఎకో టూరిజంలో భాగంగా పోలవరం నియోజకవర్గంలోని కొరుటూరులో కాటేజీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూజివీడు రేంజ్ పరిధిలోని 13,186.64 హెక్టార్ల వ్యవసాయ భూములుండగా 9,151.35 హెక్టార్లు ఆక్రమణదారుల చెరలోనే ఉన్నాయని తెలిపారు. మిగిలిన 4,035.29 హెక్టార్ల భూమి ప్రస్తుతం అటవీశాఖ ఆధీనంలో ఉందన్నారు. వివిధ కేసుల్లో గెలిచిన అటవీ భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసుల్లో ఉన్న భూముల వ్యవహారంలో న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అటవీ భూముల్లో మామిడి, పామాయిల్ వంటి మొక్కలుంటే, వాటిని తొలగిస్తామన్నారు.

పండగ వాతావరణంలో పీటీఎంలు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం(పీటీఎం)ను పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. కలెక్టరేట్‌లో పీటీఎం ఏర్పాట్లపై గురువారం ఆమె సమీక్షించారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ, సమగ్ర శిక్ష ఏపీసీ పంకజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ● జిల్లాలోని 1,748 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. నూజివీడు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి హాజరవుతారని ఆమె పేర్కొన్నారు.

మాట్లాడుతున్న వెట్రిసెల్వి

మాజీ సైనికులకు విరాళాలివ్వండి..

మాజీ సైనికుల సంక్షేమానికి దాతలు విరాళాలివ్వాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో ఈ నెల 7న నిర్వహించనున్న సాయుధ దళాల పతాక దినోత్సవ గోడపత్రాలను గురువారం ఆమె ఆవిష్కరించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి, ఎస్బీఐ ఖాతా 62068471992 నంబరుకు (ఐఎఫ్ఎస్సీ కోడ్ ఎస్‌బీఐఎన్0012722) విరాళాలు జమ చేయవచ్చని తెలిపారు.

రాత్రివేళ గ్రావెల్ రయ్ రయ్..!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలంలో రాత్రి వేళ టిప్పర్లతో గ్రావెల్ తరలి పోతోంది. అమ్మవారిగూడెం, నరసింగపాలెంలో ఉన్న కొండలను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. నరసింగపాలెంలో గురువారం రాత్రి యంత్రం సాయంతో గ్రావెల్ తవ్వి పదుల సంఖ్యలో లారీలతో బయట ప్రాంతాలకు తరలించారు. దీనిపై తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్‌ను వివరణ కోరగా నరసింగపాలెంలో గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని చెబుతున్నారు. గ్రామస్థులు మాత్రం అనుమతులు ఉంటే రాత్రి వేళ మాత్రమే తవ్వకాలు జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, ఘంటసాలవారి వీధి, గాయత్రినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520008

సర్ఫేసి చట్టం 2002 ప్రకారం ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (ఇప్పటినుండి చట్టం అని పిలువబడును) క్రింద స్థిర/చరాస్తుల అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసు జారీచేస్తూ తెలియచేయునది ఏమనగా కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధీకృత అధికారి గారు స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా సదరు ఆస్తిని అమ్మకం చేయబడును.దిగువ తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" మరియు "పరిహారం చెల్లింపులేని ప్రాతిపదికపై" అనుపద్ధతిలో అన్నివిధాల, చట్టపరమైన బకాయిలు ఇంకా ఏమైనా వాటితో సహా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇక మీదట రూల్స్ అని పిలువబడును) లోని రూల్ నెం.8 & 9 ల ప్రకారం అమ్మకం చేయబడును.

సెక్యూర్డ్ ఓవర్ డ్రాఫ్ట్ లోన్ అకౌంట్ నెం.96010565444 మరియు ATL అకౌంట్ నెం.96010565896 కు సంబంధించి ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారుల పేర్లు : 1) M/s కుశాల్ పౌల్ట్రీ ఫార్మ్స్ యూనిట్ II, ప్రొప్రయిటర్: శ్రీ మొక్కపాటి కిరణ్ కుమార్, 8-44, అడవినెక్కలం-521212, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా). ఎ.పి. మరియు హామీదారులు : 1) శ్రీమతి మొక్కపాటి నాగజ్యోతి, భర్త: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. 2) శ్రీ మొక్కపాటి శ్రీనివాసరావు, తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. 3) శ్రీమతి మొక్కపాటి వన దుర్గా భవాని, భర్త : ఎమ్. కిరణ్ కుమార్, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. 4) శ్రీమతి మొక్కపాటి దుర్గాభవాని, తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. 5) శ్రీమతి అన్నే శివ కుమారి, భర్త: సాయిబాబు, తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, డి.నెం.13-157/1, స్వామి దేవాలయం, గన్నవరం గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.96010565535 కు సంబంధించి ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారుల పేర్లు : 1) శ్రీ మొక్కపాటి కిరణ్ కుమార్, తండ్రి: లేటు ఎమ్. వెంకటేశ్వరరావు, డి నెం.2-52, అడవినెక్కలం గ్రామం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా-521212, ఆం.ప్ర., సహ-ఋణగ్రహీత-1 : శ్రీమతి మొక్కపాటి నాగజ్యోతి, భర్త: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. సహ-ఋణగ్రహీత-2 : శ్రీ మొక్కపాటి శ్రీనివాసరావు, తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ [illegible]

[illegible]

వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం. 103/1 మరియు 3/16వ వాటాలో బావి, ఆర్.యస్.నెం.103/1, 1/6వ జాయింట్ రైట్‌తో బావి. పై హద్దులలో ఎ.0.19 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ 919.6 చ॥గ॥ లేదా 768.90 చ॥మీ॥ల ఖాళీ స్థలం అన్ని అనుషంగిక హక్కులతో.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వర రావు, తండ్రి : సాంబయ్య గారి పేరున గల ఆస్తి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.928/1984, తేది.24.03.1984 ఎస్ఆర్.ఓ గన్నవరం ప్రకారం

6. యస్ఆర్.ఓ గన్నవరం, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.2852/1988 : కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.153/1బిలో ఎ.0.85 సెంట్లు విస్తీర్ణం. హద్దులు: తూర్పు: బండి శివ రావు కృష్ణ ఆస్తి, దక్షిణం: కోటగిరి వెంకట శోభనచలపతి రావు ఆస్తి, పడమర: కోటగిరి కోటేశ్వరరావు & ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం: మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం.112/5లో ఎ.0.011/2 సెంట్లులో 1/8వ ఉమ్మడి హక్కులతో బావి. పై హద్దులలో ఎ.0.85 సెంట్లలో ల్యాండ్ కన్వర్షన్ 4114 చ॥గ॥ లేదా 3439.83 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలంతో అన్ని అనుషంగిక హక్కులు కలదు.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వర రావు, తండ్రి : సాంబయ్య గారి పేరున గల ఆస్తి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.2852/1988, తేది.15.09.1988 ఎస్ఆర్.ఓ గన్నవరం ప్రకారం

మొత్తం విస్తీర్ణం : ఎ. 10.94 సెంట్లు.

రిజర్వు ధర: రూ. 8,42,38,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 84,23,800/-**

ఆసక్తి గల బిడ్డర్లు టైటిల్ డీడ్ మరియు ఇతర అందుబాటులోనున్న డాక్యుమెంట్లను మా ప్రజాశక్తి నగర్ బ్రాంచ్‌లో చూసుకోవచ్చును. సంప్రదించండి. ఫోన్ నెం.0866-2438499, మొబైల్ నెం.73311 43302.

బ్యాంకుకు తెలిసి ఆస్తికి సంబంధించిన ఏవైనా ఎన్‌కంబ్రెన్స్‌లు (ఇతర సౌకర్యం లేదా సంస్థ కొరకు తనఖా పెట్టిన ఆస్తి)	లేవు
అధీకృత అధికారికి తెలిసిన స్థానిక ప్రభుత్వ బకాయిల వివరములు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥)	సంబంధిత విభాగం వారి ఉత్తర్వుల ప్రకారం
ఇ-వేలం తేది మరియు సమయం	తేది 24-12-2025 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.ల వరకు
వేలం సమయం పొడిగింపు	చివరి 5 నిమిషాల్లో చెల్లుబాటు అయ్యే బిడ్‌పై 5 నిమిషాలు
ఇ-వేలం జరుగు వెబ్‌సైట్	https://sarfaesi.auctiontiger.net
బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది	తేది 23-12-2025, సాయంత్రం 5 గం.ల వరకు
కనీస బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 50,000/-
ఆసక్తి గల కొనుగోలుదారు ఆస్తి తనిఖీకు తేది మరియు సమయం	ముందస్తు అనుమతితో బ్యాంకు పనివేళలలో తేది.22-12-2025 వరకు సా॥ 5.00 గం.లోపు

ఒకవేళ సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ వారికి పైన తెలిపిన ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కొనుగోలు చేయాలని భావిస్తే వారు కూడా పాల్గొనవచ్చు మరియు ఇ-వేలంకు బిడ్ వేయవచ్చును. ధరావత్తు సొమ్మును అకౌంట్ నెం: 96007821585, ఐఎఫ్ఎస్ కోడ్: COAS0000001. బ్యాంక్ పేరు: కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ బ్రాంచ్, కృష్ణా జిల్లా వారికి జమచేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేయుటకు, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం కొరకు సంప్రదించండి: https://sarfaesi.auctiontiger.net, బి-704, వాల్ స్ట్రీట్-II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ దగ్గర, ఇల్లీస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006 లేదా శ్రీ. ప్రవీణ్ కుమార్ తీవార్, సెల్: 9722778828, డి: 079-68136842/6837/6875, ఇ-మెయిల్ ఐడి: Praveen.thevar@auctiontiger.net లేదా Support@auctiontiger.net మరియు ఆస్తికు సంబంధించిన వివరములకు చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్: 70930 53666.

తేది: 04-12-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

అన్ సర్వే భూముల్లో సాగుకు అనుమతులివ్వండి

నిడమర్రు, న్యూస్‌టుడే: కొల్లేరు అన్ సర్వే భూముల్లో వ్యవసాయం చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ గురువారం తోకలపల్లి వచ్చారు. అక్కడ కొల్లేరులో పంటలు సాగు చేస్తున్నారా? ఆక్వా సాగు చేస్తున్నారా? అని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. అన్ సర్వే భూముల్లో తరతరాలుగా పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇక్కడ వందలాది కుటుంబాలు పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. రబీ గడువు ముగియక ముందే సాగుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు నివేదిక రూపొందించి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ బి.దుర్గాప్రసాద్, సర్పంచులు ప్రభాకరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు

Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT TV Partner: ETV ఆంధ్రప్రదేశ్ Organised by: ఈనాడు

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు కార్యాలయం తాడేపల్లిగూడెం - 534411

వివరాలకు: 99592 24506

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

టి.నరసాపురం, న్యూస్‌టుడే: రాజుపోతేపల్లిలో ఒక వ్యక్తి కలుపు నివారణ మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. కనుమూరి రాయప్ప(60) మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదు. తాగుడు మానాలని భార్య ఈ నెల 3న అతడ్ని మందలించింది. మనస్తాపానికి గురైన అతడు పొలాల్లో కలుపు మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడ్ని చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. అతడికి ముగ్గురు పిల్లలున్నారు. రాయప్ప భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయబాబు తెలిపారు.

గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ రేవులో గుర్తు తెలియని పురుషుడి(దాదాపు 35 ఏళ్లు) మృతదేహం ఉన్నట్లు పోలీసులు చెప్పారు. మూడు, నాలుగు రోజులు కావడంతో శవం ఉబ్బిపోయిందని.. పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని శవాగారంలో ఉంచామని హెడ్‌కానిస్టేబుల్ జి.భీమశేఖర్ చెప్పారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
04న రాత్రి 10గంటల సమయానికి	05న	06న
ధర్మప్పారాయ నిలయం	104	110
తితిదే	07	16
రాణి చిన్నమ్మారావు	30	30
కాటేజీలు	28	28
బాలాజీ	05	05

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892 ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

రూ.20 కోట్లు విలువైన దేవాదాయ భూమి స్వాధీనం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలోని సీతారామస్వామి దేవస్థానానికి చెందిన సుమారు రూ.20 కోట్లు విలువైన 9.41 ఎకరాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు దేవాదాయ సహాయ కమిషనర్ కూచిపూడి శ్రీనివాస్, ఆలయ ఈవో కలగర శ్రీనివాసులు గురువారం తెలిపారు. 121/2 సర్వే నంబరులో ఉన్న 9.41 ఎకరాలు సొలస వెంకట సత్యపుష్కరకుమార్, వెంకట సురేశ్‌కుమార్, వెంకట ఫణికుమార్‌ల ఆక్రమణలో ఉన్నాయి. వీటిని తాము స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఏసీ శ్రీనివాస్ చెప్పారు. చాలా కాలం కిందట ఈ భూములను ఆక్రమణ దారుల కుటుంబ సభ్యులు దేవస్థానం నుంచి కౌలుకు తీసుకొని ఆ తర్వాత కౌలు చెల్లించకుండా ఆక్రమించారన్నారు. ఇందుకు సంబంధించి చాలా ఏళ్లుగా వివాదం ఉందన్నారు. ఇటీవల వరకూ కోర్టు స్టే ఉందని, నవంబరు చివర్లో కోర్టు స్టే తొలగించిందన్నారు. ఈ భూములు తల్లాడ- దేవరపల్లి రహదారిని ఆనుకొని బైపాస్‌లో ఉండటం వల్ల అత్యంత విలువైనవి. ప్రస్తుతం ఈ భూముల్లో కొబ్బరి తోట ఉందని వీటిని వేలం వేసి కౌలుకు ఇస్తామని ఏసీ పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా దేవాదాయశాఖ ఈ ఆదాయం కోల్పోయిందని శ్రీనివాస్ తెలిపారు. దేవాదాయ శాఖ ఈవోలు ఎ.రవిశంకర్, జి.పవన్‌కుమార్, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

నాలుగు వరుసల రహదారిగా మార్చాలని వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు-జంగారెడ్డిగూడెం మార్గాన్ని నాలుగు వరుసల రహదారిగా మార్చాలని ఎంపీ మహేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు దిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 9396999669.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

TO LET

COMMERCIAL

లాడ్జి అద్దెకు. భీమవరం మెయిన్ రోడ్‌లో రన్నింగ్‌లో ఉన్న అన్ని వసతులతో ప్రముఖ లాడ్జి అద్దెకు ఇవ్వబడును. Ph: 89853 11167.

JOBS

Wanted Male Counselors & Marketing Team Leaders. Qualification: Any Degree, Age Limit: 25 to 45 Years, Salary upto: 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted Managers to Motivate Team/ Targets/ Salary upto 50K/ Tanuku/ age above 30Yr/ must Insurance Exp. ✆ 98494 21277.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోల్ బంక్‌లో పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీయువకులు కావలెను. సంప్ర॥ ✆ 93921 80560.

దక్షిణభారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యలమందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, కైకలూరు, అమలాపురం, ఆకివీడు, గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల పురుషఅభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం&అలవెన్సులు కలవు. 2 వీలర్ తప్పనిసరి. సంప్ర॥అల్ట్రా టెక్ మినరల్స్, గుంటూరు. మెయిల్: ultratechminerals@gmail.com. Ph:9573308158. గమనిక:ఆక్వా రంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

Elite సంస్థనందు పనిచేయుటకు రాజమండ్రి మరియు పాలకొల్లులో ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, (Ex. M) సూపర్‌వైజర్లు, గార్డులు కావలెను. జీతం, PF, ESI కలదు. సంప్ర: 97032 34276, 94937 85599.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

RIDES PU APSACS ప్రాజెక్ట్‌లో జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో పనిచేయుటకు ORW కావలెను. Q: Inter. 85004 53383, 95051 61567. rideswg@gmail.com.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో (కాకినాడ, రాజమండ్రి, వైజాగ్) పనిచేయుటకు HR Manager(MBA) బ్రాంచ్ మేనేజర్, ఆపరేషన్ మేనేజర్ కావలెను. అర్హత:డిగ్రీ Exp 3-5Yrs, కమ్యూనికేషన్‌స్కిల్స్ తప్పనిసరి. ✆ 9063044804.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

MARKETING/ SALES

విజయవాడ- ఏలూరు హైవేఫేసింగ్, అమరావతి ORR Exitకి సమీపంలో అప్రూవుడ్ లేఅవుట్ వెంచర్‌కు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. సంప్ర. ✆ 99125 12356.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.50 పై॥

తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

జూట్ మిల్లు కార్మికులకు న్యాయం చేయండి

కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇస్తున్న మహేశ్ కుమార్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు, కొత్తూరు జూట్ మిల్లు కార్మికులకు న్యాయం చేయాలని ఎంపీ మహేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దిల్లీలో కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. రెండు మిల్లులను మూసివేయడంతో సుమారు 5 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. వారికి ఈఎస్ఐ ద్వారా నిరుద్యోగ భృతి మంజూరు చేయించాలని ఎంపీ కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వట్లూరు విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతులు, భోగాపురం ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. వట్లూరు, రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏలూరు గ్రామీణ: పెదవేగి విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. పెదవేగి, కూచింపూడి, రామసింగవరం, విజయరాయి, కవ్వగుంట, గుడిగుంట, జానంపేట, బాపిరాజుగూడెం, రాయుడుపాలెం, అయ్యప్పరాజుగూడెం గ్రామాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొమడవోలు కాలనీకి వెళ్లే దారిలో కొన్నాళ్లుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ కాలనీకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. - కృష్ణకుమార్, స్థానికుడు

✔ సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం. - పవన్, విద్యుత్తు ఏఈ

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరు శివారున రోడ్డు పక్కన చెత్తాచెదారం పారేస్తున్నారు. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు ముక్కులు మూసుకుంటున్నారు. - వెంకటేశ్వరరావు, స్థానికుడు

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్తాచెదారం తొలగింపజేస్తాం. మరోమారు రోడ్డు పక్కన వ్యర్థాలు పారబోయకుండా చూస్తాం. - స్వామిబాబు, పంచాయతీ కార్యదర్శి, దెందులూరు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? సిద్ధాపురంలోని పలు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో మురుగు ముందుకెళ్లక ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దుర్వాసన రావడంతో పాటు దోమల బెడద ఎక్కువ ఉంటోంది. రాత్రివేళ నిద్ర కరవైంది. - నారాయణస్వామి, గ్రామస్థుడు

✔ క్షేత్ర స్థాయిలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తాం. కాలువల్లో పూడిక తీయిస్తాం. దోమల నివారణ చర్యలు చేపడతాం. - సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి

ఎట్టకేలకు గొయ్యి పూడ్చారు

స్పందనకు సందనం

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: నిడమర్రు పోలీసుస్టేషన్ నుంచి బాల వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే దారి మలుపు వద్ద ఏర్పడిన గొయ్యిని ఎట్టకేలకు పూడ్చారు. 'రోడ్డు చెంత... గొయ్యితో చింత' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి సంజీవరావు స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో గుంత పూడ్పించడంతో.. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధ్యయన పుస్తకాలు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని యూటీఎఫ్ నాయకులు అన్నారు. నగరంలోని ఏఆర్‌డీజీకే, ఎంఎకేపీ, సుబ్బమ్మదేవి, సెయింట్ థెరిసా, కేపీడీటీ, కస్తూర్బా, బీజీటీవో, గాంధీనగర్ నగర పాలకోన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులు సంఘం తరపున అధ్యయన పుస్తకాలు పంపిణీ చేశారు. నాయకులు ఎం.చిట్టిబాబు, దొరబాబు, రాజారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి.. కొల్లగొట్టి..!

ఆదాయ వనరుగా చెరువులు | రూ.కోట్లకు పడగలెత్తుతున్న అక్రమార్కులు

భీమడోలు, న్యూస్‌టుడే: వాన నీటిని ఒడిసి పట్టాలన్నా.. భూగర్భజలాలు వృద్ధి చెందాలన్నా.. ఆయకట్టు సాగవ్వాలన్నా.. సాగునీటి చెరువుల పాత్ర కీలకం. దీని విలువ తెలిసి పూర్వీకులు ప్రతి ఊళ్లో చెరువులు తవ్వించారు. వాటి కింద వేలాది ఎకరాల్లో ఆయకట్టు సాగయ్యేది. కాలక్రమంలో తటాకాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. నీటి సంరక్షణ విస్తీర్ణం తగ్గిపోతుండటంతో.. ఆయకట్టుకు నీరందడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులతో పాటు కాలువ, వాగులను కొందరు కొల్లగొడుతున్నారు. వాటిని పరిరక్షించాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

భీమడోలు మండలం పోలసానిపల్లిలోని చందు బాటు చెరువులో ఇష్టానుసారంగా మట్టి తవ్వేసి తరలిస్తున్నారు. ఇటీవల గ్రామస్థులు తవ్వకాలను అడ్డుకున్నారు. దాంతో అక్రమార్కులు పొక్లెయిన్‌ను అక్కడే వదిలేసి పరారయ్యారు.

280 ఎకరాలకు పైగా.. భీమడోలు మండలం పోలసానిపల్లి, సూరప్పగూడెం, భీమడోలు, అంబరుపేట, దుద్దేపూడి, కోడూరుపాడు, పూళ్ల గ్రామాల్లోని చెరువులు 911.38 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. అధికారిక లెక్క ప్రకారం 280 ఎకరాల్లో చెరువుల భూగర్భం ఆక్రమణలకు గురైంది. ఉంగుటూరు మండలంలో 16 చిన్న తరహా చెరువులుండగా.. సుమారు 60 శాతం మేర ఆక్రమణలకు గురయ్యాయి.

పడిపోతున్న భూగర్భ జలాలు.. భీమడోలు మండలంలోని పోలసానిపల్లి పరిసరాల్లో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో పడిపోయాయి. ఇక్కడ 157 హెక్టామీటర్లలో భూగర్భ జలాల లభ్యత ఉండగా.. 200 హెక్టామీటర్లు కంటే ఎక్కువగా వాడకం జరుగుతుంది. ఉంగుటూరు మండలం నల్లమాడు పరిసరాల్లో 518 హెక్టామీటర్లు భూగర్భ జలాలు లభిస్తుండగా.. ఇక్కడ 550 హెక్టామీటర్లకు పైగా వాడకం ఉంది. 'చెరువుల్లో ఆక్రమణలు గుర్తించాం. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదించాం. చెరువుల్లో మట్టి తవ్వకాలను అడ్డుకునేందుకు విజిలెన్సు బృందాలను ఏర్పాటు చేస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం' అని తహసీల్దార్ బి.రమాదేవి తెలిపారు.

వ్యాధుల నియంత్రణకు చర్యలు: కలెక్టర్

సమీక్షలో పాల్గొన్న వెట్రిసెల్వి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో దూర దృశ్య సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఎంహెచ్‌వో పీజే అమృతం తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం: చింతమనేని

దెందులూరు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల్లోని 31 మందికి వితంతు(స్పౌజ్), ఒక కిడ్నీ బాధితురాలికి గురువారం పింఛను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు ఒకటో తేదీన పింఛను అందిస్తున్న ఘనత కూటమి సర్కారుకే దక్కిందన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దుగ్గిరాల(పెదవేగి): దుగ్గిరాలలోని విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను గురువారం పలు గ్రామాల ప్రజలు కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రాలు అందజేశారు.

ఏలూరు కలెక్టరేట్: దెందులూరు నియోజకవర్గంలోని కొపిలిపాడ మీదుగా బడి బస్సు నడపాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్విని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు.

దెందులూరు: మహిళకు నమస్కరిస్తున్న ప్రభాకర్

ఆర్తులకు సీఎంఆర్ఎఫ్ వరం: బడేటి

చెక్కు అందజేస్తున్న చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక పవర్‌పేటలోని విడిది కార్యాలయంలో సుమారు 22 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.13.81 లక్షల విలువైన చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఏలూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 385 మందికి రూ.4 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ★ పేద విద్యార్థుల చదువులకు దాతలు దివ్వెల జయబాబు, మేము సురేశ్ ఆర్థికసాయం అందజేశారు. పవర్‌పేటలోని విడిది కార్యాలయంలో విద్యార్థులకు ఎమ్మెల్యే చంటి గురువారం సాయం పంపిణీ చేశారు. నాయకులు శివప్రసాద్, వెంకటరావు, ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తీర్ణత శాతం పెంచుదాం: పత్సమట్ల

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు విద్యార్థుల మార్కులూ పెరగాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో ఏలూరు డీఈవో వెంకట లక్ష్మమ్మ, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులతో గురువారం ఆయన సమావేశమై మాట్లాడారు. పది విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. చదువులో వెనకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

భీమడోలు: ధర్మరాజుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పూళ్ల పంచాయతీ విభజనకు వినతి.. పూళ్ల(భీమడోలు): పూళ్ల పంచాయతీని విభజించాలని అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ధర్మరాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, పీఆర్ అధికారులకు వేర్వేరుగా అర్జీలు సమర్పించారు. వారు మాట్లాడుతూ.. మేజరు పంచాయతీ పూళ్లలో ఎం.ఎం.పురం, సాయిన్నపాలెం, నాగేశ్వరపురం గ్రామాలున్నాయని, పెద్ద పంచాయతీ కావడంతో సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు.

విద్యాశాఖలో విలీనం చేయండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షలో పని చేస్తున్న తమను విద్యా శాఖలో విలీనం చేయాలని పలువురు సీఆర్పీలు విజ్ఞప్తి చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం, మండల విద్యా వనరుల కేంద్రంలో అధికారులకు వేర్వేరుగా గురువారం వినతిపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ.. చాలీచాలని జీతాలతో 12 ఏళ్లుగా క్లస్టర్ విషయ నిపుణులుగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. క్లస్టర్ స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్పీలందరినీ అదే క్లస్టర్‌లో కొనసాగించాలని కోరారు.

తహసీల్దారుకు అర్జీ ఇస్తున్న సీఆర్పీలు

ఏలూరు సినిమా

అంబిక డీలక్స్	కొదమసింహం
అంబిక మినీ	రాజు వెడ్స్ రాంబాయి
సాయిబాలాజీ	12ఏ రైల్వేకాలనీ
బాలాజీ	జూటోపియా
సత్యనారాయణ స్క్రీన్ 1	అఖండ 2
సత్యనారాయణ స్క్రీన్ 2	అఖండ 2
సత్యనారాయణ స్క్రీన్ 3	అఖండ 2
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మఫ్టీ పోలీస్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అమరకావ్యం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రేమంటే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	12ఏ రైల్వేకాలనీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	అఖండ 2

సహకార ఉద్యోగుల ఆందోళన బాట!

రేపట్నుంచి నెల రోజుల పాటు నిరసన కార్యక్రమాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల సాధనకు సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సంఘం జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి జనవరి 5 వరకు వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాల చేపట్టనున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 258 పీఏసీఎస్‌లుండగా.. సుమారు 1,100 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 260 మంది సీఈవోలు, 840 మంది ఇతర ఉద్యోగులున్నారు. వీరంతా 6న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కానున్నారు. 8న సంఘాల్లో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని, ఈఆర్పీ లాగిన్ కాకూడదని నిర్ణయించారు. 16న జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయాలు, 22న డీసీసీబీ ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని నిర్ణయించారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే 29న విజయవాడలో మహా ధర్నా, జనవరి 5 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీవీ సత్యనారాయణ, పి.సుబ్బారావు, కోశాధికారి జి.వీరయ్య తెలిపారు.

వంతెన.. నిలిచేనా!

భీమడోలు మండలం కురెళ్లగూడెంలో ఏలూరు కాలువపై నిర్మించిన వంతెన రక్షణ గోడ దెబ్బతింది. ఓవైపు సగానికి లేకపోవడంతో.. వాహనదారులు బిక్కుబిక్కుమంటూ దాటుతున్నారు. వంతెనకు రెండు వైపులా రక్షణ గోడలు నిర్మిస్తామని పీఆర్ డీఈ వేణు గోపాల్ తెలిపారు. - న్యూస్‌టుడే, భీమడోలు

దారిలా.. వెళ్లేదెలా?

నిడమర్రు మండలం చానమిల్లి సచివాలయ ఆవరణలో రైతు సేవా, ఆరోగ్య కేంద్రాలు నిర్మించారు. ఆయా కేంద్రాలకెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే మట్టి రోడ్డు బురదగా మారుతోందని రైతులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

పాదులు.. తప్పని తిప్పలు

గణపవరం మండలం సరిపల్లె వడ్డీలపేటలో విద్యుత్తు పరివర్తకం చుట్టూ పిచ్చిమొక్కలు, పాదులు ఏపుగా పెరిగిపోయాయి. చిన్నపాటి గాలికే విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. పరివర్తకం చుట్టూ ఉన్న పాదులు తొలగించి, సరఫరాకు ఇబ్బందుల్లేకుండా చూస్తామని విద్యుత్తు ఏఈ పరమేశ్వరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

మరమ్మతు.. నిర్లక్ష్యం నిలువెత్తు

ఏలూరు నగరం పోస్టల్ కాలనీలోని ఉద్యానంలో వ్యాయామ పరికరాలు దెబ్బతిన్నాయి. ఓపెన్ జిమ్‌లో కొన్ని మరమ్మతులకు గురై మూలకు చేరాయి. వాటిని నిర్వహణను విస్మరించడంతో.. వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ తుప్పు పడుతున్నాయి. వాటిని వినియోగంలోకి తేవాలని నగరవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు వన్‌టౌన్

చెత్త పోగేసి.. స్వచ్ఛతకు పాతరేసి!

గణపవరం మండలం కేశవరం వంతెన కూడలి నుంచి జల్లికాకినాడకు వెళ్లే ర.భ.శా. రోడ్డు వెంబడి చెత్తాచెదారం పారబోస్తున్నారు. ఆ వ్యర్థాలు దిబ్బలా పేరుకుపోవడంతో.. ఆ మార్గంలో రాకపోకలు సాగించే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఒకట్రెండు రోజుల్లో చెత్త తొలగిస్తామని సర్పంచి నాగేశ్వరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, గణపవరం

సస్పెన్షన్ ఎత్తివేతకు డిమాండ్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఐకాస నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం 11వ రోజు చేరింది. ఏలూరులోని ఆర్టీసీ పెట్రోల్ బంకులో అవినీతికి సంబంధించి నలుగురు ఉద్యోగులపై అక్రమంగా విధించిన సస్పెన్షన్ ఎత్తేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎస్‌కే ఆసిఫ్, కేఎస్ రావు, బి.సుధీర్, కార్తిక్, ఎంవీఆర్‌కే రెడ్డి, కె.సురేశ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: అడవికొలనుకు చెందిన చిన్నిపిల్లి తాటయ్య, లక్ష్మి(46) దంపతులు. గత నెల 19న పెంటయ్య మద్యం తాగి ఇంటికొచ్చారు. మద్యానికి ఇంకా డబ్బులు కావాలని భార్యను అడిగారు. భర్త వైఖరితో విసిగిపోయిన లక్ష్మి.. పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. స్థానికులు గమనించి 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. మృతురాలి కుమారుడు వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

పశువుల అక్రమ రవాణా

కేసు నమోదు.. ఒకరి అరెస్టు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అనకాపల్లికి చెందిన గొల్లా త్రిమూర్తులు పరిసర ప్రాంతాల్లో ఆవులు, పెయ్య దూడలు కొనుగోలు చేశారు. వాటిని అక్రమంగా కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లోని సంతకు వాహనంలో తరలిస్తున్నారు. మార్గం మధ్యలోని ఆశ్రం ఆసుపత్రి వద్ద ఏలూరు గ్రామీణ ఎస్సై బి.నాగబాబు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. పశువుల తరలింపునకు ఎలాంటి దస్త్రాలు లేకపోవడంతో.. త్రిమూర్తులను అరెస్టు చేశారు. పది ఆవులు, నాలుగు పెయ్య దూడలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై తెలిపారు.

మరో ఘటనలో.. దెందులూరు: పార్వతీపురం నుంచి హైదరాబాద్‌కు 45 గోవులను అక్రమంగా వ్యాన్‌ను తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న గో సంరక్షణ ప్రతినిధులు.. కొవ్వలి వద్ద వ్యాన్‌ను అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. వారు వ్యాన్‌ను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. వాహన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివాజీ తెలిపారు.

కోళ్ల వ్యర్థాల వ్యాన్ స్వాధీనం.. ఏలూరు గ్రామీణ: శ్రీపర్రుకు చెందిన జూలూరి రమేశ్ భీమవరం నుంచి గ్రామంలోని చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలను వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఏలూరు గ్రామీణ ఎస్సై నాగబాబు.. వాహనాల తనిఖీ చేపట్టి వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రమేశ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

ఉత్తర గోదావరిగా పేరు మార్చండి

భీమడోలు, న్యూస్‌టుడే: జిల్లా పేరును ఉత్తర గోదావరిగా మార్చాలని గోదావరి జిల్లాల సాధన సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో.. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఆగడాలలంక, చెట్టున్నపాడు పంచాయతీల్లోని సొసైటీ కొల్లేరు భూముల్లో సంప్రదాయ పంటల సాగును అధికారులు అడ్డుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలంటూ ఆయా గ్రామాల ప్రజలు అర్జీ ఇచ్చారు. పెదలింగంపాడుకు కొత్త మంచినీటి పైపులైను ఏర్పాటు చేయాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు. భీమడోలు ఇందిర కాలనీలో మురుగు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఆయా ఫిర్యాదులపై వీరాంజనేయులు సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్ శేషగిరి, నాయకులు పెద్దిరాజు, ప్రసాద్, పుల్లయ్యానాయుడు, యుగంధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గన్నికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రైతుల సమస్యలు పరిష్కరించండి: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రైతు సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. స్థానిక స్ఫూర్తి భవనంలో సీపీఐ జిల్లా నిర్మాణ ఉప సంఘ సమావేశం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కర్షకులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 10న అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 13న ఏలూరులో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర భూ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సుకు అన్ని మండలాల వ్యవసాయ కార్మికులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 నుంచి 26 వరకు సీపీఐ శత వార్షికోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు. నాయకులు బండి వెంకటేశ్వరరావు, కారం దారయ్య, నిమ్మగడ్డ నరసింహ, తొర్లపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

యాచకురాలి నిజాయతీ

వ్యాపారికి పోగొట్టుకున్న నగదు అందజేత

వ్యాపారికి నగదు ఇస్తున్న మహిళ

భీమడోలు, న్యూస్‌టుడే: కూటికి, గూటికి మాత్రమే పేదరికమని.. గుణానికి, నిజాయతీకి కాదని చాటిచెప్పిందో యాచకురాలు. ఆటోలో దొరికిన నగదును బాధితుడికి అందజేసి శభాష్ అనిపించుకుంది. గుండుగొలనుకు చెందిన తిరుమలశెట్టి కరుణ చిన్నపాటి పనులు చేస్తూ.. యాచిస్తూ కుమారుడితో కలిసి జీవనం సాగిస్తోంది. గురువారం ఆటోలో భీమడోలు కూడలికి బయల్దేరింది. ఇదే ఆటోలో కాకినాడ సమీప కొండయ్యపాలేనికి చెందిన పాత చీరల వ్యాపారి జువ్వల సత్యనారాయణ ఎక్కారు. భీమడోలు కూడలిలో ఆటో దిగే సమయంలో ఆయన జేబులోని రూ.36 వేల కట్ట జారిపడిపోయింది. ఆయన గమనించకుండా వెళ్లిపోయారు. వెనకే ఆటో దిగిన కరుణకు నగదును గమనించి తీసుకుంది. ఆపై పోలీసుస్టేషన్‌కు బయల్దేరింది. ఈలోపు నగదు పోగొట్టుకున్నట్లు గుర్తించిన వ్యాపారి సైతం స్టేషన్‌కొచ్చాడు. అక్కడ పోలీసుల సమక్షంలో బాధితుడికి నగదు అందజేసి నిజాయతీ చాటుకుంది.

నీటి పరీక్షలపై అవగాహన

భీమడోలు, న్యూస్‌టుడే: కురెళ్లగూడెంలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్ ఆధ్వర్యాన చేపల చెరువుల వద్ద గురువారం నీటి నాణ్యత పరీక్షలు చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనపై మత్స్య శాఖ మండలాధికారి నీలాపు దుర్గాభవాని అవగాహన కల్పించారు.

ఘనంగా దత్తాత్రేయుడి జయంతి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆదివారపుపేట శిర్డీ సాయి ప్రేమ మందిరంలో దత్తాత్రేయుడి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత సాయినాథుడి ప్రాంగణంలో దత్తాత్రేయుడిని కొలువుదీర్చి సుందరంగా అలంకరించారు. ఆపై 108 రకాల మిఠాయిలు, పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

ఉంగుటూరు: దత్త జయంతి సందర్భంగా కాగుపాడు సాయి బాబా ఆలయంలో గురువారం ప్రత్యేకాభిషేకాలు, పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయావరణలో అన్న సమారాధన చేపట్టారు. బాదంపూడిలోని శ్రీబాల సుబ్రహ్మణ్య దత్త క్షేత్రంలోనూ జయంతి వేడుకలు నిర్వహించారు.

కనకదుర్గమ్మ గ్రామోత్సవం

భీమడోలు: స్థానిక కాలువ గట్టుపైనున్న కనకదుర్గమ్మ భవాని పీఠంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, పూజలు చేశారు. భవానీ మాలధారులు గురుస్వామి దుర్గారావు పర్యవేక్షణలో అమ్మవారి విగ్రహాన్ని అశ్వ వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.

ప్రతిభకు దిక్సూచి!

పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు | పుస్తక పఠనంపై పిల్లల్లో ఆసక్తి

నా పేరు పవిత్ర. అడవికొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. మా బడిలోని గ్రంథాలయంలో రోజూ వివిధ రకాల పుస్తకాలు చదువుతున్నా. తద్వారా పాఠశాల, మండల స్థాయిలో నిర్వహిస్తున్న వ్యాసరచన, క్విజ్ పోటీల్లో పాల్గొని బహుమతులు సొంతం చేసుకుంటున్నా. గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపొందుతోంది.

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: జీవన విధానంలో సత్ప్రవర్తన, మంచి చెడుల విశ్లేషణకు పుస్తక పఠనం కీలకం. తరగతి గదిలో పాఠ్య పుస్తకాలతో నిత్యం కుస్తీ పట్టే విద్యార్థులు.. ఇతరత్రా అంశాలపైనా పట్టు పెంచుకునేలా కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసి.. వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచుతోంది. కథల పుస్తకాలు ద్వారా పిల్లల్లో ఊహాశక్తి పెంచి.. సృజనకు పదును పెడుతోంది. నైతిక విలువలూ నేర్పిస్తోంది. పాఠశాలల్లోని గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. వివిధ పోటీ పరీక్షల్లో రాణిస్తుండటం విశేషం. భవిష్యత్తులో ఉపాధి కల్పనకు తోడ్పడతాయి.

అడవికొలనులో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

20 వేల పుస్తకాలు.. ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలున్నాయి. మొత్తం 213 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు సుమారు 13,870 మంది చదువుతున్నారు. ఇటీవల అన్ని పాఠశాలలకు కలిపి రమారమి 20 వేల పుస్తకాలను కేటాయించారు. 'గ్రంథాలయ పుస్తకాలు చదివించేందుకు విద్యార్థులకు సమయం ఇస్తున్నాం. పాఠ్య పుస్తకాలతోపాటు ఇతర పుస్తకాలు, దినపత్రికలు చదివితే విద్యార్థుల్లో విజ్ఞానం, విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు పెరుగుతుంది. వారి ఉన్నతికి బాటలు ఏర్పడతాయి' అని నిడమర్రు ఎంఈవో-2 శేషగిరిరావు తెలిపారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

నేత్రపర్వంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల శ్రీవారి గ్రామోత్సవం గురువారం రాత్రి నేత్రపర్వంగా సాగింది. కృత్తిక నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తొళక్కం వాహనంపై ఊరేగారు. తొలుత ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

ఆంజనేయుడికి పుష్పాలంకరణ

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం, గూటాల గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో గురువారం స్వామికి ఏకవార పంచామృత అభిషేకం తోపాటు సహస్ర నాగవల్లి అర్చన, తులసి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పోలవరం ఆంజనేయస్వామి ఉత్సవ కమిటీ వారు పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందజేశారు.

వేంకన్న సేవలో బాలరాజు

తిరుమలలో ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తిరుమలలో గురువారం ఉదయం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థాన పండితులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

వివాదాస్పద భూమి పరిశీలన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అంతర్వేదిగూడెం రెవెన్యూ పరిధిలోని ఇనుమూరు సమీపాన గిరిజన, గిరిజనేతరుల మధ్య వివాదాస్పదంగా ఉన్న భూమిని తహసీల్దారు పీవీ చలపతిరావు గురువారం పరిశీలించారు. ఇరువర్గాలకు సంబంధించిన దస్త్రాలను చూశారు. ఉప తహసీల్దారు పాయం రమేశ్, ఎస్సై దుర్గామహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అవకతవకలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట పంచాయతీ కొండగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో నిబంధనల ప్రకారం పిల్లలకు గుడ్లు, పాలు పంపిణీ చేయడం లేదని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యంపై తగు విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

ప్రతిభకు పట్టం.. చదువుకు ఊతం

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షార్థులకు 'ఈనాడు' అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎంఈవో సురేశ్‌బాబు

పాల్గొన్న విద్యార్థులు

కొయ్యలగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో నిర్వహించే ఎన్‌ఎంఎంఎస్ పోటీ పరీక్ష ద్వారా విద్యార్థుల ప్రతిభ గుర్తింపు, నాలుగేళ్లపాటు ఉపకార వేతనం దక్కుతుందని మండల విద్యాశాఖ అధికారి(ఎంఈవో) జె. సురేశ్‌బాబు పేర్కొన్నారు. ఈ నెల 7న ఎన్‌ఎంఎంఎస్(జాతీయ ప్రతిభ ఉపకార వేతన) పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో పరీక్షార్థులకు కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చక్కని సాధనతో మూడు గంటల పరీక్ష సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు డీఎన్‌వీ రామారావు మాట్లాడుతూ ఈ పరీక్షలో అర్హత సాధించినవారికి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున నాలుగేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం రూ. 48 వేలు ఉపకార వేతనం అందజేస్తుందన్నారు. జవాబులను ఓఎంఆర్ పత్రాల్లో గుర్తించే విధానాన్ని, పాటించాల్సిన జాగ్రత్తలను ఉపాధ్యాయుడు జి. శ్రీనివాస్ వివరించారు.

జిల్లాలో పరీక్షకు హాజరయ్యే	
అభ్యర్థులు:	2,654 మంది
పరీక్ష కేంద్రాలు:	12
ఏలూరు డివిజన్ :	6
నూజివీడు డివిజన్:	3
జంగారెడ్డిగూడెం డివిజన్:	3

ప్రశ్నపత్రం సరళి ఇలా..

పరీక్ష 180 మార్కులకు రెండు విభాగాలుగా ఉంటుంది. మెంటల్ ఎబిలిటీ టెస్ట్(మ్యాట్)లో 90, స్కాలస్టిక్ అప్టిట్యూడ్ టెస్ట్(శాట్)లో 90 మార్కుల ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు కేటాయించారు.

ఉత్తీర్ణత సాధించాలంటే..

ఓసీ, బీసీ విద్యార్థులు కనీస మార్కులు మ్యాట్‌లో 36, శాట్‌లో 36 మార్కులు సాధించాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 29 చొప్పున రెండు విభాగాల్లోనూ సాధించాల్సి ఉంది. ఎనిమిదో తరగతి విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు అర్హులు.

పింఛన్‌లో 5శాతం నిలిపివేస్తూ చర్యలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏలో పనిచేసిన పూర్వ పీవో, విశ్రాంత అధికారి సూర్యనారాయణపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని వచ్చిన ఆరోపణలపై ఆయన పింఛనులో ప్రత్యేక కాలానికి ఐదు శాతం నిలిపివేస్తూ రెవెన్యూ శాఖ చర్యలు తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి (పూర్తి అదనపు బాధ్యతలు) సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇక్కడ పనిచేసిన కాలంలో వచ్చిన ఆరోపణలు, వాటిపై అనిశా, ఉన్నతాధికారుల నివేదిక ఆధారంగా తాజాగా నిర్ణయించారు.

12న మండల సమావేశం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 12న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.జ్యోతి తెలిపారు. అధికారులు సమగ్ర నివేదికలతో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

ఉప్పరిల్లిలో మంచినీటి ఎద్దడి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఉప్పరిల్లిలో మంచినీటి ట్యాంకుకు చెందిన మోటారు చెడిపోయి వారం రోజులుగా తాగు నీరు రావడం లేదు. చెడిపోయిన మోటారు బోరులో ఇరుక్కుపోవడంతో గ్రామంలో ఉన్న చేతిపంపుల నీరే ఆధారమయ్యింది. ఆ నీరు కలుషితంగా వస్తుండటంతో, ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేశామని, ట్యాంకుకు కొత్తబోరు వేసి, కొత్త మోటారు బిగించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు సత్వర చర్యలు తీసుకున్నామని పంచాయతీ ఇన్‌ఛార్జి అధికారి సతీశ్‌కుమార్ తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెం ఎస్సీ కాలనీ వద్ద డ్రెయిన్లు చెత్తతో పేరుకుపోయాయి. మురుగు ముందుకు వెళ్లక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - పూలపల్లి రవి, కొయ్యలగూడెం

✓ చెత్త తొలగింపజేస్తాం - జగదీష్, పంచాయతీ కార్యదర్శి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ? టి.నరసాపురం నుంచి మక్కినవారిగూడెం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి ఛిద్రమైంది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంది - యన్. కృష్ణ, మక్కినవారిగూడెం

✓ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే రహదారి మరమ్మతులు చేపడతాం - హరికృష్ణ, ఆర్‌అండ్‌బీ డీఈ, జంగారెడ్డిగూడెం

రసాయన విపత్తు..నివారణ మార్గాలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో రసాయనాల వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఆడమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు అన్నారు. గురువారం ఈ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి క్విజ్ పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. రసాయన విభాగం అధ్యాపకులు ఉషారాణి, ఇందిరాకుమారి, ఏడుకొండలు, కల్పన పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో విద్యా వికాస్ విద్యా సంస్థల డైరెక్టర్ సతీష్ చంద్ తదితరులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : స్థానిక విద్యా వికాస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి.హరిణి, జె. ఉషశ్రీ, వి.తన్విశ్రీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వారికి విద్యా సంస్థల డైరెక్టర్ సతీష్ చంద్ బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బాబూరావు, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

టి.నరసాపురం, న్యూస్‌టుడే: వార్షిక మరమ్మతుల దృష్ట్యా టి.నరసాపురం, మక్కినవారిగూడెం, బండివారిగూడెం, మర్రిగూడెం తిరుమలదేవిపేట విద్యుత్తు ఉప కేంద్రాల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా విద్యుత్తు ఉప కేంద్రాల పరిధి గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జంగారెడ్డిగూడెం విద్యుత్తు శాఖ ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

కామవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ స్థలాలు, ఆస్తుల ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కార్యదర్శి రవినాయక్ తెలిపారు. గురువారం స్థానిక చౌతనా సెంటరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద రహదారికి అడ్డుగా పలువురు తోపుడు బండ్లతో వ్యాపారాలు చేస్తున్న వారిని సిబ్బంది తొలగించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.

అధికారికి సన్మానం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: నిబద్ధతతో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని బండివారిగూడెం సర్పంచి నాళం శిరీష అన్నారు. ఆ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన నాగలక్ష్మి ఉద్యోగోన్నతిపై గ్రామ సచివాలయాల మండల అధికారిగా వెళ్లడంతో గురువారం ఆమెను కూటమి నాయకులు సన్మానించారు. నాయకులు బండ్రెడ్డి సత్యనారాయణ, సాదు పెంటయ్య, అడపా మూర్తిరావు, పాపోలు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన వైద్యులు

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాసరావుకు గురువారం మధ్యాహ్నం గుండెపోటు రావడంతో వెంటనే చింతలపూడి ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు రసూల్, శిరీష రోగి గుండెపోటుకు గురైనట్లు నిర్ధారించి వెంటనే రూ.40 వేలు విలువ కలిగిన టెనెక్టోప్లాజ్ ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో కాసేపటికి శ్రీనివాసరావు ఆరోగ్యం కుదుటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

'సేవలు క్రమబద్ధీకరించండి'

విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న సీఆర్‌ఎం ఉపాధ్యాయులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: విద్యాశాఖలో పని చేస్తున్న సీఆర్‌ఎంటీలను క్రమబద్ధీకరించాలని మండల సీఆర్‌ఎం టీచర్లు గురువారం విద్యాశాఖాధికారి, తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2012 నుంచి సేవలు అందిస్తున్న సీఆర్‌ఎంటీలకు పెరిగిన జీవన ప్రమాణాలకనుగుణంగా సౌకర్యాలు కల్పించాలన్నారు. కమలాకర్, నాగేశ్వరరావు, బలరాం, శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఏలూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారికోర్టు,ఏలూరు

ఐ.ఎ.నెం.879/2024 ఐ.ఎ.నెం.89/2023
ఓ.యస్.నెం.406/2018

శ్రీ బొడ్డు జీవన్‌రాజు ...పిటీషనరు / వాది
మరియు
శ్రీపసుపులేటి వెంకటేశ్వరరావు
వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాది

పై నెంబరు పిటీషను ఐ.ఎ.నెం.89/2023 రెస్టోర్ చేయవలసినదిగా కోరుతూ దాఖలు చేయగా రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది.02.01.2026 తేదికి వాయిదా అయివున్నది. కాబట్టి రెస్పాండెంట్ పై తేది ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమున కేసు తీర్మానించబడును.

స్థలము: ఏలూరు (ఎస్.వి.ఆర్.గాంధీ)
తేది :01.12.2025 అడ్వకేట్

నారు మడికి చీరకట్టు..!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పైదావారిగూడెం సమీపం బుట్టాయగూడెం- జంగారెడ్డిగూడెం మండలాల సరిహద్దున ఒక పొలంలో ముసలయ్య అనే రైతు పెంచుతున్న పొగాకు నారు మడుల చుట్టూ.. రంగు రంగుల పాత చీరలను రక్షణగా కప్పారు. వీటి వల్ల పురుగులు, పక్షుల దాడి బారిన పడకుండా, మొక్కలు బాగా ఎదిగేందుకు దోహదమవుతుందని వెల్లడించారు.

జిల్లాకు ఉత్తర గోదావరిగా పేరు మార్చండి

భీమడోలు, న్యూస్‌టుడే: జిల్లా పేరును ఉత్తర గోదావరిగా మార్చాలని గోదావరి జిల్లాల సాధన సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో.. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఆగడాలలంక, చెట్టున్నపాడు పంచాయతీల్లోని సొసైటీ కొల్లేరు భూముల్లో సంప్రదాయ పంటల సాగును అధికారులు అడ్డుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలంటూ ఆయా గ్రామాల ప్రజలు అర్జీ ఇచ్చారు. పెదలింగంపాడుకు కొత్త మంచినీటి పైపులైను ఏర్పాటు చేయాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు. భీమడోలు ఇందిర కాలనీలో మురుగు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఆయా ఫిర్యాదులపై వీరాంజనేయులు సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్ శేషగిరి, నాయకులు పెద్దిరాజు, ప్రసాద్, పుల్లయ్యనాయుడు, యుగంధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల ఆందోళన బాట!

రేపట్నుంచి నెల రోజులపాటు నిరసన కార్యక్రమాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల సాధనకు సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సంఘ ఐకాస పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి జనవరి 5 వరకు వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాల చేపట్టనున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 258 పీఏసీఎస్‌లుండగా.. సుమారు 1,100 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 260 మంది సీఈవోలు, 840 మంది ఇతర ఉద్యోగులున్నారు. వీరంతా 6న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కానున్నారు. 8న సంఘాల్లో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని, ఈఆర్‌పీ లాగిన్ కాకూడదని నిర్ణయించారు. 16న జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయాలు, 22న డీసీసీబీ ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని నిర్ణయించారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే 29న విజయవాడలో మహా ధర్నా, జనవరి 5 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీవీ సత్యనారాయణ, పి.సుబ్బారావు, కోశాధికారి జి.వీరయ్య తెలిపారు.

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) ELURU

E.P.42/2021 O.S.No.22/2011

Between :
Sanapala Bhaskara Rao ... Decree - Holder
AND
Smt.Bommidi (Daneti)Girija and others ... Judgement-Debtors

AUCTION PUBLICATION

Where as the DHR obtained decree against the JDRS above named and the property of JDRs brought the below mentioned EP schedule property to sale in the above Principal civil judge (Senior Division) Eluru fixed the date on 31.12.2025 for the sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction .
Take notice that the persons who intended to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the honorable court on 31.12.2025 at 10.30 A.M. on words and participate in auction
Schedule:West Godavari district now called as Eluru District Bhimadole sub-registry, Dwaraka Tirumala Mandal, P. Kannapuram Village an extent of Ac.2-59 cents in R.S.No. 214/3 in the following Boundaries: East:Land of Daneti Damodhara Rao,South:Land of Pitta Sree Ramulu etc., West :Land of Badine Markhandeyulu and penu seethaya North : Punta .
In the above boundaries an extent of 2-59 cents Dry Land.

D.H.R Value : Rs.10,00,000/-
Amine Value : Rs. 77,70,000/-

S.V.R.GANDHI
Advocate ,Eluru

విజేతలకు బహుమతులు

వేలేరుపాడు (గ్రామీణ), న్యూస్‌టుడే: దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఎంఈవో 2 వీవీ సత్యనారాయణ గురువారం బహుమతులు అందజేశారు.

కలప ట్రాక్టర్లు పట్టివేత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అక్రమంగా కలప తరలిస్తున్న వాహనాలను జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత రామనాథన్ రాత్రిపూట తనిఖీల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున దెందులూరు మండలం గాలాయిగూడెం నుంచి కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెం గ్రామానికి నాలుగు ట్రాక్టర్లు, ఓ లారీలో బ్యారన్‌కు వినియోగించే కలపను తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహనాలు, కలపకు ఎటువంటి పత్రాలు చూపించకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనాలను సీజ్ చేసి కలపను ధ్రువీకరించాల్సిందిగా అటవీశాఖాధికారులకు నివేదించినట్లు ఎస్సై తెలిపారు.

జూద శిబిరంపై దాడి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బయ్యనగూడెంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై వి.చంద్రశేఖర్ గురువారం తెలిపారు. వారి నుంచి రూ.3,060 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

రేషన్ బియ్యం స్వాధీనం

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండలం ధర్మాజీగూడెం శివారులో అక్రమంగా లోడ్ చేసి ఉన్న రేషన్ బియ్యం వాహనాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ డీటీ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ దాడిలో రూ. 2.35 లక్షల విలువ కలిగిన ఐదు టన్నుల బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభం

రిబ్బను కత్తిరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు బాబ్జీ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం డీఎల్‌డీవో కార్యాలయం గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ ప్రత్యక్షంగా పాల్గొని రిబ్బన్ కత్తిరించారు. ఈ కార్యాలయాన్ని స్థానిక గిరిజన సంక్షేమ శాఖకు చెందిన భవనాల్లో ఏర్పాటు చేశారు. ఇక్కడే డీఎల్‌పీవో, డ్వామా ఏపీడీ కార్యాయాలను ఏర్పాటు చేయనున్నారు. డీఎల్‌డీవో ఎం.రాజు, డీఎల్‌పీవో సుబ్బరాయన్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ వినతి

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్మిక నాయకులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పురపాలక కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మిక సంఘం నాయకులు గురువారం కమిషనర్ కేవీ రమణకు వినతి పత్రం అందజేశారు. ఏపీ ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సోమయ్య ఆధ్వర్యం వహించారు.

బోధకుల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

పోలవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏలూరు, కైకలూరు, కలిదిండి, నూజివీడు మున్సిపల్, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉర్దూ, సంస్కృతం, హిందీ, గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం తాత్కాలిక ప్రాతిపదికన బోధకుల్ని నియమిస్తుందని.. పోలవరం మండలంలోని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఇన్‌ఛార్జి ఎంఈవో ఎల్.సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు నమూనాను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తీసుకొని శుక్రవారం సాయంత్రంలోగా అందజేయాలన్నారు.

మానసిక ఆరోగ్యంతోనే నాణ్యమైన విద్య



సదస్సులో మాట్లాడుతున్న మానసిక ఆరోగ్య కౌన్సిలర్ స్వాతి

కుక్కునూరు, న్యూస్‌టుడే: మానసిక ఆరోగ్యంతోనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని కౌన్సిలర్ స్వాతి తెలిపారు. బుధ, గురువారాల్లో రెండు రోజులపాటు వేలేరులోని కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, కేరీర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముగింపు రోజు గురువారం నాడు జరిగిన కార్యక్రమంలో మానసిక ఆరోగ్య కౌన్సిలర్‌లు సుధీర్‌కుమార్, స్వాతిలు తరగతులు నిర్వహించారు. లక్ష్యం ఆధారిత చదువును అలవర్చుకోవాలన్నారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకొని, చదువులో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాఘవమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల జయంతి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల విగ్రహానికి పూజలు చేశారు. రామాలయం ఈవో కలగర శ్రీనివాస్, సుబ్బయాచారి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

చింతలపూడి, న్యూస్‌టుడే: మఠంగూడెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందలపు సత్యనారాయణ(95) గురువారం మృతి చెందారు. ఆయన మాజీ మంత్రి దివంగత కోటగిరి విద్యాధరరావుపై మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, ముత్తారెడ్డి, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు.

గిరిజనం మాటలు.. పదాల మూటలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మన్యం ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనుల భాషలు, సంస్కృతి, సంప్రదాయాలకు ఒక ప్రత్యేకత ఉంది. అనాదిగా పాటిస్తున్న వాటిని పరిరక్షించి, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఈ క్రమంలో పూర్వ, ప్రాథమిక తరగతుల విద్యార్థులకు నూతన తరహా విద్య అందుబాటులోకి తీసుకొచ్చింది. చిత్రాల ఆధారంగా పదాలను పరిచయం చేసి బోధనాభ్యాసనకు ఉపయోగపడే విధంగా 'చిత్ర పదకోశం' రూపకల్పన చేస్తున్నారు. గిరిజన భాషలు, విద్యాభివృద్ధికి ఇవి ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

60 మంది బృందంతో రచనలు

కోయభాష పదకోశం రూపకల్పనలో పాల్గొన్న ప్రతినిధులు

రాష్ట్రంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో సవర, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివాసీ ఒడియా, కొండ, కువి, చింతూరు, ఏలూరు జిల్లాలో కోయ, అనంతపురం, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో సుగాలీ భాష వాడుకలో ఉన్నాయి. ఆయా భాషల్లో ఆయా ప్రాంతాల్లోని సంస్కృతి, సంప్రదాయాలను తెలుపుతూ పదకోశాలు రూపొందిస్తున్నారు. ఐటీడీఏల పరిధిల్లో గిరిజన భాషలపై పట్టు ఉన్న అరవై మందితో కూడిన బృందం ఈ దిశగా కృషి చేస్తోంది. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదాభార్గవి పర్యవేక్షణలో గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణ మిషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం రుషికొండలో రెండు విడతలుగా కార్యశాల నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పూర్వ ప్రాథమిక, ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు విద్యార్థులకు బోధన, అభ్యసనకు ఉపయోగపడే విధంగా వీటిని రచిస్తున్నారు. ఆకర్షణీయమైన రంగుల చిత్రాలు గిరిజన భాషలోని పదానికి తెలుగు, ఆంగ్లం భాషల్లో అర్థాలు తెలియజేస్తాయి. మైసూర్‌లోని భారతీయ భాషల కేంద్ర సంస్థ (సీఐఐఎల్)కు చెందిన భాషా నిపుణుడు రమేశ్‌భూషణ్ మార్గదర్శకత్వంలో ఈ పదకోశాలను రూపొందిస్తున్నారు. వాటి రచన, రూపకల్పన ప్రక్రియ తుది దశకు చేరిందని బృందం ప్రతినిధి కొమరం సీతారామరాజు తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలకు పూర్వవైభవం

బృంద సభ్యులు వీరే.. కోయభాష పదకోశం రచనలో ఉపాధ్యాయుడు కొమరం సీతారామరాజు సమన్వయకర్తగా కేఆర్‌పురం ఐటీడీఏ పరిధి నుంచి ఉపాధ్యాయులు నూపా నాగేశ్వరరావు, కూరం రామ్‌కుమార్, మడకం పోశమ్మ, రవ్వా వెంకటేశ్వరరావు, గ్రామపెద్ద కొమరం నారాయణదొర, అంగన్‌వాడీ కార్యకర్తలు కుంజా పుష్ప, కురసం సీతామహాలక్ష్మి, చిత్రకారులు పూనెం జయసాయిశ్రీను, కట్టం అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చింతలపూడి బ్రాంచ్ (01002), మెయిన్ రోడ్, చింతలపూడి, ఏలూరు జిల్లా -534460

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(5) & (6) నిబంధనల ప్రకారము జారీ చేయబడినది)

ఋణగ్రహీత : శ్రీ పొట్టి వెంకటేశ్వర రావు, తండ్రి : పి.రాఘవులు, ఇంటి నెం.16-184, డిఎమ్‌సి హోమ్ వీధి, చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా-534460

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చింతలపూడి బ్రాంచ్, చింతలపూడి, ఏలూరు జిల్లా యొక్క అధీకృత అధికారి తేది.06.05.2025 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా (హౌసింగ్ లోన్ ఖాతా నెం.39552350888, ఇన్‌స్టా టాప్ -అప్ లోన్ ఖాతా నెం.41284247143) బకాయి రూ.16,88,437.00 (అక్షరాల పదహారు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే మినహాయించబడును) మరియు వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.17.10.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.23.10.2025 న ఇంగ్లీష్-ది హాన్స్ ఇండియా, తెలుగు-సాక్షి దినపత్రికలలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.06.05.2025 న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తము మరియు తేది.07-05-2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగున వాటితో సహా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా), చింతలపూడి సబ్-రిజిస్ట్రీ, చింతలపూడి గ్రామం & మండలం, పోలీస్ క్వార్టర్స్ ఏరియా, సమీప డోర్ నెం.20-225 వద్ద, ఆర్.యస్. నెం.1173/1బి2 లోని 471 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో "రామ్స్ విల్లా అపార్ట్‌మెంట్" నందు 30 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో, క్రింది అంతస్థులోని 1025 చ.అ.లు (కామన్ ఏరియా & కార్ పార్కింగ్‌లతో కలిపి) విస్తీర్ణంతో ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాటు నెం.జి-02 యావదాస్తి శ్రీ పొట్టి వెంకటేశ్వర రావు, తండ్రి : పి.రాఘవులు గారికి (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3331/2020, తేది.05-08-2020 ప్రకారం) చెందినది.

అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు : సౌందరరాజన్ గారి స్థలము, దక్షిణం : పోలీస్ క్వార్టర్స్ వారికి చెందిన స్థలము, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : ముదు మూర్తి గారి స్థలము.
ఫ్లాట్ హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాటు నెం.జి-01, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

తేది: 04.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : చింతలపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

సచివాలయాల్లో కౌశలం పరీక్షలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని సచివాలయాల్లో కంప్యూటర్ ఆధారిత కౌశలం పరీక్షలు నిర్వహిస్తున్నారు. సర్వే నిర్వహించి వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల పేర్లు ముందుగా నమోదు చేశారు. వీరందరికి ఈ నెల 6 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రభుత్వం అందించిన వెబ్ కెమెరాలు, ఇతర పరికరాలతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి నాలుగు గంటల వరకు ఈ పరీక్షలు చేపడుతున్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య హవనం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి కల్యాణ మహోత్సవాలు కొనసాగుతున్నాయి. మార్గశిర శుద్ధ త్రయోదశి సందర్భంగా గురువారం సుబ్రహ్మణ్య హవనం నిర్వహించారు. ఆరోగ్యం, సంతానం, అన్యోన్య దాంపత్యం, వ్యాపారాభివృద్ధి, కుజదోష నివారణ, వివాహ ప్రాప్తి కోసం పలువురు పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, జనసేన నాయకులు ఏఎస్ బాబు, శ్రీహరిపురం సర్పంచి పరసా విశ్వేశ్వరరావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఏసీ ఆర్.గంగా శ్రీదేవి, బొంగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ? నూజివీడు పట్టణంలో కోతులు, కుక్కల బెడద అధికంగా ఉంది. రహదారిపై ప్రయాణించాలంటేనే భయంగా ఉంటోంది. **- గణపతిరావు, విశ్రాంత ఉద్యోగి**

✔ మీ వార్డు సచివాలయ కార్యదర్శికి రాత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వండి. ప్రస్తుతం కోతులను పట్టుకుంటున్నారు. చర్యలు తీసుకుంటారు. **- కె.పీరయ్య, మున్సిపల్ కమిషనర్**

స్పందనకు స్పందనం

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వదర్లపాడు నుంచి బ్రాంచి రోడ్డుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని స్థానికుడు సత్యనారాయణ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి జీవన్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెలగని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు.

కల్లాల్లేక అన్నదాతకు కష్టాలు

మండవల్లి, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి కల్లాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర దక్కాలంటే ధాన్యాన్ని తప్పక ఆరబెట్టుకుని గింజలోని తేమ శాతాన్ని తగ్గించుకోవాలి. ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి కల్లాలు లేక రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. రహదారులు, పాఠశాలల మైదానాలు.. ఇలా ఎక్కడి పడితే అక్కడ ధాన్యం ఆరబెట్టుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అయ్యవారి రుద్రవరంలో రోడ్డుపక్కన..

నియోజకవర్గంలో ఇలా.. కైకలూరు నియోజకవర్గంలోని 46 గ్రామాల్లో 40 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఏ వ్యవసాయ గ్రామాన్ని చూసినా రహదారి వెంట ధాన్యాన్ని ఆరబోసుకునే రైతులే కనిపిస్తున్నారు. గతంలో రైతులు తమకున్న కల్లాల్లో ధాన్యాన్ని కొన్ని రోజులు ఉంచి తర్వాత అమ్ముకునేవారు. గ్రామాల్లో పంట కల్లాల కోసం కొంత ఊరుమ్మడి స్థలాలు ఉండేవి. ప్రస్తుతం అవి ఆక్రమణలకు గురవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

పెరిగిన డిమాండ్.. ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి అవసరమైన బరకాలకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీంతో ఒక్కో బరకానికి రూ.50 నుంచి రూ.100 వరకు అద్దె వసూలు చేస్తున్నారు. బరకాల కొరతతో చాలా చోట్ల రైతులు చిరిగి పోయిన బరకాలతోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో 50 శాతం రాయితీతో ప్రభుత్వ బరకాలను రైతులకు ఇచ్చే వారు. దీనిపై ఆర్డీవోను అంబరీశ్‌ను సంప్రదించగా కల్లాల ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

ప్రమాదాలు.. రోడ్లపైనా, చిన్న చిన్న పంట గట్లపై, మైదానాల్లో ధాన్యాన్ని ఆరబోసుకోవడం.. తిరిగి బస్తాలకు ఎత్తడం లాంటి పనులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పని చేయాల్సి వస్తోంది. మరోపక్క రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని ఆరబోసుకోవడం కల్లం ఏర్పాటు చేస్తే తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవడం, నూర్పిళ్లు చేయడం, నిల్వ చేసుకోవడానికి వీలవుతుందని రైతులు చెబుతున్నారు.

దత్తాశ్రమంలో మహా చండీయాగం

పాల్గొన్న భక్తులు

మండవల్లి, న్యూస్‌టుడే: గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో లోకుమూడి దత్తాశ్రమంలో పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం కనులపండువగా మహా చండీయాగాన్ని నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి గురజాడ ఉదయ్ శంకర్ దంపతులు పీటలపై కూర్చుని అనఘ సమేత దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున వచ్చిన మహిళలు విష్ణుశ్వర పూజ, లలితా సహస్ర నామార్చన చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

నవగ్రహ అనుగ్రహ క్షేత్రంలో పూజలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు శివార్లలో అన్నవరం రహదారిలో ఉన్న నవగ్రహ అనుగ్రహ క్షేత్రంలో గురువారం నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాల్లో నూజివీడు మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య దంపతులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకుల పర్యవేక్షణలో వివిధ పూజలను నిర్వహించారు. హోమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకుడు జొరిగే సత్యనారాయణ ఆధ్వర్యంలో పౌర్ణమి, అమావాస్య రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

తొలగిన జగన్ చిత్రం

ఈనాడు కథనానికి స్పందన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినా వాడవల్లిలోని ఆర్ఎస్‌కేపై జగన్ చిత్రం, హెల్త్ సెంటరుపై డాక్టర్ వైఎస్సార్ పేరునే కొనసాగడంపై ఆదివారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వివరణ ఇవ్వాల్సిందిగా మండలాధికారులను ఆదేశించారు. దీంతో వాటిని తొలగించారు. హెల్త్ సెంటర్‌పై వైఎస్సార్ పేరుపై రంగు వేశారు. నలుపు రంగు వేయడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు.

వినోదానికి ఆకర్షితులైతే.. పతనానికి చేరువైనట్లే
'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో కరస్పాండెంట్ శ్రీనివాసరావు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఫోన్‌లో ఉన్న వినోదానికి యువత ఆకర్షితులైతే విద్యార్థి జీవితం పతనానికి చేరువైనట్లే అని నూజివీడు త్రివిధ పాఠశాల కరస్పాండెంట్ సబ్బినేని శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నూజివీడు త్రివిధ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మొబైల్‌లో అనవసర విషయాలపై దృష్టి సారించకుండా ఉపయోగకరమైన విషయాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఉపన్యాస పోటీల్లో ప్రథమ స్థానాన్ని ఎం.గీతికా లక్ష్మి, ద్వితీయ స్థానం యు.ఆరాధ్య, తృతీయ స్థానం యు.రక్షితలు విజేతలుగా నిలిచారు.

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వద్దు: సబ్ కలెక్టర్

తేమ శాతం కొలిచే పరికరాన్ని పరిశీలిస్తున్న వినూత్న

ముసునూరు, న్యూస్‌టుడే: ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వద్దని, రైతులకు అందుబాటులో ఉండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సబ్ కలెక్టర్ వినూత్న అన్నారు. గురువారం ముసునూరు మండలం గోపవరం, కాట్రేనిపాడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. తేమ శాతం తీసే విధానాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు దస్త్రాల్లో నమోదు చేయాలని, అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. తహసీల్దార్ ప్రశాంతి, ఏవో చాముండేశ్వరి పాల్గొన్నారు.

కొనసాగిన నిరాహార దీక్ష

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఐకాస నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం 11వ రోజు చేరింది. ఏలూరులోని ఆర్టీసీ పెట్రోల్ బంకులో జరిగిన అవకతవకలకు సంబంధించి నలుగురు ఉద్యోగులపై అక్రమంగా విధించిన సస్పెన్షన్ ఎత్తేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎస్కే ఆసిఫ్, కేవీఎస్ రావు, బి.సుధీర్, కార్తిక్, ఎంవీఆర్కే రెడ్డి, కె.సురేశ్ పాల్గొన్నారు.

ఆక్వా రైతుల సదస్సు విజయవంతం చేయండి

తాడినాడలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

తాడినాడ (కలిదిండి), న్యూస్‌టుడే: తాడినాడలో ఈ నెల 13న నిర్వహించనున్న ఆక్వా రైతుల సదస్సును విజయవంతం చేయాలని చేపల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నంబూరి వెంకటరామరాజు, ఆక్వా రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బి.బలరాం కోరారు. తాడినాడ గ్రామంలో గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. అమెరికా 50 శాతం సుంకాల నేపథ్యంలో సాగుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి, వాటిపై తీర్మానాలు ఆమోదించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సర్పంచి తాడి శ్రీనివాసరావు, రైతు సంఘాల నేతలు కొత్తపల్లి వెంకట బంగార్రాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి, మండల కార్యదర్శి ఎస్ మహంకాళి రావు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు పల్లకి సేవ

హోమగుండంలో నడుస్తున్న భక్తుడు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలోని కనక దుర్గమ్మ తల్లి ఆలయంలో మార్గశిర మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం శోభనగిరి ప్రదర్శనను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, అమ్మవారికి పల్లకి సేవ, కలశ జ్యోతులతో గ్రామోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. భవానీలు, అయ్యప్పలు, గోవింద మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాత్రి అమ్మవారి ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన హోమగుండంలో అయ్యప్పలు, భవానీలు నడిచి భక్తిని చాటుకున్నారు.

పెద్దింట్లమ్మ నామస్మరణతో మార్మోగిన కొల్లేరు.. కైకలూరు, న్యూస్‌టుడే: పెద్దింట్లమ్మా శరణు.. శరణు.. అంటూ అమ్మవారి నామస్మరణతో కొల్లేరు ప్రాంతం మార్మోగింది. మండలంలోని కొల్లేటికోట పెద్దింట్లమ్మ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో ఈవో కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అమ్మవారి మాలధారులు పడి పూజను వైభవోపేతంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అమ్మవారు, దుర్గామాత మాలధారులు భారీగా తరలివచ్చి పడి పూజలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకుడు పరమేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తికి విశేష పూజా కార్యక్రమాలు పలు అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి భక్తి పాటలకు మాలధారులు తన్మయత్వం చెంది ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం ఏర్పాటు చేసిన నిప్పుల గుండాన్ని తొక్కారు.

గోవుల తరలింపును అడ్డుకున్న ఎస్ఐ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: హనుమాన్ జంక్షన్ నుంచి హైదరాబాద్ తరలిస్తున్న 39 గోవులను గురువారం రూరల్ ఎస్.ఐ. జ్యోతి బాసు అడ్డుకున్నారు. ఈ లారీలో ఆవులు 15, కోడె దూడలు 11, ఆవు దూడలు 13 ఉన్నట్లు గుర్తించారు. వీటన్నింటిని గోశాలకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

సాయిబాబా ఆలయానికి భక్తుల రద్దీ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయి బాబా ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు స్వామి వారికి గణపతి హోమం, సహస్ర నామం, క్షీరాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో బాబాను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

అయ్యయ్యో.. బురదకయ్య అనుకునేరు.. సిమెంటు రోడ్డే

మండవల్లి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అయ్యవారి రుద్రవరంలో రోడ్లన్నీ బురదతో దారుణంగా తయారయ్యాయి. ఇటీవల గ్రామంలో ట్రాక్టర్లతో మట్టిని రవాణా చేయడంతో రోడ్లపై పెద్దఎత్తున మట్టి పెళ్లలు పడిపోయాయి. దీనికి వర్షం తోడవడంతో సిమెంట్ రోడ్లు బురదకయ్యలను తలపిస్తున్నాయి. జారుడు బల్లకంటే దారుణంగా జారుతున్న రోడ్లపై వాహనాదారులు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. బురద సమస్య ఎప్పటికి తీరుతుందోనని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.లక్షలు వెచ్చించి.. లక్ష్యం మరిచారు

ముసునూరులో రైతు సేవా కేంద్రం

ముసునూరు, న్యూస్‌టుడే: అన్నదాతకు అవసరమైన అన్ని సేవలు రైతు సేవా కేంద్రాల ద్వారానే అందిస్తామని గత పాలకులు గొప్పలు పలికారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ముసునూరు మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల నిర్మాణానికి రూ.లక్షలు వెచ్చించారు. నిర్మాణాలు చేపట్టి పనులు మధ్యలో వదిలేశారు. ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పంచాయతీరాజ్ ఏఈ దుర్గాప్రసాద్‌ను వివరణ కోరగా నిధులు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అసలే మలుపు.. ఆపై మురుగు!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ - నూజివీడు ప్రధాన రహదారిలో ఆగిరిపల్లి మసీదు కూడలి దగ్గర నిర్మించిన సీసీ రహదారి ప్రమాదకరంగా మారింది. ఆ మలుపు దగ్గర మురుగు కాలువ ఉండటంతో రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పించేందుకు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో మురుగు కాలువ కనపడక ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు వాహనాలు ఆ ప్రాంతంలో ప్రమాదానికి గురయ్యాయి. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకొంటున్నారు. దీనిపై పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బి డీఈ బాబూరావు తెలిపారు.

శిథిల భవనం.. విధులు భారం

పెచ్చులూడుతున్న పేరూరు సచివాలయ భవనం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పాలన, ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలని గత వైకాపా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చింది. అయితే వీటి నిర్వహణకు అవసరమైన భవనాలు, మౌలిక వసతుల ఏర్పాటులో మాత్రం నిర్లక్ష్యం వహించింది. పేరూరు, దాకరానికి కలిపి పేరూరు పంచాయతీ భవనంలో సచివాలయం ఏర్పాటు చేశారు. ఆ భవనం శ్లాబు పెచ్చులూడి పడుతోంది. ఇనుప చువ్వలు బయటకు వస్తున్నాయి. ఇటీవల మండవల్లి మండలం అయ్యవారి రుద్రవరంలోను సచివాలయ ఉద్యోగిపై శ్లాబు పెచ్చు ఊడి పడిన సంఘటనతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పంచాయతీరాజ్ ఏఈ సాధిక్ పాషాను సంప్రదించగా ప్రస్తుతం సచివాలయాల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని తెలిపారు.

నేడు నూజివీడులో మంత్రి పర్యటన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం నూజివీడులో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు సమాచార శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్న మెగా పేరెంట్స్. టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఉదయం 9.30 గంటలకు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రజా దర్బార్‌లో పాల్గొంటారని చెప్పారు.

ప్రజా దర్బార్‌ను వినియోగించుకోండి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు తెదేపా కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని, ఏవైనా సమస్యలు ఉంటే ఆ కార్యక్రమంలో అర్జీ అందజేసి సమస్యలకు పరిష్కారం పొందవచ్చని ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

మాజీ సీఎం రోశయ్య వర్ధంతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్, ముదినేపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, వర్తక సంఘం నాయకుడు రఘురాం, వాసు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చలువాది వెంకటరత్నం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రోశయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు వై.చంద్రశేఖర్, కె.శ్రీనివాసరావు, వై.రాంబాబు, జె.కోటేశ్వరరావు, వై.రమేశ్, కె.ముక్తేశ్వర రావు, వై.నరసింహారావు పాల్గొన్నారు.

సీఆర్పీల సమస్యలపై దృష్టి పెట్టాలి

డిప్యూటీ తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న సీఆర్పీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా ఆమోదించిన జీవో నం.65 ప్రకారం 4,034 స్కూల్ కాంప్లెక్స్‌లలో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన పోస్టులు ఏ, బీ క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని సీఆర్పీలు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నూజివీడు డిప్యూటీ తహసీల్దారు రవికిరణ్ సింగ్‌కు వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన 434 సీఆర్ఎంటీలు స్కూల్ అసిస్టెంట్ అర్హతలతో పని చేస్తున్నారని, వారికి ఇచ్చే బేసిక్ వేతనం రూ.44,570 అనుసరించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు వి.కేశవరావు, ఎల్.శశికుమార్, పి.రాజ్యలక్ష్మి, ఎన్.దేవమణి, బి.లక్ష్మి, జె.రాంబాబు, కె.అమ్మాజీ పాల్గొన్నారు.

అటవీ భూమి సరిహద్దు ట్రెంచ్ ఏర్పాటు

పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని దేవరగుంట, జంగంగూడెం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న అటవీ భూముల్లో ట్రెంచ్‌ను అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. గురువారం నూజివీడు అటవీశాఖ రేంజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇటీవల దేవరగుంట, జంగంగూడెం గ్రామస్థుల మధ్య అటవీ భూముల వ్యవహారంలో ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లడంతో ఆయన మంత్రి పార్థసారథిని ఈ విషయంపై ఆరా తీశారు. సమస్యను తక్షణమే పరిష్కరించమని ఆదేశించారు. దీంతో హుటాహుటిన మంత్రి ఘర్షణ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. స్థానిక రెవెన్యూ, అటవీ అధికారులు, జంగంగూడెం, దేవరగుంట గ్రామస్థులతో మాట్లాడారు. అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అటవీశాఖ అధికారులు ఎట్టకేలకు తమ భూములను రక్షించుకునే యత్నంలో పడ్డారు.

మాదిరి ప్రశ్న పత్రాల పుస్తకం ఆవిష్కరణ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన రూపొందించిన మాదిరి ప్రశ్న పత్రాల పుస్తకాన్ని ఎంఈవోలు సురేశ్, రత్న సునాధం గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అందించే పుస్తకాన్ని అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తకాలను అందించిన యూటీఎఫ్ నాయకుడు వై.రాజేశ్, ఆనందకుమార్, సీహెచ్ పిచ్చోడు, మేడా శ్రీనివాసరావును ఎంఈవోలు అభినందించారు.

36 మందికి కృత్రిమ కాళ్లు అమర్చేందుకు నిర్ణయం

లబ్ధిదారులతో రోటరీ క్లబ్ ఆఫ్ మ్యాంగో టౌన్ సభ్యులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్ ఆధ్వర్యంలో ఖమ్మం రోటరీ క్లబ్ సహకారంతో 36 మందికి కృత్రిమ కాళ్లు అమర్చేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సజ్జా శశికాంత్ తెలిపారు. గురువారం నూజివీడులోని రోటరీ క్లబ్‌లో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపులో కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. అవసరమైన వారికి త్వరలోనే కృత్రిమ కాళ్లను అందిస్తామన్నారు. 1987 సంవత్సరం మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఎవరికైనా కృత్రిమ కాళ్ల అవసరం ఉన్నవారు రోటరీ క్లబ్ ప్రతినిధులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మండా శ్రీనివాస్, పారిశ్రామికవేత్త మూల్పూరి లక్ష్మణ స్వామి, త్రివిధ కరస్పాడెంట్ ఎస్.శ్రీనివాస్, పీడీ వెంకటరత్నం, బోయపాటి ముఖర్జీ, అనిల్, రాజగోపాల్, ఎం.శ్రీనివాస్, పి.ప్రసాద్, సాయి భాస్కర్, డి.నరేంద్ర, ఎల్.మురళి పాల్గొన్నారు.

ఆరబోతలో మెలకువలు పాటించాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ధాన్యం నాణ్యత పెరగడానికి ఆరబోతలో మెలకువలు పాటించాలని, తద్వారా కొనుగోలుకు అవకాశం ఉంటుందని మండల వ్యవసాయాధికారి బి.వేణు మాధవ్ సూచించారు. పెయ్యేరులో ధాన్యం ఆరబెడుతున్న రైతులను గురువారం ఆయన కలిసి మాట్లాడారు. రైతులు కోతల్లో జాగ్రత్త పాటించాలని, ముక్క కాకుండా సరైన సమయంలో కోత కోయాలన్నారు. ధాన్యంలో 17శాతం మేర తేమ ఉండేలా చూసుకుని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకుంటే మద్దతు ధర లభిస్తుందన్నారు. ధాన్యం విక్రయాల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్థానిక వీఏఏలను సంప్రదించాలని ఆయన సూచించారు.

దివ్యాంగుడికి అండగా నిలుస్తాం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజకు చెందిన తాడిగుడి రంగారావు కులధ్రువ పత్రం లేక పింఛను అందకపోవడంతో సోమవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై తెదేపా యువ నాయకుడు చల్లగుళ్ల ఆదిత్య చౌదరి, ఆ పార్టీ నాయకులు రంగారావును గురువారం పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. పింఛను మంజూరయ్యే వరకు తెదేపా కుటుంబం ఆయన వెన్నంటే ఉంటుందన్నారు. తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షుడు దావు నాగరాజు, నాయకులు అడుసుమిల్లి రాము, వీరిశెట్టి కొండ, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల ఆందోళన బాట!

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల సాధనకు సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సంఘ ఐకాస పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి జనవరి 5 వరకు వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాల చేపట్టనున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 258 పీఏసీఎస్‌లుండగా.. సుమారు 1,100 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 260 మంది సీఈవోలు, 840 మంది ఇతర ఉద్యోగులున్నారు. వీరంతా 6న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కానున్నారు. 8న సంఘాల్లో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని, ఈఆర్‌పీ లాగిన్ కాకూడదని నిర్ణయించారు.

ఏపీఎన్జీవో కైకలూరు శాఖ అధ్యక్షుడిగా రహీం

నూతన కార్యవర్గం

కైకలూరు, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో కైకలూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రహీం ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవోస్ కార్యాలయంలో గురువారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. అధ్యక్షుడిగా రహీం, గౌరవ అధ్యక్షుడిగా మోహన్, ప్రధాన కార్యదర్శిగా టి.పూర్ణ కృష్ణ వంశీ, సంయుక్త కార్యదర్శులుగా ఎన్.సాయికృష్ణ, స్వరూప్, శివ, పుణ్యవతి, కోశాధికారిగా వసంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించిన అనంతరం వారిని సత్కరించారు. ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రతి ఉద్యోగికి అండగా ఉంటామని వారు తెలిపారు.

పరిష్కరించాలి.. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరం పరిష్కరించాలని ఉమ్మడి జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యాయ, పింఛనర్లకు ఆరోగ్య బీమా ఏర్పాటు చేయాలని కోరిన 60 రోజుల్లోనే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎన్.రామారావు, తూర్పు కృష్ణా అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, జేఏసీ నేత హరనాథ్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



తరగతి గదిలో ఏర్పాటు చేసిన గాలి పంకాలు, లైట్లు

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని గోనెపాడు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారెళ్ల రవిశంకర్ అన్నారు. గ్రామంలోని పాఠశాల నాడు-నేడు పథకంలో ఎంపిక చేయకపోవడంతో కనీస వసతులు లేక విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఈ క్రమంలో హెచ్.ఎం. రవిశంకర్ పూర్వ విద్యార్థులు, గ్రామస్థులను మేల్కొలిపేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో బెంగుళూరులో ఇంజినీర్లుగా పనిచేస్తున్న గ్రామ మాజీ సర్పంచి వీరమల్లు వెంకటలక్ష్మి-సత్యనారాయణ దంపతుల కుమారులు రూ.25 వేల వ్యయంతో పాఠశాలలో నూతన విద్యుత్తు సామగ్రి, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయించారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు దాతలకు అభినందనలు తెలియజేశారు.

(c) eenadu

చేయాల్సింది చాలా ఉంది

అన్నవరంలో సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టీజీఎస్ ద్వారా భక్తుల నుంచి సేకరిస్తున్న అభిప్రాయాల్లో అన్నవరం ఆలయానికి సంబంధించి ప్రతి నెలా సగటున 60-70 శాతమే సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తుండటంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుగుపడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించడంతో సంతృప్తి శాతం పెరిగేలాఅధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

అన్నవరం ఆలయం

ఇదీ పరిస్థితి..: ● రద్దీ రోజుల్లో భక్తులకు సంతృప్తిగా స్వామి దర్శనం దక్కడం లేదు. కేవలం సెకన్ల వ్యవధిలోనే ముందుకు జరుపుతున్నారు. తితిదేలో మాదిరిగా ఎక్కువ సమయం దర్శించుకునేలా ఆలయ ముందుభాగంలో క్యూలైన్లు విస్తరించి ర్యాంపుమాదిరిగా ఏర్పాటు చేయాలి. ● తాగునీటి సరఫరా లైన్లు, మరుగుదొడ్లు అదనంగా ఏర్పాటు చేయాలి. ● రూ.2 వేలు, రూ.1,500 వ్రతమండపాల విషయంలో పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలి. ● కొత్తగా మరో 5 బస్సులు అందుబాటులోకి తీసుకురావాలి. ● దళారులను అరికట్టాలి. డార్మెటరీలను నిర్మించాలి. వసతిసముదాయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి ● ప్రసాదం ఎప్పటికప్పుడు తయారు చేసి వేడిగా విక్రయించేలా ప్రణాళిక జరగాలి. పారిశుద్ధ్యం మెరుగుపడాలి.

వైభవంగా దత్త జయంతి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో గురువారం దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పూలంగి సేవ, రథోత్సవం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ఇండిగో విమాన సర్వీసులకు అంతరాయం

కోరుకొండ: రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ఇండిగో సంస్థకు చెందిన రెండు హైదరాబాద్ విమాన సర్వీసులు గురువారం రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో పలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 6.20కు బయలుదేరాల్సిన ముంబయి సర్వీసు రాత్రి 11.30 గంటలకు బయలుదేరుతుందని ప్రకటించారు. దిల్లీ, హైదరాబాద్, బెంగళూరు విమానాలు గంట ఆలస్యంగా ప్రయాణించాయి.

ఎంచెక్కా మింగేశారు!

కోరింగ అభయారణ్య అభివృద్ధి పనుల్లో అవకతవకలు

ఈనాడు, కాకినాడ: ఉమ్మడి జిల్లాలో కోరింగ అభయారణ్యం అభివృద్ధి పేరుతో.. గతంలో అటవీశాఖ అధికారులు 2015-17 మధ్య పాల్పడిన అక్రమాలపై తాజాగా చర్యలు తీసుకోబోతున్నారు. చెక్క వంతెన నిర్మాణం నుంచి బోట్ల కొనుగోలు, రోప్ వంతెన పనుల్లో అవకతవకలు జరిగాయి. ఇదివరకే అభియోగాలను (ఛార్జెస్) నమోదు చేశారు. తాజాగా విచారణ కమిటీ ఎదుట అభియోగాల నిరూపణకు ప్రెజెంటింగ్ అధికారిగా డీఎఫ్‌వో రామచంద్రరావును నియమించారు.

నడక వంతెనలో నొక్కేశారు..

వన్యప్రాణి అభయారణ్యంలో 2,290 మీటర్ల పొడవునా కలపతో నడక వంతెన నిర్మించారు. రూ.69.59 లక్షలతో ఎకో డెవలప్‌మెంట్ కమిటీ (ఈడీసీ)తో ఎనిమిది పనులు, అటవీశాఖ ద్వారా ఒకటి చేపట్టాలి. అనుమతి లేకుండానే అంచనాలు మార్చి మూడు పనులు ఈడీసీకి అప్పగించి మిగతావి గుత్తేదారుతో చేయించారు. టెండర్లు పిలవకుండా విలువను తగ్గించి నామినేషన్ పద్ధతిలో కావాల్సినవారికి అప్పగించారు. 2015 నవంబర్‌లో పనులు అంచనాలు సవరించి మంజూరు చేస్తే సెప్టెంబర్ 23 నాటికే రూ.4.56 లక్షలు గుత్తేదారు పేరిట చెల్లించడాన్ని విజిలెన్స్ విచారణలో గుర్తించారు.

అభయారణ్యంలో నిర్మించిన చెక్క వంతెన

పాత బోట్లకు కొత్త కలరింగ్..

ఫైబర్ బోట్లు(ఎఫ్ఆర్‌పీ), రీకండీషన్డ్ ఇంజిన్ల కొనుగోలులో నిధుల దుర్వినియోగం జరిగింది. పాత బోట్లకే కొత్తగా రంగులు వేసి బురిడీ కొట్టించారు. కొత్త ఇంజిన్ రూ.4.5 లక్షలకు దొరికితే, రీకండీషన్డ్ ఇంజిన్‌ను రూ.6.30 లక్షలకు కొన్నట్లు బిల్లులు చూపారు. రూ.25 లక్షల మేర బొక్కేశారనే ఆరోపణలున్నాయి. యూఎన్‌డీపీ నిధులతో కొన్న వలలు, ఐస్ బాక్స్‌లకు సొంత బిల్లు పుస్తకాలు వాడారు. టెండర్ పిలవకుండా ఓ ఏజెన్సీ నుంచి కొనుగోలు చేశారు. అప్పటి ఫారెస్ట్ రేంజ్ అధికారి సునీల్ కుమార్, డిప్యూటీ రేంజర్ సుజాత హయాంలో అవకతవకలు జరిగాయి. డివిజనల్ ఫారెస్టు అధికారి ప్రభాకరరావు పర్యవేక్షణలో విఫలమయ్యారు. ఈ ముగ్గురిపైనా క్రమశిక్షణ చర్యలకు ప్రెజెంటింగ్ అధికారిని నియమిస్తూ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీచేశారు.

నేడు విధుల్లో చేరనున్న నూతన జేసీ

కాకినాడ కలెక్టరేట్: జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన అపూర్వభరత్ శుక్రవారం విధుల్లో చేరనున్నారు. ఆయన మధ్యాహ్నం కాకినాడ కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు అధికారులకు సమాచారం అందింది.

ఉద్యోగావకాశాలు

APEPDCL వారి అనుమతి పొందిన మరియు ISO ఆథరైజ్డ్ సోలార్ కంపెనీ రాజమండ్రిలో ఈ క్రింది ఉద్యోగాలలో పనిచేయుటకు సిబ్బంది కావలెను.

పోస్టు వివరాలు	ఖాళీలు	అర్హత
అకౌంటెంట్	1	టాలి మరియు జి.ఎస్.టి తెలిసిన వారికి ప్రాధాన్యత
గ్రాఫిక్ డిజైనర్స్	2	గ్రాఫిక్ డిజైనింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
వీడియో ఎడిటర్స్	2	వీడియో ఎడిటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
కంప్యూటర్ ఆపరేటర్స్	3	ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ గల వారికి ప్రాధాన్యత
సూపర్‌వైజర్స్	5	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్స్	3	ఇంటర్ ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత
ఎలక్ట్రీషియన్స్	5	ఎలక్ట్రికల్ వర్క్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత
హెల్పర్లు	10	10వ తరగతి ఆపైన చదివిన వారికి ప్రాధాన్యత
రిసెప్షనిస్ట్	1	10వ తరగతి ఆపైన చదివి మంచి వాక్చాతుర్యం కలిగిన వారికి ప్రాధాన్యత

మంచి జీతం PF, ESI, ఫీల్డ్‌లో పనిచేసేవారికి వసతి, భోజనం, ట్రావెలింగ్ అలవెన్సు ఉండును.

ఆసక్తి గలవారు 12-12-2025 లోపు మీ పూర్తి బయోడేటాను మాకు అందజేయగలరు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వబడును.

INDIAN GREEN ENERGY SOLUTIONS
State & Central Governments Approved Organisation
1st Floor, Upadhi Bhavan, Opp. Gail Office Street, Ava Road, Rajahmundry - 533103
Mail: indiangreenenergysolutionsadm@gmail.com
✆ 9603684999, 9703864999, 9703894999

ఉగాది నాటికి 25 వేల ఇళ్ల నిర్మాణం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-1.0లో మంజూరు చేసిన 25వేల ఇళ్లను ఉగాది నాటికి పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ ఆదేశించారు. గురువారం ఆయన ఇంజినీర్లతో సమీక్షించారు. గత 17 నెలల కాలంలో జిల్లాలో 9వేల గృహ నిర్మాణాలను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇటీవల జిల్లాలో 6వేల గృహప్రవేశాలు చేశారని తెలిపారు. ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది నిర్మాణాలను నిలిపివేసిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈఈలు శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

బడి.. కావాలి పిల్లల భవితకు ఒడి

మెగా పీటీఎం నేడే!

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం (పీటీఎం 3.0) నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రెండు సార్లు ఈ సమావేశాలు జరగ్గా.. తాజాగా గురువారం మూడో సమావేశం నిర్వహణకు చర్యలు తీసుకుంది.

తుని: ముస్తాబైన బాలికల జూనియర్ కళాశాలలోని వేదిక

అన్ని అంశాలపై చర్చించేలా..

ప్రధానంగా పిల్లల అభ్యసన తీరుపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరిస్తారు. వారిలో ఏమైనా లోపాలుంటే పరిష్కరించేందుకు సూచనలు చేస్తారు. ఇల్లు, బడిలో పిల్లల నడవడిక ఎలా ఉంది..?, వారి ఇష్టాలు.. నైపుణ్యాలపై సమావేశంలో అంచనా వేయనున్నారు. భవిష్యత్తు అవకాశాలపై చర్చించనున్నారు. మెగా పీటీఎం ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమని, తల్లిదండ్రులు హాజరుకావాలని డీఈవో పిల్లి రమేష్ పేర్కొన్నారు.

సమావేశాల తీరు ఇలా..

ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు: తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశమై పాఠశాల అభివృద్ధిపై చర్చిస్తారు.

9.30 – 10.30: పిల్లల అభ్యసన సామర్థ్యాలను తెలియజేస్తారు. బోధనలో అవలంబిస్తున్న నూతన విధానాలను వివరిస్తారు. మార్పులు, ఇతర సలహాలపై అభిప్రాయాలను సేకరిస్తారు.

10.30 – 11.00: తల్లిదండ్రులు వీక్షించేలా టీఎల్ఎం, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, సైన్సు ప్రదర్శన

11.00– 12.45: ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు అందజేస్తారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనాలు చేస్తారు.

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)
(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)
Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org

WANTED FACULTY
Applications are invited for the Posts of
Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell
Lab Technicians, Wardens, Office Staff
Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred.
Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.
Secretary & Correspondent

WALK-IN-INTERVIEW
For below mentioned Non-Teaching positions called Walk in Interview on 07-12-2025 at 10:00 AM to 03:00 PM

1) Administrative Officer(M)	Qlf:Degree/PG	- Salary upto 30,000/-
2) Accountant(M/F)	Qlf: Degree/PG	- Salary upto 30,000/-
3) Cashier (M)	Qlf: Degree/PG	- Salary upto 20,000/-
4) Store Keeper(M)	Qlf: Degree	- Salary upto 20,000/-
5) Warden(Boys/Girls) (M/F)	Qlf: Degree	- Salary upto 20,000/-
6) Maintanance Supervisor (M)	Qlf: upto Degree	- Salary upto 20,000/-
7) Security Supervisor(M)	Qlf: upto Degree	- Salary upto 20,000/-
8) Student Counsellor(M/F)	Qlf:Degree/PG	- Salary upto 30,000/-

☛ Free Transport Facility, PF & ESI facility will be given
Salary negotiable for deserving candidates

PYDAH GROUP OF INSTITUTIONS
PYDAH GROUP EDUCATIONAL INSTITUTIONS
Yanam Road, Patavala(v), Tallarevu (M), Kakinada Dist.-533461, Ph: 7396218932, 9491999597, 8331040530
www.pydahgroup.com/careers

అమృతమూర్తికి అశ్రునివాళి



శ్రీ యల్లాజ్యోశ్యుల హరగోపాల్ శర్మ గారు
జననం: 09-01-1945
మరణం: 30-11-2025

మా అందరికీ ప్రేమను, ఆప్యాయతలను పంచి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం, మా పెద్ద దిక్కు, మా తండ్రి గారు శ్రీ యల్లాజ్యోశ్యుల హరగోపాల్ శర్మ గారి అకాల మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
అశ్రునయనాలతో...
మీ ప్రియమైన కుమార్తె: వెంకట కార్తీక స్వాతిశ్రీ
మనుమడు: సూర్య చంద్రతేజ్ శర్మ
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల అశ్రునివాళులతో...

ది. 09-12-2025 మంగళవారం ఇంద్రపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి ప్రక్కన, కర్మశాల యందు ధర్మోదకాలు - 10-12-2025, 11-12-2025 వలసపాకల, కాకినాడలో మా స్వగృహమునందు జరుపబడును. సెల్: 79010 12714

రంగరాయ వైద్య కళాశాలకు మహర్దశ

రూ.10.11 కోట్లతో అభివృద్ధి పనులు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఆరున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన కాకినాడ రంగరాయ వైద్య కళాశాల(ఆర్ఎంసీ)ను మరింత అభివృద్ధి చేసేందుకు చకచకా అడుగులు పడుతున్నాయి. సుమారు రూ.10.11 కోట్లతో వివిధ పనులు చేపట్టనున్నారు. దీంతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

కొత్త భవనాల నిర్మాణం

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం(రాంకోసా) ప్రతినిధుల సహకారంతో నూతన భవనాలను నిర్మించడంతో పాటు పురాతన భవనాలను ఆధునికీకరించనున్నారు. పురాతనమైన ప్రధాన కళాశాల క్యాంపస్‌లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతులను ఉపయోగించి అభివృద్ధి చేయనున్నారు. బయోకెమిస్ట్రీ విభాగం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం, లెక్చర్ హాల్స్, అధ్యాపకుల గదులు, కాన్ఫరెన్స్ హాలు, నర్సింగ్ ల్యాబ్‌లకు అవసరమైన భవనాన్ని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ వెనుక జీ+2గా నిర్మించనున్నారు. వీటికి అయ్యే రూ.7.11 కోట్ల ఖర్చును రాంకోసా భరిస్తోంది. భవనం ముందు భాగంలో రూ.1.50 కోట్లతో యాంఫీ థియేటర్, ఫౌంటేన్లు, మరో రూ.1.50 కోట్లతో బాస్కెట్ బాల్, టెన్నిస్, వాలీబాల్ కోర్టులు నిర్మించనున్నారు. రూ.3.57 కోట్ల ప్రభుత్వ నిధులతో కళాశాల క్యాంపస్‌లోని ఆడిటోరియం మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. ఇవి చివరి దశకు చేరుకున్నాయి.

సిద్ధమవుతున్న ఆడిటోరియం

ప్రైవేటు సంస్థల సహకారంతో..

ఎంబీబీఎస్ విద్యార్థినుల రవాణా సౌకర్యానికి సీఎస్ఆర్ నిధుల కింద యునైటెడ్ పోర్ట్స్ సర్వీసెస్ ప్రైవేటు సంస్థ రూ.29.15 లక్షలు విలువ చేసే కళాశాల బస్సును విరాళంగా అందజేసింది. డా.మోటూరి భానుప్రసాద్ మెమోరియల్ ట్రస్టు, అమెరికాలో ఉంటున్న కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం(రామ్‌కానా) రూ.30 లక్షలతో ఆడిటోరియానికి ఎయిర్ కండీషన్ సదుపాయం ఏర్పాటుచేశారు. ఇవే కాకుండా పరీక్షా హాల్లో సదుపాయాలు, జిమ్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు వంటివి అందుబాటులోకి రానున్నాయి.

కళాశాలకు మరింత వైభవం..

కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు ముందుకొచ్చారు. వీటికి ప్రభుత్వ ఆమోదం లభించింది. త్వరలోనే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఇవి పూర్తయితే వైద్య విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు సమకూరినట్లవుతుంది.

- డా.ఎ.విష్ణువర్ధన్, ప్రిన్సిపల్, రంగరాయ వైద్య కళాశాల

డీడీవో కార్యాలయాలు ప్రారంభం

సర్పవరం, న్యూస్‌టుడే: డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలు ప్రారంభించడం ద్వారా గ్రామపంచాయతీలను అనుసంధానం చేస్తూ ప్రజల అవసరాలు సత్వరం తీర్చవచ్చని కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. చిత్తూరు జిల్లా నుంచి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేయగా, కాకినాడ గ్రామీణం సర్పవరం జంక్షన్‌లోని కాకినాడ డివిజనల్ అభివృద్ధి కార్యాలయం ప్రారంభోత్సవంలో గురువారం కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరంలు అధికారులతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీపీవో రవికుమార్, డీడీవో వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం రామారావుపేటలో పాత ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న డీడీవో కార్యాలయాన్ని సుమారు రూ.25 లక్షలతో ఆధునికీకరించారు. దీనిని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

సర్పవరం జంక్షన్‌లో కార్యాలయం ప్రారంభిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీలు పద్మశ్రీ, రాజశేఖరం

ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి

సామర్లకోట: విద్యార్థులు పది పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని ఆర్జేడీ జి.నాగమణి అన్నారు. గురువారం సామర్లకోట పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమవరం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పిల్లల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. రానున్న పబ్లిక్ పరీక్షలకు ఏవిధంగా సిద్ధం కావాలన్న అంశాలు విద్యార్థులకు వివరించారు. ఎంఈవో 2 పుల్లయ్య, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం అప్పారావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మనోజ్ పాల్గొన్నారు.

రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

టెండర్ ప్రకటన

స్టూడెంట్ క్యాంటీన్/ఆర్.ఎం.సి./ఎస్.1/2025-26 Dt:04-12-2025

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల సంబంధించిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆవరణలో ఉన్న స్టూడెంట్ కో- ఆపరేటివ్ క్యాంటీన్ నిర్వహణ / సరఫరా కోసం ఒక సంవత్సరంనకు కాంట్రాక్ట్ చేయుటకు ప్రముఖ కంపెనీదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది మరింత సమాచారం కోసం Visit rmckakinada.com

Sd/- ప్రిన్సిపాల్, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ

శ్రీపాద వల్లభుడికి రూ.2 కోట్ల భవనం విరాళం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి రూ.2 కోట్లు విలువైన భవనాన్ని విరాళం ఇస్తున్నట్లు కాకినాడకు చెందిన విశ్రాంత ఉద్యోగి వల్లభ కుక్కుటేశ్వరరావు, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న కుమారుడు వెంకట రాజేశ్వర్ తెలిపారు. గురువారం శ్రీపాద దత్త జయంతి సందర్భంగా భవనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు శ్రీపాద వల్లభుడి సన్నిధిలో అంగీకార పత్రాన్ని ఈవో సౌజన్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో సౌజన్య మాట్లాడుతూ దత్త భక్తుడైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకట రాజేశ్వర్ 940 చదరపు అడుగుల స్థలంలో రూ.2 కోట్లు విలువైన వసతి భవనాన్ని నిర్మించారని చెప్పారు. త్వరలో ఆ భవనాన్ని ఆలయం పేరున రిజిస్ట్రేషన్ చేయిస్తానని తెలిపారన్నారు. దత్త జయంతి సందర్భంగా మంచిరోజు కావడంతో సంబంధిత అంగీకార పత్రాన్ని సమర్పించారన్నారు. భవనాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత భక్తుల కోసం వినియోగిస్తామన్నారు. విరాళం ప్రకటించిన తండ్రి, కుమారులను ఈవో ఆలయ మర్యాదలతో సత్కరించారు.

ఈవో సౌజన్యకు అంగీకార పత్రాన్ని అందజేస్తున్న తండ్రి, కుమారుడు కుక్కుటేశ్వరరావు, వెంకట రాజేశ్వర్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD **కాకినాడ శాఖ**

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001 ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిన సురక్షిత రుణదాత, భౌతిక/నిర్మాణాత్మక (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనం అని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా తీసుకోబడిన వాటిలో రికవరీ కోసం **24.12.2025** న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై విక్రయించబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** సెక్యూర్డ్ క్రెడిటర్ ఇ-వేలం మోడ్ ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. **రూ. 4,12,57,844/- (రూపాయలు నాలుగు కోట్ల పన్నెండు లక్షల యాభైఏడు వేల ఎనిమిది వందల నలభై నాలుగు మాత్రమే) 11.11.2025** నాటికి. మెస్సర్స్ హరిహర మెరైన్స్, డి.నెం. 5-57-1, వంగా వారి వీధి, వాకలపూడి, కాకినాడ రూరల్ మండల్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ -533005,1) శ్రీ వంగా శేషయ్య (మేనేజింగ్ పార్ట్‌నర్) తండ్రి: వంగా సుబ్బారావు, 2) శ్రీమతి వంగా నాగలక్ష్మి (పార్ట్‌నర్), భర్త: వంగా శేషయ్య, 3) శ్రీ వంగా వెంకట సుభాష్ (పార్ట్‌నర్), తండ్రి: వంగా శేషయ్య, 4) శ్రీమతి చక్కపల్లి చంద్రిక (పార్ట్‌నర్), భర్త: చక్కపల్లి నారాయణరావు. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

ఆస్తియొక్క వివరణాత్మక వివరణ

ఆస్తి-1: తూర్పుగోదావరి (జిల్లా), కాకినాడ జిల్లా రిజిస్ట్రీ, సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామ పంచాయితీ, సర్పవరం గ్రామం, జిరాయితీ పొడి, సర్వే నెం. 37/3, డోర్ నెం. 4-42, అసెస్‌మెంట్ నెంబర్ 1311 వద్ద ఉన్న య 2.68 సెంట్లు, య. 0.24 సెంట్లు లేదా 1161.60 చ.గ.ల స్థలం పూర్తి విస్తీర్ణంలో ఐస్ ఫ్యాక్టరీ స్థలము మరియు ఎసి షీట్ రూఫ్ షెడ్ మరియు యంత్రాలు పూర్ణచంద్ర ఐస్ ఫ్యాక్టరీకి చెందినది. దీనికి ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి. తూర్పు: పుంత రోడ్, పంచాయతి రోడ్ మరియు శ్రీ మద్దాల వెంకటరావు గారి భూమి, పడమర: శ్రీమతి వ్యాసం రమణమ్మ భూమి, ఉత్తరం: మల్లేశ్వర ఐస్ ఫ్యాక్టరీ, దక్షిణం: శ్రీ మానేపల్లి సుబ్బారాయుడు భూమి. త్రీ ఫేస్ విద్యుత్ కనెక్షన్ ఎస్.సి. నెం. 24691 అన్ని సౌలభ్య హక్కులతో మొదలైనవి.

రిజర్వు ధర : Rs.190,50,000/-, EMD: Rs.19,05,000/- తేదీ :24.12.2025,
ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06478271101A
ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.50,000/-

ఆస్తి-2: తూర్పుగోదావరి (జిల్లా), పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్ రిజిస్ట్రీ, ఆనూరు గ్రామ పంచాయతి, ఆనూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 236 లో య 2.20 సెంట్లు ఉత్తరం వైపు య. 0.20 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 235/3 య 1.62 సెంట్లు దక్షిణం వైపు య 0.92 సెంట్లు ఎన్‌టిసిపి కాకినాడ కింద గృహ ప్లాట్లుగా విభజించబడింది. C. No 38/2015/DTC-PO/KKD తేది 22.05.2015 మరియు TLP No 29/2015/DTCPO/KKD ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ 197.59 చ.గ.లు లేదా 165.21 చ.మీ. విస్తీర్ణంలో 'ప్రగతినగర్' ప్లాట్ నెం. 9 కు సరిహద్దులు. తూర్పు: 45".7' లేదా 13.89 మీ లేఅవుట్ ప్లాన్ కింద ప్లాట్ నెం. 10, పడమర: 43".3' లేదా13.18 లే అవుట్ ప్లాన్ కింద 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 40".1' లేదా 12.21 ఇతరుల స్థలం, దక్షిణం: 40".0 లేదా 12.19 మీ, లేఅవుట్ ప్లాన్ కింద ప్లాట్ నెం.8.

రిజర్వు ధర : Rs.8,00,000/-, EMD: Rs.80,000/- తేదీ :24.12.2025,
ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06478271101B
ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి-3: తూర్పుగోదావరి (జిల్లా), పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్ రిజిస్ట్రీ, ఆనూరు గ్రామ పంచాయితీ, ఆనూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 236 లో య 2.20 సెంట్లు దక్షిణం వైపు య. 2.00 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 252/3 య 1.19 సెంట్లు 0.20 సెంట్లు ఎన్‌టిసిపి కాకినాడ కింద గృహ ప్లాట్లుగా విభజించబడింది. C.No 36/2015/DTPCO/KKD తేది 10/04/2015 మరియు TLP No 16/2015/DTCPO/KKD ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ 290.99 చ.గ.లు లేదా 243.30 చ.మీ. విస్తీర్ణంలో 'ప్రగతినగర్' ప్లాట్ నెం. 23 కు సరిహద్దులు. తూర్పు: 56".0' లేదా 17.06 మీ, లేఅవుట్ ప్లాన్ కింద ప్లాట్ నెం.28, పడమర: 71".9' లేదా 21.86 లే అవుట్ ప్లాన్ కింద 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 40".0' లేదా 12.19 లేఅవుట్ ప్లాన్ కింద ప్లాట్ నెం.24, దక్షిణం: 42".0 లేదా 12.80 మీ, ఇతరుల స్థలం.

రిజర్వు ధర : Rs.11,50,000/-, EMD: Rs.1,15,000/- తేదీ :24.12.2025,
ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06478271101C
ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి-4: తూర్పుగోదావరి (జిల్లా), పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్ రిజిస్ట్రీ, ఆనూరు గ్రామ పంచాయితీ, ఆనూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 236 లో య 2.20 సెంట్లు దక్షిణం వైపు య. 2.00 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 252/3 య 1.19 సెంట్లు 0.20 సెంట్లు ఎన్‌టిసిపి కాకినాడ కింద గృహ ప్లాట్లుగా విభజించబడింది. C.No 36/2015/DTPCO/KKD తేది 10/04/2015 మరియు TLP No 16/2015/DTCPO/KKD ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ 635.31 చ.గ.లు లేదా 531.20 చ.మీ. విస్తీర్ణంలో 'ప్రగతినగర్' ప్లాట్ నెం. 21 కు సరిహద్దులు. తూర్పు: 42".9' లేదా 13.03 మీ, ఇతరుల స్థలము, పడమర: 64".3' లేదా 19.58 మీ, లే అవుట్ ప్లాన్ కింద 60 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 94" 6' లేదా 23.80 లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 20 లో కొంత భాగం మరియు ప్లాట్ నెం. 22లో కొంత భాగం, దక్షిణం: 119".3' లేదా 36.34 మీ, ఇతరుల స్థలం.

రిజర్వు ధర : Rs.25,50,000/-, EMD: Rs.2,55,000/- తేదీ :24.12.2025,
ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06478271101D
ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ (**https://www.ebkray.in**) ని సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి సాంకేతిక సహాయం కోసం దయచేసి **8291220220** కి కాల్ చేయండి. నమోదు స్థితి మరియు ఇఎండి స్థితి కోసం దయచేసి **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: **https://www.ebkray.in** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి **పిఎస్‌బి రిలయన్స్ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్**ను సంప్రదించు నెం. **8291220220**.
https://www.ebkray.in తో వెబ్‌సైట్‌లో ఆస్తికోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సూచించడ్డారు.

ప్రదేశం: కాకినాడ, తేదీ: 26.11.2025 **Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**

సంప్రదించండి: 1. కె. శంకరరావు - 9705021291, 2. డి. రాజేష్ - 9908124506

వైరాలజీ ల్యాబ్ సైంటిస్ట్ సస్పెన్షన్

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో ఆర్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైరాలజీ ల్యాబ్ రీసెర్చ్ సైంటిస్ట్ సురేష్‌ను సస్పెండ్ చేస్తూ ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.విష్ణువర్ధన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ల్యాబ్‌లో కాలం చెల్లిన వీటీఎం(వైరల్ ట్రాన్స్‌పోర్ట్ మీడియం) వినియోగిస్తున్నారనే ఆరోపణలపై విచారణ నిమిత్తం వైస్‌ప్రిన్సిపల్ డా.విజయశేఖర్, డా.శ్రీవాణి, డా.శ్రీదేవిలతో కమిటీని నియమించారు. వారు రీసెర్చ్ సైంటిస్ట్‌ను వివరణ కోరగా అవి కేవలం రోగ నిర్ధారణకు వాడేవని, ప్రత్యేక పరిస్థితిలో ఇంటర్‌నెల్ క్వాలిటీ కంట్రోల్ పరీక్ష నిర్వహించి వాడవచ్చన్నారు. దానికి సంబంధించి రుజువులు సమర్పించారు. కొవిడ్ కిట్స్‌లోని వీటీఎం గడువు 2023లో ముగిసినా, విభాగాధిపతికి, ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వినియోగించినందుకు సురేష్‌ను సస్పెండ్ చేశారు. పర్యవేక్షణ లోపంపై మైక్రోబయాలజీ హెచ్‌వోడీ డా.ప్రసన్నకుమార్‌కు మెమో ఇచ్చారు. గడువు ముగిసిన వీటీఎంను అంతర్గత నాణ్యత నియంత్రణ(ఐక్యూసీ) కోసం మాత్రమే ఉపయోగించారని, పరీక్ష ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని మైక్రోబయాలజీ విభాగాధిపతి వివరించారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-UF -2855 TATA INTRA V30 Model 2022 ★AP -39-UQ9400 VE CV Eicher Pro 2110Model 2023 ★ నంబర్లు గల వాహనములు ఏ కండీషన్‌లో ఉన్నాయో అదే కండీషన్‌లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.NO 76-5-29, గానుగ వీధి, గాంధీపురం -2 రాజమండ్రి-533 103 ✆ 94409 09764, 94914 52714, 89859 66479.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 98491 38626.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటి బ్యాంక్ 9396999669.

అస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA RURAL

ప్రాపర్టీబజార్ ఇయర్‌ఎండింగ్ సేల్స్ కాకినాడ. 1 to 10L డిస్కౌంట్. గేటెడ్ కమ్యూనిటీ APSPవద్ద అపార్ట్‌మెంట్స్ & అచ్చంపేట, ADBరోడ్డు కుడా లేఔట్‌ప్లాట్స్, 80% లోన్. ✆9247612222.

సామర్లకోట రైల్వేస్టేషన్ దగ్గరగా రోడ్డు ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ ఇళ్లస్థలాలు, కమర్షియల్‌ప్లాట్స్ కుడా & రేరా అప్రూవ్‌తో 50Lకే ఇండివిడ్యుహౌస్ ✆ 9391065819

JOBS

Krishna Pradeep's 21st Century IAS
WE ARE HIRING
TELE MARKETERS
10 No's (ONLY FEMALE)
☞Qlf: Intermediate / Degree with Good communication skills in Telugu & English.
☞Attractive Pay & Incentives
OPP. Z.P. HIGH SCHOOL, TORREDU, RAJAHMUNDRY.
✆**8247417713**

Wanted Male Counselors & Marketing Team Leaders. Qualification: Any Degree, Age Limit: 25 to 45 Years, Salary upto: 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted Managers to Motivate Team/ Targets/ Salary upto 50K/ Tanuku/ age above 30Yr/ must Insurance Exp. ✆ 98494 21277.

Wanted Collection Field Executives for Kakinada with Bank experience & Freshers can Whatsapp your detail 8688178774.

ఏ బాదరబందీలేని 35 ఏళ్లలోపు పనిమనిషి కావాలి. 1 సం॥ బిడ్డ సంరక్షణ + ఇంటి పనుల కోసం, వసతి ఉచితం, వైజాగ్. ✆ 9989366363.

రాజమండ్రి J.N.రోడ్, ఐరన్ హిల్ పక్కన ఉన్న మా నూతన రెడీమేడ్ బట్టలషాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర: 98664 11308, 70206 93543.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

సదరన్ డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్స్ (Eno Factory) ధవళేశ్వరంలో పనిచేయడానికి B.Sc (MPC)/Diploma (EEE) చదివిన, అనుభవజ్ఞులైన స్టాఫ్ కావలెను. Vacancy 01: Jr.Chemist (0 to 2Y)& 02: Jr.Engineer (0 to 2Y) Freshers also apply Cell: 9397114405 Email: sdpenohr@gmail.com

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamatham-job@gmail.com కు పంపగలరు.

ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో (కాకినాడ, రాజమండ్రి, వైజాగ్) పనిచేయుటకు HR Manager (MBA) బ్రాంచ్‌మేనేజర్, ఆపరేషన్ మేనేజర్ కావలెను. అర్హత: డిగ్రీ Exp 3-5Yrs, కమ్యూనికేషన్‌స్కిల్స్ తప్పనిసరి. ✆ 9063044804

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-50** పైి అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ..

కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు

Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

FM Partner: ఈ FM Mee FM | TV Partner: ETV ఆంధ్రప్రదేశ్ | Organised by: ఈనాడు

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు కార్యాలయం, ఎన్‌హెచ్-16, హుకుంపేట, రాజమహేంద్రవరం-533107

వివరాలకు: 96666 31768

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

మత్స్యకారులను తీసుకురావడానికి కేంద్రం చర్యలు

పార్లమెంట్‌లో ఎంపీ తంగెళ్ల కృతజ్ఞతలు

సర్పవరం, న్యూస్‌టుడే: దేశ ప్రజలకు మెరుగైన జీవన విధానం అందించడం, ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. గురువారం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన హెల్త్ సెక్యూరిటీస్ నేషనల్ సెక్యూరిటీ సెస్-2025 బిల్లుపై ఎంపీ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ బిల్లు వల్ల ప్రజారోగ్యానికి హాని కలిగించే పాన్‌మసాలాలు, పొగాకు ఉత్పత్తులు వినియోగం గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. జనసేన తరఫున బిల్లుకు పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. శ్రీలంకలో బందీలుగా చిక్కుకున్న కాకినాడ మత్స్యకారులను త్వరగా సురక్షితంగా తిరిగి తీసురావడంలో కేంద్రం తీసుకున్న చర్యలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో పెరిగిన విదేశీ పర్యాటకులు

ఎంపీ సానా ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం

కాకినాడ నగరం: పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోందని, ఏపీలో విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. ఈ విషయాన్ని ఎంపీ స్థానిక విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో విదేశీ పర్యాటకులు 2020లో 7.08కోట్ల మంది ఉండగా, 2024 నాటికి ఆ సంఖ్య 29.02 కోట్ల మందికి చేరానని కేంద్ర మంత్రి పేర్కొన్నారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతితోపాటు కాకినాడ, రాజమహేంద్రవరం వంటి నగరాల్లో యూత్ హాస్టల్స్‌ను నిర్వహించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖా మంత్రి డా. మాన్సుఖ్ మాండవీయ దృష్టికి తీసుకెళ్లినట్లు సతీష్‌బాబు వెల్లడించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

కల్లలైన కలల జీవితం..

లారీ ఢీకొని యువ జంట దుర్మరణం

రాజానగరం, న్యూస్‌టుడే: వారిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భవిష్యత్తు గురించి ఎన్నెన్నో కలలు కన్నారు. వారి ప్రేమకు ప్రతిరూపంగా పాప కూడా ఉంది. ఎంతో ముచ్చటగా సాగిపోతున్న వారి జీవితాన్ని ఓ లారీ మృత్యు రూపంలో కబళించింది. ఈ విషాదకర ఘటన రాజానగరం మండలంలో గురువారం చోటు చేసుకుంది. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రాజానగరం మండలం నందరాడకు చెందిన జుత్తుక లీలాప్రసాద్(21), జుత్తుక సౌమ్య(19) ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించి సుమారు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి మూడు నెలల పాప ఉంది. ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని బర్మాకాలనీ వద్ద నివాసం ఉంటున్నారు. లీలాప్రసాద్.. ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆధార్ నవీకరణ నిమిత్తం గురువారం రాజానగరం వచ్చారు. అక్కడి నుంచి స్వగ్రామమైన నందరాడ వెళ్లేందుకు నరేంద్రపురం కూడలిలో హైవే దాటుతున్నారు. అదే సమయంలో ఓ లోడు లారీ రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నం వైపు అతి వేగంగా వస్తుంది. కూడలిలో అదుపుతప్పి ఓ స్కూటీపై వెళ్తున్న నానమ్మ, మనుమరాలను ఢీకొని ఎడమవైపునకు దూసుకుపోయి లీలాప్రసాద్, సౌమ్య వెళ్తున్న స్కూటీని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.

లీలాప్రసాద్, సౌమ్య (పాత చిత్రం)

ముక్కుపచ్చలారని వయసులో..

మూడు నెలల కుమార్తెను ఇంటి దగ్గర పెద్దల వద్ద ఉంచడంతో ప్రాణాలు నిలిచాయి. ముక్కుపచ్చలారని వయసులో తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారిని చూస్తుంటే గుండెలు తరుక్కుపోతున్నాయని బంధువులు విలపించారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మరో ఇద్దరికి తీవ్రగాయాలు..

లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన నానమ్మ, మనుమరాలు.. బొడ్డు వెంకటలక్ష్మి, సూర్యకుమారిది కోరుకొండ మండలం గాదరాడ. వారికి తీవ్రగాయాలు కావడంతో రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

92.7FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact **9000180626, 9989993175**

కాకినాడ

అటవీ శాఖ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లా అటవీ శాఖ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో అటవీ శాఖ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రతి ఒక్కరికి రూ.700 విలువైన వైద్య పరీక్షలు యూబీఐ తమ సీఎస్ఆర్ కార్యక్రమం ద్వారా ఉచితంగా అందించారు. డీఎఫ్‌వో ఎస్.రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- అఖండ 2, ఆంధ్ర కింగ్ తాలూకా, దురంధర్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- అఖండ 2, ఆంధ్ర కింగ్ తాలూకా, అమరావ్యం, లక్ష్మీ- అఖండ 2, సత్యగౌరి - ఆంధ్ర కింగ్ తాలూకా, తిరుమల - అఖండ 2, సీఐఎంఎస్ 1- దురంధర్, సీఐఎంఎస్ 2- అఖండ 2, శ్రీప్రియ - అఖండ 2, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) - రాజు వెడ్స్ రాంబాయి, సూర్య 2 - అఖండ 2.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ.10 - మ.1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

కాలువలు శుభ్రం చేయడం లేదు..

సమస్య: నగరంలోని ప్రతాప్‌నగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య సిబ్బంది కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు. కాలువల్లో చెత్త పేరుకుపోయి ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోతోంది. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. -సత్యానందం, విశ్రాంత ఉద్యోగి, ప్రతాప్‌నగర్

సమాధానం: సిబ్బందితో కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం. ఒకసారి పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -డా.పృథ్వీచరణ్, ఎంహెచ్‌వో, నగరపాలకసంస్థ

వెలగని వీధి దీపం



కాకినాడ శాంతినగర్‌లోని నగరపాలక సంస్థ గ్రీన్ బెల్ట్ వద్ద మలుపులో ఉన్న వీధి దీపం గత కొన్నిరోజులుగా వెలగడం లేదు. చీకటి కారణంగా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

లక్ష్యం ఘనం.. ఆచరణలో విఫలం

న్యూస్‌టుడే, సాంబమూర్తి నగర్ (కాకినాడ)

స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో రైల్వే మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న పలు రైల్వేస్టేషన్లలో స్టాల్స్ ఏర్పాటు చేసింది. 'వోకల్ ఫర్ లోకల్'లో భాగంగా.. 'వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్' పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌తోపాటు పోర్టు రైల్వేస్టేషన్ వద్ద ఏడాదిన్నర కిందట రెండు స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న కుటీర పరిశ్రమలకు చేయూతనందించేందుకు, కార్మికులకు ఉపాధి కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. స్థానిక ఉత్పత్తులైన సంప్రదాయ వస్తువులు, ఉప్పాడ చీరలు, చెక్క బొమ్మలు, టెడ్డీలు వంటి వాటితోపాటు తినుబండారాలు విక్రయించేందుకు ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడున్న స్టేషన్లో రైళ్ల రాకపోకలు తక్కువగా ఉండటం, ప్రయాణికులు ఈ వస్తువులు కొనుగోలు చేసేందుకు అంతగా ఆసక్తి చూపకపోవడంతో ప్రారంభించిన మూడు నెలలకే ఈ స్టాల్స్ మూతపడ్డాయి.

టౌన్ రైల్వేస్టేషన్‌లో ఖాళీగా ఉన్న స్టాల్

అద్దె తక్కువే అయినా..

ఆయా స్టేషన్లలో ఏర్పాటుచేసిన ఈ స్టాల్స్ అద్దె నెలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు నామమాత్రపు అద్దెను మాత్రమే వసూలు చేస్తున్నారు. మొదట్లో ఒకరిద్దరు ఏర్పాటుచేసినా గిట్టుబాటు కాక నెల తిరగకముందే స్టాల్స్‌ను మూసేశారు. తిను బండారాలు, వస్తువులు ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో గిట్టుబాటు కావడం లేదని నిర్వాహకులు చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం..

స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిని నిర్వహించేందుకు ఒకరిద్దరు ముందుకొచ్చినా అమ్మకాలు లేవంటూ కొన్నిరోజులకే మూసేస్తున్నారు. ఎవరొచ్చినా నిబంధనల ప్రకారం ఈ స్టాల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. చిన్న చిన్న కుటీర పరిశ్రమలు నిర్వహించే వారికి దీనిపై అవగాహన కూడా కల్పిస్తున్నాం.

- మహేష్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్, కాకినాడ టౌన్

సారూ.. మా మాస్టార్లను తీసుకురండి..

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలం యండపల్లి జిల్లా పరిషత్తు పాఠశాలల నుంచి బదిలీ చేసిన ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఇద్దరిని తిరిగి అక్కడే నియమించాలని కొందరు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేడుకున్నారు. గురువారం వీరంతా పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ప్రధాన ద్వారం వద్ద వేచివున్నారు. ఈ సమయంలో వచ్చిన కలెక్టర్ షాన్‌మోహన్ తన కారు ఆపి.. వారి వద్దకు వెళ్లి సమస్యను విన్నారు. ముగ్గురు ఉపాధ్యాయులపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయని, మధ్యలో బదిలీ చేస్తే నష్టపోతామని తెలియజేశారు. ఇంగ్లిష్, వ్యాయామోపాధ్యాయులను తిరిగి ఈ పాఠశాలకు తీసుకురావాలని వేడుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు చెప్పిన అంశంపై పరిశీలిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

కలెక్టర్‌కు పరిస్థితి వివరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అవసరం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ మనీషా అన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో గురువారం ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలను రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో గల పలు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య సంస్థలకు చెందిన 170 పాఠశాలల నుంచి 680 మంది విద్యార్థులు హాజరయ్యారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ క్విజ్ పోటీల్లో పాల్గొనడం ద్వారా మరింత విజ్ఞానం పెంపొందుతున్నారు. ఇవి భవిష్యత్తులో ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయుక్తమవుతుందని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, సైకిళ్లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. సంస్థ సైట్ హెడ్ ఎల్.మురళీధర్, పోటీల సమన్వయకర్త పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

బాల్య వివాహాలను అరికట్టాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు అన్నారు. కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఐసీడీఎస్ పీడీ సిహెచ్.లక్ష్మి ఆదేశాల మేరకు బాల్య వివాహ ముక్త భారత్, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సమాచారం అందించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఎన్‌వీ లక్ష్మి, డా.కె.ఝాన్సీలక్ష్మి, పి.లీనా, ఎ.స్వాతి, బీఎన్ ప్రత్యూష, ఎం.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

8న అప్రెంటిస్ మేళా

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ, కోనసీమ, తూ.గో.జిల్లాల్లో వివిధ కంపెనీల్లో ఉన్న అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేసేందుకు ఈనెల 8న కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళాను నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ ఎం.వేణుగోపాలవర్మ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో వివిధ ట్రేడ్‌లలో శిక్షణ పూర్తిచేసుకుని ఎన్‌టీసీ సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, జెరాక్స్ కాపీలతో మేళాకు హాజరుకావాలని సూచించారు.

శిక్షణకు డ్వామా అధికారులు

కాకినాడ కలెక్టరేట్: జిల్లా డ్వామా కార్యాలయంలోని ముగ్గురు అధికారులు శిక్షణ నిమిత్తం విజయవాడ వెళ్లారు. డీఎల్‌డీవో విధులకు సంబంధించి డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్(ఎంఅండ్ఈ) వి.అబ్రహాంలింకన్, ఏపీడీ పి.వసంతమాధవి, ఫైనాన్స్ మేనేజరు వి.విజయ భాస్కర్ హాజరయ్యారు.

12 నుంచి ఎస్ఎఫ్ఐ మహాసభలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఈ నెల 12, 13, 14 తేదీల్లో తిరుపతిలో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.లోవరాజు, ఎం.గంగా సూరిబాబు పిలుపునిచ్చారు. గురువారం పీఆర్ కళాశాల గేటు వద్ద గోడపత్రులను ఆవిష్కరించారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని దేవాలయం వీధిలోని బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయ(పెద్దశివాలయ) హుండీల్లోని ఆదాయాన్ని గురువారం ఆలయ ఈవో రాపర్తి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో తెరచి లెక్కించారు. నాలుగు నెలల కాలానికి రూ.3,36,879 ఆదాయం లభించింది. ఆలయ ఛైర్మన్ పి.సురేష్, ట్రస్టు బోర్డు సభ్యులు, దేవాదాయశాఖ తనిఖీదారు ఫణీంద్రకుమార్ తదితరులున్నారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాకినాడ కలెక్టరేట్: కొత్త కాకినాడ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎన్.ఉదయ్‌భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శాంతినగర్, కన్నయ్యకాపు నగర్, వెంకట్‌నగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, పేర్రాజుపేట, భానుగుడి కూడలి , శ్రీనగర్, భాస్కర్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

గ్రామీణ మహిళా వికాసానికి కృషి అభినందనీయం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ)-సెర్ప్ కార్యాలయాన్ని సందర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ మహిళలకు అమలు చేస్తున్న సంక్షేమ, జీవనోపాధుల పథకాల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా జీవనోపాధి పొందడమే కాకుండా మరింత మందికి పని కల్పిస్తున్న డ్వాక్రా మహిళల విజయగాథలను డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు వివరించారు. గ్రామీణ మహిళా వికాసానికి చేస్తున్న కృషిని అభినందించారు. డీఆర్‌డీఏ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. శుక్రవారం తాళ్లరేవు మండలం, పెద్దబొడ్డు వెంకటాయపాలెంలో డ్వాక్రా మహిళలతో భేటీ కానున్నట్లు ఆమె తెలిపారు. అదనపు పీడీ జిలాని, డీపీఎంలు అశోక్‌భరత్, బాబూరావు, వెంకటేశ్వరరావు, రాయ్, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలివ్వాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం, పరిమితడక గ్రామానికి చెందిన గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, శంఖవరం మండలం, కొండగౌరంపేట గ్రామ రైతులకు కొండపోడు పట్టాలు జారీ చేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. గురువారం ఆమె ఆ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి వచ్చి కలెక్టర్ షాన్ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. దశాబ్దాలుగా పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు, రుణాలు, వ్యవసాయ సదుపాయాలు పొందలేకపోతున్నారని తెలిపారు. పూర్తి పరిశీలన చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఎస్టీయూ నగర అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) కాకినాడ నగర శాఖ అధ్యక్షునిగా బండారు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. స్థానిక రామారావుపేట ఎస్టీయూ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా సీరం మణికంఠ, ఆర్థిక కార్యదర్శిగా గనివాడ కోటేశ్వరరావు, తదితర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పీవీ సత్యనారాయణరాజు తెలిపారు. నూతన సభ్యులను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కె.కాశీ విశ్వనాథ్, ఎన్ఎస్ వెంకటేశ్వరరావు, తదితరులు అభినందించారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సంఘ నాయకులు

జడ్పీ సిబ్బందికి ఉద్యోగోన్నతులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్‌లో పనిచేస్తున్న 13 మంది జూనియర్ సహాయకులు (జేఏ), ఒక టైపిస్టుకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. వారికి గురువారం జడ్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ వేణుగోపాలరావు, సీఈవో వీవీఎస్ లక్ష్మణరావులు ఉత్తర్వులు అందించారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగోన్నతులు పొందిన వారు నిబద్ధతతో పనిచేసి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. డిప్యూటీ సీఈవో జీఎస్ రామ్‌గోపాల్, పాలనాధికారి సుబ్రహ్మణ్యం, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీవీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే.. అంతే!

కాకినాడ కొత్తపేట మార్కెట్ సమీపంలోని నగీనా మసీదు మలుపులో గుంతలతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్రవాహనాలపై వెళ్లే వృద్ధులు, మహిళలు గుంత కనపడక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

అధ్వానంగా కాలువ..

కాకినాడ శాంతినగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన కాలువ అధ్వానంగా దర్శనమిస్తోంది. కాలువపై చెట్టుకొమ్మలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగు పారే వీలులేకుండా ఉంది. దాంతో దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

పట్టపగలే వెలుగులు..

కాకినాడ వెంకట్‌నగర్‌లోని ఓ వీధిలో పట్టపగలే వీధిదీపాలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. దీంతో విద్యుత్తు వృథా అవుతోంది. అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

పశువులు ఇలా.. రాకపోకలు ఎలా

నగరంలోని గొడారిగుంట కూడలి వద్ద తరచూ పశువులు తిష్ఠ వేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నాలుగు రోడ్ల కూడలి మధ్యలో ఇవి అడ్డుగా ఉండటంతో వాహనదారులు మలుపు తిరిగే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆర్టీవో కార్యాలయం వెళ్లే దారిలోనూ ఇదే పరిస్థితి. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

పాడా పీడీగా శ్రీనివాసరావు

కాకినాడ కలెక్టరేట్: పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(పాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్(పీడీ)గా బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం కలెక్టర్ షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన చైత్రవర్షిణిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది.

యువతి ఆత్మహత్య

ఖమ్మం నేరవిభాగం: ఉరేసుకుని ఓ యువతి బలవన్మరణానికి పాల్పడిన ఘటనపై ఖమ్మం నగరంలో గురువారం కేసు నమోదైంది. సోడియం స్వాతి(27) ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. కాకినాడకు చెందిన పల్లా ప్రశాంత్(చందు)తో ఆమెకు పరిచయమైంది. ఎనిమిది నెలలుగా అతనితో సహజీవనం చేస్తోంది. పెళ్లి చేసుకొమ్మని కోరుతున్నా ప్రశాంత్ నిరాకరించాడు. మనస్తాపానికి గురైన స్వాతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రశంస

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు కలెక్టర్ షాన్‌మోహన ప్రశంసించారు. ఇంటర్ బోర్డు డీవీఈవో ఐ.శారద, కాకినాడ పీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతుల రాంబాబు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు కలెక్టర్‌ను కలిశారు. హాకీలో ఉమ్మడి జిల్లా మహిళా జట్టు ప్రథమ, బాలుర జట్టు ద్వితీయస్థానం, జిమ్నాస్టిక్స్‌లో కె.శివగణేశ్, వెయిట్ లిఫ్టింగ్‌లో నలుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

మెగా పేరెంట్స్‌డేకు ఆహ్వానం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్‌డే కార్యక్రమానికి రావాలిని కోరుతూ విద్యార్థులు, కాకినాడ పీఆర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, డీవీఈవోలు కలెక్టర్ షాన్‌మోహన్‌కు ఆహ్వాన పత్రం అందజేశారు.

ఘంటసాల గానం అజరామరం

గాంధీనగర్: ఘంటసాల గానం ఎన్నాళ్లయినా అజరామరంగా అలరిస్తూనే ఉంటుందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమీషనర్ ఎన్‌వివి.సత్యనారాయణ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. ఘంటసాల జయంతి సందర్భంగా బాలాత్రిపుర సుందరి ఆలయం సెంటర్‌లోని విగ్రహానికి అల్లూరి సీతారామరాజు స్మారక కళావేదిక ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కర్రి అచ్యుతరామారెడ్డి, పంపన దయానందబాబు, కర్రి భామిరెడ్డి, కర్రి నారాయణరావు, వి.సీతారామమూర్తి, రంగారావు తదితరులు పాల్గొన్నారు. ఘంటసాల సంగీత కళాపీఠం ఆధ్వర్యంలో స్వరార్చన జరిగింది.

ఘంటసాల విగ్రహం వద్ద ఎమ్మెల్సీ పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల తదితరులు

'సునీల్‌కుమార్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన ఒక సమావేశంలో కులాలను ద్దేసించి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమైనవని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ అన్నారు. ఎల్విన్‌పేటలోని ఆర్పీఐ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ సునీల్‌కుమార్ వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయన్నారు.

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే మార్గశిర మాసం సందర్భంగా నగరంలోని ద్వారకానగర్‌లో వెలసిని కనక మహాలక్ష్మి అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారికి పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకించారు. మహిళలు సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించారు. రాగంపేటలో వెలసిన కనక మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు, జలాభిషేకం జరిగాయి.

కుంకుమార్చనల్లో పాల్గొన్న మహిళలు

రాగంపేటలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా దత్త జయంతి పూజలు

గాంధీనగర్: దత్తాత్రేయ జయంతి సందర్భంగా నగరంలోని పలు ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్‌లోని శ్రీదత్తాత్రేయ స్వామికి పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకించారు. అనంతరం పుష్పాభిషేకం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్‌లోని దత్తాత్రేయస్వామి

వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలు నడిపే ప్రతిఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. గురువారం స్థానిక కల్పనా కూడలి వద్ద వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేయరాదన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బండి నడపొద్దని చెప్పారు.

పారిశుద్ధ్యంపై అలసత్వం వద్దు

మ్యాన్‌హోల్ గ్రిల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అలసత్వం తగదని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ సూచించారు. గురువారం ఆయన అదనపు కమిషనర్ సుధాకర్‌తో కలిసి 34వ డివిజన్‌లో పర్యటించారు. పలు చోట్ల తాగునీటి పైపులైన్లకు లీకేజీలుండటం, కల్వర్టుల మధ్య మ్యాన్ హోల్స్ వద్ద గ్రిల్స్ దెబ్బతినడాన్ని గుర్తించారు. తక్షణం మరమ్మతులు చేయాలని ఆదేశించారు.

'సర్'కు ప్రత్యేక కసరత్తు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగర నియోజకవర్గంలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్)కు కసరత్తు మొదలుపెట్టారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వచ్చిన 2002, 2025 ఓటర్ల జాబితాలను సరిపోల్చే ప్రక్రియను చేపట్టారు. బూత్‌స్థాయి అధికారుల(బీఎల్వో) యాప్‌లో పొందుపర్చి, వీటిని మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. గురువారం స్థానిక అర్బన్ తహసీల్దారు కార్యాలయంలో ఈ ప్రక్రియ చేపట్టారు. 2002లో కాకినాడ నగర నియోజకవర్గం కాకినాడ నియోజకవర్గంగా ఉంది. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో దీనిలోని కొంత భాగాన్ని కొత్తగా ఏర్పడిన కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి బదలాయించారు. ప్రస్తుతం ఉన్న కాకినాడ నగర పరిధిలో 2002లో 1,17,246 మంది ఓటర్లు ఉన్నారు. 2025లో ఇక్కడి ఓటర్ల సంఖ్య 2,42,235కి చేరింది. ఈ రెండు జాబితాల్లో ఉన్న ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేస్తున్నారు. ఇప్పటికి 29 శాతం ప్రక్రియ పూర్తయింది. కేవలం 68,945 ఓట్లను సరిపోల్చారు. దీన్ని త్వరగా పూర్తి చేయాలని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దారు వి.జితేంద్ర ఆదేశించారు. కొంత మంది బీఎల్వోలు ఈ ప్రక్రియపై నిర్లక్ష్యం వహించడంతో మందకొడిగా సాగుతోంది. వీరిని తహసీల్దారు కార్యాలయానికి రప్పించి, ఇక్కడ మ్యాపింగ్ ప్రక్రియ చేయిస్తున్నారు. ఈ నెలలో ఇంటింటికి వెళ్లి 'సర్' కార్యక్రమం చేపట్టే అవకాశం ఉన్నందున బీఎల్వోలు మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దారు కార్యాలయ ఎన్నికల ఉప తహసీల్దారు గోవిందు పర్యవేక్షణలో మ్యాపింగ్ చేస్తున్నారు.

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్వోలు

14 మందికి రెండు రోజుల జైలుశిక్ష

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన 31 మందిపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. 14 మందికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష, 17 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు వన్‌టౌన్ సీఐ నాగదుర్గారావు గురువారం తెలిపారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం తూరంగికి చెందిన యువతి(17) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ గురువారం మృతి చెందింది. బాలిక డిగ్రీ మొదటి ఏడాది చదువుతోంది. కుటుంబసభ్యులు మందలించడంతో మనస్తాపంతో ఈనెల 3న ఇంటి వద్ద ఉరివేసుకుంది. ఆమెను కాకినాడ జీజీహెచ్‌లో చేర్చగా చికిత్సపొందుతూ మృతిచెందింది. దీనిపై ఇంద్రపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

మనస్తాపంతో యువకుడు బలవన్మరణం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగిన యువకుడు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. జగ్గంపేట మండలం ఇరిపాకకి చెంది టి.వీరేంద్ర(23) బీటెక్ చదివాడు. ప్రస్తుతం తాళ్లరేవు మండలం చొల్లంగిలోని అమ్మమ్మగారి ఇంటి వద్ద ఉంటున్నాడు. వైజాగ్‌లో ఉద్యోగం చేసి మూడు నెలల కిందట మానేశాడు. ఈనెల 3న కాకినాడ, చీడిగపొర సమీపంలో జీవితంపై విరక్తి చెంది గడ్డిమందు తాగి, అనంతరం బంధులకు ఫోన్ చేసి తెలిపాడు. వారు అతడిని జీజీహెచ్‌లో చేర్చగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీనిపై మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కాకినాడ బుడంపేటకు చెందిన డి.దుర్గాప్రసాద్, స్నేహితుడు అఖిల్‌తో కలిసి గురువారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా స్థానిక సినిమారోడ్డులోని త్రీటౌన్ స్టేషన్ సమీపంలో ఎదురుగా మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఇద్దరికీ తీవ్రగాయాల్వవడంతో జీజీహెచ్‌లో చేర్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగం పొందారని ఫిర్యాదు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ వన్‌టౌన్ పీఎస్‌లో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ తప్పుడు కుల ధ్రువపత్రం సృష్టించి ఉద్యోగం పొందారని సస్పెన్షన్‌లో ఉన్న మరో పోలీస్ ఉద్యోగి ఇటీవ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్బీ సిబ్బంది దీనిపై ఆరా తీస్తున్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

క్విజ్‌లో ఆర్బీకొత్తూరు విద్యార్థినుల ప్రతిభ

శిక్షణ కలెక్టర్ మనీషా నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

పెద్దాపురం: కాకినాడ అంబేడ్కర్ భవనంలో గురువారం నిర్వహించిన రిలయన్స్ ధీరూబాయ్ అంబానీ క్విజ్ పోటీల్లో పెద్దాపురం మండలం ఆర్బీకొత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పది, తొమ్మిదో తరగతి చదువుతున్న గెద్దాడ శ్రీలక్ష్మి, సుంకర బ్రాహ్మణస్వామి ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ మేరకు పీపీ పాఠశాల హెచ్‌ఎం సత్యవాణి, నిత్యానందం, కంచిపాటి శ్రీరామకృష్ణ అభినందించారు.

పచ్చదనంతో ప్రశాంతత

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు సీహెచ్‌సీ వైద్యురాలు సునీత ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. రోగుల ప్రశాంతత కోసం పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు మొక్కలతో గార్డెన్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏదైనా పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.

తాళ్లరేవు సీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటుతున్న సిబ్బంది

ఎన్ఎంఎంఎస్‌కు 153 మంది విద్యార్థులు

పెదపూడి: మండలం నుంచి 153 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరవుతున్నారని ఎంఈవో 2 సి.వి.వి.సత్యనారాయణ తెలిపారు. 7న కాకినాడలోని మున్సిపల్ స్కూల్‌లో ఉదయం 9 నుంచి 1 గంట వరకు జరిగే పరీక్షలో పాల్గొనాలన్నారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

కరప: డ్రెయినేజీ భూమి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కరప, కొంపల్లి గ్రామాలకు చెందిన రైతులు కోరారు. గురువారం వారు కరప తహసీల్దార్ కార్యాలయంలో డీటీ దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందించి మాట్లాడారు. కరపలో వెల్ల తూము వద్ద ఉన్న బావారం డ్రెయినేజీకి చేర్చి ఉన్న ఖాళీభూమిని కరపకు చెందిన పి.సూర్యనారాయణ ఆక్రమించుకుని రాత్రి సమయంలో పూడ్చివేస్తున్నారని, దీనివల్ల డ్రెయినేజీ మూసుకుపోతుందని వాపోయారు. పి.భాస్కరరావు, ఎ.సత్తిబాబు, ఎస్.శ్రీనివాసరావు, డి.వెంకన్నబాబు, ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రండి.. విద్యార్థుల సమస్యలపై చర్చించండి

• నేడు విద్యాలయాల్లో మెగా పీటీఎం

పిఠాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం మెగా పీటీఎం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఏడాదికి రెండు సార్లు మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం) నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి రెండో పీటీఎం శుక్రవారం జరగనుంది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల పాఠశాలలకు వస్తున్నారా, పోతున్నారా అనేది కాకుండా వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ఆటే విధంగా వారి విద్యాభివృద్ధి ఏ విధంగా ఉందో వివరించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం.

చేపట్టే కార్యక్రమాలు ఇవే..

ఉదయం 9 గంటల నుంచి 9.30 వరకు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులను ఆహ్వానిస్తారు. 10.30 వరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతికి సంబంధించిన హోలిస్టిక్ కార్డుల్లో ప్రోగ్రెస్‌పై చర్చించడం, విద్యార్థుల ఉన్నతి గురించి వివరించడం చేస్తారు. తల్లిదండ్రులు వారి తరగతి గదులు, క్లాస్ బెట్టే అభ్యసన సామగ్రి గురించి మాట్లాడతారు. టీఎల్ఎం, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్ ప్రదర్శన ఉంటుంది. మధ్యాహ్నం భోజనం చేయాలని ఎస్ఎస్ఏ సీఎంవో జోగారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి పాఠశాలలో

మండలం	పాఠశాలలు	విద్యార్థులు	కమిటీలు
పిఠాపురం	81	7,593	81
గొల్లప్రోలు	41	3,122	41
కొత్తపల్లి	67	6,570	67
పెద్దాపురం	79	7,455	79
సామర్లకోట	75	7,334	75
కరప	65	4,683	65
కాకినాడ గ్రామీణం	77	7,745	77
తాళ్లరేవు	77	6,908	77
కాజులూరు	79	3,913	79

ప్రధానంగా ఈ అంశాలపై..

▲ నాడు నేడులో భాగంగా మొదలు పెట్టిన అదనపు తరగతి గదులు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ▲ ముఖ్యంగా 70 శాతం పాఠశాలల్లో క్రీడా మైదానాల్లేవు. ▲ సక్రమంగా క్రీడా పోటీలు జరగడం లేదు. ▲ ఎన్‌సీసీ, స్కౌట్, ఎన్ఎస్ఎస్ లేవు ఏర్పాటు చేయాలి. ▲ ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది, చాలా చోట్ల డిప్యుటేషన్‌పై వస్తున్నారు. ▲ రక్షిత మంచినీటి అందడం లేదు, ఆర్‌వో ప్లాంట్లు బాగు చేయాలి. ▲ బాలికల పాఠశాలలు, కళాశాలల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. ▲ విద్యార్థులు పాఠశాలకు రాకపోతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత మహించేలా కఠిన చర్యలు. ▲ ఫస్ట్ టూ కళాశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, అధ్యాపకులను నియమించాలి. ▲ జూనియర్ కళాశాలల్లో ఫీజులను నియంత్రించాలి, అదనపు గదుల నిర్మాణం చేపట్టాలి. ▲ నెలవారీ విద్యార్థులు దూరం చేసేలా ప్రత్యేక కార్యక్రమాలు, పోలీస్, ఉపాధ్యాయులతో చెప్పించాలి.

పాడా పీడీగా శ్రీనివాసరావు

కాకినాడ కలెక్టరేట్: పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(పాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్(పీడీ)గా డీసీ కార్పొరేషన్ ఎల్.శ్రీనివాసరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం కలెక్టర్ షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన చైతన్యరెడ్డిని ఐబీఎం రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఆమె స్థానంలో శ్రీనివాసరావును నియమించారు.

పురపాలిక డీఈగా రాజారావు

పెద్దాపురం: పెద్దాపురం పురపాలిక డీఈగా కె.రాజారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వైఎస్సార్ జిల్లా తాడిపత్రి పురపాలక సంఘం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇంత వరకు డీఈగా పనిచేసిన ప్రకాశరావు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో రాజారావు వచ్చారు.

డీడీవో కార్యాలయం ప్రారంభం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం రామారావుపేటలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో అభివృద్ధి చేసిన డీడీవో కార్యాలయాన్ని గురువారం టీడీపీ వైద్య తుమ్మల రామస్వామి, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీడీవో ఎం.శ్యామలదేవి, డ్వామా పీడీ ఆడపా వెంకటలక్ష్మి, ఆర్డీవో కె.శ్రీరమణి, ఎంపీడీవో సూర్యనారాయణ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబు రాజు, జనసేన పార్టీ అధ్యక్షుడు పోలనపురెడ్డి సత్తిబాబు, పాలపర్తి శ్రీనుబాబు, రామకృష్ణ, మొయిల్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఖాదీబోర్డు డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు శిరంగు శ్రీనివాస్ గురువారం మంగళగిరిలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు శేకే చౌదరి, ఇతర అధికారులు శ్రీనివాస్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. యువత కులీర, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సాహం అందిస్తానని శ్రీనివాస్ తెలిపారు.

ఇంటిపన్నుల వసూలుకు ప్రత్యేక కార్యక్రమం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సలాద్ రాజు తెలిపారు. ఎ.కె.మల్లవరంలో గురువారం ఇంటింటా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. సూరంపేట పన్నుల వసూలుచేసి గ్రామాల్లో అభివృద్ధిపనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

భగవద్గీత పోటీల్లో బంగారు పతకాలు

సామర్లకోట గ్రామీణం: మండలంలోని మాధవపట్నంకు చెందిన 6గురు విద్యార్థులు భగవద్గీత శ్లోకల పరీక్షల్లో బంగారు పతకాలు సాధించారు. ఉత్తరాంధ్ర దత్త పీఠం ఆధ్వర్యంలో నవంబర్ నెలలో ఆన్‌లైన్‌లో జరిగిన భగవద్గీత 18 అధ్యాయాల 700 శ్లోకాల పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు మాధవపట్నంలోని పిజ్జి వెంకటలక్ష్మి శిష్య బృందానికి చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 6గురు విద్యార్థులు (వేగి అవినాష్ సూర్య, మాణిక్యం గురుసాకేత్, తామరపల్లి కీర్తన, లావేటి యామిని సాయి, ఆసపర్తి సాయి మహేశ్వర, శ్రీలలిత శ్రీనిధి) బంగారు పతకాలను దక్కించుకున్నారు. వీరంతా ఈ నెల 1వ తేదీన మైసూరులో జరిగిన గీతా జయంతి ఉత్సవాల్లో అవధూత దత్త పీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి చేతులమీదుగా పతకాలను అందుకున్నారు.

పతకాలు అందుకున్న విద్యార్థులు

సారూ.. మా మాస్టార్లను తీసుకురండి..

కలెక్టర్‌కు పరిస్థితిని వివరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

కాకినాడ కలెక్టరేట్: యు.కొత్తపల్లి మండలం యండపల్లి జిల్లా పరిషత్తు పాఠశాల నుంచి బదిలీ చేసిన ముగ్గురు ఉపాధ్యాయుల్ని తిరిగి అక్కడే నియమించాలని కొందరు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేడుకున్నారు. గురువారం వీరంతా పలుగు సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. ఈ సమయంలో వచ్చిన కలెక్టర్ షాన్‌మోహన్ తన కారు ఆపి.. వారి వద్దకు వెళ్లి సమస్యను విన్నారు. ముగ్గురు ఉపాధ్యాయులను కొండరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి, మధ్యలో బదిలీ చేస్తే నష్టపోతామని తెలియజేశారు. ఇంగ్లిష్, వ్యాయామోపాధ్యాయులను తిరిగి ఈ పాఠశాలకు తీసుకురావాలని వేడుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు చెప్పిన అంశాలపై విచారణ చేయిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

6న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: చొల్లంగి విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 6న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ ఎస్.ఉదయ్ భాస్కర్ తెలిపారు. చొల్లంగి, చొల్లంగిపేట, పటవల, కొత్తూరు, రామన్నపాలెం, మట్లపాలెం, జి.వేమవరం ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదన్నారు.

సర్పవరం: కాకినాడ గ్రామీణం వాకలపూడి సబ్‌స్టేషన్ పరిధిలో రేపు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సబ్‌స్టేషన్‌లో వార్షిక మరమ్మతులు నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ ఉదయభాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. వాకలపూడి, పెనుమర్తి, తమ్మవరం, సూర్యారావుపేట, గంగరాజు నగర్, వాకలపూడి పారిశ్రామిక ప్రాంతంలో సరఫరా ఉండదన్నారు.

ముగిసిన దత్త జయంతి

పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట: పిఠాపురం పాదగయ క్షేత్రంలో నిర్వహిస్తున్న దత్తజయంతి సప్తాహ మహోత్సవాలు గురువారం రాత్రితో ముగిశాయి. దత్త మాలధారణ భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి ఇరుముడులు సమర్పించారు. దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకం, దత్త హోమం, ఏకాదశ రుద్రాభిషేకం, దత్త ఉపాసనం, పూర్ణాహుతి, ఊయల సేవ నిర్వహించారు. ఈవో జగన్మోహన్ శ్రీనివాస్, ఆలయ వంశపారంపర్య అర్చకులు పాల్గొన్నారు. ● గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం సర్వదర్శనాలు ప్రారంభించారు. ● సామర్లకోట భీమేశ్వరాలయం ఉపాలయాల్లో వేంచేసి యున్న దత్తాత్రేయ స్వామికి ఆలయ ఈవో నీలకంఠం, ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

గొల్లప్రోలు: 110 మంది దత్తస్వాములతో పూజలు

పిఠాపురం శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఈవో సౌజన్య, భక్తులు

వన్నెపూడిలో దత్తాత్రేయస్వామి

చేపల చెరువుల్లో వ్యర్థాలు కాలువల్లోకి వదలొద్దు

పిఠాపురం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలో చేపలు, రొయ్యల చెరువుల్లో వ్యర్థాలు పంట కాలువల్లోకి వదలొద్దని గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ కోరారు. గురువారం ఈ విషయంపై జిల్లా పిషరీస్ డీఎఫ్‌వో వి.కృష్ణారావుకు నీటి సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. డీఎఫ్‌వో చర్యలు చేపడతామని కోరారు. నీటి సంఘాల అధ్యక్షులు సానా శ్రీనివాస్, లకాని కృష్ణ చైతన్య, పున్నమంతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

డీఎఫ్‌వోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మురాలశెట్టి సునీల్‌కుమార్, తదితరులు

చలికి వణుకుతూ.. దోమలు కుడుతూ

కరపలోని మహాత్మా జ్యోతిబా పులే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల తరగతి గదులలోని కిటికీలకు తలుపులు లేకవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం చలి గజగజ వణికిస్తోండటంతో పాటు దోమల ఉద్ధృతితో నిద్రించే సమయంలో విద్యార్థులు నానాయాతన పడుతున్నారు. దీనిపై ప్రిన్సిపల్ రామకృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులతో మాట్లాడి కిటికీలకు తలుపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.– న్యూస్‌టుడే, కరప

పంట పొలం కాదు.. ప్రధాన కాలువ

గొల్లప్రోలు గాంధీనగర్‌లో ప్రధాన మురుగుకాలువ పిచ్చిమొక్కలతో మూసుకుపోయింది. కాలువ వ్యర్థాలతో నిండి నీరు ప్రవహించక చిన్నపాటి వర్షానికే రోడ్డుపైకి చేరుతోంది. కాలువలో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు తొలగించి మురుగు ప్రవహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన కాలువలో వ్యర్థాలు తొలగించే పనులు నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పాఠశాల ముందు అధ్వానం

పెద్దాపురంలోని పద్మనాభ కాలనీలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల గేటు ముందు రహదారి అధ్వానంగా ఉంది. వర్షం వస్తే నీరు పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో పాఠశాల ముందు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. పైగా ఈ ప్రాంతం అపరిశుభ్రంగా ఉంటుంది. కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా సిబ్బందిని పంపి తగు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

ప్రమాదకర రసాయన వ్యర్థాలు తీరంలో పారబోత

● లారీని పట్టుకున్న మత్స్యకారులు ● కేసు నమోదు



కాకినాడ బీచ్ రోడ్డులో రసాయన వ్యర్థాల లారీని చుట్టుముట్టిన సూర్యారావుపేట, వాకలపూడి మత్స్యకారులు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి శుద్ధిచేయని ప్రమాదకరమైన పారిశ్రామిక వ్యర్థాలను ఓ ట్యాంకర్ లారీ ద్వారా కాకినాడ సముద్రంలో కలిసే కాలువలో వదులుతుండగా సూర్యారావుపేట, వాకలపూడి మత్స్యకారులు గురువారం పట్టుకున్నారు. పోర్టు రహదారిలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశాలతో కాలుష్యనియంత్రణ మండలి, రెవెన్యూ, మత్స్య, పోలీస్ శాఖ అధికారులు వెళ్లి విచారణ చేపట్టారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శంకరరావు ఆధ్వర్యంలో అధికారులు నమూనాలు తీసి పరీక్షల కోసం విశాఖ ప్రయోగశాలకు పంపారు. లారీ నిస్వాధీనం చేసుకున్న వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. మత్స్యకారులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కరప మండలం పెద్దకొత్తూరుకు చెందిన సీహెచ్ శ్రీనివాస్ ఎస్ఎస్ఎస్ ట్రేడర్స్‌ను లీజుకు తీసుకుని ఏపీ, తెలంగాణా పరిశ్రమల నుంచి హానికరమైన వ్యర్థాలు లారీల ద్వారా తీసుకువచ్చి అర్ధరాత్రి సముద్రంలో కలిసే కాలువలో కలిపేస్తున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లారీ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పెద్దిరాజు తెలిపారు.

జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజశేఖరం

సర్పవరం: కాకినాడ అర్బన్ 2వ డివిజన్‌లోని బెరాకా బ్లెస్సింగ్ చర్చిలో గురువారం జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు బిషప్ దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి కన్నబాబు పాల్గొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, ప్రతినిధులు జోసఫ్‌బెన్ని, సీరం ఐజాక్, విక్టర్ శ్యామ్యూల్, సురేంద్ర, విజయకుమార్, 7 రీజయన్లు, 21 మండలాల అధ్యక్షులు, సలహాదారులు, సభ్యులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

సామర్లకోట: అమ్మమ్మతో సాయిబాబా ఆలయానికి వెళ్లి తప్పిపోయిన బాలుడిని సామర్లకోట పోలీసులు వెతికి అప్పగించారు. గురువారం స్థానిక గోలివారి వీధికి చెందిన ఏనాపు జగదీష్(5) అమ్మమ్మ శేషారత్నంతో కలిసి స్టేషన్ సెంటర్‌లోని ఆలయానికి వెళ్లాడు. అక్కడ కనిపించకపోవడంతో తల్లి, అమ్మమ్మ వెతికి ఆచూకీ తెలియక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు గాలింపు చేయగా బాలుడు భీమేశ్వరాలయం వద్ద ఉండటంతో తీసుకువచ్చి తల్లికి అప్పగించారు. రెండు గంటల్లో వెతికి పట్టుకున్నందుకు ఎస్పీ బిందు మాధవ్, డీఎస్పీ శ్రీహరిరాజులు సామర్లకోట సీఐ కృష్ణభగవాన్, సిబ్బందిని అభినందించారు.

సీఆర్ఎంటీలకు వేతనాలు పెంచాలి

సామర్లకోట: సీఆర్ఎంటీలకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని సామర్లకోట డిప్యూటీ తహసీల్దార్ పద్మజకు వినతి అందజేశారు. గురువారం డిప్యూటీ తహసీల్దార్‌తో పాటుగా ఎంఈవో వై శివరామకృష్ణ, పుల్లయ్యలకు వినతిపత్రాలు అందజేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, టీఏ ఇవ్వాలన్నారు. ఏ వీర్రాజు, ఎం.శ్రీనివాసరావు, కె ఉమామహేశ్వరరావు, తనూజ పాల్గొన్నారు.

తాళ్లరేవు: సమస్యలను పరిష్కరించాలని సీఆర్ఎంటీ జిల్లా అధ్యక్షుడు తరాల మీరా సాహెచ్ అన్నారు. తాళ్లరేవులో మండల విద్యాశాఖాధికారిణి ఎ.మంగాయమ్మ, తహసీల్దార్ పితాని త్రినాథరావుకు వినతి అందించారు.

ప్రతిభ చూపారు.. ల్యాప్‌టాప్‌లు పొందారు

పెదపూడి: గాంధీస్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు రిలయన్స్ ధీరూబాయ్ అంబాని క్విజ్ 2025లో ప్రథమ స్థానం లభించిందని హెచ్‌ఎం ఉదయ్‌కుమార్ తెలిపారు. గురువారం కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. 9వ తరగతి చదువుతున్న షేక్ సాదిక్, పి.కిషోర్‌లు ప్రథమ స్థానంలో నిలిచారని వీరికి డీఈవో రమేష్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు అందించారన్నారు.

నర్సింగ్ విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

పిఠాపురం: పిఠాపురంలోని మోహన్‌నగర్‌కు చెందిన కల్యాణికి లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు వ్యవస్థాపకుడు కరుణ్‌రాజు గురువారం రూ.20వేలు అందజేశారు. బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న కల్యాణి తమ సంస్థను ఆశ్రయించడంతో ఎన్.రమ్య, చంటి దంపతులు రూ.15 వేలు, ఇతరుల వద్ద నుంచి రూ.5వేలు సేకరించి అందించామన్నారు.

మెడికవర్‌లో అరుదైన బ్రెయిన్ ట్యూమర్ చికిత్స

సామర్లకోట గ్రామీణం: అచ్చంపేట ఏడీబీ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక రేడియోథెరపీతో బ్రెయిన్ ట్యూమర్‌కు విజయవంతమైన చికిత్స చేసినట్లు సెంటర్ హెడ్ శుభాకర్ తెలిపారు. గురువారం ఆసుపత్రిలో సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం తీవ్రమైన తలనొప్పి, కంటి చూపు సమస్యతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన ఇద్దరు మహిళలకు వైద్య పరీక్షలు చేసి కణితిని గుర్తించామన్నారు. శస్త్ర చికిత్సకు వీలు కాని కణితిని అత్యాధునిక కోన్ బీమ్ రేడియోథెరపీ సాంకేతికత ద్వారా చికిత్స అందించామన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే మేలు

కరప: వ్యవసాయంలో రసాయన ఎరువులు, మందుల వాడకాన్ని తగ్గించి నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించేలా రైతులు కృషి చేయాలని కరప సబ్‌డివిజన్ ఏడీఏ కె.బాబూరావు సూచించారు. కొంగోడులో సర్పంచి నక్కా అప్పలస్వామి అధ్యక్షతన గురువారం పొలంబడి క్షేత్ర దినోత్సవంలో సూచనలు చేశారు. ఏవో ఐ.సత్య, ఏఈవోలు సతీష్, శ్రీరాములు, వి.నారాయణరావు, కె.వీరభద్రరావు, నక్కా గోవింద్ పాల్గొన్నారు.

వెదురుసాగుతో 40 ఏళ్ల పాటు ఆదాయం

గొల్లప్రోలు: రైతుల కమతాలలో వెదురును ప్రధాన పంటగా కాని, చుట్టూ రక్షణ పంటగా కాని వేసుకుంటే తక్కువ పెట్టుబడితో మూడవ సంవత్సరం నుంచే ఆదాయం లభిస్తుందని, 40 ఏళ్లపాటు ఏటా విక్రయాలు చేసుకోవచ్చునని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వెదురు వేసిన రెండేళ్ల వరకు అంతర పంటలుగా అల్లం, పసుపు, అశ్వగంధ వంటి ఔషధ మొక్కలు వేసుకుని అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఉద్యానశాఖాధికారులు రాజశేఖర్, వీహెచ్ఏ రాజా, అభ్యుదయ రైతులు శ్రీనివాస్, గౌతమ్ పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపిన ఆరుగురికి జైలు

తాళ్లరేవు: పి.మల్లవరం, కోరింగ కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 12 మంది పట్టుపడ్డారు. కోర్టులో హాజరుపరచగా ఆరుగురికి రూ.10వేల చొప్పున జరిమానా, మరో ఆరుగురికి రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్సై పి.సత్యనారాయణ తెలిపారు.

పారిశ్రామిక అవసరాలకు రూ.2.90 కోట్లతో రహదారి

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ ఎన్ఎఫ్‌సీఎల్ నుంచి వలసపాకల కూడలి వరకు సుమారు రూ.2.90 కోట్లతో పారిశ్రామిక ప్రాంతాల అవసరాలు తీరేలా రహదారి నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ 2వ డివిజన్ జీ కన్వెన్షన్ ప్రాంతంలో రహదారికి ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణ తదితరులు భూమి పూజ చేశారు. కార్పొరేషన్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, కార్పొరేషన్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.48/2020 in O.S.No.276/2018

Between :

వినుకొండ రవిరాజు ...వాది/డిక్రీహోల్డరు

మరియు

వాసంశెట్టి ముకేష్ ..ప్రతివాది/జడ్జిమెంట్ డెట్టార్
తండ్రి చినవెంకటరమణ, డోరు నెం.3-219, ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను, JDr తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి **ది. 22-12-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల** లగాయతు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. వివరముల కొరకు పై కోర్టు సజారత్ సందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు: పూర్వపు తూర్పుగోదావరి జిల్లా, సూర్యారావు పేట ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబ్‌రిజిస్ట్రారు ఇంద్రపాలెం గ్రామ పంచాయితి, ఇంద్రపాలెం గ్రామం పట్టా నెం.194, సర్వే నెం.17/1, పరిమితి 44 చ॥గ॥లు లేక 36.78 చ॥మీ ఖాళీ స్థలము. తాటియాకుల యిల్లు, హద్దులు మధ్యస్థమైన. తూర్పు: 20 అ॥ లేక 6.09 మీటర్లు సురుకుర్తి భాస్కరరావు గారి యిల్లు. పడమర: 20 అ॥ లేక 6.09 మీటర్ల దారి మార్గము. ఉత్తరం: 19 అ॥ లేక 5.79 మీటర్లు హనుమంతు మాధురి గారి ఆస్తి. దక్షిణం: 20 అ॥ 6.09మీటర్ల యితరుల స్థలం. సదరు హద్దులు మధ్యస్థమైన 44 చ॥గ ఖాళీ స్థలం తాటియాకుల యింటితో సహా.

డిక్రీహోల్డరు విలువ : రూ.5,72,000/-
అమీనా విలువ : రూ.11,00,000/-
జడ్జిమెంటు డెట్టార్ విలువ : Not Given

కాకినాడ. **వెంకట్ ఆర్.ఎన్.**
ది.04-12-2025 వాది తరుపు అడ్వకేట్, సెల్: 9063126666

శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం

కాంద్రకోట గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా, దేవదాయ ధర్మదాయశాఖ

టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, కాంద్రకోట గ్రామం నందు వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ క్రింది వివరించిన లైసెన్స్ హక్కులు అన్నింటికీ ఒక సంవత్సరం కాలపరిమితికి ది. 20-12-2025 శనివారం ఉ॥ 11.00 గంటల నుండి శ్రీ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ, కాకినాడ వారి సమక్షమున టెండర్-కమ్-బహిరంగవేలం జరుపబడును.

వ. నెం.	వివరం	01-03-2026 తేదీ నుండి	28-02-2027 తేదీ వరకు	ప్రథమ ధరావతు చెల్లించవల్సింది	టెండర్ షెడ్యూల్ ఖరీదు
1.	కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	3,00,000/-	1,000/-
2.	చీరలు, వాయిలు చీరలు, ఎర్రచీరలు, ఎర్రముక్కలు, రవికలు, గాజులు ప్రోగుచేసుకొనే హక్కునకు మరియు గండ దీపములు, గరగలు విక్రయించుకునే హక్కునకు	01-03-2026	28-02-2027	10,00,000/-	1,000/-
3.	కేశఖండన తలనీలాలు ప్రోగుచేసుకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	4,00,000/-	1,000/-
4.	తాళ్లు, రక్షరేకులు అమ్ముకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	3,00,000/-	1,000/-
5.	కోళ్లు, మేకలు, ఎనుపోతులు సమర్పణ హక్కునకు మరియు ప్రోగుచేసుకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	10,00,000/-	1,000/-

షరతులు: 1 ఈ బహిరంగ వేలంపాట హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి జరుపబడును. ▲ ఈ పాటలో పాల్గొనువారు బహిరంగ వేలమునకు ముందు అనగా ఈరోజు నుండి 19-12-2025 మధ్యాహ్నం 2.00 గంటలలోపు వచ్చి దేవస్థానం కార్యాలయంలో రూ.1,000/- లు చెల్లించి టెండర్లు తీసుకుని పాటకాలమందు అనగా ది.20-12-2025 ఉ॥ 10.00 గంటలకు టెండర్ బాక్సులో వేయవలెను.
▲ షరతులు కార్యాలయ పనివేళల్లో సంప్రదించి తెలుసుకొనగలరు. కార్యనిర్వహణాధికారి గ్రేడ్ - 1, సెల్: 89850 71835

దిగుబడి తగ్గింది.. నష్టం మిగిలింది

వి.కె.రాయపురం వద్ద తడిచిన ధాన్యం ఆరబెడుతున్న రైతులు

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ వరి సాగులో రైతులకు అవస్థలు తప్పలేదు. మొంథా, దిత్వా తుపానుల దెబ్బకు పంటలు పాడై రైతుకు తీవ్ర నష్టాలు మిగిల్చింది. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో సామర్లకోట, పెద్దాపురం మండలాల్లో వరి సాగులో దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. నియోజకవర్గం మొత్తంగా 13,200 హెక్టార్లలో వరి సాగు చేపట్టారు. దీనిలో స్వర్ణ, 13-18 రకం అధిక మొత్తంలో సాగు చేశారు. 13-18 రకం ధాన్యం పూర్తిగా దిగుబడి తగ్గి ఎకరాకు కేవలం 20 బస్తాలు పండాయి. సుమారు 10 నుంచి 15 బస్తాల వరకు దిగుబడి తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

17వేల టన్నుల తేడా..

నియోజకవర్గ పరిధిలో ఈ ఏడాది 87,243 టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. పౌర సరఫరాల అధికారులు 46,981 టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు సన్నద్ధం అయ్యారు. ఈ రెండు తుపానుల వల్ల మొత్తంగా సుమారు 17వేల టన్నుల మేర దిగుబడి తగ్గిపోయిందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

ఎకరాకు 10 బస్తాలు పోయింది..

ఉండూరులో 5 ఎకరాలు కౌలుకు సాగు చేస్తున్నాను. మొదటి తుపానుకు పంట పూత దశలో ఉంది. ఎకరాకు 10 బస్తాలు దిగుబడి తగ్గిపోయింది. రెండో తుపానుకు కోసిన పంట తడిచిపోయి ధాన్యం రంగు మారిపోయింది. తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వం ఆదుకోవాలి. - వెన్నపు శ్రీను, ఉండూరు, కౌలు రైతు

నివేదికలు పంపించాం..

తుపాను కారణంగా ఖరీఫ్ సీజన్‌లో దిగుబడి బాగా తగ్గింది. సామర్లకోట మండలంలో 8వేల ఎకరాల్లో, పెద్దాపురం మండలంలో 150 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపాం. - మురళీధర్, సంజయ్‌కుమార్, సామర్లకోట, పెద్దాపురం మండల వ్యవసాయాధికారులు

(c) eenadu

తుని
•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఇరుముడి సమర్పిస్తున్న మాలధారులు

ఇరుముడుల సమర్పణ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని రాచపల్లిలోని ఆంధ్రా అరుణాచలంలో పౌర్ణమి సందర్భంగా గురువారం విశేష పూజలు నిర్వహించారు. అరుణాచలేశ్వరునికి రుద్రాభిషేకాలు జరిగాయి. శివ మాలధారులు స్వామికి ఇరుముడులు సమర్పించారు. అపీత కుచాంబకి కుంకుమ, ఫల, పుష్పాలతో అర్చన జరిగింది. మహిళలు లలిత సహస్రం, మణిద్వీప వర్ణన పారాయణ చేశారు. అనంతరం వెన్నెల్లో పాలు పొంగించి అమ్మవారికి నివేదించారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఎ.మల్లవరం గురుకుల పాఠశాల విద్యార్థులకు భూసార పరీక్షలపై గురువారం అవగాహన కల్పించారు. మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, ప్రాధాన్యతను విద్యార్థులకు వ్యవసాయాధికారి రెడ్డి ఈశ్వరరావు, విజయ్‌కుమార్, సాయి, రాజు, బాబురావు, సతీష్ తదితరులు తెలియజేశారు. మట్టిలో ఉన్న సూక్ష్మ, స్థూల పోషకాలపై వివరించారు.

పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించండి:ఎస్పీ

తుని, కోటనందూరు: పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వరం పరిష్కరించాలని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, తుని రూరల్ సీఐ జి.చెన్నకేశవరావులను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశించారు. కోటనందూరు పోలీస్‌స్టేషన్, తుని రూరల్ సర్కిల్ కార్యాలయంలోని రికార్డులు గురువారం తనిఖీ చేశారు. నేరాలు అదుపు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పట్టణ సీఐ ఎం.గీతా రామకృష్ణ, ఎస్సైలు విజయబాబు, పాపారావు రామకృష్ణ పాల్గొన్నారు.

తునిలో మొక్క నాటుతున్న ఎస్పీ బిందుమాధవ్

ఖరీఫ్ పంట క్షేత్ర దినోత్సవం

కిర్లంపూడి: ఖరీఫ్ పంట కాలంలో 14 వారాలపాటు నిర్వహించిన క్షేత్ర స్థాయి కార్యక్రమాల ముగింపును గురువారం ముక్కొల్లులో నిర్వహించారు. వ్యవసాయాధికారిణి సుధామాధురి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దాపురం ఏడీఏ ద్రైవకుమార్ పాల్గొని సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ సహాయకురాలు దుర్గాదేవి, సేంద్రియసాగు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థులు.. అథ్లెటిక్స్‌లో మెరికలు

రౌతులపూడి, తొండంగి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు. పలు పోటీల్లో ప్రతిభ చూపుతూ పతకాలు సాధిస్తున్నారు. నిత్య శిక్షణతో మెలకువలు నేర్చుకుని ఆటల్లో చిచ్చరపిడుగుల్లా చెలరేగుతున్నారు. పోటీల్లో రాణిస్తూ అందరి మన్ననలు పొందడమే కాకుండా, క్రీడా రంగంలో భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు అడుగులు వేస్తున్నారు. ఇటీవల డీఎస్సీ ద్వారా వ్యాయామ ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కేటాయించడంతో విద్యార్థుల్లో క్రీడాసక్తి పెరుగుతోంది.

జాతీయ స్థాయిలో మెరిసే లక్ష్యంతో..

- ● పేరు : పిక్కి జగదీష్
- ■ తరగతి : పదో తరగతి
- ❖ గ్రామం : కొత్తపేట, తొండంగి మండలం
- ▲ సాధించిన విజయం: పరుగు పోటీలో జిల్లా మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం
- ✱ లక్ష్యం: జాతీయ స్థాయిలో పతకంతో మెరిసే లక్ష్యంతో ఉదయం, సాయంత్రం సాధన చేస్తున్నాడు. వ్యాయామ ఉపాధ్యాయుల సలహాలతో 3 కి.మీ., 5 కి.మీ. పరుగు పందెంలో మొదటి స్థానం సాధించేందుకు ప్రణాళికతో సాగుతున్నాడు.

పోలీస్ అవ్వాలనే..

- ● గాడి రమణమ్మ
- ■ పదో తరగతి
- ❖ గుమ్మరేగుల, రౌతులపూడి మండలం
- ▲ ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లో జిల్లా స్థాయి డిస్కస్ త్రోలో జిల్లా రెండో స్థానం సాధించి వినుకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంది.
- ✱ చిన్ననాటి నుంచి పోలీస్ అవ్వాలనే లక్ష్యం ఉంది. ఆటల్లో రాణించి పోలీసు ఉద్యోగానికి అవసరమైన శరీర దారుఢ్యం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

సైనికునిగా సేవలందించాలని..

- ● పైల శ్రీనివాస్
- ■ పదో తరగతి
- ❖ బలరామపురం, రౌతులపూడి మండలం
- ▲ 2024, 2025 సంవత్సరాల్లో జిల్లాస్థాయిలో డిస్కస్ త్రోలో ప్రథమస్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. జోనల్ స్థాయి పోటీల్లో జోన్-2 తరఫున ప్రతిభ చూపాడు.
- ✱ డిస్కస్‌త్రోలో జాతీయస్థాయి పతకం సాధించేందుకు సాధన చేస్తున్నాడు. దేశానికి ఆడడం, సైన్యం ద్వారా సేవ చేయడం లక్ష్యం.

విధేయత కలిగినవారికి ప్రాధాన్యం: యనమల

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పార్టీపట్ల విధేయత చూపించినవారికే అధిష్ఠానం ప్రాధాన్యత ఇస్తుందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. తొండంగి మండలం కోదాడ గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు తేటగుంట తెదేపా కార్యాలయంలో గురువారం మాజీ మంత్రి యనమలను కలిసి పార్టీలోకి చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు పాటించడంతోపాటు రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని సూచించారు. యనమల రాజేష్, మడికి సూరిబాబు, వెంకటరమణ, దడాల అబ్బాయి పాల్గొన్నారు.

కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి రామకృష్ణుడు

జనసేనలో పలువురు చేరిక

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని 1వ వార్డు డ్రైవర్స్‌కాలనీ, నెహ్రూనగర్ ప్రాంతాలకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరినట్లు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లం శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అద్దేపల్లి బాలాజీ, కసిరెడ్డి దుర్గారత్నం, బోణం చినబాబు, దండెం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేందుకే డీడీవో వ్యవస్థ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రజలకు మేలు చేసేందుకే కూటమి ప్రభుత్వం వినూత్నమైన పాలనా సంస్కరణలు ప్రవేశపెడుతోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. డీడీవో కార్యాలయాల వ్యవస్థ ప్రారంభ కార్యక్రమాన్ని గురువారం ఆమె ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కొల్లిపల్లి బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణ స్వామి, మండల తెదేపా అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు తదితరులతో కలిసి వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని శాఖలను ఒకే ఛత్రం పరిధికి తీసుకురావడంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

పవన్ కల్యాణ్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీపీ బుజ్జి

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ఉ. 10 - మ. 1 ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

వీధి దీపాలు అమర్చాలి

సమస్య: మర్రివీడు శివారు పరిమితడకలోని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - నాని, పరిమితడక

సమాధానం: పరిశీలించి అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

కూటమి ప్రభుత్వంతోనే దివ్యాంగుల సంక్షేమం

తుని గ్రామీణం, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెదేపా సీనియర్ నాయకులు యనమల రాజేష్ అన్నారు. వివిధ ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగులకు బహుమతులు అందించి భోజనాలు ఏర్పాటు చేశారు. ఎంపీపీ రాము, మండల తెదేపా అధ్యక్షుడు చింతంనీడి నాగేశ్వరరావు, ఏవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో మదమట్ల వేణు పాల్గొన్నారు. ● ఏలేశ్వరం భవిత కేంద్రంలో ఐకొ ఆర్గ్ర వాణి వ్యక్తులు, బుజ్జి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న తెదేపా నాయకులు

విజేతలుగా నిలిచిన ప్రత్యేక అవసరాల కల చిన్నారులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బహుమతులు అందించారు. చిన్నారులతో కలిసి భోజనం చేశారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నాయకులు గోపాలకృష్ణ, నారాయణస్వామి, నాగబాబు, పెదబాబు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేస్తే గుర్తింపు

ప్రత్తిపాడు: బాధ్యతాయుతంగా పనిచేస్తే ఏ పదవికైనా గుర్తింపు వస్తుందని జూనియర్ సివిల్ జడ్జి ఎన్.గోపీనాథ్ అన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమితులైన ఎ.దేవిని గురువారం కలిసి అభినందించారు. ప్రత్తిపాడు కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఆమెను సత్కరించారు. న్యాయవాదులు సుగుణ, మల్లేశ్వరావు, శివ, సూర్యప్రకాశరావు, మధుబాబు, శివకుమార్ పాల్గొన్నారు.

న్యాయవాది దేవిని సన్మానించిన ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రత్తిపాడు సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా సౌమ్య

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా డిప్యూటీ సివిల్ సర్జన్ ఎ.సౌమ్య నియమితులయ్యారు. సీహెచ్‌సీలో ఇటీవల జరిగిన వివాదాలు, విచారణల అనంతరం డాక్టర్ సౌమ్య మెడికల్ సెలవ్ ఈనెల 2న డాక్టర్ కవ్య కుమారిని పూర్తి అదనపు బాధ్యతలతో సూపరింటెండెంట్‌గా నియమిస్తూ తూర్పుగోదావరి జిల్లా డీసీహెచ్‌ఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా ఎ.సౌమ్యను నియమించారు. ఈ మేరకు పూర్వపు సూపరింటెండెంట్ నుంచి గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.

ఖాదీ బోర్డు వైస్ ఛైర్మన్‌గా కన్నబాబు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడుకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు కొమ్ముల కన్నబాబు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ ఛైర్మన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో బోర్డ్ ప్రమాణ స్వీకారం చేసింది. ఛైర్మన్ కేకే చౌదరితో, బోర్డు సీఈవో సింహాచలం కన్నబాబును సత్కరించారు. నియోజకవర్గంలో గ్రామీణ పరిశ్రమల ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తానని కన్నబాబు అన్నారు.

కన్నబాబును సత్కరిస్తున్న ఛైర్మన్ చౌదరి, సీఈవో సింహాచలం

సమస్యలు పరిష్కరిస్తేనే సత్ఫలితాలు
మెగా పీటీఎంలకు సిద్ధమైన పాఠశాలలు

ఏలేశ్వరం, గండేపల్లి, న్యూస్‌టుడే: మెగా పీటీఎం(పేరెంట్స్, టీచర్స్ మీటింగ్)లకు పాఠశాలలు సన్నద్ధం అయ్యాయి. విద్యార్థుల భవిష్యత్తును చక్కదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దల కృషి ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తోంది. ఏలేశ్వరం పట్టణం, గ్రామీణంలో ఉన్నత, యూపీ, ప్రాథమిక పాఠశాలలు 36 ఉన్నాయి. గండేపల్లి మండలంలో 41 పాఠశాలలు, కుటీబంలున్నాయి.

అధ్వానంగా ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం

సమస్యలు పరిష్కరిస్తే.. గత సమావేశాల్లో పాఠశాలల్లో పలు సమస్యలు గుర్తించి చర్చించారు. వీటిలో చాలా సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. ఏలేశ్వరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెయ్యికి పైగా విద్యార్థులు చదువుతుండగా మైదానం అధ్వానంగా దర్శనమిస్తోంది. పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో క్రీడా స్థలం భవన నిర్మాణాలతో ఇరుకుగా మారింది. అంబేడ్కర్ నగర్, పెద్ద వీధి తదితర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలకు ఆట స్థలాలే లేవు.

అర్థమయ్యేలా బోధన సాగాలి..

పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా బోధన సాగాలి. ప్రయోగాత్మకంగా చెబితే పట్టు లభిస్తుంది. ఉపాధ్యాయులు విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టడం ఆనందంగా ఉంది. - మల్లికార్జున్, 8వ తరగతి, ఏలేశ్వరం

బురదలో జారిపోతున్నాం!

రాజుపాలెం నుంచి వీరవరం వెళ్లే ర.భ రహదారి బురదమయం అయ్యింది. గుంతలు ఏర్పడటంతో పాటు చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. దీనికితోడు రోడ్డు వెంబడి చెరుకుపిప్పిని ఎండబెడుతుండడంతో వర్షాలకు నాని నుజ్జుగా మారడంతో వాహనదారులు జారిపడుతున్నారు. ర.భ శాఖ అధికారులు స్పందించి కనీస మరమ్మతులు చేయాలని, వ్యర్థాలను తొలగింపజేయాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

అంధకారం తొలగదా?

తుని పట్టణంలోని రైల్వే అండర్‌బ్రిడ్జ్ ప్రాంతంలో రాత్రుళ్లు అంధకారం అలుముకుంటోంది. నిత్యం రద్దీగా ఉండే దారిలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో చీకటిపడితే విద్యార్థినులు, మహిళలు నడిచివెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారు. మందుబాబులు, ఆకతాయిలు రాత్రివేళ ఇక్కడ తిష్ఠ వేస్తున్నారు. చాలా రోజులుగా బురద పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. – న్యూస్‌టుడే, తుని

అడ్డదిడ్డంగా రాకపోకలు

జాతీయ రహదారిపై కూడళ్ల వద్ద వాహనదారులు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగించడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. గురువారం జాతీయ రహదారిపై బెండపూడి కూడలి వద్ద ఇలా పలు వాహనాలు అడ్డంగా రాకపోకలు సాగిస్తూ కనిపించాయి. ఇటీవల ఈ కూడలి వద్ద ఓ ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ఘటనలో ఓ మహిళ తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

నిర్వహణ గాలికొదిలేశారు

పాడి రైతులకు భరోసాగా, పశువుల దాహార్తి తీర్చేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో కొన్ని గ్రామాల్లో పశువుల నీటి తొట్టెలు నిర్మించారు. వాటి నిర్మాణాల్లో నాణ్యతలేక, అధికారుల నిర్లక్ష్యంతో శిథిలమై దర్శనమిస్తున్నాయి. గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల నిర్మించిన పశువుల నీటితొట్టె ప్రస్తుతం శిథిలమై మూగజీవాలకు అక్కరకు రాకుండా పోయింది. దీనిపై పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

పెద్దలకు చిన్నారుల ఆహ్వానం

మెగా పీటీఎం సమావేశాలకు పాఠశాలలు సిద్ధమయ్యాయి. తొండంగి మండలంలోని కేపీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతి గదులను సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫొటో ఫ్రేమ్‌లో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ సత్యన్నారాయణ, విద్యార్థులు ఇలా ఫోజిచ్చారు. – న్యూస్‌టుడే, తొండంగి

నలుగురు జూదరుల అరెస్టు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గుర్రంపాలెం శివారులో రహస్యంగా జూదం ఆడుతున్న శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10,050 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. జూదక్రీడలు ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బంగారు తాడు చోరీపై కేసు

తుని, న్యూస్‌టుడే: బంగారు నల్లపూసల తాడు ఈ ఏడాది ఫిబ్రవరి 10న చోరీ అయ్యిందని అనకాపల్లి జిల్లా ఉద్దండపురం గ్రామానికి చెందిన పి.లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై జె.విజయబాబు గురువారం తెలిపారు. సుమారు మూడున్నర తులాల బంగారు దండ తెగిపోగా మరమ్మతు చేయించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా చోరీ జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

రక్షిత తాగునీటి ప్లాంట్లు ప్రారంభం

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగిలో దివిస్ ఫార్మా సంస్థ రూ.32 లక్షలతో రెండు రక్షిత తాగునీటి ప్లాంట్లు నిర్మించింది. వాటిని గురువారం దివిస్ సంస్థ మేనేజర్లు ఆర్.సుధాకర్, బి.వాసుబాబులతో కలిసి తెదేపా నాయకుడు యనమల రాజేష్ ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలందరికీ రక్షిత తాగునీరు అందించాలనే ఉద్దేశంతో 1,000 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ప్లాంట్లు నిర్మించామన్నారు. దీంతో పాటు అయిదు గ్రామాల్లో రూ.75 లక్షల విలువ చేసే ప్లాంట్లు నిర్మించామన్నారు. నాయకులు దూలం మురళి, బంటుపల్లి అన్వేష్ పక్కుర్తి నూకరాజు, కందా మురళి, నాగం నాగబాబు, నాగం పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటును ప్రారంభిస్తున్న రాజేష్, దివీస్ సంస్థ ప్రతినిధులు

సీఆర్‌ఎంటీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

తొండంగి, శంఖవరం, న్యూస్‌టుడే: సీఆర్‌ఎంటీలకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సీఆర్‌ఎంటీలకు డీఎస్సీలో వెయిటేజీ, ఎంటీఎస్ ఇవ్వడం తదితర డిమాండ్లు నెరవేర్చాలని గురువారం డీటీ వీరేశ్, ఎంఈవోలు షేక్ బాబ్జి, సుబ్బిరెడ్డిలకు ఆయన వినతిపత్రాలు అందించారు. కృపాశీల, మీరాసాహెబ్ పాల్గొన్నారు. ● శంఖవరం మండల వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సీఆర్‌ఎంటీలు వినతిపత్రాన్ని తహసీల్దార్ తాతారావుకు అందజేశారు. తమకు వేతనాలు పెంపుదల, వివిధ రకాల సర్వేలకు గతంలో వలె రవాణా భత్యం కల్పించాలన్నారు. అనంతరం ఎంఈవో ఎస్వీ రమణకు వినతిపత్రం అందించారు. ● ఏలేశ్వరం, ప్రత్తిపాడు: ఏలేశ్వరం తహసీల్దారు కుశరాజుకి క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ల వినతిపత్రాన్ని అందజేశారు. సీఆర్‌ఎంటీలు జీవీవీ సత్యనారాయణ, టి.రామకృష్ణ, కె.రవి తదితరులు సమస్యలు వివరించారు. ● ఏపీసీఆర్పీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంజీ ప్రసాద్, సీఆర్‌ఎంటీలు గంగారావు తదితరులు ఉపతహసీల్దార్ పుణ్యవతి, ఎంఈవో-1 రాజబాబు, ఎంఈవో-2 అచ్చిరాజులకు వినతిపత్రం అందజేశారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తత

అన్నవరం: రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్నవరం దేవస్థానంలో అధికారులు అప్రమత్తమయ్యారు. వేదపాఠశాలలో విద్యార్థులకు ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా, అందరికీ నెగెటివ్ వచ్చింది. సత్యగిరిపై ఉన్న పాఠశాలలో స్క్రబ్ టైఫస్ రాకుండా పరిసరాలు శుభ్రం చేయించారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

తుని పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని పురస్కారాలు అందుకున్న వైద్యురాలు, సిబ్బందిని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో గురువారం సన్మానించారు. హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్త గర్భిణులకు సురక్షితంగా శస్త్రచికిత్స చేసినందుకు డాక్టర్ తేజస్విని నాయుడు, ఏఆర్‌టీ కౌన్సిలర్ కె.వెంకట లక్ష్మి, స్టాఫ్‌నర్సు జి.వనితను సూపరింటెండెంట్ అన్నపూర్ణ సత్కరించారు. వారి సేవలను పలువురు కొనియాడారు. ఏఆర్‌టీ వైద్యాధికారి శిరీషా, ఐసీటీసీ కౌన్సిలర్ లక్ష్మి పాల్గొన్నారు.

తేజస్వినిని సన్మానిస్తున్న సూపరింటెండెంట్

గిరిజన రైతులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలివ్వాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం, పరిమితడక గ్రామానికి చెందిన గిరిజన రైతులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు, శంఖవరం మండలం, కొండగౌరంపేట గ్రామ రైతులకు కొండపోడు పట్టాలు జారీ చేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. గురువారం ఆమె ఆ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి వచ్చి కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. దశాబ్దాలుగా పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు, రుణాలు, వ్యవసాయ సదుపాయాలు పొందలేకపోతున్నారని తెలిపారు. పూర్తి పరిశీలన చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కాలనీలో సౌకర్యాలు కల్పించాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పట్టణ శివారు చెరువుకి సమీపాన ఉన్న కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని గురువారం ఆ ప్రాంతవాసులు ఏలేశ్వరం కౌన్సిలర్ అలమండ చలమయ్యను కలిసి కోరారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు సక్రమంగా లేవని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని చలమయ్య హామీ ఇచ్చారు.

ప్రయాణికులూ.. తస్మాత్ జాగ్రత్త!
ఆర్టీసీ బస్సుల్లో పెరుగుతున్న చోరీలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మీరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారా.. విలువైన ఆభరణాలు ధరిస్తున్నారా.. కొంచెం జాగ్రత్తలు తీసుకోండి. మీ రాకపోకలను గమనించే చోరులు పక్కనే తిరుగుతున్నారు. మాటువేసి మీకే తెలియకుండా విలువైన వస్తువులను తస్కరిస్తారు. గమనించేలోపే వారు అక్కడ నుంచి మాయవుతారు. స్త్రీశక్తి పథకం అమలుతో బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరగడంతో మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల జరిగిన దొంగతనాలు..

అన్నవరం గ్రామానికి చెందిన వి.దేవి నవంబరు 25న ఆర్టీసీ బస్సు ఎక్కి జగ్గంపేట జేవీఆర్ సెంటర్లో బస్సు దిగారు. ఇంటికి వెళ్లి బ్యాగులో ఉంచిన బంగారు ఆభరణాలు చూడగా మాయమయ్యాయి. రెండు నెక్లెస్‌లు, ఒకహారం మొత్తం 95గ్రాముల బంగారం అపహరణకు గురవడంతో ఆమె కుటుంబ సభ్యులతో వచ్చి పోలీసులను ఆశ్రయించారు. ● జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కుమారి అనే మహిళ నవంబరు 24న బస్సు ఎక్కుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు తన చేతి సంచిని లాక్కుని పరారయ్యారు. బ్యాగులో మొత్తం 11గ్రాముల బంగారం ఉండడంతో ఆమె బోరున విలపించారు. ● తుని గొల్లప్రొలు సెంటర్లో బస్టాప్‌లో నవంబరు 23న బస్సు ఎక్కుతున్న మహిళ నుంచి 15 గ్రాముల బంగారు నగలు అపహరించారు. ● ఇదే తరహాలో సెల్‌ఫోన్లు, నగదు, ఇతర వస్తువులను నిత్యం పోగొట్టుకుంటున్న ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అధికసంఖ్యలో ప్రయాణికులు

సీసీ కెమెరాలతో నిఘా..

జగ్గంపేటలో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా పెంచాము. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్‌లో, బస్సుల్లో రాకపోకలు సాగించే మహిళలు విలువైన ఆభరణాలను భద్రంగా ఉంచుకోవాలి. అనుమానంగా సంచరించే వారిని గమనించి, అపరిచిత వ్యక్తులు వెంటపడితే పోలీసులకు సమాచారం అందించాలి
- ఎస్సై రఘునాథరావు

దుర్గాదేవి జాతరకు ఆహ్వానం

ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వాన పత్రాన్ని అందిస్తున్న కమిటీ సభ్యులు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జె.కొత్తూరులో ఈనెల 6న నిర్వహించనున్న దుర్గాదేవి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానపత్రం అందించారు. రావులమ్మనగర్ కాలనీలో పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నకిరెడ్డి శివ, గ్రామ పెద్దలు కలిసి ఆహ్వానించారు.

మహోన్నత వ్యక్తి రోశయ్య

జగ్గంపేట గ్రామీణం(జగ్గంపేట): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతిని ఆర్య వైశ్య సేవాసంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక కల్యాణమండపంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొండబాబు, ఎంపీపీ నాగబాబు ఆధ్వర్యంలో ప్రముఖులు నివాళులర్పించారు. చేపట్టినా పదవులకు రోశయ్య వన్నె తెచ్చారన్నారు. వాసవిక్లబ్ గవర్నర్ బంగారాజు, నూకబాబు, శ్రీరామకృష్ణ, బాబు, వీరసత్య, స్వామి, బాబు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

(c) eenadu

బోడబండ నర్సరీలో చాలావరకు మొలక, మొక్క దశలో ఎండిపోయాయి. ప్లాస్టిక్ కవర్లలో నిర్దేశించిన ప్రమాణాల మేరకు మట్టి, ఎరువులు వేయకుండా విత్తనాలు నాటారు. ఫలితంగా అవి సరిగా మొలకెత్తలేదు.

నర్సరీల్లో మొగ్గ తొడిగిన అవినీతి

■ పెంపకంలో నిబంధనలకు నీళ్లు ■ ఏటా రూ.2 కోట్ల వరకు ఖర్చు

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : పచ్చదనం పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏటా నర్సరీల్లో లక్షల మొక్కలు పెంచుతున్నారు. ఇందుకు రూ.2 కోట్ల వరకు ఉపాధి హామీ నిధులు వెచ్చిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ద్వామా, అటవీ నర్సరీలు కలిపి 16 వరకు ఉన్నాయి. అక్కడ విత్తు నుంచి మొక్క పెరిగేదాకా అధికారులు అర్పించిన కాపు. మంచి మట్టి, ఎరువులు, విత్తనం, నీటి వసతి అందించేందుకు మొక్కకు రూ.12 నుంచి రూ.13 వరకు ఖర్చు చేస్తున్నారు. విత్తు దశలోనే నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు.

నర్సరీలు: బోడబండ, పెద్దతుంబళం, పందికోన, కలివేముల, కర్నూలు, గోనెగండ్ల, మహానంది, రుద్రవరం, పాణ్యం, గోనెమాల, డోన్, ప్యాపిలి, బనవాసిపారం, ఆలూరు, కాల్వబుగ్గ.

మొక్కలు: 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18.66 లక్షలు

ఖర్చు: ఒక మొక్కకు రూ.12 నుంచి రూ.13

వర్మికంపోస్టు వదిలేశారు..

నాణ్యమైన ఎర్రమట్టినే వినియోగించాలి. అటవీ జల్లెడ పట్టిన తర్వాత కవర్లలో నింపాలి. కచ్చితంగా వర్మికంపోస్టు వాడాలి. దీనికి కిలో రూ.16 నుంచి రూ.20 వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. 50 వేల మొక్కలకు 20 క్వింటాళ్ల వర్మికంపోస్టు ఎరువు వినియోగించాల్సి ఉంటుంది. ఇది ఖర్చుతో కూడుకున్న పనికావడంతో ఎక్కడా దీన్ని వినియోగించడం లేదు. నర్సరీల్లో కనీసం ఒక మీటరు పెరిగిన తర్వాతే నాటాలి. మొక్కలు ఏపుగా పెరగాలన్న ఉద్దేశంతో రసాయన మందులు పిచికారీ చేస్తున్నారు. వీటిని తీసుకెళ్లి నాటితే ఎదగడం లేదు.

బోడబండ అటవీ శాఖ సెంట్రల్ నర్సరీలో 50 వేల మొక్కలు పెంచేందుకు కూలీలు మట్టిని కవర్లలో నింపుతున్నారు. నిబంధనల మేరకు సారవంతమైన మట్టి తెచ్చి జల్లెడ పట్టాలి. రాళ్లు, ఇతర వ్యర్థాలు తొలగించాలి. బనవాసిపారంలోనే మట్టిని సేకరించి నర్సరీకి తెచ్చారు. శుభ్రం చేయకుండానే.. ఎరువులు కలపకుండా కవర్లలో మట్టిని నింపేస్తున్నారు.

మట్టిలో మాయ

విత్తు నుంచి మొక్క ప్యాకింగ్ వరకు మట్టి వినియోగం పెద్దఎత్తున ఉంటుంది. నర్సరీ సమీపంలోని 5 కి.మీ. దూరం నుంచి మట్టిని తీసుకొచ్చేందుకు వెసులుబాటు కల్పించారు. కానీ కొన్నిచోట్ల సారవంతమైన మట్టికాక రోడ్ల పక్కనే ఉన్న మట్టిని వినియోగిస్తూ పాల్పడుతున్నారు. మొక్కలు ఉంచేందుకు వాడే ప్లాస్టిక్ ప్యాకెట్ నాసిరకంగా ఉండడంతో నర్సరీ నుంచి నాటే స్థలానికి వెళ్లేసరికి అవి చిరిగి రోడ్లపాలవుతున్నాయి.

గట్టు జారుతోంది.. పట్టు తప్పుతోంది

దూదేకొండ సమీపంలో కర్నూలు-పత్తికొండ రహదారి పక్కన హంద్రీనీవా ప్రధాన కాల్వ వెళ్తోంది. ప్రస్తుతం నీటి ప్రవాహం పెరగడంతో కాల్వ గట్టుకు సంబంధించిన మట్టి కోతకు గురవుతోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, దేవనకొండ

శిశువిలాపం

■ చివరి నిమిషంలో పెద్దాసుపత్రికి
■ అప్పటికే విషమిస్తున్న పరిస్థితి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలోని పీడియాట్రిక్ విభాగంలో నవజాత శిశువు కేసులకు సంబంధించి ఏటా 15 వేల నుంచి 16 వేల వరకు ఓపీ ఉంటుంది. ఇందులో ప్రతి నెలా 250, ఏటా సరాసరిన 2,500కు పైగా అడ్మిషన్లు ఉంటాయి. సర్వజన ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలకు సంబంధించిన కేసుల్లో మరణాల శాతం 36 వరకు ఉండగా.. బయటినుంచి వచ్చే న్యూబార్న్ కేసుల్లో 64 శాతం వరకు నమోదవుతుండటం గమనార్హం. ఉమ్మడి జిల్లాలోని సీహెచ్‌సీలలో న్యూబార్న్ కేసులకు సంబంధించి మెరుగైన వైద్య సౌకర్యాలు కానరావడం లేదు. మరోవైపు ప్రైవేటు ఆస్పత్రుల నుంచి సీరియస్ కేసులు వస్తుండటం.. ఇక్కడ చనిపోతుండటంతో మరణాల శాతం ఎక్కువగా నమోదవుతోంది.



పెద్దకడబూరు మండలం కమ్మలదిన్నె గ్రామానికి చెందిన సంజీవరాణి ఓ బిడ్డకు జన్మనిచ్చారు. 21 రోజుల నవజాత శిశువు బరువు తక్కువగా ఉండటంతో ఇన్‌ఫెక్షన్ సోకింది. ఎమ్మిగనూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. రూ.15 వేలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోవడంతో కర్నూలు సర్వజన ఆస్పత్రిలోని న్యూబార్న్ కేర్ యూనిట్‌లో ఈనెల 2న చేర్పించారు.

ఇలా పలువురి పరిస్థితి ప్రస్తుతం విషమంగానే ఉంది. ప్రాథమిక, సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చిన్నారులకు సరైన వైద్య సదుపాయాలు లేవు. విధిలేక ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. నిర్వాహకులు పెద్దఎత్తున డబ్బులు గుంజుకుంటున్నారు. ఆ తర్వాత చేతులెత్తేస్తుండటంతో కర్నూలు సర్వజన వైద్యశాలలోని పీడియాట్రిక్ వార్డుకు తీసుకొస్తున్నారు. అప్పటికే పరిస్థితి చేయిదాటుతుండటంతో శిశువులు మృత్యువాత పడుతున్నారు.

విలువైన పరికరాలు మూలకు..

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న 18 సీహెచ్‌సీల పరిధిలో రోజుకు సరాసరిన వెయ్యి వరకు చిన్నారుల ఓపీ నమోదవుతోంది. ఒక్కో ఆసుపత్రిలో రోజుకు 50-100 దాకా పిల్లల ఓపీ ఉంటుంది.
- కొవిడ్‌కు ముందు పలు సీహెచ్‌సీలకు విలువైన పరికరాలు అందజేశారు. వీటిని వినియోగించుకోకపోవడం.. చిన్నపాటి మరమ్మతులు చేయకపోవడంతో మూలన పడ్డాయి. కొన్ని ఆస్పత్రుల్లో పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ అవసరమైన వైద్యులు, సిబ్బంది ఉండటం లేదు. ఫలితంగా చాలామంది ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

గిరి ప్రదక్షిణ.. భక్తుల పుష్పార్చన

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో గురువారం గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. ధర్మప్రచార రథంలో కొలువుదీరిన ఉత్సవమూర్తులకు సాయంత్రం వేళ అర్చకులు మంగళహారతులు సమర్పించి పూజలు నిర్వహించారు. గంగాధర మండపం నుంచి నందిమండపం, పంచమఠాలు, పుష్కరిణి మీదుగా రథయాత్ర సాగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబాదేవికి ఊయలసేవ జరిగింది. ఉత్సవ మూర్తులను ఆశీనులను చేసి లక్ష కుంకుమార్చన నిర్వహించారు.

నారుబడిలో నవ నిర్మాతలు

నెలకు లక్షల్లో వేతనం.. నగరంలో ఇళ్లు.. కారులో ప్రయాణం.. మట్టి వాసనే చూడని అమ్మాయిలు నారు 'బడి'కి బయలుదేరారు. నాలుగు గోడల మధ్య నేర్చుకొన్న పాఠాలు కర్షకులకు వినిపిస్తున్నారు. సాగులో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. వ్యవసాయ శాస్త్రంలో నాలుగో సంవత్సరం చదువుతున్న 18 మంది విద్యార్థులు మహానంది మండలంలోని పలు గ్రామాల్లో అధ్యయనం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మహానంది

కొత్త వంగడాలకు అన్వేషణ: జి.యోగిత

మాది విశాఖపట్నంలోని మద్దిలపాలెం. చిన్నప్పుడు పెద్దనాన్న వెంట పొలానికి వెళ్లేదాన్ని. తుపానుతో నష్టాలు రావడం.. గిట్టుబాటు ధర లభించకపోవడాన్ని చూసి బాధ కలిగేది. వాతావరణ మార్పులకు అనుగుణంగా తట్టుకునే నూతన రకాలు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకొన్నా. మునగ, టమాట, అరటి, పసుపు పంటను ఆశించే తెగుళ్లు.. వాటి నివారణకుగాను డ్రిప్‌లో మందు కలిపి ప్రతి మొక్కకు అందేలా చూస్తున్నా. కుమ్మరి నాగరాజు అనే రైతుతో కలిసి పలు అంశాలపై పరిశోధనలు చేస్తున్నా.

అరటిపై అధ్యయనం : అబిదీన్‌రాణి

మాది నూజివీడులోని ముసునూర్ ప్రాంతం. మొక్కలంటే ఎనలేని ప్రేమ. పదో తరగతి చదువుతున్నప్పుడు ఓ అతిథి తన ప్రసంగంతో మార్గదర్శనం చేయడంతో ఈ విద్యను ఎంచుకున్నా. రైతు చలిమిల్ల నాగరాజు సాగు చేస్తున్న అరటి తోటలను గమనించా. గెలల ఊటకం రాకపోవడంతో దానిని అధిగమించేందుకు మార్గదర్శనం చేస్తున్నా. సిగటోక మచ్చ, పనామా, తామర తెగుళ్ల నివారణలో భాగంగా ఆ పంటను తొలగించి కాల్చి వేయించా. కాకర, బీర సాగు చేయించా. కాల్వ నుంచి వచ్చే నీటిని బిందు సేద్యం ద్వారా అందించేలా చేశా.

నష్టాల్లో 'మునగ'కుండా : నజీనా

మాది వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు. మా తాతయ్య ప్రోత్సాహంతో బీఎస్సీ హార్టికల్చర్ చదువుతున్నా. ప్రొఫెసర్ శ్రీనివాసులు మార్గదర్శనంతో ఇందులో చేరా. జి.గోపాల్‌రెడ్డి అనే రైతుతో కలిసి బొప్పాయి, మునగ సాగు.. అందులో కష్టనష్టాలను పరిశీలించా. బొప్పాయిలో వైరస్ ఇన్‌ఫెక్షన్స్ వస్తే తీసేయించా. అంతర పంటగా ఆయిల్ పామ్ సాగు చేయించాం. నాణ్యమైన పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నా.

'విత్తు'లోనే విషం : యామిని

మాది బాపట్ల జిల్లా రేపల్లె. మా బంధువు విలేజ్ హార్టికల్చర్ ఆఫీసర్.. వారి ప్రేరణతో మ్యాంగో రీసెర్చి స్టేషన్‌లో డిప్లొమా హార్టికల్చర్ చదువుతున్నా. విత్తనం నకిలీదైతే అన్నదాతలు నష్టపోతున్నారు. విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీలను ఎలా గుర్తించాలి.. తదితర వాటిని రైతులకు వివరిస్తున్నా. కొత్త రకాలు కనిపెట్టేందుకు పరిశోధనలు చేస్తున్నా. పులిచర్ల లక్ష్మీరెడ్డి అనే రైతుతో కలిసి థాయిలాండ్ ఆయిల్‌పామ్.. టిరాక్‌స్టాండర్డ్ రకం తోటలను అరటిలోనే అంతర పంటగా సాగు చేపట్టేలా పరిశోధనలు చేస్తున్నా.

పాత వాహనం సరిచూసుకొంటే మేలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : తక్కువ ధరకు వస్తోంది.. మన బడ్జెట్ సరిపోతుంది.. ఎలాగూ వాహనం కొనుగోలు చేయాలన్న కోరికా నెరవేరుతుంది.. అని ముందుచూపు లేకుండా వాహనం కొనుగోలు చేస్తే ముప్పు తప్పదు. ప్రస్తుత రోజుల్లో ప్రతి కుటుంబానికి ద్విచక్ర వాహనం, కారు తప్పనిసరి అయింది. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో పలువురు కొత్తది కొనుగోలు చేయలేక సెకండ్ హ్యాండ్ వాహనాలపై మొగ్గుచూపుతుంటారు. ఈ నేపథ్యంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణం సాఫీగా సాగుతుంది. లేకుంటే చిక్కుల్లో పడినట్లే.

ప్రతి నెలా వందల సంఖ్యలో..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయవిక్రయాలు ఊపందుకున్నాయి. ప్రతి నెలా వందల సంఖ్యలో అమ్మకాలు జరుగుతున్నాయి. నిర్వాహకులు పలు ఆఫర్లు ప్రకటించి అమ్మకాలు పెంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి సమయంలోనే వాహనాలు కొనుగోలు చేసేవారు అప్రమత్తంగా వ్యవహరించాలి.

ఇంజిన్ గుండెకాయ లాంటిది

వాహన కండిషన్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. నమ్మకమైన మెకానిక్ వద్దకు తీసుకెళ్లి చూపించాలి. వాహనానికి గుండెకాయలాంటి ఇంజిన్ పరిస్థితిని పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలి. మైలేజీ, విడిభాగాల పరిస్థితి, వాటి మన్నిక, లైట్లు వెలుగుతున్నాయా? లేదా? అని తనిఖీ చేయాలి. ఇలా చేస్తే కొంత ఖర్చుతో కొత్త వాహనంలా మార్చుకోవచ్చు.

ఇవి గమనించాలి

- పత్రాలన్నీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. వాహనం ఆర్‌సీ నంబరులోని ఛాసిస్ నంబరు, వాహనంపై ఉన్నది ఒకేలా ఉన్నాయా? లేదా? సరిచూసుకోవాలి.
- కొందరు చోరీ చేసిన వాహనాలకు సంబంధించిన ఛాసిస్ నంబరు చెరిపేసి నకిలీ పత్రాలు సృష్టించి విక్రయిస్తుంటారు.
- పోలీసు స్టేషన్‌లో కేసులేమైనా నమోదయ్యాయా? నిర్ధారించుకోవాలి. ఫైనాన్స్ క్లియరెన్స్ ఉందా? ఉంటే.. అందుకు సంబంధించిన పత్రం, ఒరిజినల్ ఆర్‌సీ పరిశీలించాలి.
- వాహనం తమ పేరుపై రిజిస్ట్రేషన్ అవుతుందా? లేదా? అన్న విషయాన్ని ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి తెలుసుకోవాలి.
- ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వాటికైతే వాహనం రిజిస్ట్రేషన్‌కు ఎంత ఖర్చవుతుందో తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి.

అక్రమాలు.. కంటపడకుంట

■ తాగునీరు దారి మళ్లింపు

కుంటలో చేరిన నీరు.. ట్రాక్టరు సాయంతో పొలాలకు మళ్లింపు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ ప్రజల దాహార్తి తీర్చాల్సిన బసాపురం నీటి కుంట.. అక్రమార్కులకు వరంగా మారింది. నీటి కుంట ముందు భాగంలోని ప్రైవేటు భూముల్లో సుమారు నాలుగు మినీ చెరువులు ఏర్పాటయ్యాయి. రోజువారీ నీటి పంపింగ్‌లో భాగంగా కొంతమేర నీరు వీటిల్లోకి చేరుతోంది. చుట్టుపక్కల ఉన్న రైతులు మోటార్లతో ఆ నీటిని పొలాలకు వినియోగించుకుంటున్నారు. చేపల పెంపకం సైతం చేపట్టారు.

పట్టణవాసులకు అరకొరగా సరఫరా

ఆదోని పట్టణంలో రెండు లక్షల వరకు జనాభా ఉంది. 24,500 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. మనిషికి పూటకు 135 లీటర్ల నీరు అందించాలి. పట్టణ పరిధిలో 42 వార్డులుండగా.. రెండు మూడు రోజులకోసారి వార్డుకో విధానంతో నీటి సరఫరా చేస్తున్నారు. రోజుకు 26-27 ఎం.ఎల్.డి. ఇవ్వాల్సిన చోట 23-24 ఎంఎల్‌డీ మించి ఇవ్వడం లేదు. బసాపురం నీటి కుంట ప్రాంతంలో ఒక్క ఎంఎల్‌డీ నీరు (పది లక్షల లీటర్లు) వృథాగా పోతోంది. పట్టణ పరిధిలో 50కిపైగా ప్రాంతాల్లో నీటి లీకేజీలున్నాయి. ఈ లెక్కన మరో ఎంఎల్‌డి నీరు వృథాగా పోతోంది. పురపాలక సంఘం ఏటా లీకేజీల నివారణ పేరుతో రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం లేకపోతోంది.

- తుంగభద్ర దిగువ కాలువ నుంచి బసాపురం నీటి కుంటకు.. అక్కడినుంచి 300, 600 ఎం.ఎం. డయా సామర్థ్యం కలిగిన నీటి గొట్టాల ద్వారా పట్టణంలోని రాంజల, పంప్ హౌస్ ప్రాంతాల్లో శుద్ధి చేసి పట్టణ వాసులకు సరఫరా చేస్తున్నారు. బసాపురం నీటి కుంట దెబ్బతినడంతో ప్రస్తుతం ఎల్లెల్సీ నుంచి నేరుగా నీటిని పంపింగ్ చేస్తున్నారు.
- 2007 ప్రాంతంలో బసాపురం నీటి కుంట ఏర్పాటు చేశారు. నాటి నుంచి ఈ ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తులు అనధికారిక నీటి కుంటలను ఏర్పాటు చేసుకున్నారు. గొట్టాలకు లీకేజీలు వచ్చేలా చేసి ప్రైవేటు నీటి కుంటల్లో నిల్వ చేసుకుంటున్నారు. లీకేజీలను అరికట్టేలా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం.. పలు అనుమానాలకు తావిస్తోంది.

ఆదోని జిల్లా డిమాండును ముందే ఎందుకు చెప్పలేదు

■ తెదేపా జిల్లా నేతలపై ముఖ్యమంత్రి అసంతృప్తి

విజయవాడలో సీఎం చంద్రబాబును కలిసిన కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న అక్కడి ప్రజల డిమాండును ముందుగా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెదేపా నేతలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి గురువారం విజయవాడలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదోనిని ప్రత్యేక జిల్లా చేయాలన్న డిమాండును కమిటీ ముందుకు ఎందుకు తీసుకెళ్లలేదన్నారు. ఎన్నికల ముందు ఆ ప్రాంతానికి ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఆదోని ప్రాంతంలో ప్రత్యేక జిల్లా డిమాండ్ రాలేదని, ఫలితంగా అప్పుడు అక్కడ ఎలాంటి హామీ ఇవ్వలేదని తిక్కారెడ్డి చంద్రబాబుకు వివరించారు. దీనిపై జిల్లా నాయకులంతా కలిసి చర్చించుకుని రావాలని సీఎం సూచించారు. సీఎంను కలిసిన వారిలో మంత్రాలయం నియోజకవర్గ తెదేపా నాయకుడు చిన్న బసప్ప ఉన్నారు.

ఏపీఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు తొమ్మిది నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. కర్నూలు జిల్లాలో 669 మంది ఏపీఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులు శిక్షణ పొందనున్నారు. ఏపీఎస్పీ రెండో పటాలానికి 450 మంది, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి 219 మంది అభ్యర్థులను కేటాయించారు. శిక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆ విభాగాధిపతి సత్యఏసు బాబు డీఎస్పీ, ఆర్ఐలకు ఆదేశాలు జారీ చేశారు.

గేట్లు.. తూట్లు

■ నిత్యం 1,250 క్యూసెక్కులు వృథా



కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: జలాశయం 'నీరు'గారుతోంది.. గత వైకాపా సర్కారు జమానాలో గేట్లకు మరమ్మతులు చేయలేదు. కనీసం గ్రీజు పూయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కోటి చక్కదిద్దుకొంటూ వస్తోంది. ఈ ఏడాది భారీగా వరద వచ్చింది. శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి 1591.750 టీఎంసీలు, సుంకేసుల (397.720), హంద్రీనది నుంచి 9.670 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. శ్రీశైలం గేట్ల ద్వారా దిగువకు 1175.170 టీఎంసీలు, పోతిరెడ్డిపాడు నుంచి 191.080 టీఎంసీలు విడుదల చేశారు. ఇక్కడి నుంచి వివిధ కాల్వలకు విడుదల చేశారు. హంద్రీనీవాకు 30.850 టీఎంసీలు ఎత్తిపోశారు. పలు జలాశయాల గేట్లకు తూట్లు పడటంతో నిత్యం 1,230-1,250 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. తుంగభద్ర, కేసీ, తెలుగు గంగ, ఎస్సార్బీసీ, గాజులదిన్నె కాల్వల పరిధిలో 2,027,052 ఆయకట్టు ఉంది.

జలాశయం	సుంకేసుల	అవుకు	వెలుగోడు	పోతిరెడ్డిపాడు	గోరుకల్లు
సామర్థ్యం(టీఎంసీలు)	1.200	8.709	6.220	6.842	5.598
మొత్తం గేట్లు	30	6	4	10	3
లీకేజీ అవుతున్నవి	8	3	4	5	1
వృథా(క్యూసెక్కులు)	350	280-300	200	200	180

కాశినాయన ఆరాధనోత్సవం

కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో కాశినాయన 30వ ఆరాధనోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి పల్లకి సేవ, హోమాలు నిర్వహించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే:

నేడు

ట్రిపుల్ ఐటీలో సాంకేతిక ప్రదర్శన

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని జగన్నాథ గట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎంలో ఈనెల 5వ తేదీన 'డ్రోన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' అంశంపై ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులోభాగంగా ఆరు నెలల పీజీ కోర్సు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సులో శిక్షణ పొందిన వారు కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ విద్యార్థులకు బోధకులుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు.

విద్యుత్తు సమస్యలపై ప్రత్యేక లోక్ అదాలత్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అపరిష్కృత విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్తుశాఖ కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి తెలిపారు. ఈనెల 5న వెల్దుర్తి మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 3 నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కర్నూలు పట్టణ, మండల, కల్లూరు, ఓర్వకల్లు, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముద్ర పడక.. ముద్ద దిగక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : చౌకదుకాణాల్లో రేషన్ సరకుల పంపిణీకి సాంకేతిక సమస్యలు అవరోధంగా మారాయి. దుకాణాల్లో బియ్యం ఉన్నా కార్డుదారులకు పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఈనెలలో నాలుగు రోజులు గడిచినా కొన్ని దుకాణాలకు సరకు చేరనేలేదు. మరికొన్ని దుకాణాల్లో పంపిణీ ప్రారంభం కాలేదు. కార్డుదారులు సరకుల కోసం తిరుగుతున్నారు.

ఈ-పోస్ మొరాయింపు

- మండలస్థాయి పౌర సరఫరాల గోదాము నుంచి రేషన్ సరకులు తీసుకున్నట్లు డీలరు ఈ-పోస్ యంత్రాల్లో వేలిముద్రలు వేయాలి. అప్పుడే డీలర్ల దగ్గర ఉండే ఈ-పోస్ యంత్రాల్లో నిల్వ వివరాలు కనిపిస్తాయి. కార్డుదారులకు సరకులు పంపిణీ చేయడానికి వీలవుతుంది.
- ప్రస్తుతం గోదాముల్లోని ఈ-పోస్ యంత్రాల్లో సాంకేతిక సమస్యల కారణంగా డీలర్లు సరకులు తీసుకున్నా.. ఎంఎల్ఎస్ పాయింట్లలో వారి వేలిముద్రలు స్వీకరించని కారణంగా.. కార్డుదారులకు పంపిణీ చేయలేకపోతున్నారు.

ఆన్‌లైన్‌లో కనిపించని నిల్వలు

- ప్రతినెలా డీలర్లు పౌర సరఫరాల గోదాముల్లోని ఈ-పోస్ యంత్రాల్లో వేలిముద్రలు వేశాక స్టేజ్-2 గుత్తేదారు దుకాణాలకు సరకులను చేరవేస్తారు. ఈనెల డీలర్లు వేలిముద్రలు వేయకుండానే కొన్ని దుకాణాలకు స్టేజ్-2 గుత్తేదారు రేషన్ సరఫరా చేశారు. డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల్లో నిల్వల వివరాలు కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా సుమారు 100 దుకాణాలు, నంద్యాలలో మరో వంద వరకు చౌకదుకాణాల గుత్తేదారులు సరకులను చేరవేశారు.
- ఆయా దుకాణాల్లో భౌతికంగా రేషన్ బియ్యం, జొన్నలు, పంచదార నిల్వలు ఉన్నా ఈ-పోస్ యంత్రాల్లో వాటి వివరాలు కనిపించడం లేదు. ఆయా దుకాణాల డీలర్లు ప్రస్తుతం పాత నిల్వలను పంపిణీ చేస్తున్నారు. డిసెంబరు నెల కోటా పంపిణీ చేయలేకపోతున్నారు.

56 దుకాణాలకు చేరని సరకులు

- ఈనెల 1వ తేదీ నుంచి మండలస్థాయి పౌర సరఫరాల గోదాముల్లో ఈ-పోస్ యంత్రాలు మొరాయిస్తున్నాయి. వాటిలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సరకులు తీసుకునేందుకు గోదాములకు వచ్చిన డీలర్లు వెనుదిరగాల్సి వస్తోంది.
- కర్నూలు జిల్లాలో 1233కి గాను 19, నంద్యాల జిల్లాలో 1204కు గాను 37 చౌక దుకాణాలకు ఎంఎల్ఎస్ పాయింట్లలో ఆర్‌వోలు జనరేటర్ కావడం లేదు. దీంతో ఆయా చౌక దుకాణాలకు గోదాముల నుంచి రేషన్ సరకుల సరఫరా నిలిచిపోయింది.
- ఎంఎల్ఎస్ పాయింట్లలో ఆర్‌వోలు జనరేట్ అయితేనే దుకాణాలకు సరకులు సరఫరా చేస్తారు. ఆర్‌వోలు జనరేట్ కాకపోవడంతో.. 56 చౌకదుకాణాలకు నాలుగు రోజులైనా గోదాముల నుంచి సరకులు అందలేదు.

ఇప్పటి వరకు	కర్నూలు	నంద్యాల
కార్డుదారులు(లక్షల్లో)	6.88	5.44
రేషన్ తీసుకుంది(లక్షల్లో)	4.36	3.37

(c) eenadu

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho ysh Monday roz khao ande"

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

District Sponsor: DELHI PUBLIC SCHOOL Under the Aegis of KJR Educational Society, Kurnool

Digital Partner TV Partner Organised by

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణులు కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా
ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, మునగాలపాడు
కర్నూలు - 518004
వివరాలకు: 8008551771
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

23న డాక్ అదాలత్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : తపాలా సేవలపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం ఈనెల 23వ తేదీన డాక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కర్నూలు డివిజన్ ప్రధాన పర్యవేక్షకుడు జి.జనార్దన్‌రెడ్డి గురువారం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోస్ట్‌కార్డుపై రాసి ఈనెల 15వ తేదీలోగా కె.జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, కర్నూలు డివిజన్-518001 చిరునామాకు అందేలా పంపాలని కోరారు. వచ్చిన ఫిర్యాదులను డిసెంబరు 23న పరిశీలించనున్నట్లు తెలిపారు. అదేరోజు ఉదయం 11 గంటలకు ప్రజలు తపాలా కార్యాలయానికి నేరుగా రావచ్చన్నారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

విజేతలతో ప్రొఫెసర్లు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : క్రమశిక్షణతోనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆర్‌యూ వీసీ వెంకటబసవరావు పేర్కొన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో యూజీ, పీజీ మొదటి ఏడాది విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ గురువారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఎన్‌టీకే నాయక్, రిజిస్ట్రార్ విజయ్‌కుమార్‌నాయుడు, ప్రొఫెసర్లు ఎన్‌వీ కృష్ణారెడ్డి, విశ్వనాథరెడ్డి, భరత్‌కుమార్, సుందరానంద తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ ఉద్యోగ మేళా 13న

ప్రచార పత్రాలు విడుదల చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో ఈ నెల 13వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రావు తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను విడుదల చేశారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో నిరుద్యోగ యువతి, యువకులు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర సలహాదారులు ఎస్కే.రాజశేఖర్‌రావు, సంఘం పెద్దలు నకాతే శ్యాంప్రసాద్, శ్రీధర్, రామచంద్ర, రవీంద్రనాథ్, సాయి, దత్తాత్రేయ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

చిప్పగిరిలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

చిప్పగిరి, న్యూస్‌టుడే: ప్రజా సంరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయమని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం చిప్పగిరి పోలీసు స్టేషన్‌లో దస్త్రాలు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రహదారి ప్రమాదాలపై ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. పోలీసులు, రోడ్లు భవనాల శాఖాధికారులు కలిసి వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళల పరిరక్షణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాలు, మహిళ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం చిప్పగిరిలోని బోగేశ్వర ఆలయాన్ని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సందర్శించారు. కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, డీసీఆర్ బీసీఐ గుణశేఖర్‌బాబు, ఎస్సై సతీష్‌కుమార్, శిక్షణ ఎస్సై రాజు కుళ్లాయప్ప. స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణుల సేవకే డివిజన్ స్థాయి కార్యాలయాలు

డీఎల్‌పీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ డా.సిరి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ కార్యాలయాలకు శ్రీకారం చుట్టిందని కలెక్టర్ డా.ఎ.సిరి చెప్పారు. నగరంలోని జడ్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డీడీవో, డీఎల్‌పీవో, డ్వామా ఏపీడీ కార్యాలయాలను పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీపీవో భాస్కర్, డీఎల్‌పీవో లక్ష్మితో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో వీధిదీపాలు, రహదారులు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు డివిజన్ కార్యాలయాలు ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డీడీవో కార్యాలయం నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీ ఛైర్మన్ గైర్హాజరయ్యారు. డ్వామా పీడీ రమణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ వెంకటరమణయ్య, డీడీవో వెంకటరమణారెడ్డి, పీఆర్ ఈఈ మహేశ్వరరెడ్డి, డీఈఈ కర్రెన్న, ఏఈఈ ముక్తార్, ఎంపీడీవోలు రఘునాథ్, రాముడు, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

87వ చౌకదుకాణం డీలరుపై 6ఏ కేసు

స్పందనకు వందనం

సాయిబాబా సంజీవయ్య నగర్‌లో వృద్ధురాలిని విచారిస్తున్న ఇన్‌ఛార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటరాముడు, సిబ్బంది

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలపై పౌర సరఫరాల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. జిల్లాలోని డీలర్లు వృద్ధులకు ఇళ్ల వద్దే సరకులు పంపిణీ చేయకుండా ఇబ్బంది పెడుతున్న తీరుపై 'వృద్ధులంటే చౌక.. బియ్యం ఇవ్వకుండా ధోకా' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇన్‌ఛార్జి అధికారి, డీఎం వెంకటరాముడు అర్బన్ ఏఎస్‌వో వెంకటరాజు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, వార్డు రెవెన్యూ సెక్రటరీలతో కలిసి విచారణ చేపట్టారు. నగరంలోని సాయిబాబా సంజీవయ్య నగర్‌కు చెందిన వృద్ధురాలు లక్ష్మీదేవమ్మను విచారించారు. రేషన్ డీలరు బియ్యం ఇంటి దగ్గరకు తెచ్చివ్వకపోవడంతో తాను సమీపంలోని 87వ చౌకదుకాణానికి వెళ్లి అడితే డీలరు బియ్యం లేవని చెప్పారని ఆమె తెలిపారు. తాను మళ్లీ రాలేనని బియ్యానికి బదులు డబ్బులు ఇవ్వాలని అడిగితే రూ.50 ఇచ్చారని వివరించారు.

5 క్వింటాళ్ల బియ్యం మాయం

అనంతరం అధికారులు 87వ చౌకదుకాణాన్ని తనిఖీ చేశారు. దుకాణంలోని బియ్యం నిల్వలకు ఈ-పోస్ యంత్రంలోని నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. గత నెలలో రేషన్ పంపిణీ చేయగా మిగిలిన 6.60 క్వింటాళ్లతో పాటు డిసెంబరు నెల కోటాకు సంబంధించిన 39 క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉండాలి. కానీ గత నెలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నిల్వల్లో డీలరు వద్ద 1.60 క్వింటాళ్లు మాత్రమే ఉన్నాయి. ఈనెల కోటా రేషన్ బియ్యం 39 క్వింటాళ్లు ఈ-పోస్ యంత్రంలో నమోదు కాలేదని గుర్తించారు. డీలరు వద్ద ఉన్న పాత నిల్వల నుంచి లక్ష్మీదేవమ్మకు 5 కిలోల బియ్యం పంపిణీ చేయించారు. ఐదు క్వింటాళ్ల నిల్వలు మాయమవడంతో పాటు.. వృద్ధురాలికి బియ్యానికి బదులు నగదు పంపిణీ చేయడంపై 87వ చౌకదుకాణం డీలరుపై 6-ఏ కేసు నమోదు చేసి తగిన చర్యల నిమిత్తం కర్నూలు ఆర్డీవోకు నివేదించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటరాముడు తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా కర్నూలు ఆర్డీవో సదరు డీలరుపై సస్పెన్షన్ వేటు వేయనున్నట్లు సమాచారం.

బాధిత రైతులను ఆదుకుంటాం

జేసీ వాహనం ముందు బైఠాయించిన రైతులను

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గాజులదిన్నె జలాశయం మునక రైతులను అన్ని విధాల ఆదుకుంటామని జేసీ నూరల్ ఖమర్ అన్నారు. రైతుల ఫిర్యాదు మేరకు జేసీ గురువారం గాజులదిన్నె జలాశయాన్ని సందర్శించారు. జలాశయం నీటినిల్వ, మునక భూముల గురించి జలాశయం డీఈ సుబ్బరాయుడు, తహసీల్దారు రాజేశ్వరి విచారించారు. జలాశయం వెనుక ముంపునకు గురవుతున్న ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామాలను పరిశీలన నిమిత్తం వచ్చిన జేసీ వాహనాన్ని మునక రైతులు అడ్డుకున్నారు. ప్రతి ఏటా 377 మీటర్లు నీటి నిల్వ చేయడం వల్ల 80 ఎకరాల వరకు సాగు చేసిన పట్టా భూముల్లో పంటలు దెబ్బతిని నష్టపోతున్నామని, పరిహారం మంజూరు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆనకట్ట ఎత్తు పెంచి 378 మీటర్లకు నీటి నిల్వ చేస్తే మరో 100 ఎకరాల భూములు మునకకు గురవుతాయన్నారు. భూములు కోల్పోయిన రైతుల ఇంటికి ఉద్యోగంతో పాటు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జేసీ మాట్లాడుతూ.. భూసర్వే పూర్తయ్యేవరకు డ్యాంలో 376 మీటర్లకు మించి నీటినిల్వ చేయకూడదని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పంట నష్టంపై నివేదిక పంపాలని ఏడీఏ మహ్మద్‌ఖాద్రికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి, వ్యవసాయాధికారిణి హేమలత, ప్రాజెక్టు ఏఈలు చిన్నఅలీ, శంకర్, ఆర్ఐ రామయ్య రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మునిరంగస్వామి రథోత్సవం

మునిరంగస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

తుగ్గలి, న్యూస్‌టుడే: లింగనేనిదొడ్డి గ్రామ సమీపంలో గద్దవాలుకొండపై మునిరంగస్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం మునిరంగస్వామి కల్యాణం నిర్వహించారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, పార్టీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, మనోహర్‌చౌదరి, శివరాముడు మునిరంగస్వామిని పూజల్లో పాల్గొన్నారు. నంద్యాల పక్కీరప్ప తాత శిష్యులు కొండపై అన్నదానం చేపట్టారు. మునిరంగస్వామి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

హత్తిబెళగల్(ఆలూరు గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలో రాఘవేంద్రస్వామిహస్తరింద ప్రతిష్ఠించిన ప్రాణదేవర ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ప్రాణేషాచార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి అనంతపురం, బెంగళూరు నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా పోరాటం

రిలే నిరహారదీక్షల్లో మేదర సంఘం నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా పోరాటం సాగిస్తామని ఆదోని జిల్లా సాధన ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆదినారాయణరెడ్డి, రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, కుంకునూరు వీరేశ్, అశోకానందరెడ్డి తదితరులు అన్నారు. ఆదోని పట్టణంలో ఆదోని జిల్లా సాధన ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష గురువారం 19వ రోజుకు చేరింది. ఆదోని మేదర సంఘం నాయకులు మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. నాయకులు బాలకృష్ణ, రాజు, తిరుమలేశు, నాగరాజు, ఈరయ్య, నరసప్ప, శివ, ఇంద్ర, రంగ ఛత్రపతి పాల్గొన్నారు. ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌జైన్, పెద్దహరివాణం మండల సాధన సమితి నాయకులు తదితరులు మద్దతు తెలిపారు.

పనులు తాత్కాలికం.. అవస్థలు శాశ్వతం

ఆంధ్రా- కర్ణాటక రాష్ట్రాల అనుసంధానంగా 1920లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం హంద్రీ నదిపై రూ.1.20లక్షలతో వంతెన నిర్మించారు. 85 ఏళ్ల పాటు రెండు రాష్ట్రాలకు సేవలందించింది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. వంతెనపై భారీగా పగుళ్లు వచ్చి, ప్రమాదకరంగా మారింది. ఈ ఏడాది జనవరిలో వంతెన మరమ్మతుల పేరుతో 16 రోజుల పాటు రాకపోకలు నిలిపివేశారు. తాత్కాలిక పనులు చేపట్టడంతో ఆగస్టులో మరమ్మతులు చేశారు. ప్రస్తుతం పూర్తిగా రెండు చోట్ల పగుళ్లు రావడంతో ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, దేవనకొండ

వంతెనపై వెళ్తున్న లారీ

దేవనకొండ– ఆస్పరి కూడలిలో ఏర్పాటు చేసిన సూచిక

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



గొల్ల రవి (పాత చిత్రం)

నందవరం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఇబ్రహీంపురంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గొల్ల రవి(40) మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె కేసు పెట్టింది. అప్పటి నుంచి రవి గ్రామంలో ఉండకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారని పోలీసులు తెలిపారు.

వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు నిధులివ్వండి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలనీ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) సభ్యుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కోరారు. జల వనరులశాఖ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అమరావతిలో జరిగిన పీఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు లేకపోవడంతో రెండు ప్రాజెక్టులు నిలిచిపోయాయన్నారు. తొలుత భూ సేకరణకు నిధులు కేటాయించాలని కోరారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టు నిర్వహణకు అయిదేళ్లకు సరిపడా నిధులు కేటాయించాలన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వానికి నివేదిస్తామని సాయిప్రసాద్ తెలిపారు.

పాము కాటుతో చిన్నారి మృతి

కౌతాళం, న్యూస్‌టుడే: ఇంటి వద్ద పాము కాటుకు గురై బాలుడు మృతి చెందిన ఘటన కౌతాళం మండలం చిరుతాపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు..గ్రామానికి చెందిన ఉరుకుందమ్మ, లింగన్న దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె. వీరిలో మొదటి కుమారుడు అర్జున్(10)కి ఇంటి వద్ద రాత్రి సమయంలో పాము కాటు వేసింది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పకుండా కడుపులో నొప్పిగా ఉందని చెప్పాడు. అర్ధరాత్రి సమయంలో బాలుడి పరిస్థితి విషమించడంతో ఉరుకుంద ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. లక్షణాలను గుర్తించిన వైద్యుడు పాము కాటుకు గురైనట్లు చెప్పారు. ఆదోని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆసుపత్రికి తరలించేలోపే మార్గమధ్యలోనే ప్రాణాలు విడిచాడు. ఎంఈవో శోభారాణి, క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్ తదితరులు బాలుడి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

APSRTC SHORT TENDER NOTICE

Applications are invited for civil works at Kurnool District. Last date of receipt of applications is 22.12.2025. Tender Schedules issued between 10.30 AM to 5.00 PM on 23.12.2025 and on 24.12.2025 up to 12.00 Hours only. Filled and sealed tenders will be received on 24.12.2025 up to 14.00 Hours at Executive Engineer (Civil)'s Office, APSRTC, Kadapa and will be opened on the same day at 15.00 Hours. For full Tender Notice please visit website http://www.apsrtc.ap.gov.in. APSRTC reserves the right to cancel / postpone /reject any or all the tenders in part or full without assigning any reason what so ever.

NIT No.16/EE/KDP/2025-26, Dt.03-12-2025 Executive Engineer, Kadapa.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

SHOP FOR SALE

కర్నూలు కొత్తబస్టాండ్ ఎదురుగా యూకాన్ షాపింగ్‌లో 1st ఫ్లోర్ 26X11 ft. 280Sft. గల షాప్ 42 కేవలం 22లక్షలకే సేల్ కి కలదు. ✆ 98852 53819, 91105 65924.

TO LET

For Rent to Hospital, Polyclinics, Diagnostic Centers, 5200 Sft. G+1, 43/ 194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: 89851 32552.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 94408 03362.

Wanted Male Academic Principals qualification any Degree/ P.G, Salary: 25000/- to 30,000/- Having Experience in Educational sector will be preferable, Age limit: 30 to 45 years. Working Location: Kurnool. Contact: 92487 33342.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ చైతన్య ప్రవంతి, ఉపాధ్యాయులు

కృష్ణగిరి, న్యూస్‌టుడే: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు జి.వర్షిత, కె.దివ్యకుమారి, కె.విశాలాక్షి, రవీన, ఉమామహేశ్వరి జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చైతన్యప్రవంతి తెలిపారు. గత నెలలో కర్నూలు, పల్నాడులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు త్వరలో పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలును ఉపాధ్యాయులు అభినందించారు.

లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా జడ్జి పి.జె.సుధ తదితరులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని కోర్టులో ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆదోని జిల్లా రెండవ అదనపు జడ్జి పి.జె. సుధా, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. ఆదోని కోర్టులో డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో లోక్ అదాలత్ నిర్వహణపై గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజీ అయ్యేవి, వివిధ దశల్లో ఉన్న కేసులను ఈ లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో పీడీఎం అర్చన, ఫస్ట్ క్లాస్ అడిషనల్ న్యాయమూర్తి సుభాస్, సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి శ్రీవల్లి, ఆదోని డీఎస్పీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

నీటి పంపింగ్ ప్రారంభం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని బసాపురం ఎస్.ఎస్. ట్యాంకుకు ఎల్లెల్సీ నుంచి నీటి పంపింగ్ ప్రక్రియను పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి, ఇన్‌ఛార్జి కమిషనర్ నాగేంద్రప్రసాద్ గురువారం పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, ఎంఈ సత్యనారాయణ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ పరపతి సంఘం ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6 నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సహకార సంఘం సీఈవో ఏసు తెలిపారు. ఉద్యోగులు, సిబ్బంది శివశంకర్, వరప్రసాద్, రామకృష్ణ, చాంద్‌బాషాతో కలిసి పత్తికొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ రంగప్పకు గురువారం కరపత్రాలు అందజేశారు.

పూర్వ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన దాదా ఖలందర్‌పై అవినీతి నిరోధక విభాగం విచారణ చేపడుతూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆదోనిలో పని చేసిన తరుణంలో పలు అవినీతి ఆరోపణలు తెరపైకి వచ్చాయి. పది రోజుల్లో తగిన విచారణ ఇవ్వాలని ఆదేశించింది.

శిరస్త్రాణంతో ప్రాణ రక్షణ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే మృత్యువాత పడుతున్నారని.. దీన్ని గుర్తు పెట్టుకొని ప్రతి ద్విచక్రవాహన చోదకుడు విధిగా ధరించాలని ఆదోని ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్ అన్నారు. ఆదోని డీఎస్పీ హేమలత ఆదేశాల మేరకు గురువారం ఆదోని పట్టణంలో హెల్మెట్లు ధరించని ద్విచక్రవాహన చోదకులపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: ఆస్పరిలో అంగన్‌వాడీ కేంద్రం అపరిశుభ్రంగా ఉంది. దుర్వాసన వస్తుంది. పారిశుద్ధ్య పనులు చేయించగలరు.

- రంగస్వామి, రాజు, ఆస్పరి

✔: అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలన చేసి కేంద్రాల వద్ద శుభ్రత పనులు చేయిస్తాం.

- విజయరాజు, పంచాయతీ కార్యదర్శి

పెరవలి, (మద్దికెర), న్యూస్‌టుడే: ?: పెరవలి నుంచి తుగ్గలి వెళ్లే ప్రధాన రహదారిపైనే వ్యర్థాలు పారబోస్తున్నారు. ఇబ్బందిగా ఉంది. **- రామాంజనేయులు, పెరవలి**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఆగవేలి(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: ఆగవేలి గ్రామంలో కోడుమూరు వెళ్లే దారిలో ప్రధాన రహదారిలో మురుగు కాల్వ లేక మురుగు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కాల్వ ఏర్పాటు చేస్తే సమస్య లేకుండా ఉంటుంది. **- రవి, ఆగవేలి**

✔: ఆగవేలి గ్రామంలో ప్రధాన దారిలో మురుగు కాల్వ లేక మురుగుతో ఇబ్బందిగా ఉందని, దీనిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం. **- అంజినమ్మ, సర్పంచి, ఆగవేలి**

ఆలూరు, న్యూస్‌టుడే: ?:ఆలూరు పట్టణంలోని కోయ నగర్ కాలనీకి వెళ్లే మార్గంలో వీధి దీపం వెలగడం లేదు. రాత్రిపూట బయటకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాం. **- రాజేశ్, ఆలూరు**

✔:విషయం తెలుసుకుని స్తంభానికి వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

- జిలాన్ బాషా, పంచాయతీ కార్యదర్శి, ఆలూరు

సాంకేతిక విద్యకు చిక్కులు

★ ప్రారంభానికి నోచుకోని పాలిటెక్నిక్ కళాశాల భవనం

★ ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింపు

ప్రారంభానికి నోచుకోని భవనం

ఆలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక విద్యలో రాణించాలనే ఉద్దేశంతో 2008లో ఆలూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేశారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో అప్పట్లో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కొన్ని గదులు కేటాయించారు. కళాశాలలో సివిల్, మెకానికల్ కోర్సులు కొనసాగిస్తున్నారు. సొంత భవనం లేకపోవడంతో 17 ఏళ్లగా పాఠశాలకు చెందిన నాలుగు అదనపు తరగతి గదుల్లోనే కొనసాగిస్తూ వస్తున్నారు. దాంతో ఇబ్బందులు పడుతూనే విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. ఉన్న పరికరాలు ఉన్నా, గదులు లేకపోవడంతో వినియోగించలేని పరిస్థితి. తగినన్ని సదుపాయాలు లేక కొంత మంది విద్యార్థులు ఇక్కడి కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపలేకపోయారు. కళాశాలకు సొంత భవనం నిర్మించాలని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. తగిన స్థలం సమకూరకపోవడంతో భవన నిర్మాణం చేపట్టలేకపోయారు.

ముందుకొచ్చిన దాతలు

కళాశాల భవన నిర్మాణానికి ఎవరైనా దాతలు స్థలం ఇవ్వాలని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభ్యర్థిస్తూ వచ్చారు. భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న దాతలు స్థలం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఎమ్మిగనూరుకు చెందిన సంజీవరెడ్డి-నాగిరెడ్డి 2017లో ఆలూరు నుంచి గుంతకల్లు వెళ్లే మార్గంలోని హత్తిబెళగల్ గ్రామ సరిహద్దులో ఐదు ఎకరాల స్థలం విరాళంగా ఇచ్చారు. కళాశాలకు తమ పేరు పెడితేనే స్థలం ఇస్తామని వారు సంబంధిత అధికారులతో చర్చించారు. సంబంధిత అధికారులు పేరు పెట్టేలా చూస్తామని హామీ ఇవ్వడంతో అప్పట్లో స్థలాన్ని కళాశాల పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు.

పేరు తెచ్చిన పేచీ

ఇలా కళాశాల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేయించడంతో భవన నిర్మాణానికి రూ. 8 కోట్లు మంజూరు చేశారు. 2022లో అధునాతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తాజాగా ఐదు నెలల కిందట భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఎట్టకేలకు సొంత భవనంలోకి వెళ్తున్నామని విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో సంతోషపడ్డారు. రెండు నెలల కిందట కళాశాల ప్రారంభానికి అంతా సిద్ధం చేశారు. కళాశాలకు వారి పేరు పెట్టకపోవడంతో దాతలు ప్రారంభానికి అడ్డు చెప్పారు. కళాశాలకు సంజీవరెడ్డి-నాగిరెడి పేరు పెడతామని చెప్పడంతోనే స్థలం ఇచ్చామని దాతలు తెలిపారు. తీరా భవన నిర్మాణం పూర్తయిన తరువాత తమ పేరు పెట్టేందుకు వీల్లేదని కళాశాల వారు చెబుతున్నారని అన్నారు. దీంతోనే భవనం ప్రారంభించకూడదని చెప్పామన్నారు. తమ పేరు పెట్టని పక్షంలో కోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారమయ్యేలా చూసి అధునాతన భవనంలో కళాశాల కొనసాగేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

ముళ్లపొదల్లో నీటితొట్టి

గ్రామాల్లో పశువుల దాహం తీర్చేందుకు ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పశువుల తొట్టె శిథిలం అయ్యాయి. నిర్వహణ సరిగాలేని కారణంగా నిరుపయోగంగా మారుతున్నాయి. మద్దికెర మండలంలోని హంపాపురం బస్టాండు వద్ద రూ.38వేలతో నిర్మించిన తొట్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. పంచాయతీ వారు నీరు నింపడం లేదు. చుట్టూ ముళ్లపొదలు పెరిగిపోయాయి. నిర్వాహణలోకి తెచ్చే పశువులకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దికెర

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

పత్తికొండ: పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్తలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం సదాశివపేటలో వెలసిన గురుదత్తాత్రేయస్వామి ఆలయంలో గురువారం జయంతి మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభిషేకాలు, పుష్పార్చన, మహామంగళహారతి వంటి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని పల్లకోత్సవం నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గణేశి నాగరాజు, రౌసా కృష్ణ, సరోదే దత్తా, గోవిందరాజులు, వై.పి.పాండురంగారావు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ పట్టణంలో వెలసిన సాయి మందిరంలో గురువారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఎస్.రామచంద్రారెడ్డి, ఎస్.నాగరత్నమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని సాయి మందిరంలో దత్త జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేపటాటరు. అనంతరం తరలివచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఆలూరు: సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు

మొలగవల్లి(ఆలూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మొలగవల్లి గ్రామంలోని దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరులోని సాయిబాబా మందిరంలో గురువారం దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వైభవంగా గాదిలింగేశ్వరుని కల్యాణం

గూళ్యం (హాలహర్వి), న్యూస్‌టుడే: గూళ్యం గ్రామంలో వెలసిన గాదిలింగేశ్వరస్వామి జీవిత చరిత్రపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. స్వామికి హంపమ్మతో పురోహితులు వివాహం చేయించి, జీవిత చరిత్ర గురించి భక్తులకు వివరించారు. ఈ నెల 11 తేదీన స్వామి పూల రథోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



కల్యాణం జరిపిస్తున్న పురోహితులు

జాంబోరీ ఉత్సవాల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

పరేడ్‌కు హాజరైన విద్యార్థులు వరుణ్ సుమన్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నవూలో ఇటీవల జరిగిన జాంబోరీ 19వ జాతీయ ఉత్సవాల్లో పత్తికొండ ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు వరుణ్, సుమాన్ పాల్గొని ప్రతిభను చాటారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 35వేల మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన పరేడ్‌లో పత్తికొండ ఆదర్శ పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులు అడ్వెంచర్ విభాగంలోనూ, మార్చ్ ఫాస్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చారు. నిర్వాహకుల నుంచి ఏ గ్రేడ్ ప్రతిభా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జాతీయ స్థాయి ఉత్సవాల్లో విద్యార్థుల ప్రదర్శన అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపల్ విక్టర్‌శామ్యూల్, స్కౌట్ మాస్టర్ రాజశేఖర్ నాయక్ అన్నారు. ఇద్దరు విద్యార్థులను అభినందించారు.

గ్రామాల్లో పకడ్బందీగా భూ సర్వే

భూ దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో భరత్‌నాయక్ రెవెన్యూ, సర్వే సిబ్బందికి సూచించారు. మండలంలోని పందికోనలో చేపట్టిన భూ సర్వేను ఆయన గురువారం పరిశీలించారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని, వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గ్రామంలోని చౌకధరల దుకాణాలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. రేషన్ నిల్వలను, సంబంధిత దస్త్రాలను తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి వారికి నాణ్యమైన భోజనం, సౌకర్యాలు కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: కేజీబీవీలో చదువుతున్న పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జీసీడీవో మేరిస్నేహలత అన్నారు. గురువారం హాలహర్వి కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్‌వో పద్మవతి, సిబ్బందిని ఆదేశించారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: భూముల రీ-సర్వే వల్ల తిమ్మాపురం గ్రామంలో పట్టా భూమలులన్నీ ప్రభుత్వ భూములుగా మారాయని, బ్యాంకుల్లో రుణాలు పొందలేకపోతున్నామని తిమ్మాపురం రైతులు ఆవేదక వ్యక్తం చేశారు. ఆలూరు నియోజవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతిని కలిసి గురువారం వినతి పత్రం అందించారు. ఏబీసీ ఛైర్మన్ నగరడోణ క్రిష్టప్ప, రైతులు తిమ్మాపురం చంద్రశేఖర్, గోపాల్, వలి, ఎర్రప్ప, జయరాముడు, నాగరాజు, మోహన్, ఉసేని మాట్లాడారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాల, బీసీ వసతిగృహాలు నిర్మించాలని ఆర్డీవో భరత్ నాయక్‌కు ఏఐఎస్‌ఎఫ్ మండల నాయకులు భాస్కర్ వినతిపత్రం అందజేశారు. కనీసం సీ జనల్ వసతి గృహాలు కూడా లేవన్నారు.

సంక్షిప్త సమాచారం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తోందని భాజపా నియోజకవర్గ కో-కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు అన్నారు. పత్తికొండలో గురువారం ఏర్పాటు చేసిన భాజపా మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి నరేశ్ అధ్యతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండలో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కె.వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. ఆర్డీవో కార్యాలయ అధికారిణికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దస్తగిరి, రవిచంద్ర, శిఖామణి, బుజులు, రంగస్వామి, శేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులంతా కలిసికట్టుగా ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మునెప్ప అన్నారు. ఆదోని పట్టణంలో గురువారం ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు భీమేశ్, ఒ.బి.నాగరాజు, వెంన్న, సుదర్శన్, వీరేశ్, హుసేనీ, షేక్షావలి, ల్మన్న, రంగస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: హాలహర్వి కేజీబీవీ పాఠశాలలో ఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్న పద్మావతిపై హాలహర్వికి చెందిన బండారు మారుతి పాఠశాల ఆవరణలో దుర్భషలాడి, విధులకు ఆటంకం కలిగించారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మారుతి పేర్కొన్నారు.

పోక్సో చట్టంతో పిల్లలకు రక్షణ

మాట్లాడుతున్న న్యాయమూర్తి హేమ

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే : పిల్లలపై లైంగిక నేరాల నివారణ కోసం పోక్సో చట్టం అండగా ఉంటుందని, చట్టం పట్ల దానిపై అవగాహన పెంచుకోవాలని ఆలూరు న్యాయమూర్తి హేమ అన్నారు. గురువారం ఆలూరులోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిలో జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంట్(డీఈఐసీ) ఆదోని ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు పిల్లలపై లైంగిక దాడులు నివారణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఈఐసీ సైకాలజిస్ట్ పుల్లంరాజు, ఎంఈవోలు కోమలాదేవి, చిరంజీవి రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పద్మావతి, డీఈఐసీ సిబ్బంది శివకృష్ణ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్

ఆలూరు, న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు పరమేష్ పిలుపునిచ్చారు. ఆలూరులో ఎస్ఎఫ్ఐ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులతో కలిసి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక పాత బస్టాండు వద్ద జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్, కార్యదర్శి రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మైన, శ్రీనివాసులు, సంయుక్త, సహాయ కార్యదర్శి గోవర్దన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఉమేష్, మాజీ నాయకులు నారాయణస్వామి, హనుమంతు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

భక్త కనకదాసు ఆశయ సాధనకు కృషి

కార్యక్రమంలో మట్లాడుతున్న మాన్వి దేవేంద్రప్ప, నాయకులు

హొళగుంద, న్యూస్‌టుడే: కనకదాసు చేసిన త్యాగాలను స్మరించుకుని, కులమతాలకు అతీతంగా ఆశయ సాధనకు కృషి చేయాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. ఎల్లార్తి గ్రామంలో గురువారం భక్త కనకదాసు విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిద్దరామనంద మహాస్వామిజీ, గోవర్ధనానంద స్వాములను ఊరేగించారు. తెదేపా సీనియర్ నాయకులు ఈడిగ గోవింద గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, వీరనాగప్ప, బందప్ప, దరగప్ప, ఎండీ హళ్లి నాగరాజు, వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి శశికళ కృష్ణమోహన్, మాదాసి, మాదారి కులస్థులు భారీగా పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యుత్తు అదాలత్ 6న

అదాలత్ ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న విద్యుత్ శాఖాధికారులు

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీన ప్రత్యేక విద్యుత్తు అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పురుషోత్తం గురువారం తెలిపారు. డివిజన్లోని విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆదోనితో పాటు ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల ప్రజలు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాన్నికి విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయమూర్తి, సభ్యులు మధుకుమార్, శ్రీనివాస బాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొంటారన్నారు. అనంతరం ప్రచార పత్రాలను విడుదల చేశారు. ఏఈలు చెన్నయ్య, లోకేశ్, జేఈలు సర్వరాజ్, ఆసిఫ్, సీనియర్ సహాయకులు సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి విద్యుత్తు ఉపకేంద్రంలో శుక్రవారం ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు కర్నూలు డివిజన్ ఏఈ శేషాద్రి తెలిపారు. అదాలత్ కార్యక్రమానికి విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాస అంజనేయమూర్తి, ఆర్థిక సభ్యుడు మధుకుమార్, సాంకేతిక సభ్యుడు శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యురాలు విజయలక్ష్మి హాజరవుతున్నారన్నారు.

ఉత్సవాల్లో బండలాగుడు పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

తుగ్గలి, న్యూస్‌టుడే: మునిరంగ స్వామి ఉత్సవాలలో భాగంగా గద్దవాలుకొండపై గురువారం నిర్వహించిన బండలాగుడు పోటీలను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రారంభించారు. కార్యక్రమంలోనిర్వాహకులు రాముడు, దేవేంద్ర, రామారావు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు పరిపాలన సౌలభ్యం మరింత చేరువ

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు పరిపాలనా పరంగా మరింత సౌకర్యవంతగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో రూ. 19లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డీఎల్‌డీవో కార్యాలయ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయక్, గ్రామ సర్పంచి కొమ్ముదీపిక, పంచాయతీ రాజ్ డీఈ శేషయ్య, ఎంపీడీవో కవిత, డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, తెదేపా నాయకులు తుగ్గలి నాగేంద్ర, సాంబశివారెడ్డి, మనోహర్‌చౌదరి, తిమ్మయ్యచౌదరి, శివరాముడు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం

విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని.. క్రీడల్లో రాణిస్తే ఉన్నత విద్య, ఉద్యోగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం దాత నాగరాజుస్వామి ఆధ్వర్యంలో బాలికలకు డివిజన్ స్థాయి త్రోబాల్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, గిరి, కేశవయ్య, ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, గిడ్డారెడ్డి, శ్రీరాములు, వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ, నరసన్న, విజయ్, కల్యాణ్, రవి, ఈరన్న పాల్గొన్నారు.

ఖోఖో.. గెలుపు కాస్కో

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఖోఖో క్రీడలో రాణించాలంటే క్రీడాకారుల్లో చురకుదనం.. సమయస్ఫూర్తి.. పరుగు తీయడం.. వంటి వాటిలో రాణించాలి. ఇలా నిత్య సాధనచేస్తే కాని.. ఈ క్రీడలో రాణించడం కష్టం. అలాంటి క్రీడలో రాణిస్తున్నారు ఆదోని మండలానికి చెందిన గ్రామీణ క్రీడాకారులు. ఓ వైపు చదువుతూనే మరోవైపు కకో క్రీడలో సాధన చేస్తూ జిల్లా.. రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణిస్తు పతకాలు సాధించారు. ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఖోఖో క్రీడలో రాణిస్తున్న ముగ్గురు క్రీడాకారులపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.

బరిలో దిగితే పాయింటే

ఆదోని మండలం గణేకలు గ్రామానికి చెందిన **హరికృష్ణ** అనే విద్యార్థి పెద్దతుంబళం గ్రామంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ బాలుడి తల్లిదండ్రులు చనిపోతే బాబాయి బంగారయ్య వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. ఖోఖో క్రీడపై ఆసక్తి ఉండడంతో వ్యాయామ ఉపాధ్యాయులు బసవరాజు, రాజు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. గత నెల కర్నూలు నగరంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-17 ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కాకినాడులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ప్రాతినిత్యం వహించి ప్రతిభ చాటాడు. కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నానంటున్నాడు ఈ విద్యార్థి హరికృష్ణ.

ప్రత్యర్థులకు చుక్కలు చూపుతూ..

ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామానికి చెందిన తిమ్మయ్య దంపతుల కుమార్తె వి. శ్రీలత పెద్దతుంబళంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతుంది. ఆటలపై ఆసక్తితో ఖోఖో క్రీడలో ప్రతిరోజూ సాధన చేస్తోంది. ఈ క్రీడలో బరిలో దిగిందంటే ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తూ పాదరసంలా దూసుకుపోతూ పాయింట్లు సాధిస్తూ జట్టు విజయానికి బాటలు వేస్తోంది. గత నెల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 ఖోఖో పోటీల్లో పాల్గొని విజయం సాధించి పతకం సొంతం చేసుకుంది. భవిష్యత్తులో పలు విభాగాల పోటీల్లో పాల్గొని ప్రత్యేకత చాటుతానని ధీమా వ్యక్తం చేస్తోంది. కష్టపడి చదవి ప్రభుత్వ శాఖలో ఉద్యోగం సాధిస్తానంటోంది క్రీడాకారిణి శ్రీలత.

అమ్మాయి ఆటలో అదుర్స్

పెద్దకడబూరు మండలం నౌలేకలు గ్రామానికి చెందిన అయ్యప్ప దంపతుల కుమార్తె **బి.స్వప్న** పెద్దతుంబళంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఖోఖోపై ఆసక్తితో గత ఏడాది నుంచి సాధన చేస్తోంది. వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పే మెలకువలు పాటిస్తూ పట్టు సాధిస్తోంది. ఇటీవల విజయనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 ఖోఖో పోటీల్లో జిల్లా జట్టు తరుపున పాల్గొని ప్రతిభ చాటింది. క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నానంటోంది క్రీడాకారిణి బి.స్వప్న.

పల్లెల్లో సైతం పార్టీని బలోపేతం చేయాలి

వెల్దుర్తి,న్యూస్‌టుడే: వెల్దుర్తి కొత్తబస్టాండు సమీపంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ కోఆర్డినేషన్ సభ్యుడు నాయకల్లు బాబ్జి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సైతం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో సభ్యత్వం చేపడతామని ఆయన అన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన మండల నాయకులు జాకిర్, సుధీర్, పరమేష్, రమణ, ఆది, రవి, చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న జనసేన నాయకుడు నాయకల్లు బాబ్జి

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

నీటిని విడుదల చేస్తున్న జేసీ నూరుల్ ఖమర్, మల్లికార్జునగౌడ్, తదితరులు

రైతుల సంక్షేమమే తెదేపా లక్ష్యం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే తెదేపా లక్ష్యమని గాజులదిన్నె ప్రాజెక్టు ఛైర్మన్ మల్లికార్జునగౌడు, మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి అన్నారు. జేసీ నూరుల్ ఖమర్‌తో కలిసి జలాశయం వద్ద ఎడమ కాల్వ తూముకు గురువారం నీరు విడుదల చేశారు. ఆయకట్టు రైతులకు సకాలంలోనే సాగునీరు విడుదల చేశామన్నారు. ప్రాజెక్టు డీఈ సుబ్బరాయుడు, ఏఈలు చిన్నఅలీ, శంకర్, సాగునీటి సంఘం సభ్యుడు రామనరసప్పగౌడు తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.8,070

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,070 మధ్యస్థ ధర రూ.6,700 కనిష్ఠ ధర రూ.5,491 లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,870 మధ్యస్థ ధర రూ.5,811 కనిష్ఠ ధర రూ.5,700 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని గంగులపాడు గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం. రాత్రిపూట దోమల బెడద ఎక్కువైంది. -శివ, గంగులపాడు గ్రామం

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి చర్యలు చేపడతాం. -ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: ?: చెట్నిహళ్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - తిక్కస్వామి, చెట్నిహళ్లి

✔: రెండ్రోజుల్లో శుభ్రం చేయిస్తాం. - మహేశ్, పంచాయతీ కార్యదర్శి, చెట్నిహళ్లి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని జాలవాడి గ్రామంలో మురుగు కాల్వలు చేయాలి. - ఈరన్న

✔: గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. -ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

ఆదోని జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

రాఘవేంద్ర కూడలిలో మాట్లాడుతున్న రామతీర్థం అమ్రేశ్

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనతోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని జేఏసీ నాయకులు అన్నారు. ఆదోని జిల్లా ప్రకటించాలంటూ విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు మంత్రాలయంలోని రాఘవేంద్ర కూడలిలో గురువారం మానవహారంగా ఏర్పడి, ధర్నా నిర్వహించారు. ఆదోని జిల్లా సాధించేంతవరకు పోరాటం ఆగదని నాయకులు హెచ్చరించారు. తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాకు మంత్రాలయం వైకాపా నాయకులు, గ్రామ సర్పంచి భీమయ్య, ఉప ఎంపీపీ రాఘవేంద్ర మద్దతు పలికారు. కార్యక్రమంలో బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేశ్, ఆదోని జిల్లా జేఏసీ నాయకుడు కోదండ, విద్యార్థి సంఘం, జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు, కో కన్వీనర్ కృష్ణ, గౌరవ అధ్యక్షుడు కమలగణేశ్, సత్యనారాయణ రెడ్డి, దస్తగిరి నాయుడు, రఘు, అఫ్రీది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్, కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు కాశీంవలి ఉప తహసీల్దార్ వీరేంద్రగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ఆదోని ప్రాంతంలో వలసలు అధికమని, జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే అభివృద్ధి చెందుతుందన్నారు.

స్త్రీనిధి.. అతివలకు పెన్నిధి

◆ పలు వ్యాపారాలతో ఉపాధి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అతివలకు అండగా.. ప్రభుత్వం తీసుకొచ్చిన స్త్రీనిధి ఆలంబనగా నిలుస్తోంది. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు, నేడు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో చేరి డబ్బులు పొదుపు చేస్తూనే.. స్త్రీనిధి రుణాలతో ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు.

అదనపు రుసుము లేదు

స్త్రీనిధి కింద రుణాలు తీసుకుంటే బ్యాంకులు డాక్యుమెంటేషన్, ప్రాసెసింగ్, ఆలస్య రుసుం, దరఖాస్తు ఖర్చులు వసూలు చేయడం లేదు. రూ.10వేలకు 12నెలల్లో రూ.25వేలు, 24 నెలల్లో రూ.50వేలు, 36 నెలల్లో రూ.లక్ష చెల్లించాలి. గడువు ముందే చెల్లిస్తే 48 గంటల్లో రెన్యువల్ చేస్తారు. కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల పొదుపు గ్రూపు మహిళలు రుణాలు పొంది పలు వ్యాపారాలతో ఉపాధి పొందుతున్నారు.

డిజిటల్ యాప్ సౌకర్యం

పొదుపు మహిళలు

రుణాలకు సంబంధించి కొత్తగా డిజిటల్ యాప్ తీసుకొచ్చారు. తీసుకున్న రుణం, చెల్లించింది. బకాయి తదితర వివరాలు యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. బ్యాంకులకు వెళ్లకుండా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించవచ్చు.

స్త్రీనిధితో వ్యాపారం అభివృద్ధి. - కామాక్షి, పొదుపు సంఘం సభ్యురాలు

గుడేకల్లుకు చెందిన కామాక్షి శ్రీలక్ష్మమ్మ అవ్వ పొదుపు సంఘంలో సభ్యురాలు. ఆమె తన భర్త వ్యాపారాలపై ఆధారపడ్డారు. స్త్రీనిధి ద్వారా రూ.1.50 లక్షలు, బ్యాంకులో రూ.2లక్షలు అప్పు తీసుకున్నారు. ఆ డబ్బుతో కిరాణం కొట్టు నిర్వహిస్తూ. . వ్యాపారం అభివృద్ధి చేసుకుంది. వచ్చిన లాభాలతో ముగ్గురి పిల్లలను చదివించింది. పొదుపు వారి జీవితాలకు వెలుగునిచ్చిందని ఆమె తెలిపారు.

నియోజకవర్గం	సభ్యులు	రుణం లక్ష్యం (రూ.కోట్లలో)	తీసుకున్నవారు	మంజూరు (రూ.కోట్లలో)
ఎమ్మిగనూరు	2559	25.54	1621	12.52
మంత్రాలయం	2621	26.19	951	6.97
కోడుమూరు	2119	21.6	1308	8.83

కుటుంబానికి ఆసరా – లక్ష్మి, ఎమ్మిగనూరు

పొదుపు గ్రూపు సభ్యులుగా చేరి పదేళ్ల పైగానే అయ్యింది. స్త్రీనిధి రూ.లక్ష, బ్యాంకు రూ.లక్షలు రుణం తీసుకున్నాం. ఆ డబ్బుతో 50 పొట్టేలు కొనుగోలు చేసి ఫారం ఏర్పాటు చేసుకున్నాం. ఐదు నెలలు పాటు పెంపకం చేపడితే రెండింతలు ఆదాయం వస్తోంది. ఇప్పటికే 30 పొట్టేలను దాదాపు రూ.15వేలకు పైగానే విక్రయించాం. వచ్చిన ఆదాయం కుటుంబానికి ఆసరాగా నిలుస్తోందన్నారు.

అందరికి రుణాలు అందిస్తున్నాం.-జయశ్రీ, ఏపీఎం ఎమ్మిగనూరు

అందరికీ స్త్రీనిధి, బ్యాంకు రుణాలు అందిస్తున్నాం. ఆయా అర్హులను బట్టి బ్యాంకులు రుణాలు పంపిణీ చేస్తుంది. వందశాతం పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నాం.

మురుగు కుప్పల తొలగింపు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోట వీధికి వెళ్లే దారిలో పారిశుద్ధ్య కార్మికులు మురుగు కుప్పలు తొలగించారు. కాల్వలో మురుగు తీసి వదిలేయడంతో దుర్వాసన వస్తోందని మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారి వెంకటేశ్వర్లు కార్మికులను పంపి మురుగు కుప్పలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

మౌలిక సదుపాయాలు కరవు

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో మౌలిక సదుపాయాలు లేవని సీపీఎం జిల్లా కార్యదర్శి నారాయణ ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నగర పంచాయతీగా మార్పు చెంది 14 ఏళ్లు ఐనా అభివృద్ధి జరగలేదన్నారు.

అధ్వాన పరిసరాలు.. పట్టించుకోని అధికారులు

చెట్నిహళ్లి గ్రామంలో ఉన్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ పరిసరాలు అధ్వానంగా మారాయి. ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లు, ముళ్ల మొక్కలు పెరిగాయి. ఈ అపరిశుభ్ర పరిస్థితుల మధ్యనే వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, మంత్రాలయం

ఆరుబయట వంటలు.. తప్పని అవస్థలు

ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగనూరు ప్రాథమిక పాఠశాలలో ఆరు బయట వంట చేస్తూ నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. ఆ పాఠశాలలో 150 మంది విద్యార్థులు ఉండగా.. ప్రతి రోజూ 130 మందికిపైగానే హాజరవుతున్నారు. గతంలో పైకప్పు రేకులతో వంట గది ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పైకప్పు లేచిపోయింది. దాంతో మొండి గోడలు మిగిలాయి. ఫలితంగా వంట చేయడానికి అక్కడ ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు చొరవ తీసుకొని పాఠశాలకు వంట గది మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నిరుపయోగంగా చెత్తసంపద కేంద్రం

గ్రామంలో చెత్తను సేకరించి వర్మికంపోస్టు చేసి మార్కెట్‌లో అమ్మడం ద్వారా పంచాయతీకి ఆదాయంతో పాటు రైతులకు సేంద్రియ ఎరువు అందించాలన్న సంకల్పం నీరుగారుతుంది. మండలంలోని పెసలదిన్నెలో రూ.లక్షలు వెచ్చించి చెత్త సంపద కేంద్రం నిర్మించారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. చెత్త సంపద కేంద్రం చుట్టూ ముళ్ల చెట్లు పెరిగాయి. ప్రజాధనం వృథాగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు దానిని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

దారంతా గుంతలు.. ప్రయాణానికి తిప్పలు

కోడుమూరు నుంచి లింగదిన్నె గ్రామానికి వెళ్లే 2కి.మీ ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. ఆ గ్రామాన్ని ఆనుకుని హంద్రీనీవలో కస్తూరి రామలింగేశ్వర స్వామి దేవాలయం ఉంది. అదే దారిలో ప్రజలు నిత్యం వివిధ అవసరాల నిమిత్తం కోడుమూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు పూర్తిగా దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

ముళ్ల పొదలతో ప్రమాదం

కోడుమూరు మునిమంద, పుందుకూర కట్ట నుంచి మెయిన్ బజారుకు వెళ్లే దారిలో పీర్ల మసీదు దగ్గర ముళ్ల చెట్లు ప్రమాదకరంగా మారాయి. ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి దారిని కమ్మేసుకుంటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రస్తాల కూడలి కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఆ ప్రదేశంలో ఇటీవల బస్సు ఢీకొని ద్విచక్రవాహనదారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అధికారులు కంప చెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

శ్రీమఠంలో సత్యనారాయణస్వామి వ్రతం

స్వామి చిత్రపటానికి హారతి ఇస్తున్న అర్చకుడు

మంత్రాలయం, న్యూస్‌టుడే: పౌర్ణమి పురస్కరించుకుని శ్రీమఠంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. శ్రీమఠం ప్రవచన మందిరంలో గురువారం సత్యనారాయణస్వామి చిత్రపటాన్ని ఉంచి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదం, ఫలమంత్ర అక్షింతలతో ఆశీర్వదించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో హంద్రీనీవా గడ్డకు వెలసిన వల్లెలాంబకు విశేష పూజలు చేశారు. పౌర్ణమిని పురస్కరించుకొని వివిధ పుష్పలతో అమ్మవారిని అలంకరించారు. సాయంత్రం భక్తులు పల్లకి సేవా నిర్వహించారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలో వెలసిన చింతలామునిస్వామి జన్మదిన వేడుక సందర్భంగా అర్చకులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయ పరిసరాల్లో పల్లకి సేవా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా.. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కంబదహల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలో కొత్తకోటలో గురువారం దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠోత్సవం పురస్కరించికొని యాగశాలలో అంకుర్పాణ పూజలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని కంబదహల్ గ్రామంలో గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 12గంటలకు పురోహితుడు కాగడా హారతి ఇచ్చి, సాయంత్రం పల్లకిసేవా నిర్వహించారు. పోలకల్‌లో సద్గురు శింగరయ్య ఆలయంలో నాగదోష నివారణ పూజలు జరిగాయి. గుండ్రేవుల గ్రామంలో సుబేంద్రస్వామి ఆలయంలో అభిషేక పూజలు చేశారు.

విశేష అలంకరణలో వల్లెలాంబ దేవి

వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

కోసిగి, న్యూస్‌టుడే: మండలం సజ్జలగూడెం గ్రామ పొలాల్లో వెలసిన మార్లబండ ఆంజనేయస్వామి రథోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు విష్ణు, ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం సజ్జలగూడెం నుంచి ఆలయ ధర్మకర్త గౌళ్ల విశ్వనాథ్‌రెడ్డి, వెంకటారెడ్డి, హనుమంతురెడ్డి, మల్లికార్జునరెడ్డిలు స్వామికి పూర్ణ కుంభంతో నైవేద్యం సమర్పించారు. రథోత్సవాన్ని లాగారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రమేష్‌రెడ్డి, శిక్షణ ఎస్సై ఈశ్వరరావ్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

సమస్యల పరిష్కారానికి కృషి

'ఈనాడు' ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి కమిషనర్ రాఘవేంద్రతో ఫోన్-ఇన్ కార్యక్రమం

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు నగరపంచాయతీలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి కమిషనర్ రాఘవేంద్రతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించింది. ప్రజలు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. తాగునీరు, పారిశుద్ధ్యం సమస్యలను పరిష్కరించి, వ్యయంతో కూడిన వాటికి నిధులు మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపి పరిష్కరిస్తామన్నారు.

?: గూడరు నగరపంచాయతీలో కోతులు బెడద అధికమైంది. – మిన్నెల, మాలవీధి.

✔: సమస్య మా దృష్టికి వచ్చింది. త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

?: కుళాయి నీరు సక్రమంగా రావడం లేదు. రెండు రోజులకో సారి వస్తుంది. – భాస్కర్

✔: అంపూర్తిగా ఉన్న ట్యాంకులు, పైపులైను పనులు పూర్తి చేసి త్వరలో సమస్య పరిష్కరిస్తాం.

?: మాలవీధిలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయడం లేదు. – హుసేన్

✔: కార్మికులకు సూచించి పనులు సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం.

?: గొల్లవీధిలో కాల్వలు శుభ్రం చేసి వ్యర్థాలను తరలించడం లేదు. తిరిగి కాల్వలో పడుతున్నాయి. – రంగన్న, స్థానికుడు.

✔: కాల్వలు శుభ్రం చేసిన రోజే వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

?: పడమర బీసీ కాలనీలో మురుగు కాల్వలు లేక వృథా నీటికి ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నాం. వర్షాలకు గుంతలు నిండి పారిశుద్ధ్యం లోపించింది. పరిశీలించి కాల్వలు ఏర్పాటు చేయాలి. – వీరేష్, స్థానికుడు.

✔: నిధుల అవసరంపై నివేదికలు పంపాం. మంజూరు కాగానే కాల్వలు నిర్మించి సమస్యను పరిష్కరింస్తాం.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న సీఆర్‌ఎంటీ సభ్యులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీఆర్‌ఎంటీలకు ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటీఎస్ అమలు చేయాలని ఏపీ సీఆర్ఎం ఉపాధ్యాయ ఐక్య ఫోరం మండల నాయకులు దస్తగిరి పేర్కొన్నారు. మండలంలోని ఏంఈవో కార్యాలయం ముందు గురువారం తమ సమస్యలు పరిష్కారించాలని ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమం చేపట్టారు. అనంతరం మండల విద్యాధికారులు ఎంఈవో-1 సునీలమ్మ, ఎంఈవో-2 నాగరాజుకు వినతి పత్రం అందజేశారు.

నందవరం, న్యూస్‌టుడే: సీఆర్‌ఎంటీలకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ.44,570 ఇవ్వాలని ఏపీ సీఆర్‌ఎంటీ టీచర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకుడు పుల్లన్న, మండల నాయకుడు ఉరుకుందు డిమాండు చేశారు. తహసీల్దారు శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు.

కౌతాళం, న్యూస్‌టుడే: ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సీఆర్‌పీలు, సీఎంఆర్‌టీలు గురువారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. ఎంఈవో శోభారాణికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రెసిడెంటు, రామన్న, రామాంజినేయులు, సీఆర్పీలు మాబాషా, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పాఠశాలలో దాదాపు 3500 మంది బాలికలు ఉండటంతో తాగునీరు, ఇతర వసతులకు ఇబ్బందులు తలెత్తాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఎస్టీయూ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ల రద్దుకు ఉద్యమాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమాలు చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజినేయులు హెచ్చరించారు. పట్టణంలో గురువారం సీఐటీయూ సమావేశాన్ని నిర్వహించి బ్రిటిష్ కాలంలో ఏర్పడిన చట్టాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు.

మహిళల హక్కుల సాధనకు పోరాటం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మహిళా హక్కుల కోసం పోరాటాలు చేద్దామని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలో గురువారం జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పట్టణంలో ప్రతి మహిళకు రెండు సెంట్ల ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇస్తామని హామీని పక్కన పెట్టారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రావణి, సహాయ కార్యదర్శి ఈరమ్మ, సులోచన, భారతి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుర్గాభవాని

న్యాయం చేయాలని దీక్షలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని లెదర్ సొసైటీలో షేర్ హోల్డర్లకు న్యాయం చేయాలని న్యూలైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు సామేల్ కోరారు. సోమప్ప కూడలిలో సంస్థ ఆధ్వర్యంలో లెదర్ సొసైటీలో సభ్యులకు మేనేజ్‌మెంట్ పరిహారం ఇవ్వాలని గురువారం దీక్షలు చేపట్టారు. సామేల్ మాట్లాడుతూ.. లెదర్ సొసైటీలో షేర్ హోల్డర్లకు బకాయిలు చెల్లించలేదన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే భూసార పరీక్షలపై అవగాహన ఉండాలని ఎమ్మిగనూరు భూసార పరీక్ష కేంద్ర సహాయ సంచాలకులు అశోక్ వర్ధన్‌రెడ్డి, వ్యవసాయాధికారులు లావణ్య, కిరణ్‌కుమార్ సుచరిత సూచించారు. ఆదర్శ పాఠశాలలో మట్టి నమూనాల సేకరణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

నందవరం, న్యూస్‌టుడే: నందవరం మండలం జడ్పీ పాఠశాల విద్యార్థిని సి.నందిని రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సూరజ్, ఉమాపతి, అబ్దుల్ లతీఫ్ తెలిపారు. నంద్యాల జిల్లా అహోబిలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్-17 విభాగంలో కర్నూలు జిల్లా జట్టు తరఫున తమ విద్యార్థిని పాల్గొని సత్తాచాటిందన్నారు. ఈ పోటీల్లో కర్నూలు జట్టుకు బంగారు పతకం వచ్చిందన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినదించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణంరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై పని భారం తగ్గించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని, ఒకే ఉద్యోగం ఉండాలని సచివాలయ సిబ్బంది జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండు చేశారు. సచివాలయ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం, అధికారులు సానుకూలంగా ఉండాలని జేఏసీ నాయకులు కోరారు.

సంక్షిప్త సమాచారం

కోడుమూరు గ్రామీణం: ప్యాలకుర్తి తోట ప్రధాన రహదారిలో వెలసిన సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవా చేశారు.

సి.బెళగల్: మండలంలోని భవిత కేంద్రంలో ఐఆర్‌టీ సోమశేఖరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సభలో ఎంఈవో జ్యోతి పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పోలకల్(సి.బెళగల్): మండలంలోని పోలకల్‌లో ఎస్సై వేణు గోపాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. వాహనచోదకులందరూ శిరస్త్రాణం ధరించాలన్నారు.

ఎమ్మిగనూరు: సామాజిక వెలికి వేతకు గురై నిలువు నీడ లేక ఇబ్బంది పడుతున్న దళిత మహిళకు న్యాయం చేయాలంటూ సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితురాలతో కలిసి నిరసన చేపట్టారు. కార్యాలయం ముందు గుడిసె వేసేందుకు సిద్ధం అయ్యారు. తహసీల్దార్ శేషఫణి, పోలీసులు వారిని అడ్డుకున్నారు.

ఎమ్మిగనూరు: కరోనా సమయంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని సీపీఐ రంగన్న ప్రసాద్ డిమాండు చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసనలు చేపట్టారు.

మంత్రాలయం: మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని తితిదే మాజీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి దర్శించుకున్నారు. శ్రీమఠం సహాయ పీఆర్వో వ్యాజరాజాచార్, జయతీర్థాచార్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం: మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి వీరేంద్ర అగ్నివీర్ నియామకాల్లో ప్రతిభ చాటారు.

ఎమ్మిగనూరు: నందమూరి బాలకృష్ణ నటించిన ఆఖండ-2 సినిమా విడుదల వాయిదా పడడంతో బాలకృష్ణ, ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహించారు. టికెట్లు తీసుకున్న వారికి శుక్రవారం థియేటర్ వద్ద డబ్బులు తిరిగి చెల్లించేందుకు థియేటర్ యజమాని ఒప్పుకున్నారు.

విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: నిత్య సాధన చేస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. ప్రత్యర్థులకు ముచ్చెమటలు పెట్టించి క్రికెట్, స్కేటింగ్ పోటీల్లో ఔరా అనిపిస్తున్నారు. వారే కోడుమూరు పట్టణంలోని జీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాలలోని ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయుల సహకారంతో స్కేటింగ్, క్రికెట్ ఆటల్లో దూసుకెళ్తున్నారు.

ఏడేళ్లుగా సాధన చేస్తూ..

పార్థసారధి పదో తరగతి చదువుతున్నాడు. తండ్రి రమేష్ అంబులెన్స్ డ్రైవర్, తల్లి సుభాషిణి గృహిణి. ఈ నేస్తం ఆటలపై ఆసక్తితో గత 7 ఏళ్లుగా స్కేటింగ్ పోటీలకు సాధన చేస్తున్నాడు. 8వ తరగతిలో పీడీ సురేంద్ర, కిషోర్ పోత్సాహించారు. దాంతో నిత్యం పాఠశాలలో సాధన చేస్తూ.. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయిలో ప్రతిభా చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. డిసెంబర్ మొదటి వారంలో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నాడు.

జాతీయ స్థాయిలో రాణించాలని

కోడుమూరు పట్టణంలోని వేంకటేశ్వర నగర్ సమీపంలోని కాలనీకి చెందిన చెంచు రాఘవ పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు రంగన్న, రంగమ్మలు. వారు చిన్న వ్యాపారం చేస్తూ.. జీవన సాగిస్తున్నారు. ఈ నేస్తానికి చిన్నప్పటి నుంచే క్రికెట్ అంటే చాలా ఇష్టం. దాంతో ఆటపై ఆసక్తితో నిరంతరం బౌలింగ్ సాధన చేసేవాడు. 2024లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17లో కర్నూల్ జట్టు తరపున పోటీలో పాల్గొన్నాడు. క్రికెట్ ఆటలో అనేక మెలకువలు పొంది జాతీయ స్థాయిలో రాణించాలని లక్ష్యం పెట్టుకున్నాడు.

వాహనదారులకు జరిమానా

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయం పోలీసు స్టేషన్ ఎదుట గురువారం రాత్రి శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడుపుతున్న 10 మంది ద్విచక్ర వాహనదారులకు ఎస్సై శివాంజల్ ఆధ్వర్యంలో పోలీసులు రూ.1035 చొప్పున జరిమానా విధించారు. గ్రామంలోనే వాహనం నడుపుతున్నా జరిమానా విధించడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేశారు.

వ్యక్తిపై కేసు నమోదు

కోసిగి, న్యూస్‌టుడే: ఆర్టీసీ కండక్టర్‌పై దాడిచేసిన కోల్మాన్‌పేట గ్రామానికి చెందిన రామాంజినేయులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు మేరకు. .గురువారం ఉదయం ఆదోని నుంచి తుంగభద్రకు వెళ్లే బస్సు.. కోసిగి మండలం కోల్మాన్‌పేట గ్రామానికి 7.15 గంటలకు చేరుకుంది. అతడు బస్సు నుంచి కిందకు దిగుతున్న సమయంలో తోపులాట చోటుచేసుకుంది. ఈ తోపులాటలో పక్కన కూర్చున్న కండక్టర్ కమల్ కళ్ల అద్దాలు కిందపడి పగిలిపోయాయి. ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే రామాంజనేయులు కండక్టర్‌పై దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో ఉద్యోగి మృతి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ సచివాలయంలో వెల్ఫేర్‌గా పని చేస్తున్న రాజరత్నం(41) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతదేహానికి పురపాలక కమిషనర్ గంగిరెడ్డి నివాళి అర్పించారు. సచివాలయ సిబ్బంది కొవ్వొత్తులతో సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మిగనూరు సచివాలయ జేఏసీ నాయకులు కోరారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు • పాణ్యం

నగర పరిశుభ్రత అందరి బాధ్యత

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర పరిశుభ్రత అందరి బాధ్యతని కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటం, నగర అందాన్ని పెంపొందించడం కోసం సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అనుసరించి కర్నూలు నగరపాలక సంస్థ కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం జంతు నియంత్రణ- పరిశుభ్రత చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. దామోదరం సంజీవయ్య స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల పరిసరాల్లో సంచరిస్తున్న వీధి కుక్కలను గార్గేయపురంలోని వీధికుక్కల సంతాన నియంత్రణ శస్త్రచికిత్సల కేంద్రానికి తరలించారు. సీతారాంనగర్ పరిసరాల్లో రహదారులపై సంచరిస్తున్న పశువులను ఎల్ఐసీ పార్కుకు తరలించామన్నారు. నిర్మల్‌నగర్‌లో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా.నాగశివప్రసాద్, కార్యదర్శి నాగరాజు, పశువైద్యాధికారి డా.మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : చలి, పొగ మంచు, మేఘావృత వాతావరణం కారణంగా పంటలను ఆశించే తెగుళ్ల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎ.రాజా కృష్ణారెడ్డి సూచించారు. జిల్లాలో ప్రధానంగా ఉల్లి, మిరప, టమాట, పండ్ల తోటలు, కూరగాయల పంటలు సాగు చేస్తున్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408 ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: ఎ.క్యాంపులో మురుగు కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పేరుకుపోయాయి. - **నవీన్**

?: వీకర్‌సెక్షన్ కాలనీలో దోమల బెడద తీవ్రంగా ఉంది. చర్యలు చేపట్టాలి. - **స్థానికులు**

✔: కాలువల్లో పూడిక తీయిస్తాం. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేస్తాం. - **నగరపాలక అధికారులు**

పీఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం పీఎం సూర్యఘర్‌పై ఆమె జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో లక్ష గృహాల పైకప్పులపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని జడ్పీ సీఈవో, డీఆర్డీఏ, మెప్మా పీడీలు, డీపీవోలను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వందశాతం రాయితీతో యూనిట్లు మంజూరు చేస్తోందన్నారు. సమావేశంలో విద్యుత్తు శాఖ ఎస్ఈ ప్రదీప్‌కుమార్, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఎల్‌డీఎం రామచంద్రరావు, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, నెడ్‌క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

చక్కని అవకాశం.. పక్కా గృహయోగం

◆ ఇంటి దరఖాస్తులకు ఈనెల 14 వరకు గడువు
◆ గ్రామీణ ప్రాంత పేదలకు ప్రయోజనం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. పీఎం ఆవాస్ గ్రామీణ యోజన 2.0 పథకం కింద పక్కాగృహం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించింది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో అర్హులను గుర్తించేందుకు డిమాండ్ సర్వే చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలాలు ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునేవారు.. స్థలాలు లేనివారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు మొదట నవంబరు 30వ తేదీ చివరి గడువుగా నిర్ణయించింది. ఇంకా అర్హులు మిగిలిపోవడాన్ని గుర్తించి డిసెంబరు 14వ తేదీ వరకు గడువు పొడిగించింది. అర్హులు గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకుల వద్ద ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

మండలం	ఇళ్లు లేనివారు	దరఖాస్తు చేసుకున్నవారు
కర్నూలు రూరల్	1,768	2,264
కల్లూరు	1,537	523
ఓర్వకల్లు	943	370
సి.బెళగల్	1,169	625
గూడూరు	597	354
కోడుమూరు	1,789	1,097

అవగాహన లేక అర్హులు దూరం

కర్నూలు గ్రామీణ మండలంలో ఇళ్లులేని వారు 1,768 మంది ఉన్నట్లు డిమాండ్ సర్వేలో గుర్తించారు. ప్రస్తుతం పీఎం ఆవాస్ గ్రామీణ యోజన 2.0 పథకం కింద 2,264 మంది దరఖాస్తు చేసుకున్నారు. కల్లూరులో డిమాండ్ సర్వేలో 1,537 మంది అర్హులను గుర్తించగా 1,014 మంది దరఖాస్తు చేసుకోలేదు. ఓర్వకల్లులో 573 మంది, సి.బెళగల్‌లో 544, గూడూరులో 243, కోడుమూరులో 692, వెల్దుర్తిలో 620 మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేదు. వీరికి అవగాహన కల్పించడంలో గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు, గృహ నిర్మాణశాఖ ఇంజినీర్లు విఫలమయ్యారనే విమర్శలున్నాయి.

◆ పీఎం ఆవాస్ గ్రామీణ యోజన 2.0 పథకం కింద గృహ నిర్మాణానికి రూ.1.80 లక్షల వరకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ విషయంపై హౌసింగ్ ఇంజినీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఇళ్లులేని నిరుపేదలకు అవగాహన కల్పించి దరఖాస్తు చేయించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో శుక్రవారం ఉదయం 7 నుంచి 9 గంటల మధ్యలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా బి.క్యాంపు, అరోరానగర్, సి.క్యాంపు సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని వివరించారు.

హౌసింగ్ విశ్రాంత ఈఈపై విచారణకు ఆదేశం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో హౌసింగ్ ఈఈగా పనిచేస్తూ ఈ ఏడాది మే నెలాఖరులో ఉద్యోగ విరమణ చేసిన పల్లా వెంకటదాస్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయన నెల్లూరులో విధులు నిర్వహించిన కాలంలో అదనపు చెల్లింపులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు రూ.2.20 లక్షలు నష్టం వాటిల్లింది. దీనిపై అధికారులు అభియోగాలు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పది రోజుల్లో ఆయా అభియోగాలకు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈమేరకు రాష్ట్ర గృహ నిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అజయ్ జైన్ గురువారం జీవో ఉత్తర్వులు జారీ చేశారు.

కంకర పోసి.. కష్టాలు మిగిల్చి

నగరంలోని ఈత కొలను నుంచి ధర్మాపేటకు వెళ్లే రహదారి బాగా గుంతలతో అధ్వానంగా ఉండేది. వాహనదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో అధికారులు గుంతల్లో కంకర తోలించారు. సక్రమంగా చదును కూడా చేయించలేదు. కంకరపై రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి తారురోడ్డు వేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

క్రీడలు సత్సంబంధాలకు బాటలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు మనుషుల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తాయని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో గురువారం 44వ జిల్లాస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో క్రీడాభివృద్ధి కోసం నియోజకవర్గానికి ఒక స్టేడియం ఉండాలన్న ప్రతిపాదనలు చేసి, అమలు చేశామని వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ఇన్‌ఛార్జి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ సెల్ సభ్యుడు జి.సురేందర్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.14,444

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం ఎండుమిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.14,444 పలికింది. వేరుసెనగ కాయలు రూ.7,699, ఆముదాలు రూ.5,881, మొక్కజొన్న రూ.1,751, కందులు రూ.6,686, కందుల వడలు రూ.2,566, ఉల్లి రూ.1,379, కొర్రలు రూ.2,240, సజ్జలు రూ.2,325తో వ్యాపారులు ఈ-నామ్ విధానంలో కొనుగోలు చేశారు.

జనవరి 19 నుంచి హరిహర క్షేత్రం బ్రహ్మోత్సవాలు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాలు జనవరి 19 నుంచి జరుగుతాయని బ్రాహ్మణ సంఘం నగర నాయకులు దుర్గాప్రసాద్, శ్రీధర్ తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ గురువారం విడుదల చేశారు. ప్రజలు అధికంగా పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

మాటలతో మెప్పించి.. బహుమతులు సాధించి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా వీఆర్ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలో గురువారం 'విద్యార్థి జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చరవాణుల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యు.పావని (తొమ్మిదో తరగతి), వి.లావణ్య (ఎనిమిదో తరగతి), పి.శ్లోక (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ఏజీఎం లలిత, ప్రిన్సిపల్ జయశ్రీ బహుమతులు అందజేశారు.

పోటీలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

బహుమతులు అందుకున్న విజేతలు

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి

కోట్ల విజయభాస్కరరెడ్డి కాలనీలోని సాయిబాబా ఆలయంలో..

సూర్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయుడు

పాతబస్తీలోని దక్షిణ శిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి

కర్నూలు నగరంలోని ప్రధాన ఆలయాల్లో గురుదత్తాత్రేయ జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతబస్తీలోని దక్షిణ శిర్డీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన పూజల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి పాల్గొన్నారు. కోట్ల విజయభాస్కరరెడ్డి నగర్, సూర్యనారాయణ ఆలయం, లలితాపీఠం, అశోక్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, కొత్తపేట నాగసాయి ఆలయం, ఎ.క్యాంపు ఆదిత్యనగర్‌లోని సాయి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గణేశ్‌నగర్ సీతారామాంజనేయ ఆలయాల్లో దత్త జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు ఆధ్యాత్మికం

అశోక్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సాయిబాబాకు అలంకరణ

కర్నూలులో పాకిస్థాన్ ఉత్పత్తుల కలకలం

☛ దర్యాప్తు ప్రారంభించిన కస్టమ్స్ అధికారులు

ఈనాడు, కర్నూలు: కర్నూలు నగరంలోని కొన్ని డ్రైఫ్రూట్స్ దుకాణాలపై ఈనెల 2న విజిలెన్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో పాకిస్థాన్‌లో తయారైన కొన్ని ఉత్పత్తులు లభ్యం కావడం కలకలం రేపుతోంది. వాటిని హైదరాబాద్ నుంచి కొనుగోలు చేశామని దుకాణాల నిర్వాహకులు చెప్పినప్పటికీ కొనుగోళ్లకు సంబంధించి సరైన ఆధారాలను అధికారులకు చూపలేకపోయినట్లు సమాచారం. దీంతో విజిలెన్స్ అధికారులు ఓ దుకాణంలో నిషేధిత పాక్ ఉత్పత్తులు దొరికినట్లు నిర్ధారించుకుని నివేదిక తయారుచేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఓ దుకాణంలో పాక్ ఉత్పత్తులను తాము కొనుగోలు చేసినట్లు నిరూపించే కొన్ని రసీదులను కర్నూలు మదీనా డ్రైఫ్రూట్స్ హౌస్ నిర్వాహకులు తీసుకొచ్చారు. పాకిస్థాన్‌లో తయారైన ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం, వివిధ ప్రాంతాలకు రవాణా చేయడం, విక్రయించడాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ప్రస్తుత సంవత్సరం మే 2వ తేదీ నుంచి ఈ నిషేధం కొనసాగుతోంది. కర్నూలు దుకాణంలో ఆరు 'రూహ్ అఫ్జా' పానీయం సీసాలు (800 మి.లీ) మాత్రమే లభించాయి. ఏడు నెలలు గడిచినా పాక్‌లో తయారైన ఉత్పత్తులను ఇక్కడ విక్రయిస్తుండటంపై మరింత లోతైన దర్యాప్తు చేయాలని అధికారులు నిర్ణయించి తిరుపతిలోని కస్టమ్స్, సెంట్రల్ జీఎస్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ విభాగం అధికారులు అప్రమత్తమై దర్యాప్తు మొదలుపెట్టారు. విజిలెన్స్ అధికారుల నుంచి పాక్ ఉత్పత్తులను కస్టమ్స్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడి వ్యాపారులకు పాక్ ఉత్పత్తులు ఎవరు సరఫరా చేస్తున్నారు? ఈ దందా జరిపిస్తున్న కీలక వ్యక్తులెవరు? అన్న అంశాలపై విచారణ మొదలుపెట్టారు.

గెలుపే గోల్..

◆ ఫుట్‌బాల్ క్రీడలో సత్తా చాటుతున్న విద్యార్థులు

మైదానంలో మెరుపుల్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఇష్టంతో ఫుట్‌బాల్ క్రీడ సాధన చేసిన షేక్‌షావలి, సంపత్‌కుమార్ నైపుణ్యాలు మెరుగుపర్చుకుని విజయ పథంలో దూసుకెళ్తున్నారు. మైదానంలో మెరుపులు మెరిపిస్తూ.. జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి ప్రశంసలు అందుకుంటున్నారు. 2025 ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో సత్తాచాటి ఆదర్శంగా నిలుస్తున్నారు.

డిఫెండర్.. షేక్‌షావలి

కర్నూలు నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో శిక్షణ తీసుకుంటున్న ఫుట్‌బాల్ క్రీడాకారుడు బి.షేక్‌షావలి పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు. పెద్దతుంబలం జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ విద్యార్థి రెండేళ్లుగా వ్యాయామోపాధ్యాయుల వద్ద మెలకువలు నేర్చుకుని డిఫెండర్‌గా రాణిస్తున్నాడు. ◆ 2025 అక్టోబరు 23 నుంచి 25వ తేదీ వరకు కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో రాణించడంతో జిల్లా జట్టుకు డిఫెండర్‌గా ఎంపిక చేశారు. ◆ 2025 నవంబరు 19 నుంచి 21వ తేదీ వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాల మైదానంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో వ్యక్తిగత ప్రతిభ చాటాడు. ◆ ఈనెల 1 నుంచి 5వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

శెభాష్.. సంపత్

నగరంలోని బి.క్యాంపులో నివాసం ఉంటున్న సంపత్‌కుమార్ స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. రెండేళ్లుగా ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తున్నాడు. ◆ 2024 ఆగస్టులో క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో బి.క్యాంపు క్లబ్ తరఫున ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ◆ 2024 అక్టోబరులో కర్నూలులో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ క్లబ్ పోటీల్లో సత్తాచాటి సెలెక్టర్ల దృష్టిలో పడ్డారు. ◆ 2025 అక్టోబరు 23 నుంచి 25వ తేదీ వరకు కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర జిల్లాస్థాయి పోటీల్లో ఫార్వర్డ్ పొజిషన్‌లో ఆడి సత్తా చాటాడు. ◆ 2025 సెప్టెంబరు 19 నుంచి 21వ తేదీ వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలోని గ్రీన్‌వ్యాలీ పాఠశాలలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జట్టును సెమీఫైనల్‌కు చేర్చాడు. త్వరలో జరిగే అసోసియేషన్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ట్రోఫీ అందించడమే లక్ష్యంగా తర్ఫీదు పొందుతున్నట్లు సంపత్ చెబుతున్నాడు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఓర్వకల్లు మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో సౌర విద్యుద్దు ప్రాజెక్టు కోసం అనధికారంగా సంతకాల సేకరణ చేపట్టడం ఎంత వరకు సమంజసమని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి నాగన్న, గ్రామ నాయకుడు సురేష్‌రెడ్డి ప్రశ్నించారు. స్థానిక కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : మద్యం, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా అందుబాటులో ఉండటమే మహిళలపై హింస పెరిగేందుకు కారణమని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల, నగర అధ్యక్షురాలు కుమారి విమర్శించారు. నగరంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ: నగరంలోని 36, 37, 41 వార్డుల పరిధిలోని ఎల్లమ్మ ఆలయం నుంచి వాసు హోటల్ వరకు ప్రధాన రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని కేవీపీఎస్ నాయకులు భాస్కర్, సత్యం, జయన్న గురువారం సంతకాల సేకరణ చేపట్టారు.

తెలుగుజాతికి గర్వకారణం ఘంటసాల

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : అమర గాయకుడు ఘంటసాల తెలుగుజాతికి గర్వకారణమని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. ఘంటసాల జయంతిని పురస్కరించుకుని స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో గురువారం రాత్రి స్వరార్చన కార్యక్రమం జరిగింది. ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాయకులు మిత్ర, అఖిల, సుశీల తదితరులు ఘంటసాల పాటలను ఆలపించారు. కార్యక్రమంలో కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య, డా.సీతారాం, ఇనాయతుల్లా, రామస్వామి, రాజారత్నం, కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్, పత్తి ఓబులయ్య తదితరులు గాయకులను సత్కరించారు. అంతకుముందు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రతిరోజు ఘంటసాల పాటలు వింటుంటే మనసుకు ప్రశాంతత లభిస్తుందని డా.శంకర్‌శర్మ, డా.డబ్ల్యూ సీతారాం పేర్కొన్నారు. ఘంటసాల జయంతి సందర్భంగా గురువారం ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఘంటసాల గానకళా సమితి అధ్యక్షుడు వాసు, చంద్రశేఖర్ కల్కూర, డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, ఎలమర్తి రమణయ్య, రఘువేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శనగ సాగుపై అవగాహన

తడకనపల్లె (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కల్లూరు మండలంలోని తడకనపల్లె, లక్ష్మీపురంలో గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో శనగపంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శనగ సాగు విధానం, పురుగు మందుల వాడకం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాలకు రక్షణ లభిస్తుందని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో గురువారం శిరస్త్రాణంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. సీఐలు, ఎస్సైలు వాహనాల తనిఖీ చేపట్టి శిరస్త్రాణం ధరించని ద్విచక్ర వాహనచోదకులకు మంత్రణం చేశారు. ఎక్కువసార్లు పట్టుబడిన పలువురు ద్విచక్ర వాహనచోదకులకు జరిమానా విధించారు.

మత్తు పదార్థాల విక్రయాలపై చర్యలు చేపట్టండి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : యువతలో నేర ప్రవృత్తికి కారణమవుతున్న గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక సీఆర్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా రవాణా జరుగుతున్నా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మత్తు పదార్థాల విక్రయాలు జరుగకుండా చూస్తామని.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పినా చర్యలు చేపట్టడంలో విఫలమైందని పేర్కొన్నారు. మత్తు పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు, బీసన్న, చంటి, శివ, అకిల్, దస్తగిరి పాల్గొన్నారు.

కొమ్మల్లో తీగలు.. కాలనీల్లో చీకట్లు

◗ విద్యుత్తు అంతరాయాలతో ప్రజల ఇబ్బందులు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య, విద్యుత్తు అంతరాయాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈదురు గాలులు వీచినా. . చిన్నపాటి వర్షం పడినా సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు కరెంటు తీగలను తాకుతున్నాయి. కొన్ని కాలనీల్లో చెట్ల కొమ్మల మధ్యలోంచి విద్యుత్తు లైన్లను లాగారు. గాలివానలకు కొమ్మలు లైన్లకు తగిలి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి.

అశోక్‌నగర్ నుంచి సుంకేసులకు వెళ్లే రహదారిలో చెట్ల కొమ్మల్లో కరెంటు తీగలు

33 కేవీ వరకే పరిమితం..

విద్యుత్తు శాఖలో ఆపరేషన్, సీబీడీ విభాగాలు లైన్ల నిర్వహణ పనులు చూస్తాయి. నగర శివార్లలో 11 కేవీ, 33 కేవీ లైన్లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. ఎల్‌టీ లైన్ల కింద ఉన్న కొమ్మలను పూర్తిస్థాయిలో తొలగించడం లేదు. డీ1, డీ2 సెక్షన్ల పరిధిలోని ప్రధాన రహదారుల్లో మాత్రమే తీగలకు ఆనుకొని ఉన్న కొమ్మలను కొట్టివేస్తున్నారు. కాలనీల లోపల, శివారు ప్రాంతాలపై దృష్టిపెట్టడం లేదు.

ఈ ప్రాంతాలను పట్టించుకోరు

ధర్మపేట, అశోక్‌నగర్, లక్ష్మీనగర్, బుధవారపేట, సి.క్యాంపు రైతుబజార్ ప్రాంతం, సోమప్ప కాలనీ, శ్రీరాంనగర్, గణేశ్‌నగర్, సీతారాంనగర్, రామలింగేశ్వరనగర్ తదితర ప్రాంతాలు చాలా చోట్ల చెట్ల కొమ్మలు తీగలను తాకుతున్నాయి. సమస్య తీవ్రమైనప్పుడు మాత్రం హడావుడిగా చెట్లను మొదళ్లకు నరికివేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రతి రెండో శనివారం ఎల్‌సీ..

నగరంలో ప్రతి రెండో శనివారం ఎల్‌సీ పేరుతో 4 గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తారు. ఈ సమయంలో తీగలను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు వదులుగా ఉన్న తీగలను సరిచేయడం, సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు తదితర పనులు చేపట్టి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి. చాలాచోట్ల నెలల తరబడి సమస్యలు వెంటాడుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. చిన్నపాటి గాలులు వీచినా సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

కేఎంసీ ఫుట్‌బాల్ జట్టుకు అభినందనలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నవంబరు 29, 30 తేదీల్లో జరిగిన అంతర్రాష్ట్ర వైద్య కళాశాలల ఫుటబాల్ పోటీల్లో కేఎంసీ ఫుట్‌బాల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. జట్టు క్రీడాకారులు గురువారం కర్నూలు వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మను కలిశారు. ఆమె వారిని అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. 22 జట్లు పాల్గొన్న పోటీల్లో రన్నరప్‌గా నిలవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో జట్టు ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణప్రసాద్, స్పోర్ట్స్ కమిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ విద్యాసాగర్, మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ విజయ్‌శంకర్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జట్టుతో ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ తదితరులు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులోని ఆర్టీసీ బస్టాండు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నరసింహారెడ్డినగర్‌కు చెందిన అజయ్ గాయపడ్డారు. అతడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

కల్లూరు గ్రామీణ : తడకనపల్లె బస్టాపు సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న కారు మలుపు తిరిగే సమయంలో మినీ లారీని ఢీకొట్టింది. మినీ లారీలో క్లీనర్ పక్కన కూర్చున్న వ్యక్తికి గాయాలయ్యాయి.

పోలీసుల అదుపులో మహిళా దొంగలు

కర్నూలు నేరవిభాగం : స్థానిక బళ్లారి చౌరస్తా సమీపంలో డీమార్ట్‌లో గురువారం చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళలను సిబ్బంది పోలీసులకు అప్పగించారు. రూ.5 వేల సరకులు కొనుగోలు చేసిన వారు సిబ్బంది కళ్లుగప్పి రూ.26 వేల విలువైన వస్తువులు దోచేశారు. బయటకు వెళ్లే సమయంలో కాపలాదారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నాలుగో పట్టణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను వెంకాయపల్లెకు చెందినవారిగా గుర్తించారు.

రహదారి నిర్మించాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ: రిచ్‌మండ్ కాలనీకి వెళ్లే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఎం నాయకులు రాముడు, సాయిబాబా డిమాండ్ చేశారు.

పొలం యొక్క ఒరిజినల్ లింకుడు డాక్యుమెంట్లు కనపడుటలేదు

నా క్లయింట్ అయిన కొమిరె బాల పృథ్వీరాజ్ నివాస స్థలము H.No: 4-234, శ్రీనిలయం కాలనీ, జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గర, కర్నూలు, పిన్‌కోడ్- 518007. నా క్లయింట్‌కు సంబంధించిన పొలం యొక్క ఒరిజినల్ లింకుడు డాక్యుమెంట్లు నెంబర్లు 90/2004 మరియు 827/2010 దాని యొక్క ల్యాండ్ సర్వే నెంబర్లు. 81, 82.L.P నెంబర్ 208 కేతవరం గ్రామం, ఓర్వకల్లు మండలము, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ నందు ఉన్నది. నేను కర్నూలు MRO ఆఫీస్ నుండి ఓర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కి RTC బస్సులో వెళుతుండగా పోగొట్టుకున్నాను. దయచేసి ఈ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో మాకు తెచ్చి ఇవ్వగలరని విజ్ఞప్తి మరియు దొరికిన వెంటనే క్రింద ఉన్న ఫోన్ నెంబర్‌కు కాల్ చేయగలరని విజ్ఞప్తి.

M.చంద్రశేఖర్ రెడ్డి, ICICI, Advocate, కర్నూలు. Cell: 94400 28397

(c) eenadu

బోడబండ నర్సరీలో చాలావరకు మొలక, మొక్క దశలో ఎండిపోయాయి. ప్లాస్టిక్ కవర్లలో నిర్దేశించిన ప్రమాణాల మేరకు మట్టి, ఎరువులు వేయకుండా విత్తనాలు నాటారు. ఫలితంగా అవి సరిగా మొలకెత్తలేదు.

నర్సరీల్లో మొగ్గ తొడిగిన అవినీతి

■ పెంపకంలో నిబంధనలకు నీళ్లు ■ ఏటా రూ.2 కోట్ల వరకు ఖర్చు

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : పచ్చదనం పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏటా నర్సరీల్లో లక్షల మొక్కలు పెంచుతున్నారు. ఇందుకు రూ.2 కోట్ల వరకు ఉపాధి హామీ నిధులు వెచ్చిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ద్వామా, అటవీ నర్సరీలు కలిపి 16 వరకు ఉన్నాయి. అక్కడ విత్తు నుంచి మొక్క పెరిగేదాకా అక్రమాలు జరుగుతున్నాయి. నాసి మట్టి, ఎరువులు, విత్తనం, నీటి తడి అందించేందుకు మొక్కకు రూ.12 నుంచి రూ.13 వరకు ఖర్చు చేస్తున్నారు. విత్తు దశలోనే నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు.

నర్సరీలు: బోడబండ, పెద్దతుంబలం, పందిటోల, కోటేకల్, కర్నూలు, గోనెగండ్ల, మహానంది, రుద్రవరం, పాణ్యం, సంజామల, డోన్, ప్యాపిలి, బనవాసి ఫారం, ఆలూరు, కాల్వబుగ్గ.

మొక్కలు: 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18.66 లక్షలు

ఖర్చు: ఒక మొక్కకు రూ.12 నుంచి రూ.13

వర్మీకంపోస్టు వదిలేశారు..

నాణ్యమైన ఎర్రమట్టిని వినియోగించాలి. అది జల్లెడ పట్టిన తర్వాత కవర్లలో నింపాలి. కర్షకంలో వర్మీకంపోస్టు వాడాలి. దీనికి కిలో రూ.16 నుంచి రూ.20 వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. 50 వేల మొక్కలకు 20 క్వింటాళ్ల వర్మీకంపోస్టు ఎరువు వినియోగించాల్సి ఉంటుంది. ఇది ఖర్చుతో కూడుకున్న పనికావడంతో ఎక్కడా దీన్ని వినియోగించడం లేదు. నర్సరీల్లో కనీసం ఒక మీటరు పెరిగిన తర్వాతే నాటాలి. మొక్కలు ఏపుగా పెరగాలన్న ఉద్దేశంతో రసాయన మందులు పిచికారీ చేస్తున్నారు. వీటిని తీసుకెళ్లి నాటితే ఎదగడం లేదు.

బోడబండ అటవీ శాఖ సెంట్రల్ నర్సరీలో 50 వేల మొక్కలు పెంచేందుకు కూలీలు మట్టిని కవర్లలో నింపుతున్నారు. నిబంధనల మేరకు సారవంతమైన మట్టి తెచ్చి జల్లెడ పట్టాలి. రాళ్లు, ఇతర వ్యర్థాలు తొలగించాలి. బనవాసి ఫారంలో మట్టిని సేకరించి నర్సరీకి తెచ్చారు. శుభ్రం చేయకుండా.. ఎరువులు కలపకుండా కవర్లలో మట్టిని నింపేస్తున్నారు.

మట్టిలో మాయ

విత్తు నుంచి మొక్క ప్యాకింగ్ వరకు మట్టి వినియోగం పెద్దఎత్తున ఉంటుంది. నర్సరీ సమీపంలోని 5 కి.మీ. దూరం నుంచి మట్టిని తీసుకొచ్చేందుకు వెసులుబాటు కల్పించారు. కానీ కొన్నిచోట్ల సారవంతమైన మట్టికి బదులు రోడ్ల పక్కనే ఉన్న మట్టిని వినియోగిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మొక్కలు ఉంచేందుకు వాడే ప్లాస్టిక్ ప్యాకెట్ నాసిరకంగా ఉండడంతో నర్సరీ నుంచి నాటే స్థలానికి వెళ్లేసరికి అవి చిరిగి రోడ్లపాలవుతున్నాయి.

వ్యామాయం

నంద్యాల పట్టణం పద్మావతి నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన వ్యాయామశాలలో పరికరాలు అలంకారప్రాయంగా మారాయి. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి వివిధ పరికరాలు తెప్పించారు. ఆ తర్వాత నిర్వహణ అటకెక్కించడంతో చాలావరకు దెబ్బతిన్నాయి. వ్యాయామం చేసేందుకు వచ్చినవారు పరికరాలను చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

శిశువిలాపం

■ చివరి నిమిషంలో పెద్దాసుపత్రికి
■ అప్పటికే విషమిస్తున్న పరిస్థితి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలోని పీడియాట్రిక్ విభాగంలో నవజాత శిశువు కేసులకు సంబంధించి ఏటా 15 వేల నుంచి 16 వేల వరకు ఓపీ ఉంటుంది. ఇందులో ప్రతి నెలా 250, ఏటా సరాసరి 2,500కుపైగా అడ్మిషన్లు ఉంటాయి. సర్వజన ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలకు సంబంధించిన కేసుల్లో మరణాల శాతం 36 వరకు ఉండగా.. బయటి నుంచి వచ్చే న్యూబార్న్ కేసుల్లో 64 శాతం వరకు నమోదవుతుండటం గమనార్హం. ఉమ్మడి జిల్లాలోని సీహెచ్‌సీల్లో న్యూబార్న్ కేసులకు సంబంధించి మెరుగైన వైద్య సౌకర్యాలు కానరావడం లేదు. మరోవైపు ప్రైవేటు ఆసుపత్రుల నుంచి సీరియస్ కేసులు వస్తుండటం.. ఇక్కడ చనిపోతుండటంతో మరణాల శాతం ఎక్కువగా నమోదవుతోంది.



గోస్పాడు మండలానికి చెందిన మధులత ఓ బిడ్డకు జన్మనిచ్చింది. 25 రోజుల నవజాత శిశువుకు న్యూరో సమస్యతోపాటు ఫిట్స్ రావడంతో నంద్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఒక్కరోజుకే రూ.25 వేలు ఖర్చైంది. శిశువు ఆరోగ్యం అలానే ఉండటంతో ఈనెల 1న తేదీన కర్నూలు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఎస్‌ఎన్‌సీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

ఇలా పలువురి పరిస్థితి ప్రస్తుతం విషమంగానే ఉంది. ప్రాథమిక, సామాజిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చిన్నారులకు సరైన వైద్య సదుపాయాలు లేవు. విధిలేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. నిర్వాహకులు పెద్దఎత్తున డబ్బులు గుంజుకుంటున్నారు. ఆ తర్వాత చేతులెత్తేస్తుండటంతో కర్నూలు సర్వజన వైద్యశాలలోని పీడియాట్రిక్ వార్డుకు తీసుకొస్తున్నారు. అప్పటికే పరిస్థితి చేయిదాటుతుండటంతో శిశువులు మృత్యువాత పడుతున్నారు.

విలువైన పరికరాలు మూలకు..

» ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న 18 సీహెచ్‌సీల పరిధిలో రోజుకు సరాసరిన వెయ్యి వరకు చిన్నారుల ఓపీ నమోదవుతోంది. ఒక్కో ఆసుపత్రిలో రోజుకు 50-100 దాకా పిల్లల ఓపీ ఉంటుంది.

» కొవిడ్ ముందు పలు సీహెచ్‌సీలకు విలువైన పరికరాలు అందజేశారు. వీటిని వినియోగించుకోవడం లేదు. చిన్నపాటి మరమ్మతులు చేయించకపోవడంతో మూలన పడ్డాయి. కొన్ని ఆస్పత్రుల్లో పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ అవసరమైన వైద్యులు, సిబ్బంది ఉండటం లేదు. ఫలితంగా చాలామంది ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

ఇదీ ఒక కారణమే

గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారు. ఫలితంగా 18 ఏళ్లలోపే గర్భిణులవుతున్నారు. సరైన పోషకాహారం తీసుకోకపోవడం.. వైద్య పరీక్షలు సరిగా చేసుకోకపోవడంతో పిల్లలు అనారోగ్య సమస్యలతో పుడుతున్నారు. తల్లీబిడ్డ బలహీనంగా ఉండటంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

మెరుగైన వైద్యం అందించాలి : డాక్టర్ విజయానంద్‌బాబు

ఆదోని, నంద్యాల ఆసుపత్రులతోపాటు సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆస్పత్రుల్లోని పీడియాట్రిక్ విభాగంలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందిస్తే చాలావరకు శిశు మరణాలు తగ్గుతాయి. సరైన పోషకాహారం తీసుకోకపోవడం ఓ లోపమే.. పుట్టిన వెంటనే ఏడవకపోవడం.. తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో ఆరోగ్య సమస్యలు అధికంగా ఉంటాయి. బిడ్డ గర్భంలో ఉన్నప్పుడే ఆరోగ్య సమస్యలను గైనిక్ వైద్యులు గుర్తించి చికిత్స అందించాలి. అప్పుడే మరణాల శాతం తగ్గుతుంది.

నారుబడిలో నవ నిర్మాతలు

నెలకు లక్షల్లో వేతనం.. నగరంలో ఇల్లు.. కారులో ప్రయాణం.. మట్టి వాసనే చూడని అమ్మాయిలు నారు 'బడి'కి బయలుదేరారు. నాలుగు గోడల మధ్య నేర్చుకొన్న పాఠాలు కర్షకులకు వినిపిస్తున్నారు. సాగులో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. వ్యవసాయ శాస్త్రంలో నాలుగో సంవత్సరం చదువుతున్న 18 మంది విద్యార్థులు మహానంది మండలంలోని పలు గ్రామాల్లో అధ్యయనం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మహానంది

కొత్త వంగడాలకు అన్వేషణ: జి.యోగిత

మాది విశాఖపట్నంలోని మద్దిలపాలెం. చిన్నప్పుడు పెద్దనాన్న వెంట పొలానికి వెళ్లేదాన్ని. తుపానుతో నష్టాలు రావడం.. గిట్టుబాటు ధర లభించకపోవడాన్ని చూసి బాధ కలిగేది. వాతావరణ మార్పులకు అనుగుణంగా తట్టుకునే నూతన రకాలు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకొన్నా. మునగ, టమాట, అరటి, పసుపు పంటను ఆశించే తెగుళ్లు.. వాటి నివారణకుగాను డ్రిప్‌లో మందు కలిపి ప్రతి మొక్కకు అందేలా చూస్తున్నా. కుమ్మరి నాగరాజు అనే రైతుతో కలిసి పలు అంశాలపై పరిశోధనలు చేస్తున్నా.

అరటిపై అధ్యయనం : అబిదీన్‌రాణి

మాది నూజివీడులోని ముసునూర్ ప్రాంతం. మొక్కలంటే ఎనలేని ప్రేమ. పదో తరగతి చదువుతున్నప్పుడు ఓ అతిథి తన ప్రసంగంతో మార్గదర్శనం చేయడంతో ఈ విద్యను ఎంచుకున్నా. రైతు చలిమిల్ల నాగరాజు సాగు చేస్తున్న అరటి తోటలను గమనించా. గెలల ఊటకం రాకపోవడంతో దానిని అధిగమించేందుకు మార్గదర్శనం చేస్తున్నా. సిగటోక మచ్చ, పనామా, తామర తెగుళ్ల నివారణలో భాగంగా ఆ పంటను తొలగించి కాల్చి వేయించా. కాకర, బీర సాగు చేయించా. కాల్వ నుంచి వచ్చే నీటిని బిందుసేద్యం ద్వారా అందించేలా చేశా.

నష్టాల్లో 'మునగ'కుండా : నజీనా

మాది వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు. మా తాతయ్య ప్రోత్సాహంతో బీఎస్సీ హార్టికల్చర్ చదువుతున్నా. ప్రొఫెసర్ శ్రీనివాసులు మార్గదర్శనంతో ఇందులో చేరా. జి.గోపాల్‌రెడ్డి అనే రైతుతో కలిసి బొప్పాయి, మునగ సాగు.. అందులో కష్టనష్టాలను పరిశీలించా. బొప్పాయిలో వైరస్ ఇన్‌ఫెక్షన్స్ వస్తే తీసేయించా. అంతర పంటగా ఆయిల్ పామ్ సాగు చేయించాం. నాణ్యమైన పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నా.

'విత్తు'లోనే విషం : యామిని

మాది బాపట్ల జిల్లా రేపల్లె. మా బంధువు విలేజ్ హార్టికల్చర్ ఆఫీసర్.. వారి ప్రేరణతో మ్యాంగో రీసెర్చి స్టేషన్‌లో డిప్లొమా హార్టికల్చర్ చదువుతున్నా. విత్తనం నకిలీదైతే అన్నదాతలు నష్టపోతున్నారు. విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీలను ఎలా గుర్తించాలి.. తదితర వాటిని రైతులకు వివరిస్తున్నా. కొత్త రకాలు కనిపెట్టేందుకు పరిశోధనలు చేస్తున్నా. పులిచర్ల లక్ష్మీరెడ్డి అనే రైతుతో కలిసి థాయిలాండ్ ఆయిల్‌పామ్.. టిరాక్‌స్టాండర్డ్ రకం తోటలను అరటిలోనే అంతర పంటగా సాగు చేపట్టేలా పరిశోధనలు చేస్తున్నా.

పాత వాహనం సరిచూసుకొంటే మేలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : తక్కువ ధరకు వస్తోంది.. మన బడ్జెట్ సరిపోతుంది.. ఎలాగూ వాహనం కొనుగోలు చేయాలన్న కోరికా నెరవేరుతుంది.. అని ముందుచూపు లేకుండా వాహనం కొనుగోలు చేస్తే ముప్పు తప్పదు. ప్రస్తుత రోజుల్లో ప్రతి కుటుంబానికి ద్విచక్ర వాహనం, కారు తప్పనిసరి అయింది. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో పలువురు కొత్తది కొనుగోలు చేయలేక సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణం సాఫీగా సాగుతుంది. లేకుంటే చిక్కుల్లో పడినట్లే.

ప్రతి నెలా వందల సంఖ్యలో..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయవిక్రయాలు ఊపందుకున్నాయి. ప్రతి నెలా వందల సంఖ్యలో అమ్మకాలు జరుగుతున్నాయి. నిర్వాహకులు పలు ఆఫర్లు ప్రకటించి అమ్మకాలు పెంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి సమయంలోనే వాహనాలు కొనుగోలు చేసేవారు అప్రమత్తంగా వ్యవహరించాలి.

ఇంజిన్ గుండెకాయ లాంటిది

వాహన కండీషన్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. నమ్మకమైన మెకానిక్ వద్దకు తీసుకెళ్లి చూపించాలి. వాహనానికి గుండెకాయలాంటి ఇంజిన్ పరిస్థితిని పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలి. మైలేజీ, విడిభాగాల పరిస్థితి, వాటి మన్నిక, లైట్లు వెలుగుతున్నాయా? లేదా? అని తనిఖీ చేయాలి. ఇలా చేస్తే కొంత ఖర్చుతో కొత్త వాహనంలా మార్చుకోవచ్చు.

ఇవి గమనించాలి

❑ పత్రాలన్నీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. వాహనం ఆర్సీ నంబరులోని ఛాస్సిస్ నంబరు, వాహనంపై ఉన్నది ఒకేలా ఉన్నాయా? లేదా? సరిచూసుకోవాలి.

❑ కొందరు చోరీ చేసిన వాహనాలకు సంబంధించిన ఛాస్సిస్ నంబరు చెరిపేసి నకిలీ పత్రాలు సృష్టించి విక్రయిస్తుంటారు.

❑ పోలీసు స్టేషన్‌లో కేసులేమైనా నమోదయ్యాయా? నిర్ధారించుకోవాలి. ఫైనాన్స్ క్లియరెన్స్ ఉందా? ఉంటే.. అందుకు సంబంధించిన పత్రం, ఒరిజినల్ ఆర్సీ పరిశీలించాలి.

❑ వాహనం తమ పేరుపై రిజిస్ట్రేషన్ అవుతుందా? లేదా? అన్న విషయాన్ని ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి తెలుసుకోవాలి.

❑ ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వాటికైతే వాహనం రిజిస్ట్రేషన్‌కు ఎంత ఖర్చవుతుందో తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి.

ఎర్రమన్ను.. నేతల కన్ను

■ వెంకటగిరి చెరువును కొల్లగొట్టారు..

చెరువులో తవ్వకాలు

నంద్యాల పట్టణం, బేతంచెర్ల, న్యూస్‌టుడే : బేతంచెర్ల మండలం పెండేకల్లు పంచాయతీ పరిధిలోని వెంకటగిరి చెరువుపై మట్టిమాఫియా కన్నుపడింది. అందులో విలువైన ఎర్రమట్టిని మేస్తున్నారు. వంద ఎకరాల్లో విస్తరించిన ఈ చెరువులోకి మద్రికుంట కొండల్లో పడిన వర్షం నీటితోపాటు పిక్కిలివానిపల్లె గ్రామంలో పడిన నీరంతా చేరుతుంది. ఏటా వర్షం నీటితో పాటు మట్టి చేరుతోంది. చెరువు పరిధిలో ఆయకట్టు లేకపోవడం.. అక్రమార్కులకు వరంలా మారింది. ఈ నేపథ్యంలో గద్దల్లా వాలారు. రైతుల పేరుతో దరఖాస్తు చేయించి ఏళ్లుగా తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకున్నారు.

ఐదేళ్ల పాటు చెరువులో భారీగా తవ్వకాలు చేపట్టడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అప్పట్లో ఒక వర్గం నేతలు తవ్వేసి అందినకాడికి దోచుకున్నారు. ఏడాదిగా మరో వర్గం నేతలు ఈ చెరువుపై కన్నేసి అక్రమ తవ్వకాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో వెంకటగిరి, పెండేకల్లు, మద్రికుంట గ్రామాలకు చెందిన ప్రజలు ఇటీవల తవ్వకాలను అడ్డుకున్నారు. తమ

వారేనా.. మేమూ తవ్వేస్తాం

గ్రామంలోని చెరువు మట్టిని ఎక్కడో ఉన్న ఇటుక బట్టీలకు తరలించడమేమిటని నిలదీయడంతో ప్రస్తుతం తాత్కాలికంగా తవ్వకాలు ఆగిపోయాయి. గతంలోలా తమకు అనుమతులున్నాయంటూ పత్రాలు చూపారు. కానీ స్థానికులు అడ్డుకోవడంతో వారి ఆటలు సాగలేదు.

రైతుల పేరుతో దరఖాస్తు

- వేసవిలో పొలాలకు వెంకటగిరి ఎర్ర మట్టి తరలించే పేరుతో అక్రమార్కులు కొందరు రైతులతో మైనర్ ఇరిగేషన్ అధికారులకు దరఖాస్తు చేయించేవారు. క్యూబిక్ మీటరుకు ఒక రూపాయి చొప్పున చెల్లిస్తున్నట్లు రసీదులు తీసుకున్నారు. ఆ ముసుగులో పొలాలకు కాకుండా ఇటుకల బట్టీలకు తరలించి సొమ్ము చేసుకున్నారు.
- అప్పట్లో నియోజకవర్గంలో చక్రం తిప్పిన ఓ నేత కనుసన్నల్లో అక్రమ తవ్వకాలు, రవాణా జరిగింది. తీవ్ర ఒత్తిళ్ల నేపథ్యంలో మైనింగ్ అధికారులు అప్పుడప్పుడు తవ్వకాలకు అనుమతులిచ్చారు. ఈ చెరువు మట్టిపై ఆధారపడి సమీపంలోనూ కొన్ని బట్టీలు వెలియడం గమనార్హం. వాహనాల్లో మట్టి తరలింపు కారణంగా పెద్దఎత్తున దుమ్ము రేగేది. ఫలితంగా జనం ఇబ్బందులు పడేవారు. కర్నూలు సమీపంలోని ఉల్లిందకొండ దగ్గర ఉన్న ఇటుక బట్టీలకు ఈ మట్టినే తరలించడం గమనార్హం.

పోతిరెడ్డిపాడు గేట్ల నుంచి నీటి వృథా

గేట్లు.. తూట్లు

■ నిత్యం 1,250 క్యూసెక్కులు వృథా

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: జలాశయం 'నీరు'గారుతోంది.. గత వైకాపా సర్కారు జమానాలో గేట్లకు మరమ్మతులు చేయలేదు.. కనీసం గ్రీజు పూయలేదు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కోటి చక్కదిద్దుకొంటూ వస్తోంది. ఈ ఏడాది భారీగా వరద వచ్చింది. శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి 1591.750 టీఎంసీలు, సుంకేసుల (397.720), హంద్రీనది నుంచి 9.670 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. శ్రీశైలం గేట్ల ద్వారా దిగువకు 1175.170 టీఎంసీలు, పోతిరెడ్డిపాడు నుంచి 191.080 టీఎంసీలు విడుదల చేశారు. ఇక్కడి నుంచి వివిధ కాల్వలకు విడుదల చేశారు. హంద్రీనీవాకు 30.850 టీఎంసీలు ఎత్తిపోశారు. పలు జలాశయాల గేట్లకు తూట్లు పడటంతో నిత్యం 1,230-1,250 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. తుంగభద్ర, కేసీ, తెలుగు గంగ, ఎస్సార్బీసీ, గాజులదిన్నె కాల్వల పరిధిలో 2,027,052 ఆయకట్టు ఉంది.

జలాశయం	సుంకేసుల	అవుకు	వెలుగోడు	పోతిరెడ్డిపాడు	గోరుకల్లు
సామర్థ్యం(టీఎంసీలు)	1.200	8.709	6.220	6.842	5.598
మొత్తం గేట్లు	30	6	4	10	3
లీకేజీ అవుతున్నవి	8	3	4	5	1
వృథా(క్యూసెక్కులు)	350	280-300	200	200	180

శ్రీశైలంలో వైభవంగా గిరి ప్రదక్షిణ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో గురువారం గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. ధర్మప్రచార రథంలో కొలువుదీరిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు సాయంత్రం 6 గంటలకు అర్చకులు మంగళహారతులు సమర్పించి పూజలు నిర్వహించారు. భక్తులు, ఆగమ పాఠశాల విద్యార్థులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. గంగాధర మండపం నుంచి నందిమండపం, మల్లికార్జునసదన్, బయలు వీరభద్రస్వామి ఆలయం, వలయమార్గం, మల్లమ్మ కన్నీరు, పంచమఠాలు, పుష్కరిణి మీదుగా ప్రచార రథయాత్ర సాగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీభ్రమరాంబాదేవికి నేత్రశోభితంగా ఊయలసేవ జరిగింది. ఊయలలో ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు. చివరగా పుష్పార్చనలు చేసి మంగళహారతులు సమర్పించారు.

నేడు

ట్రిపుల్ ఐటీలో సాంకేతిక ప్రదర్శన

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎంలో ఈనెల 5వ తేదీన 'డ్రోన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' అంశంపై ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులోభాగంగా ఆరు నెలల పీజీ కోర్సు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సులో శిక్షణ పొందిన వారు కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ విద్యార్థులకు బోధకులుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు.

విద్యుత్తు సమస్యలపై ప్రత్యేక లోక్ అదాలత్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అపరిష్కృత విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్తుశాఖ కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న వెల్దుర్తి మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య జరిగే ఈ కార్యక్రమాన్ని కర్నూలు పట్టణ, మండల, కల్లూరు, ఓర్వకల్లు, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముద్ర పడక.. ముద్ద దిగక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : చౌకదుకాణాల్లో రేషన్ సరకుల పంపిణీకి సాంకేతిక సమస్యలు అవరోధంగా మారాయి. దుకాణాల్లో బియ్యం ఉన్నా కార్డుదారులకు పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఈనెలలో నాలుగు రోజులు గడిచినా కొన్ని దుకాణాలకు సరకు చేరనేలేదు. మరికొన్ని దుకాణాల్లో పంపిణీ ప్రారంభం కాలేదు. కార్డుదారులు సరకుల కోసం దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు.

ఈ-పోస్ మొరాయింపు

- మండలస్థాయి పౌర సరఫరాల గోదాము నుంచి రేషన్ సరకులు తీసుకున్నట్లు డీలరు ఈ-పోస్ యంత్రాల్లో వేలిముద్రలు వేయాలి. అప్పుడే డీలర్ల దగ్గర ఉండే ఈ-పోస్ యంత్రాల్లో నిల్వ వివరాలు కనిపిస్తాయి. కార్డుదారులకు సరకులు పంపిణీ చేయడానికి వీలవుతుంది.
- ప్రస్తుతం గోదాముల్లోని ఈ-పోస్ యంత్రాల్లో సాంకేతిక సమస్యల కారణంగా డీలర్లు సరకులు తీసుకున్నా.. ఎంఎల్‌ఎస్ పాయింట్లలో వారి వేలిముద్రలు స్వీకరించని కారణంగా.. కార్డుదారులకు పంపిణీ చేయలేకపోతున్నారు.

ఆన్‌లైన్‌లో కనిపించని నిల్వలు

- ప్రతినెలా డీలర్లు పౌర సరఫరాల గోదాముల్లోని ఈ-పోస్ యంత్రాల్లో వేలిముద్రలు వేశాక స్టేజ్-2 గుత్తేదారు దుకాణాలకు సరకులను చేరవేస్తారు. ఈనెల డీలర్లు వేలిముద్రలు వేయకుండానే కొన్ని దుకాణాలకు స్టేజ్-2 గుత్తేదారు రేషన్ సరఫరా చేశారు. డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల్లో నిల్వల వివరాలు కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా సుమారు 100 దుకాణాలు, నంద్యాలలో మరో వంద వరకు చౌకదుకాణాల గుత్తేదారులు సరకులను చేరవేశారు.
- ఆయా దుకాణాల్లో భౌతికంగా రేషన్ బియ్యం, జొన్నలు, పంచదార నిల్వలు ఉన్నా ఈ-పోస్ యంత్రాల్లో వాటి వివరాలు కనిపించడం లేదు. ఆయా దుకాణాల డీలర్లు ప్రస్తుతం పాత నిల్వలను పంపిణీ చేస్తున్నారు. డిసెంబరు నెల కోటా పంపిణీ చేయలేకపోతున్నారు.

56 దుకాణాలకు చేరని సరకులు

- ఈనెల 1వ తేదీ నుంచి మండలస్థాయి పౌర సరఫరాల గోదాముల్లో ఈ-పోస్ యంత్రాలు మొరాయిస్తున్నాయి. వాటిలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సరకులు తీసుకునేందుకు గోదాములకు వచ్చిన డీలర్లు వెనుదిరగాల్సి వస్తోంది.
- కర్నూలు జిల్లాలో 1233కి గాను 19, నంద్యాల జిల్లాలో 1204కు గాను 37 చౌక దుకాణాలకు ఎంఎల్‌ఎస్ పాయింట్లలో ఆర్‌వోలు జనరేటర్ కావడం లేదు. దీంతో ఆయా చౌక దుకాణాలకు గోదాముల నుంచి రేషన్ సరకుల సరఫరా నిలిచిపోయింది.
- ఎంఎల్‌ఎస్ పాయింట్లలో ఆర్‌వోలు జనరేట్ అయితేనే దుకాణాలకు సరకులు సరఫరా చేస్తారు. ఆర్‌వోలు జనరేట్ కాకపోవడంతో.. 56 చౌకదుకాణాలకు నాలుగు రోజులైనా గోదాముల నుంచి సరకులు అందలేదు.

ఇప్పటి వరకు	కర్నూలు	నంద్యాల
కార్డుదారులు(లక్షల్లో)	6.88	5.44
రేషన్ తీసుకుంది(లక్షల్లో)	4.36	3.37

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

District Sponsor: INTERNATIONAL DELHI PUBLIC SCHOOL Under the Aegis of KJR Educational Society, Kurnool

Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT · TV Partner: ETV ఆంధ్రప్రదేశ్ · Organised by: ఈనాడు

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

దరఖాస్తులు
పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా
ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్,
ఈనాడు, మునగాలపాడు
కర్నూలు - 518004
వివరాలకు: 8008551771
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

విద్యార్థినుల నీరోచిత పోరాటం

నందికొట్కూరు పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో 700 మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో ప్లేట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు పాఠశాలలో ఒక్క కుళాయి మాత్రమే ఉంది. ఈ సమయంలో విద్యార్థులందరూ ఒకేసారి రావడంతో తినే ముందు, తరువాత అరగంట చొప్పున సమయం పడుతోంది. గురువారం వరస కట్టి విద్యార్థినులు ఇలా కుళాయి వద్ద ప్లేట్లు కడుగుతూ కనిపించారు.

– న్యూస్‌టుడే, నందికొట్కూరు

కర్షకుల కష్టం.. వర్షార్పణం

ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం ఉదయం కురిసిన వర్షం రైతుల్లో ఆందోళనను మొదలెట్టింది. సుమారు గంట పాటు వర్షం కురిసింది. రహదారులపై ఆరబోసుకున్న మొక్కజొన్న, వడ్లను తడిసిపోకుండా కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. కవర్లు కప్పి ధాన్యాన్ని రక్షించుకునే ప్రయత్నం చేశారు. అయినా ధాన్యం కుప్పలపై వర్షం నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

రేషన్ కార్డుదారులకు రాగుల పంపిణీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రేషన్‌కార్డుదారులకు డిసెంబరు నుంచి బియ్యం, పంచదారతోపాటు మూడు కిలోల రాగులు పంపిణీ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తెలిపారు. పోషకాహారం ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని గురువారం పేర్కొన్నారు. ప్రతి రేషన్ దుకాణంలో రాగుల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

డోన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, ఇందు కోసం అధికారులు కృతనిశ్చయంతో పనిచేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం డోన్‌లో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డీడీవో కార్యాలయంలో అన్ని విభాగాలను ఒకేతాటిపైకి తీసుకువస్తున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారన్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి హామీ నిధులు వెనక్కువెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన కార్పొరేషన్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావుయాదవ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, తెదేపా నాయకులు లక్ష్మీరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీసీ జనార్దన్‌రెడ్డి

వక్ఫ్ ఆస్తులు నమోదు చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వక్ఫ్ భూముల వివరాల నమోదుకు శుక్రవారం చివరి రోజు అని ఉమ్మడి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి సబిహా పర్వీన్ తెలిపారు. భూముల వివరాల నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం ఉమ్మిద్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు ఆమె గురువారం పేర్కొన్నారు. ఇందులో వక్ఫ్ బోర్డు ఆస్తులు, భూములు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.

రుద్రవరంలో పులుల గణన ప్రారంభం

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం అటవీ రేంజ్‌లో డిసెంబరు 1వ తేదీ నుంచి పులుల గణన ప్రక్రియను ప్రారంభించినట్లు రేంజర్ మూర్తుజావలి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రుద్రవరం రేంజ్‌లో 14 బీట్‌ల పరిధిలో మాంసాహార జంతువుల అంచనా కోసం అటవీ సిబ్బంది కాలిబాటన 210 కి.మీ. దూరం పరిశీలిస్తామన్నారు. ఈసారి సర్వేలో అడవిదున్నను కొత్తగా చేర్చినట్లు తెలిపారు. మొదటి విడతలో అటవీ సిబ్బంది రోజూ 5 కి.మీ. మేర నడుస్తూ పులి, చిరుత, ఎలుగుబంటి, రేసుకుక్క, అడవిపిల్లి తదితర జంతువుల ప్రత్యక్ష, పరోక్ష ఆనవాళ్లను సేకరిస్తామన్నారు.

జ్యోతి ఉత్సవం.. భక్తజన సంద్రం

అలంకరణలో కాశినాయన

కోలాటం ఆడుతున్న మహిళలు

స్వామి దర్శనానికి వచ్చిన జనాలు

భక్తులకు వడ్డిస్తున్న నిర్వాహకులు

భోజనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

ఈనాడు, నంద్యాల, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో కాశినాయన 30వ ఆరాధనోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి పల్లకి సేవ, హోమాలు నిర్వహించారు. ఆశ్రమ ఆవరణలో వెలసిన ఆకుల గంగమ్మ అవ్వ గుడిలో భక్తులు కాశినాయనను దర్శించుకొని పూజలు చేశారు. కోలాటం, నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆశ్రమ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తుల కోసం ప్రత్యేక వైద్యశిబిరం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు వాహనాలను మళ్లించారు. అర్ధరాత్రి 12 గంటలకు జ్యోతి వెలిగించడంతో భక్తులు దర్శనం చేసుకుని పరవశించిపోయారు.

పల్లె బిడ్డలు.. క్రీడాముత్యాలు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ సత్తా చాటుతున్నారు. వీరిలో ఆసక్తిని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో వివిధ స్థాయుల్లో పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు సాధిస్తున్నారు. బనగానపల్లి మండలంలోని పసుపల, యాగంటిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

జాతీయ స్థాయి పతకం సాధిస్తా

- మైథిలి, ఎనిమిదో తరగతి

బనగానపల్లి మండలం పసుపల గ్రామానికి చెందిన మద్దిలేటి, సుమలత దంపతుల కుమార్తె స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. క్రీడలంటే ఇష్టంతో కబడ్డీలో రాణిస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. 2025 అక్టోబరులో జరిగిన మండలస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది. అదే నెలలో డోన్‌లో జరిగిన డివిజన్‌స్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసలు పొందింది. నవంబరులో కర్నూలు జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఇదే నెల మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. నిత్యం సాధన చేసి జాతీయ స్థాయి పతకం సాధిస్తానని చెబుతోంది మైథిలి.

ఖాకీ కొలువే లక్ష్యం - మహిత, తొమ్మిదో తరగతి

బనగానపల్లి మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలైన రవికుమార్, రామగిడ్డమ్మ దంపతుల కుమార్తె మహిత యాగంటిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి అభ్యసిస్తోంది. చదువుతో క్రీడలంటే ఇష్టంతో బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ క్రీడలో రాణిస్తోంది. 2025 అక్టోబరులో జరిగిన బేస్‌బాల్ పోటీల్లో మండల, డివిజన్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది. నవంబరులో అహోబిలంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో కర్నూలు జిల్లా జట్టుకు నాయకత్వం వహించి విజయంలో కీలకపాత్ర పోషించింది. చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. దీంతో న్యూదిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. చదువులో రాణించి భవిష్యత్తులో పోలీసు కొలువు సాధిస్తానని మహిత చెబుతోంది.

నేత్రపర్వంగా సహస్ర దీపాలంకరణ

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించి ఊయలసేవ చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులున్నారు.

ఘనంగా తిరునక్షత్రం వేడుకలు

స్వామి, అమ్మవారికి హారతినిస్తున్న అర్చకులు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, తిరుమంగై ఆళ్వార్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు. సాయంత్రం పల్లకిపై కొలువుంచి తిరువీధుల్లో ఊరేగించారు. ఆస్థాన మండపంలో కొలువుంచి పూజలు నిర్వహించారు. వేదప్రబంధ పారాయణాలు పఠించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ప్రభుత్వ హామీల అమలులో వేగం పెంచాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: 2014 నుంచి ప్రభుత్వ హామీలకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ ఛైర్మన్ ఇసాక్‌బాషా అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ కమిటీ సభ్యులు కావూరు శ్రీనివాస్, ఎంవీ.రామచంద్రారెడ్డి, జాయింట్ సెక్రటరీ సుబ్బారెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇసాక్‌బాషా మాట్లాడుతూ.. వెలుగోడు రిజర్వాయర్ పురోగతి.. గతంలో ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందనే అంశాలపై చర్చించారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో గృహ నిర్మాణాల కోసం అవసరమైన స్థలాల గుర్తింపు, పురాతన భవనాల నిర్మాణాల మరమ్మతులకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. వెంటనే జిల్లాలో కార్యక్రమాలు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

సమావేశంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ ఛైర్మన్ ఇసాక్‌బాషా, కలెక్టర్ రాజకుమారి, సభ్యులు

శ్రీగిరిలో కళారాధన

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల కోసం దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యకళారాధనలో భాగంగా గురువారం జరిగిన సంప్రదాయ నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. విజయవాడకు చెందిన కమలేక్షిని నిత్య విద్యాలయం బృందం కళాకారులు పలు ఆధ్యాత్మిక గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. కళాకారులను దేవస్థానం అధికారులు ప్రశంసాపత్రాలు, ప్రసాదాలతో సత్కరించారు.

నృత్య ప్రదర్శనలో కళాకారులు

దెబ్బతిన్న తెలుగు గంగ కాల్వ లైనింగ్

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: నారాయణపురం, ఓంకారం సమీపంలో ఉన్న తెలుగుగంగ ప్రధాన కాల్వ లైనింగ్ దెబ్బతింది. మూడేళ్ల క్రితం వెలుగోడు నుంచి మహానంది వరకు మద్రాస్ కాల్వ కట్టకు లైనింగ్ పనులు చేశారు. ఈ పనులు నాసిరకంగా చేయడంతో కొన్ని రోజులకే నీటి ప్రవాహానికి లైనింగ్ దెబ్బతిని కొంతమేర కొట్టుకుపోయింది. ఇటీవల నారాయణపురం శివారులో ఉన్న మద్రాస్ కాల్వ కోతకు గురికావడంతో అధికారులు తాత్కాలికంగా పూడ్చారు. కాల్వలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో కట్టకు గండి పడే అవకాశం ఉందని స్థానిక రైతులు చెబుతున్నారు.

నారాయణపురం శివారులో దెబ్బతిన్న మద్రాసు కాల్వ లైనింగ్

చిరుతపులి గోళ్ల కేసులో ఏడుగురి అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా అటవీ పరిసర గ్రామంలో చిరుతపులి గోళ్లను విక్రయించిన కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి, ఐదు గోళ్లు, ఒక బంగారు గొలుసు, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి ఐఎఫ్ఎస్ అనురాగ్ మీనా తెలిపారు. స్థానిక అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహానందిలో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో దినసరి కూలిగా పనిచేస్తున్న శేషు, కొంతమంది కలిసి అరటి పంట గట్టుకు కరెంటు తీగలు ఏర్పాటు చేశారు. తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురై చనిపోయిన అడవి పందుల మాంసాన్ని విక్రయించేవారు. 2023 జూన్‌లో చిరుతపులి విద్యుదాఘాతానికి గురికావడంతో చర్మాన్ని కాల్చి, మాంసాన్ని తెలుగుగంగలో పడేసి, 13 చిరుతపులి గోళ్లను విక్రయించినట్లు తెలిపారు. పద్మావతినగర్‌లో ఉన్న శేషు, ప్రణవ్‌కుమార్, రవితేజ, శివశంకర్‌రెడ్డితోపాటు మరో ముగ్గురిని గురువారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు. మొత్తం 10 మంది నిందితులు ఉన్నారని, పరారీలో ఉన్న ముగ్గురి వద్ద మిగతా గోళ్లు ఉండవచ్చని తెలిపారు. నంద్యాల రేంజర్ నజీర్ ఝా, చలమ రేంజర్ ఉదయ్‌దీప్, గాజులపల్లి రేంజర్ శ్రీనివాసులు, ఎన్జీవో ఆర్గనైజర్ శ్రీధర్, డీఆర్‌వో హైమవతి, అటవీశాఖ అధికారులు నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, మద్దిలేటి, విజయవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను చూపుతూ మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖ అధికారి అనురాగ్ మీనా

సామాజిక మాధ్యమాల్లో వీడియో ద్వారా వెలుగులోకి..

నంద్యాలకు చెందిన ప్రణవ్‌కుమార్ చిరుతపులి గోరును బంగారు గొలుసుకు వేసుకున్న వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. ఫారెస్టు అధికారులకు సమాచారం వెళ్లడంతో వాటిని హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించి విచారణ చేపట్టారు. ఆ పులిగోరును శేషు విక్రయించినట్లు బయటకు వచ్చింది. అదుపులోకి తీసుకుని, చరవాణిలోని క్రయవిక్రయాలను తనిఖీ చేయడంతో నిందితులు బయటకు వచ్చారు. అతనితోపాటు చిరుతపులి గోళ్లను కొనుగోలు చేసిన నంద్యాల, మహానంది మండలాలకు చెందిన ఆరుగురిని అరెస్టు చేసి, ఐదు గోళ్లు స్వాధీనం చేసుకున్నారు.

మూడు నెలల విచారణ.. 25 మంది అధికారులు

2023లో మృతి చెందిన చిరుతపులి గోళ్ల విక్రయం విషయం తెలిసిన తరువాత అటవీశాఖలోని కిందిస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు 25 మంది మూడు నెలల పాటు శ్రమించారు. నిందితుల దగ్గర ఉన్న వీడియోలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి, అదుపులోకి తీసుకున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

SHOP FOR SALE

కర్నూలు కొత్తబస్టాండ్ ఎదురుగా యూకాన్ షాపింగ్‌లో 1st ఫ్లోర్ 26X11 ft. 280Sft. గల షాప్ 42 కేవలం 22లక్షలకే సేల్ కి కలదు. ✆ 98852 53819, 91105 65924.

TO LET

For Rent to Hospital, Polyclinics, Diagnostic Centers, 5200 Sft. G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: 89851 32552.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 94408 03362.

Wanted Male Academic Principals qualification any Degree/ P.G, Salary: 25000/- to 30,000/- Having Experience in Educational sector will be preferable, Age limit: 30 to 45 years. Working Location: Kurnool. Contact: 92487 33342.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాపణంతాపురం గ్రామంలో డీడీఓ(డివిజనల్ అభివృద్ధి అధికారి) కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న డీడీవో కార్యాలయాలను వీడియో కాన్ఫరెన్స్‌లో తిలకించారు. భవనాన్ని పరిశీలించారు. ఆర్డీఓ నాగజ్యోతి, తహసీల్దార్ రత్నరాధిక, సహాయ వ్యవసాయాధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరు శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఈనెల 12న నిర్వహిస్తున్న జాబ్‌మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. తెదేపా కార్యాలయంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. పది, ఐటీఐ డిప్లొమో, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. డీఎస్‌డీఓ శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

పగిడ్యాల, న్యూస్‌టుడే: పడమర ప్రాతకోటలో సచివాలయం-2ను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొంతమంది సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టరులో సంతకం ఉన్నా.. సిబ్బంది కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబుదారిగా ఉండకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న గిత్తా జయసూర్య

పగిడ్యాల: మండలానికి చెందిన నాగరత్నంగౌడుకు రూ.లక్ష, షేక్ సద్దాంకు రూ.88,817 సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే జయసూర్య అందజేశారు.

● లక్ష్మాపురం గ్రామంలో ఎద్దుల దాడిలో గాయపడి చికిత్స పొందిన ఏడేళ్ల బాలుడు చైతన్యరామ్‌ను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పరామర్శించారు.

నందికొట్కూరు గ్రామీణం: నియోజకవర్గం అభివృద్ధిలో మాజీ ఎంపీ మద్దూరు సుబ్బారెడ్డి సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. బ్రాహ్మణకొట్కూరు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన మద్దూరు సుబ్బారెడ్డి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

వంతెనపై ప్రయాణం.. ప్రాణాలతో చెలగాటం

★ కుందూ నదిపై ప్రమాదకరంగా రాకపోకలు

శిథిలావస్థకు చేరిన పాత వంతెన, పక్కనే అసంపూర్తిగా కొత్త వంతెన

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నుంచి నందమూరినగర్‌కు వెళ్లే దారిలో ఉన్న కుందూ వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ వంతెనపై ప్రయాణం ప్రజల ప్రాణాలతో చెలగాటంలా మారింది. రక్షణ గోడలు లేవు. తక్కువ ఎత్తులో ఉన్న రక్షణ కడ్డీలు ఒరిగిపోయాయి. ఇరుకైన దారిలో వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు కిందపడిపోయే ప్రమాదం ఉంది. ఇటీవల వరదలు వచ్చినప్పుడు పాత వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహించింది. పిల్లర్లు బలహీనమయ్యాయి. భారీ వాహనాలు తిరగకుండా ఇరువైపులా కడ్డీలు నిర్మించారు. భారీ గుంతలు ఏర్పడడంతో ఇటీవల కొత్త రోడ్డు వేశారు. ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

వైకాపా నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

ప్రజల ఇబ్బందులు గుర్తించి తెదేపా ప్రభుత్వం 2017లో కొత్త వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రూ.7.33 కోట్లతో 500 మీటర్ల మేర రెండు వరుసల వంతెన నిర్మాణం చేపట్టింది. 2019 వరకు రూ.5.5కోట్లతో దాదాపు 70 శాతం పనులు పూర్తయినా.. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి వంతెన నిర్మాణాన్ని పట్టించుకోలేదు. వంతెన పూర్తి చేయకపోవడంతో వరదల సమయంలో ప్రజలకు శాపంలా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొన్ని మీటర్ల మేర మాత్రమే నిర్మాణ పనులు చేపట్టి చేతులు దులిపేసుకుంది. వంతెన నిర్మాణం జరగాలంటే ఇరువైపులా భూసేకరణ జరగాల్సి ఉంది.

రోజూ 50వేల మంది ప్రయాణం

ఈ వంతెనపై నుంచి నందమూరినగర్, వైఎస్సార్‌నగర్, పులిమద్ది, పోలూరు, కొరటమద్ది, మునగాల, రాయమాల్పురం, పోలూరు, గడివేముల, నందికొట్కూరు ఊర్ల నుంచి ప్రజలు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. దాదాపు 50వేల పైగా ప్రజలు రోజూ ఈ వంతెనపై నుంచి ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. వరదల సమయంలో వంతెన పూర్తిగా మునుగుతుంది. ఇతర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. శనివారం పశువుల సంత సమయంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడి వంతెనపై ప్రయాణించడానికి వీలులేకుండా ఉంటుంది. కూటమి ప్రభుత్వమైనా నూతన వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి

- అబ్దుల్ వాహిద్, వైఎస్సార్‌నగర్.

ఈ పాత వంతెన శిథిలావస్థకు చేరింది. దీనిపై ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నాం. వరదల సమయంలో వంతెన పూర్తిగా నీట మునిగిపోయి రాకపోకలు స్తంభించిపోతాయి. కూటమి ప్రభుత్వం త్వరగా నూతన వంతెన నిర్మించాలి.

ఆరుతడి పంటలకే సాగునీరు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రబీలో ఆరుతడి పంటలకు మార్చి 31వ తేదీ వరకే ఎస్సార్బీసీ నుంచి సాగు నీరందుతుందని ఎస్సార్బీసీ కాడ డివిజన్ ఈఈ కృష్ణన్న తెలిపారు. పాణ్యంలో గురువారం ఆయన మాట్లాడుతూ..రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలన్నారు. రైతులు వరి వేసుకొని నష్టపోవద్దని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: నంద్యాల పట్టణంలోని గాంధీనగర్, విశ్వనగర్‌లో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది.

- హుస్సేన్, నవీన్, స్థానికులు

?: గోపాల్‌నగర్‌లో మురుగు కాల్వలు సరిగాలేక, శుభ్రం చేయక, దుర్వాసన, దోమల బెడద అధికమైంది. - మురళీ

✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. మురుగును తొలగిస్తాం.

- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిడుతూరు: ?:మండలంలోని చింతలపల్లి గ్రామంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తవాటిని ఏర్పాటు చేసి అంధకారాన్ని తొలగించాలి. - రమణయ్య, చింతలపల్లి

✔:వీధి దీపాలు వెలగని చోట కొత్తవాటిని ఏర్పాటు చేస్తాం. - వినయ్, తాత్కాలిక కార్యదర్శి

?:మిడుతూరులోని కూడలిలో ఉన్న మరుగుదొడ్డికి మరమ్మతులు నిర్వహించి, వినియోగంలోకి తీసుకురావాలి. - వెంకటేశ్వర్లు, మిడుతూరు.

✔:సర్పంచి, మండలాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. - కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: తోటగేరి నుంచి జమ్ములమ్మ దేవాలయం వెళ్లే మార్గంలో ఉన్న మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. దుర్వాసన వెదజల్లుతోంది. - నాగరాజు

✔:కాల్వల్లో పూడిక తొలగిస్తాం.

- జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.

?:ఇందిరానగర్‌లో జంగాలవీధికి వెళ్లే మార్గంలో ఉన్న వీధి దీపం వెలగటం లేదు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాములు సంచరిస్తున్నాయి. - నాగన్న

✔:వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం.

- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?:మండలంలోని కొండజూటూరు గ్రామంలో ఇళ్ల వద్ద నుంచి చెత్తను తీసుకెళ్లడం లేదు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్నారు. - రాంబాబు

✔:రోజూ తడి, పొడి చెత్తను ఇంటి నుంచి సేకరించేందుకు చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ, పాణ్యం

మురుగు కుంట.. ప్రజలకు తంటా

నంద్యాల పట్టణంలోని యోగా చైతన్యనగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో మురుగు నిలిచి కుంటలా మారింది. దీంతో దోమలు, విషపురుగులు సంచరిస్తున్నాయని, రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టి మురుగు నిల్వకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ప్రమాదకరంగా ప్రహరీ

నంద్యాల పట్టణంలోని గుడిపాటిగడ్డలో ఉన్న పురపాలక ప్రాథమిక పాఠశాలలో 64మంది విద్యార్థులు చదువుతున్నారు. 'నాడు-నేడు' పనుల్లో భాగంగా ప్రహరీగోడను కొన్నిచోట్ల తొలగించడంతో ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలు కురిస్తే మిగిలిన భాగం కూడా కూలిపోయే అవకాశం ఉంది. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

గొర్రెలకు మేతగా ఉల్లి

వర్షాలకు దెబ్బతినడం, ధరలేకపోవడంతో 10బొల్లవరంలో పలువురు రైతులు ఉల్లి పంటను గొర్రెలకు మేతగా వదిలేస్తున్నారు. గ్రామానికి చెందిన శేషమ్మ మూడు ఎకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటను గొర్రెలకు మేతగా వదిలేశారు. ఎకరాకు సుమారు రూ.70 వేలు పెట్టుబడి, తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

రోడ్డుపై గోతులు.. హెచ్చరికగా సంచులు

నందికొట్కూరు పురపాలక పరిధిలోని బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న గోతులకు ప్రమాద హెచ్చరికగా ఖాళీ సిమెంట్ సంచులు ఏర్పాటు చేశారు. పురపాలికలోని నీటి పైపులైన్ లీకేజీ కారణంగా మరమ్మతుల కోసం గోతులు తీసి మరమ్మతు చేశారు. గోతులు పూడ్చకుండా వాటి చుట్టూ ఖాళీ సిమెంట్ సంచులను కర్రలకు కట్టి ఇలా ఉంచారు. – న్యూస్‌టుడే, నందికొట్కూరు

క్రీడలతో మానసికోల్లాసం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతోందని ఏఎస్పీ యుగంధర్‌బాబు అన్నారు. పద్మావతినగర్‌లోని డీఎస్‌ఏ మైదానంలో గురువారం హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

సందర్భంగా నిర్వహించిన పరుగు పందె, షార్ట్‌పుట్, వాలీబాల్ తదితర పోటీలను ఏఎస్పీ ప్రారంభించారు. విజేతలకు రైసింగ్ డే కార్యక్రమంలో ఎస్పీ చేతులమీదుగా బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వు సీఐలు బాబు, మంజునాథ్, సురేష్‌కుమార్, ఎస్సైలు ఉమామహేశ్వరరెడ్డి, దాదా పిరయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిరోజ్‌ను కలిసిన షేక్ కార్పొరేషన్ ఛైర్మన్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్‌ను సన్మానించారు. మంత్రి ఫరూక్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన ఈ మేరకు సన్మానించారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, మాజీ కౌన్సిలర్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహానందీశునికి ఎమ్మెల్సీల పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రానికి ఇద్దరు ఎమ్మెల్సీలు దైవదర్శనార్థమై వచ్చారు. ఎంపీ రామచంద్రారెడ్డి, కొవ్వూరు శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి గురువారం వచ్చారు. గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించి అభిషేకం, కుంకుమార్చనలు, గోపూజలు చేసుకున్నారు. దేవస్థానం ఏఈవో ఎర్రమల మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అలంకార మండపంలో సత్కరించగా, వేదపండితులు నాగేశ్వర శర్మ వేదాశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎమ్మెల్సీలను సన్మానిస్తున్న ఏఈవో మధు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. అమరావతి సచివాలయం నుంచి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సానుకూల ప్రజా దృక్పథం, సీజనల్ వ్యాధులు, వైద్యారోగ్య శాఖ ప్రాధాన్యం అంశాలు, వరి సేకరణ, ఎరువుల సరఫరా తదితర అంశాలపై కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులు జిల్లాలో ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యారోగ్య శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్వో రామునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: డివిజనల్ స్థాయిలో అభివృద్ధి శాఖలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలనా పరిధిలోకి తీసుకురావడంతో సేవల వేగం పెరిగి అభివృద్ధి సాధ్యం అవుతుందని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. రైతునగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ..ప్రజలకు త్వరగా సేవలు, మెరుగైన పర్యవేక్షణ, పారదర్శకత కార్యాలయం ద్వారా సాధ్యమన్నారు. కార్యాలయం ద్వారా మిషన్ విభాగాల మధ్య సమన్వయం బలోపేతం కావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా అమలు కావచ్చన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నంద్యాల గాంధీచౌక్: అవధూత భగవాన్ కాశిరెడ్డినాయన ఆరాధనను గురువారం నంద్యాల పట్టణం కల్పన సెంటర్‌లోని గంగమ్మవ్వ ఆశ్రమంలో నిర్వహించారు.

గడివేముల: దుర్వేశి గ్రామంలో కాశిరెడ్డినాయన ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు.

నంద్యాల రైతునగరం: తిరుపతిలో నిర్వహించిన జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్, మెన్స్ ఫిజిక్ పోటీల్లో నంద్యాలకు చెందిన హుస్సేన్ ప్రతిభ కనబర్చి, ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఇండియన్ వెల్‌నెస్ జిమ్ నిర్వాహకులు అబిద్, జక్రియ తెలిపారు.

గడివేముల: నంద్యాల నుంచి నందికొట్కూరుకు వెళ్లే బస్సులు రాత్రి 8 గంటల నుంచి గడివేముల బస్టాండులోకి రావడం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రాత్రి నందికొట్కూరుకు వెళ్లే బస్సు బస్టాండులోకి రాకుండా వెళ్లింది. దీంతో హైదరాబాద్‌కు వెళ్లాల్సిన 10 మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

నంద్యాల నేరవిభాగం: నంద్యాల పట్టణంలోని సినిమా థియేటర్ వద్ద అభిమానులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. గురువారం రాత్రి ప్రిమియర్స్ షో ప్రదర్శిస్తున్నారని టిక్కెట్లు కొనుగోలు చేశారు. షో రద్దు కావడంతో తమకు ఎందుకు టిక్కెట్లు ఇచ్చారని ఆందోళనలు చేపట్టారు. పోలీసులు టిక్కెట్ డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లారు.

మహానంది: 13 గ్రామ పంచాయతీల్లోని రైతన్నల కోసం 167.58 టన్నుల యూరియా మంజూరైనట్లుగా మండల వ్యవసాయాధికారి బీ నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుక్కాపురం గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో గురువారం రైతులు రబీ సీజన్‌లో పంటలను సాగు చేసుకోవడానికి స్లాట్ బుకింగ్ ప్రక్రియను నిర్వహించారు.

నందికొట్కూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకురాలు చెన్నా సుమలతకు డాక్టరేట్ లభించింది. వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'ఇన్వెస్ట్ గేషన్ ఆఫ్ ది ఛేంజ్ ఇన్ స్ట్రక్చరల్ ల్యూమినిసెన్స ప్రాపర్టీస్‌పై పరిశోధన చేశారు. ఇందుకు ఆమెకు డాక్టరేట్‌ను ఇచ్చారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం మండలంలోని జాతీయ రహదారిపై తమ్మరాజుపల్లె వద్ద ఆర్టీసీ బస్సు వెనుక టైరు ఊడిన ప్రమాదంలో నాగరాజు అనే వ్యక్తికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ బస్సును పక్కకు నిలపడంతో పెద్దప్రమాదం తప్పింది.

భక్తిశ్రద్ధలతో దత్తజయంతి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో గురువారం భక్తిశ్రద్ధలతో దత్తజయంతి నిర్వహించారు. నాగులకుంటరోడ్, బొమ్మలసత్రం, ఆర్టీసీ బస్టాండు సమీపంలోని సాయిబాబా ఆలయాల్లో సాయిబాబా, దత్తాత్రేయుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివార్లకు పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

నంద్యాలలో అభిషేకం చేస్తున్న అర్చకులు

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీషిరిడి సాయిబాబామందిరంలో దత్తజయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి కాకడ హారతి, సాయి సత్య వ్రతం, 108 దత్త ప్రదక్షిణలు, ప్రత్యేక అలంకరణ, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

ఆత్మకూరులో ప్రత్యేక పూజల్లో భక్తులు

మహానంది: మహానంది పుణ్యక్షేత్రంతోపాటు మండలంలోని బుక్కాపురం, బోయిలకుంట్లమెట్ట సమీపంలోని అవధూత కాశిరెడ్డినాయన, సదానందాశ్రమాల్లో దత్తజయంతి వేడుకలు చేశారు.

నెట్‌వర్క్ సమస్య పరిష్కరించాలి

కేంద్రమంత్రి పెమ్మసానికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ శబరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి, బేతంచర్ల, డోన్ మండలాల్లోని వేలాది కుటుంబాలు ఎదుర్కొంటున్న మొబైల్ నెట్‌వర్క్ సమస్యలకు పరిష్కారం చూపాలని ఎంపీ డా.బైరెడ్డి శబరి కోరారు. ఈ విషయమై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్‌ను గురువారం దిల్లీలో ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మేరీ మార్గరేట్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో ఐదునెలల కాలానికి హిందీ, తెలుగు, ఉర్దూ సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మంత్రిని కలిసిన మెప్మా సీఎంఎం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి ఫరూక్‌ను మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి మెప్మా ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు, పేదరిక నిర్మూలనకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

'ముఖ్యమంత్రికి రుణపడిన దివ్యాంగులు'

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఇంద్రధనస్సు పథకాలు ప్రకటించిన ముఖ్యమంత్రికి దివ్యాంగులు రుణపడి ఉంటారని రాయలసీమ దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు అన్నమయ్యగారి బాలసుబ్బయ్య తెలిపారు. గురువారం ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

● నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

చంద్రబాబునాయుడి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రాయలసీమ దివ్యాంగుల సంఘం సభ్యులు

ఆల్ ఇండియా క్రీడా పోటీలకు శాంతిరాం విద్యార్థులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా క్రీడా పోటీలకు శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గురువారం కళాశాలలో అభినందించారు. ఈనెల 2వ తేదీన కళాశాలలో జేఎన్‌టీయూఏ బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారన్నారు. కళాశాలలో చదువుతున్న ఉదయ్‌కిరణ్, శ్రీవాణహ, శీలత, జతిన్ ప్రతిభ కనపరిచి ఎంపికయ్యారని వివరించారు.

అడుగడుగునా గుంతలు.. అధ్వానంగా దారులు

★ నందికొట్కూరులో ప్రయాణికుల పాట్లు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నందికొట్కూరు నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. గత ఐదేళ్లుగా మరమ్మతులు, అభివృద్ధి లేక అడుగడుగునా గుంతలతో ప్రమాదకరంగా తయారయ్యాయి. వీటిని బాగు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. పూర్తిస్థాయిలో పనులు జరగడం లేదు. గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపట్టి, ప్రారంభంలో నామమాత్రంగా కొన్ని దారులు పూడ్చి వదిలేశారు. ప్రయాణికులు గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిని బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొత్తపల్లి మండలంలోని ఎం.లింగాపురం నుంచి పాములపాడు వెళ్లే దారిలో తేలిన కంకర

ఎక్కడెక్కడ ఎలాగంటే..

● పాములపాడు మండల కేంద్రం నుంచి కొత్తపల్లి మండలంలోని ఎం.లింగాపురానికి వెళ్లే దారి కంకర తేలడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చెలిమిల్ల, పాములపాడు మధ్య జాతీయ రహదారి నిర్మాణం కోసం భారీ వాహనాలు తిరగడంతో కంకర తేలి గుంతలమయంగా మారింది. కొత్తమాడుగుల సమీపంలో మలుపు వద్ద తారు కుంగి గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిపై నిత్యం పాములపాడు మండలంలోని లింగాల, చెలిమిల్ల, ఇస్కాల గ్రామాలతోపాటు కొత్తపల్లి మండలంలోని ఎం.లింగాపురానికి వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి.

● పాములపాడు మండలంలోని మిట్టకందాల గ్రామంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారి, నిత్యం మురుగు పారుతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై వాడాల, మద్దూరు గ్రామాల ప్రజలు పాములపాడు మండల కేంద్రానికి, ఆత్మకూరు పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు.

● పాములపాడు మండలంలోని కృష్ణారావుపేట నుంచి కొత్తసిద్ధేశ్వరం వెళ్లేదారి కంకర తేలి గుంతలమయంగా మారింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు నుంచి పోతులపాడు, చాబోలు గ్రామాలకు పోయే రహదారి అధ్వానంగా మారింది. పోతిరెడ్డిపాడు విస్తరణ పనుల్లో భాగంగా భారీ వాహనాలు తిరగడంతో బీటీ రోడ్డు, మట్టిరోడ్డుగా మారింది. దీంతో ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమైనా రహదారులు బాగు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

● కొత్తపల్లి మండలంలోని పెద్దగుమ్మడాపురం వెళ్లే దారికి ఏళ్ల తరబడి మరమ్మతులు చేపట్టకపోవడంతో గుంతలమయంగా మారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు కోరారు. నంద్యాల పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్‌ను కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

విద్యాసాగర్‌కు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

నంద్యాల గాంధీచౌక్ : రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ సభ్యుడు సాంబశివుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు కోరారు. నంద్యాల పట్టణంలోని ప్రవేటు ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఎన్జీవో సంఘం ఛైర్మన్ కె.ఆలపర్తి విద్యాసాగర్‌ను జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం నాయకులు సన్మానించారు.

హుండీ చోరీ కేసులో నిందితుడికి రిమాండ్

గడివేముల, న్యూస్‌టుడే: గడివేములలోని కొత్త పెద్దమ్మ ఆలయంలో చోరీ చేసిన కేసులో నిందితుడిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం బోలుపల్లె గ్రామానికి చెందిన గువ్వల సాయిరాంను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుడు సెప్టెంబర్ 9న గడివేములలోని కొత్త పెద్దమ్మ ఆలయంలో చోరీ చేసి హుండీని ఎత్తుకుపోయినట్లు చెప్పారు. రూ.48,257 నగదు, 520 గ్రాముల వెండి, ఒక బొలెరో వాహనం, చరవాణి స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండుకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌పై హత్యాయత్నం కేసు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల మండలం కొత్తపల్లె ఎంపీటీసీ సభ్యుడు హరినాథ్‌రెడ్డిపై జరిగిన దాడిలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డితోపాటు మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య గురువారం తెలిపారు. కొత్తపల్లె సమీపంలో పొలానికి వెళ్లి వస్తున్న హరినాథ్‌రెడ్డిపై కొందరు మాస్కులు ధరించి దాడి చేశారు. బాధితుడి భార్య కమల ఫిర్యాదు మేరకు తాతిరెడ్డి తులసిరెడ్డి, తాతిరెడ్డి నాగేశ్వరరెడ్డి, రాజేష్‌తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ పార్టీ శ్రేణులకు సూచించారు. మండలంలోని రాచర్ల గ్రామంలో కంబగిరి స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీరాములు, కృష్ణ రాజు, కంబగిరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవనాల అభివృద్ధికి కృషి
డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉద్యానవనాలను ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. గురువారం కేవీఎస్ కాలనీలోని ఉద్యానవనాన్ని ఆయన కౌన్సిల్ సభ్యులతో కలిసి పరిశీలించారు. పార్కులో శుభ్రత, నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఏపీఐఐసీకి భూముల కేటాయింపు
ప్యాపిలి, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని మాధవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని 691, 692 సర్వే నంబర్లలో 4.96 ఎకరాల విస్తీర్ణంలో భూమిని ప్రభుత్వం ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు కేటాయిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూమిలో క్రషింగ్ పల్వరైజ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు భూబదిలీ చేసింది.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ?: పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. టీబీ రోడ్డు, మెయిన్ బజారులో వాహనాల రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - **బండారు శ్రీనివాసులు, ఆళ్లగడ్డ.**
✔: కూడళ్లలో పోలీసులను విధుల్లో ఉంచుతాం.
- **యుగంధర్, సీఐ, ఆళ్లగడ్డ పట్టణం.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్లలోని నాయీబ్రాహ్మణ కాలనీలో నిలిచిన మురుగును తొలగించాలి. - **ప్రసాదు.**
✔: పారిశుద్ధ్య కార్మికులతో మురుగు తొలగిస్తాం.
- **సాలమ్మ, సర్పంచి, శిరివెళ్ల.**

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామంలో ప్రధాన రహదారి మడుగుతో నిండుతోంది. - **మాబాషా, ఓబులంపల్లె.**
✔: కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే నిర్మిస్తాం. - **అశ్విన్, ఈవోపీఆర్డీ.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే:?: ఫతేనగర్‌లో వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయి. - **లక్ష్మమ్మ, ఫతేనగర్**
✔: గ్రామంలోని సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. - **నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.**
?: పసుపల గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉంది. **-చందు, పసుపల.**
✔: స్తంభాన్ని సరిచేస్తాం. **-శ్రీనివాసులు, ఏఈ, బనగానపల్లి.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: కొత్త ఇందిరానగర్‌లోని పలు వీధుల్లో కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - **లక్ష్మన్న, కొత్త ఇందిరానగర్.**
✔: సిబ్బందితో వ్యర్థాలను తొలగిస్తాం.
?: శ్రీనివాసనగర్‌లో ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లకంపలు పెరిగిపోయాయి. - **లక్ష్మీ, శ్రీనివాసనగర్.**
✔: ముళ్లకంపను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
(పై రెండు సమస్యలకు శానిటరీ ఇన్‌ఛార్జి అధికారి సునీల్ సమాధానాలు ఇచ్చారు.)

ప్రమాదాల నివారణకు ఆదేశాలు

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

ఆర్‌ఎస్ రంగాపురం(బేతంచెర్ల),న్యూస్‌టుడే: మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురంలో జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆర్‌ఎస్ రంగాపురం గ్రామస్థులు గురువారం సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు ఆదేశించారు.

వేడుకలకు ఏర్పాట్లు పూర్తి
సంజామల, న్యూస్‌టుడే: మండలంలోని ఆల్వకొండ పరిధిలోని కాశీనాయన ఆశ్రమంలో శనివారం జరుగనున్న ఆరాధన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొననున్నట్లు మండల తెదేపా నాయకులు ఎం.మద్దిలేటిరెడ్డి, ముక్కమల్ల తెదేపా నాయకులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి వృషభాల బండలాగుడు పోటీలను మంత్రి ప్రారంభిస్తారన్నారు.

అభివృద్ధి పనులపై మంత్రి దృష్టి
కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో కాలనీల అభివృద్ధిపై రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఇన్‌ఛార్జి ఈవో (డిప్యూటీ ఎంపీడీవో) ప్రకాష్‌నాయుడు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'వాక్ విత్ ఈవో' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కోవెలకుంట్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్ఎం కాంపౌండ్, అంకాలమ్మ గుడి వీధి, కానాల అంకిరెడ్డి కాలనీల్లో ఈవో పర్యటించి కాలనీల్లోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు ఈవో దృష్టికి తెచ్చిన సమస్యలు కొన్ని ఇలా..

?: ఎల్ఎం కాంపౌండ్ కాలనీలో ఆర్అండ్‌బీ రహదారి పక్కనే ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేస్తున్నారు. చెత్తకుండీలు ఏర్పాటు చేయాలి.
– మద్దమ్మ, ఎల్ఎం కాంపౌండ్.

?: ఎల్ఎం కాంపౌండ్ కాలనీలో సామూహిక మరుగుదొడ్డి పక్కన చెట్లు పెరిగాయి.
– అచ్చమ్మ, ఎల్ఎం కాంపౌండ్.

?: జమ్మలమడుగు మలుపు నుంచి అంకాలమ్మ గుడి వైపు వెళ్లే మార్గంలో మురుగు కాల్వ అధ్వానంగా మారింది.
– వెంకటేశ్వర్లు, కాలనీవాసి.

మహిళలతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఈవో ప్రకాష్‌నాయుడు

?: ఎల్ఎం కాంపౌండ్ కాలనీలో విద్యుత్తు స్తంభంపై కరెంటు తీగల నుంచి తరచూ నిప్పు రవ్వలు ఎగిసిపడుతున్నాయి.
–కమలావతి, ఎల్ఎం కాంపౌండ్.

?: జమ్మలమడుగు మలుపు నుంచి అంకాలమ్మ గుడి వరకు ఉన్న కాల్వలు శుభ్రంగా చేయకపోవడంతో మురుగు నిలుస్తోంది. –కీర్తన, అంకాలమ్మ వీధి.

త్వరలో పూర్తి చేస్తాం
– ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో
కోవెలకుంట్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఇప్పటికే పలు కాలనీల్లో పర్యటించి స్థానిక సమస్యలను పరిష్కరించారు. సాయినగర్, ఇందిరానగర్, ఎస్ఎల్వీ టాకీసు వెనకాల వీధి, సంతపేట, ఇందిరమ్మ కాలనీల్లో సమస్యలను గుర్తించి సీసీ రోడ్లు, మురుగు కాల్వల పనులు చేయిస్తున్నారు. గాంధీనగర్‌లో అవుకు జలాశయం నుంచి నీటిని అందించేందుకు పైపులైను పనులు జరుగుతున్నాయి. వెలగటూరు రోడ్డులో మురుగుకాల్వ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు. స్వామినగర్ కాలనీలో మురుగుకాల్వలు, సీసీ రోడ్లకు రూ.కోటి నిధులతో పనులకు చర్యలు తీసుకున్నాం. త్వరలోనే ప్రాధాన్యతా క్రమంలో పనులు ప్రారంభించనున్నాం. మురుగుకాల్వల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయిస్తాం. విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లి కరెంటు సమస్య పరిష్కరిస్తాం. చెత్తకుండీలు ఏర్పాటు చేస్తాం.

అధ్వాన దారి.. అవస్థలే మరి

డోన్ పట్టణంలోని డేవిడ్ నగర్‌లో నీటి పైపులైన్ల కోసం సీసీ రహదారిని తవ్వడంతో చాలా అధ్వాన స్థితికి చేరింది. ముందే ఇరుకైన దారిని తవ్వి నీటి గొట్టాలు వేసి.. వాటిని పూర్తిస్థాయిలో పూడ్చకుండా వదిలేయడంతో గుంతలు ఏర్పడి మురుగు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దారిలో వెళ్లే జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు గానీ, సిబ్బంది గానీ పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. చర్యలు తీసుకోవాలని పుర జనులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

గుంతలు పడి.. చిత్తడిగా మారి

ఆళ్లగడ్డ మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో సర్వాయిపల్లె వెళ్లే రహదారి గుంతలు పడి అధ్వానంగా మారింది. చినుకు పడితే మడుగుతో నిండుతోంది. వాన నీరు పారేందుకు మార్గం లేకపోవడంతో రోడ్డుపై నిల్వ ఉండి సమస్య ఏర్పడుతోంది. నిత్యం అధిక సంఖ్యలో వాహనదారులు ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. మడుగు రోడ్డు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

రవ్వంత చర్యలు కరవే!
బనగానపల్లి పట్టణ శివారులోని రవ్వలకొండ క్షేత్రానికి వెళ్లే దారితో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. పట్టణ శివారు నుంచి క్షేత్రం వరకు మట్టిదారే ఉండటంతో దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం రచించిన క్షేత్రం కావడంతో పెద్దసంఖ్యలో యాత్రికులు తరలి వస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు దారిపై దృష్టి సారించి కొత్త రహదారి నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సిబ్బందితో మాట్లాడుతున్న డా.వెంకటరమణ

డోన్, న్యూస్‌టుడే: పేదలకు వైద్యం అందించాల్సిన వైద్యులే ఆసుపత్రికి రాకపోవడంపై డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం డోన్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాలతో పాటు, చిన్నమల్కాపురం పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో ఇద్దరు వైద్యులు, ఫార్మసిస్టు అందుబాటులో లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.వెంకటరమణ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది హాజరుకాని వారికి తాఖీదులు జారీచేశామని, సిబ్బంది ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి
ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పీఎంఏవై అర్బన్ 2.0 కింద గృహ నిర్మాణ అనుమతులు పొందిన వారు త్వరగా నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని హౌసింగ్ పీడీ హరిగోపాల్ అన్నారు. గురువారం ఆయన పట్టణ పరిధిలో పి.చింతకుంట, పాలసాగరంలో పర్యటించి, లబ్ధిదారులకు గృహ నిర్మాణాల అనుమతి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇంటి నిర్మాణాలకు రూ.2.50 లక్షలు ఇవ్వనున్నామన్నారు. నిబంధనల మేరకు నిర్మాణాలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈ విజయ్‌బాబు, ఏఈ చిన్నకొండయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, సచివాలయ కార్యదర్శులు యశ్వంత్, ఐలియాస్ పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి అనుమతి పత్రం ఇస్తున్న పీడీ హరిగోపాల్

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.లలిత

బనగానపల్లి, న్యూస్‌టుడే: నైపుణ్యంతోనే యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లలిత పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బేసిక్ ఎలక్ట్రానిక్స్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ఇందుకోసం వివిధ కోర్సులు అధ్యయనం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో వివిధ కోర్సులను కళాశాలలో ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. అధ్యాపకులు ఉమామహేశ్వరరెడ్డి, మహమ్మద్ గౌసు, ఫాతిమాబి, మాధవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం
గోవిందపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను అలవరచుకోవాలని శిరివెళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి ముఖేష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు వైద్యపరీక్షలను నిర్వహించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో రైతులకు నకిలీ మందులను విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఏవో సుధాకర్ హెచ్చరించారు. శిరివెళ్ల, గోవిందపల్లె గ్రామాల్లోని పలు పురుగు, ఎరువుమందుల దుకాణాలను ఏవో గురువారం తనిఖీలు చేశారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: ఆలయాల పరిరక్షణ, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ధార్మిక సంస్థ అధ్యక్షులు గౌరు ఉస్సేన్‌రెడ్డి పేర్కొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని న్యూఎస్సీ కాలనీకి చెందిన బాలఓబులేసు(32) ఈనెల 2వ తేదీన ద్విచక్రవాహనంలో వెళ్తూ ముత్యాలపాడు వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని చాకరాజువేముల గ్రామంలో వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: తహసీల్దారు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్సు కార్యక్రమం నిర్వహించగా స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని కలుగొట్ల, ఎం.ఉప్పులూరు గ్రామాల మధ్య గురువారం లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ శ్రీనివాసులు సురక్షితంగా బయటపడ్డాడు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: కుష్ఠువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వైద్యాధికారిణి డా.తేజస్విని పేర్కొన్నారు. పట్టణంలోని పీహెచ్‌సీని గురువారం ఆమె సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

డోన్, న్యూస్‌టుడే: వాల్మీకుల చిరకాల వాంఛ అయిన ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పార్లమెంటులో తన గళంతో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం గొప్ప విషయం అని వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు వలసలరామకృష్ణ, టి.శ్రీనివాసులు అన్నారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపల్ సంగీతకుమారి పేర్కొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే మెగా పీటీఎం సమావేశానికి జిల్లా కలెక్టరు శుక్రవారం హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఏపీసీ నిత్యానందరాజు, జీసీడీవో సువర్చల గురువారం పరిశీలించారు.

ఆరాధన ఉత్సవం.. భక్తుల తన్మయత్వం
రుద్రవరం, సంజామల, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: రుద్రవరం గ్రామ శివారులోని గుట్టకొండ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో కాశీనాయన ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే సంజామల మండలంలోని రెడ్డిపల్లె, కోవెలకుంట్ల మండలం కలుగొట్ల కాశీనాయన ఆశ్రమాల్లో ఆరాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని శివాలయంలో గురువారం వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీదేవి, భూదేవి సహిత స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించి ఆశీర్వాదాలు పొందారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. రాత్రి స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

డోన్, బేతంచెర్ల, న్యూస్‌టుడే: గాంధీనగర్‌లోని విజయ కనక దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో గురువారం భవానీ మాలధారణ భక్తులు మహా దీపోత్సవంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేతంచెర్ల పట్టణంలో దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో భవాని మాలధారుల ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు. గురుస్వాములు సూరిబాబు, టైలర్ రాముడు ఆధ్వర్యంలో పూజలు, అగ్నిగుండం ఏర్పాటు చేశారు.

ఆళ్లగడ్డ: గ్రామోత్సవంలో ఉత్సవ మూర్తులు

సంజామల: వేడుకల్లో పాల్గొన్న భక్తులు

కలుగొట్లలో ఆశ్రమానికి తరలి వస్తున్న భక్తులు

రుద్రవరం: కుంకుమార్చన చేస్తున్న దంపతులు

కోవెలకుంట్ల: కోలాటం తిలకిస్తున్న గ్రామస్థులు

దివ్యరూపం.. గురుతత్వం
గ్రామాలు, పట్టణాల్లో గురువారం దత్త జయంతిని పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి, సాయిబాబా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

ఆళ్లగడ్డ మండలం ఎస్.లింగందిన్నె గ్రామంలో..

డోన్: సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బేతంచెర్ల: సాయిబాబా పూజల్లో పాల్గొన్న భక్తులు

సేవలతోనే సమాజంలో గుర్తింపు

పారిశుద్ధ్య కార్మికులతో రోటరీ క్లబ్ సభ్యులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి చేసిన సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం బేతంచెర్ల రోటరీక్లబ్ కమ్యూనిటీ హాలులో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, రాజేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 74 మంది పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ జాకెట్లు, మాస్కులు, చేతి తొడుగులను అందజేశారు. నిరుపేద బీటెక్ విద్యార్థి శివకుమార్ చదువు కోసం రూ.25 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండా గోపాల్, సత్తార్‌హాజీ, సువర్ణలక్ష్మి, విజయనాగరాజు, వీరారెడ్డి పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: సమాజసేవలో రోటరీక్లబ్ ముందు ఉంటుందని రోటరీ జిల్లా గవర్నర్ రాఘవేంద్ర అన్నారు. గురువారం డోన్ రోటరీ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోన్‌లో రోటరీ క్లబ్‌ద్వారా ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సత్తార్, జింకలకృష్ణ, బలరాముడు, శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అమర గాయకుడు.. ఘంటసాల
ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని ఆళ్లగడ్డలో ఘనంగా నిర్వహించారు. టీబీ రోడ్డులో జరిగిన కార్యక్రమంలో లలిత కళాసమితి కళాకారులు ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంత రామసుబ్బారెడ్డి, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న పుర జనులు

పాఠశాలకు నేడు మంత్రి రాక
అవుకు, న్యూస్‌టుడే: అవుకు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎం(పేరెంట్స్, టీచర్స్ మీటింగ్) కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరు కానున్నారని ఎంఈవో శ్రీధర్‌రావు తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారని, చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

చిన్నమల్కాపురంలో భారీ కొండచిలువ
చిన్నమల్కాపురం(డోన్), న్యూస్‌టుడే: మండలంలోని చిన్నమల్కాపురం గ్రామంలోని సుంకులమ్మ ఆలయం సమీపంలోని 15 అడుగుల కొండచిలువ కలకలం రేపింది. సమాచారం అందుకున్న అటవీ అధికారులు రవీందర్‌నాయక్, పురుషోత్తం, సిబ్బంది అక్కడికి చేరుకుని కొండచిలువను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలారు.

కొండ చిలువను పట్టుకుని తరలిస్తున్న సిబ్బంది

పది ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
అవుకు, న్యూస్‌టుడే: ప్రస్తుత పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యమని, ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు డీఈవో జనార్దన్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన అవుకులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా వివరించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు.

ఐదు నాపరాళ్ల లారీల సీజ్
బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల పట్టణ పరిధిలో సరైన దస్త్రాలు, వేబిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తుండటంతో మైన్స్ అండ్ విజిలెన్స్ అధికారులు ఐదు నాపరాళ్ల లారీలను పట్టుకుని సీజ్ చేశారు. గురువారం పోలీసులు సీనరేజ్ కలెక్షన్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నాపరాళ్ల రవాణా చేస్తున్న లారీలను స్వాధీనం చేసుకున్నట్లు మైన్స్ విజిలెన్స్ అధికారులు సాంబశివారెడ్డి, దిలీప్‌కుమార్ తెలిపారు.

నామినేషన్ ప్రక్రియ వాయిదా
చిన్నవంగలి(చాగలమర్రి), న్యూస్‌టుడే: చాగలమర్రి మండలంలోని చిన్నవంగలి గ్రామంలో పాల సంఘంలో ఏర్పడ్డ నాలుగు డైరెక్టర్ల ఖాళీలకు గురువారం నామినేషన్ ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే ఉదయం నుంచి నిర్ణీత సమయం మధ్యాహ్నం వరకు సంబంధిత అధికారి రాకపోవడంతో నామినేషన్ నిర్వహించలేదు. దీంతో నామినేషన్ ప్రక్రియ వాయిదా పడింది. గతంలోనూ సంఘానికి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ వాయిదా పడిన విషయం తెలిసిందే.

నిర్వహణ మరచి.. అధ్వానంగా మార్చి
■ వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ దారులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఇటీవల భారీ వర్షాలకు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ఓవైపు పంటలు నీట మునిగి రైతులు నష్టపోయారు. మరో వైపు గ్రామీణ రహదారులన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. గ్రామీణ రహదారులు కంకరతేలి, పెద్దపెద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. ఎక్కడికక్కడ రహదారులు తారు లేచి, గుంతలు పడ్డాయి. దీంతో ప్రజలు ప్రయాణాలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులైనా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్న వాహనదారులు
☆ చాగలమర్రి మండలంలోని నేలంపాడు-గొట్లూరు గ్రామానికి వెళ్లే దారి వానకు దెబ్బతింది. చాగలమర్రి- జ్ఞానాపురం గ్రామానికి వెళ్లే తారు రోడ్డు శిథిలమై గోతులు పడ్డాయి. చాగలమర్రి- కలుగొట్లపల్లెకు వెళ్లే రహదారి గుంతలు పడ్డాయి. గొడిగనూరు- డి.కొత్తపల్లె, డి.వనిపెంట గ్రామాలకు వెళ్లే దారి ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. చాగలమర్రి- చిన్నవంగలి, మద్దూరు- బ్రాహ్మణపల్లె మార్గాలు రాళ్లు తేలడంతో వాహనదారులు ఇక్కట్లపాలవుతున్నారు.

రాళ్లు తేలిన నేలంపాడు– గొట్లూరు రహదారి

☆ కోవెలకుంట్ల మండలంలోని వల్లంపాడు- లింగాల గ్రామానికి వెళ్లే రహదారి వర్షాలకు తారు లేచి అస్తవ్యస్తంగా మారింది. కోవెలకుంట్ల- ముదిగేడుకు వెళ్లే మార్గం కంకరతేలి ప్రమాదకరంగా మారింది. అలాగే కోవెలకుంట్ల- సౌదరదిన్నెకు వెళ్లే దారిలో కుందూ బ్రెయిన్స్ సమీపంలో పెద్దగోతి ఏర్పడింది.

కూటమి ప్రభుత్వం పైనే ఆశలు
☆ శిరివెళ్ల- రుద్రవరం వెళ్లే రహదారి తుపాను దెబ్బకు ఛిద్రమైంది. శిరివెళ్ల- వీరారెడ్డిపల్లె, కోటపాడు మీదుగా యాళ్లూరుకు వెళ్లే మార్గం శిథిలమైంది.

☆ ఆళ్లగడ్డ మండలంలోని బాచాపురం మెట్ట నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి ప్రయాణానికి అనువుగా లేకుండా పోయింది. ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం వెళ్లే దారి బాచేపల్లె తండా వద్ద పెద్ద గుంత ఏర్పడింది.

☆ రుద్రవరం మండలంలో పేరూరు- నాగిరెడ్డిపల్లె, గుర్రప్పమాన్ల- చందలూరు రహదార్లు వర్షాలకు అధ్వానంగా మారాయి. రుద్రవరం- నర్సాపురం వెళ్లే రహదారి దెబ్బతిని ప్రమాదకరంగా మారింది.

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. – కొండారెడ్డి, పీఆర్ ఏఈ, చాగలమర్రి.
జ్ఞానాపురం, కొత్తపల్లె, డి.వనిపెంట, కలుగొట్లపల్లె, బ్రాహ్మణపల్లె, మద్దూరు తదితర గ్రామాల రహదారుల మరమ్మతులు, నూతన రహదారుల నిర్మాణాల కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం. చాగలమర్రి మండలంలో వర్షాలకు దెబ్బతిన్న రహదారులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాం.

(c) eenadu

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..! ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు *'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'* నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో డిసెంబరు 11వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : డిసెంబరు 7**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

వైభవంగా శిడిమాను ఉత్సవం

గురజాల, న్యూస్‌టుడే: గురజాల పాతపాటమ్మ తిరునాళ్లకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే శిడిమాను ఊరేగింపు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత శిడిమానుకు పూజలు నిర్వహించారు. అమ్మవారి గుడి చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణలు చేసిన అనంతరం ప్రధాన వీధిలో ఊరేగించారు. ఆచారవంతులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ దుర్గేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈవో పూర్ణచంద్రరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ సుబ్బారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాత్రి నిర్వహించిన పాటకచేరీలు, కోలాటం, పౌరాణిక ప్రదర్శనలు అలరించాయి. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు.

గురజాల వీధుల్లో ఊరేగుతున్న శిడిమాను

ఒకటే చెట్టు.. రెండుగా కనికట్టు!

మాచర్ల మండలం విజయపురిసౌత్ సమీపాన కృష్ణా నది మధ్యలోని నాగార్జునకొండలో చారిత్రక కట్టడాలు, మ్యూజియంతోపాటు అక్కడి వృక్షాలు పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఇక్కడి గుట్టలపై పెరిగిన గుల్‌మెహర్, నేరేడు చెట్లు కింద పచ్చగా గుబురుగా నీడనిస్తూ.. పైనున్న కొమ్మలు ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఒకే చెట్టు రెండుగా కనిపిస్తుండటంతో సెల్ఫీలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపుతున్నారు. భూమిలో నీటి లభ్యత, నేల స్వభావాన్ని బట్టి ఇలా మారుతుందని, ఈ ప్రక్రియను క్రౌన్‌డైబ్యాక్ అంటారని వృక్ష శాస్త్ర అధ్యాపకుడు వేణుమాధవ్ తెలిపారు.

- ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, విజయపురిసౌత్

సౌర కంచె.. పంటకు రక్ష

జంతువుల నుంచి పంటను రక్షించుకోవడానికి కొంత మంది రైతులు పొలాల చుట్టూ తీగలు ఏర్పాటు చేసి నేరుగా విద్యుత్తు సరఫరా ఇస్తున్నారు. దీంతో మనుషులూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సౌర కంచెలు అందుబాటులోకి వచ్చాయి. జంతువులు తాకగానే అలారం మోగడంతో పాటు వాటికి స్వల్ప మోతాదులో షాక్ తగిలి దూరంగా పరుగు తీస్తాయి. మనుషులకు హాని జరగదు. దాచేపల్లి మండలం గామాలపాడులో రైతు పొలంలో కూరగాయాల తోటలో ఏర్పాటు చేసిన సౌర కంచె ఇది. **- న్యూస్‌టుడే, దాచేపల్లి**

13న జాతీయ లోక్‌అదాలత్

నరసరావుపేట లీగల్: జాతీయ లోక్‌అదాలత్ ఈ నెల 13న నిర్వహించనున్నామని, దాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి మధుస్వామి అన్నారు. నరసరావుపేటలోని కోర్టు ఆవరణలో గురువారం పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సివిల్, క్రిమినల్ తదితర కేసులు రాజీ మార్గంలో ఎక్కువ సంఖ్యలో పరిష్కారమయ్యేలా పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. న్యాయాధికారులు ఆశీర్వాదంపాల్, ఎ.సలోమి, ఎం.గాయత్రి, న్యాయవాద సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాన్పులకు రావొద్దు.. కారణాలు అడగొద్దు

▶ గత నెల 25న డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆసుపత్రుల జిల్లా అధికారి ప్రసూన సత్తెనపల్లి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఓపీ, ఐపీ వద్ద రోగులు గుంపులుగా ఉండటం, విధుల్లో వైద్యులు నిర్లక్ష్యంగా ఉండటాన్ని గుర్తించి హెచ్చరికలు చేశారు. పద్ధతి మార్చుకోవాలని చెప్పినా ఏ మాత్రం మార్పు రాలేదు.

▶ ఈ నెల 2వ తేదీన బెల్లంకొండ నుంచి ప్రసవానికి వచ్చిన గర్భిణితోపాటు ఆమె కుటుంబీకుల పట్ల ఆసుపత్రి గైనకాలజిస్టు, సిబ్బంది వ్యవహరించిన తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు ఉంటాయని, ఆర్థిక భారం లేకుండా సేవలు పొందవచ్చని గర్భిణులు భావిస్తుంటే.. ఇక్కడికి రావద్దు.. బయట చూపించుకోండి అనేలా కొందరి ప్రవర్తన చర్చనీయాంశమైంది.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ప్రాంతీయ వైద్యశాలలో తీరిది

సత్తెనపల్లి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సేవలు మసకబారుతున్నాయి. గతంలో అయిదుగురు వైద్యులు, తక్కువ మంది సిబ్బంది ఉన్నా ఓపీ 450 నుంచి 550 వరకు ఉండేది. 50 మంచాలకు అనుమతి ఉన్నప్పుడే 90 నుంచి 110 మంది ఇన్‌పేషెంట్లుగా సేవలు పొందారు. ఇప్పుడు 25 మంది వైద్యులు, అందరూ కలిపి 80కి పైబడి సిబ్బంది ఉన్నా ఓపీ దారుణంగా పడిపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఇటీవలే ముఖ్య నాయకులకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించారు. వారు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తుండగానే ఎన్నో లోపాలు బయటపడుతూనే ఉన్నాయి.

ప్రసూతి విభాగంలో మహిళలు

● స్థానిక ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలు కల్పించాయి. తల్లీబిడ్డలకు 24 గంటలు సేవలందించే సీమాంక్ కేంద్రం, నవజాత శిశువుల సంరక్షణ విభాగం, రక్తనిధి కేంద్రం అందుబాటులో ఉన్నాయి. అయినా ప్రసూతి సేవలకు గుంటూరు లేదా ప్రైవేటుకు పంపిస్తున్నారు.

● ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ప్రభుత్వం చెబుతుంటే, కొందరు వైద్యులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఓపీ, ఐపీ, అత్యవసర సేవల విభాగాల్లో నిర్లక్ష్యం నెలకొంది. పారామెడికల్, నర్సింగ్ విద్యార్థులతో సేవలు చేయిస్తూ ఉద్యోగ విధుల్ని విస్మరిస్తున్నారు.

సేవల్లో లోపాల్ని గుర్తించాం

ఈనాడు కథనానికి స్పందన

సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఈ నెల 2న జరిగిన ఘటన దురదృష్టకరమని, మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని డీసీహెచ్‌ఎస్ ప్రసూన అన్నారు. ఆసుపత్రికి ప్రసవానికి వచ్చిన బెల్లంకొండకు చెందిన గర్భిణి షేక్ అస్మా, కుటుంబీకుల పట్ల గైనకాలజిస్టు అరుణ ప్రవర్తించిన తీరుపై 'వైద్యులకు సంబంధం లేదని రాసిస్తే ఆపరేషన్ చేస్తా' శీర్షికన 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి డీసీహెచ్‌ఎస్ స్పందించారు. ఆసుపత్రిలో విచారించారు. కొన్ని తప్పిదాలు గుర్తించామని ఆమె తెలిపారు.

సరిహద్దు దాటని బస్సు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే దాచేపల్లి

ప్రయాణికులకు అవస్థలు

మహిళలకు ఉచిత ప్రయాణం కొత్త సమస్య తీసుకొచ్చింది. పల్లెవెలుగు సర్వీసులు జిల్లా సరిహద్దు వరకే నడుస్తున్నందున ఇబ్బంది ఎదురవుతోంది. జిల్లాకు సరిహద్దున తెలంగాణ ఉంది. అక్కడి పల్లె వెలుగు సర్వీసులు మన రాష్ట్రంలోకి యథావిధిగా వస్తుండగా.. మన బస్సులు అటువైపు వెళ్లడం లేదు. ఈ కారణంగా ప్రయాణికులు మన బస్సుల్లో ఎక్కడం లేదు. ఆర్టీసీ ఆదాయం కోల్పోతోంది.

దాచేపల్లి నుంచి నల్గొండ జిల్లా మఠంపల్లికి ఇదివరకు మన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు నడిచేవి. తెలంగాణ సరిహద్దు కావడంతో రెండువైపులా ప్రజలు రాకపోకలు సాగించేవారు. రోజుకు 300 మంది వరకు ప్రయాణాలు చేస్తుంటారు. స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి మఠంపల్లికి వెళ్లాల్సిన సర్వీసుల్ని తంగెడ రేవు వరకే నడుపుతున్నారు. మఠంపల్లి వెళ్లాల్సిన వారు ఆటోల్ని ఆశ్రయించాల్సి వస్తోంది. అక్కడ ఆటోలు అందుబాటులో ఉండకపోవడం.. 20 కి.మీ. దూరం ప్రయాణించాల్సి ఉన్నందున ఎందుకొచ్చిన తంటా అని జనం తెలంగాణ బస్సులు ఎక్కుతున్నారు.

భక్తులకు కష్టాలు.. దాచేపల్లి, మఠంపల్లి ప్రజల మధ్య వ్యాపారం, బంధుత్వాల పరంగా సత్సంబంధాలున్నాయి. మఠంపల్లిలో ప్రసిద్ధ నరసింహ క్షేత్రం ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలు ఆలయానికి చేరుకోవాలంటే దాచేపల్లి, తంగెడ మీదుగా వెళ్లాలి. బస్సుల్ని తంగెడ రేవు వరకే నడుపుతుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

■ బస్సులను తంగెడ రేవు వరకు కాకుండా మఠంపల్లి వరకు నడపాలని.. మన సరిహద్దు దాటాక డబ్బులకే టికెట్ కొట్టాలని మహిళలు కోరుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మూడు సర్వీసులుంటాయి. రాత్రి ఆఖరి బస్సు 8 గంటలకు వస్తుంది. ఆ సమయంలో తంగెడ రేవు వద్ద దిగితే తెలంగాణ వైపు వెళ్లడానికి ఆటోలు ఉండటం లేదని ఆవేదన చెందుతున్నారు.

■ ఈ విషయమై పిడుగురాళ్ల డిపో మేనేజర్ వెంకటేశ్వర నాయక్‌ను వివరణ కోరగా.. స్త్రీశక్తి పథకం వచ్చాక పల్లెవెలుగు సర్వీసులను మన రాష్ట్రంలోనే నడపాలని ఆదేశాలు ఉండటంతో అలా చేస్తున్నామని తెలిపారు.

ఇద్దరు వైద్యులు, 10 మంది సిబ్బంది సస్పెన్షన్

గణపవరం పీహెచ్‌సీలో నిర్లక్ష్యంపై చర్యలు

గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇద్దరు వైద్యులతోపాటు పది మంది సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి తెలిపారు. నాదెండ్ల మండలం గణపవరం పీహెచ్‌సీని బుధవారం సాయంత్రం 5.25 గంటల సమయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ ఆకస్మిక తనిఖీ చేశారు. అప్పటికే సిబ్బంది పీహెచ్‌సీకి తాళాలు వేసి వెళ్లిపోయారు. వీరపాండ్యన్ పీహెచ్‌సీ ఫొటోలు, వీడియోలు తీసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి పంపించారు. స్పందించిన ఆయన వైద్యులు కవిత అనసూయదేవి, ఎల్.ప్రసాద్‌నాయక్, ఎంపీహెచ్‌వో కె.శ్రీనివాసరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అంజమ్మ, సీనియర్ అసిస్టెంట్ బి.హనుమంతనాయక్, స్టాఫ్ నర్సులు విజయ, అరుణ, మస్తాన్‌బి, ల్యాబ్ టెక్నీషియన్ అరుణ కుమారి, ఎంపీహెచ్‌ఎస్‌లు ఎస్‌కే రహిమాన్‌బాషా, జానకిదేవి, ఎఫ్ఎంవో పుట్టాలమ్మలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారి స్థానాల్లో డిప్యుటేషన్‌పై చిలకలూరిపేట యూపీహెచ్‌సీ నుంచి వైద్యులు హరిహరన్, సుమియా, సిబ్బంది నాగరాజు, సురేఖ, కృష్ణవేణి, సతీష్, శేషగిరి, విజయకుమారి, బాలకోటేశ్వరిని నియమించారు. విధి నిర్వహణలో వైద్యులు, సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు కఠినంగా ఉంటాయని డీఎంహెచ్‌వో హెచ్చరించారు.

పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి

ఏసీబీ వలలో విద్యుత్తు ఏఈ

కారంపూడి, న్యూస్‌టుడే: ఇనుప పరికరాలు తయారు చేసే దుకాణానికి విద్యుత్తు సర్వీసు, మీటరు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన ఏఈ కోట పెద మస్తాన్‌ను ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం. కారంపూడికి చెందిన షేక్ మస్తాన్ జానీ ఇనుప సామగ్రి దుకాణం ఏర్పాటు చేసి, మూడు నెలలుగా విద్యుత్తు సర్వీసు, మీటరు కోసం ఏఈ చుట్టూ తిరుగుతున్నారు. ఏఈ రూ.25 వేలు డిమాండ్ చేయడంతో విసుగెత్తిన దుకాణదారుడు ఏసీబీని ఆశ్రయించారు. లంచం తీసుకుంటుండగా ఏఈని పట్టుకున్న ఏసీబీ అధికారులు అతని నుంచి రూ.25 వేలు స్వాధీనం చేసుకొన్నారు. ప్రభుత్వ అధికారులు లంచం కోసం ఇబ్బందులు పెడితే 1064లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సీఐలు నాగరాజు, సుబ్బారావు, ఎస్సైలు మన్మథరావు, సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద మస్తాన్, ఏఈ

MARGADARSI CHIT FUND PVT. LTD.

Chit Groups are available at our NARASARAOPET BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT D	40	50,000	20,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr.M.ADISESHA RAO, for futher details.
Mobile No. 8008229506, Landline: 08647-222674, 227161.

పత్రం చెబుతుంది.. విద్యార్థి భవిత!

నేడు మెగా పీటీఎం-3.0లో ప్రోగ్రెస్ కార్డు అందజేత

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వ యాజమాన్య కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు(సమగ్ర ప్రగతి పత్రం) అందించే విధంగా ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి చర్యలు తీసుకుంది. కళాశాలల్లో శుక్రవారం జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం-3.0)లో వీటిని విద్యార్థుల తల్లిదండ్రులకు అందించనున్నారు. పత్రంలోని నాలుగు పేజీల్లో ఆకట్టుకునేలా ముఖ చిత్రం, విద్యార్థి వివరాలు, విద్యా నైపుణ్యం (మార్కులు, హాజరు), సమగ్ర పరిశీలన (అభ్యసన స్థాయి గ్రేడ్లు, నైపుణ్యాలు, ఉద్యోగపరంగా భవిష్యత్తు లక్ష్యం, క్లాస్ ఇన్‌ఛార్జి అభిప్రాయం), తల్లికి వందనం లబ్ధి అందిందా లేదా? అనే వివరాల్ని ప్రిన్సిపల్ సంతకంతో పొందుపర్చారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు కళాశాల నుంచి ఎలాంటి సహకారం అవసరమో తెలుసుకునేలా తల్లిదండ్రుల అభిప్రాయాల్ని నమోదు చేయనున్నారు. ప్రభుత్వ యాజమాన్య కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులందరికి సమగ్ర ప్రగతి పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా ఇంటర్ బోర్డు పర్యవేక్షకాధికారిణి లీలావతి దేవి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.



ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసే సమగ్ర ప్రగతి పత్రం

ఆలయ నిర్మాణానికి రూ.2.20 కోట్లు

రెంటచింతల, న్యూస్‌టుడే : రెంటాల లక్ష్మీ చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణానికి రూ.2.20కోట్లు మంజూరు చేస్తూ దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఉత్తర్వులు జారీచేసినట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1.46కోట్లు కేటాయించగా మ్యాచింగ్ గ్రాంటు ద్వారా రూ.73.33 లక్షల విరాళాలు నెల రోజుల్లో పోగుచేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

6న త్రికోటేశ్వరుడికి ఆరుద్రోత్సవం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండపై మేధాదక్షిణామూర్తి స్వరూప త్రికోటేశ్వరస్వామి ఆరుద్రోత్సవం ఈ నెల 6న నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కార్తిక మాసం తర్వాత వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయంలో వేడుకలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి తర్వాత అత్యంత విశేషమైన రోజుగా ఆరుద్రోత్సవాన్ని పరిగణిస్తారు. ఆ రోజు రాత్రి 12 గంటలకు జ్యోతిదర్శనం ఏర్పాటు చేస్తారు. అనంతరం మహన్యాస పూర్వకంగా మహారుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఆవు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, సుగంధ ద్రవ్యాలు, విభూది, గంధం, కుంకుమ, తైలంతో 11 సార్లు అభిషేకం చేస్తారు. అన్నాభిషేకం నిర్వహిస్తారు. మరుసటి రోజు 7వ తేదీన స్వామికి అభిషేకాలు ఉండవు. ఉదయం గణపతి, రుద్ర, శాంతి, వాస్తు హోమాలు, పూర్ణాహుతి నిర్వహిస్తారు.

దీక్ష విరమణ.. మేధాదక్షిణామూర్తి దీక్ష స్వీకరణతో సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో 40 రోజుల పాటు కఠిన నియమాలతో భక్తులు దీక్షలు ఆచరిస్తారు. దీక్షలు స్వీకరించిన భక్తులు పట్టణంలోని శివాలయం నుంచి పాదయాత్రగా కొండకు చేరుకుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి భక్తులు దీక్షల విరమణకు కొండకు రానున్నారు. దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు పాల్గొంటారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ దాతల సహకారంతో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేసింది.

పవన్ కల్యాణ్ పర్యటన నేడు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం చిలకలూరిపేట రానున్నారు. స్థానిక శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు. విద్యా సంబంధిత కార్యక్రమం కావడంతో తల్లిదండ్రులను మాత్రమే అనుమతిస్తారు. విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు, క్రీడాసామగ్రి అందజేస్తారు. పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు, డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత

పర్యటన సాగనుందిలా.. ఉప ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం 10గంటలకు మంగళగిరి క్యాంప్ కార్యాలయం నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి వస్తారు. 11 గంటలకు శారదా జడ్పీ ఉన్నత పాఠశాలకు చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెగా పీటీఎంలో పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడతారు. అనంతరం బయల్దేరి 2 గంటలకు మంగళగిరి క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. ఉప ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో పాఠశాలను సుందరంగా ముస్తాబు చేశారు.

58,586 కుటుంబాలు ఎక్కడ?

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ఇప్పటికీ పంపిణీ కాని రేషన్ కార్డులు

జిల్లాలో చౌక దుకాణాలు	1,289
మొత్తం స్మార్ట్ రేషన్‌కార్డులు	6,30,347
సచివాలయాల్లో పంపిణీ చేసినవి	2,39,502
రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసినవి	3,32,259
పంపిణీ జరగక మిగిలిపోయినవి	58,586

గత వైకాపా ప్రభుత్వంలో మ్యాపింగ్ పేరిట కుటుంబాలను సృష్టించి రేషన్ కార్డులు ఇబ్బడిముబ్బడిగా తీసుకున్నారు. వాటితో రాయితీ నిత్యావసర సరకుల్ని డీలర్లు పక్కదారి పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన కార్డుల మంజూరుతోపాటు పాతవాటి స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులను ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పంపిణీ చేస్తోంది. గత నెలాఖరుతో కార్డుల పంపిణీకి ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసినా 58,586 కుటుంబాల జాడ లేదు. ఆ కుటుంబాలు ఎక్కడున్నాయని సచివాలయ ఉద్యోగులు, రేషన్ డీలర్లు వెతికినా ఆచూకీ దొరకలేదు. వాటిలో సింహభాగం వైకాపా హయాంలో సృష్టించిన బోగస్ కార్డులుగా అనుమానిస్తున్నారు.



● స్మార్ట్ రేషన్ కార్డు జారీ అయి పంపిణీ జరగని వాటి వివరాలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించనున్నారు. ప్రతి కార్డుకు సంబంధించి ఎందుకు పంపిణీ జరగలేదో రిమార్కు రాయనున్నారు.

● డీలర్ల వద్దనున్న కార్డులన్నింటిని తహసీల్దార్ కార్యాలయాల్లో అప్పగించేలా చర్యలు తీసుకున్నారు. అక్కడ వాటిని భద్రపర్చనున్నారు. అర్హులెవరైనా వస్తే వారికి పర్యవేక్షక అధికారుల అనుమతితో పంపిణీ చేయనున్నారు. జిల్లాలో 91 శాతం మేర స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరిగినట్లు డీఎస్‌వో ప్రసాద్ తెలిపారు.

ప్రారంభోత్సవం మరియు ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ఆహ్వానం!

KIMS FERTILITY™ IVF CENTRE

అత్యాధునిక ఫెర్టిలిటీ & ఐవీఎఫ్ సెంటర్‌ను ఆవిష్కరించడానికి మేము సంతోషిస్తున్నాము.
దంపతుల కోసం ఉన్నత ప్రమాణాల ప్రజ్ఞాన వైద్య సేవలు మరియు హృదయపూర్వక సహాయాన్ని అందిస్తున్నాము.

శుక్రవారం 05 డిసెంబర్ 2025

ప్రారంభోత్సవ సమయం: ఉ. 10:11 ని॥లకు

ముఖ్య అతిథులు | గౌరవ అతిథులు

శ్రీ హరీష్ కుమార్ గుప్తా, IPS, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్ర ప్రదేశ్
శ్రీ పి. వెంకట రమణ, డైరెక్టర్, డిజాస్టర్ రెస్పాన్స్ & ఫైర్ సర్వీసెస్, ఆంధ్ర ప్రదేశ్
శ్రీమతి ఎ. థమీమ్ అంసారియా, IAS, జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా
శ్రీ వకుల్ జిందాల్, IPS, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, గుంటూరు జిల్లా
శ్రీమతి డా. కె. విజయలక్ష్మీ, జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి, గుంటూరు జిల్లా

కిమ్స్ ఫెర్టిలిటీని ఎందుకు ఎంచుకోవాలి?
- ఐ.వి.ఎఫ్, ఐ. సి.ఎస్.ఐ. మరియు ఐ.యు.ఐ. చికిత్సలలో సంతానోత్పత్తి విజయాల శాతం అధికంగా ఉండడం వలన,
- అత్యాధునిక ప్రయోగశాల మౌలిక సదుపాయాలు ఉండడం వలన,
- స్త్రీ, పురుష సంతానోత్పత్తి సమగ్ర నిర్ధారణ వలన
- బహుళ విభాగాల సమన్వయంతో నిర్వహణ ఉండడం వలన,
- అన్ని భాషల రోగులకు అర్థమయ్యే రీతిలో స్పష్టమైన వివరాలు అందించడం వలన,
- సంప్రదింపుల నుండి గర్భధారణ వరకు మరియు ఆపైన మీకు తోడుగా అండగా ఉండడం వలన.

మా వైద్య సదుపాయాలు
మేము ప్రతి జంటకు అనుకూలంగా రూపొందించిన పూర్తి స్థాయి ఫెర్టిలిటీ & రీప్రొడక్టివ్ సేవలను అందిస్తాము:
- ఓవులేషన్ ఇండక్షన్ విత్ ట్రైమ్డ్ ఇంటరాక్షన్ (OITI)
- ఇంట్రాయూటరైన్ ఇన్సెమినేషన్ (IUI)
- ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ (IVF)
- ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ (ICSI)
- పిజిటి-ఎ, పిజిటి-ఎమ్, పీజీటీ-ఎస్ఆర్
- హిస్టరోస్కోపీ
- లాపరోస్కోపీ
- సెమెన్ ఎనాలిసిస్

చిరునామా: యదవల్లివారి వీధి, కొత్తపేట, గుంటూరు
అపాయింట్‌మెంట్ : +91 7009 87 7009 టోల్ ఫ్రీ: 1800 202 7009 www.kimsfertility.com

ఈ వేడుకలో భాగమవ్వండి. తల్లిదండ్రుల కావాలనే ఆశలకు కొత్త ఆరంభం ఇవ్వండి!

(c) eenadu

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

ఆలయంలో ఎమ్మెల్యేలు యరపతినేని, జూలకంటి, కలెక్టర్, ఎస్పీ

రెంటచింతల, న్యూస్‌టుడే: మండికల్లు పోలేరమ్మ తిరునాళ్ల గురువారం ఘనంగా జరిగింది. గురజాల, మాచర్ల ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, గురజాల డీఎస్పీ జగదీష్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వివిధ దేవతామూర్తుల అలంకరణతో కళాకారుల నృత్యాలు, మహిళల కోలాటాలు ఆకట్టుకున్నాయి. శిడిమానును ఎమ్మెల్యే యరపతినేని కొబ్బరి కాయకొట్టి లాంఛనంగా ప్రారంభించారు. తెల్లవారు జాము భక్తుల దర్శనార్థం శిడిమాను, ప్రత్యేకంగా అలంకరించిన రథంలో పోలేరమ్మ దేవతామూర్తి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలాది మంది అన్నదానం జరిగింది. శనివారంతో వేడుకలు ముగుస్తాయని ఆలయ నిర్వాహకుడు సీతారామిరెడ్డి వెల్లడించారు.

పాతపాటమ్మకు

గురజాల, న్యూస్‌టుడే: గురజాల పాతపాటమ్మ తిరునాళ్లను పురస్కరించుకొని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ రవికృష్ణ, ఆర్డీవో మురళీకృష్ణ, డీఎస్పీ జగదీష్, జిల్లా జడ్జి జి.ప్రియ దర్శిని దర్శించుకుని పూజలు చేశారు. దేవాదాయశాఖ ఈవో పూర్ణచంద్రరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ వీరాంజి సుబ్బారావు స్వాగతం పలికారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి బోనాలు సమర్పించారు. అమ్మవారిని బంతిపూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందజేశారు.

మెగా పీటీఎం 3.0కు రూ.38.59 లక్షలు విడుదల

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మెగా పీటీఎం నిర్వహణకు పాఠశాలలకు నిధులు విడుదల చేసినట్లు డీఈవో చంద్రకళ తెలిపారు. జిల్లాలో 1568 పాఠశాలలకు రూ.38.59 లక్షలు పాఠశాలల ఖాతాలకు జమ చేయనున్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు మంజూరు చేశారన్నారు. ఆయా నిధులు ప్రధానోపాధ్యాయులు నిబంధనలకు లోబడి వ్యయం చేయాలని ఆదేశించారు.

విద్యార్థుల సంఖ్య	పాఠశాలలు	మంజూరైన నిధులు
0-30	605	రూ. 900
31-100	556	రూ. 2250
101-250	259	రూ. 4500
251-1000	149	రూ. 6750
1000 దాటితే	4	రూ. 9000

వృద్ధురాలికి స్క్రబ్ టైఫస్ లక్షణాలు

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం

కొమెరపూడి (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాలో కలకలం సృష్టిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలతో సత్తెనపల్లి మండలం కొమెరపూడి విస్సేకానికి చెందిన బత్తుల లూర్దమ్మ ఆసుపత్రిలో చేరింది. ఈమె కొన్ని రోజులుగా జ్వరం, ఒళ్లునొప్పులతో బాధపడుతోంది. సత్తెనపల్లి ఆసుపత్రిలో ఆరోగ్యం కుదుట పడకపోవడంతో గుంటూరు సమగ్ర ఆసుపత్రిలో చేరింది. అక్కడ వ్యాధి లక్షణాలు బహిర్గతమయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఆరోగ్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మహిళకు వ్యాధి సోకిందన్న సమాచారం లేదని పవిడం వైద్యాధికారిణి గౌతమి అన్నారు. లూర్దమ్మ కోలుకుంటోందని సంబంధిత వ్యాధికి గుంటూరులో చికిత్స చేయించుకుంటుందని తెలిపారు.

వంతెన నిర్మాణానికి రూ.2.99 కోట్లు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: నాగార్జునసాగర్ కుడి కాలువపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.99 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నకరికల్లు మండలం కుంకలకుంట గ్రామం వద్ద అద్దంకి బ్రాంచి కెనాల్‌పై వంతెన నిర్మించనున్నారు. త్వరలో పనులు చేపట్టనున్నారు.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Digital Partner: ఈనాడు.net TV Partner: ETV, ETV ఆంధ్రప్రదేశ్ Organised by: ఈనాడు

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరపున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్ క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు, గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా
ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీసు, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు-522 005
వివరాలకు: 7799102585, 8328360034
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో..

జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభం

లింకు కోసం ఎదురుచూస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

గురజాల: గురజాల పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ ఆవరణలో డీడీవో కార్యాలయాన్ని కలెక్టరు కృతికా శుక్లా, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావులు గురువారం ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే, కలెక్టరు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పంచాయతీ, ఉపాధి హామీ, ఎంపీడీవోల వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా డీడీఓ కార్యాలయాల పనితీరు ఉండాలని పవన్ ఆకాంక్షించారు. ఆదిశగా పనితీరు ఉండాలని ఎమ్మెల్యే, కలెక్టరు డీడీవో బబ్రునాయక్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, సాగర్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పులుకూరి కాంతారావు, ఎంపీడీవోలు, గురజాల, మాచర్ల, పిడుగురాళ్ల కమిషనర్లు పాల్గొన్నారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

గురజాల: అధికారులపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 10.30 గంటలకు గురజాలకు వచ్చిన కలెక్టర్ నేరుగా డీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ సమావేశానికి హాజరుకావాల్సి ఉండగా.. టీవీకి లింకు సరిగా లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం చెందారు. ముందస్తుగా చూసుకోవాల్సిన అవసరం లేదా అంటూ డీడీవోను ప్రశ్నించారు. గంటకు పైగా శ్రమించిన ఉద్యోగులు సరిగ్గా పవన్ ప్రసంగం సమయానికి సరిచేయగలిగారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

అధైర్యపడొద్దు.. ఆదుకుంటా

చిలకలూరిపేట వాసికి మంత్రి లోకేశ్ భరోసా

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: 'మీరు పడుతున్న బాధ ఇప్పుడే నా దృష్టికి వచ్చింది. అధైర్యపడొద్దు. తప్పకుండా ఆదుకుంటా' అని మంత్రి లోకేశ్ లివర్ సంబంధ వ్యాధితో బాధపడుతున్న చిలకలూరిపేట వాసికి భరోసానిచ్చారు. చిలకలూరిపేటకు చెందిన నాగమల్లేశ్వరరావు కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స కోసం రూ.2 లక్షలు ఖర్చయిందని.. ఆర్థికంగా చితికిపోయామని, సాయం చేయాలని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కుటుంబ సభ్యులు ట్యాగ్ చేశారు. ఇంతవరకు అయిన మెడికల్ బిల్లులు కూడా జత చేశారు. ఈ పోస్టును చూసిన మంత్రి లోకేశ్ స్పందించారు. ఆలస్యంగా వివరాలు తెలిశాయని.. అందుకు క్షమించాలని.. ఆర్థికంగా సాయం చేస్తామన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT, వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట, బేబి కేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9154085588, 9154935588.

REAL ESTATE

FLAT FOR SALE

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్2 లోటస్ అపార్ట్‌మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్ 3000 Sft ఫ్లాట్ అమ్మకం. ఫుల్ ఫినిష్. 94402 60714.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORR కి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Civil Engineer. Exp. in 3 Yrs. Work at Chirala. Qly: Diploma/ B.Tech/ M.Tech. Cont: Assetpri Constructions. Ph:7416488208.

Wanted Sales Executives For Guntur, Ongole for Mahesh Extruions (P) Ltd Bellari Send Your Resumes maheshpvcpipes@gmail.com.

Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist. English fluency is must. Montessori EM School, GNT. 8121400100.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 97039 71968.

గుంటూరు ఆర్.టి.సి కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 80740 28964.

హోటల్ కుంభకర్ణ, కొరిటిపాడు, గుంటూరు రూమ్ సర్వీస్ బాయ్స్ (ఉ॥8-సా॥6) హౌస్ కీపింగ్ స్టాఫ్ (M) (ఉ॥8-సా॥5) సెక్యూరిటీ గార్డ్స్ (సా॥6-ఉ॥6) కావలెను. 80564 30833.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నంది గామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతన కొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్, రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు, మంగళగిరి నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూవీలర్ తప్పనిసరి. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

మహానాడు మీడియా, గుంటూరులో పనిచేయుటకు "వీడియో ఎడిటర్" కావలెను. Ph: 73372 22004.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K. ✆ 8977639662, 8977639663.

చీరాల పట్టణంలో నూతనంగా ప్రారంభంకానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. ఆసక్తిగల వారు ✆ 98668 99390.

గుంటూరు, బ్రాడీపేటలోని ప్రముఖ జ్యూయలరీ షోరూం వారికి 25-30 సం॥ల వయస్సు, జ్యూయలరీ సేల్స్‌లో 2సం॥ అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్/ గర్ల్స్ కావలెను. ✆ 98485 58182.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

జిందాల్ ప్లాంట్‌లో 595 కిలోల గంజాయి దహనం

గంజాయిని ప్లాంటులో వేస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ

యడ్లపాడు, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లాలో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న నిషేధిత గంజాయిని మండలంలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లో గురువారం దహనం చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో 21 కేసుల్లో పట్టుబడ్డ 595 కిలోల గంజాయిని పోలీసు బందోబస్తు మధ్య వాహనాల్లో ప్లాంటుకు తరలించారు. పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చట్ట ప్రకారం, నిబంధనల మేరకు గంజాయిని ప్లాంటులో వేసి దహనం చేశారు. కార్యక్రమంలో జిందాల్ ప్లాంట్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవీ చారి, పశ్చిమ గోదావరి జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ జి.వేద, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, భీమవరం టూటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.కాళీచరణ్, ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీంద్ర, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్వరాజ్యలక్ష్మి, డీసీఆర్బీ ఎస్సై విక్రమ్, యడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ, కాలుష్య నియంత్రణ బోర్డు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలి

కొచ్చెర్ల విద్యుత్తు ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ విజయకుమార్

ఈపూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులు రాయితీని ఉపయోగించుకుని అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ పత్తిపాటి విజయకుమార్ అన్నారు. ఈపూరు మండలం కొచ్చెర్ల విద్యుత్తు ఉపకేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి నిరంతరాయ విద్యుత్తు సరఫరా అందిస్తున్నారా? లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దీనికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఏడీఈ వెంకటేశ్వరరెడ్డి, ఏఈ గాంధీబాబు పాల్గొన్నారు.

అతివేగంగా వాహనాలు నడిపితే చర్యలు

బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శివనాగేశ్వరరావు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శివనాగేశ్వరరావు హెచ్చరించారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల డ్రైవర్లకు స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల మైదానంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి బస్సులో అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స పెట్టె తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం బస్సులు నడిపేందుకు అనుభవజ్ఞులైన డ్రైవర్లనే నియమించుకోవాలని సూచించారు. 150 బస్సులు తనిఖీ చేసి కొన్ని సామర్థ్యం లేని బస్సులను గుర్తించారు. దీనికి సంబంధించిన యజమానులను పిలిపించి నిర్ణీత గడువులోపు వాహనాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లేకుంటే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎంవీఐలు వంశీకృష్ణ, మనీషా, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను తరిమికొట్టే రోజులు సమీపించాయి: జీవీ

మాట్లాడుతున్న ఆంజనేయులు

ఈపూరు, న్యూస్‌టుడే: చంద్రబాబుపై అసత్య ఆరోపణలు చేసిన జగన్‌ను ప్రజలు చీపురుతో తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. పల్నాడు జిల్లా ఈపూరు మండలం అంగలూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన పాలనలో చేసిన అక్రమాలన్నీ ఇపుడు చంద్రబాబుపై రుద్దుతున్నాడని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రూ.లక్షల కోట్లు అప్పులు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా కట్టకుండా, ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా రైతులను నిర్లక్ష్యం చేసిన జగన్ ఇప్పుడు చంద్రబాబు రైతులకు ఏమీ చేయడం లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. హెలికాప్టర్‌లో వెళ్లి రెడ్‌కార్పెట్‌పై నడిచి మిగ్‌జాం తుపాను బాధిత రైతులను పరామర్శించిన జగన్ చంద్రబాబు రైతుల వద్దకు వెళ్లలేదని చెప్పడం వింతగా ఉందన్నారు. రైతు బాంధవుడు చంద్రబాబు అయితే, రైతు ద్రోహి జగన్ అని ప్రజలు అంటున్నారని ఎద్దేవా చేశారు. తన హయాంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మడానికి ప్రయత్నించిన జగన్, ఇపుడు కార్మికులపై కపటి ప్రేమ చూపడం ఆయనకే చెల్లిందన్నారు. అక్రమ మద్యం కేసులో అడ్డంగా దొరికిన జోగి రమేష్ మీ అనుచరుడు కాదా? అని ప్రశ్నించారు. జగన్ అసత్య ప్రచారాలు చేసినా, అతని కిరాయి మీడియా దుష్ప్రచారం చేసినా రాష్ట్రాభివృద్ధి ఆగకుండా దూసుకుపోతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలపై వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల్లో ఆదరణ కరవైందన్నారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ డైరెక్టరు పెమ్మసాని నాగేశ్వరరావు, బొల్లా వెంకట కోటయ్య, నర్రా కిషోరు, గోవిందు నాయక్, అయినాల కోటేశ్వరరావు, నర్రా రాజేశ్వరి పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 162, చికెన్ విత్‌స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, 152, 163 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

అగ్నిమాపక కార్యాలయంలో తనిఖీలు

మొక్క నాటి నీరు పోస్తున్న జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపకాధికారి శ్రీధర్

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట అగ్నిమాపకశాఖ కార్యాలయంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపకాధికారి శ్రీధర్ గురువారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా కేంద్రాల పరిధిలోని షాపింగ్‌మాల్స్, ఆసుపత్రులు, కాంప్లెక్స్, పాఠశాలలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అగ్నిమాపకాధికారి శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

కొలతేస్తే.. తాటతీస్తా

నాగిరెడ్డిపాలెం (బెల్లంకొండ), న్యూస్‌టుడే: తన పొలాన్ని కొలత వేస్తే తాట తీస్తానని సర్వేయర్‌పై గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు దాడికి యత్నించిన సంఘటన సామాజిక మధ్యమాల్లో గురువారం వైరల్ అయింది. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెంలో రీసర్వే కోసం సర్వేయర్ వచ్చారు. అదే గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు తనకు తెలియకుండా తన పొలం పక్కన చేలో సర్వే చేయడం ఏమిటంటూ సర్వేయర్‌పై దాడికి యత్నించాడు. ఇక్కడి నుంచి వెళ్లక పోతే తాట తీస్తానని బెదిరింపులకు దిగాడు. ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో చర్చనీయాంశమైంది. రైతులకు ముందుగానే సమాచారం ఇచ్చానని సర్వేయర్ కాలేషావలి చెప్పారు.

91.9 FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

జడ్పీ ఉన్నత పాఠశాలకు 8.50 సెంట్ల స్థలం వితరణ



జడ్పీ సీఈవో నుంచి అనుమతి పత్రం తీసుకుంటున్న గ్రామపెద్దలు

కనపర్రు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం కనపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామస్థుల సహకారంతో రూ.7 లక్షల విలువైన 8.50 సెంట్ల స్థలాన్ని విరాళంగా అందజేశారు. ఈ స్థలాన్ని పాఠశాలకు రిజిస్ట్రేషన్ చేసేందుకు గ్రామ పెద్దలు వజ్జా సింగయ్య, నాతాని రాఘవయ్య, బండారు నాగేశ్వరరావు, హెచ్‌ఎం మోహన్‌రెడ్డి గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో జ్యోతిబసును గురువారం కలిసి అనుమతి పొందారు. ఈ మేరకు ఆయన నుంచి అనుమతి పత్రం తీసుకున్నారు. పాఠశాల కోసం స్థలం అందజేసిన గ్రామస్థులకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట
• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

పల్లె పాలన మరింత చేరువ

నరసరావుపేట వ్యవసాయం, సెంట్రల్, న్యూస్‌టుడే: పల్లె పాలనను మరింత చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం డీఎల్‌డీవో నూతన కార్యాలయాలను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని లింగంగుంట సచివాలయం-2లో డీఎల్‌డీవో కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 77 కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. కార్యాలయాల ఏర్పాటుతో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు వేగవంతం కావటంతో పాటు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవలందించేందుకు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో వెంకటరెడ్డి, ఎంపీడీవో టి.వి కృష్ణకుమారి, కూటమి నాయకులు విశ్వేశ్వరరావు, గంగుల పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో బ్యాంక్ కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. చుట్టుపక్కల ఇళ్ల వారికి అనారోగ్యం మారింది. - **వెంకటేశ్వరరావు**

✔ ఖాళీ స్థలంలో మొక్కలు తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటాం. - **రమణారావు, పారిశుద్ధ్య అధికారి**
- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

శుద్ధ జలకేంద్రం ప్రారంభం

ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట సెంట్రల్: మండలంలోని లింగంగుంట్లలో బాలవికాస్ సేవా సంస్థ ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఎమ్మెల్యే అరవిందబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుద్ధి చేసిన మంచినీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు విశ్వేశ్వరరావు, పెద్దిరెడ్డి, బాలవికాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కవాతు సాధన

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: హోంగార్డ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 6న హోంగార్డు సిబ్బంది ... జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణంలోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో అధికారులు వేడుక సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా 67 మంది హోంగార్డులు, ఏడుగురు బ్యాండ్ సభ్యులతో గురువారం కవాతు సాధన చేశారు. కార్యక్రమ నిర్వహణ పనులను ఏఆర్ డీఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి, హోంగార్డ్స్ ఆర్ఐ సాదిని సత్యంబాబు దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా చదవండి

సంతగుడిపాడు (రొంపిచర్ల): ఇంటర్ పరీక్షల షెడ్యూల్ వచ్చింది. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సూచించారు. మండలంలోని సంతగుడిపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం రాత్రి ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో ఇంటర్, పది విద్యార్థులు స్టడీ అవర్‌లో ఉన్నారు. తల్లికి వందనం నిధులు వచ్చాయా.. ఇంటర్ పరీక్షలకు ఎన్ని రోజులు సమయం ఉంది.. పది పరీక్షలు ఎప్పుడూ..భవన నిర్మాణాలు ఎవరు చేపడుతున్నారు.. విద్యాశాఖ మంత్రి ఎవరూ అంటూ విద్యార్థులను ప్రశ్నించారు. విద్యాలయంలో వసతులపై ఆరా తీశారు. మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించి అక్కడ నుంచి వెళ్లిపోయారు. మండల, గ్రామ పార్టీ నేతలు ఆయన వెంట ఉన్నారు.

జేబులు ఖాళీ చేస్తున్నాయ్!

చిట్టడవులను తలపిస్తూ.. రోగాలను వ్యాప్తి చేస్తూ..

ఎన్జీవో కాలనీ, ప్రకాష్‌నగర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే

ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో ముళ్లపొదలు

జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో పలు కాలనీల్లో ఖాళీ స్థలాలతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే ఖాళీ స్థలాల్లో చేరిన నీరు రోజుల తరబడి నిల్వ ఉండి మురుగు తటాకాలను తలపిస్తున్నాయి. దీనికి తోడు పలు వార్డుల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లలో వాడిన నీటిని ఖాళీ స్థలాల్లోకే వదిలేస్తున్నారు. దీంతో మురుగు పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది రోగాల వ్యాప్తికి కారణమవుతున్నాయి.

ఎక్కడెక్కడంటే.. పట్టణంలోని 34 వార్డుల్లో సుమారు 1.68 లక్షల జనాభా ఉంటున్నారు. ఇందులో ప్రకాష్‌నగర్, ఎన్జీవో కాలనీ, బరంపేట, నవోదయనగర్, రామిరెడ్డి పేట, సాయినగర్, ఎస్ఆర్‌కేటీ, కోడెల శివప్రసాదరావు కాలనీ తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు వందకు పైగా ఉన్నాయి. ఈ స్థలాలు ఇళ్ల మధ్య ఉండటంతో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. విష సర్పాలకు ఆవాసంగా మారాయి. ఒక్కోసారి రాత్రి సమయంలో పాములు రోడ్లపైకి వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మురుగు కారణంగా దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలుతున్నాయని, ఆసుపత్రుల చుట్టూ తిరిగి జేబులు ఖాళీ అవుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.

యజమానుల నిర్లక్ష్యం.. ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకోవాలని ఆయా ప్రాంత ప్రజలు ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు సూచిస్తున్నా యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నోటీసులు ఇస్తున్నా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, కొందరి చిరునామాలు దొరకడం లేదని మున్సిపల్ సిబ్బంది చెబుతున్నారు.

చర్యలు తప్పవు.. ఖాళీ స్థలాల యజమానులు వాటిని శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ జస్వంత్‌రావు తెలిపారు. నోటీసులు అందిన వారు వెంటనే స్పందించి స్థలం శుభ్రం చేయించుకోవాలన్నారు. చిరునామా దొరకని స్థలాల్లో తామే శుభ్రం చేయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'పేట'కు పవన్ రాక ప్రజల అదృష్టం

ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచి వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని, వాటిలో పేరెంట్స్, టీచర్స్ మెగా మీట్ (పీటీఎం) ఒకటని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట శారద జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం పాల్గొననున్న పీటీఎం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్‌తో కలిసి గురువారం పరిశీలించి మాట్లాడారు. [illegible] క్రమంలో పాల్గొని వారితోనే కలిసి భోజనం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులను మాత్రమే అనుమతిస్తారన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు, తెదేపా, భాజపా శ్రేణులకు ఆ తర్వాత సమయం కేటాయిస్తారని, దాదాపు రెండు గంటలు చిలకలూరిపేటలోనే ఉంటారని చెప్పారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, కూటమి శ్రేణులు సంయమనంతో వ్యవహరించి పీటీఎం కార్యక్రమానికి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత, డీఎస్పీ హనుమంతరావు, డీఈవో చంద్రకళ, పురపాలక ఛైర్మన్ ఎస్‌కే రఫాని, కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

▶ **సంయమనంతో వ్యవహరించాలి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పీటీఎం కార్య...

వినుకొండను ఉద్యాన పంటల కేంద్రంగా మార్చడమే లక్ష్యం

వినుకొండ: రైతుల వాహనానికి జెండా ఊపుతున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ ప్రాంతాన్ని ఉద్యాన పంటల కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. జంగారెడ్డిగూడెం, పెదవేగి ప్రాంతాలకు రెండ్రోజుల సందర్శనకు వెళ్తున్న ఉద్యాన రైతుల విజ్ఞాన యాత్రను జెండా ఊపి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా తన వేతనాన్ని దివ్యాంగులు, రైతులకు సంబంధించిన కార్యక్రమాలకు వినియోగిస్తానని తెలిపారు. ప్రభుత్వం రాయితీపై డ్రోన్‌లు, సూక్ష్మ సేద్య పరికరాలను అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఏ రవికుమార్, ఉద్యానాధికారి నబిరసూల్, ఐడీసీ డైరెక్టర్ నాగేశ్వరరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు రోశయ్య, అయిదు మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. అలాగే ఆయన తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

▶ **ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

ఈపూరు: రైతులు లాభదాయకమైన పంటలను సాగుచేసి ఆర్థిక ప్రగతి సాధించవచ్చని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం అంగలూరు రైతు సహాయ కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడానికి వినుకొండ నియోజకవర్గంలో 21 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఆయన రూ.10లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ ఐడీసీ డైరెక్టరు పెమ్మసాని నాగేశ్వరరావు, ఏడీఏ రవికుమార్, ఏవో రామినేని రామారావు, సొసైటీ సీఈవో పోకా కోటేశ్వరరావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గండిగనుమల రహదారి నిర్మాణానికి రూ.5 కోట్లు

వినుకొండ, బొల్లాపల్లి, న్యూస్‌టుడే: వినుకొండ-దుర్గి వయా గండిగనుమల ఆర్‌అండ్‌బీ రహదారి నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరైందని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా నాయక్ తెలిపారు. ప్రజాసంఘాల నాయకులతో వెళ్లి గురువారం డీఈఈ శ్రీనివాసరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చాలాకాలంగా రహదారి గుంతలతో నిండి రాకపోకలకు ఇబ్బందిగా ఉండటంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా ప్రవీణ్

శావల్యాపురం: ఎస్టీయూ మండల శాఖ కౌన్సిల్ సమావేశం గురువారం శావల్యాపురంలో నిర్వహించినట్లు పర్యవేక్షకుడు కోట యోగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక చేపట్టామన్నారు. నూతన అధ్యక్షుడిగా నెమలికంటి ప్రవీణ్ (పోట్లూరు ఎస్సీ), ప్రధాన కార్యదర్శిగా ఆర్. చెంచులక్ష్మి (శావల్యాపురం టీడబ్ల్యూ), మహిళ కన్వీనరుగా షానుష, కోశాధికారిగా శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సీనియర్ నేతలు బిళ్లా రాజారమేష్, కొండ్రముట్ల వెంకటరత్నం, ఎస్.కె.షరీఫ్ బాషాలను జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నుకున్నామన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గురుబాబు, ఎలిజిబెత్‌లను సత్కరించారు.

కోడెల స్టేడియంలో మెరుగైన సౌకర్యాలు

నరసరావుపేట క్రీడలు: కోడెల శివప్రసాదరావు స్టేడియంలో యువత, క్రీడాకారులు, నడకదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించి, పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రసంగించి.. బహుమతులు పట్టేసి..

విజేత బాలికలతో ప్రధానోపాధ్యాయిని పార్వతి

'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు మంచి స్పందన లభిస్తోంది. పోటీల్లో భాగంగా నరసరావుపేట శంకరభారతిపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై గురువారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ వాడకం మితిమీరితే ప్రమాదమని పేర్కొన్నారు. పోటీలో రాణించిన విద్యార్థినులు ఎన్.అక్షయ, అంజలి (10వ తరగతి), హరిణిరాధ (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని ఎం.పార్వతి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఉపాధ్యాయుడు పురుషోత్తమరాజు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాలలో ఐఈసీఈ సంస్థ ఎంపిక ప్రక్రియ నిర్వహించింది. ఎంపికలకు హాజరైన 250 మంది విద్యార్థులకు బృందచర్చ, హెచ్‌ఆర్, జామ్ రౌండ్లు నిర్వహించారు. వారిలో 69 మందిని ఎంపిక చేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. సంస్థ ప్రతినిధులు మల్లేష్, ప్రశాంత్, కళాశాల టీపీవో బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

అంచులో పొంచిన అపాయం

పట్టణంలోని డబ్బాస్తంభం సెంటర్లో డ్రైనేజీ కాలువకు నిర్మించిన పైపు కల్వర్టు అంచు విరిగి ప్రమాదకరంగా మారింది. మలుపులో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచించారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈఈ ఆదినారాయణ దృష్టికి తేగా ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. **- న్యూస్‌టుడే, వినుకొండ**

ఎండైనా.. వానైనా.. అండర్‌పాస్ ఇంతే

వినుకొండ పట్టణంలోని నూజండ్ల రోడ్డులో రైల్వే అండర్‌పాస్‌లోకి నీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. వాన కురిస్తే అండర్‌పాస్ పైకప్పు లీకేజీ, గోడల సీపేజీ కారణంగా ఎగువనున్న డ్రెయినేజీ కాలువ నీరు అండర్‌పాస్‌లోకి చేరి తటాకంలా మారుతోంది. వర్షాలు తగ్గి రోజులు గడిచినా నీరు నిలిచే ఉంది. నూజండ్ల మండల ప్రజలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ విషయమై పురపాలకసంఘం అధికారులను సంప్రదించగా పారిశుద్ధ్య సిబ్బందిని పంపి నీటి తొలగింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వినుకొండ**

కలవరపెడుతోన్న చప్టా

చిలకలూరిపేట నుంచి మండలంలో వేలూరు వెళ్లే మార్గంలో కుప్పగంజి వాగు చప్టా వద్ద రహదారి అంచు దెబ్బతింది. క్రమేణా అక్కడ పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో గుంత కనిపించక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల పలువురు కింద పడి గాయాలపాలయ్యారు. ఈ సమస్యను ఆర్ అండ్‌బీ ఏఈ సురేష్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, వేలూరు (చిలకలూరిపేట గ్రామీణ)

చెట్టే ఆధారమైంది

నరసరావుపేట పట్టణ శివారున ఎస్ఆర్ గేటు కాలనీలో ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. ఓ పక్కకు ఒరిగి సమీప వేపచెట్టు ఆధారంగా నిలిచింది. స్తంభం చుట్టూ సర్వే రాళ్లను ఉంచి పడిపోకుండా ఏర్పాటు చేశారు. అకస్మాత్తుగా కూలితే విద్యుత్తు తీగలు తెగి ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఈ విషయమై నరసరావుపేట ఏఈ సురేంద్రను అడగ్గా వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి స్తంభానికి మరమ్మతులు చేయిస్తానన్నారు. **- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

కాశినాయన ఆరాధనోత్సవం

వినుకొండ, న్యూస్‌టుడే: మండలంలో ఏనుగుపాలెం రోడ్డులోని కాశినాయన ఆశ్రమంలో 30వ ఆరాధనోత్సవాన్ని గురువారం నిర్వహించారు. శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. ఆశ్రమ నిర్వాహకులు సురేష్, కాంతారావు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత అన్నదానం నిర్వహించారు. సాయంత్రం భజనలతో పాటు, బ్రహ్మంగారి నాటకాన్ని ప్రదర్శించారు.

ఘనంగా దత్తాత్రేయుడి జయంతి

నూజండ్ల: దత్తాత్రేయుడి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముక్కెళ్లపాడు, రవ్వారం శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠం, తెల్లబాడు, నూజండ్ల గ్రామాల్లో ఉత్సవాలు సాగాయి. దత్తస్వామి అనగాదేవి వ్రతం నిర్వహించారు. మహిళలు పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు.

సంగం విత్తనాలతో అధిక దిగుబడులు

రైతులతో మాట్లాడుతున్న సత్యనారాయణ

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సంగం డెయిరీ అనుబంధ విభాగమైన సంగం విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ అన్నారు. నరసరావుపేట మండలం గురవాయపాలెంలో నూతన వరి రకాలైన సంగం అర్జున్, ఆరోగ్య విత్తనాలను సాగు చేస్తున్న పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరితో పాటు ఈ సంస్థ రూపొందించిన సంగం వీర (మినుము), సంగం రుద్ర (టమాటా) విత్తనాలతో పంటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బిల్లులు మంజూరు చేయరూ!

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ఎప్పుడో చేసిన పనులకు ఇంతవరకు బిల్లులు మంజూరు చేయలేదని దీని వల్ల పార్టీ కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారని తెదేపా రొంపిచర్ల మండల మాజీ అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య విడుదల చేసిన సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. 2014-19 బిల్లులు మంజూరు చేయడం సీఎం చంద్రబాబుకు ఒక గంటలో పని అని కానీ దృష్టిపెట్టడం లేదన్నారు. మంత్రి లోకేశ్ ఎన్ని కంపెనీలు తీసుకొచ్చినా ఏం లాభమని.. కార్యకర్తలు ఒకసారి కాడి దించేస్తే పార్టీకే నష్టమని వీడియోలో పేర్కొన్నారు. బిల్లులు మంజూరు చేస్తే.. ఆ కార్యకర్తలే మళ్లీ పార్టీ కోసం కష్టపడతారని.. లేదంటే ఫలితం మరోలా ఉంటుందన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి ఎవరైనా రావాలనుకుంటే రావొద్దని హితవు పలుకుతానన్నారు. పార్టీ కోసం కష్టపడినా రూ.లక్షల్లో పనులు చేసి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నానని వీడియోలో తన ఆవేదన వెళ్లగక్కారు.

వయ్యకల్లు సర్పంచి మృతికి సంతాపం



వెంకటేశ్వర్లు (పాత చిత్రం)

వయ్యకల్లు(శావల్యాపురం), న్యూస్‌టుడే : మండలంలో వయ్యకల్లు గ్రామ పంచాయతీ సర్పంచి గోనుగుంట్ల వెంకటేశ్వర్లు (75) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతిచెందారు. ఈయన తన ఇంట్లో బాత్‌రూమ్‌కు వెళ్లి వస్తుండగా గుండెల్లో నొప్పి రావడంతో కుప్పకూలిపోయారు. వెంటనే కుమారుడు వెంకట్రావు నరసరావుపేటలోని వైద్యశాలకు తరలించాడు. అప్పటికే ఆయన మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. ఈయన 2021 ఏప్రిల్ నుంచి పంచాయతీ సర్పంచిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతికి జడ్పీటీసీ సభ్యురాలు పారా హైమావతి, బొల్లా పేరయ్య, సొసైటీ అధ్యక్షుడు గడుపూడి విశ్వనాథం, గోపాళం శివప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, మాజీ ఎంపీపీలు యరమాసు కోటేశ్వరరావు, దొడ్డా ఏడుకొండలు, అమృతపూడి కోటయ్య తదితరులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.

అవీ ఇవీ

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

వినుకొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్‌వీ రామిరెడ్డి తెలిపారు. స్థానిక 11వ వార్డు పాఠశాల ప్రాంగణంలో గురువారం వేముల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రజిత్‌యాదవ్ మాట్లాడుతూ ఉద్యమాలతోనే అనేక సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు. మండల విద్యాశాఖాధికారి జఫ్రుల్లా మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన బోధన అందించాలని సూచించారు. సంఘం నాయకులు ఏసయ్య, రామకోటయ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

వినుకొండ: రాధాడిగ్రీ కళాశాలలో గురువారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేకు కోసి పండగ విశిష్టతను పలువురు పెద్దలు వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ కె.లక్ష్మి సావిత్రి, స్టూడెంట్ కౌన్సిలర్ శివరామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈ గాంధీ తదితరులు విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

నూజండ్ల: కొనుగోలు కేంద్రాలు నిబంధనల మేరకు నిర్వహించాల్సిందేనని తహసీల్దార్ రమేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఐనవోలులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులతో సమావేశం నిర్వహించారు. కేంద్రాలు, కొనుగోళ్లకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. సంచులు, మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు వంటివి అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. క్వింటా కార్మిక ఛార్జీలు రూ.22 మాత్రమే తీసుకోవాలన్నారు. రైతులకు సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నంబరు 8897798430 సంప్రదించాలన్నారు. ఏవో ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

వినుకొండ: గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఎస్టీ కమిషన్ సభ్యులు పీవీపీ వెంకటప్ప సందర్శించి వసతులను పరిశీలించారు. బాలికలకు ఆహారం ప్రభుత్వం నిర్ణయించినట్లు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పదోతరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలని కోరారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

నూజండ్ల, న్యూస్‌టుడే: అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు ఉంటుందని ఎంఈవోలు రవిచంద్ర, సత్యనారాయణ అన్నారు. తెల్లబాడు పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయుడు కోటేశ్వరరావుకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు గోపాలకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు భద్రారెడ్డి, సుజాత, జ్యోతి పాల్గొన్నారు.

విద్యాదాతకు నివాళి

నరసరావుపేట అర్బన్: పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన నాగసరపు రామారావు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల మాజీ కార్యదర్శి రామారావు వర్ధంతి గురువారం నిర్వహించారు. కళాశాల కార్యదర్శి సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపల్ సుధీర్ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి

చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట శాఖ గ్రంథాలయంలో సంఘ సంస్కర్త ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి గురువారం నిర్వహించారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఆయన రాసిన నవలల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, సాహితీ విమర్శకులు సుబ్బారావు, బాలల రచయిత బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కారుమంచి(శావల్యాపురం): కారుమంచి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జవ్వాజి నటరాజ్ గురువారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని మతుకుమల్లి, బొందిలిపాలెం, శానంపూడి, పిచికలపాలెం, ముంద్రువారిపాలెం తదితర గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు ఇందుకు సహకరించాలని కోరారు.

దుల్హన్ పథకం అమలు కోరుతూ జలదీక్ష

నరసరావుపేట సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దుల్హన్ పథకాన్ని అమలు చేసి పేద, మధ్య తరగతి ముస్లిం కుటుంబాలను ఆదుకోవాలని మైనార్టీ నాయకులు గురువారం స్థానిక వల్లప్ప చెరువులో జలదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే దుల్హన్ పథాన్ని అమలు చేస్తామని మంత్రి లోకేశ్ పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారన్నారు.

రోశయ్య సేవలు అపూర్వం

వినుకొండ, నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: మాజీ గవర్నర్ రోశయ్య రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని ఆయన విగ్రహానికి గురువారం పూలమాల వేసి నివాళి అర్పించారు. నరసరావుపేట శివుడి బొమ్మ సెంటర్లో ఉన్న రోశయ్య విగ్రహానికి జిల్లా వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వసతిగృహం పైనుంచి పడి విద్యార్థి మృతి

హేమంత్ (పాత చిత్రం)

చేబ్రోలు, న్యూస్‌టుడే: వసతిగృహం పైనుంచి పడి విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. చేబ్రోలు ఎస్సై వీరనారాయణ కథనం ప్రకారం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన టి.హేమంత్(21) వడ్లమూడిలోని శ్రీశ్రీనివాస వసతిగృహంలో ఉంటూ ఓ విద్యాలయంలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం వసతిగృహం పైఅంతస్తులో ఉండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. గాయపడిన హేమంత్‌ను సహచర విద్యార్థులు స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

నకిలీ ఉత్పత్తుల విక్రేతలపై కేసు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలో నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు రెండో పట్టణ పరిధిలోని పలు దుకాణాల్లో పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో కోట సెంటర్‌లోని కామాక్షి కిరాణా దుకాణంలో నాలుగు హార్పిక్ సీసాలు, శివుడి బొమ్మ వెనుక మధు ట్రేడర్స్‌లో 8 హార్పిక్, 3 లైజాల్ సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ తెలిపారు.

జూదరుల అరెస్టు

చిలకలూరిపేట గ్రామీణ: మండల పరిధిలోని మానుకొండవారిపాలెంలో కోతముక్కాట ఆడుతున్న 8 మందిని గ్రామీణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.9250 నగదు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై అనిల్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డాక్యుమెంట్ పోయినది

వంగా ఉదయలక్ష్మి W/o వెంకట గోవర్ధనరావు, 73 సం॥, ఫ్లాట్ నెం: 44, ఇంటి నెం.2, షాపస్కై హోమ్స్, గీతానగర్, 2వ క్రాస్, పద్మావతి కళ్యాణమండపం, పాత సఫిల్ గూడ, హైదరాబాద్ అను వారికి సంబంధించిన 12432/2008 నంబరు గల డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం బయటకు తీసుకొని రాగా దారి మధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ నందు గాని ఈ దిగువ తెలిపిన సెల్ నెంబరుకు గాని తెలియపరచగలరు.

Cell No: 81799 52272

బహిరంగ ప్రకటన

మా క్లయింటు శ్రీమతి మెట్టు చంద్రకళ, భర్త: చెన్నకేశవరెడ్డి గారు ఇచ్చిన సమాచారము ప్రకారము యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా..

నా క్లయింటు తనకు చెందిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులు పాలపాడు గ్రామమునకు చెందిన ఆస్థి తాలూకు (1) మెట్టు చెన్నమ్మ గారి ద్వారా కొనుగోలు చేసిన డాక్యుమెంటు నెం. 3068/1990, తేది. 27-6-1990 (2) తానుగుండ్ల రామకోటమ్మ గారి వద్ద కొనుగోలు చేసిన డాక్యుమెంటు నెం.3142/1992, తేది. 25-5-1992లు తీసుకొని ది.10-8-2025వ తేదీ సా॥ 4-00ల సమయంలో నరసరావుపేట నుండి పాలపాడు గ్రామము ఆటోలో వెళుతూ పాలపాడు గ్రామములోని మెయిన్ రోడ్డుకు వచ్చేసరికి తన వద్ద గల డాక్యుమెంట్స్ జారీ పోయినట్లుగా గుర్తించినారు. తదుపరి నా క్లయింటు సదరు దస్తావేజుల కొరకు ఎంత వెతికిననూ అవి కనబడలేదు.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు తాలూకు పై డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో వారు నా క్లయింటు గాని లేదా, నాకు సమాచారము ఇవ్వవలసినదిగా నా క్లయింట్లు తరుపున కోరుచున్నాను.

మెట్టు చంద్రకళ, సెల్.నెం. 8106784062కు గాని లేదా యేరువ శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్ సెల్. 8005642222కు గాని తెలియపరచగలరు.

ఇట్లు: యేరువ శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్. Ph: 80086 42222.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ఆకట్టుకున్న విదేశీ కరెన్సీ నోట్ల ప్రదర్శన

కోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: కోసూరు మండలం బాలెమర్రు పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.శరత్ సేకరించిన విదేశీ కరెన్సీ నాణేలు, నోట్లను గురువారం స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. 50 దేశాలకు చెందిన నాణేలు, నోట్ల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. ఈనెల 24న జాతీయ నాణేల శాస్త్రదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఉపాధ్యాయుడు తెలిపారు. ఎంఈవోలు కృష్ణ, గణేష్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు బాబూరావు పాల్గొన్నారు.

దత్తాత్రేయుడికి ప్రత్యేక పూజలు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: 75త్యాళ్లూరు అయోధ్య స్వామి ఆశ్రమంలో దత్త జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దత్తాత్రేయుడి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు మహిళా భక్తులతో వ్రతం చేయించారు. మార్కండేయ పురాణం, దత్తాత్రేయుడి గురించి అనేక విషయాలను భక్తులకు వివరించారు.

అయోధ్యస్వామి ఆశ్రమంలో వ్రతం చేస్తున్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

దాచేపల్లి, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని అంజనాపురం కాలనీ రైల్వే గేటు సమీపంలో చెత్త పారబోస్తున్నారు. కాలనీ వాసులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. -సురేష్ - స్థానికుడు ✦ పరిశీలించి చెత్తను తొలగిస్తాం. ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. -వెంకటేశ్వర్లు - శానిటరీ ఇన్‌స్పెక్టర్

అమరావతి, న్యూస్‌టుడే: ? అత్తలూరు బయ్యవరం రహదారిలో రోడ్డు మీదే చెత్త వేస్తున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి.- స్థానికులు ✔ సిబ్బందిని పంపి చెత్తను తొలగించి శుభ్రం చేయిస్తాం. -నాగరాజు, పంచాయతీ కార్యదర్శి

బాల్య వివాహాలతో అనర్థం

ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, అధికారులు

అచ్చంపేట, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు అనేక విధాలుగా అనర్థదాయకమని తద్వారా ప్రజలు గుర్తించాలని ఐసీడీఎస్ పర్యవేక్షకులు పద్మ, మాణిక్యమ్మ పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట మండలం తాళ్లచెరువు, వేల్పూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అగస్టిన్ రెడ్డి, శైరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యయోగం..!

ఆసనాల్లో రాణిస్తున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పిడుగురాళ్ల, మాచర్ల, న్యూస్‌టుడే

ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటలను చెవికెక్కించుకున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి యోగా సాధనను ఎంచుకున్నారు. పాఠశాల స్థాయి నుంచే మెలకువలు నేర్చుకొని నిత్యం సాధన చేసి యోగా పోటీల్లో సత్తాచాటుతున్నారు. మండల, జిల్లాస్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆ విద్యార్థులే వెంకట కార్తీక్, అజేయ్, బాలమహేష్. యోగాతో ఆరోగ్యంతోపాటు, చదువులోనూ ఏకాగ్రత అలవడిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి రెండో బహుమతి..

శంకరాపురానికి చెందిన ఎల్.వెంకట కార్తీక్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. రెండేళ్ల నుంచి పాఠశాలలో యోగాసాధన చేస్తున్నాడు. ఆసనాలు, ధ్యానం, ప్రాణాయామం నిత్యం సాధన చేస్తున్నారు. ఆగస్టులో పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో రెండో బహుమతి సాధించాడు. ఎస్‌జీఎఫ్‌లో మండల, జిల్లాస్థాయిలో రాణించారు.

పీఈటీ ప్రోత్సాహంతో..

ఉప్పలపాడుకు చెందిన ఎల్. అజేయ్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. రెండేళ్ల నుంచి యోగా సాధన చేస్తున్నాడు. రోజూ ఉదయం, సాయంత్రం శీర్షాసనం, చక్రాసనం, యోగ నిద్ర తదితర ఆసనాలు సాధన చేస్తాడు. ఎస్జీఎఫ్ పోటీల్లో మండల, జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పీఈటీ ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సంతోషం వ్యక్తం చేశాడు.

జాతీయస్థాయి లక్ష్యం..

మాచర్లకు చెందిన ఎన్. బాలమహేష్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. మూడేళ్ల నుంచి ఉదయం, సాయంత్రం రెండు గంటలు యోగా సాధన చేస్తున్నాడు. కోచ్ శివనాయక్ శిక్షణలో గత ఏడాది రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని నాల్గో బహుమతి సాధించాడు. ఈ ఏడాది ఎస్‌జీఎఫ్ పోటీల్లో మండల, జిల్లాస్థాయి పోటీల్లో రాణించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా తదితరులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాలకు మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటుచేసిన రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోశయ్య విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కాశీవిశ్వనాథం, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నరసింహారావు, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల, మాచర్ల, న్యూస్‌టుడే: పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడురోడ్డులో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చండ్రాల రామకృష్ణారావు, కరిగెల శ్రీనివాసరావు, కొత్త సాంబశివరావు, వల్లంభొట్ల నాగేశ్వరరావు, గుండా రామారావు, గర్రె నాగేశ్వరరావు, చందోలు శివప్రసాదరావు, గోళ్ల కిరణ్, పల్లి చెన్నారావు, షేక్ షైదా తదితరులు పాల్గొన్నారు. ✿ మాచర్ల పట్టణంలో ఆర్యవైశ్యులు రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈమేరకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరసింహారావు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా పాలన

ప్రజాదర్బార్‌తో ప్రజలకు కూటమి ప్రభుత్వ పాలన చేరువ అవుతోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీకి గడువులోపు పరిష్కారం చూపిస్తామని చెప్పారు.

ప్రశాంతతతోనే అభివృద్ధి సాధ్యం

సహాయ నిధి చెక్కులందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణాన్ని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. 30 మంది వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా నాయకులు నియోజకవర్గంలో అలజడులు సృష్టించాలని చూస్తున్నారని, సహించేది లేదన్నారు. ✿ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 46 మందికి సీఎం సహాయనిధి రూ. 38.70 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ✿ కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల నల్లమల అటవీప్రాంతంలోని ధనమల్లేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

ఇంటికి చేరిన మైనర్లు

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతల ఆంధ్రకాలనీలో అదృశ్యమైన ఇద్దరు మైనర్లు బుధవారం అనంతపురం బస్టాండులో ప్రత్యక్షమయ్యారు. ఓ ప్రయాణికుడి చరవాణి నుంచి తల్లిదండ్రులతో మాట్లాడారు. కుటుంబీకులు రెంటచింతల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం పోలీసుల సాయంతో బస్టాండు పరిసరాల్లో ఉన్న మైనర్లను అనంతపురం బాలసదన్‌లో చేర్చారు. గురువారం కుటుంబ సభ్యులు రెంటచింతల తీసుకొచ్చారు. ఇంట్లో అలిగి వెళ్లినట్లు పోలీసులు రాతపూర్వకంగా తెలిపారు.

సాంకేతిక సమస్యతో ఇబ్బంది

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : డ్రైవింగ్ లైసెన్సు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు సర్వర్ పనిచేయలేదు. స్లాట్ బుక్ కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వాహన్ పోర్టల్‌లో లైసెన్సు కోసం దరఖాస్తు చేస్తున్నారు. గురువారం సాంకేతిక సమస్యతో పనిచేయకపోవడంతో చాలాసేపు కేంద్రాల వద్ద వేచిచూడాల్సి వచ్చింది.

గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా అడుగులు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందేశాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే కన్నా, అధికారులు, కూటమి పార్టీల నాయకులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(డీడీవో) కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా డీడీవో కార్యాలయాల ప్రారంభోత్సవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందేశాన్ని ఎమ్మెల్యే కన్నా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఏడాదిన్నర కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాల్ని చేపట్టిందన్నారు. డీడీవో ఛాంబర్‌ను కన్నా ప్రారంభించారు. డీడీవో రాజగోపాల్, రాష్ట్ర భట్రాజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అధికారులు అలసత్వం వీడాలి

అమరావతి, న్యూస్‌టుడే: ప్రజలు సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వీడాలని, లేక పోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని యండ్రాయిలో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. రెవిన్యూలో ఎక్కువ సమస్యలు రోజుల తరబడి పరిష్కారానికి నోచుకోక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎవరి పని వారు సక్రమంగా చేస్తే తన వరకు సమస్యలు ఎందుకు వస్తాయని అధికారులను ప్రశ్నించారు. తహసీల్దార్ డానియేలు, ఎంపీడీవో శివపార్వతి, ఏవో అహ్మద్, ట్రాన్స్‌కో ఏఈ రవికిరణ్, సంగం డెయిరీ డైరెక్టర్ వలివేటి దర్మారావు, మండల తెదేపా అధ్యక్షుడు రాజ, జాన్‌సైదా, జగదీష్ పాల్గొన్నారు.

113 మందికి కొలువులు

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో అధికారులు, సిబ్బంది

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన జాబ్‌మేళాలో 113 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకట నరసయ్య తెలిపారు. 282 మంది యువతీయువకులు హాజరయ్యారు. జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి ఎం.రవీంద్ర నాయక్, పిడుగురాళ్ల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్, కిరణ్, రమ్య, మస్తాన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్టు కొమ్మల్లో విద్యుత్తు తీగలు

పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో విద్యుత్తు తీగలు చెట్టు కొమ్మల్లో ఉండటంతో చిన్నపాటి గాలి వీచినా ప్రమాదకర పరిస్థితులు ఉంటున్నాయి. నిప్పురవ్వలు పడుతున్నాయి. సరఫరాకు అంతరాయం కలుగుతోందని స్థానికులు చెప్పారు. ప్రమాదాలకు అవకాశం లేకుండా విద్యుత్తుశాఖ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి

పర్యావరణానికి పొగ

ఓవైపు ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర' అనే నినాదంతో పనిచేస్తుంటే, మండలంలోని వేమవరానికి చెందిన పారిశుద్ధ్య సిబ్బంది దానికి తిలోదకాలు ఇస్తున్నారు. ఇంటింటికీ తిరిగి సేకరించిన చెత్తా, చెదారం, ప్లాస్టిక్ వస్తువులను ప్రధాన రహదారి వెంట వేస్తున్నారు. ఇలా పోగేసిన వ్యర్థాలకు కొన్ని రోజుల తర్వాత నిప్పు పెడుతున్నారు. దట్టమైన పొగ వెలువడుతోంది. అటుగా వెళ్లే వాహనదారులు, రైతులు, కూలీలు ఇబ్బంది పడుతున్నారు. పర్యావరణానికి హాని కలుగుతోంది. - న్యూస్‌టుడే, మాచవరం

ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: శ్రామికులు, అభాగ్యుల ఆకలిని అన్న క్యాంటీన్ తీరుస్తోందని టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు గొల్లపల్లి వీరాంజేయులు చెప్పారు. స్థానిక తాలుకా సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం మెనూ అమలు తీరు, ప్రజల సంతృప్తిని గురువారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌లో ఆహారం బాగుందని అందరూ సంతృప్తి వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. నాయకులు నాగసాయిచౌదరి, షారోన్‌కుమార్, సాంబశివరావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దర్గా ప్రాంగణంలో మందు సీసాలు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చర్లగుడిపాడు శివారులో రహదారి పక్కన సైదులుబాబా దర్గాలో మందుబాబులు రాత్రీపగలు తేడాలేకుండా మందు తాగుతూ హల్‌చల్ చేస్తున్నారు. ప్రతి శుక్రవారం మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న భక్తులు తాగిపడేసిన సీసా ముక్కలు గుచ్చుకుని గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి దర్గాలో మందుబాబులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు గోళ్లపాడు, కుందురువారిపాలెం, తురకపాలెం, లంకెలకూరపాడు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ సుచరిత తెలిపారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న ఎంపీడీవో సాయిలీల

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా ముగిసింది. పెదకూరపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. 20గ్రామ పంచాయతీలకు సంబంధించి 6గురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. ఎంపీటీసీ సభ్యుల్లో సగానికి పైగా గైర్హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టారు. ఉన్న అధికారులు తమ ప్రగతి నివేదికలు వినిపించి సమావేశాన్ని మమ అనిపించారు. ఎంపీడీవో సాయిలీల మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పారిశుద్ధ్యం మెరుగుకు కృషిచేయాలన్నారు. వైస్ ఎంపీపీ చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు చేసి వెళ్లారు!

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా జరిగింది. సమావేశం ప్రారంభం కాకముందే కొందరు ఎంపీటీసీ సభ్యులు సంతాకలు చేసి బయటకు వెళ్లారు. సమావేశం జరిగే సమయంలో ఎంపీపీ గారపాటి అనసూర్య, మరో ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు, ఒక సర్పంచ్ మాత్రమే ఉన్నారు. పద్దెనిమిది మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా ఎనిమిది మంది హాజరయ్యారు. కొన్ని శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి డుమ్మాకొట్టారు. ఎంపీడీవో ఎం.నాగచంద్రకుమారి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎస్టీయూ కార్యవర్గం ప్రమాణం

ప్రమాణం చేస్తున్న సభ్యులు

దుర్గి, న్యూస్‌టుడే: మాచర్లలో జరిగిన ఎస్టీయూ సర్వసభ్య సమావేశంలో దుర్గి మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా వి.మంగళ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా యర్రం ఏడుకొండలు, మహిళా కన్వీనర్‌గా కటకం అపర్ణ, ఆర్థిక కార్యదర్శిగా అంకిపల్లి బంగారయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జీసీహెచ్ అనంతరామయ్య, భూసాని శ్రీనివాసరావు, కె.సైదారావు, ఇతర సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యవర్గం సభ్యుల చేత జిల్లా అధ్యక్షుడు ఎల్వీ రామిరెడ్డి ప్రమాణం చేయించారు.

ప్రసంగం అదిరింది.. బహుమతి అందింది

పిడుగురాళ్ల: విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్

మాచర్ల (కారంపూడి), పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : మాచర్ల బాలికోన్నత పాఠశాలలో గురువారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ ప్రసంగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో షేక్ అఖిల రుక్సాన ప్రథమ, హేమ వినితారెడ్డి ద్వితీయ, లక్ష్మీ ప్రసన్న తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు ఆయేషా సుల్తానా, మల్లికార్జునరావు, స్వరూపా బహుమతులు అందజేశారు. ✿ పిడుగురాళ్ల పట్టణంలోని భాష్యం పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో టి.యశ్వంతి, సీహెచ్.ఆలేఖ్య, సాహితి వరుసుగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ జి.ఈశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు వి.లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ కె.హారిక బహుమతులు అందజేశారు.

మాచర్ల: విజేతలతో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి

పార్టీ సిద్ధాంతాలు పల్లెకు తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

దాచేపల్లి, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశం గురువారం దాచేపల్లి పట్టణంలోని నారాయణపురం మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాల్లో జరిగింది. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు ముమ్మరం, రాబోయే స్థానిక ఎన్నికల్లో అవలంబించాల్సిన విషయాలపై సమావేశంలో చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రజల హక్కులను రక్షించేందుకు పోరాటమే ప్రత్యామ్నాయమన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజల జీవన స్థాయిలో మార్పు రాలేదన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలో ఉద్యమాలు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో అక్కినేని వనజ, మారుతి వరప్రసాద్, షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, మందపాటి రమణారెడ్డి పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రమాణం చేస్తున్న సభ్యులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందరూ సభ్యత్వం పొంది సంఘబలం పెంచాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులకు పూర్తిగా మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా ఎన్నికల పరిశీలకులుగా టి.అరుణ్‌కుమార్ వ్యవహరించారు. గౌరవ అధక్షుడిగా యేషయ్య, అధ్యక్షుడిగా రాజారావు, నూతనంగా ఎన్నికైన ఇతర కార్యవర్గ సభ్యులకు ఉపాధ్యాయ సంఘం నేతలు అభినందనలు తెలిపారు.

13, 14 తేదీల్లో ఏపీఆర్‌జేసీ స్వర్ణోత్సవాలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ఏపీఆర్‌జేసీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఎ.సైదారెడ్డి, కో-ఛైర్మన్ ఎస్.నాగాచారి, డాక్టర్ కె.వీరనంది, జి.గోపాలరావు తెలిపారు. డిసెంబరు 13న గురు సత్కారం వేడుకలు, 14న స్వర్ణోత్సవాల ఆత్మీయ సమ్మేళనం ఉంటుందన్నారు. వేడుకలకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

వృద్ధులు, కార్మికులతో ఫాదర్ శౌరెడ్డి

పాటిబండ్ల (పెదకూరపాడు), న్యూస్‌టుడే: క్రీస్తు మార్గం ఆచరణీయమని ఆశ్రమ దాత, గుంటూరు నగరంపాలెం పునీత ఆంథోని పుణ్యక్షేత్రం రెక్టార్ ఫాదర్ అల్లం శౌరెడ్డి అన్నారు. గురువారం పాటిబండ్లలోని కారుణ్య వృద్ధాశ్రమంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రకాశరావు, సుధీర్, సుదర్శన్, దేవయ్య, ఆశ్రమ కార్యదర్శి ఇన్నారెడ్డి, మేనేజర్ రాము పాల్గొన్నారు.

రెండో దశ.. రైతులకు భరోసా

భూసమీకరణకు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపు

అమరావతి, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన 29 గ్రామాల రైతులను ఆదర్శంగా తీసుకొని రెండో దశ భూసమీకరణకు గ్రామాల రైతులు ముందుకు రావాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం యండ్రాయిలో మంత్రి నారాయణతో కలిసి భూసమీకరణ గ్రామాల రైతులతో సమావేశమయ్యారు. గత వైకాపా ప్రభుత్వం నిర్వాకం వల్ల రాజధాని పనుల్లో జాప్యం జరిగిందని, రెండో దశలో ఆ సమస్య ఉండదని రైతులకు భరోసా ఇచ్చారు. వెంటనే ప్లాట్లు కేటాయించి వాటిలో నిర్మాణాలు మొదలు పెట్టుకునేందుకు సౌకర్యాల ఏర్పాటు ఉంటుందని, తొలి దశలో రైతులకు కల్పించిన ప్రయోజనాలే రెండో దశలోనూ ఉంటాయన్నారు.

మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్

చంద్రబాబుపై విశ్వాసంతోనే..



రాజధాని అమరావతి విశ్వనగరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చుదిద్దుతారనే విశ్వాసంతో నాలుగు ఎకరాల భూమి ఇచ్చేందుకు ముందుకు వచ్చా. మంత్రి నారాయణకు భూమి పత్రాలను అందజేసి తన సుముఖత తెలియజేశా. బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే అమరావతి నిర్మాణం త్వరితగతిన పూర్తికావాల్సిన అవసరం ఉంది. రాష్ట్రానికి రాజధాని ఎంత అవసరమో గుర్తించి రైతులు ప్రభుత్వానికి సహకరిస్తారు. -నంబూరు తులసిబాబు, భూసమీకరణకు భూమి ఇచ్చిన తొలి రైతు

రైతుల అభిప్రాయాలు గౌరవించాలి



రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. రైతుల నుంచి భూములు తీసుకునే ముందు అభిప్రాయాలను కూడా ప్రభుత్వం గౌరవించాలి. భూములకు సరైన ధర, కౌలు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలి. రాజధాని తమ ప్రాంతంలో వస్తే ఎంతో సంతోషమే. తమ కళ్ల ముందే నిర్మాణాలు పూర్తికావాలి. -రోశయ్య, వైకుంఠపురం

చికిత్స పొందుతూ యువకుడి మృతి

దాచేపల్లి : మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో నూతన విద్యుత్తు లైన్ పనులు చేస్తూ షాక్‌తో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు గురువారం మృతి చెందారు. కొత్తగూడెంలోని సత్యనారాయణపురానికి చెందిన బొర్రా రుక్మద్ కుమార్ (29) ఆర్‌డీఎస్ఎస్ విద్యుత్తు లైన్ పనుల కోసం వచ్చాడు. ప్రమాదవశాత్తు ప్రధాన వైర్ తగిలి షాక్‌కు గురయ్యాడు. పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ భాస్కర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు చెప్పారు.

ఒకరికి తీవ్ర గాయాలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి పట్టణంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన షేక్.సుభాని (25) గాయపడ్డాడు. ద్విచక్ర వాహనంపై పిడుగురాళ్ల నుంచి దాచేపల్లి వస్తుండగా బొలెరో వాహనం అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. సుభాని తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

ఆర్డరు 21 రూలు 52 సిపిసి నోటీసు

మహారాజశ్రీ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, సత్తెనపల్లి వారి కోర్టులో
EP No. 5/2023
OS No. 134/2018

బిట్వీన్:
దేవిశెట్టి శ్రీనివాసరావు - DHr
And
1. తాడేపల్లి వెంకట సత్యనారాయణ (Died)
2. తాడేపల్లి రాజేశ్వరి వగైరా - JDrs

To,
JDrs:
1. తాడేపల్లి రాజేశ్వరి, W/o. లేటు వెంకట సత్యనారాయణ
2. తాడేపల్లి రమేష్ కుమార్, S/o. వెంకట సత్యనారాయణ
3. తాడేపల్లి మహేంద్ర కుమార్, S/o. వెంకట సత్యనారాయణ
4. తాడేపల్లి శ్రీనివాస్, S/o. లేటు వెంకట సత్యనారాయణ
అందరిది డోర్ నెం. 2-45, పెదనెమలిపురి గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు E.P.లోని డిక్రీ బాకీ వసూలు నిమిత్తం 1వ JDR తాలూకు EP షెడ్యూలు Amountను బ్రాంచి మేనేజర్, SBI మెయిన్ బ్రాంచి, పిడుగురాళ్ళ నుండి జప్తు పరచమని కోరుచూ DHr EP దాఖలు చేసినందున మీ అప్పీరెన్స్ నిమిత్తం ది. 8-12-2025 తేదీన పై కోర్టు వారి యెదుట వాయిదా ఉండి యున్నది. గాన వాయిదా రోజున ఉదయం 10.30 గం॥ మీరు స్వయంగా గానీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
॥కోర్టు వారి ఉత్తర్వులతో॥

వాయిదా తేదీ 8-12-2025
చావా బాబురావు
DHr తరుపు న్యాయవాది, సత్తెనపల్లి

(c) eenadu

కార్యకర్తల బలంతో నడిచే పార్టీ తెలుగుదేశం

ఉత్తమ కార్యకర్తగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ముఖలింగం

పార్వతీపురం, భామిని, సీతంపేట, న్యూస్‌టుడే

కార్యకర్తల బలంతో నడిచే పార్టీ తెలుగుదేశం అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మన్యం జిల్లా భామినిలో పాలకొండ నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు, పార్టీ నేతలతో ప్రత్యేక సమావేశం గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని.. చేసిన

ఉత్తరాంధ్రే వెన్నెముక..

. సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో 34 సీట్లకు 31 సీట్లు మన అభ్యర్థులు గెలిచారని, గిరిజన ప్రాంతంలోనూ 2004 తరువాత అత్యధిక సీట్లు సాధించామన్నారు. ఈ విజయం మనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. గిరిజనుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఉత్తరాంధ్ర ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతమని, ఇప్పుడు బ్యాక్‌బోన్ ప్రాంతమని ప్రకటించారు. చిత్తశుద్ధి, పట్టుదలతో ముందుకు సాగుదామని అన్నారు.

● శ్రేణులతో మంత్రి లోకేశ్

వాటిని చెప్పుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సాంకేతికతతో కార్యకర్తల పనితీరు మదింపు చేసుకుని నేడు ఉత్తమంగా పలువురిని గుర్తించినట్లు తెలిపారు. కొంతమంది నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కార్యకర్తలే ఎల్లవేళలా మాతో ఉంటున్నారని అభినందించారు. చంద్రబాబునాయుడును అన్యాయంగా 53 రోజులు జైలులో ఉంచినప్పుడు శ్రేణులంతా అండగా నిలబడ్డారని అన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి

ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యకర్తలతో ఫొటో దిగి, వారిలో ఉత్సాహాన్ని నింపారు. పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి దామచర్ల సత్య, తెదేపా అరకు పార్లమెంటరీ ఇన్‌ఛార్జి, జీసీసీ ఛైర్మన్ కె.శ్రవణ్‌కుమార్, పాలకొండ పార్టీ ఇన్‌ఛార్జి పి.భూదేవి పాల్గొన్నారు. మంత్రి లోకేశ్‌ను పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ, కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు వర్గాల ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు.

మంత్రికి సమస్య విన్నవిస్తున్న దివ్యాంగురాలు

సీఎం సభకు సర్వం సిద్ధం

● నేడు భామిని రానున్న చంద్రబాబు

పార్వతీపురం, భామిని, సీతంపేట, పాలకొండ, న్యూస్‌టుడే

ఉదయం 10.20 గంటలకు	హెలికాప్టర్లో భామిని రాక
10.30 నుంచి 10.50	కనీస పఠన సామర్థ్యం హామీ ఇచ్చే కార్యక్రమం పాఠశాలలో ప్రారంభం.
10.50 - 11.10	లోకేశ్‌తో కలిసి పాఠశాల స్పోర్ట్స్, జీవశాస్త్రం ప్రయోగశాలల సందర్శన
11.15 - 11.30	విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశానికి హాజరు
11.30 - 11.45	బోధనకు సంబంధించి వినూత్న పద్ధతులపై ప్రదర్శన
11.45 - 11.50	విద్యార్థులు, తల్లిదండ్రులు, గురువులతో ఫొటో సెషన్
11.50 - 11.55	పాఠశాల నుంచి ప్రజావేదికకు రాక
మధ్యాహ్నం 12 నుంచి 12.05	ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రసంగం
12.20 - 12.40	విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ ప్రసంగం
12.40 - 12.45	ఆత్మరక్షణ నైపుణ్యంపై విద్యార్థుల ప్రదర్శన
12.45 - 1.25	ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం
1.25 నుంచి 1.55	విద్యార్థులతో కలిసి సీఎం మధ్యాహ్న భోజనం

☛ 2.00 గంటలకు తిరుగు ప్రయాణం.

భామిని మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పాల్గొనాల్సిన సభకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో మెగా పేరెంట్, టీచర్ సమావేశానికి ఆయన హాజరు కానున్నారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంలో కనీస సామర్థ్యం అందిస్తామని ఈ వేదికపై హామీ ఇవ్వనున్నారు. ఉదయం 10.20 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ముఖ్యమంత్రి, మానవవనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గురువారం హెలికాప్టర్, సీఎం వాహన శ్రేణితో ట్రయల్ రన్ నిర్వహించారు. భద్రత ఏర్పాట్లను విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ గురువారం పరిశీలించారు. ఎస్పీ మాధవరెడ్డితో ఏర్పాట్లపై చర్చించారు. పాలకొండ డీఎస్పీ రాంబాబు, ఇతర అధికారులు బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు.

సభాప్రాంగణంలో భద్రతా బలగాలు

భామిని వస్తున్న మూడో ముఖ్యమంత్రి

భామిని మండలానికి ఇప్పటి వరకు ఇద్దరు ముఖ్యమంత్రులే వచ్చారు. తాజాగా ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు శుక్రవారం రానుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వంశధార నదిపై నేరడి బ్యారేజీ ప్రథమ దశ పనుల ప్రారంభానికి అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 1961లో వచ్చారు. ఆయన వేసిన శిలాఫలకం నేటికీ ఉంది. 1980లో వంశధారకు వచ్చిన భారీ వరద మండలంలోని పలు ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆ సమయంలో నాటి సీఎం అంజయ్య పర్యటించారు. తాజాగా సీఎం రానుండడంతో ఏళ్ల నాటి తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో ప్రజలు ఉన్నారు.

రాష్ట్ర అధికారుల పరిశీలన

రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, పాఠశాల విద్యా కమిషనర్ విజయరామరాజు, సీఎంవో అధికారులు, కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఇతర అధికారులు గురువారం ఏర్పాట్లు పరిశీలించారు. తెదేపా అరకు పార్లమెంట్ ఇన్‌ఛార్జి, జీసీసీ ఛైర్మన్ శ్రావణ్ కుమార్, పాలకొండ తెదేపా ఇన్‌ఛార్జి పడాల భూదేవి తదితరులు అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

ట్రయల్ రన్‌లో భాగంగా వచ్చిన హెలికాప్టర్

చంద్రన్న మీరే వెలుగు నింపాలి.. 14లో

ఐటీడీఏలో నేడు పీజీఆర్ఎస్ రద్దు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేసినట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. భామిని ఆదర్శ పాఠశాలలో మెగా పీటీఎం సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు. గిరిజనులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి వీరఘట్టం మండలం పీవీఆర్ పురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సిద్ధం చేసిన ఆహ్వాన పత్రికలు – న్యూస్‌టుడే, వీరఘట్టం

కుంకుమార్చన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా పాలకొండ పురటాల పోలమాంబ ఆలయంలో గురువారం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

కదలవు.. వదలవు!

జియ్యమ్మవలస మండలానికి చేరుకున్న ఎనిమిది కరిరాజుల గుంపు చింతలబెలగాం సమీపంలో గురువారం తిష్ఠ వేసింది. ఈ మేరకు ఆ ప్రాంతంలో అరటి పంట, వరి విస్తారంగా ఉండడంతో పంటలు పాడు చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో కోతలు ముమ్మరంగా చేపడుతున్నారు. దీంతో పంట పొలాలకు వెళ్లడానికి భయపడుతున్నారు. ట్రాకర్లు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.
– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

చింతలబెలగాంలో ఏనుగుల గుంపు



(c) eenadu

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్ | Organised by: ఈనాడు | Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, పెదపాడు విలేజ్ శ్రీకాకుళం - 532 401

వివరాలకు: 90634 38852

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

పార్వతీపురం ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన పత్రికలు

అమ్మానాన్నా.. ఇదే మా ఆహ్వానం

జిల్లాలో ఏ బడిలో చూసినా పండగ వాతావరణం కనిపిస్తోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని బలోపేతం చేసి.. విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు కూటమి ప్రభుత్వం శుక్రవారం మెగా పేరెంట్, టీచర్ సమావేశం (పీటీఎం) నిర్వహిస్తోంది. జిల్లాలోని భామినిలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ రానున్నారు. ఈ నేపథ్యంలో మిగతా పాఠశాలల్లోనూ పీటీఎం ఘనంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టారు. తల్లిదండ్రులకు స్వాగతం పలికేందుకు బడిని అందంగా అలంకరించారు. అమ్మానాన్నకు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు గ్రీటింగ్ కార్డులు తయారు చేశారు.

సీతానగరం మండలం జోగింపేటలోని కేజీబీవీలో ఆహ్వాన పత్రికలు

– న్యూస్‌టుడే, సీతానగరం, వీరఘట్టం, పార్వతీపురం పట్టణం

నమో భగవతే రుద్రాయ

సాలూరు పట్టణంలోని పంచముఖేశ్వర స్వామి ఆలయంలో సనాతన ధర్మపరిషత్ ఆధ్వర్యంలో శ్రీ రుద్ర యాగం పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా లింగాన్ని పంచముఖ రుద్రాక్షలతో అలంకరించారు. బాలా త్రిపుర సుందరీ సమేత స్వామికి సహస్ర కలశాభిషేకం చేశారు.

–న్యూస్‌టుడే, సాలూరు

దేశరక్షణలో నౌకాదళం సేవలు విలువైనవి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం కోరుకొండ సైనిక్‌స్కూల్‌లో నౌకాదళ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్. శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తీరంలో దేశ రక్షణకు నౌకాదళం చేస్తున్న సేవలను ఆయన విద్యార్థులకు వివరించారు. నౌకాదళం చరిత్ర, జాతీయ భద్రతలో నావికులు చేసిన పోరాటాన్ని వివరించారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడానికి వీడియోలను ప్రదర్శించారు. యూపీఎస్సీ విజేతలుగా నిలిచిన క్యాడెట్లు కోవిద్, వివేక్ ఆదిత్య, మనీష్, ప్రణీత్‌వర్మలు యుద్ధనౌకలతో వీరోచిత పోరాటాలను తెలిపారు. సహాయ ప్రిన్సిపల్ వింగ్ కమాండర్ కిరణ్, పరిపాలనాధికారి అథుల్‌జాన్ థామస్, నేవీ వింగ్ ఏఎన్‌వో మెహర్‌శ్రీ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఎస్.ఎస్.శాస్త్రి, కిరణ్, విద్యార్థులు

దీన్ని రోడ్డంటారా.. వెళ్తే ఉంటారా!

కురుపాం మండలంలోని కాకిలి నుంచి పిరాంగూడ, లిక్కిడి వలస, లిక్కిడి మీదుగా ఒబ్బంగిగూడ, ఒబ్బంగి వెళ్లే రహదారి రాళ్లు తేలి ప్రమాదకరంగా మారిందని ఆ ప్రాంత గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుని మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. పరిశీలించి, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారి ఎస్.అప్పారావు తెలిపారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

చంద్రన్నా.. మీరే వెలుగు నింపాలి

ఈనాడు, పార్వతీపురం మన్యం, న్యూస్‌టుడే, పార్వతీపురం, పాలకొండ, గ్రామీణం, భామిని, సాలూరు, సీతంపేట

అపార ప్రకృతి సంపద ఉమ్మడి జిల్లా సొంతం. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజానీకంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మన్యం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఏళ్లుగా పడుతున్న అవస్థలకు పరిష్కార మార్గం చూపాలని జిల్లావాసులు విన్నవిస్తున్నారు.

నిలిచిన పూర్ణపాడు వంతెన

వ్యవసాయం చేస్తే..

ఉభయ జిల్లాల్లో సుమారు 8 లక్షల మంది రైతు కుటుంబాలు వర్షాధారంపై పంటలు సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేసే ఆశయంతో తోటపల్లి జలాశయం ప్రాజెక్ట్ పనులు ప్రారంభించినా నేటికీ పూర్తికాలేదు. దీంతో పాటు ప్రాధాన్యమిచ్చిన మరో మూడు ప్రాజెక్టులు సైతం అసంపూర్తిగా మిగిలాయి. జలాశయం పాత ఆయకట్టు కాలువల ఆధునికీకరణ పనులు రూ.300 కోట్లతో చేపట్టేందుకు ఆర్భాటంగా శంకుస్థాపన చేసి ఆపేశారు. అవసరమైన నిధులు మంజూరు చేసి, చెంతన ఉన్న తోటపల్లి నీరు అందించాలి. నారాయణపురం ఆనకట్ట, నాగావళి-చంపావతి నదుల అనుసంధానం పనులకు కనీసం రూ.100 కోట్లు నిధులు అవసరం.

వాగ్దానాలకే వారధి

కొమరాడ మండలంలో అసంపూర్తి పూర్ణపాడు-లాబేసు వంతెన. ఈ వంతెన పూర్తిచేయక ఎగువ ప్రాంతంలోని గిరిజనుల అవస్థలు వర్ణనాతీతం. సకాలంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు వదిలేస్తున్నారు. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించి దీన్ని పూర్తిచేయాల్సి ఉంది.

ఇన్‌ఛార్జులతో ఎన్నాళ్లు

మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జుల పాలన సాగుతోంది. సుమారు 38 విభాగాధిపతుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కీలక శాఖలైన వ్యవసాయ, విద్య, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్, మత్స్య, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖల్లో తక్షణం ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టాలి.

వీటితో పాటు..

■ కురుపాం ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి.

■ గుమ్మడిగెడ్డపై జలాశయం నిర్మాణం ప్రజల చిరకాల స్వప్నం.

■ పార్వతీపురం, సీతంపేటలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు పూర్తి చేసే దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

■ మన్యంలో ఏనుగుల గుంపుతో పంట, ఆస్తి నష్టం జరుగుతోంది. కుంకీ ఏనుగులతో వాటిని కట్టడి చేస్తామని ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంది.

■ జిల్లాలోని రెండు ఐటీడీఏలు బలహీన పడుతున్నాయి. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఈ సంస్థలు ఇప్పుడు కాసుల లేమితో కునారిల్లుతున్నాయి. ఇన్‌ఛార్జుల పాలన నుంచి వీటికి విముక్తి కల్పించాలి.

■ సాలూరు పట్టణంలోని లారీ మోటారు పరిశ్రమ రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఉంది. 2010లో ఆటోనగర్ నిర్మాణానికి అప్పటి ఎస్పీ సౌమ్యామిశ్రా శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు కాక పోవడంతో అభివృద్ధికి నోచుకోలేదు.

■ పాలకొండలో నాన్‌అమృత్ పథకంలో రూ.57 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకం పనులు ఆగిపోయాయి.

■ డోలీ మోతలు లేని రోడ్ల శాశ్వత పనులు చేపట్టాలి.

■ మన్యంలో జీడి, పనస, సీతాఫలం, పసుపు తదితర అటవీ ఉత్పత్తులతో పాటు చిరుధాన్యాలు ప్రతి ఏటా అధికంగా పండుతాయి. ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే గిరిజనులకు గిట్టుబాటు ధర లభిస్తుంది.

■ భామిని మండలంలో బగ్గామర్రిపాడు గెడ్డపై వంతెన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2002లో కూలింది. చిన్న వర్షానికి బత్తిలి, కొత్తూరు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. 2003లో కాజ్‌వే నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా పనుల్లేవు.

■ గర్భిణుల వసతి గృహాల నిర్వహణ తీసికట్టుగా ఉంది. అవసరమైన నిధులు సమకూర్చి గిరిపుత్రికలకు ఊపిరిపోయాలి.

మొక్కజొన్న రైతులకు టోకరా

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెలపర్తిలో మొక్కజొన్న రైతులకు ఓ వ్యాపారి టోకరా వేసి ఐపీ పెట్టడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నెలపర్తి, పాచిపెంట మండలంలోని పలు గ్రామస్థులు నవంబరులో అనపర్తికి చెందిన పొలగం వీరవెంకటరెడ్డి అనే వ్యాపారికి మొక్కజొన్న విక్రయించారు. గతంలోనూ అతనికే విక్రయించడంతో డబ్బులు చెల్లించకున్నా సరకు ఇచ్చేశారు. నగదు ఇవ్వకుండా, చరవాణి ((స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యాడు. పలువురు గత నెలలో మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం ఇవ్వడంతో చర్యలకు పోలీసులను ఆమె ఆదేశించారు. దీంతో సాలూరు గ్రామీణ పోలీసులు గత నెల 24న వీరవెంకటరెడ్డిపై కేసు నమోదు చేశారు. 16 మంది రైతులకు దాదాపు రూ.17 లక్షలు ఇవ్వకుండా పరారైనట్లు కేసు నమోదు చేశారు. తాజాగా సదరు వ్యక్తి ఐపీ పెట్టి బొబ్బిలి కోర్టు ద్వారా రైతులకు నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారు. పోలీసు విచారణ జరుగుతుందని ఎస్సై నర్సింహమూర్తి తెలిపారు.

14న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

కొత్తవలస: జిల్లా స్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 14న విజయనగరం డీఎస్‌ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తెలిపారు. సింగిల్, డబుల్స్, మిక్స్‌డ్ విభాగాల్లో ఉంటాయని, ప్రతిభ చూపిన వారిని ఫిబ్రవరిలో జరగనున్న రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారన్నారు. వివరాలకు 90301 85690ను సంప్రదించాలన్నారు.

'బాలికలు చదువుకునేందుకు ప్రోత్సహిస్తాం'

గంట్యాడ, న్యూస్‌టుడే: బాలికలు చదువుకోవాలని వారికి తాము పూర్తి సహకారం అందిస్తామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(గ్రీన్‌ఫీల్డ్) పీడీ రోహిత్ కుమార్ అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి పదో తరగతి చదువుతున్న 137 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం ఝాన్సీ ఎన్‌హెచ్ఏఐ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ డిప్యూటీ మేనేజర్ కిరణ్‌కుమార్, శనపతి రాజశేఖర్, గంట్యాడ తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఎంఈవో వెంకటరావు, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసరావు, విద్యా కమిటీ ఛైర్మన్ సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్లతో బాలికలు. చిత్రంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పీడీ రోహిత్ కుమార్ తదితరులు

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం|| డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

వైజాగ్ సిటీ, పైడిభీమవరం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. రూమ్, భోజనం. జీతం: 20 వేలు, 36 వేలు. 9014709272.

విశాఖపోర్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M) కావలెను. డ్యూ: 12 గం॥. జీ: 25,000/-, వ॥ 45 సం॥లోపు 10th పాస్ & ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీలో అనుభవం ఉన్న సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 7396869911, 9959925735.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

మ్యూజియంగా గురజాడ గృహం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గురజాడ గృహం గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. డీఆర్సీ సమావేశానికి హాజరైన ఆమె అనంతరం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. నగరంలోని మహాకవి గురజాడ అప్పారావు గృహమంటే పవిత్రత ఉందన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కాపలాదారుని పెట్టాలని సూచించారు. ప్రతిదీ పోలీసు, రెవెన్యూ అధికారుల వల్ల సాధ్యం కాదని, సామాజిక స్పృహ కలిగిన వారూ బాధ్యత తీసుకోవాలన్నారు. గురజాడ గృహాన్ని మ్యూజియంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మాక్ అసెంబ్లీ నిర్వహణతో విద్యార్థుల్లో మంత్రి అనిత భరోసా నింపారన్నారు. పేదలకు రెండేళ్లలో ఇళ్లు నిర్మిస్తామన్నారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అదితి, నాగ మాధవి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80081 11237

వసతి గృహంలో విద్యార్థిని ఆత్మహత్య

విజయనగరం మయూరికూడలి, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వసతిగృహంలో పంకాకు ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయనగరంలో గురువారం చోటుచేసుకుంది. దీనిపై రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా గార మండలం చినతోణంగి గ్రామానికి చెందిన కల్లి స్వాతి మహారాజా కళాశాలలో బీజెడ్‌సీ డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. లెంకవీధిలోని బీసీ వసతిగృహంలో ఉంటోంది. గురువారం ఉదయం అల్పాహారం తీసుకుంది. మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినులు.. స్వాతి గదిలో పంకాకు ఉరేసుకుని ఉండడాన్ని చూసి, సంరక్షణాధికారి, సీఐ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా సాధికారిత అధికారిణి జ్యోతిశ్రీకి సమాచారం ఇచ్చారు. కళాశాలకు వెళ్లే సమయంలో కడుపునొప్పిగా ఉందని తెలిపినట్లు తోటి విద్యార్థులు చెప్పారు. విద్యార్థిని ఇటీవల సెలవుపై ఇంటికెళ్లి పదిరోజులైనా రాకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా, విషజ్వరం కారణంగా రాలేదని వారు బదులిచ్చారని, రెండ్రోజుల కిందటే మళ్లీ హాస్టల్‌లో చేరినట్లు వసతిగృహ సిబ్బంది చెబుతున్నారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కాదంటూ ఆమె రాసినట్లు భావిస్తున్న ఓ లేఖ దొరికినట్లు సీఐ తెలిపారు. సాయంత్రం ఆసుపత్రికి చేరుకున్న ఆమె తల్లిదండ్రులు మరణానికి కారణం చెప్పాలని, అప్పటి వరకూ ఫిర్యాదు చేయబోమని పోలీసులకు తేల్చిచెప్పారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



వినోద్ కుమార్ (పాత చిత్రం)

పాచిపెంట, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయలు దేరిన కొంత సమయానికే రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మక్కువ మండలం కవిరి పల్లి గ్రామానికి చెందిన అలమండ వినోద్‌కుమార్(35) పాచిపెంట మండలం చెరుకుపల్లి గ్రామంలో అత్తవారి ఇంటి వద్ద మూడేళ్లుగా భార్య దివ్య, పిల్లలతో కలిసి ఉంటున్నారు. సాలూరు పట్టణం శివారులో ఓ దాబాలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటినుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. సాలూరు నుంచి వస్తున్న మినీ వ్యాన్ పనుకువలస జాతీయ రహదారి శ్యామలగౌరీపురం గ్రామ సమీపంలో వినోద్‌కుమార్‌ను బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలిలోనే ఆయన మృతి చెందారు. వ్యాన్ చోదకుడు నూకరాజును సాలూరు ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ సమర్పణరావు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

కోస్టు గార్డు అపహరణ కేసులో నలుగురి అరెస్టు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వ్యక్తి అపహరణ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు గ్రామీణ సీఐ బి.లక్ష్మణరావు తెలిపారు. కేసు వివరాలను ఆయన స్థానిక స్టేషన్‌లో వెల్లడించారు. విశాఖలో కోస్టుగార్డుగా ఉద్యోగం చేస్తున్న మహేష్‌కుమార్ యాదవ్ గత నెల 23న తన స్నేహితుడిని కలవడానికి విజయనగరం వచ్చారు. రామనారాయణం వెళ్లేదారిలో కొందరు వ్యక్తులు వచ్చి ఆయనను కారులోకి బలవంతంగా ఎక్కించి తీసుకెళ్లారు. దాడికి పాల్పడి, ఒంటిపై ఉన్న బంగారం, రూ.10 వేలు నగదు దోచుకున్నారు. మరుసటి రోజు ఖాళీ పేపరుపై సంతకాలు చేయించుకుని, రూ.20 లక్షలు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారు. అనంతరం విశాఖలో విడిచిపెట్టారు. ఆయన ఫిర్యాదు మేరకు విజయనగరం గ్రామీణ పోలీసులు అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బృందాలుగా ఏర్పడి..: ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తున్నారు. కిడ్నాప్‌కు కారణమైన నగరానికి చెందిన కిలపర్తి నాగంనాయుడు, కొన్న రామకృష్ణ, విశాఖకు చెందిన బుడ్డ పరమేష్, నేలతేటి చిరంజీవిలను బుధవారం మధ్యాహ్నం చెల్లూరు బైపాస్ రోడ్డు వద్ద ఓ లేఅవుట్‌లో పట్టుకుని, అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు చెప్పారు. నిందితుల నుంచి మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసులో మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

కేసు వివరాలను వెల్లడిస్తున్న గ్రామీణ సీఐ లక్ష్మణరావు

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? కురుపాం గ్రామ వీధి కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. - **అనిల్, స్థానికుడు** ★ మురుగు తొలగిస్తాం. దోమల మందు పిచికారీ చేయిస్తాం - **కె.సురేష్, పంచాయతీ ఈవో** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? జీటీవాడలో రహదారి పక్కన మురుగు నిల్వ ఉంటోంది. - **స్థానికులు** ★ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. -**కె.ధర్మారావు, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

? నారన్నాయుడువలస ఉన్నత పాఠశాల మైదానం గోతులతో నిండి ఉంది. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. - **తల్లిదండ్రులు** ★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, చర్యలు చేపడతాం. - **సామల సింహాచలం, ఎంఈవో** – న్యూస్‌టుడే, బలిజిపేట

? పెదబోగిల చర్చి సమీపంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. - **అప్పారావు, స్థానికుడు** ★ చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - **సురేష్, ఈవో** – న్యూస్‌టుడే, సీతానగరం

? పార్వతీపురం నుంచి గోపాలపురం వెళ్లే మార్గంలో అమ్మవారి కోవెల సమీపంలోని ఖానా పక్కన గండి పడింది. - **రమణయ్య, గోపాలపురం** ★ సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తాం. -**పాపారావు, ఉప ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? పాలకొండ తమ్మినాయుడు నగర్‌లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. - **అను, విద్యార్థిని** ★ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -**దేవీవరప్రసాద్, నగర పంచాయతీ ఏఈ** -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

జీతాలు ఇవ్వకుంటే ఆందోళన: సాలూరు: పారిశుద్ధ్య కార్మికుల జీతాలు సకాలంలో చెల్లించకుంటే ఆందోళన తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాయుడు అన్నారు. పుర కమిషనర్‌తో కార్మిక సంఘ నాయకులు సమావేశమయ్యారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రవి, శంకరరావు, రాముడు, కార్మికులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన తుమ్మలపల్లి చిన్నప్పలనాయుడు S/o. లేటు తుమ్మలపల్లి సత్యం నాయుడు, పనుకువలస గ్రామం, పాలకొండ మండలం, పార్వతీపురం మన్యం జిల్లా ఇచ్చిన భోగట్టాపై ప్రజయావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి Item No. 1 to 6 నా క్లయింటుకు సంపూర్ణ హక్కు అనుభవం కలిగి యున్నారు. సదరు ఆస్తి నా క్లయింటు వారసత్వం అయి యున్నవి. ఈ ఆస్తిని నా క్లయింటు తల్లిగారైన తుమ్మలపల్లి రాముడమ్మ, నా క్లయింటు తండ్రి గారి మరణానంతరం రాముడమ్మ పేరు మీద పట్టాదారు పాసు పుస్తకములు, 1బిలు మార్చడం జరిగింది. సదరు ఆస్తిని నా క్లయింటుకు తెలియకుండా తుమ్మలపల్లి రాముడమ్మ Item No. 2 ఆమె అల్లుడు ఉదయాన వెంకట దుర్గారావు పేరున 0.30 సెంట్లు, అదే విధంగా Item No. 3 ఆమె కుమార్తె ఉదయాన పుణ్యవతి పేరున 0.19 సెంట్లు రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ చేసి యున్నారు. మిగిలిన Item Nos. 1, 4, 5, 6 మా క్లయింటు అమ్మగారి పేరు మీద ఉన్నవి.

ఈ క్రింది తెలుపబడిన ఆస్తులన్నియు వారసత్వపు Un-partitioned Property అయి ఉన్నవి. నా క్లయింటు తల్లిగారికి క్రయ విక్రయాలు చేయుటకు గాని, ఆమె అల్లుడి మీద ప్రేమ కలిగి అతని అప్పులు తీర్మానించు నిమిత్తము నా క్లయింటు వారసత్వపు ఆస్తులను నా క్లయింటుకు తెలియకుండా అమ్మివేయుటకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలియవచ్చినది. ఈ ఆస్తులపై తుమ్మలపల్లి రాముడమ్మకు ఎట్టి దాన, విక్రయ సత్వాధికార హక్కులు లేవని ఈ ప్రకటన ద్వారా తెలియచేస్తూ, ఇదివరకూ ఆమె చేసిన రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్స్ చెల్లవనియు, అదే విధంగా ఈ ఆస్తులను క్రయ విక్రయాలు చేసిన యెడల క్రయ విక్రయాలు చేసిన వారిపై నా క్లయింటు తగు చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొందురనియు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరాలు:

Item No. 1 : పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ మండలం, పాలకొండ సబ్.డి., దుగ్గి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం. 70-7 లో య.0.25 సెంట్లు - తూ: దూబ వెంకట రమణ ఖాళీ స్థలము, ప: పొడుగు కళ్యాణచక్రవర్తి ఖాళీ స్థలము, ఉ: ఉదయాన వెంకట దుర్గారావు ఖాళీ స్థలము, ద: CSP రోడ్డు

Item No. 2 : డిటో చిరునామాలో సర్వే నెం. 70-2 లో య.0.30 సెంట్లు - తూ: దూబ వెంకట రమణ ఖాళీ స్థలము, ప: నేతల వంశీ భూమి, ఉ: మెరగల మౌళి భూమి, ద: తుమ్మలపల్లి రాముడమ్మ గారి భూమి

Item No. 3 : డిటో చిరునామాలో సర్వే నెం.70-2 లో య.0.19 సెంట్లు - తూ: మెరగల మురళి భూమి, ప: మెరగల క్రిష్ణ భూమి, ఉ: తుమ్మలపల్లి సత్యవతి భూమి, ద: మెరగల క్రిష్ణ భూమి

Item No. 4 : డిటో చిరునామాలో సర్వే నెం. 82-7 లో య.0.15 సెంట్లు - తూ: మెరగల మురళి భూమి, ప: తుమ్మలపల్లి సత్యవతి భూమి ఉ: తుమ్మలపల్లి సత్యవతి భూమి, ద: మెరగల మురళి భూమి

Item No. 5 : డిటో చిరునామాలో సర్వే నెం. 70-3 లో య.0.12 సెంట్లు తూ: తుమ్మలపల్లి సత్యవతి భూమి ప: పాశినిబిల్లి ముకుందరావు భూమి ఉ: పాశినిబిల్లి ముకుందరావు భూమి, ద: వి. కోటేలు, సింహాచలం భూమి

Item No. 6 : డిటో చిరునామాలో సర్వే నెం. 75-3 లో య. 0.08 సెంట్లు - తూ: తుమ్మలపల్లి సత్తెమ్మ భూమి ప: తుమ్మలపల్లి రాముడమ్మ భూమి ఉ: పాశినిబిల్లి ముకుందరావు భూమి, ద: తుమ్మలపల్లి సత్యవతి భూమి.

Palakonda,
Date: 3/12/25.

ఎన్ని రాజు M.Com., LL.B., LL.M., న్యాయవాది, పాలకొండ, సెల్ నెం. 94405 49484

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, SALURU Branch, Parvathipuram Manyam District,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. ARLI UMA** W/o Arli Eswara Rao by keeping the below mentioned schedule property of **Mr. ARLI ESWARA RAO** S/o A Poli Naidu as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Erstwhile Vizianagaram District, presently Parvathipuram Manyam District, Saluru Sub-District, Saluru Municipal Area, old Ward No.7, New Ward No.20, Northern side Chintala Veedhi Municipal Road, T S No.159-2 consisting of three items are measured as follows:
Item no.01: East to West : 7.5 feet or 2.28 meters, North to South : 22 feet or 6.71 meters, Totaling 18.33 Sq. yards or 15.39 meters
Item no.02: East to West : 8 feet or 2.44 meters, North to South : 15 feet or 4.57 meters, Totaling 13.33 Sq. yards or 11.19 meters
Item no.03: East to West : 12.5 feet or 3.81 meters, North to South: 21 feet or 6.40 meters, Totaling 29.16 Sq. yards or 24.49 meters, Item Nos. 1 to 3 totaling 60.82 sq. yards site together with RCC building ground floor:
Item no.01: East to West: 7.5 feet or 2.28 meters, North to South: 22 feet or 6.71 meters, Totaling 90 SFT
Item no.02: East to West: 8 feet or 2.44 meters, North to South: 15 feet or 4.57 meters, Totaling 120 SFT
Item no.03: East to West: 12.5 feet or 3.81 meters, North to South: 21 feet or 6.40 meters, Totaling 262.5 SFT
First Floor: Item no.01: East to West: 7.5 feet or 2.28 meters, North to South : 22 feet or 6.71 meters, Totaling 90 SFT
Item no.02: East to West : 12.5 feet or 3.81 meters, North to South: 21 feet or 6.40 meters, Totaling 262.5 SFT, Top floor doom: East to West 3 feet, North to South 24 and total property bounded by:

East	Joint wall between this property and property of Chandaka people
South	Chintal Veedhi Municipal Road with drain
West	RCC building of B Suri Babu to some extent and tiled house of K Vasu Deva Rao to some extent
North	Wall of this property

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI, Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar,
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam
Dt.04.12.2025
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

కోటి విద్యలు కూటి కొరకే.. కానీ ఆరోగ్యం సహకరించక, పరిస్థితులు అనుకూలించక పట్టెడన్నం కోసం ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారి ఆకలి తీర్చుతూ ప్రాణదాతలుగా మారుతున్నాయి పలు స్వచ్ఛంద సంస్థలు. పేదల చెంతకే ఆహారం తీసుకెళ్లి అందిస్తూ ఆప్యాయత పంచుతున్నాయి. మానవ సేవకు మించిన భాగ్యం లేదంటూ స్వచ్ఛంద సేవకు ముందుకొచ్చారు. ఒకటి, రెండు కాదు ఏళ్లుగా అభాగ్యుల ఆకలి తీర్చుతున్నారు. **శుక్రవారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం** సందర్భంగా కథనం.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, వీరఘట్టం, సాలూరు

అమ్మలా వడ్డిస్తూ.. అనురాగం పంచుతూ..

వృద్ధుడి ఇంటికెళ్లి క్యారేజీ అందజేస్తున్న సత్యసాయి సభ్యుడు

తల్లి మాట కోసం..

బాపట్ల జిల్లా జిల్లెళ్లమూడిలో అమ్మ దగ్గర భాషా ప్రావీణం పొందిన పార్వతీపురం పట్టణానికి చెందిన పూర్వ విద్యార్థులు 'అమ్మ సేవా సమితి'ని స్థాపించారు. అమ్మ చెప్పిన మాట కోసం చేయిచేయి కలిపారు. సొంత నిధులు, కొంత దాతల సహకారంతో 2021 ఆగస్టులో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించారు. రోజుకు 150-200 మంది పేద రోగుల సహాయకులకు ఆహారం ఉచితంగా అందిస్తున్నారు. ఏడాదికి 55 వేల మందికి ప్రసాద వితరణ జరుగుతోంది. ఈ లెక్కన నాలుగేళ్లలో 2.20 లక్షల మందికిపైగా ఆకలి తీర్చారు. అంతేకాదు దుప్పట్లు, రగ్గులు, దుస్తులు వంటివి అందజేస్తున్నారు.

ఇంటికే భోజనం

సత్యసాయి భక్తులు స్వచ్ఛందంగా సేవకు ముందుకొచ్చారు. 2021లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలో 13 గ్రామాల్లోని 100 మంది వృద్ధులు, అభాగ్యులకు ఇంటికి నేరుగా క్యారేజీ పంపిస్తున్నారు. సేవా సమితికి గురజాడ విద్యాసంస్థల యజమాని గుంట్రెడ్డి స్వామినాయుడు వీరఘట్టంలో 30 సెంట్ల స్థలం ఉచితంగా ఇచ్చారు. భోజనాలు తరలించేందుకు వాహనం సమకూర్చారు. శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేశారు.

నిత్యం.. వితరణ

పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో రోగుల సహాయకులకు లయన్స్ క్లబ్ సభ్యులు నిత్యం ప్రసాద వితరణ చేస్తున్నారు. 2021 నుంచి ప్రతి రోజు మధ్యాహ్నం 150 మందికిపైగా భోజనం అందజేస్తున్నారు. ఏడాదికి 54,750 మంది ఆకలి తీర్చుతున్నారు. ఇప్పటివరకు 2.19 లక్షల మందికిపైగా ఆహారం అందించామని క్లబ్ అధ్యక్షుడు చలపతిరావు తెలిపారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దైవాన్ని ప్రార్థించాలని ఎమ్మెల్యే బి.విజయచంద్ర కోరారు. గురువారం సాయంత్రం అడ్డాపుశీలలో శివాభిషేకం చేసి, గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. గతేడాది కన్నా ఈసారి జన సందోహం అధికంగా ఉంది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తవిటినాయుడు, రాష్ట్ర కొ.ఆ. కార్పొరేషన్ డైరెక్టర్ జీవినాయుడు, కూటమి నాయకులు, అధికారులు, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిప్రదక్షిణను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

డీడీవో కార్యాలయం ప్రారంభం

పాలకొండలో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జయకృష్ణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకమ్మపేటలో పాత సమీకృత వసతిగృహ సముదాయంలో గురువారం డీడీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పూజలు నిర్వహించి ప్రారంభించారు. డీడీవో గోపాలకృష్ణ, ఎంపీడీవో బి.వాసు, ఉపాధ్యక్షుడు అనిల్, కూటమి నాయకులు పొందూరు, శ్రీధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ★ పార్వతీపురం గ్రామీణం: సర్వసభ్యత్వంలో టీడీవో, డీడీవో, డ్వామా ఏపీడీ కార్యాలయ సముదాయాన్ని ఎమ్మెల్యే బి.విజయచంద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో డీడీవో రమేష్‌రామన్, ఎంపీడీవో సత్యం, సర్పంచి బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగం.. ప్రశంసనీయం

ప్రసంగిస్తున్న పార్వతీపురం కేపీఎం హైస్కూల్ విద్యార్థిని

కేపీఎం హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి 'ఈనాడు-ఈటీవీ' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు దోహదపడతాయని పార్వతీపురం కేపీఎం హైస్కూల్ హెచ్‌ఎం వై.అప్పలనాయుడు పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో 'విద్యార్థుల జీవితంపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో టి.తేజస్వినీచరణ్(7వ తరగతి), ఎం.సంధ్య(10వ తరగతి), ఎం.గణేష్(7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు లక్ష్మణనాయుడు, పి.రాజు, కృష్ణ, వెంకటనాయుడు బహుమతులు అందజేశారు. సాలూరు పట్టణంలోని గాడివీధి కేపీఎన్ పురపాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.నందిని (10వ తరగతి) ప్రథమ, సీహెచ్.శైలజ (10వ తరగతి) ద్వితీయ, కె.నవదీప్ (9వ తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. హెచ్‌ఎం సదాభార్గవి, ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం, పురపాలక, సాలూరు

విజేతలకు బహుమతులు అందిస్తున్న కేపీఎన్ పురపాలిక పాఠశాల హెచ్‌ఎం భార్గవి

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న సాలూరు కేపీఎన్ పురపాలిక పాఠశాల విద్యార్థులు

మంత్రి లోకేశ్‌కు ఘనస్వాగతం

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు పాలకొండలో నాయకులు ఘన స్వాగతం పలికారు. శ్రీకాకుళం వైపు నుంచి భామిని పర్యటనకు పాలకొండ మీదుగా వెళ్తున్న మంత్రి కాన్వాయ్ స్థానిక ఏలాం కూడలి వద్ద ఆగగా.. నియోజకవర్గ బాధ్యురాలు పడాల భూదేవి, అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు పి.కొండలరావు, నగర పంచాయతీ మాజీ అధ్యక్షురాలు విజయనిర్మల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరి హారతులు, గజమాలతో సత్కరించారు. ఆయన అందరికీ అభివాదం చేశారు. అనంతరం ఆయన సీతంపేట మీదుగా భామిని చేరుకున్నారు.

అమ్మో.. అంపావల్లి రోడ్డా

అంపావల్లి గ్రామంలోని ప్రధాన రహదారిని దాటేందుకు పాఠశాల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ సిమెంటు రహదారి, ఇరువైపులా కాలువలను నిర్మించారు. కానీ రహదారి కన్నా కాలువలు ఎత్తులో ఉండటంతో కిందకు వెళ్లాల్సిన వాడుకనీరు నిల్వ ఉంటోంది. ర.భ.శాఖ జేఈ రామ్మోహనరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

పర్యాటకాభివృద్ధికి కృషి చేయండి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మన్యంలోని అందమైన ప్రాంతాల్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఎస్టీ కమిషన్ సభ్యుడు కద్రక మల్లేశ్వరరావు కోరారు. అమరావతిలో పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌ను కలిసి వినతి అందించారు. కురుపాం నియోజకవర్గంలోని గుమ్మలక్ష్మీపురం మండలం కుస జలపాతం, సవర కోటపాడు ఉద్యాన కేంద్రం, కొమరాడ మండలం గుంప దేవాలయం, జాకూరు వ్యూ పాయింట్, తెలగపాడు, జొప్పంగి, రబ్బరు జలాశయం ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దాలన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

మంత్రికి వినతి అందిస్తున్న మల్లేశ్వరరావు

250 మందికి సోలార్ దీపాలు

వృద్ధురాలికి దీపాలు అందిస్తున్న సభ్యులు

కొమరాడ, న్యూస్‌టుడే: గ్రామాలకు వెలుగు ఇచ్చేందుకు సంస్థలు ముందుకు రావాలని బ్రేడ్స్ సంస్థ సీఈవో రామకృష్ణ రాజు అన్నారు. మార్కొండపుట్టిలో స్థాపించిన హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మార్కొండపుట్టి, పరుశురాంపురం, కళ్లికోట, విక్రాంపురం, రాజ్యలక్ష్మీపురంలో 250 మందికి సోలార్ లైట్లు పంపిణీ చేశారు. హెల్ప్ జనరల్ కార్యదర్శి ధనుంజయనాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గొట్టాపు త్రినాథం పాల్గొన్నారు.

గౌరునాయుడికి పురస్కారం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రముఖ కవి, 'పాడుదమా స్వేచ్ఛాగీతం' గేయ రచయిత గంటేడ గౌరునాయుడును.. తాపీ ధర్మారావు పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ మేరకు గురువారం సమాచారం అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 7న గుంటూరులో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదంలో రూ.1.25 లక్షలు బుగ్గి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో సంభవించిన అగ్ని ప్రమాదంలో రూ.2.25 లక్షలు విలువైన నగదు, సామగ్రి దహనమైన ఘటన పార్వతీపురం మండలంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. స్థానికుల వివరాల మేరకు.. వెంకంపేట గ్రామానికి చెందిన జె.జనార్దన్ దంపతులు గురువారం ఉదయం 9 గంటల సమయంలో పిల్లలను పాఠశాలకు పంపి, పనికి వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో నుంచి మంటలు వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక అధికారి ప్రభాకరరావుకు సమాచారం ఇచ్చారు. ఆయన సిబ్బందితో చేరుకుని తాళాలు పగులగొట్టి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ఇటీవల డ్వాక్రా రుణంగా వచ్చిన రూ.1.25 లక్షలు నగదు బూడిదైందని బాధితులు బోరుమన్నారు. సుమారు రూ.లక్ష విలువైన బీరువా, ఫ్రిడ్జ్, ఇన్వెర్టర్, దుస్తులు, వంట పాత్రలు, సరకులు కాలిపోయినట్లు అంచనా వేసి అధికారులకు నివేదిక అందించామని వీఆర్వో తెలిపారు. గ్రామీణ ఎస్సై సంతోషి బృందం వివరాలు సేకరిస్తున్నారు. తెదేపా నాయకుడు రవికుమార్ బాధిత కుటుంబానికి బియ్యం, సరకులు అందించారు.



ప్రమాదంలో కాలిపోయిన విద్యుత్తు సామగ్రి

వేధింపులను వ్యతిరేకిస్తూ పోరాటం

సాలూరు, న్యూస్‌టుడే: మహిళలపై శారీరక, మానసిక, డిజిటల్ వేధింపులు పెరిగాయని వీటిని అరికట్టేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని, లేకుంటే పోరాటం ఉద్ధృతం చేస్తామని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, లక్ష్మి అన్నారు. వేధింపులకు గురైన పట్టణానికి చెందిన మహిళ త్రివేణిని ఐద్వా నేతలు గురువారం పరామర్శించి ధైర్యం చెప్పారు. వేధింపులకు పాల్పడినవారిపై కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజలు మద్దతు తెలపాలి

పార్వతీపురం గ్రామీణం/కురుపాం: కూటమి ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు చేస్తున్న సేవలను తెలుసుకుని మద్దతు తెలపాలని పార్వతీపురం ఏఎంసీ ఛైర్‌పర్సన్ గొట్టాపు గౌరి కోరారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు గురువారం కురుపాం నియోజకవర్గంలోని ఆరు పోలింగు కేంద్రాల పరిధిలో ప్రజలతో క్షేత్రస్థాయిలో మాట్లాడారు. తెదేపా నాయకులు ఉన్నారు.

ప్రమాణ స్వీకారం

సీతానగరం: పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. మరిపివలస పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరై, మాట్లాడారు. పీఏసీఎస్ అధ్యక్షుడిగా జె.పకీరునాయుడు, సభ్యులుగా ఎం.యోగేశ్వరరావు, ఎస్.రాజు పాత్రుడుతో సీఈవో సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు.

కొట్లాటలో గాయాలు

పార్వతీపురం పట్టణం, బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలంలోని గౌరీపురం గ్రామానికి చెందిన రమేష్ పొలంలోంచి టి.గోవిందరావు ట్రాక్టరు తోలడంతో గురువారం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో తన భార్య నాగమణిని గోవిందరావు కర్రతో కొట్టడంతో రమేష్ అతనిపై దాడి చేశాడు. ఇరువురుకి గాయాలు కావడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

సాయి.. శరణు



పార్వతీపురం: పట్టణంలో ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

సాయి మందిరాల్లో గురువారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వేలాది మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పాలకొండ గ్రామీణం, గరుగుబిల్లి

గరుగుబిల్లిలో..



పాలకొండ: నక్కలపేట దత్తాత్రేయ ఆలయంలో..

కరకట్టలు కట్టేదెప్పుడో?

భామిని, న్యూస్‌టుడే: భామిని మండల పరిధిలోని వంశధారలో వరద పెరిగితే చాలు.. నదీ తీర గ్రామాలు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీని నివారణకు గత తెదేపా ప్రభుత్వంలో కరకట్టల పనులకు శ్రీకారం చుట్టారు. స్టేజ్-4 ప్యాకేజీ కింద భామిని మండలానికి 2007లో రూ.310 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఆమోదం లభించింది. అధికారులు 1,200 ఎకరాల భూమి అవసరమని అంచనా వేశారు. రైతుల నుంచి 600 ఎకరాలు సేకరించారు. పరిహారం మాత్రం చెల్లించలేదు. మళ్లీ 2017లో కొత్తగా అంచనాలు వేసి రూ.1,057 కోట్లు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించారు. 8 శాతం మాత్రమే చేసి ఆపేశారు. తర్వాత వచ్చిన వైకాపా కనీసం పట్టించుకోలేదు. దీంతో వంశధార నదిలో వరదలొస్తే భామిని మండలంలోని వందలాది ఎకరాలు ఏటా ముంపునకు గురవుతున్నాయి. కీసర, కోసలి, బిల్లుమడ, సింగిడి, లివిరి, ఘనసర, తాలాడ, సొలికిరి, పసుకిడి గ్రామాలు ముంపు బారిన పడుతున్నాయి. బత్తిలి నుంచి కోసలి వరకు సుమారు 30 కిలోమీటర్ల కరకట్టల నిర్మాణం కలగానే మిగిలింది. తెదేపా హయాంలో సొలికిరి వద్ద వంశధార నదిలో 5 చోట్ల గ్రోయిన్లు ఏర్పాటు చేయడంతో కొంతమేర ఉపశమనం కలిగిందని గ్రామస్థులు చెబుతున్నారు.

ఇటీవల వర్షానికి కీసర శివాలయంలోకి చేరిన వరద నీరు

శ్రద్ధాంజలి



నిరంతరం మా శ్రేయస్సు కోసం కృషిచేసిన మీరు భౌతికంగా మా నుండి దూరమైనారన్న నిజం నమ్మలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... భార్య: **సావిత్రమ్మ**

కీ॥శే॥ **దలాయి జానకయ్య**
మరణం: 24-11-2025
తెట్టేడివలస, పాచిపెంట మం॥

కుమారుడు	- కోడలు
రమణారావు	**- లక్ష్మి**
RI, MRO ఆఫీసు, పాచిపెంట	
కుమార్తెలు	- అల్లుళ్లు
పడాల రత్నాలు	**- పరమేసు**
మంచాల సావిత్రి	- డా॥ M. వెంకటరమణ
మంచాల లక్ష్మి	**- నారాయణరావు**

మనుమలు/ మనుమరాండ్రు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తే 05-12-25 దీ తెట్టేడివలస గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును

విశ్రాంత కార్మికుల నిరసన

సీతానగరం, న్యూస్‌టుడే: లచ్చయ్యపేటలో మూతపడ్డ ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం విశ్రాంత కార్మికులు, కుటుంబ సభ్యులు గురువారం నిరసన చేపట్టారు. యాజమాన్యం నుంచి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. మృతిచెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు పది రోజుల్లో చెల్లింపులు చేపడతామని సీఈవో సూర్యనారాయణ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ధాన్యం దోచుకుంటున్నారు

సాలూరు, న్యూస్‌టుడే: నాణ్యత, తేమ శాతం నెపంతో రైతులను మిల్లర్లు దోచుకుంటున్నారని గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణికి ఏఎంసీ ఛైర్మన్ ఎం. సూర్యనారాయణ, రైతులు ఫిర్యాదు చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్లపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

నేత్ర వైద్య శిబిరం

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యురాలు ఉషారాణి తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 69 మంది రోగులకు పరీక్షలు చేయగా 36 మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. వైద్యురాలు పావని, సిబ్బంది పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ

వీరఘట్టం: ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండడంతో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వై.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, ప్రిన్సిపల్ త్రినాథ్‌కు సూచనలు చేశారు.

విద్యుత్తు బిల్లులు రద్దు చేయాలి

కొమరాడ: నయ పంచాయతీ పరిధిలోని 9 గ్రామాల్లోని గిరిజనులకు విద్యుత్తు బిల్లు అధికంగా వచ్చిందంటూ సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబమూర్తి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఏఈ వెంకటరమణకు వినతి అందించారు.

స్వాగత శుభాకాంక్షలు

పార్వతీపురం మన్యం జిల్లా, భామిని మండలంలో "మెగా పేరెంట్ మీటింగ్‌కు" విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, విద్యాశాఖ మంత్రివర్యులు గౌ॥శ్రీ నారా లోకేష్ గారికి మరియు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

పి.స్వర్ణలత సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (FAC) పాలకొండ

స్వాగత శుభాకాంక్షలు

ఎం.సంతోష్‌కుమార్ Veterinary Asst. Surgeon
మరియు సిబ్బంది, Veterinary Dept, Bhamini(M)

స్వాగత శుభాకాంక్షలు

AE, Housing, Bhamini
మరియు సిబ్బంది హౌసింగ్ డిపార్ట్‌మెంట్, భామిని మండలం

స్వాగత శుభాకాంక్షలు

తే 05-12-2025 దీన భామిని మండలంలో జరుగుచున్న "మెగా పేరెంట్ మీటింగ్" కు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ॥శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మరియు విద్యాశాఖామంత్రివర్యులు గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి మా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది
ప్రభుత్వ జూనియర్ కళాశాల, భామిని మండలం

స్వాగత శుభాకాంక్షలు

మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - భామిని

స్వాగత శుభాకాంక్షలు

ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది A.P. Model School & College, BHAMINI

ఆలోచన అదిరే..!

ఆకట్టుకున్న ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రదర్శనలు

కలెక్టరేట్‌లో 'ఐడియా టు ఇంపాక్ట్' కార్యక్రమం

నోరు మెదపలేని రోగి తన చేతి వేళ్ల ద్వారా సంజ్ఞలు చేస్తే తన అవసరమేమిటో మాటల రూపంలో వెలువడితే... మానసిక వైకల్యం ఉన్న బాలికలు, మహిళలు రుతుస్రావం సమయంలో ఉపయోగించే ప్యాడ్స్ మార్చుకోవాల్సిన విషయం సెన్సార్ ద్వారా తెలిస్తే.. గొప్ప ప్రయోజనమే కదా.. ఇలాంటివి ఎన్నింటినో ఇంజినీరింగ్ విద్యార్థులు ఆవిష్కరించారు. ఒంగోలు ట్రిపుల్‌ఐటీ, క్విస్ కళాశాల విద్యార్థులు మానవాళి అవసరాలను తీర్చేవిధంగా తక్కువ ఖర్చుతో రూపొందించిన ప్రాజెక్టులను కలెక్టరేట్‌లో గురువారం 'ఐడియా టు ఇంపాక్ట్' పేరిట ప్రదర్శించారు. వీటిని కలెక్టర్ రాజాబాబు పరిశీలించి పనితీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేసేందుకు తాము ఆర్థిక సాయం అందిస్తామన్నారు. విద్యార్థులు మరిన్ని ఆవిష్కరణలు తీసుకొచ్చేవిధంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డీవీఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. –ఈనాడు, ఒంగోలు

రుతుస్రావం కష్టాలకు స్మార్ట్‌గా చెక్

మానసిక వైకల్యంతో బాధపడుతున్న యువతులు, మహిళలు రుతుస్రావం సమయంలో ప్యాడ్ నిండిన విషయం తెలియక మార్చుకోలేరు. దీనికి పరిష్కారంగా సెన్సార్ లేయర్ ప్యాడ్‌కు అమర్చుకుంటే నిండిన విషయంతోపాటు 8 గంటలకొకసారి అలర్ట్ ఫోన్‌కు గానీ, స్మార్ట్ వాచ్‌కు గానీ వస్తుంది. ఇందుకు కేవలం రూ.350 ఖర్చవుతుందని, నెల నెలా వీటిని 15 ఏళ్లపాటు వాడుకోవచ్చునని విద్యార్థినులు హారిక, లక్ష్మి వివరించారు.

నోరు మెదపలేని రోగి మాటలు వినిపిస్తే..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తోడుగా చేతివేళ్లతో సంజ్ఞ చేస్తే, అది మాటల్లో వ్యక్తపరిచే డిజిటల్ చేతి తొడుగును గణేష్, పఠాన్ మహ్మద్ సాథ్ రూపొందించారు. ఒక్కో అవసరానికి ఒక్కో వేలు కదుపుతూ ఉంటే అది వాయిస్‌గా వినిపిస్తుంది. ఇలా 120 రకాల వాయిస్‌లు వినిపిస్తాయి. రోగులు, మాట్లాడలేని వృద్ధులకు ఉపయోగపడుతుందన్నారు.

విద్యుత్తు అంతరాయంపై అప్రమత్తం

పరిశ్రమలు, ఆక్వా చెరువులు.. ఇలా ఎక్కడైనా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురైతే సంబంధిత సిబ్బంది సమస్య వెతికేందుకు గంటల సమయం పడుతుంది. సమస్యకు పరిష్కారంగా మైక్రో కంట్రోలర్స్‌ను తీగలకు అమర్చి, జీపీఎస్ ద్వారా సమస్యపై అలర్ట్ వస్తుందని విద్యార్థులు షేక్ మస్తాన్ షరీఫ్, సేతువర్ధన్ అవగాహన కల్పించారు.

నీటి ట్యాంకు ఖాళీపై హెచ్చరిక

నీళ్ల ట్యాంకు ఖాళీగా ఉన్నా, ఏ స్థాయిలో నీటిమట్టం ఉందనే విషయాన్ని సెన్సార్ల ద్వారా మోటారు ఆన్ ఆఫ్ అవుతుంది. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా ఎంత నీటి మట్టం ఉండాలో మార్చుకోవచ్చు. మోటారులో సాంకేతిక సమస్యలు ఎదురైతే డిస్‌ప్లేలో కనిపిస్తుందని విద్యార్థులు లిఖిత, మహ్మద్ తయ్యాబ్ వివరించారు.

ఎంతమందిని సస్పెండ్ చేసుకుంటూ పోతాం

వసతి గృహాల నిర్వహణ లోపాలపై కలెక్టర్ ఆగ్రహం

ఈనాడు, ఒంగోలు: కొనకనమిట్ల ఎస్సీ వసతిగృహంలో పిల్లలకు అల్పాహారం, భోజనం వడ్డించకుండా వ్యవహరించిన తీరుపై సాంఘిక సంక్షేమశాఖ అధికారులను కలెక్టర్ రాజాబాబు ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిను సస్పెండ్ చేశాం.. అని అధికారులు కలెక్టర్ వద్ద ప్రస్తావించారు. ఇలా ఎంతమందిని చేస్తారు... విధుల్లో జవాబుదారితనం పెరగాలే తప్ప సస్పెన్షన్లు కాదని కలెక్టర్ అన్నట్లు తెలిసింది. మద్దిపాడు బీసీ వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వేరుసెనగ చిక్కీలు పంచకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డెన్‌ను బదిలీ చేయాలని ఆదేశించారు. ఒంగోలు నగరంలోని వసతి గృహాల్లో బాలికల ఆకలి కేకలపై 'ఈనాడు'లో 'పాలకు పోటీ పడాలి...గుడ్డుకు వారం ఆగాలి' శీర్షికన ప్రచురితమైన కథనంపై కలెక్టర్ స్పందించారు. ఆయా వసతి గృహాల్లోని పరిస్థితిపై అధికారులను నివేదిక కోరారు.

మూడు నెలల్లోనే మడతెట్టేశారు!

వైకాపా పాలనలో 90,087 ఎకరాల ఫ్రీహోల్డ్

13,358 ఎకరాలు అక్రమమని గుర్తించినా చర్యల్లేవు

గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని చివరి మూడు నెలల్లో భారీగా భూదందాలు సాగించారు. వేలాది ఎకరాలు నిషేధిత జాబితా నుంచి తొలగించి ఆగమేఘాలపై అమ్ముకుని రూ.కోట్లు దిగమింగారు. పేదల జీవనధారమైన అసైన్డ్ భూములను గుట్టుచప్పుడు కాకుండా అధికారులతో చేతులు కలిపి బినామీల పేర్లతో కొట్టేశారు. భూఅక్రమాల భాగోతం గుర్తించి ఏడాదైనా భూములను స్వాధీనం చేసుకోలేదు సరికదా ఆయా అక్రమార్కులతో పాటు ఆయా శాఖల అధికారులపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. –న్యూస్‌టుడే, కనిగిరి

కందుకూరు రోడ్డులో గుర్తించిన ఫ్రీహోల్డ్ భూములు

◗ అసైన్డ్ భూముల కాలపరిమితి 20 ఏళ్లు దాటితే వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించి శాశ్వత యాజమాన్య హక్కులు కల్పించేవిధంగా చట్ట సవరణ చేశారు. జీవోను ప్రామాణికంగా తీసుకుని అసైన్డ్ భూములను ఫ్రీహోల్డ్ చేయాలి. అనంతరం ఆ భూములను రైతుల పేరిట మార్చాలి.

◗ సవరణను అడ్డుపెట్టుకుని అప్పటి వైకాపా నేతలు భూమి దాకా తెరలేపారు. ఉత్తర్వులు రాకముందే లబ్ధిదారులను భయపెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ప్రభుత్వ భూములను సైతం ఆక్రమించారు. భూమార్పిడి జరిగిన వెంటనే వెంచర్లు వేసి ప్లాట్లుగా మార్చి వాటిని అమ్ముకుని రూ.కోట్లు గడించారు.

విచారణతో వెలుగులోకి

కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 90,087 ఎకరాలు ఫ్రీహోల్డ్ చేయగా, వీటిలో 13,358 ఎకరాలు అక్రమమని తేల్చారు. ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్లు జరిగిన ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలపై నిగ్గు తేల్చాలని ప్రభుత్వం గతేడాది ఆదేశించింది. ఈ నేపథ్యంలో కనిగిరి ప్రాంతంలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా, భూపరిపాలనశాఖ ప్రధాన కమిషనర్ జయలక్ష్మి పర్యటించి విచారణ జరిపారు. ఇక్కడ అక్రమాలు జరిగినట్లు తేల్చి ప్రభుత్వానికి నివేదించారు. భూ అక్రమాలపై నిగ్గు తేల్చి ఏడాదైనా బాధ్యులపై ఎలాంటి చర్యల్లేవు. ఈ విషయమై కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డి మాట్లాడుతూ భూఅక్రమాలపై ప్రభుత్వానికి నివేదించడంతో పాటు అక్రమాలకు పాల్పడినవారికి తాఖీదులిచ్చామని తెలిపారు.

నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పీటీఎం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మూడో విడత మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉపాధ్యాయులు వారి తరగతిలోని విద్యార్థుల తల్లిదండ్రులను స్వయంగా పాఠశాలలకు ఆహ్వానించారు. వారి సమక్షంలో విద్యార్థుల ప్రగతి నివేదికలు అందజేసి వారి పురోగతి వివరిస్తారు. అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరగనుంది. జిల్లాలోని 2,409 పాఠశాలలకు రూ.53,79,750 నిధులు కేటాయించారు.

చెరువు... కల్పతరువు

టంగుటూరు మండలం ఎం.నిడమలూరులోని చెరువు రైతులకు అండగా ఉంటోంది. పొగనారు నాటడానికి రైతులు సాగునీటికి ఇబ్బందులు పడకుండా ఆదుకుంటోంది. నిత్యం కళకళలాడుతుండే ఈ చెరువు నీటినే తరలిస్తారు. ట్యాంకర్లు (డ్రమ్ములు, ట్రాక్టర్ల) ద్వారా తీసుకెళ్లి పొగాకు పంటను సాగు చేసుకుంటున్నామని రైతులు చెబుతున్నారు. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, టంగుటూరు

జిల్లా పాడి రైతులు వెన్నుదన్నుగా జిల్లా పాల డెయిరీ. అలాంటి డెయిరీ విషయంలో గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో మూత పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గాడిలో పెడతామంటూ అంతా ఆశతో ఎదురుచూశారు. క్షేత్రస్థాయిలో పరిశీలనలు, కేవలం సమావేశాలు, పరిశీలనలతోనే కాలం వెళ్లదీస్తోంది. వైకాపా ప్రభుత్వం డెయిరీ బాధ్యతలను మొదటిసారి 2021లో అమూల్ సంస్థకు అప్పగించి డెయిరీని పూర్తిగా మూసేసింది. అప్పటి నుంచి డెయిరీ తెరుచుకున్న దాఖలాల్లేవు. ప్రస్తుతం డెయిరీలోని సామగ్రి పూర్తిగా తుప్పుపట్టడంతో పాటు కొన్ని చోరీకి గురయ్యాయి. –న్యూస్‌టుడే, ఎన్‌ఎస్‌నగర్

కాస్త దృష్టి పెడితే.. కాపాడినవారవుతారు

జిల్లా పాల డెయిరీని గాడిలో పెట్టేందుకు చర్యలు అవశ్యం

డెయిరీలో దెబ్బతిన్న సామగ్రి

జిల్లా పాల డెయిరీని గాడిలో పెట్టాలని జిల్లా ఉన్నతాధికారులతో పాడి రైతులు, పాలు అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో డెయిరీని తిరిగి గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎన్‌డీడీబీ కేటాయించాలని ప్రతిపాదన సైతం తీసుకొచ్చారు. నాబార్డు నుంచి నిధులు కేటాయించాలనేది మరో ప్రతిపాదన. వీటికి సంబంధించి డెయిరీ అధికారుల వద్ద నివేదికలు సైతం ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. దీనిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సమావేశం జరిపారు. డెయిరీ సమస్య మాత్రం కొలిక్కి రాలేదు. కొద్దిరోజుల కిందట కొత్తగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం జిల్లా డెయిరీ మొత్తం పరిశీలన చేసింది. దీనిపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి పంపాలని అధికారులకు ఆదేశించినా ఇంతవరకు ఎలాంటి చర్యల్లేవు.

రూ.55 కోట్లు అవసరం

డెయిరీ సందర్శనలో పెరేషన్ ఎండీ తెలిపిన 50 వేల లీటర్లతో పాల సేకరణ చేపట్టి పాలు, పెరుగు తయారు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. డెయిరీని తిరిగి గాడిలో పెట్టేందుకు అత్యవసరంగా రూ.10 కోట్ల వరకు అవసరం కాగా, రూ.45 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే దెబ్బతిన్న, తుప్పుపట్టిన సామగ్రిని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సుమారు రూ.5 కోట్లు, ఇతర నిర్వహణ ఖర్చులకు రూ.5 కోట్ల వరకు కేటాయించాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి పాల డెయిరీని తెరిపించాలని రైతులు కోరుతున్నారు.

నల్లమలలో పెద్ద పులుల గుర్తింపు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పులుల గణనలో భాగంగా నల్లమల అటవీ ప్రాంతంలోని మార్కాపురం డివిజన్‌లో అటవీశాఖాధికారులు పెద్దపులులు, చిరుతపులులు గణన చేపట్టారు. ఇప్పటికే టీబీ చెరువు బీట్, కొలుకుల బీట్ ప్రాంతాల్లో పెద్దపులుల జాడలు సేకరించినట్లు వై.పాలెం రేంజ్ అధికారి ప్రసన్నజ్యోతి తెలిపారు.

14 ఏళ్లకే చిన్నారి పెళ్లికూతురు!

◗ జిల్లాలో ఆగని బాల్య వివాహాలు ◗ పేదరికమే వారి పాలిట శాపం

➜ ఒంగోలు నగరంలోని బలరాం కాలనీకి చెందిన 14 ఏళ్ల బాలికకు కావలికి చెందిన 24 ఏళ్ల వ్యక్తితో వివాహం చేసేందుకు మూడు రోజుల కిందట ఏర్పాట్లు చేశారు. తనకు బలవంతంగా పెళ్లి చేస్తున్నారని బాలికే నేరుగా అధికారులకు ఫోన్ చేసి చెప్పడంతో పెళ్లి ఆపి బాలికను బాలసదన్‌లో చేర్పించారు. పెళ్లికి సిద్ధపడిన వ్యక్తిపై అధికారులు పోక్సో కేసు నమోదు చేశారు.

➜ పామూరుకు చెందిన బాలికకు 14 ఏళ్ల వయసులోనే పెళ్లయింది. అనంతరం ఆమెకు ఇద్దరు పిల్లలు పుట్టారు. జీవనం అనారోగ్యం బారిన పడి 22 ఏళ్లకే తనువు చాలించింది. శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లేని వయసులో పెళ్లి పీటలు ఎక్కించి బలి తీసుకుంటున్నారు. చిన్న వయసులో వివాహం కావడంతో వ్యాధుల బారిన పడటంతోపాటు మానసిక రుగ్మతలు ఎదుర్కొంటున్నారు.

➜ జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని ఇస్లాంపేటకు చెందిన ఓ బాలికను ఓ 40 ఏళ్ల వయసున్న వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసేందుకు ఇరు కుటుంబాలు ఏర్పాట్లు చేశాయి. బాల్య వివాహంపై ఫిర్యాదులు రావడంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే వివాహం నిలుపుదల చేసి ఆ బాలికను కాపాడారు. అనంతరం రెండు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

బంగారు బాల్యం బందీగా మారుతోంది. చట్టాల అమలులో అధికారుల ఉదాసీనతతో చదువుకోవాల్సిన వయసులో మూడుముళ్లు వేసి వారి బాల్యాన్ని సంకెళ్లు వేస్తున్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో పేదరికం, ఇతర కారణాలతో ఎక్కువగా బాల్యవివాహాలు జరుగుతున్నాయి. ఒకటిరెండు కేసుల్లో తప్ప అబ్బాయిలు 21 ఏళ్లు పైబడినవారే కావడం గమనార్హం. కొన్ని వర్గాల్లో అమ్మాయి వయసు కంటే రెట్టింపు వయసున్న వారితో పెళ్లిళ్లు చేస్తున్నారు. జిల్లాలో ఏటా వంద వరకు బాల్య వివాహాలను అధికారులు నిలుపుదల చేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. –ఈనాడు, ఒంగోలు

మూడేళ్లలో నిలిపివేసిన బాల్య వివాహాలు

ఏడాది	సంఖ్య
2023	80
2024	78
2025	80

(ఇప్పటి వరకు)

కేసులు నమోదు చేస్తున్నాం

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు పోక్సో కేసులు నమోదు చేస్తున్నాం. వీటిపై కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. బాలికను పెళ్లి చేసుకున్నవారే కాకుండా క్రతువు జరిపించినవారందరిపైనా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నాం. – దినేష్‌కుమార్, బాలల పరిరక్షణ అధికారి

గోతులమయంగా జాతీయ రహదారి నుంచి టంగుటూరు వెళ్లే రోడ్డు

టంగుటూరు వెళితే కంగుతింటారు

జాతీయ రహదారి నుంచి టంగుటూరులోకి, అక్కడ నుంచి పాకల సముద్రతీరానికి వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. రహదారుల పొడవునా భారీ గుంతలు పడడమే కాకుండా వర్షాలు కురుస్తుండటంతో నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చాలాకాలంగా పరిస్థితి ఇలాగే ఉండడంతో స్థానికులు వాహనచోదకులు, పర్యాటకులు నానా అవస్థలు పడుతున్నారు. –ఈనాడు, ఒంగోలు

టంగుటూరు నుంచి పాకల సముద్ర తీరానికి వెళ్లే దారిలా...

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

గంజాయిపై ఉక్కుపాదం: ఎస్పీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా ఉక్కుపాదం మోపాలని, ఇందుకు పోలీసు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గంజాయికి సంబంధించిన పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలన్నారు. వీరితోపాటు మాదకద్రవ్యాలు వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పదేపదే నేరాలు చేస్తున్నవారు, గంజాయి కేసుల్లో ఉన్నవారిపై పీడీ యాక్టు ప్రయోగించాలని ఆదేశించారు. దోపిడీలు, దొంగతనాల కేసుల్లో నిందితులను సత్వరం అరెస్టు చేసి సొత్తు రికవరీ శాతాన్ని పెంచేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యమిచ్చి రాత్రిగస్తీని బలోపేతం చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే విచారణ వేగవంతం చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీలు చిరంజీవి, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ; నాగరాజు, సాయిఈశ్వర్‌యశ్వంత్, రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీముని పాదం.. దివ్య ఔషధం!

కనిగిరి పట్టణంలోని లోదుర్గంలో కొండ పైభాగంలోని ఓ రాయి రెండుగా చీలి పాయలాగా దర్శనమిస్తూ ఆకట్టుకుంటోంది. పూర్వం భీముడు ఇక్కడ పాదం మోపడంతో రాయి రెండుగా చీలిపోయి పాయలా ఏర్పడిందని, అప్పటి నుంచి దీనిని భీముని పాదంగా పిలుస్తుంటారని పెద్దలు చెబుతున్నారు. పాయలో ఏడాది పొడవునా నీళ్లుంటాయని, లోదుర్గం వచ్చే సందర్శకులు తప్పని సరిగా భీముని పాదాన్ని సందర్శించి అక్కడ నీటిని తాగుతారు. ఈ నీటిని తాగితే రోగాలు మాయమవుతాయని, ఆరోగ్యంగా ఉంటారని ఇక్కడి ప్రజల నమ్మకం. –న్యూస్‌టుడే, కనిగిరి

ఒంగోలు నగరంలోని ఏబీఎం కళాశాల మైదానంలో గురువారం జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు గురువారం జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలకు పూర్తి సహాయసహకారాలు అందిస్తూ క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇప్పిస్తామన్నారు. 100, 200, 300 మీటర్ల పరుగుపందెంతోపాటు డిస్కస్‌త్రో, జావిలిన్‌త్రో, షాట్‌పుట్, లాంగ్ జంప్, హైజంప్ పోటీల్లో పిల్లలు పాల్గొని సత్తా చాటారు. పోటీలను సహిత విద్య సమన్వయకర్త నాగేంద్రనాయక్, సెక్టోరల్ అధికారి జాలరత్నం, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి శ్రీహరి పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఉల్లాసంగా... ఉత్సాహంగా

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..
ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8
14లో..
EENADU SPORTS LEAGUE 25

N.S. LAW COLLEGE
(Affiliated to Andhra Kesari University, Ongole)
Devarajugattu (V), Peddaraveedu (Mdl), Prakasam (Dt), AP - 523 320
SPOT ADMISSIONS
A Few seats are available in 3 and 5 Years LL.B Course
Spot Admissions on : 03.12.2025.
For Admissions Contact: 86884 42544, 95025 40700
N.S. LAW College Secretary & Correspondent

జలం.. నాణ్యతకు మంగళం!

పంచాయతీల్లో మూలకు చేరిన రసాయన కిట్లు

గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీరందించాలనే లక్ష్యంతో గ్రామ సచివాలయాలకు ప్రాథమిక నీటి నాణ్యత పరీక్ష కిట్లు అందజేసింది. ప్రారంభంలో ఒకట్రెండు సార్లు పరీక్షలు నిర్వహించిన సిబ్బంది అనంతరం పట్టించుకోకపోవడంతో రసాయనాలు పెట్టెల్లో మూలుగుతున్నాయి. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యతను గ్రామపంచాయతీ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు విస్మరించడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, రూ.లక్షల ప్రజాధనం వృథాగా మారింది. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

కనిగిరి మండలం చల్లగిరగల గ్రామంలో తాగునీటి ట్యాంకు వద్ద చేరిన మురుగు

2021లో కిట్లు సరఫరా

జిల్లాలో 729 గ్రామ పంచాయతీలుండగా, వాటి పరిధిలో 592 గ్రామ సచివాలయాలున్నాయి. స్థానిక తాగునీటి పథకాలతోపాటు బోర్ల నుంచి లభ్యమయ్యే నీటి పరీక్షల నిమిత్తం గత ప్రభుత్వం 2021లో నీటి నాణ్యత కిట్లు పంపిణీ చేసింది. ఒక్కో కిట్ విలువ రూ.2,400 ఉంటుంది. ఇందులో రసాయనాలకు వినియోగించే కాలం పూర్తికావడంతో కొన్ని సచివాలయాల్లో మళ్లీ కిట్లను కొనుగోలు చేశారు. కిట్ల వినియోగంపై అప్పట్లో సచివాలయాల ఇంజినీరింగ్ సహాయకులకు శిక్షణ సైతం ఇచ్చారు. సరఫరా చేసిన అనంతరం వాటి వాడకంపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు కనీసం దృష్టి సారించలేదు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారులు పర్యటించినప్పుడు మాత్రమే నీటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక ఆ తర్వాత వాటి ఊసేలేదు.

కలుషిత నీరే దిక్కు

ఇటీవల 'మొంథా' తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తాగునీటి చెరువులకు నీరు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి నదులు, వాగులు, వంకల ద్వారా వరదనీటి ప్రవాహంతో తాగునీరు కలుషితమైంది. అధిక శాతం గ్రామాల్లో ఆ నీటినే తాగునీటి పథకాల ద్వారా సరఫరా చేస్తున్నారు. నిబంధనల మేరకు 15 రోజులకొకసారి నీటి ట్యాంకుల క్లోరినేషన్ చేయాల్సి ఉండగా అత్యధిక గ్రామాల్లో జరగడం లేదు. గ్రామాల్లోని ప్రజలు తాగే నీటిలో సంపూర్ణ కఠినత్వం, క్లోరైడ్, నైట్రేట్, ఫ్లోరైడ్, ఇనుము తదితర మూలకాలు ఎంత శాతం ఉందో గుర్తించ డానికి పరీక్షలు చేయాల్సి ఉండగా గతకొన్నేళ్లుగా చేసిన దాఖలాల్లేవు. దీంతో కలుషిత నీటిని తాగడం ద్వారా గ్రామీణ ప్రజలు టైఫాయిడ్, మలేరియా, విష జ్వరాలతోపాటు అతిసారం, పచ్చ కామెర్ల బారిన పడుతున్నారు.

ఒంగోలులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఒంగోలు గ్రామీణం, నగరం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంతోపాటు మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, కనిగిరి, దర్శి, కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలని, ట్రిపుల్‌ఐటీ, వైద్యకళాశాలలకు పీపీటీ విధానం రద్దు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజీవ్‌సూర్య, ఈస్టర్‌బెంజిమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవుతుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE

Digital Partner: ఈనాడు.net TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్ Organised by: ఈనాడు

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరపున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

- రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.
- మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు యూనిట్ కార్యాలయం, పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మం 523 225

వివరాలకు: 800 8000 235, 91770 44423

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

పిల్లల చదువు.. తెలుసుకుందామా..!

- నేడు పీటీఎం సమావేశాలు
- పాఠశాలకు రావాలని ప్రభుత్వం పిలుపు

తల్లిదండ్రులను పీటీఎంకు ఆహ్వానిస్తున్న జడ్పీబాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

జీవితంలో ఎంతో కీలకమైన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేందుకు ప్రతి విద్యార్థి శ్రమిస్తుంటారు. వారికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఏడాది 'పది' ఫలితాల్లో మెరుగైన ఫలితాలు రావాలని మంత్రి లోకేష్ సూచనతో విద్యా శాఖాధికారులు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. దీన్లో భాగంగా ఈనెల 5వ తేదీన అన్ని ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) నిర్వహిస్తున్నారు. తద్వారా విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలని నిర్ణయించారు.- **న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం, పొదిలి**

ఇవీ మార్గదర్శకాలు..

- విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా ఏ,బీ,సీ గ్రేడ్లుగా విభజన
- వెనుకబడిన వారు సైతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయుల కృషి
- పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధతో పాటు ఆత్మ విశ్వాసం పెంపొందించడం.
- వార్షిక పరీక్షల తరహాలో నమూనా పరీక్షలు నిర్వహించి భయాన్ని దూరం చేయడం.

ఇళ్లకు వెళ్లి ఆహ్వానం పలికి..

ఈ సమావేశానికి పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందాలుగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఆహ్వానిస్తున్నారు. పిల్లలను పరీక్షలకు సిద్ధం చేయడంలో వారి భాగస్వామ్యాన్ని వివరిస్తున్నారు. సమావేశానికి వస్తే వారి ప్రగతి, లోటు పాట్లు తెలుస్తాయని తద్వారా వంద రోజుల ప్రణాళికతో వారిని అన్ని విధాల సంసిద్ధత చేసేందుకు అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు.

ఆరోగ్యకర వాతావరణం కల్పించడమే లక్ష్యం

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా విద్యాశాఖ సూచనల మేరకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల ప్రగతి తెలుసుకొని వారు చదువులో శ్రద్ధ వహించేలా ప్రోత్సహించాలి.

- ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మార్కాపురం

డివిజనల్ అధికారులతో అభివృద్ధి పరుగు

డీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రగతిని పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. పాత జడ్పీ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒంగోలు డీడీవో, డీఎల్‌పీవో, డ్వామా ఏపీడీ కార్యాలయాలను గురువారం ప్రారంభించారు. డివిజన్ స్థాయిలో అభివృద్ధి అధికారి ఉండడం వల్ల క్షేత్రస్థాయిలో పనులపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. ఎంపీడీవోలకు ఉద్యోగోన్నతులు కల్పించి డీడీవోలుగా నియమించినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు అధికారులు పనిచేయాలన్నారు. తొలుత రాష్ట్ర వ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను చిత్తూరు నుంచి వర్చువల్‌గా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగాన్ని కలెక్టర్‌తో పాటు, అధికారులు వీక్షించారు. డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, పీఆర్ ఎస్ఈ అశోక్, జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో బాలమ్మ, డీఎల్‌డీవో సువార్త, నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ' అంశంపై పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. బ్యాచ్‌కు రెండు రోజులు చొప్పున ఉమ్మడి ప్రకాశం పరిధిలో డివిజన్లవారీగా ఈ నెల 10 వరకు ఇవి కొనసాగనున్నాయి. తొలిరోజు దర్శి, దొనకొండ, మర్రిపూడి, పొదిలి, కొనకనమిట్ల, కురిచేడు మండలాలకు కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో; కనిగిరి, పీసీపల్లి, పామూరు, హనుమంతునిపాడు, పొన్నలూరు, వెలిగండ్ల, సీఎస్‌పురం మండలాలకు కనిగిరి స్త్రీశక్తి భవన్‌లో వీటిని నిర్వహించారు. మార్కాపురం, పెద్దారవీడు, పెదదోర్నాల, పుల్లలచెరువు, త్రిపురాంతకం, యర్రగొండపాలెం, తర్లుపాడు మండలాల వారికి మార్కాపురం ఎంపీడీవో కార్యాలయం; అర్ధవీడు, బేస్తవారపేట, కంభం, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండలాలకు మార్కాపురం డ్వాక్రా బజారులో తరగతులు ఏర్పాటు చేశారు. శుక్రవారం కూడా శిక్షణ కొనసాగనుంది. ఈ నెల 9, 10న ఒంగోలు, చీమకుర్తి, కొత్తపట్నం, మద్దిపాడు, నాగులుప్పలపాడు, టంగుటూరు మండలాలకు ఒంగోలు ఎంపీడీవో కార్యాలయంలో; సంతనూతలపాడు, కొండపి, ముండ్లమూరు, సింగరాయకొండ, తాళ్లూరు, జరుగుమల్లి మండలాలకు ఒంగోలులోని ఎమ్మార్సీ కార్యాలయంలో శిక్షణ కొనసాగనుంది.



మంత్రి స్వామికి పుష్పగుచ్ఛం అందిస్తున్న తెదేపా నాయకుడు ఏలూరి రాంబాబు, పక్కన రామయ్యచౌదరి తదితరులు

ఘనంగా మంత్రి స్వామి జన్మదిన వేడుకలు

టంగుటూరు, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి జన్మదిన వేడుకలను మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో గల ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందించి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ ఆయన అభిమానులు భారీ కేకులు కోసి సందడి చేశారు. కొండ్రగుంట శ్రీనివాసరావు, గొర్రెపాటి రామయ్య చౌదరి, ఏలూరి రాంబాబు, ఈదర ప్రభాకర్, తానికొండ వెంకటేశ్వర్లు, బోయళ్ల శ్రీనివాసరావు, రామా గోపి, కొర్రపాటి వీరభోగ వసంతరావు, బత్తుల నారాయణస్వామి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చాగంరెడ్డి నరసారెడ్డి, మురళీధర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విలువలు కలిగిన నేత రోశయ్య

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విలువలతో కూడిన రాజకీయాలు చేసిన గొప్ప వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అని ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక కార్యదర్శి పల్లపోతు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కర్నూలురోడ్డులోని వైశ్య భవన్‌లో గురువారం నిర్వహించిన వర్ధంతి సభలో మాట్లాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 18 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనదేనని కొనియాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ముమ్మల శ్రీను, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యక్కల తులసీరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఇంటర్ విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడు

కనిగిరి, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యార్థిని అధ్యాపకుడు చితకబాదిన సంఘటన పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో బుధవారం రాత్రి జరిగింది. వివరాల్లోకెళితే.. వెలిగండ్ల మండలం గుమ్మళ్లకర్ర గ్రామానికి చెందిన కుమ్మరికుంట నోయల్ కనిగిరిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. అల్లరి చేస్తున్నాడని, చెప్పిన మాట వినడం లేదనే కారణంతో కళాశాల అధ్యాపకుడు దూషించి, గదిలోకి తీసుకెళ్లి స్కేలు, ఇతర పరికరాలతో వీపుపై వాతలు పడేలా చితక బాదాడు. దీంతో భయపడిన ఆ విద్యార్థి గురువారం ఉదయం కళాశాల నుంచి ఇంటికెళ్లి తల్లిదండ్రులకు తెలియజేయగా.. పట్టణంలోని సీహెచ్‌సీలో చేర్పించారు. ఈ విషయమై ఎస్సై టి.శ్రీరామ్‌ను వివరణ కోరగా.. శ్రీరాములు అనే అధ్యాపకుడు వాతలు పడేలా కొట్టిన మాట వాస్తవమేనని.. బాధిత తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారిస్తున్నట్లు తెలిపారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 135, రిటైల్ లైవ్ - 162, చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్- 267

కానరాని విద్యార్థి ఆచూకీ

గాలిస్తున్న ఎస్డీఆర్ఎఫ్ బృందం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: రాజుపాలెంలో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి గల్లంతైన విద్యార్థి ఆచూకీ గురువారం కూడా లభ్యం కాలేదు. ఉదయం నుంచే ప్రత్యేక బృందాలు గాలించినా ఫలితం లేకపోయింది. స్థానిక అధికారుల చొరవతో ఎస్డీఆర్ఎఫ్ బృందం రాజుపాలెంలోని సంఘటనా స్థలానికి చేరుకుని ఆచూకీ కోసం ప్రయత్నించాయి. సాయంత్రం వరకు కాలువ వెంబడి గాలించినా ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు.

మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంతనూతలపాడు: ఎండ్లూరు డొంకలోని మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజ ఓ ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 45 ఏళ్లలోపు వారు అర్హులని... విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 99630 05209 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

e-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండర్ నోటీసు

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఒంగోలు వారి కార్యాలయపు e-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్ నెం. 69/2025-26 నుండి 78/2025-26, తేది:04.12.2025 ద్వారా అంచనా విలువ రూ. 40.00 లక్షల లోపు గల 10 పనులకు (8 పనులు మొదటి పిలుపు మరియు 2 పనులు 3వ పిలుపు) అర్హత గల కాంట్రాక్టర్ల నుండి e-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ళను తేది:06.12.2025 రా.గం. 11.30 నుండి తేది:12.12.2025 మ.గం.02.30 వరకు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 12.12.2025 సా.గం. 04.00 వరకు మరియు బిడ్లు తేది: 12.12.2025 సా.గం. 04.30 నుండి తెరవబడును. ఇతర వివరముల కొరకు సెల్ 99086 61999కు ఫోను చేసి తెలుసుకొనవచ్చును.

సం/- పి.భాస్కరబాబు, కార్యనిర్వాహక ఇంజనీరు ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఒంగోలు.

పోటీతత్వంతోనే ప్రగతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని డీఆర్వో ఓబులేసు పేర్కొన్నారు. ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో... పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఒంగోలు దక్షిణ బైపాస్‌లోని ఆస్టోనా ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన వేడుకలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. మొత్తం 180 మందిని ప్రోత్సాహకాలకు ఎంపిక చేసి... మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.5 వేలు చొప్పున అందజేశారు. డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, జాతీయ రహదారుల సంస్థ పీడీ అనిల్‌కుమార్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రమేష్ పాల్గొన్నారు.

నవ్వులు పూయించిన అధికారి మాటలు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి మాట్లాడిన మాటలు.. ఉప ముఖ్యమంత్రి పవన్‌తో పాటు అందరిలోనూ నవ్వులు పూయించాయి. బుధవారం రాయవరం వద్ద నూతన డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) భవనాన్ని పవన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కాపురం డీడీవో మాట్లాడాలని ఆయన కోరగా..బాలునాయక్ స్పందించారు. మా జీవితాంతం ఎంపీడీవోగానే ఉండిపోతామనుకున్నామన్నారు. పెళ్లి అయ్యే సమయానికి ఎంపీడీవో అని..పిల్లలు పుట్టాక, వారికీ పిల్లలు పుట్టేవరకూ ఎంపీడీవోగానే మిగిలిపోతానని భావించానన్నారు. అయితే మీ దయ వల్ల ఇప్పుడు డివిజనల్ అభివృద్ధి అధికారి, సీఈవోలుగా ఉద్యోగోన్నతులు పొందామన్నారు. అలా చెబుతున్న సందర్భంలో ఉప ముఖ్యమంత్రి బిగ్గరగా నవ్వడంతో ఉద్యోగులంతా ముసిముసిగా నవ్వారు.

అంత్యక్రియలకు వచ్చి అనంత లోకాలకు..!

సింగరాయకొండ గ్రామీణం: బాబాయి అంత్యక్రియలకు వచ్చి వాగులో చిక్కుకుని గల్లంతై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని శానంపూడిలో గురువారం జరిగింది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుంజి వెంకటేశ్వర్లు (45) కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లో బేల్దారీ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. స్వగ్రామంలో తన బాబాయి అయిన ముసలయ్య మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరయ్యారు. మృతదేహాన్ని ఖననం చేసేందుకు బంధువులతో కలిసి మన్నేరు వాగు అవతలవైపుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ వాగులో గల్లంతయ్యాడు. దీంతో బంధువులు గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. పోలీసులకు సమాచారం అందించడంతో గజ ఈతగాళ్లతో వాగులో గాలించగా కొంతదూరంలోని గుంతలో చిక్కుకున్న వెంకటేశ్వర్లును తీసి ఒడ్డుకు చేర్చారు. అనంతరం మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

లారీ ఢీకొని యాచకుడి మృతి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ యాచకుడు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. చినగంజాంకు చెందిన యాచకుడు హరిబాబు (68)... గత కొంతకాలంగా ఉప్పుగుండూరు బైపాస్‌లోని బస్ షెల్టర్‌లో ఉంటున్నారు. గురువారం తెల్లవారుజామున రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు.

రైలులో గంజాయి పట్టివేత

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఈగిల్ పోలీసులు ఒంగోలు రైల్వే స్టేషన్‌లో గురువారం నిర్వహించిన తనిఖీల్లో 6.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఈగిల్, స్పెషల్ పార్టీ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రైళ్లలో అనుమానిత లగేజీలను పరిశీలించారు. ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో నిర్వహించిన తనిఖీల్లో ఆరున్నర కిలోల గంజాయిని గుర్తించారు. నిందితుడు తమిళనాడు రాష్ట్రం కరూర్ జిల్లా ఈరోడ్‌కు చెందిన పి.రమేష్‌ను అదుపులోకి తీసుకుని జీఆర్పీ సిబ్బందికి అప్పగించారు. దాడుల్లో మహిళా పీఎస్ సీఐ యు.సుధాకర్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు శివరామయ్య, సుదర్శన్, చెంచయ్య పాల్గొన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం గుర్తిస్తే టోల్ ఫ్రీ నెం: 1972, డయల్-112, పోలీస్ వాట్సాప్ నెం: 9121102266 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

నిందితుడు, స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు **ఈనాడు**లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 9701112824

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో ఋణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

ఇల్లు అపార్ట్‌మెంట్సు ల్యాండ్ డెవలప్‌మెంట్ కొరకు సంప్రదించండి. మాచే నిర్మించబడే నిర్మాణాలకు 5 సంవత్సరాలవరకు వారంటి లభించును. www.mistermason.in ✆6300923212

PLOT FOR SALE

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో పోస్టల్‌కాలనీ ప్లాటు711, శివాజీ నగర్‌లో ప్లాటు 14, 87, జనప్రియలో ప్లాటు150, మాధవ నగర్‌లో ప్లాటు నెం.104, అరుణోదయలో 79, 130, ప్రగతిలో 92, 103, BC ఎంప్లాయిస్‌లో 99 ప్లాట్లు అమ్మబడును. 90324 46303, 70361 00568.

JOBS

Wanted Sales Executives For Guntur, Ongole for Mahesh Extruions (P) Ltd Bellari Send Your Resumes maheshpvcpipes@gmail.com.

VEEDAL ENGINE OIL కంపెనీకి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫీసు నందు ఒంగోలులో పనిచేయుటకు ERP TALLYలో అనుభవంకల అకౌంటెంట్ CUM ఆఫీసు ఇన్‌ఛార్జి కావలెను. ✆ 93346 69999.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చీరాల నర్సింగ్ కాలేజి హాస్టల్‌కి స్టే చేసే వార్డెన్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 82474 63509, 73969 95852.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

మాంటిస్సోరివారి బట్టర్‌ఫ్లై ప్లేస్కూలు, ఒంగోలు నందు LKG టీచర్స్ కావలెను. స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి. వెంటనే సంప్రదించగలరు. సెల్: 99596 56999

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

వంట మనుషులు కావలెను. రోజు 20మందికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాత్రికి టిఫిన్ చేయుటకు ఇద్దరు A1 ఫంక్షన్‌హాల్ ఒంగోలులో పనిచేయుటకు కావలెను. ✆ 98494 49012

ఎలక్ట్రికల్ & ప్లంబింగ్ వర్క్ తెలిసినవారు A/C టెక్నీషియన్ కావలెను. జీతం 18 వేలు నుండి ITI, DIPLOMA అనుభవం గల వారికి ప్రాధాన్యత. సెల్: 70326 66008.

SECURITY GUARDS

Secur Security Services టంగుటూరు పరిసర ప్రాంతాలలోకి సెక్యూరిటీ S.O.లు సెక్యూరిటీ A.S.O.లు & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆9959598279

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఉపన్యాసాలతో ఆలోచింపజేసి..

మార్కాపురం పట్టణం: బహుమతులిస్తున్న సాధన జూనియర్ కళాశాల సిబ్బంది

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై పోటీలు జరిగాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి జి.పవనకుమారి (పదో తరగతి), ద్వితీయ బహుమతి ఎస్.సృజన (9వ తరగతి), తృతీయ బహుమతి ఎస్.యశ్విని (8వ తరగతి) గెలుచుకున్నారు. వారికి పాఠశాల కరస్పాండెంట్, సెక్రటరీ యు.శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాకరరావు, ఎస్కే తస్లీమా, రామారావు పాల్గొన్నారు.

▶ యర్రగొండపాలెం: 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు ఉల్లాసంగా సాగుతున్నాయి. పట్టణంలోని వాగ్దేవి బాలికల జూ.కళాశాలలో జరిగిన పోటీల్లో వందమంది బాలికలు పాల్గొన్నారు. సీహెచ్‌ఎన్‌ఎస్వీ హాసిని (ప్రథమ), ఎస్.దీపిక (ద్వితీయ), బి.అంకితాబాయి (తృతీయ) స్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' యాజమాన్యం అందించిన బహుమతులను విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ కె.అంకమ్మరావు, ఏవో బాలునాయక్, జాస్మిన్, వసుమతి అందించారు.

▶ మార్కాపురం పట్టణం: పట్టణంలోని సాధన జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.చందు, కె.రూపశ్రీ, ఆర్.వర్షిత ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ రవిశేఖర్, ఇతర సిబ్బంది బహుమతులు అందజేశారు.

పొదిలి : విజేతలకు బహుమతుల ప్రదానం

యర్రగొండపాలెం : బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

చదువులకు దాత చేయూత

పరికరాలు అందిస్తున్న దాత గాయం వెంకటరెడ్డి

తర్లుపాడు: పోతలపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చదువులకు దాత చేయూతనందించారు. అక్కడి ప్రయోగశాలలో పరికరాలు సమకూర్చేందుకు గ్రామస్థుడు గాయం వెంకటరెడ్డి రూ.50 వేలు వెచ్చించారు. ఈమేరకు పరికరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిచ్చిరావు, సైన్స్ ఉపాధ్యాయులు రాజగోపాల్, సుస్మితలకు అందించారు.

ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

తర్లుపాడు, న్యూస్‌టుడే: పోలీసులు ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ సూచించారు. సామాజిక తనిఖీలో భాగంగా గురువారం తర్లుపాడు పోలీస్ స్టేషన్‌ను పొదిలి సీఐ రాజేష్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని దస్త్రాలను పరిశీలించిన డీఎస్పీ కేసుల పురోగతిపై ఎస్సై బ్రహ్మనాయుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది పనితీరుపై కూడా ఆరా తీశారు. పోలీస్ స్టేషన్లలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఈ సామాజిక తనిఖీలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు.

ఆరోగ్య కేంద్రాలకు కొత్త బలం!

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

• భవనాల నిర్మాణానికి రూ.23 కోట్లు

తిమ్మాపురంలో అసంపూర్తిగా గ్రామీణ ఆరోగ్య కేంద్రం

గత ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో చేపట్టిన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు (హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు) చాలా వరకు అసంపూర్తిగా నిలిచిపోగా.. పలుచోట్ల ప్రారంభమే కాలేదు. నిధుల కొరతతోనే భవన నిర్మాణాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దీంతో పలుచోట్ల ఈ కేంద్రాలను అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య నిర్వహిస్తున్నారు. ఇరుకు భవనాల్లో రోగులు చికిత్స తీసుకునేందుకు అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి.

కూటమి ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల దశ మార్చేందుకు నడుం బిగించింది. పశ్చిమ ప్రాంతంలో అసంపూర్తి కేంద్రాలు, నిర్మాణం మొదలుపెట్టని భవనాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంది. తాజాగా ఒక్కో భవన నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలు, 'పీఎం అభిమ్' పథకం రూ.42 లక్షలు కేటాయించి పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో ఆర్థిక సంఘం నిధులతో 36 భవనాల నిర్మాణానికి రూ.11.67 కోట్లు, పీఎం అభిమ్ పథకం కింద 23 భవనాల నిర్మాణానికి రూ.10.58 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

ఆయా భవన నిర్మాణ పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఇవేకాకుండా గిద్దలూరు నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 16 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రూ.1.67 కోట్లు విడుదల చేశారు. ఇలా మొత్తం రూ. 23 కోట్లకు పైనే నిధులతో ఈ కేంద్రాలను మెరుగుపర్చనున్నారు.

వర్చువల్‌గా డీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, వీక్షిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పల్లె పాలన మరింత చేరువ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం మార్కాపురం డీడీవో కార్యాలయాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. రాయవరంలో ఉన్న వాటర్‌షెడ్ ఏపీడీ కార్యాలయాన్ని ఆధునికీకరించి డివిజన్ కార్యాలయంగా మార్పు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పల్లె పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ఈ ఏర్పాటు చేశారన్నారు. డివిజనల్ కార్యాలయాలన్నీ ఒకే ఆవరణలో ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, డీడీవో బాలునాయక్, డివిజన్ అధికారులు, నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, భాజపా ఇన్‌ఛార్జి కృష్ణారావు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో సంతోషమయ జీవితం

పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఓంకార్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఖైదీలు సత్ప్రవర్తనతో నడుచుకోవడం ద్వారా సంతోషమయ జీవితం సొంతం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ ఆకాంక్షించారు. ఆయన గురువారం గిద్దలూరు సబ్ జైలును తనిఖీచేసి ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి సంపాదించిన నగదును వ్యసనాల కోసం ఖర్చు చేయకుండా కుటుంబానికి ఉపయోగించాలని హితవు పలికారు. పేద ఖైదీలు ఉచిత న్యాయసేవలు పొందవచ్చన్నారు. అనంతరం జైలులో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. జైలు పర్యవేక్షకుడు లింగారెడ్డి, ఎస్.అహ్మద్, అర్బన్ మధుసూదనరావు పాల్గొన్నారు.

గిద్దలూరు : సదస్సులో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇబ్రహీం షరీఫ్

సబ్‌జైలు తనిఖీ: మార్కాపురం పట్టణం: పట్టణంలోని సబ్‌జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. వంటశాల, స్టోర్‌రూమ్, దస్త్రాలు, ఖైదీల గదులను పరిశీలించారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. న్యాయవాది ఉప్పలి, లక్ష్మీనారాయణ, ఎస్‌కె.బాషా తదితరులు పాల్గొన్నారు.

▶ గిద్దలూరు పట్టణం: జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పోలీసులు చొరవ తీసుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎ.ఓంకార్ అన్నారు. ఆయన గురువారం గిద్దలూరు కోర్టు ఆవరణలో ఆరు మండలాలకు చెందిన పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలని సూచించారు. ఈ నెల 31న కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు, కంభం సీఐలు సురేష్, మల్లికార్జున, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

▶ మార్కాపురం అర్బన్: ఈ నెల 13న మార్కాపురం న్యాయస్థానం ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె.కిశోర్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్.బాలాజీ తెలిపారు. ఈ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, ఆస్తులకు సంబంధించిన సివిల్ వివాదాలు, వివాహ బంధం, బ్యాంకు కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తారన్నారు. ఇందుకోసం నాలుగు బెంచ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురంలో చర్చిస్తున్న న్యాయమూర్తులు, పోలీసు అధికారులు

ప్రైవేటు పాఠశాల బస్సుల తనిఖీ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులను మార్కాపురం ఎంవీఐ మాధవరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సులకు సంబంధించిన ఫిట్‌నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనబీమా తదితర రికార్డులను పరిశీలించారు. బస్సుల్లో ఎమర్జెన్సీ ద్వారం వద్ద సీట్లు ఏర్పాటు చేయవద్దని వెంటనే తెరుచుకునే వెసులుబాటు కల్పించాలని సూచించారు.

బస్సులో ఫైర్‌సేఫ్టీ సిలిండర్‌ను పరిశీలిస్తున్న ఎంవీఐ మాధవరావు

పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం

గొట్లగట్టులో చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి గురువారం గొట్లగట్టులో పంపిణీ చేశారు. ఈ మేరకు రూ.3,52,990 విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదవారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి సుజాత, పటాల సుబ్బయ్య, దొంతయ్య, చినారికట్ల సొసైటీ బ్యాంకు ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న యువకేర్ సొసైటీ సభ్యులు

మార్కాపురం పట్టణం: మార్కాపురం పట్టణానికి చెందిన మహమ్మద్ జాబ్రి అనే విద్యార్థి ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని దుస్థితి ఏర్పడింది. దీంతో పట్టణానికి చెందిన యువకేర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సంస్థ తరఫున, దాతల సహకారంతో రూ.17 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. సంస్థ సభ్యులు హుస్సేన్, కరీముల్లా, కరీం బాషా, మాలిక్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

అర్ధవీడు, న్యూస్‌టుడే

?: బొల్లుపల్లి, అచ్చంపేట గ్రామాల్లో కాలువలు లేకపోవడంతో సీసీ రోడ్ల వెంట మురుగు పారుతోంది. దీంతో దోమల బెడద తీవ్రమవుతోంది. కాలువలు ఏర్పాటు చేయాలి.
– రంగయ్య, బొల్లుపల్లి

✓: కాలువ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. - ఎంపీడీవో, కాశింపీరా, అర్ధవీడు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే

?: పెదారికట్ల పశువుల ఆసుపత్రి ఆవరణ చెత్తా చెదారంతో నిండి దుర్వాసన వస్తోంది. రహదారి వెంబడి చెత్త వేయకుండా చూడాలి.
– రమణయ్య, పెదారికట్ల

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం.
– శ్రీదేవి, ఈవోఆర్డీ

ముంచెత్తుతున్న మురుగు

పట్టణంలోని పీడీసీసీ బ్యాంకు ముందు పరిస్థితి ఇది. వర్షం నీరు, పైపుల లీకేజీ నీరు ఇలా ముఖ ద్వారం ముందే రోజుల తరబడి నిల్వ ఉండిపోతున్నాయి. దీంతో ఆ మార్గంలో వెళుతుంటే జారి పడుతున్నామని ఖాతాదారులు వాపోతున్నారు. స్థానిక అధికారులు స్పందించి నీరు నిల్వ లేకుండా చూడాలని కోరుతున్నారు. – యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

కాశినాయనా.. నమోస్తుతే..!

దేవరాజుగట్టు సమీపంలోని కాశినాయన ఆశ్రమంలో గురువారం ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు సుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల బలప్రదర్శన ఆకట్టుకుంది. సత్తాచాటిన ఎడ్ల జతల యజమానులకు ప్రోత్సాహకాలు అందించారు. – పెద్దారవీడు, న్యూస్‌టుడే:

వైభవం.. గిరి ప్రదక్షిణ సంబరం

త్రిపురాంతకేశ్వరుని గిరి ప్రదక్షిణ గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం తూర్పు ద్వారం మెట్ల వద్ద పూజలు చేసి వేడుకకు శ్రీకారం చుట్టారు. స్కందగిరిపై కొలువైన త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం చుట్టూ దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర స్వామి నామార్చన చేస్తూ విఘ్నేశ్వరుని ప్రతిమతో భక్తులు ప్రదక్షిణ చేశారు. దాత సంగం సాంబిరెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం, ప్రసాదాలు పంపిణీ చేశారు.
– త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే

రైతన్న ఆదాయం పెంచుతాం

వనరులు పెంచి రైతన్న ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందని మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి అన్నారు. గోగులదిన్నెలో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో మాట్లాడారు. డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఏడీఏ బాలాజీనాయక్, తహసీల్దారు చిరంజీవి, ఏవో బుజ్జిబాయి పాల్గొన్నారు. – మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే

గోగులదిన్నెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆటో చోదకుడి నిజాయతీ

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్: మార్కాపురం పట్టణానికి చెందిన ఆటో చోదకుడు పఠాన్ మహబూబ్‌ఖాన్ నిజాయతీ చాటుకున్నారు. పుత్తూరు వైద్యశాల వద్ద రహదారిపై దొరికిన సుమారు రూ. 50 వేలు విలువ చేసే చరవాణిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం ఎస్‌ఐ సైదుబాబు చరవాణిని యజమానికి అప్పగించారు. ఈ సందర్భంగా మహబూబ్‌ఖాన్‌ను పలువురు అభినందించారు.

చరవాణిని బాధితుడికి అందజేస్తున్న పోలీసులు

బాలుర ఉన్నత పాఠశాలలో నీటి సంపును పరిశీలిస్తున్న అధికారులు

నీటి ట్యాంకుల పరిశుభ్రత ముఖ్యం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలో నీటి అవసరాలు తీర్చే బుగ్గచలం నీటి పథకాన్ని గురువారం నగర పంచాయతీ కమిషనరు కె.ఎల్.నారాయణరెడ్డి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని తాగునీటి సంపును తనిఖీచేశారు. నీటి ట్యాంకులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బుగ్గచలం ట్యాంకు పరిసరాల్లో చెత్తను సిబ్బందితో తొలగింపజేశారు. నగర పంచాయతీలోని అన్ని నీటి పథకాల వద్ద పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూస్తామని చెప్పారు. ఆయన వెంట డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు, ఏఈ శంకర్‌నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.మారుతీరావు, సిబ్బంది ఉన్నారు.

ఘంటసాల పాటలు అజరామరం

పొదిలి, న్యూస్‌టుడే: గాన గంధర్వులు ఘంటసాల జయంతిని పొదిలిలో చైతన్యకళా స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చైతన్య కళాస్రవంతి అధ్యక్షులు నాగశ్రీ ఆధ్వర్యంలో చిన్నారులకు ఘంటసాల పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కళాకారులు, కళాభిమానులు బి.అశోక్‌కుమార్, కరీముల్లాబేగ్, రఫీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వం వరాలు

సమావేశంలో పాల్గొన్న దివ్యాంగులు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేటలోని స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో గురువారం నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పోలూరి వెంకటస్వామి ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగులపై వరాల జల్లు కురిపించారని ఇంద్రధనుస్సు పేరిట వరాలు ప్రకటించడంతో ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. అనంతరం బేస్తవారపేట మండల దివ్యాంగుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రవణమ్మ, కార్యదర్శిగా రాధా, ట్రెజరర్‌గా నాగరాజు తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జితేంద్రకుమార్, ఎంపీడీవో రంగనాయకులు, సీడీపీవో కుమారి, వెలుగు ఏపీఎం రఘునాథబాబు, ఉపాధిహామీ ఏపీవో గురువరకుమార్, నియోజకవర్గ దివ్యాంగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించరూ!

ఎంఈవో సుబ్బారావుకు వినతిపత్రం అందిస్తున్న తర్లుపాడు సీఆర్‌ఎంటీలు

తర్లుపాడు, న్యూస్‌టుడే: విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని సీఆర్‌ఎంటీలు గురువారం ఎంఈవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అందులో భాగంగా ఎంఈవో సుబ్బారావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న తమకు రవాణా అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కూడా విన్నవించారు. నారాయణమూర్తి, రాంజీ ప్రసాద్, గిరి శ్రీనివాస్, కాశి పాల్గొన్నారు.

విద్యార్థిని మృతిపై ఆరా

కంభం, న్యూస్‌టుడే : జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న శ్రీవల్లి (12) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఆమె మృతిపై వివరాలు సేకరించేందుకు డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు గురువారం గ్రామాన్ని సందర్శించారు. ఆరా తీశారు. ఆమె వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందినట్లు తెలిపారు. బాలిక టైప్-1 మధుమేహం బారిన పడిందన్నారు. గ్రామ ఆరోగ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తురిమెళ్ల, బేస్తవారపేట పీహెచ్‌సీల వైద్యులు రమేష్, కావ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

కలుషిత జలం.. వ్యాధుల భయం

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

● మార్కాపురంలో దుస్థితి

మార్కాపురం పట్టణంలో పురపాలక సంస్థ పైపులైన్ల ద్వారా సరఫరా అవుతున్న సాగర్ నీరు కొన్నిచోట్ల కలుషితమవుతోంది. గృహాలకు నీటిని అందించే పైపులైన్లు మురుగు కాలువల్లోంచి ఏర్పాటు చేశారు. దీంతో వర్షాలు పడినప్పుడు నీరంతా దుర్వాసనతో వస్తోందని వారు వాపోతున్నారు.

మార్కాపురం పట్టణంలో చాలాచోట్ల మురుగు కాలువల్లోనే మంచినీటి పైపులు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా 10వ వార్డులోని ఏ బజారులో చూసినా ఇదే పరిస్థితి. రాజ్యలక్ష్మీ కాలనీ, విజయా టాకీస్ ప్రాంతం, పూలసుబ్బయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ పైపులు దెబ్బతిని కొన్నిసార్లు దుర్గంధభరిత నీరు సరఫరా అవుతోంది. లోతట్టు ప్రాంతమైన రాజ్యలక్ష్మీ కాలనీలో వర్షాలు పడినప్పుడు నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇలాంటి సమస్య ఉన్నా అధికారులు ప్రత్యామ్నాయం చూపడం లేదు. ఇళ్లకు కొత్తగా ఇచ్చే కనెక్షన్లు సైతం మురుగు కాలువల్లోంచే ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. కాలువల పూడిక తీసే సందర్భాల్లో పైపులు పగిలిపోతున్నాయి. దీంతో మురుగునీరు సాగర్ పైపుల్లోకి చేరడంతో జలాలన్నీ కలుషితమవుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో పైపులను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేశారు. దీనివల్ల వాహనచోదకులు అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిపై ఇలా.. (అంతరచిత్రం)

విజయ టాకీస్ ప్రాంతంలో మురుగు కాలువలో సాగర్ నీటి పైపులు

పాలసీదారులకు మెరుగైన సేవలు

పొదిలి: ఎల్‌ఐసీ సేవలను పాలసీదారులకు అందించడంలో ఏజెంట్లు ముందుండాలని నెల్లూరు డివిజనల్ సేల్స్ మేనేజరు వేణుమాధవ్ అన్నారు. గురువారం పొదిలి శాటిలైట్ కార్యాలయంలో జరిగిన డవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్ల సమావేశంలో మాట్లాడారు. ఎల్‌ఐసీ నెల్లూరు డివిజన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 8న జరిగే సింహపురి మహాసంకల్పాన్ని జయప్రదం చేయాలని కోరారు. పొదిలి బీఎం గోపాల్, డీవోలు సుబ్రహ్మణ్యం, పి.చిరంజీవి, కె.రవి, ఎం.వీరయ్య పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd., Rep by it's Branch Manager. **Markapur** Branch Prakasam District. I issue the following **PUBLIC NOTICE** to general public.

One Naru Nasar Reddy S/o Nasaraiah of KAVALAKUNTLA Village And Post, Pullala cheruvu Mandal, Prakasam District. Intends to create Equitable Mortgage over the following schedule Property of **him.** As such if any one have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., should be informed by them to me with in Five days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District, Ongole Registration District, Yerragondapalem Sub-District, Yerragondapalem Mandal, Yerragonda palem Revenue Village and Grama Panchayaty Limits Near Door No. 11-108, Vacant site Measuring East to West: 42 feet, North to South: 12 feet to the extent of 55.99 Sq.Yrds or 47.03Sq.Mtrs in Sy. No. 57/1, Bounded by **East:** Markapur - Macherla Road. **West:** Vacant site of Immadisetty Peraiah, **North:** Tin Sheets Shed of Immadisetty Peraiah, **South:** Tin Sheets Shed of Shaik Fazil.

Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B., Advocate & Legal Advisor for Shriram Finance Ltd., 10th ward, Markapur -533 316, Prakasam District
Markapur
Date:04-12-2025 **(Cell No. 9440565787)**

4వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రవల్లిక నావెల్స్ వారి
4వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రొ॥ రవి / కంభంరోడ్ గిద్దలూరు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

పాల ఉత్పత్తుల యూనిట్లకు ప్రోత్సాహం

తాళ్లూరు, న్యూస్‌టుడే: పాల ఉత్పత్తుల ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేయడం వల్ల లాభాలు ఆర్జించవచ్చని రాష్ట్ర సెర్ప్ కార్యాలయం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఎన్.ఎస్.ఆర్.మూర్తి తెలిపారు. తాళ్లూరు ప్రాంతంలో వీటి ఏర్పాటు కోసం మహిళలు చొరవచూపితే ప్రభుత్వం తరఫున, బ్యాంకుల ద్వారా ప్రోత్సాహకాలు అందజేయిస్తామని చెప్పారు. వెలుగు కార్యాలయంలో గురువారం స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. పాడిపరిశ్రమ ద్వారా యూనిట్లు ఏర్పాటుకు రూ.రెండు నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు ఇప్పిస్తామని, వీటిలో 35 శాతం రాయితీతో గ్రౌండింగ్ చేయించడం జరుగుతుందన్నారు. సీవో బాలకృష్ణ, సీనియర్ మేనేజరు రాజు, ఏపీఎం సుబ్బారావు, ఏపీఎం దేవరాజ్, సీసీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో కాటంరాజు జూనియర్ కళాశాల అధ్యాపకులు

మెప్పించి.. విజేతగా నిలిచి

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలోని కాటంరాజు జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం ఉపన్యాస పోటీలు జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పుల గురించి విద్యార్థులు తమ ఆలోచనలను ఎంతో చక్కగా వివరించారు. ప్రతిభ చూపి తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎస్.కె.కౌసర్, సి.హెచ్.సద్గుణ, కె.శరణ్యలకు కరస్పాండెంట్ పెద్దిరాజు చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణ, కల్యాణ్, నరసింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు మండల రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. ఆలకూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడిగా జి.వేణు అయజ్‌కుమార్, అధ్యక్షుడిగా పి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా చల్లా అంకరాజు, మహిళా కార్యదర్శిగా పి.సునీతలను ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణస్వీకారం నిర్వహించారు. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తడారిన గొంతులకు స్వచ్ఛమైన తాగునీరు!

☛ కనిగిరిలో రూ.200 కోట్లతో ఇంటింటికీ కుళాయి

న్యూస్‌టుడే, కనిగిరి

ప్రతి ఇంటి ముందు అయిదు నుంచి పది డ్రమ్ములు ఉంటాయి. నీళ్ల ట్యాంకర్లు ఎప్పుడు వస్తాయా అని కళ్లు కాయలు కాసేలా కాలనీవాసుల ఎదురుచూపులు. అప్పటికీ రాపోతే సొంతంగానైనా ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేసి తెప్పించుకోవడం. ఇదీ.. కనిగిరి పట్టణంలోని ప్రజల మంచినీటి కష్టాలు. బోర్లు ఉన్నప్పటికీ ఆ నీటిలో విపరీతంగా ఫ్లోరైడ్ శాతం ఉండడంతో అవి ఏ మాత్రం తాగేందుకు పనికిరావు. ఇక వేసవిలో అయితే ఆ నీళ్లు కూడా రాక బోర్లు ఎండిపోతుంటాయి. కనిగిరి పట్టణంతోపాటు, మండలాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఏళ్ల కాలంగా ఇక్కడి ప్రజల ప్రధాన డిమాండ్ ఒకే ఒక్కటి. అదే మంచినీరు ఇస్తే చాలని. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఇక్కడి ప్రజల గొంతులకు మాత్రం శుద్ధజలం అందించలేకపోయాయి. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో పట్టణ ప్రజల చిరకాల వాంఛ తీరనుంది.

త్వరలోనే మొదలుకానున్న పనులు..

కనిగిరి పట్టణంలో మంచినీటి సరఫరాకు వైకాపా ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి పథకం పేరుతో రూ.103 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గుత్తేదారు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా పనులు నిలిపివేసి వెళ్లిపోయారు. దీంతో ఎంతో ఆశగా మంచినీటి కోసం ఎదురుచూసిన పట్టణ ప్రజలకు నిరాశే ఎదురైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. కనిగిరి ప్రజలకు ఇంటింటికీ కుళాయి పథకం ద్వారా శుద్ధజలాన్ని అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది. 'ఏపీ అర్బన్ వాటర్ సప్లై అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్' (ఏపీయూడబ్ల్యూఎస్‌ఎంఐపీ) కింద రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసింది. దీంతో పైపు లైన్లు వేసి, ఇంటింటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డిని వివరణ కోరగా.. కనిగిరి పట్టణంలో ఇంటింటికీ కుళాయి పథకానికి సుమారు రూ.200 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. టెండర్ల ప్రక్రియ సైతం పూర్తయిందని, త్వరలోనే గుత్తేదారులు పనులు చేపడతారని తెలిపారు.

వైకాపా ప్రభుత్వంలో గుత్తేదారుడికి బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిపోయిన ట్యాంకు నిర్మాణం

పశు పోషకులకు ప్రభుత్వం తోడ్పాటు

హెచ్‌ఎంపాడు: కూటాగుండ్లలో గోకులంషెడ్డు నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, తెదేపా నాయకులు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: గోకులం షెడ్ల ఏర్పాటుతో పశుపోషకులకు కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కూటాగుండ్ల పంచాయతీ దొంతావారిపల్లిలో పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా ఈ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. నియోజకవర్గంలో రెండో విడతగా రూ.6.28 కోట్లతో 314 గోకులం యూనిట్లు మంజూరుకాగా, హెచ్‌ఎంపాడు మండలానికి 45 వచ్చాయన్నారు. డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. ● కనిగిరి, వెలిగండ్ల: కనిగిరి మండలం తాళ్లూరు, వెలిగండ్ల మండలం నాగిరెడ్డిపల్లిలో గోకులం షెడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు కొండాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కనిగిరి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో డీడీవో నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. డీడీవో శ్రీనివాసరెడ్డి, తెదేపా నాయకులు ఫిరోజ్, అహ్మద్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● పీసీపల్లి: మండలంలోని బుడ్డారెడ్డిపల్లిలో గోకులం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మండలంలో 36 మంది రైతులకు రూ.72 లక్షలు కేటాయించినట్లు డ్వామా పీడీ తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు వేమూరి రామయ్య, గడ్డం బాలసుబ్బయ్య, ఎంపీడీవో జీవీ కృష్ణారావు, ఏపీవో చినకొండయ్య తదితరులు పాల్గొన్నారు. ● సి.ఎస్.పురం: స్థానిక వడ్డెపాలెంలో గోకులం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి భూమిపూజ నిర్వహించారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, ఏపీవో సుబ్బారావు, మండల తెదేపా అధ్యక్షుడు బి.రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు బి.వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హెచ్‌యల్‌సి కందుకూర్ బ్రాంచి-64471, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కందుకూర్, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు-జిల్లా

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) Appendix IV (క్రింద యొక్క రూల్-8(1) మరియు (2))

తేది : 02-12-2025
ప్రదేశం: కందుకూరు

అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

కురిచేడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. సగానికిపైగా అధికారులు సమావేశానికి డుమ్మాకొట్టగా, ప్రజాప్రతినిధులు కొంతమందే హాజరయ్యారు. వచ్చిన ఆ కొద్దిమంది అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో వచ్చిన ప్రతి సమస్యను వచ్చే సమావేశంలోపు పూర్తి చేసేవిధంగా చూస్తానని ఎంపీడీవో సత్యప్రసాద్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనానికి స్థల పరిశీలన

తాళ్లూరు: స్థానిక బస్టాండు సెంటరులో గ్రంథాలయం భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని గురువారం రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డిలు పరిశీలించారు. ఎంపీల్యాడ్స్ నిధుల నుంచి రూ.35 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

పాల్ ల్యాబ్ ప్రారంభం

తాళ్లూరు: మండలంలోని తూర్పుగంగవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పాల్ ల్యాబ్‌ను పీఎంసీ ఛైర్‌పర్సన్ షంషాద్ బేగం ప్రారంభించారు. హెచ్‌ఎం వైఎస్సార్కే.ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు భూములివ్వాలని ధర్నా

కనిగిరి: అక్రమార్కుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలంటూ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో హెచ్‌ఎంపాడు మండలంలోని హాజీపురం, మిట్టపాలెం, కొత్త సీతారామాపురం, గ్రామాలకు చెందిన ప్రజలు ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. వ్యకాస జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బడుగు వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్వామికి ప్రముఖుల శుభాకాంక్షలు

టంగుటూరు, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి జన్మదిన వేడుకలను గురువారం తూర్పు నాయుడుపాలెంలో అట్టహాసంగా నిర్వహించారు. ఒంగోలు, కనిగిరి డీఎస్పీలు రాయపాటి శ్రీనివాసరావు, సాయి ఈశ్వర యశ్వంత్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు వేడుకల్లో పాల్గొన్నారు. పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి రామా గోపి, జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, బొమ్మిశెట్టి మధుసూదన్‌రావు, మన్నం ప్రసాద్, గాలి హరిబాబు, పోటు పెదబాబు, దగ్గుబాటి సుబ్బారెడ్డి, రావెళ్ల వెంకట రఘునాథబాబు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ తెదేపా నాయకులు, కార్యకర్తలు, కేకులు కోసి సందడి చేశారు. ఈ సందర్భంగా దుస్తుల పంపిణీతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

మంత్రి స్వామికి కేకు తినిపిస్తున్న తెదేపా నాయకులు

ఘనంగా లలిత్‌సాగర్ జన్మదిన వేడుకలు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పుట్టినరోజు వేడుకలను గురువారం దర్శిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియారస్తంభం కూడలిలో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పాపారావు, పార్టీ నాయకులు కడియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీగా అన్నదానం చేశారు. నియోజకవర్గంలోని అయిదు మండలాల్లోనూ కూటమి పార్టీల నాయకులు కేకులు కోసి సందడి చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. లలిత్‌సాగర్, లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

దర్శిలో కేకు కోస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు తదితరులు

చిల్ల చెట్లు.. తప్పని పాట్లు

ముండ్లమూరు మండలం మారెళ్ల- బాపట్ల జిల్లా అద్దంకి ప్రధాన రహదారిలో ఇరువైపులా చిల్లచెట్లు దట్టంగా పెరిగాయి. రోడ్డు పైకి కొమ్మలు రావడంతో వాటిని తాకి చోదకులు గాయపడుతున్నారు. రెండు పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకోవడానికి ఇబ్బందికర పరిస్థితి. దీనికితోడు రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిల్లచెట్లు తొలగించి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, ముండ్లమూరు

కాలువల్లేవు.. నీరు కదలదు

జరుగుమల్లి మండలం బిట్రగుంట ఎస్టీ కాలనీలో కాలువలు లేకపోవడంతో ఇటీవల కురిసిన స్వల్ప వర్షానికే నీరు రోడ్డుపై నిలిచిపోయింది. చిన్న పిల్లలు, వృద్ధులు ఇటుగా నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి షఫీని వివరణ కోరగా.. సర్పంచితో మాట్లాడి త్వరలో కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. -న్యూస్‌టుడే, జరుగుమల్లి

సిబ్బంది లేక.. సేవలందక

తాళ్లూరులోని గ్రామ సచివాలయం-1లో డిజిటల్ సహాయకుడు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు నెలల క్రితం ఇక్కడ పనిచేస్తున్న డిజిటల్ సహాయకురాలిని ఒంగోలులోని డీపీవో కార్యాలయానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. అప్పటి నుంచి ఆ స్థానంలో ఇంకెవరినీ నియమించక పోవడంతో ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఎంపీడీవో పి.అజిత మాట్లాడుతూ.. ఉన్నతాధికారులకు ఇప్పటికే నివేదించామని, త్వరలో నియామకం జరుగుతుందన్నారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

వైభవంగా నగరోత్సవం

అయ్యప్పస్వామి నగరోత్సవం గురువారం రాత్రి కురిచేడులో వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి చిత్రపటాలను ట్రాక్టర్‌పై అలంకరించి మేళతాళాలతో ఊరేగించారు. చిన్నారులు, మహిళలు జ్యోతులు వెలగించి గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయం నుంచి వినుకొండ రహదారిలోని పాత పోలీస్టేషన్ వరకు వెళ్లి.. మళ్లీ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములతోపాటు శివుడు, పార్వతి, అమ్మవారి వేషధారణల్లో కళాకారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. -న్యూస్‌టుడే, కురిచేడు

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?:మర్రిపూడి మండలం గుండ్లసముద్రం బీసీకాలనీలో గల కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు నిలయంగా మారుతుంది. –వెంకటరావు, స్థానికుడు

✓: ఆ కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. –దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

?:దొనకొండలోని గుట్టమీదపల్లి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు మట్టి రోడ్డు వానలు పడినప్పుడు నీరు నిలిచి జారుడు బండలా మారుతుంది. వాహనాలు అదుపుతప్పి చోదకులు గాయాలపాలవుతున్నారు. –బాలు, స్థానికుడు

✓:సిమెంటు రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు వచ్చిన వెంటనే అవసరమైనచోట వేయిస్తాం. – వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ

?:హెచ్‌ఎంపాడు మండలం నీలకంఠాపురంలోని ప్రాథమిక పాఠశాల వద్ద పైపులు పగిలిపోయి సాగర్‌నీరు రావడంలేదు. –కె.దత్తయ్య, గ్రామస్థుడు

✓:పైపులైన్‌కు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –శ్రీకాంత్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

- న్యూస్‌టుడే, మర్రిపూడి, దొనకొండ, హనుమంతునిపాడు

ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్ర గాయాలు

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ బాలయోగినగర్ కూడలి వద్ద గురువారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం చాకిచర్ల పట్టపుపాలేనికి చెందిన సున్నపు గిరి, కందుకూరు నుంచి సింగరాయకొండకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో సింగరాయకొండ నుంచి కందుకూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బాలయోగినగర్ కూడలి వద్ద అతడి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం బస్సు కిందికి చొచ్చుకెళ్లింది. గిరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం 108 అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ఇక్కట్లు

కనిగిరిలో నినాదాలు చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దేవా మండిపడ్డారు. సింగరాయకొండ మండలంలో గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల జిల్లా బంద్ ప్రశాంతంగా జరిగింది. కళాశాలల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో పత్రాల కోసం తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని తెలిపారు. జీవో 77 రద్దు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఊసే లేదని విమర్శించారు. ● కనిగిరి: కనిగిరిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె.పాండురంగారావు మాట్లాడుతూ మార్కాపురం మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలన్నారు. జిల్లా యూనివర్సిటీకి నిధులు కేటాయించి నిర్మించాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి.నరేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. ● దర్శి: పట్టణంలో నిర్వహించిన బంద్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పిచ్చయ్య, నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మానవత.. చేయూత

దర్శి: పట్టణంలోని వెంకటనారాయణ, శ్రీనివాసులు, వెలుగువారిపాలేనికి చెందిన శ్రావణిలకు మానవత సంస్థ సభ్యులు రూ.15 వేలను గురువారం దర్శిలో అందజేశారు. వరప్రసాద్, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బసవయ్య, వేణు పాల్గొన్నారు. ● పాముూరు: స్థానిక వైఎస్సార్ రోడ్డు ప్రాంతంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న శ్రీరామ్ రవణమ్మ వృద్ధాప్యంతో మృతి చెందారు. బంధువులు ఎవరూ రాకపోవడంతో, ఆమె కుమార్తె మానవత సంస్థను సంప్రదించింది. స్పందించిన సంస్థ సభ్యులు రూ. 5 వేలు ఆర్థిక సాయం చేసి, అంత్యక్రియలు నిర్వహించారు. కల్లూరి రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావొద్దు

కనిగిరి, న్యూస్‌టుడే: యువత వ్యసనాలకు బానిస కావొద్దని డీఎస్పీ పి.సాయిఈశ్వర్‌యశ్వంత్ సూచించారు. తన కార్యాలయంలో గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన హలో యువత మేలుకో అనే గోడ ప్రతులను విడుదల చేశారు. గంజాయి, మత్తు పదార్థాల బారిన పడకుండా జీవితాలను నాశనం చేసుకోకుండా సక్రమమైన మార్గంలో నడవాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతుల ప్రభాకర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగ నివారణకు విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నాయకులు గులాం హుస్సేన్, పవన్ కల్యాణ్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

పామూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యతని స్పష్టం చేశారు. గ్యాంగులు, గొడవలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సీఎస్‌పురం, వెలిగండ్ల ఎస్సైలు వెంకటేశ్వర నాయక్, కృష్ణపావని, పామూరు ఏఎస్సై షేక్ జిలానిబాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలతో తడబడి!

పామూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

న్యూస్‌టుడే, పామూరు

పామూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. 850 మంది బాలబాలికలు ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అవస్థలు పడాల్సిన పరిస్థితి. పిల్లల సంఖ్యకు తగినన్ని మరుగుదొడ్లు లేవు. కొత్తవి నిర్మించేందుకు స్థలం కూడా లేకపోవడంతో సమస్య తీరడం లేదు. ఆటస్థలం కూడా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు.

శుభ్రత లేక మరింత ఇబ్బందికరం

ఇప్పటికే విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు లేవు. దీంతోపాటు ఉన్నవి కూడా అపరిశుభ్రంగా ఉండడంతో వీటిలోకి వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది పిల్లలు వీటిని వినియోగించక గుక్కపట్టుకొని కూర్చోవాల్సిన పరిస్థితి. ప్రత్యేకంగా బాలికలు మరింత ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

ఆడుకునేందుకు మైదానం లేదు

విద్యార్థులు శారీరక దృఢత్వం పెంపొందించుకునేందుకు క్రీడలు దోహదం చేస్తాయి. పామూరు పాఠశాలలో ఆటస్థలం పూర్తిగా లేకపోవడంతో పిల్లలు తరగతి గదులకు పరిమితం కావాల్సి వస్తోంది. క్రీడల్లో ప్రతిభ చూపగల విద్యార్థులు ఉన్నప్పటికీ, సాధనకు అవకాశం లేక పోటీలకు వెళ్లలేకపోతున్నారు. ఈ సమస్యలపై ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డిని వివరణ కోరగా.. ఇప్పటికే వీటి ఉన్నతాధికారులకు నివేదించామని, పాఠశాలకు అవసరమైన స్థలం కేటాయించి, సౌకర్యాలు కల్పిస్తే మరింత మెరుగైన విద్యాబోధనకు వీలుంటుందని తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హెచ్‌యల్‌సి కందుకూర్ బ్రాంచి-64471, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కందుకూర్, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు-జిల్లా

ముందస్తు అమ్మకం ప్రకటన

ప్రకాశం జిల్లా, రిజిస్ట్రేషన్, కనిగిరి సబ్ రిజిస్ట్రేషన్, కనిగిరి మండలం మరియు కనిగిరి గ్రామ పంచాయితి, సర్వే నెం.410, ప్లాట్ నెం.26 లోని 135 చ॥గ॥లు లేక 112.89 చ॥మీ॥ల ఇల్లు శ్రీమతి దమ్ము రోశమ్మ, భర్త: బాల చెన్నయ్య, కనిగిరి, ప్రకాశం జిల్లా వారికి చెందినది. హద్దులు: తూర్పు: శ్రీ రవి రమణారెడ్డి గారి ప్లాట్ నెం.27, దక్షిణం: రోడ్డు, పడమర: శ్రీ పాపజాని వెంకటేశ్వర రెడ్డి గారి ప్లాట్ నెం.25, ఉత్తరం: ఎపియస్‌పిడిసియల్ ఆఫీసు యొక్క ఫెన్సింగ్.

తేది :02-12-2025
ప్రదేశం: కందుకూరు

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి మా ఇంటి ఆరాధ్యదైవం మా తల్లిగారైన కీ॥శే॥ నలదల గోవిందమ్మ గారు
(W/o నలదల వెంకట నరసయ్య, Rtd Tahsildar)
22.11.2025 శనివారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ నలదల గోవిందమ్మ గారు
జననం: 01-07-1960
మరణం: 22-11-2025

కుమారులు / కోడళ్లు
నలదల ప్రసాద్ - లలిత
నలదల జగదీష్ - లావణ్య

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
వివరములకు: 9885679191
Scan for Location

పెద్దకర్మ: తేది 6-12-2025 శనివారం ఉ॥ 11.00 గం॥లకు ప్రకాశం జిల్లా, ఒంగోలు, నెల్లూరు బస్టాండ్, దారావారితోట మారుతీరామ్ అపార్ట్‌మెంట్‌లోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయుచున్నాము.

(c) eenadu

ఒంగోలు

● ఒంగోలు ● సంతనూతలపాడు

ఆర్థిక లోటుతో నిలిచిన పనులు!

● రెండు నెలల్లో సమస్య పరిష్కరిస్తాం: కమిషనర్

గుత్తేదారులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆర్థిక లోటుతో నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఇప్పటికే చేసిన పనులకు రూ.30 కోట్ల మేర చెల్లించాల్సి ఉండగా... కొత్తగా టెండర్లు పిలిచినవి మరో రూ.50 కోట్లకు పైగా ఉన్నాయి. దీంతో కొన్నిటికి టెండర్లు పిలిచినా స్పందన కరవవుతోంది. ఇప్పటికే చేసిన వాటికి బిల్లులు చెల్లిస్తేనే కొత్తవి మొదలు పెడతామని కొందరు గుత్తేదారులు భీష్మించడంతో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు గురువారం వారితో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులు... చెల్లించాల్సిన మొత్తం తదితర అంశాలపై చర్చించారు. మరో రెండు నెలల్లో నక్షలో భాగంగా రూ.50 కోట్లు, బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులు, ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్ రానున్నట్లు కమిషనర్ వివరించారు. వెంటనే పనులు పూర్తిచేస్తే బిల్లులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జనరల్ ఫండ్‌తో పనులు చేసిన కొందరు బిల్లుల కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారని దీంతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. సమావేశంలో ఎంత పనులు, ఏ పనులు పెండింగ్ ఉన్నాయో పాల్గొన్నారు. కేంద్రం అనుసరిస్తున్న డ్రిప్ విధానంలో బిల్లులు చెల్లించాలని కొందరు గుత్తేదారులు ప్రస్తావించారు. ఇందులో బ్యాంకుల ద్వారా ముందుగా బిల్లులు చెల్లిస్తారు. తరువాత ఆరు నెలల్లో ఆయా బ్యాంకులకు స్థానిక సంస్థలు జమ చేయాలి. ఇక్కడ ఆ విధానం అమలు చేయాలని కోరగా... పరిశీలన చేపడతామని కమిషనర్ తెలిపారు.

మూతపడిన విద్యాలయాలు

బంద్‌తో వెనుదిరుగుతున్న విద్యార్థులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చీమకుర్తిలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మార్కాపురం వైద్య కళాశాలను ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటీలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలు ముందుగానే సెలవులు ప్రకటించాయి. ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు మూయించారు. జి.దేవరాజు, శ్రీకాంత్, రవితేజ, మణికంఠ, యశ్వంత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

‘అంపశయ్య నవీన్’ నవలా పోటీ ఫలితాలు వెల్లడి

వరంగల్ విద్యాభాగం, న్యూస్‌టుడే: అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి ప్రథమ నవలా పురస్కారాల పోటీలు నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 22 నవలాలను రచయితలు పోటీలకు పంపారు. ఈ పోటీల ఫలితాలను ట్రస్ట్ కార్యదర్శి డి.స్వప్న గురువారం ప్రకటించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రచయిత డాక్టర్ ఎం.శ్రీలత కోటపాటి నవలా ‘మౌనం’కు ప్రథమ, నిజామాబాద్ జిల్లాకు చెందిన రచయిత దారం గంగాధర్ నవలా ‘తపన’కు ద్వితీయ బహుమతికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతికి రూ.20 వేలు, ద్వితీయ బహుమతికి రూ.10 వేలు నగదు, పురస్కారాలను ఈ నెల 24న అంపశయ్య నవీన్ జన్మదినం సందర్భంగా హనుమకొండలో అందిస్తామని స్వప్న తెలిపారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యం కావాలని సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్ నాయకుడు భీమవరపు సుబ్బారావు పేర్కొన్నారు. ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్న అఖిల భారత ఫాసిస్టు వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సంబంధిత గోడపత్రాలను ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గురువారం ఆవిష్కరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పాలకులు కాలరాస్తూ వ్యవసాయ, కార్మిక రంగాలను సంక్షోభంలోకి నెడుతున్నారని విమర్శించారు. సంఘాల నాయకులు చుండూరి రంగారావు, చావలి సుధాకరరావు, ఎం.జార్జి, దాసరి సుందరం, పి.పేరయ్య, ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మొంథా గాయం... చేయాలి వైద్యం!

మొంథా తుపాను గాయాలు ఇంకా మానలేదు. నాటి భారీ వర్షాల కారణంగా చెరువులు, కాలువలు పొంగి ఎక్కడికక్కడ రహదారులు దెబ్బతిన్నాయి. వీటిలో కొన్నిటికి మరమ్మతులు చేపట్టినా... మిగతా వాటిని అలానే వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళ గుంతలు కానరాక ద్విచక్రవాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

\- న్యూస్‌టుడే, ఒంగోలు అర్బన్, చీమకుర్తి

సంతనూతలపాడు పోలీసు స్టేషన్ సమీపంలో గ్రానైట్ వ్యర్థాలు పోసి మమ అనిపించారు

ఈ ప్రాంతాల్లో తీవ్రం...

● ఇనకలేరు ప్రవాహంతో గుమ్మళంపాడు - ఎనికపాడు రోడ్డు సగానికి పైగా కోసుకుపోయినా నేటికీ పట్టించుకోలేదు. ● పేర్నమిట్ట చెరువు పొంగడంతో రెండు ప్రాంతాల్లో కర్నూలు రహదారి అంచులు, కల్వర్టులను జేసీబీతో పగలగొట్టి... తరువాత అలానే వదిలేశారు. ● పెదకొత్తపల్లి సమీపంలో ముదిగొండ వాగుపై నేలరాతి చప్టాను ఇటీవలే అభివృద్ధి చేశారు. తుపాను ప్రభావంతో మొత్తం కొట్టుకుపోయింది. ● నాగులుప్పలపాడు మండలం చదలవాడ సమీపంలో జాతీయ రహదారి కాలువలు పూర్తిగా దెబ్బతిన్నా మరమ్మతులు చేపట్టలేదు. ● వెల్లంపల్లి - తాళ్లూరు, ఏలూరివారిపాలెం-కె.వి.పాలెం, సంతనూతలపాడు సమీపంలోని మద్దులూరు మార్గాల్లో గుంతలు ఏర్పడినా బాగు చేయలేదు.

● నెల దాటినా బాగుపడని రహదారులు

సంతనూతలపాడు పెద్ద చెరువు అలుగు పారి పోలీస్ స్టేషన్ సమీపంలోని మలుపు వద్ద వంతెన ఇరువైపులా కోసుకుపోయింది. పరిస్థితి ప్రమాదకరంగా మారినా కనీస మరమ్మతుల దిశగా ఆర్ అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోలేదు. పోలీసులే గుంతల్లో గ్రానైట్ వ్యర్థాలు పోశారు.

ఎనికపాడు - గుమ్మళంపాడు రహదారి పరిస్థితి

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: లాయర్‌పేట సాయిబాబా గుడి సమీపంలో రహదారులపై ఆశ్రయం పొందుతున్న వారికి, పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ధూళిపాళ్ల హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఆయన భార్య రవీంద్రకుమారి ఈ వితరణ చేపట్టారు. మనోరమ, కౌసల్య, ప్రమీల, రాణి, కల్యాణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు, ధనలక్ష్మి దంపతులు పాటిమీద పాలెం పాఠశాలకు బీరువా, వంట సామగ్రి అందజేశారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్‌కేఆర్ బధిరుల పాఠశాల విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా ఈ వితరణ చేపట్టారు. ఏఎంసీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, తెదేపా నాయకులు గొల్లపూడి సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య, గంగాధరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

సిబ్బందికి సూచనలు చేస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. కె.పల్లెపాలెంలో గురువారం నిర్వహించిన జలరక్ష మాసోత్సవంలో మాట్లాడారు. రహదారులు, ఖాళీ ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు శుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం బాధ్యతగా భావించాలన్నారు. రక్షిత పథకం ట్యాంకు శుభ్రతకు చర్యలు తీసుకున్నారు. వ్యర్థాలను బయట పారబోయరాదని స్థానికులకు సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీవో శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల కృష్ణమూర్తి, డీఆర్పీ చక్రధర్, ఆర్పీ సురేష్, డీఎఫ్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు పేరయ్య, కార్యదర్శి అల్లయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రూ.65 లక్షలతో రహదారులకు మరమ్మతులు

గుంత పూడ్చుతున్న సిబ్బంది

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగర రహదారుల్లో గుంతలు పూడ్చే పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొత్తం రూ.65 లక్షలతో ఏడు ప్యాకేజీలుగా వీటిని చేపడుతున్నారు. మొంథా తుపాను కారణంగా పలు మార్గాల్లో గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జనార్దన్ సూచన మేరకు... సచివాలయాల వారీగా పనులు మొదలు పెట్టారు. దెబ్బతిన్న సిమెంట్, తారు రోడ్లతో పాటు... కల్వర్టులు, దెబ్బతిన్న కాలువలను సైతం బాగు చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేయాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాట్ హోల్స్ మరమ్మతులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ఇంజినీర్లు, ఎమినిటీ సెక్రటరీలు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలన్నారు.

మెగా పీటీఎంకు విద్యాలయాల ముస్తాబు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పీటీఎం నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. విద్యాలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగనుంది. సహపంక్తి భోజనాలతో వేడుక ముగియనుంది. విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు ప్రజాప్రతినిధులు ఇందులో భాగస్వాములు కానున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మాస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6న వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు జి.శివాజీ తెలిపారు. సంబంధిత బ్రోచర్‌ను ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ గురువారం ఆవిష్కరించారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

వైభవం.. గిరి ప్రదక్షిణ సంబరం

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకేశ్వరుని గిరి ప్రదక్షిణ గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం తూర్పుద్వారం మెట్ల వద్ద పూజలు చేసి వేడుకకు శ్రీకారం చుట్టారు. స్కందగిరిపై కొలువైన త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం చుట్టూ దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర స్వామి నామార్చన చేస్తూ విఘ్నేశ్వరుని ప్రతిమతో భక్తులు ప్రదక్షిణ చేశారు. దాత సంగం సాంబిరెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం, ప్రసాదాలు పంపిణీ చేశారు.

అజరామరం... ఘంటసాల గానం

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

చీమకుర్తిలో విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అభిమానులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన గాత్రం అజరామరమని, తెలుగు జాతి ఉన్నంత వరకు అది వెలుగొందుతుందని వక్తలు పేర్కొన్నారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో వేడుకలు చేపట్టారు. ఆయన ఆలపించిన గీతాలతో ఏర్పాటు చేసిన సంగీత విభావరి ఆహూతులను ఓలలాడించింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నక్క సుకుమార్, అధ్యక్షుడు ఎస్‌కే బాబు, కార్యదర్శి మనోహర్, కోశాధికారి చల్లా నాగేశ్వరమ్మ, లక్ష్మీతులసి, శ్రీదేవి, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

● జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకలో నాగేశ్వరమ్మ, కమిటీ సభ్యులు మధురశ్రీ కవి, నాగేశ్వరరెడ్డి, మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొని అంజలి ఘటించారు.

● చీమకుర్తి: అభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీమకుర్తి పోలీసు ప్రాంగణంలోని విగ్రహం వద్ద వేడుక నిర్వహించారు. పాటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

● మద్దిపాడు: నటరాజ కళాకేంద్రంలో ఆరి సూర్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యలమంద, సత్యనారాయణల ఆధ్వర్యంలో ఉత్సవం జరిపారు.

ఆలయ భూముల పరిశీలన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని వేణుగోపాలస్వామి, గోనుగుంటలో రామలింగేశ్వర స్వామి, చంద్రపాడులో రుద్రేశ్వర స్వామి ఆలయాలకు చెందిన భూములను రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులుల గురువారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తహసీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. దేవాదాయ శాఖ సిబ్బందితో కలిసి సంయుక్త విచారణ, సర్వే చేపట్టి నివేదిక అందజేయనున్నట్లు చెప్పారు. చీమకుర్తి ఆలయాల ఎగ్జిక్యూటివ్ అధికారిణి రజనీకుమారి, లక్ష్మీప్రసన్న, సర్వేయర్ మోజెస్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహం తనిఖీ

నాగులుప్పలపాడు: పోతవరంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ గురువారం రాత్రి తనిఖీ చేశారు. వంటశాల, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యతను చుశారు. పిల్లలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

వైద్యశాలకు బయలుదేరి.. విగతజీవిగా మారి!

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఆర్.ఎల్.పురానికి చెందిన ఎం.చెంచయ్య (55) అనే వ్యక్తి... చీమకుర్తి పశ్చిమ బైపాస్ కూడలి సమీపంలో విగతజీవిగా కనిపించారు. గురువారం ఉదయం విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. వైద్యశాలకు వెళ్లొస్తానని బుధవారం ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి రిమాండు

గడివేముల, న్యూస్‌టుడే: గడివేములలోని కొత్త పెద్దమ్మ ఆలయంలో చోరీ చేసిన కేసులో నిందితుడిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం బోలుపల్లె గ్రామానికి చెందిన గువ్వల సాయిరాంను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుడు సెప్టెంబర్ 9న గడివేములలోని కొత్త పెద్దమ్మ ఆలయంలో చోరీ చేసి హుండీని ఎత్తుకుపోయినట్లు చెప్పారు. రూ.48,257 నగదు, 520 గ్రాముల వెండి, ఒక బొలేరో వాహనం, చరవాణి స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండుకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

జూద శిబిరంపై దాడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు శివారులో నిర్వహిస్తున్న జూదశిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడి చేశారు. దశరాజుపల్లి రైల్వేగేట్ సమీపంలో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జి సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై సుదర్శన్, సిబ్బంది దాడి చేశారు. ఆరుగురిని పట్టుకుని రూ.6,500 స్వాధీనం చేసుకున్నారు. తాలూకా పోలీసులకు అప్పగించారు.

విద్యార్థిని మృతిపై అధికారుల ఆరా

కంభం, న్యూస్‌టుడే : జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న శ్రీవల్లి (12) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఆమె మృతిపై వివరాలు సేకరించేందుకు డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు గురువారం గ్రామాన్ని సందర్శించారు. ఆరా తీశారు. ఆమె వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందినట్లు తెలిపారు. బాలిక టైప్-1 మధుమేహం బారిన పడిందన్నారు. గ్రామ ఆరోగ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

మాజీ సర్పంచి కుటుంబానికి పరామర్శ

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన నిప్పట్లపాడు మాజీ సర్పంచి, తెదేపా నాయకుడు నల్లూరి రామ్మూర్తి సంతాప సభ గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, తెదేపా మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, నాయకులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుమారులు నారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దారిపైనే రాళ్లు... వెళ్లేదెలా బళ్లు?

కె.వి.పాలెం - ఆర్.ఎల్.పురం మధ్య పొలిమేర డొంకదారిలో పరిస్థితి ఇది. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో గ్రానైట్ పరిశ్రమలు వెలిశాయి. దీంతో భారీ వాహనాల రాకపోకలు పెరిగి దారంతా గోతులమయంగా మారింది. వాటిని పూడ్చే పేరిట సదరు కంపెనీల వారు మూడు రోజుల క్రితం రాళ్ల వ్యర్థాలను తెచ్చి ఇలా పోశారు. తరువాత మట్టి వేసి చదును చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులు, రైతులతో పాటు... దగ్గర దారి కావడంతో ఆర్ఎల్‌పురం, పులికొండ, చినరావిపాడు వాసులు ఇలానే చీమకుర్తి వెళ్తుంటారు. సమస్య తీవ్రత దృష్ట్యా పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చీమకుర్తి

పాములతో భయం భయం

ఒంగోలు నగరం సమతానగర్ ఒకటో లైన్‌లో పరిస్థితి ఇది. ఖాళీ స్థలాల్లో చిల్లచెట్లు పెరిగి చిట్టడవిలా మారడంతో పరిసర నివాసితులు అవస్థలు పడుతున్నారు. విషకీటకాలు, పాములు చేరడంతో రాత్రి వేళ ఆ పక్కగా వెళ్లాలంటేనే భయపడుతున్నారు. దోమల సమస్యా పెరిగిందని వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని విన్నవిస్తున్నారు.

\- న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలు రోడ్డు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో ‘ఈనాడు’ మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: మద్దిపాడు: దొడ్డవరం బీసీ కాలనీలో మురుగు పారక... ప్రధాన రహదారి పక్కన పెద్ద గుంత తీసి నిల్వ చేశారు. దుర్వాసన, దోమల సమస్య పెరగడంతో పాటు... ప్రమాదకరంగానూ మారింది. - ప్రమీలారాణి

✓: సిబ్బందిని పంపి వెంటనే సమస్య పరిష్కరిస్తాం. - రాజా రమేష్, గ్రామ కార్యదర్శి

?: మద్దిపాడు: మల్లవరం ఎస్సీ కాలనీలోని వీధి దీపాలు రాత్రీ పగలన్న తేడాలేకుండా వెలుగుతున్నాయి. - టి.సుబ్బరామయ్య

✓: దీపాల నిర్వహణ పంచాయతీ ఆధ్వర్యంలో ఉంది. వారితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. - చెన్నారెడ్డి, విద్యుత్తు ఏఈ

ఊరిస్తున్న సాగర్ జలం!

● కె.వి.పాలెం పథకానికి తప్పని అడ్డంకులు

రామతీర్థం జలాశయానికి అనుబంధంగా ఉన్న కె.వి.పాలెం రక్షిత పథకం నుంచి చీమకుర్తి మండలంలోని ఇరవైకి పైగా గ్రామాలకు సాగర్ నీరందుతోంది. పథకం పేరున్న కె.వి.పాలేనికి మాత్రం నేటికీ రక్షిత జలాలు అందడం లేదు. ఈ విషయమై ‘ఈనాడు’లో పలుమార్లు కథనాలు రావడం, మండల పరిషత్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు సమస్య లేవనెత్తడం, గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకట శేషయ్య చొరవ చూపడంతో పనులు పట్టాలెక్కాయి. దాదాపు రూ.15 లక్షలు వెచ్చించి మర్రిపాలెంలో కొత్తగా సంపు నిర్మించి భారీ మోటార్లు ఏర్పాటు చేయించారు. ట్యాంకు దిగువన సంపునకు మరమ్మతులు చేయించారు. ఇంత చేసినా అవాంతరాలు తప్పలేదు.

నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు

ట్రయల్ రన్ వేసినా... : పదేళ్లుగా పైపులు వినియోగంలో లేక ట్రయల్ రన్ సమయంలో రంగు మారిన నీళ్లు సరఫరా అయ్యాయి. కొద్ది పాటి పనులూ నిలిచి పోవడంతో... పథకాన్ని పూర్తిస్థాయిలో శుద్ధి చేశాక మరోసారి ట్రయల్ రన్ చేపట్టాలని నిర్ణయించారు. మరోవైపు మండల పరిషత్ ద్వారా రూ.12 లక్షలు మంజూరు చేశారు. గ్రామంలో 12 ప్రాంతాల్లో కుళాయిలు ఏర్పాటు చేశారు. మిగతా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి రక్షిత జలాల సరఫరాకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, చీమకుర్తి

కార్యదర్శిపై సర్పంచి ఫిర్యాదు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: చేకూరపాడు పంచాయతీ కార్యదర్శి పద్మావతిపై సర్పంచి కొమ్మినేని రమేష్‌బాబు డీపీవో వెంకటేశ్వరరావుకు గురువారం ఫిర్యాదు చేశారు. ఇంటి పన్ను మినహాయించి లబ్ధిదారులకు సామాజిక పింఛను ఇచ్చారని పేర్కొన్నారు. స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా డిజిటల్ విధానంలో వసూలు చేయాల్సి ఉన్నా... నగదు తీసుకుని ముద్ర లేని రసీదులు ఇచ్చారని తెలిపారు. పంచాయతీ పాలకవర్గ సమావేశాలూ నిర్వహించడం లేదని... పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం డిసెంబరు 5, 2025

ప్రజలకు పాలన చేరువ చేయడమే లక్ష్యం

డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి ఆనం

డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి, అధికారులు, నాయకులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రజలకు పాలన చేరువ చేసేందుకే కూటమి ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి(డీడీవో) వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన అధికారులు, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి.. పవన్ కల్యాణ్‌తో మాట్లాడుతూ డీడీవో వ్యవస్థను శాశ్వతం చేయాలన్నారు. ప్రత్యేకంగా భవనాలు నిర్మిస్తే అది సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో రూ. 50.48 కోట్లతో 719 అభివృద్ధి పనులు మంజూరు కాగా. . వాటిలో కొన్ని పూర్తయ్యాయని తెలిపారు. ఏడు తారు రోడ్లకు రూ. 27 కోట్లు, వీర్లగుడిపాడు బీరాపేరువాగు బ్రిడ్జికి రూ. 25 కోట్లు మంజూరైందని వివరించారు. అనంతరం పట్టణంలో సొంత స్థలం ఉన్న 251 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేశారు. డీడీవో రమణయ్య, ఆర్డీవో పావని, ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వద్దన్నా వాన.. కన్నీటి సుడిలోన!

నీట మునిగిన కారు
వైఎస్సార్‌నగర్‌లో ఇంట్లోకి చేరిన నీరు
రామలింగాపురం వద్ద నీటిలో బస్సు
అనంతసాగరం: గౌరవరం సమీపంలో పల్లపోలు వాగు ఉద్ధృతి

నెల్లూరు నగరంలో రెట్టింపైన అవస్థలు
6,344.6 హెక్టార్లలో పంట నష్టాలు

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: జిల్లాను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. దిత్వా తుపాను ప్రభావంతో గత అయిదు రోజులుగా కురుస్తున్న వానలు బుధ, గురువారాల్లో తీవ్ర రూపం దాల్చగా- ప్రజల ఇక్కట్లు అధిమయ్యాయి. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోగా- లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఖాళీ స్థలాలు తటాకాలను తలపించాయి. నెల్లూరు రూరల్, అర్బన్, వెంకటాచలం, మనుబోలు, కోవూరు, ముత్తుకూరు, పొదలకూరు, కొండాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ప్రధానంగా నెల్లూరు నగరంలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. తుపాను ప్రభావం తగ్గిందని వాతావరణ శాఖ చెప్పినా.. భారీ వర్షాలు కురుస్తుండటంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక జలాశయాలు నిండు కుండలను తలపిస్తుండగా- కాలువలు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. గురువారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలో సగటున 18.2 మి.మీ. వర్షపాతం నమోదు కాగా- ఎనిమిది మండలాల్లో అసలు వర్షమే కురవలేదు.

పంట నష్టం..
- మండలాలు: 19
- వరం ప్రభావిత గ్రామాలు: 118
- మొత్తం పంట నష్టం: 6,289 హెక్టార్లు
- బాధిత రైతులు: 9,956 మంది

ఉద్యాన పంటలు
- ప్రభావిత మండలాలు: 10
- నష్టం: 85.6 హెక్టార్లు
- బాధిత రైతులు: 155 మంది
- విలువ: రూ.3.06 కోట్లు

మండలాల వారీగా (ఐదు రోజుల్లో అత్యధికం)!

మండలం	వర్షపాతం (మి.మీ)
వెంకటాచలం	395.6
సైదాపురం	351
పొదలకూరు	340.4
మనుబోలు	330.2
నెల్లూరు రూరల్	329.2
కోవూరు	312.2
నెల్లూరు అర్బన్	297.6
ముత్తుకూరు	279.8
కొడవలూరు	273.2
రాపూరు	244.6
బుచ్చిరెడ్డిపాళెం	228.4


గురువారం మధ్యాహ్నం వేళ నెల్లూరు నగరంపై ముసురు..

ముందుకు వెళ్లలేక.. వెనక్కు మళ్లలేక..

నెల్లూరు నగర ప్రజల కష్టాలు గురువారం వర్ణనాతీతం. ఉత్సవ రంపై బయటకు వచ్చిన వారు పనులు కాక, తిరిగి ఇంటికి చేరుకోలేక ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి ఆత్మకూరు బస్టాండ్, రామలింగాపురం, మాగుంట లేఅవుట్ అండర్ పాస్‌లోకి నీరు చేరింది. పలు వాహనాలు వాటిలో ఇరుక్కుపోగా- పోలీసులు అటువైపు రాకపోకలు నిలిపివేశారు. దాంతో వర్షంలో తడుస్తూనే గంటల తరబడి పడిగాపులు కాశారు. కాలువల్లో నీటి పారుదల సక్రమంగా లేక.. మురుగు అంతా రోడ్లపై చేరింది. ఆ క్రమంలో తలెత్తిన దుర్వాసన అవస్థలను అధికం చేసింది. మైపాడు గేటు, కొండాయపాలెం, కరెంట్ ఆఫీసు సెంటర్ గేట్ల దగ్గర వాహనాలు బారులు తీరాయి. ట్రంకురోడ్డు, కేవీఆర్ పెట్రోల్‌బంకు, గాంధీబొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లో నీరు నిలిచి.. రాకపోకలు నెమ్మదిగా సాగాయి. సాయంత్రం 5.30 గంటలకు అండర్ పాస్‌లో మోటార్ల సాయంతో నీరు తోడేయడంతో.. తిరిగి రాకపోకలు ప్రారంభమయ్యాయి. పొలాలు చెరువులను తలపిస్తుండగా- నారుమడులు, పైర్లు, పచ్చిమిర్చి, కూరగాయలు, బొప్పాయి, పూల తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

రామలింగాపురం వద్ద రాకపోకల నిలిపివేత
ఆత్మకూరులో అలుగుపారు ప్రవాహం
అయ్యప్పగుడి సెంటర్లో..
పొట్టేపాళెం కలుజు వద్ద

హౌసింగ్ అధికారులపై కొరడా!

వెంకటేశ్వరపురం, కొండ్లపూడి లేఅవుట్లలో అక్రమాల గుర్తింపు

ఈనాడు, నెల్లూరు: నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం, కొండ్లపూడి లేఅవుట్లలో చేపట్టిన పేదల ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన అధికారులపై ప్రభుత్వం ఎట్టకేలకు చర్యలకు సిద్ధమైంది. ఇసుక, సిమెంట్ కొనుగోళ్లలో అక్రమాలు, ఇసుక అక్రమ తరలింపు, జరిగిన పనులకు మించి చెల్లింపులు, సామగ్రి దుర్వినియోగం, పర్యవేక్షణలో నిర్లక్ష్యం తదితరాలకు పాల్పడిన 13 మంది గృహ నిర్మాణశాఖ అధికారులపై చర్యలు తీసుకునేలా ఆదేశించింది. వీరిలో కొందరు ఉద్యోగ విరమణ చేయగా.. మరికొందరు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. ఇంకొందరు సస్పెన్షన్‌లో ఉన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఇళ్ల నిర్మాణాల్లో అవకతవకలను గుర్తించిన ఉన్నతాధికారులు.. వాటిలో వీరి పాత్ర ఉన్నట్లు ప్రాథమికంగా తేలడంతో ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

ఆ జాబితాలోని వారు వీరే...

అధికారి	అప్పటి హోదా	ప్రస్తుతం
ఎ.నాగరాజు	ఈఈ, నెల్లూరు	ఉద్యోగ విరమణ
జి.రామకృష్ణ	ఏఈ, బోగోలు	ఉద్యోగ విరమణ
ఎం.కృష్ణారెడ్డి	ఏఈ, నెల్లూరు	ఉద్యోగ విరమణ
ఎం.మధుసూదన్‌రావు	ఏఈ, [illegible], నెల్లూరు	సస్పెన్షన్
ఎం.జహీరుద్దీన్ అహ్మద్	డీఈఈ, నెల్లూరు సిటీ	ఇన్‌ఛార్జి మేనేజరు, నెల్లూరు
ఎం.వి.మోహన్‌రావు	ఈఈ, నెల్లూరు	ఈఈ, నెల్లూరు
పి.అహ్మద్‌బాషా	ఏఈ	ఉద్యోగ విరమణ(తిరుపతిలో)
పి.దయాకర్	ఈఈ, నెల్లూరు	డీహెచ్‌హెచ్, తిరుపతి(సస్పెన్షన్)
పి.నరసింహులు	ఈఈ, నెల్లూరు సిటీ	ఉద్యోగ విరమణ
పి.సురేష్‌కుమార్	ఏఈ, నెల్లూరు సిటీ	ఉద్యోగ విరమణ(ప్రకాశంలో)
పి.వెంకటదాస్	ఈఈ	ఉద్యోగ విరమణ(కర్నూల్‌లో)
టి.భాస్కర్‌రావు	ఏఈ, నెల్లూరు సిటీ	నెల్లూరు సిటీ
టి.వి.శేషయ్య	ఈఈ, నెల్లూరు సిటీ	ఉద్యోగ విరమణ

సీబీఐ అధికారుల పేరుతో డిజిటల్ అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సీబీఐ అధికారుల పేరుతో ఓ వృద్ధుడిని డిజిటల్ అరెస్టు చేసి రూ.66.50 లక్షలు దోచుకున్న ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నవాబుపేట నాగేంద్ర నగర్‌లో శ్రీనివాసులు నివాసం ఉంటున్నారు. శివప్రసాద్ అనే వ్యక్తి అక్టోబరు నెలలో ఈయనకు ఫోన్ చేసి మీపై బెంగళూరులో మహిళల అక్రమ రవాణా కేసు నమోదైందని, అరెస్టు వారెంట్ జారీ అయిందని భయపెట్టారు. సీబీఐ అధికారులతో మాట్లాడుతున్నట్లు వీడియో కాల్ చూపించారు. మరుసటి రోజు ఓ వ్యక్తి తాను సీబీఐ అధికారినని ఫోన్ చేసి ముంబయి కెనరా బ్యాంకులోని మీ ఖాతాలో రూ.30లక్షల నగదు జమ అయిందని దీనిపై కేసు నమోదైందని తెలిపారు. నిర్దోషి అని నిరూపించుకోవాలంటే రూ.66.50లక్షలు తాము పంపిన ఖాతాలకు డిపాజిట్ చేయాలని చెప్పారు. బాధితుడిని ఎక్కడకు కదలకుండా చేసి అతని వద్ద నుంచి నగదు దోచేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు గురువారం నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇప్పుడు కండలేరు వంతు

మొరాయించిన స్పిల్‌వే గేట్లు

పొదలకూరు, న్యూస్‌టుడే: కండలేరు స్పిల్‌వే గేట్లలో నిర్వహణ లోపాలు వెలుగుచూశాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలాశయంలో నీటి నిల్వ 60 టీఎంసీలకు చేరువకాగా- స్పిల్‌వే నుంచి సుమారు మూడు వేల క్యూసెక్కులు దిగువకు వదలాలని తెలుగు గంగ అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు గురువారం మధ్యాహ్నం కలెక్టర్ హిమాన్షుశుక్లా నీటిని విడుదల చేసేందుకు అక్కడికి చేరుకున్నారు. ఎంత ప్రయత్నించినా.. గేట్లు తెరుచుకోకపోవడంతో సుమారు రెండు గంటలపాటు కలెక్టర్ స్పిల్‌వే వద్దే ఉన్నారు. చివరకు కలెక్టరే స్వయంగా గేట్లు తెరిచే ప్రయత్నం చేశారు. అతికష్టంపైన అయిదు క్యూసెక్కుల నీటినే కాలువలోకి విడుదల చేశారు.

ప్రజలను అప్రమత్తం..

స్పిల్‌వే నుంచి భారీ స్థాయిలో నీటిని విడుదల చేస్తే పొదలకూరు మండలంలోని పర్వతాపురం, వావింటపర్తి, అంకుపల్లి గిరిజన కాలనీ, వెంకటాపురం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటంతో.. రెవెన్యూ అధికారులతో పాటు నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు మస్తాన్‌బాబు, వెంకటరత్నంనాయుడు, భాస్కర్‌రెడ్డి తదితరులు ప్రజలను అప్రమత్తం చేశారు. అక్టోబరు నెలలో వచ్చిన భారీ వర్షాలకు జలాశయం నుంచి నీటిని విడుదల చేసేందుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి యుద్ధప్రాతిపదికన కాలువలు తవ్వించారు. నీటి ప్రవాహం తగ్గడంతో గేట్లు ఎత్తే అవసరం రాలేదు.

అధికారులపై ఆగ్రహం...

గేట్లు తుప్పుపట్టడం.. నీటి విడుదల వీలుకాకపోవడం.. తదితరాలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు జనరేటర్లు తెప్పించి.. గేట్లు ఎత్తి.. నీటిని విడుదల చేయాలని తెలుగుగంగ అధికారులను ఆదేశించారు. గేట్లు ఎత్తే వరకు స్పిల్‌వే వద్దే ఉండాలని ఆర్డీవో నాగ అనూష, తెలుగుగంగ ఎస్‌ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావుకు సూచించి.. వెనుదిరిగారు.

కండలేరు జలాశయం స్పిల్‌వే గేట్లు..

గేట్లు ఎత్తేందుకు ప్రయత్నిస్తున్న కలెక్టరు హిమాన్షు శుక్లా

బుల్లెట్ రైల్వే లైను కోసం భూ పరీక్షలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: హైదరాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ రైలు కోసం ప్రత్యేకంగా పట్టాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మండలంలోని ఉలవపాడు జాతీయ రహదారికి పడమర ఉన్న మన్నేటికోట, కొల్లూరుపాడు గ్రామాల్లో యంత్రాల సాయంతో డ్రిల్లింగ్ చేసి మట్టి పరీక్షలు చేస్తున్నారు. గత నెలలోనే మన్నేటికోట వద్ద పరీక్షలు చేసి మార్కింగ్ ఇచ్చారు. బుల్లెట్ రైలుపట్టాల ఏర్పాటుకే ఈ పరీక్షలు చేస్తున్న సిబ్బంది తెలిపారు.

పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వరుస కష్టం.. నేతన్నకు నష్టం!

మగ్గం గుంతలో నీటిని వెలుపలకు తోడుతున్న కార్మికుడు

సంగం, న్యూస్‌టుడే: నిన్న 'మొంథా'.. నేడు 'దిత్వా'.. పేరు ఏదైనా.. వరుస తుపాన్లు చేనేత కార్మికులకు కంటిపై కనుకు లేకుండా చేశాయి. వాటి ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. దాంతో పనులు ఆగిపోయి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జిల్లాలోని సంగం, వింజమూరు, కోవూరు, పాటూరు, గుమ్మళ్లదిబ్బ, చెన్నూరు, ఆత్మకూరు, ఏఎస్‌పేట, కావలి, యడవల్లి, కొత్తపేట, నారాయణరెడ్డిపేట, బుచ్చిరెడ్డిపాళెం తదితర ప్రాంతాల్లో వేలాదిగా చేనేత కార్మికుల కుటుంబాలు ఉన్నాయి. వీరిలో అత్యధికులు మాస్టర్ వీవర్ల వద్ద కూలిగా ఉంటుండగా.. పలువురు స్వయంగా పెట్టుబడులు పెట్టి. . నేత నేస్తున్నారు. ప్రధానంగా జరీ పట్టు చీరల తయారీతో ఉపాధి పొందుతున్నారు. అయిదు చీరలు ఉన్న బారుని భార్యభర్తలు ఇద్దరూ పది రోజులు కష్టపడి నేస్తే కూలీగా రూ. 3,200 లభిస్తుంది. ఇందుకు వాతావరణం అనుకూలంగా ఉండాలి. మొంథా తుపానుతో సుమారు 20 రోజులు పనులు సాగలేదు. గుంతల్లో నీరు తగ్గి. . నవంబరు నెల మధ్య నుంచి తిరిగి పనులు చేపట్టారు. ఇంతలోనే దిత్వా దెబ్బకు ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో.. మళ్లీ గుంతల్లోకి నీరు చేరింది. మగ్గాలపై ఉన్న చీరలు, ఇతర వస్త్రాలు బూజుపడుతున్నాయి. దీనిపై జిల్లా చేనేత జౌళి విభాగం అధికారి రమేష్ స్పందిస్తూ.. మొంథా కారణంగా నష్టపోయిన 2,500 చేనేత కార్మిక కుటుంబాలకు సాయం అందించామని.. ప్రస్తుతం ఏర్పడిన ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు.

వైద్య కళాశాలలో... మెంటార్ మెంటీ!

మెడికోల సమస్యల పరిష్కారానికి చర్యలు

- రెండు నెలల వ్యవధిలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇద్దరు వైద్య విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అందుకు పూర్తి కారణాలు తెలియరాలేదు.
- ఆత్మహత్యల నేపథ్యంలో మూడు రోజుల కిందట డీఎంఈ కళాశాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు.. వారి బాగోగులు తెలుసుకునేందుకు 'మెంటర్ మెంటీ' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

న్యూస్‌టుడే, నెల్లూరు(జీజీహెచ్): వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రభుత్వ వైద్య కళాశాలలో అభ్యసిస్తుంటారు. వీరిలో ఒకరి గురించి ఒకరికి తెలిసేది తక్కువ. స్నేహితులు ఏర్పడినా.. వారితో తమ వివరాలు పంచుకునేది తక్కువ. ఆ క్రమంలో ఏవైనా ఇబ్బందులు, సమస్యలు తలెత్తినా లోలోపల మథనపడుతూ ఒత్తిడికి గురవుతూ ఉంటారు. ఆ క్రమంలోనే ఆత్మహత్యలు జరుగుతున్నాయనేది ఎన్ఎంసీ(జాతీయ వైద్య మండలి) అభిప్రాయం. ఈ నేపథ్యంలోనే 'మెంటార్ మెంటీ' కార్యక్రమం తెరపైకి వచ్చింది.

ఏమిటీ కార్యక్రమం

విద్యా సంస్థలో ఉన్న అధ్యాపకులే.. ఒక్కొక్కరు నలుగురు, అయిదుగురు విద్యార్థులను దత్తత తీసుకుంటారు. విద్యార్థి కుటుంబ నేపథ్యం, తల్లిదండ్రుల పరిస్థితి? ఆర్థిక విషయాలు? చదువు, కళాశాలలో స్నేహితులు.. ఇలా ప్రతిదీ వారి నుంచి తెలుసుకుంటారు. ఇలా ప్రతి వారం కేటాయించిన విద్యార్థుల వివరాలను డిప్యూటీ ప్రిన్సిపల్‌కు చేరవేస్తారు. ఆయన అదే నివేదికను ప్రిన్సిపల్‌కు అందిస్తారు. నెల వివరాలను ప్రిన్సిపల్ డీఎంఈకి సమర్పించాలి. ఈ ప్రక్రియ ఎన్ఎంసీ మార్గదర్శకాల్లోదే అయినా.. క్షేత్రస్థాయిలో పాటించడం లేదు. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఒక్కొక్కరికి.. నలుగురి చొప్పున... కళాశాలలో ఒక్కో విద్యా సంవత్సరానికి 175 మంది విద్యార్థుల చొప్పున అయిదేళ్లకు 875 మంది ఉంటారు. వీరిలో వంద మంది హౌస్ సర్జన్‌కు వెళ్లిపోగా.. 775 మందిని ప్రొఫెసర్లకు కేటాయించారు. మొత్తం 220 మంది అధ్యాపక సిబ్బంది ఉండగా.. ఒక్కొక్కరికి నలుగురిని కేటాయించారు.

బీపీసీఎల్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయసేకరణ నేడు

గుడ్లూరు, న్యూస్‌టుడే: బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటు కోసం భూసేకరణ విషయమై మండలంలోని చేవూరులో శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తహసీల్దారు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కలెక్టరు హిమాన్షు శుక్లా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. బీపీసీఎల్ పరిశ్రమ కోసం చేవూరు, రావూరు, కావలి మండలంలోని చెన్నాయపాలెం, రుద్రకోట గ్రామాల పరిధిలో 2,109.62 హెక్టార్లలో రూ.1,03,408 కోట్ల వ్యయంతో ఈ పరిశ్రమ ఏర్పాటు కానున్నది. కాగా ఇప్పటికే చేవూరు, రావూరు గ్రామాల్లో కొంత మేర భూసేకరణ చేపట్టారు.

(c) eenadu

సర్కారు ఆసుపత్రులే.. కానీ..

వైద్యం అందక పేదల అగచాట్లు

కావలి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి

సర్కారు ఆసుపత్రుల్లో వైద్యం ఉచితం.. ఏ అనారోగ్యమొచ్చినా చికిత్సకు పేదలు వెళుతుంటారు. వీటిలో సమస్యలు కొలువుదీరాయి. వైద్యులు ఉంటే మందులు ఉండవు.. మందులు ఉంటే వైద్యసిబ్బంది ఉండరు.. ఇవన్నీ ఉంటే అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారికి ఎక్స్‌రేలు తీయరు. బయట తీయించుకొచ్చినా సేవలు అందవు. ఫలితంగా సామాన్యులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఉన్నతాధికారులు కూడా పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో పరిస్థితులపై 'న్యూస్‌టుడే' కథనం.

–న్యూస్‌టుడే, కావలి, ఉలవపాడు, అల్లూరు, వింజమూరు

మరమ్మతులకు గురైన ఎక్స్‌రే యంత్రం

పైసలిస్తేనే సేవలు

కావలి పట్టణంలోని ప్రాంతీయాసుపత్రిలో పేదలకు ఆర్థిక భారం తప్పడం లేదు. వివిధ ధ్రువీకరణలకు క్లరికల్ ఉద్యోగులు, కిందిస్థాయిలో ఉండే తోటి, పారిశుద్ధ్య సిబ్బంది వసూళ్లపై విమర్శలున్నాయి. దీనికి తోడు వైద్యులు కొన్ని చికిత్సలకు నగదు వసూలు చేస్తున్నారు. నేత్ర వైద్య విభాగంలో వైద్యులు విధులు నిర్వహించడం లేదు. ప్రైవేట్ వైద్యులు చికిత్స చేసి రోగుల నుంచి నగదు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్‌పేషెంట్ రోగులు తాగునీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వస్తే ఎక్స్‌రే సదుపాయం లేక ప్రైవేట్‌గా తీయించుకోవాల్సి వస్తోంది. కాలిన గాయాలతో వచ్చే వారికి ఏసీ ఉన్న గదిలోనే చికిత్సలు అందించాలి. అలాంటి సదుపాయం కనిపించడం లేదు.

మడుగు దాటితేనే..

చినుకు రాలితే అల్లూరులోని ఆసుపత్రిలోకి పోవాలంటే వీలు కావడం లేదు. పల్లపు ప్రాంతంగా మారడంతో రెండు అడుగుల వరకు నీరు నిల్వ అవుతోంది. దీంతో తటాకంలా మారడంతో రాకపోకలకు రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ రోడ్డు నిర్మాణంలో లోపాల కారణంగా ఈ సమస్య ఏర్పడింది. ఏడు సంవత్సరాలుగా ఉన్నా ఈ సమస్య పరిష్కారం కాలేదు.

అల్లూరు: ఆసుపత్రిలోకి వెళ్లే మార్గంలో నీరు

ఎక్స్‌రే నిరుపయోగం

ఉలవపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే యంత్రం నెలరోజులుగా పనిచేయడం లేదు. వైద్యులు అందుబాటులో ఉన్నా ఇది పనిచేయక రోగులకు సేవలు అందడం లేదు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రికి ఎక్కువగా వస్తుంటారు. జాతీయ రహదారి ఉండడంతో ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. గాయాలైన వారికి ఎక్స్‌రే అవసరం ఉంటుంది. ఇది పనిచేయకపోవడంతో ఇతర ఆసుపత్రులకు వెళుతున్నారు. రెండు రోజుల క్రితం మండలానికి చెందిన కూలీల ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో గాయాలైన వారు రాగా.. యంత్రం పనిచేయకపోవడంతో వారిని కందుకూరు, కావలి, ఒంగోలుకు తరలించాల్సి వచ్చింది.

ఫిజియో థెరపిస్టు లేక..

ఖాళీగా ఉన్న ఫిజియోథెరపిస్టు గది

వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సంవత్సర కాలంగా ఫిజియోథెరపిస్టు లేకపోవడంతో రోగులకు సరిగా సేవలు అందడం లేదు. రూ.4.33 కోట్లతో నూతన భవనం నిర్మించి వైద్యులతోపాటు సిబ్బందిని నియమించినా సేవలు మెరుగుపడలేదు. గర్భకోశ వ్యాధుల నిపుణురాలు శ్వేత మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు చెప్పకుండా విధులకు గైర్హాజరయ్యారన్నారు. ప్రస్తుతం జనరల్ సర్జన్, మరో ఎంబీబీఎస్ డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

కఠిన చర్యలు: ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం): ప్రజా జీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇటీవల పోలీసులు అరెస్టుచేసిన వారి వివరాలు, పోలీసు శాఖ తీసుకున్న చర్యలను వివరించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా పెంచామని, వారికి సహకరించే వ్యక్తులపైనా చర్యలు తప్పవన్నారు. దొంగ బంగారం, నకిలీ నోట్ల పేరుతో ప్రజలను మోసగించే ముఠాలపై పక్కా ప్రణాళికతో దాడులు చేస్తున్నట్లు వివరించారు. ఇదే తరహాలో నేరాలకు పాల్పడుతున్న కావలికి చెందిన దేవరకొండ సుధీర్ అలియాస్ జఖయ్ రెడ్డిని అరెస్టు చేశామన్నారు. అతనిపై వివిధ జిల్లాల్లో మొత్తం 38 కేసులున్నాయని పేర్కొన్నారు. అతనిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. అల్లూరుకు చెందిన షేక్ హసన్ అలియాస్ అశోక్ అలియాస్ కార్తీక్ రెడ్డిపై పలు జిల్లాల్లో 13 కేసులు ఉన్నాయన్నారు. టీపీ గూడూరుకు చెందిన మోనా సర్దార్ హుస్సేన్‌పై 65 కేసులు ఉన్నాయన్నారు. ఆయన వివిధ రాష్ట్రాల్లో వ్యాపారులను తక్కువ ధరకే సరుకు ఇప్పిస్తామని నమ్మించి నగదు దోచేస్తున్నాడన్నారు. నెల్లూరు ఆర్డీటీ కాలనీలో జరిగిన పెంచలయ్య హత్య కేసులో 17 మంది నిందితులు ఉన్నారని, ప్రధాన నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు పంపామన్నారు. అనంతరం ఆమె పెంచలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమావేశంలో అదనపు ఎస్పీ సౌరభ్ సౌజన్య, గ్రామీణ డీఎస్పీ జి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

పెంచలయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్పీ అజిత వేజెండ్ల

సచివాలయ వ్యవస్థలో జవాబుదారీతనం

పర్యవేక్షణ అధికారుల నియామకం

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

సచివాలయ వ్యవస్థలో జవాబుదారీ తనం తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో సుమారు 6,593 మంది వరకు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిని పర్యవేక్షించే అధికారితో పాటు వారికి జాబ్ చార్ట్ సైతం లేకపోవడంతో కొంతమంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మండల, నగర, పురపాలక సంఘానికి ఒక్కో క్లస్టర్ చొప్పున ప్రత్యేకాధికారులను నియమించారు.

జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు	769
వార్డు..	218
గ్రామ..	551
ఉద్యోగులు	6,593
డిప్యూటీ ఎంపీడీవోలు	41

ఉద్యోన్నోతులు కల్పించి..

పంచాయతీరాజ్ గ్రేడ్-1 కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్లు, ఈవోలుగా పనిచేసే వారికి ఉద్యోన్నతులు కల్పించి డిప్యూటీ ఎంపీడీవోలుగా నియమించారు. గతంలో జూనియర్ సహాయకులుగా విధుల్లో చేరిన వారిని సీనియర్ సహాయకులుగా ఉద్యోన్నతి కల్పించారు. సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతలను వారికి అప్పగించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల విధులపై దృష్టి సారించింది. సచివాలయ ఉద్యోగులు పనిచేసే పరిధిలో వారి సేవలను అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని డిప్యూటీ ఎంపీడీవోలు పర్యవేక్షిస్తారు. గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. జాబ్‌చార్ట్ ప్రకారం గ్రామ, వార్డు స్థాయి అధికారులతో పాటు ప్రణాళిక పనుల పురోగతి చూస్తారు. పౌరుల సమాచారం సేకరించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ఇంటింటికీ తీసుకెళ్లారు. విస్తృత సమాచారం సేకరిస్తూ సేవలు అందించాల్సి ఉంది. సచివాలయాల ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

కావలి పురపాలక సంఘం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 542/2025/ఇ1 తేది : 04-12-2025

కావలి పురపాలక సంఘము - ఇంజినీరింగ్ విభాగము - జనరల్ నిధులు నుండి రూ. 15.00 లక్షలతో టెండర్ నెం. 48, 49 మరియు 50 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం 11-12-2025 సా.గం. 05.00ల వరకు ప్రైజ్ బిడ్ తెరవబడు తేది మరియు సమయం 12-12-2025. ఉ.గం.10.00 లకు మిగతా వివరములు www.apeprocurement.gov.in. నందు సంప్రదించవలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 94946 98929

సం/- కమీషనరు, కావలి పురపాలక సంఘం

పీహెచ్‌సీలో అదనపు డీఎంహెచ్‌వో విచారణ

సీతారామపురం: సీతారామపురం పీహెచ్‌సీలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్ వలి గురువారం విచారణ చేశారు. గత నెల 16న గ్రామంలోని బెస్త కాలనీకి చెందిన మారెళ్లయ్య వెంకటరమణ గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తీసుకొచ్చారు. ఆ సమయంలో సిబ్బంది లేకపోవడంతో ఉదయగిరికి వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. వైద్యశాలలో సిబ్బందిని విచారించి విచారణ చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పెంచలయ్య హత్య కేసులో ఆరుగురి అరెస్టు

నెల్లూరు(నేర విభాగం): సీపీఎం నాయకుడు పెంచలయ్య హత్య కేసులో నెల్లూరుగ్రామీణ పోలీసులు మరో ఆరుగురిని అరెస్టు చేశారు. కేసులో 14 మంది నిందితులు ఉన్నట్లు తొలుత పోలీసులు చెప్పారు. ఆ సంఖ్య 17కి చేరింది. ప్రధాన నిందితురాలు అరవ కామాక్షి గంజాయి కేసులో నవాబుపేట పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు జేమ్స్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల ఏడుగురిని, తాజాగా ఆరుగురిని అరెస్టు చేశారు. మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జి.వేణు తెలిపారు.

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ..

కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: RAO'S EDUCATIONAL INSTITUTIONS NELLORE
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). • సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్–1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్–2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్–3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్–1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్–2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్–3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్–4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.
☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు యూనిట్ కార్యాలయం, చెముడుగుంట గ్రామం, వెంకటాచలం మండలం, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా.
వివరాలకు: 99087 80274, 91549 90998
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

కండలేరు కట్టపై అదుపుతప్పిన అంబులెన్స్

కండలేరు కట్టపై ఇరుక్కున్న అంబులెన్స్, క్రేన్

పొదలకూరు: తిరుపతి రుయా ఆసుపత్రి నుంచి రోగిని అంబులెన్సులో గురువారం ఆత్మకూరుకు తీసుకొచ్చారు. తిరుగు ప్రయాణంలో కండలేరు జలాశయ కట్టపై రెండు కిలోమీటర్లు వెళ్లే సరికి వర్షానికి కట్టపై నుంచి అంబులెన్స్ అదుపు తప్పింది. అదృష్ట వశాత్తు కట్టపై ముళ్లచెట్ల మధ్య అంబులెన్సు ఇరుక్కుపోయింది. లేకుంటే జలాశయం లోపల వైపు పడి ఉంటే డ్రైవర్‌తో సహా వాహనం మునిగిపోయేది. పులికల్లు గ్రామస్థుల సహాయంతో క్రేన్ తీసుకెళ్లి అంబులెన్సును బయటకు తీసే క్రమంలో అదికూడా బురదలో ఇరుక్కుపోయింది. మరో క్రేన్ ద్వారా బయటకు తీయాలని భావిస్తున్నారు. ఇది చూసిన తెలుగు గంగ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టికట్టపై అనుమతి లేకుండా వాహనాలు ఎలా ఎక్కిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

100 అడుగులు వంద గుంతలు

ఈ రహదారిని చూశారా! ఇదేమిటీ అన్నీ గుంతలేగా అనుకుంటున్నారా.. నిజమే.. దుత్తలూరు సచివాలయం నుంచి జాతీయ రహదారికి వెళ్లే వరకు ఉన్న 100 మీటర్ల రహదారి అడుగుగో గుంతతో ఇలా తయారైంది. ఈదారిలో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ ఫయాజ్‌ను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని వివరించారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

దెబ్బతిన్న కట్టలు ఆందోళనలో రైతులు

వర్షాలకు చెరువు కట్టలకు గండ్లు పడతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 26 చెరువులున్నాయి. అందులో రైలు కట్టలకు ప్రమాదం చేకూర్చేవి, గొలుసుకట్టగా ఉండేవి ఏడు. గతంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఆధునికీకరణ పనులు చేపట్టగా. . కట్టల రివిట్‌మెంట్ చేయలేదు. దీంతో ప్రమాదకరంగా ఉన్నాయి. పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని జలవనరుల శాఖ ఏఈ జితేంద్రరెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

అడుగు తడబడితే!

ఈ చిత్రం చూశారా! వీరు కావలి- కొండాపురం రోడ్డు పక్కనే ఉన్న కొమ్మి చెరువు అలుగుపై ప్రమాదకరంగా వెళుతున్న జడ్పీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు. ఈ అలుగుపై పారుతున్న నీటిపై నిత్యం ఇలా వెళుతున్నారు. పాచిపట్టి గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. కాలు జారితే పెద్ద ప్రమాదమే జరుగుతుంది. – న్యూస్‌టుడే, కొండాపురం

వర్షాలకు కూలిన పోలీసుస్టేషన్ సీలింగ్

విడవలూరు, న్యూస్‌టుడే: అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విడవలూరులోని పోలీసు స్టేషన్‌లో సీలింగ్ కూలింది. గరువారం ఉదయం అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఏడేళ్ల క్రితం అప్పటి తెదేపా ప్రభుత్వం మోడల్ పోలీసు స్టేషన్ పేరుతో సుమారు రూ.74 లక్షలతో స్లాబ్ లేకుండా రేకులతో భవనం నిర్మించారు. గత వైకాపా పాలనలో కొంత ఊడినా మరమ్మతులు చేయకుండా వదిలేశారు. పైన లీకేజీతో వర్షానికి తడిసి హాల్‌లో ఉన్న సీలింగ్ కూలింది. విషయం తెలుసుకున్న ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్ అక్కడికి వచ్చి పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తామన్నారు.

సరదాకు వెళ్లి.. వరదలో చిక్కుకుని..

ఫిట్స్‌తో విద్యార్థి మృతి

నెల్లూరు(నేర విభాగం): నీటి ప్రవాహాన్ని చూసేందుకు వెళ్లిన యువకుడు.. అందులో కొట్టుకుపోయి మృత్యువాత పడ్డారు. ఈ ఘటన గురువారం నెల్లూరు గ్రామీణ మండలం పొట్టేపాలెం కలుజు వద్ద చోటు చేసుకుంది. . పొర్లుకట్టకు చెందిన **షేక్ మెహరాజ్ మస్తాన్** (18) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. వర్షాలకు పొట్టేపాలెం కలుజు వద్ద నీటి ప్రవాహం పెరిగింది. చూసేందుకు స్నేహితులతో కలిసి మెహరాజ్ మస్తాన్ వెళ్లారు. ఇంతలో ప్రవాహం పెరగడం, ఫిట్స్ రావడంతో ప్రమాద వశాత్తు నీటిలో పడి కొట్టుకుపోయి తూముల వద్ద కనిపించడంతో స్థానికులు జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. బాధితుడి తండ్రి షేక్ మహబూబ్ బాషా నెల్లూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కాలువలో గల్లంతు.. నగర శివారు కొండ్లపూడికి చెందిన రవికుమార్(53) పూజలు చేస్తుంటారు. బుధవారం కొత్తూరులో కార్యక్రమానికి వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తున్నట్లు ఇంటికి ఫోను చేశారు. మార్గమధ్యలో నీటి ప్రవాహం ఎక్కువై నెల్లూరు కాలువలో గల్లంతయ్యారు. ఆదారిన వెళ్తున్న సుబ్రహ్మణ్యం అతనికి చెందిన ద్విచక్రవాహనం, చెప్పులు కాలువ వంతెనపై ఉన్నట్లు అతని కుటుంబ సభ్యులకు తెలిపారు. బాధితుడి కుమార్తె కావ్య గురువారం నెల్లూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

దుత్తలూరు, న్యూస్‌టుడే : పోక్సో కేసులో యువకుడికి న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై ఆదిలక్ష్మి తెలిపారు. దుత్తలూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థిని గత నెల 19వ తేదీ నుంచి కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేయగా.. అదే గ్రామానికి చెందిన యువకుడు వెంగబాబు తీసుకెళ్లాడని తెలియడంతో అతనిపై పోక్సో కేసు నమోదు చేశారు. అతన్ని అరెస్ట్ చేసి ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టులో బుధవారం హాజరుపరచగా న్యాయమూర్తి అంజయ్య 14 రోజులు రిమాండ్ విధించారు.

రౌడీ షీటరుపై రెండోసారి పీడీ చట్టం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: తీరు మారని రౌడీ షీటరుపై పోలీసులు రెండోసారి పీడీ యాక్ట్ ప్రయోగించారు. వివరాల్లోకెళితే.. వేదాయపాలెం రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతానికి చెందిన దేవళ్ల జయప్రకాష్ అలియాస్ గూడూరు జయపై వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో రౌడీషీటు ఉంది. అతనిపై 14 కేసులు ఉన్నాయి. 2022లో పోలీసులు అధికారులు ఆయనపై పీడీ యాక్ట్ ప్రయోగించి కడప కేంద్ర కారాగారానికి తరలించారు. కొంతకాలం జైలులో ఉండి అనంతరం బయటకు వచ్చినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. నేరాలకు పాల్పడుతూనే ఉన్నాడు. దీంతో గురువారం మరోసారి పీడీ యాక్ట్ ప్రయోగించి కేంద్ర కారాగారానికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస రావు తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ.12,238
సవర ధర:	రూ.97,904
వెండి గ్రాము :	రూ.184.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	142
లేయర్	130
బ్రాయిలర్స్	254
బ్రాయిలర్స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	221

EENADU e Classifieds

BUSINESS SERVICES

తాకట్టులో ఉన్న బంగారం విడిపించి అదే రోజు మార్కెట్ ధరకి కొనబడును. Contact Number ✆ 9063177739, 8008195434.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

ప్రముఖ పుణ్యక్షేత్రమైన గొలగమూడి వెంకయ్యస్వామి సన్నిధిలో 32 ఎ||ల గేటెడ్ కమ్యూనిటీ డిటిసిపి అప్రూవ్ నుడా & తుడా కమర్షియల్ ప్లాట్స్ తక్కువ ధరలో.9346948665

LEASE/ RENT

నెల్లూరు అయ్యప్పగుడి ఉడ్ కాంప్లెక్స్ మెయిన్ రోడ్ నందు 230 అంకణాలు గోడౌన్, షోరూంలకు అద్దె / లీజుకు కలదు. సంప్ర|| ✆ 95157 96172

JOBS

నెల్లూరు హైవే దగ్గర గల ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవంగల వెయిటర్స్, కెప్టెన్స్ (Male/Female) కావలెను. జీతం: 18,000/-. ✆ 9858598555

ఒమేగా హాంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం||ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం||ల లోపు వారు రెజ్యూమలను kamatham-job@gmail.com కు పంపగలరు.

శ్రీ దుర్గా పికిల్స్ ఫ్యాక్టరీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డి పేట (దేవిస్ పేట) నెల్లూరు. ✆ 9100574129, 7675974297

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కళ్లినవారు మాత్రమే. ✆ 9440803362

Secur Security Services: నెల్లూరు నారాయణరెడ్డి పేట పరిసర ప్రాంతాలలోకి సెక్యూరిటీ ASOలు, సె.గార్డ్స్, లేడీ గార్డ్స్ కావలెను. ✆ 8074801447

DRIVERS

గూడ్స్ ఆటో, Tata Aceకి అనుభవం, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగిన డ్రైవర్లు కావలెను. శ్రీ దుర్గా ఫుడ్స్, నెల్లూరు. Contact Number : 79815 40612

అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

డొంకలకు మహర్దశ

అల్లూరు, న్యూస్‌టుడే: అధ్వానంగా ఉన్న డొంకల మరమ్మతులకు అధికారులు కదిలారు. పొలాలకు వెళ్లే ఈ దారులు గుంతలతో దయనీయంగా ఉండడంతో రాకపోకలకు నానాఇబ్బందులు పడుతున్నారు. ఎరువుల తరలింపు, పంట ఉత్పత్తులు తీసుకొచ్చేందుకు అన్నదాతలు పడే అగచాట్లు అన్నీఇన్నీ కాకుండా ఉన్నాయి. వీటిని బాగుచేయాలని ఎన్నాళ్లుగానో పాలకులను కోరుతున్నారు. ఎట్టకేలకు మార్కెట్ కమిటీ నిధులతో బాగు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈమేరకు ప్రతిపాదనలు పంపినట్లు పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్ వెల్లడించారు. నిధులు మంజూరు కాగానే పనులు చేస్తామని వివరించారు.

వైభవం.. అయ్యప్పస్వామి గ్రామోత్సవం

గుడ్లూరు : గుడ్లూరులో అయ్యప్ప భక్తులు గురువారం స్వామివారి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఉత్సవం ప్రధానవీధుల నుంచి సాగింది. విశేష పుష్పాలతో అయ్యప్పస్వామిని అలంకరించి స్వామివారిని ఊరేగించారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

లింగసముద్రం, న్యూస్‌టుడే: పెదపవని, లింగసముద్రం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన మెటీరియల్‌ను గురువారం అందజేశారు. పాఠశాలల పూర్వ విద్యార్థులు కె.ప్రభాకర్, రామిశెట్టి రంగారావులు 165 పుస్తకాలకు రూ.13,200 వెచ్చించి పెదపవనిలో 65 మందికి, లింగసముద్రంలో 90 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. దాతలను యూటీఎఫ్ మండలశాఖతోపాటు జిల్లా యూటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా పంచాయతీలోని లింగాలపాడులో తాగునీటి పైపుల్లో బురద నీరు వస్తోంది. తాగడానికి ఇబ్బందులు పడుతున్నాం. **- నారాయణ, ధర్మవరం**

సమాధానం: బురద నీరు రాకుండా చర్యలు తీసుకుంటాం. **- శరత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి -న్యూస్‌టుడే, ధర్మవరం**

? పట్టణంలోని ట్రంకురోడ్డు నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలో వాహనాలు నిలిపేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. **- ఏటూరి శివబిజ్జంరెడ్డి, రైల్వే రోడ్డు**

✓ వీలున్నంతవరకు ట్రాఫిక్‌కు అంతరాయాలు తలెత్తకుండా ప్రయత్నిస్తున్నాం. **- జమాల్‌వలి, ఎస్సై, ఒకటో పట్టణం - కావలి, న్యూస్‌టుడే**

? మా గ్రామంలోని మాగాణి పొలాలకు వెళ్లే బాట ఆక్రమణలకు గురైంది. ఇబ్బందులు పడుతున్నాం. **-వెంకటేశ్వర్లు, ఏపినాపి**

✓ వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. **-గిరీష్, తహసీల్దారు - న్యూస్‌టుడే, కలిగిరి**

? స్థానిక సినిమాహాలు కూడలి నుంచి మామిడి చెట్ల సెంటర్ వరకు వీధి దీపాలు వెలగడం లేదు. అంధకారంతో ట్యూషన్ నుంచి ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. **- రమ్య, నిఖిల, విద్యార్థినులు**

✓ పరిశీలించి వెంటనే వెలిగించే ఏర్పాటు చేస్తాను. **-నరేశ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గుడ్లూరు**

ప్రతిభ చూపి.. బహుమతులు గెలిచి

విజేతలకు బహుమతులిస్తున్న ఉపాధ్యాయులు

కందుకూరు పట్టణం : పట్టణంలోని పామూరురోడ్డులో ఉన్న బీఆర్ ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గురువారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి.డింపుల్, జి.లక్ష్మిలోహిత, ఇ.వి.రిషిచందన విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ఛైర్మన్ ఉన్నంభాస్కర్, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్, బి.నరేంద్ర, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

మహిళలకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

బిట్రగుంట : ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువతులు, మహిళల్లో కొందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండడం లేదని కావలి ప్రాంత మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ ఆర్.సుందరరావు వెల్లడించారు. అందరూ తీసుకోవాలని సూచించారు. గురువారం కావలి పట్టణం విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.

సీపీఎం నాయకులకు పోలీసుల హెచ్చరిక

కావలి : హెచ్‌పీసీఎల్ పరిశ్రమ కోసం గుడ్లూరు మండలంలోని చేవూరులో శుక్రవారం జరగనున్న భూసేకరణ సభ దృష్ట్యా సీపీఎం కావలి నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, ఎం.రాధాకృష్ణయ్యను పోలీసులు హెచ్చరించారు. గురువారం భూసేకరణ జరిగే గ్రామాల్లో పర్యటిస్తున్న వారిని కావలి గ్రామీణ స్టేషన్ ఎస్సై బాజీబాబు అడ్డుకున్నారు.

బియ్యం భోక్తలపై ఉదాసీనత ఎందుకో!

లెక్క తేల్చారు సరే.. చర్యలేవీ?

గోదాములో తనిఖీ చేస్తున్న అధికారులు

ఉదయగిరి, న్యూస్‌టుడే

పట్టణంలోని పౌరసరఫరాల గోదాము (ఎంఎల్ఎస్ పాయింట్) నుంచి రేషన్ బియ్యం పక్కదారి పట్టించిన సూత్రధారులు, పాత్రధారులపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పెద్ద మొత్తంలో బియ్యం మాయమైనట్లు జిల్లా పౌరసరఫరాల అధికారులకు సమాచారమందడంతో గత నెలలో గోదామును తనిఖీ చేసి నాలుగు వేల బస్తాల వరకు బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు వెళ్లారు. ఇందులో సరైన వివరాలు, డిపార్ట్‌మెంట్ విచారణ నివేదిక లేకపోవడంతో దాన్ని తీసుకోలేదు. అలాగే గత నెల 26వ తేదీన విజయవాడ పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం నుంచి అధికారుల బృందం వచ్చి రేషన్ బియ్యం మాయమైన గోదామును పరిశీలించడంతో పాటు నిల్వ ఉన్న సరకుల వివరాలను సేకరించారు. గోదాములో పనిచేసిన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని విచారించారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో సరఫరా చేసిన స్టాక్ వివరాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. రెండు నెలల దస్త్రాలు చూసి డిసెంబరు నెల వాటిని తమ వెంట తీసుకెళ్లారు. విజయవాడ నుంచి వచ్చిన అధికారుల బృందం కూడా నాలుగు వేల బస్తాల బియ్యం పక్కదారి పట్టినట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. నవంబరు నెలకు దస్త్రాలను విజయవాడలో పరిశీలించి రెండు మూడు రోజుల్లో నివేదిక ఇస్తామని అప్పట్లో అధికారుల బృందం తెలిపింది.

రోజులు గడుస్తున్నా..

విచారణ జరిగి పదిరోజులైనా ఇంతవరకు ఎవరిపై చర్యలు తీసుకోలేదు. విజయవాడ ప్రధాన కార్యాలయం అధికారులు వచ్చి తనిఖీ చేసి ఎనిమిది రోజులైంది. రెండు, మూడు రోజుల్లో నివేదిక పంపుతామని అప్పట్లో చెప్పారు. అది వచ్చిందా.. లేదా వస్తే ఎవరిపై చర్యలుంటాయి, అందులో సూత్రధారులెవరు, పాత్రధారులెవరనే విషయాలు వెల్లడించడం లేదు. ఈవ్యవహారంలో పెద్దల హస్తం ఉండడంతో జాప్యం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కోవూరులో నేత్ర పరీక్షల శిబిరం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం కందుకూరు మండలంలోని కోవూరు గ్రామంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 64 మందికి పరీక్షలు చేశారు. వీరిలో 17 మందిని చికిత్సకు సిఫార్సు చేశారు. 29 మందికి కంటి అద్దాలు అందజేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఆసుపత్రి తరఫున ఉచితంగా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్‌నాథ్, ఏపీ కో-ఆర్డినేటర్ ఎంఆర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సుధీర్‌కుమార్, మున్నాక్ పాల్గొన్నారు.

అప్రమత్తతతో ప్రమాదాలకు అడ్డుకట్ట

కందుకూరు పట్టణం : విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆర్టీవో టీ.వి.నాగలక్ష్మి సూచించారు. పట్టణంలోని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో గురువారం పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలు బస్సు దిగాక వారు రోడ్డు దాటే వరకు డ్రైవర్లు గమనిస్తూ ఉండాలన్నారు. డ్రైవర్లు పూర్తి జాగ్రత్తతో వాహనాలు నడపాలని సూచించారు. శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఎంవీఐ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పైసల ప్లానింగ్

భవనాల నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన

◆ పట్టణంలోని బీపీఎస్ కూడలిలో భారీ భవనానికి తీసుకున్న అనుమతులకు, అక్కడ చేస్తున్న నిర్మాణానికి పొంతన లేదు. అక్కడ ఉన్న బావి స్థలాన్ని కూడా కబ్జా చేశారు.

◆ పురపాలక కార్యాలయం రైల్వే రోడ్డులో ఉంది. అక్కడ చాలా నిర్మాణాలు జరుగుతున్నాయి. వేటికీ పార్కింగ్ వసతి లేదు. ఇప్పటికే ఇరుకుగా ఉండే ఆ వీధిలో రాకపోకలకు మరింత సమస్య ఏర్పడుతోంది.

కావలి, న్యూస్‌టుడే

పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల సహకారంతో పట్టణంలో భవన నిర్మాణాల్లో యజమానులు యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. పార్కింగ్ స్థలం లేకుండా నిర్మిస్తున్నారు. అనుమతికి మించి అంతస్తులు వేస్తున్నారు. అయినా పట్టించుకోరు. పట్టణంలో 33 వేల భవనాలు ఉంటే వాటిలో 90 శాతానికి పైగా అనధికారికంగా నిర్మించినవేనని రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ కొద్ది రోజుల క్రితం వెల్లడించారు. దీన్నిబట్టి పుర ప్లానింగ్ విభాగం పనితీరును తెలుసుకోవచ్చు. పట్టణ ప్రణాళికా విభాగం అవినీతిమయంగా మారింది. కొందరు సిబ్బంది అనుమతులు లేని భవనాలే లక్ష్యంగా వసూళ్లు చేస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ (భవనాల క్రమబద్ధీకరణ పథకం)కు రాష్ట్ర ప్రభుత్వం అవకాశమివ్వడంతో ఇదే అదనుగా పేట్రేగిపోతున్నారు. నిబంధనల ప్రకారం చెల్లించే దాని కంటే ఎక్కువగానే సర్దుబాటు చేస్తామని చెప్పి దండుకుంటున్నారు. ఎల్ఆర్ఎస్‌లోనూ ఇలాగే చేశారన్న విమర్శలున్నాయి. పురపాలకంలో అయిదువేల ప్లాట్లకు ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తులు వస్తాయని భావించారు. కానీ వచ్చినవి 446 మాత్రమే.

కావలి పురపాలకంలో అనధికారికంగా నిర్మిస్తున్న భారీ భవనం

బృందాలుగా వసూళ్లపర్వం

పురపాలక అధికారుల మార్గదర్శకంలో కొందరు బృందాలుగా వెళ్లి వసూళ్లకు పాల్పడుతున్నారు. అనుమతులు లేకుండా చిన్న గది నిర్మించినా వీరు వాలిపోతున్నారు. కానీ భారీ భవనాల్లో నిబంధనలు ఉల్లంఘనలు జరుగుతున్నా చర్యలు తీసుకోరు. కార్యాలయంలోని టీపీవో ఛాంబర్‌లో ఎప్పుడూ అధికారి ఉండరు. ఆమోదాలన్నీ కార్యాలయం వెలుపలే జరుగుతున్నాయి. ఈ విషయమై పట్టణ ప్రణాళికాధికారి వివేక్ స్పందిస్తూ, ఆరోపణలకు తావులేకుండా చూస్తామని వివరించారు.

పాడి పశువులపై దృష్టి సారించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయంతోపాటు పాడి పోషణపై దృష్టి సారిస్తే ఆదాయం పెరుగుతుందని మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గండిపాలెం, వెంగళరావునగర్ గ్రామాల్లో విద్యార్థులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గురువారం పశు వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి రామచంద్రంతో కలిసి గాలికుంటు వ్యాధి, నులిపురుగుల నివారణ మందులను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి తిరుపతయ్య, కళాశాల అధ్యాపకులు డాక్టర్ గోపీకృష్ణ, దుర్గాప్రసాద్, సునీత, వెంకటేశ్వర్లు, సందీప్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన దారి.. పట్టించుకోరే!

వేదగాయత్రి, అయ్యప్ప స్వామి ఆలయాలు, సహకార సంఘం ఉన్న ప్రాంతంలో సిద్ధార్థనగర్ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఇటువైపు విద్యార్థులు కూడా వెళుతుంటారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె.రామారావు స్పందిస్తూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. **- వింజమూరు, న్యూస్‌టుడే**

కార్యాలయం.. నీటిమయం

చినుకుపడితే గ్రామంలోని తహసీల్దారు కార్యాలయ ప్రాంగణం బురదతో నిండిపోయి రొచ్చుగా తయారవుతుంది. దాంతో కార్యాలయ ప్రాంగణంలోకి రావాలంటే ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుంది. ఇదే ప్రాంగణంలో సబ్ రిజిస్ట్రారు, ఉప ఖజానా, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలున్నాయి. ఆయా కార్యాలయాల్లో పనుల కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. **- ఉదయగిరి, న్యూస్‌టుడే**

పొంగిన వాగు.. నిలిచిన రాకపోకలు

వర్షాలకు అగ్రహారం- సత్యవోలు మధ్య ర.భ శాఖ రోడ్డు మీద ఉన్న మిడత వాగు ఉద్ధృతంగా పారింది. దీంతో కావలి నుంచి కొండాపురం వెళ్లే బస్సు వాగు దగ్గర నిలిచిపోయింది. ఎస్సై జె. మాల్యాద్రి వాగు వద్దకు చేరుకుని భద్రత ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం నుంచి రాకపోకలు సాగాయి. **- కొండాపురం, న్యూస్‌టుడే**

వామ్మో.. గోతుల్లో ప్రయాణమా!

వర్షాలకు గోతుల్లో నిండిన నీటితో కలిగిరి- సంగం ప్రధాన రహదారిపై హసనాపురం నుంచి పాతనాపురం మధ్య వాహనదారులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. బావుల్లాంటి గోతుల్లో వాహనాల రాకపోకలు సాగించడం కష్టమైంది. మార్జిన్లు సైతం దారుణంగా మారాయి. **- న్యూస్‌టుడే, కలిగిరి**

ట్రాఫిక్ సమస్యతో ప్రజల అవస్థలు

పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో నిత్యం అవస్థలు పడుతున్నామని ప్రజలు, వాహన చోదకులు వాపోతున్నారు. పంచాయతీ బస్టాండ్‌తోపాటు ప్రధాన రహదారి ఇరుకుగా ఉన్నాయి. రెండు వాహనాలు ఎదురుపడితే దాటి వెళ్లేందుకు వీలు కావడం లేదు. **- ఉదయగిరి, న్యూస్‌టుడే**

ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్ర గాయాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ బాలయోగినగర్ కూడలి వద్ద గురువారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం చాకిచర్ల పట్టపుపాలేనికి చెందిన సున్నపు గిరి, కందుకూరు నుంచి సింగరాయకొండకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో సింగరాయకొండ నుంచి కందుకూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బాలయోగినగర్ కూడలి వద్ద అతడి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం బస్సు కిందికి చొచ్చుకెళ్లింది. గిరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం 108 అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్లు

అల్లూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు అందిస్తామని సోమశిల ప్రాజెక్టు ఆయకట్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ గురువారం వెల్లడించారు. గురువారం అల్లూరుపేటలోని సుబ్బయ్య ఉన్నత పాఠశాలను పరిశీలించారు. స్థానిక నాయకుడు మేడా కృష్ణారెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, మేడా శ్రీనివాసులురెడ్డితో విద్యార్థులకు అవసరమైన వసతులపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోశయ్యకు ఘన నివాళి

గుడ్లూరు : గుడ్లూరులో ఆర్యవైశ్య సంఘం నాయకులు గురువారం మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొణిజేటి రోశయ్య వర్ధంతిని నిర్వహించారు. గాంధీ బొమ్మ కూడలిలో ఆయన చిత్రపటం ఉంచి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అమరా మాల్యాద్రి, గరటయ్య, సుధాకర్, చిన్నా, రాంబాబు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు దుర్వేషావలి గంధ మహోత్సవం

ఉదయగిరి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న హజరత్ సయ్యదినా దుర్వేషావలి ఔలియా గంధ మహోత్సవం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊరేగింపుగా గంధాన్ని దర్గాకు చేర్చి ప్రత్యేక ప్రార్థనల అనంతరం భక్తుల పంచిపెడతామన్నారు. హిందూ, ముస్లిం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

దుకాణాలకు అద్దె చెల్లింపు ప్రక్రియ ప్రారంభం

కందుకూరు పట్టణం : గ్రామదేవత అంకమ్మ తల్లి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన 18 గదులకు అద్దె చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని ఈవో కార్తీక్ తెలిపారు. మొదటి నెల అద్దె రూ.2.03లక్షలు జమ అయినట్లు వివరించారు. ఈవోతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించారు.

జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా రాంబాబు

వలేటివారిపాలెం : గ్రామవార్డు సచివాలయ వ్యవస్థపై మండల పర్యవేక్షణాధికారిగా రాంబాబు బాధ్యతలు స్వీకరించారనిఎంపీడీవో వై శంకరరావు తెలిపారు. జె పంగులూరులో సీనియర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారన్నారు.

చోదకులు నిబంధనలు పాటించాలి

ఉలవపాడు : రోడ్డు భద్రత నియమ, నిబంధనలు అందరూ పాటించాలని సీఐ అన్వర్ బాషా అన్నారు. గురువారం ఉలవపాడు బస్టాండు కూడలిలో ఆటో చోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు పాల్గొన్నారు.

ఐక్యంగా పార్టీ అభ్యున్నతికి తోడ్పడాలి: ఎమ్మెల్యే

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఐక్యంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మండలంలోని జి.చెర్లోపల్లి, జి.చెరువుపల్లి, జి.అయ్యవారిపల్లి, పుల్లాయపల్లి పంచాయతీల్లో గురువారం తెదేపా శ్రేణులతో కలిసి గ్రామ కమిటీల ఏర్పాటు సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పార్టీలతో పని లేకుండా ప్రజలంతా కలిసికట్టుగా సాగాలన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.చెంచలబాబుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ బయ్యన్న, సొసైటీ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

పల్లెలతోనే దేశాభివృద్ధి : కృష్ణారెడ్డి

కావలి, న్యూస్‌టుడే: పల్లెసీమలతోనే దేశం అభివృద్ధి బాట పడుతుందని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం పట్టణంలో డీఎల్‌డీవో తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇకపై జడ్పీ, డీపీవో, డ్వామా పీడీ కోసం నెల్లూరుకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. త్వరలో రూ.2.5 కోట్లతో శాశ్వత కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణ, డీడీవో విజయకుమార్, పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులపై దృష్టి పెట్టాలి

కందుకూరు పట్టణం : గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల వంటి మౌలిక వసతులపై అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. పట్టణంలోని విప్పగుంట రోడ్డులో డీడీవో కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీడీవో రాంబాబు, డీఎల్‌పీవో కృష్ణమోహన్, ఏపీడీ బాబూరావు తెదేపా నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన నగదు చెక్కులను స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. 64 మందికి రూ.45.3లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు.. నెలకొన్న వివాదం

లింగసముద్రం : లింగసముద్రం నుంచి కావలి వెళుతున్న ఆర్టీసీ బస్సు రోడ్డు అంచులో నిలిపిన ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఘర్షణ చోటుచేసుకుంది. ఓవ్యక్తి గురువారం సాయంత్రం సొంత పని నిమిత్తంద్విచక్రవాహనంపై లింగసముద్రానికి వచ్చారు. తన వాహనాన్ని రోడ్డు అంచు భాగంలో ఉంచి దుకాణంలోకి వెళ్లారు. ఈ క్రమంలోనే బస్సు ఢీకొట్టడంతో వాహనం దెబ్బతింది. దీంతోఆర్టీసీ డ్రైవర్‌కు, ద్విచక్రవాహనదారుడికి వాగ్వాదం జరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానికులు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

మద్యం దుకాణం నిర్వాహకుడిపై కేసు

కావలి : మండలంలోని రుద్రకోటలో మద్యం దుకాణదారుడిపై కావలి గ్రామీణ స్టేషన్ ఎస్సై ఎం.బాజీబాబు కేసు నమోదు చేశారు. దుకాణ పరిసరాల్లో విద్యుత్తు తీగలు నేలపై నిర్లక్ష్యంగా వదిలేశారు. గేదె ఆ మార్గంలో మేతకు వెళుతూ విద్యుత్తు తీగలకు తగిలి చనిపోయిందని రుద్రకోటకు చెందిన రైతులు చిడితోటి వీరవసంతరావు, విమల దంపతులు ఆరోపించారు. ఈ విషయమై దుకాణం వద్ద ఆరా తీయడంతో, వారు దురుసుగా ప్రవర్తించారు. దీంతో గ్రామపెద్దలతో కలిసి పోలీసులను బాధితులు ఆశ్రయించారు.

యువకులను మోసగించిన వృద్ధురాలు

కావలి: వృద్ధురాలు గోళ్ల బుజ్జమ్మ పలువురు యువకుల్ని మోసగించినట్లు ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్ వెల్లడించారు. ఆమెను పోలీసులు హింసించినట్లుగాగురువారం పత్రికల్లో వచ్చిన వార్తలకు సీఐ స్పందించారు. వృద్ధుల్ని గౌరవిస్తామన్నారు. కేవలం విచారణకు మాత్రమే స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు చెప్పారు. మందలించి పంపించగా, తిరిగి ఆసుపత్రికి చేరుకుని మాపై ఆరోపణలు చేయడం దారుణమని తెలిపారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

కావలి : మండలంలోని ఒట్టూరు గ్రామంలో పొన్నాడి ఏడుకొండలు (56) అనే గిరిజనుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతని భార్య బల్లమ్మ ఫిర్యాదుతో కావలి గ్రామీణస్టేషన్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఆయన కథనం ప్రకారం.. గురువారం మధ్యాహ్నం ఇంట్లో కూరకు చేపలు తీసుకొస్తానని వెళ్లారు. ఎంతకీ రాకపోవడంతో వెళ్లి చూడగా సముద్రపు ఒడ్డున విగతజీవిగా పడి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిర్వహణ నిధులు రాక..

పనులు చేయలేక

దుత్తలూరు మండలం నందిపాడులోని ఆరోగ్య ఉప కేంద్రం

న్యూస్‌టుడే, దుత్తలూరు

నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోక ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు పల్లెల్లో పారిశుద్ధ్యం క్షీణిస్తోంది. ఆరేళ్లుగా నిధులివ్వకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. ఆరోగ్య ఉపకేంద్రాల నిర్వహణ, అభివృద్ధికి కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం చొప్పున ఏటా నిధులు కేటాయించేవి. తెదేపా అధికారంలో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేసేది. కేంద్రం వాటా 60 శాతం కలిపి ఉపకేంద్రాలకు జమ చేసేవారు. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ఆగిపోవడంతో ఆరోగ్య ఉపకేంద్రాల పరిస్థితి దారుణంగా ఉంది.

ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలుండగా రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలతోపాటు పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 52 ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. ప్రతి ఉపకేంద్రానికి ఏటా రూ. 10 వేలు నిర్వహణ గ్రాంటు వచ్చేది. వర్షాకాలంలో దోమల నివారణకు మందు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర పనులకు గ్రామ పంచాయతీల ద్వారా ఖర్చు చేసేవారు. ప్రస్తుతం నిధులు రాకపోవడంతో ఈ పనుల భారం పంచాయతీలపైనే పడుతోంది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం నిధులు కేటాయించకపోవడంతో కేంద్రం కూడా తన వాటా విడుదల చేయడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. దోమలు ఉద్ధృతమై ప్రజలు ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నారు.

పూర్తిగా నిలిపివేశారు

ఆరోగ్య కేంద్రాలకు వార్షికంగా ఇచ్చే నిధుల కేటాయింపు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ భారమంతా మేమే భరిస్తున్నాం. సర్పంచిగా ఎన్నికైనప్పటి నుంచి నిధుల గురించి అడుగుతున్నా ఫలితం లేదు. మాకు వచ్చే నిధులతోనే ఉపకేంద్రాల నిర్వహణ చూడాలంటే అదనపు భారమవుతోంది. ఇప్పటికే సచివాలయ నిర్వహణ కూడా చూసుకుంటున్నాం.

వెంకటరత్నం, సర్పంచి, తెడ్డుపాడు

పంచాయతీలపైనే భారం

ఆరేళ్లుగా నిధులు విడుదల చేయకపోవడంతో నిర్వహణ భారమంతా పంచాయతీలపైనే పడుతోంది. కేంద్రాల నిర్వహణను కూడా చూడాల్సి రావడంపై సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలకు ఇచ్చే నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరుతున్నారు.

మహిళలపై దాడి కేసులో నిందితుడికి రిమాండ్

ఉదయగిరి : మండలంలోని పుల్లాయపల్లి ఎస్సీ కాలనీ సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిన, మరదలిపై గొడ్డలితో దాడి చేసిన బొబ్బా ఆదినారాయణకు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి గురువారం తెలిపారు. పరారీలో ఉన్న అతన్ని అరెస్టు చేసి ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి అతనికి ఈనెల 17వ తేదీ వరకు రిమాండ్ విధించారు.

యువకుడి మృతదేహం లభ్యం

ఉదయగిరి : మండలంలోని పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాలెం జలాశయంలో మూడు రోజుల క్రితం గల్లంతైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ జిల్లా సగన్వ గ్రామానికి చెందిన సౌరభ్‌కుమార్ మృతదేహం గురువారం లభ్యమైంది. ఎస్సై ఆల శ్రీను ఆధ్వర్యంలో మత్స్యకారులు జలాశయంలో గాలించి మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి మా ఇంటి ఆరాధ్యదైవం మా తల్లిగారైన శ్రీమతి నలదల గోవిందమ్మ గారు (W/o నలదల వెంకట నరసయ్య, Rtd Tahsildar) 22.11.2025 శనివారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

కుమారులు కోడళ్లు

నలదల ప్రసాద్ - లలిత

నలదల జగదీష్ - లావణ్య

శ్రీమతి నలదల గోవిందమ్మ గారు

జననం: 01-07-1960

మరణం: 22-11-2025

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

వివరములకు: 9885679191

Scan for Location

పెద్దకర్మ: తేది 6-12-2025 శనివారం ఉ॥ 11.00 గం॥లకు ప్రకాశం జిల్లా, ఒంగోలు, నెల్లూరు బస్టాండ్, దారావారితోట మారుతీరామ్ అపార్ట్‌మెంట్‌లోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయుచున్నాము.

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

కోవూరులో తాగునీటి కష్టాలు

కోవూరు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను కారణంగా అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కోవూరు పట్టణ పరిధిలోని పలుప్రాంతాల్లో తాగునీటి సరఫరా లేదు. బజారు కూడలి, గమళ్లపాలెం తదితర ప్రాంతాల్లో మూడు రోజులుగా తాగునీరందక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బందికి, పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇటీవల ఫీడర్ కాలువ నిర్మాణంలో భాగంగా తవ్వకాలు చేయడంతో నాలుగు రోజులు సరఫరా నిలిపేశారు. ప్రస్తుతం వర్షాలకు బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని మండల అధికారులకు విన్నవించినా తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు విన్నవిస్తున్నారు.

పెంచలకోన హుండీ ఆదాయం రూ.1.11 కోట్లు

రాపూరు, న్యూస్‌టుడే: పెంచలకోనలో 91 రోజుల హుండీ కానుకలు లెక్కించగా రూ.1.11 కోట్లు వచ్చాయని ఆలయ ఉపకమిషనర్ శ్రీనివాసులురెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగారు ఆభరణాలు 240 గ్రాములు, వెండి 2 కేజీలు వచ్చిందని, పలు దేశాలకు చెందిన డాలర్లు, దీనార్లు వచ్చాయని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: విడవలూరులోని కామాక్షి నగర్‌లో కాలువల్లో పూడిక తీయక వీధుల్లోకి నీరు చేరి దుర్వాసన వస్తోంది. – స్థానికులు
సమాధానం: పరిశీలించి కాలువల్లో పూడిక తీయిస్తాం. – జగదీశ్, పంచాయతీ కార్యదర్శి

? కోవూరు పట్టణంలోని చిన పడుగుపాడు బండారు మాన్యంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. – స్థానికులు
✓ పరిశీలించి వీధి దీపం ఏర్పాటు చేయిస్తాం. –శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

? పొదలకూరు రూరల్ పరిధిలోని ఇనుకుర్తి రహదారిలో దీపాలు వెలగడం లేదు. విష పురుగులు సంచరిస్తున్నాయి. – పుల్లయ్య
✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.
– బాలకృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరులో రోడ్డు పక్కనే చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. ఇటీవల వర్షాలకు దుర్గంధమయంగా మారింది. – వెంకటేశ్వర్లు
✓ సమస్య పరిశీలించి వ్యర్థాలు తొలగిస్తాం. – వనిత, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద నీటి బోరు నిరుపయోగంగా మారింది. –సుబ్రహ్మణ్యం
✓ బాగు చేయిస్తాం. –పెంచలయ్య,ఈవో

? సంగంలో మహిళా మండలికి వెళ్లే మార్గంలో వీధి కుళాయి దెబ్బతినడంతో తాగునీరు పట్టుకునేందుకు వీలు కావడం లేదు. – వెంకటరమణయ్య, సంగం
✓ నూతనంగా కుళాయి ఏర్పాటు చేయిస్తాం.
–ఆర్.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? సోమశిల గ్రామంలోని ప్రాజెక్టు కాలనీలో పందుల బెడద ఎక్కువగా ఉంది. –ప్రసాద్
✓ దూర ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపడతాం. –తిరుపతయ్య, ఈవో

? పొదలకూరు-మనుబోలు రోడ్డులోని పొట్టేలు వాగుకు ఇరువైపు పిట్టగోడలు లేక పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – చంద్రశేఖర్, స్థానికుడు
✓ రెండు వైపులా గోడలు నిర్మిస్తాం.
– అనిల్‌కుమార్, ఇరిగేషన్ ఏఈ

? మనుబోలు మండలం అక్కంపేటలో పగలు కూడా వీధిదీపాలు వెలుగుతున్నాయి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు
✓ పరిష్కరిస్తాం–శ్రీనివాసరావు,డి.ఎంపీడీవో

? బుచ్చిలోని కాశీపాళెంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. –అజయ్,బుచ్చిరెడ్డిపాళెం
✓ పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాం.
– బాలకృష్ణ, పురపాలక కమిషనర్

? కొడవలూరు మండలం రెడ్డిపాళెంలో వీధి దీపం వెలగడం లేదు. –రాజేశ్, రెడ్డిపాళెం
✓వేయిస్తాం–వెంకటసుబ్బారావు,ఎంపీడీవో

? ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెంలో వీధి దీపాలు మరమ్మతులకు గురై వెలగడం లేదు. రాత్రి సమయాల్లో అంధకారం నెలకొంది. – శేషయ్య, స్థానికుడు
✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.
– నాగేంద్రబాబు, ఎంపీడీవో

సోమశిలకు 29,344 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా సోమశిల జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. సోమశిల జలాశయంలో గురువారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 29,344 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 72.648 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 327.123 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నార్త్‌ఫీడర్‌కు కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సోమశిల నుంచి రోజుకు 272 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

చెరువు కాదు.. పాఠశాల ఆవరణ

పార్లపల్లిలో ప్రాథమిక పాఠశాల ఆవరణ జలమయం

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: గత అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు పొంగి ప్రవహిస్తున్నాయి. విడవలూరు మండలం పార్లపల్లిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నీరు చేరి చెరువును తలపిస్తోంది. విడవలూరులోని పశువైద్యశాల నీట మునిగింది. కోవూరు పట్టణ పరిధిలోని బజారు కూడలి, శాంతినగర్‌లో రోడ్లపై నీరు చేరింది. లోతట్టు ప్రాంతాలలోని గిరిజన కాలనీల్లో స్థానికులు అవస్థలు పడ్డారు.

ఆగని వర్షం.. స్తంభించిన జనజీవనం

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతులకు శరాఘాతంగా మారాయి. పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వెంకటాచలం మండలంలో మొత్తం 16 వేల ఎకరాల్లోని నారుమడులు నీటమునిగాయని అధికారులు వెల్లడించారు. వరద నీరు మండలంలోని తిరుమలమ్మపాళెం గ్రామానికి వెళ్లే మార్గంలోని కండలేరు వంతెనపై ప్రవహిస్తుండటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు బోటు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలకు వీలు కల్పించారు. సహాయక చర్యలు చేపట్టారు. ● మనుబోలు మండలంలో కండలేరు వాగు, పొట్టేళ్ల వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. వెంకన్నపాలెం సమీపంలో కండలేరు వాగుకు ఒకవైపు గండిపడటంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. వెంకన్నపాళెం, పిడూరుపాలెం, బద్దెవోలు, కట్టువపల్లి, కొలనుకుదురు తీరప్రాంత గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. కొలనుకుదురులోని పొలాలు, రొయ్యల గుంటల వద్ద కాపలా ఉంటున్న వారిని బోట్ల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ● బుచ్చి, కొడవలూరు మండలాల్లో భారీ వర్షాలకు డ్రెయిన్లు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దామరమడుగులో వెళ్లే పత్తికాలువ డ్రెయిన్‌లో పూడికలు తీయక పోవడంతో గుర్రపుడెక్క చేరింది. స్థానిక కళాశాల గోడ నిర్మాణంలో పూడిక తీయడం లేదని రైతులు వాపోతున్నారు. ● పొదలకూరు మండలం పరిధిలోని ముదిగేడు వాగు పొంగి ప్రవహించడంతో ముదిగేడు-ఇనుకుర్తి గ్రామాల మధ్య గత రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. సైదాపురం-పొదలకూరు మార్గంలో వర్షాల కారణంగా పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి మాలేరు, పిన్నేరు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ● ఆత్మకూరు నియోజకవర్గంలో 500 ఎకరాల్లో వేసిన వరి నారుమళ్లు దెబ్బతిన్నాయి. ఏఎస్‌పేట-కమ్మపాలెం మధ్య ఉన్న కల్వర్టు కూలిపోయింది. కండలేరు వరద నీటిని నల్లవాగుకు మళ్లించడంతో భారీగా నీరు చేరింది. ● సంగం ఆనకట్ట వద్ద పెన్నా నది తీరంలోని గ్రామాల్లో పిల్లాపురం యుబెట్ల కింద సుమారు వెయ్యి ఎకరాల్లో వరి నాట్లు ముంపులో కొనసాగుతున్నాయి. ఏఎస్‌పేట-ఆత్మకూరు, ఏఎస్‌పేట-గుడిపాడు, ఆత్మకూరు-సంగం మధ్య కండమీద కొండూరు మార్గాల్లో ఉన్న వాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. ● మర్రిపాడు మండలంలో బొగ్గేరు, కాతామన్నేరు వాగులు పొంగాయి. ● అనంతసాగరం మండల పరిధిలోని గొరవరం వద్ద పల్లవోలు, కేతామన్నేరు వాగు, కమ్మవారిపల్లి వద్ద వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి.

నీట మునిగిన నారుమడులు పరిశీలిస్తున్న సోమిరెడ్డి

మనుబోలు గిరిజనకాలనీలో తెప్పపై వస్తున్న స్థానికులు

కలుజు పారుతున్న ఇడిమేపల్లి చెరువు

వెంకటాచలంలో పంట కాలువకు గండి

జలదిగ్బంధంలో వెంకన్నపాలెం

పొదలకూరు సమీపంలో ట్రాక్టర్ కోసం ఎదురు చూస్తున్న గ్రామస్థులు.. చేజర్లలో చెరువును తలపిస్తున్న పంట పొలాలు.. ఖాదర్‌పూర్‌లో నీటిని బయటకు పంపుతున్న రైతులు

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

కోవూరు, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఆమె నివాసంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 19 నెలల్లో 533 మంది అనారోగ్య బాధితులకు రూ.6,00,50,000 ఆర్థిక సాయం చేశామన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 11 మందికి రూ.9 లక్షల చెక్కులను పంపిణీ చేశామన్నారు. 20వ విడతగా కోవూరు నియోజకవర్గానికి చెందిన 45 మందికి రూ. 37 లక్షల చెక్కులను ఇచ్చామని వివరించారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

గిరిజనులకు భోజన సౌకర్యం

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: భారీ వర్షాల నేపథ్యంలో కూలీ పనులు లేక భోజనానికి ఇబ్బందులు పడుతున్న గిరిజన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు రాజా అన్నారు. మండలంలోని పేడూరు పంచాయతీ కొలిదిబ్బ కాలనీలో గురువారం స్థానికులకు సీపీఎం ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన వసతితో పాటు ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో రాధయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

భోజనం పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

ప్రహరీ లేక చిన్నారులకు అవస్థలు

ముత్తుకూరు మండలం తాళ్లపూడిలో కొన్నేళ్ల క్రితం అంగన్‌వాడీ భవనం నిర్మించినా నేటికీ ప్రహరీ నిర్మించలేదు. ప్రాంగణంలో నిత్యం కుక్కలు, పందులు, కోతుల బెడద అధికంగా ఉండడంతో అవి ఎక్కడ చిన్నారులపై దాడి చేస్తాయోనని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనైనా ప్రహరీ నిర్మించాలని తల్లిదండ్రులు విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

రోడ్డు మధ్యలో గుంత.. చక్రం దిగితే చింత

నెల్లూరు నుంచి తోటపల్లిగూడూరుకు వెళ్లే మార్గంలో వరిగొండ సమీపంలో ఆర్‌అండ్‌బి రోడ్డు మధ్యలో గుంత ఏర్పడింది. అక్కడ వరకూ సాఫీగా సాగిన ప్రయాణంలో అక్కడకు వచ్చేసరికి వాహన చోదకులు తికమకపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు అప్రమత్తం చేసేందుకు స్థానికులు గుంతలో టెంకాయ ఆకులు ఉంచారు. ఆర్‌అండ్‌బి ఏఈ నరేశ్‌కుమార్ మాట్లాడుతూ గుంత పూడ్చేలా చూస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

వ్యర్థాలతో గృహాలకు ముప్పు

తోటపల్లిగూడూరు చిన్నచెరుకూరులో ఎస్సీ కాలనీ పక్కనే ఉన్న పారుదల కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా ఉంది. సక్రమంగా ఉంటే వరద నీరు సజావుగా వెళుతుందని, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలు తొలగిస్తే వరద ముంపు నుంచి తప్పించుకునే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

అడ్డదిడ్డంగా గోవులు.. తరచూ ప్రమాదాలు

పొదలకూరులోని ప్రధాన రహదారిపై ఆవుల సంచారం రోజురోజుకు ఎక్కువవుతోంది. వాటి యజమానులు సంరక్షించకుండా ఇలా వదిలేస్తున్నారు. దీంతో రోడ్డుపై హఠాత్తుగా వాహనాలకు అడ్డు రావడంతో చోదకులు అదుపు తప్పి గాయాలపాలవుతున్నారు. నిత్యం బస్సులు, లారీలు, టిప్పర్లు వంటి భారీ వాహనాలు వీటిని అధిగమించే క్రమంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పోలీసులు స్పందించి యజమానులతో మాట్లాడి రోడ్లపై రాకుండా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రయాణికుల గోడు పట్టదా..!

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు నియోజకవర్గాల్లోని పలు చోట్ల నిర్మించిన బస్సు షెల్టర్లు ప్రయాణికులకు ఉపయోగపడడం లేదు. నెల్లూరు-ముంబయి, చెన్నై-కోల్‌కత జాతీయ రహదారిపై ఉన్న గ్రామాలకు దూరంగా నిర్మించడంతో ఎవరూ అక్కడికి వెళ్లకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ఏఎస్‌పేట మండలం సీబీవరం రోడ్డు వద్ద 2022లో బస్సుషెల్టర్ నిర్మించారు. చుట్టూ ముళ్ల చెట్లు పొదలు పెరిగి లోపలికి వెళ్లలేని విధంగా మారింది. – న్యూస్‌టుడే, ఏఎస్‌పేట

బాధ్యత మరచి.. పారవేత

సంగం కొండపై గుట్టగా పడేసిన మందులు

సంగం, న్యూస్‌టుడే: ప్రజలకు ఉపయోగపడాల్సిన విలువైన ఔషధాలు సంగం కొండపై గుట్టగా పారపోశారు. సంగం నుంచి ఆత్మకూరు వైపునకు దిగి వెళ్లే ప్రాంతంలో గురువారం ఇవి వెలుగు చూశాయి. వాటిలో ఇంజక్షన్లు, సిరప్‌లు, మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయి. ఓఆర్ఎస్ ప్యాకెట్లపై 2026 ఫిబ్రవరి వరకు గడువు ఉంది. దాంతో మిగిలిన మందుల పరిస్థితి అదే విధంగా ఉండొచ్చని భావిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టి.. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కుమారుడి హత్య కేసులో తండ్రి అరెస్ట్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పింఛను డబ్బులు కావాలంటూ గొడవ పడిన కుమారుడు.. తండ్రి చేతిలో హత్యకు గురైన కేసులో నిందితుడ్ని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై సాయిప్రసాద్ తెలిపిన వివరాలు మేరకు.. బట్టేపాడు ఎస్సీ కాలనీకి చెందిన మాముడూరు పుల్లయ్య ఈ నెల ఒకటో తేదీన పింఛను నగదు అందుకున్నారు. కాగా ఆయన కుమారుడు మస్తానయ్య మద్యం తాగి డబ్బులు కావాలంటూ గొడవపడ్డారు. ఈ క్రమంలో పుల్లయ్య కర్రతో తన కుమారుడి తలపై బలంగా మోదడంతో మృతిచెందారు. కేసు దర్యాప్తు చేసి నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు నిర్మాణంలో ఉద్రిక్తత

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి మండలం దామరమడుగులో రోడ్డు నిర్మాణంలో ఉద్రిక్తత నెలకొంది. జడ్పీ పాఠశాల ఎదుట స్థానికంగా పలువురు గ్రామస్థులు గురువారం శ్రమదానంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అక్కడికి చేరుకున్న పలువురు యువకులు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు, కాలువ నిర్మాణానికి మరో రూ.5 లక్షలు మంజూరయ్యాయని, ఎవరూ శ్రమదానం చేయాల్సిన అవసరం లేదన్నారు. వర్షం తగ్గగానే వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ర.భ ఏఈ నాగరాజు అక్కడికి చేరుకొని ఇరువర్గాలతో మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రోడ్డు నిర్మాస్తామని, అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా చేయకూడదన్నారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై సంతోష్‌కుమార్ రెడ్డి అక్కడికి చేరుకొని మాట్లాడారు.

నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ఆందోళన

కలువాయిలో తెదేపా నాయకుల ప్రదర్శన

కలువాయి, రాపూరు, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా వద్దు.. నెల్లూరు జిల్లా ముద్దు అంటూ.. కలువాయిలో గురువారం తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. మండల తెదేపా కార్యాలయం నుంచి కలువాయమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ● రాపూరులో విద్యార్థులు, యువత, వ్యాపారులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు చేత పట్టి ర్యాలీ చేపట్టారు. ఆర్టీసీ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని తమ ఆందోళనకు మద్దతివ్వాలని ప్రజాప్రతినిధులను కోరారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మీ నరసింహంకు వినతిపత్రం అందజేశారు.

రాపూరులో..

ప్రశంసా పత్రాలు అందజేత

మొక్క నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా పార్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మొక్కలు గురువారం నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ డా.సుజాత, ఎన్ఎస్ఎస్ పీవో ఈశ్వరరావు, అధ్యాపకులు, పాఠశాల హెచ్ఎం నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ భవనానికి ఓ విశిష్టత

నాడు తండ్రి.. నేడు కుమారుడు ఆధ్వర్యంలో సేవలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరులో నూతనంగా ఏర్పాటైన డివిజన్ అభివృద్ధి అధికారి(డీడీవో) కార్యాలయ భవనం తన ప్రత్యేకతను చాటుకుంది. 1983లో అప్పటి తెదేపా ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి 'పంచాయతీ తాలూకా సమావేశ మందిరం'గా ఈ భవనానికి శంకుస్థాపన చేశారు. అలా పంచాయతీ తాలూకా వ్యవస్థకు సేవలు అందించింది. అనతి కాలంలో తెదేపా ప్రభుత్వం మండల వ్యవస్థను తీసుకురావడంతో ఆ రకంగానూ సమావేశ మందిరంగా సేవలు అందించింది. తర్వాత కాలంలో ఆనం వెంకటరెడ్డి కుమారుడైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాన్ని ఇక్కడే ఏర్పాటు చేయించారు. ఆ కార్యాలయం సొంత భవనాల్లోకి తరలడంతో తిరిగి మండల సమావేశాల మందిరంగా ఇటీవల వరకు వినియోగించారు. నేటికీ చెక్కుచెదరకుండా ఉండడంతో ప్రస్తుతం డీడీవో వ్యవస్థ రాకతో ఆ భవనాన్ని డీడీవో కార్యాలయంగా సిద్ధం చేయగా గురువారం మంత్రి ఆనం ప్రారంభించారు. ఇలా తండ్రి, కుమారుల ఆధ్వర్యంలో ఈ భవనం విశిష్టతను సంతరించుకుంది.

వెంటాడుతున్న ప్లాస్టిక్ భూతం

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, కోవూరు

సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరులో 18 వార్డులు ఉండగా 21000 నివాస, వాణిజ్య సముదాయాలున్నాయి. ప్రతి రోజూ తడి, పొడి, ఇతర వ్యర్థాలు రోడ్ల పక్కన భారీగా పేరుకుపోతున్నాయి. వీటిలో నాలుగు టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండటం గమనార్హం. ఎక్కడికక్కడ పేరుకుపోయిన ఈ చెత్తను తొలగించలేక, తరలించడానికి వాహనాలు సరిపోక పారిశుద్ధ్య సిబ్బంది సతమతమవుతున్నారు. 250 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికీ పలు వార్డుల్లోని వ్యర్థాలను శుభ్రం చేయడానికి రెండు రోజులకొకసారి సిబ్బంది వస్తున్నారు. ● కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో మొత్తం 411 పంచాయతీలున్నాయి. అధికారులు దృష్టి సాధించి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా విక్రయిస్తున్న ప్లాస్టిక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా.. క్షేత్రస్థాయిలో ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్లాస్టిక్ సంచులు వినియోగించకుండా ప్రత్యామ్నాయంగా ఏం వినియోగించాలో ప్రజలకు అందుబాటులో ఉంచాలి. బుచ్చి, ఆత్మకూరు పురపాలక పరిధితో పాటు కోవూరు, నార్తురాజుపాలెం, ముత్తుకూరు, విడవలూరు, మనుబోలు, కసుమూరు, ఏఎస్‌పేటలో ఎక్కడ చూసిన ప్లాస్టిక్ సంచుల వినియోగం ఎక్కువగా ఉంది. ● ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమించి వాటి అమ్మకాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో పట్టుబడితే లైసెన్సు సైతం రద్దు చేస్తామన్నారు.

● మానవ జీవన శైలికి హాని చేస్తున్న పాలిథిన్ సంచుల వినియోగం విపరీతంగా పెరిగింది.. ప్లాస్టిక్ భూతాన్ని అరికట్టాలని ప్రజలు విన్నవిస్తున్నా అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహించి తరువాత పట్టించుకోవడం లేదు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి దుకాణంలో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి మనిషి జీవితంలో ఇది ఓ భాగమైపోయింది. సమూలంగా అరికట్టకుంటే క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉంది.

పొదలకూరు బస్టాండ్ సమీపంలో ప్లాస్టిక్ వ్యర్థాలు

అధికంగా వినియోగించే దుకాణాలు..
- పాల దుకాణాలు
- టిఫిన్, హోటళ్లు
- కూరగాయలు, పండ్లు
- మాంసం, చేపలు, గుడ్లు
- కిరాణా, బేకరీలు
- శీతల పానీయాలు

నియోజకవర్గాల వారీగా పంచాయతీల వివరాలు.. : కోవూరు : 81 సర్వేపల్లి : 116 ఆత్మకూరు: 132 వెంకటగిరి : 82

భాజపా నాయకుడికి నివాళి

బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిలో భాజపా సీనియర్ నాయకులు భాస్కర రావు విగ్రహానికి జిల్లా, మండల నాయకులు నివాళులర్పించారు. గురువారం ఉదయం వెలుగు కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులు స్థానిక అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. స్థానిక నాయకులు మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా ఆగడాలు అరికట్టండి

కోవూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి ముఠా ఆగడాలు పెరిగిపోయాయని.. వెంటనే అడ్డుకట్ట వేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. కోవూరులో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల ముగింపు కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రపంచ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయలు రుణం తీసుకొచ్చి ఏం అభివృద్ధి చేస్తున్నారని ప్రశ్నించారు. కోటి సంతాకాల సేకరణ పత్రాలనునెల్లూరు పార్టీ కార్యాలయానికి తరలించారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

వేడుకగా చండీ హోమం

శంకరమఠంలో హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: మూలాపేటలోని శంకరమఠంలో గురువారం చండీ హోమం వైభవంగా నిర్వహించారు. మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని కంచి వేదపండితులు సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో హోమం జరిగింది. ఉభయకర్తలు, భక్తులు హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మఠం నిర్వాహకులు నందకిషోర్, ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి గరుడ సేవ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వెలసి యున్న వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి గురువారం గరుడ వాహనంపై విహరించారు. మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. ముందుగా విశేష పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి, ప్రధాన అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


గరుడ వాహనంపై విహరిస్తున్న స్వామివారు

ఘనంగా దత్త జయంతి

చిల్డ్రన్స్‌పార్కు బాబా మందిరంలో దత్త జయంతి పూజలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం అయ్యప్పగుడి దగ్గరున్న శ్రీగాగ సాయిబాబా మందిరంలో గురువారం దత్త జయంతి వేడుక జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పురుషోత్తం, కాలేషా తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు(అర్బన్): నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు దగ్గరున్న సాయిబాబా మందిరంలో దత్త జయంతి వేడుకలు జరిగింది. ఆలయ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భువనేశ్వరి మాత పీఠాధిపతి శ్రీరామానంద భారతీ తీర్థ స్వామి పాల్గొన్నారు.

ప్రతిభతో మెరిసి.. బహుమతి సాధించి..

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు హైస్కూళ్లలో గురువారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాసం (స్పీచ్) పోటీలు జరిగాయి. లక్ష్మీపురంలోని రత్నం హైస్కూల్ విద్యార్థులు కె.వినూత్న ప్రథమ, టి.పార్థు ద్వితీయ, ఆర్.స్ఫూర్తి తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ పాఠశాల కరస్పాండెంట్ కె.వేణుగోపాల్, ప్రిన్సిపల్ బి.జయకృష్ణ, ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు.

బహుమతులు సాధించిన రత్నం హైస్కూల్ విద్యార్థులు

● నగరంలోని కేఎన్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ఎం. మన్విత కృష్ణ ప్రథమ, కె. శ్రీవచ్ఛలాదేవి ద్వితీయ, వి. మహిమశ్రీ తృతీయ బహుమతులు సాధించారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.విజయప్రకాష్, ఉపాధ్యాయులు మధుసూదన్‌రావు, నరసింహప్రసాద్, నాగరాజు, రవీంద్ర బహుమతులను అందజేశారు.

బహుమతులు అందుకున్న కేఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు

కట్టడం.. కూలడం

మూణ్నాళ్ల ముచ్చటగా కాలువ పనులు

నెల్లూరు నగరంలో లక్షల రూపాయలు వెచ్చించి చేపట్టిన పనులు మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. కనీసం నెల రోజులు కూడా కాకముందే నిర్మాణాలు కూలిపోతున్నాయి. ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోపాటు అవినీతి కారణంగా నగరంలో జరుగుతున్న పనుల్లో అక్రమాలకు అడ్డేలేకుండాపోతోంది.

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

పొక్లెయిన్‌తో తొలగిస్తున్న నిర్మాణం

కూలిన కాలువ

నెల్లూరు వాక్‌రోడ్డులోని మనుమసిద్ధినగర్ వద్ద ఉయ్యాలకాలువకు ఆధునికీకరణ పనులు చేపట్టారు. 20 అడుగుల ఉన్న కాలువను మూడు అడుగులకు కుదించారు. రూ. 8లక్షలు వెచ్చించి 30 అడుగుల పొడవున నిర్మించారు. గుత్తేదారులు పనులను నాసిరకంగా చేపట్టడంతో 20 రోజులకే కూలిపోయింది. ఈ నెల ఒకటో తేదీన ఓ వైపు గోడ.. గురువారం మరోవైపు గోడ కూలి కాలువలో పడిపోయాయి. నిర్మాణ సమయంలో కనీస నాణ్యతా ప్రమాణాలను పాటించలేదు. కాలువ కూలిపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. నాలుగు డివిజన్ల ప్రాంతాల్లోని వర్షపునీరు ఉయ్యాల కాలువ ద్వారా ప్రవహించాల్సి ఉంది. 20 అడుగులు వెడల్పు ఉన్న కాలువను మూడు అడుగులకు కుదించడంతో నీటి పారుదల జరగడం లేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలు జలమయమవుతున్నాయి.

బిల్లులు చేయలేదు

దీనిపై ఇంజినీరింగ్ విభాగం ఈఈ శేషగిరిరావు మాట్లాడుతూ కాలువకు సంబంధించిన బిల్లులు చేయలేదని తెలిపారు. పడిపోయిన కాలువ గుత్తేదారుడే పునర్నించాలని తెలిపారు.

అక్రమ నిర్మాణాలు..

నగరంలోని ఎస్2 థియేటర్ నుంచి రామలింగాపురం అండర్ బ్రిడ్జి వరకు ఉన్న కాలువలను కొన్ని ఆక్రమించి శాశ్వత భవనాలు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఏటా వర్షాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. రాజకీయ నాయకుల అండదండలతో కొనసాగుతున్నాయి. గురువారం రామలింగాపురం అండర్ బ్రిడ్జిలో నీరు చేరడంతో ఎట్టకేలకు నగరపాలకసంస్థ అధికారులు పొక్లెయిన్‌ల సాయంతో కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

● పనులను కమిషనర్ వైవో నందన్ పర్యవేక్షించారు. కాలువలను ఆక్రమించి భవనాలు, గదులు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని కోటమిట్ట మెక్లిన్‌రోడ్డు ఐలీఖాన్ మసీదు, బిలాల్ మసీదు ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. వర్షపునీరు రోడ్లపై ఉంది. - సొహానా, స్థానికురాలు

సమాధానం: కాలువలను శుభ్రం చేస్తాం. -డాక్టర్ కనకాద్రి, నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి

? చంద్రమౌళినగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. దారిలో వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయి. - వెంకయ్య, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. - డాక్టర్ మదనమోహన్, వెటర్నరీ అధికారి

? నగరంలోని ముత్యాలపాళెం రోడ్డు పార్థసారథి నగర్‌లో ఎక్కడికక్కడ వర్షపునీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - లక్ష్మి

✓ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - నందన్, నగరపాలకసంస్థ కమిషనర్

- న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

చేనేత కార్మికులను ఆదుకోండి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన చేనేత మగ్గాల కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ కోరారు. నెల్లూరు రూరల్ నారాయణరెడ్డిపేటలోని చేనేత కార్మికులను గురువారం కలిసి మాట్లాడారు.

విద్యార్థులు దేశభక్తిని అలవరచుకోవాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణ కలిగి దేశభక్తిని అలవరచుకోవాలని ఎన్‌సీసీ అధికారి నేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం నగరంలోని వెంగళరావునగర్, బీవీనగర్‌లోని మున్సిపల్ స్కూల్స్‌లోని ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో నగరంలోని వియాని హోమ్‌లోని చిన్నారులకు పండ్లు పంచిపెట్టి ఆ ప్రాంగణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

చెక్కును అందిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తున్నట్లు నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం కార్యాలయంలో ఏడుగురు పేదలకు రూ.21లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని వారు ఎవరు దరఖాస్తు చేసుకున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రూ.4.80 కోట్లతో కలుజుపై వంతెన

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరురూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం కలుజుపై రూ. 4.80 కోట్లతో వంతెన నిర్మించనున్నట్లు తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి కలుజు ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి వచ్చే నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఛైర్మన్ అచ్యుత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

పోటీల్లో విజేత విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్ గిరి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణపై విద్యార్థులు అవగాహన కలిగించాలని తెలిపారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ జరభద్రం

నగరంలోని శ్రామికనగర్ రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. వర్షాలకు నీరు నిలవడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రిపూట ద్విచక్రవాహనదారులు గుంతలో పడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. రోడ్డు మధ్యన ప్రమాదకరంగా ఉండటంతో స్థానికులు రాళ్లు, కర్రకు ఎర్రటి వస్త్రాన్ని చుట్టి సూచిక బోర్డులా ఏర్పాటు చేశారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

అదుపు తప్పితే.. కాలువలోకే

నగరంలోని ఖుద్దూస్‌నగర్‌లో కాలువ ప్రమాదకరంగా మారింది. ఇళ్ల మధ్య ఉన్న పెద్ద కాలువపై కొద్దిదూరం స్లాబు వేయలేదు. కనీసం రక్షణ చర్యలు చేపట్టలేదు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. చిన్నారులు, వృద్ధులు కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

8 నెలలైనా పట్టించుకోరా?

నగరంలోని నేతాజీనగర్ 7వ వీధిలో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. దానిపై ఉన్న స్లాబ్‌ను పగులగొట్టారు. ఇది జరిగి ఎనిమిది నెలలైనా తిరిగి స్లాబ్ వేయలేదు. ఇక్కడి నుంచి పక్కనే ఉన్న వీధిలోకి వెళ్లాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని స్థానికులు వాపోయారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

కార్యాలయం మురుగునీటిమయం

భారీ వర్షాలకు నెల్లూరులోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం జలమయమైంది. వర్షానికి తోడు కాలువలు పొంగి కార్యాలయ ఆవరణ ముంపునకు గురైంది. వర్షం నీటితో కలిసి బురద చేరడంతో ఉద్యోగులు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. రహదారి కంటే కార్యాలయ ఆవరణ దిగువకు ఉండటంతో భారీ వర్షం వచ్చినప్పుడల్లా ఇక్కడ ఇదే పరిస్థితి నెలకుంటోంది. –న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

అల్లుకున్న నిర్లక్ష్యం

నగరంలోని భక్తవత్సల నగర్‌లోని జిల్లా మత్స్యశాఖ ప్రధాన కార్యాలయం ఎదుటి వీధిలో విద్యుత్ స్తంభానికి మొక్కల తీగలు అల్లుకున్నాయి. అసలే వర్షాకాలం చేయి తగిలితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి మొక్కల తీగలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతిసెంటర్)

రోశయ్యకు నివాళి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం నెల్లూరులో ఆయన చిత్రపటానికి ఆర్యవైశ్య నాయకులు నివాళులర్పించారు. ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సేగు షణ్ముగరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రోశయ్య కాంస్య విగ్రహాలు ప్రతిష్ఠించాలని కోరారు. నెల్లూరులో ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ చీఫ్ ఆర్గనైజర్ కోటా గురుబ్రహ్మం, నాయకులు సురేష్, మోహన్, హేమంత్‌కుమార్, శ్రీరాములు, సతీష్ పాల్గొన్నారు.

రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించి నినాదాలు చేస్తున్న ఆర్యవైశ్య నాయకులు

యుద్ధప్రాతిపదికన చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం కమిషనర్ వైవో నందన్ విస్తృతంగా పర్యటించారు. చంద్రబాబునగర్‌కు వెళ్లే మార్గంలో కాలువలో వరద ప్రవాహాన్ని పరిశీలించారు. తల్పగిరికాలనీతో పాటు వివిధ ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీటిని కాలువ ద్వారా తొలగించేందుకు యుద్ధ ప్రాపతికదిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైఎస్సార్‌నగర్ మార్గంలో కల్వర్టు వర్షపునీటి ప్రవాహానికి కుంగడంతో పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. రామలింగాపురం అండర్ బ్రిడ్జిని పరిశీలించారు. 47, 48 డివిజన్లు మనుమసిద్ధినగర్, మన్సూర్ నగర్ ప్రాంతాల్లో రోడ్లపై చేరిన నీటిని పరిశీలించి యుద్ధప్రాతిపదికన నీరు కాలువల ద్వారా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నగరంలో కాలువను పరిశీలిస్తున్న అధికారులు

వర్షం.. వణికిన శివారు

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, మార్కెట్ సెంటర్, విద్య, నవాబుపేట)

వాహబ్‌పేట రోడ్డును ముంచెత్తిన వర్షం

పోలీసు కాలనీ నుంచి రెవెన్యూ కాలనీ మీదుగా చంద్రబాబునగర్‌కు వెళ్లే రోడ్డుపై వరద

భారీ వర్షం నెల్లూరు నగరంతోపాటు కాలనీలు జలమయమయ్యాయి. నగరంలో మురుగు కాలువలు, వీధులు ఒక్కటయ్యాయి. రూ. 1.17 కోట్లతో ఆధునికీకరించిన రామలింగాపురం అండర్‌బ్రిడ్జిలో సైతం నీరు నిలిచింది. శివారు ప్రాంతాలైన వైఎస్సార్‌నగర్, పోలీసు కాలనీ, రెవెన్యూకాలనీ, చంద్రబాబునగర్, శ్రామికనగర్, తిరుమలనగర్, అంబాపురంలోని గిరిజనకాలనీలు నీట మునిగాయి. అంబాపురంలో చెరువు కట్ట తెగిపోకుండా ఉండేందుకు స్థానికులు స్వచ్ఛందంగా గుర్రపు డెక్కను తొలగించుకున్నారు. ఇళ్లలోకి నీరు చేరడంతో అవస్థలు పడ్డారు. ఆమంచర్ల అడవి ప్రాంతంలో నుంచి వరద దూసుకొస్తుండటంతో వైఎస్సార్‌నగర్ మునకకు గురవుతోంది. వర్షాకాలంలో ఏటా సమస్య ఉత్పన్నమవుతున్నా.. అధికారులు, పాలకులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆమంచర్ల అడవి నుంచి వైఎస్సార్‌నగర్‌లోకి వస్తున్న వరద

నీటిలో వైఎస్సార్ నగర్

చెరువును తలపిస్తున్న ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానం

అంబాపురంలో చెరువు కట్ట తెగిపోకుండా గుర్రపు డెక్క తొలగిస్తున్న ప్రజలు

● జొన్నవాడ రహదారిపై పెద్ద ఎత్తున వరద నీరు ప్రవహించింది. మధ్యాహ్నం అయినా చీకటి కమ్ముకోవడంతో వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

● పలు రోడ్లు మూసివేత

వర్షానికి నగర రోడ్లపై నీరు నిలిచింది. కార్పొరేషన్ అధికారులు, పోలీసులు నగరంలోని పలు రోడ్ల మీద రాకపోకలను ఆపేశారు. మద్రాసు బస్టాండు నుంచి వాహబ్‌పేట, చిన్నబజారు, మూలాపేట ప్రాంతాలకు వెళ్లే రోడ్లపై నాలుగు అడుగుల మేర నీరు చేరడంతో రోడ్డును మూసివేశారు. మద్రాసు బస్టాండు సెంటర్ వద్ద రోడ్డుకు అడ్డుగా బారికేడ్స్ పెట్టి రాకపోకలు ఆపారు. రామలింగాపురం అండర్ బ్రిడ్జిలో భారీగా వర్షపు నీరు చేరడంతో ఇక్కడ రాకపోకలను ఆపి బారికేడ్లు పెట్టారు. వాహనాలు మరో మార్గంలో వెళ్లాయి.

మైక్రో ఎంటర్ ప్రైజెస్‌లు ఎన్ని: ఎంపీ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఏపీలో స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న మైక్రో ఎంటర్ ప్రైజెస్‌లు ఎన్ని, ముఖ్యంగా నెల్లూరులో ఎన్ని ఉన్నాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం లోక్‌సభలో ఆయన ప్రశ్నించగా.. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శోభా కరండ్లాజె లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌హెచ్‌జీల తరఫున 1,30,171 మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌లు, నెల్లూరులో 5,198 నమోదయ్యాయని వివరించారు.

వన్యప్రాణుల గణన వాయిదా

నెల్లూరు(అటవీ శాఖ): జిల్లాలో ఈనెల 5 నుంచి జరగాల్సిన వన్యప్రాణుల గణన భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా పడింది. ఈ నెల 8వ తేదీ నుంచి తిరిగి చేపట్టనున్నట్లు సమాచారం. ఈ మేరకు అటవీశాఖ ఉన్నతాధికారుల నుంచి జిల్లా అటవీ కార్యాలయానికి సమాచారం అందింది.

ఆర్టీసీకి వర్షం దెబ్బ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: తుపాను ప్రభావం ఆర్టీసీపైనా పడింది. భారీ వర్షాలకు పలు మార్గాలు దెబ్బతినడం.. రహదారులపై పెద్దఎత్తున నీరు ప్రవహిస్తుండటంతో.. ఆ సంస్థ అధికారులు పలు సర్వీసులను రద్దు చేశారు. కొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాల్లో నడుపుతున్నారు. జిల్లాలో 13 రూట్లలో రాకపోకలకు సమస్యలు ఏర్పడగా- ఆ ప్రభావం కావలి, ఆత్మకూరు, రాపూరు, నెల్లూరు-1, 2 డిపోల పరిధిలో 42 బస్సులపై పడింది. సంస్థకు రూ.5లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారిణి షమీమ్ తెలిపారు.

రోడ్డు నిర్మాణంలో ఉద్రిక్తత

బుచ్చిరెడ్డిపాళెం: దామరమడుగులో రోడ్డు నిర్మాణంలో ఉద్రిక్తత నెలకొంది. జడ్పీ పాఠశాల ఎదుట స్థానికంగా పలువురు గ్రామస్థులు గురువారం శ్రమదానంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అక్కడికి చేరుకున్న పలువురు యువకులు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు, కాలువ నిర్మాణానికి మరో రూ.5 లక్షలు మంజూరయ్యాయని, ఎవరూ శ్రమదానం చేయాల్సిన అవసరం లేదన్నారు. వర్షం తగ్గగానే వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ర.భ ఏఈ నాగరాజు అక్కడికి చేరుకొని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రోడ్డు నిర్మాస్తామని, అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా చేయకూడదన్నారు.

ఊపిరితిత్తుల క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో నూతన దశకు నాంది

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: లంగ్ క్యాన్సర్, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల కోసం రూపొందించిన అడ్వాన్స్‌డ్ మినిమల్ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ ఫెలోషిప్ కార్యక్రమాన్ని మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె.వరుణ్ ప్రకాష్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ ప్రకాష్ మాట్లాడుతూ.. చిన్న కోత పద్ధతి లంగ్ శస్త్రచికిత్సల రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ టి.పవన్‌కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ వరుణ్ ప్రకాష్ అడ్వాన్స్‌డ్ ఫెలోషిప్ పూర్తి చేయడం తమ ఆసుపత్రికి గర్వకారణమన్నారు. లంగ్ క్యాన్సర్ సహా అన్ని ఊపిరితిత్తుల వ్యాధుల శస్త్రచికిత్సలను అత్యాధునిక పద్ధతులతో అందించగలిగే సామర్థ్యం ఇప్పుడు మరింతగా పెరిగిందని తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే విరివిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ కేఎస్ శంకరయ్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని కొత్తూరులోని కేంద్రీయ విద్యాలయంలో డీకే ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంగణం, చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో డీకే కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థినులు

డీడీవోలతో పంచాయతీరాజ్ బలోపేతం

ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్సీ బీద

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ పాలనను మరింత సులభతరం చేసే దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన డివిజన్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. నెల్లూరు జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగ విరమణ, బదిలీల కారణంగా ఉపాధ్యాయులు లేక ఖాళీగా ఉన్న పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేయుటకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు డీఈవో ఆర్.బాలాజీరావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు వారి దరఖాస్తులను ఈనెల 5వ తేదీలోగా ఆయా మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో సమర్పించాలని తెలిపారు.

బాల్య వివాహాలు అరికడదాం

ప్రతిజ్ఞ చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరును బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం 100 రోజుల అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో గురువారం నెల్లూరు అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. సీడీపీవో, సూపర్‌వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానం తగదు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: అవిశ్వాసం పెట్టి నగర మేయర్ స్రవంతిని తొలగించే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని బీసీ సంఘ నాయకుడు, సామాజిక వేత్త యనమల నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్ గురువారం ఆయన మాట్లాడుతూ.. కార్పొరేటర్లంతా వైకాపా తరఫున పోటీ చేసి గెలిచిన వారేనని, వారందరినీ తెదేపాలో చేర్చుకుని మేయర్‌ను దింపివేయాలని చూడడం మంచిపద్ధతి కాదన్నారు.

6 నుంచి చాగంటి ప్రవచనాలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని టౌన్‌హాల్‌లో ఈ నెల 6వ తేదీ నుంచి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు జరుగుతాయని భరద్వాజ రుద్రాభిషేక సంఘం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ ఆది శంకరాచార్య కృత జగన్నాథాష్టకంపై ఐదు రోజుల పాటు ప్రవచనాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం సభ్యులు రాఘవేంద్రరావు, యజ్ఞమూర్తి, బాలసుబ్రహ్మణ్యం కోరారు.

(c) eenadu

ఈనాడు
శ్రీ సత్యసాయి
శుక్రవారం డిసెంబరు 5, 2025

నేత్రపర్వం.. సత్యసాయి శ్రీగిరి రథోత్సవం

పుట్టపర్తి ప్రధానవీధిలో రథోత్సవం..

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి భక్తుల నామస్మరణతో పట్టణ వీధులు మార్మోగాయి. గురువారం పౌర్ణమి పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో భక్తిగీతాలు, వేదమంత్రోచ్చారణ నడుమ శ్రీగిరి సాయి రథోత్సవం నేత్రపర్వం చేసింది. ప్రతి పౌర్ణమికి శ్రీగిరి సాయిరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ప్రవేశ ద్వారం వద్ద భక్తులు రథాన్ని రంగురంగుల పూలతో అలంకరించి సత్యసాయి నామస్మరణ నడుమ భక్తులు లాగారు. గోకులం, గణేశ్ కూడలి, పెట్రోల్ బంక్, చింతతోపు, గోవిందపేట, శివాలయం వీధుల మీదుగా ఏడు కిలోమీటర్లు ఊరేగింపు సాగింది.

ప్రేమ, సేవలే భక్తి రూపాలు

సత్యసాయి, శ్రీసాయి ఒక్కరేనని.. ప్రేమ, సేవా మార్గాలు భక్తి రూపాలని, అంతర్గత ఆధ్యాత్మిక దైవత్వానికి దగ్గర చేస్తుందనే సందేశాన్ని సింగపూర్ బాలవికాస్ చిన్నారులు సాయికుల్వంత్ మందిరంలో ప్రదర్శించిన 'లోపలికి చూడటం' అనే నృత్య నాటికతో కళ్లకుగట్టారు. సత్యసాయి గ్లోబల్ సభ్యులు రవీంద్ర పర్చుడే, విలియం థియాన్ కోక్‌వాంగ్ సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని భక్తులకు తెలిపారు. అనంతరం భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు.

సంగీత కచేరీ నిర్వహిస్సున్న రవీంద్ర పర్చుడే బృందం

విద్యార్థిని మృతిపై మహిళా కమిషన్ సీరియస్

ఈనాడు, అమరావతి: ధర్మవరం మండలం పులేటిపల్లికి చెందిన మైనర్ విద్యార్థిని మృతిపై రాష్ట్ర మహిళా కమిషన్ బుధవారం సీరియస్ అయింది. జిల్లా ఎస్పీతో ఛైర్మన్ రాయపాటి శైలజ గురువారం ఫోన్‌లో మాట్లాడారు. పోలీసుల అలసత్వం కారణంగానే బాలిక మృతి చెందిందంటూ తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణలపై వివరణ కోరారు. తనను ఓ విద్యార్థి వేధిస్తున్నారంటూ బాధిత విద్యార్థిని ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేశామని, వేధింపులకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేశామని ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రుల అనుమానాన్ని నివృత్తి చేయాలని ఆమె సూచించారు. విద్యార్థిని ఆత్మహత్యకు ప్రేరేపిత కారణాలపై సమగ్ర నివేదికను అందించాలన్నారు. మైనర్లను వేధించిన వారిపై చర్యలు చేపట్టడంలో తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు.

అనుమతి గోరంత.. దోపిడీ కొండంత!

యథేచ్ఛగా ఎర్రమట్టి తరలింపు

ఈనాడు, పుట్టపర్తి: ప్రగతి పేరుతో ప్రకృతి వనరులను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ పరోక్షంగా తోడ్పాటునందిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. వందల ఏళ్లనాటి కొండలు, గుట్టలు కరిగిపోతున్నాయి. జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తుంది. గుత్తేదారులు నాణ్యమైన రహదారులు నిర్మించాల్సి ఉంటుంది. నిధులు మిగిలించుకునేందుకు కొందరు అక్రమదారులు ఎంచుకుంటున్నారు.

నల్లమాడ వద్ద దోపిడీకి సజీవ సాక్ష్యం...

జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. నల్లమాడ వద్ద జరుగుతున్న పనులకు అవసరమైన నాణ్యమైన ఎర్రమట్టి కోసం గుత్తేదారు సంస్థ రెవెన్యూ, గనులశాఖలకు దరఖాస్తు చేసుకుంది. నల్లమాడలో సర్వే నంబరు 1368లో 2.45 ఎకరాల్లో 25వేల మెట్రిక్ టన్నుల వరకు తవ్వుకోవడానికి తాత్కాలిక అనుమతి ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం సదరు సంస్థ రాయల్టీ ఛార్జీల కింద రూ.3.25 లక్షలు చెల్లించింది. మట్టిని బెంగళూరు- విజయవాడ ఎకనమిక్ కారిడార్‌లోని వానవోలు నుంచి వక్కలంక వరకు జరుగుతున్న పనులకు వాడాలని తాత్కాలిక అనుమతి పత్రంలో పేర్కొన్నారు. మట్టిని ప్రస్తుతం నల్లమాడ వద్ద జరుగుతున్న పనులకు వాడుతున్నారు.

ఒకటే.. తోలుడు

వాస్తవానికి అనుమతి తీసుకున్న ప్రాంతం మట్టి హద్దురాళ్లు పాతాలి. అందులోనే తవ్వకాలు జరపాలి. ప్రస్తుతం ఆ ప్రాంతానికి వెళ్లి చూస్తే కళ్లు బైర్లుకమ్మాల్సిందే. కనీసం 50 ఎకరాలకు పైగానే కొల్లగొట్టేశారు. 3 మీటర్ల లోతుతో ముళ్లకంపలు, ఎర్రమట్టితో కప్పబడిన చిన్న దిబ్బని మాత్రమే తాత్కాలిక అనుమతి పత్రంలో పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పెద్దకొండ దర్శనమిస్తుంది. పుట్టపర్తి నుంచి నల్లమాడకు వెళ్లే రహదారి పక్కనే ఇంత జరుగుతున్నా.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

అధికారుల తాత్సారం

మట్టి తవ్వకానికి అనుమతి ఇచ్చిన ప్రాంతం పక్కనే పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డు స్థలం ఉంది. మంగళవారం స్థలాన్ని పరిశీలించిన అనంతరం పక్కనే యథేచ్ఛగా జరుగుతున్న దోపిడీ విషయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూల శివప్రసాద్ గనులు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించలేదు. మరుసటి రోజు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మ్యాజిస్ట్రేట్‌గా చర్యలు లేవు. మరోవైపు తవ్వకాలు జోరుగా సాగుతూనే ఉన్నాయి.

తనిఖీలు చేస్తాం

- ఓబుల్‌రెడ్డి, గనులశాఖ ఏడీ, మనోజ్‌కుమార్, ఇన్‌ఛార్జి తహసీల్దార్

నల్లమాడ వద్ద గుట్టను పరిమితికి మించి తవ్వుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. సంయుక్తంగా తనిఖీలు చేయాలని నిర్ణయించాం. ఎంత మొత్తంలో తవ్వారో గుర్తించి అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటాం.

తెగుళ్లు, ధరలు..
దానిమ్మతో దిగాలు

✦ ఆందోళనలో కర్షకులు

తెగులు సోకిన దానిమ్మ కాయలు

ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి

- చంద్రశేఖర్, శ్రీసత్యసాయి జిల్లా ఉద్యాన శాఖాధికారి

చెన్నై, బెంగళూరుతోపాటు ఇతర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నందున దానిమ్మ ధరలు తగ్గాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. కొద్ది రోజుల్లోనే ధరలు పెరుగుతాయని అంటున్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బ్లైట్, ఆంత్రాక్నోస్ తెగుళ్ల నివారణకు కార్బన్‌డిజమ్ ఒక గ్రాము, ఎం45 అనే మందు 2.5 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

తాడిమర్రి, ముదిగుబ్బ, న్యూస్‌టుడే: సరిగ్గా నెల రోజుల క్రితం వరకు విపణిలో దానిమ్మ మంచి ధరలు పలికాయి. టన్ను రూ.1,35,000 నుంచి 1,50,000 వరకు అమ్ముడయ్యాయి. దీంతో సాగు చేసిన రైతులు ఎంతో సంతోషపడ్డారు. రెండు నెలలపాటు ధరలు స్థిరంగా ఉంటాయని అందరూ ఆశపడ్డారు. వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా ధరలు అమాంతం పడిపోయాయి. ఎంతలా అంటే టన్ను ఏకంగా రూ.70 వేలకు పడిపోయింది. అది కూడా కాయకు ఎటువంటి మచ్చలు లేకపోతే, పెద్ద పరిమాణంలో ఉంటేనే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 18 వేల ఎకరాల్లో దానిమ్మ పంట సాగులో ఉంది.

చీలికలు.. మచ్చలు

● సాధారణంగా దానిమ్మ పంటకు నీటి శాతం తక్కువగా ఉండాలి. ముఖ్యంగా కోతకు వచ్చే సమయంలో నీటిని ఎక్కువగా వినియోగించరు. వాతావరణం పొడిగా, సూర్యరశ్మి ఉంటే...కాయల పరిమాణం బాగా వృద్ధి చెందుతుంది. వారం రోజులుగా ముసురు, చిరుజల్లుల కారణంగా కాయలకు తెగులు వ్యాపిస్తోంది. బ్లైట్ అనే తెగులుతో కాయకు మచ్చపడి సగానికి చీలుతోంది. ఆంత్రాక్నోస్ సోకితే మచ్చలు ఎక్కువగా పడుతున్నాయి. దీన్ని సకాలంలో గుర్తించకపోతే తోటంతా వ్యాపించి రైతులకు కోలుకోని దెబ్బేస్తుంది.

● మార్కెట్‌లో దొరికే పురుగు మందులను పిచికారీ చేసి రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. తెగులు సోకిన కాయలను రైతులు తొలగించేస్తున్నారు.

● ఈ నేపథ్యంలో కాయలు నాణ్యంగా లేవని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. గతంలో ఒప్పందం చేసుకున్న వారు అప్పటి ధర చెల్లించలేమంటున్నారని రైతులు వాపోతున్నారు. దిగుబడి ఉంటే, ధరలు ఉండవు... మంచి ధరలున్నప్పుడు దిగుబడి ఉండటం లేదని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

నెట్టికంటయ్యా..
✦ ప్రగతి పనులకు తీవ్ర అవరోధం
మురుగు తొలగేదెన్నడయ్యా!

ఆలయ ప్రాంగణం ఆనుకుని మురుగు కాలువ

గుంతకల్లు, న్యూస్‌టుడే: రాయలసీమలోనే నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి ప్రత్యేకత ఉంది. వ్యాసరాయలు ప్రతిష్ఠించిన క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైనది కావడం విశేషం. ఇంతటి ప్రాధాన్యమున్న ఆలయాన్ని దాతల సహకారంతో ప్రగతి పనులు చేపడుతున్నారు. అన్నీ బాగానే ఉన్నా.. కసాపురం గ్రామానికి చెందిన ప్రధాన మురుగు కాలువ కోవెల అభివృద్ధికి అవరోధంగా మారింది. నిత్యం వివిధ ప్రాంతాల నుంచి క్షేత్ర సందర్శనకు వచ్చే వందలాది మంది భక్తులు మురుగు గుండా వెళ్లాల్సి వస్తోంది.

● కసాపురం గ్రామంలో దాదాపు 1500 ఇళ్లు, 3 వేల జనాభా ఉన్నారు. గృహాల నుంచి వచ్చే మురుగు బయటకు వెళ్లడానికి ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో ఆలయ సమీప పరిసరాల్లో మురుగు పారుతోంది. గతంలో చిన్నపాటి కాలువను ఆలయం వెనుకభాగంలో గోడకు ఆనుకుని ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు మురుగుతో ఇబ్బంది పడుతున్నారు.

రూ.2 కోట్లు దారి మళ్లాయి!

కసాపురం గ్రామంలో మురుగు సమస్య పరిష్కారానికి నాలుగేళ్ల కిందట ప్రభుత్వం కాలువ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించింది. ఆయా పనులకు అప్పటి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి భూమి పూజ చేశారు. తరువాత ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో పనులు ప్రారంభం కాలేదు. ఫలితంగా మురుగుతో గ్రామంలోనే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నానా అగచాట్లు పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

ఆలయ పరిసరాల్లోకి మురుగు రాకుండా దారి మళ్లించడానికి తగిన చర్యలు తీసుకుంటాం. ఈమేరకు ప్రణాళిక రూపొందిస్తాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటాం.

- వెంకటేశ్వరుడు, సహాయ కార్యనిర్వహణాధికారి

పాఠశాలల అభివృద్ధికే మెగా పీటీఎం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పీటీఎం) విద్యార్థుల తల్లిదండ్రులు, గురువుల మధ్య సంబంధాలు మెరుగుపరచడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి దోహదం చేస్తుందని డీఈవో చెన్నకేశవప్రసాద్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో శుక్రవారం ఉదయం 9 గంటలకు జరుగునున్న పీటీఎంలో తల్లిదండ్రులు, గురువులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విద్యారంగంలో వస్తున్న అనేక మార్పులు, సంస్కరణల నేపథ్యంలో విద్యార్థుల విద్యా ప్రగతిని నేరుగా అమ్మానాన్నలు తెలుసుకునేందుకు ప్రభుత్వం పీటీఎం చేపడుతోందన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుకున్న 23,744 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయా కళాశాలల్లో హాజరుకావాలని ఆయన కోరారు.

శిక్షణ.. ఉపాధికి రక్షణ

● కియా సహకారం.. ఆర్టీసీ ప్రోత్సాహం

హిందూపురం, న్యూస్‌టుడే

లక్ష్యం నిరుద్యోగులకు ఉపాధి..
ఎవరికి చోదక రంగంలో స్థిరపడాలనుకునే వారికి
శిక్షణ ఆర్టీసీలో 32 రోజులు పాటు
ఫలితాలు ఇప్పటివరకు పది బ్యాచ్‌లుగా 352 మందికి తర్ఫీదు అందించగా 300 మంది కియా, అనుబంధ సంస్థలు, ఆర్టీసీ ఇతర కంపెనీల్లో చోదకులుగా ఉద్యోగాలు
అర్హులు లైట్ లైసెన్స్ కలిగి ఒక సంవత్సరం ముగింపు గడువు ఉన్నవారు.

హిందూపురంలో శిక్షణ పొందిన చోదకులు

తర్ఫీదు తీరు ఎలా ఉంటుంది

30 రోజుల శిక్షణలో 15 రోజులు డిపోలో ఉన్న శిక్షణ పాఠశాలలో బోధన రూపంలో ఇస్తారు. వాహనాల విడి భాగాలు, అవి పనిచేసే విధానం, ప్రమాదాలు, ఇంధనం పొదుపు, రహదారి సూచికలు విషయాలపై సుశిక్షితులైన సీనియర్ డ్రైవర్ వృత్తి బోధన రూపంలో శిక్షణ ఇస్తారు. మిగిలిన 15 రోజులు బస్సు నడిపే విధానంపై రోడ్డుపై ప్రయోగాత్మకంగా శిక్షణ ఇస్తారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి 3 రకాల ధ్రువపత్రాలు ఇస్తారు. వీటి ద్వారా సులువుగా ఉపాధి లభించే అవకాశాలున్నాయి.

కంపెనీ చేయూత

సామాజిక సేవా నిధుల కింద ఆర్టీసీ వారికి డబ్బు రూ.23 వేలు చెల్లించి ఉచితంగా శిక్షణ పొందే సౌలభ్యం కియా కంపెనీ కూడా సహకారం అందిస్తోంది. ఇప్పటికే ఈ విధానంలో 16 మంది శిక్షణ పొందగా మరో 16 మందికి ఉచితంగా శిక్షణ అందించేందుకు కియా సిద్ధమైంది. ఈ విధానంలో శిక్షణ పొందాలంటే చోదకులు కియాలో దరఖాస్తు చేసుకోవాలి.

చోదక రంగంలో మెరుగైన ఉపాధి

- శ్రీకాంత్, ఆర్టీసీ డిపో మేనేజర్, హిందూపురం

ప్రస్తుతం నైపుణ్యత కలిగిన చోదకులు దొరకడం కష్టం. ఆర్టీసీలో శిక్షణలో వృత్తి నైపుణ్యత ఒనగూరుతుంది. దాంతో వెంటనే ఉపాధి లభిస్తోంది. సీనియర్ చోదకులు అన్ని విషయాలపై రాటుదేలే విధంగా శిక్షణ ఇస్తారు. చోదకరంగంపై ఆసక్తిగా ఉన్నవారు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

ERA INTERNATIONAL SCHOOL
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com

WANTED
EXECUTIVE OFFICERS/PROS
A leading institution providing excellent education since a decade is looking for dynamic and result -oriented Marketing Executive Officers/Public Relations Officers (PROs) to join our school admissions & outreach team
Location : ANANTAPUR
District Salary: 15 K to 30K + Incentives+ Food
Responsibilities:
- Lead Local Promotional Campaign
- Coordinate School Visits & Parent Interactions
- Manage Apartment & Community Engagement Drives

Interested Candidates may call or Whatsapp 7095399991

ERA INTERNATIONAL SCHOOL
WE ARE HIRING
Bellary Road, Rachanapalli (V), Anantapur-515004, Andhra Pradesh, India
Email: eraiscareer@gmail.com

A leading institution providing excellent education since a decade is looking for dynamic candidates
PRINCIPAL / VICE PRINCIPAL
Master's Degree, Age 40-45 preferred, B.Ed/M.Ed with minimum 5 years of experience
PRE-PRIMARY TEACHER
Graduate with PPTIC
PRIMARY (CLASS 1-5) ALL SUBJECTS
Graduate with B.Ed/D.El.Ed
HIGH SCHOOL (CLASS 6-10) ALL SUBJECTS
Graduate / Post Graduate with B.Ed
MUSIC, ART & CRAFT
Technical Qualification in the respective field
OTHERS
Librarian, Graphic Designer, Wellness Counsellor, Special Educator, Computers, Drivers & Cooks
Interested Candidates may call or Whatsapp 7095399991

జిల్లాలో ఆరు స్క్రబ్ టైఫస్ కేసులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గురువారం సూచించారు. ఈ వ్యాధి చిగర్‌మైట్స్ అనే సూక్ష్మ క్రిముల కాటుతో వ్యాపిస్తుందని, ప్రారంభ దశలోనే చికిత్స పొందితే పూర్తిగా నయమవుతుందన్నారు. అలస్యమైతే ఊపిరితిత్తులకు పలు అవయవాలు పాడవుతాయని వైద్యులు తెలిపారన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, జిల్లాలో 2025లో 99 నమూనాలు పరీక్షించగా ఇప్పటివరకు 6 పాజిటివ్‌గా తేలాయని, ఎలాంటి మరణాలు సంభవించలేదన్నారు. గుబురు పొదలు, గడ్డి పుంతల్లో చిగర్‌మైట్స్ సూక్ష్మక్రిములు దాగి ఉంటాయన్నారు. ఐదు రోజులు మించి జ్వరం, తల, ఒళ్లు నొప్పులు, కాటు వేసినచోట నలుపు మచ్చ, బలహీనత తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, హస్టళ్లు, గ్రామస్థలో ఈ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖతో కలిసి ఇళ్ల చుట్టూ పొదలుంటే తొలగించాలని ఆయన స్పష్టం చేశారు.

మెరుగైన సేవలకే డీడీవో కార్యాలయాలు

● ప్రారంభోత్సవంలో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా డీడీవో కార్యాలయాలను అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. కొత్తచెరువులో ఏర్పాటు చేసిన పుట్టపర్తి డివిజన్ అభివృద్ధి కార్యాలయాన్ని గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ శిలాఫలకాన్ని అధికారులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు డీడీవో కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని, గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువయ్యేలా తోడ్పడుతుందన్నారు. తొలుత డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వీసీని అధికారులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో నటరాజ్, మండల ఇంజినీర్ నాగరాజు తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

కొత్తచెరువులో డీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

అసూయ, ద్వేషాలు..
✦ బంధాలు, విలువలు కాపాడుకుంటేనే భద్రత
పెరిగే కొద్దీ దారుణాలు!

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: 'మనిషిలో మానవత్వం మటుమాయం అవుతోంది' అనడానికి ఉమ్మడి జిల్లాలో పలు ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. రెండు నెలలుగా జిల్లాలో పెద్దల మీద కక్షతో పిల్లలను కిరాతకంగా చంపేయడం, హత్యకు గురవుతుండటం వంటి సంఘటనలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఎదిగే అసూయ పడే జనం సమాజంలో ఎక్కువయ్యారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కుటుంబ సభ్యులు, బంధువులు మాటుకాచి పొల్చుతున్నారు.

ఇరుగు పొరుగు..

మనుషుల్లో స్వార్థం పెరిగిపోయింది. మన, తన అనే తారతమ్యాలు లేవు. స్నేహానికి విలువ లేదు. బంధాలకు భద్రత లేదు. ఇరుగుపొరుగు అంటే కుటుంబ సభ్యుల తర్వాత అన్ని విషయాల్లో ఆదుకునేవారు, అండగా ఉండేవారు వాళ్లే. కష్టసుఖాలు, మంచీ చెడులు ఒకరితో ఒకరు చెప్పుకునే రోజులు నేడు అదిరయ్యాయి. నమ్మినవారే అని పిల్లలను వదిలి పెట్టే పరిస్థితులు లేవు. అక్టోబరు 27న అనంతపురం నగరంలోని అరుణోదయ కాలనీలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. సుశాంత్ అనే ఐదేళ్ల చిన్నారిని గొంతు నులిమి హత్య చేశారు. నిందితుడి భార్య, చిన్నారి తల్లితో స్నేహంగా ఉండటంతో తమ మధ్య గొడవలకు కూడా పిల్లవాడే తల్లేనని కక్ష పెంచుకున్నాడు. రాత్రి వేళల్లో తల్లిదండ్రులు లేని సమయంలో చిన్నారిని పిలిపించి తీసుకెళ్లి ఊపిరాడకుండా చంపేశాడు. బాధితులు, నిందితుడు ఇరువురు ఒకే కాలనీలో ఉండే ఇరుగుపొరుగు వారే కావడం గమనార్హం.

డబ్బులు ఉంటే మరోలాగా!

డబ్బుంటే బంధువులు లేదంటే.. గడ్డలుగా మారుతున్నారు. అలాంటి ఘటనే గత నెల 26న శ్రీసత్యసాయి జిల్లాలో చోటు చేసుకుంది. తలుపుల మండలం గరికపల్లికి చెందిన నాలుగేళ్ల హర్షవర్ధన్‌ను అతని మేనమామ ప్రసాద్ గొంతు నులిమి దారుణంగా కడతేర్చాడు. నిందితుడి కుమారుడి జబ్బును నయం చేయించడానికి బావ గంగాధర్ డబ్బులు ఇవ్వలేదని, బావమరిది మాటకు చెల్లినట్లు పాల్పడటం గమనార్హం. అంతవరకూ అన్ని రకాలుగా సాయం చేసిన బావ..చికిత్సకు అయ్యే ఖర్చుకు సహకరించలేదని కిరాతకుడిలా మారాడు. ఎలా నమ్మాలి? బంధువులను. అసలు బంధాలకు భద్రత ఉందా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

● డబ్బుంటే దగ్గరైనా అంత మనవాళ్లే అంటారు. అదే లేకపోతే తమకు ఏమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తారు. ఒకరు ఎదిగితే ఓర్చుకోలేని తనం అసూయ పెంచుకుంటున్నారు. అది వ్యక్తిగత కక్షలుగా మారి ఎంతటి నేరాన్నైనా కోరుకుంటున్నారు. మనిషి ఎదిగే క్రమంలో ప్రతి ఒక్కరినైనా నిషా పెట్టడం అవసరం. తెలియనివారే కదా అని మరీ దగ్గరవడం ఆరోగ్యకరం. దాని వెనుక అసూయ ఉందేమోనని చూసుకోవాలి. సభ్యుల్ని కాటేసే కామాందులు ఉన్నారు. ఆడపిల్లలను ఒంటరిగా ఎక్కడా వదిలిపెట్టరాదు. కుటుంబ సభ్యుల్లో అంత జాగ్రత్తగా ఉంటే అంత రక్షణ ఉంటుంది.

(c) eenadu

ఓటమి గండం నుంచి గట్టెక్కిన ఆంధ్ర జట్టు

మ్యాచ్ రెఫరీ మౌమిత చక్రవర్తికి జ్ఞాపికను అందజేస్తున్న యుగంధర్‌రెడ్డి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక జట్ల మధ్య జరిగిన అంతర్ రాష్ట్ర అండర్-19 కూచ్‌బెహార్ నాలుగు రోజుల మ్యాచ్ డ్రాగా ముగిసింది. చావు తప్పి కన్నులొట్ట పోయినట్లుగా ఆంధ్ర జట్టు ఓటమి నుంచి గట్టెక్కడానికి సర్వశక్తులు ఒడ్డింది. గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో ఓవర్‌నైట్ స్కోరు 36/2తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 83 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మూడంకెల స్కోరు కూడా అధిగమించకనే ఆలౌట్ అవుతుందని అందరూ ఊహించారు. అయితే కెప్టెన్ ఎన్.రాజేష్ (41), సిద్దూ కార్తిక్‌రెడ్డి (50) సమయస్ఫూర్తిని ప్రదర్శించడంతో 83 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. కర్ణాటక స్పిన్ బౌలరు ధ్యాన్ హిరేమత్ (6 వికెట్లు) ఆంధ్ర పతనాన్ని శాసించాడు. అనంతరం 203 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక జట్టు నిర్దేశించిన 15 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 36 పరుగులు మాత్రమే చేయడంతో ఆంధ్ర జట్టు ఊపిరి పీల్చుకుంది. ఆంధ్ర జట్టు 9 వికెట్‌కు విలువైన పరుగులు జోడించడంతో ఓటమి తప్పింది.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY — MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు
Digital Partner: ఈనాడు.net, ETV BHARAT

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్లు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన. అనంతపురం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణులు కనిష్ఠ వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు).

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు కార్యాలయం, ఎవెన్యూ డిపార్ట్‌మెంట్, బెంగళూరు హైవే, రాప్తాడు, అనంతపురం - 515001

వివరాలకు: 80080 01704

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

సర్వజనాసుపత్రి ఆర్ఎంఓగా హేమలత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కీలక ఆర్ఎంఓగా డాక్టర్ హేమలత నియమితులయ్యారు. ఈ వైద్యశాల పర్యవేక్షకుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం గురువారం నియామక ఉత్తర్వు జారీ చేశారు. మొన్నటి దాకా ఆర్ఎంఓగా పనిచేసిన డాక్టర్ రామకృష్ణ గత నెలలో పదవీ విరమణ పొందిన సంగతి తెలిసిందే. ఈయన స్థానంలోకి ప్రస్తుత ఏఆర్ఎంఓ డాక్టర్ హేమలతకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పలువురు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

9న ఉద్యోగమేళా

అనంతపురం (రుద్రంపేట), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా నిరుద్యోగ యువకులకు కొర్ర రోడ్డు సమీపంలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో స్పందన స్పూర్తి ఫైనాన్స్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఈనెల 9న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి పల్లవి తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు చదివి 18-32 సం.లు లోపు వయసు ఉన్న నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

FOOD

ATP **విద్యుత్‌నగర్** సర్కిల్ ఐ.ఓ.బి. ఎదురుగా బాలాజి హోమ్ ఫుడ్స్ ప్రారంభమైంది. పిండి వంటల ఆహార పదార్థాల కోసం సంప్ర: వెంకటేశ్వరరెడ్డి. సెల్: 9885763347.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అందుబాటు ధరతో అనంతనగర నడిబొడ్డున నిర్మిస్తున్న మీనాక్షిఅపార్ట్మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. 7416560179, 9515651111

JOBS

ట్రాక్టర్ అమ్మడంలో 4-5 సం||ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్వరాజ్ ట్రాక్టర్స్ మార్కెటింగ్ కొరకు రామగిరి, నార్పల, గుత్తి, వజ్రకరూరు, తాడిపత్రి, పప్పూరు, BKS, కనగానపల్లి, యల్లనూరు, పుట్లూరు మండలాలకి. 8465066566, 8374559867.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K 8977639662, 8977639663

Mypatta కంపెనీ నందు పనిచేయుటకు Office Boy కావలెను (9.00 Am to 07.00 Pm) Inter, బేసిక్ ఆఫీస్ వర్క్ తెలిసుండాలి. శాలరీ (9000-11000) Cell:9000088636.

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

MARKETING/ SALES

అనంతపురం G-Studio నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు/ స్త్రీలు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు. సంప్రదించండి. 9151590505.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

వైభవంగా శ్రీనీలకంఠేశ్వరుని రథోత్సవం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పేట ఏరియాలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం గురువారం అశేష భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకము, వెండి కవచాలంకరణ, ప్రత్యేక పుష్పాలంకరణతో భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను రథంపై కొలువుదీర్చి రథాన్ని భక్తులు పాదకట్ట వరకు లాగారు. డి.హీరేహాళ్ సరిహద్దులోని ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

బాలిక ఆత్మహత్య కేసులో జువైనల్ హోంకు నిందితుడు

పోలీసుల నిర్లక్ష్యం లేదు: డీఎస్పీ

ధర్మవరం, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: వికృత చేష్టలతో విద్యార్థినిపై భౌతిక దాడికి దిగి మృతికి కారణమైన నిందిత బాలుడిని పోలీసులు జువైనల్ హోంకు తరలించారు. గత నెల 26న విద్యార్థిని స్పందనపై నిందితుడు దాడి చేయడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. అప్పటి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రితో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. బాలుడిని గురువారం అరెస్టు చేసి జూనియర్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించారని ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేసు నమోదులో పోలీసుల నిర్లక్ష్యం లేదన్నారు. సంఘటన చెన్నేకొత్తపల్లిలో జరిగినందున అక్కడ ఫిర్యాదు చేయాలని సూచించామని, బాలిక కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లిన వెంటనే ఎస్సై సత్యనారాయణ బాలుడిపై పోక్సో కేసు నమోదు చేశారన్నారు. బుధవారం బాలిక మృతి చెందడంతో బాలుడిపై 305 ఎస్12 ఐపీసీ సెక్షన్ చేర్చామన్నారు. నిందితుడు బాలుడు కావడంతో చట్టపర నిబంధనల మేరకే పోలీసులు నడుచుకున్నట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన : మంత్రి

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలతో ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి డీడీవో కార్యాలయాలు వేదికలవుతాయని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. గురువారం పట్టణంలో నూతన భవనంలో ఏర్పాటు చేసిన డీడీవో(డివిజనల్ అభివృద్ధి అధికారి) కార్యాలయాన్ని మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలోని అన్ని కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి కోసం కార్యాలయాలు నిర్మిస్తుంటే, ఐదేళ్లకాలంలో ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను కూల్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదని విమర్శించారు. డీడీవో కార్యాలయాలు మినీ కలెక్టరేట్లుగా పనిచేస్తాయన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి జరిగిందన్నారు. 2019-24కాలంలో వైకాపా పాలనలో అభివృద్ధిశూన్యం అని గుర్తుచేశారు. డీడీవో రామకృష్ణయ్య, పీఆర్ ఈఈ మురళిమోహన్, సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటరమణ, కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టప్రకారం భూసేకరణ జరగాలి

మాట్లాడుతున్న ఓపీడీఆర్ రాష్ట్ర కార్యదర్శి రామ్‌కుమార్, తదితరులు

హిందూపురం, న్యూస్‌టుడే : పరిశ్రమల ఏర్పాటు పేరుతో రైతుల వద్ద నుంచి సేకరిస్తున్న భూములు చట్టబద్ధమైన పద్ధతిలోనే జరగాలని ఓపీడీఆర్ రాష్ట్ర కార్యదర్శి రామ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు పేరుతో హిందూపురం గ్రామీణ మండలం చలివెందుల, రాచపల్లి, మలగూరు, నందమూరినగర్, బాలంపల్లి, చర్లోపల్లి లేపాక్షి మండలం కొండూరు, లేపాక్షి తదితర గ్రామాల్లో రైతుల వద్ద నుంచి భూములు సేకరించటానికి అధికారులు నోటీసులు జారీచేశారన్నారు. ఇక్కడ ప్రైవేట్ వ్యక్తుల జోక్యం అధికంగా ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం మేరకు భూముల సేకరణ జరగాలన్నారు. రైతుల పట్టాభూములతో సమానంగా అసైన్డ్ భూములకు మార్కెట్ ధరకు నాలుగురెట్లు అధికంగా పరిహారం అందించాలన్నారు. ఆయా గ్రామాల్లో ఎక్కువ మంది చిన్న, సన్నకారు, ఎస్సీ, వెనకబాటు వర్గానికి చెందిన రైతులే అధికంగా ఉన్నారన్నారు. వీరికి భూమి మినహా ఇతర ఏ ఆర్థిక వనరులు లేవన్నారు. రైతుల హక్కులను హరించే విధంగా భూసేకరణ చేస్తే తాము రైతులకు అండగా ఉంటూ పోరాటం చేస్తామన్నారు. ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర రైతు కూలీల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, సిద్ధారెడ్డి, జలసాధన సమితి నాయకులు గంగిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు రవికుమార్, జమీల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాబావలి, రైతులు పాల్గొన్నారు.

రైతుల కల నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే

మడకశిర, న్యూస్‌టుడే : రాష్ట్రంలోనే మారుమూలన ఉన్న మడకశిరకు కృష్ణా జలాలు అందించి రైతుల కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. మండల పరిధిలోని గొల్లపల్లి 14వ పంప్ హౌస్ వద్ద గురువారం తొలిసారిగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అమరాపురం చెరువుకు నీటిని విడుదల చేశారు. ముఖ్యమంత్రి మడకశిర పర్యటనకు వచ్చినప్పుడు హంద్రీనీవా కాలువ చివరి భాగమైన అమరాపురం చెరువుకు నీరందిస్తామని హామీ ఇచ్చారని, ఇది ఈ నెలాఖరులోపే నెరవేరబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, కన్వీనర్లు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

అమరాపురం చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తదితరులు

కాలనీవాసుల వినూత్న నిరసన

రోడ్డు తవ్వి లారీని ఆపిన కాలనీవాసులు

తనకల్లు, న్యూస్‌టుడే: అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని ఆగ్రహించిన కాలనీ వాసులు గురువారం రోడ్డు తవ్వి వాహనాల రాకపోకలను అడ్డుకొని నిరసన తెలిపారు. పరాకువాండ్లపల్లి వద్ద జాతీయ రహదారి నుంచి సంతతోపు కాలనీలోకి దాదాపు 200 మీటర్ల మేర వేసిన రోడ్డు గుంతలు పడి దారుణంగా మారింది. ఈ కాలనీ వెనుక ప్రభుత్వ చౌక ధాన్యం గోదాము ఉండడంతో నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. చిన్న వర్షం కురిసినా గుంతల రోడ్డు బురదమయంగా మారుతుంది. దీనిపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందన లేకపోవడంతో రోడ్డు తవ్వాల్సి వచ్చిందని కాలనీవాసులు వాపోయారు. సమాచారం అందుకున్న తెదేపా నాయకుడు రవి అక్కడికి చేరుకొని కాలనీ వాసులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్‌గేమ్ ఫెడరేషన్ జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు తలపడ్డారు. వీరిలో సమీరా జాస్మిన్, స్వప్న హ్యాండ్‌బాల్ జాతీయ పోటీలకు ఎంపికవగా, ఆదర్శిని స్టాండ్‌బైగా ఉన్నారు. కరాటే పోటీలకు రోషిణి అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం అభినందించారు. కార్యక్రమంలో పీడీలు శంకర్‌నాయక్, సంధ్య, యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎంఈఓలు, పీడీలు

రోడ్డు ప్రమాదంలో కార్మికుడి దుర్మరణం

నరసింహమూర్తి

పెనుకొండ, న్యూస్‌టుడే : మండలంలోని హరిపురం సమీపంలో 44వజాతీయ రహదారిపై ద్విచక్రవాహనం అదుపుతప్పి కార్మికుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కియా అనుబంధ పరిశ్రమలో హౌస్‌కీపింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న పుట్టపర్తి మండలం కొట్లపల్లి గ్రామానికి చెందిన నరసింహమూర్తి(30) బుధవారం సాయంత్రం విధులకు వెళుతూ ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం బోల్తాపడి మృతి చెందాడు. పెనుకొండ మండలంలోని గుట్టూరు గ్రామానికి చెందిన ముత్యాలమ్మతో నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఓ కుమార్తె ఉంది. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎద్దు పొడిచి వృద్ధుడి మృతి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అడపాల వీధిలో ఎద్దు పొడవడంతో నంజుండేశ్వర(73) అనే వృద్ధుడు మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. అడపాలవీధి నుంచి వైఎస్సార్ నగర్ వైపు వాకర్ సాయంతో నడుస్తున్న నంజుండేశ్వరను వీధుల్లో తిరిగే ఎద్దు బలంగా పొడవడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్పందించిన స్థానికులు ఆయనను ఆసుపత్రికి తరలించే యత్నం చేయగా, అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

లైంగిక వేధింపులు.. అధికారిపై విచారణ

పుట్టపర్తి: పౌర సరఫరాల సంస్థలో గతంలో పనిచేసిన ఉన్నతాధికారి మహిళ ఉద్యోగినితో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై గురువారం సమగ్ర విచారణ జరిగింది. బాధిత ఉద్యోగిని 4 నెలల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ప్రాథమిక విచారణ అనంతరం ఆ ఉన్నతాధికారిని బదిలీ చేసిన విషయం తెలిసిందే. సమగ్ర విచారణకు జిల్లా మహిళా అధికారుల బృందాన్ని నియమించారు. కలెక్టరేట్లోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో అధికారుల బృందం బదిలీపై నంద్యాలకు వెళ్లిన ఉన్నతాధికారితో పాటు కార్యాలయ సిబ్బందిని విచారించింది. బాధిత ఉద్యోగితో వివరాలు తెలుసుకొని ఫిర్యాదును స్వీకరించింది. సమగ్ర నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని బృందం సభ్యులు తెలిపారు.

కాలిపై కాపీరైట్..

ఎస్కేయూ, న్యూస్‌టుడే: డిగ్రీ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కి పాల్పడుతున్న 17 మంది విద్యార్థులు గురువారం డీబార్ అయ్యారు. ఎస్కేయూ పరిధిలోని డిగ్రీ 3, 5 సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. అనంతపురంలోని ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాల కేంద్రంలో ఓ విద్యార్థిని కాలిపై కాపీ రైట్ రాసుకొని రావడంతో ఇన్విజిలేటర్ గుర్తించారు. ఆ కళాశాలలో నలుగురు, గుత్తిలోని ఎంఎస్ కళాశాలలో ముగ్గురు, హిందూపురంలోని బాలయేసు కళాశాలలో ఇద్దరు, బాలాజీ విద్యామందిర్‌లో 8 మంది విద్యార్థులను పట్టుకున్నారు. వారిని డిబార్ చేసినట్లు వివరించారు.

పుట్టపర్తి పురపాలక సంఘము

"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 71/2025/E1 తేది: 04-12-2025

క్రింది తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

పనిపేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తము
DMF నిధులు	1 నెం	80.00 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 06-12-2025 ఉ|| 10-30 గం||లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 15-12-2025 సా|| 5-00 గం||లకు
బిడ్ తెరిచే తేది : 15-12-2025 సా|| 5-30 గం||లకు

తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా:- కమిషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం. 9515133115

Note: Any Addendum/ Corrigendum / Bid Clarification/ Time Extension shall be issued on the website only. No separate process Notification shall be issued.

సం/- కమిషనర్, పుట్టపర్తి మునిసిపాలిటి

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

అగళి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న మహలింగ(32) గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం, మహాలింగ వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. ఇంటి ఖర్చులకు డబ్బులు ఇవ్వకపోవడంతో, ఇంటికి సరైన సమయానికి రాకపోవడంతో భార్యాభర్తలకు మధ్య మనస్పర్థలు ఉండేవన్నారు. ఈక్రమంలో మూడేళ్ల బిడ్డను పుట్టింటిలో వదిలి భార్య శోభా బ్యాంకు కోచింగ్‌కు వెళ్లింది. భర్త ఇంట్లో ఒంటరిగా ఉండలేక జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోదరుడు శివ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో మరో నిందితుడి అరెస్టు

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలో 14 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో రెండో నిందితుడైన పెంపుడు తండ్రిని గురువారం ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. బాలిక గర్భం దాల్చడంతో ఈ ఘటన బయటపడింది. బాలిక పెంపుడు తల్లి ఫిర్యాదుతో ఆమె తమ్ముడు, భర్తపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. నిందితుల్లో ఒకరైన పెంపుడు తల్లి తమ్ముడిని 1న పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు పంపారు. రెండో నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్లు పోలీసులు వెల్లడించారు.

పాఠశాల వాహనం బోల్తా

త్రుటిలో తప్పిన ప్రమాదం

సోమందేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ఆనందపురం సెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలకు చెందిన విద్యార్థుల వాహనం గురువారం బోల్తా పడింది. బ్రహ్మసముద్రం గ్రామం నుంచి ఇక్కడి పాఠశాలకు గురువారం 20 మంది విద్యార్థులతో వాహనం బయలుదేరింది. ఆనందపురం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి అదుపుతప్పి రహదారి పక్కన బోల్తా పడింది. చుట్టుపక్కల పొలాల రైతులు, స్థానికులు, చోదకుడు కలిసి విద్యార్థులను బయటకు తీశారు. ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలు కాగా, అందరూ క్షేమంగా బయటపడ్డారని ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. ఎంఈవోలు ఆంజనేయులు నాయక్, ఆనంద్‌బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

పౌరసరఫరాల గోదాం తనిఖీ

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల కేంద్రంలోని పౌరసరఫరాశాఖ గిడ్డంగిని జిల్లా పౌర సరఫరా అధికారి వంశీకృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా శుక్రవారం నిర్వహిస్తున్న మెగా పీటీఎం నేపథ్యంలో పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిత్యావసరాలు సక్రమంగా జరిగాయా లేదా అని విచారించి దస్త్రాలు పరిశీలించారు. పాఠశాలలకు సరఫరా విషయంలో ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మండల సీఎస్‌డీటీ శ్రీధర్, సిబ్బందిని ఆదేశించారు. మరోవైపు డిసెంబరుకు సంబంధించి గోరంట్ల, చిలమత్తూరు మండలాల పరిధిలోని చౌకదుకాణాలకు సరఫరా అయిన నిత్యావసరాల విషయంపై ఆరాతీశారు. చౌకదుకాణాల్లో పంపిణీ విషయంలో ఎక్కడ ఏం తేడా వచ్చినాచర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రగతి పనులకు భూమిపూజ

సోమందేపల్లి, న్యూస్‌టుడే : స్థానిక సప్తగిరి కాలనీలో సిమెంట్ రహదారి, మురుగు కాలువ నిర్మాణ పనులకు గురువారం తెదేపా నాయకులు భూమిపూజ నిర్వహించారు కొన్నేళ్లుగా ఇక్కడ రహదారి, మురుగు సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెదేపా నాయకులు చంద్రశేఖర్ మంత్రి సవిత దృష్టికి తీసి కెళ్లడంతో ప్రస్తుతం మొత్తం రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు మండల కన్వీనర్ వెంకటేశ్, నాయకులు సిద్ధలింగప్ప, శివశంకర్, శివప్ప, రమణ, మద్దిలేటి, రమేశ్ తెలిపారు. అనంతరం వారు భూమి పూజ చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సురేశ్, మైలారప్ప, మంజునాథ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: మోపురుగుండు బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-తిమ్మన్న**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం.
-కరుణాకర్‌గౌడు, సర్పంచి, గుడిబండ

సమస్య : పీఎన్‌పాళ్యం నీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. **-చంద్రప్ప**
సమాధానం: హరితరాయబారుల ద్వారా శుభ్రపరుస్తాం? **-అమరీశ్, పంచాయతీ కార్యదర్శి, మద్దనకుంట** -న్యూస్‌టుడే, గుడిబండ

నిర్లక్ష్యపు నీడలో తటాకాలు

మడకశిర మండలం హరేసముద్రం చెరువు గట్టుపై ఏపుగా పెరిగిన తుమ్మచెట్లు

మడకశిర గ్రామీణం, గుడిబండ, అమరాపురం, న్యూస్‌టుడే : చెరువుల గట్లపై కంప చెట్లు ఏపుగా పెరిగి కట్టలు బలహీనపడుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా నీటి పారుదలశాఖ పరిధిలో 124 చెరువులున్నాయి. వీటి కింద 16,500 ఎకరాల ఆయకట్టు ఉంది. ఏళ్ల తరబడి గట్లపై ఉన్న కంపచెట్లు తొలగించకపోవడంతో ఏపుగా పెరిగి వనాలను తలపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గట్లపై పెరిగిన

గట్లపై ఏపుగా పెరిగిన కంపచెట్లు

చెట్లను తొలగించి చెరువుగట్లకు రక్షణ కల్పించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

నీరు చేరితే గండ్లు పడే అవకాశం

త్వరలో చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు నింపనుండడంతో ఆలోపే ముందు జాగ్రత్త చర్యగా చెరువు గట్లపై కంపచెట్లు తొలగించాలి. లేని పక్షంలో కంపచెట్ల వేర్లు గట్లలోకి దిగి గండ్లు పడే అవకాశముంది.

నిధులు మంజూరయ్యాయి

నియోజకవర్గ వ్యాప్తంగా 14 చెరువుల గట్లపై కంపచెట్ల తొలగింపు, చెరువుకు నీరు వచ్చే వంకల్లో పూడిక తీసేందుకు రూ.35 లక్షలు మంజూరైంది. త్వరలో పనులు చేపడతాం. **- భార్గవ్, ఇరిగేషన్ ఏఈ, మడకశిర**

క్షేత్రస్థాయి ఇదీ పరిస్థితి

- మడకశిర మండలం హరేసముద్రం పెద్ద చెరువు గట్టుపై హరేసముద్రం నుంచి క్యాంపు వరకు కిలోమీటరు మేరా సీమ తుమ్మచెట్లు దట్టంగా పెరిగి వనాన్ని తలపిస్తున్నాయి. చెరువు మరువ రాళ్లు ఇప్పటికే కోతకు గురయ్యాయి. మరువ కాలువలో కంపచెట్లు విపరీతంగా పెరిగాయి. కల్లుమర్రి చెరువు గట్టుపై కంపచెట్లు అధికంగా ఉన్నాయి.
- గుడిబండ మండలం మోరుబాగల్, గుడిబండ, ముతుకూరు, మేకలగట్ట, చిగతుర్పి, తాళికెర చెరువుల్లోనూ గట్లపై కంప చెట్లు పెద్ద వృక్షాలను తలపిస్తున్నాయి.
- అమరాపురం మండలం కె.శివరం, తమ్మడేపల్లి, హేమావతి, నిద్రగట్ట, హలుకూరు, గౌడనకుంట చెరువు గట్లపైనా ఇదే పరిస్థితి ఉంది.
- కె.శివరం, గౌడనకుంట చెరువు గట్లపై విపరీతంగా తుమ్మ చెట్లు పెరిగాయి.

నేత్రపర్వంగా లక్ష దీపోత్సవం

దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని హేమావతి సిద్ధేశ్వర స్వామి ఆలయంలో గురువారం లక్ష దీపోత్సవం, పూల రథోత్సవం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కార్తిక మార్గశిర మాసం పూజ కార్యక్రమంలో భాగంగా 45రోజుల పాటు స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. గురువారం వందలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఈవో లక్ష్మీనరసింహ, ఆలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్‌లు తాగునీరు, అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణలను తొలగించాలి

పరిగి: కొడిగెనహళ్లి పంచాయతీ కాలువపల్లి శివాలయం వద్ద ఆర్అండ్‌బీ స్థలాలను ఆక్రమించి అక్రమంగా నిర్మించుకున్న దుకాణాన్ని తొలగించాలని స్థానికులు ఆర్అండ్‌బీ అధికారులకు, పరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొబ్బరి బోండాం దుకాణం అసాంఘిక కార్యకలాపాలాకు నిలయంగా మారిందని, అక్రమంగా నిర్మించుకున్న దుకాణాన్ని తొలగించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా నరసింహదాసుల ఆరాధనోత్సవం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే : సద్గురు చింతా నరసింహదాసుల 4వ ఆరాధనోత్సవాన్ని శిష్యులు గురువారం వైభవంగా నిర్వహించారు. హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో ఉన్న శ్రీరాజేశ్వరీ నగర్‌లో వారి ఆశ్రమ ఆవరణలో ఉన్న సమాధికి భక్తులు విశేష పూజలు చేశారు. -ారు.

భక్తిశ్రద్ధలతో దత్తజయంతి

పెనుకొండలో పూజలందుకున్న సాయిబాబా

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో దత్తజయంతిని పురస్కరించుకొని శిరిడి సాయిబాబా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచేపంచామృతాభిషేకాలు,ప్రత్యేక పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అఖండసాయినామ సంకీర్తన నిర్వహించారు. -న్యూస్‌టుడే బృందం

శ్రీసాయి అన్నపూర్ణేశ్వరీ భవనం ప్రారంభం

భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

పెనుకొండ, న్యూస్‌టుడే : మండలంలోని దుద్దేబండకూడలిలో 44వ జాతీయ రహదారి పక్కన వెలసిన శిరిడీ సాయిబాబా ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీసాయి అన్నపూర్ణేశ్వరీ భవనాన్ని ధర్మకర్త గుర్రప్ప ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

మెగా పీటీఎం కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్, పక్కన ఎంఈవో తదితరులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎం సమావేశానికి బీసీ సంక్షేమ, చేనేత-జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హాజరుకానున్నారు. ఈసందర్భంగా పాఠశాలలో చేపడుతున్న ఏర్పాట్లను ఆర్డీవో ఆనంద్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఇటీవల కియా అనుబంధ పరిశ్రమ ఎస్ఎల్‌ఏపీ యాజమాన్యం నిర్మించిన ఆడిటోరియంలో సమావేశ వేదికను పరిశీలించి, ఉప విద్యాధికారి జాన్‌రెడ్డప్ప,ఎంఈవోలు ఆంజనేయులు నాయక్, ఆనంద్‌బాబు, ఇన్‌ఛార్జి హెచ్ఎం రామాంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులతో అడిగి తెలుసుకొన్నారు. పాఠశాల ఆవరణ, వంట గదులను, ఆడిటోరియం తదితర వాటి పరిసరాలను పరిశీలించారు.

వానవోలు కస్తూరి రంగనాథస్వామి ఆలయానికి మహర్దశ

గోరంట్ల, న్యూస్‌టుడే : గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామంలో వెలసిన పురాతన కస్తూరి రంగనాథస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. గ్రామస్థులు సమష్టిగా ఆలయ పునః నిర్మాణానికి మూడేళ్లకు పైగా ఎంతగానో కృషిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో స్థానిక మంత్రి సవితను కలిసి పలుమార్లు విన్నవించారు. మంత్రి చొరవతో ప్రస్తుతం ఆలయ జీర్ణోద్ధరణ, పునః నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి ప్రజల భాగస్వామ్యంతో రూ.1.90 కోట్లు మంజూరు చేస్తూ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు దేవాదాయ శాఖ నుంచి బుధవారం లేఖ అందింది. ఇందులో ప్రజల వాటా రూ.38 లక్షలు కాగా, ప్రభుత్వం నుంచి రూ.1.52 కోట్లు మంజూరు చేశారు.

◆ సుమారు 38 ఎకరాల మాన్యం ఉన్నప్పటికీ ధూపదీప నైవేద్యాలు లేని పరిస్థితి కొనసాగింది. ఆలయ స్థితిపై 'ఈనాడు'లో పలు కథనాలు వచ్చాయి. ఆలయ పరిస్థితి దిగజారిపోతుండడంతో గ్రామస్థులు చూడలేక మూడేళ్లపాటు పట్టువదలకుండా కృషిచేశారు. పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది దాతలు స్పందించి విరివిగా విరాళాలు అందించారు. ఇప్పటి వరకు రూ.50లక్షల వరకు విరాళాల రూపంలో సేకరించినట్లు గ్రామ యువకులు చెబుతున్నారు. ఆమొత్తాన్ని బ్యాంక్‌లో నిల్వ చేశామని దేవాదాయశాఖ నిబంధనల మేరకు తాము చెల్లించాల్సిన రూ.38లక్షలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని 'న్యూస్‌టుడే'కు వివరించారు. తదుపరి ప్రక్రియ కోసం అధికారులను సంప్రదించి ముందుకెళ్తామని పేర్కొన్నారు.

కస్తూరి రంగనాథస్వామి ఆలయం

'కూటమి ప్రభుత్వం పన్నులు పెంచలేదు'

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి పన్నులు పెంచలేదని, ఆస్తి పన్ను పెంచారంటూ వస్తున్న అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం కౌంటర్‌ను మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. నిర్దేశిత పన్ను కన్నా తక్కువ పన్ను చెల్లిస్తున్న గృహాలను జీఐఎస్ సర్వే ద్వారా గుర్తించామని, వాటికి మాత్రమే పన్ను పెంపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వివరించారు. చెల్లించాల్సిన పన్ను కన్నా ఎక్కువగా పెరిగిందని ఎవరైనా భావిస్తే కార్యాలయానికి వచ్చి కౌంటర్‌లో సంప్రదిస్తే అన్ని వివరాలు తెలియజేస్తారన్నారు. వారం రోజుల పాటు కౌంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. మున్సిపల్ రెవెన్యూ అధికారులు, కౌన్సిలర్ ఎన్ఆర్ రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

పెనుకొండ, న్యూస్‌టుడే : విశాఖలో సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు, కార్మికులు పాల్గొని సహాయసహకారాలందించి జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పౌరసరఫరాల గిడ్డంగి ఆవరణలో కార్మికులు, నాయకులతో కలిసి మహాసభల గోడపత్రాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, మండల కార్యదర్శి బాబావలీ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు హరి, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ప్రదర్శిస్తున్న సీఐటీయూ నాయకులు తదితరులు

ఘనంగా ఘంటసాల జయంతి

ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న అభిమానులు

హిందూపురం, న్యూస్‌టుడే: ప్రముఖ గాయకుడు, దివంగత ఘంటసాల జయంతిని గురువారం పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. ఇందిరా పార్కులోని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయన పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కళామందిర్ కమిటీ గౌరవాధ్యక్షుడు నంబూరిశంకర్, ఉపాధ్యక్షుడు సతీశ్ కుమార్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ అంజినేయులు, కోశాధికారి సూర్యప్రసాద్, అభిమానులు ఉదయ్‌కుమార్, రామ్మూర్తి, నాగభూషణం, ఆలప్ప, నారాయణ, పెన్నయ్య పాల్గొన్నారు.

అందరిపై మణికంఠుడి దీవెనలు

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే : మణికంఠుడి దీవెనలు అందరిపై ఉంటాయని మున్సిపల్ ఛైర్మన్, అన్నదాన కమిటీ అధ్యక్షుడు డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో గురువారం స్వామికి 18మెట్ల పూజ, నామసంకీర్తనలు ఆలపించారు. అనంతరం 700 మంది మాలధారణ భక్తులకు అన్నదానం చేశారు. పేటవెంకటరమణ స్వామి ఆలయ ఛైర్మన్ నవీన్‌చంద్ర అన్నదానానికి రూ.15వేలు విరాళం అందించారు. ఆలయ నిర్వాహకులు దాతను శాలువాతో ఘనంగా సన్మానించారు.

పురంలో బాలయ్య అభిమానుల సందడి

కేకు కోసి సంబరాలు జరుపుకొంటున్న అభిమానులు

హిందూపురం, న్యూస్‌టుడే : ప్రముఖ నటుడు, స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన అఖండ-2 చిత్రం శుక్రవారం విడుదల సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో తెదేపా నాయకులు, ఎన్‌బీకే అభిమానులు రాత్రి సంబరాలు జరుపుకొన్నారు. అఖండ-2 పోస్టర్‌కు క్షీరాభిషేకం చేసి కేకు కోసి పంచారు. ఎమ్మెల్యే కార్యదర్శులు వీరయ్య.బాలాజీ, మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ షఫీవుల్లా, మైనార్టీ నాయకులు బాబాఫక్రుద్దీన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, పార్టీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్, ఎన్‌బీకే అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా జిల్లడగుంట ఆంజనేయుడి బ్రహ్మరథోత్సవం

రథోత్సవంలో భక్తులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : భక్తరపల్లి లక్ష్మీ నరసింహస్వామి, జిల్లడగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆంజనేయ స్వామి బ్రహ్మరథోత్సవం వైభవంగా జరిగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పూలతో విశేషంగా అలంకరించారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి ఉత్సవ రథానికి కొబ్బరికాయ కొట్టి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగి ప్రారంభించారు.

ప్రతిపాదనలు సిద్ధం చేయండి

మడకశిర, న్యూస్‌టుడే : ప్రభుత్వం విడుదల చేసిన పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ ఉత్తర్వులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5 మండలాల ఎంపీడీఓలు, ఈఓఆర్‌డీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 351 గ్రామాలకు ప్రస్తుతం 66 పంచాయతీలు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వల్ల ప్రజలు పంచాయతీ కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల నైసర్గిక స్వరూపానికి అనుగుణంగా పంచాయతీల పునర్వ్యవస్థీకరణ చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

రొళ్ల, న్యూస్‌టుడే : వంద రోజులు ప్రణాళిక పాటించి పది, ఇంటర్ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని సమగ్ర శిక్ష జీసీడీవో అనిత పేర్కొన్నారు. మండలంలోని ఆవినకుంట వద్ద ఉన్న కేజీబీవి కళాశాలను పరిశీలించి మాట్లాడారు. మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం సందర్భంగా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

చదువుల గుడి.. సౌకర్యాలు కొరవడి!

☛ తాగునీటికి అగచాట్లు
☛ నేడు మంత్రి సవిత రాక

సోమందేపల్లి, న్యూస్‌టుడే : సోమందేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు కడుపునిండా భోజనం చేయాలన్నా పిల్లలు ఆలోచించాల్సిన పరిస్థితి. ఇక్కడ తాగునీటి వసతి లేకపోవడంతో పిల్లలు అల్లాడుతున్నారు. సకాలంలో కాలకృత్యాలు తీర్చుకొనేందుకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక కొన్నేళ్లుగా బాలికలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక్కడి పాఠశాలలో విద్యార్థినులతోపాటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకొనే నాథుడే కరవయ్యారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడు కింద మొదటి, రెండు విడుతలుగా సుమారు రూ.3 కోట్లతో 14 తరగతి గదుల నిర్మాణంతో పాటు విద్యార్థుల కోసం అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్యం పెట్టుకున్నా గుత్తేదారు అరకొరగా పనులు చేసి పట్టించుకోలేదు. నిధుల కొరతే కారణమని చెబుతున్నారు. 929 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల పరిస్థితి దారుణంగా ఉంది. పాఠశాలకు పూర్తి స్థాయిలో ప్రహరీ లేక రాత్రిళ్లు, సెలవు రోజుల్లో ఆవరణలోకి అల్లరిమూకలు చొరబడి పరిసరాలను కలుషితం చేస్తున్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశానికి హాజరవుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తమ కష్టాలను గుర్తించి, పరిష్కారానికి కృషి చేస్తారని పలువురు విద్యార్థినులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తి పనులతో బాలికల మూత్రశాలలు, మరుగుదొడ్లు

తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిశీలన

రికార్డులను పరిశీలిస్తున్న జేసీ మంత్రి మౌర్యభరద్వాజ్

పరిగి, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్యభరద్వాజ్ గురువారం పరిగి రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కార్యాలయంలో జగన్న లే అవుట్లలో ఖాళీగా ఉన్న స్థలాల గురించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను స్వయంగా పరిశీలించారు. మండలంలో చేపడుతున్న భూ రీసర్వే వివరాలను తహసీల్దార్ హసీనాసుల్తానాను అడిగి తెలుసుకున్నారు.

సామాన్యులకు మెరుగైన సేవలు

లేపాక్షి, న్యూస్‌టుడే : సచివాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే సామాన్యులతో మర్యాదగా మాట్లాడుతూ వారికి మెరుగైన సేవలందించాలని జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన లేపాక్షి-1, 2 సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నూతనంగా డివిజన్ స్థాయిలో ప్రారంభించిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయం కార్యక్రమాన్ని వర్చువల్‌లో వీక్షించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, తదితరులు ఉన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభ

అగళి, న్యూస్‌టుడే : మండలంలోని ఇనగలూరు, హళ్లికెర గ్రామ సచివాలయం వద్ద గురువారం సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచి మంజుల నటరాజు, ముద్దరాజు అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభలో డీఆర్పీలు హనుమంతరాయ, రాజేశ్, మురళి పాల్గొని మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో జరిగిన పనుల వివరాలను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో టీఏ దేవగిరి, ఈసీ ఈరన్న, శ్రీధర్, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూతప్ప ఉత్సవాలకు బందోబస్తు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లడగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగే భూతప్పల ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు 200 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాకపోకలకు తప్పని తిప్పలు

రొద్దం పంచాయతీ పరిధిలోని పాతర్లపల్లి నుంచి గొబ్బరంపల్లికి వెళ్లే మట్టి రోడ్డులో సరైన రోడ్డు నిర్మాణం లేక గుంతలతో దారుణంగా ఉంది. దారిలో మధ్యలో చెరువు వంక నీటిలో రాపోకలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు స్థానికులు వాపోతున్నారు. ఈదారిలో పాతర్లపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, పాత గొబ్బరంపల్లి, కొత్త గొబ్బరంపల్లి గ్రామాల ప్రజలు దాదాపు వందల మంది రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి పైగ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని పలువురు కోరుతున్నారు. మండల ఇంజినీరు వెంకటనారాయణను వివరణ అడగగా ప్రతిపాదనలు పంపించామన్నారు. **-న్యూస్‌టుడే, రొద్దం**

ట్యాంకులో నీరు నింపండి

ఆర్. అనంతపురంలో తాగునీటి ట్యాంకుకు నీరు నింపకపోవడంతో నిరుపయోగంగా మారింది. విద్యుత్తు ఉన్న సమయంలో మాత్రమే కుళాయిల ద్వారా నీరు వస్తోందని, మిగతా సమయాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తోందని కాలనీ ప్రజలు వాపోతున్నారు. ట్యాంకుకు నీరు నింపి సరఫరా చేయాలని కోరుతున్నారు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ట్యాంకుకు నీరు నింపి సరఫరా చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం**

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని బుళ్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో 10వ తరగతి సి.హేమశ్రీ ప్రథమ, ఎస్.నవ్య ద్వితీయ, ఎస్.అజిత్ తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, పాఠశాల కమిటీ ఛైర్మన్ కిష్టప్ప, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మహేశ్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, ఉపాధ్యాయులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని దీప్తి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8వ తరగతి చదువుతున్న కె.మోక్షిత ప్రథమ, 9వ తరగతికి చెందిన పి.కృష్ణ ద్వితీయ, 9వ తరగతి చదువుతున్న కౌశిక్‌రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ అబ్రహంకుట్టి యాంకల్, వైస్ ప్రిన్సిపల్ లూసీఅబ్రహం, ప్రధానోపాధ్యాయులు షాజీ ఇమాన్యుయల్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దీపుఅబ్రహం, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

హిందూపురం : దీప్తి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో విజేతలతో ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు

(c) eenadu

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ఉపన్యసించారు.. బహుమతులు పట్టారు

విజేతలతో ప్రిన్సిపల్, సిబ్బంది

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎరుకలవాండ్లపల్లిలోని హరీష్ పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరిలో చక్కగా మాట్లాడిన వై.హారిక, బి.మనోజ్ కుమార్, టి.నీలకంఠేశ్వర వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. ప్రిన్సిపల్ ఎమ్మెస్ కిరణ్, ఉపాధ్యాయ సిబ్బంది ప్రకాశం, ఆశా బేగం, రంగనాయకమ్మ విద్యార్థులను అభినందించారు.

కనులపండువగా చౌడేశ్వరీదేవి పల్లకీసేవ

విశేషాలంకారంలో అమ్మవారు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీనగర్‌లో వెలసిన చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో గురువారం పల్లకీ సేవ కనులపండువగా జరిగింది. అర్చకుడు విజయకుమారశర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పల్లకీలో అమ్మవారిని ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. ఉభయదాతలుగా ఆలయ కమిటీ ఛైర్మన్ అన్నం మల్లికార్జున, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ కమిటీ సభ్యులు నరసింహులు, మోహన, గజేంద్ర, ఈశ్వరయ్య, బాలరాజు, రామచంద్ర తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శిర్డీసాయి భజన మందిరానికి రూ.లక్ష విరాళం

బత్తలపల్లిలో నిర్మించనున్న శిర్డీసాయి భజన మందిరానికి రిటైర్డ్ వైద్యుడు శ్రీనివాసులు రూ.లక్ష విరాళాన్ని ఆ ట్రస్ట్ సభ్యులకు గురువారం అందజేశారు. గతంలో ఆయన బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడిగా పనిచేశారు. ఇక్కడ సాయి భజన మందిరం ఏర్పాటు చేస్తున్నారని తెలిసి రూ.లక్ష విలువైన చెక్కు విరాళంగా ఇచ్చారు. ట్రస్ట్ సభ్యులు జక్కంపూడి సత్యనారాయణ, మదనపు కొండన్న, మురళి తదితరులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.–న్యూస్‌టుడే, బత్తలపల్లి

వరికి తెగులు...రైతన్న దిగులు

తుపాను ప్రభావంతో నష్టాలు

అగ్గితెగులుతో ఎండిన పంట

మాచిరెడ్డిపల్లి వద్ద తెగులు సోకి ఎండిన వరిపంట

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి డివిజన్‌లో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంటకు తెగుళ్లు సోకడంతో పాటు తుపాను ప్రభావంతో పడుతున్న వర్షాలు రైతన్నలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో మే నుంచి జులై వరకు సకాలంలో వానలు పడకపోవడంతో వర్షాధార వేరుసెనగ, కంది, సజ్జ తదితర పంటలను కర్షకులు సాగు చేయలేదు. ఈ నేపథ్యంలో కొంతమంది రైతులు చెరువులు, బోరుబావుల ఆధారంగా డివిజన్‌లో 5,735 ఎకరాల్లో వరి పంట వేశారు. ఎకరానికి రూ.35వేల నుంచి రూ.40వేలు వెచ్చించారు. మొదట్లో పంట ఆశాజనకంగా కనిపించినా.. పొట్ట, వెన్నుదశల్లో తెగుళ్లు సోకాయి. వీటి నివారణకు పురుగు మందుల పిచికారికి అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. మరోవైపు వరుస తుపానులతో తెగుళ్ల బారిన పడిన పంట మరింత దెబ్బతింది. పట్నం, మాచిరెడ్డిపల్లి, నడింపల్లి ప్రాంతాల్లో అగ్గితెగులు సోకడంతో పూర్తిగా ఎండిపోయింది. కనీసం గ్రాసమైనా దక్కుతుందన్న ఆశతో కొందరు రైతులు పంటను కోశారు. మరికొందరు కోతకు ఖర్చు వృథా ఎందుకని పొలంలోనే వదిలేశారు. ఖరీఫ్ వరి పంట 2735 ఎకరాల్లో కోతలు పూర్తయినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. మరో 3వేల ఎకరాల పంట కోయాల్సి ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పంట నేలకొరిగి మొలకలు వస్తున్నాయని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

డీడీఓ కార్యాలయాలు ప్రారంభం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీఓ) కార్యాలయాన్ని గురువారం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్ విధానంలో విజయవాడ నుంచి ప్రారంభించారు. ఈ కార్యాలయాన్ని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీడీఓ వెంకటరత్నానికి డివిజన్ పరిధిలోని అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ, డీఎస్పీ శివనారాయణ స్వామి, ఎంపీడీఓ శకుంతల, ఎంపీడీఓ గుర్రప్ప, పురపాలక ఛైర్‌పర్సన్ దిల్షాద్ ఉన్నీసా, పురపాలక కమిషనర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులో కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి(డీడీఓ) కార్యాలయాన్ని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు, డివిజన్‌లోని అన్ని మండలాల ఎంపీడీఓలు కలిసి ప్రారంభించారు. దీన్ని సెరికల్చర్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేశారు.

అరటి రైతుల రుణాలు రద్దు చేయండి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: తమకు దీర్ఘకాలిక రుణాల నుంచి విముక్తి కల్పించాలంటూ అరటి రైతులు తహసీల్దారు బాబురావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకులో 2016లో 70 మంది రైతులు అరటి సాగుకు రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. ఏటాదిపాటు వర్షం కురవకపోవడంతో, తీవ్ర కరవుతో అప్పు, వడ్డీ చెల్లించలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో మండలాన్ని కరవు మండలంగా ప్రకటించి ఆదుకోవాలని కోరారు. బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేయడం తగదన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి రాజారెడ్డి, రుణ గ్రహీత రైతులు పాల్గొన్నారు.

రమణాశ్రమంలో కృతికా దీపోత్సవం

రమణ మహర్షి ఆశ్రమంలో దీపం వెలిగిస్తున్న చిప్పల వెంకప్ప

ప్రత్యేకాలంకారంలో దత్తాత్రేయుడు

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలోని రమణ మహర్షి ఆశ్రమంలో గురువారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు చిప్పల వెంకప్ప కృతికా దీపాన్ని వెలిగించారు. దాని దర్శనానికి భక్తులు తరలివచ్చారు. 11 రోజుల పాటు దీపం నిర్విరామంగా వెలుగుతుందని చిప్పల వెంకప్ప తెలిపారు. ఈ సందర్భంగా అరుణాచల శివ నామస్మరణతో ఆశ్రమం మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి: పట్టణంలోని కొత్తపేట లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో దత్తాత్రేయ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు.

వైవిధ్య పంటలకు ప్రోత్సాహం

ధనధాన్య కృషి యోజన దోహదం

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, అధికారులు

పుట్టపర్తి: వైవిధ్య పంటలు, నీటిపారుదల, కొత అనంతరం మౌలిక వసతుల కల్పనకు ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన దోహదపడుతుందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. గురువారం దిల్లీలోని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పీఎండీడీకేవై అమలుపై అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, కలెక్టర్లతో ఆ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా దిశానిర్దేశనం చేశారు. అనంతరం కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. జిల్లాలో వర్షాధార వ్యవసాయం ఎక్కువగా ఉందని, కంది, వేరుసెనగ, సెనగ, మొక్కజొన్న, పత్తి, చిరు ధాన్యాలు, ఉద్యానవన పంటలు ఎక్కువగా సాగవుతాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా జీడీపీ, ఉత్పాదకత పెంపు, స్థిరమైన వైవిధ్య పంటల ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్ కల్పించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రామునాయక్, చంద్రశేఖర్, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు నరసయ్య, విజయేంద్రప్రసాద్, సెరికల్చర్ అధికారిణి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అవగాహన పెంచడానికి కృషి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం నుంచి ప్రజా సానుకూల అవగాహన, అంటు వ్యాధులు, ఆరోగ్యం, ధాన్యం కొనుగోలు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశానిర్దేశనం చేశారు. అనంతరం కలెక్టర్ శ్యాంప్రసాద్ జేసీ మౌర్యభరద్వాజ్‌తో కలిసి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఉద్యోగ భద్రతకు సీఆర్‌ఎంటీల డిమాండ్

తలుపుల, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు తీర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ తలుపుల సీఆర్‌ఎంటీలు గురువారం ఎంఈవోలు వెంకటరాముడు, విజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. రాష్ట్ర సీఆర్‌ఎంటీ యునైటెడ్ ఫోరమ్ పిలుపుతో 8న కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇస్తామని, 22న విజయవాడలో ధర్నా చేస్తామన్నారు. బీ క్లస్టర్ విధానం రద్దు, ఎంటీఎస్, వేతనాల పెంపు చేయాలన్నారు. బీఈడీ, టెట్ అర్హతలతో సీఆర్‌ఎంటీలుగా పనిచేస్తున్న తమకు డీఎస్సీలో వెయిటేజ్ కల్పించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, విధి నిర్వహణలో చనిపోతే కారుణ్య నియామకాలు చేపట్టాలని, రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీఆర్‌ఎంటీలు రవీంద్రనాయక్, నీలాకుమార్, శంకర్‌నారాయణరెడ్డి తదితరులున్నారు.

కదిరి, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా సీఆర్‌ఎంటీలు తమ డిమాండ్లు తీర్చాలంటూ ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమకు 14 ఏళ్లుగా వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. పాఠశాల సహాయకుల అర్హతతో పనిచేస్తున్న తమకు బేసిక్ వేతనం రూ.44570 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు మహేష్, మనోహర్, రాము, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పీఎం కౌశల్ వికాస్ యోజన, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్‌హబ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సురేష్‌బాబు తెలిపారు. ఆయన గురువారం ఇక్కడ మాట్లాడుతూ అప్లికేషన్ డెవలపర్ కోర్సును 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 16వ తేదీలోపు ఫోన్ నంబరు 9182288465ను సంప్రదించాలని కోరారు.

సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలో గురువారం సీఐటీయూ మండల కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా సీఐటీయూ శ్రామిక మహిళా కార్యదర్శి దిల్షాద్, సీపీఎం మండల కార్యదర్శి పెద్దన్న ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండల కొత్త కన్వీనర్‌గా షేక్ బాబ్జాన్, కోకన్వీనర్లుగా శ్రీరామ్‌రెడ్డి, టైలర్ ముస్తఫా, కోశాధికారిగా రహీం, కార్యవర్గ సభ్యులుగా సూర్యనారాయణ, జయలక్ష్మి, షేక్ నౌషాద్, మహబూబ్ బాషా, సావిత్రి, ఓబులేసు, రజియా, పక్కీరప్ప, ముస్తఫా, శ్రీహరి, రఫీ తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా 21న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని, పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేయాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ ఫైరోజాబేగం సూచించారు. ఆమె గురువారం ఇక్కడి సాయి ఆరామంలో వైద్యాధికారులు, పర్యవేక్షకులకు ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించి పలు సూచనలు చేశారు. 0-5 ఏళ్ల పిల్లలందరికీ రెండు చుక్కలు వేయాలన్నారు. తొలిరోజే వంద శాతం లక్ష్యాన్ని అందుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లా ఉప వైద్యాధికారి సునీల్‌కుమార్, ఇమ్యునైజేషన్ అధికారి సురేష్, డీపీఎంఓ నాగేంద్రనాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడమే ధ్యేయంగా అందరూ కృషి చేయాలని ఏఐసీసీ పరిశీలకుడు అజయ్‌సింగ్ అన్నారు. ఆయన గురువారం ఇక్కడ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సంఘటన్ శ్రీజన్ అభియాన్‌లో పాల్గొని మాట్లాడారు. మోదీ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుండా మోసం చేశారని, రాష్ట్రంలోని గత, ప్రస్తుత ప్రభుత్వాలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఓట్లు రాబట్టుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా శ్రీజన్ అభియాన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ పరిశీలకుడు తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, పీసీసీ ఉపాధ్యక్షుడు కోటా సత్యం, కదిరి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త షాన్‌వాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలపై సత్వరమే స్పందించండి

తాడిమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో వెంకటరంగారావు పలు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భువనేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీ, సర్పంచులు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో నిడిగల్లు గ్రామ సర్పంచి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో వర్షం నీరు నిల్వ ఉండటం వల్ల రాకపోకలు సాగించడానికి గ్రామస్థులతో పాటు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. **- సుబ్రమణ్యం, స్థానికుడు.**

సమాధానం: ప్రధాన రహదారిలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. **- జయచంద్ర, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మండలంలోని మామిళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగు నీటి ట్యాంకులో నీరు నిల్వ ఉండటం లేదు. **- రాము, స్థానికుడు.**

సమాధానం: తాగు నీటి ట్యాంకును మరమ్మతు చేపడతాం. **- అరుణ్, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, కనగానపల్లి

అగ్నిప్రమాదాలతో జాగ్రత్త

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవాలంటూ సమయస్ఫూర్తి ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి ముస్తఫా సూచించారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పోతుకుంట గ్రామంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం అగ్నిప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో ఆ శాఖ అధికారులతో కలిసి మాక్‌డ్రిల్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి మల్లికార్జున, జిల్లా కోఆర్డినేటర్ నాగేందర్, ప్రభుత్వ వైద్యురాలు పుష్పలత, ఫైర్‌మెన్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

రేషన్ సరకుల పంపిణీపై ఆరా

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: పేదలకు నిత్యావసర సరకులు అందించే చౌక దుకాణాలను తహసీల్దారు దేవేంద్ర నాయక్ గురువారం తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని దుకాణం నంబర్ 2ను పరిశీలించారు. తూకాలలో తేడాలు వస్తే తమ దృష్టికి తేవాలని కార్డుదారులను కోరారు. నిత్యావసర సరకులను ప్రజలకు సక్రమంగా అందించాలని డీలర్‌లకు సూచించారు. ఫిర్యాదులొస్తే చట్టపర చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ముదిగుబ్బ: రైతులకు విక్రయించే ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తప్పవని ధర్మవరం ఏడీఏ లక్ష్మానాయక్ దుకాణదారులను హెచ్చరించారు. ఆయన గురువారం ముదిగుబ్బలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు ముస్తఫా, రవీంద్రతో కలిసి తనిఖీలు చేశారు. సరకుల నిల్వలో తేడాలు, సక్రమంగా రికార్డులు లేని రూ.34లక్షలు విలువచేసే ఎరువుల విక్రయాలను నిలిపివేశారు.

భూ సర్వేకు రైతులు సహకరించాలి

కనగానపల్లి, న్యూస్‌టుడే: భూ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ ప్రసాద్ రైతులను కోరారు. గురువారం మండలంలోని పర్వత దేవరపల్లిలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముక్తాపురం రెవెన్యూ పరిధిలో నెల కిందట భూ సర్వేను చేపట్టామన్నారు. ముక్తాపురం, మామిళ్లపల్లిలో ఇప్పటికే 90 శాతం వరకు పొలాల్లో రైతులతో కలిసి సర్వే నిర్వహించి భూమి హద్దులను గుర్తించి రైతుల నుంచి వివరాలను సేకరించామన్నారు. ఒక్క పర్వత దేవరపల్లిలో మాత్రం సర్వే చేయించుకోవడానికి రైతులు ముందుకు రావడం లేదన్నారు.

ఏమారితే.. గుచ్చుకుంటాయ్

పట్టణంలోని శాంతినగర్‌లోని రోడ్డుపై రక్షణ దిమ్మె విరిగి ఇనుప చువ్వలు బయటకు పొడుచుకొచ్చి ప్రమాదకరంగా మారాయి. వాహన చోదకులకు దగ్గరకు వచ్చేవరకు చువ్వలు కనిపించే పరిస్థితి లేదు. పలుమార్లు ద్విచక్ర వాహనచోదకులు చువ్వలను ఢీకొని గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలో స్థానికులు దిమ్మె వద్ద హెచ్చరికగా కర్రనాటి ప్లాస్టిక్ సంచి ఏర్పాటు చేశారు. ఇకనైనా పురపాలిక అధికారులు స్పందించి కొత్త దిమ్మె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ధర్మవరం

తాగునీటి ట్యాంక్‌ను అల్లుకున్న నిర్లక్ష్యం

మండలంలోని రెక్కమాను గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన సోలార్ తాగు నీటి ట్యాంక్ అధికారుల నిర్లక్ష్యానికి గురైంది. దాని చుట్టూ తీగలు అల్లుకోవడంతో అపరిశుభ్రంగా మారింది. కమ్మీలు తుప్పు పట్టే ప్రమాదం నెలకొంది. తాగునీటిని పట్టుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ అధికారులతో మాట్లాడి శుభ్రం చేయిస్తామన్నారు. –న్యూస్‌టుడే, గాండ్లపెంట

నీరున్నా.. వంతెన కింద వెళ్లాలంతే.

పట్టణంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి గాంధీనగర్ రైల్వే కింది వంతెన మార్గంలో భారీగా వాన నీరు చేరింది. రైల్వేస్టేషన్, శాంతినగర్, గూడ్స్‌షెడ్ కొట్టాల ప్రాంతాలకు ఈ మార్గం గుండానే రాకపోకలు సాగాలి. నిల్వ నీటిలోనే ద్విచక్ర వాహనచోదకులు, పాదచారులు ఇక్కట్లు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఇకనైనా రైల్వే అధికారులు స్పందించి వంతెన కింద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ధర్మవరం

డిప్యూటీ ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఎన్పీకుంట మండల డిప్యూటీ ఎంపీడీఓగా దేవదర్శన్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదోన్నతిపై వైఎస్సార్ కడప జిల్లా సీకేదిన్నె మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయనకు మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మేమింతే.. మారమంతే!

ప్రయాణికులను తరలించాల్సిన ఆటోపైన చోదకులు ప్రమాదకరంగా రేకులు, ఇనుప కడ్డీలు వేసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. రద్దీగా ఉండే కదిరి పట్టణంలో నిత్యం ఇలాంటి దృశ్యాలే కనిపిస్తాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ఆటోలో ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ఇది తెలిసినా ఆటో చోదకులు మేమింతే.. మారమంతే అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. రవాణా అధికారులు, పోలీసులు స్పందించి వీరికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కదిరి పట్టణం

ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చర్యలే

రోడ్డు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడపడం, రహదారుల పక్కన ఇష్టానుసారంగా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టపర చర్యలు తప్పవని కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి హెచ్చరించారు. ఆయన గురువారం ఫుట్ పెట్రోలింగ్‌లో భాగంగా ప్రధాన కూడళ్లలో వాహనచోదకులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట పట్టణ సీఐ నారాయణరెడ్డి, ఎస్సైలు బాబ్జాన్, సిబ్బంది పాల్గొన్నారు.–న్యూస్‌టుడే, కదిరి పట్టణం

ద్విచక్రవాహనాలు ఢీ..ఇద్దరికి గాయాలు

తనకల్లు, న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తనకల్లు సమీపంలో గురువారం జరిగింది. అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన నందగోవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కర్ణాటకలోని ముళబాగిల్‌కు బయలుదేరారు. తనకల్లు చేరుతుండగా, మున్నీ అనే మహిళ తన కొడుకుతో ద్విచక్రవాహనంపై వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం నందగోవర్ధన్‌రెడ్డిని మెరుగైన వైద్యం కోసం వందేమాతరం ఉచిత అంబులెన్స్‌లో కదిరి ఆసుపత్రికి అక్కడి నుంచి అనంతపురం తరలించారు.

బంగారు గొలుసు చోరీ

అమడగూరు (ఓబుళదేవరచెరువు): అమడగూరు మండలం మహమ్మదాబాద్‌లో ఓ వృద్ధురాలి మెడలో నుంచి చోరీలు బంగారు గొలుసు లాక్కెళ్లారు. బాధితురాలు తెలిపిన మేరకు.. గురువారం వృద్ధురాలు గ్రామంలోని హోటల్‌కు వెళ్లి టిఫిన్ కట్టించుకొని ఇంటికి బయలుదేరారు. అదే సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు ఆమె వద్దకు వచ్చి మాటల్లో పెట్టారు. కొన్ని నిమిషాలకు ఆమె మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

(c) eenadu

యువనేతకు ఘన స్వాగతం

యువనేత నారా లోకేశ్‌కు సిక్కోలు వాసులు ఘన స్వాగతం పలికారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలంలో శుక్రవారం ఆయన పర్యటించనున్నారు. గురువారం సాయంత్రం ఎచ్చెర్ల, శ్రీకాకుళం, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల మీదుగా అక్కడికి చేరుకున్నారు. దారి పొడవునా తెదేపా శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులిచ్చారు. కొత్తూరులో జనాలకు అభివాదం చేస్తున్న లోకేశ్‌ను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, కొత్తూరు

రండి బడి పిలుస్తోంది..

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)-3.0కు సిద్ధమయ్యాయి. శుక్రవారం ఉదయం వేడుకలా నిర్వహించేందుకు విద్యాశాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం 2,612 పాఠశాలలు, 38 కళాశాలల్లో కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం రూ.52 లక్షలు నిధులు విడుదల చేసినట్లు సమగ్రశిక్షా ఏపీసీ పప్పల వేణుగోపాలరావు తెలిపారు. జి.సిగడాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు గురువారం మెగా పీటీఎం 3.0 ఆకృతిలో కూర్చొని అమ్మానాన్నలకు ఇలా ఆహ్వానం పలికారు. - న్యూస్‌టుడే, జి.సిగడాం, పొందూరు

8న అప్రెంటిస్ షిప్ మేళా

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్లలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధాన మంత్రి జాతీయ గ్రామీణ అప్రెంటిస్ షిప్ మేళా ఈ నెల 8న నిర్వహించనున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో వివిధ ట్రేడుల్లో శిక్షణ పూర్తి చేసినవారు పాల్గొనవచ్చని ప్రిన్సిపల్ ఎల్.సుధాకరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆరోజు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని సూచించారు.

10 విద్యార్థులకు.. 100 రోజుల ప్రణాళిక..!

రేపటి నుంచి అమలుకు విద్యాశాఖ కసరత్తు

- న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, ఎచ్చెర్ల

పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు కసరత్తు మొదలైంది. అందులో భాగంగా విద్యాశాఖ 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నెల 6 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో దాన్ని అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. శత శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

జిల్లాలో వివరాలిలా..

- అన్ని యాజమాన్యాల్లోని ప్రభుత్వ పాఠశాలలు: 450
- పదో తరగతి విద్యార్థులు: సుమారు 20 వేల మంది

ఏం చేస్తారంటే..

★ విద్యార్థులను గ్రేడ్‌ల వారీగా విభజిస్తారు. ఏ, బీ గ్రేడ్లవారిని షైనింగ్ స్టార్స్, సీ, డీ విద్యార్థులను రైజింగ్ స్టార్స్ పేరుతో బృందాలుగా చేసి ప్రణాళిక అమలు చేస్తారు.

★ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రోజుకో సబ్జెక్టు చొప్పున రెమిడియల్ తరగతులు నిర్వహిస్తారు.

శ్రీకాకుళంలో ప్రత్యేక తరగతిని పరిశీలిస్తున్న డీఈవో రవిబాబు

★ మధ్యాహ్నం 2.40 నుంచి 4 గంటల వరకు చదివిస్తారు. ఆ అంశాలపై సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పరీక్ష పెడతారు. వాటిలో చేసే తప్పులను వివరిస్తారు.

★ ఆదివారం, రెండో శనివారాల్లోనూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేస్తారు.

★ వెనుకబడిన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు ప్రేరణ తరగతులు నిర్వహించనున్నారు.

★ మండలస్థాయి అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు.

మార్పులకు అనుగుణంగా...

గతేడాది నుంచి సీబీఎస్ఈ పుస్తకాల ఆధారంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొత్త పాఠ్య పుస్తకాలు, మూల్యాంకన తీరును అవగతం చేసుకోవడంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి ప్రశ్నపత్రాల బ్లూప్రింట్, హిందీ పాఠ్య పుస్తకాన్ని మార్పు చేసి.. వాటిని అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. మార్పులకు అనుగుణంగా పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ఈ 100 రోజుల ప్రణాళిక దోహదపడుతుందని, పక్కాగా అమలయ్యేలా చూస్తామని డీఈవో ఎ.రవిబాబు తెలిపారు.

జిల్లాలో పదోతరగతిలో ఫలితాల వివరాలిలా...



రేవుల్లో ఇష్టారాజ్యం..!

నదీ గర్భాల్లో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

వైకాపా హయాంలో రేవుల్లో విధ్వంసం సృష్టించారు.. అనుమతుల పేరిట ఇసుకను అక్రమంగా తవ్వేసి రూ.కోట్లలో సొమ్ము చేసుకున్నారు. కూటమి సర్కారులోనూ ఇదే దందా కొనసాగుతోంది. ఇందుకు ఉదాహరణ జిల్లాలో వంశధార, నాగావళి నదుల్లో సాగుతున్న తవ్వకాలే. రాత్రి పగలు తేడా లేకుండా నదీగర్భాల్లో పొక్లెయిన్లు దించేస్తూ రణరంగం సృష్టిస్తున్నారు. ఏకంగా నదుల్లోకి రోడ్లు వేసి లారీల్లో తరలివస్తున్నారు.

- **జిల్లాలో అనుమతులున్న రేవులు:** 22
- **సెమీ మెకనైజ్డ్:** దొంపాక, భైరి, అంధవరం, పొన్నాం, మడపాం, కంబగం, నైర, ఉప్పరివాణిపేట
- **డీసిల్టేషన్:** కాఖండ్యం, నిమ్మతొర్లువాడ, దూసి, అంగూరు, రోణంకి, కలివరం, నారాయణపురం, బలద, గార, భగీరథపురం
- **కొత్తగా చేర్చినవి:** పొన్నుటూరు, తోటపాలెం, చేనులవలస, పర్లాం

నరసన్నపేట మండలం మడపాం వద్ద పొక్లెయిన్‌తో ఇసుక తవ్వకాలు

అన్నీ తప్పుడు లెక్కలే..

ఇసుక రేవుల్లో సగటున ఒక్కో రేవుకు 46,500 మెట్రిక్ టన్నుల నుంచి 1,23,900 మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే తవ్వకాలకు అనుమతులిచ్చారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే చాలా వరకు సగానికిపైనే తోడేశారు. లెక్కల్లో మాత్రం కేవలం మూడు, నాలుగువేల టన్నులే చూపుతున్నారు. అనుమతి ఉన్న రేవు నుంచి కాకుండా సమీపంలో ఉన్న స్టాక్ పాయింట్ బిల్లులు లారీ యాజమాన్యానికి జారీ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. నిత్యం 50 నుంచి 70 లారీలు రవాణా చేస్తుంటే కేవలం 10 నుంచి 15 వెళ్తున్నట్లు ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన సచివాలయ సిబ్బంది నిర్వాహకులతో చేతులు కలిపి ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు.

అధిక లోడ్‌తో రాకపోకలు..

ప్రస్తుతం ఇసుక రవాణాకు వినియోగిస్తున్న లారీలు కేవలం 20-25 టన్నుల వరకు సామర్థ్యం కలిగినవి ఉన్నాయి. ప్రతి రేవులో 30 నుంచి 40 టన్నుల వరకు అధికంగా లోడ్ చేస్తున్నారు. బిల్లుల్లో మాత్రం కేవలం 20 టన్నులే చూపుతున్నారు. ఇప్పటికే లావేరు, ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి.

చేతులెత్తేశారా..?

రేవుల్లో తప్పుడు లెక్కలు వేస్తూ ప్రకృతి వనరులను దోచేస్తూ సొమ్ము చేసుకునే వారిపై గనులు, రెవెన్యూ శాఖ అధికారులు కన్నెత్తి చూడట్లేదు. అధిక లోడ్‌తో వెళ్తున్న లారీలను రవాణాశాఖ అధికారులు పట్టించుకోవట్లేదు. నిబంధనల ప్రకారమే తవ్వకాలు జరపాలని, రేవులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని గనులశాఖ డీడీ మోహనరావు తెలిపారు.

జోష్

శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో జరుగుతున్న 'సంగ్యాన్' వేడుకలు గురువారం సందడిగా ముగిశాయి. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. - న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

నరసన్నపేట.. పదేళ్లుగా అదే పాట..!

ప్రతిపాదనలకే పరిమితమైన భూగర్భ డ్రైనేజీ నిర్మాణం

న్యూస్‌టుడే, నరసన్నపేట

నరసన్నపేట వాసులను దశాబ్ద కాలంగా ఊరిస్తున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి రాలేదు. జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన పనులు కొలిక్కిరాక ప్రజలకు అవస్థలు తప్పట్లేదు. గత ప్రభుత్వం ఈ పనులు రద్దు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారుతుందని భావించిన పట్టణవాసులకు నిరాశే మిగిలింది. ఏడాదిన్నరగా అటు అధికారులు.. ఇటు పాలకులు చర్యలు చేపట్టకపోవడం, ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉండటం గమనార్హం.

పోలాకి కూడలి వద్ద దయనీయంగా బహిరంగ కాలువ

- అప్పట్లో తెదేపా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 30 చోట్ల భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని నిర్ణయించగా.. అందులో నరసన్నపేట ఒకటి.
- 2016 జనవరిలో నరసన్నపేట, సైరిగాం పంచాయతీల్లో పనులు చేపట్టేందుకు అధికారులు రూ.9.85 కోట్లు మంజూరు చేయగా.. అందులో రూ.7 కోట్లు నరసన్నపేట మేజర్ పంచాయతీకి కేటాయించారు.
- పేటలోని పలు వీధుల్లో 72 కి.మీ. మేరకు భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల్ని అదే ఏడాది మార్చి 23న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు.
- 62 చోట్ల అవుట్ లెట్లు, 49.09 కి.మీ. మేర పైపులు అమర్చిన తర్వాత ప్రభుత్వం మారడంతో పట్టిన గ్రహణం నేటికీ వీడట్లేదు.

తప్పని అవస్థలు..

భూగర్భ డ్రైనేజీ అందుబాటులోకి రాక.. బహిరంగ కాలువలు సరిగా లేక పేట వాసులు సతమతమవుతున్నారు. వీధుల్లో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. మారుతీనగర్, శ్రీరాంనగర్, శ్రీదేవినగర్, జయలక్ష్మి నగర్ తదితర ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉంటోంది. కొన్ని చోట్ల శుద్ధి చేయకుండానే మురుగు నీటిని సమీపంలోని చెరువులు, కాలువల్లోకి మళ్లిస్తుండటంతో జలవనరులు కలుషితమవుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూగర్భ డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ సత్యంనాయుడు తెలిపారు.

ఆకలికేం తెలుసు ఒక్కసారే వడ్డిస్తారని..

ఖాళీ గిన్నెల ముందు కంచాలతో విద్యార్థులు

చదువు చెప్పడంతో పాటు కడుపునిండా తిండి పెడతారని ఎంతో మంది నిరుపేద తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ వసతి గృహాల్లో చేర్పిస్తారు. అక్కడ కూడా ఆకలి కేకలు తప్పట్లేదు. శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం బీసీ బాలుర వసతి గృహంలో గురువారం రాత్రి 'న్యూస్‌టుడే' పరిశీలనలో ఈ విషయం తేటతెల్లమైంది. హాస్టల్‌లో మొత్తం 35 మంది విద్యార్థులుండగా నలుగురు ఇంటికెళ్లారు. మిగిలిన 31 మంది కోసం అన్నం, పప్పుచారు వండారు. పిల్లలందరూ వచ్చాక ఒక్కసారి వడ్డించారు. ఆ తర్వాత ఆకలేస్తుందని చాలా మంది రెండో సారి వెళ్తే అప్పటికే గిన్నెలు ఖాళీ అయిపోవడంతో అర్ధాకలితో వెనుదిరిగారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

ప్రయాణికులకు విజ్ఞప్తి.. ఈ సేవలు మీ కోసమే..!

- న్యూస్‌టుడే, లావేరు

మీరు తరచూ జాతీయ రహదారిపై ప్రయాణిస్తుంటారా..? అప్పుడు టోల్ గేట్లను దాటే సమయంలో రుసుం చెల్లిస్తుంటారు కదా..? ఆ వసూలు చేసిన మొత్తంలోని కొంత సొమ్ముతో వాహనదారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని మీకు తెలుసా..? ఎప్పుడైనా వినియోగించుకున్నారా..? లేదంటే.. రండి.. తెలుసుకుందాం..

తక్షణ సాయానికి 1033

రోడ్డు ప్రమాదాలు, వాహనాలు బోల్తాపడటం, వివిధ కారణాలతో ఆగిపోవడం వంటివి జరిగితే 1033 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలి. ఫోన్ చేసిన వెంటనే దిల్లీలోని కేంద్ర కార్యాలయానికి సమాచారం వెళ్తుంది. అక్కడి నుంచి సమీపంలో టోల్ గేట్‌కు సమాచారం వస్తుంది. తక్షణమే సిబ్బంది వచ్చి సహాయం అందిస్తారు.

- పెట్రోల్, డీజిల్ అయిపోయినా ఈ నంబరు ద్వారా సాయం పొందొచ్చు.

జిల్లాలో వివరాలిలా...

- రోజూ వెళ్లే వాహనాలు: 45 వేలకుపైగా
- జాతీయ రహదారి పొడవు: 191 కి.మీ.
- టోల్ ప్లాజాలు: నరసన్నపేట (మడపాం), పలాస(లక్ష్మీపురం), ఇచ్ఛాపురం(కరాపాడు)

నరసన్నపేట జాతీయ రహదారి మడపాం వద్ద ఉన్న ప్రధాన టోల్‌గేట్

★ పోలీసుల సేవలకు 112ను సంప్రదించాలి.

★ టోల్ ప్లాజాల వద్ద అంబులెన్స్, క్రేన్, హైవే పెట్రోలింగ్ వాహనం అందుబాటులో ఉంటాయి.

★ వాహనాల పార్కింగ్ స్థలాలు, డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేందుకు గదులు ఉంటాయి.

★ సేవలు పొందేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ డిప్యూటీ మేనేజర్ సీహెచ్ సతీష్ తెలిపారు.

రాజ్‌మార్గ్‌తో రివార్డులు

జాతీయ రహదారుల సంస్థ పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. అవి అపరిశుభ్రంగా ఉంటే.. ఫొటో తీసి రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రివార్డులు పొందే అవకాశం కూడా ఉంది.

సకల సేవలకు ఎస్‌వోఎస్

జాతీయ రహదారిపై ప్రతి 2 నుంచి 3 కిలోమీటర్ల దూరంలో రోడ్డు పక్కన పసుపు రంగు స్తంభాల వద్ద ఎస్‌వోఎస్ పెట్టెలు ఉంటాయి. ఎలాంటి అవసరమైనా దానిపై ఉండే మీటను నొక్కితే సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని సేవలందిస్తారు.

అభివృద్ధి కేంద్రాలుగా డీడీవో కార్యాలయాలు

అభివృద్ధి కేంద్రాలుగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(డీడీవో) కార్యాలయాలు పని చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. టెక్కలిలో గురువారం డీడీవో కార్యాలయాన్ని ప్రారంభించి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో వర్చువల్‌గా మాట్లాడారు. మినీ కలెక్టరేట్లుగా భవిష్యత్తులో కీలకంగా ఈ విభాగం పని చేస్తుందని చెప్పారు. - న్యూస్‌టుడే, టెక్కలి

బిల్లుల గండం.. దారికో దండం

గ్రామాల్లో రహదారుల పరిస్థితికి అద్దం పడుతోందీ చిత్రం. లావేరు మండలం రామునిపాలెం నుంచి గోవిందపురం, ఇజ్జాడపాలెం గ్రామాలకు వెళ్లే రహదారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఇటీవల పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా తారు రోడ్డు మంజూరుకావడంతో గుత్తేదారు పనులు ప్రారంభించారు. మట్టి తవ్వేసిన తర్వాత బిల్లులు రాకపోవడంతో మధ్యలో నిలిపేశారు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు దారంతా బురదమయంగా మారింది. రాకపోకలకు వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ శ్రీరాములు తెలిపారు. - న్యూస్‌టుడే, లావేరు

7న 'నవోదయ' నమూనా పరీక్ష

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా ఈ నెల 7న జవహర్ నవోదయ విద్యాలయ నమూనా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. శ్రీకాకుళం నగరం, పాతపట్నం, పలాస, టెక్కలి, సోంపేట ప్రాంతాల్లో పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులు https//www.yvssrikakulam.liveలో వివరాలు నమోదు చేసుకుని హాల్‌టికెట్లు పొందాలని కోరింది.

కాలభైరవం భజే..

శ్రీకాకుళం నగరంలోని బలగ బాలత్రిపుర కాలభైరవాలయంలో నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపకుడు గణేష్‌స్వామి ఆధ్వర్యంలో అష్టకాలభైరవ విగ్రహాలు కొలువుతీర్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కాలభైరవాష్టక పారాయణంలో పాల్గొన్నారు. ఈనెల 12వ తేదీ వరకు మహోత్సవాలు జరగనున్నాయి. పూజల్లో పాల్గొన్న భక్తులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ధనార్జనకు ఆరాటం.. జనారోగ్యంతో చెలగాటం..!

నిబంధనలు అతిక్రమిస్తున్న పీఎంపీలు

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రోగుల అవసరం, అవగాహన లేని స్థితిని కొందరు ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్లు(పీఎంపీ) అవకాశంగా తీసుకుని తోచిన రీతిలో వైద్యం చేస్తున్నారు. త్వరగా కోలుకుంటారని మభ్యపెట్టి అధిక మోతాదు గల మందులు ఇస్తున్నారు. ఆయా ఔషధాలు వినియోగించినప్పుడు ఉపశమనం కలుగుతుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వారినే సంప్రదిస్తున్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు శస్త్రచికిత్సలు మినహా అన్ని వ్యాధులకూ చికిత్స చేసేస్తున్నారు.

చేయాల్సింది..

★ ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి. సూదిమందు ఇవ్వకూడదు.

★ జ్వరం, దగ్గు, జలుబు, ఇతర చిన్న ఇబ్బందులతో వచ్చిన రోగులకు మాత్రలు మాత్రమే ఇవ్వాలి.

★ తీవ్రత ఎక్కువగా ఉంటే వెంటనే ఆసుపత్రికి పంపాలి.

★ ప్రత్యేకంగా క్లినిక్‌లు తెరవకూడదు. ల్యాబ్‌లు, ఔషధ దుకాణాలు నిర్వహించకూడదు.

★ రక్త పరీక్షలకు సిఫార్సు చేయకూడదు.

ఇదీ పరిస్థితి..

★ ఇచ్ఛాపురం మండలంలోని ఓ గ్రామంలో వృద్ధురాలు ఇటీవల అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు స్థానిక పీఎంపీని సంప్రదించారు. మోతాదుకు మించి సూది మందు ఇవ్వడంతో ఆమె పరిస్థితి విషమంగా మారింది. హుటాహుటిన ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లడంతో వైద్యులు ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు.

- క్షేత్రస్థాయిలో పీఎంపీలు ఏ రోగానికైనా చికిత్స చేసేస్తున్నారు. సూదిమందు ఇస్తున్నారు. సెలైన్ పెట్టేస్తున్నారు. గాయాలకు కట్లు కట్టేస్తున్నారు.
- అధిక మోతాదులో యాంటీ బయాటిక్ మందులు, స్టెరాయిడ్లు ఇస్తుండటంతో జ్వరం తగ్గినా కిడ్నీ, గుండె, ఇతర అవయవాలపై ప్రభావం పడుతోంది.
- రోగికి ప్రాణాపాయ పరిస్థితి తలెత్తే వరకు కేసులు విడిచిపెట్టరు.
- అత్యవసరమైతే శ్రీకాకుళం, విశాఖపట్నం నగరల్లో వారు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న ఆసుపత్రులకు తరలిస్తున్నారు.
- చాలా మంది ప్రైవేటు ఆసుపత్రులతో ఒప్పందాలు కుదుర్చుకుని రోగుల్ని అక్కడికే తరలిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఇటీవల పీఎంపీ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశాం. సెలైన్ పెట్టడం, కుట్లు వేయడం.. ఇన్‌పేషెంటుగా చేర్చుకోకూడదని ఆదేశించాం. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం. - డా.కె.అనిత, డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం

(c) eenadu

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలల జట్లు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచులు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్‌లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో పోటీలు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్స్, గ్లోవ్స్, అబ్డమన్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).

● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు).

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, పెదపాడు విలేజ్
శ్రీకాకుళం - 532 401
వివరాలకు:
90634 38852
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో 4 రోజులుగా నిర్వహించిన సంగ్యాన్-25 గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని పేర్కొన్నారు. అకడమిక్, వెటరన్ క్విజ్, ట్రెజర్ హంట్, క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు, పతకాలు అందజేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. ఎస్.అప్పలనాయుడు, వైస్ ప్రిన్సిపల్ ప్రొ. సునీల్‌నాయక్, ఈఎన్‌టీ వైద్య విభాగాధిపతి డా. భాస్కరన్, చిన్నపిల్లల విభాగాధిపతి డా.పి.రాము, ఆర్థోపెడిక్ అసోసియేట్ ప్రొ. ఎ.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

విభాగం	బంగారు పతకం పొందిన విద్యార్థులు
పెథాలజీ	అఖిలేష్, జి.స్నేహలత, చక్కా ప్రభవ్, తన్యా సంఘువ్, గీశాల మణికంఠస్వామి, ఎస్.శర్మ
మైక్రోబయోలజీ	జె.సాయియేషారి
ఫార్మకాలజీ	చక్కా ప్రభవ్
జనరల్ సర్జరీ	కేవీఎన్ఎస్ శ్రీధర్, గురుగుబెల్లి సాయికృష్ణ,
ఆర్థోపెడిక్స్	డా.టి.అనిత
ఉత్తమ వైద్య విద్యార్థులు	కేవీఎన్ఎస్ శ్రీధర్, వై.గోపీచంద్
ఓబీ గైనిక్	కేవీఎన్ఎస్ శ్రీధర్, వై.గోపీంచద్

పతకాల ప్రదానం

సంగ్యాన్-2025లో భాగంగా 6 విభాగాల నుంచి 13 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి రవిరాజు తదితరులు వారికి పతకాలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

చక్కా ప్రభవ్‌కు రెండు బంగారు పతకాలు అందజేస్తున్న ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి రవిరాజు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ అప్పలనాయుడు

మహిళల క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండర్క్

ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై దృష్టి

దూరదృశ్య సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు

శ్రీకాకుళం నగరం: ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అధికారులతో గురువారం నిర్వహించిన దూరదృశ్య సమీక్షలో ఆయన మాట్లాడారు. భూవివాదాలు, ఎరువుల సరఫరాలో లోపాలు, పింఛన్ల పంపిణీలో ఇబ్బందులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు తీరును సీఎస్‌కు వివరించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● శ్రీకాకుళం డివిజన్‌కు సంబంధించి జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రారంభించారు. డీడీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పీఆర్ ఉద్యోగులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పూలతో అభిషేకం చేశారు. జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో పి.కిరణ్‌కుమార్, డీపీవో కె.భారతీసౌజన్య, డీడీవో ఆరుంధతిదేవి పాల్గొన్నారు.

పలాస పురపాలక సంఘంలో అవకతవకలపై విచారణ

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. పురపాలక సంఘంలో 2014-15 కాలంలో అధికార దుర్వినియోగం, తప్పుడు బిల్లులు పెట్టారనే అభియోగాలొచ్చాయి. ఈ మేరకు అప్పటి కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి సహా 15 మందిపై విచారణ చేపట్టాలంటూ రాజమహేంద్రవరం రుడా ప్రాజెక్టు అధికారి పి.నాయుడిని నియమించింది. 2 నెలల్లో పూర్తి నివేదిక అందించాలని ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సమయంలో అవసరమైన వివరాలు, దస్త్రాలు విచారణ అధికారి ముందు ఉంచేలా చర్యలు చేపట్టాలని ప్రస్తుతం పని చేస్తున్న పుర కమిషనర్‌కు మరో ఉత్తర్వు జారీ చేసింది.

కేసుల పరిష్కారానికి సహకరించండి

రాజాం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు సహకరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబు అన్నారు. గురువారం విజయనగరం జిల్లా రాజాం కోర్టులో నిర్వహించిన సమావేశంలో న్యాయవాదులతో మాట్లాడారు. ఈ నెల 13న లోక్ అదాలత్ జరగనుందని, రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, ప్రీ లిటిగేషన్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని, కోర్టు ఫీజు వాపస్ పొందొచ్చని చెప్పారు. అనంతరం కొండంపేటలోని అనాథ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో మాట్లాడి, బాగోగులు తెలుసుకున్నారు. సమస్యలుంటే న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ, జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి హరిబాబు

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

సేవలు అత్యవసరం.. సమస్యలతో సతమతం!

దయనీయ స్థితిలో అగ్నిమాపక కేంద్రాలు

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు, హరిపురం(మందస)

విపత్తుల సమయంలో సేవలందించడానికి ముందుగా వచ్చేది అగ్నిమాపక దళం. ఆపదలో ఉన్నారని తెలియగానే బాధితులను కాపాడటానికి ఏ సమయంలోనైనా క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. ప్రమాదాల వేళ కీలకంగా వ్యవహరించే ఆ శాఖకే కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు సిబ్బంది కొరత వేధిస్తుండగా.. మరోవైపు శిథిల భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి ఆందోళన చెందుతున్నారు. చాలాచోట్ల శకటాలను చెట్ల కింద నిలుపుతున్నారు.

మందసలోని అగ్నిమాపక కేంద్రాన్ని మండల పరిషత్తు కార్యాలయానికి చెందిన రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారు. ఇక్కడి శకటం ట్యాంకులో నీరు నింపే సౌకర్యం లేదు. మార్గమధ్యలో చెరువు లేదా వాగు వద్ద ఆగి నింపుతున్నారు. ఈక్రమంలో ఘటనా స్థలానికి చేరుకోవడం కొంత ఆలస్యమవుతోంది.

కొత్తూరు, పొందూరు కేంద్రాలు శిథిల భవనాల్లో నిర్వహిస్తున్నారు. ● పలాస కేంద్రం నుంచి వాహనం ఇరుకు దారుల మీదుగా బయటకు రావడానికి అవస్థలు తప్పడం లేదు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.. అగ్నిమాపక శాఖలో సిబ్బంది కొరత ఉన్న విషయం వాస్తవమే. సర్దుబాటు చేస్తూ సమస్య తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నాం. కొన్ని కేంద్రాల్లో హోంగార్డులను నియమిస్తున్నాం.
– జె.మోహనరావు, డీఎఫ్‌వో, శ్రీకాకుళం

సిబ్బంది కొరత

జిల్లావ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో 217 మంది ఉద్యోగులు విధులు నిర్వహించాలి. ప్రస్తుతం అన్ని విభాగాల్లో ఖాళీలున్నాయి. కొందరికి ఇతర సేవలు అప్పగించి సమస్యను అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. అదనపు విధులతో ఇబ్బందులకు గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సెలవుపై వెళ్తే కేంద్రాన్ని నిర్వహించడం కష్టమవుతోంది. పక్క కేంద్రాల నుంచి శకటం చేరేలోగా భారీ నష్టం జరుగుతోందని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

ఖాళీలు: ★ ● అగ్నిమాపక కేంద్రాలు: 10 ● ఫైర్‌మెన్ పోస్టులు: 176 ★ 62 ● డ్రైవర్లు: 32, ★ 09 ● అధికారులు: 09 ★ 02

అంతర్ వర్సిటీ క్రీడా పోటీలు ప్రారంభం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్‌లో అంతర వర్సిటీ టోర్నమెంటు పోటీలను గురువారం డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ ప్రారంభించారు. స్పోర్ట్స్ బోర్డు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, చెస్ పోటీలను నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలు, ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు భాగస్వాములయ్యారు. ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్లు దిలీప్‌కుమార్, కృష్ణం రాజు, నవీన్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

O/o District Women & Child Welfare and Empowerment Officer, Srikakulam.
Notification No.125/A3/2024, Dated 02.12.2025

RECRUITMENT NOTIFICATION

Notification issued for the post of Block Project Co-ordinator under Poshan Abhiyaan (Poshan 2.0) in ICDS Project, Saravakota

Sl. No	Designation of the Post	No. of Posts	Educational Qualification	Age Specification	Salary in Rs.
1	Block Project Co-ordinator	1	Should have a Bachelors Degree from any recognized university, 2 years Experience in IT sector	25 to 40 Years	20000/-

For information about the required qualifications, eligibility criteria submit to the completed application to "The District Women & Child Welfare & Empowerment Officer, Women Development & Child Welfare Dept., Near Vombay Colony, Srikakulam 532001" by **10.12.2025.** The candidates age should be 25 to 40 years as on 01.07.2025. Application copy available at O/o DW & CW & EO, Srikakulam, Applications arriving late will not be accepted. Only short listed candidates will be intimated.
N.B.: The District Selection Committee reserves the right to cancel the notification without assigning any reasons at any time.

Sd/- DW & CW & EO, Srikakulam
Sd/- District Magistrate & Chairman of the Selection Committee, Srikakulam

EENADU e Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

JOBS

ఒమేగా హోంకేర్ సందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

విజయ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ శ్రీకాకుళంలో పనిచేయుటకు అనుభవంగల మహిళా వార్డెన్ అడ్మినిస్ట్రేటర్, డ్రైవర్ కావలెను. 9333463333.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్, హెల్పర్స్ (F), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఫుల్ / పార్ట్ టైమ్ కావలెను. ✆ 9390615371.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కలిగినవారు మాత్రమే. ✆ 9440803362

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

వైజాగ్ సిటీ, పైడిభీమవరం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. రూమ్, భోజనం. జీతం: 20 వేలు, 36 వేలు. 9014709272.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వసతిగృహంలో విద్యార్థిని బలవన్మరణం

స్వాతి (పాత చిత్రం)

విజయనగరం మయూరి కూడలి, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వసతిగృహంలో పంకాకు ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయనగరంలో గురువారం చోటుచేసుకుంది. రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు.. గార మండలం చినతోణంగి గ్రామానికి చెందిన కల్లి స్వాతి మహారాజా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం (బీజెడ్‌సీ)చదువుతోంది. లెంక వీధిలోని బీసీ వసతిగృహంలో ఉంటోంది. గురువారం ఉదయం ఎప్పటిలాగే తోటి విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకుంది. మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినులు గదిలో పంకాకు ఉరేసుకుని ఉండడాన్ని చూసి, సంరక్షణాధికారి, సీఐ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా సాధికారిత అధికారిణి జ్యోతిశ్రీకి సమాచారం ఇచ్చారు. వీరు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. విద్యార్థినులు, హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు. కళాశాలకు వెళ్లే సమయంలో కడుపునొప్పిగా ఉందని తెలిపినట్లు తోటి బాలికలు చెప్పారు. ఇటీవల స్వాతి సెలవుపై ఇంటికెళ్లి పదిరోజులైనా రాకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా, విషజ్వరం కారణంగా రాలేదని వారు బదులిచ్చారని, రెండ్రోజుల కిందటే మళ్లీ హాస్టల్‌లో చేరినట్లు వసతిగృహ సిబ్బంది చెబుతున్నారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కాదంటూ రాసిన ఓ లేఖ ఆమె వద్ద దొరికినట్లు సీఐ తెలిపారు. సాయంత్రం ఆసుపత్రికి చేరుకున్న ఆమె తల్లిదండ్రులు మరణానికి కారణం చెప్పాలని, అప్పటి వరకూ ఫిర్యాదు చేయబోమని పోలీసులకు తేల్చిచెప్పారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనంపై వెళ్తూ దుర్మరణం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: సరకులు తరలించే ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శ్రీకాకుళం నగర పరిధి అరసవల్లి రహదారిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరుకు చెందిన పంచిరెడ్డి శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై అరసవల్లి వైపు వెళ్తుండగా మురపాకకు చెందిన సరకులు తరలించే ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ట్రాఫిక్ ఎస్సై మెట్ట సుధాకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆటో డ్రైవరు దన్నాన ముసలయ్యను అదుపులోకి తీసుకుని వివరాలు ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సర్వజనాసుపత్రికి తరలించారు.

రహదారి ప్రమాదంలో మృతి

గార(చల్లపేట), న్యూస్‌టుడే: గార మండలం చల్లపేట సమీపంలో వంశధార కాలువ వద్ద గురువారం రాత్రి చోటుచేసుకున్న రహదారి ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. అరసవల్లికి చెందిన సాదు రాజారావు (56) తాపీ పని చేస్తుంటారు. అతని సహచరుడైన ముడిదాన శ్రీనుతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. ముందు వెళ్తున్న ట్రాక్టరును దాటించబోయి ఎదురుగా వస్తున్న ఆటోను గుర్తించక పోవడంతో అదుపు తప్పి కిందపడ్డారు. రాజారావు అక్కడికక్కడే మృతి చెందగా శ్రీనుకు గాయాలయ్యాయి. ఈమేరకు కేసు నమోదు చేశామని గార ఎస్సై సీహెచ్ గంగారాజు తెలిపారు.

మహిళల హత్య కేసుల్లో వీడని చిక్కుముడి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇటీవల జరిగిన ఇద్దరు మహిళల హత్య కేసుల్లో విభిన్న కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. లావేరు మండలం మురపాక వద్ద బావిలో శవమై తేలిన మహిళను బంగారు నగల కోసమే హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో తరచూ జూదమాడుతున్న కొందర్ని పలుమార్లు ఆమె హెచ్చరించినట్లు స్థానికులు చెబుతున్నారు. ముక్కు, చెవి, మెడ వద్ద గాయాల్ని గుర్తించారు. ఈ రెండు కోణాల్లో పోలీసులు వివరాలు ఆరా తీస్తున్నారు. కేశవరావుపేట వద్ద మృతి చెందిన సీతారత్నం వైద్యుడ్ని సంప్రదించడానికి వెళ్లినట్లు సీసీ పుటేజీలో ఆధారాలు లభ్యమయ్యాయి. ఆ తర్వాత కొత్త వంతెన వరకు ఆమె నడిచి వెళ్లినట్లు గుర్తించారు. అక్కడి నుంచి తెలిసిన వారెవరైనా తీసుకెళ్లి హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఇద్దర్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించినా ఫలితం లేదని తెలిసింది. లావేరు, ఎచ్చెర్ల పోలీసుస్టేషన్ల పరిధిలో జరిగిన హత్య కేసుల దర్యాప్తునకు మూడు బృందాలను నియమించామని డీఎస్పీ వివేకానంద తెలిపారు. జేఆర్‌పురం, ఆమదాలవలస, శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ సీఐలు పర్యవేక్షిస్తున్నారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురి అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వివేకానంద, చిత్రంలో పోలీసు అధికారులు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ, గార, ఆమదాలవలస పోలీసు స్టేషన్ల పరిధిలోని ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.1.71 లక్షల విలువైన వెండి, రాగి, ఇత్తడి, కంచు సామగ్రి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'శ్రీకాకుళం గ్రామీణ మండలం గనగళ్లవానిపేటలోని శిర్డీ సాయి ఆలయంలో జులై 26న ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఆలయ నిర్వాహకుడు చింతపల్లి గోపాలకృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునకు ప్రత్యేక బృందాన్ని నియమించాం. జాలారిపేటకు చెందిన ఎరుపల్లి అశోక్, ఆమదాలవలసకు చెందిన బెండి శివప్రకాష్, గార మండలం బలరాంపురం గ్రామానికి చెందిన చోడిపల్లి వంశీలను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసింది. వీరు 5 నెలల కిందట ద్విచక్ర వాహనాల చోరీ కేసులో అరెస్టయ్యారు. 45 రోజుల పాటు రిమాండ్‌లో ఉండి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ తర్వాత గార మండలం కొత్తూరు సవిరిగాం, కళింగపట్నం, అచ్చెన్నపాలెం, నందిగాం మడలం నరేంద్రపురం, శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని 15 ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డారు' అని వివరించారు. శ్రీకాకుళం గ్రామీణ సీఐ కె.పైడపునాయుడు, ఎస్సై కె.రాము పాల్గొన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ప్రతిభ చూపితే.. ఉపకారవేతనం మీదే!

7న ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్ష

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, పొందూరు

జాతీయ ప్రతిభా ఉపకార వేతనం (ఎన్ఎంఎంఎస్) పోటీ పరీక్ష ఈ నెల 7న నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా 5,630 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు హాజరు కానున్నారు. శ్రీకాకుళం, టెక్కలి, పలాస డివిజన్ల పరిధిలో 26 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే పరీక్షకు సంబంధించి విద్యా శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రశ్నపత్రాలను సమీపంలోని పోలీసుస్టేషన్‌లో భద్రపరిచారు.

టెక్కలి మండలం బూరగాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షకు హాజరైన విద్యార్థులు

అరగంట ముందుగానే అనుమతి

● విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లి ప్రధాన ద్వారం వద్ద హాల్‌టికెట్ చూపితే అరగంట ముందుగానే లోపలికి అనుమతిస్తారు. ● హాల్‌టికెట్‌లో సంఖ్య, పేరు, మాధ్యమం, ఇతర వివరాలు ఓఎంఆర్ షీట్‌పై సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించాలి.

● పరీక్షలో నలుపు, నీలం రంగు పెన్నులే ఉపయోగించాలి.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయొచ్చు

● హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రం చిరునామా తెలుసుకోవచ్చు. అభ్యర్థి ఫొటో సక్రమంగా లేకపోతే ఇటీవల తీసుకున్న పాస్‌పోర్టు సైజ్ ఫొటోపై సంబంధిత పాఠశాల హెచ్ఎం వద్ద ధ్రువీకరించి తీసుకెళ్తే అనుమతిస్తారు.

ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో కేటాయించిన కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేశాం. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. హాల్‌టికెట్లను www.bse.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 75696 33183కు ఫోన్ చేసి సంప్రదించాలి. – ఎ.రవిబాబు, డీఈవో, శ్రీకాకుళం

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

తగ్గిన జన తాకిడి

ఇచ్ఛాపురం పీర్లకొండ యాత్రకు భక్తుల రాక మందగించింది. హిందువులకు రెండో మార్గశిర గురువారం పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్లకొండపై ఉన్న పురాతన కట్టడం వద్దకు పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సందర్శించారు. గత వారం కన్నా ఈ వారం సందడి తగ్గింది. కొండ వద్ద హిందూ భక్తులు పూజా సామగ్రి ఇవ్వగా, వాటిని ముస్లింలు కొండపై సమర్పించారు. పై కట్టడం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, తమ కోర్కెలను వినిపించారు. ముట్టుకుంటే కాదిన ప్రకృతి సోయగాన్ని తిలకించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆకట్టుకున్న ప్రదర్శన

మెగా పేరెంట్స్ డే నిర్వహించనున్న నేపథ్యంలో కవిటి మండలం బొరివంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం పాఠశాలలో ఎంపీడీఎం ఆకృతిలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో-2 ఎస్.రామకృష్ణ విద్యార్థులను అభినందించారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రహదారులతో ప్రగతి..

పలాస, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో రహదారులు అభివృద్ధి చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రెండో వార్డు పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15 లక్షలతో దత్తాత్రేయ శాంతి ఆశ్రమం నుంచి సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. పురపాలకశాఖ బల్ల గిరిబాబు, వార్డు ఇన్‌ఛార్జ్ వజ్జ గంగాభవానీ, పట్టణ అధ్యక్షుడు బి.నాగరాజు, కౌన్సిలర్ జి.సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పి.విఠల్, గాలి కృష్ణారావు, ఎం.నరేంద్రబాబు, కె.కల్యాణ్, కె.శంకరరావు, బి.గోపాల్, రవిశంకరగుప్తా పాల్గొన్నారు.

పలాస గ్రామీణం, హరిపురం (మందస): గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కూటమి ప్రభుత్వం డీడీవో వ్యవస్థను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే శిరీష అన్నారు. పలాస డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయాన్ని ప్రారంభించారు. డీడీవో శైలజ, ఎంపీడీవో వసంత కుమార్, తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. ★ మందస మండలం బాలిగాం పంచాయతీ వీరభద్రలో రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే శిరీష ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు బి.దుర్యోధనరావు, రుద్రయ్య, భాస్కరరావు, నవీన్‌యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

పలాస, న్యూస్‌టుడే: పలాస పట్టణ శివారులో దత్తాత్రేయ జయంతి ఘనంగా నిర్వహించారు. నెమలికొండ శాంతి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు జరిపారు. 24 గంటలపాటు నామసంకీర్తనలు పాడారు. ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. రైల్వేకాలనీ సీతారామాలయంలో కొబ్బరి వృక్షం వద్ద రుద్రాభిషేకాలు నిర్వహించారు. దత్తగురువు సదానందసరస్వతి మహరాజ్ పాల్గొన్నారు.

అన్నదానంలో వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

రేపు ఉద్యోగ మేళా

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటిలోని ఎస్‌వీజే డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్, ఎస్‌వీజే కరస్పాండెంట్ బీవీవీ ప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 18 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధికి ఆమడ దూరం..

– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వాలు రూ.కోట్లు వెచ్చిస్తున్నాయి. నాణ్యత కొరవడి అనతికాలంలోనే పాడవుతున్నాయి. వాటికి మరమ్మతులు చేయడం లేదు. రూ.కోట్లతో కొత్త రహదారులు నిర్మిస్తున్నారు తప్ప పాతవైన వాటిని పట్టించుకోవడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అధ్వాన దారులపైనే ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్నారు. పలాస నియోజకవర్గంలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

చీపి గెడ్డ వద్ద కోతకు గురై ప్రమాదకరంగా మారిన రహదారి

నడకకు నరకం

మందస మండలంలో కొండలోగాం నుంచి కుసుమాల మీదుగా ఎం.ఎం రోడ్డు వరకు, చీపి నుంచి పద్మాపురం మీదుగా బుడార్సింగి కూడలి వరకు, చీపి నుంచి బొండుకారి మీదుగా బుడంబో, ఎం.ఎం రోడ్డు నుంచి సాబకోట మీదుగా సింగుపురం, మందస నుంచి కిల్లోయి మీదుగా సింగారం, కిల్లోయి నుంచి బంజరు యువరాజపురం మీదుగా కొంటసాయి, టంగరపుట్టి నుంచి దాలాయి మీదుగా పిడిమందస వరకు ఉన్న తారురోడ్లు దశాబ్దాల కిందట నిర్మించినవి. నేటి వరకు మరమ్మతులు లేక దయనీయంగా మారాయి. తారు పొర ఊడి రాళ్లు తేలి గోతులు ఏర్పడ్డాయి. కాలినడకకూ కష్టంగా ఉండటంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ చీపి-బుడంబో రహదారిపై బొండుకారి వద్ద గెడ్డపై వంతెన గోడ కూలి ప్రమాదకరంగా మారింది. కిల్లోయి నుంచి కుసుమాసింగి రహదారిలో బంజరు యువరాజపురం వద్ద సిమెంటు రహదారి ధ్వంసమైంది. కొంటసాయి సమీపంలో కల్వర్టు కుంగి ప్రమాదకరంగా మారింది. అయినా ఐటీడీఏ అధికారులు వీటిపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ రహదారులను అనుసంధానం చేస్తూ రూ.కోట్లతో కొత్త రహదారులు నిర్మిస్తున్నారు. దీంతో తక్కువ సమయంలో దూరం తగ్గే పాత రహదారులపై ప్రయాణాలు సాగించలేని పరిస్థితి. ఈ క్రమంలో చుట్టు తిరిగి ప్రయాణాలు సాగిస్తుండటంతో ఆర్థిక భారం పెరుగుతోందని, సమయం వృథా అవుతోందని అడవి బిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'సీతంపేట ఐటీడీఏ పరిధిలో పాడైన పాత రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే పనులు చేపడతామ'ని ఐటీడీఏ ఉప కార్యాలయం మందస డీఈఈ కృష్ణకుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

?: ఇచ్ఛాపురం పట్టణం గోర్లివీధిలో విద్యుత్తు తీగలకు చేరువగా చెట్లకొమ్మలు విస్తరించాయి. ప్రమాదకరంగా మారకముందే తొలగించండి. – ఎ.నరసింహరావు, ఇచ్ఛాపురం

★: పరిశీలించి, ప్రమాద నివారణ చర్యలు చేపడతాం. – కేవీ గోవిందరావు, ఏఈ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సర్వే

పలాస గ్రామీణం: గోపీవల్లభాపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గురువారం సర్వే చేశారు. మెళియాపుట్టి మండలం బీపురపల్లి, పలాస మండలం రేగులపాడుకు చెందిన 15 మంది ఆఫ్‌షోర్ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంది. వారి సమస్యను మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే శిరీష, కలెక్టర్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడంతో రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. నిర్వాసిత కాలనీలో సర్వే చేసి కొన్ని స్థలాలు గుర్తించామని, లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు.

అపరాల సాగుపై అవగాహన

హరిపురం (మందస), న్యూస్‌టుడే: హరిపురం, బిన్నలమదనాపురంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన, ఆత్మ పథకాల ద్వారా అపరాల సాగు, అధిక దిగుబడులపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీ సీహెచ్.వెంకటరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్, ఏవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శుభ్రం చేశారు..

ఇచ్ఛాపురం పుర పరిధి ఏఎస్‌పేట పెద్దవీధి కూడలిలో నేతాజీ విగ్రహం వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ ప్రాంతంలో అపరిశుభ్రతపై స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందించిన పుర కమిషనర్ నల్లి రమేష్, పుర పారిశుద్ధ్య అధికారి పి.ఉపేంద్రకుమార్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మట్టి తొలగింపు

స్పందనకు వందనం

బెండిగేటు నుంచి నువ్వలరేవు వరకు రెండు వరుసల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బెండి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. సీసీ రోడ్డును తడిపేందుకు మట్టి వేయడంతో బురదమయంగా మారింది. దీనిపై గతనెల 23న 'మట్టి రహదారి అనుకునేరు..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధితాధికారులు స్పందించారు. రోడ్డు, భవనాల శాఖ జేఈ విక్రమ్ పర్యవేక్షణలో మట్టిని తొలగించి నీటితో రోడ్డును శుభ్రం చేశారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ప్రమాదకరంగా కల్వర్టు

ఇచ్ఛాపురం పుర పరిధి రత్నపేట, చిన్నమేదరవీధి కూడలిలోని కల్వర్టు పైభాగం పలకలు ఛిద్రమై ప్రమాదకరంగా మారింది. మలుపులో ఈ కల్వర్టు ఉండటం వల్ల పలువురు వాహనదారులు, పాదచారులు గుంతలో పడి గాయపడుతున్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు. సమస్యను పరిశీలించి, పరిష్కరిస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇలాగైతే రాకపోకలెలా..

జలంత్రకోట కూడలి నుంచి చొట్రాయిపురం, చిలికలమెట్ట, పోటిగుడ్డి, మధుపురం, ఉప్పరిపేట గ్రామాల మీదుగా నిర్మించ తలపెట్టిన 2.25 కిలోమీటర్ల మేర రోడ్డుకు గత తెదేపా ప్రభుత్వం రూ.1.5 కోట్ల అంచనాలతో నిధులు మంజూరు చేసింది. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం దీన్ని పట్టించుకోకపోవడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇదే విషయమై ఐటీడీఏ ఏఈ ఇబ్రహీంను వివరణ కోరగా అంచనాలు పంపించామని, నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

వెళ్లాలంటే.. దూకాల్సిందే..

ఇచ్ఛాపురం పుర పరిధి మూడోవార్డులో మూడు రోడ్ల కూడలిలో మురుగు తిష్ట వేసింది. దిన్నవీధి శివారులో ఈ పరిస్థితి నెలకొనడంతో పెద్దవీధి వెళ్లే మార్గం లేక స్థానికులు చుట్టూ తిరిగి వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూడలిలో కల్వర్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమస్యను కమిషనర్ నల్లి రమేష్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి, నిధుల మేరకు ప్రతిపాదనలు తయారు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అల్లుకున్న తీగలు

సోలిపుట్టుగలో భూలోకమాత అమ్మవారి గుడి వద్ద విద్యుత్తు స్తంభానికి తీగజాతి మొక్కలు అల్లుకున్నాయి. దీంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. జేఎల్ఎం సంతోష్ వద్ద ప్రస్తావించగా తీగజాతి మొక్కలు తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

డిమాండ్లు అంగీకరించాలి

దీక్ష విరమింపజేస్తున్న శ్రామిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పీవీవీఎన్ రావు

పలాస, న్యూస్‌టుడే: రైల్వే క్రూలాబీ ఉద్యోగుల డిమాండ్లు అంగీకరించాలని సిబ్బంది కోరారు. తమ సమస్యల సాధన కోసం రైలు నిలయం ఆవరణలో 48 గంటల నిరాహార దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఈస్టు కోస్ట్ శ్రామిక్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.వి.ఎన్.రావు, రవిచౌదరి క్రూలాబీ సిబ్బందికి పళ్ల రసం ఇచ్చి దీక్షలు విరమించేలా చేశారు. '25 కిలోమీటర్ల అలవెన్స్‌ను 1/1/2024 నుంచి పెంచాలి. 9 గంటల పని ఉండాలి. రెండు రాత్రులు దాటి విధి నిర్వహణ ఉండకూడదు. 36 గంటల్లో ఇంటికి చేరుకునేలా షెడ్యూల్ ఉండాలి. విశ్రాంతి వేళల్లో మార్పు చేయాల'న్న డిమాండ్లతో నిరాహార దీక్ష చేశారు. ఏఐఎల్ఆర్ఎస్ఏ నాయకులు నారాయణ, చలపతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం మండల సమీప ఒడిశా గుడ్డిపద్ర గ్రామానికి చెందిన బాకి నాగేష్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు రూ.89,931, రష్యాలో ఉన్న స్థానిక వలస కార్మికులు, ఉద్యోగులు రూ.36 వేలు వితరణ చేశారు. మొత్తం రూ.1,25,931లను హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు గురువారం బాధిత కుటుంబానికి అందించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

జాతీయ థైక్వాండో పోటీ విజేతకు సత్కారం

శిక్షకుడు దుర్గాప్రసాద్, జాతీయపోటీల విజేత రేవంత్‌రెడ్డిలను సత్కరిస్తున్న పురాధ్యక్షురాలు రాజలక్ష్మి, అతిథులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: జాతీయ థైక్వాండో పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించిన ఆశి రేవంత్‌రెడ్డిని పురాధ్యక్షురాలు రాజలక్ష్మి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల సభావేదికపై గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్ఎంసీ కో ఆప్షన్ సభ్యులు ఆశి గౌరీశంకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. పురాధ్యక్షురాలితోపాటు కౌన్సిలర్ ఆశి లీలారాణి, నాయకులు కోటి, విజయ్, కృష్ణయ్య పాల్గొన్నారు. గతనెల 24 నుంచి 30 వరకు అరుణాచల్‌ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ జాతీయ పోటీల్లో 17 ఏళ్ల విభాగం 78 కిలోల స్థాయిలో ఆశి రేవంత్‌రెడ్డి అద్భుత ప్రావీణ్యాన్ని ప్రదర్శించి మూడోస్థానంలో నిలిచాడు. ఈ విజయంతో ఖేలో ఇండియాలో పాల్గొనే అవకాశాన్ని సాధించాడు. ఈ సందర్భంగా అతడిని, శిక్షకుడు సీహెచ్.దుర్గాప్రసాద్‌ను సత్కరించారు. రేవంత్‌రెడ్డి తల్లిదండ్రులు ఆశి శ్రీధర్‌రెడ్డి, లతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో సొండిపూడి ఉన్నత పాఠశాల నుంచి బాలబాలికలు కబడ్డీ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. వారిని అభినందిస్తూ హెచ్ఎం సుందర్‌సోలమన్ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎన్.లక్ష్మీనారాయణ గురువారం ప్రోత్సాహకాలు అందజేశారు. – న్యూస్‌టుడే, మందస

విజేతలకు అభినందన.. కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బొరివంక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 28 మంది విద్యార్థులు మండల స్థాయి గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటి నియోజకవర్గ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు విజేతలను గురువారం పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, పీడీలు సుహాస్ కుమార్, జలజాక్షిని అభినందించారు.

నాణ్యమైన విద్యను అందించాలి.. కవిటి/గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు. లాండారిపుట్టుగ, కొత్తపుట్టుగ ప్రాథమిక పాఠశాలలను గురువారం సందర్శించారు. అనంతరం బెలగాంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

రాజీతోనే పరిష్కారం

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకునేలా చూడాలని పలాస మున్సిఫ్ మేజిస్ట్రేట్ జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్ అహ్మద్, న్యాయవాదులు కామేశ్వర పట్నాయక్, ప్రభాకరరావు, ఎస్.వెంకటరావు, పి.లక్ష్మీనారాయణ, వజ్రపుకొత్తూరు ఎస్సై నిహార్, కాశీబుగ్గ ఏఎస్సై గోవిందరాజు, ఎక్సైజ్ ఎస్సై ఎస్కే సైదాబీ, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల కోసం కదలిరండి

మందస, న్యూస్‌టుడే: మందసలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కాపాడటానికి అందరూ కదలి రావాలని పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు దానేసు పిలుపునిచ్చారు. కళాశాలను గురువారం సందర్శించి ప్రిన్సిపల్‌తో మాట్లాడి విషయాలు సేకరించారు. కోర్టు నోటీసులతో చిన జీయరుస్వామి కళాశాలను కాజేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. కోదండరావు, గోపాలరావు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

మందసలో గోడ పత్రికలు విడుదల చేస్తున్న కార్మిక సంఘాల సభ్యులు

మందస, న్యూస్‌టుడే: సీపీఐ లిబరేషన్ పార్టీ రాష్ట్ర మహాసభలు ఈ నెల 6, 7 తేదీల్లో, సీఐటీయూ మహాసభలు ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్నాయని, వీటిని విజయవంతం చేయాలని సీపీఐ, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మందసలో గురువారం ప్రచారం చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి టి.సన్యాసిరావు, సీఐటీయూ మండల సమన్వయకర్తలు కేశవరావు, దేవేంద్ర పాల్గొన్నారు.

పలాస కేంద్రంగా జిల్లా ప్రకటించాలి

కాశీబుగ్గలో నినాదాలు చేస్తున్న అఖిలపక్ష నాయకులు

పలాస, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస కేంద్రంగా జిల్లా ప్రకటించాలని, లేకుంటే రాజకీయాలకతీతంగా పోరాడుతామని వక్తలు అన్నారు. కాశీబుగ్గ గాలిమేడ వద్ద న్యాయవాది దువ్వాడ శ్రీధర్ అధ్యక్షతన పలాస జిల్లా కేంద్రంగా మార్చాలనే డిమాండ్‌పై గురువారం సమావేశం నిర్వహించారు. నూతన జిల్లాల్లో పలాస పేరు ఆఖరు నిమిషంలో తొలగించటం ఈ ప్రాంతానికి అన్యాయం చేసినట్లేనన్నారు. శ్రీకాకుళం జిల్లా వెనకబాటుతనం నుంచి బయటపడాలంటే భౌగోళికంగా, ఆర్థికంగా, ప్రకృతి సంపద రీత్యా జిల్లా కేంద్రంగా పలాసను ప్రకటించాలని కోరారు. జిల్లా సాధనకు శాంతియుతంగా అభిప్రాయ సేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేస్తే పోలీసులు ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ డి.జీవితేశ్వరరావు, మాధవరావు, బోనెల గోపాల్, హరిప్రసాద్, కుమార్‌నాయక్, కామయ్య పాల్గొన్నారు.

11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

సోంపేట, న్యూస్‌టుడే: మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తహసీల్దార్ అప్పలస్వామి పేర్కొన్నారు. ఏవో నర్సింహమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూర్పు చేసిన వెంటనే రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. రైతులు కోరిన మిల్లులకు ధాన్యం పంపించేలా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. పౌరసరఫరా శాఖ డీటీ పి.కూర్మారావు, పీఏసీఎస్ సీఈవో నారాయణరావు, డీసీఎంఎస్, ఎఫ్‌పీవో సీఈఓలు రాజేష్, ప్రియాంక పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కవిటి: బొరివంక ఉపకేంద్ర పరిధిలోని మాణిక్యపురం 11 కేవీ ఫీడర్‌లోని మరమ్మతు పనుల నిమిత్తం మాణిక్యపురం, బల్లిపుట్టుగ గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పలాస విద్యుత్తు శాఖ ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

CHANGE OF NAME

I, BOMMALI PURNIMA (New Name) W/o. SUDHAKAR BOMMALI, previously called as BOMMALI POORNIMA (Old Name), Resident of D.No. 2-1, Main Street, Meliyaputti Village, U.G.Puram Post, Vajrapukotturu Revenue (M), Srikakulam District, Andhra Pradesh-532 218. Now changed my name from BOMMALI POORNIMA (Old Name) to BOMMALI PURNIMA (New Name). Henceforth I will be called as BOMMALI PURNIMA for all purpose.

సత్తా చాటి.. టెన్నికాయిట్‌లో మేటి

లక్ష్య నిర్దేశం.. ఆ దిశగా సాధనతో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తొలిసారిగా రాష్ట్ర సరిహద్దులు దాటనున్నారు. వీరి కుటుంబ నేపథ్యం సాధారణమే అయినా మైదానాన్ని వీడలేదు. కఠోర శ్రమతో ఇటీవల సొండిపూడిలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో కాంస్యం సొంతం చేసుకుని జాతీయస్థాయికి అర్హత సాధించారు. ఈ నెలలోనే కేరళలో జరగనున్న నేషనల్స్‌లో పాల్గొననున్నారు. ఇందుకోసం పలాస మైదానం వేదికగా త్వరలో రాష్ట్ర జట్టుకు శిక్షణ శిబిరం కూడా జరగనుంది.

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

'దివ్య'మైన ఆట..

నెయ్యిల దివ్య తొమ్మిదో తరగతి విద్యార్థిని. ఎనిమిదో తరగతిలో వజ్రపుకొత్తూరు స్టేట్‌మీట్‌లో తొలిసారిగా ఆడింది. తర్వాత చింతలపూడి (ప.గో), పలాస, చిట్యాల (తూ.గో), మండపేట (కాకినాడ), చీరాల (బాపట్ల)లో జరిగిన రాష్ట్ర పోటీల్లో ఆడినా ఒక్క పతకమూ తన దరి చేరలేదు. చివరికి ఈ పోటీల్లో పట్టుదలతో ఆడి కాంస్యం సాధించింది. ఈమె తల్లిదండ్రులు నాగేష్, సావిత్రి తోపుడుబండిపై అమ్మకాలు చేస్తుంటారు.

విజయం సాధించాడు

కొరికాన జయంత్ తొమ్మిదో తరగతి విద్యార్థి. ఏడో తరగతిలో జంగారెడ్డిగూడెం (ప.గో)లో తొలి స్టేట్‌మీట్ ఆడాడు. అనంతరం వజ్రపుకొత్తూరులో బెస్ట్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. చింతలపూడి (ప.గో)లో టీం ఛాంపియన్‌షిప్‌లో నాలుగో స్థానంలో నిలిచాడు. ఇటీవల స్టేట్‌మీట్‌లో కాంస్య పతకంతో జాతీయస్థాయికి అర్హతను పొందాడు. తండ్రి ధనంజయ తాపీమేస్త్రి కాగా.. తల్లి సావిత్రి జీడిపరిశ్రమలో కార్మికురాలు.

దివ్యాంగులకు వితరణ

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చాట్ల రామలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చాట్ల తులసీదాస్ గురువారం స్వర్ణభారతి విద్యాలయం వేదికగా 10 మంది దివ్యాంగులకు దుప్పట్లు, పండ్లు, నగదు అందజేశారు. స్వర్ణభారతి కో ఆర్డినేటర్లు మహేశ్వరి, నీలిమ, ఏఎంసీ మాజీ అధ్యక్షురాలు సుజాత, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

డిప్యూటీ ఎంపీడీవోగా శాంతికుమారి

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట డిప్యూటీ ఎంపీడీవోగా ఎం.శాంతికుమారి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సోంపేట పంచాయతీ ఈవోగా పనిచేస్తున్న ఈమె పదోన్నతిపై చేరడంతో ఎంపీడీవో ఈశ్వరమ్మ, సిబ్బంది అభినందించారు.

వంతెన ఏర్పాటు.. సోంపేట: పలాసపురం పెద్ద చెరువు కాలువపై జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద చొరవతో రూ.6 లక్షలతో వంతెన నిర్మించారు. దీంతో జడ్పీటీసీ సభ్యురాలితోపాటు సర్పంచి జోగారావును గ్రామస్థులు గురువారం సన్మానించారు.

కార్యవర్గాల ఎన్నిక

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ పలాస మండల కార్యవర్గ ఎన్నిక గురువారం కాశీబుగ్గలో నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా టి.జయరాం, ఎస్.వెంకటరమణలతోపాటు కోశాధికారిగా కె.గోపి, గౌరవాధ్యక్షుడిగా టి.అప్పారావుతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సహాయాధ్యక్షులుగా సంతోష్‌కుమార్, బి.లక్ష్మి, ఆడిట్ కమిటీ సభ్యుడిగా గోవిందరాజు ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి కె.రమేష్, కిశోర్‌కుమార్, చిట్టిబాబు, ఎల్.వి.చలం పాల్గొన్నారు.

కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఎలియన్స్ క్లబ్ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు క్లబ్ మీడియా సమాచార ప్రతినిధి గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు నర్సింహమూర్తి అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గవలాపు ఉమాశంకర్, కార్యదర్శిగా లాబాల వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా చాట్ల లోహిదాస్, సంయుక్త కార్యదర్శిగా ఆశి రవికుమార్‌రెడ్డి, కోశాధికారిగా పసుపురెడ్డి ఢిల్లేశ్వరరావు, ఉప కోశాధికారిగా పి.లోహిదాస్, డైరెక్టర్లుగా బత్తుల వెంకటరమణ, మద్ది బాలకృష్ణ, శ్రీనివాససాహు ఎన్నికయ్యారు. వారితో సభాధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేయించారు.

ఇచ్ఛాపురంలో ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

సేవలతోనే గుర్తింపు

ఉపాధ్యాయులకు వారు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ప్రధానోపాధ్యాయురాలు పి.హేమలత అన్నారు. బూర్జపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కృష్ణకుమార్, శ్రీనివాసరావు, గిరిచంద్ర మోహన్, రేఖ, గిరిజ కుమారి, వెంకటరమణలను గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సత్కరించారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు ఢిల్లీ ఫ్యాకల్టీచే సోంపేటలో కోచింగ్ & ఉచిత హాస్టల్

■ ఇంటర్, B.Tech, ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థులకు రైల్వే NTPC, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (SSC), ఆర్మీ, నేవీ, ఇతర కేంద్ర మరియు రాష్ట్రస్థాయి ఉద్యోగాల పోటీ పరీక్షలకు మన శ్రీకాకుళం జిల్లాకు చెందిన 120 మంది అభ్యర్థులకు సోంపేటలోని నర్గీత కాంపిటేటివ్ క్లాసెస్ నందు జాబ్ వచ్చే వరకు కోచింగ్ ఇవ్వడంతో పాటు సిలబస్ పూర్తయ్యే వరకు ఉచిత హాస్టల్ వసతి, భోజన సదుపాయాలు ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ సంగీత గారు తెలిపారు.

■ పదో తరగతి అర్హతతో 25487 కానిస్టేబుల్ ఉద్యోగాలకు డిసెంబర్ 1న SSC-GD కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అభ్యర్థులకు ఉద్యోగం సాధించేలా 100 Days ఇంటెన్సివ్ బ్యాచ్ ఈ సోమవారం ప్రారంభించడం జరుగుతోంది.

■ సబ్జెక్టులో నిష్ణాతులైన ఫ్యాకల్టీచే క్లాసులు, డైలీ టెస్ట్‌లు, Mock Tests నిర్వహిస్తూ అభ్యర్థులకు ఫ్రీ హాస్టల్, గ్రౌండ్ సదుపాయాలు కలవు.

ఈ బ్యాచులకు అడ్మిషన్లు డిసెంబర్ 5, 6, 7 తేదీలలో ఇవ్వబడును.

అడ్మిషన్లకు సంప్రదించండి: 9938583230

(c) eenadu

బలహీనమని తెలిసినా వినరే!

వంశధార ప్రధాన కాలువపై కోటబొమ్మాళి- కొత్తపల్లి మార్గంలో పాత వంతెన బలహీనంగా ఉందని ఇటీవల అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయినా సరే మోతాదుకు మించిన బరువుతో భారీ గ్రానైటు లారీలు ఇష్టారాజ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. దీనిపై అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పోలాకి, న్యూస్‌టుడే: పిన్నింటిపేట విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ నరసింహ కుమార్ తెలిపారు. గుప్పిడిపేట, సుసరాం, కోడూరు, ఈదులవలస, రహిమాన్‌పురం పరిధిలోని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలు వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ప్రసంగించారు.. ప్రశంసలు పొందారు

టెక్కలిలోని అరుణావిద్యాలయంలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు అన్ని అంశాలపై పట్టుసాధించేందుకు కృషిచేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.మధుకేశ్వరరావు సూచించారు. పి.నిఖిల (9వ తరగతి), ఎస్.సాయి దీక్షిత్ (9వ తరగతి), ఎం.జోషిత్ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం.

టెక్కలికే తలమానికంగా వైభవక్షేత్రం అభివృద్ధి

వేంకటేశ్వరాలయంలో స్థానికులతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

టెక్కలి, న్యూస్‌టుడే : టెక్కలికే తలమానికంగా పట్టు మహదేవి కోనేరు గట్టుపై ఉన్న వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. అభివృద్ధి పనులపై ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావుతో చర్చించారు.

తాగునీటికి కటకట

- న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

పట్టణం: టెక్కలి | వార్డులు : 20 | వీధులు : 143 | జనాభా: 40 వేల మందికిపైగా | కుళాయి పాయింట్లు : 2 వేలకు పైగా

టెక్కలి పట్టణంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. కొన్ని ప్రాంతాలకు పుష్కలంగా నీరందుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో బిందెడు నీటికీ కటకటలాడుతున్నారు. వైకాపా హయాంలో విచ్చలవిడిగా ఇచ్చిన కుళాయి కనెక్షన్లు, అస్తవ్యస్త తాగునీటి పంపిణీ కారణంగా ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. కూటమి ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్దచేరివీధిలో గోతిలో దిగి నీటిని పట్టుకుంటున్న మహిళ

● పెద్దచేరివీధిలో గోరమ్మగుడి సమీపంలో కుళాయి పాయింట్లు నుంచి సన్నని ధారే వస్తోంది. ఇక్కడ నీటి కోసం మురుగునీటి కాలువల్లో, తవ్విన గోతుల్లో దిగి నీటిని పట్టుకుంటున్నారు.

● గొల్లవీధి ప్రధాన మార్గంలో కొన్ని వాటి నుంచి నీరు పూర్తిగా రావడం లేదు. పక్క వీధులకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నామని, తరచూ గొడవలు జరుగుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొరవడిన సహకారం..

టెక్కలి పంచాయతీలో నిధులు అందుబాటులో ఉన్నా తాగునీటి సమస్య పరిష్కారంలో మాత్రం జాప్యం కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన పంచాయతీ పాలకవర్గంలో మెజార్టీ సభ్యులకు ప్రజాసమస్యలపై దృష్టి సారించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టెక్కలి వాసులను ఏళ్లుగా వేధిస్తున్న సమస్య

● ఎన్టీఆర్ నగర్‌లోని 5, 6, 7, 8, 9 వీధుల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలోనూ పలు కుళాయిలు మరమ్మతులకు చేరాయి. ఎయిర్‌వాల్వ్‌ల వద్ద లీకేజీ నీటినే రోజూ మహిళలు పట్టుకుంటున్నారు.

● కంద్రవీధిలో వట్టికూళ్ల క్వార్టర్స్ వద్ద ఉన్న కొన్ని కుళాయి పాయింట్లకు సరిగా నీరందడం లేదని స్థానికులు చెబుతున్నారు.

● సర్వమంగళ వీధి, కొండ్రవీధి, గందరగోళం వీధుల్లో మహిళలు గోతుల్లో చిన్న పాటి గిన్నెలు పెట్టుకుని తాగునీటిని పట్టుకోవాల్సి వస్తోంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో లోపాలున్నాయి. పంచాయతీ పాలకవర్గం ఆమోదించక చాలా పనులు పెండింగులో ఉన్నాయి. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలో పరిష్కరిస్తాం.
- ఎ.వెంకట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, టెక్కలి

నైపుణ్యాల పెంపుతో అవకాశాలు

నైపుణ్యాల పెంపుతో మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ విజయ కృష్ణకాంత్ తెలిపారు. మండలంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన నెరవేరా కార్యశాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, హెచ్‌వోడీ పి.శ్రీహరి, శ్రీరాములు, ఆజాద్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి

నేడు మంత్రి పర్యటన

టెక్కలి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం టెక్కలిలో పర్యటించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. స్థానిక జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో మెగా పేరెంట్ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

ప్రమాదాల మలుపు..

హిరమండలంలోని గొట్టా బ్యారేజీ నుంచి అక్కరాపల్లి వరకు ఉన్న నవతల-శ్రీముఖలింగం రహదారిలో మలుపులు ప్రమాదాలకు హేతువుగా మారాయి. ఇరు వైపులా తుప్పలు, పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై ఆర్అండ్‌బీ ఏఈ గోపాలరావు మాట్లాడుతూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, హిరమండలం

సమాచారం సచివాలయానికే పరిమితం..

ఉపాధి పథకం కింద చేసిన పని వివరాలు తెలిపేందుకు ఏర్పాటు చేయాల్సిన సమాచార బోర్డులు సచివాలయంలో దర్శనమిస్తున్నాయి. పోలాకి మండలం డోల పంచాయతీలో ఐదు చోట్ల సుమారు రూ.కోటికి పైగా నిధులు వెచ్చించి పనులు చేసిన వాటి వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయలేదని వేతనదారులు పేర్కొంటున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రవికుమార్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పోలాకి

దయనీయం.. ఈ మార్గం

సారవకోట మండలం కోదడ్డపనస నుంచి వండానవలస వరకు కి.మీ మేర మట్టి రోడ్డు దయనీయంగా ఉంది. ఇరుకుగా ఉన్న ఈ మార్గంలో గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిస్తే గోతుల్లో నీరు చేరి అవస్థలు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. పరిశీలించి ప్రతిపాదనలు చేస్తామని పీఆర్ ఏఈ భార్గవి తెలిపారు. - న్యూస్‌టుడే, సారవకోట

కుళాయిలు సరే..ట్యాపులో మరి?

మండల కేంద్రమైన కొత్తూరులో ఎస్సీవీధిలో ఇంటింటా తాగునీటి పథకంలో గతంలో కుళాయిలు వేశారు. దీని ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారు. తీరా కుళాయిలకు ట్యాపులు వేయడంలో జాప్యంతో ఇక్కట్లు పడుతున్నారు. కొన్నిసార్లు నీరు కలుషితమవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ వద్ద ప్రస్తావించగా ట్యాపులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.- న్యూస్‌టుడే, కొత్తూరు

ప్రారంభానికి ఎదురుచూపులు..

రైతులు కోసం నిర్మాణం చేపట్టిన బహుళ ప్రయోజన సదుపాయ గోదాములు ఎప్పటికీ పూర్తవుతాయో తెలియని దుస్థితి నెలకొందని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎల్ఎన్‌పేట మండలం కరకవలస, చిన్నకొల్లివలస గ్రామాల్లో రూ.40 లక్షలు నాబార్డు నిధులతో రెండు భవనాలు నిర్మాణం చేపట్టినా వాటిని ప్రారంభించలేదు. దీంతో ఆ గోదాములు నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై పీఏసీఎస్ సీఈవో సింహాచలం వద్ద ప్రస్తావించగా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. - న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

బాధితులకు అండగా సీఎం సహాయనిధి

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: అనారోగ్యం, పేదరికంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన ఎం.భాగ్యలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. వారి కుటుంబానికి రూ.లక్ష సీఎం సహాయనిధి చెక్కును స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు.

తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వానం

సారవకోట మండలం అవలంగి జేబీటీ పాఠశాల విద్యార్థులు గురువారం చేపట్టిన అక్షరరూప ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాలలో శుక్రవారం జరగనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆహ్వానం పలుకుతూ ఆంగ్ల అక్షర రూపంలో విద్యార్థులు కూర్చొని సందడి చేశారు.
- న్యూస్‌టుడే, సారవకోట

క్రీడా మైదానానికి మోక్షం కల్పించండి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండల కేంద్రం మెళియాపుట్టిలో అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడా మైదానానికి మోక్షం కల్పించాలని మెళియాపుట్టి యువత ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కోరారు. ఈమేరకు పాతపట్నం పార్టీ కార్యాలయంలో ఆయన్ని కలిసి వినతి పత్రం అందించారు. అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెదేపా నాయకులు ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, రేఖాన వాసు తదితరులు పాల్గొన్నారు.

శిర్డీగిరిపై దత్తాత్రేయ జయంతి

పాతపట్నం: పాతపట్నం శిర్డీగిరిపై సాయి బాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బాబాను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా చూడండి

కోటబొమ్మాళి: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్ష ఏపీసీ వేణుగోపాల్ ఆదేశించారు. మండలంలోని కేజీబీవీని సందర్శించి మాట్లాడారు. ఎంఈవో డబీరు గోవిందరావు, కేజీబీవీ ప్రిన్సిపల్ లక్ష్మీప్రశాంతి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

జలుమూరు: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దారు రామారావుకు సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

గోవిందరాజులుకు అభినందన

కోటబొమ్మాళి: రాష్ట్ర కళింగ కోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్‌గా బోయిన గోవిందరాజులు నియామకమైన నేపథ్యంలో పలువురు అభినందనలు తెలిపారు. కోటబొమ్మాళిలోని ఆయన నివాస గృహంలో కొత్తమ్మతల్లి ఆలయ ఈవో వాకచర్ల రాధాకృష్ణ, ధర్మకర్తలి మండలి ఛైర్మన్ కోరాడ చిన్నగోవిందరావు, కమిటీసభ్యులు ఆయనను సత్కరించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

పాతపట్నానికి చెందిన దివ్యాంగురాలు శ్రేయ మిశ్రా అరుణాచలం క్షేత్రంలో చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. తమిళనాడు దేవస్థానం నిర్వాహకుల ఆహ్వానం మేరకు అగ్ని లింగ మహాదీపం మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.
- న్యూస్‌టుడే, పాతపట్నం

అన్నదాతలకు న్యాయం చేయండి

టెక్కలి పట్టణం(నందిగాం): మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేసి రైతులకు న్యాయం చేయాలని భాజపా నేతలు కోరారు. నందిగాం తహసీల్దార్ సోమేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

పరిహారం పెంచాలి

జలుమూరు: కళింగపట్నం-పాతపట్నం 326ఎ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో చల్లవానిపేటలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులు పరిహారం పెంచాలని తహసీల్దారు రామారావుని కోరారు. గ్రామస్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. అదనపు పరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

సచివాలయ అధికారిగా నియామకం

హిరమండలం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ వార్డు సచివాలయం అధికారిగా పడాల ప్రజ్ఞాశిరీష నియామకం అయ్యారు. ఈమె హిరమండలం మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ సహాయకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కొత్తూరు: స్థానిక వేంకటేశ్వర కల్యాణ మండపం ఆవరణలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నేత్ర వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా ఔషధాలు, కళ్లద్దాలు అందించారు.

యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక

సంతబొమ్మాళి: మండలంలో సంతబొమ్మాళి యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా యర్నాగుల సింహాచలం, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు ప్రమాణస్వీకారం చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఆర్ఎంటీలు(క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్సు) కోరారు. టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం విద్యాశాఖాధికారులకు వినతిపత్రం అందించారు. జలుమూరు మండల ఎంఈవో బమ్మిడి మాధవరావుకు వినతి పత్రం అందిస్తున్న సీఆర్ఎంటీలను చిత్రంలో చూడొచ్చు.- న్యూస్‌టుడే, బృందం

బాలికల వాలీబాల్ జట్టుకు శిక్షణ

అండర్-14 బాలికల వాలీబాల్ జిల్లా జట్టుకు శిక్షణ తరగతులను స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు నెల్లూరు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని నిర్వాహకులు తెలిపారు.
- న్యూస్‌టుడే, నరసన్నపేట

సమగ్ర సమాచారం అందించండి.. సారవకోట, న్యూస్‌టుడే: బుడితి, అవలంగి, చీడిపూడి గ్రామాల్లో ఉన్న కంచు, ఇత్తడి కార్మికులందరూ తమ వివరాలను సర్వే అధికారులకు అందించాలని తహసీల్దార్ విజయలక్ష్మి సూచించారు. బుడితి సచివాలయంలో ఆమె కార్మికులతో సమావేశమయ్యారు. ఈనెల 5న సర్వే నిర్వహిస్తామని పేర్కొన్నారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.

తప్పుడు దరఖాస్తులపై చర్యలు తీసుకోండి

హిరమండలం, న్యూస్‌టుడే: తుంగతంపర గ్రామం రాజుగారి చెరువు కబ్జా చేసేందుకు విశాఖపట్నానికి చెందిన జవ్వాజి శ్రీరామ్మూర్తి తప్పుడు పత్రాలతో తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచి చింతం నర్సింహమూర్తి కోరారు. గురువారం తహసీల్దారు కార్యాలయంలో గ్రామస్థులతో కలిసి విచారణకు హాజరైనట్లు చెప్పారు. దీనిపై గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించామని, రెవెన్యూ దస్త్రాల్లో చెరువు ప్రభుత్వ భూమిగానే నిర్ధారించి ఉందని, విచారణకు జవ్వాజి శ్రీరామ్మూర్తి హాజరు కాలేదని తహసీల్దారు ఎన్ని జోగారావు తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేయాలని హిరమండలం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

జాతీయ స్థాయిలో సత్తా

చినకొవిరిపేటకు చెందిన సురపాటి సుమంత్ ఈ నెల 1న కర్నూలులో జరిగిన ఏపీ స్టేట్ గట్కా ఛాంపియన్‌షిప్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తండ్రి నారాయణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలుడిని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.
- న్యూస్‌టుడే, పోలాకి

విశ్రాంత ఆర్మీ ఉద్యోగికి స్వాగతం

టెక్కలి: మోదుగువలసకు చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఎం.ఫాల్గుణరావుకు గ్రామస్థులు స్వాగతం పలికారు. 24 ఏళ్ల హవల్దార్‌గా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు. మాజీ సైనికోద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎన్.గోవిందరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గల్లంతైన వృద్ధుడి మృతదేహం లభ్యం

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం చంగుడి గ్రామంలో అదృశ్యమైన వృద్ధుడు మృతి చెందినట్లు ఏఎస్సై శ్రీరామ్మూర్తి తెలిపారు. మూడు రోజుల కిందట కనిపించకుండాపోయిన ఆనంద్ బరోడా(69) ప్రమాదవశాత్తు మహేంద్రతనయ నదిలో పడి మృతి చెందాడు. గురువారం గ్రామ సమీపంలోని నది వద్ద మృతదేహం లభ్యం కావడంతో స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుడు సంతోష్ బరోడా ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

రాధాకాంత గోవిందుడి హుండీ ఆదాయం రూ.64,599

మెళియాపుట్టి, పాతపట్నం, న్యూస్‌టుడే: మెళియాపుట్టిలో కొలువైన రాధాకాంత గోవిందుడి ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టారు. దేవాదాయ శాఖ ఈవో వాసుదేవరావు అధ్యక్షతన, ఆలయ అర్చకుడు గోకుల్ కృష్ణ రథో సిబ్బంది, భక్తుల ఆధ్వర్యంలో గురువారం హుండీ లెక్కించగా 19 నెలలకుగాను రూ.64,599 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. టెక్కలి గ్రూప్ పర్యవేక్షకురాలు పి.పి.మనస్వి ఉన్నారు. ● పాతపట్నం శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయం హుండీ ఆదాయం గురువారం లెక్కింపు చేపట్టినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి టి.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8 నెలలకు రూ.26,496 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

చదువుల్లో పోటీ.. ఆటల్లో మేటి

- న్యూస్‌టుడే, జలుమూరు

విద్యార్థులు చదువుల్లోనే కాదు ఆటల్లో సైతం రాణించాలన్న సంకల్పంతో విద్యాశాఖ చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రతిభను వెలికితీసేలా మండలస్థాయిలో పోటీలు నిర్వహించింది. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నియోజకవర్గస్థాయి, అక్కడ నుంచి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల మండలస్థాయిలో క్రీడలు నిర్వహించారు. విజేతలను నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

● జలుమూరు మండలంలోని రామకృష్ణాపురం, యలమంచిలి, పాగోడు, శ్రీముఖలింగం, కరవంజ ఆదర్శపాఠశాల, ఉన్నతపాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. నరసన్నపేట మండలంలో ఉర్లాం, మడపాం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరసన్నపేట బాలబాలికల ఉన్నత పాఠశాల, నరసన్నపేట, వీఎన్‌పురం, సుందరాపురం, బాడాం, కంబకాయ, దేశవానిపేట, మాకివలస తదితర జడ్పీహెచ్ఎస్‌ల నుంచి విద్యార్థులు నియోజకవర్గ పోటీలకు ఎంపికయ్యారు.

మండలస్థాయి గ్రిగ్స్ క్రీడల్లో సత్తాచాటిన గ్రామీణ విద్యార్థులు

ప్రతిభ కనబరిచిన రామకృష్ణాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	పాఠశాలలు	ఎంపికైన విద్యార్థులు
జలుమూరు	12	110
పోలాకి	14	150
సారవకోట	07	101
నరసన్నపేట	12	90

నిరంతరం శిక్షణ ఇస్తున్నాం..

ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటల్లో రాణించాలి. భవిష్యత్తులో సర్కారు కొలువులు సాధించడానికి వీలుగా పిల్లలకు సాయంత్రం వేళల్లో తర్ఫీదు ఇస్తున్నాం. మండలస్థాయిలో జరిగే గ్రిగ్స్ పోటీలు విజయవంతంగా నిర్వహించాం. వచ్చే వారంలో నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇస్తున్నాం. - ఎల్.వినోద్‌కుమార్, ఎన్.గణపతిరావు, రామరాజు, నీలం, ఎన్.వి.రమణ వ్యాయామ ఉపాధ్యాయులు నరసన్నపేట నియోజకవర్గం

● పోలాకి మండలంలో ఆదర్శపాఠశాల ఈదులవలస, మబగాం, పోలాకి, కోడూరు, గుప్పడిపేట, సుసరాం, కేజీబీవీ గురుకుల పాఠశాల, దీర్ఘాసి ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సారవకోట మండలంలో బుడితి, చిన్నకిట్టాలపాడు, అలుదు, సారవకోట, కేజీబీవీ, తర్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

అనారోగ్యంతో ఒడిశా వాసి మృతి

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజరు పంచాయతీ ఆల్ఆంధ్ర రహదారి సమీపంలో అనారోగ్యంతో ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి చెందారు. ఏఎస్సై ఎం.అప్పారావు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశా గుసాని సమితి లింగుపురం గ్రామానికి చెందిన నరేంద్ర రంగని(47) హైదరాబాద్‌లో కూలీగా పనిచేస్తున్నారు. అనారోగ్యంతో స్వగ్రామానికి వచ్చేందుకు అక్కడి నుంచి గురువారం పాతపట్నం వచ్చారు. పరిస్థితి విషమించడంతో ఆల్ఆంధ్ర రహదారికి సమీపంలో మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. భార్య మాలిని రంగని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జరిమానా

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు మండలంలోని మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి చెరో రూ.10 వేలు చొప్పున జరిమానాను విధిస్తూ కొత్తూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కందికట్ల రాణి తీర్పు ఇచ్చారని ఎస్సై కె.వెంకటేశ్ తెలిపారు. మూడు నెలల కిందట నివగాం గ్రామానికి చెందిన సతివాడ రమణ, ఆనపకాలగూడ గ్రామానికి చెందిన పాలక శిమ్మయ్య మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం జడ్జి తీర్పు వెల్లడించినట్లు గురువారం ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు ఢిల్లీ ఫ్యాకల్టీచే సోంపేటలో కోచింగ్ & ఉచిత హాస్టల్

■ ఇంటర్, B.Tech, ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థులకు రైల్వే NTPC, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (SSC), ఆర్మీ, నేవీ, ఇతర కేంద్ర మరియు రాష్ట్రస్థాయి ఉద్యోగాల పోటీ పరీక్షలకు మన శ్రీకాకుళం జిల్లాకు చెందిన 120 మంది అభ్యర్థులకు సోంపేటలోని నర్గీత కాంపిటేటివ్ క్లాసెస్ నందు జాబ్ వచ్చే వరకు కోచింగ్ ఇవ్వడంతో పాటు సిలబస్ పూర్తయ్యే వరకు ఉచిత హాస్టల్ వసతి, భోజన సదుపాయాలు ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ సంగీత గారు తెలిపారు.

■ పదో తరగతి అర్హతతో 25487 కానిస్టేబుల్ ఉద్యోగాలకు డిసెంబర్ 1న SSC-GD కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అభ్యర్థులకు ఉద్యోగం సాధించేలా 100 Days ఇంటెన్సివ్ బ్యాచ్ ఈ సోమవారం ప్రారంభించడం జరుగుతోంది.

■ సబ్జెక్టులో నిష్ణాతులైన ఫ్యాకల్టీచే క్లాసులు, డైలీ టెస్టులు, Mock Tests నిర్వహిస్తూ అభ్యర్థులకు ఫ్రీ హాస్టల్, గ్రౌండ్ సదుపాయాలు కలవు.

ఈ బ్యాచులకు అడ్మిషన్లు డిసెంబర్ 5, 6, 7 తేదీలలో ఇవ్వబడును.

అడ్మిషన్లకు సంప్రదించండి: 9938583230

(c) eenadu

శ్రీకాకుళం

●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

భళా..బాలికలు

శ్రీకాకుళం నగరంలోని భాష్యం పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సెల్‌ఫోన్ అతిగా వినియోగిస్తే అనర్థమే అని పలువురు స్పష్టం చేశారు. ఐ.సిరిచందన (9వ తరగతి), టి.సహస్ర, టి.ఉమశ్రీ (8వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సురేశ్, వైస్ ప్రిన్సిపల్ అనిల్‌కుమార్ బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

నారా లోకేశ్‌కు ఘనస్వాగతం

ఆమదాలవలస పట్టణం, రణస్థలం, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యంలోని భామినిలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు రోడ్డు మార్గంలో వస్తున్న మంత్రి లోకేశ్‌కు ఆమదాలవలసలో ఘన స్వాగతం లభించింది. ఎన్టీఆర్ కూడలి వద్ద తెదేపా మహిళా కార్యకర్తలు హారతులు ఇచ్చారు. ❖ పైడిభీమవరం కందివలస గెడ్డ వద్ద ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ఆయనను కలిశారు.

చక్కగా మాట్లాడారు.. ప్రశంసలు పొందారు

శ్రీకాకుళం నగరం రింగ్ రోడ్డులోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పలువురు ఉత్సాహంగా ముందుకొచ్చి వారి అభిప్రాయాలు వెల్లడించారు. కేవీఎస్ శాంతిశ్రీ (9వ తరగతి), ఎ.చైత్ర (8వ తరగతి), ఎస్.అక్షర (9వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయినులు సుసన్నా, రాజ్యలక్ష్మి బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

రోడ్లు నిర్మిస్తాం.. తాగునీరందిస్తాం..!

'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఎన్.ఈశ్వరరావు హామీ

–న్యూస్‌టుడే, రణస్థలం

ఎచ్చెర్ల ప్రజల సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావుతో నిర్వహించిన 'డయల్ యువర్' ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధికారులతో కలిసి ప్రజల సమస్యలు విని పరిష్కారానికి భరోసా ఇచ్చారు. కొన్నింటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం రణస్థలం మండల కేంద్రం జేఆర్‌పురంలో డంపింగ్ యార్డులో వ్యర్థాలను కాపులుప్పాడ వ్యర్థాల నిర్వహణ ప్లాంటుకు తరలించాలని అధికారులను ఆదేశించారు. దన్నానపేట కాలనీలోని చెరువుల్లో చెత్త వేసేస్తున్నారని చెప్పడంతో సీఎస్ఆర్ నిధులతో ఒక లారీ సమకూర్చి రోజూ కాపులుప్పాడ తరలించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సమస్య : అంబేడ్కర్ వర్సిటీ వద్ద బస్సులు ఆపడం లేదు. నాన్‌స్టాప్ సర్వీసు ఆపేలా చర్యలు తీసుకోండి – **ఆచార్యులు, అధ్యాపకులు**

ఎమ్మెల్యే: ఆర్టీసీ అధికారులతో మాట్లాడతాను. నాన్‌స్టాప్ చిలకపాలెంలో ఆగుతోంది.

? జి.సిగడాం మండలం సేతుభీమవరం నుంచి గెడ్డ కంచరాంకు బీటీ రహదారి లేదు. రైతులకు ఇనాం భూములున్నాయి. అన్నదాత సుఖీభవ వర్తించడం లేదు. రణస్థలం మండలం జేఆర్ పురంలోని గరికిపాలెం 4వ వార్డులో కాలువలు, రోడ్డు లేదు. పైడిభీమవరం సంతోషిమాత ఆలయం వద్ద కాలనీలోనూ కాలువలు, రోడ్లు లేవు. – **శ్రీరాములు, సింహాచలం, (సేతుభీమవరం), చుక్కరాజు, అరుణకుమారి (జేఆర్‌పురం), జగదీష్‌కుమార్ (పైడిభీమవరం)**

ఎమ్మెల్యే: కాలువలు, రహదార్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాము. త్వరలో నిర్మాణం జరుపుతాము.

స్పీకర్ ఆఫ్‌చేసి చరవాణిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

? కుమారుడికి 42 సంవత్సరాలు ఫొటోగ్రాఫర్‌గా పనిచేసేవాడు. అనారోగ్య కారణంతో ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యాడు. సహాయం చేయండింది. – బండారు విజయ, అల్లినగరం, ఎచ్చెర్ల మండలం **ఎమ్మెల్యే:** మీ గ్రామంలో కూటమి నాయకులకు చెబుతాను. వారిని కలిసి వివరాలు ఇవ్వండి ప్రభుత్వం నుంచి సాయం అందేలా చేస్తా.

? మా గ్రామానికి స్వజలధార కార్యక్రమంలో భాగంగా బోర్లు వేశారు. కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదు. – **రాము, టంకాలదుగ్గివలస, జి.సిగడాం**

ఎమ్మెల్యే: జలజీవన్‌మిషన్ పథకం ద్వారా త్వరలో సరఫరా చేస్తాం.

? వీధిలో రోడ్డు పూర్తిగా పాడైంది. – ఎస్.మంజుల, దుప్పలవలస, ఎచ్చెర్ల మండలం

ఎమ్మెల్యే: నిధులు మంజూరైతే నిర్మిస్తాం.

? బాతువలో 100కు పైగా యాదవ కుటుంబాలు ఉన్నాయి. పశువైద్య కేంద్రం నిర్మించండి. – కలిశెట్టి ఆదినారాయణ, బాతువ **ఎమ్మెల్యే:** ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తే మీ గ్రామంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాను.

? మడ్డువలస కాలువ ద్వారా మా గ్రామంలో పోలినాయుడు చెరువుకు నీరు రావడం లేదు. – **గోపాల్, టంకాల దుగ్గివలస, జి.సిగడాం**

ఎమ్మెల్యే: ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తాను.

? సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంటు, సర్వేయరు లేరు. మ్యూటేషన్ల లాగిన్ అవ్వడం లేదు. – **అప్పలనాయుడు, నడింవలస, జి.సిగడాం మండలం**

ఎమ్మెల్యే: సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

★**సమస్య:** శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్ మూడు, నాలుగు ప్లాట్‌ఫాంలపై మరుగుదొడ్లు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **వెంకటరావు, ప్రయాణికుడు. సమాధానం:** త్వరలోనే నిర్మాణం చేపడతాం. - **ఉమామహేశ్వరరావు, రైల్వేస్టేషన్ మేనేజర్, శ్రీకాకుళంరోడ్డు**

★ పూజారిపేట పట్టణ ఆరోగ్యకేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా జరగడం లేదు. - **శ్రీను, స్థానికుడు సమాధానం:** పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

వ్యాపారులు నిబంధనలు పాటించాల్సిందే

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛత, ప్రజారోగ్య భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిబంధనలను శ్రీకాకుళం నగరంలోని వీధి వ్యాపారులు పాటించాలని నగరపాలక సంస్థ పర్యవేక్షణాధికారి, సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్‌కుమార్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్యాధికారి పి.సుధీర్‌కుమార్, మెప్మా పీడీ ఎస్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం..

పొందూరు మండలం కోటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాలువలో మురుగు నిలిచి దుర్వాసన వ్యాపిస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

తాగునీటికి ఇబ్బందులు

మండలంలోని బక్రిపేట గ్రామంలో వేసిన తాగునీటి పైపులు పగిలిపోయాయి. దీంతో అక్కడ నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. నీరు వృథా కావడంతో నీరు సక్రమంగా అందడం లేదన్నారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అఖ్తర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఇదండీ పరిస్థితి

ఆమదాలవలస మండలం చిన్నజొన్నవలస గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించి, కాలువలు కట్టలేదు. ఇళ్లలో వాడుకలు నీరు రోడ్డుపై నిలిచిపోతోంది. రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. కాలువల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన మరుక్షణమే కాలువల నిర్మాణం చేపడతామని పంచాయతీ విస్తరణ అధికారి గోపాలరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఊపిరి ఆడట్లే..!

జి.సిగడాం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన కొంత మంది రైతులు వరి పంటకు సంబంధించి వ్యర్థాలు దహనం చేయడంతో ఆ ప్రాంతమంతా పొగమయం అయిపోతోంది. దీంతో రహదారిపై వెళ్లే వాహనదారులకు ఊపిరి ఆడట్లేదు. ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, జి.సిగడాం

రహదారి అభివృద్ధి చేయరూ

మండలంలోని సరుబుజ్జిలి గ్రామంలో రహదారి అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే నీరు రహదారిపైనే ఉండిపోతోంది, దోమల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు. కొత్త రోడ్డు నిర్మించి, నీరు కాలువల్లోకి వెళ్లేలా చూడాలని కోరారు. పంచాయతీ జేఈ కూర్మనాథరావు వివరణ కోరగా ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ వివేకానంద, సీఐ అవతారం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం మురపాక గ్రామానికి చెందిన వడ్డి పార్వతమ్మ అనే వృద్ధురాలిని బంగారం కోసం గుర్తు తెలియని దుండగులు హత్య చేసిన విషయం తెలిసిందే. సంఘటన స్థలాన్ని, మృతదేహం లభ్యమైన పాడు పడిన నేలబావిని గురువారం శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, జేఆర్‌పురం సీఐ అవతారం, క్రైమ్ సీఐ చంద్రమౌళిలు క్షుణ్నంగా పరిశీలించారు. హత్యపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. హత్యకేసును అన్నీ కోణాల్లో విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు.

మంగువారితోటలో పూజకు హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్, నాయకులు

ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని వివిధ దేవాలయాల్లో గురువారం మార్గశిర పౌర్ణమి పూజలు చేశారు. దేవీపీఠాలు, దుర్గాదేవి, ఇతర ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ● ఫాజుల్‌బేగ్‌పేట వద్ద ఛిందత్తనాథక్షేత్రంలో దత్త జయంత్యుత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. నక్క వీధిలోని ఉమాజలలేశ్వరాలయం, ఉపనిషన్మందిరం, ఇతర ఆలయాల్లోనూ దత్త జయంతి జరిగింది. మంగువారి తోటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాలువ పనులు ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం మెట్టవలస పంచాయతీ పాలకొండ్లాం కూడలి వద్ద మురుగు కాలువ సరిగా పని చేయకపోవడంతో 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురించగా ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు రూ.6 లక్షలు మంజూరు చేయించారు. గురువారం కాలువ నిర్మాణానికి పనులు ప్రారంభించారు.

రైతులకు అన్నివిధాలా మేలు

రణస్థలం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్నివిధాలా మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు అన్నారు. గురువారం సంచాంలో ధాన్యం సేకరణ కేంద్రం ప్రారంభించారు. డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం తోలాపి గ్రామంలో గురువారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకాకుళం మెడికేర్ సూపర్ స్పెషాలిటీ సౌజన్యంతో మెగా వైద్యశిబిరం జరిగింది. గుండె సమస్యలు, అన్ని రకాల సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

వంశధార నిర్వాసితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: వంశధార నిర్వాసితులకు కొత్తూరు మండల కేంద్రంలో గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.సింహాచలం గురువారం తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించడం తగదన్నారు.

ఘనంగా ప్రమాణ స్వీకారం.. పొందూరు గ్రామీణం: రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్‌కార్పొరేషన్ డైరెక్టర్‌గా పొందూరు పట్టణానికి చెందిన మాజీ సర్పంచి, మండల తెదేపా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అనకాపల్లి విజయలక్ష్మి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ గొల్లపూడి టీడీపీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పొందూరు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందించండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని పాఠశాలలు, కళాశాలలో ఉదయం పూట విద్యార్థులకు అల్పాహారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్.వి.రమణ మాదిగ కోరారు. ఈ మేరకు మంత్రికి లేఖ రాశారు.

చేనేత కుటుంబాలకు జీవనభృతి

గార(కొత్తపేట), న్యూస్‌టుడే: గార మండలం బోరవానిపేట వస్త్రపురి కాలనీలో 114 చేనేత కుటుంబాలకు జీవన భృతిగా ప్రభుత్వం అందజేసిన బియ్యం, నిత్యావసరాలను ఎమ్మెల్యే సతీమణి గొండు స్వాతి చేతుల మీదుగా గురువారం అందజేశారు. మొంథా తుపాను సమయంలో జీవనానికి ఇబ్బంది పడి భృతి కోల్పోయారని, అటువంటి కుటుంబాలను గుర్తించి నిత్యావసరాలను ప్రభుత్వం అందజేస్తుందని స్వాతి అన్నారు. శాలిహుండం సర్పంచి ఆదినారాయణ, గొండు భాస్కరరావు, బోర వాసుదేవరావు ఉన్నారు.

ఘంటసాల జయంతి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో పాలకొండ రోడ్డులో బాపూజీ కళామందిరం ఆవరణలో గురువారం ఘంటసాల జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి ప్రసిద్ధ గాయకుడు కె.ఎల్.ఎన్. మూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రతినిధి పన్నాల నరసింహమూర్తి, గాయకుడు పోలయ్య, కంచరాన అప్పారావు పాల్గొన్నారు.

బాపూజీ కళామందిరం ఆవరణలో ఘంటసాల విగ్రహానికి నివాళి

ఎమ్మెల్యే చొరవతో డైవర్షన్ రహదారి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: రాగోలు కొత్త వంతెన సమీపంలో కల్వర్టు నిర్మాణం నేపథ్యంలో ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశాలతో కాలువపై ప్రత్యామ్నాయ రోడ్డును ఆర్‌అండ్‌బీ అధికారులు గురువారం ఏర్పాటు చేశారు. బ్రిడ్జి పనుల సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఈ గ్రావెల్ రహదారి ఉపయోగపడుతుంది. రాగోలు ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువ నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మురుగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఉద్యానం.. అధ్వానం

శ్రీకాకుళం నగరంలోని పాత బస్టాండ్ సమీపంలోని గూనపాలెంలోని రిజర్వు స్థలంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ పార్కును కొన్నేళ్లుగా విస్మరించడంతో నిరుపయోగంగా మారింది. దీంతో ఈ ప్రాంత వాసులకు ఆహ్లాదం కరవైంది. ఈ పార్కును పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, ఈఈ బి.శ్రీనివాసులను వివరణ కోరగా పార్కు పునరుద్ధరణకు ప్రతిపాదనలు తయారు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

540 బస్తాల సిమెంటు ఏమైంది..?

గార (వాడాడ), న్యూస్‌టుడే: బల్క్ మిల్క్ కూలింగ్ కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం పంపిణీ చేసిన 540 సిమెంటు బస్తాల లెక్క తేలడం లేదు. పనులు ప్రారంభించనప్పుడు బస్తాలు లేదా వాటికి సరిపడా నగదును అధికారులు దస్త్రాల్లో అధికారికంగా చూపాలి. 2021 జూన్ 28న సర్పంచికి 540 సిమెంటు బస్తాలు అందజేశానని.. పని జరగనప్పటికీ వాటి రికవరీ జరగలేదని బదిలీపై వెళ్లిన అప్పటి సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎ.కార్తీక్ ఛార్జిలిస్టులో పేర్కొన్నారని వెలుగులోకి రావడంతో స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ విషయమై మండల ఇంజినీరు పి.గోవిందరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా సిమెంటు బస్తాల అంశం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందని తెలిపారు.

ఎప్పటికి పూర్తయ్యేనో..!

సరుబుజ్జిలి మండలం పాలవలసలో వైకాపా హయాంలో నిర్మించిన వెల్‌నెస్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీరాజ్‌శాఖ జేఈ డి.కూర్మనాథరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరిశీలించి పనులు పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

జీతం కోత విధించకుండా చూడండి

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనెల గోపాల్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం డీసీహెచ్ఎస్ డా.కల్యాణ్‌బాబును కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫార్మసిస్టులు మాట్లాడారు. ఏటా మార్చి 31న బ్రేక్ ఆఫ్ సర్వీస్ చూపుతూ ఒకరోజు జీతంలో కోత విధిస్తున్నారని.. ఈ కారణంగా క్రమబద్ధీకరణ సమయంలో సర్వీస్ సంబంధిత సాంకేతిక సమస్యలు ఎదురవుతుంటాయని వాపోయారు. డీసీహెచ్ఎస్ మాట్లాడుతూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంఘ జిల్లా కార్యదర్శి విజయ్‌మోహన్, గుంట సోమేశ్వరరావు, ఫార్మసిస్టులు శ్రావణి, ఈశ్వర్, గౌరి, మణి, హసీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

డీసీహెచ్ఎస్ కల్యాణ్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా ఫార్మసిస్టులు

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం కుంచాల కూర్మయ్య పేటలోని దేవీ ఆశ్రమంలో మార్గశిర మాస పౌర్ణమి పూజలు గురువారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీచక్రాల వద్ద భక్తులతో కుంకమ పూజలు చేయించారు.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆక్రమణల తొలగింపు

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామ పరిధిలో ఉన్న 16-11లో గోర్జ పోరంబోకు భూమిలో ఆక్రమణలను గురువారం తహసీల్దార్ వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది, పోలీసుల సమక్షంలో తొలగించారు. తహసీల్దారు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎవరైనా ఆక్రమణలు జరిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే మండలంలో పలు ఆక్రమణలు గుర్తించామన్నారు.

న్యూస్‌టుడే, లావేరు

గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఎక్కడ చూసినా మట్టి, బురద, గోతులు దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం రోడ్లు వేయాలని అంతా కోరుతున్నారు.

● లావేరు మండలం పరిధిలోని జాతీయ రహదారి తాళ్లవలస నుంచి 7.5 కిలోమీటర్ల మేర రహదారి నేటికీ మట్టి రహదారిగానే మిగిలిపోయింది. చిన్నపాటి కురిస్తే బురదమయంగా మారుతుంది. దీంతో పాటు గురుగుబిల్లి నుంచి బట్టుపాలెం, కొత్తకోట రహదారి పరిస్థితి ఇదే. రామునిపాలెం నుంచి గోవిందపురం, ఇజ్జాడపాలెం తదితర గ్రామాలకు నేటికీ మట్టిరోడ్డే గతి.

● రణస్థలం మండలం పరిధిలోని కమ్మసిగడాం నుంచి దేవరాపల్లి వరకు ఉన్న రోడ్డుకు నేటికి మోక్షం లభించలేదు. మోస్తరు వర్షానికి గుంతల్లో పెద్ద ఎత్తు నీరు చేరుతుంది. పిట్టపాలెం, పైడిభీమవరం నుంచి నారువ, అక్కయ్యపాలెం, దోణిపేట రోడ్డు గుంతలమయంగా మారింది.

మట్టి రోడ్లకు మోక్షం ఎప్పుడో..?

బట్టుపాలెం, గురుగుబిల్లి ఇతర గ్రామాలకు వెళ్లే దారి దుస్థితి

● ఎచ్చెర్ల మండలంలోని కొయ్యాం గిన్నివానిపేట, బైపాస్ కూడలి నుంచి తోటపాలెం, కొత్తపేట, గాడుపేట గ్రామాల మీదుగా ఉన్న తారురోడ్లు శిథిలమయ్యాయి. అరిణాంఅక్కివలస, శేషుపేట గ్రామాల పరిస్థితి కుడా ఇంతే.

అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులు

● జి.సిగడాం మండలం పరిధిలోని పాలఖండ్యాం కూడలి నుంచి నిద్దాం, నక్కపేట, టంకాలదుగ్గివలస, అద్దోనంపేట, ఎస్‌పీఆర్‌పురం గ్రామాలు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. రాకపోకలకు నరకయాతన పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

● పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలకు తారురోడ్లు మంజూరయ్యాయి. సగం పూర్తయ్యాయి. త్వరలోనే మిగతావి పూర్తి చేస్తాం.

– శ్రీరాములు, డీఈఈ, పంచాయతీరాజ్‌శాఖ, ఎచ్చెర్ల డివిజన్.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

బూర్జ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సీఆర్‌ఎంటీ ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బూర్జ మండలంలో సమస్యలు పరిష్కరించాలని భోజన విరామ సమయంలో ఎంఈవోకు వినతి పత్రం అందించారు.

ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న సీఆర్‌ఎంటీ ఉపాధ్యాయ సంఘనాయకులు

ద్విచక్రవాహనం చోరీపై ఫిర్యాదు

రణస్థలం, న్యూస్‌టుడే : జేఆర్‌పురం పిన్నింటిపేట రహదారిలో శ్రీనివాస నిలయం అపార్ట్‌మెంటులో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ద్విచక్రవాహనం చోరీకి గురైందని బాధితుడు ఎస్‌కే రఘు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

డాక్యుమెంటు పోయినది

నేను అనగా మెండ శోభ W/o కాళీప్రసాదరావు, బలగ, శ్రీకాకుళం నివాసిని. తేదీ: 27-11-2025 రోజున రైతు బజార్ నుండి డే అండ్ నైట్ మీదుగా బలగ మెట్టు మార్గమధ్యలో మా సైట్ డాక్యుమెంట్స్ ద. నెం. 8791/2025 పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలియపరచగలరు. సెల్: 9392861340

వార్షికోత్సవ శుభాకాంక్షలు

39 సం॥లుగా మమ్ములను ఆదరించి మా వ్యాపారాభివృద్ధికి సహకరిస్తున్న మా కస్టమర్ దేవుళ్లకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు మా షోరూం వార్షికోత్సవ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ.. మీ

క్లాత్ పై 30% Discount ఈ ఆఫర్ ఒక్కరోజు మాత్రమే

New Stock arrived

(All Company Suitings & Shirtings available Here)

Master E.Appa Rao Specialist in: Suits,Safaries & Jeans

డివైన్ క్లాత్ షోరూమ్ & టైలర్స్

పాలకొండ రోడ్డు, శ్రీకాకుళం. Cell: 9440320317, 8247759600

★ అన్నిరకముల స్కూల్ & కాలేజ్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయబడును.

(c) eenadu

గుట్టలు గుల్ల.. అడ్డుకట్ట కల్ల

దళవాయి చెరువులో యంత్రాలతో మట్టి తవ్వకాలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: చంద్రగిరి నియోజకవర్గంలో పచ్చని కొండలు, గుట్టలు కరిగిపోతున్నాయి. యంత్రాలతో రేయింబవళ్లు తవ్వి తరలిస్తున్నారు. ప్రభుత్వ, పట్టా భూములతో పాటు రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఎర్రమట్టిని సైతం కొల్లగొడుతున్నారు.

తవ్వకాలు ఎక్కడెక్కడంటే

చంద్రగిరి మండలంలోని గంగుడుపల్లి, శానంబట్ల, దోర్నకంబాల, పత్తిగుట్ట, రామచంద్రాపురం మండలంలోని బొప్పరాజుపల్లి, నెన్నూరు, పీవీపురం, సిద్ధేశ్వరగుట్ట, గుండోడికణం, తాటిమాకులకండ్రిగ, నెత్తకుప్పం, అనుప్పల్లి, బొప్పరాజుపల్లి గ్రామాల పరిధిలోని గుట్టలు కనుమరుగవుతున్నాయి.

- పాకాల మండలంలో ఊరగాయలగుట్టను నాయకులు ఊడ్చేసి రూ.కోట్లు దండుకున్నారు. ఆరునెలల క్రితం ఇరంగారిపల్లి చెరువులో నేతల అండతో మట్టి తరలించారు.
- తాజాగా పూతలపట్టు-నాయుడుపేట జాతీయమార్గం విస్తరణ పేరిట అనుమతులు లేకుండా తిరుపతి గ్రామీణ మండలం దళవాయి చెరువులో 15 అడుగుల లోతు తవ్వారు. టిప్పర్ మట్టి రూ.8-10 వేల వరకు విక్రయిస్తున్నారు.
- యర్రావారిపాలెం మండలంలోని మడితాటివారిపల్లి, పేటిగుట్టలో మట్టి తరలిస్తున్నారు. ఆ ప్రాంతాలను చదును చేయించి డీకేటీ పట్టాలు పొందుతున్నారు.

ఎవరికీ అనుమతులు లేవు

మట్టి తవ్వకాలకు ఎవరికీ అనుమతులు లేవని రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ, మైనింగ్ శాఖల అధికారులు వివరణ ఇస్తున్నారు. వాహనాలను గ్రామస్థులు అడ్డుకుని తమకు సహకరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. తరువాత పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

కార్తిక దీపోత్సవం: శ్రీవారి ఆలయంలో గురువారం రాత్రి ముక్కోటిలో వెలిగించిన దీపాలతో పెద్దజీయర్, తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు - న్యూస్‌టుడే, తిరుమల

ఇక నూతన పంచాయతీలు

- పునర్వ్యవస్థీకరణకు పచ్చజెండా

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: పంచాయతీల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.. 30 ఏళ్లుగా ఉన్న పల్లె ప్రజల కల సాకారమయ్యే అవకాశం వచ్చింది.. దీంతో కొత్త పంచాయతీల ఏర్పాటుకు మార్గం సుగమమైంది.. వచ్చే ఏడాది ఏప్రిల్ రెండో తేదీ నాటికి పాలకవర్గాల గడువు తీరనున్న నేపథ్యంలో పాత వాటితో పాటు కొత్తవాటికి ఎన్నికలు నిర్వహించనున్నారు.

జిల్లాలోని పంచాయతీలు: 774

స్పెషల్ గ్రేడ్	గ్రేడ్-1	గ్రేడ్-2	గ్రేడ్-3
15	49	145	565

ఇవీ మార్గదర్శకాలు..

- ప్రస్తుత పాలకవర్గాలు తీర్మానం చేయాలి.
- మండల పరిధిలోనే మార్పులు చేస్తారు.
- మండలానికి చెందిన శివారు పంచాయతీని మరో మండలంలో కలపడం వేరు చేయడం కుదరదు.
- పాలకవర్గాలు లేని పంచాయతీల్లో ప్రత్యేకాధికారి గ్రామసభ ద్వారా తీర్మానిస్తారు.
- ఆయా తీర్మానాలను ఉన్నతాధికారులకు అందజేయాలి.

ప్రతిపాదనలు ఇలా..

పంచాయతీ ఏర్పాటు కావాలంటే గ్రామంలో జనాభా, వనరులు, ప్రస్తుత పంచాయతీకి ప్రతిపాదిత గ్రామానికి మధ్య దూరం, రెవెన్యూ సర్వే నంబర్ల విభజన తదితర అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. ప్రజల వినతుల స్వీకరణతో పాటు కొత్త వాటికి ప్రతిపాదనలు కోరుతూ జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవోలకు ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 20వ తేదీ లోగా ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేశారని డీపీవో సుశీలాదేవి తెలిపారు.

ముసురేసి.. ముంచేసి

- వెంటాడుతున్న అల్పపీడన వర్షాలు
- పీకల్లోతు నష్టాల్లో మునిగిన రైతులు
- జలదిగ్బంధంలో పలు ప్రాంతాలు

దిత్వా తుపాను ముప్పు తప్పినా అల్పపీడన వర్షాలు రైతులను ముంచెత్తుతున్నాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తీరప్రాంతంలోని పలు మండలాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాగులు, వంకలు పొంగడంతో లోతట్టు ప్రాంతాలు వరదనీటిలో చిక్కుకున్నాయి. గ్రామాల నుంచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తీర గ్రామాల్లో విద్యుత్తు అంతరాయంతో చీకట్లు కమ్ముకున్నాయి. వాకాడు మండలంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. గతనెల 30 నుంచి గురువారం సాయంత్రం వరకు 470.8 మి.మీ. కురిసింది. చెరువులు, వాగులకు గండ్లు పడటంతో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.
- ఈనాడు డిజిటల్, తిరుపతి: న్యూస్‌టుడే బృందం

బాలాయపల్లి మన్నూరులో ముంపులో నిమ్మ తోట

గాయం.. వ్యవసాయం

ఐదు వేలకు పైగా హెక్టార్లలో పంట మునిగింది. ఎక్కువగా వాకాడు, చిట్టమూరు, ఓజిలి, దొరవారిసత్రం, తడ, సూళ్లూరుపేట, పెళ్లకూరు.. తదితర మండలాల్లో తీవ్ర ప్రభావం చూపింది. తడ మండలంలో కాశింగ్, పాముల కాలువ, కరిపేటి కాలువ, ఉప్పొంగి మట్టు పత్తుల పొలాలు మునిగిపోయాయి. ఐరకొండలో నుంచి పులికాట్ ఉప్పునీరు పొలాల్లోకి చేరి వందల ఎకరాల మేర పంట దెబ్బతింది. గూడూరులో సుమారు 2 వేల ఎకరాల నారుమళ్లు నీట మునిగాయి.

పదెకరాల పొలం మునిగిపోయిందని చూపిస్తున్న వాకాడు మండలంలోని కొత్తూరుకు చెందిన రైతు కొప్పోల ఆనంద్

ముంపులో తడ కండ్రిగ-చేనిగుంట పంట పొలాలు

తడ: వరదలో పంట పొలాలు

వెంకటగిరి వద్ద ప్రవాహం

విద్యుత్తు వ్యవస్థకు దెబ్బ

విద్యుత్తు సరఫరా వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలిగింది. చిట్టమూరు మండలం చందోడులోని ఉపకేంద్రం నీట మునిగింది. అధికారులు 14 గంటలు శ్రమకోర్చి పునరుద్ధరించారు. రూ.14 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా.

వెయ్యిమందిపైగా శిబిరాల్లో..

లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం 11 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 1165 మంది బాధితులను వీటిలోకి తరలించారు. చెంబేడు చెరువు కింది భాగంలోని ఎగువ తాగాలి గ్రామాన్ని పోలీసులు రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించి చిల్లకూరులో పునరావాసం ఏర్పాటు చేశారు.

రూ.16.34 కోట్ల నష్టం

రోడ్లు, విద్యుత్తు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో రూ.16.34 కోట్లకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టారు. పంచాయతీరాజ్ రోడ్లు: జిల్లాలో 70 రోడ్లు దెబ్బతిన్నాయి. రూ.82 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా..

తెగిన కాజ్‌వేలు : 11 చోట్ల కాజ్‌వేలు తెగిపోయాయి.

అండగా ఉంటాం : కలెక్టర్
రైతులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. అధికారు లు అందుబాటు ఉండి సాయం అందిస్తున్నారు.

స్నేహధర్మం

నాగలాపురం : మండలంలోని కొట్టకాడు ఎస్సీ కాలనీకి చెందిన నవీన్ (22) గురువారం తీవ్ర జ్వరంతో మంచానపడ్డారు. అతణ్ని చికిత్స నిమిత్తం నాగలాపురం తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బంది పడ్డారు. స్థానిక లోలెవల్ కాజ్‌వే దెబ్బతినడంతో పాటు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో నాగలాపురానికి వాహనాల రాకపోకలు గురువారం స్తంభించాయి. దీంతో స్నేహితులు భుజాలపై వాగు దాటించి వైద్యశాలకు తీసుకెళ్లారు.

తొట్టంబేడు: శివనాథపాలెం చెరువుకు పడిన గండి

బాలాయపల్లి : వరద బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్ పక్కన ఎమ్మెల్యే రామకృష్ణ

ప్రభుత్వం ఆదుకోవాలి

దిత్వా తుపానుకు ఏడు ఎకరాల్లో వరిపంట నీట మునిగింది. దీంతో మళ్లీ నాట్లు వేయాలి. ప్రభుత్వం ఆదుకోవాలి. ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. - **బందిలి పెంచలయ్య, రైతు, శ్రీనివాసపురం మెట్ట**

నవీన్‌ను భుజాలపై మోస్తూ వాగు దాటిస్తున్న స్నేహితులు

అమ్మానాన్నా.. రారండి బడికి

- నేడు జిల్లాలో మెగా పేరెంట్ మీటింగ్

మెగా తల్లిదండ్రుల సమావేశ ఆహ్వానంతో విద్యార్థులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వాములను చేస్తూ శుక్రవారం మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నారు. గతేడాది డిసెంబరు 7న, ఈ ఏడాది జులై 10న మెగా తల్లిదండ్రుల సమావేశాలు జరిగాయి.

నిర్వహణ ఇలా.. నేటి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా తల్లిదండ్రుల సమావేశం జరగనుంది. పిల్లల విద్యా ప్రగతి, తీసుకోవాల్సిన చర్యలపై మాత్రమే చర్చ జరగాలని, రాజకీయాలకు ఆస్కారం లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ సమావేశం ప్రతి పాఠశాలలో నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం జిల్లాకు నిధులు విడుదల చేసింది.

మొత్తం ప్రభుత్వ పాఠశాలలు **2,323**
విద్యార్థులు :**1,47,960** నిధుల మంజూరు : రూ **44,93,250**

యువ.. సంకల్పం

ఈ యువకుడి పేరు ప్రదీప్‌కుమార్. స్వస్థలం అనంతపురం జిల్లా కల్యాణదుర్గం. దేశవ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగాలను సైకిల్‌పై వెళ్లి దర్శించుకోవాలన్న సంకల్పంతో ఈ నెల ఒకటో తేదీన విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనం అనంతరం అక్కడి కృష్ణలంక అంబేడ్కర్ కూడలి నుంచి యాత్ర ప్రారంభించాడు. నాలుగురోజులు సైకిల్‌పై ప్రయాణిస్తూ శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం చేసుకుని కాణిపాకం చేరుకున్నాడు. అక్కడి నుంచి రామేశ్వరం వెళ్తూ తిరుపతి తనపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిలో కనిపించాడు. 'జై కిసాన్.. జై జవాన్, సేవ్ ఫార్మర్స్. సేవ్ గర్ల్స్' అంటూ ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నాడు. గతంలో అనంతపురం నుంచి జమ్మూకశ్మీర్‌కు సైకిల్‌పై వెళ్లి వచ్చాడు. - **ఈనాడు, తిరుపతి**

జై శ్రీరామ జై గోవిందా జై భవాని

కావలెను

మేనేజింగ్ డైరెక్టర్ చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ 18-1-17-డి2, రామచంద్రానగర్, తిరుపతి ద్వారా అవుట్ సోర్సింగ్ విధానంలో ధార్మిక సంస్థల నందు విధులు నిర్వహించుటకు ఈ క్రింది వృత్తులలో పనిచేయుటకు హిందూ వ్యక్తుల నుండి దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా కోరడమైనది.

Cooks 73 Nos., Servers 25 No's, Drivers - 7 Nos :
- For Education Qualification & Wages please visit Company's Official Mail Id.
- The applicants shall have 2 years experience in the respective fields.
- Please send Resumes to the following mail id before 18-12-2025 by 5 PM
- Application received afterthe above due date will not be accepted.

Contact for more details : 96526 37052, 99804 69623, 9490262636. Email: spreddycjwstirupati@gmail.com

వేళకు ఎగిరేనా..?

సాంకేతిక లోపంతో ఆగిన విమానం

రేణిగుంట, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనార్థం విమానాల్లో వచ్చే భక్తులకు ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలతో నిర్ణీత సమయానికి దర్శన స్లాట్లు బుక్ చేసుకున్నవారు సకాలంలో చేరగలమా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు.
తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చేవారిలో ముందుగానే స్లాట్ బుక్ చేసుకునే వారితో పాటు సిఫార్సు లేఖలు, శ్రీవాణి టికెట్లు పొందిన వారూ ఉంటున్నారు. విమానాల రాకపోకల్లో జాప్యం వారిని ఒత్తిడికి గురిచేస్తోంది. ఇటీవలే డీజీసీఏ పైలెట్లు సహా ఇతర సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విమానాల రాకపోకల సమయాల్లో మార్పులు చేసింది. ఇండిగో సంస్థపై ఈ ప్రభావం పడి సమస్య ఉత్పన్నమైందని నిపుణులు చెబుతున్నారు.

ఇటీవలి ఘటనలు పరిశీలిస్తే..

- హైదరాబాద్ నుంచి రేణిగుంటకు రోజూ రాకపోకలు సాగించే ఇండిగో విమానం శనివారం ఉదయం 179 మందితో హైదరాబాద్ వెళ్లే సమయంలో సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. ఇంధన లీకేజీతో సర్వీసు రద్దు చేశారు. సాయంత్రం ముంబయి విమానంలో హైదరాబాద్ తరలించారు. ఇందుకోసం ముంబయి సర్వీసు రద్దు చేశారు.
- విజయవాడకు వెళ్లే బెంగళూరు - రేణిగుంట ఇండిగో విమానం మంగళవారం సాయంత్రం ఆలస్యంగా నడిచింది.
- బుధవారం నుంచి ఏర్పడిన ఇబ్బందులతో ఆ రోజు రాత్రి ఏడు గంటలకు ఇక్కడికి రావాల్సిన విమానం రాత్రి 10 గంటలకు చేరుకుంది.
- గురువారం ఇండిగో సంస్థకు చెందిన విమానాలన్నీ ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

విమానాల జాప్యంతో శ్రీవారి భక్తులకు సంకటం

ఆధార్ సవరణకు మరో అవకాశం

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి ఆధార్‌తో పాటు అపార్ సంఖ్య తప్పనిసరి చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించడంతో విద్యాశాఖ యంత్రాంగం ఆ దిశగా కదులుతోంది. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు 52,117 మంది విద్యార్థులకు ఆధార్ సవరణలతో పాటు అపార్‌లో నమోదు చేయాల్సి ఉంది. సవరణల కోసం హెచ్ఎంలకు, మండల విద్యాశాఖ అధికారులకు అధికారాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పర్వదినాల్లో సిఫార్సు దర్శనాలు రద్దు

తిరుమల, న్యూస్‌టుడే: ఈనెల నుంచి జనవరి వరకు పర్వదినాల్లో శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ సిఫార్సు దర్శనాలను రద్దు చేసినట్లు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి ముందు రోజైన ఈనెల 29వ తేదీ, ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు, జనవరి 25న రథసప్తమి నిర్వహించనున్నారు.

అంత్యక్రియలు

మా ఇంటి దైవం, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మా నాన్నగారు **శ్రీ యన్నం తేజోనిధి** గారు 4-12-2025 గురువారం ఉదయం 07:45 గం॥లకు తిరుపతి హరిపురం కాలనీ వకుళమాత 2nd క్రాస్ నందున్న మా స్వగృహము నందు స్వర్గస్తులైనారు. తదుపరి 05-12-2025 శుక్రవారం ఉదయం 09:00 గం॥లకు తిరుపతి బాలాజీ కాలనీ శ్మశానవాటిక నందు **దహనక్రియలు** జరుగునని తెలియజేయడమైనది.
శోకతప్త హృదయాలతో..

భార్య: సుజాత
కుమారుడు: చిరంజీవి కోడలు: సింధు భార్గవి
కుమార్తెలు: ఉమ్మిటి ధరణి, కేతరాజు ఝాన్సీ
అల్లుళ్ళు: భాస్కర్, సునీల్
మనుమళ్ళు మరియు మనుమరాళ్ళు

శ్రీ యన్నం తేజోనిధి గారు
కమర్షియల్ ఆఫీసర్, BSNL
జననం: 01 జులై, 1955
మరణం: 04 డిసెంబరు 2025

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

ఆటపాటల అభ్యసన

- మానసికోల్లాసం పెంపొందేలా నో బ్యాగ్ డే అమలు

పుత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడి సంచి మోత బరువు నుంచి విద్యార్థులకు ఒకరోజు విముక్తి కల్పించి ఆటపాటలతో కూడిన అభ్యసన చేపట్టేలా చర్యలకు ఉపక్రమించాయి. జాతీయ నూతన విద్యా విధానంలో నో బ్యాగ్ డే అమలు చేయాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. ఇప్పటివరకు కొన్ని పాఠశాలల్లోనే ఇది అమలవుతోంది. మిగిలిన పాఠశాలల్లోనూ సక్రమంగా అమలు కావాల్సిందేనని, శనివారం పాఠశాలల్లో ఆటపాటలతో విద్యార్థులు ఉల్లాసంగా గడపడానికి నిధులు మంజూరు చేసింది. విద్యార్థులు శనివారం పుస్తకాల సంచి లేకుండా హాజరై ఆ రోజంతా హాయిగా ఆటపాటలతో గడపొచ్చు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకత, నైపుణ్యాలు వెలికితీసే కార్యక్రమాలకు ఇది నాంది కానుంది.

అమలులో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు

1, 2 తరగతులు: పాడుకుందాం, మాట్లాడుకుందాం, నటిద్దాం, సృజన
3, 4, 5 తరగతులు: తోటకు పోదాం, సృజన, చదువుకుందాం, విందాం, పరిశుభ్రం చేద్దాం
6-10 తరగతులు: సృజనాత్మకత, విద్యావైజ్ఞానిక నమూనాల రూపకల్పన, ఆటపాటలు

నిధుల మంజూరు ఇలా..

ప్రభుత్వం ఈ కార్యక్రమాల నిర్వహణకు ఈ విద్యా సంవత్సరానికి ఒక్కో ప్రాథమిక పాఠశాలకు రూ.500, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.వెయ్యి చొప్పున కేటాయించింది. ఈ నిధులతో ఆయా పాఠశాలలకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసుకోవాలి.

ఎంపికైన పాఠశాలలు: **2,325**
కేటాయించిన నిధులు: రూ. **13.44** లక్షలు

30వ వర్ధంతి

మంచికి, సేవకి, దాతృత్వానికి మారుపేరు, ప్రతి ఒక్కరిని గౌరవించే వ్యక్తిత్వం, పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిరస్థానం పొంది, మాకు ఆదర్శంగా నిలిచిన మీరు, మీ మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉన్నాయి. మీ దివ్య ఆశీస్సులతో మరియు మీ తీపి జ్ఞాపకాలతో ....
అశ్రునయనాలతో ...
భార్య : శ్రీమతి ఎల్. సుగుణమ్మ
కుమారుడు - కోడలు: ఎల్. ప్రసాద్ బాబు & ఎల్. లక్ష్మి USA
కుమార్తెలు - అల్లుళ్ళు: ఎల్. సుమతి - ఆర్. సుధాకర్; బి. కాంచన - బి. రమేష్‌బాబు, (లేట్)
మనుమలు, మనుమరాళ్ళు: ఎల్. సంజన్ B.Tech,USA, ఎల్. సమన్వి USA, ఆర్. ప్రవీణ్ MS & తేజశ్వి MS, USA, ఆర్. పవన్ B.Tech., బి. అనూష B.Tech., బి. విష్ణు వర్ధన్ B.Tech.,

కీ॥శే॥ శ్రీ లెక్కల చెంగలరాయ నాయుడు గారు
మాజీ సర్పంచ్, టి.డి.కండ్రిగ, రామచంద్రాపురం మండలం

(c) eenadu

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

EENADU SPORTS LEAGUE 2025

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

FM Partner TV Partner Organised by

Digital Partner

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, నేంద్రగుంట (వి & పో), పాకాల (మం), తిరుపతి (జి) - 517112

వివరాలకు: 90634 38851, 80087 05935

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

గంగాధరా!

తిరుపతికి తాగునీరు అందించే కైలాసగిరి జలాశయం జలకళను సంతరించుకుంది. జలాశయంలో కొలువుదీరిన గంగాధరుడు నీటితో కళ్తుకగా దర్శనమిస్తున్నాడు. 200 ఎంసీఎఫ్టీ సామర్థ్యం కలిగిన జలాశయం తుపాన్లతో నిండుకుండలా దర్శనమిస్తోంది. పూర్తి స్థాయిలో నిండిన జలాశయం నుంచి అదనపు నీటిని బయటకు వదులుతున్నారు. వాహన చోదకులు ఇక్కడి అందాలను, శివుడి విగ్రహాన్ని చరవాణుల్లో బంధిస్తున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

దక్షిణామూర్తి సన్నిధి వద్ద సంకల్ప పూజలు చేస్తున్న అర్చకులు

ఘనంగా సంకల్ప పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తమిళ కార్తీక పున్నమిని పురస్కరించుకుని శ్రీమేధా దక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని సంకల్ప పూజలు చేశారు. చందనంతో స్వామివారికి అలంకరణలు పూర్తయ్యాక ధూపదీప నివేదనలు సమర్పించారు.

దక్షిణామూర్తికి విశేష అలంకరణ →

కాలం చెల్లిందా.. ఫీజు కట్టాల్సిందే

☛ ఫిట్‌నెస్ ఛార్జీలు సహా ఇతర ఛార్జీలు ☛ కేంద్రం నిర్ణయం

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు.. కారు.. భారీ వాహనాలు అప్పొచ్చింది కదాని.. కాలం చెల్లిన రోడ్లపై దర్జాగా తిప్పితే భారీ మూల్యం చెల్లించాల్సిందే. ఒక్కో వాహనానికి ఒక్కో శ్లాబ్ ప్రకారం మూడు నుంచి పదింతలు కట్టే పరిస్థితి ఉంది. ఎలాంటి వాహనమైనా వాటి కాలపరిమితి 15 ఏళ్లే. అంతకుమించి వాటిని తిప్పరాదని, గుజిరీ వాహనంతో సమానమనే విషయం అందరికీ తెలిసిందే. 15 ఏళ్ల దాటినా వినియోగించాలంటే ఫిట్‌నెస్(సామర్థ్యం) పరీక్షలు చేసుకుని రోడ్లపై తిప్పాలి. కొన్ని ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల వద్ద, మరికొన్ని ప్రాంతాల్లో ఆటోమేటిక్ టెస్టింగ్ కేంద్రాల్లో ఫీజులు చెల్లించి పరీక్ష చేయించుకోవాలి. అలా అనుమతి పొందాకనే రోడ్లపై తిప్పాలి. అలా పరీక్షలు చేసుకోకవడానికి జరిమానా కేంద్ర ప్రభుత్వం ఫీజు భారీగా పెంచింది. సర్టిఫికెట్ ఫీజు, గ్రాంట్, రెన్యూవల్ ఫీజులు వాటికి తోడుగా జీఎస్టీ ఛార్జీలు జోడించి వాహనదారులపై భారీ బండ మోపింది. ద్విచక్ర వాహనదారులు వాటిని భరించినా.. వ్యాపారం నిమిత్తం మూడు, నాలుగు, అంతకు మించిన చక్రాల వాహనదారులకు భారం కానుంది. ఆలస్యం చేసినా వాటికి ఛార్జీలు మరింత భారమయ్యే అవకాశాలు ఉన్నాయి.



ప్రభావం ఎక్కువ..

జిల్లాలో పాత ద్విచక్ర వాహనాలపై మోజు ఉన్న చాలా మంది పొరుగు రాష్ట్రాల నుంచి వాహనాలు కొనుగోలు చేసి స్థానికంగా తిప్పుతున్నారు. అక్కడి రిజిస్ట్రేషన్ నంబరుతోనే తిప్పుతున్నారు. పేరొందిన కంపెనీల వాహనాలు 15 ఏళ్లు దాటినా వాటిని గుజిరీకి వేయకుండా రీ-మోడల్, మార్పు చేసి తిప్పుతున్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీ రేట్లు పెరగడంతో చాలామంది వాటిని పూర్తిగా విస్మరించే అవకాశాలు ఉన్నాయి. కార్లు, భారీ వాహనాలు అధికంగా ఉండటంతో వారు ఫీజులు చేసుకుంటారా లేక అధికారుల కళ్లుగప్పి అలానే తిప్పుతారా అనేది చూడాలి.

ఫీజుల వివరాలు (జీఎస్టీ అదనం)..	మోటారు సైకిల్.. 15–20 సంవత్సరాల లోపు రూ.1,500, అంతకు మించి రూ.3,000	ఆటో రిక్షా/క్యాబ్.. 15–20 సంవత్సరాల లోపు రూ.4,500, అంతకు మించి రూ.9,000	ఎల్‌జీవీ/ఎల్ఎంవీ.. 15–20 సంవత్సరాల లోపు రూ.8,500 అంతకుమించి రూ.17,000	ఎంజీవీ.. 15–20 ఏళ్ల లోపు రూ. 11,300, అంతకు మించి రూ.22,600	హెచ్‌జీవీ/హెచ్‌పీవీ.. 15–20 ఏళ్ల లోపు రూ.14,000, అంతకు మించి రూ.28,000

ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

రేణిగుంట, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఉదయం ఆయన ప్రత్యేక విమానంలో ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఆయనకు కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, ఎ.శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ ఛైర్మన్ హరిప్రసాద్, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. విమానాశ్రయం బయట ఆయన ప్రజల వినతులు స్వీకరించారు.

ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని గురువారం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కృష్ణ కౌల్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, తెలంగాణ, ఏపీ సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, ఏపీ విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్‌గుప్తా, సంగీత దర్శకుడు తమన్, యాంకర్ ఓంకార్ తదితరులు దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

జస్టిస్ సంజయ్ కృష్ణ కౌల్

ముక్కంటి సేవలో తమన్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, యాంకర్ ఓంకార్, ఆయన సోదరుడు అశ్విన్‌బాబు గురువారం వాయులింగేశ్వరుడిని దర్శించుకున్నారు. వీరికి ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు జయశ్యాం దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు సహకారంతో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీని ప్రారంభించిందని, 20 వేల కొత్త స్టార్టప్‌లను, లక్ష ఉద్యోగాలు సృష్టించడమే దీని లక్ష్యమన్నారు. మూడేళ్లలో 200 వందే భారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ రాపిడ్ రైలు సర్వీసులు ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోందన్నారు. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్ అప్‌గ్రేడ్, టెలికాం సేవల మెరుగుదల సహా భద్రతా అంశాలకు సంబంధించి రూ.1,16,514 కోట్ల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. డిజిటల్ ఇండియా పథకం, ప్రధాన మంత్రి వీగ్రామ్ యోజన కింద పాఠశాలల్లో బ్రాడ్ కనెక్టివిటీ విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపీ పేర్కొన్నారు.

దగ్గుమళ్ల ప్రసాదరావు

భూముల బదలాయింపు ఉత్తర్వు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిత్తూరులో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మంగసముద్రంలో విద్యాలయ ఏర్పాటుకు 8.08 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ భూముల్ని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ న్యూదిల్లీ పేరిట ఉచితంగా బదలాయింపు (ఆలినేషన్) చేయాలని ఉత్తర్వులు ఇస్తూ ఆదేశాలు జారీచేశారు.

16న తితిదే బోర్డు సమావేశం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ధర్మకర్తల మండలి సమావేశం ఈనెల 16వ తేదీన జరగనుంది. స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులు హాజరై వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ఇందులో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం.

'అభిషేకాలకు దూరం చేయొద్దు'

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటీశుని అభిషేకాలకు భక్తులను దూరం చేయవద్దంటూ ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు కోరారు. ఆయన కార్యాలయంలో విలేకరులతో గురువారం మాట్లాడారు. స్వామివారికి ఆలయంలో ఉదయం 6, 7 గంటలకు అభిషేకాలు నిర్వహిస్తున్నారని, కార్తిక మాసం సందర్భంగా వీటిని 5, 6 గంటలకు మార్చారని, కార్తిక మాసం పూర్తయినా అదే వేళలు కొనసాగించడం తగదన్నారు. ఆలయ సంప్రదాయాలను అధికారులు పరిరక్షించాలని కోరారు. అలాగే అభిషేక టికెట్లను ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచాలని కోరారు.

మెరుగైన విద్య, వైద్య సేవలందించాలి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు అందించేందుకు ఉన్నత అధికార యంత్రాంగం కార్యాచరణ రూపొందించాలని ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. గురువారం స్థానిక తితిదే పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో ఆయన శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయ, శ్రీవేంకటేశ్వర విద్యాదానం, శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టులపై సమీక్ష నిర్వహించారు. దేవస్థానం ఆసుపత్రుల్లో ఔషధాల సరఫరా, కొనుగోలు ప్రక్రియకు 9 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక తయారు చేయించాలన్నారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు 61 సంస్థలతో ఒప్పందం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు 61 సంస్థలతో ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందని, తద్వారా రూ.43,979 కోట్ల పెట్టుబడులు, 1,18,194 మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయని కలెక్టర్ డా. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో సీఐఐ భాగస్వామ్య సదస్సు, పెట్టుబడిదారుల సమావేశం, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సింగిల్ డెస్క్ విధానం ద్వారా ఈ ఏడాది అక్టోబరు నుంచి 1821 పరిశ్రమలకు గాను 1755 అనుమతులు మంజూరు చేశామని, మరో 56 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. 13 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కింద రూ.77.45 లక్షలు అందించడానికి నిర్ణయించామన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం చంద్రశేఖర్, ఏపీఐఐసీ జీఎం విజయభరత్‌రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణారెడ్డి, రవాణాశాఖ అధికారి మురళీమోహన్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్, అధికారులు

ఐటీఐ అభివృద్ధికి రూ.9.50 లక్షల విరాళం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో మౌలిక వసతులు కల్పించేందుకు రేణిగుంటకు చెందిన ఇండో మిమ్ లిమిటెడ్ కంపెనీ వారు విరాళం అందించారు. కంపెనీ ద్వారా ఇచ్చిన రూ.9.50 లక్షలు విలువజేసే చెక్కును మేనేజరు దాసరి కిరణ్‌కుమార్ గురువారం ప్రిన్సిపల్ రమాదేవికి అందించారు. శిక్షణ అధికారి నాగరాజు, ఇన్‌స్ట్రక్టర్లు కిరణ్, హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును ప్రిన్సిపల్‌కు అందిస్తున్న కంపెనీ ప్రతినిధులు

పశువైద్య సేవల ఆధునికీకరణకు ఇదే మంచి తరుణం

తిరుపతి (నగరపాలిక): పశువైద్య రంగంలో నూతన ఔషధాలు, టీకాలు, బయో టెక్నాలజీ, కృత్రిమ మేధ ఆధారిత పశువ్యాధి నిర్ధారణ అంశాలను జోడించేందుకు ఇది సరైన తరుణమని శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ వీసీ జేవీ రమణ అన్నారు. 'పశువైద్య రంగంలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు- పశు ఆరోగ్యం, ఉత్పాదకతపై ప్రభావం' అనే అంశంపై రెండో జాతీయ సదస్సు గురువారం నిర్వహించారు. దేశంలోని 8 రాష్ట్రాల నుంచి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆచార్యులు ప్రకాష్‌రావు, సురేష్, శ్రీలత, కిషోర్ ప్రయాగ, సురేష్‌కుమార్, జగపతి రామయ్య తదితరులు ప్రసంగించారు.

సదస్సు సావనీర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

సుబ్రహ్మణ్యం కస్టడీ పిటిషన్‌పై 8న తీర్పు

ఈనాడు- తిరుపతి: కల్తీ నెయ్యి కేసులో నిందితుడైన తితిదే కొనుగోళ్ల విభాగం మాజీ జీఎం సుబ్రహ్మణ్యం కస్టడీ పిటిషన్‌పై ఈ నెల 8న నెల్లూరు ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించనుంది. శ్రీవారి లడ్డూ తయారీకి నకిలీ నెయ్యి సరఫరాలో సుబ్రహ్మణ్యం కీలకపాత్ర పోషించారని, ఎవరెవరికి ఇందులో హస్తముందో అన్న వివరాలు ఆయనకు తెలుసని సిట్ తరఫు న్యాయవాదులు గురువారం వాదనలు వినిపించారు. న్యాయమూర్తి సోమవారానికి తీర్పు రిజర్వ్ చేశారు. నెయ్యి కల్తీకి రసాయనాలు సరఫరా చేసిన అజయ్ కుమార్ సుగంధ్ (ఏ16) కస్టడీపైనా అదే రోజు తీర్పు రానుంది.

గరుడ వారధి పైనుంచి దూకి ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం): అలిపిరి పోలీస్‌స్టేషన్ సమీపంలోని గరుడ వారధి పైనుంచి ఓ వ్యక్తి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ అజిత వివరాల మేరకు.. తిరుచానూరు భజనగుడివీధిలో గౌడ్ కిషోర్ సింగ్(55) కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అనంతపురం జిల్లాకు చెందిన మహిళతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సంతానం లేదు. 2014 నుంచి అనారోగ్య సమస్యతో మందులు వాడుతున్నాడు. నాలుగు రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లింది. అప్పటినుంచి అతను మందులు వేసుకోవడం మానేశాడు. గురువారం ఇంటి నుంచి గరుడ వారధి మీదుగా అలిపిరి పీఎస్ వరకు వచ్చాడు. అక్కడి నుంచి దూకడంతో మృతిచెందాడు. బాలకృష్ణ అభిమాని అయిన కిషోర్ సింగ్ సినిమా కోసం ఇంటి నుంచి వచ్చాడని భావించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చలికి వృద్ధురాలి మృతి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: వర్షాలకు చలి తీవ్రత పెరగడంతో మండలంలోని ఏకొల్లుకు చెందిన అక్కరపాక సావిత్రమ్మ(68) గురువారం మృతి చెందింది. బహిర్భూమికి వెళ్లి ఇంటికి వస్తున్న ఆమె చలికి తట్టుకోలేక స్పృహ తప్పి పడిపోయింది. ఆసుపత్రికి తరలించే లోపే ఆమె మృతి చెందింది.

సావిత్రమ్మ (పాత చిత్రం)

ప్రజాప్రతినిధుల నకిలీ సిఫార్సు లేఖలతో మోసం: ఇద్దరి అరెస్టు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనం కల్పిస్తామని చెప్పి ప్రజాప్రతినిధుల నకిలీ సిఫార్సు లేఖలతో భక్తులను మోసగిస్తున్న ఇద్దరు ఘరానా మోసగాళ్లను తిరుమల టూటౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన బల్లి ప్రవీణ్ కుమార్, దేవత చెంచు బాలాజీ ముఠాగా ఏర్పడి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్లు తయారు చేశారు. వాటి ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామని భక్తుల నుంచి రూ.10-20 వేలు వసూలు చేసేవారు. ఈ విధంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి పేర్లను దుర్వినియోగం చేస్తూ నకిలీ లెటర్ ప్యాడ్లతో హైదరాబాద్‌కు చెందిన భక్తులను మోసం చేస్తున్నారు. భక్తుల నుంచి ఫిర్యాదులు అందడంతో నిఘా ఉంచిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి నకిలీ పత్రాల్లో ఉపయోగించిన డేటా, బ్యాంక్ పాస్ పుస్తకాలు, ల్యాప్‌ట్యాప్, ప్రింటర్, ఫోన్లు, రూ.వెయ్యి స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే గూడురు వన్‌టౌన్ పీఎస్, తిరుమల టూటౌన్ పీఎస్‌లో కేసులు నమోదు కాగా.. నిందితులు మరికొన్ని మోసాలకు కూడా పాల్పడినట్లు విచారణలో తేలింది.

నిందితులు ప్రవీణ్‌కుమార్, చెంచు బాలాజీ

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM HOSTEL TIRUPATI
(Women's University)
Tender Notice (Box tenders)
TENDER NOTICE - PROVISIONS/RICE/VEGETABLES & MILK FOR SPMVV HOSTEL

Separate sealed tenders (Box Tenders) along with Tender document fee (TDF) are invited from Registered Agencies/ firms only in and around Tirupati for supply of the following items:

Tenderers have to pay the TDF fee Rs. 1,000/-.

Period of Tender: 6 months (From 1st January 2026 to 30th June 2026)

1). Rice - 6 Months, 2). Provisions - 6 Months
3). Vegetables - 6 Months 4). Milk - 6 Months
Valid from the date of receipt of the order

TDF by means of DD to be drawn in f/o the Registrar, Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati

Date of issue of Tender Forms:	08-12-2025 to 16-12-2025 (7working days)
Last Date & Time of receipt of Bids:	16-12-2025 before 05.00 P.M.
Date & Time of opening of Bids:	17-12-2025 at 11.00 A.M. For all items.

Please visit our website www.spmvv.ac.in for details estt./SPMVV Hostel/Tenders/ 2025.

Sd/- REGISTRAR

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి - చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర॥ 9505502346

TO LET

తిరుపతి శ్రీనివాసం పక్కన వెజ్ రెస్టారెంట్ బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి. Ph: 90303 41903.

JOBS

TELE CALLERS Female Q: Any Degree & Basic System Knowledge. N. Sreenatha reddy Recovery Agency, Bairagipatteda, TPT. 9032801545.

Wanted Managers/ Marketing Executives/ Receptionist/ Telecallers for a Reputed Company @ Tirupati. ✆ 9949622043.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

ఇంజినీరింగ్ కాలేజీ, యూనివర్సిటీ అడ్మిషన్లు డిపార్టుమెంట్‌లో వర్క్ చేయుటకు అనుభవం కల్గి, డిగ్రీ అర్హత కల్గిన జెంట్స్ & లేడీస్ కావలెను. ✆ 6301511415

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

తిరుపతిలోని సూర్య హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executiveలు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ✆ 99635 75832.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

సప్తగిరులకి.. మేఘాల పల్లకీ

శేషాచల కొండలను గురువారం మధ్యాహ్నం శ్వేతవర్ణ మేఘాలు కప్పేశాయి. సప్తగిరులను మోస్తున్న పల్లకీలా చాలా కిందకు వచ్చి నగరవాసులను కనువిందు చేశాయి. **-ఈనాడు, తిరుపతి**

ప్రపంచ భాషలపై సంస్కృత ప్రభావం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ప్రపంచ భాషలపై సంస్కృత భాష ప్రభావం ఉందని శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ తెలిపారు. కళాశాలలో గురువారం సంస్కృతభాషా దినోత్సవం జరిగింది. రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఆగమ శాస్త్ర అధ్యాపకులు రంగరామానుజాచార్యులు మాట్లాడుతూ సకల ధర్మ శాస్త్రాలను బోధించిన సంస్కృతమని తెలిపారు. తెలుగు, సంస్కృత విభాగాధిపతి కృష్ణవేణి, అధ్యాపకులు పార్థసారథి, విద్యార్థినులు పాల్గొన్నారు.

In The Court of the Principal Junior Civil Judge, Tirupati
OS No. 741/2021
State Bank of India, RASMECCC & SARC rep. by its Chief Manager, ...Plaintiff
Vs
A.Murali ...Defendant
SUMMONS TO DEFENDANT
A.Murali s/o A.Munirathnam, residing at Door No.11-9, SV Nagar, Opp West Railway Station, Tirupati
Please take summons that the above suit filed by the plaintiff for recovery of loan amount against Defendant and the matter is posted to 05.01.2026 for your appearance either in person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence, the matter will be decided exparte.
Date of hearing: 05.01.2026
K.RAMESH BABU
Advocate, Tirupati

In The Court of the Xth Additional District Judge, Tirupati
AS No. 25/2025
Union Bank of India (Formerly Andhra Bank) Rep by its branch manager, K.T.Road Tirupati, ...Appellant
Vs
M/s Krishna Cafe rep by it's proprietor B.Bhaskar Varma and another ...Respondents
Notice to Respondent No.2
R2) B.Ramachandra Raju s/o late B.Narasa Raju Residing at Door No.484, STV Nagar, Tirupati
Please take Notice that the above appeal filed by the Appellant for recovery of loan amount against Respondent No.2 and the matter is posted to 23.12.2025 for your appearance either in person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence, the matter will be decided exparte.
Date of hearing: 23.12.2025
K.RAMESH BABU
Advocate, Tirupati

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో విలవిల
విద్యావంతులే బాధితులు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో విద్యావంతులే ఎక్కువగా చిక్కుతున్నారు. తమ సలహా మేరకు పెట్టుబడులు పెడితే రెట్టింపు ఆదాయం వస్తుందని కేటుగాళ్లు చెప్పే మాటలు, వారు పంపే యాప్‌లను నమ్మి మోసపోతున్నారు. ఇంకొందరు జరగని నేరంలో మీ పాత్ర ఉందంటే బెదిరింపులకు తలొగ్గి ఉన్నదంతా ఇచ్చేస్తున్నారు. మరి కొందరు తెలిసీతెలియని లింకులు తెరిచి ఖాతాలో ఉన్న నగదు కోల్పోతున్నారు.

రూ.కోట్లు కోల్పోయిన ఉపాధ్యాయిని



తిరుపతికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయినికి వీడియో కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి 'నేను సీబీఐ అధికారిని... రూ.200 కోట్ల మనీ ల్యాండరింగ్ కేసుకు మీ బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నారు. మిమ్మల్ని అరెస్టు చేయక తప్పదు. ఆ లావాదేవీల్లో మీ తప్పు లేదని నిరూపించుకోవాలంటే... మేము చెప్పిన బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయండి. మనీల్యాండరింగ్ టర్నోవర్ జరగలేదని తేలితే డబ్బులు ఖాతాకు తిరిగి జమ చేస్తామని భయపెట్టారు. దీంతో ఆమె వారు చెప్పిన ఐదు బ్యాంకు ఖాతాలకు రూ.2.50 కోట్లు పంపారు. తర్వాత వారు స్పందించకపోవడంతో మోసపోయినట్లు తెలుసుకుని పోలీసులను ఆశ్రయించారు.

వైద్యుడే మోసపోయారు

తిరుపతికి చెందిన ఓ వైద్యుడికి వ్యాట్సాప్ వేదికగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగినంటూ ఓ మహిళ పరిచయమైంది. పెళ్లి చేసుకుని స్థిరపడాలంటే సంపాదించే డబ్బులు షేర్ మార్కెట్లో పెట్టి రెట్టింపు చేసుకుందామని నమ్మించి మొదట తనతోపాటు వైద్యుడి నుంచి కొంత డబ్బు పెట్టుబడిగా పెట్టించింది. రెట్టింపు ఆదాయం వచ్చిన రూ.7 లక్షలు డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించింది. నమ్మకం పెరిగి రూ.84 లక్షలు పెట్టుబడి పెట్టగా వాలెట్‌లో ఏకంగా రూ.9 కోట్లు చూపారు. కొన్నాళ్లకు డ్రా చేసుకునేందుకు యత్నించగా రూ.2 కోట్లు పన్నుగా చెల్లించాలని చెప్పడంతో చివరకు పోలీసులను సంప్రదించారు.

ఎస్పీ సూచనలు ఇలా..

- రిజిస్టర్ కాని సంస్థల్లో పెట్టుబడులు పెట్టకూడదు.
- డిజిటల్ అరెస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండవు.
- చరవాణులు, టెలిగ్రామ్‌లో వచ్చే లింకులు, ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయవద్దు.
- సైబర్ నేరాలకు గురైనవారు రెండు గంటల్లోపు పోలీసులను సంప్రదిస్తే కాజేసిన మొత్తాన్ని తిరిగి పొందవచ్చు. కనీసం 24 గంటల్లో స్పందించినా ప్రయత్నం చేయవచ్చు.
- పోలీసులకు అందుబాటులో లేకుంటే 1930కి కాల్ చేయాలి.
- లింకుల్లో వస్తువుల కొనుగోలు చేయకూడదు. ప్లేస్టోర్ నుంచి యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకుని ప్రముఖ కంపెనీల నుంచి కొనుగోలు చేయవచ్చు.

ఎస్పీ సుబ్బరాయుడు

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే) : శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. బుధవారం శ్రీవారిని 63,887 మంది దర్శించుకున్నారు. రూ.3.79 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు గురువారం 13 వేల టోకెన్లు, మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

నేటి నుంచి అంగ్రూ క్రీడోత్సవాలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(అంగ్రూ) ఏటా వార్షిక క్రీడా, సాంస్కృతిక పోటీలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని విద్యార్థి వ్యవహారాల అధికారి డా.జి.రామచంద్రరావు అన్నారు. శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు జరుగుతున్న రెండో విడత వర్సిటీ వార్షిక క్రీడా, సాంస్కృతిక పోటీల ఏర్పాట్లను కళాశాల అసోసియేట్ డీన్ రెడ్డిశేఖర్‌తో కలిసి పరిశీలించారు. వర్సిటీ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కళాశాలలకు చెందిన 642 మంది విద్యార్థులు గురువారం తిరుపతికి చేరుకున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: ఉదయ్ ఇంటర్నేషనల్ హోటల్, మారుతి ఆసుపత్రి ప్రాంతం, రైల్వే స్టేషన్, సత్రాలు, గాంధీపురం, వెంకటరెడ్డి కాలనీలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఈఈ గంగాధర్‌రెడ్డి తెలిపారు.

తిరుమల పరిశుభ్రత కాపాడాలి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుమల క్షేత్ర పరిశుభ్రత కాపాడాల్సిన బాధ్యత తితిదేతో పాటు భక్తులపై ఉందని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనేపల్లి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తిరుమల డంపింగ్‌యార్డులో దాదాపు 8 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయి, దుర్వాసనతో అపవిత్రమైన వాతావరణం ఏర్పడింది. తితిదే అధికారులు వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

గురజాడ స్మారక భవనాన్ని సంరక్షించండి

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: విజయనగరంలోని మహాకవి గురజాడ అప్పారావు స్మారక భవనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించాలని తిరుపతిలోని సాహితీ సంస్థల ప్రతినిధులు, మేధావులు డిమాండ్ చేశారు. గురువారం గార్లపాటి దామోదర నాయుడు, తోట వెంకటేశ్వర్లు, గంగాధర ప్రసాద్, మస్తానమ్మ, వాకా ప్రసాద్, నెమిలేటి కిట్టన్న, పేరూరు బాలసుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడారు.

కళలను ప్రబోధించాలి

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నేటి ఆధునిక యుగంలో భారతీయులందరికీ దేశ సంస్కృతి సంప్రదాయాలతో పాటు కళలను ప్రబోధించాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతిస్వామి పేర్కొన్నారు. మహతిలో గురువారం తితిదే ధర్మ ప్రచారపరిషత్, కంచి కామకోటి పీఠం సంయుక్తంగా నందివిద్యానటేశ్వరి కార్యక్రమం నిర్వహించారు. సంగీత, నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

'వైకాపా పాలనలో కార్యాలయాలు నిర్వీర్యం'

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వీర్యమయ్యాయని, కూటమి ప్రభుత్వంలో అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. నగరంలోని ముత్యాలరెడ్డిపల్లిలో డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని(డీఎల్‌డీవో) డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీవో కార్యాలయం, తిరుపతిలో వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తిలకించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాని, నాయకులు

In the Court of the Prl. Junior Civil Judge, Tirupati
O.E.P.No.42/2022, O.S.No.71/2021
R.Dasaradharami Reddy (died) & another ...D.Hrs
Vs.
K.Geetha ...J.Dr
Sale Notice to the J.Dr
K.Geetha w/o K.Venkatamuni Achari D.No.1-61, Tanapalli Village, Kuntrapakam Post, Tirupati Rural Mandal, Tirupati District.
పై కనిన Sale E.P.లో పై కనిన J.Drకు Sale నోటీసు నిమిత్తం తేది 16.12.2025న ఉ॥ 10.30 గం॥లకు పై కనిన J.Dr పై కనిన కోర్టు హాజరై సమాదానం చెప్పు కోవలసినదిగా కోర్టు వారు వాయిదా వేసియున్నారు రాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 16.12.2025
P.PRABHAKARA NAIDU
Advocate, Tirupati

బురద.. తప్పని వ్యధ

వర్షానికి తిరుపతి బైరాగిపట్టెడలో ఉన్న ఎంజీఎం నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణ చిత్తడిగా మారింది. విద్యార్థులు బురదలోనే రాకపోకలు సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాడు - నేడు పనులు నాసిరకంగా చేయడంతో ఈ దుస్థితి నెలకొంది. **-ఈనాడు, తిరుపతి**

దుర్వాసన భరించాల్సిందేనా!

నగరంలోని భూమా కాంప్లెక్స్ వెనుక వైపు ఉన్న నెహ్రూనగర్‌లో నిదీ చిత్రం. ఏళ్ల తరబడి ఇక్కడ మధ్యలో ఈ మురుగు సమస్యను నగరపాలిక అధికారులు పరిష్కరించలేకపోతున్నారు. మురుగునీరు పారేందుకు అవకాశం లేకపోవడంతో దుర్వాసన సర్వసాధారణమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)**

గుంతలు పూడ్చండి సారూ!

చంద్రగిరి-శ్రీనివాసమంగాపురం మార్గం గుంతలతో నిండి ఉంది. ఇసుక, గ్రావెల్, కంకర టిప్పర్ల రాకపోకల తాకిడితో రోడ్డు ఛిద్రమైంది. వర్షాల సమయంలో గుంత ఎక్కడుందో..? రోడ్డు ఎక్కడుందో..? తెలియని పరిస్థితి. దీంతో ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇదే మార్గంలోని వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **-న్యూస్‌టుడే, చంద్రగిరి**

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION): TIRUPATI
E.P. No. 51 / 2023
O.S.NO. 530 / 2017
S. Rani @ Rani Devi, W/o Nageswar Reddy, aged about 49 years, Hindu, house wife, Tirupati, presently residing at Flat No.202, Akash Residency, New Indira Nagar, Tirupati, Chittoor District. ...D.Hr/Plaintiff
V/s
B. Dharmananda Reddy, S/o Thimma Reddy, Hindu, aged about 41 years, Business, previously residing at No.503, S.V. Paradise, Narayana Puram, Tirupati, presently residing at Flat No.201, Akash Residency, New Indira Nagar, Tirupati, Chittoor District, Aadhar No.360273311499. ...J.Dr/Defendant
వేలం ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! పైన కనిన డిక్రీ హోల్డరు తనకు రావలసిన డిక్రీ బాపత్తు వసూలు నిమిత్తం క్రింద కనపరిచిన ఆస్తులను వేలంనకు తెచ్చియున్నారు. సదరు వేలం పై కనిన కోర్టు నందు తేది. 22.12.2025 ఉదయం 10.30 గం॥ నుండి సాయంత్రము 5 గం.లలోపు జరుగును. కావున ఆసక్తిగలవారు పై వేలంలో పాల్గొని క్రింద కనబరచిన ఆస్తిని కోర్టువారు నిర్ణయించిన షరతులకు లోబడి వేలం పాడుకోవలసినది.
వేలం తేది. 22.12.2025
SCHEDULE - A: Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Tirupati Urban Mandal, Tirupati Town Municipal ward No.19th New Indira Nagar, residential area, Near STV Nagar Slum area, S.No.68/2B vacant site bounded on: East: Rtd. Constable Ramachandra Reddy's House; West: M. Harikrishna's land; North: New Indira Nagar; and South: Road.
SCHEDULE-B: Forming part of the A-Schedule property herein above-mentioned extent 522.22 sq. yds, out of which extent proportionate undivided share of 469.99 sq.ft., or 52.22 sq. yards site Including the common rights to use and enjoy the common areas and amenities etc. pertaining to the aforesaid premises in "Akash Residency" Sold to the purchaser under this deed.
SCHEDULE-C: The flat No.201 which is situated in second floor (as per approval flat No.201 first floor) of "AKASH RESIDENCY" measuring with 1640 sq. feet (including common area) the flat having boundaries: East: Open to sky; West: Open to sky; North: Staircase, corridor, Flat No.202 (as per approval first floor); and South: Open to sky. Set out supra located at New Indira Nagar residential area, Near STV Nagar slum area in that the land No.29 Tirupati village Accounts Survey No.68/2B, this property lies in Tirupati Municipal Corporation Limits.
D.Hr value: 10,00,000/-
Amin value: 55,00,000/-
GALLI SREENIVASULU
Advocate:Tirupati

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్థానిక కొంకా వీధిలోని తిరుపతి స్పీచ్ అండ్ హియరింగ్ కేర్ సెంటర్‌లో రెండు రోజులుగా నిర్వహించిన ఉచిత వినికిడి పరీక్షల వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు నిర్వాహకులు డాక్టర్ గోపినాథ్ తెలిపారు. శుక్రవారం కూడా కొనసాగే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 98490 85342 నంబరును సంప్రదించాలని సూచించారు.

పరీక్షిస్తున్న వైద్యుడు గోపినాథ్

22 నెలలుగా జీతాల్లేవు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తమకు 22 నెలలుగా జీతాలు లేవంటూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఎస్వీ జూ సమీపంలోని హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రీషన్ కళాశాల సిబ్బంది గురువారం విమానాశ్రయం వద్ద వినతిపత్రం అందజేశారు. ● దామినేడు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. చిత్తూరు నుంచి రేణిగుంట విమానాశ్రయం వచ్చే సమయంలో దామినేడు వద్ద జోరు వర్షంలోనూ రైతులు ప్లకార్డులు పట్టుకుని ఉండడాన్ని గమనించిన ఆయన వాహన శ్రేణిని ఆపి.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

హోటల్ కళాశాల సిబ్బంది సమస్య వింటున్న ఉప ముఖ్యమంత్రి

ప్రజల్లో గట్టి పునాది వేయాలి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: కాంగ్రెస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి గట్టి పునాది వేయాలని ఏఐసీసీ పరిశీలకురాలు సుధా రాధాకృష్ణన్ అన్నారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా, నగర అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ, సంస్థాగత నిర్మాణ కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడి పదవికి 12 మంది, నగర అధ్యక్షుడి పదవికి ముగ్గురు దరఖాస్తులను ఆమెకు సమర్పించారు. కార్యక్రమంలో పీసీసీ పరిశీలకులు మదన్మోహన్ రెడ్డి, గడ్డం పాల్ విజయ్ కుమార్, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్, పీసీసీ ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశీలకురాలు సుధాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

'ఇన్‌ఛార్జులు కొనసాగడమే అవినీతికి కారణం'

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తితిదేలోని అనేక కీలకమైన విభాగాల్లో రెగ్యులర్ అధికారులకు బదులుగా ఇన్‌ఛార్జులు కొనసాగడం అవినీతికి కారణంగా మారుతోందని భాజపా నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు.

అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ ఎన్.మౌర్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సంస్కృత వర్సిటీలో జాతీయ సదస్సు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురువారం భారతీయ భాషల ఏకరీతి శాస్త్రీయ సాంకేతిక పరిభాషలపై జాతీయస్థాయి సదస్సు జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ భాషావేత్తలు, విద్యా నిపుణులు హాజరయ్యారు.

హర్ష వర్ధన్‌ను అభినందించిన ఛైర్మన్ రవినాయుడు, శిక్షకులు

అంధ స్కేటర్‌కు శాప్ సహకారం

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: ప్రపంచ రికార్డు నమోదు కోసం పుత్తూరుకు చెందిన స్కేటర్ హర్షవర్ధన్(11) చేపట్టబోయే నాన్ స్టాప్ 200 కి.మీ బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మారథాన్‌కు శాప్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శాప్ ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన్ను స్కేటర్ హర్షవర్ధన్, శిక్షకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హర్షవర్ధన్‌కు రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ నెల 8వ తేదీన చిత్తూరు జిల్లాలోని ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు నంగిలి తనిఖీ కేంద్రం నుంచి హర్షవర్ధన్ స్కేటింగ్ చేస్తూ పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు చేరుకోనున్నాడు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: **సమస్య:** దుర్గసముద్రం గ్రామంలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన భరించలేకున్నాం. **- గణేష్**

సమాధానం: పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. **-మనోజ్ఞ, పంచాయతీ కార్యదర్శి**

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** అలిపిరి వద్ద నడకదారి మార్గానికి వెళ్లే మార్గం ఆక్రమణలతో నిండిపోయింది. వ్యాపారులు రోడ్డును ఆక్రమించుకోవడంతో భక్తులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. వ్యాపారులను తరలించండి. **-సుబ్రహ్మణ్యం, భక్తుడు**

సమాధానం: పరిశీలించి ఆక్రమణల తరలింపు చర్యలు చేపడతాం. **- అమరయ్య, ఉప కమిషనర్, నగరపాలిక**

సమస్య: బైరాగిపట్టెడ ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువ ఆక్రమణకు గురైంది. మురుగు పారకుండా నిల్వ ఉంటోంది. **-నరేష్‌కుమార్, బైరాగిపట్టెడ**

సమాధానం: పరిశీలించి సమస్య వెంటనే పరిష్కరిస్తాం. **- డా.యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక**

గాయపడ్డ కార్మికుడి మృతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురై రుయా ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్న ఒడిశాకు చెందిన కార్మికుడు(43) గురువారం మృతిచెందాడని ఎస్సై రవీంద్రనాథ్ తెలిపారు. బుధవారం ఎం.కొంగరవారిపల్లి వద్ద రోడ్డు దాటుతున్న కార్మికుడిని కారు ఢీకొంది.

బియ్యం అక్రమ రవాణాకు యత్నం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: చౌక దుకాణం నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ యువకుడిని స్థానికులు పట్టుకున్నారు. మంగళం పరిధి బీటీఆర్ కాలనీలోని దుకాణం నుంచి బుధవారం రాత్రి కొందరు యువకులు ఆటోలో 4 బస్తాల రేషన్ బియ్యాన్ని తరలించేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న స్థానికులు ఆటోను అడ్డుకుని, తిరుచానూరు పోలీసులకు పిర్యాదు చేశారు. వారు బియ్యాన్ని సీజ్ చేసి, యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి •సత్యవేడు

ఏటా కన్నీళ్లు.. ఎన్నాళ్లీ కష్టాలు

ఇటీవల వరదలకు ఇళ్లలోకి నీరు చేరిన అనిల్‌కాలనీ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: తుపాను, భారీ వర్షాలు, వరదలకు కాలువలు, నదులు ప్రవాహ ఉద్ధృతితో ఏటా సత్యవేడు నియోజకవర్గంలోని పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. రాకపోకలు స్తంభించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాలు గడుస్తున్నా, తమ కష్టాలు ఎప్పుడు తీరతాయా అనే ఆశతో ఎదురుచూస్తున్నారు.

● వరదయ్యపాళెం పంచాయతీ బీజేఆర్ గిరిజన కాలనీలో 60 కుటుంబాలు ఉన్నాయి. భారీ వర్షాలకు పక్కనే ఉన్న మారేడు కాలువ కాలనీని జలమయం చేస్తోంది. వరద ఇళ్లలోకి చేరుతుండటంతో జాగారం చేయాల్సిన దుస్థితి. ప్రభుత్వం అప్పటికి పునరావాసం కల్పించాల్సి వస్తోంది.

వరదలకు అవస్థలు

వరదయ్యపాళెం, నాగలాపురం, పిచ్చాటూరు, బీఎన్ కండ్రిగ మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు ఏటా వరదలకు అవస్థలు పడుతున్నారు. ఈ మండలాల్లో కాలువలు, నదులు, ఏర్లు కాలనీల మీదుగా ప్రవహిస్తున్నాయి. మరికొన్ని గ్రామాలు లోతట్టు ప్రాంతంలో ఉండటంతో వరద ప్రవహించే మార్గం లేక కాలనీలు జలమయం అవుతున్నాయి. దీంతో భారీ వర్షమొస్తే పలు కాలనీల ప్రజలకు కంటి మీద కునుకు కరవవుతోంది.

ఎక్కడెక్కడంటే..

● వరదయ్యపాళెం పంచాయతీ అనిల్‌కాలనీ, ఇందిరానగర్ పంచాయతీ అవంతి కాలనీ, మావిళ్లపాడు ఎస్సీ కాలనీ, కదురు తాగేలి, పాండూరు పంచాయతీ ముత్యాల తిప్ప, సీఎల్‌ఎన్‌పల్లి ఎస్సీ కాలనీల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరుతోంది.

● బీఎన్ కండ్రిగ మండలం సుద్ధమిట్ట గిరిజన కాలనీ, నీర్పాకోట, టీబీ పురం, తహనగర్, కారణి, చిన్నాయిగుంటలను వరద ముంపు వెంటాడుతోంది.

● నాగలాపురం మండలం వేంబాకం, కొట్టకాడు, ఎస్ఎస్ పురం, సుబ్బానాయుడు కండ్రిగ, దొడ్డిమిట్ట, వెల్లూరు, నాగలాపురం బీసీ కాలనీ తదితర ప్రాంతాలు లోతట్టు కారణంగా జలమయం అవుతున్నాయి.

మూడు పాఠశాలలకు సెలవు

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం సిద్దిరాజుకండ్రిగ వద్ద గొడ్డేరు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు శివగిరి ఫౌండేషన్ పాఠశాలకు విద్యాశాఖ అధికారులు గురువారం సెలవు ప్రకటించారు. అరణియార్‌లోకి వచ్చే వరదను అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నట్లు డీఈ శ్రీనివాసులు తెలిపారు.

రామగిరి వంతెన వద్ద అరణియార్ ప్రవాహం

వాగులు పొంగి.. వంకలు ఎగసి..!

పల్లెలను చుట్టుముట్టిన వరద

కోతకు గురైన శ్రీకాళహస్తి- పాపానాయుడుపేట రహదారి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ఏకధాటి వర్షాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు వాగులు, వంకలు పొంగి పల్లెలను చుట్టుముట్టాయి. రహదారులు చెరువులను తలపిస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తొట్టంబేడు మండలం రౌతుసూరమాల, రామానాయుడు, చెంబేడు ఎస్సీ కాలనీలను వరద జలాలతో నిండాయి. పెద్దకన్నలి ఎస్సీ కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్ని వందల ఎకరాల్లో పంట నీట మునగడంతో రైతులు ఆందోళన పడుతున్నారు.

ఏర్పేడు: పొలాల్లో ఇసుక మేటలు

పెద్దకన్నలిలో ఇంట్లోకి చేరిన నీటిని బయటకు తోడుతున్న మహిళ

రహదారులను ముంచెత్తిన వాగులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: స్వర్ణముఖినదికి పెద్దఎత్తున వరద చేరడంతో ప్రధాన రహదారులపై రాకపోకలు స్తంభించాయి. ఏర్పేడు- మోదుగులపాళెం, శ్రీకాళహస్తి-పాపానాయుడుపేట ప్రధాన రహదారులపై కొత్తవీరాపురం, గోవిందవరం సమీపంలోని కాజ్‌వేపై పెద్దఎత్తున వరద ప్రవహించింది. గుడిమల్లం సమీపంలోని సీత కాలువ ఉద్ధృతికి రాకపోకలు నిలిచాయి. మునలిపేడు సమీపంలో అటవీ ప్రాంతాల నుంచి వరద వరవ కాలువకు చేరడంతో రహదారి కోతకు గురైంది. ఏర్పేడు పంచాయతీలో కొన్ని ఇళ్లలోకి నీరు చేరింది. శ్రీకాళహస్తి- వెంకటగిరి రహదారిపై సున్నపు తుడుల కాలువలు వరద ప్రవహించింది.

40 గ్రామాలకు రాకపోకలు బంద్..

శ్రీకాళహస్తి-కాసరం రహదారిలో పలు వాగులు, స్వర్ణముఖినది కాజ్‌వే, బోనుపల్లి మార్గంలో చిట్టత్తూరు కాజ్‌వే, కారాకొల్లు వాగులపై వరద ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో మూడు రోజులుగా 40 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

చెరువుకు గండి

తొట్టంబేడు: వర్షాలకు కొండ ప్రాంతాల నుంచి వరద చేరడంతో తొట్టంబేడు మండలం శివనాదపాలెం చెరువు కట్టకు గండి పడింది. వంద ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువులో 30 శాతం జలాలు వృథా అయ్యాయి.

← గుడిమల్లం రహదారిపై ప్రవహిస్తున్న వరద



తొట్టంబేడు: నిత్యావసర సరకులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే చొరవ.. పెద్దకన్నలి ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి గురువారం పర్యటించారు. బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కారాకొల్లు వాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయని ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వీడియో కాల్‌లో సమస్యను చూపారు.

వాగు వద్ద సూచనలు చేస్తున్న ఎస్పీ సునీల్

గొడ్డేరు దాటే ప్రయత్నం చేయవద్దు

నాగలాపురం, న్యూస్‌టుడే: టీపీ పాళెం వద్ద గొడ్డేరు వాగు కాజ్‌వేపై రాకపోకలను ఎస్పీ సునీల్ సిబ్బందితో కలిసి గురువారం ఉదయం ఆపేశారు. ప్రవాహ తీవ్రత అధికంగా ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచిక బోర్డులు ఏర్పాటుచేశారు. కాలినడక, ద్విచక్ర వాహనాలపై గొడ్డేరు దాటే ప్రయత్నం చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. అత్యవసర సేవలకు ట్రాక్టరును ఏర్పాటుచేసి రాకపోకలు సాగించారు.

పంపు కొట్టకుండానే నీళ్లు

వరుస వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లడంతో పాటు చేతి పంపుల్లోనూ జలం పాతాళం నుంచి పైకి ఉబుకుతోంది. కైలాసగిరి ప్రధాన మార్గంలో రాజీవ్‌నగర్ దారిలో ఒక చేతిపంపు నుంచి నీళ్లు ఇలా వస్తున్నాయి. పట్టణ ప్రాంతం, ఆలయానికి కొండప్రాంతంలో నీళ్లు ఇలా రావడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

వానొచ్చిందంటే.. షాకొస్తుంది!

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, న్యూస్‌టుడే: చిన్నపాటి వర్షం కురిసినా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లోని పలు విద్యుత్తు ఉప కేంద్రాలను వరద ముంచెత్తుతోంది. ఏదైనా మరమ్మతులు చేపట్టాలంటే సిబ్బంది మోకాళ్ల లోతు నీళ్లలో వెళ్లాల్సి వస్తోంది. ఏ మాత్రం ఆదమరచినా మృత్యువును కౌగిలించుకున్నట్లేనని ఆందోళన చెందుతున్నారు.

పలు చోట్ల ఇదే దుస్థితి..

● శ్రీకాళహస్తి పట్టణంలో ధర్మరాజులస్వామి ఆలయం సమీపంలోని ప్రధాన విద్యుత్తు కేంద్రం, పానగల్, ఎన్‌టీఆర్ నగర్, లంకమిట్ట, మండలంలోని ఎగువవీధి, ఊరందూరులో ఈ తరహా సమస్యలున్నాయి. ● కేవీబీపురం మండలం కోటమంగాపురం, ఆరె, రాజులకండ్రిగ ఉపకేంద్రాల్లో ఇదే దుస్థితి. ● తొట్టంబేడు మండలం చియ్యవరం, కొణతనేరి ఉప కేంద్రాలకు వరద చేరుతోంది. ● ఏర్పేడు మండలం మునగలపాళెం, చెల్లూరు, ఏర్పేడు, రాజులపాళెం ఉప కేంద్రాలు జలమయం అవుతున్నాయి.

పోటీల్లో.. మేటిగా రాణించి..

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' సంయుక్తంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల (బ్రాంచి-2) విద్యార్థులు రాణించారు. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన పోటీల్లో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశానికి సంబంధించి విద్యార్థులు చక్కగా మాట్లాడారు. పాఠశాల విద్యార్థులు లేఖనసాయి, రక్షిత్‌కమల్, విశ్వతేజ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రూపాదేవి బహుమతులతో పాటు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జులు శ్రీహరి, వంశీ, ఏజీఎం సురేష్ పాల్గొన్నారు.

● 'ఈనాడు-ఈటీవీ' సంయుక్తంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో స్థానిక ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలలో గురువారం జరిగిన పోటీల్లో విద్యార్థులు రుచిత, హారిక, శ్రేయతివారీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు తీగల వెంకటయ్య ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇందిర, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో శ్రీచైతన్య ఇంగ్లిషు మీడియం స్కూల్ ప్రిన్సిపల్ రూపాదేవి

విజేతలతో ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీగల వెంకటయ్య

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: శ్రీరాంనగర్ కాలనీ కాలువల్లో నీళ్లు సక్రమంగా వెళ్లకపోవడంతో రోడ్డుపైకి వచ్చేశాయి. **- శ్రీనివాస్, శ్రీరాంనగర్ కాలనీ**

సమాధానం: సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. **- దాము, పారిశుద్ధ్య విభాగాధికారి**

శ్రీకాళహస్తి గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: శ్రీకాళహస్తి మండలం యార్లపూడిలో తీగలు సక్రమంగా లేకపోవడంతో స్తంభాలకు విద్యుత్తు ప్రసరిస్తోంది. షాక్ కొడుతుండటంతో ఇబ్బంది పడుతున్నాం. **- వెంకటేష్**

సమస్య పరిష్కరిస్తాం. **- సుబ్రహ్మణ్యం, ఏడీఈ**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: కొమటిగుంట వీధుల్లో మురుగు కాలువలు లేక పొలాల నుంచి వచ్చే వర్షపునీరు కాలనీలోకి చేరుతోంది. ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నాం. **- పార్థసారథి, స్థానికుడు**

● కాలనీ చుట్టూ ప్రహరీ నిర్మించాలని ప్రతిపాదనలు పంపాం. పొలాల నుంచి వర్షపునీరు కాలనీ రోడ్లపైకి రాకుండా ప్రత్యామ్నాయంగా కాలువలు తీసి బయటకు పంపిస్తాం. **- మునిరవికుమార్, పంచాయతీ కార్యదర్శి**

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక నాగలింగేశ్వరాలయం వద్ద వీధిదీపాలు వెలగటం లేదు. **- సెంథిల్**

సమాధానం: నాలుగు రోజుల్లో వీధి దీపాన్ని ఏర్పాటుచేయిస్తాం. **- చిన్నదురైసుధ, సర్పంచి**

పారిశుద్ధ్యం పునరుద్ధరణ

స్పందనకు వందనం

నాగలాపురం, న్యూస్‌టుడే: స్థానిక గణపతివీధిలో మురుగు కాలువల వద్ద పంచాయతీ సిబ్బంది గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడి సమస్యపై ఈ నెల 3న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో రావడంతో సర్పంచి చిన్నదురైసుధ స్పందించారు. కాలువల వద్ద పిచ్చిమొక్కలు, పూడిక తొలగించి ట్రాక్టర్‌లో తరలించారు.

ఫ్లాష్.. ఫ్లాష్..

పేలిన గ్యాస్ సిలిండర్

ఏర్పేడు: గ్యాస్ సిలిండర్ పేలి ఆస్తి నష్టం వాటిల్లిన ఘటన ఏర్పేడు మండలం పాపానాయుడుపేట నగరి వీధిలో గురువారం రాత్రి 11 గంటలకు చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఒంటరి మహిళ రాజమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో సుమారు రూ.20 వేల ఆస్తినష్టం వాటిల్లింది. తిరుపతికి చెందిన అగ్నిమాపక వాహనం మంటలను అదుపు చేసింది. సిలిండర్ పేలడానికి గల కారణాలు తెలియరాలేదు.

వానొస్తే.. మడుగే..

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: వర్షం వస్తే వరదయ్యపాళెం పట్టణంలోని రహదారులు మడుగుల్లా మారుతున్నాయి. వర్షాలకు రహదారులపై నీరు నిలిచి మురికి కూపాలుగా మారడంతో వాహనాల రాకపోకలకు అవస్థలు తప్పడంలేదు. తుడా నిధులు మంజూరైనా పనులు ప్రారంభించకపోవడం శాపంగా మారింది. దీంతో బస్టాండు, బజారువీధి, ట్రంకు రోడ్డులలో నీరు నిలిచి మురుగు కూపాలుగా మారుతున్నాయి.

ఓ బాట'సారీ'.. ఇదీ బడి దారి

వరదయ్యపాళెం: స్థానిక గోవర్ధనపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారి ఇది. పాఠశాల భవనం వరదయ్యపాళెం పంచాయతీ పరిధిలో ఉండగా.. బడి స్థలం పక్కనే ఉన్న ఇందిరానగర్ పంచాయతీ పరిధిలో ఉంది. దీంతో పాఠశాలకు వెళ్లే దారి రెండు పంచాయతీల కరుణకు నోచుకోలేకపోయింది. కాలమేదైనా ఈ దారి మురికికూపంగానే కన్పిస్తోంది. ప్రైవేటు భూముల్లో వేసిన లేఅవుట్ నుంచే పాఠశాలకు దారి ఉండగా, ఇక్కడ మురుగుకాలువలు ఏర్పాటు చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది.

అడుసు తొక్కితేనే చదువు!

చిన్నారులు చదువుకోవాలంటే అడుసు తొక్కాల్సిన పరిస్థితి తప్పడం లేదు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరాంనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారు. చుట్టూ ఖాళీ ప్రదేశాలు ఎక్కువగా ఉండటం, పాఠశాల ఆవరణ జలమయం కావడంతో నీళ్లలోనే నడక సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఖాళీ ప్రదేశం నుంచి వస్తున్న పాముల బెడదతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

మాట్లాడుతున్న సహాయ సంచాలకురాలు సౌభాగ్యలక్ష్మి

భూసార పరీక్షలపై అవగాహన

నారాయణవనం, న్యూస్‌టుడే: భూసార పరీక్షపై నారాయణవనంలో రైతులకు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో సహాయ సంచాలకురాలు సౌభాగ్యలక్ష్మి గురువారం అవగాహన కల్పించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే సాగు ఖర్చు తగ్గడమే కాక నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఆహార, ఆరోగ్య భద్రత పొందవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి, రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

నారాయణవనం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సాయంత్రం మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో ఆయన పర్యటించారు. ప్రజా దర్బార్‌లో స్వీకరించిన 230 అర్జీల్లో ఇంటి పట్టాలు కోరుతూ 190 వచ్చాయన్నారు. గతంలో ఇక్కడ 13 ఎకరాలు భూమి సేకరించి సుమారు 600 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశామన్నారు. మిగిలిన స్థలంలో మరో 300 మందికి ఇంటి పట్టాల పంపిణీకి కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కీళగరం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. తహసీల్దారు రోజారాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కనులపండువగా కార్తిక దీపోత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం గురువారం కనుల పండువగా జరిగింది. ఉదయం మూలవర్లకు అభిషేకాలు చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై ఊరేగించారు. రాత్రి ఆలయ ఆవరణలోని మండపం వద్ద తాళవృక్షాన్ని దీపాలతో వెలిగించారు.

తాళవృక్షాన్ని వెలిగించిన దృశ్యం

తిరుచ్చిపై దేవేర్లతో స్వామివారు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని నాగలింగేశ్వరాలయంలో కార్తిక పౌర్ణమిని గురువారం వేడుకగా నిర్వహించారు. అర్చకులు మూలవర్లను పంచతీర్థాలతో అభిషేకించి అలంకరించారు. రాత్రి ఆలయ ఆవరణలో వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. మహిళలు నేతిదీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త గజేంద్రనాయుడు పర్యవేక్షించారు.

గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: గుడిమల్లం శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసిన శ్రీ దక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం దూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కల్వర్టును పరిశీలిస్తున్న నియోజకవర్గ తెదేపా కార్యక్రమాల సమన్వయకర్త శంకర్‌రెడ్డి, నాయకులు

కల్వర్టు నిర్మాణానికి కృషి

సత్యవేడు, న్యూస్‌టుడే: వీఆర్ కండ్రిగ సమీపంలో సత్యవేడు-ఊత్తుకోట ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణానికి కృషి చేస్తానని నియోజకవర్గ తెదేపా కార్యక్రమాల సమన్వయకర్త శంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి బాలాజీ సాగర్ బ్రిడ్జిని పరిశీలించారు. వర్షాలకు వీఆర్ కండ్రిగ చెరువు కలుజు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో ఏ క్షణమైనా వరద రోడ్డు పైకి వచ్చే ప్రమాదముందని.. ఈ మార్గంలో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. తెదేపా నాయకుడు పళని కుమారుడు రేవంత్ అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్సై రామస్వామి, తెదేపా నాయకులు మురళి, గోవిందస్వామి, తులసిరామ్, ప్రదీప్, సునీల్‌జైన్, వీఆర్వో జగదీష్ పాల్గొన్నారు.

నేడు రేణిగుంటలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్

రేణిగుంట: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పాల్గొంటారని తెదేపా మండల, పట్టణాధ్యక్షులు మునిచంద్రశేఖర్‌రెడ్డి, మహబూబ్‌బాషా గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

'తప్పుడు ప్రచారాలు మానుకోవాలి'

తిరుపతి (భవానీనగర్): సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం దళిత సామాజిక వర్గం ముసుగులో తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చందన స్రవంతి పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ కార్యకర్తలతో కాకుండా తన కుటుంబ సభ్యులు, వైకాపా అనుకూల వర్గానికి మాత్రమే పని చేస్తున్నారని, పార్టీ అధిష్ఠానం నిర్ణయాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ప్రత్యేక పర్యవేక్షణతోనే సాధ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో అస్తవ్యస్తంగా మారిన ముక్కంటి ఆలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక పర్యవేక్షణతో గాడిలో పెట్టడంతో పాటు సంతృప్తికర దర్శన వసతి కల్పించారని తెదేపా బీసీ విభాగం నేతలు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుమ్మడి మురళి సమక్షంలో ఎస్టీయూ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా కె.గుణశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కె.ప్రభుకుమార్, ఆర్థిక కార్యదర్శి మధులను ఎన్నుకున్నారు. నేతలు దేవేంద్ర, సుధాకర్, శ్రీనివాసులు, కృష్ణయ్య, శ్రీహరిపాల్గొన్నారు.

గుణశేఖర్ ప్రభుకుమార్

మెగా పేరెంట్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వరదయ్యపాళెం: మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు కోరారు. శుక్రవారం ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశంలో తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లల అభ్యసన సామర్థ్యం, హాజరు, ప్రవర్తన తదితర అంశాలపై చర్చించి ఉత్తీర్ణత సాధించేందుకు సహకరించాలన్నారు.

వంతెన నిర్మించారు.. మరమ్మతులు వదిలేశారు!

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట వంతెనపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. పలుమార్లు ఫిర్యాదు చేసినా.. జాతీయ రహదారుల అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలొస్తున్నా పట్టించుకోవడం లేదు. గుంతల్లో పడి ప్రాణాలు పోతే కదా సమస్యను పరిష్కరించేది అన్నట్లు వారు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ప్రమాదకరంగా మారిన గుంతలు

ఆది నుంచి సమస్యే

రేణిగుంట-తిరుపతి మార్గంలోని ఈ వంతెన బాధ్యతలను జాతీయ రహదారుల శాఖకు అప్పగించిన తర్వాతే గ్రహణం పట్టింది. ఒకటి రెండు సార్లు మినహా మరమ్మతులు చేయలేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ వంతెనను నిర్లక్ష్యంగా వదిలేయడంతో.. పూర్తిగా దెబ్బతింటోంది. రాత్రి సమయంలో ఇక్కడ ఉన్న దీపాలు సరిగ్గా పనిచేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

కమ్మీలు తేలి..

ఇరువైపులా వంతెన ప్రారంభ ప్రదేశాల్లో గుంతలు ప్రమాదకరంగా మారడంతో అధికారులు కాస్త మరమ్మతులు చేసి చేతులు దులుపుకొన్నారు. రైల్వేలైన్ ప్రాంతంలో రోడ్డు పూర్తిగా దెబ్బతిని కమ్మీలు కనిపిస్తున్నాయి. స్లాబ్‌లు కలిసే ప్రదేశాల్లో కమ్మీలు వేలాడుతున్నాయి. డివైడర్‌కు ఇంతవరకు పూత పనులు చేయలేదు. దీంతో వంతెన త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉంది. విమానాశ్రయం దిగి తిరుమలకు వెళ్లే ప్రముఖులు సైతం తూకివాకం, కరకంబాడి హైవేల్లో వెళ్తుండటంతో ఇక్కడి సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ అంశంపై జాతీయ రహదారుల అధికారులను వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయం

తొట్టంబేడు : గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. తొట్టంబేడులో గురువారం ఆయన డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్ విధానంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. డివిజనల్ అభివృద్ధి అధికారి ఎం.సుస్మిత, ఎంపీడీవో సురేంద్రనాథ్, నేతలు పాల్గొన్నారు.

యువకులకు తప్పిన ప్రమాదం

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు) : శ్రీకాళహస్తి మండలం దొమ్మరిమిట్ట సమీపంలోని సున్నపు కాలువను గురువారం ఉదయం తొట్టంబేడు మండలం చేమూరుకు చెందిన యువకులు ద్విచక్ర వాహనంపై దాటుతుండగా నీటి ప్రవాహంలో కొద్ది దూరం కొట్టుకుపోయారు. వాహన చోదకులు వారిని ఒడ్డుకు చేర్చడంతో పెనుప్రమాదం తప్పింది. వీరి ద్విచక్రవాహనం కొట్టుకుపోయింది.

క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు హిమకుమార్, ఉపాధ్యాయులు

క్రీడాకారులకు సన్మానం

నాగలాపురం, న్యూస్‌టుడే: బీరకుప్పం ఉన్నత పాఠశాల తరఫున జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు హిమకుమార్ గురువారం సన్మానించారు. దీక్షిత బేస్‌బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో పాల్గొనగా. . రాష్ట్రస్థాయి పోటీల్లో మీన (బేస్‌బాల్), కదిర్ (కబడ్డీ), నితీష్(నెట్‌బాల్), గుణశ్రీ, లహరిలు రగ్బీ పోటీలకు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయుడు మునికృష్ణారెడ్డి, గోపీనాథ్ పాల్గొన్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

అధికార యంత్రాంగం అప్రమత్తం

వేణుంబాకలో చెరువుకట్టకు చేపడుతున్న మరమ్మతులు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు కట్టలు కుంగడంతో అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, నష్టనివారణ చర్యలు చేపట్టింది. పెళ్లకూరు మండలంలో చెంబేడు చెరువుకు జలవనరులు, రెవెన్యూ, పోలీసు అధికారులు గురువారం ఉదయం చేరుకొని ఇసుక బస్తాలు అడ్డుగా పెట్టారు. తడ మండలం కారిజాత చెరువుకు పడిన గండిని జలవనరుల శాఖ అధికారులు పరిశీలించారు. నాయుడుపేట మండలంలో కూలిన గొట్టిప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీని అధికారులు పరిశీలించారు. **దొరవారిసత్రం, న్యూస్‌టుడే:** వేణుంబాక చెరువుకు భారీగా నీరు వచ్చి చేరడంతో చెరువుకట్ట కుంగిపోయింది. వెంటనే గుర్తించిన స్థానికులు యంత్రాల సాయంతో దెబ్బతిన్న చెరువుకట్టకు గ్రావెల్ తోలి చదును చేసి బాగు చేశారు.

కారిజాత చెరువుకు రింగ్‌బండ్

రింగ్‌బండ్ వేస్తున్న కూలీలు

తడ: కారిజాత చెరువుకు యుద్ధప్రాతిపదికన 50 మంది కూలీలను ఏర్పాటు చేసి అధికారులు గండి పడిన చోట గురువారం ఇసుక బస్తాలతో రింగ్ బండ్ వేయించారు. ఆర్డీవో కిరణ్మయి అర్ధరాత్రి వాస్తవ పరిస్థితిని నేరుగా వెళ్లి పరిశీలించారు. తహసీల్దారు శరత్‌బాబు, సైక్లోన్ ప్రత్యేక అధికారి కస్తూరి, తెదేపా నాయకులు మునీంద్రయ్య దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రూ.6.70 కోట్లతో గొడ్డేరు వాగుపై వంతెన

వెంకటగిరి: వెంకటగిరి పట్టణ పరిధిలోని కాంపాళెం వద్ద గొడ్డేరు వాగుపై రూ.6.70 కోట్లతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ పైపులైను పగిలిపోవడాన్ని గమనించారు. బంగారుపేట బీసీ కాలనీలో మగ్గం గుంతల్లో చేరిన నీటిని పరిశీలించారు.

దుగరాజపట్నంలో నదిని తలపిస్తున్న పొలాలు ✦ కట్టువాపల్లిలో నీటి మునిగిన వరి ✦ మల్లాంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ✦ నిడిగుర్తి వద్ద ఉప్పువాగుపై ప్రజల రాకపోకలు

వైభవంగా దత్త జయంతి

ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయస్వామి

వాకాడు, న్యూస్‌టుడే: దత్తాత్రేయ జయంతిని గురువారం వాకాడులో వైభవంగా నిర్వహించారు. తొలుత సాయినాథుని మందిరంలో అభిషేకాలు, పూజలు, అలాగే దత్తాత్రేయునికి అభిషేక పూజలను భక్తులు నిర్వహించారు. **వెంకటగిరి, న్యూస్‌టుడే:** పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆశ్రమంలో గురువారం దత్తాత్రేయ, నవగ్రహ హోమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతిలో భక్తులు సుగంధద్రవ్యాలు సమర్పించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

విరుచుకుపడి.. వెన్నువిరిచి

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాల్లో వరదనీరు చేరింది. నెల కిందట వేసిన వరి ప్రస్తుతం మునకేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెళ్లకూరు మండలంలో కుంగిన చెంబేడు చెరువు కట్టను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పరిశీలించారు. విద్యానగర్ ప్రధానరోడ్డుపై ఉత్తమనెల్లూరులో రోడ్లపై వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. *వాకాడు ఎస్సీ, బీసీ, ఎన్‌జేఆర్ కాలనీ, బుర్లావారిపాలెం ఎస్సీ కాలనీ, ముట్టెంబాక, తూపిలిపాలెంలో వరదనీరు ఇళ్లల్లోకి చేరింది. తీరప్రాంతాల్లో ఉప్పువాగు పొంగి ప్రవహిస్తుండడంతో కాకివాకం, పున్నమాని తిప్ప, మాధవాపురం గ్రామాల్లో దీవుల్లో చిక్కుకొని బయటకు రాలేని పరిస్థితి. బాలిరెడ్డిపాలెం వద్ద స్వర్ణముఖి నది వంతెనపై, నిడిగుర్తి వద్ద ఉప్పువాగు, వాకాడు వద్ద చెరువు కలుజు, వావిళ్లపాలెం-కొండూరు, ముట్టెంబాక- చిట్టమూరు గ్రామాల మధ్య రోడ్డుపై నీరు పారుతుండటంతో రాకపోకలు సాగడం లేదు. వాకాడు మండలంలో 30 గ్రామాలకు అంతరాయం ఏర్పడింది. వాకాడులో ర.భ శాఖ రోడ్లు దెబ్బతినడంతో రూ.90 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. 8 ఇళ్లు వర్షాలకు పడిపోయాయి. *చిట్టమూరు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పర్యటించారు. * కైవల్య నది డక్కిలి మండలం శ్రీపురం, బాలాయపల్లి మండలం రామాపురం, నిండలి కాజ్‌వేల వద్ద పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నిడిజయంపు గ్రామానికి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నిడిగల్లు చప్టాపై వాగు నీరు పారడంతో వెంకటగిరి నుంచి ఊట్లపల్లి మీదుగా వాహనాలను మళ్లించారు. పాకపూడి, పిగిలాం గ్రామాల్లో రెండు ఇళ్లు పూర్తిగా కూలిపోగా ఎనిమిది పాక్షికంగా దెబ్బతిన్నట్లు తహసీల్దారు విజయలక్ష్మి వివరించారు. పాతనాలపాడులో ఓ ఇల్లు కూలిపోయిందని తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. గొడ్డేరు వాగులో నీటి ప్రవాహం పెరిగిపోవడంతో గుండ్లసముద్రం, కాంపాళెం- వెంకటగిరికి రాకపోకలు నిలిచిపోయాయి. బొగ్గులమిట్ట, సవారిగుంట, బీసీకాలనీ, సాలెకాలనీ తదితర ప్రాంతాల్లోని మగ్గం గుంతల్లోకి నీరు రావడంతో పనులు స్తంభించాయి. *చిల్లకూరు మండలంలోని నెలబల్లిరెట్టపల్లి, తిమ్మనగారిపాలెం, పాలిచర్లవారిపాలెం, తిప్పగుంటపాలెం మార్గాల్లో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గూడూరులోని చవటపాలెం, జడ్పీ పాఠశాల రోడ్డు ప్రాంతంలో డ్రైనేజీలను ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పరిశీలించారు. గూడూరు- రాజంపేట ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. **- న్యూస్‌టుడే బృందం**

మొక్కలపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో దెబ్బతిన్న రోడ్డు

నెలబల్లిరెట్టపల్లి చప్టాపై నీటి ప్రవాహం

మన్నూరులో బాధితుల ఇక్కట్లు ✦ వెంకటగిరి : గొడ్డేరు వాగు ఉద్ధృతిపై కలెక్టర్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ ✦ ఇరకం దీవిలో పులికాట్ ముంపులో పొలాలు ✦ కోట రవినగర్‌లో ఇళ్లను చుట్టుముట్టిన వరద ✦ పునరావాస బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

డీడీవో కార్యాలయాల ప్రారంభం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయ సముదాయం ప్రాంతంలో డీడీవో ఆఫీసును ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. డీడీవో వాణిని కార్యాలయంలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏపీడీ, సిబ్బంది కలసి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తామని చెప్పారు. ఏపీడీ వరప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్ పాల్గొన్నారు. **సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** డివిజన్ పరిధిలో గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతం చేసే దిశగా గురువారం పట్టణ పరిధిలోని మన్నారుపోలూరులో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసును ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ప్రతి పల్లెకు మెరుగైన పరిపాలన అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. డీడీవో జాలిరెడ్డి, సూళ్లూరుపేట ఎంపీడీవో మురళీకృష్ణ, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

డీడీవో వాణితో ఎంపీడీవో, అధికారులు

సౌకర్యాలు కల్పిస్తున్నాం

కోట,: నిర్వాసిత కేంద్రాల్లో ఉంటున్న బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ పేర్కొన్నారు. ఆయన కోటలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తుపాన్ నిర్వాసిత కేంద్రాన్ని పరిశీలించారు. గూడూరు డివిజన్ పరిధిలోని గురువారం స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

నిర్వాసిత కేంద్రాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ

బ్యారేజీని పరిశీలిస్తున్న సీఈ వరప్రసాద్

బ్యారేజీ నిర్వహణపై నివేదికలు పంపండి

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీ నిర్వహణపై నివేదికలు పంపాలని జలవనరుల శాఖ సీఈ వరప్రసాద్ ఇంజినీర్లకు సూచించారు. గురువారం బ్యారేజీలో వరద పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈఈ బాబు, ఎస్ఈ రాధాకృష్ణమూర్తి, డీఈ చంద్రశేఖర్, ఏఈలు కృష్ణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సరకుల అందజేత

వెంకటగిరి: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టీబీ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరకులు అందించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 20 రకాల నిత్యావసర సరకులను ప్యాకింగ్ చేసి అందజేశారు. వైద్యులు శ్రీనివాసులు, టీబీ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై యంత్రం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పాడి రైతులకు సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రాలను అందిస్తున్నట్లు గూడూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9440847489 నంబర్‌ను సంప్రదించాల్సిందిగా చెప్పారు.

సమస్య వివరిస్తున్న రైతులు

నకిలీ విత్తనాల విక్రయంపై రైతుల ఆందోళన

సూళ్లూరుపేట గ్రామీణం,న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలోని ఒక దుకాణం యజమాని నుంచి బీపీటీ 2782 రకం వరి విత్తనాలు అని 1300 బస్తాల విత్తనాలను రైతులు కొనుగోలు చేశారు. నారుపోసి నాటిన 20 రోజులకే పైరు వెన్ను తీసేసింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో గురువారం వ్యవసాయ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

ఆర్డీవో పరిశీలన

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని వేణుంబాకలో కుంగిపోయిన చెరువుకట్టను గురువారం సాయంత్రం ఆర్డీవో కిరణ్మయి అధికారులతో కలసి పరిశీలించారు. యంత్రాల సాయంతో గ్రావెల్ తోసి కట్టను బాగు చేయడంపై ఆరా తీశారు. తహసీల్దారు శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, ఎస్సై అజయ్‌కుమార్ ఉన్నారు.

నారుమడిలో నీటిని తీసివేయాలి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: వర్షాలకు నారుమడిలో నిల్వ ఉన్న నీటిని తీసి వేయాలని నాయుడుపేట వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు రైతులకు సూచించారు. గురువారం ఆయన పెళ్లకూరు రైతు సేవాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాలు వచ్చినప్పుడు పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు. ఏవో విజయభారతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆహారం పంపిణీ.. గూడూరు పట్టణం: తుపాను ప్రభావంతో వర్షపునీరు ఇళ్లలోకి చేరి ఇబ్బందులు పడుతూ పునరావాస శిబిరాలకు చేరుకున్న వారికి ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సహకారంతో గురువారం భోజనం అందజేశారు. నెల్లటూరులో పునరావాస కేంద్రంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో భోజనం పంపిణీ చేశారు. చెన్నూరులో రామలింగయ్య, వైఎస్ఆర్ కాలనీల్లో తెదేపా మహిళా నేత మట్టం శ్రావణి ఆధ్వర్యంలో ఆహారం అందించారు. పట్టణంలోని శ్రామిక్‌నగర్‌లో సీపీఎం నాయకులు జోగి శివకుమార్, బీవీ రమణయ్య భోజన ప్యాకెట్లు అందించారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

గోడప్రతులు విడుదల చేస్తున్న నేతలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: గుంటూరులో 8, 9న నిర్వహించే అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి చినఓబయ్య, సుబ్బరాయులు పిలుపునిచ్చారు. గురువారం కాళహస్తి శేషయ్య స్మారక గ్రంథాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు రూ.25 వేలు ఇస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు హామీ ఇచ్చి 18 నెలలు కావస్తున్నా నేటికి పట్టించుకోలేదని విమర్శించారు. కృష్ణారెడ్డి, మునిరాజా పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలసిన ఏఎంసీ ఛైర్మన్

నాయుడుపేట, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ జనసేన కలిశారు. నియోజకవర్గ సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేశారు.

డిప్యూటీ సీఎంతో కరచాలనం చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌కుమార్

మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తాం

కోట, న్యూస్‌టుడే: స్వర్ణముఖి నది కరకట్టల మరమ్మతులను నిధులు మంజూరు చేస్తామని ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ వరప్రసాద్ పేర్కొన్నారు. కోట మండలం దైవాలదిబ్బ సమీపంలోని కోతకు గురవుతున్న కరకట్టలను ఆయన గురువారం పరిశీలించారు. త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఈ రాధాకృష్ణమూర్తి, ఈఈ బాబు, ఏఈ మునిరత్నం, తహసీల్దారు జయజయరావు, ఎంపీడీవో దిలీప్‌కుమార్, ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ✦ అడ్డరోడ్డు సమీపంలోని చల్లకాలువ వరదనీటితో ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ అధికారులు గురువారం నాలుగు గేట్లు ఎత్తి ఆరువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ ఏఈ మునిరత్నం సూచించారు.

కరకట్టను పరిశీలిస్తున్న ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ వరప్రసాద్ తదితరులు

సాంకేతిక లోపంతో ఆగిన గూడ్సు రైలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని పోలిరెడ్డిపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో చెన్నై నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్‌రైలు ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో సాయంత్రం నాలుగు గంటల నుంచి 6.30 గంటల వరకు ఆగిపోయింది. ఇదే మార్గంలో వచ్చే సంఘమిత్ర, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సూళ్లూరుపేట, తడ సమీపంలో రెండు గంటల పాటు నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గూడ్స్‌రైలు ఇంజిన్‌కు మరమ్మతుల అనంతరం మిగిలిన రైళ్ల రాకపోకలు యథావిధిగా సాగాయి.

ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి

❖ పెరిగిన మెనూ ఛార్జీలు
❖ విద్యార్థులకు అందనున్న పోషకాహారం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సన్నబియ్యం పంపిణీ చేసింది. గత వైకాపా హయాంలో మధ్యాహ్న భోజన పథకం గురించి పట్టించుకున్న దాఖలాల్లేవు. సన్న బియ్యం పంపిణీతో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మధ్యాహ్నం తినడానికి ఇష్టపడుతున్నారు. అంతకు ముందు విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకోవడం, మధ్యాహ్నం తినకుండా ఉండటం, ఇద్దరు ముగ్గురు కలిసి ఒకే పల్లెంలో ఆహారం పెట్టించుకొని రెండు మూడు ముద్దలు చొప్పున తినడం చేసేవారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనం రుచిగా ఉండటంతో విద్యార్థులకు ఆ పరిస్థితులు తప్పాయి. దీంతో కడుపునిండా భోజనం చేస్తున్నారు.

అన్నమేడు ఉన్నత పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ఛార్జీలను పెంచింది. 1-5 తరగతుల వరకు గతంలో విద్యార్థికి రూ.5.45పైసలు ఉండేది. దాన్ని కూటమి ప్రభుత్వం రూ.6.19లకు పెంపుదల చేసింది. 6-10 తరగతులకు ఒక్కో విద్యార్థికి రూ.9.29 లకు పెంచారు. దీంతో భోజనం మరింత రుచికరం మారనుంది.

తయారీదారులకు ఊరట

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ఛార్జీలు పెంచడంతో వంట తయారు చేసే మహిళలకు కొంత ఊరట కలిగింది. తక్కువ ఛార్జీలతో వండిన ఆహారం బాగా లేక తయారీదారులపై ఫిర్యాదులు రావడంతో తొలగించడం వంటివి జరిగేవి. ప్రస్తుతం పెంచిన సొమ్ముతో నాణ్యత మెరుగుపడటం, బియ్యం బస్తాలు 25 కేజీలు దిగుమతి కావడంతో సమస్యల్లేకుండా పోతున్నాయి. మెనూ మేరకు తయారు చేసి పెట్టేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాల్సి ఉంది. వంట గదుల్లో పరిశుభ్రత పాటించాల్సి ఉంది. ఈ విషయమై డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో బోధన, ప్రయోగాలు, వసతులు, భోజనంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని వివరించారు.

మూడు నియోజకవర్గాల పరిధిలో వివరాలిలా..

ఫౌండేషన్ పాఠశాలలు	463
బేసిక్ ప్రైమరీ పాఠశాలలు	114
మోడల్ స్కూళ్లు	255
ఉన్నత పాఠశాలలు	101
హైస్కూల్ ప్లస్	8
విద్యార్థులు	54748

ప్రజలందరితో కలసి ఉద్యమం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు జిల్లా సాధనకు, నెల్లూరు జిల్లాలో విలీనం చేసేందుకు ఉద్యమం ఉద్ధృతం చేసేలా అందరి మద్దతు తీసుకోవాలని గూడూరు జిల్లా సాధన ఐకాస నాయకులు తెలిపారు. పట్టణంలోని రోటరీ భవనంలో నాయకులు కార్యాచరణపై గురువారం సమీక్షించారు. వారు మాట్లాడుతూ గూడూరు భావితరాల కోసం శాంతియుత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భాజపా నేతలు మిడతల రమేష్, పేర్నాటి రంగారెడ్డి, ఐకాస నాయకులు దశరథరామిరెడ్డి, జమాలుల్లా, భాస్కర్‌గౌడ్, చిరంజీవి, ప్రభాకర్, శంకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశమైన గూడూరు జిల్లా సాధన ఐకాస నాయకులు

పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేగేటు దగ్గర ఉన్న కృష్ణ లాడ్జిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గుర్తుతెలియని మహిళ హత్యా కేసును ఛేదించినట్లు డీఎస్పీ చెంచుబాబు గురువారం తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడు సుబ్రమణిని సీఐ మురళీకృష్ణ అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. రిమాండ్ నిమిత్తం సూళ్లూరుపేట కోర్టులో హాజరుపరచినట్లు డీఎస్పీ వివరించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

మనుబోలు బ్రాంచ్-06112, S.P.S.R. నెల్లూరు జిల్లా

డిమాండు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ("చట్టం") యొక్క సెక్షన్ 13(2) ప్రకారం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని రూల్ 3 అనుసరించి.

ఈ క్రింది రుణగ్రహీతలు అయిన 1) శ్రీ దేవకి బడి వెంకటనారాయణ గుప్తా, 2) శ్రీమతి దేవకి వెంకట [illegible]

[illegible]

నోటీసు తేదీ: 23.10.2025 NPA: తేదీ: 18.10.2025

[illegible]

తేదీ: 05.12.2025, ప్రదేశం: మనుబోలు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సమఉజ్జీలు.. సమరానికి సై!

రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లి

ప్రసిద్ధ్ కృష్ణ

అర్ష్‌దీప్‌సింగ్

తిలక్‌వర్మ

6న భారత్-దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్

నగరానికి చేరుకున్న క్రికెటర్లు

డికాక్ బవుమా రికిల్టన్

బ్రెవిస్

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: భారత్- దక్షిణాఫ్రికా క్రికెటర్లు గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. అక్కడ నుంచి ఏసీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు బస్సుల్లో బయలుదేరి బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకున్నారు. క్రికెటర్లు వస్తున్నారని తెలియడంతో అభిమానులు పెద్దఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. టోర్నీలో రెండు జట్లు సాధిస్తున్న భారీ స్కోర్లు, బ్యాటర్ల సెంచరీలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

★ ఇప్పటికే ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో గెలుపొందాయి. శనివారం పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్ వన్డే సిరీస్ ఫలితాన్ని తేల్చనుంది. దీంతో రెండు దేశాల క్రీడాకారులతో పాటు, అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. భారత జట్టుకు కలిసొచ్చిన విశాఖ పిచ్‌పై క్రీడాకారులు చెలరేగి ఆడతారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తరువాత రోహిత్‌శర్మ, కోహ్లి విశాఖలో ఆడుతుండటంతో... వారి ఆటను కళ్లారా చూడాలని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.

అర్ధరాత్రి కలకలం

★ ట్రాలర్ నుంచి రహదారిపై పడిపోయిన భారీ యంత్ర పరికరాలు

★ ఎన్ఏడీ పైవంతెనపై ఘటన

ఫ్లాష్.. ఫ్లాష్

విశాఖ నగరంలోని ఎన్ఏడీ కూడలిలో గురువారం అర్ధరాత్రి 1.45 గంటలకు ఊహించని విధంగా భారీ యంత్ర పరికరాలు ట్రాలర్‌పై నుంచి రహదారిపై పడ్డాయి. అక్కయ్యపాలెం వైపు నుంచి గాజువాక వైపు వెళుతున్న సమయంలో పైవంతెనపై మలుపు తిరుగుతుండగా ఒక్కసారిగా పరికరాలు జారిపోయాయి. దీంతో కొద్ది దూరం వరకూ ఒక్కొక్కటిగా అవి పడిపోయాయి. ఆ సమయంలో ట్రాలర్ వెనుక వాహనాలు ఏవీ రాకపోవడంతో భారీ ప్రమాదమే తప్పింది. ఈ ఘటనతో వంతెన కొంత దెబ్బతింది.

పోలీసులు వచ్చే వరకూ వాహన చోదకులే మలుపులో ఉండి అటుగా ఇతర వాహనాలు రాకుండా సూచనలు ఇచ్చారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో జరిగిన ఘటన తీరు చూసిన చోదకులు అమ్మో అంటూ హడలిపోయారు. పరికరాలను పకడ్బందీగా కట్టక పోవడంతోనే ఘటన జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు, ట్రాలర్ ప్రతినిధులు క్రేన్ రప్పించి యంత్రాలను వాహనంపైకి చేర్చారు. 3 గంటలకు పరిస్థితి చక్కదిద్దారు. – ఈనాడు, విశాఖపట్నం

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

విశాఖ సాగర తీరాన 5 దశాబ్దాల క్రితం పురుడు పోసుకున్న తెలుగువారి ప్రియ పుత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు విశాఖ నగరం వేదిక కాబోతోంది. ఈనెల 6న అక్కయ్యపాలెంలోని విశాఖ పోర్ట్ అథారిటీ డైమండ్ జూబ్లీ స్టేడియంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, స్కిట్స్, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్‌ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు సునీత, వందేమాతరం శ్రీనివాస్, రమ్య బెహారా, మోహన భోగరాజు, శ్రీకృష్ణ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్లు పండు, పల్సర్ బైక్ ఝాన్సీ, మురళీ బాబాయ్‌లు డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది ఈవెంట్ యాంకర్లుగా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. –ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

నేడు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 5న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు అక్కయ్యపాలెంలోని పోర్ట్ స్టేడియం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

చకచకా ఏర్పాట్లు: హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక సిబ్బంది, నిపుణులు వేదిక నిర్మాణం, లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రవణానందంగా ఉండేలా అధునాతన ఆడియో సిస్టమ్‌లను సిద్ధం చేస్తున్నారు. ప్రేక్షకులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ స్క్రీన్లు సిద్ధం చేస్తున్నారు. దాదాపు పది వేల మంది ప్రేక్షకులు కూర్చొని వీక్షించేలా పకడ్బందీగా, అన్ని భద్రతా చర్యలతో ఏర్పాట్లు సాగుతున్నాయి.

రాష్ట్రమంత్రి లోకేశ్‌కు సాదర స్వాగతం

మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యేలు పల్లా, గణబాబు, మురళీ, తదితరులు

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రికి పలువురు వినతులు అందించారు. ఇరుముడితో విమానాశ్రయంలోకి అనుమతించడంతో అయ్యప్పస్వాములు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలతో ఫొటోలు దిగారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లాకి రోడ్డుమార్గంలో బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, కోండ్రు మురళీ, బండారు సత్యనారాయణమూర్తి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

'సర్వే' ముసుగులో.. ముడుపుల దందా!!

ఈనాడు, విశాఖపట్నం, వన్‌టౌన్, ఆనందపురం, న్యూస్‌టుడే: జిల్లాలో సాగుతున్న రీసర్వే రైతులను ముప్పుతిప్పలకు గురి చేస్తోంది. రీసర్వే బృందాలు కొన్ని గ్రామాల్లో పరిష్కరించాల్సిన అంశాలను విస్మరిస్తున్నాయి. దీంతో బాధితులంతా మళ్లీ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇదే అవకాశంగా కొందరు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

సాకుగా చూపి..

★ కొందరు అధికారులు చిన్నచిన్న సాంకేతిక సమస్యలను సాకుగా చూపించి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సాగులో ఒకరుంటే, పాత రికార్డుల్లో మరొకరి పేరు ఉంటోంది. అధికారులు దాన్ని బూచిగా చూపిస్తుండగా...మేం చేసిపెడతాం అంటూ కొందరు వసూళ్లకు పాల్పడుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

★ రీసర్వేలో రైతులు ఘర్షణ పడితే పరిష్కరించాల్సిన అధికారుల్లో కొందరు వివాదానికి ఆజ్యం పోసేలా వ్యవహరిస్తున్నారు. రీసర్వే నిలిపి రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని పంపేస్తున్నారు. రైతులు అక్కడికి వెళ్లాక ముడుపులు చెల్లిస్తేగాని ఆ సమస్య పరిష్కారం కాదనే పరిస్థితి ఎదురవుతోంది.

★ రెవెన్యూ దస్త్రాల్లో సాగు భూమిగా ఉండి, క్షేత్రస్థాయిలో జలవనరులుంటే... అటువంటి స్థలాలను జలవనరులుగా మార్చేస్తామని ఒత్తిళ్లు తెస్తున్నారు. దాన్ని అలానే సాగు భూమిగా వదిలేయడానికి సంబంధిత వ్యక్తుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి.

★ రీసర్వేలో గయాలు, సర్కారుపుంజ వంటి కొన్ని రకాల పేర్లతో ఉన్న ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో మార్చేస్తున్నారు.

ఆ ఎనిమిది గ్రామాలు మినహా: జిల్లా వ్యాప్తంగా 85 గ్రామాలున్నాయి. ఇంతవరకు 64 గ్రామల్లో సర్వే పూర్తయింది. మరో 13 చోట్ల చేపడుతున్నారు. మిగిలిన 8 గ్రామాల్లో నాలుగింటికి సరైన దారి లేక సర్వే నిలిపేశారు. మరో నాలుగు ఈనాం గ్రామాలు. ఈ గ్రామాల్లో సర్వే చేపట్టడం లేదు. ప్రస్తుతం 13 గ్రామాల్లోని రీసర్వే ఈ నెలాఖరుకు పూర్తవుతుంది.

★ కొన్ని చోట్ల రైతులెక్కువ, కమతం తక్కువ ఉంటోంది. కమతాలు బాగా చిన్నవి కావడంతో సర్వేకి ఇబ్బంది అవుతుంది. చిక్కులు ఎదురవుతున్నాయి. ఇక్కడ రైతులు హద్దులు చూపించలేక తగాదాలు పడుతున్నారు. ఈ సమయంలో తమను ప్రసన్నం చేసుకున్న వారి వైపే కొందరు అధికారులు మొగ్గు చూపుతున్నట్లు విమర్శలొస్తున్నాయి.

పరిష్కరిస్తున్నాం..

'రీసర్వేలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. జాయింట్ ఎల్‌పీఎంలకు సంబంధించి 54 వస్తే 45 పరిష్కరించాం. రైతుల నుంచి 2,272 అభ్యంతరాలొచ్చాయి. వాటిని పరిష్కరిస్తున్నాం. ఏ రకమైన ఇబ్బందున్నా ఫిర్యాదు చేయొచ్చు' అని సర్వే శాఖ ఏడీ **బీబీబీవీ రాజు** పేర్కొన్నారు.

మూటల మాటున అవినీతి

పౌర సరఫరాల శాఖలో అక్రమాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న గాజువాక సర్కిల్ సహాయ సరఫరా అధికారి (ఏఎస్ఓ) కృష్ణ లంచం తీసుకుంటూ బుధవారం అనిశా (అవినీతి నిరోధక శాఖ) దాడుల్లో పట్టుబడిన వ్యవహారం కలకలం రేపుతోంది. కొందరు చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు, అధికారులు డీలర్లతో కుమ్మక్కై పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు కొంత కాలంగా ఆరోపణలున్నాయి.

విశాఖ జిల్లాలో...: జిల్లా పరిధిలో 624 రేషన్ డిపోలు ఉన్నాయి. వాటి ద్వారా 5.17 లక్షల కార్డుదారులకు ప్రతి నెలా 8 వేల టన్నుల బియ్యం, 500 టన్నుల పంచదార, ఇతర సరకులు సరఫరా చేస్తున్నారు.

★ సరకుల పంపిణీ తీరుతెన్నులు పరిశీలించేందుకు డీసీఎస్ఓ ఆధ్వర్యంలో ముగ్గురు సహాయ సరఫరా అధికారులు (ఏఎస్ఓ), 20 మంది చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ★ వారంతా పీడీఎస్ (ప్రజా పంపిణీ వ్యవస్థ) కింద సరఫరా చేసే రాయితీ సరకుల్లో అక్రమాలను నిరోధించాల్సి ఉంటుంది. కానీ, కొందరు అధికారులు, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు తమ బాధ్యతలను గాలికొదిలేసి, నిర్లక్ష్యంగా ఉంటున్నారు.

ఎట్టకేలకు చిక్కే..!: ★ గత నెల 1న పారిశ్రామిక ప్రాంతంలోని కంటైనర్ టెర్మినల్ సమీప గోదాముల వద్ద ప్రత్యేకంగా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. ఆ చెక్‌పోస్ట్‌కు గాజువాక ఏఎస్ఓ కృష్ణ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకు చెక్‌పోస్ట్ పరిధిలో ఒక్క కేసు నమోదు కాలేదు.

★ గాజువాక ప్రాంతంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు కొన్ని రేషన్ డిపోలు కేటాయించారు. వాటి నిర్వహణపై కొన్ని ఆరోపణలు ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారాల్లో కృష్ణ పాత్ర ఉన్నట్టు సమాచారం.

★ అలాగే గాజువాకలో రేషన్ సరకులు అక్రమంగా రవాణా చేస్తూ, అధికారుల దాడుల్లో పట్టుబడిన వాహనాలను విడుదల చేయాలని జేసీ ఆదేశాలు ఇచ్చినా... వాటిని అమలు చేయడం లేదు.

★ ఏఎస్ఓ కృష్ణ వ్యవహారంపై గురువారం కలెక్టర్, జేసీతో పాటు పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయానికి అనిశా నివేదిక అందించింది. ఏఎస్ఓపై శాఖాపరమైన చర్యలకు ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు.

★ అధికారులు సీజ్ చేసిన వాహనాన్ని విడుదల చేసేందుకు లంచం డిమాండ్ చేసిన ఏఎస్ఓ కృష్ణ... రూ. 10 వేలు తీసుకుంటూ అనిశాకు పట్టుబడ్డారు.

నీ కీర్తి మరింత వెలగాలి

అంధ మహిళల టీ-20 క్రికెట్ ప్రపంచ కప్‌లో రాణించిన కరుణకుమారికి విశాఖలో ఘన స్వాగతం లభించింది. ఆమె రాణించిన తీరును కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రశంసించారు. –న్యూస్‌టుడే, వన్‌టౌన్

అమర వీరులకు నివాళి

నావికాదళ దినోత్సవం నేపథ్యంలో బీచ్ రోడ్డులోని విక్టరీ ఎట్ సీ వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో అమరవీరులకు నివాళులర్పించారు. నావికాదళ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, పెదవాల్తేరు

మెచ్చింది జనావళి

దేశంలో మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖ గుర్తింపు పొందిన నేపథ్యంలో బీచ్ రోడ్డులో గురువారం ర్యాలీ నిర్వహించారు. హోంమంత్రి అనిత, సీపీ శంఖబ్రతబాగ్చీ, పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం

ఆగలేదు.. 'పైసా వసూల్'

ఈనాడు-విశాఖపట్నం: 'ఎవరేమనుకుంటే మాకేంటి? ఈ పైసా వసూల్ ఆగదంతే!' అన్నట్లు స్థాయీ సంఘంలో కొందరి తీరు సాగుతోంది. శనివారం జరిగే సమావేశంలో పచ్చజెండా ఊపడానికి కమీషన్ల ప్రక్రియ ఇప్పటికే మొదలై తుది దశకు వచ్చినట్లు తెలిసింది.

ఆ పీఏ చెబితేనే..: 'జీవీఎంసీలో షాడో అధిపతిగా చెలామణి అవుతున్న ఓ ప్రైవేటు పీఏ పెత్తనమే ఇంకా నడుస్తోంది. అతను చెబితేనే అజెండాలో అంశాలు చేర్చుతున్నారు. గత కొన్ని సమావేశాల్లో వాయిదా వేస్తూ వచ్చిన దస్త్రాలకు సంబంధించి కమీషన్ల వ్యవహారం కొలిక్కిరావడంతో వాటిని అజెండాలో చేర్చారు' అని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వచ్చిన మొత్తాలను 17 భాగాలుగా విభజించి తాను నాలుగు వాటాలు మింగేస్తున్నట్లు సమాచారం.

'స్థాయీ సంఘం'లో ఆమోదానికి వ్యూహాలు

అయితే సరే: 64వ వార్డులో ఓ చోట సులభ్ కాంప్లెక్స్‌లో 22 మంది పని చేస్తున్నారు. '98 వార్డుల్లో ఎక్కడా సులభ్ కాంప్లెక్స్‌లలో జీతాలు చెల్లించం. యూజర్ ఛార్జీలు వసూలు చేసి వాటినే జీతాలుగా ఇస్తాం. ఈ అంశం రద్దు చేయాలి' అంటూ గత స్టాండింగ్ కమిటీలో చెప్పారు. దీనికి సంబంధించినవారు సదరు పీఏను దర్శనం చేసుకోగానే, మళ్లీ ప్రత్యేకంగా రూ.14.30 లక్షల బిల్లులు పెట్టడం చర్చనీయాంశంగా మారింది. గాజువాక, చీమలాపల్లి, టౌన్ కొత్తరోడ్డు చెత్త తరలింపులో ఆరోపణలు ఎదుర్కొన్న రాశా కంపెనీ, భీమిలి జోన్‌లో క్లోజ్డ్ కాంపాక్షన్ సిస్టం ప్రాజెక్టు బాగా చేశారంటూ కితాబు ఇచ్చి, బిల్లుల చెల్లింపునకు 127వ అంశంగా చేర్చారు.

18 అంశాలుగా విడగొట్టి: యోగా డే సందర్భంగా మొబైల్ టాయిలెట్స్ అద్దె ప్రాతిపదికన తీసుకున్నారు. ఈ-టెండర్లు పిలిస్తే స్పందన లేకపోవడం, సమయం లేకపోవడం వల్ల కొటేషన్ పద్ధతిలో తీసుకున్నట్లు ప్రజారోగ్య శాఖ అధికారి చెప్పుకొస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ టాయిలెట్ రూ.12,000, వీఐపీ టాయిలెట్ రూ.16,200, సాధారణ టాయిలెట్ రూ.6,600 చొప్పున అద్దె ప్రాతిపదికన తీసుకున్నట్లు చూపించారు. దీనికి సంబంధించి ఏకంగా రూ.1.82 కోట్ల బిల్లులు ఆమోదానికి పావులు కదిపారు. కౌన్సిల్ సమావేశంలో ఒకేసారి పెట్టకుండా, స్థాయీ సంఘ సమావేశంలో సుమారు 18 అంశాలుగా అజెండాలో చేర్చారు. ఈఏడాది జూన్ 21 యోగా డే జరిగితే ఇప్పటి వరకు బిల్లుల ఆమోదానికి పెట్టకపోవడం గమనార్హం.

అవి ఎక్కడ..

యోగాంధ్రలో అత్యవసరం కింద వెయ్యి వాటర్ బకెట్‌లు, 3వేల వాటర్ జగ్గులు రూ.3.89 లక్షలతో, మరో 2 వేల వాటర్ బకెట్లు రూ.4.24లక్షలతో కొనుగోలు చేసినట్లు చూపించారు.

★ 200 లీటర్లు, 300 లీటర్ల సామర్థ్యంగల సింటెక్స్ వాటర్ ట్యాంకులు రూ.2.97 లక్షలతో కొన్నట్లు చూపించారు. అవన్నీ ఎక్కడ ఉన్నాయనే చర్చ సాగుతోంది.

6న గవర్నర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 6న విశాఖ రానున్నారు. ఆ రోజు విజయవాడ నుంచి బయలుదేరి, ఉదయం 8 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి నోవోటెల్ హోటల్‌కు వెళ్తారు. మధ్యాహ్నం 12.45 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి పీఎంపాలెం క్రికెట్ స్టేడియానికి చేరుకుని, భారత్-దక్షిణాఫ్రికా క్రికెట్ మ్యాచ్ వీక్షిస్తారు. మ్యాచ్ అనంతరం తిరిగి హోటల్‌కు చేరుకుంటారు. 7వ తేదీ మధ్యాహ్నం 1.45 గంటలకు బయలుదేరి విజయవాడ వెళ్తారు.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె.. | 14లో

శ్రద్ధాంజలి

డా॥ కె.ఎస్. శాస్త్రి గారు
DOB: 04-10-1936 DOD: 24-11-2025

మాస్టర్ ఇ.కె. గారి మాటను బాటగా చేసుకుని జీవితాన్ని ధన్యం చేసుకున్న పుణ్యజీవి మాస్టర్ కె.ఎస్. శాస్త్రి గారు. మాస్టర్ ఇ.కె. గారి ద్వారా Dr. హనిమన్ హోమియో వైద్య విధానాన్ని అందిపుచ్చుకొని అతని జీవితాన్ని అంకితం చేసుకున్న ధన్యజీవి. సేవ, భక్తి, ప్రేమ మూడు పేటలను ఒకే బాటగా చేసుకొని, గురువు అప్పజెప్పిన వైద్యాలయాన్ని "దేవాలయం"గా మలచినవారు మా నాన్నగారు.

ఒక ఆదర్శ గృహస్తునిగా, తన కుటుంబ సభ్యులను సంస్కారవంతులుగా, సామాజిక సేవకులుగా, ఆధ్యాత్మిక జిజ్ఞాసువులుగా తీర్చిదిద్దిన మహోన్నత ప్రేమమూర్తికి మా హృదయపూర్వక నివాళి.

కొడుకులు - కోడళ్ళు: కొంపెల్ల శ్రీనివాస్ - లక్ష్మి సరస్వతి
కొంపెల్ల వెంకటేశ్వర ప్రసాద్ - రమణికుమారి
అల్లుడు - కూతురు: దర్భా భీమ శంకర్‌రావు - వెంకట సరోజ రత్నం
మనవలు, మనవరాళ్ళు, మునిమనుమలు

అందాల బృందావనం

రూ. 11 కోట్లతో అల్లూరి సీతారామరాజు పార్కు ముస్తాబు

ఫౌంటెయిన్..

గాజువాక (పెదగంట్యాడ), న్యూస్‌టుడే: అందాలు కనువిందు చేసేలా ఆధునిక ఉద్యానవనం గాజువాక సిగలో మణిహారంగా నిలవబోతోంది. రూ.11 కోట్లతో గాజువాక 76వ వార్డు హౌసింగ్‌బోర్డుకాలనీలో ఈ బృందావనం నూతన సొబగులు దిద్దుకుంది. త్వరలోనే ప్రారంభించడానికి మహావిశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ) అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఏమున్నాయంటే..: ★ పార్కులో 280 మీటర్ల పొడవైన 8 వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారు. ★ 900 మీటర్ల స్కేటింగ్ రింక్, టెన్నిస్ లాన్, వాటర్ ఫౌంటెయిన్, పిల్లల క్రీడా పరికరాలు, ఓపెన్ జిమ్, క్రికెట్ ప్లేగ్రౌండు, ల్యాండ్ స్కేప్ గార్డెనింగ్, పార్కింగ్, అవుట్‌సైడ్ ఫుట్‌పాత్‌లు, ఇంటర్ లాకింగ్ టైల్స్, ట్రాక్ చుట్టూ 147 విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారు.

★ ముఖద్వార మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగరంలోని శివాజీపార్కు తరహాలో 'అల్లూరి సీతారామరాజు పార్కు' పేరుతో ఉద్యానవనాన్ని తీర్చిదిద్దుతున్నారు. రాత్రివేళ రంగురంగుల విద్యుత్తు దీపాలు శోభాయమానంగా నిలుస్తున్నాయి. కేటాయించిన రూ. 11 కోట్లలో రూ. 6 కోట్లు సివిల్ పనులు, సుందరీకరణకు, మరో రూ.5కోట్లు విద్యుద్దీకరణ, నీటి వసతికి వెచ్చిస్తున్నారు.

★ ఓపెన్ ఆడిటోరియం, క్యాంటీన్, పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి తెచ్చారు. ఫౌంటెయిన్ మధ్యలో 'అల్లూరి' విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

పార్కు మొత్తం విస్తీర్ణం: 4.79 ఎకరాలు

చిన్నారుల ఆట ప్రదేశం

నగరంలో మరో పర్యాటక అద్భుతం

'వర్చువల్ రియాల్టీ ఎరీనా' ఏర్పాటుకు ప్రణాళిక


వర్చువల్ ఎరీనా నమూనా

ఈనాడు, విశాఖపట్నం: వర్చువల్ గేమ్స్ కోసం విశాఖలో ప్రత్యేకంగా ఒక పార్కును అభివృద్ధి చేయనున్నారు. విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్య (పీపీపీ) విధానంలో రుషికొండలో 2.82 ఎకరాల్లో రూ.90 కోట్ల అంచనాతో నిర్మించాలనేది ప్రణాళిక. వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనా, 3 స్టార్ హోటల్ నిర్మించేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. అందులో వర్చువల్ ఎక్స్‌పీరియన్స్, 360 డిగ్రీల ఇమ్మర్సివ్ థియేటర్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూం, లేజర్ షోలు, వర్చువల్ టైం ట్రావెల్, వీఆర్ గేమింగ్ జోన్ , డ్రైవ్ ఇన్ ఫుడ్ జోన్ వంటివి ఉంటాయి. అలాగే కేఫ్‌లు, ఫుడ్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ప్రణాళికపై కసరత్తు చేస్తున్నట్లు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇలా అలరిస్తారు...

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

మోసం కేసులో తండ్రీకొడుకు అరెస్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసిన తండ్రీకొడుకును ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. గురువారం సీఐ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... అక్కయ్యపాలేనికి చెందిన కె.రమ్యరాజు గతంలో పాతనగరంలో నివాసం ఉండేవారు. అదే ప్రాంతానికి చెందిన ఎస్.ప్రేమసాగర్, ఆయన తండ్రి శివ (విశాంత్ర రైల్వే ఉద్యోగి) కలిసి రమ్యరాజుకు మాయమాటలు చెప్పి, దఫదఫాలుగా రూ.2 కోట్ల వరకు వసూలు చేశారు. అంతేకాకుండా బాధితురాలికి చెందిన 75 తులాల బంగారు ఆభరణాలు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా.. డబ్బులు, ఆభరణాలు తిరిగి ఇవ్వకపోవడంతో మోసాన్ని గుర్తించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను అరెస్టు చేశారు.

నేడు సీఈఓ వివేక్‌యాదవ్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వివేక్‌యాదవ్ శుక్రవారం విశాఖ రానున్నారు. 6న ఓటరు జాబితాలకు సంబంధించిన అంశాలపై విశాఖ కలెక్టరేట్‌లో ఈఆర్వో, ఏఈఆర్వోలతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. 7న అల్లూరి జిల్లాకు వెళ్లి, అక్కడ అధికారులతో జరిగే సమావేశంలో పాల్గొని, 8న తిరుగు పయనమవుతారు.

యాదవ భవనానికి భూ కేటాయింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : యాదవ భవన నిర్మాణానికి ముడసర్లోవలో 50 సెంట్ల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ సంఖ్య 475ను విడుదల చేసింది. గతంలో ఎండాడలో కేటాయించిన భూమిని రద్దు చేసి, ముడసర్లోవ సర్వే సంఖ్యలు 20/13, 20/4, 20/15లో 50 సెంట్లు కేటాయించారు. ఆ స్థలంలో విశాఖ జిల్లా యాదవ సామాజిక వర్గం కోసం సామాజిక భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఆయా సర్వే సంఖ్యల్లో ఎకరం భూమి విలువ రూ.24.20 కోట్లు ఉందని, ఆ ప్రకారం రూ.12.10 కోట్ల విలువైన భూమిని యాదవ భవనానికి కేటాయించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇసుకకొండపై 'పౌర్ణమి' పూజలు

అలంకరణలో స్వామి వారు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం ఇసుకకొండపై కొలువైన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో మార్గశిర పౌర్ణమి సందర్భంగా గురువారం తెల్లవారుజాము 2 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 4 గంటల నుంచి ధ్వజస్తంభం ప్రదక్షిణలు, కుంకుమార్చనలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈఓ రాజగోపాల్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

ఆరిలోవ, న్యూస్‌టుడే : ఆరిలోవ హెల్త్‌సిటీలోని నారాయణ మెడ్‌సిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి, బాధితుడు కోలుకోవడంతో డిశ్చార్జి చేశామని గ్యాస్ట్రో శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ టి.నారాయణరావు తెలిపారు. ఆ వివరాలు.. బాధితుడు సోమనాథ్(59) తీవ్రమైన అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చేరారు. ఆయనకు వైద్య పరీక్షలు చేసి.. ఇన్వేసివ్ అంపల్లరీ, ప్యాంక్రియాటిక్ నెక్రోసిస్ ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. వెంటనే మెరుగైన వైద్యసేవలు అందించడంతో, బాధితుడు కోలుకున్నారు. శస్త్రచికిత్సలో వైద్యులు టి.ఆదిత్య, డి.విజయకుమార్‌రావు భాగస్వాములయ్యారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our NAD KOTHA, ROAD BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT CC	50	60,000	30,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT P	50	4,000	2,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr.S.Srinivasa Rao, for further details.
Mobile No. 8008313115 Landline: 0891-2572015 , 2572735

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తున్న.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్లు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన... అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణ పత్రం (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్స్, అబ్డామినల్ గార్డ్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్ల లోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీస్, రత్నమాల రెసిడెన్సీ, డోర్ నెం.45-40-42, 3వ అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా, అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్, విశాఖపట్నం-530016.
వివరాలకు: 9618775577
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబరులో సంప్రదించొచ్చు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner | TV Partner | Organised by

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్‌నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.
డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ఏయూలో 'ప్రకృతి ఆధారిత' మేళా

ప్రదర్శనలో 300 స్టాళ్ల ఏర్పాటు

రిబ్బన్ కత్తిరించి మేళా ప్రారంభిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో గురువారం గో ఆధారిత, ప్రకృతి ఆధారిత పంటల ఉత్పత్తుల మేళా ఏర్పాటు చేశారు. దీన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఇందులో సుమారు 300 స్టాళ్లు ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల రైతులు తాము పండించిన పంటల ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించారు. వివిధ రకాల రాగులు, కొర్రలు, మాడుగుల హల్వా, పండ్లతో తయారు చేసిన కేరళ హల్వా, వివిధ రకాల చామంతి మొక్కలు, సేంద్రియ ఎరువులతో తయారు చేసిన బెల్లం, తినుబండారాలు తదితర వాటిని అందుబాటులో ఉంచారు. గ్రామీణ ప్రాంతాల్లోని గానుగ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ మేళా ఈనెల 7వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, గ్రీన్ క్లైమేట్ టీం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జేవీ రత్నం, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన శాఖలు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వైజాగ్ టెర్రస్ గార్డెన్ బృందాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి కుండల్లో ప్రదర్శనగా ఉంచిన దేశవాళీ విత్తనాలు

స్టాల్స్‌ను తిలకించేందుకు వచ్చిన సందర్శకులు

విత్తన ప్రదర్శనను చూస్తున్న విద్యార్థులు

త్వరితగతిన అభివృద్ధి పనులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమావేశమై, పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సాధారణ పనులతో పాటు, మెకానికల్, నీటి సరఫరా విభాగాలకు చెందిన పనులు నెమ్మదిగా సాగుతున్నాయని... వెంటనే గుత్తేదారులతో మాట్లాడాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రధాన ఇంజినీర్ సత్యనారాయణరాజు, ఏడీసీ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్, చిత్రంలో అధికారులు

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ✆ ✆ 9396 999 669

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

REAL ESTATE

GENERAL

భోగాపురంలో ఇండిపెండెంట్ హౌస్ 48లక్షలు. ఓపెన్ ప్లాటు గజం 9వేలు, 12వేలు, 14వేలు. ప్రతి ప్లాట్‌పై 5గ్రా గోల్డ్ కాయిన్. ✆ 9701598389.

LAND FOR SALE

SEETHAMMADHARA

484 sq.yd, prime location corner land, no broker direct contact Phone: 9441887237

GENERAL

VIZAG The city of destiny
THE NEXT GLOBAL INVESTMENT HUB!
Software Hub @ Vizag
Google AI Hub
Data Center
TAKE ADVANTAGE OF OPPORTUNITY
PRIME LAND FOR SALE
8 ACRES LAND @ LANKELAPALEM, VISAKHAPATNAM
Opp. Homibaba Tata Cancer Hospital for Commercial / Residential Use Abutting National Highway
12.80 ACRES LAND @ KANITHI, Near. Sardar Nest Gated Community, Visakhapatnam
Contact : 96662 94443
E-mail: csvppl@gmail.com

PLOT FOR SALE

BHOGAPURAM

353 చ॥గ॥ ఉడా అప్రూవ్ ప్లాట్ పోలిపల్లి గ్రామం (భోగాపురం) NH-16కు ఆనుకొని ఉన్నది. అమ్మకంనకు కలదు. Ph: 9491734616, 9849334616.

MADHURAWADA

మధురవాడ రెవిన్యూ లేఅవుట్‌దరి వైశాఖి గేటెడ్ కమ్యూనిటీ ప్రక్కన IT హిల్స్‌కి దగ్గరలో ఉడా ప్లాట్ సౌత్ ఫేసింగ్ 200గ॥ (30x60) కలదు. 9646482888.

GENERAL

ప్రాపర్టీబజార్ ఇయర్‌ఎండింగ్ సేల్స్ కాకినాడ. 1 to 10L డిస్కౌంట్. గేటెడ్ కమ్యూనిటీ APSPవద్ద అపార్ట్‌మెంట్స్ & అచ్చంపేట. ADBరోడ్డు కుడా లేఅవుట్‌ప్లాట్స్, 80%లోన్. ✆ 9247612222.

JOBS

Wanted (1) Accounts Manager (M)- having knowledge in Tally. (2) Data Entry (M) for Tally. E-mail Resume to: info@premcoals.in

Marketing Executives 30K, Telecallers 15K, Digital (GMP, Web, Social Media seo) 20K. Contact: 9381756318, 9948011609

Wanted Business Managers (M/F), Telecallers (M/F), Customer Adviser age below 35 yrs. Walk in 2nd Floor, RK Vijaya Lakshmi Nilayam, Visalakshinagar Main Rd. ✆ 7993187448.

Computer Data Operator (M/F) with min1 Year exp in Excel. Job at MVP Sector-1, Visakhapatnam. Email: giri.fomra@gmail.com ✆ 93902 07565, 99482 05000.

Receptionist, Telecallers, Nursing & Marketing Staff, Helpers, Cooks Wanted for AJA Home Care : 91004 28173.

JOB OPPORTUNITY
A Fast Growing ORG. 2 Decades Completed No:1 Position AP & TS States new Projects at Vizag Region.wanted the below possitions
❖REGIONAL MANAGERS : M/F - Posts -5
☛Qlf: Retired Regional Managers in any Sector.
☛YEARLY PACKAGE: 25 Lakhs (Salary + Allowances and other benefits)
❖MANAGERS/ MANAGER TRAINEES: M/F- Posts-25
☛Qlf: Working/ Retd/ Would be retired State and Central in any Department.
☛YEARLY PACKAGE: 10 to 15 Lakhs (Salary + Incentive Negotiable)
Note: Interviews at Corporate Office. INTERVIEWS ON: 5th & 6th -Dec-25 *Appoint Immediately.
GORLE RAMA RAO- GM Doctors Colony, VSP
✆ 9553529529 9133366051

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు
NIFS-PM PALEM, VIZAG
✆ 88855 14355 92997 52543

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్‌కి కుక్స్ (వంటవారు) సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యాని/ పలావ్ చేసేవారు, వెయిటర్స్, హెల్పర్స్ కావలెను. ఫోన్: 9440346269

వాంటెడ్ ఆఫీస్ అసిస్టెంట్ (M) జీ॥ 15వేలు, 2 వీలర్ ఉండాలి. ★ **రిసెప్షనిస్ట్ F** & No పార్కింగ్ బోర్డ్స్ పెట్టుటకు బాయ్స్ కావలెను. ✆ 8978726685.

మీ ఇంటి దగ్గరలో PRO జాబ్. లెస్ వర్క్, లెస్ టైమ్. ఈజీ వర్క్. నో టార్గెట్. గుడ్ కమీషన్. అందరూ అర్హులే. నో ఎక్స్‌పీరియన్స్. ✆ 9490972901.

శర్వాణి స్వీట్స్ వైజాగ్‌లో పనిచేయుటకు * సెక్యూరిటీ గార్డ్స్ మరియు * హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. జీతం: 12000/- మరియు భోజన సదుపాయం కలదు. ✆ 9948557714, 8185880340.

విశాఖపట్నం R.T.C డిపోనందు అసిస్టెంట్ మెకానిక్‌గా పనిచేయుటకు ఐటిఐచదివిన అభ్యర్థులు కావలెను. జీతం:11500/- P.F. E.S.I కలదు. Ph:9848078290.

డొమెస్టిక్ కార్గో కొరియర్ సర్వీసెస్‌లలో వర్క్ చేయుటకు కస్టమర్ సర్వీసెస్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 23000 టు 29000 వ:18-35 ✆: 77309 58410.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, All (డిగ్రీ, B.Tech, Dip. & ITI) కావలెను. Sal: 18-25K, Age: 35లోపు, స్పాట్ జాయిన్ ✆ 7995439539.

ఆయా కావలెను: స్కూల్లో పని చేయుటకు 45సం॥లోపు ఆడమనిషి కావలెను: N.T. స్కూలు, అక్కయ్యపాలెం, వైజాగ్-16. ✆ 9398709459, 9959094720.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

ఫైనాన్స్‌రంగంలో అనుభవంగల వైజాగ్‌లో పనిచేయుటకు బ్రాంచ్‌మేనేజర్ &అనకాపల్లి, గాజువాక, చోడవరం నర్సీపట్నం ఏరియాలలో పని చేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్‌స్టాఫ్ కంప్యూటర్ నాలెడ్జ్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్ + TA రాఘవ ఆటో ఫైనాన్సియర్స్, దొండపర్తి 7680880513, 9100902198, 9100980842.

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటి 9 గం॥. ✆ 8309564664/ 9603216460.

హైస్కూల్ టీచర్లు మరియు పార్ట్ టైమ్ ట్యూటర్స్, DTP ఆపరేటర్, డ్రైవర్ కావలెను. (శ్రీహరిపురం, వైజాగ్). ✆ 9059062990, 7396999968.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

FACULTY/ TEACHERS

స్కూల్ టీచర్స్ & హెల్పింగ్ టీచర్స్ 20 నుండి 45 సం॥లవారు అర్జెంటుగా సంప్ర. జీతం 15-25 వేలు వరకు గాజువాక/ కూర్మన్నపాలెం. ✆ 8096767935.

MEDICAL

ఫార్మసిస్ట్ (M/F) కావలెను. 2-3 సం॥లు అనుభవం ఉండవలెను. జీతం: 18వేలు. సంప్ర॥ Medplus, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా. ✆ 9959991783.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex - Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

సెక్యూరిటీ గార్డులు కావలెను. గాజువాక, అనకాపల్లి, గోపాలపట్నం ఏరియాల్లో 30 రోజులు పనిచేయుటకు రోజుకి రూ॥ 500/-. వయస్సు: 20-50 సం॥ ✆ 9963157250 / 9381533726.

సెక్యూరిటీగార్డులు కావలెను RTC కాంప్లెక్స్, జగదాంబ ఏరియాలో 30రోజులు పనిచేయుటకు. రోజుకి రూ॥ 500/-. వయస్సు: 20-50 సం॥. సంప్ర: 9603216460, 6301352727.

వైజాగ్ సిటీ పరిసర ప్రాంతాల్లో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీగార్డ్స్, సేల్స్‌గర్ల్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్ & ఆఫీస్ స్టాఫ్. జీతం: 18 వేలు, 36 వేలు, రూమ్, భోజనం కలదు. 6300071128.

విశాఖపోర్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M) కావలెను. డ్యూ: 12 గం॥. జీ: 25,000/-, వ॥ 45 సం॥లోపు 10th పాస్ & ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీలో అనుభవం ఉన్న సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 7396869911, 9959925735.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శుభకరం.. సిరులతల్లి దర్శనం..!

మార్గశిరం రెండో గురువారం పూజలకు పోటెత్తిన భక్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మొదలైన దర్శనాలు గురువారం రాత్రి వరకు కొనసాగాయి. ఆలయ సంప్రదాయ ప్రకారం బుధవారం అర్ధరాత్రి 12.01 గంటలకు నిర్వహించిన విశేష పంచామృతాభిషేకంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు, ఈఓ కె.శోభారాణి, ఆలయ ఈఈ సీహెచ్‌వీ.రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆయా పూజాధికాలు రెండున్నర గంటల సేపు సాగాయి. ఆ తర్వాత సాధారణ భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచే కాకుండా శ్రీకాకుళం, విజయనగరం, తదితర జిల్లాల నుంచి భారీగా భక్తులు వచ్చారు. క్యూలైన్లు పాతనగరంలోని కొత్తరోడ్డు కూడలి వరకు ఉండడంతో భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ప్రత్యేక దర్శన టికెట్లు తీసుకున్నవారికి రెండు గంటల సమయం పడితే, ఉచిత దర్శనాలకు అయిదారు గంటల సమయం పట్టింది. సుమారు 35 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని, 6 వేల మందికి అన్నప్రసాదం అందజేశామని ఆలయ అధికారులు తెలిపారు. హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భార్య శారద గురువారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. సీపీ శంఖబ్రతబాగ్చీ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అమ్మవారికి కలువపువ్వుల నివేదన

హారతి ఇస్తున్న ఎమ్మెల్యే గంటా సతీమణి శారద.. చిత్రంలో మంత్రి అనిత

పోలీసుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణకు శ్రమించే పోలీసులు, వారి కుటుంబీకుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం నగర కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, పోలీసులకు ఆరోగ్య బీమా పత్రాలు అందజేశారు. అనంతరం 24 *7 ఆరోగ్య సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. సీపీ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ... 2,576 పోలీసు కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా, మొదటి సంవత్సరం ప్రీమియం మొత్తం రూ.46.97 లక్షలను పోలీస్ ఫండ్ ద్వారా చెల్లించామన్నారు. ప్రతి పోలీస్ కుటుంబానికి రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీపీలు మణికంఠ, మేరీ ప్రశాంతి, డీసీపీ లతామాధురి తదితరులు పాల్గొన్నారు.

బీమాపత్రం అందిస్తున్న హోంమంత్రి అనిత, చిత్రంలో సీపీ శంఖబ్రతబాగ్చీ, తదితరులు

మింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్న దృశ్యం

'పీటీఎం'కు ఏర్పాట్లు పూర్తి

విశాలాక్షినగర్, అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జిల్లాలోని పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించే 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్- పీటీఎం'కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. 453 ప్రాథమిక పాఠశాలలు, 86 ఉన్నత పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు. కలెక్టర్‌తో పాటు ఆయన పలు పాఠశాలల్ని సందర్శిస్తామని డీఈఓ స్పష్టం చేశారు.

లారీ డ్రైవర్‌కు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : నిర్లక్ష్యంగా లారీ నడిపి, ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్‌కు ఏడాది పాటు కఠిన కారాగార శిక్షతో పాటు, రూ.8వేలు జరిమానా విధిస్తూ ప్రధాన మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్‌కుమార్ తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల అదనంగా జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి ఆదేశించారు. గురువారం న్యాయస్థానం సీనియర్ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలపల్లి ఆదినారాయణ తెలిపిన వివరాలివి. మధ్యప్రదేశ్‌కు చెందిన లారీ డ్రైవర్ రామకృష్ణ శుక్లా (26) 2022 ఫిబ్రవరిలో సరకు లోడుతో విశాఖ వచ్చి, పాత డెయిరీ ఫారం సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న కె.నాగరాజు, వెనుక కూర్చున్న ఎస్.జయలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు నాగరాజు భార్య ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	118
లైవ్	147	138
డ్రెస్డ్	213	246
స్కిన్‌లెస్	243	256

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 ఆంధ్ర కింగ్ తాలూకా
స్క్రీన్-2 - రాజు వెడ్స్ రాంబాయి

దివ్యాంగులకు బహుమతులు అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పరవాడ భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తి

రెండేళ్ల గిరిజన బాలికకు శస్త్రచికిత్స

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడిన రెండేళ్ల గిరిజన చిన్నారికి శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యులు శస్త్రచికిత్స చేసి ఆ చిన్నారికి కంటి చూపు ప్రసాదించారు. ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాలివీ.. చింతపల్లి సమీప తాజంగి గ్రామానికి చెందిన రెండేళ్ల వయసు గల చిన్నారి ఆడుకుంటుండగా కింద పడిపోవడంతో కంటికి తీవ్ర గాయమైంది. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వెంటనే శస్త్రచికిత్స చేయాలని సూచించడంతో నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్య నిపుణులు నవీన్ పర్యవేక్షణలో డాక్టర్లు శస్త్ర చికిత్స చేసి చూపు ప్రసాదించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కేజీబీవీ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - డి.నాగేశ్వరరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి

?: సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరం వ్యాపార దుకాణాల ముందు నిలిచిపోతోంది. - జి.మంగునాయుడు, సబ్బవరం, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: ప్రహ్లాదపురం మారుతీనగర్ వీధిలో పాడైపోయిన చేతిపంపు అడుగుభాగం మార్గమధ్యలో ఉండిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - రాము, మారుతీనగర్, ✓: బోరు అడుగుభాగాన్ని పూర్తిగా తొలగించి సమస్య పరిష్కరిస్తాం. - రాజశేఖర్, మంచినీటి విభాగం ఏఈ

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సబ్‌స్టేషన్ సమీప ఊటగెడ్డ వంతెన రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - సన్యాసిరావు, పరవాడ ✓: త్వరలో మరమ్మతులు చేయిస్తాం. - లలిత, ఆర్‌అండ్‌బీ ఏఈ

ఇంటర్‌లో శతశాతం ఉత్తీర్ణతకు సంకల్ప్..

పరవాడ, న్యూస్‌టుడే

ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని 'సంకల్ప్' అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం 50 రోజులు ఉంటుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం సమకూర్చినందున విద్యార్థుల ఇబ్బందులు తీరాయి.

ఇస్లాంపేట కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23న ప్రారంభం కానున్నాయి. సంకల్ప్ కార్యక్రమం నవంబరు 24 నుంచి మొదలైంది. ఇది ఫిబ్రవరి 20వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ మేరకు కళాశాలల్లో ఉదయం 9.10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు బోధిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. అర్ధ సంవత్సర పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించారు. ఎ కేటగిరీ విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు. బి, సి గ్రేడు విద్యార్థులకు ఇంటర్ బోర్డు అందించిన స్టడీ మెటీరియల్‌లోని ముఖ్యమైన ప్రశ్నలు చెప్పడం, చదివించడం, చూడకుండా రాయించడం చేస్తున్నారు. ఈనెల 15 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 21 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టడీ అవర్స్ నిర్వహించి నూరు శాతం ఫలితాల సాధనకు కృషి చేస్తారు. ఇదే సమయంలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడంతో పాటు వారిని చదివించడానికి కేర్ టేకర్లను నియమించారు. విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై రోజుకొక పీరియడ్ కేటాయించి బోధిస్తున్నారు. ఇందుకు అవసరమైన విద్యా సామగ్రిని ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు సమకూర్చింది.

నియోజకవర్గంలోని కళాశాలలు	విద్యార్థుల వివరాలు
పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల:	763
రాంపురం ప్లస్2 కళాశాల:	12
పరవాడ ప్ర.జూ.క.:	300
పరవాడ ప్లస్-2 బాలికల కళాశాల:	48
ఇస్లాంపేట ప్ర.జూ.క:	82
తానాం గురుకుల బాలికల కళాశాల:	300
సబ్బవరం ప్ర.జూ.క.:	590
సబ్బవరం కేజీబీవీ కళాశాల:	74
మొత్తం	2169



■ నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా బోధిస్తున్నాం. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సందేహాలను నివృత్తి చేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాం. అందులో భాగంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆ మేరకు సమష్టిగా ముందడుగు వేస్తూ వారంతా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నాం.
– వివేకానందరావు, ప్రిన్సిపల్, ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఘంటసాలకు నివాళి

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని ప్రహ్లాదపురం ప్రాంతానికి చెందిన 'మోహన మురళీ నాద నీరాజనం' బృందం గురువారం సంగీత విభావరి నిర్వహించారు. పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం సమీప సంపత్ వినాయక ఆశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో బృందం అధ్యక్షుడు రమణమూర్తి అధ్యక్షతన 15మంది ప్రొఫెషనల్ గాయకులు ఘంటసాల గీతాలను ఆలపించారు. గాయకులు ఓలేటి భాస్కర రామకృష్ణ, టీఎస్ మూర్తి, కె.కె.రాఘవకుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పరవాడలోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితర నాయకులు ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఘంటసాల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అతిథులను ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.జగదీశ్వరరావు తదితరులు సత్కరించారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు పైలా సన్యాసిరాజు, స్థానిక కూటమి నాయకులు అప్పలనాయుడు, పైలా జగన్నాథరావు, పంచకర్ల ప్రసాద్, కన్నూరు వెంకటరమణ, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు తదితరులు

కౌశలం పరీక్షకు అవరోధం

పెందుర్తి, న్యూస్‌టుడే: యువతకు వర్క్‌ఫ్రం హోమ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కౌశలం పరీక్షలకు సర్వర్ అడ్డంకులు తప్పడం లేదు. ఈ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభం కాగా పెందుర్తి గ్రామీణ మండలంలో రెండు రోజులు సర్వర్ అనుసంధానం కాలేదు. దాంతో సంబంధిత అభ్యర్థులు రీషెడ్యూల్ చేసుకున్నారు. గురువారం కూడా సర్వర్ మొరాయింపు కొనసాగింది. జుత్తాడ గ్రామ సచివాలయం పరిధిలో ఉదయం ఒక అభ్యర్థి విజయవంతంగా పరీక్ష ముగించారు. మిగిలిన ఎనిమిది గ్రామ సచివాలయాల్లో సర్వర్ సమస్యలు కొనసాగుతున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి సక్రమంగా పరీక్షలు జరిగేలా చూడాలని అభ్యర్థులు కోరుతున్నారు.

స్పందనకు వందనం

ఎట్టకేలకు విద్యుత్తు పనులు

పొర్లుపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే: 95వ వార్డు పరిధి పొర్లుపాలెంలో విద్యుత్తు స్తంభాలు వేసి తదుపరి పనులు చేపట్టలేదు. ఈ సమస్యపై 'స్తంభాలు వేసి వదిలేశారు' శీర్షికన ఈ నెల 4న తేదీన 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్పందించారు. సిబ్బందితో అక్కడ వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరి చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిడిమాంబకు జేజేలు

వెన్నెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో గురువారం శ్రీమరిడిమాంబ అమ్మవారి నెలపండగ ఘనంగా నిర్వహించారు. భక్తులు పసుపు, కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, సీఐ మల్లికార్జునరావు, స్థానిక నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్న సమారాధనలో 3వేల మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బుర్రకథ ఆకట్టుకుంది.

భక్తుల పూజలందుకున్న అమ్మవారు

అన్నసమారాధన ప్రారంభిస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కనకదుర్గమ్మకు నీరాజనం

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారు గురువారం శ్రీగంధం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు జగన్మాతను చందనంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధిలో పౌర్ణమి పూజలు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో కొలువైన శ్రీరమా సత్యనారాయణ స్వామి సన్నిధిలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు, ఆరాధన, సహస్రనామార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మల్లికార్జునస్వామి ఆలయంలో భ్రమరాంబికాదేవి అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భ్రమరాంబికాదేవి

ఫార్మాసిటీ సమావేశం వాయిదా

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మా కాలుష్యం బెడద, నిర్వాసితులకు ఉపాధి తదితర సమస్యలపై ఈనెల 6వ తేదీన ఫార్మా కంపెనీల యాజమాన్య ప్రతినిధులతో జరగాల్సిన సమావేశం.. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ అందుబాటులో లేని కారణంగా వాయిదా పడిందని కూటమి నాయకులు తెలిపారు. మళ్లీ ఎప్పుడు చేపడతామన్న విషయం త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

ఘనంగా గ్రీన్ ఉత్సవ్

పెందుర్తి, న్యూస్‌టుడే: చిన్నారులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో పెందుర్తి అదిత్యనగర్‌లోని యూనిక్ పాఠశాలలో గురువారం గ్రీన్ ఉత్సవ్ నిర్వహించారు. ప్రిన్సిపల్ కోనేటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చిన్నారులను ఆకుపచ్చ రంగుతో విచిత్ర వేషధారణ చేయించారు. ఆకుపచ్చ రంగుకు పర్యావరణంతో ఉన్న సంబంధాన్ని వివరించారు. బాలలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ విశాలాక్షి, చిన్నారుల తల్లులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విచిత్ర వేషధారణ బాలలతో ఉపాధ్యాయులు

ఫార్మా సంస్థల్లో భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలి

కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని సంస్థల్లో భద్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. ఫ్యూజ్‌కైండ్ ఫార్మా కంపెనీని గురువారం సందర్శించిన సందర్భంగా సంస్థలో అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, తదితర వాటి గురించి ఎస్పీ తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) అనుసరించాలన్నారు. డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐ మల్లికార్జునరావు, కంపెనీ ప్రతినిధులు హనీ రిజ్విన్, గౌరవ్‌సింగ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి వీసీలో మండల అధికారులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెందుర్తి మండల అధికారులు పాల్గొన్నారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, సీడీపీవో నీలవేణి, ఎంఈవో సువర్ణ, వ్యవసాయాధికారి చంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమాన్ని మండలంలోని అధికారులు, నాయకులు వీక్షించారు.

మెగా పీటీఎంకు సిద్ధం

పెందుర్తి జూనియర్ కళాశాలను ముస్తాబు చేస్తున్న విద్యార్థులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాలయాల్లో ప్రభుత్వం శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎం-3 (పేరెంట్ టీచర్ మీటింగ్) సమావేశానికి విద్యాలయాలు ముస్తాబయ్యాయి. నియోజకవర్గంలోని పెందుర్తి, పరవాడ, సబ్బవరం, పెదగంట్యాడ మండలాల పరిధిలోని 213 విద్యాలయాల్లో మెగా పీటీఎం నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా విద్యాలయాలను విద్యార్థులు శోభాయమానంగా సిద్ధం చేశారు. విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన పత్రికలను ఇప్పటికే తల్లిదండ్రులకు, అతిథులకు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి విచ్చేసే అతిథులను ఆహ్వానించేందుకు కాగితాలతో రూపొందించిన పుష్పగుచ్ఛాలు ఆకట్టుకుంటున్నాయి.

తయారు చేసిన వర్ణచిత్రాలు, కాగితం పుష్పగుచ్ఛాలను చూపిస్తున్న పీఎంశ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం రావులమ్మపాలెంలో గురువారం బాల్య వివాహాల నిరోధానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సబ్బవరం సీడీపీవో వి.లలితకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇవి చట్టరీత్యా నేరమని చైతన్యపర్చారు. వీటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇలాంటివి ఎదురైనపుడు 1098 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

రౌడీషీటర్‌పై మహిళ ఫిర్యాదు

గాజువాక, న్యూస్‌టుడే : రౌడీషీటర్ పి.కృష్ణ తన ఇంట్లోకి వచ్చి దాడి చేశాడంటూ ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లయ్ ఏఎస్‌ఓ టి.కృష్ణ సతీమణి కృష్ణకుమారి గాజువాక పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. మీ ఆయనను చంపేస్తానని, అడిగిన డబ్బు ఇవ్వాలంటూ దౌర్జన్యానికి దిగి దుర్భాషలాడాడని, తాను ప్రతిఘటించడంతో పారిపోయాడని ఆమె పోలీసులకు వివరించారు. దీనిపై సీఐ పార్థసారథి వివరణ కోరగా.. వాస్తవాలను పరిశీలిస్తున్నామని, విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇటీవల భాజపా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడుగా నియమితులైన గొట్టివాడ సామ్రాట్ కుమార్ గురువారం పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు గండి బాబ్జీ ఆయన్ని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రామునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు నందవరపు అప్పలరాజు, గనిశెట్టి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విచారణకు డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జరుగుతున్న అవినీతిపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని సీఐటీయూ(సిటూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద సిటూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సబ్బవరం న్యూస్‌టుడే: 'మన పల్లెకు మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా గురువారం సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం, టెక్కలిపాలెం పంచాయతీలలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తొలుత అంతకాపల్లిలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తర్వాత సబ్బవరం-వెంకన్నపాలెం రహదారి నుంచి సబ్బవరం-కొత్తవలస వయా గొట్టివాడ, అంతకాపల్లి రావులమ్మపాలెం రహదారిని కలుపుతూ రూ.1.96 కోట్లతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గండి అనూరాధకు మంజూరైన రూ.47వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చొక్కాకుల వెంకటరమణ, మిడతాడ మహలక్ష్మినాయుడు, రొంగలి దేముడు తదితరులతో పాటు తహసీల్దారు బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వినతులు స్వీకరించారు.

రావులమ్మపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

వేపగుంట, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులంతా బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఆ వివరాలిలా.. పారపూడి వెంకటేశ్వరరావు సివిల్ ఇంజినీరింగు పనులు చేయిస్తుంటారు. ఉపాధ్యాయినిగా పని చేస్తున్న భార్య, కుమారుడితో కలిసి వేపగుంట సమీప వరలక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్నారు. సమీప బంధువు మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా బుధవారం సాయంత్రం ఇంటికి తాళాలు వేసుకుని కిలోమీటరు దూరంలో ఉన్న కృష్ణరాయపురం వెళ్లారు. రాత్రంతా అక్కడే ఉండి మర్నాడు దహన సంస్కారాలు జరిగాక గురువారం మధ్యాహ్నం తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో తూర్పు ద్వారం తెరిచి ఉండడంతో లోపలకు వెళ్లి చూడగా సామాన్లన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువాలోని బంగారం, వెండి, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్‌టీం వేలిముద్రలు సేకరించింది. ఈ ఘటనలో సుమారు 22 తులాల బంగారం, 400 గ్రాముల వెండి, రూ.15వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు పేర్కొన్నారు.

ప్రజలకు చేరువగా.. పంచాయతీరాజ్ సేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో తీసుకొచ్చిన నూతన సంస్కరణల ఆధారంగా పంచాయతీరాజ్ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. పాతనగరం సూర్యాబాగ్ జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఓ (డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించి జిల్లా అధికారులతో మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... నూతన కార్యాలయాల ఏర్పాటుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు.

చిట్టి చేతులు.. పెద్ద సాయం

హెల్ప్ ఏజ్ ఇండియా ట్రస్టుకు రూ.1.10 లక్షల విరాళం

పెందుర్తి, న్యూస్‌టుడే: వృద్ధులకు సేవ చేస్తున్న హెల్ప్ ఏజ్ ఇండియా ట్రస్టుకు చిన్నారులంతా కలిసి భారీ విరాళాన్ని సమకూర్చారు. పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు రూ.1,10,700 మొత్తాన్ని విరాళాలుగా సేకరించి ట్రస్ట్ మేనేజర్ లంకపల్లి ప్రమీల్ శ్రీకాంత్‌కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయివేటు పాఠశాలల యాజమాన్య సంఘం చీఫ్ మెంటార్ ఎ.కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, సురేశ్ చేతుల మీదుగా బాలలకు విరాళం ధ్రువపత్రాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కరస్పాండెంట్ కేఎస్ఎన్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అక్షిత్ వర్మ, వైష్ణవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో అతిథులు, ఉపాధ్యాయులు

స్వచ్ఛంద సేవకులు.. సామాజిక హితులు

పెందుర్తి, న్యూస్‌టుడే

సమాజంలో తోటి వారికి ఏదైనా ఆపద సంభవిస్తే మేమున్నామంటూ ముందుకు రావడానికి ఎంతో గొప్ప హృదయం కావాలి. ప్రపంచంలో అలాంటి వారు అతి స్వల్పంగానే ఉంటారు. ఉన్న వారిలో మెరుగైన సేవలు చేస్తూ అందరి మన్ననలు పొందే స్వచ్ఛంద సేవకులను అభినందించకుండా ఉండలేం. అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు యువకులు అందిస్తున్న సేవలను గుర్తు చేసుకుందాం.

సేవే పరమార్థం.. పెందుర్తికి చెందిన దాడి శ్రీను 2016లో సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పారు. ఆపదలో ఉన్న వారికి రక్తం సమకూర్చాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ఈ ట్రస్టు కాలానుగుణంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసింది. కొవిడ్-19 సమయంలో పేదలకు నిత్యావసరాల పంపిణీ, ఆక్సిజన్ సదుపాయం, ఉచిత ఆటో అంబులెన్సు సదుపాయాలు కల్పించారు. 44 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 2500 యూనిట్ల రక్తాన్ని రక్తనిధి కేంద్రాలకు అందించారు. 25 మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ★ దాతల సహకారంతో అంతిమ యాత్ర వాహనాన్ని ప్రారంభించి ఉచిత సేవలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు 151 మృతదేహాలను తరలించారు. ★ అవయవదానంపై సమాజంలో అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు 30 కుటుంబాల్లో చైతన్యం నింపి మృతుల నేత్రాలు దానం చేయించారు. ★ ఇటీవల మోక్ష రథం పేరిట వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీని ద్వారా దూర ప్రాంతాలకు చెందిన మృతదేహాలను ఉచితంగా తరలిస్తున్నారు. అత్యవసర సమయంలో ఉచిత అంబులెన్సుగా వినియోగిస్తున్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న సాయి ట్రస్టు ప్రతినిధులు, రక్తదాతలు

★పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో ప్రతి నెలా 150మందికి పైగా వృద్ధులకు, దివ్యాంగులకు స్వచ్ఛంద క్షవర సేవ నిర్వహిస్తున్నారు. ★ సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు సేవలను ప్రోత్సహిస్తున్న దాతలు, ట్రస్టు సభ్యుల సహకారం మరువలేనిదని ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వివరించారు.

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డుపరిధి లంకెలపాలెం గ్రామానికి చెందిన ఆర్టీసీ, స్టీల్‌ప్లాంటు, డాక్‌యార్డ్ ఉద్యోగులు, వ్యాపారులు తదితరులు కలిసి 20ఏళ్ల క్రితం సహాయం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. వీరంతా స్థానిక జడ్పీహైస్కూల్లో విద్య అభ్యసించి ఉద్యోగాలు పొందారు. వారికి వచ్చే సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు, విద్యార్థులకు సహాయం చేయాలని సుమారు 20మంది ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి అధ్యక్షుడు రౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సేవలందిస్తున్నారు. స్థానిక ఉన్నత పాఠశాలకు రూ.50వేలతో మైక్‌సెట్, సౌండ్‌సిస్టమ్ అందజేశారు. పేదప్రజలకు వస్త్రాలు, విద్యార్థులకు నోటుపుస్తకాలు క్రీడాకారులకు బూట్లు, టీషర్టులు పంపిణీ చేశారు. రూ.48వేలు వెచ్చించి పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు.

మహిళా సంఘాలకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: మహిళా సంఘాలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ కె.శచీదేవి అన్నారు. స్థానిక మండల సమాఖ్య భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రానున్న అయిదేళ్ల భవిష్యత్ ప్రణాళిక తయారీకి సంబంధించి చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నాలుగు రోజుల పాటు జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.వెంకటరమణ, ఏపీడీ ఫైజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శచీదేవి

LOSS OF CERTIFICATE
I, BANGARU RAVI, S/o Bangaru Appala Konda. Residing at Ravada (Village), Paravada (Mandal), Anakapalli District. I have lost my 10th class original marks certificate Roll No: 0510009 while I was travelling on motor cycle from Ravada to Parawada on 26-11-2025 If anybody find, kindly return to the above address or contact Ph: 9490204074

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

★ ప్రపంచ నివాస దినోత్సవం (వరల్డ్ హాబిటాట్ డే)ను ఏటా ఎప్పుడు నిర్వహిస్తారు?
జ: అక్టోబరు నెల మొదటి సోమవారం (2015లో ఈ దినోత్సవాన్ని 'అర్బన్ క్రైసిస్ రెస్పాన్స్' అనే థీమ్‌తో నిర్వహించారు.)

★ 2025 అక్టోబరు 5 నుంచి 12 వరకు 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ)ను ఎక్కడ నిర్వహించారు?
జ: బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ ('ది కామన్వెల్త్-గ్లోబల్ పార్టనర్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొన్న భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహించారు.)

★ భారతదేశం తన గగన్‌యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమంలో భాగంగా ఏ పేరు కలిగిన హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపడానికి సన్నాహాలు చేస్తుంది?
జ: వ్యోమ్‌మిత్ర (ఇస్రో ఆధ్వర్యంలో కేరళలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం ఈ రోబో అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.)

★ 2025 సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 5 వరకు ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2025ను ఎక్కడ నిర్వహించారు? (ఈ పోటీల్లో ఆరు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఏడు కాంస్యాలతో మొత్తం 22 పతకాలతో భారత్ పతకాల పట్టికలో 10వ స్థానంలో నిలిచింది. మొత్తం 44 పతకాలతో (15 + 20 + 9) బ్రెజిల్ అగ్రస్థానంలో నిలిచింది.)
జ: న్యూదిల్లీ

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ తూర్పు గోదావరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 7

☛ రైట్స్ లిమిటెడ్‌లో ఇండివిడ్యువల్ కన్సల్టెంట్ ఖాళీలు
చివరి తేదీ: 2025 డిసెంబరు 8

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

సమర్థ సాగు ప్రణాళికలకు ఆధారాలు!

విశాల భూభాగం, విభిన్న భూస్వరూపాలు, వైవిధ్య శీతోష్ణస్థితి ఉన్న భారతదేశంలో అన్నిరకాల పంటలకు అనువైన పరిస్థితులు ఉన్నాయి. ప్రధాన జీవనాధారమైన వ్యవసాయంలో ప్రాంతీయ వైవిధ్యం ఎక్కువగా కనిపిస్తుంది. సారవంతమైన భూములున్న గంగా, సింధు మైదానాల్లో గోధుమ, వరి, చెరకు తదితర పంటలను పండిస్తే, పీఠభూమి స్వభావం పత్తి, మిరప, పప్పు ధాన్యాలకు అనుకూలంగా ఉంటుంది. కొండవాలు ప్రాంతాల్లో టీ, కాఫీ, రబ్బరు పంటలు సాగు చేస్తారు. హిమాలయాల్లో పండ్ల తోటలు అధికంగా ఉంటాయి. ఎక్కడ ఏ పంటలు పండుతాయో తెలిస్తేనే దేశ వ్యవసాయం తీరుపై స్థూల అవగాహన ఏర్పడుతుంది. ఇందుకోసమే నేల రకం, వాతావరణం మొదలైన అంశాల ఆధారంగా దేశాన్ని వ్యవసాయ ప్రాంతాలుగా విభజించారు. ఈ వర్గీకరణపై పోటీ పరీక్షార్థులకు తగిన పరిజ్ఞానం ఉండాలి.

భారతదేశ వ్యవసాయ ప్రాంతాలు

భారతదేశ వ్యవసాయక ప్రాంతాలను వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలుగా వ్యవహరిస్తారు. శీతోష్ణస్థితి ఆధారంగా ఏర్పాటు చేసిన ఒక యూనిట్‌నే వ్యవసాయ లేదా వ్యావసాయక ప్రాంతం అంటారు. ఇది నిర్దిష్ట శ్రేణిపంటలు, సాగుకు అనుకూలం. దేశంలో వ్యవసాయ ప్రాంతాలను గుర్తించడానికి వర్షపాతం, ఉష్ణోగ్రత, అక్షాంశం, ఎత్తు, మృత్తిక, పంటలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యవసాయ ప్రణాళికల కోసం వివిధ రకాల వ్యవసాయ ప్రాంతాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. వ్యవసాయ శీతోష్ణస్థితి పరిస్థితులు ప్రధానంగా నేలలు, వర్షపాతం, ఉష్ణోగ్రత, నీటిలభ్యతలను సూచిస్తాయి. 329 మిలియన్ హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణం ఉన్న భారత్‌లో పెద్దసంఖ్యలో సంక్లిష్ట వ్యవసాయ శీతోష్ణస్థితులు ఉన్నాయి. డాక్టర్ చెన్‌హన్ సెంగ్ అనే శాస్త్రవేత్త దేశాన్ని 16 వ్యవసాయ ప్రాంతాలుగా గుర్తించారు. కె.విలియం ఈస్టర్ అనే శాస్త్రవేత్త వ్యవసాయ ప్రణాళిక, నియంత్రణల కోసం వివిధ పద్ధతులను అవలంబించారు.

15 మండలాలు: విస్తృత వ్యవసాయ లక్ష్యాలు, భవిష్యత్తు వ్యూహాలను దృష్టిలో ఉంచుకుని నీటిపారుదల, ఖనిజ వనరుల ఆధారంగా దేశాన్ని 15 విస్తృత వ్యవసాయ మండలాలుగా, 72 ఉప మండలాలుగా ప్రణాళికా సంఘం విభజించింది. 14 ప్రాంతాలు ప్రధాన భూభాగంలో ఉండగా, మిగిలిన ఒక ప్రాంతం బంగాళాఖాతం, అరేబియా మహాసముద్ర దీవుల్లో ఉంది.



1 పశ్చిమ హిమాలయ ప్రాంతం
ఈ ప్రాంతంలో వేసవి ఉష్ణోగ్రత సగటున 5°-30°C వరకు, శీతాకాలంలో – 4°C వర్షపాతం 75-100 సెం.మీ.లు. ఉంటుంది. జమ్ము- కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఆపిల్, పీచ్, బెరి లాంటి సమశీతోష్ణ పండ్లు ప్రసిద్ధి. ఇక్కడి కొండవాలుల్లో వరి, మొక్కజొన్న, కూరగాయలు పండిస్తారు.

2 తూర్పు హిమాలయాలు
దేశ తూర్పు భూభాగంలోని పశ్చిమ బెంగాల్, సిక్కిం, డార్జిలింగ్ కొండ ప్రాంతాలు, అస్సాం కొండలు, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర మేఘాలయ ఈ ప్రాంతంలో ఉన్నాయి. వార్షిక వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. 30°-10°Cవరకు ఉష్ణోగ్రత. తక్కువ సారవంతమైన ఎరుపు, గోధుమ రంగులో నేల ఉంటుంది. వరి, మొక్క జొన్న, పండ్లతోటలతో పాటు తేయాకు పండిస్తారు.

3 దిగువ గంగా మైదానం
100 - 200 సెం.మీ. వర్షపాతం, ఉష్ణోగ్రత 12°-30°C. వాతావరణం తేమగా ఉంటుంది. బిహార్ తూర్పుప్రాంతం, పశ్చిమ బెంగాల్, అస్సాంలో బ్రహ్మపుత్ర లోయ ఈ ప్రాంతంలోకి వస్తాయి. వరి, జనపనార సాగుకు అనుకూలం. గోధుమ ఇక్కడి శీతాకాల పంట.

4 మధ్య గంగా - మైదానం
ఉత్తరప్రదేశ్ తూర్పు భాగం, బిహార్ ప్రాంతం, గంగానది నిక్షిప్త సారవంతమైన నేల. వార్షిక వర్షపాతం 100-150 సెం.మీ., ఉష్ణోగ్రత 10°-40°C వరకు ఉండి వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. ప్రధాన ఖరీఫ్ పంటలు వరి, మొక్కజొన్న, మినుములు. రబీ పంటలు గోధుమ, పప్పుధాన్యాలు, బార్లీ, బఠానీ, ఆవాలు.

5 ఎగువ గంగా మైదానం
గంగా, యమునా దోబ్, లక్నవు డివిజన్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని రోహిల్ ఖండ్, ఉత్తరాఖండ్‌లోని ఇతర ప్రాంతాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఉష్ణోగ్రత 10°-40°C, ఈ ప్రాంతం ఉప-తేమతో కూడిన ఖండాంతర వాతావరణంతో ఉంటుంది. గోధుమ, వరి, చెరకు, మినుములు, పప్పుధాన్యాలు ప్రధాన పంటలు.

6 ట్రాన్స్ - గంగా మైదానం
ఇది పంజాబ్, హరియాణా, దిల్లీ, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లో విస్తరించింది. ఉష్ణోగ్రత 10° - 40°C ఉంటుంది. వార్షిక వర్షపాతం 75 - 100 సెం.మీ. చలి, ఎండ ఎక్కువ. ప్రధాన పంటలు గోధుమ, వరి, చెరకు, మొక్కజొన్న, పత్తి, పప్పుధాన్యాలు.

7 తూర్పు పీఠభూములు, కొండలు
చోటానాగ్‌పూర్ పీఠభూమి, రాజ్‌మహల్ కొండలు, ఛత్తీస్‌గఢ్ మైదానాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడి నేలలు లేటరైట్, ఒండ్రు మట్టితో ఎరుపు, పసుపు రంగులో ఉంటాయి. వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ.; ఉష్ణోగ్రత 10° - 40°C. వర్షాధార వ్యవసాయం ఎక్కువ. వరి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, రాగి, ప్రధాన పంటలు.

8 మధ్య పీఠభూములు, కొండలు
వీటిలో తూర్పు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని అంచుల ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ పాక్షిక-శుష్క పరిస్థితులు ఉంటాయి. వార్షిక వర్షపాతం 50-100సెం.మీ. ఉష్ణోగ్రత 10°-40°C. ఎరుపు, పసుపు, నలుపు రంగులో నేలలు ఉంటాయి. ఎక్కువగా గోధుమ సాగవుతుంది.

9 పశ్చిమ పీఠ భూమి, కొండలు
ఇది మాల్వా పీఠభూమి దక్షిణ ప్రాంతం, మహారాష్ట్రలోని దక్కన్ పీఠభూమి ప్రాంతం. ఇక్కడ రేగర్ (నల్ల) నేలలు ఉంటాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం25 - 75 సెం.మీ. జొన్న, పత్తి, చెరకు, వరి పండుతాయి.

10 దక్కన్ పీఠ భూమి, కొండలు
ఈ ప్రాంతంలో దక్షిణ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు ఉన్నాయి. పాక్షిక శుష్క వాతావరణం ఉంటుంది. వార్షిక వర్షపాతం 50 - 100 సెం.మీ. ఉష్ణోగ్రత 13° - 40°C వరకు ఉంటుంది. ఇక్కడ సిరిధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, కాఫీ, టీ, యాలకులు పండుతాయి.

11 తూర్పు తీరమైదానాలు, కొండలు
వార్షిక వర్షపాతం 75-150 సెం.మీ. ఉష్ణోగ్రత 20°-30°C. ప్రధానంగా వరి, జనుము, పొగాకు పండుతాయి. ఈ ప్రాంతంలో గోదావరి, కృష్ణా, కావేరి నదుల నిక్షేపణ ద్వారా డెల్టా ఏర్పడుతుంది.

12 పశ్చిమ తీరమైదానం, కనుమలు
ఇది తపతి నది నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ తీర ప్రాంతాల్లో ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ. కన్నా ఎక్కువ. ఉష్ణోగ్రత 18° - 32°C. వరి, కొబ్బరి, నూనె గింజలు, చెరకు, మినుములు, పప్పులు, పత్తి పండుతాయి.

13 గుజరాత్ మైదానాలు, కొండలు
ఇక్కడ కథియవార్ మైదానాలు, కొండలు, మహీ నది, సబర్మతి నదులు ఉంటాయి. పాక్షిక - శుష్క ప్రాంతం, సగటు వార్షిక వర్షపాతం 50-100 సెం.మీ., ఉష్ణోగ్రత 15° - 42°C. వరి, పత్తి, వేరుశనగ, మినుములు, నూనె గింజలు ప్రధాన పంటలు.

14 పశ్చిమ పొడి ప్రాంతం
ఆరావళి పర్వతాల పశ్చిమాన ఉంటే రాజస్థాన్ పశ్చిమ ప్రాంతం ఇందులో ప్రధాన భాగం. ఇది శుష్క ప్రాంతం. వార్షిక వర్షపాతం 25 సెం.మీ. శీతాకాలం 5°C కంటే తక్కువగా, వేసవి కాలం 40°C కన్నా ఎక్కువగా వేడి ఉంటుంది.

15 ద్వీప ప్రాంతం
అండమాన్ - నికోబార్ (బంగాళాఖాతం), లక్షదీవులు (అరేబియన్ సముద్రం) ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడ భూమధ్య రేఖా శీతోష్ణ స్థితి ఉంటుంది. సగటు వర్షపాతం 200 సెం.మీ., సగటు ఉష్ణోగ్రత 30°C. తీరం వెంట ఇసుక నేలలు, దిగువ వాలులో బంకమట్టి ఉంటాయి. వరి ప్రధాన పంట.

రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

SENIOR INTER Mathematics - IIA — Complex Numbers

1. If $x + iy = \frac{1}{1 + \cos\theta + i\sin\theta}$ then show that $4x^2 = 1$.



Sol: Given $x + iy = \frac{1}{1 + \cos\theta + i\sin\theta}$

$$= \frac{1}{1 + \cos\theta + i\sin\theta} \times \frac{1 + \cos\theta - i\sin\theta}{1 + \cos\theta - i\sin\theta}$$

$$\therefore x + iy = \frac{1 + \cos\theta}{2(1 + \cos\theta)} + i\left(\frac{-\sin\theta}{2(1 + \cos\theta)}\right)$$

4 Marks

Real point $x = \frac{1 + \cos\theta}{2(1 + \cos\theta)} = \frac{1}{2} \Rightarrow 2x = 1 \Rightarrow 4x^2 = 1$

2. If $x + iy = \frac{3}{2 + \cos\theta + i\sin\theta}$ then show that $x^2 + y^2 = 4x - 3$.

Sol: Given $x + iy = \frac{3}{2 + \cos\theta + i\sin\theta} \times \frac{2 + \cos\theta - i\sin\theta}{2 + \cos\theta - i\sin\theta}$

$$\therefore x + iy = \frac{6 + 3\cos\theta}{5 + 4\cos\theta} + i\left(\frac{-3\sin\theta}{5 + 4\cos\theta}\right)$$

$$L.H.S = x^2 + y^2 = \frac{(6 + 3\cos\theta)^2 + 9\sin^2\theta}{(5 + 4\cos\theta)^2}$$

$$= \frac{9(5 + 4\cos\theta)}{(5 + 4\cos\theta)^2} = \frac{9}{5 + 4\cos\theta}$$

Final Exams-2026 IMPORTANT Q & A

$$R.H.S = 4x - 3 = 4\left(\frac{6 + 3\cos\theta}{5 + 4\cos\theta}\right) - 3$$

$$= \frac{9}{5 + 4\cos\theta} \quad \therefore L.H.S = R.H.S$$

3. If $(x - iy)^{1/3} = a - ib$ then show that $\frac{x}{a} + \frac{y}{b} = 4(a^2 - b^2)$.

Sol: Given $(x - iy)^{\frac{1}{3}} = a - ib \Rightarrow x - iy = (a - ib)^3$

$$\therefore x - iy = (a^3 - 3ab^2) - i(3a^2b - b^3)$$

$$\therefore \frac{x}{a} + \frac{y}{b} = \frac{a(a^2 - 3b^2)}{a} + \frac{b(3a^2 - b^2)}{b}$$

$$= 4a^2 - 4b^2 = 4(a^2 - b^2).$$

For more Imp Q & A

Practice Questions

4 Marks

1. If $u + iv = \frac{2 + i}{z + 3}$ and $z = x + iy$ then find u, v.
2. Show that the points in the argand diagram represented by the complex number $2 + 2i$, $-2 - 2i$ and $-2\sqrt{3} + 2\sqrt{3}i$ are the vertical of an equilateral triangle.

Writer: B.Eswar Rao

క్రికెటర్ కరుణకుమారికి ఘన సత్కారం

కరుణకుమారికి జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అంధ మహిళల టీ-20 ప్రపంచకప్ క్రికెట్ పోటీల్లో రాణించి, భారత్‌కు కప్ తీసుకురావడంలో కరుణకుమారి పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అన్నారు. సాగర్‌నగర్ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కరుణకుమారిని గురువారం సాయంత్రం జడ్పీ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, కరుణకుమారికి రూ.లక్ష చెక్కు అందించి, సత్కరించారు. బాలిక తల్లిదండ్రులను, కోచ్‌ను అభినందించారు. అలాగే క్రికెట్ ఫర్ ది బ్లైండ్ ఏపీ అధ్యక్షులు శరత్ మరో రూ.లక్ష చెక్కును అందించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె.కవిత, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ శీతల్, అంధ పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

★ కరుణకుమారి భారత జట్టుకు ఎంపికైన సందర్భంలోనూ కలెక్టర్ చేతుల మీదుగా రూ.50 వేల నగదు, రెండు క్రికెట్ కిట్లను అందించి, ప్రోత్సహించారు.

మహిళల భద్రతే ప్రభుత్వ లక్ష్యం

విధి నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారిని సత్కరిస్తున్న హోంమంత్రి అనిత, చిత్రంలో సీపీ శంఖబ్రత బాగ్చీ, ఏయూ వీసీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: మహిళల భద్రతే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. దేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా విశాఖపట్నం (ఎన్ఏఆర్ఐ-2025) గుర్తింపు పొందిన సందర్భంగా గురువారం విశాఖ బీచ్ రోడ్‌లో నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఏయూ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శక్తి బృందాలు, శక్తి యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించడం వల్ల సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో విశాఖ నగరానికి పేరు, ప్రఖ్యాతులు తీసుకువచ్చిన నగర పోలీసులను ఆమె అభినందించారు. తక్కువ సమయంలో నేరస్థులకు శిక్ష పడేలా చేసిన అధికారులను సత్కరించారు. నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ, ఇతర పోలీసు అధికారులు, ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ పాల్గొన్నారు.

కళ్లతో అభినయించి.. నృత్యంతో అలరించి..

మురళీనగర్, న్యూస్‌టుడే: కేరళ సంప్రదాయ కళలను ప్రోత్సహించే దిశగా మురళీనగర్ జాతీయ రహదారి సమీపంలోని కేరళ కళా సమితి ఆడిటోరియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన కథాకళి నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది.

మహాభారతం, రామాయణాలను నృత్య రూపంలో ప్రదర్శించారని కళా సమితి అధ్యక్ష, కార్యదర్శులు జార్జి థామస్, కె.హరిదాసు పేర్కొన్నారు. కళాకారులు హావభావాలు, కళ్లతో, చేతి సంజ్ఞలతో అభినయించి ప్రేక్షకులను మెప్పించారు

అమరవీరులకు ఘన నివాళి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నావికా దినోత్సవం పురస్కరించుకొని బీచ్‌రోడ్డు విక్టరీ ఎట్ సీ వద్ద గురువారం ఉదయం అమవీరుల స్థూపం వద్ద పలువురు అధికారులు నివాళులర్పించారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, వైస్ అడ్మిరల్, తూర్పు నావికాదళ ప్రధాన అధికారి సంజయ్ భల్లా పాల్గొన్నారు. అనంతరం నావికాదళ సిబ్బంది సైనిక లాంఛనాలతో పరేడ్ నిర్వహించారు. నేవీ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బ్యాండు వాయించారు.

నివాళులర్పిస్తున్న నేవీ సిబ్బంది

సంకల్పించే.. సేవకు కదిలే..!

నేడు 'అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినం'

కార్పొరేషన్, వన్‌టౌన్, న్యూస్‌టుడే:

'మానవ సేవే.. మాధవ సేవ' అన్న భావనతో నగరంలో పలు స్వచ్ఛంద సంస్థలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. సంస్థ సభ్యులు సొంత నిధులతో పాటు దాతల సాయంతో ఆదపలో ఉన్న వారికి చేయూత ఇస్తున్నారు. సేవలతో పాటు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు.

బాలల చదువుపై దృష్టి

హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ సభ్యులు మురికివాడల్లో పిల్లల చదువుకు వీలుగా పుస్తకాలు, పెన్నులు అందజేస్తూ, చదువు ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1991లో సంస్థను ఏర్పాటు చేసినప్పటి నుంచీ నిర్విరామంగా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వ్యవస్థాపకుడు టీవీడీ దాస్ తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో మొక్కలు నాటి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఏటా గిరిజన ప్రాంతాల్లో దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. తరచూ అభాగ్యులకు ఆహారం అందిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు, ఎయిడ్స్ నివారణ చర్యలతో పాటు, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

మురికివాడల బాలలు, మహిళలతో హిమ హ్యూమానిటేరియన్ సంస్థ ప్రతినిధులు

కష్టాల్లో తోడుగా..

పేద కుటుంబానికి సాయం అందిస్తున్న శ్రీదేవి

శ్రీదేవి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు శ్రీదేవి చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకుని, జీవితంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ఆ అనుభవంతోనే ఇబ్బందుల్లో ఉన్న ప్రజల్ని ఆదుకోవాలని సంకల్పించారు. సంస్థ ద్వారా ఇప్పటి వరకు సుమారు 1500 కుటుంబాలకు చేయూత ఇచ్చి, బాధితుల్ని వివిధ కష్టాల నుంచి గట్టెక్కించారు. అయిదుగురు వితంతువులకు అవసరమైన గృహాలు నిర్మించి ఇచ్చారు. పలువురు మహిళలు స్వయం ఉపాధిలో రాణించేలా ఆర్థిక చేయూత అందించారు. వృద్ధులు, ఎవరూ లేని అనాథలకు ప్రతి నెలా రూ.2 వేలు నుంచి రూ.3 వేలు వరకు అందిస్తూ... అండగా ఉంటున్నారు.

అన్నింటా అండగా...

నిరాశ్రయులను చేరదీస్తూ, బాధితులకు అండగా ఉంటూ, క్షతగాత్రులను ఆదుకుంటూ... ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) విశాఖ జిల్లా యూనిట్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. సేవలకు గుర్తుగా ఇప్పటికే రాష్ట్రస్థాయిలో పలు పురస్కారాలు అందాయని సంస్థ ఛైర్మన్ సి.బాలసతీష్ తెలిపారు.

★ కలెక్టరేట్ సమీపంలోని ఐఆర్‌సీఎస్ భవనంలో ఉన్న రక్తనిధి కేంద్రం ద్వారా ఏటా వేల మంది బాధితులకు రక్తం అందిస్తున్నారు. తరచూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ, రక్తం సేకరిస్తున్నారు. ఆధునిక వైద్య పరికరాలతో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రానికి 2023లో ఎన్ఏబీహెచ్ (నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఆఫ్ హాస్పటల్స్) గుర్తింపు దక్కింది.

★ తలసీమియాతో బాధ పడుతున్న 250 మంది చిన్నారుల్లో ఒక్కొక్కరికీ ప్రతి నెలా రూ.3 వేల విలువ చేసే ఔషధాలు అందిస్తూ, రక్తపరీక్షలు ఉచితంగా చేయిస్తున్నారు

★ ఆరిలోవలో, పాతపోస్టాఫీసు సమీపంలో రోజూ స్థానిక పేదలకు ఉచితంగా వైద్యం చేస్తున్నారు. జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ సంస్థలు అనుబంధంగా పని చేస్తున్నాయి.

★ ప్రజారోగ్యంతో పాటు, పారిశుద్ధ్యం, ఎయిడ్స్ నియంత్రణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వృద్ధాశ్రమంతో పాటు నిరాశ్రయులకు పెదవాల్తేరు, మహారాణిపేట ప్రాంతాల్లో నైట్ షెల్టర్లు కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న ఐఆర్‌సీఎస్ వాలంటీర్లు

కొనసాగుతున్న వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : అఖిల భారత అంతర్ రైల్వే వెయిట్ లిఫ్టింగ్ పోటీలు రెండో రోజు గురువారం రైల్వే స్టేడియంలో ఉత్సాహంగా సాగాయి. దేశంలోని పలు రైల్వే డివిజన్ల నుంచి వచ్చిన క్రీడాకారులు వివిధ కేటగిరీల్లో బరువులు ఎత్తి సత్తా చాటారు. పురుషుల 65 కిలోల విభాగంలో ఎం.రాజా ప్రథమ, ఎస్.సౌరభ్ ద్వితీయ, ఎ.రుద్రేష్ తృతీయ స్థానాల్లో నిలిచారు. 71 కిలోల విభాగంలో టి.మాధవన్ ప్రథమ, అనిరుధ్ ద్వితీయ, మంజునాథ్ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. మహిళల 69 కిలోల విభాగంలో రాఖీ హెల్డర్, భావన, కౌషిక వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

విజేతలుగా నిలిచిన క్రీడాకారిణులు

నేటి నుంచి రోలర్ స్కేటింగ్ పోటీలు

సాధన చేస్తున్న క్రీడాకారులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలో వుడాపార్కు, శివాజీపార్కు స్కేటింగ్ రింకల వద్ద శుక్రవారం నుంచి జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు జరుగుతాయి. 29 రాష్ట్రాల నుంచి సుమారు 3,500 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. వారంతా మొత్తం 11 విభాగాల్లో పోటీ పడనున్నారు. గురువారం పలు రాష్ట్రాల క్రీడాకారులు నగరానికి చేరుకున్నారు.

గీతం వైద్య విద్యార్థులు 450 కుటుంబాల దత్తత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థులకు ప్రజారోగ్యం పట్ల బాధ్యత, అవగాహన పెంచడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఆదేశాల మేరకు గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) వైద్య కళాశాలలో 'ఎంబీబీఎస్-2025' బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఎండాడ పంచాయతీ మాజీ సర్పంచి, పోలమాంబ ఆలయ ట్రస్ట్ ధర్మకర్త చెన్నా దాసు, వల్లూరి రమేష్ తదితర పెద్దల సమక్షంలో రుషికొండ ప్రాంతాల్లోని 450 కుటుంబాలను 150 మంది వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్నారు. వీరికి మూడు సంవత్సరాల పాటు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడేలా వైద్య సేవలు అందిస్తామని జిమ్సర్ సామాజిక వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.శ్రీవిద్య, ఆపరేషన్స్ విభాగాధిపతి డాక్టర్ కార్తిక్ తెలిపారు.

వైద్య చీటీలు అందజేస్తున్న డాక్టర్ కార్తిక్ తదితరులు

కోస్టు గార్డు అపహరణ కేసులో నలుగురి అరెస్టు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వ్యక్తి అపహరణ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు గ్రామీణ సీఐ బి.లక్ష్మణరావు తెలిపారు. కేసు వివరాలను ఆయన స్థానిక స్టేషన్‌లో వెల్లడించారు. విశాఖలో కోస్టుగార్డుగా ఉద్యోగం చేస్తున్న మహేష్‌కుమార్ యాదవ్ గత నెల 23న తన స్నేహితుడిని కలవడానికి విజయనగరం వచ్చారు. రామనారాయణం వెళ్లేదారిలో కొందరు వ్యక్తులు వచ్చి ఆయనను కారులోకి బలవంతంగా ఎక్కించి తీసుకెళ్లారు. దాడికి పాల్పడి, ఒంటిపై ఉన్న బంగారం, రూ.10 వేలు నగదు దోచుకున్నారు. మరుసటి రోజు ఖాళీ పేపరుపై సంతకాలు చేయించుకుని, రూ.20 లక్షలు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారు. అనంతరం విశాఖలో విడిచిపెట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విజయనగరం గ్రామీణ పోలీసులు అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బృందాలుగా ఏర్పడి.. : ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తున్నారు. కిడ్నాప్‌కు కారణమైన నగరానికి చెందిన కిలపర్తి నాగంనాయుడు, కొన్న రామకృష్ణ, విశాఖకు చెందిన బుడ్డ పరమేష్, నేలతేటి చిరంజీవిలను బుధవారం మధ్యాహ్నం చెల్లూరు బైపాస్ రోడ్డు వద్ద ఓ లేఅవుట్‌లో పట్టుకుని, అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు చెప్పారు. నిందితుల నుంచి మూడు కార్లు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసులో మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

కేసు వివరాలను వెల్లడిస్తున్న రూరల్ సీఐ బి.లక్ష్మణరావు

(c) eenadu

భీమిలి

సినిమాలు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్- **రివాల్వర్ రీటా**
రాములమ్మ- **జనతా బార్**
తాతా- **రాజు వెడ్స్ రాంబాయి**
సప్తగిరి- **ఆంధ్ర కింగ్ తాలుకా**

నేడు మండల పరిషత్తు సమావేశం

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండల పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నర్సింహారావు తెలిపారు. ఎంపీపీ వాసురాజు అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాదేశికాల ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీల సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేస్తున్న నాగవంశీల కార్పొరేషన్ నూతన కార్యవర్గం

ఆనందపురం, న్యూస్‌టుడే: విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపీ కేశినేని నాని సమక్షంలో రాష్ట్ర నాగవంశీల కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల పదవీ ప్రమాణ స్వీకారం గురువారం అట్టహాసంగా జరిగింది. దీనిలో భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం బోని మాజీ సర్పంచి సూరాల సత్యవరప్రసాదరావు డైరెక్టర్‌గా ప్రమాణం చేశారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విశాఖ జిల్లా సెక్రటరీ లీగల్‌సెల్ అథారిటీ అండ్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు అన్నారు. గురువారం ద్వారకానగర్ బా-బాపు భవన్‌లో బా-బాపు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయపరమైన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అంతర్వేది, ప్రధాన కార్యదర్శి వై.రమణి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వరం.. పీఎం మాతృవందన

మధురవాడ, న్యూస్‌టుడే: 'ప్రధానమంత్రి మాతృవందన యోజన' పథకం గర్భిణులకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది. అర్హులైన గర్భిణులు తమ వివరాలను స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకుంటే ఈ పథకం అందుతుంది. దీని ద్వారా మొదటి ప్రసవానికి రూ.5 వేలు. రెండో ప్రసవానికి రూ.6 వేలు అందిస్తారు. గర్భిణులకు విడతల వారీగా ఆర్థిక సాయం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణ కోసం పౌష్టికాహార వస్తువులు సైతం పంపిణీ చేస్తున్నారు. అలాగే ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను అంగన్‌వాడీ కార్యకర్తలు తీసుకుంటారు. గర్భిణులకు పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తారు.

వారికే బాధ్యతల అప్పగింత..: పీఎం మాతృవందన యోజనకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపు, ఎంపిక ప్రక్రియను గతంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించేది. తాజాగా ఈ బాధ్యతలను ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలకు ప్రభుత్వం అప్పగించింది. గత లబ్ధిదారుల నమోదు, అర్హులైన వారిని గుర్తించే బాధ్యతను వారే చూస్తున్నారు.

గర్భిణులకు సీమంతాలు చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మధురవాడ సెక్టార్ పరిధిలో..:
మధురవాడ సెక్టార్ పరిధిలోని 23 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం 216 మంది మొదటి కాన్పు గర్భిణులు ఉన్నట్లు గుర్తించి ప్రధాన మంత్రి మాతృ వందన యోజనకు నివేదిక అందించారు. రెండో కాన్పుకు 151 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

నిబంధనలు ఇలా..:
★ మొదటి కాన్పు గర్భిణిగా నమోదైతే 5 నెలల్లోపు వారికి రూ.2 వేలు, అన్ని రకాల టీకాలు వేసుకుంటూ సరైన పరీక్షలు చేయించుకుంటే 9 నెలల్లోపు మరో దఫా కింద రూ.2 వేలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైతే రూ. వేయి అందిస్తారు.
★ రెండో కాన్పులో ఆడబిడ్డ జన్మిస్తే మూడున్నర నెలల తర్వాత రూ.6 వేలు బాలింత ఖాతాలో జమ చేస్తారు.

ఎంపిక చేసిన వారికి గుర్తింపు..: గర్భిణులకు 18 ఏళ్లు నిండితేనే మాతృ వందన పథకం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు అర్హులవుతారని మధురవాడ సెక్టార్ పర్యవేక్షకురాలు లక్ష్మి తెలిపారు. అర్హులు బ్యాంకు ఖాతాలు తీసుకుని ఆధార్, ఫోన్ నంబర్లు అనుసంధానం చేసుకోవాలన్నారు. స్థానిక రేషన్ కార్డులో, పోషణ్ ఖాతాలో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఉపన్యాసం ఇచ్చి.. బహుమతులు సాధించి

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఏఓ, ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్ తదితరులు

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

మధురవాడ, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ (ఏఐ)తో సాంకేతిక పరంగా భవిష్యత్తులో పెను మార్పులు రానున్నాయని మధురవాడ (దుర్గానగర్) నారాయణ జూనియర్ కళాశాల (డే క్యాంపస్) ఏఓ గిరిజాకుమార్‌నాయుడు, ప్రిన్సిపల్ ఎం.రాజేష్, ఉపప్రిన్సిపల్ జయరామ్ తెలిపారు. గురువారం కళాశాలలో 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ముచినేతాహిరారిదాఅలీ (ప్రథమ), ఎ.సింహాచలం (ద్వితీయ), సయ్యద్‌వాజిత్‌అలీ (తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల ఏఓ, ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

గోతులు.. పడుతున్నాయ్ వాహనాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే పద్మనాభం కూడలి వద్ద రోడ్డు మధ్యలో గోతులు ఏర్పడటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. మహారాజుపేట వైపు తిరిగే మలుపు వద్ద ఈ దుస్థితి ఏర్పడింది. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన గ్రావెల్‌ను పద్మనాభం సమీపంలోని క్వారీ నుంచి కొంత కాలంగా తరలిస్తున్నారు. 50 టన్నుల సామర్థ్యం గల భారీ లారీలు రోజుకు సుమారు 200 ట్రిప్పులు తిరుగుతున్నాయి. దీంతో రోడ్డు పూర్తిగా శిథిలమైంది. ద్విచక్రవాహనదారులు, కార్లు, ఆటోలు వంటి వాహనాలు గోతులో పడి అదుపు తప్పుతున్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పశు వైద్య సేవలు వినియోగించుకోవాలి

రైతులకు పశు పోషకాహార మిక్చర్ ప్యాకెట్లు అందిస్తున్న కార్పొరేటర్ అప్పారావు, వైద్యాధికారులు

మధురవాడ, న్యూస్‌టుడే: పశుసంవర్థక శాఖ అందించే ఉచిత వైద్య సేవలను రైతులు వినియోగించుకుని పశువుల పెంపకంతో పాల దిగుబడి సాధించి ఆర్థికంగా లాభ పడాలని 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు పరిధి తిమ్మాపురంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్థక శాఖ సౌజన్యంతో గురువారం ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం నిర్వహించారు. వైద్యులు డి.శంకరరావు, డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి ఉపసంచాలకులు డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు.. రైతులకు పశువుల పెంపకంపై పలు సూచనలు చేశారు. నట్టల నివారణ మందులు, టీకాలను క్రమపద్ధతిలో వేయించాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్‌తో కలిసి పశువుల పోషకాహారానికి సంబంధించిన 'మినరల్ మిక్చర్ ప్యాకెట్ల'ను రైతులకు ఉచితంగా అందజేశారు. నట్టల నివారణ మందులు, ఇంజెక్షన్లను పంపిణీ చేశారు. సుమారు 20 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షుడు చెట్టిపిల్లి సన్యాసిరావు, నాయకులు బి.దొరబాబు, ఎస్.మంగాదేవి, డి.పరమేశ్వరరావు, వైద్యులు కె.మహేష్‌కుమార్, వీఏఎస్, వీడీ (పద్మనాభం) డాక్టర్ ఎల్.నారాయణ, ఎంఏవీసీ డాక్టర్ ఆర్.అనుపమ తదితరులు పాల్గొన్నారు.

కరుణకుమారికి ఘన స్వాగతం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భారత అంధ మహిళల టీ-20 ప్రపంచకప్ సాధించడంలో కీలక పాత్ర వహించిన పాంగి కరుణ కుమారికి గురువారం సాగర్‌నగర్ ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ డి.విజయ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఇక్కడ పదో తరగతి చదువుతున్న కరుణకుమారి నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 27 బంతుల్లో 42 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత జట్టును విజయపథాన నడిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు సభ్యులను ప్రధాని మోదీ, ఏపీ క్రీడాకారులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. అలాగే ఆమె ప్రతిభను చాటి చెప్పేలా పాఠశాలలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు.

కరుణకుమారిని సత్కరించిన ప్రిన్సిపల్ విజయ తదితరులు

నేడు పాఠశాలల్లో 'మెగా పీటీఎం'

కొమ్మాది, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధానంగా అత్యధిక విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలతో పాటు జిల్లాలో ఉన్న 595 ప్రభుత్వ పాఠశాలల్లో 70,031 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించనున్నారు. వీటితో పాటు 793 ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు, 177 జూనియర్ కళాశాలల్లోనూ సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఆయా యాజమాన్యాలు తల్లిదండ్రులు, దాతలు, పూర్వవిద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆహ్వానపత్రికను పాఠశాల యాజమాన్యం అందించింది.

ఎమ్మెల్యే గంటాకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న చంద్రంపాలెం పాఠశాల యాజమాన్యం

అయ్యప్ప శరణం.. పులకించిన భక్తజనం

అంబలం పూజ చేస్తున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి, తదితరులు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస అవంతి కళాశాల ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో గురువారం సాయంత్రం మార్మోగింది. కళాశాల ఆవరణలో జరిగిన భారీ అంబలం పూజ వేడుకైంది. అయ్యప్ప మాలను ధరించిన మాజీమంత్రి, అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకకు దాదాపు మూడు వేలమంది స్వాములు, భవానీ, తదితర మాలలు ధరించిన వారు తరలివచ్చి అయ్యప్ప శరణాలతో పులకించారు. శబరిమలై నుంచి విచ్చేసిన ప్రవీణ్ నంబూద్రి పూజా కార్యక్రమాన్ని జరిపించారు. తులసీదాస్ బృందం భజన గీతాలు ఆలపించారు. అనంతరం అన్నదానం జరిగింది. పలువురు ఆధ్యాత్మికవేత్తలు, గురుస్వాములు పాల్గొన్నారు.

భవానీల కలశజ్యోతి మహోత్సవం

చిప్పాడ (తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ సుత్తమ్మ తల్లి పీఠం ఆధ్వర్యంలో భవానీల కలశజ్యోతి మహోత్సవం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. మహిళలు, భవానీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగింపుగా వెళ్లారు. దీంతో చిప్పాడ పంచాయతీలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. భక్తిగీతాలు, భజనలు, కోలాటాలతో సందడి నెలకొంది. కార్యక్రమంలో గురుభవానీ బోర ఎల్లమ్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిప్పాడలో భవానీల కలశాల ప్రదర్శన

అగ్నిగుండం తొక్కిన మాలధారులు

భవానీ దీక్ష తీసుకున్న భక్తుడు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం గ్రామదేవత దుర్గా అమ్మవారి ఆలయ అభివృద్ధి ఆధ్వర్యంలో శివాలయం ఆవరణలో భవానీ మాల దీక్షల కోసం అగ్నిగుండం ప్రవేశం, గుండంలో నడిచే కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భవానీ మాలధారులు అగ్నిగుండాన్ని తొక్కారు. కార్యక్రమంలో అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తజయంతి

దత్తాత్రేయుడికి పూజ నిర్వహిస్తున్న భక్తులు

ఆనందపురం, న్యూస్‌టుడే: గుడిలోవ విజ్ఞాన విహార ఆవాస విద్యాలయంలోని శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో గురువారం వైభవంగా శ్రీదత్తజయంతి నిర్వహించారు. ఈ మేరకు సామూహిక శ్రీదత్త వ్రతాలు, రుద్రాభిషేకం, యజ్ఞం, హోమం చేపట్టారు. విశాఖపట్నం శంకరమఠం వేదపాఠశాల కృష్ణ యజుర్వేద పండితుడు కందుకూరి సుబ్రహ్మణ్య శర్మ భక్తులకు అనుగ్రహ భాసనం చేశారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త ఏయూ విశ్రాంత అధ్యాపకురాలు చిలుకూరి శాంతమ్మ, సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ జీఎస్ఎన్.రాజు, విజ్ఞాన విహార కమిటీ ఛైర్మన్ పీవీ.నారాయణరావు, సభ్యులు గాడు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. ★ కుసులవాడ పంచాయతీ పరిధిలోని ఇచ్చాపురం గిరిజన గ్రామంలో గుడిలోవ విజ్ఞాన విహార సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదత్తజయంతి నిర్వహించారు.

సీసీ కాలువల నిర్మాణానికి భూమిపూజ

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం మండలంలో 11 పంచాయతీల పరిధిలోని అంగన్‌వాడీ భవనాల మరమ్మతుల కోసం మండల పరిషత్ నిధులు రూ.13 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపీపీ కె.రాంబాబు పేర్కొన్నారు. పద్మనాభం గ్రామంలోని ఎస్టీ కాలనీలో సీసీ కాలువల నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. సీసీ కాలువ నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలు కేటాయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కె.లక్ష్మి, స్థానిక నాయకులు టి.పద్దు, కె.ఎర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాదిలో గురువారం విజ్ఞాన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సంస్థ వ్యవస్థాపకులు తంతిలి విజయమోహన్ ఆధ్వర్యంలో వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని, వృద్ధులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయమోహన్ కోరారు. సంస్థ సేవకులు పణి, ఉప్పరయ్య తదితరులు పాల్గొన్నారు.

306 మద్యం సీసాల స్వాధీనం

స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలోని గండిగుండం, మామిడిలోవ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను గురువారం ఆనందపురం పోలీసులు పట్టుకున్నారు. ఆ వివరాలిలా.. ఆనందపురం మండలం మామిడిలోవ గ్రామానికి చెందిన జి.[illegible] (42) అక్రమంగా దుకాణం నిర్వహిస్తున్నట్లు గుర్తించి 95 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. గండిగుండం గ్రామానికి చెందిన కె.గంగరాజు (42) అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడ్డాడు. ఆయన నుంచి 211 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

జోన్‌-2 ఇన్‌ఛార్జి జెడ్సీగా అయ్యప్పనాయుడు

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్‌-2 ఇన్‌ఛార్జి జెడ్సీగా వి.అయ్యప్పనాయుడు గురువారం మధురవాడ జోనల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జెడ్సీగా విధులు చేపట్టిన కె.కనకమహాలక్ష్మి పదవీ విరమణ చేయడంతో జోన్‌-1 జెడ్సీ అయ్యప్పనాయుడుని ఇన్‌ఛార్జి జెడ్సీగా బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జోనల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అయ్యప్పనాయుడుని పలు విభాగాల అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి నాగేంద్రకుమార్, ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.రాజారవికుమార్, సూపరింటెండెంట్ అప్పలరాజు, టీపీవో శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పనాయుడుకు స్వాగతం పలుకుతున్న పలు విభాగాల అధికారులు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా రుషికొండలో గురువారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. జీవీపీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, విభాగాధికారి డాక్టర్ జి.లక్ష్మీనారాయణ సమక్షంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే తలెత్తే అనర్థాలను తెలియజేశారు. డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి.వినయ్, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

'కళారంగంలో నిష్ణాతులను ప్రోత్సహిస్తాం'

భీమునిపట్నం, న్యూస్‌టుడే: కళా రంగంలో నిష్ణాతులైన వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని వెల్ఫేర్ కళా వేదిక అధ్యక్షుడు వి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రముఖ గాయకుడు అడిదం సన్యాసిరాజు అయ్యప్ప దీక్షలో శబరిమల కొండ ఎక్కుతున్న సమయంలో గుండెపోటు కారణంగా మృతి చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి, ఎ.ఎస్.ఆర్.ఈవెంట్స్ నిర్వహించిన సభలో నివాళులర్పించారు.

సింహగిరిపై వైభవంగా వృశ్చిక దీపారాధన

సింహాచలం, న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయంలో వృశ్చిక దీపారాధన ఉత్సవం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. అర్చకులు స్వామి, అమ్మవార్లను శోభాయమానంగా అలంకరించి పల్లకిలో అధిష్ఠింపజేశారు. ఆలయ ఆస్థాన మండపంలో భక్తులు దీపారాధనలు చేశారు. దీపజ్యోతుల వెలుగుల నడుమ దేవతామూర్తుల తిరువీధి నిర్వహించారు.

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభం

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో నిర్మించిన డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాన్ని గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ జల్లి సుభద్ర, పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, డీఎల్‌డీవో నిర్మలాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామస్వామినాయుడు హాజరై డిప్యూటీ సీఎం ప్రసంగాన్ని స్క్రీన్‌పై తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ రూ.కోటి నిధులతో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. ఓ ఛాంబర్‌లో డీఎల్‌డీవో కార్యాలయం, మరో గదిలో పీ4 కార్యాలయానికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు డివిజనల్ స్థాయిలో పర్యవేక్షించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి నర్సింహారావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజినీరింగ్ అధికారి జగదీశ్‌బాబు, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టరు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభోత్సవ సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, డీపీవో శ్రీనివాసరావు, తదితరులు

ప్రతిభా అన్వేషణ పోటీల్లో సత్తా

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పైడిరాజు, ఉపాధ్యాయులు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: ఏపీ సైన్స్ సిటీ, ఏపీకోస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల కౌశల్-2025 పేరిట ఆన్‌లైన్‌లో నిర్వహించిన సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల్లో అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో జరిగిన పోస్టర్ డిజైనింగ్ విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని పి.చాందిని ప్రథమ స్థానంలో.. క్విజ్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి వీకేఎస్ హవీశ్, 8వ తరగతి విద్యార్థిని ఎ.కల్యాణి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వివరించారు. వీరంతా రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారన్నారు. వీరిని గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

వార్షికోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం ఈ నెల 21న ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను గురువారం కళాశాలలో ఆవిష్కరించారు. సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలలను ఈ పోటీలకు ఆహ్వానిస్తున్నామని, ఈ నెల 15 నుంచి 20 వరకు ఎంట్రీ లెవల్ పోటీలు జరుగుతాయన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆళ్వార్‌దాస్ టోర్నమెంట్ పేరుతో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్ పోటీలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సాంకేతిక టెక్నికల్ క్యాంపస్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి మధుభట్, అకాడమిక్ డైరెక్టర్ వి.శివరాంప్రసాద్, ఏఓ ఎ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, ఏఓ తదితరులు

సింహగిరిపై ముగిసిన తిరునక్షత్రం పూజలు

నేటి నుంచి ఆర్జిత సేవల పునరుద్ధరణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో అయిదు రోజుల పాటు జరిగిన తిరుమంగైయాళ్వార్ తిరునక్షత్రం పూజలు గురువారం సంప్రదాయబద్ధంగా ముగిశాయి. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ నేతృత్వంలో అర్చకులు దేవేరులు, ఆళ్వారాచార్యులు సమేతుడైన గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ ఆస్థాన మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. ధూపదీప సేవలు చేసి దివ్యప్రబంధ పారాయణ చాత్తు విన్నపం చేశారు. ఈవో ఎన్.సుజాత, ఏఈవో తిరుమలేశ్వరరావు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో అయిదు రోజుల పాటు నిలిచిపోయిన ఆర్జిత సేవలు శుక్రవారం నుంచి పునఃప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

స్వామి అమ్మవార్లు, ఆళ్వారాచార్యులు

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

పర్యవేక్షకుడు నరసింగరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత రమణ ప్రసాద్

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి గాజువాక దరి చినగంట్యాడ ప్రాంతానికి చెందిన జె.రమణ ప్రసాద్ గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సింహాచలంలోని మహాత్మా జ్యోతిబా పులే ఏపీ బీసీ గురుకులం విద్యార్థులు సత్తాచాటి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జి.పురుషోది తెలిపారు. అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీల్లో విశాఖ జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించగా గురుకులానికి చెందిన విద్యార్థులు చేపల రవికుమార్, సింగంపల్లి హేమంత్‌కుమార్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఏలూరు జిల్లా పెదవేగిలో జరిగిన అండర్-17 అథ్లెటిక్స్‌లో లాంగ్ జంప్ విభాగంలో ఎ.హరీష్ ప్రథమ స్థానం సాధించి ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. హరియాణాలో జరిగే అండర్-19 అథ్లెటిక్స్‌లో జుట్టు సాగర్ జాతీయ పోటీల్లో సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. వీరిని గురుకులంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ అభినందించారు. వ్యాయామోపాధ్యాయులు డి.అప్పారావు, వి.ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ జి.పురుషోది, వ్యాయామోపాధ్యాయులు

(c) eenadu

విశాఖ తూర్పు

దుకాణాలకు అపరాధ రుసుం విధింపు

కెఆర్ఎంకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సంచులు అమ్ముతున్న దుకాణాదారులకు, వాటిని వాడుతున్న వినియోగదారులకు ప్రజారోగ్యం విభాగం అధికారులు, సచివాలయ సిబ్బంది రుసుములు విధించారు. జీవీఎంసీ 23వ వార్డులోని మద్దిలపాలెం, కేఆర్ఎంకాలనీ, చైతన్యనగర్, హెచ్‌బీకాలనీ, సీతమ్మధార రహదారి ప్రాంతాల్లో గురువారం అధికారులు పర్యటించి ప్లాస్టిక్ సంచులు వినియోగించి వారికి, చెత్త డబ్బాలు లేని వ్యాపారులకు అపరాధ రుసుం విధించామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికపై కసరత్తు జరుగుతుందని, త్వరలోనే ప్రక్రియ పూర్తి చేస్తామని ఏఐసీసీ పరిశీలకులు సునీల్ కొండాజీ అహిరే అన్నారు. గురువారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశాఖ జిల్లా అధ్యక్ష పదవికి 18 దరఖాస్తులు వచ్చాయని, ఐదుగురి పేర్లు ఎంపిక చేసి అధిష్ఠానానికి అందిస్తామన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన్ను నగర పార్టీ నాయకులు సత్కరించారు. నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, కమలాకర్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 15వ వార్డు హెచ్‌బీ కాలనీలోని కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. - రాంబాబు

✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. - కిశోర్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: విశాలాక్షినగర్ పరిధి రెవెన్యూకాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - వి.సత్యనారాయణ. ✓: పరిశీలించి, కుక్కల్ని పట్టిస్తాం. - డాక్టర్ రాజారవికుమార్, పశుసంవర్ధకశాఖ అధికారి.

?: జీవీఎంసీ పదో వార్డు పరిధి ఆదర్శనగర్, నేతాజీనగర్‌లో వీధి కుళాయిల నుంచి సకాలంలో నీటి సరఫరా జరగడం లేదు. - బి.కుసుమ, గృహిణి. ✓: క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, సమస్య పరిష్కరిస్తాం. - శ్రీనివాస్, ఏఈ.

స్పందనకు వందనం

దోమల నివారణ చర్యలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ రోప్‌వే వద్ద చెత్తకుండీ నిండిపోయి, దోమలు వ్యాప్తి చెందుతున్నాయన్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. మలేరియా అధికారి బి.శ్రీనివాస్ స్పందించి... తమ సిబ్బందితో దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.

పార్కులు కళావిహీనమై.. సందర్శకులు దూరమై..

ఉక్కు కళావేదిక పార్కులో మద్యం సీసాలు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే

విశాఖ తూర్పు నియోజకవర్గంలోని పార్కులు కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. సాయంత్రం వేళ కాలనీవాసులు ఉద్యానవనాల్లో సేదతీర్చుకునేందుకు ఏర్పాటు చేసిన బెంచీలు శిథిలమై అధ్వానంగా తయారయ్యాయి. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఉక్కు కళావేదిక, సీఎంఆర్ పాఠశాల సమీపంలో, 20వ వార్డు శివాజీపాలెంలో ఉన్న రామరాజునగర్, 15వ వార్డులోని పార్కులు మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. ఆకతాయిలు పార్కు ఆవరణలో మద్యం తాగి సీసాలను అక్కడే పగలకొడుతున్నారు. వీటివల్ల నడక, వ్యాయామం కోసం వచ్చేవారంతా నానా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది యువత ఉదయం పూట ఈ ఉద్యానవనాల వద్దకు చేరుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో పోలీసుల గస్తీ ఉంటే కొంతవరకు మందుబాబులను అరికట్టవచ్చునని స్థానికులు చెబుతున్నారు. జీవీఎంసీ, సీఎంఆర్ ప్రాథమిక పాఠశాల సమీపంలోని అబ్దుల్‌కలాం పార్కులో వాకింగ్ ట్రాక్‌లో వేసిన టైల్స్ శిథిలావస్థకు చేరుకోవడంతో కొంతమంది తమ పశువులకు ఆవాసంగా మార్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నారుల ఆట వస్తువులు తుప్పు పట్టడంతో వాటిని వినియోగించడం లేదు. పార్కుల్లో రాత్రి వేళ దీపాలు పనిచేయడం లేదని, ఉద్యానవన విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని సందర్శకులు వాపోతున్నారు. వ్యాయామం చేసుకునే పరికరాలు పాడైపోయి చాలా రోజులవుతున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి పార్కులో వ్యాయామ పరికరాలు, ఆట వస్తువులను బాగు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని వాకర్స్ కోరుతున్నారు. పార్కు పరిసరాల్లో రాత్రి పూట పోలీసులు గస్తీ కాసేలా చూడాలని, తక్షణమే సమస్యలను పరిష్కరించేలా జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

రామరాజునగర్ ఉద్యానవనంలో పిచ్చిమొక్కలు

గీత కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జనవరి 4న ముడసర్లలోవ పార్కులో నిర్వహించనున్న గీత కులాల వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ అన్నారు. విశాఖ అర్బన్ గీత కులాల ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీలోని వీఎంఆర్‌డీఏ కల్యాణ మండపంలో గురువారం ఆయన వనసమారాధనకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం మంది గీత కులాల ప్రజలు ఉన్నారని, వారి హక్కులు సాధించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, నాయకులు అప్పారి గిరిబాబు, అనూష, సంపంగి శ్రీను, రాము, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

వనసమారాధన గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్, నాయకులు

అధ్యాపకుడు శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకుడు జి.శ్రీనివాసరావు ఇటీవల దిల్లీలో నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెస్ట్‌లో గ్లోబల్ టీచరు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో శ్రీనివాసరావును ప్రిన్సిపల్ ఐ.విజయబాబు, అధ్యాపకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, అధ్యాపకులు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును సత్కరించిన కళాశాల ప్రిన్సిపల్ ఐ.విజయబాబు, అధ్యాపకులు

బస్సు యజమానులకు నోటీసులు

మాధవధార, న్యూస్‌టుడే: రహదారి భద్రత, ప్రమాదాల నివారణలో భాగంగా నవంబరు 28 నుంచి డిసెంబరు 4 వరకు పలు పాఠశాల, కళాశాల బస్సులపై తనిఖీ చేసి సాంకేతిక పరమైన లోపాలను గుర్తించినట్లు రవాణా శాఖ డీటీవో ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. జిల్లాలో మొత్తం 1200 వరకు బడి బస్సులు ఉండగా, 380 బస్సులను తనిఖీ చేసి 150 బస్సులకు పలు లోపాలను గుర్తించి అప్పటికప్పుడు పరిష్కరించామని, 15 బస్సుల యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. భద్రతకు సంబంధించి జాగ్రత్తలపై సూచించామన్నారు.

రహదారి విస్తరణకు ప్రతిపాదనలు

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పెదగదిలి కూడలి నుంచి తోటగరువు వరకు 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. రహదారి ఇరుకుగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్న స్థానికుల విన్నపాల మేరకు ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. రహదారితో పాటు, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ వెంకట్రావు, కార్పొరేటర్ ఎం.రామలక్ష్మి, నాయకులు ఒమ్మి సన్యాసిరావు, కాకి గంగరాజు, గోవింద్, పోలారావు తదతరులు పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణపై దృష్టి

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో గంజాయి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, పాఠశాలలు నుంచి విశ్వవిద్యాలయాల వరకు ఉన్న విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు సాగిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కె.అచ్యుతరావు ఆరోపించారు. గురువారం అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమాఖ్య కార్యదర్శి వై.రాంబాబు, ప్రతినిధి కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌డీపీ పోస్టర్ ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అనకాపల్లి దాడి వీరు నాయుడు కళాశాలలో ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డీపీ) బ్రోచర్‌ను ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లోని ఏయూ అనుబంధ కళాశాలల అధ్యాపకులకు ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇవ్వనున్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్ తదితరులు

ఏయూకు 'ఇన్నోవేషన్' పురస్కారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రీజనల్ మీట్‌లో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ (ఐఐసీ) ఉత్తమ పోస్టర్ అవార్డు లభించింది. ఇటీవల గీతం డీమ్డ్ వర్సిటీలో జరిగిన ఐఐసీ రీజనల్ మీట్-పేజ్ 3లో ఏయూ ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. ఈ మేరకు సంబంధిత ధ్రువపత్రాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ విభాగాధికారి సెల్వరాణి సెల్వకుమారి ప్రదానం చేశారు. ఇందుకు కృషి చేసిన వారిని వీసీ ఆచార్య రాజశేఖర్ గురువారం తన ఛాంబర్‌లో అభినందించారు. ఐఐసీ విద్యార్థి కన్వీనర్ తాడేల వినయ్‌కుమార్, సోమయాజుల వి.సాయిజ్ఞ సుదీప్, స్టార్టప్ సమన్వయకర్త శిరీష్, ఆచార్య వజీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

ఏయూ పూర్వ విద్యార్థినికి అభినందన

సునీతను అభినందిస్తున్న వీసీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం పూర్వ విద్యార్థిని డా.రేగి సునీత అరుదైన గౌరవం దక్కింది. థాయిలాండ్ వేదికగా యూఎన్‌ఎస్ డీజీ ఫోరం-2025 ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఇటీవల జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆమె భారతదేశం తరఫున పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై ఆమె ప్రసంగించి నిర్వాహకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమెను ఏయూ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ తన ఛాంబర్‌లో అభినందించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో మహిళలకు 'అప్లికేషన్ డెవలపర్, వెబ్ మొబైల్'పై ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మూడు నెలల శిక్షణకు డిగ్రీ లేదా బీటెక్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 10వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తులు అందించాలని, ఇతర వివరాలకు 91216 76360 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్ల కోడ్‌లు మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే :ముంబయి డివిజన్ సెంట్రల్ రైల్వేలో పలు స్టేషన్ల పేర్లకు సంబంధించిన కోడ్‌లను మార్పు చేశారని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఆయా మార్పులను ప్రయాణికులు గమనించాలని కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాల్లో అక్రమంగా మద్యం విక్రయం చేస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఆనందపురం మండలం మామిడిలోవలో నాగబాబు అనే వ్యక్తి వద్ద 95 మద్యం సీసాలను స్వాధీనపరచుకున్నారు. గండిగుండంలో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న కె.గంగరాజు వద్ద 211 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరినీ ఆనందపురం పోలీసు స్టేషన్‌కు అప్పగించామని సి.ఐ భాస్కరరావు తెలిపారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విశాఖ జిల్లా సెక్రెటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ అండ్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు అన్నారు. గురువారం ద్వారకానగర్ బా-బాపు భవన్‌లో బా-బాపు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయపరమైన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అంతర్వేది, ప్రధాన కార్యదర్శి వై.రమణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి సన్యాసినాయుడు

న్యాయ విచారణకు డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జరుగుతున్న అవినీతిపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని సీఐటీయూ(సిటూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద సిటూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఉక్కును నిర్వీర్యం చేసేలా కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. సొంతగనులు లేక ఉత్పత్తి తగ్గిపోయి, నాణ్యత ప్రమాణాలపై ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిటూ నాయకులు లోకనాథం, జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ.కుమార్, మణి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలిలో సిటూ నాయకుల నిరసన

ప్రభుత్వ ప్రాధాన్య అంశాల అమలుపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ ప్రాధాన్య అంశాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. విశాఖ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హరేంధిరప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. సింహాచలం దేవస్థానం పరిధిలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న చర్యలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఇతర అధికారులు

నేడు మెగా పీటీఎంకు సర్వం సిద్ధం

ఫొటోలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన ఫ్రేమ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల్లో నేడు నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం-3)కు తూర్పు నియోజకవర్గంలోని అన్ని విద్యాలయాలను ఉపాధ్యాయులు, అధ్యాపకులు సిద్ధం చేశారు. మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కూర్చొనేందుకు వీలుగా టెంటులు, కుర్చీలు, ఫొటోలు తీసుకునేందుకు వీలుగా వేదిక వద్ద సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు హాజరుకానున్నారని కళాశాల ప్రిన్సిపల్ బి.సుజాత తెలిపారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే : శ్రీకృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించే 'పేరెంట్ టీచర్ మీటింగ్'కు ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు పంపిణీ చేసే బ్యాడ్జిలను విద్యార్థులే స్వయంగా సిద్ధం చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. హెచ్‌ఎం, చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో...

6న ట్రాఫిక్ మళ్లింపు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 6న నగరంలో జరిగే భారత్- దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చే భారీ వాహనాలు ఆనందపురం, పెందుర్తి మీదుగా అనకాపల్లి వైపు వెళ్లాలి. బస్సులు, ఇతర వాహనాలు మారికవలస, జురాంగ్ జంక్షన్ మీదుగా బీచ్‌రోడ్డుకు చేరుకుని నగరంలోకి ప్రయాణించాలి. అనకాపల్లి నుంచి విశాఖ వచ్చే భారీ వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, ఆనందపురం వైపు వెళ్లాలి. వీటితో పాటు ఇతర మార్గాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, వాహనచోదకులు సహకరించాలన్నారు. అలాగే స్టేడియంలో మ్యాచ్‌ను తిలకించేందుకు వచ్చే అభిమానులు నిర్దేశిత ప్రాంతాల్లో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

ఆరిలోవ, న్యూస్‌టుడే : చినగదిలి నార్త్ శిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని దత్తాత్రేయుడికి గురువారం ఉదయం పూజలు చేశారు. దత్త జయంతి సందర్భంగా పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర పూజాదికాలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు నగేష్ శర్మ, కమిటీ అధ్యక్షులు వానపల్లి అప్పారావు పర్యవేక్షించారు.

చినగదిలిలో పూజలు చేస్తున్న భక్తులు

ఆర్ఎస్ఎస్ వందేళ్ల వేడుక

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ల వేడుకను గురువారం విశాలాక్షినగర్ బీవీకే కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సప్తశక్తి సంగం పేరుతో మాతృమూర్తులను సత్కరించారు. అనంతరం కుటుంబంలో మహిళల పాత్రపై పలువురు వక్తలు మాట్లాడారు. ప్రతినిధులు శేషులత, ఇందిర, బాలాత్రిపురసుందరి, బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మాతృమూర్తులను సన్మానిస్తున్న దృశ్యం

'రెండో గురువారం'.. భక్తులకు ఇక్కట్లు..!

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ పరిసరాలు గురువారం అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో ఎక్కడికక్కడ తీవ్ర రద్దీ ఏర్పడింది. చాలా గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించలేక అవస్థలు పడ్డారు. పోలీసులు, ఆలయ అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ★ ప్రసాదం కౌంటర్లు గతంలో ఉన్న చోట కొనసాగించకుండా, బురుజుపేట శివారులో ఏర్పాటు చేశారు. ఆ విషయం తెలియక చాలా మంది భక్తులకు ప్రసాదం అందలేదు. ★ ఇటీవల ప్రభుత్వం నియమించిన ఉత్సవ కమిటీ సభ్యులు అత్యుత్సాహం ప్రదర్శించి, పదుల సంఖ్యలో అనుచరులతో అమ్మవారి దర్శనాలకు వచ్చారు. వారంతా ఒక్కసారిగా వీఐపీ లైన్‌లోకి వెళ్లడంతో, సాధారణ భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది. ★ వారికితోడు పోలీసులు, ఆలయ ఉద్యోగులు తమ బంధువులు, స్నేహితులను పెద్ద సంఖ్యలో దర్శనాలకు తీసుకురావడంతో వీఐపీ కౌంటర్ వద్ద గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ★ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మధ్యాహ్న సమయంలో ఆలయం వద్దకు చేరుకుని భద్రతపై ఆరా తీశారు. ★ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆలయ పరిసరాల్లో పర్యటించి, ఏర్పాట్లపై భక్తులతో మాట్లాడారు. ఈఓ శోభారాణి ఆధ్వర్యంలో ఏఈఓలు ఆనందకుమార్, రాజేంద్రకుమార్, ఈఈ సీహెచ్‌వీ.రమణ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ సరఫరా చేశారు.

ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ

అలంకరణలో అమ్మవారు

ఘనంగా ఘంటసాల జయంతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్ రోడ్డులో అమర గాయకుడు ఘంటసాల జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సకల కళాకారుల సంఘం ప్రతినిధులు కొణతాల రాజు, అడారి కిశోర్ కుమార్, చెన్నా తిరుమలరావు, త్యాగరాజు, సత్యనారాయణ ఆయన విగ్రహానికి నివాళులర్పించారు.

ఘంటసాల విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కళాకారులు

రైల్లో ఆకస్మిక తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లేందుకు గురువారం సాయంత్రం విశాఖ స్టేషన్‌లో సిద్ధంగా ఉన్న రైలులో ఏడీఆర్ఎం కె.రామారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పరిశుభ్రత, ఆన్ బోర్డు హౌస్ కీపింగ్ సిబ్బంది ప్రవర్తనపై ఆరా తీశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. రైల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రయాణికుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఏడీఆర్ఎం రామారావు

ప్రజలకు చేరువగా.. పంచాయతీరాజ్ సేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో తీసుకొచ్చిన నూతన సంస్కరణల ఆధారంగా పంచాయతీరాజ్ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. పాతనగరం సూర్యాబాగ్ జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఓ (డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యాలయాన్ని గురువారం ఉదయం కలెక్టర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించి జిల్లా అధికారులతో మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... నూతన కార్యాలయాల ఏర్పాటుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. జిల్లాలో భీమిలి, సూర్యాబాగ్‌లో రెండు డీడీఓ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, డీడీఓ ఉషారాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, తదితరులు

తీరం.. వ్యర్థాలమయం

దర్పణం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదజాలరి పేట వాల్తేరు ఆర్టీసీ డిపో వెనుక తీరంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. కొంతకాలంగా మురుగు కాలువలు నేరుగా సముద్రంలో కలవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సుమారు అర కిలోమీటరు దూరం వరకు కెరటాలపై చెత్త తేలుతూ ఉండటంతో పర్యాటకులు విస్మయానికి గురవుతున్నారు. అలాగే తీరం వెంబడి భవన నిర్మాణ వ్యర్థాలను పోగులుగా వేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని బహిర్భూమిగా వాడుతూ కళేబరాలను సైతం వేస్తున్నారు. దీంతో తీరం దుర్వాసనతో ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి గాజువాక దరి చినగంట్యాడ ప్రాంతానికి చెందిన జె.రమణ ప్రసాద్ గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

6న ట్రాఫిక్ మళ్లింపు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 6న నగరంలో జరిగే భారత్- దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం నుంచి వచ్చే భారీ వాహనాలు ఆనందపురం, పెందుర్తి మీదుగా అనకాపల్లి వైపు వెళ్లాలి. బస్సులు, ఇతర వాహనాలు మారికవలస, జురాంగ్ జంక్షన్ మీదుగా బీచ్‌రోడ్డుకు చేరుకుని నగరంలోకి ప్రయాణించాలి. అనకాపల్లి నుంచి విశాఖ వచ్చే భారీ వాహనాలు లంకెలపాలెం, సబ్బవరం, ఆనందపురం వైపు వెళ్లాలి. వీటితో పాటు ఇతర మార్గాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, వాహనచోదకులు సహకరించాలన్నారు. అలాగే స్టేడియంలో మ్యాచ్‌ను తిలకించేందుకు వచ్చే అభిమానులు నిర్దేశిత ప్రాంతాల్లో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

ఏఐపై చర్చించి.. విజేతగా నిలిచి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీయవచ్చునని, ఆ దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని బన్సాల్ క్లాసెస్ కళాశాల ప్రిన్సిపల్ జి.సతీష్ పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శంకరమఠం రోడ్డులోని బన్సాల్ కళాశాలలో విద్యార్థులకు 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు'పై గురువారం పోటీలు నిర్వహించారు. ఎస్.వి. కిరీటి విశాల్(ప్రథమ), షేక్ మెహక్(ద్వితీయ), ఎస్. ఇందు(తృతీయ) స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ జి.సతీష్, ఇన్‌ఛార్జి జి.ప్రసాద్, అధ్యాపకుడు జి.రమేశ్ చేతులమీదుగా నిర్వాహకులు బహుమతుల అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ జి.సతీష్, ఇన్‌ఛార్జి జి.ప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ? : జీవీఎంసీ 25వ వార్డు గురుద్వారాకు వెళ్లే జాతీయ రహదారి ఎడమవైపు గెడ్డ వ్యర్థాలతో నిండిపోయింది. తీవ్ర దుర్వాసన వస్తోంది. – రాజు ✓: సిబ్బందితో వ్యర్థాలను తరలిస్తాం. – సన్యాసినాయుడు, పారిశుద్ధ్య నిర్వహణ అధికారి, 25వ వార్డు

న్యూస్‌టుడే, అల్లిపురం : ? : జీవీఎంసీ 34వ వార్డు అచ్చియమ్మపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల వద్ద కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం లేదు. తీవ్ర దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. –సత్తిరాజు,అచ్చియమ్మపేట ✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. –డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్ఓ.

న్యూస్‌టుడే, జగదాంబకూడలి : ? : జీవీఎంసీ 39వ వార్డు క్వీన్‌మేరీ బాలికల పాఠశాల సమీపంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంటోంది. – రెహమాన్, స్థానికుడు. ✓: సిబ్బందిని పంపి, కుక్కల్ని పట్టిస్తాం. – మల్లయ్యనాయుడు, జోన్-4 జెడీ

మాధవధార, న్యూస్‌టుడే: ? :జీవీఎంసీ 50వ వార్డు వాకర్స్ పార్క్ వద్దనున్న 19బీ/2 స్తంభానికి ఉన్న వీధి దీపం గత కొంతకాలంగా వెలగడం లేదు. అంధకారంతో ఇబ్బందులు పడుతున్నాం. – కైలాసపతి ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి మరమ్మతులు నిర్వహిస్తాం. – అర్చన, విద్యుత్తు శాఖ ఏఈ

రారండోయ్.. బడిలో వేడుకకు!

నేడు పీటీఎం-3 సమావేశాలు

మాధవధార, న్యూస్‌టుడే: పిల్లలు బడికి వెళ్తున్నారు.. వస్తున్నారు.. అనేది కాకుండా పాఠశాలలో ఎలా చదువుతున్నారు.. తరగతి గదిలో వారి ప్రవర్తన ఎలా ఉంటోంది.. ఇంట్లో ఎలా ఉంటున్నారు.. వారి భవిష్యత్తు కోసం ఇంకేం చేయాలనే తదితర విషయాలపై చర్చించేందుకు పాఠశాలల్లో నేడు నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం(పీటీఎం) వేదిక కానున్నది. కూటమి ప్రభుత్వం వచ్చాక మూడో సారి ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. విద్యార్థుల ప్రగతిపైనే పూర్తిగా సమీక్షించనున్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులను, సంరక్షకులను కచ్చితంగా సమావేశాలకు రప్పించడానికి వీలుగా ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. ఉత్తరం నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యమై ఆకట్టుకునేలా ఈ పత్రికలు తయారు చేస్తున్నారు.

ఉత్తరం నియోజకవర్గంలో..	
వార్డులు	: 17
ప్రాథమిక పాఠశాలలు	: 14
ఉన్నత పాఠశాలలు	: 8
మొత్తం విద్యార్థులు	: 11582

తాము తయారు చేసిన ఆహ్వాన పత్రికలను చూపుతున్న విద్యార్థులు

ఇవీ కార్యక్రమాలు..

ఉదయం 9 నుంచి 9.30 గంటల మధ్య విద్యార్థుల, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, దాతలు, అధికారులను పాఠశాల ప్రాంగణంలోకి ఆహ్వానించనున్నారు. ప్రతి విద్యార్థితో వారి తల్లిదండ్రులను తరగతి గదిలో కూర్చోబెట్టి వారి అభ్యసన సామర్థ్యాలపై మాట్లాడతారు. బోధనలో అనుసరిస్తున్న నూతన పద్ధతులను వీడియో ద్వారా ప్రదర్శిస్తారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ, నైపుణ్యాంధ్ర తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తారు. టీఎల్ఎం, అటల్ టింకరింగ్, స్టెమ్ ల్యాబ్‌లు, డ్రాఫ్ట్ ప్రాజెక్టులపై విద్యార్థులతో ప్రదర్శన ఏర్పాటు చేయించి అందరూ తిలకించేలా చూస్తారు. అనంతరం విద్యార్థుల ప్రగతి నివేదికలు చదివి వినిపించడంతో పాటు, వాటిని అందిస్తారు. విద్యాభివృద్ధికి ముందుకొచ్చే దాతల సహకారాన్ని తీసుకుంటారు. వారు అందించిన విద్యా సామగ్రిని పంపిణీ చేస్తారు.

అదనపు 'సౌకర్యం' కేంద్రాల ఏర్పాటు

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ జోన్-4 పరిధిలో ఆస్తి, కొళాయి, ఖాళీ స్థలం పన్నుల చెల్లింపునకు వీలుగా మరో 5 సౌకర్యం కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేసినట్లు జెడీ ఎం. మల్లయ్యనాయుడు తెలిపారు. గురువారం ఆయన 39వ వార్డులోని సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలనతో పాటు, కార్యదర్శుల పనితీరుపై ఆరా తీశారు. 28వ వార్డు దసపల్లాహిల్స్, 32వ వార్డు అల్లిపురం, 37వ వార్డు నేవల్ క్యాంటీన్, 36వ వార్డు రంగిరీజు వీధి, 39వ వార్డు మౌలాలీపంజా సచివాలయాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యం కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూర్యాబాగ్ జోనల్ కార్యాలయంలో ఉన్న కేంద్రం యథావిధిగా సేవలు అందిస్తుందన్నారు.

సచివాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జెడీ మల్లయ్యనాయుడు

సేవలు మరువలేనివి

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : నగరానికి చెందిన న్యాయవాది ఎన్.హరనాథ్ మృతి చెందడంతో, గురువారం అఖిల భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. డాబాగార్డెన్స్ ఏఎస్ఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది బి.వి. రామాంజనేయరావు మాట్లాడారు. పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించిన హరనాథ్ సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు, అఖిల భారత న్యాయవాదుల సంఘం నాయకులు ఎ.సురేష్‌కుమార్, ఎన్.వెంకటేశ్వరరావు, పూర్ణిమ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు

ఆసుపత్రి అభివృద్ధికి నగదు విరాళం

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధారలోని నార్త్ ఎక్స్‌టెన్షన్ దరి లయన్స్ కేన్సర్ ఆసుపత్రి అభివృద్ధికి కొసరాజు స్వతంత్ర కుమార్ రూ. 1.50 లక్షలు విరాళం అందజేశారు. చెక్కును ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వి.ఉమామహేశ్వరరావుకు గురువారం అందజేశారు. పేదలకు వైద్య సేవలందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు.

ఉమామహేశ్వరరావుకు చెక్కు అందజేస్తున్న స్వతంత్ర కుమార్

గంజాయి నియంత్రణపై దృష్టి

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో గంజాయి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, పాఠశాలలు నుంచి విశ్వవిద్యాలయాల వరకు ఉన్న విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు సాగిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కె. అచ్యుతరావు ఆరోపించారు. గురువారం అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమాఖ్య కార్యదర్శి వై. రాంబాబు, ప్రతినిధి కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు అచ్యుతరావు

7న పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 7న నగరంలోని శివాజీ పార్కులో నిర్వహిస్తున్నట్లు పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల అధ్యక్ష, కార్యదర్శులు నాగబోయిన నాగేశ్వరరావు, అనిల్‌కుమార్ తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకుని ఎంతోమంది విదేశాల్లో స్థిరపడ్డారని, మరికొందరు డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారన్నారు. పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థిని, అంతర్జాతీయ క్రీడాకారిణి జ్యోతి ఎర్రాజీ పాల్గొంటారని పేర్కొన్నారు.

'రెండో గురువారం'.. భక్తులకు ఇక్కట్లు..!

అధికారుల మధ్య సమన్వయలోపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ పరిసరాలు గురువారం అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో ఎక్కడికక్కడ తీవ్ర రద్దీ ఏర్పడింది. చాలా గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించలేక అవస్థలు పడ్డారు. పోలీసులు, ఆలయ అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి.

★ ప్రసాదం కౌంటర్లు గతంలో ఉన్న చోట కొనసాగించకుండా, బురుజుపేట శివారులో ఏర్పాటు చేశారు. ఆ విషయం తెలియక చాలా మంది భక్తులకు ప్రసాదం అందలేదు.

★ ఇటీవల ప్రభుత్వం నియమించిన ఉత్సవ కమిటీ సభ్యులు అత్యుత్సాహం ప్రదర్శించి, పదుల సంఖ్యలో అనుచరులతో అమ్మవారి దర్శనాలకు వచ్చారు. వారంతా ఒక్కసారిగా వీఐపీ లైన్‌లోకి వెళ్లడంతో, సాధారణ భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది.

★ వారికితోడు పోలీసులు, ఆలయ ఉద్యోగులు తమ బంధువులు, స్నేహితులను పెద్ద సంఖ్యలో దర్శనాలకు తీసుకురావడంతో వీఐపీ కౌంటర్ వద్ద గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

★ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మధ్యాహ్న సమయంలో ఆలయం వద్దకు చేరుకుని భద్రతపై ఆరా తీశారు.

★ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆలయ పరిసరాల్లో పర్యటించి, ఏర్పాట్లపై భక్తులతో మాట్లాడారు. ఈఓ శోభారాణి ఆధ్వర్యంలో ఏఈఓలు ఆనందకుమార్, రాజేంద్రకుమార్, ఈఈ సీహెచ్‌వీ.రమణ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ సరఫరా చేశారు.



అలంకరణలో అమ్మవారు

ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ

వైభవంగా దత్త జయంతి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రైల్వే న్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో దత్త జయంతిని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం కాకడ హారతి, భక్తుల స్వహస్తాలతో బాబాకి క్షీరాభిషేకం, అన్నాభిషేకం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం సంధ్య హారతి, పల్లకీ సేవ, భజన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం అక్షయ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. మందిర కమిటీ సభ్యులతో పాటు వైద్యురాలు నవ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో పౌర్ణమి పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్ఛారణ నడుమ శివుడు, బాబా విగ్రహాలకు అభిషేకాలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదానంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, దాతలు పాల్గొన్నారు.

వైభవుడి దర్శనానికి వేచి ఉన్న భక్తులు, సాయిబాబాకు పూజలు జరుపుతున్న దృశ్యం

'అభివృద్ధి ముందు శాపాలు పని చేయవు'

సీతంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి వైకాపా నాయకులు ఓర్వలేక శాపాలు పెడుతున్నారని, అభివృద్ధి ముందు ఈ శాపాలు పని చేయవని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి పేర్నినాని హెలికాప్టర్ పడిపోవాలి, తుపాన్లు రావాలి అంటూ శాపాలు పెడుతున్నారని మంత్రిగా పనిచేసిన వ్యక్తి హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

మెగా పీటీఎంపై సమీక్ష

మురళీనగర్, న్యూస్‌టుడే: మాధవధార లోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ సందర్శించారు. శుక్రవారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఎన్ఎంఎంఎస్ పరీక్షల(ఈనెల 7న)కు హాజరవుతున్న 8వ తరగతికి చెందిన 34 మంది విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు బి.హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

హాల్‌టికెట్లు అందిస్తున్న డీఈవో ప్రేమకుమార్

ప్రజలకు చేరువగా.. పంచాయతీరాజ్ సేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో తీసుకొచ్చిన నూతన సంస్కరణల ఆధారంగా పంచాయతీరాజ్ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. పాతనగరం సూర్యాబాగ్ జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీఓ (డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) కార్యాలయాన్ని గురువారం ఉదయం కలెక్టర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించి జిల్లా అధికారులతో మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... నూతన కార్యాలయాల ఏర్పాటుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. జిల్లాలో భీమిలి, సూర్యాబాగ్‌లో రెండు డీడీఓ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, డీడీఓ ఉషారాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, చిత్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

చట్టాలపై అవగాహన తప్పనిసరి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విశాఖ జిల్లా సెక్రటరీ లీగల్‌సెల్ అథారిటీ అండ్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు అన్నారు. గురువారం ద్వారకానగర్ బా-బాపు భవన్‌లో బా-బాపు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయపరమైన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అంతర్వేది, ప్రధాన కార్యదర్శి వై.రమణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి సన్యాసినాయుడు

బస్సుల యజమానులకు నోటీసులు

మాధవధార, న్యూస్‌టుడే: రహదారి భద్రత, ప్రమాదాల నివారణలో భాగంగా నవంబరు 28 నుంచి డిసెంబరు 4 వరకు పలు పాఠశాల, కళాశాల బస్సులపై తనిఖీ చేసి సాంకేతిక పరమైన లోపాలను గుర్తించినట్లు రవాణా శాఖ డీటీవో ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. జిల్లాలో మొత్తం 1200 వరకు బడి బస్సులు ఉండగా, 380 బస్సులను తనిఖీ చేసి 150 బస్సులకు పలు లోపాలను గుర్తించి అప్పటికప్పుడు పరిష్కరించామని, 15 బస్సుల యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. భద్రతకు సంబంధించి తీసుకోవల్సిన జాగ్రత్తలపై సంబంధిత యాజమాన్యానికి, డ్రైవర్లకు సూచించామన్నారు.

బస్సును పరిశీలిస్తున్న రవాణా శాఖ అధికారులు

ప్రభుత్వ ప్రాధాన్య అంశాల అమలుపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ ప్రాధాన్య అంశాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. విశాఖ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హరేంధిరప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. సింహాచలం దేవస్థానం పరిధిలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న చర్యలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

ఉచిత కంప్యూటర్ శిక్షణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో మహిళలకు 'అప్లికేషన్ డెవలపర్, వెబ్ మొబైల్'పై ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మూడు నెలల శిక్షణకు డిగ్రీ లేదా బీటెక్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 10వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తులు అందించాలని, ఇతర వివరాలకు 91216 76360 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వర్తక సంఘం ప్రతినిధులు

'ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలి'

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : నగరంలోని అన్ని మార్కెట్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల వర్తకుల సంఘం అధ్యక్షుడు కొణతాల వీర్రాజు కోరారు. గురువారం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవీఎంసీ అధికారుల సూచనలతో స్థానిక మార్కెట్‌లో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించామన్నారు. అయితే మిగిలిన మార్కెట్లలో ప్లాస్టిక్ వినియోగం ఉండడంతో... స్థానిక వ్యాపారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే స్థానిక మార్కెట్‌లో సీసీ రహదారులు, డ్రైనేజీలు, ఇతర సదుపాయాల కల్పనకు గతంలోనే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన చేసినా.. నేటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఆయా అంశాలపై అధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు. సంఘం కార్యదర్శి విల్లూరి పరమేష్, సభ్యులు సత్యనారాయణ, రాంబాబు, రామకృష్ణ, చిన్ని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఘంటసాల సంగీత విభావరి

మురళీనగర్: గాన గంధర్వులు ఘంటసాల జయంతి సందర్భంగా మాధవధార వుడా కాలనీ ఈస్ట్ పార్కు అబ్దుల్ కలాం ఆడిటోరియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహూతులను కట్టిపడేసింది. కె.ఎన్.ఆర్.ఫ్రెండ్స్, మస్తాన్ ఆర్కెస్ట్రాకు చెందిన గాయకులు పాల్గొని ఘంటసాల గీతాలు ఆలపించారు. ఇటువంటి పాటలు వినడం వల్ల మనసుకు ప్రశాంతత, ఆహ్లాదం కలుగుతుందని పార్కు అధ్యక్షులు బి.మురళీకృష్ణ పేర్కొన్నారు. రాత్రి 10 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆడిటోరియం సంగీతాభిమానులతో కిక్కిరిసింది.

ఘంటసాల గీతాన్ని ఆలపిస్తున్న వెంకటేశ్వరరావు

అనాథలకు ఆసరా

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోట వానప్రస్థ వృద్ధాశ్రమం గురువారం ఓ వృద్ధుడికి ఆశ్రయం కల్పించింది. పట్నాల సాయిబాబు(68) అనే వృద్ధుడు పిల్లల ఆదరణకు నోచుకోకపోవడంతో ఆశ్రమ వ్యవస్థాపకులు రొబ్బి శ్రీనివాస్ చేరదీసి ఆశ్రయం కల్పించారు. ప్రస్తుతం సాయిబాబు ఉదర సంబంధిత వ్యాధితో బాధపడుతున్నందున తగిన వైద్య సహాయం అందజేస్తామని తెలిపారు.

పట్నాల సాయిబాబు

పార్టీ బలోపేతమే లక్ష్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికపై కసరత్తు జరుగుతుందని, త్వరలోనే ప్రక్రియ పూర్తి చేస్తామని ఏఐసీసీ పరిశీలకులు సునీల్ కొండాజీ అహిరే అన్నారు. గురువారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశాఖ జిల్లా అధ్యక్ష పదవికి 18 దరఖాస్తులు వచ్చాయని, ఐదుగురి పేర్లు ఎంపిక చేసి అధిష్ఠానానికి అందిస్తామన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలన్నారు. అనంతరం ఆయనను నగర పార్టీ నాయకులు సత్కరించారు. నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, [illegible], వర్మ తదితరులు పాల్గొన్నారు.

సునీల్ అహిరేను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రౌడీషీటర్‌పై మహిళ ఫిర్యాదు

గాజువాక, న్యూస్‌టుడే : రౌడీషీటర్ పి.కృష్ణ తన ఇంట్లోకి వచ్చి దాడి చేశాడంటూ ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లయ్ ఏఎస్ఓ టి.కృష్ణ సతీమణి కృష్ణకుమారి గాజువాక పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. మీ ఆయనను చంపేస్తానని, అడిగిన డబ్బు ఇవ్వాలంటూ దౌర్జన్యానికి దిగి దుర్భాషలాడాడని, తాను ప్రతిఘటించడంతో పారిపోయాడని ఆమె పోలీసులకు వివరించారు.

రైల్లో ఆకస్మిక తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లేందుకు గురువారం సాయంత్రం విశాఖ స్టేషన్‌లో సిద్ధంగా ఉన్న రైలులో ఏడీఆర్ఎం కె.రామారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పరిశుభ్రత, ఆన్ బోర్డు హౌస్ కీపింగ్ సిబ్బంది ప్రవర్తనపై ఆరా తీశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. రైల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రయాణికుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఏడీఆర్ఎం రామారావు

సీఐపై సీపీకి ఫిర్యాదు

గురుద్వారా, న్యూస్‌టుడే: తనను అవమానించినట్లు మాట్లాడారని ద్వారకా పోలీస్‌స్టేషన్ సీఐపై ఓ న్యాయవాది పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ గురువారం ఫిర్యాదు చేశారు. ద్వారకానగర్‌లో నివాసముంటున్న సునీల్, కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరులు. మహ్మద్ అక్బర్ అనే వ్యక్తికి తమ ఇంటిని నాలుగేళ్ల లీజుకు ఇచ్చారు. ఇటీవల ఇరువురి మధ్య బేధాభిప్రాయాలు రావడంతో అక్బర్ ద్వారకా పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్బర్ తరపు న్యాయవాది సత్యనారాయణమూర్తికి, సీఐకు స్టేషన్ ఆవరణలో వాగ్వాదం జరిగింది. దీంతో తనను అవమానించారంటూ సత్యనారాయణ సీపీ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సీఐను వివరణ కోరగా స్టేషన్‌కు వచ్చి సీఐ అని గౌరవం లేకుండా ఏకవచనంతో న్యాయవాది మాట్లాడారని కేసు తాలూకా వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

సేవకులకు సత్కారం

సీతంపేట, న్యూస్‌టుడే: వివిధ సంస్థలను స్థాపించి సేవలందిస్తున్న పలువురిని సత్య సుమధుర స్వరాలు, ఘంటసాల సుమధుర స్వరాలు సంగీత సేవా సంస్థలు, శ్రీజగన్మాత కళా సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు గురువారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంఘం నేత కట్టా మల్లేశ్వరరావును, ఆధ్యాత్మిక గురువు ఎంవీ రాజశేఖర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు వెంకటరమణ, పృథ్వీ, 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, వియ్యపు చిన్నారావు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కేవీఎస్‌మూర్తి, సాహితీవేత్త డీవీ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

కట్టా మల్లేశ్వరరావును సత్కరిస్తున్న నిర్వాహకులు, అతిథులు

న్యాయ విచారణకు డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జరుగుతున్న అవినీతిపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని సీఐటీయూ(సిటూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింగరావు డిమాండ్ చేశారు. గురువారం జగదాంబకూడలి వద్ద సిటూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఉక్కును నిర్వీర్యం చేసేలా కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. సొంతగనులు లేక ఉత్పత్తి తగ్గిపోయి, నాణ్యతా ప్రమాణాలపై ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిటూ నాయకులు లోకనాథం, జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ.కుమార్, మణి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

జగదాంబకూడలిలో సిటూ నాయకుల నిరసన

PUBLIC NOTICE

[illegible]

J. VINAY KUMAR Advocate
VISAKHAPATNAM-20
Mob: 9100627666 - vinayjamana@gmail.com

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి గాజువాక దరి చినగంట్యాడ ప్రాంతానికి చెందిన జె.రమణ ప్రసాద్ గురువారం రూ.1,00,116 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు నరసింగరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత రమణ ప్రసాద్

శ్రీలంకకు పయనమైన సరోజిని

గాజువాక, న్యూస్‌టుడే: పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 10 వరకూ శ్రీలంకలో జరగనున్న సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు గాజువాక చిట్టినాయుడుకాలనీకి చెందిన దివ్యాంగురాలు చీర సరోజిని గురువారం పయనమయ్యారు. ఫెడరేషన్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ సుబింద్ర కొఠారి ఆహ్వానం మేరకు ఈమె పారా త్రోబాల్ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా పారా అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు ఆమెను అభినందించారు.

వైద్యం అందించి.. కుటుంబానికి అప్పగించి..

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: ఒడిశాకు చెందిన తుకున (52) కొంత కాలం క్రితం మతిస్థిమితం లేకుండా గాజువాక ఎన్ఏడీకూడలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండగా.. బుచ్చిరాజుపాలెం నిరాశ్రయుల వసతి గృహం మేనేజర్ మమత స్పందించి వసతి గృహానికి తీసుకొచ్చారు. మెరుగైన వైద్యం అందించి అతడి నుంచి వివరాలు సేకరించారు. శ్రద్ధా ఫౌండేషన్ సభ్యుల సభ్యుల సహకారంతో ఒడిశాలోని కుటుంబసభ్యుల చెంతకు ఆ వ్యక్తిని చేర్చినట్లు మమత తెలిపారు.

రారండోయ్ వేడుక చేద్దాం..

నేడు మెగా పీటీఎం-3.0

గోపాలపట్నం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య నందించడంతో పాటు విద్యార్థులు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు తెలుసుకునేలా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ (పీటీఎం) నిర్వహిస్తున్నారు. శుక్రవారం అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వీటిని నిర్వహించేందుకు మార్గదర్శకాలు విద్యాశాఖ విడుదల చేసింది. గత ఏడాది జులై 10న పీటీఎం-2.0 నిర్వహించారు.

పాఠశాలను ముస్తాబు చేస్తున్న విద్యార్థులు

వివిధ ఆటల పోటీలు: ★ కార్యక్రమంలో భాగంగా ఉదయం తల్లిదండ్రులు, సామాజిక సేవకులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులను సాదరంగా ఆహ్వానించి పిల్లల వద్ద కూర్చోబెడతారు.
★ ఉదయం 9 నుంచి 12.45 గంటలకు ముగిసేలా ప్రణాళికలు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చిస్తారు. బడులను అందంగా తీర్చిదిద్దడంతోపాటు విద్యార్థులకు ప్రగతి నివేదికలు, ఆరోగ్యకార్డులు ఇస్తారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు.

ఇవీ ప్రయోజనాలు: ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వాతావరణం తీసుకురావడం ★ దాతల సాయంతో బడుల అభివృద్ధి ★ పిల్లల చదువు, నైపుణ్యాలు, ఇష్టాలు గుర్తింపు ★ పిల్లల నడవడిక అంచనా ★ భవిష్యత్తు అవకాశాలపై అవగాహన ★ పిల్లలు సన్మార్గంలో నడిచేలా దిశానిర్దేశం

ఏర్పాట్లు పూర్తి చేశాం: మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశాం. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడుతుంది. ఉత్తీర్ణతను పెంచేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయి. ఈ వేడుకలను పండగలా చేసుకుంటున్నాం. – డి.దివాకర్, గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారి

ఇదీ పరిస్థితి..: గోపాలపట్నం మండలం పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాలలు-27, ప్రాథమికోన్నత పాఠశాల-2, జెడ్పీ ఉన్నత పాఠశాలలు -5, జీవీఎంసీ ఉన్నత పాఠశాలలు-4, రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలు-4, జూనియర్ కళాశాల ఒకటి ఉంది. వీటిలో దాదాపు 11 వేలమంది విద్యార్థులు చదువుతున్నారు.

మార్గదర్శకాలివి...: విద్యార్థులంతా ఏకరూప దుస్తులు, బెల్ట్, సాక్సులతో కూడిన బూట్లు ధరించి హాజరుకావాలి. తల్లిదండ్రుల్ని విద్యార్థులే ఆహ్వానించాలి. నిర్వహణ ఖర్చులు స్కూల్ కాంపోజిట్ గ్రాంట్, మెగా పీటీఎం కోసం ప్రత్యేకంగా విడుదల చేసే నిధులను వినియోగించాలి.

క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే పల్లా

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన రాష్ట్ర, జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ చూపి పతకాలు సాధించిన క్రీడాకారులను గురువారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందించారు. అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల్లో ఇద్దరు రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ, రజిత పతకాలు, పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పతకాలు సాధించారు. వీరందరూ ఎమ్మెల్యేను గురువారం ఆయన కార్యాలయంలో కలిశారు. వీరిని అభినందించిన ఎమ్మెల్యే భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు.

క్రీడాకారులతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఘనంగా దత్త జయంతి

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలోని శ్రీ శిర్డీసాయి ధ్యాన మందిరంలో గురువారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం పల్లకీ సేవలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం) న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం, రెడ్డి వీధి, గొల్లవీధిలో సుమారు రూ.48.70 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన గురువారం చేశారు. పనుల విభాగం డీఈ వెంకటలక్ష్మీ, అరుణ్‌కుమార్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: **సమస్య:** పీలానగర్ రోడ్‌నెంబర్-9లో పైపు లైను లీకు వల్ల తాగునీరు వృథాగా పోతోంది. -బీవీఎస్ రెడ్డి, పీలానగర్, **సమాధానం:** సిబ్బందిని పంపి అవసరమైన చర్యలు తీసుకుంటాం. -కిరణ్ కుమార్, ఏఎండబ్ల్యూ, ?: తోటలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -సుబ్రహ్మణ్యం, తోరడ, ✓: సిబ్బందికి తగిన ఆదేశాలిస్తాం. -శేషాద్రి, జెడ్పీ
గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెంలో మురుగుకాల్వల్లో తుప్పలు, డొంకలు తొలగించాలి. -నాయుడు, ఎల్లపువానిపాలెం, ✓: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. - రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ?: జీవీఎంసీ 92వ వార్డు సందమూర్తినగర్ రోడ్డు అధ్వానంగా తయారైంది. - సురేశ్, సందమూర్తినగర్, ✓: రోడ్డు మరమ్మతులు చేపడతాం. - వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

చెత్త తొలగింపు | స్పందనకు వందనం

గాజువాక: టీసీ రోడ్డు పెట్రోల్‌బంక్ వద్ద చెత్త, చెదారంతో నిండి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎట్టకేలకు శుభ్రం చేశారు. 'ఈనాడు'లో గతనెల 27న 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన వార్త వచ్చిన సంగతి తెలిసిందే. స్పందించిన సంబంధిత అధికారులు చెత్త, అడ్డంకులను తొలగించారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

అగనంపూడి, న్యూస్‌టుడే: నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక ఒత్తిళ్లను నియంత్రించుకోవడం ద్వారా మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని సైక్రియాటిస్ట్ డాక్టర్ నిత్య తెలిపారు. గురువారం జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం కింద అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో ఏర్పాటైన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోవిందరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నిత్య

హస్తకళా ప్రదర్శన ప్రారంభం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కళాక్షేత్రంలో హస్తకళా ప్రదర్శన, అమ్మకాలను ఉక్కు జీఎం(హెచ్ఆర్)ఎం.మధుసూదనరావు గురువారం ప్రారంభించారు. కళాక్షేత్రం కార్యదర్శి డొక్కా నరసింగరావు మాట్లాడుతూ.. ఉక్కునగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్ఏ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.రావు, వరప్రసాద్, శ్రీనాథ్, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: పౌర్ణమి సందర్భంగా ఉక్కునగరంలో వేంకట గిరి ప్రదక్షిణను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉక్కునగరం పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు భావనారాయణ, మనోజ్, హరి తదితరులు పాల్గొన్నారు.

అధిక పింఛనుకు మరో అవకాశం ఇవ్వాలని వినతి

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు ఉద్యోగులకు అధిక పింఛనుకు మరో అవకాశం ఇవ్వాలని, గ్రాట్యుటీ సీలింగ్‌ను సమానంగా 25 లక్షలకు పెంచాలని కోరుతూ ఉక్కు అధికారుల సంఘం, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర కార్మికశాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజేకు వినతిపత్రం సమర్పించారు. దిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో గురువారం ఈ మేరకు కలిసి విన్నవించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు కాటం ఎస్.ఎస్.చంద్రరావు, కె.వి.డి.ప్రసాద్, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి.కె.తోమర్ ఉన్నారు.

కేంద్ర కార్మిక శాఖ సహాయమంత్రికి వినతిపత్రం అందించిన ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు

కొండచిలువ కలకలం

మల్కాపురం, న్యూస్‌టుడే: యారాడ డాల్ఫిన్ హిల్స్‌లోని నేవీ క్వార్టర్స్‌లో భారీ కొండచిలువను చూసి స్థానికులు పాములు పట్టే నాగరాజుకు సమాచారం అందించారు. అతను కొండచిలువను చాకచక్యంగా పట్టుకోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టుకున్న పామును నివాసాలకు దూరంగా వదిలేయనున్నట్లు నాగరాజు తెలిపారు.

ప్రభుత్వ ప్రాధాన్య అంశాల అమలుపై దృష్టి

వన్‌టౌన్: ప్రభుత్వ ప్రాధాన్య అంశాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హరేంధిరప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

త్వరితగతిన వంతెన పనులు పూర్తిచేయాలి

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే: నిర్దేశించిన కాలపరిమితి లోపు ఆర్వోబీ వంతెన పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ గుత్తేదారులను ఆదేశించారు. గురువారం ఎన్ఏడీ పైవంతెన సమీపంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లో జనవరి 15లోగా పూర్తిచేసి, ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను, గుత్తేదారు సంస్థ ప్రతినిధులకు ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడొద్దన్నారు. పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదన్‌రావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్లానును పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

కార్మిక సమస్యలు పరిష్కరించాలని వినతి

సింధియా, న్యూస్‌టుడే: ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ సింగ్‌కు గురువారం జిల్లా ఇంటక్ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయనకు విశాఖపట్నం విమానాశ్రయంలో జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాజశేఖర్, బోగవిల్లి నాగభూషణం స్వాగతం పలికారు. నగరంలోని పలు సంస్థలకు చెందిన కార్మిక సమస్యలను ఆయనకు వివరించారు. సిరుకొండ రామచంద్రరావు, పీవీఎస్ మూర్తి, తదితరులు ఉన్నారు.

సంజయ్‌కుమార్‌సింగ్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా ఇంటక్ నాయకులు

98వ రోజుకు ఎన్ఎంయూ దీక్షలు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: విశాఖ స్టీల్‌సిటీ డిపో తరలింపు ప్రక్రియను నిలిపివేయాలని ఎన్ఎంయూఏ చేపడుతున్న రిలే దీక్షలు గురువారం 98వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు డిపో మేనేజర్ గౌతమ్‌చటర్జీ, సెక్యూరిటీ హెడ్ గార్డు సత్యారావులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. డిపో తరలింపు ప్రక్రియ అడ్డుకోవడానికి ఎన్ఎంయూఏ చేస్తున్న ప్రయత్నం విజయవంతం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే సింహాచలం డిపో ఎన్ఎంయూఏ సంఘం ప్రతినిధులు కూడా దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జి.సాయిరామ్, ఎంఎస్ వాసు, కేకే రావు తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

వేతనాల అంశంపై ఫిర్యాదు

ఉక్కునగరం: విశాఖ ఉక్కు యాజమాన్యం నవంబర్ 15న ఉత్పత్తి లక్ష్యాలతో ముడిపెట్టి జీతాలు చెల్లింపు ఉత్తర్వులు చట్ట విరుద్ధమనిపేర్కొంటూ డీపీఈ కేంద్ర కార్యాలయంలో ఫిర్యాదు చేసి, సంబంధిత సంయుక్త కార్యదర్శితో చర్చించినట్టు ఉక్కు అధికారుల సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ విషయాలపై కేంద్ర ఉక్కు శాఖ అధికారుల వివరణ కోరతామని సంబంధిత అధికారి అన్నారని అధికారుల సంఘ ప్రతినిధులు తెలిపారు.

మత్తు పదార్థాలతో అనర్థాలు

గాజువాక: చైతన్య మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గాజువాక పాఠశాల ఆవరణలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల శ్రమదానం, మొక్కలు నాటి పర్యావరణపై ప్రచారం చేపట్టారు. ప్రిన్సిపల్ చంద్రమహాలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీఓలు సంతోషి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు

ఉత్సాహంగా పాటల పోటీలు

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: త్రిశక్తి భజన మండలి, భజరంగీ భజన మంజరి, హిందూధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో భజన యజ్ఞం-10లో భాగంగా గురువారం చిన్నారుల పాటల పోటీలు సందడిగా సాగాయి. పలు ప్రాంతాల నుంచి వచ్చిన బాలబాలికలు సంప్రదాయ గీతాలతో మైమరిపించారు. భజన యజ్ఞం నిర్వాహకులు బి.రాజారావు, అమ్మాజీ పాల్గొన్నారు.

రౌడీషీటర్‌పై మహిళ ఫిర్యాదు

గాజువాక: రౌడీషీటర్ పి.కృష్ణ తన ఇంట్లోకి వచ్చి దాడి చేశాడంటూ ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లయ్ ఏఎస్ఓ టి.కృష్ణ సతీమణి కృష్ణకుమారి గాజువాక పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. మీ ఆయనను చంపేస్తానని, అడిగిన డబ్బు ఇవ్వాలంటూ దౌర్జన్యానికి దిగి దుర్భాషలాడాడని, తాను ప్రతిఘటించడంతో పారిపోయాడని ఆమె పోలీసులకు వివరించారు. దీనిపై సీఐ పార్థసారథి వివరణ కోరగా.. వాస్తవాలను పరిశీలిస్తున్నామని, విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు

విశాఖ ఉక్కు ఉద్యమానికి రాహుల్‌గాంధీ సారథ్యం వహించాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యమానికి రాహుల్‌గాంధీ సారథ్యం వహించేలా కృషిచేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఏఐసీసీ అధికారి ప్రతినిధి సునీల్ అహిరే, పీసీసీ ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్‌లను కోరారు. ఈ మేరకు వారికి వినతి పత్రం అందజేశారు. నగర పర్యటనలో ఉన్న సునీల్ అహిరే ఉక్కు కార్మిక సంఘాలతో గురువారం భేటీ అయ్యారు. ప్రస్తుత ఉక్కు పరిస్థితులను తెలుసుకున్నారు. జె.అయోధ్య రామ్, కె.ఎస్.ఎన్.రావు, మహ్మద్ అలీ, ప్రియాంక దండి, గవర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. జెర్రిపోతుల ముత్యాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, అమర్ జహా బేగ్, ఎల్.ఎస్.హాసిని వర్మ, గౌతమ్ కుమార్, పోరాట కమిటీ నాయకులు


సునీల్ అహిరే, వేగి వెంకటేష్‌లకు వినతిపత్రం అందిస్తున్న ఉక్కు పోరాట కమిటీ ప్రతినిధులు

ఉక్కు నిర్వాసితులను ఆదుకోవాలి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: అన్నివిధాలా నష్టపోయిన ఉక్కు నిర్వాసితులను ఆదుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు గురువారం ఉక్కు నిర్వాసిత నిరుద్యోగ, కాంట్రాక్టు కార్మిక సంఘాలు విన్నవించుకున్నాయి. నగరంలోని క్యాంపు కార్యాలయంలో భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు ఉమ్మిడి అప్పారావు, పితాని భాస్కర్‌లు మాధవ్‌ను కలిసి పలు సమస్యలు వివరించారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.


భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిర్వాసిత సంఘాల ప్రతినిధులు

విద్యార్థులకు సంఘాల బాసట

గాజువాక, న్యూస్‌టుడే : పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు బాసటగా నిలవాలని జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి అన్నారు. నడుపూరు హైస్కూలు ఆవరణలో గురువారం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న పేద విద్యార్థులకు ఉన్ని వస్త్రాలు, విద్యాసామగ్రి అందజేశారు. అమెరికాలో స్థిరపడ్డ షేక్ చాంద్‌పాషా విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని జెడ్సీ అన్నారు. హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్, సహాయ కమిషనర్ రామనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ బాబ్జీ, సభ్యులు శ్రీనివాస్, ఇందిరా, కల్యాణి పాల్గొన్నారు.

విద్యార్థులతో జెడ్సీ శేషాద్రి, హెచ్ఎం శ్రీనివాస్ తదితరులు

ఉత్పత్తితో జీతాలను ముడిపెట్టడం తగదు

గాజువాక, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కులో ఉత్పత్తికి అనుగుణంగా జీతాలు ఇవ్వాలని యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు గురువారం ఉక్కు టీఎన్‌టీయూసీ నాయకులు వినతులు అందజేశారు. సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, యూనియన్ నాయకులు నమ్మి సింహాద్రి, నరేంద్రకుమార్, సోమునాయుడు, చిన్నారావు, శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు వినతిపత్రం అందజేస్తున్న టీఎన్‌టీయూసీ ప్రతినిధులు

ప్రకటన

మహారాజశ్రీ నిడదవోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No. : 55/2023
EP No. : 5/2021
OS No. : 192/2010

1. Sri Gottumukkala Venkata Satyanarayana Raju (Died) ... Petitioner / DHr
Petitioners / Lrs of Deceased DHr/Palintiff :
2. Smt. Gottumukkala Venkata Lakshmi, W/o. Late Venkata Satyanarayana Raju, Hindu, Female, Age : 55 years, Door No.1-2-40, Satyam Residency, Floor No.6, PH-1, Vamsi Krishna Nagar, Street No4, Sivaraopeta, Bhimavaram, W.G.Dist.,
3. Sri Gottumukkala Lakshmipathi Raju, S/o. Late Venkata Satyanarayana Raju, Hindu, Male, Age : 32 years, Cultivation Business, Door No.1-2-40, Satyam Residency, Floor No.6, PH-1, Vamsi Krishna Nagar, Street No.4, Sivaraopeta, Bhimavaram, W.G.Dist.,
4. Smt. Penmetsa Lakshmi Tulasi, D/o. Late Venkata Satyanarayana Raju, Hindu, Female, Age : 30 years, Properties : R/o. 402, 4th Floor, Sri Karthik Paradise, Road No.4, Venkataraya Nagar, Nizampeta, Medchal-Malkajgiri, Hyderabad City, Telangana State.
And
Respondents/JDRs / Defendants :
1. Sri Karinki Nageswara Rao - Died
2. Karinki Venkata Ramana, S/o. Late Nageswara Rao, Age 49 years, Hindu, Male, Business , Resident of Quarter No.518-A, Sector No.16, Streel Nagar, Ukku Nagar, Visakhapatnam
3. Karinki Uma Maheswara Rao, S/o. Late Nageswara Rao, Age 41 years, Hindu, Male, Srinagar Colony, Flat No.24, S.A.Nagar, Hyderabad, Telangana State.
ప్రతివాదులు 2nd JDR : Karinki Venkata Ramana, S/o. Late Nageswara Rao, Age 49, Hindu, Male, Business, Resident of Quarter No. : 518-A, Sector No.16, Steel Nagar, Ukku Nagar, Visakhapatnam.
యీ నెంబరులో ప్రతివాదికి దావా సమను కోర్టు ద్వారాను రిజిష్టర్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపిచిన్న అమలు జరగనందున శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది.
2nd JDR : Karinki Venkata Ramana, S/o. Late Nageswara Rao, Visakhapatnam. అను వారు ది.15-12-2025 తేదీన పై కోర్టు వారు పిలిపించే వైనుకు ఉదయం గం.10.30 లకు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచుకొనవలెను లేని యెడల ఎక్స్‌పార్టీ చేసి పరోక్షమున తీర్మానించడమగును.
P.Venkanna Babu, B.Com, B.L., Advocate, Nidadavole, E.G.Dist., Cell : 93476 26143

యూకో బ్యాంక్ – హెచ్ఎస్ కాలనీ బ్రాంచ్

ఎస్సీ-26, హెచ్ఎస్ఎల్ కాంప్లెక్స్, గ్రాంధీ గ్రామ్, స్కిండియా, విశాఖపట్నం-530005. E-mail: hinshi@ucobank.co.in, Ph: 0891-2577352

{(Rule 8(1)} **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారము **యూకో బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 యొక్క సబ్ -సెక్షన్ (12) కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ తిరువీధుల సత్యనారాయణ (ఋణగ్రహీత) మరియు శ్రీ తిరువీధుల నరేష్ బాబు (సహ-ఋణగ్రహీత) మరియు శ్రీమతి తిరువీధుల నాగమణి, భర్త : టి.వి. సత్యనారాయణ (హామీదారు), నివాసం:** డోర్ నెం.70-1-15/జి, వార్డు నెం.46, ప్లాట్ నెం.26, మూలగడ గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం జిల్లా. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.40,74,859.86 పై** (అక్షరాల నలభై లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేదీ.22-09-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత మరియు/లేదా హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 8 ప్రకారము ఈ రోజున దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.01.12.2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఋణగ్రహీత చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.40,74,859.86 పై** (అక్షరాల నలభై లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) **తేది.30.04.2025** వరకు డెబిట్ చేయబడిన వడ్డీతో కలిపి మరియు చెల్లింపు చేయు తేదీ వరకు వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥ వాటితో కలిపి **యూకో బ్యాంక్** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

గమనిక : తేది.22.09.2025 నాటి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత తేది.30.09.2025న సిసి ఖాతా 09660510000267 నకు రూ.30,440/- జమ చేయబడినది మరియు మొత్తం మిగిలిన బకాయి రూ.40,69,399.91 పై.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత మరియు / లేదా హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

1. గాజువాక సబ్ రిజిష్టరు ఆఫీస్ వద్ద తేది.15.03.2017న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.1946/2017 ప్రకారం తిరువీధుల నాగమణి, భర్త : టి.వి. సత్యనారాయణ గారి పేరున కలదు.
2. విశాఖపట్నం సబ్ రిజిష్టరు ఆఫీస్ వద్ద తేది.10.09.1984న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.11184/1984 ప్రకారం శ్రీమతి కవిత సత్యవతి గారి పేరున కలదు.

ఆస్తి వివరణ: విశాఖపట్నం జిల్లా, గాజువాక ఎస్ఆర్ఓ, విశాఖపట్నం టౌన్, ప్లాట్ నెం.26, వార్డు నెం.46, సమీప డోర్ నెం.70-1-15/జి, ఎస్.నెం.16/38, మున్సిపల్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.1086268266 (పాత నెం.100006/20223), మూలగడ గ్రామం, గాజువాక మండలం వద్ద 178.095 చ॥మీ॥లు లేదా 213 చ॥గ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.25, **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** నేవల్ కాంపౌండ్ గోడ, **ఉత్తరం :** నేవల్ కాంపౌండ్ గోడ.

తేది : 01-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం యూకో బ్యాంక్

Happy Birthday Greetings to "GANDHAM" Garu
Many more Happy Returns of the day
Sri GANDHAM SRINIVASA RAO Garu
GVMC 76th Ward Corporator
GVMC Deputy Floor Leader
Grand Alphaa Restaurants
Old Gajuwaka Jn., VSP-26
9866332923
INDRA KUMAR

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
సులభంగా... సంతోషంగా
FREE SEMINAR
DECEMBER 7th SUNDAY 11 AM, 3 PM, 7 PM
HOTEL MEGHALAYA Old Gajuwaka Junction, Krishna Achieve's, GNT Rd, Beside Alpha Hotel GAJUWAKA.
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

జన్మదిన శుభాకాంక్షలు
గం॥ గంధం శ్రీనివాసరావు గారు
GVMC 76వ వార్డు కార్పొరేటర్, GVMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్
PRANAV SHAKTI REALTORS & BUILDERS
VIYYAPU TATARAO
Managing Partner
Pedagantyada, VSP-41

Grand Opening
Pelli Poola Jada
A Complete House of Wedding Accessories
పెళ్ళి పూల జడ
ON FRIDAY, 5 DECEMBER 2025 at GAJUWAKA
OFFERING AN UNPARALLELED SHOPPING EXPERIENCE AND WIDE RANGE OF PRODUCTS OF
BRIDAL BANGLES
DESIGNER BANGLES
GERMAN SILVER ITEMS
WOMEN ACCESSORIES
FANCY ITEMS
1GM JEWELLERY
HAIR EXTENSIONS
HAIR ACCESSORIES
COSMETICS
POTLI N PAPER BAGS
DECORATIVE ITEMS
FESTIVAL ITEMS
WEDDING ITEMS
and Many More..
BESIDE BEST WESTERN RAMACHANDRA HOTEL, OLD GAJUWAKA, VISAKHAPATNAM
CELL: 9849555171, 9959432686

(c) eenadu

సీఎం సభకు సర్వం సిద్ధం

నేడు భామిని రానున్న చంద్రబాబు

ట్రయల్ రన్‌లో భాగంగా వచ్చిన హెలికాప్టర్

ఉదయం
- 10:20 హెలికాప్టర్లో భామిని రాక
- 10:30 కనీస పఠన సామర్థ్యం హామీ ఇచ్చే కార్యక్రమం పాఠశాలలో ప్రారంభం.
- 10:50 మంత్రి లోకేశ్‌తో కలిసి పాఠశాల స్పోర్ట్స్ గది, నైపుణ్యాభివృద్ధి గది, జీవశాస్త్రం ప్రయోగశాలల సందర్శన
- 11:15 విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశానికి హాజరు
- 11:30 తరగతి గదిలో బోధనకు సంబంధించి ఉపాధ్యాయుడి వినూత్న అంశాల ప్రదర్శన
- 11:45 విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఫొటో సెషన్
- 11:50 ప్రజావేదికకు సీఎం రాక

మధ్యాహ్నం
- 12:00 ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రసంగం
- 12:20 మంత్రి లోకేశ్ ప్రసంగం
- 12:40 ఆత్మరక్షణ నైపుణ్యంపై విద్యార్థుల ప్రదర్శన
- 12:45 ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం
- 1:25 విద్యార్థులతో కలిసి సీఎం మధ్యాహ్న భోజనం
- 2:00 తిరుగు ప్రయాణం



పార్వతీపురం, భామిని, సీతంపేట, పాలకొండ, న్యూస్‌టుడే: మన్యం జిల్లా భామిని మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పాల్గొనాల్సిన సభకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో మెగా పేరెంట్, టీచర్ సమావేశానికి ఆయన హాజరు కానున్నారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంలో కనీస సామర్థ్యం అందిస్తామని ఈ వేదికపై హామీ ఇవ్వనున్నారు. ఉదయం 10.20 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ముఖ్యమంత్రి, మానవవనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. గురువారం హెలికాప్టర్, సీఎం వాహన శ్రేణితో ట్రయల్ రన్ నిర్వహించారు. పాలకొండ డీఎస్పీ రాంబాబు, ఇతర అధికారులు బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు.

సభా ప్రాంగణంలో భద్రతా బలగాలు

నేడు శివమణికి సన్మానం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఘంటసాల జయంత్యుత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ డ్రమ్స్ వాయిద్య కళాకారుడు శివమణిని ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సంగీత దర్శకుడు ఎం.భీష్మారావు సారథ్యంలో 12 గంటల నిర్విరామ ఘంటసాల సినీ సంగీత స్వరార్చన ఉంటుందన్నారు. సుమారు 20 మందికిపైగా గాయనీగాయకులు శ్రోతలను అలరించనున్నట్లు చెప్పారు.

కార్యకర్తల బలంతో నడిచే పార్టీ తెలుగుదేశం

శ్రేణులతో మంత్రి లోకేశ్

పార్వతీపురం, భామిని, సీతంపేట, న్యూస్‌టుడే: కార్యకర్తల బలంతో నడిచే పార్టీ తెలుగుదేశం అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మన్యం జిల్లా భామినిలో పాలకొండ నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు, పార్టీ నేతలతో ప్రత్యేక సమావేశం గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాం.. చేసిన వాటిని చెప్పుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సాంకేతికతతో పనితీరు మదింపు చేసుకుని నేడు ఉత్తమ కార్యకర్తలుగా వెలుపు(?)ను గుర్తించినట్లు తెలిపారు. కొంతమంది నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కార్యకర్తలే ఎల్లవేళలా మాతో ఉంటున్నారని అభినందించారు. చంద్రబాబు నాయుడును అన్యాయంగా 53 రోజులు జైలులో ఉంచినప్పుడు శ్రేణులంతా తమ కుటుంబానికి అండగా నిలబడ్డారని అన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు.

మంత్రికి సమస్య విన్నవిస్తున్న దివ్యాంగురాలు

ఉత్తరాంధ్రే వెన్నెముక

సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో 34 సీట్లకు 31 సీట్లు మన అభ్యర్థులు గెలిచారని, గిరిజన ప్రాంతంలోనూ 2004 తరువాత అత్యధిక సీట్లు సాధించామన్నారు. ఈ విజయం మనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. గిరిజనుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఉత్తరాంధ్ర ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతమని, ఇప్పుడు బ్యాక్‌బోన్ ప్రాంతమని ప్రకటించారు. చిత్తశుద్ధి, పట్టుదలతో ముందుకు సాగుదామని అన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి

ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. తర్వాత ఉత్తమ కార్యకర్తలకు అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యకర్తలతో ఫొటో దిగి, వారితో ఉత్సాహంగా గడిపారు. పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి దామచర్ల సత్య, తెదేపా అరకు పార్లమెంటరీ ఇన్‌ఛార్జి, జీసీసీ ఛైర్మన్ కె.శ్రవణ్‌కుమార్, పాలకొండ పార్టీ ఇన్‌ఛార్జి పి.భూదేవి పాల్గొన్నారు. మంత్రి లోకేశ్‌ను కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు వర్గాలు తమ సమస్యలపై వినతిపత్రాలను అందజేశాయి.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, సంధ్యారాణి, తదితరులు

అధికారులూ... విని వెళ్లిపోతామంటే ఊరుకోం!

డీఆర్సీ సమావేశంలో మంత్రి అనిత ఆగ్రహం

ఈనాడు, విజయనగరం

పలు అంశాలపై డీఆర్సీ సమావేశాల్లో చర్చిస్తున్నాం.. నిర్ణయాలు అమలు చేయాల్సిన అధికారులు విని.. వదిలేస్తామంటే ఊరుకునేది లేదని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన డీఆర్సీ సమావేశంలో ప్రాధాన్యాంశాలవారీగా ఆమె సమీక్షించారు. గత సమావేశ అంశాల అమలు లోపాలపైనా ప్రశ్నించారు.

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రులు అనిత, కొండపల్లి తదితరులు

'ఈనాడు' కథనంపై చర్చ

గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో బల్క్ మిల్క్ కలెక్షన్ సెంటర్ల భవనాల నిర్మాణంలో అక్రమాలు, అవినీతి జరిగాయని తన దృష్టికి వచ్చిన విషయమై విచారణ జరిపి నివేదించాలని ఆదేశించానని మంత్రి అన్నారు. దీనిపై పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ బదులిస్తూ అప్పట్లో భవనాల నిర్మాణానికి కలెక్టర్ భూ కేటాయింపులు జరిపారన్నారు. చర్యల నివేదికలో మీరేమిచ్చారు.. అని మంత్రి ప్రశ్నించారు. అది నా అంశం కాదని, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖదని ఆయన బదులిచ్చారు. దీంతో నివేదిక ఏదీ.. ఎంత కాలం నుంచి పనిచేస్తున్నారు.. ఇదేనా సమాధానం.. అని మంత్రి మండిపడ్డారు. భవనాల నిర్మాణంలో అక్రమాలు జరిగాయా.. లేదా.. వీటికి సమాధానాలు మీ నివేదికలో ఉండాలి కదా.. అన్నారు. ప్రజోపయోగ కోణంలో మా దృష్టికి వచ్చిన అంశాలపై సమగ్ర నివేదికలు కోరతాం.. విచారణ జరిపి సమగ్ర నివేదికలు అందజేయాలి.. సమావేశం తర్వాత విన్నది ఇక్కడే విడిచిపెట్టి వెళ్తామంటే కుదరదు.. అని హెచ్చరించారు. వీటికి సంబంధించిన సామగ్రిని ఇతర భవనాలకు వినియోగించామని పీఆర్ ఎస్ఈ శ్రీనివాసరావు చెప్పబోతుంటే మంత్రి జోక్యం చేసుకున్నారు. ఈ రోజు 'ఈనాడు' దినపత్రికలో కథనం చదివా.. వాస్తవాలను కప్పిపుచ్చేలా నివేదికలు ఉంటున్నాయని రాశారు. మీరు చెబుతున్న సమాధానాలు ఆ కథనాన్ని బలపర్చేలా ఉన్నాయని వ్యాఖ్యానించారు.

జవాబుదారీతనం లేదు..

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు వివిధ అంశాలపై చర్చిస్తున్నా కొందరు అధికారుల్లో జవాబుదారీతనం లేదని రాజాం ఎమ్మెల్యే మురళీమోహన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందడం లేదని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. 900 క్యూసెక్కుల్లో 250 కూడా వినియోగించలేకపోతున్నామని డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున చెప్పారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులపై పది రోజుల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు.

సంబంధం లేకుంటే ఎందుకొచ్చారు?

చెరకు పరిశ్రమ యజమానులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించినా ఎందుకు చర్చించలేదు.. అని షుగర్ కేన్ కమిషనర్ సత్యనారాయణను మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. చెరకు కొనుగోలు, ధర చెల్లింపుపై గతంలో ప్రజాప్రతినిధులతో సమావేశమై నిర్ణయాలు తీసుకునేవారని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. తనకు సంబంధం లేదని అధికారి బదులివ్వగా.. మరి సమావేశానికి ఎందుకొచ్చినట్లు.. అని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సంకిలి చక్కెర కార్మాగారానికి మూడు లక్షల టన్నుల చెరకు సరఫరా జరగకపోతే మూతపడుతుందని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశం నిర్వహించాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన పేర్కొన్నారు.

ఉద్యాన పంటల సాగు బాగు

జిల్లాలో ఉద్యాన పంటల సాగు రైతులకు లాభదాయకమని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే బేబీనాయన, ఎమ్మెల్సీ సురేష్‌బాబు సూచించారు. సెర్ప్‌తో అనుసంధానం చేసి వృద్ధి రేటు పెంచేందుకు ప్రయత్నిద్దామని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. రీ సర్వే లోపాల సవరణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గృహ నిర్మాణ లబ్ధిదారుల పేర్ల అప్‌లోడ్‌లో అక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. సమావేశానికి ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, కావలి గ్రీష్మ, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, జేసీ సేధుమాధవన్, ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.

అదనపు ధాన్యం ఎందుకు?

జిల్లాలో మిల్లర్లు క్వింటాకు అయిదు కేజీల ధాన్యం అదనంగా ఇవ్వాలని కోరుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని మంత్రి అనిత అన్నారు. అదనంగా ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఈ విషయమై రెండు ఫిర్యాదులు వచ్చాయని పౌరసరఫరాల సంస్థ డీఎం శాంతి చెప్పారు. బొబ్బిలి ప్రాంతంలో సంపద స్వర్ణ సాగు చేసిన రైతులు ధాన్యం విక్రయిస్తామంటే మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. మెరకముడిదాం మండలంలో బయట రైతుల పేరిట ఈ పంట నమోదు చేశారన్నారు. చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు.

వేంకటేశం.. విరుల శోభితం

నగరంలోని తితిదే కల్యాణ మండపంలో వేంచేసిన వేంకటేశ్వరస్వామికి గురువారం పూలంగి సేవ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పూలంగి సేవ జరిగింది. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

అవగాహనా రాహిత్యంతోనే సైబర్ నేరాలు

డీఐజీ గోపీనాథ్ జెట్టి

మాట్లాడుతున్న డీఐజీ గోపీనాథ్ జెట్టి. చిత్రంలో ఏఎస్పీ సౌమ్యలత, డీఎస్పీ రాఘవులు

రాజాం, న్యూస్‌టుడే: అవగాహనా రాహిత్యంతో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. రాజాం పోలీసు స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. రిసెప్షన్, ట్యాబ్‌లు వినియోగంపై ఆరా తీశారు. కంప్యూటర్‌లో దస్త్రాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. విద్యావంతులే సైబర్ ఉచ్చులో చిక్కుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పెట్టుబడి, రుణాలు, రాయితీల పేరుతో సామాజిక మాధ్యమాల్లో సైబర్ నేరగాళ్లు విసురుతున్న వలలో చిక్కుకుని రూ.లక్షల్లో పోగొట్టుకుంటున్నారన్నారు. మోసం జరిగిన తొలి గంటలోనే 1930 నంబరు లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల రహిత సమాజం లక్ష్యంగా ప్రజలను చైతన్యపర్చేందుకు 21 రోజులుగా 'అభ్యుదయం' సైకిల్ యాత్ర జరుగుతోందని, ఇచ్ఛాపురంలో ముగుస్తుందని చెప్పారు. 25 వేల మంది విద్యార్థులు భాగస్వామ్యమయ్యారన్నారు. ఇబ్బందుల్లో ఉంటే 112కు ఫోను చేస్తే పోలీసులు 15 నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకుంటున్నారని చెప్పారు. వాహనాల రాంగ్ పార్కింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఏఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీ ఎస్.రాఘవులు, సీఐలు కె.అశోక్‌కుమార్, హెచ్.ఉపేంద్ర పాల్గొన్నారు.

కదలని కరి..

జియ్యమ్మవలస: మండలానికి చేరుకున్న ఎనిమిది కరిరాజుల గుంపు చింతలబెలగాం సమీపంలో గురువారం తిష్ఠ వేసింది. ఈ మేరకు ఆ ప్రాంతంలో అరటి పంట, వరి విస్తారంగా ఉండడంతో పంటలు పాడు చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో కోతలు ముమ్మరంగా చేపడుతున్నారు. దీంతో పంట పొలాలకు వెళ్లడానికి భయపడుతున్నారు.

డీఎల్ఈడీ పరీక్షలు వాయిదా

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 15 నుంచి 20 వరకు జరగనున్న డీఎల్ఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలు (2024-26 బ్యాచ్, ఒకసారి ఫెయిలైన 2022-24, 2023-25 బ్యాచ్‌లు) ఏపీ టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) కారణంగా వాయిదా వేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి పరీక్షలు నిర్వహించే తేదీలను తెలియజేస్తామని పేర్కొన్నారు.

బడిలో పండగ.. ఆనందం నిండుగ

జిల్లాలోని పాఠశాలల్లో శుక్రవారం పండగ వాతావరణం సంతరించుకోనుంది. మెగా పేరెంట్- టీచర్ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రెండుసార్లు ఈ సమావేశాలు జరిగాయి. ఇది మూడోసారి. పిల్లలే ఆహ్వాన పత్రాలు రూపొందించి తల్లిదండ్రులకు అందించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు కార్యక్రమం కొనసాగుతుంది. మధ్యాహ్న భోజనాలు అక్కడే చేస్తారు. – న్యూస్‌టుడే, రాజాం

- ప్రభుత్వ పాఠశాలలు: 1,771
- విద్యార్థులు: 1,16,573
- ప్రైవేటు బడులు: 447
- విద్యార్థులు: 99,396
- ఆహ్వానితులు: 2,72,875

కార్యక్రమం నిర్వహణకు విద్యార్థుల సంఖ్య ప్రామాణికంగా నిధులు కేటాయించారు. పిల్లల విద్యాప్రగతి, పాఠశాలల అభివృద్ధిపై చర్చ జరపుతారు. దాతల సాయం తీసుకుంటారు. జిల్లా మంత్రితో పాటు ఎమ్మెల్యేలు భాగస్వామ్యం కానున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈవో మాణిక్యంనాయుడు తెలిపారు. నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని, ఎక్కడా ఇబ్బందులు రాకూడదని సూచించామన్నారు.

రాజాం మండలం పెనుబాకలో ఆహ్వాన పత్రికలు తీర్చిదిద్దిన విద్యార్థులు

ఇదీ షెడ్యూల్..
- ★ ఉదయం 9.30: సమావేశం ప్రారంభం
- ★ 10- 11.30: విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, విద్యాప్రగతి, ఇతర అంశాలపై చర్చ
- ★ 11.31- 11.50: తల్లిదండ్రులకు రంగోలి, తాడు లాగే పోటీలు
- ★ 11.51- 12.15: సాధారణ సమావేశం, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ★ మధ్యాహ్నం 12.16- 12.45: ప్రతిజ్ఞ, కార్యక్రమం ముగింపు, అనంతరం భోజనాలు

నేడు మెగా పీటీఎం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎంకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రగతి, నైపుణ్యాలు, పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై తల్లిదండ్రులతో కలిసి చర్చించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని, పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల పరిస్థితి, పాఠశాల స్థితిగతులు తెలుసుకోవాలని సూచించారు.

మత్తుతో జీవితాలు చిత్తు

ర్యాలీలో డీఎస్పీ భవ్యారెడ్డి, తదితరులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: యువత మత్తుకు దూరంగా ఉండాలని డీఎస్పీ భవ్యారెడ్డి పిలుపునిచ్చారు. పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర గురువారం బొబ్బిలి చేరుకుంది. డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐలు సతీష్‌కుమార్, నారాయణరావు, పుర అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, పట్టణ ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. రాజా కళాశాల నుంచి వేణుగోపాలస్వామి ఆలయ కూడలి వరకు ర్యాలీ సాగింది. గంజాయి, మాదకద్రవ్యాలను నిర్మూలిద్దామనే నినాదంతో ముందుకు సాగారు.

జన్మదిన శుభాకాంక్షలు

"చిరునవ్వే స్వర్గధామమని భావించిన మా నాన్న"
వైద్యునిగా, ఫిల్మ్ ఆర్టిస్ట్‌గా, శ్రీవాణి ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షునిగా అయినటువంటి మా నాన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ...

గౌ॥Ln.డా॥P.J.నాయుడు గారు
డెంటిస్టు & ఫిల్మ్ ఆర్టిస్టు,
శ్రీవాణి మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్
వినాయక గుడి ఎదురుగా, మెయిన్‌రోడ్, (పార్వతీపురం మన్యం జిల్లా)
సెల్: 9440012010

భార్య: పద్మావతి
కుమారులు - కోడళ్లు:
Dr. P. వసంత్‌కుమార్ BDS - Dr. P. దివ్య MDS
Dr. రాజేంద్రకుమార్ పూడి - Dr. పూర్ణచంద్రిక
MBBS, M.S. (Ortho) Orthopaedic Surgeon
కుమార్తె - అల్లుడు
పి. మహేశ్వరి USA - బోను శివప్రసాద్ USA
మనుమలు/మనుమరాలు: విష్వక్‌సేన్.బి
ప్రియాషా పూడి, నితిలేష్, షాద్విక్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జి.ఎస్.టి. 5% అదనం
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

డీడీవో కార్యాలయాలు ప్రారంభం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలిలో డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలు(డీడీవో) గురువారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అమరావతి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీటిని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లా సమీక్షా సమావేశంలో(డీఆర్సీ) ఉన్న మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, జేసీ ఎస్.సేధు మాధవన్, వివిధ శాఖల అధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు.

★ విజయనగరం డివిజన్‌కు సంబంధించి జడ్పీ ప్రాంగణంలో కార్యాలయం ప్రారంభమైంది. జడ్పీ సీఈవో బి.సత్యనారాయణ, డీడీవో ఎస్.రోజారాణి, డివిజన్ పరిధిలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏపీడీ, ఏపీవో, డీఎల్‌పీవో, సిబ్బంది హాజరయ్యారు.

చీపురుపల్లి: వీసీలో పాల్గొన్న డీడీవో, ఇతర అధికారులు

వరించిన దిగుబడులు

హెక్టారుకు 4.40 క్వింటాళ్లు పెరుగుదల

న్యూస్‌టుడే- రాజాం

జిల్లాలో ఇటీవల తుపానులకు రైతులు కొంత ఇబ్బంది పడినా.. చివరికి గతేడాది కంటే దిగుబడులు పెరిగినట్లు గణాంకశాఖ నిర్వహిస్తున్న పంట కోత ప్రయోగాల్లో స్పష్టమవుతోంది. ఇప్పటి వరకు 66 శాతం ప్రయోగాలు పూర్తయ్యాయి. ప్రాథమిక నివేదికను వ్యవసాయశాఖ రూపొందించింది. గతేడాది కంటే హెక్టారుకు 4.49 క్వింటాళ్లు అదనంగా దిగుబడులు పెరిగినట్లు తేలింది.

రేగిడి మండలం ఖండ్యాంలో పంటకోత ప్రయోగానికి కొలతలు వేస్తున్న సిబ్బంది

సంవత్సరం	సాగువిస్తీర్ణం (హెక్టార్లు)	దిగుబడి హెక్టారుకు (కిలోలు)
2021-22	94,457	4,565
2022-23	93,643	5,193
2023-24	93,820	5,135
2024-25	97,340	5,742
2025-26	1,13,380	6,191

80 కిలోల బస్తాల లెక్కన ఎకరాకు దిగుబడి..

- ◆ 31-35 బస్తాలు: కొత్తవలస, నెల్లిమర్ల, రామభద్రపురం, సంతకవిటి, మెరకముడిదాం, డెంకాడ, రేగిడి ఆమదాలవలస, బొబ్బిలి, తెర్లాం, వంగర, బాడంగి, ఎస్.కోట, గజపతినగరం
- ◆ 28- 30 బస్తాలు: మెంటాడ, గుర్ల, గంట్యాడ, చీపురుపల్లి, రాజాం, భోగాపురం, విజయనగరం, పూసపాటిరేగ, జామి, గరివిడి, దత్తిరాజేరు, వేపాడ, ఎల్.కోట, బొండపల్లి

- పంటకోత ప్రయోగాలు: 2,024
- పూర్తయినవి: 1,337
- ఇంకా చేయాల్సినవి: 687
- కొత్తవలస మండలంలో అధికంగా హెక్టారుకు 7,124 కిలోల దిగుబడి వచ్చింది.

పెరిగిన ప్రాధాన్యం: జిల్లాలో వరి సాగుకు ప్రాధాన్యం పెరిగింది. గతేడాది కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. అంతకుమించి దిగుబడులు సాధించారన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రైతులకు మేలు జరుగుతోంది. 48 గంటల్లోనే ఖాతాల్లో నగదు జమచేస్తున్నారు. కామన్ రకం క్వింటా 2,369, మేలిరకం(ఏ గ్రేడ్) రూ.2,389 మద్దతు ధర ఇస్తున్నారు. నాలుగు లక్షల టన్నులు కొనుగోలు చేయనుండడంతో రైతులకు మేలు జరగనుంది. అన్ని మండలాల్లోనూ దిగుబడులు మెరుగ్గానే ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు. మిగిలినవి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

(c) eenadu

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం ● ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | Organised by: ఈనాడు | Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

● బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, పెదపాడు విలేజ్ శ్రీకాకుళం - 532 401

వివరాలకు: 90634 38852

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

పార్వతీపురం ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన పత్రికలు

అమ్మానాన్నా.. ఇదే మా ఆహ్వానం

జిల్లాలో ఏ బడిలో చూసినా పండగ వాతావరణం కనిపిస్తోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని బలోపేతం చేసి.. విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు కూటమి ప్రభుత్వం శుక్రవారం మెగా పేరెంట్, టీచర్ సమావేశం (పీటీఎం) నిర్వహిస్తోంది. జిల్లాలోని భామినిలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ రానున్నారు. ఈ నేపథ్యంలో మిగతా పాఠశాలల్లోనూ పీటీఎం ఘనంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టారు. తల్లిదండ్రులకు స్వాగతం పలికేందుకు బడిని అందంగా అలంకరించారు. అమ్మానాన్నకు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు గ్రీటింగ్ కార్డులు తయారు చేశారు.

– న్యూస్‌టుడే, సీతానగరం, వీరఘట్టం, పార్వతీపురం పట్టణం

సీతానగరం మండలం జోగింపేటలోని కేజీబీవీలో ఆహ్వాన పత్రికలు

నమో భగవతే రుద్రాయ

సాలూరు పట్టణంలోని పంచముఖేశ్వర స్వామి ఆలయంలో సనాతన ధర్మపరిషత్ ఆధ్వర్యంలో శ్రీ రుద్ర యాగం పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా లింగాన్ని పంచముఖ రుద్రాక్షలతో అలంకరించారు. బాలా త్రిపుర సుందరీ సమేత స్వామికి సహస్ర కలశాభిషేకం చేశారు.

–న్యూస్‌టుడే, సాలూరు

దేశరక్షణలో నౌకాదళం సేవలు విలువైనవి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం కోరుకొండ సైనిక్‌స్కూల్‌లో నౌకాదళ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్. శాస్త్రి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత దేశ రక్షణకు నౌకాదళం చేస్తున్న సేవలను ఆయన విద్యార్థులకు వివరించారు. నౌకాదళం చరిత్ర, జాతీయ భద్రతలో నావికులు చేసిన పోరాటాన్ని వివరించారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడానికి వీడియోలను ప్రదర్శించారు. యూపీఎస్సీ విజేతలుగా నిలిచిన క్యాడెట్లు కోవిద్, వివేక్ ఆదిత్య, మనీష్, ప్రణీత్‌వర్మలు యుద్ధనౌకలో వీరోచిత పోరాటాలను తెలిపారు. సహాయ ప్రిన్సిపల్ వింగ్ కమాండర్ కిరణ్, పరిపాలనాధికారి అబుల్‌జాన్ థామస్, నేవీ వింగ్ ఎన్‌సీసీ మెహర్‌శ్రీ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఎస్.ఎస్.శాస్త్రి, కిరణ్, విద్యార్థులు

దీన్ని రోడ్డంటారా.. వెళ్తే ఉంటారా!

కురుపాం మండలంలోని కాకిలి నుంచి పిరంగూడ, లిక్కిడి వలస, లిక్కిడి మీదుగా ఒబ్బంగిగూడ, ఒబ్బంగి వెళ్లే రహదారి రాళ్లు తేలి ప్రమాదకరంగా మారిందని ఆ ప్రాంత గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుని మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. పరిశీలించి, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారి ఎస్.అప్పారావు తెలిపారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

చంద్రన్నా.. మీరే వెలుగు నింపాలి

ఈనాడు, పార్వతీపురం మన్యం, న్యూస్‌టుడే, పార్వతీపురం, పాలకొండ, గ్రామీణం, భామిని, సాలూరు, సీతంపేట

అపార ప్రకృతి సంపద ఉమ్మడి జిల్లా సొంతం. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజానీకంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మన్యం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఏళ్లుగా పరిష్కారం నోచుకోని పలు సమస్యలు పరిష్కరించే మార్గం చూపాలని జిల్లావాసులు విన్నవిస్తున్నారు.



నిలిచిన పూర్ణపాడు వంతెన

వ్యవసాయం చేస్తే..

ఉభయ జిల్లాల్లో సుమారు 8 లక్షల మంది రైతు కుటుంబాలు వర్షాధారంపై పంటలు సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేసే ఆశయంతో తోటపల్లి జలాశయం ప్రాజెక్టు పనులు ప్రారంభించినా నేటికీ పూర్తికాలేదు. దీంతో పాటు ప్రాధాన్యమిచ్చిన మరో మూడు ప్రాజెక్టులు సైతం అసంపూర్తిగా మిగిలాయి. జలాశయం పాత ఆయకట్టు కాలువల ఆధునికీకరణ పనులు రూ.300 కోట్లతో చేపట్టేందుకు ఆర్భాటంగా శంకుస్థాపన చేసి వదిలేశారు. అవసరమైన నిధులు మంజూరు చేసి, చెంతన ఉన్న తోటపల్లి నీరు అందించాలి. నారాయణపురం ఆనకట్ట, నాగావళి-చంపావతి నదుల అనుసంధానం పనులకు కనీసం రూ.100 కోట్లు నిధులు అవసరం.

వాగ్దానాలకే వారధి

కొమరాడ మండలంలో అసంపూర్తి పూర్ణపాడు-లాబేసు వంతెన. ఈ వంతెన పూర్తిచేయక ఎగువ ప్రాంతంలోని గిరిజనుల అవస్థలు వర్ణనాతీతం. సకాలంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు వదిలేస్తున్నారు. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించి దీన్ని పూర్తిచేయాల్సి ఉంది.

ఇన్‌ఛార్జులతో ఎన్నాళ్లు

మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జుల పాలన సాగుతోంది. సుమారు 38 విభాగాధిపతుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కీలక శాఖలైన వ్యవసాయ, విద్య, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్, మత్స్య, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖల్లో తక్షణం ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టాలి.

వీటితో పాటు..

■ కురుపాం ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి.

■ గుమ్మడిగెడ్డపై జలాశయం నిర్మాణం ప్రజల చిరకాల స్వప్నం.

■ పార్వతీపురం, సీతంపేటలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు పూర్తి చేసే దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

■ పాలకొండలో నాన్‌అమృత్ పథకంలో రూ.57 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకం పనులు ఆగిపోయాయి.

■ జోలీ మోతలు లేని రోడ్ల శాశ్వత పనులు చేపట్టాలి.

■ మన్యంలో ఏనుగుల గుంపుతో పంట, ఆస్తి నష్టం జరుగుతోంది. కుంకీ ఏనుగులతో వాటిని కట్టడి చేస్తామని ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంది.

■ జిల్లాలోని రెండు ఐటీడీఏలు బలహీనపడుతున్నాయి. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఈ సంస్థలు ఇప్పుడు కనీస లేమితో కునారిల్లుతున్నాయి. ఇన్‌ఛార్జుల పాలన నుంచి వీటికి విముక్తి కల్పించాలి.

■ సాలూరు పట్టణంలోని లారీ మోటారు పరిశ్రమ రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఉంది. 2010లో ఆటోనగర్ నిర్మాణానికి అప్పటి ఎస్పీ సోమ్మయ్యమిత్ర శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు కాక పోవడంతో అభివృద్ధికి నోచుకోలేదు.

■ మన్యంలో జీడి, పనస, సీతాఫలం, పసుపు తదితర అటవీ ఉత్పత్తులతో పాటు చిరుధాన్యాలు ప్రతి ఏటా అధికంగా పండుతాయి. ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే గిరిజనులకు గిట్టుబాటు ధర లభిస్తుంది.

■ భామిని మండలంలో బగ్గామ్రిపాడు గెడ్డపై వంతెన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2002లో కూలింది. చిన్న వర్షానికి బత్తిలి, కొత్తూరు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. 2003లో కాజ్‌వే నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా పనుల్లేవు.

■ గర్భిణుల వసతి గృహాల నిర్వహణ తీసికట్టుగా ఉంది. అవసరమైన నిధులు సమకూర్చి గిరిపుత్రికలకు ఊపిరిపోయాలి.

మొక్కజొన్న రైతులకు టోకరా

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెలపర్తిలో మొక్కజొన్న రైతులకు ఓ వ్యాపారి టోకరా వేసి ఐపీ పెట్టడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నెలపర్తి, పాచిపెంట మండలంలోని పలు గ్రామస్థులు నవంబరులో అనపర్తికి చెందిన పొలగం వీరవెంకటరెడ్డి అనే వ్యాపారికి మొక్కజొన్న విక్రయించారు. గతంలోనూ అతనికే విక్రయించడంతో డబ్బులు చెల్లించకున్నా సరకు ఇచ్చేశారు. నగదు ఇవ్వకుండా, చరవాణి ((స్విచ్ఛాఫ్ చేసి పరారరయ్యాడు. పలువురు గత నెలలో మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం ఇవ్వడంతో చర్యలకు పోలీసులను ఆమె ఆదేశించారు. దీంతో సాలూరు గ్రామీణ పోలీసులు గత నెల 24న వీరవెంకటరెడ్డిపై కేసు నమోదు చేశారు. 16 మంది రైతులకు దాదాపు రూ.17 లక్షలు ఇవ్వకుండా పరారైనట్లు కేసు నమోదు చేశారు. తాజాగా సదరు వ్యక్తి ఐపీ పెట్టి బొబ్బిలి కోర్టు ద్వారా రైతులకు నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారు. పోలీసు విచారణ జరుగుతుందని ఎస్సై నర్సింహమూర్తి తెలిపారు.

14న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

కొత్తవలస: జిల్లా స్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 14న విజయనగరం డీఎస్‌ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తెలిపారు. సింగిల్, డబుల్స్, మిక్స్‌డ్ విభాగాల్లో ఉంటాయని, ప్రతిభ చూపిన వారిని ఫిబ్రవరిలో జరగనున్న రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారన్నారు. వివరాలకు 90301 85690ను సంప్రదించాలన్నారు.

'బాలికలు చదువుకునేందుకు ప్రోత్సహిస్తాం'

గంట్యాడ, న్యూస్‌టుడే: బాలికలు చదువుకోవాలని వారికి తాము పూర్తి సహకారం అందిస్తామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(గ్రీన్‌ఫీల్డ్) పీడీ రోహిత్ కుమార్ అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి పదో తరగతి చదువుతున్న 137 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం ఝాన్సీ ఎన్‌హెచ్ఏఐ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ డిప్యూటీ మేనేజర్ కిరణ్‌కుమార్, శనపతి రాజశేఖర్, గంట్యాడ తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఎంఈవో వెంకటరావు, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసరావు, విద్యా కమిటీ ఛైర్మన్ సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్లతో బాలికలు. చిత్రంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పీడీ రోహిత్ కుమార్ తదితరులు

మ్యూజియంగా గురజాడ గృహం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గురజాడ గృహం గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. డీఆర్సీ సమావేశానికి హాజరైన ఆమె అనంతరం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. నగరంలోని మహాకవి గురజాడ అప్పారావు గృహమంటే పవిత్రత ఉందన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కాపలాదారుని పెట్టాలని సూచించారు. ప్రతిదీ పోలీసు, రెవెన్యూ అధికారుల వల్ల సాధ్యం కాదని, సామాజిక స్పృహ కలిగిన వారూ బాధ్యత తీసుకోవాలన్నారు. గురజాడ గృహాన్ని మ్యూజియంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మాక్ అసెంబ్లీ నిర్వహణతో విద్యార్థుల్లో మంత్రి అనిత భరోసా నింపారన్నారు. పేదలకు రెండేళ్లలో ఇళ్లు నిర్మిస్తామన్నారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అదితి, నాగ మాధవి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

వసతి గృహంలో విద్యార్థిని ఆత్మహత్య

విజయనగరం మయూరికూడలి, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వసతిగృహంలో పంకాకు ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయనగరంలో గురువారం చోటుచేసుకుంది. దీనిపై రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా గార మండలం చినతోణంగి గ్రామానికి చెందిన కల్లి స్వాతి మహారాజా కళాశాలలో బీజెడ్‌సీ డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. లెంకవీధిలోని బీసీ వసతిగృహంలో ఉంటోంది. గురువారం ఉదయం అల్పాహారం తీసుకుంది. మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినులు.. స్వాతి గదిలో పంకాకు ఉరేసుకుని ఉండడాన్ని చూసి, సంరక్షణాధికారి, సీఐ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా సాధికారిత అధికారిణి జ్యోతిశ్రీకి సమాచారం ఇచ్చారు. కళాశాలకు వెళ్లే సమయంలో కడుపునొప్పిగా ఉందని తెలిపినట్లు తోటి విద్యార్థులు చెప్పారు. విద్యార్థిని ఇటీవల సెలవుపై ఇంటికెళ్లి పదిరోజులైనా రాకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా, విషజ్వరం కారణంగా రాలేదని వారు బదులిచ్చారని, రెండ్రోజుల కిందటే మళ్లీ హాస్టల్‌లో చేరినట్లు వసతిగృహ సిబ్బంది చెబుతున్నారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కాదంటూ ఆమె రాసినట్లు భావిస్తున్న ఓ లేఖ దొరికినట్లు సీఐ తెలిపారు. సాయంత్రం ఆసుపత్రికి చేరుకున్న ఆమె తల్లిదండ్రులు మరణానికి కారణం చెప్పాలని, అప్పటి వరకూ ఫిర్యాదు చేయబోమని పోలీసులకు తేల్చిచెప్పారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



వినోద్ కుమార్ (పాత చిత్రం)

పాచిపెంట, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయలు దేరిన కొంత సమయానికే రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మక్కువ మండలం కవిరి పల్లి గ్రామానికి చెందిన అలమండ వినోద్‌కుమార్(35) పాచిపెంట మండలం చెరుకుపల్లి గ్రామంలో అత్తవారి ఇంటి వద్ద మూడేళ్లుగా భార్య దివ్య, పిల్లలతో కలిసి ఉంటున్నారు. సాలూరు పట్టణం శివారులో ఓ దాబాలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటినుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. సాలూరు నుంచి వస్తున్న మినీ వ్యాన్ పనుకువలస జాతీయ రహదారి శ్యామలగౌరీపురం గ్రామ సమీపంలో వినోద్‌కుమార్‌ను బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలిలోనే ఆయన మృతి చెందారు. వ్యాన్ చోదకుడు నూకరాజును సాలూరు ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ సమర్పణరావు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

కోస్టు గార్డు అపహరణ కేసులో నలుగురి అరెస్టు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వ్యక్తి అపహరణ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు గ్రామీణ సీఐ బి.లక్ష్మణరావు తెలిపారు. కేసు వివరాలను ఆయన స్థానిక స్టేషన్‌లో వెల్లడించారు. విశాఖలో కోస్టుగార్డుగా ఉద్యోగం చేస్తున్న మహేష్‌కుమార్ యాదవ్ గత నెల 23న తన స్నేహితుడిని కలవడానికి విజయనగరం వచ్చారు. రామనారాయణం వెళ్లేదారిలో కొందరు వ్యక్తులు వచ్చి ఆయనను కారులోకి బలవంతంగా ఎక్కించి తీసుకెళ్లారు. దాడికి పాల్పడి, ఒంటిపై ఉన్న బంగారం, రూ.10 వేలు నగదు దోచుకున్నారు. మరుసటి రోజు ఖాళీ పేపరుపై సంతకాలు చేయించుకుని, రూ.20 లక్షలు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించారు. అనంతరం విశాఖలో విడిచిపెట్టారు. ఆయన ఫిర్యాదు మేరకు విజయనగరం గ్రామీణ పోలీసులు అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బృందాలుగా ఏర్పడి..: ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తున్నారు. కిడ్నాప్‌కు కారణమైన నగరానికి చెందిన కిలపర్తి నాగంనాయుడు, కొన్న రామకృష్ణ, విశాఖకు చెందిన బుడ్డ పరమేష్, నేలతేటి చిరంజీవిలను బుధవారం మధ్యాహ్నం చెల్లూరు బైపాస్ రోడ్డు వద్ద ఓ లేఅవుట్‌లో పట్టుకుని, అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు చెప్పారు. నిందితుల నుంచి మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసులో మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

కేసు వివరాలను వెల్లడిస్తున్న గ్రామీణ సీఐ లక్ష్మణరావు

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం|| డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

వైజాగ్ సిటీ, పైడిభీమవరం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. రూమ్, భోజనం. జీతం: 20 వేలు, 36 వేలు. 9014709272.

విశాఖపోర్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M) కావలెను. డ్యూ: 12 గం||. జీ: 25,000/-, వ|| 45 సం||లోపు 10th పాస్ & ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీలో అనుభవం ఉన్న సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 7396869911, 9959925735.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

అయిదు తరగతులు.. ఇద్దరే విద్యార్థులు

రామభద్రపురం మండలం నాయుడువలస పంచాయతీ పాలవలస ప్రాథమిక పాఠశాలలో అయిదు తరగతులకు ఇద్దరే విద్యార్థులు ఉన్నారు. ఒకరు ఒకటో తరగతి, మరొకరు మూడో తరగతి చదువుతున్నారు. ఒక్క ఉపాధ్యాయిని బోధిస్తున్నారు. పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉన్నా.. ప్రైవేటు బడులకు పంపిస్తుండడంతో ఈ పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. మూతపడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామాల్లోని విద్యార్థులను గుర్తించి, పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎంఈవో తిరుమల ప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, రామభద్రపురం

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో గురువారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ● టమాటా: 60 ● వంకాయలు: 35 ● దొండ: 30 ● బీర: 50 ● బెండ: 65 ● కాకర: 50 ● చిక్కుడు: 40 ● ఆనపకాయ (ఒకటి): 25 ● అరటి (జత): 20 ● మునగ: 70 ● ఉల్లి: 30 ● బంగాళదుంపలు: 30 ● అల్లం: 80 ● వెల్లుల్లి: 80 ● పచ్చిమిర్చి: 55 ● క్యాబేజీ: 30 – న్యూస్‌టుడే, రాజాం

పాలిథిన్ విక్రయాలపై నిఘా

బొబ్బిలి, న్యూస్‌టుడే: పాలిథిన్ అమ్మకాలపై బొబ్బిలి పురపాలిక అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. గురువారం సాయంత్రం పట్టణంలోని మార్కెట్‌లో దుకాణాలపై దాడులు నిర్వహించారు. ప్లాస్టిక్ అమ్మకాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? మదనాపురం ఆదర్శ పాఠశాల చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగాయి. - **స్థానికులు** ★ తుప్పలు తొలగించి, శుభ్రం చేయిస్తాం. - **రామకృష్ణారావు, ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యుడు** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? పాలవలస గ్రామంలోని లెంక వీధిలో కాలువలు, సీసీ రోడ్లు లేవు. వర్షం కురిస్తే వీధుల్లోకి నీరు వస్తోంది. - **స్థానికులు** ★ సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ** – రామభద్రపురం

? రాజాం పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద ప్రధాన రహదారి బెర్మ్‌లు ప్రమాదకరంగా ఉన్నాయి. - **వాహన చోదకులు** ★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **నాగభూషణం, జేఈ, ఆర్‌అండ్‌బీ** – రాజాం పట్టణం

కల్వర్టు పనులకు మోక్షం

స్పందనకు వందనం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: గొభ్యాం, పోరలి వద్ద కూలిన కల్వర్టు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఇక్కడ సమస్యపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమవడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. రెండు కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నారు. రూ.44 లక్షలు మంజూరైనట్లు ఏఈ అజయ్ భార్గవ్ తెలిపారు.

ఆటే లోకం.. గెలుపే లక్ష్యం

న్యూస్‌టుడే – బొబ్బిలి గ్రామీణం, తెర్లాం

గ్రామీణ ప్రాంతాల బాలికలు ఆటల్లో మెరికలు. నిత్య సాధనతో పతకాల పంట పండిస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి సాఫ్ట్ బాల్, బేస్‌బాల్ పోటీల్లో సత్తా చాటుతున్నారు. చదువుకుంటున్న బడికి, తల్లిదండ్రులకు పేరు తీసుకొస్తున్నారు.

అయిదోసారి జాతీయస్థాయికి..

పారాదిలో పదోతరగతి చదువుతున్న **రెడ్డి చైతన్య కుమారి** తల్లిదండ్రులు అప్పారావు, సుభద్ర వ్యవసాయం చేస్తుంటారు. బాలిక ఇప్పటివరకు నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీలకు వెళ్లి, ప్రతిభ కనబర్చింది. పశ్చిమ బెంగాల్‌లో జరిగే పోటీలకు సిద్ధమైంది. క్రీడా కోటాలో ట్రిపుల్‌ఐటీ సీటు సాధించడమే తన లక్ష్యమని అంటోంది. ఏడో తరగతి నుంచే ఆటలో మెలకువలు నేర్చుకుంది. ఇప్పటివరకు ఆరుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో అయిదు బంగారు పతకాలు సాధించింది.

బేస్‌బాల్‌లో సత్తా..

ఉద్దవోలు ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న **వర్షిణి** చిన్నప్పటి నుంచి ఆటల్లో ఆసక్తి చూపడంతో తల్లిదండ్రులు కె.వెంకటరమణ, పద్మ, ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. పలు జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. నవంబర్ 28 నుంచి 30 వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన అండర్- 14 బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచూపి, జాతీయస్థాయికి ఎంపికైంది. జనవరి 14, 15 తేదీల్లో దిల్లీలో జరిగే పోటీల్లో పాల్గొననుంది.

చదువులోనూ మెరుగే..

టి.తనూష ఉద్దవోలు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు పోలిరాజు, లక్ష్మి రైతు కుటుంబం. బాలిక ఆటల్లో చురుకుదనం చూసి ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. పలమనేరులో జరిగిన అండర్-17 బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జాతీయస్థాయికి ఎంపికైంది. చదువులో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. జనవరిలో దిల్లీలో జరగనున్న పోటీలకు సిద్ధమవుతోంది.

క్రీడల్లో తేజం..

అల్లాడ **తేజస్విని** పారాది ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. తల్లిదండ్రులు జనార్దన్, లీలావతి వ్యవసాయ పనులు చేస్తుంటారు. బాలిక అయిదు సార్లు జాతీయస్థాయి పోటీల్లో ఆడింది. మూడుసార్లు జట్టు విజేతగా నిలవడంలో భాగస్వామ్యమైంది. ఆరో తరగతిలోనే ఆటపై ఆసక్తితో బ్యాట్ పట్టి.. తోటి విద్యార్థులు ఆడుతున్న తీరు గమనించి తక్కువ కాలంలోనే పేరు తెచ్చుకుంది. ఈనెల 14 నుంచి 26 వరకు పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న పోటీలకు ఎంపిక కావడంతో శిక్షణ పొందుతోంది.

కేసులు పరిష్కారానికే లోక్ అదాలత్

మాట్లాడుతున్న న్యాయమూర్తి హరిబాబు

రాజాం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు సహకరించాలని శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబు అన్నారు. గురువారం రాజాం కోర్టులో నిర్వహించిన సమావేశంలో న్యాయవాదులతో మాట్లాడారు. ఈనెల 13న లోక్ అదాలత్ జరగనుందని, రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, ప్రీ లిటిగేషన్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. కోర్టు ఫీజు వాపస్ పొందొచ్చని చెప్పారు. అనంతరం పట్టణంలోని కొండంపేటలో అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో మాట్లాడి, బాగోగులు తెలుసుకున్నారు. సమస్యలుంటే న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ, జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష తదితరులు పాల్గొన్నారు.

వలసదారుల జాబ్‌కార్డులు తొలగింపు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ జాబ్‌కార్డులు పొంది, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారిని జాబితా నుంచి తొలగిస్తామని ఏపీడీ రమామణి అన్నారు. గురువారం బొబ్బిలి మండల పరిషత్తు కార్యాలయంలో ఉపాధిహామీ సాంకేతిక సహాయకులతో సమీక్ష నిర్వహించారు. గత నెల 22న ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి, ప్రజల సమక్షంలో పేర్లు చదివి వినిపించామన్నారు. ప్రతి మండలం నుంచి వెయ్యిమంది వేతనదారులు పనికి వెళ్లేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యం విధించిందన్నారు. ఏపీవో లక్ష్మీపతిరాజు, ఇంజినీరింగ్ అధికారి కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల బారిన పడొద్దు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీడీవో కిరణ్‌కుమార్ సూచించారు. గురువారం బొబ్బిలి మండలం జగన్నాథపురంలో వాసు జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో రవికుమార్, ప్రోగ్రాం అధికారి సీతారాం పాల్గొన్నారు. ★ గజపతినగరం: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ జీఏవీ రమణ అన్నారు. బూడిపేటలో విద్యార్థులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. పతకం పొందారు

గజపతినగరం: లోగీశలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

రాజాం: బహుమతులు ప్రదానం చేస్తున్న ఉప ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

బొబ్బిలి: విజేతలతో ఉపాధ్యాయులు

గజపతినగరం మండలం లోగీశ, బొబ్బిలి పట్టణంలోని శ్వేతాచలపతి సంస్థానం ఉన్నత, రాజాం పట్టణంలోని సెయింటాన్స్ పాఠశాలల్లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చారు. లోగీశలో తొమ్మిదో తరగతి విద్యార్థులు జి.లిఖిత, సీహెచ్.అమ్మాజీరావు, ఎస్.సింధు.. బొబ్బిలిలో కె.నాగచైతన్య ప్రియ (9వ తరగతి), బి.వెంకట భానుప్రకాష్ (9వ తరగతి), కె.శ్రీరామ్ (10వ తరగతి).. రాజాంలో జి.జ్ఞానేశ్వరి (9వ తరగతి), కె.అంజు (9వ తరగతి), డి.చాందిని (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. లోగీశ హెచ్‌ఎం సీహెచ్ కృష్ణారావు, శ్వేతాచలపతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ ఫ్రాన్సిస్‌జార్జ్, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, వేణుగోపాల్, రాజాం సెయింటాన్స్‌లో ఉప ప్రధానాచార్యులు సిస్టర్ జెసింతా, ఉపాధ్యాయులు సీహెచ్ కమల, కె.ధనలక్ష్మి, జి.సురేష్ ఆయా చోట్ల విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, గజపతినగరం, బొబ్బిలి, రాజాం

రాజాం: పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బాల్య వివాహాలు నేరం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీపీ శంబంగి లక్ష్మి అన్నారు. గురువారం బొబ్బిలి మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయండి

గజపతినగరం: స్వయం సహాయక సభ్యులు రానున్న అయిదేళ్లలో పురోగతి సాధించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏపీఎం నారాయణ అన్నారు. వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల, గ్రామ సమాఖ్య సభ్యులకు జీవనోపాధుల గురించి వివరించారు.

ప్రధాన దారిలో అగాధం

బొబ్బిలి పట్టణంలోని రైల్వేస్టేషన్ కూడలిలో తాగునీటి పైపులైన్ లీకుల కారణంగా ప్రధాన రహదారిపై గుంత ఏర్పడింది. ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాల బారినపడుతున్నామని వాపోతున్నారు. తాగునీరు కూడా కలుషితమవుతోందని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పైపులైన్ల మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలని ఇంజినీర్లకు చెప్పామని కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

అధికారుల బాధ్యతల స్వీకరణ

గజపతినగరం, బొండపల్లి: గజపతినగరం మండలం డిప్యూటీ ఎంపీడీవో, జీవీసడబ్ల్యూగా డోల శంకరరావు నియమితులయ్యారని ఎంపీడీవో కల్యాణి తెలిపారు. విజయనగరం మండలం ద్వారపూడి కార్యదర్శి నుంచి పదోన్నతిపై వచ్చారన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇన్‌ఛార్జి అధికారి జనార్దనరావు ఉన్నతిపై బొండపల్లి వెళ్లారు. ● పురిటిపెంట పంచాయతీ కార్యదర్శిగా ఎం.జగదీష్ బాధ్యతలు స్వీకరించారు. ● బొండపల్లి: బాడంగి మండల జీవీసడబ్ల్యూ, డిప్యూటీ ఎంపీడీవోగా ఎస్.బాలరాజు బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా నుంచి ఉద్యోగోన్నతిపై వచ్చారు.

నిఘా నేత్రాల ఏర్పాటు

వంగర: వంగర మండలం సంగాం, మద్దువలస సమీపంలో సీసీ కెమెరాలను ఎస్సై షేక్‌శంకర్ గురువారం ఏర్పాటు చేశారు. వీటిని సంగాం మాజీ సర్పంచి బి.శ్రీనివాసరావు అందజేశారు. దొంగతనాలు, ప్రమాదాలపై నిఘా పెట్టేందుకు ఉపయోగపడతాయన్నారు.

సేంద్రియ సాగుతో మేలు

గజపతినగరం: సేంద్రియ ఎరువులు వినియోగించి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు శ్రీనివాసరావు, భానుప్రసాద్‌రావు అన్నారు. దావాలపేట, బూడిపేటలో అవగాహన కల్పించారు. ● గరివిడి: సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలని చీపురుపల్లి వ్యవసాయ సబ్‌డివిజన్ ఏడీ ఎన్.కోటేశ్వరరావు సూచించారు. గరివిడి మండలం కొండలక్ష్మీపురంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆత్మ బీటీఎం ఎం.కృష్ణారావు, ఎంఏవో ప్రసాదరావు, సర్పంచి కామేశ్వరరావు ఉన్నారు.

కలశ జ్యోతులతో తిరువీధి

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ కనకదుర్గ ఆలయానికి సమీపంలోని భవానీ పీఠం, పలు గ్రామాలకు చెందిన భవానీలు కలశజ్యోతులతో గురువారం తిరువీధి నిర్వహించారు. కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

క్రీడల్లో మెరికల్లా తీర్చిదిద్దాలి

తెర్లాం: విద్యార్థులను క్రీడల్లో మెరికల్లా తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు ఎంఈవో జె.త్రినాథరావు సూచించారు. నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలోని పాఠశాలలకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా పరికరాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీధర్, ఎమ్మార్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రద్దు చేయాలి

తెర్లాం: కార్మిక చట్టాలను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ నాయకులు పి.శంకరరావు, ఎస్.గోపాల్ డిమాండ్ చేశారు. జనవరి 4న విశాఖ బీచ్‌లో నిర్వహించే నిరసన కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. పెరుమాళి పీహెచ్‌సీలో గురువారం గోడప్రతులు ఆవిష్కరించారు. సీఐటీయూ సభ్యులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా అధ్యక్షుడి నియామకం

గజపతినగరం: భాజపా ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా గజపతినగరానికి చెందిన దొగ్గ దేముడు నియమితులయ్యారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేష్ వర్మ, పి.రాజేష్ నియామక పత్రం అందించారు.

తాగునీటి వృథా.. తీరని వ్యధ

గంట్యాడ మండలం పెణసాం గ్రామంలో ప్రజలకు తాగునీరు అందించే మంచినీటి పథకం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. సామర్థ్యానికి మించి నీరు చేరుతుండటంతో వృథాగా రోడ్డుపై పారుతోంది. ట్యాంకు నిండిన వెంటనే కుళాయిలకు సరఫరా చేస్తే ఈ సమస్య ఉండదని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను డిప్యూటీ ఎంపీడీవో విజయకుమార్ వద్ద ప్రస్తావించగా.. తక్షణమే పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

గిరిజన గ్రామాల అభివృద్ధికి వినతి

గంట్యాడ, న్యూస్‌టుడే: గంట్యాడ మండలం దిగువకొండపర్తి గిరిజన పంచాయతీతో పాటు ఏఎస్‌ఆర్ జిల్లా అనంతగిరి మండలానికి చెందిన 14 గిరిజన గ్రామాలకు తాగునీరు, రోడ్లు అందించాలని విద్యా కౌన్సిల్ మాజీ సభ్యుడు జీఏ నారాయణరావు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇన్‌ఛార్జి మంత్రి అనితను కోరారు. విజయనగరం కలెక్టరేట్‌లో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి శ్రీనివాస్ తెలిపారన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు

బాడంగి, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల బారిన పడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డీఎస్పీ భవ్యారెడ్డి అన్నారు. మండలంలోని ముగడ కాలనీలో గురువారం అభ్యుదయం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సీఐ నారాయణరావు, ఎస్సై తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'పవన్ మాటలను వక్రీకరించారు'

మాట్లాడుతున్న పీఏసీ సభ్యురాలు అరుణ

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోనసీమ గురించి మాట్లాడిన మాటలను వక్రీకరించారని మాజీ మంత్రి, జనసేన పీఏసీ సభ్యురాలు పడాల అరుణ అన్నారు. గురువారం దత్తిరాజేరు మండలం కోమటిపల్లిలో మాట్లాడారు. పవన్ ఉభయ రాష్ట్రాల క్షేమం కోరుకునే వ్యక్తన్నారు. నాయకులు మర్రాపు సురేష్, మామిడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ

రామభద్రపురం, న్యూస్‌టుడే: సత్యసాయి జిల్లాలో గతనెల 30న జరిగిన అండర్- 14 రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో కొట్టక్కి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు పతకాలు సాధించారు. కుమిలి మౌనిక సిల్వర్, ముల్లు హేమలత బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు అప్పలనాయుడు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు అభినందన

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: రాజుల రామచంద్రపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో పతకాలు సాధించారు. బోనెల అఖిల్, ఎస్.గీతామాధురి, కె.భువనేశ్వరి, ఎల్.దుర్గాప్రసాద్, ఆర్.పరమేష్, జ్యోత్స్న, కె.గణేష్, దివాకర్ జూడో, ఈత పోటీల్లో సత్తాచాటినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రరావు తెలిపారు. హెచ్‌ఎం కృష్ణమూర్తినాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మాట్లాడుతున్న ఏఎస్పీ సౌమ్యలత

సంతకవిటి, న్యూస్‌టుడే: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏఎస్పీ పి.సౌమ్యలత అన్నారు. గురువారం సంతకవిటి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నమోదైన కేసులు, దస్త్రాలను పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల పరిస్థితిని సీఐ హెచ్.ఉపేంద్ర, ఎస్సై ఆర్.గోపాలరావును అడిగి తెలుసుకున్నారు.

జాతీయ క్రీడాకారిణికి సత్కారం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెదనడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కిలారి ఇందు ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన టెన్నికాయిట్ పోటీల్లో మిక్సిడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించింది. గురువారం ఉపాధ్యాయులు, నాయకులు సత్కరించారు.

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం

రాజాం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పార్వతీపురం మన్యం పర్యటనలో భాగంగా గురువారం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, ఇతర నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. రాజాంలో పీజీ సెంటర్, డిగ్రీ కళాశాలకు భవనాల ఏర్పాటు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

డీడీవో కార్యాలయాలు ప్రారంభం

చీపురుపల్లి, బొబ్బిలి గ్రామీణం: చీపురుపల్లి, బొబ్బిలిలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. చీపురుపల్లి గ్రామసచివాలయం-3, బొబ్బిలి మండలం జగన్నాథపురం సచివాలయంలో ఈ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. డీడీవోలు కె.హేమసుందరరావు, కిరణ్‌కుమార్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, బొబ్బిలి ఎంపీపీ శంబంగి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 కోట్లతో రహదారి పనులు.. దత్తిరాజేరు: పి.లింగాలవలస నుంచి బాడంగి మండల వీరసాగరం వెళ్లే రహదారి నిర్మాణానికి మండల కన్వీనరు చప్ప చంద్రశేఖర్ గురువారం శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులకు రూ.1.20 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

లెప్రసీ రోగులకు ఉపకరణాలు

గంట్యాడ గ్రామీణం: ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను లెప్రసీ రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లెప్రసీ మిషన్ అధికారిణి రాణి అన్నారు. గురువారం నరవ ఏఎంజీ కాలనీలో రోగులకు ఉపకరణాలు అందించారు. రోగులపై ఆదరణ చూపాలన్నారు. మందుల కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వారికి పాదరక్షలు, చేతికర్రలను అందజేశారు. గంట్యాడ పీహెచ్‌సీ వైద్యురాలు వందన, సిబ్బంది తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

గరివిడి, న్యూస్‌టుడే: గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని గురువారం గరివిడిలో సహాయ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయ కాలనీలోని సహాయ్ పార్క్‌లో ఘంటసాల విగ్రహానికి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు ఉప్పుశ్రీను, జడ్పీటీసీ సభ్యుడు వి.శ్రీనివాసరావు, వాకాడ గోపీ పాల్గొన్నారు.

అంతిమ యాత్రకూ అవస్థలే

రాజాం పట్టణ పరిధి పొనుగుటివలసలో శ్మశానానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్గానికి ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోయాయి. వర్షం వస్తే బురదమయమవుతోంది. ఎవరైనా మృతిచెందితే శ్మశానానికి తీసుకువెళ్లడానికి బంధువులు పడే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇప్పటికైనా స్పందించి, రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. విషయాన్ని కమిషనర్ రాంచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

గత ప్రభుత్వ పాపం.. లబ్ధిదారులకు శాపం

బొబ్బిలి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో బొబ్బిలి పట్టణంలోని రెండుచోట్ల వివాదాస్పద స్థలాల్లో జగనన్న కాలనీల పేరుతో సర్కారు నిధులు దుబారా చేశారు. స్థలాలు సేకరించే సమయంలో అది ప్రభుత్వానిదా.. ప్రైవేటు వ్యక్తులదా? సాగు పట్టాలు ఏమైనా ఉన్నాయా? అనేది చూడకుండానే ఇచ్చారు. దీంతో లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

గతంలో లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చిన స్థలం

ఇదీ పరిస్థితి..

రైల్వే ట్రాక్ పక్కన సుమారు 50 మందికి మూడు ఎకరాల్లో పట్టాలు ఇచ్చారు. ఆ స్థలం ప్రభుత్వానిది కాదని, గతంలో సాగు పట్టాలు ఇచ్చారని కొంతమంది అభ్యంతరం తెలిపారు. దీంతో పనులు నిలుపుదల చేశారు. అంతకు ముందే అక్కడ సుమారు రూ.1.10 లక్షల అంచనా వ్యయంతో బోరు తవ్వేశారు. పట్టాలు నిలిపివేసిన తరుణంలో బోరు ఎందుకు తవ్వారో తెలియని పరిస్థితి. మరోచోట సుమారు మూడు ఎకరాల్లో ఇంకొంతమందికి పట్టాలు ఇచ్చారు. చాలావరకు నిర్మాణాలు కూడా చేపట్టారు. విద్యుత్తు లైన్లు కూడా ఏర్పాటు చేశారు. వివాదంలో ఉందని తెలిసి, ఇక్కడా పట్టాలు నిలిపివేశారు. లబ్ధిదారులకు అప్పటి నుంచి వేరే చోట స్థలం కూడా చూపించలేదు.

విచారణ జరుగుతోంది..

జగనన్న కాలనీకి సేకరించిన భూముల్లో గతంలో కొంతమంది రైతులకు సాగు పట్టాలను ప్రభుత్వం జారీచేసింది. వారికి పరిహారం చెల్లించి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లేఅవుట్ వేసి 2,300 మందికి పట్టాలు అందజేశారు. అంతకుముందే ఆ భూములను కొంతమంది వ్యక్తులు సాగుదారుల నుంచి కొనుగోలు చేశారు. వాస్తవానికి డి-పట్టాల క్రయ, విక్రయాలు చెల్లవు. కానీ వారు అడ్డుకున్నారు. కొంతమంది న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పట్టాలు నిలుపుదల చేశామని, ఉన్నతస్థాయిలో విచారణ జరుగుతోందని తహసీల్దారు ఎం.శ్రీను తెలిపారు.

మురుగు పారదు.. అవస్థ తీరదు

గజపతినగరం మండలం లింగాలవలస గ్రామంలో గడసాం రహదారి పక్కన మురుగునీరు నిలిచిపోయింది. తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. కాలువలు లేక మురుగు నిలిచిపోవడంతో ఇటీవల గ్రామానికి చెందిన నలుగురు అతిసారం బారిన పడ్డారు. అధికారులు స్పందించి, మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం ఎంపీడీవో కల్యాణి వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

(c) eenadu

విజయనగరం
• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

డయాలసిస్ యూనిట్ తనిఖీ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్‌ను ఆహార తనిఖీ అధికారి నాగూర్ మీరా గురువారం తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. నీటిలో టీడీఎస్ విలువలు సరిగా లేకపోవడాన్ని గుర్తించి, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిశుభ్రతపైనా అసహనం వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టడం లేదని ప్రశ్నించారు. చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు గ్రామసభ

కొత్తవలస: మండలంలోని రెల్లి రెవెన్యూలో గ్రైహౌండ్స్‌కి కేటాయించిన 526 ఎకరాల ప్రభుత్వ భూములపై అప్పన్నదొరపాలెం, జోడిమెరక, తమ్మన్నమెరక గ్రామాల ప్రజలకు అప్పన్నదొరపాలెంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహిస్తుమని తహసీల్దారు సునీత తెలిపారు. అందరూ హాజరు కావాలన్నారు.

గ్రామాల్లో సమస్యలా..? ఇదిగో పరిష్కార మార్గం

నెల్లిమర్ల మండలంలోని గ్రామాల్లో సమస్యలు, సందేహాలు ఉన్నాయా..? పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు సక్రమంగా లేవా..? గ్రామ సచివాలయాల ఉద్యోగులు సంక్షేమ పథకాలను అర్హులకు అందించడం లేదా.? ఉద్యోగులు అందుబాటులో లేరా? అభివృద్ధి పనులు నిలిచిపోయాయా? తదితర సమస్యలు మండల అభివృద్ధి అధికారి కె.రామకృష్ణరాజు దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఫోన్ చేయడమే.. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

తేదీ: 5.12.25 (శుక్రవారం)	సమయం: ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు..	ఫోన్ నంబర్లు : 94910 35833, 98661 76766

'ఏఐ'తోనే భవిత

విజయనగరంలో ధర్మపురి ఎల్‌డీజీ జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో తమ ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు. జె.స్వరూప (ఎంఎల్‌టీ), డి.హిమబిందు (ఎంపీహెచ్‌డబ్ల్యూ), జె.చైతన్య ప్రియ(ఎంపీహెచ్‌డబ్ల్యూ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కరస్పాండెంట్ వై.శ్రీనివాస రావు, ప్రధానాచార్యుడు వై.త్రినాథరావు, పరిపాలనాధికారి వై.రాఘవేంద్ర అధ్యాపకులు జి.రేణుక, బి.ప్రవీణ, శివప్రసాద్ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

మర్యాదపూర్వక కలయిక

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను తెదేపా విజయనగరం పార్లమెంటు అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి గురువారం మంత్రి కొండపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ పరిస్థితులు, త్వరలో జరగనున్న కార్పొరేషన్, స్థానిక ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు.

నగరం.. ట్రాఫిక్ పద్మవ్యూహం

రోడ్డు విస్తరణ పూర్తికాక ఇక్కట్లు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలో గణేష్ కోవెల నుంచి గూడ్స్ షెడ్ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనులు నిలిచిపోవడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా డీఎస్పీ కార్యాలయం మార్గంలోని వై కూడలి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. వాహనాలు బారులు తీరుతుండడంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఆలస్యమవుతోందని వాపోతున్నారు.

రహదారి విస్తరణ పనులు నిలిచిపోవడంతో రాకపోకలకు అవస్థలు

బిల్లులు చెల్లించక..

తొలుత ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి నుంచి అయ్యన్నపేట వరకు 3.2 కి.మీ మేర విస్తరించేందుకు ప్రతిపాదించారు. ఎన్‌హెచ్ కలుస్తుండడంతో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో 1.5 కి.మీ. పొడవున రూ.8.50 కోట్లు అంచనాతో 2018లో నిర్మాణం చేపట్టారు. పాత గుత్తేదారు 60 శాతం పనులు చేశారు. గత అయిదేళ్లలో బిల్లులు చెల్లించక ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం రూ.2.50 కోట్లు చెల్లించిందని ర.భ.శాఖ అధికారులు పేర్కొన్నారు. మరో రూ.2కోట్లు వరకు పనులు చేయాల్సి ఉందన్నారు. సెంటర్ డివైడర్, డ్రెయిన్స్, ఫుట్‌పాత్‌పై పలకలు, 200 మీటర్ల వరకు రోడ్డు నిర్మించాల్సి ఉంది. గజపతినగరం జాతీయ రహదారి, అటు గంట్యాడ రోడ్, కలెక్టరేట్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. పాఠశాలలు, బాలాజీ మార్కెట్, కళాశాలలు, కాలనీలు ఇటే ఉన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

భూసేకరణ చేయాలి..

ఈ దారిలో 100 మీటర్ల వరకు భూసేకరణ చేసి నగర పాలక సంస్థ అప్పగించాల్సి ఉంది. గడువు లోగా పనులు చేయకపోవడంతో నిలిపేందుకు ఉన్నతాధికారులకు లేఖ రాశాం. – విక్రమ్, ఏఈ, ర.భ.శాఖ

అడ్డంకులున్నాయి..

భూ సేకరణకు న్యాయపరమైన అడ్డంకులు ఉన్నాయి. అవి తొలగిన తర్వాత సేకరించి, అప్పగిస్తాం. – పి.నల్లనయ్య, కమిషనరు, నగర పాలక సంస్థ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: సుంకరిపేట నుంచి చెల్లూరు రోడ్డులో వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ★ కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

?: కుమ్మరి వీధి దాటిన తర్వాత వైఎస్సార్ నగర్‌నకు వెళ్లే దారిలో వీధి దీపాలు వెలగడం లేదు. - స్థానికులు ★ చర్యలు తీసుకుంటాం - స్రవంతి, ఏఈ – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పారా బ్యాడ్మింటన్ విజేతలకు అభినందన

పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని శాప్(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ) ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన పారా రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి గురువారం తన కార్యాలయంలో అభినందించారు. పారా క్రీడాకారులకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తోందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా క్రీడాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కె.దయానంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనం.. నిరుపయోగం

నెల్లిమర్ల నగర పంచాయతీలోని పాత తహసీల్దార్ భవనం నిరుపయోగంగా తయారైంది. ఖాళీగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రుళ్లు మందుబాబులు, ఆకతాయిల ఆగడాలు పెరిగిపోతున్నాయి. చెత్త చెదారంతో అధ్వానంగా దర్శనమిస్తోంది. దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ కె.శ్రీకాంత్‌ను వివరణ కోరగా ప్రస్తుతం కొన్ని దస్త్రాలు పాత తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నాయని, ప్రత్యేక అవసరాలకు వినియోగిస్తున్నాం. పరిసరాలను శుభ్రం చేస్తాం. –న్యూస్‌టుడే, నెల్లిమర్ల

మరుగున పడుతున్నా పట్టదా?

ఎల్.కోట మండలంలోని రంగాపురం, గేదెలవానిపాలెం సచివాలయాలకు సంబంధించి రంగాపురం సమీపంలో రైతు సేవా కేంద్రం వద్ద మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించగా, సకాలంలో బిల్లులు చెల్లించక మధ్యలో ఆపేశారు. సిబ్బందితోపాటు ఆర్‌ఎస్‌కేకు వచ్చే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి సౌకర్యం కూడా లేదు. దీనిపై ఇంజినీరింగ్, రక్షిత తాగునీరు అధికారులను ప్రశ్నించగా తమ విభాగంలోని కాదంటే తమది కాదని మాట దాట వేశారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

ప్రమాదం పలకరిస్తోంది.!

జామి మేజర్ పంచాయతీ రోళ్ల వీధిలో మురుగు కాలువపై పలకలు విరిగిపోయాయి. ఇనుప ఊచలు బయటకు తేలి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏమరపాటుగా ఉన్నా, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పలకలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ ఈవో ప్రసాదు వద్ద ప్రస్తావించగా పాలకవర్గంతో మాట్లాడి పలకలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, జామి

పారిశుద్ధ్యం అధ్వానం

ఎస్.కోటలో పారిశుద్ధ్యం పడకేసింది. పట్టణ పరిధిలోని జాతీయ రహదారిలో పాత గిరిజన కళాశాల బాలుర వసతి గృహానికి వెళ్లే మార్గంలో చెత్త కుప్పలుగా పేరుకుపోతుంది. ఇక్కడే వాహనాలు పార్కింగు చేస్తుండడంతో చిందర వందరగా మారుతోంది. దీనికితోడు పలువురు రాత్రిళ్లు ఇక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారు. దుర్గంధం వెదజల్లుతోంది. వసతిగృహానికి వెళ్లే విద్యార్థులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలోకి వెళ్లే కొంగొత్తవలస కల్వర్టు పరిసరాల్లోనూ ఇదే పరిస్థితి. ఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశీలించి శుభ్రం చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ఇసుక అక్రమ తవ్వకాలు?

నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల ప్రాంతంలోని చంపావతి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. ఇష్టానుసారం తవ్వేసి నాటుబళ్లు, ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. పట్టణంలో అధిక ధరలకు విక్రయిస్తున్నారని నగరవాసులు ఆరోపిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఊటబావుల సమీపంలో తవ్వుతుండడంతో తాగునీటి ట్యాంకులు దెబ్బతింటున్నాయి. దీనిపై తహసీల్దార్ కె.శ్రీకాంత్‌ను వివరణ కోరగా అక్రమ తవ్వకాలు చేస్తే చర్యలు చేపడతామని, తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

ఎంవీజీఆర్-పెన్నాంట్ టెక్నాలజీస్ మధ్య ఎంవోయూ

ఒప్పంద పత్రాలు చూపుతున్న కళాశాల డైరెక్టర్, పెన్నాంట్ టెక్నాలజీస్ సీహెచ్‌ఆర్‌వో

డెంకాడ, న్యూస్‌టుడే: పరిశ్రమ విద్యా సహకారాన్ని బలోపేతం చేసేందుకు, విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల- పెన్నాంట్ టెక్నాలజీస్ మధ్య గురువారం అవగాహన ఒప్పందం జరిగింది. పెన్నాంట్ టెక్నాలజీస్ సీహెచ్‌ఆర్‌వో, కంప్లైన్స్ హెడ్ డి.రవివర్మ, కళాశాల డైరెక్టర్ పి.సీతారామరాజు పత్రాలను మార్చుకున్నారు. ఎంవోయూ వ్యూహాత్మక భాగస్వామ్య సహకారం పరిశోధన, విద్య, ఆవిష్కరణ, అభివృద్ధి, సామర్థ్యాల పెంపునకు దోహదం చేస్తుందన్నారు. పెన్నాంట్ టెక్నాలజీస్ నిత్యం సాంకేతిక సదస్సులు నిర్వహిస్తుందని, శిక్షణ, ఇంటర్న్‌షిప్, రియల్‌టైమ్ ఎక్స్‌పోజర్స్‌ను అందిస్తుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఎం.సి.శేఖర్, ప్లేస్‌మెంట్ డీన్ డాక్టర్ ఎం.సునీల్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ అర్చనలు

విజయనగరంలోని సిటీబస్టాండు అభయాంజనేయస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం అఖండ అర్చనలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం తల్లిని పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

విజయనగరం ఉడాకాలనీ: దత్తాత్రేయ జయంతి సందర్భంగా నగరంలోని ఉడాకాలనీ శిర్డీ సాయి ఆలయ ప్రాంగణంలోని దత్తాత్రేయ స్వామి, సాయి మూలవిరాట్‌లకు క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

'అమ్మ చెక్కిన బొమ్మ'ను విజయవంతం చేయండి

ఆహ్వాన ప్రతులు ఆవిష్కరిస్తున్న బాబ్జీ తదితరులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న తెలుగు నాటిక అమ్మచెక్కిన బొమ్మను విజయనగరం జిల్లా ప్రజలు, యువతీ యువకులు చూసి విజయవంతం చేయాలని డాక్టర్ పీవీజీ రాజు కళావేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పిలుపునిచ్చారు. డాక్టర్ పి.వి.జి.రాజు కళావేదిక, హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 7న గురజాడ కళాభారతి ఆడిటోరియంలో ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు వారు ఆవిష్కరించారు.

8న అతిథి అధ్యాపక ఉద్యోగాలకు ముఖాముఖి

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బోటనీ, గణిత అతిథి అధ్యాపక ఉద్యోగాలకు ఈనెల 8న ముఖాముఖి నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ కె.రేఖ తెలిపారు. ఎంఎస్సీలో 55 శాతం మార్కులు ఉండాలని, పీహెచ్‌డీ, నెట్ క్వాలిఫై అయిన వారు నెల్లిమర్లలోని ఈవీఎం గోదాం పక్కనున్న కళాశాలలో హాజరు కావాలని కోరారు. వివరాలకు 96520 69674, 94920 20115కు సంప్రదించాలన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా నియామకం

కంటోన్మెంట్: భాజపా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా దొగ్గ దేముడు నియమితులయ్యారని, పార్టీ అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని దేముడుకు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

శృంగవరపుకోట: కాపుసోంపురం గ్రామానికి చెందిన దొడ్డ కాంతమ్మ గురువారం కాంప్లెక్సు ఇన్‌గేటు నుంచి బయటకు వెళ్తుండగా విశాఖ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఆమె కాలికి తీవ్ర గాయం కావడంతో స్థానికులు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం బంధువులు ఆమెను విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. దీనిపై ఫిర్యాదు అందలేదని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

కోనేరులో జారిపడి వ్యక్తి మృతి

అయ్యన్నపేట: విజయనగరం మండలం ద్వారపూడికి చెందిన 56 ఏళ్ల ఆల్తి అప్పలనాయుడు బుధవారం సాయంత్రం బహిర్భూమికి గ్రామంలోని కోనేరు వద్దకెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి చనిపోయినట్లు రూరల్ ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. భార్య ఆల్తి రాజు ఇచ్చిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేతనాలు పెంచాలని సీఆర్‌ఎంటీల వినతి

లక్కవరపుకోట: సీఆర్‌ఎంటీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ సీఆర్‌ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బి.నారాయణమూర్తి గురువారం ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. సీఆర్‌ఎంటీలు భవానీ, సత్యమాంబ, అర్జునరావు, గణేష్ ఎంఈవోలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. వేతనాలు పెంచాలని, డీఎస్సీలో వేయిటేజీ ఇవ్వాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

లక్కవరపుకోట: డిప్యూటీ ఎంపీడీవో క్యాడర్‌లో జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా కామిరెడ్డి మహాలక్ష్మి నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లాలో గ్రేడ్-1 గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ❖ శృంగవరపుకోట: ఎస్.కోట డిప్యూటీ ఎంపీడీవో, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా జి.విష్ణుమూర్తి బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గొల్లపల్లి గ్రామ గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై వచ్చారు. ❖ ఎస్.కోట మేజరు పంచాయతీ ఈవోగా ఎస్‌ఎస్‌వీఎస్‌ఎస్ చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ధర్మవరం ఈవోగా చేస్తూ ఉద్యోగోన్నతి పొందారు. ❖ మామిడిపల్లి పంచాయతీ గ్రేడ్-4 కార్యదర్శిగా పనిచేస్తున్న జగదీశ్వరి గ్రేడ్-3 కార్యదర్శిగా వెంకటరమణపేటలో బాధ్యతలు స్వీకరించారు.

6 నుంచి పీఏసీఎస్ ఉద్యోగుల నిరసనలు

విజయనగరం అర్బన్: సమస్యలు పరిష్కరించాలంటూ పీఏసీఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ నెల 6 నుంచి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పి.కామేశ్వరరావు తెలిపారు. ఇందులో ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దీక్ష విరమణ

మయూరి కూడలి: రైల్వేలో ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలని విజయనగరంలో లోకో పైలట్లు చేపట్టిన 48 గంటల నిరవధిక దీక్షను గురువారం సిటూ జిల్లా కార్యదర్శి జగన్‌మోహన్‌రావు నాయకులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. డిమాండు నెరవేర్చకుంటే పోరాడుతామని చెప్పారు.

కొండలు తవ్వితే కఠిన చర్యలు

విజయనగరం గ్రామీణం: కొండల తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దారు కూర్మనాథరావు హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో గ్రావెల్ తవ్వకాలపై రవాణాధికారి దుర్గాప్రసాద్, మైనింగ్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

తంగుడిబిల్లిలో చెరువు కబ్జాకు యత్నం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తంగుడిబిల్లి గ్రామంలో సర్వే నంబర్ 72/1లోని సుమారు 2.40 ఎకరాల భూమిని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి, స్వాధీనం చేసుకునేందుకు చూస్తున్నారని, న్యాయం చేయాలని జిల్లా మంత్రి వంగలపూడి అనితకు ఎమ్మెల్యే నాగమాధవి, రైతులు కోరారు. గురువారం విజయనగరంలో ఆమె కలిసి సమస్య తెలిపారు. నీటి సంరక్షణ, వ్యవసాయం కోసం ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారులతో సర్వే చేయించాలని రైతులు డిమాండ్ చేశారు. ❖ విజయనగరం అర్బన్: గ్రామానికి చెందిన ఆదినారాయణ, అప్పలనాయుడు, రవి, పి.సత్యం, వి.చంద్రరావు తదితరులు కలెక్టరేట్‌లో సమస్యపై ఫిర్యాదు చేశారు.

మంత్రికి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే, రైతులు

నిషేధిత ప్లాస్టిక్ వినియోగించొద్దు

విజయనగరం పట్టణం: నగరంలో నిషేధిత ప్లాస్టిక్ సామగ్రి విక్రయించడం, వినియోగించడం చేయకూడదని కమిషనరు పి.నల్లనయ్య అన్నారు. ఆరు సర్కిళ్ల పరిధిలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు దుకాణాల్లో దాడులు చేశారన్నారు. ప్లాస్టిక్ సంచులు స్వాధీనం చేసుకున్నామని, కేసులు నమోదు చేస్తామన్నారు. ❖ 56వ సచివాలయాన్ని కమిషనరు ఆకస్మిక తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. అనంతరం ప్రకాశం పార్కు దగ్గరున్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

సీసీఎల్‌ఏ కమిషనర్‌కు వినతి అందజేస్తున్న ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: అసెంబ్లీలో ప్రస్తావించిన భూ సమస్యలపై చర్యలు చేపట్టాలని కోరుతూ అమరావతిలో సీసీఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మికి ఎమ్మెల్యే లలితకుమారి గురువారం వినతి పత్రం అందజేశారు. ఎల్.కోట మండలం దాసుళ్లపాలెంలో జిరాయితీ భూమి యజమాని సాగు చేసుకుంటున్నప్పటికీ యాజమాన్య హక్కు లేదని, దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. పరిష్కరించాలని కోరారు.

ఘనంగా ఘంటసాల జయంత్యుత్సవం

వస్త్రాలు అందజేస్తున్న ఘంటసాల కళాపీఠం ప్రతినిధులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంత్యుత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గుమ్చి ఆవరణలోని మహనీయుని విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి అంజలి ఘటించారు. పేదలకు వస్త్రాలు అందజేశారు. పీఠం వ్యవస్థాపకుడు ఎం.భీష్మారావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, సర్వేశ్వరరావు, అబ్బులు, ఉమాశంకర్, సూర్యనారాయణ, సంగీతాభిమానులు పాల్గొన్నారు. మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో పూర్వవిద్యార్థులు నివాళులర్పించారు.

నేడు హోంమంత్రి రాక

కొత్తవలస: మంగళపాలెంలోని శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్‌కు రాష్ట్ర హోంమంత్రి అనిత శుక్రవారం రానున్నారని ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ గురువారం తెలిపారు. ట్రస్ట్ చేపడుతున్న కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని, క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శిస్తారన్నారు.

జయప్రదానికి పిలుపు

విద్యావిభాగం: తిరుపతిలో ఈ నెల 12,13,14 తేదీల్లో జరగనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.వెంకటేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్నబాబు, డి.రాము పిలుపునిచ్చారు. గురువారం ఎల్బీజీ భవనంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

విరాళం అందజేత

ఉత్తరాంధ్ర ఇలవేల్పు విజయనగరం పైడితల్లి ఆలయ అభివృద్ధి కోసం నగరానికి చెందిన ఆర్.ఎల్.నారాయణ దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. గురువారం చెక్కును చదురుగుడిలో ఆలయ సిబ్బందికి అందజేశారు. విశ్రాంతి సహాయ కమిషనర్ భానురాజా ఉన్నారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

దివ్యాంగులకు నోటీసుల జారీ

వేపాడ: మండలంలోని 18 సచివాలయాల పరిధిలోని 13 మంది దివ్యాంగులకు సదరం పరిశీలన నిమిత్తం నోటీసులు జారీ చేసినట్లు ఈఓపీఆర్‌డీ రవికుమార్ తెలిపారు. ధ్రువపత్రాలతో శుక్రవారం గజపతినగరం ఆసుపత్రికి రావాలన్నారు.

పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ మృతి

కొత్తవలస: పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ జి.రవికుమార్(54) గురువారం అస్వస్థతతో మృతి చెందినట్లు ఆయన భార్య ధనుంజయ తెలిపారు. జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ రత్నాజీ, మాజీ ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, ఎన్.నాయుడుబాబు తదితరులు సంతాపం తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

కొత్తవలస: తహసీల్దారు కార్యాలయం ఎదుట, చింతలపాలెంలో ఫిరంగి కొండ దగ్గర ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలను రెవెన్యూ అధికారులు తొలగించినట్లు పరిశీలకుడు షణ్ముఖరావు చెప్పారు.

(c) eenadu

మద్ది క్షేత్రంలో హారతి తీసుకుంటున్న హనుమ మాలధారులు

శ్రీఆంజనేయం.. ప్రసన్నాంజనేయం!

జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మహాపూర్ణాహుతిని గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హనుమ మాలధారులు వేలాదిగా తరలివచ్చి ఇరుముడులు సమర్పించారు. ఆలయ ప్రాంగణం హనుమ నామస్మరణతో మార్మోగింది. -జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

గోదావరి మాతకు పంచ హారతులు

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో గురువారం రాత్రి పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వశిష్ఠ గోదావరి మాతకు పంచ హారతులు ఇచ్చారు. కలగాభద్రుడు స్వామి బ్రహ్మత్వంలో జయవరపు వంశీ, లక్ష్మీ దంపతులు ఈ క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూధర్మ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతి మనదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా జల వనరులను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. మన పూర్వీకుల నుంచి నదీమ తల్లులను ఆరాధించడమనేది సంప్రదాయంగా మారిందని తెలిపారు.

ఈనాడు క్రికెట్‌కు వేళాయె 14లో

అనిశా వలలో గ్రామీణ నీటి సరఫరా అధికారులు

అనిశాకు చిక్కిన ఏఈ మురళీకృష్ణ, డీఈఈ రమేశ్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ నీటి సరఫరా విభాగం కొయ్యలగూడెం సబ్ డివిజన్ డీఈఈ చెల్లపరెడ్డి రమేశ్, ఏఈ సిరిపురపు మురళీకృష్ణ అవినీతి నిరోధక శాఖ(అనిశా) దాడుల్లో గురువారం పట్టుబడ్డారు. అనిశా ఏలూరు డీఎస్పీ వి. సుబ్బరాజు తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా డివిజన్ పరిధిలో పలు చోట్ల పైపులైను పనులు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్న గుత్తేదారు నల్లబోతు కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు వల పన్ని పట్టుకున్నామని చెప్పారు. కొయ్యలగూడెం మండలంలో చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.75 లక్షల మేర బిల్లులు చేసి ఉన్నతాధికారులకు పంపడానికి తీవ్ర జాప్యం చేస్తుండటంతోపాటు చేసిన పనుల్లో ఏఈ 3 శాతం, డీఈఈ 1.5 శాతం కమీషన్ల రూపంలో ఇవ్వాలని గుత్తేదారును డిమాండ్ చేశారు. పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో చేసేది లేక గుత్తేదారు అనిశాను ఆశ్రయించారని వివరించారు. ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదు చేసి దాడులు చేశామన్నారు. గురువారం సాయంత్రం 6.15 గంటలకు కొయ్యలగూడెంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయంలో గుత్తేదారు ఏఈకి రూ.లక్ష, డీఈఈకు రూ.50 వేలు నగదు ఇస్తున్న సమయంలో పట్టుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. రసాయన పరీక్షల ఫలితాలను బట్టి ఏఈ, డీఈఈలు అవినీతికి పాల్పడినట్లు ధ్రువీకరించామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే 1064 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పీజీఆర్ఎస్, ఇళ్ల స్థలాలు, రీసర్వే తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన గురువారం గూగుల్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. పలు సూచనలు చేశారు. సమావేశంలో ఇన్‌ఛార్జి డీఆర్వో శివన్నారాయణరెడ్డి, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

కొన్నదీ లేదు.. తిన్నదీ లేదు!

- నిరుపయోగంగా మినీ రైతుబజార్లు
- సామాన్యులకు తప్పని కూర'గాయాలు'

పాలకొల్లు, న్యూస్‌టుడే:

- ఇది యలమంచిలి మండలం మేడపాడులో 2017లో రూ.10 లక్షలు మార్కెటింగ్ నిధులతో నిర్మించిన మినీరైతుబజార్ షెడ్డు. ఇంత వరకు ఒక్క రైతు కూడా కూరగాయలు తెచ్చిందీ లేదు. వినియోగదారులు కొనుక్కుని తిన్నదీ లేదు. ఏటా అధిక వర్షాలు, వరదలతో కూరగాయ పంటలు దెబ్బతినడంతో ధరలు కొండెక్కి కూర్చుంటున్నా మినీ రైతుబజార్ల సేవలను అందుబాటులోకి తెచ్చిన నాథుడు లేకపోయారు.

పరిశీలన

వైకాపా ప్రభుత్వ విధ్వంస పాలనలో మార్కెటింగ్ కమిటీల నిధులు కొల్లగొట్టడమేగాని ప్రజా ప్రయోజనాలపై దృష్టిసారించింది లేదు. 2019కు ముందే నిర్మించిన బుల్లి రైతుబజార్లను సైతం నిర్లక్ష్యం చేయడంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి జిల్లాలో 34 మండలాల్లో తెదేపా ప్రభుత్వ హయాంలో 2014-19 మధ్యలో 12 సెంట్లు చొప్పున స్థలాలు సేకరించి బుల్లి రైతుబజార్లను నిర్మించింది. ప్రస్తుతం అవన్నీ నిరుపయోగంగానే ఉన్నాయి

- మొగల్తూరులో మినీరైతుబజార్‌ను 2019లో ప్రారంభించినా తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆదిలోనే సేవలు అంతరించిపోయాయి. షెడ్డు ఇలా మిగిలింది.

వృథాగా నిర్మాణాలు

జిల్లాలోని పోడూరు, ఆచంట, పెనుమంట్ర, యలమంచిలి మండలం మేడపాడు, అత్తిలి, గణపవరం, పెంటపాడు, కాళ్ల, ఆకివీడు, మొగల్తూరు మండలాల్లో బుల్లి బజార్లు ఏర్పాటుచేశారు. అనంతరం చొరవచూపక నేటికీ ఇవన్నీ నిరుపయోగంగానే ఉంటున్నాయి. మార్కెట్లోకి వెళ్లి వ్యాపారులు చెప్పిన ధరలకే కూరగాయలు కొనుక్కోడం మినహా రైతు బజారుకు వెళ్లి సరసమైన ధరలకు కావాల్సిన కూరలు తెచ్చుకునే సౌలభ్యం లేకపోయిందని ఆచంటకు చెందిన వీరభద్రరావు వాపోయారు. తణుకు మండలం వేల్పూరులో రూ.25 లక్షలు వెచ్చించి రైతుబజారు నిర్మించి అలానే వదిలేశారు. అత్తిలిలోనూ ఇదే దుస్థితి. దీనిపై జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి సునీల్ స్పందిస్తూ మినీ రైతు బజార్లను వినియోగంలోకి తీసుకురావడానికి కృషిచేస్తామన్నారు.

సమన్వయం లేకనే: మినీ రైతుబజార్లు సమర్థంగా పనిచేయాలంటే వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, మార్కెటింగ్‌శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. ఎక్కడా ఇది జరగలేదు.

కూరగాయల రైతులను కనీసం గుర్తించిన పాపాన పోలేదు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

రైతుబజార్లో దుకాణాలు కేటాయించాలి. ఇది కూడా ఎక్కడా చేయలేదు.

దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా మారింది.

ఎవరు వారంతా

స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోని 28 వేల మంది

వీరవాసరం, న్యూస్‌టుడే: స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవడంలో చాలా మంది వెనుకడుగు వేస్తున్నారు. దీంతో ఆయా కార్డులకు సంబంధించిన లబ్ధిదారులు ఉన్నారా లేరా అనే అనుమానాలు కలుగుతున్నాయి. పంపిణీలో అక్రమాలను నిరోధించేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల జారీ చేసింది. గత నాలుగు నెలలుగా క్షేత్ర స్థాయిలో వీటిని గత నాలుగు నెలలుగా చౌక డిపో డీలర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. చాలా మంది వివరాలు ఆయా సచివాలయాలు, చౌక డిపోల పరిధిలో లేకపోవడంతో పలువురు తమ కార్డులు ఎక్కడున్నాయో తెలుసుకుని డీలర్లు, సచివాలయ సిబ్బంది వద్దకు వెళ్లి తీసుకున్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా ఇంకా వేల సంఖ్యలో స్మార్ట్ కార్డులు కార్యాలయాల్లో ఉండిపోయాయి.

బోగస్ కార్డులేనా..

జిల్లా వ్యాప్తంగా మొత్తం 5,51,332 స్మార్ట్ రేషన్ కార్డులకు ఇప్పటి వరకూ 5,22,860 కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఇంకా 28,472 కార్డులు అధికారుల వద్ద ఉండిపోయాయి. వీరిలో వారి కార్డు ఎక్కడుందో తెలియనివారు, ఇప్పటికే మృతి చెందినవారు, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారివి ఉండొచ్చు. అలాగే బోగస్‌వి ఉంటాయనే అనుమానాలు ఉన్నాయి. వైకాపా పాలనలో చాలా మంది అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారనే ఆరోపణలున్నాయి. రేషన్ బియ్యం అక్రమాలకు ఇవే కారణం కావచ్చనే అనుమానాలు ఉన్నాయి. మిగిలిపోయిన స్మార్ట్ రేషన్ కార్డులను మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వానికి అప్పగించనున్నట్లు పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వో రవిశంకర్ తెలిపారు.

అమ్మా..నాన్నా.. బడికి రండి

నేడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు

భీమవరం పట్టణం, పెనుగొండ, నూజివీడు, న్యూస్‌టుడే: పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయి.. తరగతి గదిలో, బడిలో వారి నడవడిక ఎలా ఉంది.. ఇంట్లో ఎలా ఉంటున్నారు.. వారి బంగారు భవిష్యత్తుకు ఏం చేస్తే.. ఎలా చేస్తే బాగుంటుందో చర్చించేందుకు.. విద్యాభివృద్ధే లక్ష్యంగా శుక్రవారం మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం) ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్నారు. తల్లిదండ్రులకు ఆటలు, రంగోలి పోటీలు, మొక్కలు నాటడం వంటివి గతంలో నిర్వహించారు. అలాంటివి పక్కన పెట్టి ఈ సారి విద్యార్థుల ప్రగతిపైనే సమావేశాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో నారాయణ తెలిపారు.

ఎలా జరుగుతుందంటే..

- ఉదయం 9 నుంచి 9.30 వరకు తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, దాతలు, విద్యావంతులు, పాఠశాల యాజమాన్య కమిటీ, పూర్వ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతారు.
- 9.30 గంటల నుంచి 10.50 గంటల వరకూ తరగతి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల చదువు, ఆరోగ్య పరిస్థితిపై చర్చిస్తారు.
- 10.50 నుంచి 11 వరకూ పాఠశాలల్లోని క్రీడా సామగ్రి, గ్రంథాలయాలు, జాదూయి పిటారా కిట్లు, తదితర విద్యా సామగ్రిని తల్లిదండ్రులు పరిశీలిస్తారు.
- 11 నుంచి సభా కార్యక్రమం ఆరంభమవుతుంది. ఉపన్యాసాల అనంతరం ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తారు.
- 12.45 గంటలకు సమావేశం ముగించిన తరువాత మధ్యాహ్న భోజనం చేస్తారు.

D.N.R. COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous)
(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Accredited by NBA (B.Tech- CSE, ECE & EEE)
Bhimavaram-534202, W.G.Dt, A.P., Ph: 9666188519. website: www.dnrcet.org
WANTED FACULTY
Applications are invited for the Posts of
Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), IT, CIVIL, EEE, MECH, ECE, MATHEMATICS, CHEMISTRY ENGLISH & MBA, MCA, CRT Trainers for Placement Cell
Lab Technicians, Wardens, Office Staff
Qualification & Experience are as per AICTE norms. Candidates with Ph.D. are preferred. Interested Candidates may send their resumes along with xerox copies of All Certificates, Passport size Photo, Aadhar Card & PAN Card to hr@dnrcet.org on or before 12-12-2025.
Secretary & Correspondent

SRI SHIRDI SAI
GROUP OF EDUCATIONAL INSTITUTIONS
KADIAM 92810 30219
RAJAHMUNDRY 92810 30301
follow us on sss_jr_college | website : www.sssjc.in
Your destination for unmatched excellence
ATTENTION Students of Class 10th (STATE, CBSE, ICSE)
Reward the Academic Excellence in You!
8 CRORE MEGA SCHOLARSHIP TEST
upto 100%
Bijapuri Campus Diwancheruvu RAJAMAHENDRAVARAM
SUN 7 DEC'25 10:00 am
For Registration : www.srishirdisaigroup.com
LAKSHYA IIT ACADEMY
IIT ADV - 2025
AIR 18 I.S.S. HIMNISH
AIR 35 CH. MOKSHITH
Since Inception
362 Selections in IIT / NIT / IIIT
180+ Seats in National Universities
DAFNE CIVILS ACADEMY
CLAT - 2025
AIR 6 S. SNEHITHA SRI NALSAR
AIR 36 G. ROHINI KANTH NALSAR
Since Inception
308 Selections in NLU / IIM CUET / NIFT
DEEKSHYA MEDICAL ACADEMY
NEET - 2025
STATE 13 PAAVAN THANAYA
AIIMS BHUBANESWAR MANGALAGIRI
B SANJANA
Since Inception
92 Selections in AIIMS/NEET BDS
* All category ranks

(c) eenadu

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

యువ ప్లేయర్లకు అవకాశం

ఈఎస్‌ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ.. కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్‌ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు

Digital Partner TV Partner Organised by

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్‌ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్లు ఈఎస్‌ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

- బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ● సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).
- అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్‌ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు కార్యాలయం తాడేపల్లిగూడెం - 534411

వివరాలకు: 99592 24506

(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

ఆదాయం పెంపుతో మౌలిక వసతులు

జనభాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి

జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి

ఈనాడు డిజిటల్, భీమవరం

పంచాయతీల ఆదాయం పెరిగితే మౌలిక అవసరాలు తీరడంతో పాటు అభివృద్ధి కనిపిస్తోందని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, పంచాయతీల ఆదాయం పెంపుపై ఇటీవల రాష్ట్రస్థాయిలో ఆయన ప్రెజెంటేషన్ ఇవ్వడంతో పాటు పలు సూచనలు చేశారు. ఏఏ సంస్కరణలు తీసుకొస్తున్నారో 'ఈనాడు'తో పంచుకున్నారు.

సమస్యల పరిష్కారానికి గత 15 ఏళ్లగా తనిఖీలు లేవు. డిప్యూటీ ఎంపీడీవోను తమ పరిధిలోని ప్రతి పంచాయతీని మూడు నెలలకోసారి సమగ్ర తనిఖీ చేసి ఆదాయ, వ్యయాలతో పాటు పనుల ప్రగతిపై నివేదిక ఇవ్వాలి. దీంతో నిధుల దుర్వినియోగం, ఇతరత్రా ఫిర్యాదులు వెంటనే తెలియడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చు.

పన్నులపై సంస్కరణలు.. పన్ను వేయాల్సిన దాని కంటే తక్కువ వేయడం, అసలు వేయకపోవడం, గృహావసరాలకు అనుమతి తీసుకుని వాణిజ్య సముదాయాలుగా మార్చుకున్నా మార్చుకోకపోవడం వంటి వాటిపై దృష్టి సారించాం. కుళాయి పన్ను, దుకాణాల ట్రేడ్ లైసెన్స్ రుసుము వసూళ్లను కొందరు అశ్రద్ధ చేస్తున్నారు. వాటిని సరిదిద్దుకునేలా చేస్తున్నాం.

ప్రజలకు అవగాహన కల్పించేలా.. డిప్యూటీ ఎంపీడీవోలకు ఆ మండలంలోని 50 ఇళ్లను ఎంపిక చేసి వాటి పన్ను ఏ విధంగా వేశారో తనిఖీ చేసేలా ప్రణాళిక చేశాం. సీపీడబ్ల్యూ పథకాలు ఇస్తున్నా ఒక రూపాయి కూడా వసూలు చేయడం లేదు. మంచినీటి సరఫరా, పైపులైన్ల మరమ్మతులకు మాత్రం పంచాయతీ నిధులు అవసరమవుతాయి. ప్రజలు అవగాహనతో ముందుకు రావాలి. తమ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. వాటికి ఏవిధంగా నిధులొస్తాయనే దానిపై అవగాహన కల్పించేలా ప్రణాళిక చేస్తున్నాం.

క్రమబద్ధీకరణ కోసం.. అనధికార లేఅవుట్లపై దృష్టి సారించాం. వాటి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ద్వారా అవకాశం కల్పించింది. అయినా చాలా మంది దూరంగా ఉంటున్నారు. క్రమబద్ధీకరణతో భవిష్యత్తులో కలిగే ఉపయోగాలను వివరించి, వారు ముందుకొచ్చేలా పంచాయతీ కార్యదర్శులకు మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నాం. గ్రీవెన్స్‌లో వచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

నగరేశ్వరస్వామికి రుద్రాభిషేకం

పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక వాసవీ శాంతిధాం గురువారం కర్ణాటక రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకుడు శిష్ట్లా మణికంఠ తదితరులు గోమాత పూజ, దంపతులతో మరకత వాసవీ అమ్మవారికి పూజలు, నగరేశ్వరస్వామికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం వాసవీ హోమాన్ని వేడుకగా నిర్వహించారు.

ఇవిగో.. దుప్పట్లు

జిల్లాలోని 35 ఎస్సీ వసతి గృహాల్లోని విద్యార్థులకు దుప్పట్లు, కార్పెట్లను అధికారులు పంపిణీ చేశారు. గత వైకాపా హయాంలో చలికి గజగజలాడిన వసతి సంక్షేమం కూటమి అధికారంలోకి వచ్చాక కుదుటపడింది. విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించింది. ఇందులో భాగంగా సరఫరా చేసిన దుప్పట్లు, కార్పెట్లను విద్యార్థులకు అందజేశామని ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి ఎన్.వి. అరుణకుమారి తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

పరిహారం అందజేతలో జాప్యంపై మంత్రి ఆగ్రహం

పునరావాసంపై అధికారులతో సమీక్ష

ఈనాడు-ఏలూరు పోలవరం-న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు భూసేకరణ, పునరావాసం పరిహారం కింద ప్రభుత్వం రూ.1000 కోట్లు ఇచ్చి నెల గడిచినా ఇంకా చాలా మందికి పరిహారం ఎందుకు జమకాలేదని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ప్రశ్నించారు. పరిహారం పంపిణీ. భూసేకరణలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని పరిశీలించిన అనంతరం క్యాంప్ కార్యాలయంలో పునరావాసం, ప్యాకేజీ, భూసేకరణ, కాలనీల నిర్మాణాలపై అధికారులతో సమీక్షించారు. లబ్ధిదారులకు పరిహారమిప్పిస్తామని కొందరు ప్రచారం చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.

పనుల్లో రాజీపడొద్దు.. నిర్వాసితులే కదా అని పనులు నాణ్యతలేమితో చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, మంచి భూములు కొనుగోలు చేయటానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. 2026 జూన్ కల్లా తొలిదశ ఆర్ అండ్ ఆర్ ఫేజ్-1 కింద 41.5 కాంటూరు పరిధిలోని వారికి పునరావాసం, పరిహారం, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే పూర్తయిన కాలనీలను డీనోటిపై చేసి వాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు మంత్రికి సూచించారు. ఆర్అండ్ఆర్ కమిషనర్ ప్రశాంతి, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి. అభిషేక్, జేసీ అభిషేక్ గౌడ ఏలూరు, ఏఎస్ఆర్ జిల్లాలకు చెందిన ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఓఎస్డీ చౌదరి, ఎస్ఈ తిరుమలరావు, ఏజెన్సీల ప్రతినిధులు సతీష్, గంగధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జిందాల్ ప్లాంట్‌లో 595 కిలోల గంజాయి దహనం

యడ్లపాడు, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లాలో 21 కేసుల్లో పట్టుబడ్డ 595 కిలోల గంజాయిని పోలీసు బందోబస్తు మధ్య వాహనాల్లో పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంటుకు తరలించారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చట్టప్రకారం, నిబంధనల మేరకు గంజాయిని ప్లాంటులో వేసి దహనం చేశారు. జిందాల్ ప్లాంట్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవీ చారి, పశ్చిమ గోదావరి జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ జి.వేద, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, భీమవరం టూటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.కాళీచరణ్, ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీంద్ర, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్వరాజ్యలక్ష్మి, కాలుష్య నియంత్రణ బోర్డు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

యడ్లపాడులో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, పోలీసు అధికారులు

పాల్గొన్న కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే ధర్మరాజు తదితరులు

సంక్షేమ పథకాలు సజావుగా అందేలా కృషి

పాలకోడేరు, న్యూస్‌టుడే: పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి డివిజన్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలు ఎంతగానో తోడ్పడతాయని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన డీడీవో (డివిజనల్ అభివృద్ధి అధికారి) కార్యాలయ భవనాలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా పాలకోడేరు మండలం విస్సాకోడేరులో నిర్మించిన డీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై డివిజనల్ స్థాయిలో అధికారులు సజావుగా పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పి.ధర్మరాజు, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్, డీఎల్‌డీవో దోసిరెడ్డి, స్వామిత్వ రాష్ట్ర డైరెక్టర్ ఎ.నిషాంత్ రెడ్డి, డ్వామా ఏపీడీ పి.సుజాత, డీపీవో ఎం.రామనాథరెడ్డి, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

దేశం కోసం మేము సైతం

పరుల సేవలో మనల్ని మనం మరిచిపోవడమే నిజమైన దేశభక్తి అని గాంధీ మహాత్ముడు అనేవారు. ఆయన బాటలోనే నడుస్తున్నారు ఇల్లిందపర్రు ఉన్నత పాఠశాల విద్యార్థులు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: పాఠశాలలో మొత్తం 182 మంది విద్యార్థులుండగా సగం మందికి పైగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. 7వ ఆంధ్రా నావెల్ యూనిట్ ఎన్‌సీసీ(నేవి) విభాగంలో 50మంది క్యాడెట్లు శిక్షణ పొందుతుండగా, మరో 30 మంది విద్యార్థులు నేషనల్ గ్రీన్ కోర్(ఎన్‌జీసీ)లో సభ్యులుగా ఉన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు దేశభక్తి, జాతీయ సమైక్యతా కార్యక్రమాలతో పాటు మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, క్యాన్సర్‌పై అవగాహన వంటి అంశాల్లో ప్రజల్ని చైతన్య పరుస్తున్నారు. పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛాంధ్రా, ప్రజారోగ్యం, మొక్కల సంరక్షణ, తాగునీరు వంటి అంశాల్లో నేషనల్ గ్రీన్‌కోర్ సభ్యులు అవగాహన కల్పిస్తున్నారు.

జాతీయ జెండాలతో ఎన్‌సీసీ క్యాడెట్లు

మొక్కలను సంరక్షిస్తున్నాం

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రీన్‌కోర్ సభ్యులంతా కృషిచేస్తున్నాం. పాఠశాలలో నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేసి సంరక్షిస్తున్నాం. నేను 8వ తరగతి చదువుతున్నా. భవిష్యత్తులో కలెక్టర్ కావాలన్నదే నా లక్ష్యం. **- పుట్టా వైష్ణవి**

నీటి కాలుష్యంపై అవగాహన

9వ తరగతి చదువుతున్నా. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారా పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నా. తాగునీరు కలుషితం అయితే కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తున్నాం. భవిష్యత్తులో సివిల్ ఇంజినీర్ కావాలన్నదే నా ఆశయం. **-ఎ.జ్ఞాన సాయి హర్ష**

సహకార ఉద్యోగుల ఆందోళన బాట!

రేపట్నుంచి నెల రోజులపాటు నిరసన కార్యక్రమాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల సాధనకు సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల సంఘ ఐకాస పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి జనవరి 5 వరకు వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాల చేపట్టనున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 258 పీఏసీఎస్‌లుండగా.. సుమారు 1,100 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 260 మంది సీఈవోలు, 840 మంది ఇతర ఉద్యోగులున్నారు. వీరంతా 6న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కానున్నారు. 8న సంఘాల్లో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని, ఈఆర్‌పీ లాగిన్ కాకూడదని నిర్ణయించారు. 16న జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయాలు, 22న డీసీసీబీ ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని నిర్ణయించారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే 29న విజయవాడలో మహా ధర్నా, జనవరి 5 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీవీ సత్యనారాయణ, పి.సుబ్బారావు, కోశాధికారి జి.వీరయ్య తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి: జేసీ

నరసాపురం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లో పరిశుభ్రత మెరుగుపరచాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. పట్టణంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆయన గురువారం ఆర్డీవో దాసి రాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా భోజనం చేసి ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించారు. భోజనం ప్లేట్లు శుభ్రపరుస్తున్న విధానాన్ని చూశారు. మరుగుదొడ్లకు తాళం వేసి ఉండటాన్ని గుర్తించిన జేసీ వెంటనే వాటిని తీయించారు. వర్షం, ఎండలకు ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ ముందు రేకుల షెడ్డునిర్మాణం, ఆవరణలో సౌకర్యాలు మెరుగు పరచాలని, చెత్త వేసేందుకు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని పురపాలక కమిషనర్ ఎం.అంజయ్యకు సూచించారు. భోజనాలు చేస్తున్న వారితో మాట్లాడి రుచి, నాణ్యత తదితర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దారు ఐవీవీ సత్యనారాయణ, పలువురు సిబ్బంది ఉన్నారు.

భోజనం చేస్తున్న జేసీ, ఆర్డీవో తదితరులు

జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టు పూర్తికి సహకరించండి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టిన జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. ఆ అంశంపై సంబంధిత అధికారులు, గుత్తేదారులతో ఆమె గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాజెక్టుతో 16 మండలాల్లోని 862 గ్రామాలకు చెందిన 13.25లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. దాని కోసం 6,622 కి.మీ మేర పైపులైను వేయాల్సి ఉందన్నారు. ఎటువంటి నష్టం వాటిల్లకుండా పనులు పూర్తయ్యేలా అనుమతులు ఇవ్వాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

నేడు గుమ్మలూరు- ఆచంట రహదారిపై వాహనాల రాకపోకల నిలుపుదల

పోడూరు, న్యూస్‌టుడే: గుమ్మలూరు- ఆచంట రహదారిలో గుమ్మలూరు ఆంజనేయస్వామి గుడి వద్ద కల్వర్టు మరమ్మతుల కారణంగా శుక్రవారం లారీలు, బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలను నిలుపుదల చేస్తున్నట్లు ఎంపీడీవో బీఎస్ఎల్ మంగకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్విచక్ర వాహనాలు తిరగడానికి ప్రత్యామ్నాయ మార్గం చూపినట్లు పేర్కొన్నారు.

సాంకేతికతతో నీటి శుద్ధి

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: అధునాతన సాంకేతికతల సాయంతో శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించొచ్చని లింకోపింగ్ విశ్వవిద్యాలయం(స్వీడన్) సహాయ ఆచార్యుడు దుర్గాశంకర్ వావిలపల్లి సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్(ఏపీనిట్)లోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'నీటి శుద్ధీకరణకు స్థిరమైన సాంకేతికతలు, భవిష్యత్ కోసం అధునాతన పదార్థాలను ఉపయోగించడం' అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫొటో కెటాలసిస్, నానో టెక్నాలజీ వంటి అధునాతన టెక్నాలజీల సాయంతో నీటిని శుద్ధి చేస్తే విషపూరితమైన వ్యర్థాలు, మలినాలు సైతం తొలగి పోతాయని చెప్పారు. ప్రజలు ఆరోగ్య రక్షణకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఈ నూతన సాంకేతికతలు దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమానికి మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సంతోష్ కుమార్ బెహరా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆచార్యులు ఆర్. సునీల్‌కుమార్, జి.రాజేంద్ర ప్రసాద్, ఎస్.రాథోడ్, వీవీ సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 149, 158, 169 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఉద్యోగ ఎంపిక పరీక్షకు సాంకేతిక సమస్య

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: 'కౌశలం' సర్వే అనంతరం అభ్యర్థులకు నిర్వహిస్తున్న పరీక్షలు సాంకేతిక సమస్యతో నిలిచిపోతున్నాయి. నిరుద్యోగులకు వర్క్‌ఫ్రం హోమ్ ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం 'కౌశలం' పేరిట జిల్లాలోని 25 మండలాల్లో ఇటీవల నిర్వహించిన సర్వేలో ఇంటివద్దే పని చేసుకునేందుకు 1,09,347 మంది యువత ఆసక్తి చూపించారు. వారిలో వివిధ దశల వడపోతల అనంతరం 20,549 మందిని అర్హులుగా గుర్తించారు. ఆయా అభ్యర్థుల విద్యార్హత ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేసేందుకు గత రెండ్రోజులుగా గ్రామవార్డు సచివాలయాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిఘా నేత్రం నడుమ నిర్వహిస్తున్న ఈ అంతర్జాల పరీక్షలో సాంకేతిక సమస్య ఎదురవుతోంది. దీంతో అభ్యర్థులు మరొక పర్యాయం పరీక్షకు హాజరవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న యువత రూ.వేలు, సమయం వెచ్చించి పరీక్షకు హాజరయ్యారు. సాంకేతిక సమస్య తలెత్తడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. సమస్యను 'న్యూస్‌టుడే' వార్డు, గ్రామ సచివాలయ అధికారి దోసిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయా అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి మరొక పర్యాయం పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 9396999669.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

TO LET

COMMERCIAL

లాడ్జి అద్దెకు. భీమవరం మెయిన్ రోడ్‌లో రన్నింగ్‌లో ఉన్న అన్ని వసతులతో ప్రముఖ లాడ్జి అద్దెకు ఇవ్వబడును. Ph: 89853 11167.

JOBS

Wanted Male Counselors & Marketing Team Leaders. Qualification: Any Degree, Age Limit: 25 to 45 Years, Salary upto: 16000/- Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Wanted Managers to Motivate Team/ Targets/ Salary upto 50K/ Tanuku/ age above 30Yr/ must Insurance Exp. ✆ 98494 21277.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోల్ బంక్‌లో పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీయువకులు కావలెను. సంప్ర॥ ✆ 93921 80560.

దక్షిణభారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యలమందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, కైకలూరు, అమలాపురం, ఆకివీడు, గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల పురుషఅభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం&అలవెన్సులు కలవు. 2 వీలర్ తప్పనిసరి. సంప్ర॥అల్ట్రా టెక్ మినరల్స్, గుంటూరు. మెయిల్: ultratechminerals@gmail.com. Ph:9573308158. గమనిక:ఆక్వా రంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

Elite సంస్థనందు పనిచేయుటకు రాజమండ్రి మరియు పాలకొల్లులో ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, (Ex. M) సూపర్‌వైజర్లు, గార్డులు కావలెను. జీతం, PF, ESI కలదు. సంప్ర: 97032 34276, 94937 85599.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

RIDES PU APSACS ప్రాజెక్ట్‌లో జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో పనిచేయుటకు ORW కావలెను. Q: Inter. 85004 53383, 95051 61567. rideswg@gmail.com.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ల లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

ప్రముఖ సెక్యూరిటీ ఏజన్సీలో (కాకినాడ, రాజమండ్రి, వైజాగ్) పనిచేయుటకు HR Manager(MBA) బ్రాంచ్ మేనేజర్, ఆపరేషన్ మేనేజర్ కావలెను. అర్హత:డిగ్రీ Exp 3-5Yrs, కమ్యూనికేషన్‌స్కిల్స్ తప్పనిసరి. ✆ 9063044804.

అమెరికాలో 1 సం॥ బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

MARKETING/ SALES

విజయవాడ- ఏలూరు హైవే ఫేసింగ్, అమరావతి ORR Exitకి సమీపంలో అప్రూవుడ్ లేఅవుట్ వెంచర్‌కు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. సంప్ర. ✆ 99125 12356.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల్లద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.50 పైII

తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

(c) eenadu

భీమవరం

•భీమవరం •ఉండి

ఉపకార వేతనాల అందజేత

చెక్కులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ మురళీకృష్ణంరాజు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులకు ఏపీరోక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2.50లక్షలు ఉపకార వేతనాలు అందించిందని ప్రిన్సిపల్ కె.వి మురళీకృష్ణంరాజు తెలిపారు. సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో ఇచ్చిన ఈ నగదును రూ.25 వేల చొప్పున విద్యార్థులకు గురువారం అందజేశామని ఒక ప్రకటనలో తెలిపారు.

పిల్లలను జాగ్రత్తగా చూడాలి: కలెక్టర్

చిన్నారిని ముద్దాడుతున్న నాగరాణి

పాలకోడేరు, న్యూస్‌టుడే: శిశు గృహ సంరక్షణలో ఉన్న పిల్లలను శ్రద్ధగా చూడాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం ఆమె పాలకోడేరు మండలం విస్సాకోడేరులోని శిశు గృహ సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారు. దత్తత ప్రక్రియ ఎంతవరకు వచ్చింది తదితర వివరాలు తెలుసుకున్నారు. పిల్లలను ఎత్తుకుని ముద్దాడారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేశ్, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌లో సత్తా

విజేత జట్టుతో నిర్వాహకులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలోని సెంట్రల్ జోన్ ఫుట్‌బాల్ పోటీల్లో భీమవరంలోని విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ ఎం.వేణు తెలిపారు. ఈ పోటీలు మైలవరంలోని లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఈ నెల 2, 3 తేదీల్లో జరిగాయన్నారు. క్రీడాకారులతో పాటు పి.డి ఎం.శ్రీనివాసరావును కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గజ్జె కట్టి.. వేదికెక్కి..

కూచిపూడిలో రాణిస్తున్న చిన్నారులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరానికి చెందిన చిన్నారులు చిన్నప్పటి నుంచి కూచిపూడి నృత్యంపై మక్కువ పెంచుకున్నారు. చదువుతో పాటు ఆ నృత్యంలో తర్ఫీదు పొందుతున్నారు. ఆసక్తితో నిత్యం సాధన చేస్తూ.. రాష్ట్ర, జిల్లా స్థాయిలో రాణిస్తున్నారు. ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో నృత్య ప్రదర్శనలు చేసి పురస్కారాలతో పాటు పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు.

నృత్యంలో డిప్లొమా పూర్తి చేయాలని..

భీమవరానికి చెందిన బొర్రా జోషిత సాయి ఎనిమిదో తరగతి చదువుతోంది. కూచిపూడి నృత్యంలో సుమారు 150 ప్రదర్శనలు ఇచ్చి.. 40 అవార్డులు, 9 జ్ఞాపికలు, 30 ప్రశంసా పత్రాలు సాధించింది. నిత్యం కొంత సమయం నృత్య శిక్షణకు కేటాయిస్తూ.. మరిన్ని మెలకువలు నేర్చుకుంటోంది. నృత్యంలో డిప్లొమా పూర్తి చేసి.. విదేశాల్లో ప్రదర్శనలు చేయాలనే తన ఆకాంక్ష అని జోషిత సాయి తెలిపింది.

200 ప్రదర్శనలు ఇచ్చి..

ఈ చిన్నారి పేరు సోము మాన్యనాగ సాయి శరణ్య. మూడో తరగతి చదువుతోంది. కూచిపూడి నృత్యం, భగవద్గీత శ్లోకాలు, అన్నమయ్య సంకీర్తనలు పఠనం చేస్తుంది. ఇప్పటికే పలు వేదికల్లో ప్రదర్శనలిచ్చి.. ప్రతిభ చాటింది. ఎన్నో పురస్కారాలు సాధించింది. సుమారు 200 ప్రదర్శనలు ఇచ్చి.. ప్రశంసలు అందుకుంది. వారణాసి, విజయవాడ, హైదరాబాదులో ప్రదర్శనలు చేసి ఆకట్టుకుంది. నృత్య కళాకారిణిగా గుర్తింపు పొంది, ఐఏఎస్ అధికారి కావాలనేది తన లక్ష్యమని శరణ్య చెబుతోంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? భీమవరం పైవంతెన పక్క నుంచి కుముదవల్లి రోడ్డు వైపు వెళ్లే దారి గుంతలతో అధ్వానంగా ఉంది. - కె.రాము, ప్రైవేటు ఉద్యోగి

? పట్టణంలోని బ్యాంకు కాలనీలో అంతర్గత రహదారులు శిథిలమయ్యాయి. కొన్నిచోట్ల కొన్నేళ్లుగా కంకర కూడా వేయలేదు. - రామచంద్రరావు, స్థానికుడు

✔ గుంతలు పూడుస్తున్నాం. వర్షాలతో ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేస్తున్నాం. బ్యాంకు కాలనీలో అంతర్గత దారుల్లో పల్లంగా ఉన్నవి మెరక చేసేందుకు ప్రతిపాదనలు చేశాం. - పి.త్రినాథరావు, ఎం.ఈ

ఉండి, న్యూస్‌టుడే: ? చిలుకూరు నుంచి వెలివర్రు గ్రామానికొచ్చే పంట కాలువలో తూడు, గుర్రపు డెక్క, ఇతర వ్యర్థాలు వివిధ చోట్ల బాగా పేరుకుపోయాయి. దీంతో శివారు ప్రాంతాలకు సరిగ్గా సాగు నీరందడం లేదు. - సూర్యనారాయణ, వెలివర్రు

✔ ఈ కాలువలో చెత్త తొలగింపు పనులు ఎగువ నుంచి జరుగుతున్నాయి. ప్రక్షాళన పనులు త్వరలోనే పూర్తవుతాయి. - సత్యనారాయణమూర్తి, డీఈఈ, ఉండి

బ్యాడ్మింటన్ పోటీల్లో డీఎన్నార్ ప్రథమం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం అంతర కళాశాలల బ్యాడ్మింటన్ పోటీలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రథమ, ఏలూరు సీఆర్ఆర్ ద్వితీయ, రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తృతీయ, కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాల నాల్గో స్థానంలో నిలిచాయని డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ జి.మోజెస్ తెలిపారు. మొత్తం 15 జట్లు పాల్గొన్నాయని పీడీ బి.వి.నరసింహరాజు పేర్కొన్నారు.

అంతర్జాతీయ కరాటేలో ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న శ్రీమన్నారాయణ తదితరులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని భాష్యం పాఠశాల విద్యార్థి కె.అభిలాష్ అంతర్జాతీయ స్థాయి కరాటేలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ కె.జగన్మోహన్ తెలిపారు. అండర్-14 ఇంటర్నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు కోయంబత్తూరులో జరగ్గా పలు దేశాల క్రీడాకారులతో పోటీ పడి రెండో స్థానంలో నిలిచిన అభిలాష్‌ను భాష్యం విద్యాసంస్థల పశ్చిమ ప్రాంత జెడ్ఈవో ఎ.శ్రీమన్నారాయణ గురువారం అభినందించారని ఒక ప్రకటనలో తెలిపారు.

‘తెదేపాలో వర్గపోరు లేదు’

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం నియోజకవర్గ తెదేపాలో వర్గ విభేదాలు ఉన్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం అవాస్తవమని కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకుల సమావేశం గురువారం జరిగింది. అనంతరం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొన్ని ప్రసారమాధ్యమాల్లో, పత్రికల్లో ఇక్కడ తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు ఉన్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇక్కడ పార్టీ ఇన్‌ఛార్జి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా ఒక తాటిపై పని చేస్తున్నాయని స్పష్టం చేశారు. ఆమె కష్టకాలంలో పార్టీ బాధ్యతల్ని బాగా నిర్వహించారన్నారు. సమావేశంలో తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, కొయ్యలగడ్డ గణపతి, కోళ్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్‌అదాలత్

సమావేశంలో న్యాయమూర్తులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కేసులు అధిక సంఖ్యలో రాజీ అయ్యేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజీ ప్రాముఖ్యతను కక్షిదారులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) జి.సురేష్‌బాబు, ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష, బెంచ్ కోర్టు మేజిస్ట్రేట్ నాగరాజు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అనర్గళంగా.. ఆలోచించేలా..

‘ఈనాడు’ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

విజేతలతో ఉపాధ్యాయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ‘ఈనాడు’ ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని పస్తుల సాగరం పురపాలకోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ‘విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం’ అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీలో పి.సత్య ప్రకాశ్(10వ తరగతి), ఎం.కావ్యశ్రీ(9వ తరగతి), ఎ.హర్ష వెంకటేశ్(10వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా.. ప్రధానోపాధ్యాయిని ఎస్.సునీత, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

కాలనీలో నాయకుల పర్యటన

స్థానికులతో మాట్లాడుతున్న నేతలు

వీరవాసరం, న్యూస్‌టుడే: రాయకుదురు మావుళ్లమ్మ కాలనీలో గురువారం కూటమి నాయకులు పర్యటించారు. కాలనీలో ఎంతో కాలంగా రహదారులు, మురుగు డ్రెయిన్ వసతి లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుని విషయాన్ని ఎమ్మెల్యే రామాంజనేయులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కడలి నెహ్రూ, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఆకుల బాలరాజు, ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అమరావతి నుంచి గురువారం నిర్వహించిన దూర దృశ్య సమావేశాన్ని ఆమె కలెక్టరేట్ నుంచి వీక్షించారు. ధాన్యం కొనుగోలు, ఎరువుల లభ్యత, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై మాట్లాడారు. వాటికి సంబంధించి జిల్లాలో తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డీఆర్వో శివన్నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ వైడీ రామారావు, కోశాధికారి శ్రీహరి గురువారం కలెక్టర్ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంస్థ అందిస్తున్న సేవల గురించి ఆమెకు వివరించారు.

వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించండి

ఉండి, న్యూస్‌టుడే: న్యాయమైన తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.ఆంజనేయులు కోరారు. ఉండి మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ కూనపరాజు సూర్యనారాయణరాజుకు గురువారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ.. తమలో కొంతమంది డ్రైవర్లు, అటెండర్లు, నైట్ వాచ్‌మెన్‌లుగా విధులు అప్పగిస్తున్నారని వాపోయారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రణాళిక

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 2030 నాటికి దేశాన్ని బాల్య వివాహ రహితంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక చేస్తోందని ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి అన్నారు. గురువారం కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి బాల్య వివాహాల నిర్మూలన కోసం 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని ‘బాల్ వివాహ ముక్త్ భారత్’ పేరుతో గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుంచి ఐసీడీఎస్ సిబ్బంది తిలకించారు. 2026 మార్చి 8వ తేదీ వరకూ ఇది కొనసాగుతుందని ఐసీడీఎస్ పీడీ తెలిపారు. కార్యక్రమంలో డీసీడీవో రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మావుళ్లమ్మ ఆలయంలో చండీ హోమం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా భీమవరం మావుళ్లమ్మ సన్నిధిలో చండీ హోమం గురువారం నిర్వహించారు. భక్తులతో సామూహిక పూజలు ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ, వెంకటరమణశర్మ చేయించారు. ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నగేశ్, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సోమేశ్వరుడికి పంచామృతాభిషేకం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారు శ్వేతవర్ణంలో భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. ఉదయం స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, సాయంత్రం పట్టువస్త్రం అలంకరణలో సహస్ర నామ పూజలు నిర్వహించారు.

సాయిబాబాకు విశేష పూజలు

ఆకివీడు, న్యూస్‌టుడే: అజ్జమూరులోని శిర్డీ సాయిబాబా స్వర్ణ మందిరం వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం సాయిబాబాకు పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి పువ్వులతో అలంకరించిన వాహనంపై గ్రామంలో వైభవంగా ఊరేగించారు. సాయంత్రం పుష్పాభిషేకం చేశారు.

వైభవంగా వేంకన్న గరుడోత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పౌర్ణమి సందర్భంగా జువ్వలపాలెం రోడ్డు, డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి గురువారం గరుడోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు విశేష అలంకరణ, సహస్ర నామ పూజలు చేశారు. రాత్రి స్వామివార్ల ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు.

రామలింగేశ్వరుడి హుండీ ఆదాయం లెక్కింపు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: శ్రీరామపురంలోని రామలింగేశ్వరస్వామి (సుబ్బారాయుడు గుడి) హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించగా.. రూ.7,50,670 సమకూరిందని ఈవో డి.వి.కృష్ణంరాజు తెలిపారు. భీమేశ్వర స్వామి ఆలయ ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియ నిర్వహించారు.

నిర్మాణం పునాదుల్లో.. సిబ్బంది ఇరుకు గదుల్లో..

ఎన్నార్పీఅగ్రహారంలోని గ్రామ సచివాలయానికి సొంత భవనం నేటికీ సమకూర్చలేకపోయారు. పాత భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో ఆరోగ్య ఉప కేంద్రంలో కార్యాలయాన్ని ఏడాది కిందట ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించతలపెట్టిన సచివాలయ భవన నిర్మాణం పునాదుల దశలోనే నిలిచిపోయింది. మూడేళ్ల నుంచి వివిధ కారణాలతో ముందుకెళ్లడం లేదు. గ్రామ సచివాలయంలో పనిచేసే ఉద్యోగుల నుంచి వివిధ సేవల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ డీఈఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉందన్నారు.

- న్యూస్‌టుడే, ఉండి

తడికలే చెబుతున్నాయ్.. గట్టు బలహీనమైందని..

ఉండి నుంచి వెలివర్రు వెళ్లే పులుగుమ్మ ఛానల్ గట్టు చాలా బలహీనంగా తయారైంది. దాదాపు 150 మీటర్ల పరిధిలో రెండు వైపులా గట్టు వివిధ చోట్ల దెబ్బతింది. దీంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత రైతులు, స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ గట్టు మరింతగా దెబ్బతినకుండా ఉండేందుకు ఏడేళ్ల కిందట తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టారు. కాలువ గట్టుకు చేర్చి సర్వి బాదులు.. తడికలు ఏర్పాటు చేయించారు. శాశ్వత ప్రాతిపదికన రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఉండి డీఈఈ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు.

నాలుగో వార్డు.. సమస్యలే తోడు..

ప్రక్షాళన చేయాల్సిన అందేవారి బోదె

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీలోని నాలుగో వార్డు ప్రజలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. వర్షం కురిస్తే ముంపు సమస్య ఉత్పన్నమవుతోంది. పూర్తిస్థాయిలో కుళాయిల ద్వారా తాగు నీరు సరఫరా కావడం లేదు. దీనికి తోడు రహదారులు, డ్రెయినేజీ, వీధి దీపాలు తదితర సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. వార్డుల్లోని నివాసిత ప్రాంతాలను పరిశీలించి అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

4వ వార్డు నివేదన

జనాభా: 2,900

ప్రధాన ప్రాంతాలు: సాలిపేట, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, అందేవారిబోదె ప్రాంతం, బుజబలరాయుడు చెరువు ప్రాంతం.

☛ సాలిపేటలో వర్షం కురిసినప్పుడల్లా ముంపు సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి ప్రధాన కారణంగా సమీపంలో ఉన్న అందేవారిబోదె పొంగి ముంచుతోంది. ☛ అందేవారిబోదె పక్కన ఉన్న ఆక్రమణలు తొలగించి, పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలి. ☛ ఆర్టీసీ బస్టాండ్ రోడ్డును నిర్మించాలి. ☛ బుజబలరాయుడు చెరువు వద్ద లీకవుతున్న పైప్‌లైన్‌ను మరమ్మతులు చేయించాలి.

☛ సాలిపేట తదితర ప్రాంతాల్లో మూడు చోట్ల కల్వర్టులు నిర్మించాలి. ☛ బుజబలరాయుడు చెరువు చుట్టూ రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. ☛ వినాయకుడి గుడి వీధిలో డ్రెయినేజీ పల్లాంగా ఉంది. ఎత్తు పెంచాలి. ☛ ఈ వార్డు ప్రజలు వినియోగించే శ్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గాన గంధర్వుడు ఘంటసాల

నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి, పాఠకులు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: సంగీత ప్రపంచంలో గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు చిరస్మరణీయుడు అని గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వై.ఎస్.ఆర్. ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఘంటసాల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ★ తెలుగు జాతి ఆణిముత్యం ఘంటసాల వెంకటేశ్వరరావు అని కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మారుతీ టాకీస్ కూడలి సమీపంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్వీనర్ అరసవల్లి సుబ్రహ్మణ్యం, భాజపా సీనియర్ నాయకుడు అల్లూరి సాయిదుర్గరాజు, దాసాంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ డి.త్రివిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లతో ఉన్నతి

వీరవాసరం, న్యూస్‌టుడే: మంచి అలవాట్లు మనల్ని ముందుకు నడిపిస్తాయని హైదరాబాదుకు చెందిన ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంపా నాగేశ్వరరావు అన్నారు. వీరవాసరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయకుదురు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆయన ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సూర్యోదయం కన్నా ముందే నిద్ర లేవడం, వ్యాయామం, ధ్యానం చేయడంతో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరుగుతాయన్నారు.

ఆక్రమణల తొలగింపు

ఉండి, న్యూస్‌టుడే: యండగండిలోని వివిధ మార్గాలకు ఇరువైపులా ఆక్రమణల తొలగింపు పనులు అధికారులు చేపట్టారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఎస్.కొండేపాడు మార్గంలో తొలుత గుర్తించిన ఇళ్లను పొక్లెయిన్ సాయంతో తొలగించే ప్రక్రియ మొదలైంది. ఈ పనులను ఉప ఎంపీడీవో సీఎస్వీ రెడ్డి, గ్రామ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, వీఆర్వోలు గణపతిరావు, శ్రీనివాస్ పరిశీలించారు. గ్రామ నడివీధిలోని శివాలయం నుంచి లాకులకు వెళ్లే ప్రధాన రహదారిలో ఇరువైపులా ఆక్రమణలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు.

అవి ఇవి అన్నీ

చిన్నారులకు అత్యుత్తమ సేవలందించండి.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ రాష్ట్రశాఖ ఛైర్మన్ వైడీ రామారావు గురువారం రాయలంలోని తలసీమియా కేర్ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులకు అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. రక్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆ సంస్థ రాష్ట్ర కోశాధికారి శ్రీహరిరావు, జిల్లా ఛైర్మన్ శివరామభద్రిరాజు పాల్గొన్నారు.

పచ్చదనంతో ఆరోగ్యం.. భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని డీఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో గురువారం అనాకోడేరులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పచ్చదనం పెంపుతో అందరూ ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు.

కుట్టు యంత్రాల పంపిణీ.. వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని 20 మంది మహిళలకు గురువారం కుట్టు యంత్రాలను అందజేశారు. మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ (దాసు) మాట్లాడుతూ.. కుట్టు యంత్రాల పంపిణీకి కొత్తపల్లి రాంబాబు సహకారం అందజేశారన్నారు. ఎన్‌వీఎస్.పాపారావు నాయుడు, పుల్లారావు, గోలగాని సత్యనారాయణ, భోగిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధిపై చర్చ.. వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం గ్రూపు దేవస్థానాల కమిటీ సమావేశాన్ని గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఆలయ అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో ఛైర్మన్లు మద్దాల రాంబాబు, కుక్కల సత్యనారాయణ, మేడిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లపై వేధింపులు ఆపాలని డిమాండ్.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అధిక లోడు పేరుతో ట్రక్కు, ఆటో, వ్యాన్ చోదక కార్మికులపై ఆర్టీఏ అధికారులు వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. భీమవరం ప్రాంతానికి చెందిన 150 మంది ట్రక్కు, ఆటో, వ్యాన్ డ్రైవర్లు గురువారం సీఐటీయూలో చేరారు. స్థానిక ఏఎంసీలో కె.రాజు అధ్యక్షతన జరిగిన సభలో వాసుదేవరావు మాట్లాడారు. అనంతరం సీఐటీయూ అనుబంధంగా భీమవరం ఏరియా ట్రక్కు, అండ్ బొలెరో వాహనాల డ్రైవర్ కార్మికుల అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు.

చోదకులను సీఐటీయూలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

మూలేశ్వర శతకం వీడియో ఆవిష్కరణ

వీరవాసరం, న్యూస్‌టుడే: కొమ్మిరెడ్డి క్రియేషన్స్ రూపొందించిన రాయకుదురు శ్రీఉమామూలేశ్వర స్వామి వారి శతకం వీడియోను ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి గురువారం హైదరాబాదులో ఆవిష్కరించారు. 1990లో శ్రీమూలేశ్వర శతకాన్ని గ్రామానికి చెందిన వీరుభొట్ల సూర్యనారాయణ రచించారు. గ్రామానికి చెందిన రచయిత అడబాల లక్ష్మీనారాయణ ప్రోత్సాహంతో కొమ్మిరెడ్డి శ్రీనివాస్ మూలేశ్వర శతకాన్ని ఆడియో, వీడియో చేయించారు.

ఇద్దరి ఘర్షణ: కేసు నమోదు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామానికి చెందిన మద్దిశెట్టి నాగరాజు ట్రాక్టర్‌తో అదే గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి రామసూర్యనారాయణ ఇంటి గేటును ఢీకొట్టిన విషయమై బుధవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో ఇరువురు ఘర్షణ పడ్డారు. గాయపడ్డ ఇద్దరు ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు వివరించారు.

వివాహిత అదృశ్యం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం కోళ్లపర్రులోని హరిజనపేటకు చెందిన మామిడిపల్లి కుమారి ఈ నెల 1న ఉదయం ఆమె అక్క ఇంటికి కోనాలపల్లి వెళ్తొస్తానని భర్త పెద్దిరాజుకు చెప్పి వెళ్లారు. కానీ వాళ్ల ఇంటికి వెళ్లలేదు. ఇంటికీ తిరిగి రాలేదు. దీంతో భర్త పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మణికంఠుడి దర్శనానికి పాదయాత్ర

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ జిల్లాల్లోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్పలు కాలినడకన శబరిమలై మణికంఠుడి దర్శనానికి వెళ్తున్నారు. వారి పాదయాత్ర గురువారం మొగల్తూరు మీదుగా సాగింది. సుమారు 40 రోజుల్లో అయ్యప్ప కొండకు చేరుకుంటామని, తాము ఎనిమిదేళ్లుగా పాద, సైకిల్ యాత్రలతో అయ్యప్ప దర్శనానికి వెళ్తున్నామని 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

నరసాపురం: సాయిబాబాకు దత్తాత్రేయునికి పూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో దత్త జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో స్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చనలు చేసి పంచ హారతులిచ్చారు. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

సిందూర పూజలు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం అడవిపాలెం పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమద్ వ్రత మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం స్వామికి ఉదయం పంచామృతాభిషేకం, సహస్రనామ సిందూర పూజలు చేశారు. ఈనెల 11న స్వామికి రథోత్సవం నిర్వహించనున్నారు.

ఘంటసాల పాటలతో మనసు ప్రశాంతం

పెనుగొండ, న్యూస్‌టుడే: పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు పాటలు వింటే మనసు ప్రశాంతంగా ఉంటుందని, అనారోగ్య సమస్యలు దూరమవుతాయని ఘంటసాల అభిమానులు పాచర్ల సత్యనారాయణ, పప్పొప్పుల సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఘంటసాల జయంతి సందర్భంగా స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో ఆయన చిత్రపటానికి అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేడపాటి చంద్రమౌళీశ్వరరెడ్డి, మల్లుల అప్పారావు, పోడూరి సత్యనారాయణ గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌కు ముస్తాబు

విద్యుత్తు దీపాలంకరణలో చర్చి

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలను ఈ సంవత్సరం వైభవంగా నిర్వహించేందుకు చర్చిలను ముస్తాబు చేస్తున్నామని పలు సంఘాల పెద్దలు గురువారం తెలిపారు. రంగులు వేసే పనులను పూర్తిచేసి విద్యుత్తు అలంకరణలు చేస్తున్నామన్నారు. చర్చిల వద్ద పశువుల పాకలు, భారీ నక్షత్రాలు, విద్యుత్తు దీపాలంకరణ చేశారు.

సామాజిక సమస్యలపై చైతన్యం

అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్ గ్రామంలో స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన సేవాశిబిరం గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామస్థులకు జంతు సంరక్షణ, గోరక్షణ, నీటి వనరులను కాపాడుకోవడంతో పాటు ఆక్వా సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, కోశాధికారి కేవీ స్వామి, ప్రిన్సిపల్ ఎస్.సురేశ్‌కుమార్, వైస్-ప్రిన్సిపల్ ఎ.గోపీచంద్, ఎన్ఎస్ఎస్ పీవోలు విస్సా మాణిక్యాలరావు, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత భవనం.. పర్యవేక్షణ శూన్యం

మెట్టురేవు ప్రాంతంలో శిథిలావస్థలో ఇలా..

మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: తుపానులు వంటి ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ప్రజలు తలదాచుకునేందుకు గతంలో ఏర్పాటు చేసిన పలు తుపాను రక్షిత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అవి ఎప్పుడు కూలి ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మరమ్మతులకు గురైన వాటిని బాగుచేయించడం లేదు. తుపానులు సంభవించిన సమయంలో ప్రభుత్వ ఆదేశాలతో వాటి వద్ద హడావుడి చేసే యంత్రాంగం వాటి నిర్వహణ మాత్రం పట్టించుకోవడంలేదు.

మొగల్తూరు మండలంలో.. మండలంలోని పలు గ్రామాల్లో గత ముప్పై ఏళ్లగా తుపాను రక్షిత భవనాలు నిర్మించారు. వాటి నిర్వహణ గాలికొదిలేశారు. శిథిలావస్థకు చేరుకున్న వాటిని తొలగించడంలేదు. కేపీపాలెంనార్తులోని మెట్టురేవు, అల్లంవారిమెరక, ముత్యాలపల్లిలోని గెదళ్లవంపు, పేరుపాలెంనార్తు ఏటిమొండి, మొగల్తూరులోని పాలకమ్మ చెరువు తదితర గ్రామాల్లో ఉన్న తుపాను రక్షితభవనాలు అధ్వాన స్థితికి చేరుకున్నాయి.

నరసాపురం మండలంలో.. నరసాపురం మండలం బియ్యపుతిప్ప, వేములదీవి, సర్దుకొడప, ప్రకాశపురం, మర్రితిప్ప తదితర గ్రామాల్లో తుపాను రక్షిత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. తుపాను రక్షిత భవనాలు ఆయా గ్రామాల్లోని ఆవాసాల మధ్యలో ఉన్నాయి. అవి కూలితే పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బియ్యపుతిప్పలో..

సమన్వయ లోపంతో.. పంచాయతీరాజ్ శాఖ, పీఆర్ ప్రాజెక్టుల మధ్య సమన్వయం లేదు. వాటి నిర్వహణ, తొలగింపు బాధ్యతలు మావి కాదని రెండు విభాగాల అధికారులు తప్పించుకుంటున్నారు. వాటిని తొలగించాలని ఎవరిని అడగాలో తెలియడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

తుపాను రక్షిత భవనాలపై నివేదిక అందించాలని ఆయా శాఖల సిబ్బందిని ఆదేశిస్తా. దాని ఆధారంగా వాటిని తొలగించేందుకు చేపట్టాల్సిన చర్యలు తీసుకుంటాం.

-దాసి రాజు, ఆర్డీవో, నరసాపురం

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: చినమల్లంలో రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరంలో భాగంగా ఆఖరి రోజు గురువారం రైతు సదస్సు, శాస్త్రవేత్తల చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస్ రైతులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్యం, వ్యవసాయ పద్ధతులు పలు అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచి సీహెచ్ సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్లు వసంత భాను, ఎస్ దయాకర్, సీహెచ్ శ్రీనివాస్, కె.ఎం.దక్షిణామూర్తి, సీహెచ్ సునీత, జి.రమేశ్, వ్యవసాయాధికారి పి.స్పందన, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? జెండాస్తంభం రోడ్డులో విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. ఆ పాదులు తొలగించాలి. -హనుమంతరావు, రామన్నపాలెం.
✔ వెంటనే వాటిని తొలగించేలా చర్యలు చేపడతాను. - ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి విద్యుత్తు ఏఈ, మొగల్తూరు

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ సామాజిక ఆరోగ్య కేంద్ర సమీపంలో డ్రెయిన్‌లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -మల్లుల అప్పారావు, చెరుకువాడ
✔ సిబ్బందితో చెత్తను తొలగింపజేస్తాం. - టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని పార్కు రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద కుళాయి పైపులైను దెబ్బతిని తాగునీరు వృథాగా పోతోంది. -ఎ.రాజేశ్వరరావు, నరసాపురం
✔ చర్యలు తీసుకుంటాం. - కిశోర్, ఏఈ, పురపాలక సంఘం

పేదలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

పోడూరు, న్యూస్‌టుడే: గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా గ్రామాలను దత్తత తీసుకుని ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని తెదేపా యువనేత పితాని వెంకట్ అన్నారు. పోడూరు క్షత్రియ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆయన పరిశీలించారు. మహిళలకు గర్భాశయ, ఊపిరితిత్తులు, రొమ్ము, పురుషులకు నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అమలాపురం కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం, పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సుప్రజ, శ్రీసావిత్రి రోగులకు సేవలందించారు. బుధ, గురువారాల్లో మొత్తం 527 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

సత్తా చాటి.. బహుమతులు గెలిచి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరీ పాఠశాలలో గురువారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. కె.హేమశ్రీ(9వ తరగతి), ఎం.హర్షిణి రెడ్డి (10వ తరగతి), కె.మోక్షశ్రీ (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు. వీరికి కరస్పాండెంట్ ఎ.రాంప్రసాద్, ప్రధానోపాధ్యాయిని వసంత లక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉషారాణి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

మాట్లాడుతున్న శిక్షకుడు ఈశ్వర్

పాలకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక ఎఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ కేంద్రం ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్ సహకారంతో విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను గురువారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శిక్షకుడు ఈశ్వర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కాలంలో ఉపాధి అవకాశాలను పొందేందుకు కావాల్సిన అంశాల్లో మెలకువలు నేర్పడంతో పాటు ఆంగ్లభాష పరిజ్ఞానం పెంపొందిస్తామన్నారు. ముఖాముఖిని ఎదుర్కునే విధానంపై శిక్షణ ఉంటుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ, అధ్యాపకులు బి.వెంకటకృష్ణ, ఉపాధి కల్పన అధికారి జీడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాణా బస్తాల పంపిణీ

కర్షకులకు దాణా అందిస్తున్న నాయకులు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి పరిధి ఊటాడ, మేడపాడు, కాజ గ్రామాల్లో పాడి రైతులకు పశువుల దాణా 50 శాతం సబ్సిడీపై 100 బస్తాలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బర్రె మేరీ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు చిలుకూరి శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో రైతులకు మేలు.. పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. పాలకొల్లు మండలం చింతపర్రులో 50 శాతం రాయితీపై పాడి రైతులకు 55 పశువుల దాణా బస్తాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి గుమ్మాపు పెద్దిరాజు, పాముల రజనీకుమార్, అందే కోటి తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ సేవలు అభినందనీయం

మహిళకు సామగ్రి అందజేస్తున్న జేసీ తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని సంయుక్త కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. మొంథా తుపాను ప్రభావంతో ఇళ్లు దెబ్బతిన్న 93 బాధిత కుటుంబాలకు రెడ్‌క్రాస్ సంస్థ సమకూర్చిన వంటసామగ్రి, టార్పాలిన్ తదితరాలను గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ వైడీ రామారావు, జిల్లా డైరెక్టర్ భద్రాది రాజు, కోశాధికారి డి.శ్రీహరిరావు, తహసీల్దార్లు ఐవీవీ సత్యనారాయణ, కె.రాజకిశోర్, రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ వి.కనకరాజు పాల్గొన్నారు.

డీఎల్‌డీవో ప్రారంభం

ప్రారంభిస్తున్న రామరాజు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీతారాంపురం సౌత్‌లో రూ.10 లక్షల నిధులతో ఆధునీకరించిన డీఎల్‌డీవో కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తూరు జిల్లా నుంచి వర్చువల్‌గా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని స్థానికంగా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, డీఎల్‌డీవో జి.రాణి, జడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, సర్పంచి దొండపాటి వెంకట్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్‌శాఖ డీఈ సత్యనారాయణ, ఏఈ వైవీఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

ఒత్తిడి లేకుండా చదివితే అధిక మార్కులు

పోడూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమేనని ప్రముఖ సైకాలజిస్టు శ్రీనివాసరావు పేర్కొన్నారు. పోడూరు మహాత్మా జ్యోతీరావ్ పులే గురుకుల పాఠశాల విద్యార్థులకు 'ఒత్తిడికి గురికాకుండా పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడం ఎలా?' అనే అంశంపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ వర్కర్ సుమన్‌బాబు, పాఠశాల హెచ్ఎం పద్మ, సహోపాధ్యాయులు చినబాబు, వెంకటేశ్వర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆట ఏదైనా.. పతకం వారిదే...!

వివిధ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

✦ పేరు ✪ తల్లిదండ్రులు ✹ వృత్తి ☆ చదువు ➫ లక్ష్యం ● సాధించిన విజయాలు

పెనుగొండ, మార్టేరు, న్యూస్‌టుడే: కొందరు కళాశాల విద్యార్థులు చదువుతో పాటు తమకు నచ్చిన క్రీడల్లో రాణిస్తున్నారు. శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకుంటూ నైపుణ్యంతో తమ లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. పెనుగొండ, మార్టేరు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు బాస్కెట్‌బాల్, బాక్సింగ్, షార్ట్‌పుట్, టేబుల్ టెన్నిస్, చదరంగం తదితర క్రీడల్లో ప్రతిభ చాటుతూ ఔరా అనిపిస్తున్నారు. విజయపథంలో సాగుతున్న వీరు తాము సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి 'న్యూస్‌టుడే'కు ఇలా వివరించారు.

చదరంగంలో విజయకేతనం

✦ ఆదుర్తి యామిని ✪ శ్రీనివాస్, సత్యలక్ష్మి ✹ తాపీ పని ☆ ఎంసీఏ ద్వితీయ సంవత్సరం ➫ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ● రాజమహేంద్రవరంలో నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన విశ్వవిద్యాలయ స్థాయి చదరంగం పోటీల్లో, జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో పాలకొల్లులో జరిగిన పోటీల్లో తృతీయ స్థానం సాధించా.

పోలీసు కావాలన్నదే లక్ష్యం

✦ నక్కా సందీప్‌కుమార్ ✪ నక్కా రత్నరాజు, శ్యామల ✹ వ్యవసాయ కూలీ ☆ బీఏ ప్రథమ సంవత్సరం ➫ పోలీసు ఉద్యోగం ● గత ఆగస్టులో పిఠాపురంలో జరిగిన పోటీల్లో మా జట్టు ద్వితీయ స్థానం సాధించింది.

చిన్నతనం నుంచి బాస్కెట్‌బాల్‌పై మక్కువతో

✦ చుక్కా ధోని శ్రీవర్ధన్ ✪ సూర్యశేఖర్, చిన్నారి ✹ కూలీ పని ☆ బీఏ ద్వితీయ సంవత్సరం ➫ ఆర్మీలో ఉద్యోగం ● డిసెంబర్‌లో యూనివర్సిటీ స్థాయిలో జరిగే బాస్కెట్‌బాల్ పోటీలకు అర్హత పొందా.

ఆల్‌రౌండర్‌గా ముందుకు సాగుతూ...

✦ కర్రి కావ్య ✪ రామకృష్ణారెడ్డి, మాధవి ✹ వ్యాపారం ☆ ఎంసీఏ ద్వితీయ సంవత్సరం ➫ ఉన్నత స్థాయి పోలీసు ఉద్యోగం ● నెహ్రూయువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, షార్ట్‌పుట్ పోటీల్లో ప్రథమ స్థానం పొందా. ఇటీవల విశ్వవిద్యాలయం స్థాయిలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచా.

రైతు సేవా కేంద్రం.. పశువులకు ఆవాసం

దొంగరావిపాలెంలో..

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతు సేవా కేంద్రాలు పలు గ్రామాల్లో నిరుపయోగంగా మారాయి. పెనుగొండ మండలంలోని దొంగరావిపాలెం, సిద్ధాంతం శివారు ఘటాల దిబ్బలో కేంద్రాలు ప్రారంభించినా వినియోగించడం లేదు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పంటల నమోదు వంటి సేవలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు ఎప్పుడు తాళాలు వేసి ఉండటంతో రైతులు నిరాశ చెందుతున్నారు. అధికారులు ఈ కేంద్రాలకు రాకపోవడంతో భవనాల ప్రాంగణంలోనే కొందరు పశువులను కట్టేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రహదారిపైనే మురుగు... వేసేదెలా అడుగు!

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం భగ్గేశ్వరం ఎంపీపీ పాఠశాల వద్ద కాలువలు పూడిపోవడంతో రహదారిపైనే మురుగు పారుతోంది. దుర్వాసన, దోమలు బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యాధులు బారిన పడతామని వాపోతున్నారు. ఈ సమస్యపై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి సునీత వివరణను కోరగా పూడిక తొలగించి పనులు చేయిస్తున్నామని తెలిపారు.

వైద్య కళాశాలలను పరిరక్షించుకోవాలి

పెనుగొండ, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించి వాటిని పరిరక్షించుకోవాలని మాజీ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో ఆయన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యను పేదలకు దూరంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్రపన్ని ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ తోలేటి శ్రీను, వైకాపా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మండల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలంలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు గత నెలలో అందిన ఫిర్యాదులపై విచారణ చేసి చర్యలు తీసుకున్నామని డీఈవో నారాయణ గురువారం తెలిపారు.

యువత రక్షణ దళాల్లో ప్రవేశించాలి

క్యాడెట్లకు ప్రశంసా పత్రాలు, పతకాలను అందజేస్తున్న అధ్యాపక బృందం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: యువత రక్షణ దళాల్లో ప్రవేశించడంపై దృష్టిపెట్టాలని సెవెన్ ఆంధ్ర నేవల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కమాండర్ చిట్టి రోహిత్ కుమార్ అన్నారు. నరసాపురం వైఎన్ కళాశాలలో గురువారం ఎన్‌సీసీ నేవల్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత నౌకాదళ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1971లో జరిగిన చారిత్రక ఆపరేషన్ ట్రైడెంట్‌ను స్మరించుకున్నారు. దేశ సముద్ర సరిహద్దులను కాపాడటంలో భారత నౌకదళం పాత్రను క్యాడెట్లకు ఆయన వివరించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లకు ప్రశంసా పత్రాలు, పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్ కుమార్‌ను కళాశాల సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సి.హెచ్.కనకరావు, సీఐ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోవెలవద్ద ఉన్న మహిళా భవనంలో రాయల్ వశిష్ఠ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకూ ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యశిబిరం నిర్వహించనున్నామని క్లబ్ పట్టణ శాఖ అధ్యక్షుడు జక్కం బాబ్జీ తెలిపారు. ఈ శిబిరంలో హైదరాబాదుకు చెందిన సుభాష్ ఆక్యుపంక్చర్ సెంటరు వైద్యులు వైద్యసేవలు అందిస్తారని పేర్కొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

జిన్నూరు: మాట్లాడుతున్న సీడీపీవో ఉమ

పోడూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సీడీపీవో ఎం.ఉమ హెచ్చరించారు. మిషన్ వాత్సల్య బాల్ వివాహ ముక్తి భారత్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం జిన్నూరు, వేడంగి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలను ప్రేమ పేరుతో మోసం చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లైంగిక వేధింపులకు ఎవరైనా పాల్పడితే పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యార్థినులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాల్లో ఐసీడీఎస్ ఏసీడీపీవో పి.నాగరత్నం, మిషన్ వాత్సల్య సంస్థాగత సేవల రక్షణ అధికారి పి.మమతశ్రీ, సూపర్‌వైజర్ మోహనరాణి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యూనిట్ల స్థాపనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: తాజా ఆహార తయారీ యూనిట్లతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని సెర్ప్ ఎల్‌హెచ్ బృంద ప్రతినిధులు రాజశ్రీ, కల్యాణ్ కుమార్ అన్నారు. పోలమూరులో గురువారం పూతరేకుల తయారీ విధానాన్ని పరిశీలించి తయారీదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా ఆహార తయారీ యూనిట్ల ఏర్పాటు, అభివృద్ధికి సెర్ప్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి శిక్షణతో పాటు ప్రభుత్వ పరంగా వివిధ రకాల ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. ఈ యూనిట్ల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్ జిల్లా డీపీఎం కుసుమ, డీఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేశారని ఫిర్యాదు

నరసాపురం, న్యూస్‌టుడే: పలువురు వ్యక్తులు తన ఇంటిపై దాడిచేసి ఆస్తి కాజేయాలని చూస్తున్నారని పట్టణంలోని స్టీమర్‌రోడ్డు ప్రాంతానికి చెందిన రాతికింద వెంకటప్రసాద్ గురువారం ఫిర్యాదు చేశారని ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

అదుపు తప్పిన పాఠశాల బస్సు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం కలగంపూడిలో 216వ జాతీయ రహదారికి సమీపంలో ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు గురువారం అదుపుతప్పి డ్రెయిన్లోకి దూసుకెళ్లింది. సంఘటన జరిగిన సమయంలో బస్సులో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు బ్రేక్ విఫలమవ్వడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని చెబుతున్నారు. విద్యార్థులు ప్రయాణించే బస్సుల విషయంలో యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యాలయంపై దాడికి పాల్పడిన 200 మందిపై కేసు

నరసాపురం, న్యూస్‌టుడే: విద్యాలయంపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై గురువారం కేసు నమోదు చేశామని పట్టణ సీఐ బి.యాదగిరి తెలిపారు. ఆయన కథనం మేరకు.. నరసాపురం పట్టణంలోని జె.సికిలె పాఠశాలలో భవానీ దీక్షలో ఉన్న బాలికను పరీక్షకు అనుమతించే విషయంపై ఈ నెల 3న నెలకొన్న వివాదంలో సుమారు 200 మంది వ్యక్తులు పాఠశాలపై దాడికి పాల్పడ్డారని ప్రిన్సిపల్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

దివ్యాంగులకు మనోధైర్యం ఇవ్వాలి

నరసాపురం : చిన్నారులతో అతిథులు

ఆచంట, మొగల్తూరు, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు మనోధైర్యం అందించి వారికిష్టమైన రంగంలో రాణించడానికి కృషి చేయాలని ఎంఈవోలు సీహెచ్.శ్రీనివాసరావు, పి.రాజేంద్ర ప్రసాద్ సూచించారు. ఆచంట ఏపీపీఎస్ బాలుర పాఠశాలలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. చిన్నారులకు బహుమతులు అందించారు. ✦ దివ్యాంగుల పట్ల ప్రజలందరూ సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని మండల విద్యాశాఖ అధికారి యు.శామ్యేలుజాన్ సూచించారు. మొగల్తూరు భవిత కేంద్రంలో వీటీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్నారులకు ఇటీవల నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. వారికి కోశాధికారి జి.రవిబాబు భోజనాలు ఏర్పాటు చేశారు. నరసాపురం భవిత కేంద్రంలో బూర్ల ఫణికుమార్, కొనగళ్ల కిరణ్‌కుమార్ భోజన సదుపాయం కల్పించారు. ✦ నరసాపురం పట్టణం శ్రీహరిపేటలోని భవిత పాఠశాలలో యునైటెడ్ కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈవో-1, 2 పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్, తెదేపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగుల్లో ప్రత్యేకతలను గుర్తించి ఆ దిశగా ముందుకు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందజేశారు. వనితా క్లబ్ సభ్యులు బండి స్వర్ణలత, పుప్పాల ఉషాకమల, రంగినీడి భరణి, కౌన్సిలర్ భవాని, చిన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల దుకాణాల తనిఖీ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను, సహకార సంఘాలను వ్యవసాయశాఖ అధికారులు గురువారం తనిఖీ చేశారు. ఆకివీడు ఏడీఏ ప్రతాప్ జీవన్ నరసాపురం, చిట్టవరం, సీతారాంపురం గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి డీలర్లకు పలు సూచనలు చేశారు.

డాక్యుమెంట్ పోయినది

దాసరి అప్పారావు S/o పుల్లారావు అను నేను కొప్పర్రు గ్రామంలోని మా ఇంటి వద్ద నుండి నరసాపురం జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుచుండగా R.S.No. 380/1 నందు య. 0-40 సెంట్ల భూమి ఒరిజినల్ దస్తావేజు నెం. 713/1998 గలది పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

దాసరి అప్పారావు S/o పుల్లారావు
D.No. 5-86/1, కొప్పర్రు గ్రామం,
నరసాపురం మండలం

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

11న పెంటపాడు ఎంపీపీ ఎన్నిక

నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్

తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే: పెంటపాడు మండల పరిషత్తు అధ్యక్ష పదవికి ఈనెల 11న ఎన్నిక నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు ఈనెల 7న తేదీలోగా ఎంపీటీసీ సభ్యులకు నోటీసులు జారీ చేయనున్నారు. ఏదైనా కారణంతో ఈ నెల 11న ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించలేకపోతే మరుసటి రోజు అదే సమయానికి ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సూచించింది. ఆ రోజు ఎన్నిక జరగకపోతే అధికారులు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిస్తారు.

మహిళల స్వావలంబనకు కృషి

పూత రేకుల తయారీని పరిశీలిస్తున్న అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళల జీవనోపాధికి తోడ్పాటు అందించేలా సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టీ (సెర్ప్) గ్రామీణ ప్రాంతాల్లో లైవ్ ఫుడ్స్ తయారీ యూనిట్లను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని రాష్ట్ర సెర్ప్ అధికారులు రాజశ్రీ, కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మంచిలిలో పూతరేకుల తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో మహిళా సమాఖ్య, స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసే వారు, సహకరించిన వారు శిక్షార్హులని ఐసీడీఎస్ సీడీపీవో ఎం.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సూపర్‌వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో బాల వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళా చట్టాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మాగంటి అన్నపూర్ణా దేవి మున్సిపల్ పాఠశాలలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారిణి దుర్గా భవాని పోక్సో, బాల్య వివాహాల చట్టాలపై అవగాహన కల్పించారు.

భూసారాన్ని కాల్చేస్తున్నారు..

ఎండుగడ్డి నిప్పుతో ముప్పు

తణుకు, న్యూస్‌టుడే: దేశంలోని పలు నగరాలు వాయుకాలుష్యంలో మగ్గుతున్నాయి. పల్లెల్లో వాహనాలు, ట్రాఫిక్ సమస్యలు ఉండవు కాబట్టి స్వచ్ఛమైన గాలి పీల్చుకునే అవకాశం ఉంటుంది. కొందరు రైతులు అవగాహన లోపంతో వరి మోడులను దగ్ధం చేస్తుండటంతో గ్రామాల్లోనూ ప్రాణవాయువు నాణ్యత తగ్గుతోంది. నేల సారానికీ ముప్పు వాటిల్లుతోంది.

వరి మోడులకు నిప్పు

నెల సమయం పడుతుందని

నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 42వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఇందులో చాలా వరకు రైతులు ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు. గతంలో కూలీలతో వరి కోతలు సాగేవి. దాదాపు భూమికి 3 నుంచి 4 అంగుళాల ఎత్తులో కోసే వారు. ప్రస్తుతం యంత్రాలతో పంట కోస్తుండటంతో అడుగుకు పైగా ఎత్తులో వరి మోడులు ఉండిపోతున్నాయి. కోసిన గడ్డిని కూడా అలాగే ఉంచేస్తున్నారు. పొలంలో నీరు పెడితే గడ్డి కుళ్లేందుకు నెల సమయం పడుతుండటంతో నిప్పు పెట్టేందుకే మొగ్గు చూపుతున్నారు.

అగ్ని ప్రమాదాలకు ఆస్కారం..

ఎక్కడో దూరంగా అంటించే నిప్పు క్రమంగా వ్యాపించి నిల్వ ఉంచిన గడ్డివాములు, పశువుల పాకల దగ్గర్లో పశువులు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

కాల్చడం వల్ల జరిగే అనర్థాలు..

భూమి వేడెక్కి పంట దిగుబడికి అవసరమైన భాస్వరం, పొటాష్, జింకు, నత్రజని తదితర మూలకాలు నశించిపోతాయి. ★ నేలలో ఉండే శిలింద్రాలు చనిపోతాయి. ★ భూమికి అందాల్సిన సేంద్రియ కార్బన్ అందకుండా పోతుంది. ★ కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాయు కాలుష్యంతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది. ★ ధరణికి మేలు చేసే వానపాములు, నత్తలు, వీతలు ఇతర మిత్రపురుగులు వేడికి చనిపోతాయి.

ఇలా చేస్తే అధిక దిగుబడులు..

ఎండుగడ్డి కాల్చడం మంచి కాదని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కోత కోశాక వారం రోజుల పాటు నీరు పెట్టాలి. దీంతో భూమిలోని వేడి బయటకు వస్తుంది. అనంతరం సూపర్ ఫాస్పేట్, 20కిలోల యూరియా చల్లుకోవాలి. దీంతో కొద్ది రోజులకు గడ్డి కుళ్లిపోతుంది. అనంతరం కలియదున్ని దమ్ము చేసుకోవాలి. అప్పుడే భూసారం పెరిగి దిగుబడులు అధికంగా ఉంటాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

జీఎఫ్ఎల్ఎన్ పరీక్ష విద్యార్థులకు ప్రయోజనకరం

సమావేశంలో ఎంఈవో శ్రీనివాసరావు

ఇరగవరం, న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయి విద్యార్థుల సామర్థ్యాన్ని మదింపు చేయడానికి జీఎఫ్ఎల్ఎన్ పరీక్ష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యాశాఖ మండల అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని 49 ప్రాథమిక పాఠశాలల్లో డైట్ విద్యార్థులు, క్లస్టర్ రిసోర్సు పర్సన్లు కలిసి 12 రోజుల పాటు 1నుంచి 5వ తరగతి చదువుతున్న 1,954మంది విద్యార్థులకు ఆన్‌లైన్ యాప్‌లో తెలుగు, ఇంగ్లిషు, లెక్కల పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరగవరంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎంఈవో-2 జీబీవీ ప్రసాదరావు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

పంట కోత ప్రయోగాలు పూర్తి

ఇరగవరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 64 ప్రాంతాల్లో పంట కోత ప్రయోగాలు చేయాల్సి ఉండగా, 54 ప్రాంతాల్లో ప్రయోగాలు పూర్తి చేశామని వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు గురువారం చెప్పారు. 5ఇన్‌టు5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కోతకోస్తే 12 నుంచి 15 కిలోల దిగుబడి వస్తున్నట్లు చెప్పారు. దీని ప్రకారం ఎకరాకు 27 బస్తాల నుంచి 33 బస్తాల వరకు దిగుబడి వస్తున్నట్లు ఆయన వివరించారు.

క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరం

తణుకు, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటూ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. తణుకు స్వర్ణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిట్టూరి సుజాత ఆర్థిక సహకారంతో గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బసవతారం ఇండో అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో చేపట్టిన ఉచిత వైద్య శిబిరాన్ని రాధాకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. 100 మందికి నాలుగు రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, జోన్ ఛైర్‌పర్సన్ కె.ఎన్.పద్మావతి, కూటమి నాయకులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న బాబ్జీ

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వైద్యఖర్చులు భరించలేని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునేలా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా ఉంటుందని ఏపీ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. పెంటపాడు మండలం రాచర్ల గ్రామంలోని మారం వెంకటేశ్వరరావుకి రూ.3,25,354 విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గురువారం అందించారు. నాయకులు కొండ్రెడ్డి సురేశ్, ముప్పిడి రమేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

7న తణుకులో రోడ్‌రన్

తణుకు, న్యూస్‌టుడే: దేశ ప్రధాని నరేంద్రమోదీ సంకల్పించిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో ఈ నెల 7న తణుకులో మారథాన్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక కూటమి కార్యాలయంలో రోడ్ రన్‌కు సంబంధించి టీషర్టు, మెడల్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 7న ఉదయం 5.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, జేసీ టి.రాహుల్ కుమార్‌రెడ్డితోపాటు ఈవెంట్ అంబాసిడర్‌గా హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ హాజరవుతున్నట్లు వివరించారు. 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రోడ్ రన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

టీషర్టు, మెడల్‌ను ఆవిష్కరిస్తున్న రాధాకృష్ణ

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట.. తణుకు, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయం నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. తణుకు నియోజకవర్గంలో 36 మందికి రూ.28.76లక్షలు విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు.

పంచాయతీరాజ్‌లో పెను మార్పులు

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే: పంచాయితీ రాజ్ వ్యవస్థలో పెను మార్పులు తీసుకు వచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం డివిజినల్ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదతాడేపల్లిలో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉండేందుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు. ఎంపీడీవో చంద్రశేఖర్, రవిచంద్ర, గోవింద్, సత్యనారాయణ, సురేశ్ కూటమి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.15 వేలు

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తమ కాళ్ల మీద నిలబడలేని పూర్తి అర్హులైన ప్రతి దివ్యాంగులకు రూ.15 వేలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నూరుశాతం మానసిక, శారీరక దివ్యాంగత్వంతో బాధపడుతున్న వారిని తన సొంత నిధులతో ఏలూరు సదరం మెడికల్ బోర్డు పరిశీలనకు నాలుగు అంబులెన్స్‌లలో గురువారం పంపించారు.

చరవాణిపై నియంత్రణ అవసరం

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న రూట్స్ పాఠశాల విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం రూట్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చరవాణి వల్ల కలిగే ప్రయోజనాలు, అనర్థాలను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చి ఆకట్టుకున్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పి.తపస్వి, ఏ.నాగప్రసన్న, కె.రేష్మశ్రీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు ఎల్‌కె. త్రిపాఠి, సంచాలకులు బి.విద్యాకాంత్, ఎన్.సుధాకర్ వర్మ బహుమతులను అందజేశారు.

పట్టణంలోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం నిర్వహించిన ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో ఎం.లాస్యశ్రీ ప్రియ, జి.పూర్ణప్రశాంత్, ఎం.దిశిత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు కె.సత్యనారాయణ, అకడమిక్ డీన్ టి.శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు.

అయ్యప్పకు ప్రత్యేక అభిషేకాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో కొలువైన అయ్యప్పస్వామికి గురువారం ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆంజనేయుడికి లక్ష అరటి పండ్లపూజ

ఆరుగొలను(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని ఆరుగొలను గ్రామంలో లక్ష అరటి పండ్ల పూజ, శ్రీ హనుమాన్ వ్రత మహోత్సవాన్ని గురువారం నూకల బుల్లి సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

భవానీల నిరసన

తణుకు, న్యూస్‌టుడే: భవానీ, స్వామి మాలలు ధరించిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చులకనగా చూస్తున్నారంటూ గురువారం దువ్వ జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద భవానీ భక్తులు నిరసనకు దిగారు. స్థానికుల కథనం మేరకు.. దువ్వ జడ్పీ ఉన్నత పాఠశాల 7, 8, 9 తరగతులు చదువుకుంటున్న పలువురు విద్యార్థులు భవానీ, స్వామి మాలలు ధరించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రార్థన సమయంలో వేరుగా నిలబెడుతున్నారని, పాఠశాల దుస్తులు ధరించనందుకు దండిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం భజనకు వెళ్లి చిన్నారులు మేము పాఠశాలకు వెళ్లమని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని స్వాములకు చెప్పారు. భవానీ స్వామి మాలధారులు, గ్రామస్థులు గురువారం ఉదయం పాఠశాల వద్దకు పెద్ద ఎత్తున్న చేరుకొని ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామ పెద్దల సమక్షంలో మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు.

ప్రకటన

మా క్లయింటున్నూ, పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి మండలం, అత్తిలి గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచి వారు మాకు ఇచ్చిన సంజాయిషీపై ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

హైదరాబాద్ కాపురస్తులు చిక్కాల సోమేశ్వరరావు గారి భార్య సత్యవేణి గారు మా క్లయింటు వద్ద షెడ్యూలు దాఖలా ఆస్తిని కుదవపెట్టి క్రాప్‌లోను తీసుకొని వారి తాలూకు అత్తిలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది. 09-04-2003 తేదీన అత్తిలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం. 606/2003రు మరియు ద.నెం. 607/2003 గా రిజిస్టరు కాబడిన దస్తావేజుల యొక్క ఒరిజినల్స్‌ను మా క్లయింటు వద్ద డిపాజిట్ చేసి తనఖా పెట్టియున్నారు. దర్మిలా సదరు దస్తావేజులు మా క్లయింటు యొక్క రికార్డులలో కలిసిపోయి కనబడుటలేదు. సదరు తనఖా బాకీ పూరా పరిష్కారమయినది. సదరు పైన తెలిపిన దస్తావేజులు మా క్లయింటు యొక్క స్వాధీనంలో ఉండగానే వేరే రికార్డులో కలిసిపోవుట వలన సదరు చిక్కాల సత్యవేణి గారికి తిరిగి ఇచ్చియుండలేదు.

మా క్లయింటు శ్రీ అత్తిలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నుండి ది. 18-11-2025 తేదీన పైన తెలిపిన దస్తావేజులకు నకలు తీసుకొని యున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజులు పై చిక్కాల సత్యవేణి గారు ఎవ్వరికి ఎట్టి తనఖా గానీ, క్రయములు గానీ, ఇతర అన్యాక్రాంతములు కానీ జరిపించి యుండలేదు. కాబట్టి ఇందుపై ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా ఈ క్రింది అడ్రస్ వారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. సదరు గడువు లోపున ఎట్టి అభ్యంతరములు రాని యెడల సదరు నకళ్లను ఒరిజినల్స్‌గా భావించి సదరు చిక్కాల సత్యవేణి గారికి తిరిగి ఇవ్వబడును.

షెడ్యూలు: ద.నెం. 606/2003లోని ఆస్తి వివరం: పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో చేరిన మొయ్యేరు గ్రామంలోని రి.స.నెం.147/5 పూరా య. 3.33 ట్లు లోని య. 1.18 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** కంకిపాటి శ్రీనివాస్ గారి తాలూకు భూమి **దక్షిణం:** ఈ నెంబరులో నుండి వెళ్లిన పంటబోదె **పడమర:** నెక్కంటి సత్యనారాయణగారి తాలూకు భూమి **ఉత్తరం:** నెక్కంటి సత్యనారాయణగారి తాలూకు భూమి

ఈ హద్దుల మధ్య య. 1.18 ట్లు భూమిన్నీ, అందులో ఉన్న సమస్తమున్నూ, యావత్తు ఈజిమెంటు హక్కులు సహాయున్నూ.

ద.నెం. 607/2003లోని ఆస్తి వివరం: పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో చేరిన మొయ్యేరు గ్రామంలోని రి.స.నెం.144/1 పూరా య. 0.46 ట్లు లోని య. 0.30 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** మొయ్యేరు పంటకాలువ, **దక్షిణం:** మానే అప్పారావుగారి భూమి, **పడమర:** మొయ్యేరు నుండి దాసుళ్ళకుముదవల్లి వెళ్ళే పుంతరోడ్డు, **ఉత్తరం:** కానుమిల్లి భాస్కరరావుగారి భూమి.

ఈ హద్దుల మధ్య య. 0.30 ట్లు భూమిన్నీ, అందులో ఉన్న సమస్తమున్నూ, యావత్తు ఈజిమెంటు హక్కులు సహాయున్నూ.

Sd/- **K.V.N.Kama Sastri,** Advocate,
26-4-2, N.S.C. Bose Road,
Tanuku - 534211, AP
01-12-2025 Mobile: 9440082000

మెగా వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటర్నేషనల్ వాసవి ఫెడరేషన్ రాష్ట్ర యువజన సంఘ సహాయ కార్యదర్శి రాంపండు ఆధ్వర్యంలో గురువారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీరాములు హోమియో వైద్య కళాశాల సౌజన్యంతో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. 43/2025

పిటీషనరు : కుచ్చర్లపాటి సోమరాజు వగైరా
రెస్పాండెంట్లు: 1. పెన్మెత్స శ్రీనివాసరాజు
2. పెన్మెత్స సుజాత
3. పెన్మెత్స వెంకటేశ్వరరాజు
4. అఫీషియల్ రిసీవర్

పై నెంబరు గ్రంథములో పిటీషనర్ల వద్ద 1, 2 రెస్పాండెంట్లు తీసుకున్న ప్రామిశరీ నోట్ల బాకీలని ఎగవేసే ఉద్దేశ్యంతో 1వ రెస్పాండెంటు 3వ రెస్పాండెంటు పేర ది. 19-07-2025 తేదీన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి విషయంలో అక్రమంగా ఒక క్రియ దస్తావేజు వ్రాసి రిజిస్టరు చేసియున్నారు. అందుపై 1వ రెస్పాండెంటును insolvent గా డిక్లేర్ చేయించి, సదరు క్రియ దస్తావేజును రద్దు పరిపించమని కోరుచూ పిటీషనరు పై నెంబరు పిటీషను దాఖలు చేసినారు. ఇందు విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట ది. 19-12-2025 తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు హాజరై అభ్యంతరములు తెలుపుకొనవలెను.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని సజ్జాపురం సబ్ డివిజన్‌లో చేరిన తణుకు మండలం, తేతలి గ్రామం తాలూకు రి.స.నెం.230/3లోని డోర్ నెం. 1-64, అసెస్మెంటు నెం. 89రు గల పెంకుటి ఇల్లు వగైరాలలో దక్షిణం వైపు వాటా భాగము, ఆర్.సి.సి. బాత్ రూమ్స్‌తో సహా దానికి సంబంధించిన చ.గ. 110.10లు స్థలమునకు హద్దులు, కొలతలు: **తూర్పు:** గరగ సూర్యచంద్రరావు గారి తాలూకు గోడ 23'3" **దక్షిణం:** మెయిన్ రోడ్డు 52' **పడమర:** మెయిన్ రోడ్డు 19'6" **ఉత్తరం:** పెన్మెత్స సుబ్బరాజు గారికి, ఈ ఆస్తికి గల జాయింటు గోడ కొంతవరకు, స్థలం కొంతవరకు 53'

Sd/- **K.V.N.Kama Sastri, K.Ravindra,**
Advocates, 26-4-2, N.S.C. Bose Road,
04-12-2025 Tanuku - 534211

అమర గాయకుడు ఘంటసాల

తణుకు, న్యూస్‌టుడే: ఘంటసాల ప్రపంచానికి సంగీతం అందించడమే కాకుండా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారని రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వావిలాల సరళాదేవి పేర్కొన్నారు. ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా సరళాదేవి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్టీఆర్ పార్కు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాయకులు అర్జి భాస్కర్‌రావు, ఎస్ దొరబాబు, కె.వినోద్ కుమార్ ఆలపించిన ఘంటసాల గీతాలు అందరిని అలరించాయి.

నివాళులర్పిస్తున్న నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయంలో ఘంటసాల కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వై.వి.సాయిబాబా, శ్రీనివాసరావు, మధుసూదనరావు, రామాంజనేయులు, కె.వి. సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రధనుస్సుతో వెలుగులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రభుత్వం తీసుకు వచ్చిన ఇంద్రధనుస్సు పథకం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘం సంచాలకుడు కొత్త వీర్రాజు అన్నారు. పట్టణంలో గురువారం దివ్యాంగుల సమైక్య అధ్యక్షుడు పులిమి లక్ష్మణరావు అధ్యక్షతన కృతజ్ఞతా సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల పథకాలు వికలాంగులకు అండగా ఉంటాయన్నారు.

రేలంగిలో ఎమ్మెల్యే పర్యటన

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి ఉన్నత పాఠశాలలో ఈ నెల 5న జరిగే తల్లిదండ్రుల సమావేశానికి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఉదయం 11గంటలకు హాజరవుతారన్నారు. తల్లిదండ్రులంతా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

CHANGE OF NAME

I,YALLA BALAJI S/o. Yalla Suryarao, Resident of 10-35/2, Mandula Surya Rao Street, Bhagya lakshmi Peta, Tadepalligudem Town-534101, I have changed my Name from **YALLA BALA BALAJEE VENKATA LAKSHMI GANAPATHY** (OLD NAME) to **YALLA BALAJI** (NEW NAME) Hence forth I am being called as **YALLA BALAJI** (NEW NAME) for all purposes.

భవనంపై నుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య

మాదాపూర్ (హైదరాబాద్), న్యూస్‌టుడే: హాస్టల్ భవనంపై నుంచి దూకి ఐటీ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాదాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి ప్రాంతానికి చెందిన అభిరామ్ (25) కొంతకాలంగా మాదాపూర్ అయ్యప్ప సొసైటీ రోడ్డు నంబర్ 45లోని హాస్టల్‌లో ఉంటున్నాడు. నానక్‌రాంగూడలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి తన రూమ్‌మేట్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న అభిరామ్.. స్నేహితులు నిద్రకు ఉపక్రమించిన తర్వాత అర్ధరాత్రి 1.20 సమయంలో హాస్టల్ భవనం 6వ అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. హాస్టల్ సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

పట్టాలు అందుకున్న విద్యార్థులు

ఘనంగా హోమియో కళాశాల స్నాతకోత్సవం

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: హోమియోపతిని సమష్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఏలూరు రేంజి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జీవీజీ అశోక్ కుమార్ పట్టభద్రులకు సూచించారు. పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని ఏఎస్ఆర్ హోమియోపతి మెడికల్ కళాశాల తొలి స్నాతకోత్సవానికి ఆయన గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హోమియోపతి మంచి ఫలితాలు ఇస్తోందని వివరించారు. ఏఎస్ఆర్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ ఆకుల విజయవర్ధన్ మాట్లాడుతూ పట్టభద్రులు అయిన విద్యార్థులు భవిష్యత్‌ను బంగారు బాటగా మలుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రధానాధ్యాపకులు ఆనందకుమార్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

గంజాయి ముఠాను అరెస్టు చేయాలి

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: గంజాయి ముఠా గుట్టు రట్టుకు కృషి చేస్తున్న సీపీఎం నాయకుడు పెంచలయ్యను కుటుంబ సభ్యుల ముందే హత్య చేయడం హేయమైన చర్య అని సీపీఎం పెంటపాడు మండల కన్వీనర్ సిరవరపు రంగారావు అన్నారు. గురువారం స్థానిక గాంధీబొమ్మ వద్ద నాయకులు నిరసన తెలిపారు. యువతను గంజాయి మత్తుకు బానిసలు కాకుండా, గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంటా కోటేశ్వరరావు, బర్ల బాలాజీ, రాము తదితరులు పాల్గొన్నారు

వైద్యకళాశాలలను ప్రైవేటుపరం కానీయం

మాజీ మంత్రి కారుమూరి

తణుకు, న్యూస్‌టుడే: పేద వర్గాలకు నాణ్యమైన వైద్యం, వైద్య విద్య అందించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తామంటే సహించేదిలేదని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరారావు అన్నారు. గురువారం స్థానిక కోర్టు సమీపంలో వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించి కోటి సంతకాల సేకరణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ ప్రభుత్వంలో తీసుకొచ్చిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్వహించడం చేతకాక చంద్రబాబు సర్కారు ప్రైవేటీకరణ చేసి పేదలను ప్రైవేటు వైద్యం వైపు మళ్లించాలని చూస్తుందని మండిపడ్డారు. ఏదిఏమైనా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడపాలనే నినాదంతో ముందుకెళ్తామని పేర్కొన్నారు.

అవి ఇవి అన్నీ

బాలికలకు గజ్జెపూజ.. తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: స్థానిక 32వ వార్డు హౌసింగ్‌బోర్డు కాలనీలోని విఘ్నేశ్వరాలయం వద్ద రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో 45మంది బాలికలకు గజ్జెపూజ నిర్వహించారు. సనాతన ధర్మపరిరక్షణ కార్యక్రమంలో భాగంగా దాససాహిత్య ప్రాజెక్టు ద్వారా నియమితులైన గురువు రాయపురెడ్డి ధర్మారావు, మణికంఠ ఆధ్వర్యంలో 48 రోజులుగా 45 మంది బాలికలకు కోలాట భజనలో శిక్షణ ఇచ్చి ఆఖరు రోజున గజ్జెపూజ నిర్వహించి బాలికలకు గజ్జెలు అందచేశారు.

ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చెత్త సేకరణ విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని తాడేపల్లిగూడెం మండలం విస్తరణ అధికారి ఎం.వెంకటేశు సూచించారు. కొండ్రుప్రోలు భగత్‌సింగ్ కాలనీలో ఆయన గురువారం పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సుంకర శ్రీనివాస్, గంగాధర్, ఎంఆర్‌సీ రవికిరణ్, సీఆర్పీ భవాని సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పరీక్ష శిబిరాలు.. అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి మండలంలో ఈనెల 9 వరకు అత్తిలి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శిరగాని నాగేశ్వరరావు తెలిపారు. 5న బల్లిపాడు, 6న కొమ్మర, 7న అత్తిలి 8న మంచిలి 9న ఆరవల్లి గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నేరస్థులను శిక్షించాలి.. తణుకు, న్యూస్‌టుడే: నెల్లూరులో గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పెంచలయ్యను హత్య చేసిన హంతకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా తణుకు అధ్యక్షు, కార్యదర్శులు చిక్కాల అన్నపూర్ణ, కొత్తుర్తి నాగరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో స్థానిక 34వ వార్డులో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాగితం వరలక్ష్మీ, సీహెచ్.దుర్గ,జ జె.ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. ధాన్యం రైతుకు కష్టం

- ఈనాడు, కడప- న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం: దిత్వా తుపాను నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి కోతలు కోసి ధాన్యం ఆరబెట్టిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం నుంచి కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. చినుకులు మొదలవ్వగానే పట్టలు కప్పేందుకు పరుగులు తీస్తున్నారు. కాస్త తెరిపివ్వగానే పట్టలు తొలగించి ఆరబెట్టుకుంటున్నారు. చెన్నూరు మండలం చిన్నమాచుపల్లెలో ధాన్యాన్ని పరిరక్షించుకుంటున్న రైతు రెడ్డయ్యను చిత్రంలో చూడొచ్చు.

పెండ్లిమర్రిలో అత్యధికం..

దిత్వా తుపాను నేపథ్యంలో గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. పెండ్లిమర్రిలో అత్యధికంగా 50.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఒంటిమిట్ట(41.2), సిద్దవటం(31.0), కడప(42.6), సీకే దిన్నె(25.2), బి.మఠం(21.2), బి.కోడూరు(16.9), బద్వేలు(36.8), గోపవరం(38.4), అట్లూరు(17.4), లింగాల(16.2), పులివెందుల(25.0), వేముల(30.0)లలో మి.మీటర్ల వర్షం కురిసింది.

మనోహరం.. సీతారాముల కల్యాణం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పౌర్ణమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని ఒంటిమిట్ట కోదండ రామాలయంలో గురువారం ఉదయం వేదపండితులు మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య మనోహరంగా నిర్వహించారు. తొలుత సీతమ్మ, రామయ్యను పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. చూసిన కనులదే భాగ్యం అన్నట్లు పరిణయ ఘట్టం సాగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వచ్చి కనులారా వీక్షించారు.

భక్తజన జ్యోతిక్షేత్రం

కాశినాయన, న్యూస్‌టుడే: కాశినాయన ఆరాధనోత్సవాలు మండలంలోని జ్యోతి క్షేత్రంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో జ్యోతి క్షేత్రం కిక్కిరిసింది. కాశినాయన నామ స్మరణతో మార్మోగింది.

మాకూ కావాలి మేయర్ కుర్చీ!

- ఎన్నిక నిర్వహణకు ప్రకటన జారీ
- వైకాపా కార్పొరేటర్ల మధ్య పోటాపోటీ

- మేయర్ పదవి మాకే వస్తుంది.. ఓ మహిళా కార్పొరేటర్ భర్త మాట.
- అధిష్ఠానం నాకు తప్పక న్యాయం చేస్తుందనే నమ్మకంతో ఉన్నాను.. మరో సీనియర్ కార్పొరేటర్ ఆశాభావం.
- మా ఆవిడకేం తక్కువ. మేమూ పోటీలో నిలుస్తాం.. చిన్నచౌకు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ మహిళా కార్పొరేటర్ భర్త వ్యాఖ్యలు.

కడప నగరపాలక, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు మినీ సమరానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెర తీసింది. కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. సురేష్‌బాబును సెప్టెంబర్ 23న మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్-1 ముంతాజ్‌బేగానికి బాధ్యతలు అప్పగించారు. బీసీ జనరల్‌కు కేటాయించిన కడప మేయర్ స్థానాన్ని నిబంధనల ప్రకారం ఆ వర్గానికి చెందిన వారితోనే భర్తీ చేయాల్సి ఉండడంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమైంది.

- ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మేయర్ ఎన్నికపై కమిషనర్ కార్పొరేటర్లకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు నోటీసులు అందజేయాలి. 11వ తేదీ ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించాలి. ఏదైనా కారణంతో వాయిదా పడితే 12న నిర్వహిస్తారు. రెండో రోజు కూడా నిర్వహించలేకపోతే ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపుతారు.

పోటీకి ద్వితీయ శ్రేణి సమరం

వైకాపా నేతల స్వీయ తప్పిదాలు.. మితిమీరిన ఆత్మవిశ్వాసం నగరపాలక సంస్థ చరిత్రలో మొదటిసారి మేయర్ ఎన్నికకు మధ్యంతర నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఆ పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకత్వం ఉవ్విళ్లూరుతోంది. ఒకేస్థాయిలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించినా.. కొందరికే ప్రాధాన్యత దక్కడం వారిలో అసంతృప్తికి కారణమయ్యింది. ఈ నేపథ్యంలో మేయర్ స్థానానికి పోటీ పడుతున్నారు.

ఇవీ బలాబలాలు

నగర పాలక సంస్థలో 50 మంది కార్పొరేటర్లు ఉండాలి. వీరిలో 22, 48 డివిజన్ల కార్పొరేటర్ల మృతితో ఆ సంఖ్య 48కి తగ్గింది. కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవి, చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ఎక్స్‌అఫీషియో సభ్యులు. దీంతో ఓటర్ల సంఖ్య 51కి చేరింది. ఇందులో వైకాపా నుంచి వచ్చిన 8 మంది, గెలుపొందిన ఒకరు, ఇద్దరు ఎక్స్‌అఫీషియో సభ్యులతో మొత్తం 11 మంది బలం తెదేపాకు ఉంది. 39 మంది కార్పొరేటర్లు, ఒక ఎక్స్‌అఫీషియో సభ్యుడితో వైకాపా బలం 40గా ఉంది. అనూహ్యంగా వచ్చిన మేయర్ ఎన్నికల్లో తెదేపా తరపున ఏ అభ్యర్థినీ నిలపడం లేదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. వైకాపా నాయకుల తప్పిదాలే ఈ ఎన్నికకు కారణమని ఉద్ఘాటించారు.

అలా ఖనిజం వెలుగు చూసింది

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పెట్రోల్, సహజ వాయువు.. ఇవే ప్రపంచానికి ఇంధన వనరులు. ఇలాంటి పరిశ్రమల్లో డ్రిల్లింగ్ మడ్(మట్టిని చిక్కబరిచేందుకు) ప్రక్రియ అనేది ఎంతో కీలకం. ఇందులో వినియోగించేది బెరైటీస్. అటువంటి కీలక ఖనిజానికి పుట్టినిల్లు ఓబులవారిపల్లె మండలం మంగంపేట. ప్రపంచంలోనే అతిపెద్ద దట్టమైన సింగిల్ లేయర్ బెరైటీస్ నిక్షేపాలకు ఇది నెలవు. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గిరాకీ ఎక్కువ. ఇటువంటి ఖనిజం బయల్పడిన వైనం మాత్రం కాస్త విచిత్రం. ఆ వివరాలు ఓసారి చదువుదాం...

- మంగంపేటలో 1960 ప్రాంతంలో ముగ్గురాయి నిల్వలు వెలుగుచూశాయి. సల్లావుద్దీన్ అనే వ్యాపారవేత్త 1959లో కడప నుంచి తిరుపతికి వెళ్తూ మార్గమధ్యలో మంగంపేట వద్ద ఆగారు. ఈ సమయంలో అతన్ని ఓ చిన్నపాటి రాయి అమితంగా ఆకర్శించింది. పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ బరువుగా ఉండడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రయోగశాలకు తీసుకెళ్లి పరీక్ష చేయించారు. దీంతో కీలకమైన బెరైటీస్ నిల్వలు ఈ ప్రాంతంలో ఉన్నట్లు ప్రపంచానికి వెల్లడైంది.

తవ్వకాలకు పోటాపోటీ

మంగంపేటలో 1965లో ప్రైవేట్‌గా గనుల లీజులు తీసుకొని ముగ్గురాయి తవ్వకాలను ప్రారంభించారు. సల్లావుద్దీన్ మొదటిసారి 3.93 ఎకరాల భూమిని లీజుగా పొందారు. అప్పటి నుంచి ఉత్పత్తి మొదలైంది. ఆ తర్వాత వైఎస్.రాజారెడ్డి మరో మైనింగ్ లీజు తీసుకున్నారు. కాలక్రమేణా ఐబీసీ, ట్రైమాక్స్, ప్రగతి, మినరల్స్, సీఎంఆర్, విజయలక్ష్మి మినరల్స్ వంటి అనేక సంస్థలు లీజులు పొంది ముగ్గురాయి తవ్వకాలు ప్రారంభించాయి. ప్రారంభంలో టన్ను ధర కూడా కేవలం రూ. 50 మాత్రమే ఉండేది. ప్రస్తుతం ఏ గ్రేడ్ ధర రూ. 7,226 పలుకుతోంది.

ఇంతింతై.. ధర రూ.వేలై

1971లో ఆంధ్రప్రదేశ్ మినరల్ కార్పొరేషన్(ఏపీఎంసీ) ఆధ్వర్యంలో తవ్వకాలను ప్రారంభించారు. 1992 వరకు ప్రైవేట్, ప్రభుత్వ గనుల లీజులు కొనసాగాయి. 1993లో ప్రైవేట్ గనుల లీజులను పూర్తిగా రద్దు చేసి, ప్రభుత్వమే ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీఎండీసీ) పేరుతో పూర్తిస్థాయి తవ్వకాలను సాగించింది. 1992లో ఏ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ. 212.70, బీ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.143 ఉండేది. సీ,డీ గ్రేడ్ ముగ్గురాయిని పూర్తి పక్కన పెట్టేవారు. 2002లో సీ, డీ గ్రేడ్ టన్ను రూ. 65కు విక్రయించారు. ఏ గ్రేడ్ రూ. 690, బీ గ్రేడ్‌కు రూ.408 ధర ఉండేది. ప్రస్తుతం ఏ గ్రేడ్ రూ. 7,226, బీ గ్రేడ్ రూ. 5,611, సీ, డీ గ్రేడ్ రూ. 1,680 పలుకుతోంది.

సైబర్ సిటీలో దుంగల దొంగల ముఠా

బెంగళూరు(యలహంక), న్యూస్‌టుడే: ఎర్రచందనం దుంగల అక్రమ రవాణా ముఠాలను బెంగళూరు పోలీసులు కట్టడి చేశారు. రెండు వేర్వేరు ముఠాలను సిటీ పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. రూ. 1.75 కోట్ల విలువైన దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కొత్వాల్ సీమంత్‌కుమార్‌సింగ్ గురువారం విలేకరులకు వివరించారు. హుళిమావు పోలీసులు తనిఖీలు చేస్తుండగా సారాయిపాళ్య నివాసి అహ్మద్ పాషా అనే స్మగ్లర్ దొరికాడు. అతని నుంచి రూ. కోటి విలువైన 1,143 కిలోల దుంగలు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఆర్‌టీ నగర పోలీసుల దాడుల్లో మరో ముఠా చిక్కింది. అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతానికి చెందిన రాజశేఖర్, వరప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తులను అరెస్టు చేసి రూ. 75 లక్షల విలువైన 754 కిలోల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పూర్వ కడప జిల్లాలోని వివిధ అటవీ ప్రాంతాల నుంచి తక్కువ ధరకే ఎర్రచందనం కొనుగోలు చేసి. . ఇతర ప్రాంతాల్లో ఎక్కువకు విక్రయిస్తున్నట్లు తెలుసుకున్నారు. మదనపల్లి సమీపంలోని సుండేపల్లి అటవీ ప్రదేశంలో ఎర్రచందనం దొంగిలించి ఆర్‌టీ నగరకు తెచ్చి విక్రయించేందుకు ప్రయత్నించే సమయంలో రాజశేఖర్, వరప్రసాద్ చిక్కినట్లు పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, డీసీపీ తదితరులు

జలం.. చరం.. సందర్శనం

చిత్రంలో కనిపిస్తున్నది వల్లూరు మండలంలోని ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట. నిన్నటి మెంథా, ఇప్పటి దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు జలకళను సంతరించుకుంది. ఆనకట్ట పూర్తిగా నిండి నీరు పైనుంచి ఉద్ధృతంగా కిందికి దూకుతోంది. ఈ దృశ్యం సందర్శకులను అమితంగా ఆకట్టుకుంటోంది. ఇదే సమయంలో మత్స్యకారులు చేపల వేట షురూ చేశారు. ఇటు మత్స్యకారులు, అటు సందర్శకులతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. **- ఈనాడు, కడప**



ఓటరూ.. చిరునామా మార్చుకోవచ్చు

కమలాపురం, న్యూస్‌టుడే: ఓటరు కార్డు అనేది ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికే అని చాలా మంది భావిస్తుంటారు. వ్యక్తిగత గుర్తింపు కార్డుగానూ వినియోగించుకోవచ్చనే విషయాన్ని విస్మరిస్తున్నారు. ఈ ప్రాధాన్యం తెలిసిన వారు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటారు. పట్టణాలు, నగరాల్లో అద్దెకు ఉండేవారు తరచూ ఇళ్లు మారుతుంటారు. అటువంటి పరిస్థితుల్లో కార్డులోని చిరునామాను మార్చుకోవాలి. ఇందుకు గతంలో చిరునామా(ఫారం-8) మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం నిర్ణీత సమయాల్లోనే అనుమతించేది. తాజాగా ఆన్‌లైన్(ఓటర్స్ సర్వీస్ పోర్టల్) ద్వారా ఎప్పుడైనా మార్చుకునే వెసులుబాటు కల్పించింది.

తేడాలకు తావివ్వొద్దు

ఆన్‌లైన్‌లో ఓటరు కార్డు చిరునామా మార్పునకు ఆధార్, పాస్‌పోర్ట్, పాన్‌కార్డు తదితర గుర్తింపు కార్డులను అనుమతిస్తారు. ఆధార్‌లో పేరు ఎలా ఉందో ఓటరు కార్డుల్లోనూ అలాగే ఉండాలి. చిన్నపాటి మార్పులున్నా తిరస్కరణకు గురవుతుంది. ఆన్‌లైన్‌లో ఫారం-8 పూర్తి చేసిన తర్వాత చివరిలో ఓటీపీ వెరిఫికేషన్ ఈ-సైన్ చేయాల్సి ఉంది. పేరులో ఏ మాత్రం తేడా ఉన్నా సమీపంలోని బీఎల్వోలను సంప్రదించాలి.

ఆధారాలు సమర్పిస్తే చాలు

రెండు కార్డుల్లోనూ పేర్లు ఒకేలా ఉంటే వివరాలను ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చు. దరఖాస్తు తిరస్కరణకు గురైతే బీఎల్వోను సంప్రదించాలి. చిరునామా మార్పునకు తగిన పత్రాలు అందిస్తే ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూరించి చిరునామా మార్చుస్తారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాగుతోంది. ఆఫ్‌లైన్లో చిరునామా మార్చుకోవాలంటే ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఆడతాం క్రికెట్టు.. తెందూల్కర్ అయ్యేటట్టు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు, కడపకు చెందిన విద్యార్థులు క్రికెట్‌లో చిచ్చర పిడుగుల్లా చెలరేగుతున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తొలుత క్రికెట్‌పై మక్కువ పెంచుకున్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, అంకిత భావంతో పాటు శిక్షకుల నేతృత్వంలో మెలకువలతో నిత్యం సాధన చేస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటుతున్నారు.

- ప్రొద్దుటూరు ఇస్లాంపురానికి చెందిన మోనా, ఇర్ఫాన్‌బాషా దంపతుల కుమారుడు చికిలిగిరి **సాద్ ఇర్ఫాన్.** ఇతను ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. రెండుసార్లు జాతీయ స్థాయి టోర్నీలకు ప్రాతినిధ్యం వహించాడు. ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14 బాలుర రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికై వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. జనవరిలో జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొననున్నాడు. భారత్ జట్టులో స్థానమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.

- కడప మారుతీనగర్‌కు చెందిన బాలాజీరెడ్డి, మానస దంపతుల కుమారుడు **పి.వి.విష్ణువర్ధన్‌రెడ్డి.** ఇతను పదో తరగతి చదువుతున్నాడు. ఐపీఎల్ మాజీ క్రికెటర్ పైడికాల్వ విజయకుమార్ వద్ద రెండేళ్లుగా శిక్షణ తీసుకుంటున్నాడు. కుడి చేతి వాటం ఆఫ్ స్పిన్ బౌలింగ్, ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14 బాలుర రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడాలన్నదే తన స్వప్నం అంటున్నాడు.

గండికోట @ 26.30 టీఎంసీలు

ఉమ్మడి కడప జిల్లాలో అతి పెద్ద జలాశయమైన గండికోట ప్రాజెక్ట్‌లో 26.30 టీఎంసీల నీటి నిల్వలున్నట్లు జలవనరుల శాఖ ఈఈ ఉమామహేశ్వర్లు గురువారం తెలిపారు. జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు. ప్రస్తుతం 26.30 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు ఆయన వెల్లడించారు. దీంతో నిండుకుండలా జలాశయం కళకళలాడుతోంది. **- న్యూస్‌టుడే, కొండాపురం**

పండేది ఎక్కడైనా.. పంపిణీ ఇక్కడి నుంచే

రాయచోటిలో నోరూరిస్తున్న పండ్లు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి కరవు పీడిత ప్రాంతం.. ఇక్కడ పంటలు పండాలంటే వర్షాలపై ఆధారపడాల్సిందే. అవీ మెట్టపంటలు. కానీ చుట్టుపక్కల జిల్లాలకు, పట్టణాలకు మాత్రం పసందైన పండ్లు మాత్రం ఇక్కడి నుంచే రవాణా అవుతున్నాయి. అదేంటి పంట లేకుండా.. పండకుండా ఎలా? అనుకుంటున్నారా? రాయచోటి అన్ని రకాల పండ్ల విక్రయాలకు కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడ పండించకపోయినా వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి పండ్లు దిగుమతి అయి రాయచోటిలోని శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఎగుమతి చేస్తున్నారు. హోల్‌సేల్ ధరలకే ఇక్కడ పండ్లు లభిస్తుండడంతో వ్యాపారులు ఎగబడుతూ ఆర్డర్లు పెడుతుంటారు.

- రాయచోటి వ్యాపారులు జమ్ము, దిల్లీ, హరియాణా, చండీఘర్ రాష్ట్రాల నుంచి నేరుగా ప్రత్యేక ప్యాకింగ్ చేసి లారీల్లో యాపిల్ పండ్లను ఇక్కడికి తరలిస్తారు. దానిమ్మ, అవకాడో, ద్రాక్ష, మినీ ఆరెంజ్ రకాలు ముంబయి నుంచి, సిమ్లా యాపిల్ హిమాచల్ ప్రదేశ్ నుంచి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఇతర రకాలు ఏసీ కంటైనర్లలో సరఫరా అవుతున్నాయి.
- రాయచోటి కేంద్రంగా పండ్ల మార్కెట్ విస్తరించింది. ప్రైవేట్ వ్యాపారులు 10కి పైగా శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసుకొన్నారు. నెలకు 100-200 టన్నుల వరకు దిగుమతి అవుతున్నాయి. ఉమ్మడి కడప జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, రాజంపేట పట్టణాలతో పాటు నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కదిరి ప్రాంతాలకు రాయచోటి నుంచి పండ్లు ఎగుమతి చేస్తున్నారు.



సమావేశానికి ముస్తాబు చేసిన చాపాడు మండలం నక్కదిన్నె ప్రాథమిక పాఠశాల

2,122 విద్యాలయాల్లో నేడు పండగ

కడప విద్య, చాపాడు, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గాలు, పట్టణాలు, మండల కేంద్రాల వారీగా ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు. విద్యాలయాల్లో సమాజ భాగస్వామ్యం పెంపు.. విద్యాభివృద్ధి లక్ష్యంగా 'బడి పిలుపు - వికసిత్ ఆంధ్రకు మలుపు' నినాదంతో ఈ కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించేలా కార్యాచరణ చేశారు. జిల్లావ్యాప్తంగా 1,967 పాఠశాలలు, 155 జూనియర్ కళాశాలల్లో సుమారు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరవనున్నారు. కలెక్టర్ శ్రీధర్ వనిపెంట బీసీ గురుకుల విద్యాలయంలో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు.

చేనేతకు చేయూతనిద్దాం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చేనేత కార్మికులు తమ నైపుణ్యంతో గుంత మగ్గాలుపై తమ నైపుణ్యాన్ని కలబోసి చీరలు, లుంగీలు, దోవతి, టవల్స్ నేస్తుంటారు. ఇవి నాణ్యత, మన్నికతో ఉంటాయి. వీటికిప్పుడు వినియోగదారుల్లోనూ ఆదరణ పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థగా ఆప్కో 1976లో ఏర్పాటైంది. నేతన్నలు తయారు చేసిన పట్టు, కాటన్ వస్త్రాలను ఈ సంస్థ ద్వారా విక్రయిస్తున్నారు. పండగలు, శుభకార్యాలను పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ఇప్పుడు సదరు వస్త్రాలను 40 శాతం రాయితీపై విక్రయాలకు అనుమతిచ్చింది. దీంతో పలువురు వీటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.

కడప నగరంలోని ఆప్కో విక్రయశాలలో కొనుగోలుదారుల సందడి

- **ప్రోత్సహించని గత ప్రభుత్వం:** ఉమ్మడి జిల్లాలోని కడప నగరంలోని సెవెన్ రోడ్స్, కలెక్టరేట్ ప్రాంగణం, ప్రొద్దుటూరులోని శివాలయం వీధి, పులివెందుల, రాజంపేట, రైల్వేకోడూరులో ఆప్కో చేనేత వస్త్రాలయాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో గతం కన్నా వినియోగదారులు ఈసారి పెరిగారు. గత వైకాపా పాలనలో ఆప్కో వస్త్రాల అమ్మకాలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందించలేదు. దీంతో తయారు చేసిన వస్త్రాలు గుట్టలుగా పేరుకుపోయి సంస్థకు భారంగా మారింది. కూటమి ప్రభుత్వం వీటికి పునర్జీవం కల్పించేలా చర్యలు చేపట్టింది. చేనేత కార్మికులకు గతం కన్నా మెరుగైన ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా మహిళలు, యువతులను ఆకట్టుకునేలా మంగళగిరి, ఉప్పాడ, బందరు పట్టుచీరలు, వెంకటగిరి జరీ చీరలు, చీరాల, మాధవరం పట్టు/ కాటన్ శారీస్, మంగళగిరి డ్రస్ మెటీరియల్స్‌ను రాయితీపై విక్రయిస్తోంది. రెడీమేడ్ షర్ట్స్, దోవతులు కూడా అందుబాటులో ఉంచింది. దుప్పట్లు, పొందూరు షర్టింగ్, లుంగీలు, టవల్స్ విక్రయిస్తోంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి



ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

చిన్నారులూ జాగ్రత్త

●చలికాలంలో వచ్చే వ్యాధులపై 6న 'ఈనాడు' ఫోన్‌ఇన్

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : ప్రస్తుత చలికాలంలో చిన్న పిల్లలకు వచ్చే జబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రముఖ రిమ్స్ చిన్న పిల్లల విభాగం వైద్యులు డాక్టర్ వంశీధర్ పలు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఫోన్‌లో అందుబాటులో ఉంటారు. జిల్లా, నగర ప్రజలు చరవాణికి ఫోన్ చేసి చిన్నపిల్లలకు సంబంధించిన ఆరోగ్యపరమైన సమస్యలపై వైద్యులను అడిగి సలహాలు సందేహాలు తెలుసుకోవచ్చు.

✆95150 67092 | శనివారం 6-12-2025 | ఉదయం 10.30 నుంచి 12.00 గంటల వరకు

తాత్కాలిక పద్ధతిలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

కడప విద్య : జిల్లాలో వివిధ కేటగిరీలలో 54 మంది అర్హత కలిగిన వారిని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా తాత్కాలిక పద్ధతిలో నియమించుకునేందుకు పాఠశాల విద్య సంచాలకులు ఆదేశాలు జారీ చేశారని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8 నుంచి 2026 మే 7వ తేదీ వరకు పాఠశాల సహాయకులకు రూ.12,500, ఎస్జీటీలకు రూ.10వేలు చెల్లించనున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తు, విద్య అర్హతల సర్టిఫికెట్లను జతచేసి సంబంధిత ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారంలోగా ఇవ్వాలన్నారు. వివరాల కోసం ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

యువ ప్లేయర్లకు అవకాశం

ఈనాడు క్రికెట్‌కు వేళాయె..

ఈఎస్ఎల్ దరఖాస్తులకు ఆఖరి తేదీ డిసెంబరు 8

తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం.. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్). గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ..

కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభమవనుంది. ఆసక్తిగలవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | Organised by: ఈనాడు | Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

ఇన్‌ఛార్జి బీసీ సంక్షేమాధికారిగా సరస్వతి

జిల్లా సచివాలయం: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖాధికారిగా సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు సరస్వతిని నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న డీబీసీడబ్ల్యూవో అంజలను రాష్ట్ర కార్యాలయానికి సరెండర్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కలెక్టర్ శ్రీధర్ డీడీ సరస్వతికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తోంది. దీంతో మూడు శాఖలు ఆమె పరిధిలో ఉన్నాయి.

★ పులివెందుల ఏబీసీడబ్ల్యూవోగా రామాంజనేయులను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏబీసీడబ్ల్యూవో జ్యోతిని ప్రభుత్వం సస్పెండ్ చేయగా ఆమె స్థానంలో పులివెందుల ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న రామాంజనేయులుకు అదనపు బాధ్యతలప్పగించారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కొత్తగా వస్తున్న స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను చైతన్యం చేసేలా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా అధికారులతో దృశ్యమాధ్యమంలో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సీజనల్ వ్యాధులు, సానుకూల ప్రజా దృక్పథం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సంక్షేమ వసతిగృహాల్లో మెరుగైన సదుపాయాలు, మాదకద్రవ్యాల నిరోధం, దేవాలయాల్లో మెరుగైన సేవలు వంటి వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సేవలు మెరుగు పరిచేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం స్క్రబ్ టైఫస్ ఫీవర్ వ్యాప్తి నియంత్రణ కోసం వైద్య శాఖ రూపొందించిన గోడపత్రాలను జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీపీవో రాజ్యలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, మార్క్‌ఫెడ్ సీఎం పరిమలజ్యోతి, డీఏవో చంద్రానాయక్, కమిషనర్ మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో జేసీ అదితిసింగ్, డీఎంహెచ్‌వో నాగరాజు

అవని కరపత్రాల ఆవిష్కరణ

మెప్మా రూపొందించిన అవని కరదీపికను కలెక్టర్ శ్రీధర్ ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త అన్న నినాదంతో మెప్మా కరదీపికలు రూపొందించింది. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, మెప్మా పీడీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

EP No : 193/2018 Ac No: 147/2015

మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అశోక్‌నగర్, చెన్నై. **- పిటీషనరు**

Vs

JDR 1. యం.వెంకటనాగేంద్ర సురేష్‌బాబు, తండ్రి యం.క్రిష్ణమూర్తి, డోర్ నెం : 15/1696, గీతాశ్రమం రోడ్డు, ప్రొద్దుటూరు వైఎస్సార్ కడప జిల్లా.

వేలం నోటీసు

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమేమనగా ఈ క్రింది తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని 15-12-2025వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలలోపు పై కోర్టు నందు వేలం పాట జరుపబడును. ఆట్టి వేలం పాట నందు పాల్గొనదలచినవారు పై తేదీన పై తెల్పిన గంటలకు పై కోర్టు నందు హాజరై వేలం షరతులకు లోబడి వేలం పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

PROPERTY BELONGING TO JDR No.1 : The property situated in Y.S.R.Kadapa District, Proddatur Registration District, Proddatur Sub-District, Proddatur Town. Municipality Area, Venkateswarlapeta Street, inside it Old Door No. 5/617-A, New Door No. 5/1696 being R.C.C.Midde and Mahadi (Ground Floor, First floor, Second floor) House land having boundary particulars **: East :** Rashi Wall and Midde House of Araveti Narasimha Murthy, **West :** Rashi Wall and Midde House of Palla Balaiah, **North :** Rastha (Road), **South :** House of Palla Chowdaiah, this house own wall by lane **Consisting these boundasries :** East-West 13 1/2 feets or 4.112 meters, North-South 61 feets or 18.593 meters measurements of land in the said land East-West 131/2 feets or 4.112 meters. North-South 46 feets or 14.020 meters measurements R.C.C.Midde (ground floor) house on the said floor, East-West 13 1/2 feets or 4.112 meters. North-West 30 feets or 9.144 meters measurements R.C.C. (first floor) Mahadi house, on this Mahadi, East-West 13 1/2 feets or 4.112 meters, North-South 23 feets or 7.010 meters measurements R.C.C. (second floor) Mahadi House, to this property earth rights on the walls of East-West sides of this house, own wall full dekhies on south side, to proof of this house, Doors, Main Doors, current meters, meter diposit, drinking water tap, water tap Deposit along with all the easenments rights thereto in full.

DHR Value Rs. 10,00,000/-
Amina Value Rs. 20,00,000/-
SRO Value Rs. 35,52,000/-
వేలం తేదీ : 15.12.2025

V.Lalu Saheb, BA., BL., Advocate, Proddatur.

ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో..

ఆర్కిటెక్చర్ వర్సిటీ అధ్యాపకునికి చోటు

వైవీయూ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విద్యాలయంలోని భౌతికశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఫణీంద్రరెడ్డి 2026 సంవత్సరానికి గ్లోబల్ ఏడీ సైంటిఫిక్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కినట్లు విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జయరామిరెడ్డి తెలిపారు. గురువారం వైఎస్ఆర్ కడప జిల్లాలోని ఆ విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఫణీంద్రరెడ్డిని ఉప కులపతి అభినందించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో సౌరశక్తి ఉత్పత్తి, నిల్వ తదితర అంశాల్లో నిర్వహించిన పరిశోధనకు గానూ ఏడీ (అల్పర్-డోగర్) సైంటిఫిక్ హెచ్-ఇండెక్స్ ర్యాంకింగ్స్-2026లో పరిశోధకులలో ఒకరిగా ఫణీంద్రరెడ్డి ఎంపికయ్యారని ఉపకులపతి తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు కన్నెలూరు గ్రామానికి చెందిన ఈయన ప్రాథమిక విద్యను ఏపీ గురుకుల విద్యాలయంలో పూర్తి చేసి 2012లో జాతీయ స్థాయిలో సీఎస్ఐఆర్-ఎన్ఈటీ(నీట్)లో 88 ర్యాంకుతో సాధించి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగాచార్యులు రామకృష్ణారెడ్డి మార్గదర్శకత్వంలో పీహెచ్‌డీ పట్టా పొందారన్నారు. ఇంగ్లండ్‌లోని నార్తంబ్రియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ స్టూడెంట్ ఫెలోగా పరిశోధనలు చేసి ప్రస్తుతం దక్షిణ కొరియా, తైవాన్, చైనా, దుబాయ్ తదితర దేశాల పరిశోధకులతో సంయుక్త పరిశోధనలు చేస్తున్నారని వివరించారు. 30కి పైగా జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో అతని పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయని తెలిపారు.

డాక్టర్ ఫణీంద్రరెడ్డిని అభినందిస్తున్న విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జయరామిరెడ్డి

బ్యాంకర్లు సమర్థంగా పనిచేస్తేనే దృఢమైన ఆర్థిక వ్యవస్థ సాధ్యం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : వ్యవసాయంలో అవసరమైన సాంకేతిక పెట్టుబడులు ప్రోత్సహించి రైతులకు రుణ సహకారం అందించాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. గురువారం కడప కలెక్టరేట్‌లో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు సమర్థంగా పనిచేస్తేనే ఆర్థిక వ్యవస్థ దృఢంగా ఉంటుందన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత్ భారత్ లక్ష్య సాధనలో వైఎస్సార్ కడప జిల్లా విజన్ యాక్షన్‌ప్లాన్ 2024-29 ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అర్హులైన యువ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. స్టాండప్ ఇండియా, ముద్ర, గ్రామీణ ఖాదీ బోర్డు వంటి పథకాలతోపాటు పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎల్డీఎం జనార్దనం, ఆర్వీ ఎల్డీఓ రాజేశ్‌కుమార్ కుంద్, యూబీఐ ఏజీఎం లక్ష్మీతులసీ, ఏపీజీబీ ఏజీఎం శ్రీనివాసప్రసాద్, కేడీసీసీ సీఈవో రాజమ్మ, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ శ్రీకిరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సహాయ కమిషనర్‌పై విచారణకు సిద్ధం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో సహాయ కమిషనర్‌గా విధులు చేపడుతున్న డి.కొండయ్యపై విచారణకు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొండయ్య గతంలో బాపట్ల పురపాలక సంఘంలో పారిశుద్ధ్య అధికారిగా పనిచేసిన సమయంలో బ్లీచింగ్ పౌడర్‌ను నాసిరకంగా కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ.. సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరపున మహిళల జట్లు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు.

నాకౌట్ పద్ధతిలో.. జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి.

ముఖ్య విషయం

మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

వయసు నిబంధన

●బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు). ●సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు).

●అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ఠ వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు)

క్రికెట్ జట్ల నమోదు ఇలా..

ఈఎస్ఎల్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి.

పురుషులు

డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి.

మహిళలు

డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి.

డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి.

రిజిస్ట్రేషన్ కోసం

☛ రిజిస్ట్రేషన్ కోసం www.eenadu.net వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి.

☛ మరిన్ని వివరాలకు www.eenadu.net లో చూడగలరు

దరఖాస్తులు పంపాల్సిన చిరునామా

పంపాల్సిన చిరునామా
ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు, ఆలంఖాన్‌పల్లి, కడప-516 003.
వివరాలకు: 9154991003, 8008551774.
(ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

E.P. No. 40/2018 / A.C. No. 12/2015

మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ప్లెండే, చెన్నై **- పిటీషనరు/Dhr**

Vs

JDr 3: జి.సుధీర్ బాబు, తండ్రి జి.వెంకట సుబ్బారావ్, కాటన్ ట్రేడింగ్ వ్యాపారం, సాకిన్ డి.నెం. 3/1024, సాయిబాబా దేవళం దగ్గర, Y.M.R. కాలనీ, ప్రొద్దుటూరు, Y.S.R. కడప జిల్లా.

వేలం నోటీసు

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమేమనగా! ఈ క్రింద తెలుపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిని **16.12.2025**వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలలోపు పై కోర్టు నందు వేలం పాట జరుపబడును. ఆట్టి వేలం పాట నందు పాల్గొనదలచిన వారు పై తేదీన, పై తెల్పిన గంటలకు పై కోర్టు నందు హాజరై వేలం షరతులకు లోబడి వేలం పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

PROPERTY BELONGING TO JDR No. 3

The property situated in YSR Kadapa District, Proddatur Registration District, Proddatur Sub-District, Proddatur Town, Municipality Area, Gandhi Road Street, at ward No.8 with Old Door No. 8/83, present Door No. 8/139, 8/140, 8/141 wherein having half part consisting RCC midde house having the boundaries: **East :** Land Road, **West :** Public Gandhi Road, **North :** Door No. 8/82 of Mula Eshwar Reddy being midde house, **South :** Houses of Gajulapalle Venkata Subbaiah, Gajulapalle Shobhan Babu, Gajulapalle Aravind Babu.
Consisting these boundaries:
East-West : 98' or 29.871 mtrs, **North-South :** 15' or 4.572 mtrs land with these measurements, in the said land, **East-West :** 98' or 29.871 mtrs, **North-South :** 15' or 4.572 mtrs measurements RCC Midde House, on the said mahadi, **East -West :** 98' or 29.871 mtrs, **North-South :** 15' or 4.572 mtrs measurements RCC Midde House, on the said mahadi, **East-West :** 98' or 29.871 mtrs, **North-South :** 15' or 4.572 mtrs measurements RCC Mahadi house, with ceiling and roof, doors, main doors, current meters, wiring, with meters deposits and along with this entire property.

Dhr Value : Rs. 10,00,000/-
Amina Value : Rs. 12,00,000/-
SRO Value : Rs. 1,16,61,870/-
వేలం తేదీ : 16.12.2025

V.Lalu Saheb, B.A., B.L., Advocate, Proddatur.

జిల్లాలో 23 మంది ఎస్సైలు బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో 23 మంది ఎస్సైలు, ఆర్పీఎస్సైలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన ఎస్సైలందరూ వారికి కేటాయించిన పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. శిక్షణ ఎస్సైలకు కూడా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ర్యాంకు	ఎస్సై పేరు	ప్రస్తుతం	బదిలీ
పీఎస్సై	ఆర్. శివనాగిరెడ్డి	అటాచ్డ్ తాళ్ల ప్రొద్దుటూరు	వల్లూరు
పీఎస్సై	జి. ప్రణయ్‌కుమార్‌రెడ్డి	అటాచ్డ్ ఒంటిమిట్ట	ఆర్‌కే. వ్యాలీ
పీఎస్సై	జి. సూర్యనారాయణరెడ్డి	అటాచ్డ్ వీఎన్. పల్లె	బి. కోడూరు
పీఎస్సై	డి. అనిల్‌కుమార్	అటాచ్డ్ లింగాల	టి. ప్రొద్దుటూరు
పీఎస్సై	ఎం. సుభాన్	అటాచ్డ్ పులివెందుల	కలసపాడు
పీఎస్సై	డి. జగదీశ్వర్‌రెడ్డి	అటాచ్డ్ దువ్వూరు	లింగాల
పీఎస్సై	ఎం. నాగకీర్తన	అటాచ్డ్ రాజుపాలెం	అట్లూరు
ఎస్సై	ఎం. ప్రదీప్‌కుమార్	సామాజిక మాధ్యం, కడప	కడప వన్‌టౌన్
ఎస్సై	ఎన్. మహమ్మద్‌రఫి	వీఆర్ కడప	కడప రెండోపట్టణ
ఎస్సై	యూవై. జయరాములు	కడప ట్రాఫిక్	బద్వేలు
ఎస్సై	ఎస్. మహబూబ్‌బాషా	వీఆర్ కడప	ప్రొద్దుటూరు టూటౌన్
ఎస్సై	టీవీఎన్. చిరంజీవి	అటాచ్డ్ కర్నూలు	మైదుకూరు
ఎస్సై	బి. పెద్దఓబన్న	వల్లూరు	ఎస్బీ-కడప
ఎస్సై	టి. తిమోతి	కలసపాడు	పులివెందుల
ఎస్సై	బి. రామకృష్ణ	అట్లూరు	కడప రెండో పట్టణ
ఆర్పీఎస్సై	ఎం. సిద్దయ్య	కడప రెండో పట్టణ	కడప ట్రాఫిక్
ఆర్పీఎస్సై	పి. ప్రతాప్ రెడ్డి	కడప ఒకటో పట్టణ	డీటీసీ, కడప
ఆర్పీఎస్సై	కె. జయరామిరెడ్డి	బద్వేలు	డీటీఆర్‌బీ, కడప
ఆర్పీఎస్సై	ఎస్. సుబ్బారావు	మైదుకూరు	డీసీఆర్‌బీ, కడప
ఆర్పీఎస్సై	కేపీబీ. వెంకటరెడ్డి	ప్రొద్దుటూరు మూడోపట్టణ	పీసీఆర్, కడప
ఆర్పీఎస్సై	ఎం. విష్ణునారాయణ	అటాచ్డ్ పులివెందుల	పులివెందుల ట్రాఫిక్
ఆర్పీఎస్సై	డీఎన్. శేషసేనారావు	వీఆర్ కడప	ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్, కడప
ఎస్సై	వి. నారాయణ	వీఆర్ కడప	సైబర్ ఠాణా, కడప

కడపలో ఉద్యోగ మేళా నేడు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : కడప కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేశ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యోగ మేళాలో పలు కంపెనీలు హాజరవుతున్న నేపథ్యంలో ఏడో తరగతి నుంచి పట్టభద్రుల వరకు అర్హత కలిగిన వారు పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శిశు సంరక్షణ అందరి బాధ్యత

జిల్లా సచివాలయం: శిశు సంరక్షణ అందరి బాధ్యత అని, శిశు సంరక్షణ కేంద్రాల్లోని చిన్నారులపై సంబంధిత అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా, ప్రేమతో సేవా దృక్పథంతో వ్యవహరించాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ రమాదేవి అన్నారు. గురువారం కడప కలెక్టరేట్‌లోని ఐసీడీఎస్ సమావేశ మందిరంలో పిల్లలకు సంబంధించిన చట్టాలు, శిశు సంరక్షణ సంస్థల్లో కనీస సంరక్షణ ప్రమాదాలు తదితర అంశాలపై చైల్డ్‌కేర్ కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందికి కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయి కుటుంబ బాంధవ్యాలకు దూరంగా ఉన్న పిల్లలు ఎక్కువగా ఉంటారని, వారిపై ఉద్యోగులు ఆప్యాయంగా వ్యవహరించాలన్నారు. మెంటల్ హెల్త్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వెంకటరాముడు మాట్లాడుతూ పిల్లల మానసిక పరిస్థితి తెలుసుకోవడానికి ఐక్యూ లెవల్స్ గుర్తించాలన్నారు. అధికారులు రవిప్రకాశ్‌రెడ్డి, సుభాష్‌యాదవ్, శోభారాణి, సునీత, శాంత తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి

ఠాణా ఎదుట మహిళ ఆత్మహత్యా యత్నం

● చోరీ కేసులో కొడుకును తీసుకొచ్చారని మనస్తాపం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప మృత్యుంజయకుంటకు చెందిన 18 ఏళ్ల యువకుడిపై పలు చోరీ కేసులున్నాయి. అతని తండ్రిపై కూడా చోరీ కేసులున్నాయి. ఓ చోరీ కేసుకు సంబంధించి ఆ యువకుడిని విచారించేందుకు పోలీసులు ఠాణాకు తీసుకొచ్చారు. విషయం తల్లి అమ్మాజీకి తెలియడంతో ఆమె చిన్నచౌకు ఠాణాకు వచ్చారు. తన కొడుకును ఎందుకు తీసుకొచ్చారంటూ అక్కడున్న పోలీసు సిబ్బందితో ఆమె వాగ్వాదానికి దిగి, విధులకు ఆటంకం కలిగించారు. ఆమె తన వెంట తెచ్చుకున్న విషద్రావకాన్ని తాగింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అమ్మాజీ ఆరోగ్యంగా ఉన్నారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతో పాటు, ఠాణా ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందనే ఉద్దేశంతో గురువారం పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు.

కడపలో ముంబయి పోలీసులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : ముంబయిలో జరిగిన ఓ హత్య కేసుకు సంబంధించి అనుమానితుడు కడపలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ముంబయి నుంచి ప్రత్యేక పోలీసు బృందం బుధవారం కడపకు వచ్చి అనుమానితుడిని ముంబయికి తీసుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. కడప నకాష్‌వీధికి చెందిన ఓ వ్యక్తి మూడేళ్ల కిందట జీవనోపాధి కోసమని ముంబయికి వెళ్లాడు. అక్కడ అనుకోకుండా ఏడాదిన్నర కిందట జరిగిన గొడవలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. హత్య కేసులో కడప వాసి ఉన్నట్లు ముంబయి పోలీసులు గుర్తించారు. హత్య జరిగిన వెంటనే అతను కడపకు వచ్చేశాడు. అతని కోసం పోలీసులు ముంబయిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కానీ అతను అప్పటికే కడపకు రావడంతో ఆచూకీ గుర్తించలేకపోయారు. ఇటీవల కాలంలో అనుమానితుడు వాడుతున్న చరవాణి నంబరును ముంబయి పోలీసులు గుర్తించారు. దాని ఆధారంగా పోలీసులు కడపకు వచ్చి అతన్ని అదుపులోకి తీసుకుని కోర్టు అనుమతి తీసుకుని స్థానిక రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చి ముంబయికి తీసుకెళ్లారు.

కాశినాయన ఆరాధనోత్సవాలు ప్రారంభం

కాశినాయన, న్యూస్‌టుడే: కాశినాయన ఆరాధనోత్సవాలు జ్యోతి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో జ్యోతి క్షేత్రం కాశినాయన నామస్మరణతో మార్మోగింది. భజనలు, కోలాటాలు, నాటకాలు, భక్తులను అలరించాయి. ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వైద్యులు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.

అన్నదానానికి కూరగాయలు సిద్ధం చేస్తున్న దృశ్యం

జ్యోతి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు

క్రికెట్ పోటీలకు వర్షం, వెలుతురు అడ్డంకి..!

● కొనసాగిన బౌలర్ల జోరు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ అంతర్ జిల్లాల అండర్-14 నాల్గవ రౌండ్ క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. వర్షం, వెలుతురు అడ్డంకి మారడంతో ఓవర్ల కోటా పూర్తి కాలేదు. బౌలర్లు చేలరేగడంతో బ్యాట్స్‌మెన్లు తక్కువ స్కోర్లకే పరిమితమయ్యారు.

★ వైఎస్ఆర్ఆర్ - ఏసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రెస్టాఫ్ నార్త్‌జోన్ జట్టు 55.2 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టులో యోజిత్ 28, రతన్ 27 పరుగులు చేశారు. నార్త్ జోన్ విన్నర్స్ బౌలర్లలో చాణ్యసాయి 4, ధీరజ్ 3 వికెట్లు తీశారు. అనంతరం నార్త్‌జోన్ విన్నర్స్ జట్టు బ్యాటింగ్ చేసి తొలిరోజు (గురువారం) ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది.

★ కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో సౌత్‌జోన్ విన్నర్స్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 21 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. జట్టులో రక్షన్‌సాయి 38 పరుగులు చేశాడు. సెంట్రల్ జోన్ బౌలర్లలో వికేష్ 4, జైవర్ధన్‌నాథ్ 2 వికెట్లు తీసుకున్నారు. వెలుతురు సరిగా లేకపోవడంతో కేవలం 21 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది.

★ కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్టాఫ్ సౌత్‌జోన్ జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 55 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసింది. జట్టులో రిషి అజేయంగా 66 పరుగులు, సాయి కృష్ణ చైతన్య 37 పరుగులు చేశారు. రెస్టాఫ్ సెంట్రల్ జోన్ బౌలర్ నిఖిల్‌కు రెండు వికెట్లు దక్కాయి.

నాలుగు వికెట్లు తీసుకున్న చాణక్యసాయి

అజేయంగా 66 పరుగులు చేసిన రిషి

నాలుగు వికెట్లు తీసుకున్న వికేష్

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

తాకట్టులో ఉన్న బంగారం విడిపించి అదే రోజు మార్కెట్ ధరకి కొనబడును. ✆ 9063177739, 8008195434.

MH Fruits కంపెనీ నందు పట్టణాల వారిగా TLగా పనిచేయడానికి బాయ్స్ కావలెను. నెల జీతం: 15000 నుండి 20000/-. సెల్: 7075663936.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

అమెరికాలో 1 సం|| బాబు ఆలన, పాలన వ్యక్తిగత సంరక్షణ కొరకు అనుభవంగల ఆడవారు కావలెను. అమెరికా వీసా కల్గినవారు మాత్రమే. ✆ 9440803362

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపులకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403, చెన్నై.

MARRIAGE SERVICES

పద్మశాలి 40సం|| డైవర్స్, G.జాబ్, ఫెయిర్, 5' 10", నోచిల్డ్రన్స్ & సిబ్లింగ్స్, వెల్‌సెటిల్డ్‌కి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్: 9440339516.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

కేసుల పరిష్కారంలో వేగం పెంచాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్

చాపాడు, న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసుల పరిష్కారంలో పెండింగ్ లేకుండా న్యాయం జరిగేలా చూడాలని మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం చాపాడు ఠాణాను ఆయన పరిశీలించారు. మహిళల భద్రతపై చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. రికార్డుల నిర్వహణ తనిఖీ చేశారు. గ్రామీణ సీఐ శివశంకర్, ఎస్ఐ చిన్న పెద్దయ్య పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ధ్యేయం

మాట్లాడుతున్న తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, చిత్రంలో నాయకులు

ముద్దనూరు, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ముద్దనూరు తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ అమలు చేస్తోందని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక వైకాపా తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. తెదేపా మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, జగదీష్‌రెడ్డి, నాగేశ్వరరావు, సుమన్, నరేంద్ర, మాబు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులురెడ్డి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజక వర్గంలోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారితో వెంటనే మాట్లాడి చిన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు.

జమ్మలమడుగు: స్థానిక తెదేపా కార్యాలయంలో భూపేష్‌రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వినతులు స్వీకరించారు. ఆయా మండలాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కంచేలా చర్యలు తీసుకున్నారు.

మెగా వేదిక.. విద్యార్థులకు పండగ

నేడు ప్రభుత్వ పాఠశాలల్లో సమావేశాలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టింది. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒక వేదికపైకి తీసుకొచ్చి వారి మధ్య స్నేహపూర్వక బంధాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ నెల 5న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గతంలో జరిగిన రెండు పీటీఎంల కంటే మరింత విభిన్నంగా జరిపేందుకు విద్యాశాఖ సిద్ధమైంది.

● జమ్మలమడుగు నియోజకవర్గంలో 242 ప్రాథమిక, 10 ప్రాథమికోన్నత, 48 ఉన్నత పాఠశాలలున్నాయి. మొత్తం 20,600 మంది విద్యార్థులున్నాయి. అలాగే జిల్లాలో 69 కళాశాలలు, 5వేల మంది విద్యార్థులున్నారు.

● మెగా పీటీఎం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. తొలుత తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, పీఎంసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు స్వాగతం పలకనున్నారు. 9.30 గంటల నుంచి 11 వరకు విద్యార్థుల హోలిస్టిక్ కార్డులు, ఆరోగ్యంపై చర్చిస్తారు. 11 నుంచి స్పోర్ట్స్ కిట్లు, లైబ్రరీ పుస్తకాలు, ఏటీఎల్ ల్యాబ్, పోటీ పరీక్షల పుస్తకాలు, విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలు ప్రదర్శిస్తారు. ప్రసంగాల అనంతరం మధ్యాహ్నం 12.45 నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి భోజనం చేస్తారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణంలో పేరెంట్స్, టీచర్స్, మీటింగ్ నిర్వహిస్తామని జమ్మలమడుగు మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

ఘనంగా కాశినాయన ఆరాధనోత్సవాలు

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను సన్మానిస్తున్న కార్యకర్తలు

ప్రొద్దుటూరు గ్రామీణ, రాజుపాళెం, ఖాజీపేట, న్యూస్‌టుడే: కాశినాయన ఆరాధనోత్సవాలు గురువారం ఆయా ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఖాజీపేట మండలం పత్తూరులో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై కాశినాయనను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎడ్ల ప్రదర్శన నిర్వహించారు. ప్రొద్దుటూరు మండలం కొర్రపాడు రోడ్డులోని కేసీ కాలువ పక్కన గుడిలో కాశినాయన ఆరాధనోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. రాజుపాళెం మండలంలోని కొర్రపాడు, పొట్టిపాడు, గాదెగూడురు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

ప్లాస్టిక్‌తో ముప్పు.. ఏదీ కనువిప్పు

ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించినా ప్రయోజనం లేకుండా పోయింది. బద్వేలులోని సిద్ధవటం రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు. పురపాలక అధికారులు ప్లాస్టిక్ సంచులు వినియోగించకూడదని తరచూ దుకాణదారులపై దాడులు నిర్వహిస్తూ జరిమానా విధిస్తున్నా పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమలు కాలేదు. **- న్యూస్‌టుడే, బద్వేలు**

గంతలు తీయండి.. గుంతలు పూడ్చండి

బద్వేలు పురపాలకలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇదే దుస్థితి నెలకొంది. తరచూ ద్విచక్ర వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పాదచారులు అడుగు తీసి అడుగేయలేని దుస్థితి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని ప్రజలు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, బద్వేలు**

అసంపూర్తి భవనం.. పూర్తయితే ప్రయోజనం

ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే వీటి భవనాల నిర్మాణాలను ప్రారంభించినా నిధుల కొరత, తదితర కారణాలతో అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాజుపాళెం మండలంలో 11 చోట్ల సచివాలయం భవనాలు మంజూరు కాగా నాలుగు ప్రాంతాల్లో నిర్మాణ దశలోనే ఉన్నాయి. కూలూరులో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనం చిత్రమిదే. **- న్యూస్‌టుడే, రాజుపాళెం**

రోడ్డుపై వ్యర్థాలు.. ప్రమాద హేతువులు

మైదుకూరులోని ప్రొద్దుటూరురోడ్డు నుంచి కర్నూలు వైపునకు వెళ్లే జాతీయ రహదారి సర్వీసు రోడ్డుపై పంట వ్యర్థాలతో ప్రమాదం పొంచి ఉంది. రోడ్డుపై మొక్కజొన్న పంటను నూర్పిడి చేసి వ్యర్థాలను రోడ్డు మీదనే పడేశారు. పక్కనే మట్టిదిబ్బను అలాగే వదిలేశారు. జాతీయ రహదారి అధికారులు స్పందించి ప్రమాదాలకు తావివ్వకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

రంధ్రం.. రాకపోకలకు గండం

జమ్మలమడుగు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిలోని పి.సుగుమంచిపల్లె సమీపంలోని రాళ్ల గనుల వద్ద భారీ రంధ్రం ఏర్పడింది. బుధవారం రాత్రి జమ్మలమడుగుకు చెందిన ఆర్టీసీ బస్సు ఈ రంధ్రంలో పడి ఇరుక్కు పోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. గురువారం నుంచి ఈ దారిలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ**

మిట్టమానుపల్లె రైతుకు అభ్యుదయ పురస్కారం



మైదుకూరు, న్యూస్‌టుడే : మిట్టమానుపల్లె రైతు ఉమ్మడి **మహదేవరెడ్డి**ని అభ్యుదయ పురస్కారం వరించింది. రంగారెడ్డి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో గురువారం అవార్డు అందుకున్నారు. పుట్టగొడుగులు, తేనెటీగలు, పెరటికోళ్ల పెంపకంతో పాటు గొర్రెలు, మేకల పెంపకం, మామిడి, జామ, అల్లనేరేడు, సీతాఫలం, వేరుసెనగ వంటి పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహదేవరెడ్డిని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం తరపున వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎంపిక చేసి పంపినట్లు కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ఎం.బాలకృష్ణ తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 60మంది రైతుల్లో మహదేవరెడ్డి ఒకరని పేర్కొన్నారు.

డీడీవో కార్యాలయాలు ప్రారంభం

జమ్మలమడుగులో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి, తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

బద్వేలులో డీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, అధికారులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయంతో సమస్యల పరిష్కారం, అభివృద్ధికి తోడ్పడుతుందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం డీడీవో కార్యాలయాన్ని డీపీవో రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా భూపేష్‌రెడ్డి హాజరయ్యారు. ఏపీడీ రామలింగేశ్వరరెడ్డి, డీఎల్‌పీవో నూర్జహాన్, ఎంపీడీవో సయ్యదున్నిసా, తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు గ్రామీణ : బద్వేలు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ ప్రారంభించారు. డివిజనల్ అభివృద్ధి అధికారి శేషయ్య, పీడీ ఆదిశేషారెడ్డి, ఏపీడీ మైథిలి, అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు మండలం గుంటూరు కొట్టాలు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న సరస్వతీపేట గ్రామ బాధితులను గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. బుధవారం ఆటోను కారును ఢీకొన్న ప్రమాదంలో పది మంది కూలీలు గాయపడిన విషయం తెలిసిందే. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.

డాక్యుమెంట్ పోయినది

లేట్ వై.రవీంద్రనాథ్ & వై.రాజేంద్ర, తండ్రి సుబ్బయ్య అనే మేము డి.నెం.45-142-7ఎ, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.2, ఎ.పి. టూరిజం హోటల్, కర్నూలు సిటీ, అయితే 15.11.2025వ తేదీ ప్రొద్దుటూరు టౌన్, మైదుకూరు రోడ్డులోని పాండురంగ స్వామి దేవస్థానం వద్ద జిరాక్స్ కోసం వెలుతుండగా ప్లాట్ నెం.30, సత్యనారాయణ హౌసింగ్ కాలనీకి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.1832/1973, తేదీ: 27.07.1973 పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

సెల్: 8096004499

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కన్యతీర్థంలో శివపార్వతుల ఊరేగింపు

కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

ప్రొద్దుటూరు పట్టణం, జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: పౌర్ణమి సందర్భంగా గురువారం ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రొద్దుటూరు శ్రీపాదవల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో దత్తాత్రేయస్వామి, అనఘాదేవిల కల్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. జమ్మలమడుగు మండల పరిధిలోని కన్యతీర్థంలో బాల త్రిపుర సుందరీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను భక్తులు ఊరేగించారు. రాజీవ్‌నగర్ కాలనీలో వెలసిన సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు. నర్సోజికొట్టాల గ్రామ శివారులో కట్టకింద మారెమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.

నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

కొండాపురం, న్యూస్‌టుడే: పాతకొండాపురానికి చెందిన వెంకటచలపతి (82) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి సమాచారం ఇవ్వడంతో ఐ-టెక్నీషియన్ రాఘవేంద్ర, విజయభాస్కర్‌రెడ్డి, ఆర్మీ మాజీ కమాండో హాజీవలి ఆధ్వర్యంలో వెంకటచలపతి కార్నియాలను సేకరించి తీసుకెళ్లారు. సేకరించిన కార్నియాలను అంధత్వంతో బాధపడుతున్న మరో ఇద్దరికి చూపు ప్రసాదిస్తారన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

బద్వేలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ కాలనీల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అధికారులకు సూచించారు. పురపాలకలోని వల్లెలవారిపల్లె ఎన్టీఆర్ కాలనీలో గురువారం అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పీడీ రాజారాంతో కలిసి పరిశీలించారు. పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు ప్రాధాన్యమివ్వాలని వినతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీ ఉద్యోగుల సినీయార్టీలో తమకు ప్రాధాన్యత కల్పించాలని ఏపీ జెన్‌కో ఎండీ నాగలక్ష్మి, హెచ్‌ఆర్ డైరెక్టర్ ఉషా, సీజీఎం పద్మ సుజాతలను భూనిర్వాసితులు కోరారు. ఈ మేరకు గురువారం విజయవాడలోని విద్యుత్ సౌధలో వారిని వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆఖరి మజిలీకి తప్పని అవస్థలు

శ్మశానవాటికలో ఖననం చేసేందుకు అవస్థలు పడుతున్న బాధితులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్తపల్లె పంచాయతీ లింగాపురం హిందూ శ్మశానవాటికలో ఆఖరి మజిలీలోనూ అవస్థలు తప్పడం లేదు. పక్కా రోడ్డు లేక తాళ్లమాపురం రహదారి పక్కన పంటపొలాల మీదుగా 750 మీటర్ల దూరం చనిపోయిన వారిని తీసుకెళ్లి పూడ్చిపెట్టాల్సి వస్తోంది. గురువారం లింగాపురంలోని బయన్న అనే వృద్ధుడు మృతిచెందడంతో అంత్యక్రియలకు అధ్వాన మట్టి దారిలో వెళ్లారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామీణ విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటుతున్నారు. అథ్లెటిక్స్‌తో పాటు వాలీబాల్, క్రికెట్, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ తదితర ఆటల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. జమ్మలమడుగు పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఫిజికల్ డైరెక్టర్ మురళీ సహకారంతో తాము ఎంచుకున్న క్రీడల్లో ప్రావీణ్యం సాధించేందుకు కృషి చేస్తున్నారు.

పెరిగిన క్రీడాకోటాతో భరోసా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉద్యోగాల్లో క్రీడాకారులకు అమలు చేస్తున్న కోటాను 2 శాతం నుంచి 3కు పెంచడం సంతోషంగా ఉంది. అథ్లెటిక్స్‌లో జిల్లాస్థాయిలో సత్తా చాటాను. జాతీయ స్థాయిలో సత్తా చాటడమే లక్ష్యంగా సాధన చేస్తున్నా. **- వెంకటేశ్, తొమ్మిదో తరగతి**

నిత్యం శిక్షణ

పాఠశాలలో క్రీడలపై నిత్యం శిక్షణ తీసుకుంటున్నాను. ఇటీవల జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో పాల్గొని సత్తా చాటాను. అథ్లెటిక్స్‌తో పాటు క్రికెట్, సాఫ్ట్ బాల్ క్రీడల్లో తర్ఫీదు తీసుకుంటున్నాను. భవిష్యత్తులో పతకాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొస్తాను. **- మల్లికార్జున, తొమ్మిదో తరగతి**

జాతీయ స్థాయిలో సత్తా చాటుతా

వాలీబాల్ ఆట అంటే చాలా ఇష్టం. పీడీ సూచన మేరకు ప్రతి రోజూ సాధన చేస్తున్నాను. వాలీబాల్‌తో పాటు కబడ్డీ ఆడుతాను. జాతీయ స్థాయిలో వాలీబాల్ ఆడాలన్నదే లక్ష్యంగా సాధన చేస్తున్నాను. **- పవన్, తొమ్మిదో తరగతి**





(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

కార్మిక హక్కులు కాలరాస్తున్న పాలకులు

మారుతీనగర్ : కార్మిక వర్గం హక్కులను హరించి కార్పొరేట్లకు మేలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి విమర్శించారు. ఆ ప్రయత్నాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. గురువారం కడపలోని ఆ యూనియన్ జిల్లా కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను పాలకులు కార్పొరేట్‌లకు తాకట్టు పెట్టారని విమర్శించారు. కనీస వేతన చట్టప్రకారం ప్రతి ఐదేళ్లకు పెంచాల్సిన కనీస వేతనం పెంచడం మానేశాయని, ఇప్పటికీ మూడుసార్లు పెరగాల్సిన వేతనాలను కార్మికులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జునరెడ్డి, వేణుగోపాల్, బాదుల్లా, మంజుల, శ్రీరాములు, చాంద్‌బాషా, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ విధానంతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం

మారుతీనగర్, న్యూస్‌టుడే : వైద్య విద్య ప్రైవేట్ భాగస్వామ్యంతో పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమ్మానియేల్, మునెయ్య డిమాండు చేశారు. గురువారం కడపలోని ఆ సమితి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేట్ వ్యక్తులు లాభాల కోసం పెట్టుబడులు పెడతారే తప్ప వారిలో సామాజిక స్పృహ ఉండదన్నారు. ప్రభుత్వ రంగంలోనే రిజర్వేషన్లు అమలవుతాయని, అప్పుడే పేద విద్యార్థులకు వైద్య విద్య చేరువవుతుందన్నారు. నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలో కొనసాగించేలా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం:590ను తక్షణం ఉప సంహరించుకోవాలని డిమాండు చేశారు.

6న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రాక

మారుతీనగర్, న్యూస్‌టుడే : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఈ నెల 6వ తేదీన జిల్లాలోని ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతంలో పర్యటిస్తారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. గురువారం కడపలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ కేవలం శంకుస్థాపనకే పరిమితమైందని దాని నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం సరైన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. దీనిపై రాష్ట్ర కార్యదర్శి జిల్లా పర్యటనకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్, మనోహర్ పాల్గొన్నారు.

కుళ్లిన కోడిగుడ్లు పంపిణీ చేయొద్దు

పులివెందుల, న్యూస్‌టుడే : చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీలో జాగ్రత్తలు పాటించాలని, చెడిపోయిన పదార్థాలను, కుళ్లిన కోడిగుడ్లను పంపిణీ చేయొద్దని, వారి ఆరోగ్యం ముఖ్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పులివెందులలోని అంకాళమ్మ పేట, భారతీవీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలను, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను, కోడిగుడ్లను పరిశీలించారు.

వేంపల్లె : స్థానిక అమ్మవారిశాల వీధిలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచి రామలింగయ్యను ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పరామర్శించారు.

యూటీఎఫ్ స్టడీ మెటీరియల్ అందజేత

వేంపల్లె, న్యూస్‌టుడే : పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని పాములూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ యూటీఎఫ్ కోశాధికారి టీటీ రమణ సహకారంతో ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను ఆయన విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సనావుల్లా, గుప్తా, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య అందరికీ ఆదర్శప్రాయుడు

వేంపల్లె : మాజీ సీఎం కొణిజేటి రోశయ్య అందరికీ ఆదర్శప్రాయుడని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సీఎం రోశయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలివేలమ్మ, ఉత్తన్న, నాగరాజు, అమర్, తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల.. సాకారమయ్యేలా..!

కమలాపురం, న్యూస్‌టుడే : ఎంతో మంది పేదలు సొంత గూడు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. సొంతింటి కల నెరవేరక నిరాశచెందుతున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల ఇబ్బందులను గుర్తించి వారికి సొంత గృహ యోగం కల్పించాలని తలచింది. అందులో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0ను అమలుకు చర్యలు తీసుకుంది. ముందుగా పక్కా గృహం నిర్మాణ పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించింది. ఇందు కోసం సొంత స్థలాలున్న పేదలు ఎంత మంది ఉన్నారనే విషయమై గత నెలలో గ్రామాల వారీగా సర్వే చేశారు. తొలుత నవంబరు ఆఖరు వరకే పేదల గుర్తింపునకు అవకాశం ఇవ్వడంతో కమలాపురం నియోజకవర్గంలో 3,434 మందిని గుర్తించారు. వారందరికీ స్థలాలు ఉండడం, బియ్యం కార్డు కలిగి ఉన్నందున పక్కా గృహాల మంజూరుకు అవకాశం ఏర్పడింది. గడువు పూర్తవుతుందని పరుగులు తీసి వివరాలు సర్వేలో నమోదు చేయించారు. ప్రభుత్వం పేదల ఇబ్బందులను గుర్తించి ఈ నెల 14వ తేదీ వరకు సర్వే పొడిగించింది. దీంతో మరి కొందరికి అవకాశం లభించనుందని హౌసింగ్ డీఈ శ్రీనివాసులు తెలిపారు.

కమలాపురం నియోజక వర్గంలో సర్వే వివరాలు

మండలం పేరు	గుర్తించిన పేదలు
కమలాపురం	776
సీకేదిన్నె	737
పెండ్లిమర్రి	678
వల్లూరు	457
వీఎన్‌పల్లె	549
చెన్నూరు	237

లబ్ధిదారుల ఫోటో తీస్తున్న హౌసింగ్ అధికారులు

అక్రమాలు అడ్డుకున్న అధికారులు

ఒంటిమిట్ట: మండలంలోని మంటపంపల్లె శివారులో ప్రభుత్వ భూమిలో పాగా వేసి యంత్రాలను తెప్పించి చదును చేస్తున్న పనులను రెవెన్యూ అధికారులు గురువారం అడ్డుకున్నారు. ఇదే పంచాయతీకి చెందిన ఓ కీలక నాయకుడు అప్పట్లో పైరవీలుచేసి తమ కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో 20 ఎకరాలకు పైగా నమోదు చేయించారు. గత మూడు రోజులుగా పొక్లెయిన్ తెప్పించి ముళ్ల పొదలు, కంప చెట్లను తొలగిస్తున్నారు. దీనిపై తహసీల్దారు దామోదర్‌రెడ్డికి స్థానికులు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు, ఆర్ఐ శ్రీనివాసులుపరిశీలించారు. వెంటనే యంత్రంతో చేస్తున్న పనులు ఆపేసి ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరికలు చేశారు.

అధిక ఫీజుల వసూలుపై చర్యలు తీసుకోవాలి

కడప విద్య : పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో జిల్లా వ్యాప్తంగా పలు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధికంగా వసూలు చేశాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు అంకన్న, ఓబులేసు యాదవ్, బాబు, సుబ్బారావు, జగన్ నాయక్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఆక్రమిత భూమిలో కంచె తొలగింపు

కంచెను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని పెన్నపేరూరు రెవెన్యూ గ్రామ ఓబులేసుకోనలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా ఏర్పాటు చేసిన సౌర కంచెను రెవెన్యూ అధికారులు తొలగించారు. వెంకటాయపల్లె శివారులో సర్వే నం: 659లో 89.74 ఎకరాలు, సర్వే నం:661లో 1,778.23 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గత వైకాపా పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆక్రమించి కంచె వేసి రాళ్లను నాటారు. గత రెండు రోజుల నుంచి సౌర కంచె పనులను చేపట్టారు. కబ్జాకోరుల బాగోతంపై 'ఈనాడు'లో ఈ నెల 4న 'ఓబులేసుకోనలో భూమి భాగోతం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ స్పందించి ప్రభుత్వ భూమిలో కంచెను తొలగించాలని ఆదేశించారు. ఆ మేరకు తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, వీఆర్వో అంజయ్య పరిశీలించి ఏడు ఎకరాలను ఆక్రమించినట్లు గుర్తించారు. నాపరాయి స్తంభాలను, సోలార్ విద్యుత్తు లైన్ తొలగించారు. ఎవరు ప్రభుత్వ భూమిలోకి దిగినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దారు తెలిపారు. హెచ్చరిక సూచికను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

డీఎల్‌డీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా 77 డీఎల్‌డీవో కార్యాలయాలను వర్చువల్ ద్వారా ప్రారంభించడం అభినందనీయమన్నారు. గురువారం కడప జడ్పీలోని డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఇది నూతన అధ్యాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, పరిపాలనాధికారులు, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి దోహదం

శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి, అధికారి

పులివెందుల, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను ఒకే తాటిపైకి తెచ్చి డీఎల్‌డీవో కార్యాలయాల ఏర్పాటుతో గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన పులివెందులలోని మినీ సచివాలయంలో డీఎల్‌డీవో కార్యాలయాన్ని జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి, డీఎల్‌డీవో విజయలక్ష్మి, ఆర్డీవో చిన్నయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, డీడీవో విజయలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి, భాజపా జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, తెదేపా కడప పార్లమెంటరీ కార్యదర్శి మైసూరారెడ్డి, పులివెందుల భాజపా మండల అధ్యక్షుడు నవీన్, నాయకులు లక్ష్మయ్య, పీఆర్ డీఈ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు నివాళి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : కడప నగరంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం ఏర్పాటు చేయాలని పలువురు కళాభిమానులు డిమాండు చేశారు. గురువారం ఘంటసాల జయంతిని పురస్కరించుకుని కడప నగరంలో నెహ్రూ పార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పాలకొండయ్య ట్రస్టు అధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో పలువురు కళాభిమానులు పూల మాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు సురేశ్, భారవి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి రిలే నిరాహారదీక్షలు

ఒంటిమిట్ట, : ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను వైఎస్సార్ జిల్లాలో కొనసాగించాలని డిమాండు చేస్తూ ఈనెల 6 నుంచి రిలే నిరాహార దీక్షలను చేపడతామని ఐకాస నాయకులు ఎం.పెంచలయ్య, బి.రామదాసు, పి.గంగిరెడ్డి తెలిపారు. గురువారం ఒంటిమిట్టలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలానికి అన్యాయం చేస్తే తాము ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. నాయకులు యానాదయ్య, రఘురామిరెడ్డి, శివరాజు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, YALUGOTI NAGALAKSHMI, W/o Yalugoti Reddaiah, R/at D.No.11/213, West Street, Chennur V & M, Y.S.R. (Kadapa) District, A.P. - 516162, declare that I have changed my name from **KOTHA NAGALAKSHMI (Old Name) to YALUGOTI NAGALAKSHMI (New Name).** Henceforth, I shall be known as **YALUGOTI NAGALAKSHMI** for all purposes.

క్షతగాత్రులకు ఎమ్మెల్యే పరామర్శ

కడప నేరవార్తలు : మైదుకూరు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. ఎమ్మెల్యే బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

అధ్యాపకుల ఉదారత

వైవీయూ, న్యూస్‌టుడే : యోగివేమన విశ్వవిద్యాలయంలోని ఎమ్మెస్సీ జెనిటిక్స్ అండ్ జినోమిక్స్‌లో ప్రతిభావంతులకు బంగారు పతకాలు ఇవ్వడానికి ఆ శాఖ అధ్యాపకులు ముందుకొచ్చి ఉదారత చాటారు. ఏటా జెనిటిక్స్ అండ్ జినోమిక్స్ పీజీ కోర్సులో అత్యున్నత ర్యాంకు సాధించిన విద్యార్థులకు బంగారు పతకం ప్రదానం చేయడానికి అవసరమైన రూ.1.25 లక్షలు విశ్వవిద్యాలయానికి అందించారని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తెలిపారు. ఈ మొత్తం ద్వారా వచ్చే వడ్డీని బంగారు పతకానికి వెచ్చించాలని వారు కోరినట్లు తెలిపారు. నిధులు ఇచ్చిన ఆ శాఖ అధ్యాపకులు డాక్టర్ మునికుమారి, డాక్టర్ దాక్షాయణి, డాక్టర్ రమేశ్, డాక్టర్ ఉస్మాన్‌బాషాలను వీసీ అభినందించి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణారావుతో కలిసి గురువారం విశ్వవిద్యాలయంలో అధ్యాపకులచే ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించారు.

అన్నమయ్య జిల్లాలో విలీనంపై నిరసన

మాధవరం-Iలో నినాదాలు చేస్తున్న జేఏసీ నాయకులు, స్థానికులు

సిద్దవటం, న్యూస్‌టుడే : కడపకు కూతవేటు దూరంలో ఉన్న సిద్దవటం మండలాన్ని 80 కి.మీ. దూరంలో ఉన్న అన్నమయ్య జిల్లాలో విలీనం చేసేందుకు ప్రభుత్వం గెజిట్ ప్రకటన చేయడం దారుణమంటూ గురువారం మండల వాసులు నిరసన వ్యక్తం చేశారు. సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామంలోని గంగాభవాని గుడిలో గురువారం వారు ప్రత్యేక పూజలు చేశారు. సిద్దవటాన్ని కడపలోనే యథావిధిగా ఉంచేలా సీఎం చంద్రబాబునాయుడు మనసు మార్చాలని అమ్మ వారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రవికుమార్, శ్రీకాంత్, అనిల్‌కుమార్‌రెడ్డి, వినోద్, వెంకట్ మాట్లాడారు. ఈ ప్రక్రియను విరమించుకుని సిద్దవటాన్ని కడపలోనే యథావిధిగా కొనసాగించాలని డిమాండు చేశారు. లేదంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరికలు చేశారు. పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.19/228 & 229, 2వ అంతస్తు, బివిఆర్ టవర్స్, గోకుల్ టవర్స్ ఎదురుగా, కడప

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : కడప-1 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (**SCUF**) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.04.12.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **ఎస్.విశ్వనాథ్,** తండ్రి మునిప్రసాద్, డి.నెం.8-74/1, శ్రీనగర్‌కాలనీ, 3వ క్రాస్, తిరుపతి వెస్ట్, చిత్తూరు - 517501
2) **ఎస్.మునిప్రసాద్,** తండ్రి ఎస్.పెద్దమునెయ్య, డి.నెం.19-42-ఎస్8-729, 1వ అంతస్తు, ఎస్‌టివి నగర్, తిరుపతి బజార్, చిత్తూరు - 517501
3) **వెన్నపూస నాగేంద్ర,** తండ్రి వెన్నపూస రాజు, డి.నెం.13/240ఎ, శ్రీరామనగర్, వేంపల్లి,కడప, వేంపల్లి పోస్ట్,కడప జిల్లా - 516329

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.32,23,586/- (ముప్పై రెండు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే)
ఋణ ఖాతా నెంబరు : CUDP2TF2303160009
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025

స్థిరాస్తుల వివరములు
వైయస్ఆర్ కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వేంపల్లి సబ్‌జిల్లా, వేంపల్లి మండలం, వేంపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా వార్డునెం.13, నూతన ఐటిఐకు 2 ఫర్లాంగుల దూరంలోని రామయ్య కాలనీ దగ్గర సర్వేనెం.546 లో ఎ.0.97 సెంట్లు మరియు ఆర్.ఓ.ఆర్ సబ్ డివిజన్ ప్రకారం సర్వేనెం.546-2లో ఎ.0.91 సెంట్లు లో స్థలం విస్తీర్ణం 113.33 చ.గ. మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి.బిల్డింగ్ కు హద్దులు: డి.నెం.13/338-0-ఎ-6-బి-2: తూర్పు: 13అ. వెడల్పు గల రోడ్డు, పడమర: విక్రయదారు కాటా వెంకటసుబ్బమ్మ స్థలం, ఉత్తరం: సయ్యద్ మాబాషా మరియు బాదుల్లా స్థలం, దక్షిణం: విక్రయదారు కాటా వెంకట సుబ్బమ్మ స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 40అ. లేదా 12.13మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25 1/2అ. లేదా 7.73మీ. వెరశి 113.33 చ.గ. లేదా 95.19 చ.మీ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి.బిల్డింగ్ వాటికి అమర్చియుండు ఫిక్చర్లు & అనుబంధ స్థలంతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 04.12.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఘనంగా శ్రీనివాస కల్యాణం

పాదయాత్రలో పాల్గొన్న వైకాపా నాయకులు, గోవిందమాల భక్తులు

లింగాల : అలంకరణలో కాశినాయనస్వామి

మారుతీనగర్, న్యూస్‌టుడే : అన్నమయ్య నడిచిన కాలిబాటలో వెళ్లి శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలమని, ఇది గత 11 ఏళ్లుగా ఆనవాయితీగా మారిందని డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా నేడు కడప నుంచి అన్నమయ్య కాలిబాటలో తిరుమలకు పాదయాత్ర ప్రారంభించడం ఎంతో పుణ్యకార్యమన్నారు. గురువారం స్థానిక మహావీర్ కూడలిలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద గోవిందమాల భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి మొదలు పెట్టిన ఈ పాదయాత్ర గత 11 ఏళ్లుగా ఏటా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైకాపా నాయకులు సురేశ్‌బాబు, మల్లికార్జునరెడ్డి, తదితర నాయకులు పాల్గొని పాదయాత్రను ప్రారంభించారు.

మారుతీనగర్ : స్థానిక మున్సిపల్ మైదానంలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అనంతరం అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

ఘనంగా కాశినాయన ఆరాధనోత్సవాలు : లింగాల : లింగాల వనంబావి సిద్దేశ్వర ఆలయం చెంతన కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారుల కోలాటం భక్తులను అలరించింది. వర్షం కారణంగా బండలాగుడు పోటీలు రద్దు చేశారు. తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

పంటలకు బీమా చేసుకోండి

వేముల, న్యూస్‌టుడే : రబీలో సాగు చేసిన పంటలకు సకాలంలో రైతులు బీమా చేసుకోవాలని ఏవో ఓబులేశు సూచించారు. గురువారం వేములలో బీమాపై రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో ఎనిమిది పంటలకు బీమా చేసుకునేందుకు ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. సాగుచేసిన పంట ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతింటే పరిహారం కింద బీమా పొందేందుకు అవకాశం ఉందన్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతు బీమా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌వో మల్లికార్జునరెడ్డి, ఏఈవో సురేశ్, బీమా డివిజన్ కోఆర్డినేటర్ ఖాదర్‌వలి, రైతులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచుకోవాలి

వేంపల్లె: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాని ఐబీఎం కంపెనీ నిర్వాహకుడు డాక్టర్ జ్ఞాన్‌యల్లా పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటీలో క్వాంటమ్ కంప్యూటరింగ్‌పై విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యశాలలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్, నిర్వాహకులు రత్నకుమారి, కోటేశ్వరి, భాస్కరయ్య, కార్తీక్‌కుమార్‌రెడ్డి, క్యాంపస్ మెయింటెనెన్స్ ఇన్‌ఛార్జి పవన్‌కుమార్, సీవోఈ అరుణ్‌కుమార్‌రెడ్డి, 200 మంది ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు.

జల్లెడ పట్టిన రెండో పట్టణ పోలీసులు

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : గంజాయి, డ్రగ్స్ తాగే వారిపై కడప రెండో పట్టణ థాణా సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. స్పెషల్ పార్టీ పోలీసులు కూడా తనిఖీలు చేశారు. రెండో పట్టణ పరిధిలోని ఖలీల్‌ఖాన్ చెరువుకట్ట, మార్కెట్‌యార్డ్, దొరల సమాధులు, అల్మాస్‌పేట, మాసాపేట, బీకేఎం వీధి, బిస్మిల్లానగర్, గౌస్‌నగర్, సాయిపేట, నకాష్, దేవునికడప చెరువు కట్ట తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో పోలీసులు పర్యవేక్షించారు.

వృషభాద్రి రాజగోపురానికి మరమ్మతులు

వేంపల్లె : వేంపల్లెలో పాపఘ్ని నదీ తీరాన ఎద్దులకొండపై పిడుగుపాటుకు దెబ్బతిన్న వృషభాచలేశ్వర ఆలయ రాజగోపురానికి కూలీలు మరమ్మతులు చేశారు. పిడుగుపాటుతో విమాన గోపురం, ఇతరత్రా దేవుళ్ల బొమ్మలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నెల 15 నుంచి ధనుర్మాస వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయ అర్చకుడు హరిప్రవీణ్, ఆలయ కమిటీ ఛైర్మన్ పీవీ రమణ, ఈవో హనుమంతరావు రాజగోపుర మరమ్మతులు చేయిస్తున్నారు.



(c) eenadu